అడ్డపట్టియ, ద్వ. వి. (అడ్డము + పట్టియ) రూ-అడ్డపట్టె. మడిచదునుపఱచెడిపలక: చూ, దింపు. 3.

అడ్డపట్టు, దే. స. క్రి. (అడ్డము + పట్టు) అడ్డముగాపట్టు.

అడ్డపట్టుపాప, ద్వ. వి: చూ, శిఱుపు.

అడ్డపట్టె, ద్వ. వి: చూ, రూ-అడ్డపట్టియ.

అడ్డపడు, ద్వ.అ. క్రి. (అడ్డము + పడు): చూ, రూ-అడ్డిపడు.

అడ్డపాటు, ద్వ. వి. 1: చూ, రూ-అడ్డంకి; 2. తిరోధానము. మఱుఁగు: చూ, స్థగనము. 1.

అడ్డపాటులేనివాఁడు, ద్వ. విణ: చూ, స్వచ్ఛందుఁడు.

అడ్డిపాప, దే. వి. (అడ్డము + పాప): చూ, అడ్డపట్టుపాప; 2. దూరదృష్టిలేనివాని కన్నులలోని పాప: చూ, లోచనము, 1-ంఓ.

అడ్డపెట్టు, దే. వి. (అడ్డము + పెట్టు) 1: చూ, అడ్డంకి; స. క్రి. 2: చూ, సంరోధించు; 3. ఈఁకపెట్టు, జోడించు: చూ, సంధించు. 1.

అడ్డబాస, దే. వి. ముక్కుముంగర, నాసామణి: చూ, భూషణము. ఎ-ఓ-ఈ. (ఇదివిలువగలరత్నము, బంగారము, మంచిముత్యము మొ॥ వానితోఁజేయఁబడి స్త్రీలు ముక్కున ముందుధరించుకొను అలంకారము. ఇది స్త్రీలయుచ్ఛ్వాస నిశ్శ్వాసములను పరిశుభ్రము చేయును, దంపతులు పడకయందున్నప్పు డుచ్ఛ్వాస నిశ్శ్వాసములను పరిశుభ్రము చేయుచు, సుఖమునిచ్చును. ఇది హిందువుల సాంప్రదాయము. వేమన 14. ప) [బొట్టు. 1-ఇ.

అడ్డబొట్టు, దే. వి. శివమతస్థుల నుదుటి అలంకారము: చూ,

అడ్డమాఁటు, దే. వి. అడ్డముచెప్పు.

అడ్డమాను, దే. వి. (అడ్డము + మాను): చూ, అడ్డవట్టియ.

అడ్డము, దే. వి. 1: చూ, రూ-అడ్డంకి; 2: చూ, అడ్డిపాటు. 2; 3. తాకట్టు: చూ, వారకము. (1); 4. జామీనుదారుఁడు: చూ, లగ్నకుడు. 1. విణ. 5: చూ, రూ-అడ్డంకి. (వృత్తియందు అంత్యవర్ణము లోపము. అడ్డకట్టు, అడ్డగాలు, అడ్డవేడెము మొ॥).

అడ్డముచేయు, దే. స. క్రి: చూ, నిలుపుచేయు.

అడ్డములేనివాఁడు, ద్వ. వి: చూ, అడ్డపాటులేనివాఁడు.

అడ్డరిక, సం. వి. ఆ. స్త్రీ. ఒబ్బిట్టు: చూ, భక్ష్యము. 1-ఇ-ఎ.

అడ్డవాట్లు, దే. వి. బ. (అడ్డము + వాట్లు): చూ, అడ్డంకి.

అడ్డవాతియమ్మ; ద్వ. వి (అడ్డము + వాయి + అమ్మ) విశాలముఖసాయకము, పాఅమ్మ: చూ, బాణము. 1-ఙఓ.

అడ్డవేడెము. ద్వ. వి. (అడ్డము + వేడెము) పామునడకవంటి గుఱ్ఱపునడ: చూ, హయము. 1-ఓళ-(ం3).

అడ్డసరము, వై. వి అటరూషః. వైద్యమాత*: చూ, సింహాస్యము. 1.

అడ్డసాళులు, ద్వ. వి. ఁ. (అడ్డము + సారెలు) రూ-అడ్డసాళ్ళు 1. పాచికలు: చూ, వ్యవహారము. 4-ఓ; వా. 2. అడ్డు ప్రశ్నలు: చూ, సవాలు. 1-ఁ.

అడ్డాదిడ్డి, వా. విణ. (అడ్డము + దిడ్డి) అక్రమము.

అడ్డాణము, పం వి. అ. న. = అడ్డణము: చూ, భక్ష్యము. 1-రా; 2- = అడ్డణము. ఒడ్డనము, డాలు, కేడెము; చూ, హరిగి.

అడ్డాదిడ్డి, దే. విణ. (అడ్డము + దిడ్డి) క్రమముతప్పినది: (సం. ప.) అక్రమము.

అడ్డి, దే. వి. 1: చూ, అడ్డవాటు. 1; 2: చూ, అడ్డపాటు. 2; అప. విణ. 3. అడ్డినది.

అడ్డిగ, వై. వి. రూ-అడ్డగ.=అర్ధపణము. 1. రూకలోసగము; 2. రెండుపాతికలు (పాతిక = ఒకగురివెందగింజయెత్తు; రెండు అడ్డిగలు=ఁ చిన్నము.)

అడ్డిగలు, దే. వి. ఆఁడువారిమెడనగ: చూ, భూషణము. 2-ఓ-(ఁ).

అడ్డిపడు, ద్వ. అ. క్రి: చూ, నట్టువడు.

అడ్డీ, దే. వి. అనుకైన వస్తువుయొక్క పూఁత. (అప్ర.)

అడ్డు, దే. వి. 1: చూ, రూ-అడ్డంకి; విణ. 2. అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1; స. క్రి. 3. అడ్డగించు: చూ, సంరోధించు.

అడ్డుగ, వై. వి. 1:చూ,రూ-అడ్డిగ: వా. అప. 2. అడ్డముగను

అడ్డుగఱ్ఱ, దే. వి. (అడ్డు + కఱ్ఱ) 1: చూ, అడ్డంకి; 2. తలుపు నడ్డగించు గడియ: చూ, విష్కంభము. 2; విణ. 3: చూ, సంరోధము.

అడ్డుగుఱ్ఱ, దే. వి. 1: చూ, రూ-అడ్డుగఱ్ఱ. 1; 2: చూ, రూ-అడ్డుగఱ్ఱ. 2.

అడ్డుగొను, దే. అ. క్రి. (అడ్డు + కొను): చూ, అడ్డిపడు.

అడ్డుపెట్టు, వా. స. క్రి. నిలిపి ఉంచు.

అణఁకువ, ద. వి: చూ, రూ-అడఁకువ.

అణఁగారు, దే. అ. క్రి: చూ, రూ-అడఁగారు.

అణఁగినమెడ, దే. వి: చూ, అంటుమెడ.

అణఁగు, దే. అ. క్రి: చూ, రూ-అడఁగు.

అణఁగుట, దే. వి: చూ, రూ-అడఁగుట.

అణఁచు, దే. ప్రే: చూ, రూ-అడఁచు.

అణక, దే. వి: చూ, రూ-అంక. 2.

అణకము, సం. విణ. తక్కువైనది: చూ, హీనము. 1.

అణకించు, దె. స. క్రి: చూ, రూ-అడకించు. 1.

అణకుఁడు, సం. విణ. రూ-అణుకుఁడు. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు. 2-ఎ. [భూమి. 1-3.

అణవీనము, పం. విణ. అణువులు పండుపొలము: చూ,

అణవ్యము, —పై.—

అణా. వా. వి. రూపాయలో పదియాఱవవంతు.

అణి, పం. వి. ఇ. పు. స్త్రీ. 1. రూ-ఆణి. చాయమేకు: చూ, బండికన్ను; 2 చివర: చూ, సుద. 1; 3: రూ-ఆణి. ఎల్ల: చూ. సీమ. 1.

అణిమ, సం. వి. న్. పు. 1. సూక్ష్మముగఁ జేయునది: చూ, సిద్ధులు. 1-ఁ. 2. అణుత్వము: చూ, స్వల్పము; 3. అణిమయను నది తన్నుఁగాని ఇతరమయిన గొప్పవస్తువునుగావి అణువుగాఁ జేయునట్టిశక్తి.

అణీయము, సం. విణ. (ఈకారాంతమైనపుకు అణీ యస్ అని రూపము) మిక్కిలియణువు: చూ, అణిమ. 2.

అణుకుఁడు, సం. విణ. 1: చూ, రూ-అణకుఁడు; 2. నేర్పరి: చూ, సమర్థుఁడు.

అణుఁకువ, దే. వి: చూ, రూ-అడఁకువ.

అణుకులాచలన్యాయము, న్యా. పరమాణువునకును పర్వతమునకును జాలహెచ్చు తగ్గుండుననురీతి.

అణుకువాఁడు, దె. వి. మల్లజాతీయునికంటె నన్యుఁడు.

అణుజు, దే. వి. 1: చూ, రూ-అడుజు; 2. ఈఁకరాల్చినపక్షి, కురుజు: చూ, పక్షి. 1-ర.

అణుభావము, సం. వి. అ. న. మెఱుపు: చూ, విద్యుత్తులు.

అణువు, సం. వి. ఉ. పు. 1. లేశము: చూ, స్వల్పము; ఐ. 2. కొఱ్ఱలకంటె ఇంచుకంత గొప్పయైన వ్రీహిధాన్యము. చిఱువడ్లుఅని కొందఱు: చూ, ధాన్యము. 1-ంఓ; విణ. 3. అత్యల్పము: చూ, స్వల్పము.

అణ్ణులు, అం: అ. ఇ. ఉ. అనునవి.

అతంత్రము, సం. విణ. = అదంత్రము. హక్కులేనిది.

అతఁడు, దే. స. ఆశబ్దమునకు మహదర్థక పూజ్యైకవచనము, ఆమనుష్యుఁడు: రూ-అతగాఁడు - అతగాఁడు - అతఁడు, అతను, ఆయన.

అతకరించు, వై. స. క్రి. 1. = అధఃకరించు, క్రిందుపఱచు, హరి. పూ. ళ-ఎఓ: చూ, తగ్గించు; 2. జవదాఁటు: చూ, దాఁటు. 9.

అతకర్ణము, సం. వి. అ. న. తప్పు: చూ, సొంటు. 1.

అతగాఁడు, దే. స: చూ, రూ-అతఁడు.

అతగుఁడు, దే. వి. బక్కవాఁడు: చూ, శాతుఁడు.

అతటము, సం. వి. అ. పు. ఎక్కఁగూడని ప్రదేశము:

అతద్గుణము, అం. ఒక యర్థాలంకారము. అన్యగుణసంగతమయ్యును బరగుటా వంగీకృతి: చూ, అలంకారము.

అతను, దే. ప: చూ, రూ-అతఁడు.

అతమఁడు, సం. వి. ఉ. పు. 1. మరుఁడు: చూ, మన్మథుఁడు; విణ. 2. అధికుఁడు: చూ, హేమాహేములు.

అతరాపురేటు, వా. వి: చూ, అజిబాజురేటు.

అతర్కణము, వై. వి. = అధఃకరణమ్. మట్టుమీఱినకార్యము: చూ, వ్యాపారము. 1-ంఐ.

అతర్క్యము, సం.విణ. అగోచరమైనది. (బుద్ధికి లోఁబడనిది).

అతలకుతలపడు, ద్వ. అ. క్రి. తడిఁబడు:చూ, వేఱువడు. 1-ం.

అతలకుతలము, దే. వి. రూ-అతలాకుతలము, అలపట: చూ, క్రమము. 1.

అతలము, సం. వి. అ. పు. 1. భూలోకమునకుఁ గ్రిందిలోకము: చూ, లోకములు; అం. 2: చూ, అధోలోకము.

అతలస్పర్శము, పం. విణ. మిక్కిలి లోఁతుకలది, అడుగుభాగముయొక్క స్పర్శలేనిది: చూ, లోఁతు. 2-ం.

అతసి, సం. వి.ఈ.స్త్రీ. = అగసి*: చూ, 1. ఋకనాపము.

అతి, సం. అవ్య. 1. అధికము: చూ, హేరాళము. 1; 2. పూజ: చూ, సపర్య; 3. గంతు: చూ. లంఘ; 4. భయము: చూ, సాధ్వసము; 5. మీఱుట, క్రమము తప్పుట: చూ. వ్యత్యయము. 1-౨; 6. ప్రతి, మాఱు: చూ, సమానము. 2; 7. బఱ్ఱు: చూ, రోగము. 1; 8. నాశము: చూ, పంస్థ. 3; 9. వ్యాప్తి, క్రమ్మట: చూ, సంవృతము. 1.౧; 10. ఆవృత్తి: చూ. మరలఁబాటు. 1; 11. ఆరోపణము: చూ, ఆరోపము. 2; 12. ఆజ్ఞ: చూ, వెలవు; 13. త్వర: చూ, సంభ్రమము. 1; 14. మోసము: చూ, వంచన; 15. ప్రార్థన: చూ, స్తోత్రము; 16. ప్రశ్నార్థకము: చూ, వవాలు; 17. అంగీకారార్థకము: చూ. సమ్మతి. 1; 18. గౌరవము: చూ. సన్మానము. 1; ఉప. 19. "అతి"యను ఉపసర్గతోఁజేరినవి: అతిక్రమము, అతివృష్టి. అతిరేకము, అతిశయము, అతిహసితము. మొ; దే. అవ్య. (1)=అడి, అమితమైనది: చూ, హేరాళము. 1-౨.

అతికతమము, సం. విణ. అతిసమీపము: చూ, సమీపము 1-౩.

అతికాయము, సం. విణ. బ్రహ్మాండమైనది.

అతికాయుఁడు, సం. విణ. 1. బ్రహ్మాండమైన యాకారముగల మనుష్యుఁడు: చూ, మనుష్యుఁడు. 1-౨. 2. ఒకానొక రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1-౪.

అతికించు, దే. స. క్రి. కూర్చు: చూ, సంధించు. 3.

అతికృచ్ఛ్రము, వా. వి. 1. మిక్కిలికష్టమైనది; అం. 2. చాంద్రాయణాది ప్రాయశ్చిత్త వ్రతములలో నొకటి, ఏకభుక్తము. ఆయాచితాన్నభక్షణము, నక్తభోజనము వీనిని ముమ్మాఱు ఆచరించునపుడు పట్టెడు పట్టెడు అన్నము తినవలయును. ఇటుల తొమ్మిదిరోజులు చేసినతరువాత మూఁడుదినము ఉపవసించి యుండుట: చూ, కృచ్ఛ్రము. 3.

అతికృష్ణమచ్ఛము, వా. వి. నాశలక్షణము: చూ, లక్షణము: 1-౨౨.

అతిక్తఫల, వం. వి. ఆ. స్త్రీ. కరుబూజిదోస*: చూ, హరివాలుకము. 1-౨.

అతిక్రమము, సం. వి. అ. పు. 1. మీఱుట, క్రమము తప్పుట: చూ, వ్యత్యయము. 1; 2. శత్రులఁగూర్చి దండెత్తిపోవుట: చూ, అభిక్రమము. 1; 3. ఆలస్యము: చూ, విలంబము. 1; ఉప. 4. (ఇచ్చట "అతి" యనునది ధాత్వర్థమును "దాఁటిపోవు" అనునర్థముగా మార్చినది.)

అతిక్రమించు, వం. స. క్రి. తరించు: చూ, దాఁటు. 9.

అతిక్రాంత, అం: చూ, ఆకాశచారులు.

అతిక్రాంతము, సం. విణ. 1. అతిక్రమించినది: చూ, అతీతము 1; అం. 2: చూ, ఆకాశమండలములు; 3: చూ, కరణములు.

అతిక్రాంతి, వం. వి. ఇ. స్త్రీ. మీఱుట: చూ, వ్యత్యయము. 1.

అతిఖట్వుఁడు, వం. వి. అ. పు. మంచమును మించిన పొడవు గలవాఁడు: చూ, మనుష్యుఁడు. 1-౬.

అతిఖరము, వం. వి. అ. పు. 1. కాకివెదురు*: చూ, ఖరము. ౫; విణ. 2. మిగులతీక్ష్ణమైనది.

అతిగండము, వం. విణ. 1. పెద్దచెక్కిళ్ళుగలది; అం. 2: చూ, యోగములు.

అతిగుహ, సం. వి. ఆ. స్త్రీ. మయ్యాకుపొన్న*: చూ, [సాలపర్ణి.

అతిచర, సం. వి. అ. స్త్రీ. మెట్టతామర*: చూ, సహాసపత్రము. 1-౧.

అతిచారము, అం: చూ, గ్రహగతులు.

అతిచిత్రతమము, అం: చూ, మార్గప్రాణములు.

అతిచ్ఛత్ర, సం. వి. ఆ. స్త్రీ. రూ-అతిచ్ఛత్రక. 1. అవాక్పుష్పి*: చూ, సదాప; 2. ఏనుఁగుతుమ్మి*: చూ, స్ఫూర్జకము. 1-౩.

అతిచ్ఛత్రక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

అతిచ్ఛత్రము, సం. వి. అ. పు. గ్రుడ్డికామంచి*: చూ, తృణము. 1-౧౩.

అతిచ్ఛిద్రము, అం: చూ, తాళమార్గములు.

అతిజగతి: చూ, ఛందస్సులు.

అతిజవుఁడు, సం. విణ. మిక్కిలివడిగ నడచువాఁడు: చూ, జంఘాలుఁడు.

అతితృష్ణానకర్వ్యా తృష్ణాంనైవ పరిత్యజేత్, న్యా. అతితృష్ణ గూడదు. బొత్తుగాఁ దృష్ణనువిడువను గూడదు.

అతిదీర్ఘాతిహ్రస్వాంగము, అం. విధవాలక్షణము: చూ, లక్షణము. 1-౪౩.

అతిథి, సం. వి. ఇ. పు, స్త్రీ. 1. విందునకు పిలువఁబడినవాఁడు: చూ, విందు. 4; 2. అగంతుకుఁడు, కాలనియమము లేక అన్నార్థియై వచ్చినవాఁడు, పరదేశమునందుండి వచ్చినవాఁడు: చూ, విందు. 4-౧; పు. 3. వగపు: చూ. శోకము. 1; 4. కోపి: చూ, రోషణుఁడు; 5. కుళునికొడుకు: చూ, సూనుఁడు. 1-౩౧.

అతిథిక్రియ, అం. అతిథి సత్కారము. యజ్ఞములలో నొకటి: చూ, యజ్ఞములు.

అతిథిపూజ, అం: రూ-అతిథిపూజనము. చూ, యజ్ఞములు.

అతిథిపూజనము, —పై.—

అతిథిసత్కారము, అం: చూ, అతిథిక్రియ.

అతిథిసపర్య, అం: చూ, అతిథిసత్కారము.

అతిదేశము, సం. వి. అ. పు. 1. ఒకచోట చెప్పఁబడిన దానిని సామ్యమును బట్టి మఱియొకచోట నుపయోగపఱచుట: 2. బదులు, మాఱు: చూ, సమానము. 2.

అతిధృతి, సం. వి. ఇ. స్త్రీ. 1. ధైర్యశాలి: చూ, దిట్టఁడు; అం. 2: చూ, ఛందస్సులు.

అతిను, సం. వి. ఉ. న. అతినౌక. ఓడకుమించిననీరు: చూ, సలిలము, 1-౪.

అతినువు, సం. విణ. ఉ. ఓడగడచినది, ఓడదాఁటినది.

అతినౌక, సం. వి. ఆ. స్త్రీ: చూ, అతిను.

అతిపథము, సం. వి. అ. పు. మంచిత్రోవ: చూ, మార్గము. 1-౨.

అతిపథుఁడు, సం. విణ. మార్గము నతిక్రమించినవాఁడు.

అతిపరిచయన్యాయము, న్యా. మిక్కిలి పరిచయముచేత మనుష్యునియం దనాదరము గలుగును. (అతిపరిచయాదవజ్ఞా.)

అతిపాతము, స. వి. అ. పు. మీఱుట: చూ, వ్యత్యయము. 1.

అతిబల, సం. వి. ఆ. స్త్రీ. 1. గాలివానతోఁ గూడినవాన: చూ, వాన. 1-౩; 2. విశ్వామిత్రుఁడు రాముని కుపదేశించిన బల, అతిబల అను రెండువిద్యలలో నొకటి;

3. ముత్తవపులగము*: చూ, వహాదేవ; 4. అడవిప్రత్తి*: చూ, పముద్రాంత. 3-ం; 5. చిట్టాముదము*: చూ, వ్యడంబకము. 1-3; విణ. 6. మిక్కిలిబలముగలది.

అతిబలుఁడు, సం. విణ. 1. బలవంతుఁడు: చూ, శక్తుఁడు; 2. యముఁడు: చూ, హరి. 5.

అతిభూమి, వం. వి. ఇ. స్త్రీ.అతిశయము:చూ,హేరాళము.1-ం.

అతిభేదము, సం. వి. అ. పు. గ్రహణి: చూ, రోగము.1-ం3.

అతిమధురము, పం. వి. అ. వ. 1: చూ, యష్టిమధుకము; విణ. 2. మిక్కిలి తియ్యనిది: చూ, మధురము. 4-ం.

అతిమాత్రకుఁడు, సం. విణ. గొప్పవాఁడు: చూ, స్వామి. 3.

అతిమాత్రుఁడు, సం. విణ. అతిశయవంచుఁడు: చూ, హెచ్చు గలవాఁడు.

అతిమాత్రము, సం. క్రి. విణ. అ. న. 1. పెల్లు: చూ, హేరాళము. 1; విణ. 2. ఎక్కువైనది: చూ, హేరాళము. 1-ఒ; అం. 3: చూ, అర్థదోషములు. (లోకాతీతమైనదానినిగాఁ జెప్పుట).

అతిమానము, అం: చూ, హేయగుణములు.

అతిముక్తకము, సం. వి. అ. పు. రూ-అతిముక్తము. 1. నెమ్మి*: చూ, స్యందనము; 3. పూంగురివెంద*: చూ, శ్వేతపాకి. 1-3; 3. తుమికి*: చూ, స్ఫూర్జకము.

అతిముక్తము, —పై.—; విణ. 4. ఫలములేనిది, కూడిక లేనిది: చూ, విష్ఫలము.

అతిముక్తుఁడు, సం. విణ. మిగుల నాసక్తి గలవాఁడు: చూ, లుబ్ధుఁడు. 2.

అతిమూత్రము, సం. వి. అ. న. ఉచ్చ హెచ్చుగా వెలువరించు రోగము: చూ, రోగము. 1-ం.

అతిమేచక, సం. వి. ఆ. స్త్రీ. నల్లదింపెన*: చూ, విష్ణు క్రాంత. 1-3.

అతిరక్తము, సం. విణ. 1. రూ-అతిరిక్తము. అధికమైనది: చూ, హేరాళము, 1-ఒ; 2. ముత్తియములలోని యెఱ్ఱని దోషము: చూ, రత్నములు. ం-ం-౨ం.

అతిరథుఁడు, సం. వి. అ. పు. పెక్కువిలుకాండ్రతోఁ బోరెడి యోధుఁడు: చూ, భటుఁడు. 1.

అతిరసము, సం. వి. అ. పు. = అటికె: చూ, భక్ష్యము. 1-3.

అతిరాత్రము, పం. వి. అ. పు. 1. యజ్ఞభేదము: చూ, యజ్ఞము 1-౨; 2: చూ, సోమయజ్ఞములు.

అతిరిక్తము, సం. వి. ఆ. పు. 1. ఇంగిలీకము: చూ, హింగుళము; విణ. 2. రూ-అతిరక్తము. హెచ్చినది: చూ, హేరాళము. 1-ఒ.

అతిరుహ, సం. వి. ఆ. స్త్రీ. మెట్టతమ్మి*: చూ; పహ్రపత్రము. 1-ం.

అతిరేకము, సం. వి. అ. పు. 1. అతిశయము: చూ, హేరాళము. 1-ం; ఉప. 2. అతి యను ఉపసర్గ యిచ్చట ధాత్వర్థమును "హెచ్చు" అనునర్థమునకు మార్చినది.

అతిరోమశము, వం. వి. అ. పు. మేఁక: చూ, మేషము. 1.

అతిలుబ్ధుఁడు, వం. విణ. మిక్కిలి పిసినిఁగొట్టు:చూ,లోభి.1-ం.

అతిలోభానాశాయ, న్యా. అతిలోభమునాశమునకుఁగారణమగును.

అతివ, దే. వి. ఆఁడుది: చూ, స్త్రీ. 1.

అతివక్త, సం. విణ. తానుపలుక నిశ్చయించిన యర్థమును లెస్సగా నిర్వహించువాఁడు. వాఙ్మ: చూ, సుధి. 1.

అతివస, వై. వి. = అతివిషా*: చూ, విష. 1.

అతివాదము, వం. వి. అ. పు. పరుషముగా మాటలాడుట: చూ, శబ్దము. 2-ఓ.

అతివాసము, వై. వి. = అధివాసరమ్. శ్రాద్ధదినమునకు ముందు దినము: చూ, అధివాసరము.

అతివాహికుఁడు, వం. వి. అ. పు. నరకమందున్న యాతనా జీవుఁడు: చూ, హంసుఁడు. 2-౪.

అతివినయో ధూర్తలక్షణమ్, న్యా. (స్పష్టము.)

అతివిష, సం, వి. ఆ. స్త్రీ. = అతివస: చూ, అతివస*.

అతివీర్యవతీవభేషజే బహూరల్పీయసిదృశ్యతేగుణః, న్యా. అల్ప వస్తువునందును మిక్కిలి వీర్యవంతమగు వౌషధమునందు వలెనే పెద్దగుణము కానవచ్చును.

అతివృష్టి, సం. వి. ఇ. స్త్రీ. 1. దేశమునకు హానికరమైన హెచ్చువాన: చూ, వాన. 1-ం౧; అం. 2: చూ, ఈతి బాధలు; ఉప. 3. ఇచ్చట వృద్ధిశబ్దముతో సమసించి "మిక్కిలి" యను నర్థము నిచ్చినది.

అతివేలము, వం. క్రి. విణ, అ. న. 1. అతిశయము: చూ, హేరాళము. 1; విణ. 2. అధికమైనది: చూ, హేరాళము. 1-ఒ.

అతిశక్తిత, సం. వి. ఆ. స్త్రీ. అధికబలము: చూ, శక్తి. 1-ం.

అతిశక్వరి, అం: చూ, ఛందస్సులు.

అతిశయము, సం. వి. అ. పు. 1-ఆధిక్యము: చూ, హేరాళము. 1-ం; ఉప. 2. "అతి"యను ఉపసర్గ ఇట ధాత్వర్థమును "ఆధిక్య"మను నర్థమునకు మార్చినది.

అతిశయవంతుఁడు, పం. విణ. (త్. ఈ.త్) ఏకాంతుఁడు: చూ, హెచ్చుగలవాఁడు.

అతిశయించు, సం. అ. క్రి. పెంపుమీఱు, చూ, సందడించు. 2.

అతిశయిల్లు, —పై.—

అతిశయోక్తి, అం. ఉపమేయమును గప్పివేసి ఉపమానము మాత్రము కవిప్రౌఢోక్తిమూలముగాఁ జెప్పఁబడినది. ఇది సప్తవిధములనున్నది. పంబంధ, అసంబంధ, అక్రమ, చపల, అవహ్నవ, అభేద, భేదకాదిభేదములు: చూ, అలంకారము. 3.

అతిశాయనము, వం. అవ్య. ఎక్కుడు, కిమ్: చూ, అతిశయము. 1.

అతిశాయి, సం. విణ. (న్. ఈ.న్) అతిశయించినది: చూ, హేరాళము. 1-ఒ.

అతిశృంగకము, వం. వి. అ. పు. 1. శృంగి, కొమ్ముచేప:చూ, మత్స్యము. 1-ఓ; విణ. 2. పెద్దకొమ్ములుగలది.

అతిశోభనము, నం. విణ. ముఖ్యమైనది: చూ, శ్రైష్ఠ్యము.

అతిసర్జనము, సం. వి. అ. న. 1. ఈవి: చూ, వ్సర్గము. 3; 2. దోషము: చూ, వృజినము. 1.

అతిపర్వత్రగర్హ్యతే. "అతి" యెందును గర్హింపబడును.

అతినర్వత్రవర్జయేత్, న్యా. "అతి" యెందును గూడదు.

అతిసారకి, సం. విణ. (న్. ఈ.న్) అతిసార రోగముగలవాఁడు: చూ, వ్యాధితుఁడు. 1-ఒ.

అతిసారనుత్తు, సం. వి. ద్. పు. కొడినె*: చూ, వత్సకము.
అతిసారము, వం. వి. అ. పు. గ్రహణి: చూ, అతిఛేదము.
అతిసౌరభము, సం. వి. అ. పు. మిక్కిలి పరిమళముగల తియ్యమామిడి*: చూ, మామిడి. 1-ఇ.
అతిస్థూలమహోకృకాంగము, ఆం: చూ, అతిదీర్ఘాతిహ్రస్వాంగము
అతి ఎృళ. సం. వి. ఆ. స్త్రీ. పూతిగడ్డ*: చూ, రాజార్హము. 1-౨౯.
అతిహసితము, పం. వి అ. న. 1. శరీర కంపముతో గూడిన నవ్వు; ప్రహసితము: చూ, హాస్యము. 1-ఇ; అం. 2: చూ, హాస్యములు.
అతీంద్రియము, సం. విణ. నేత్రాదీంద్రియములచే నెఱుగరావిది, ప్రత్యక్షము కానిది: చూ, వినాశము. 2.
అతీతకాలము, వా. విణ. కాలదోషము, గడువుదాటినది.
అతీత, అం: చూ, టక్కజభాషలు.
అతీతము, నం: విణ: చూ, అతిక్రాంతము.
అతీతుడు, సం. విణ. సత్వరజస్తమములను దాటినవాడు.
అతీవ, సం. అవ్య. చాల: చూ, హేరాళము. 1-ళ.
అతుకు, దే. వి. రూ-అదుకు. 1: చూ, వంచానవసనఖండము; 2: చూ, మాటు; 3. బట్టలకుట్టు: చూ, సౌచికము; 4. అతికినతావు; అ. క్రి. రూ-అదుకు 5. కూర్చు: చూ, సంధించు. 1; 6. ప్రేమముడించు: చూ, సంధించు. 2; న. క్రి. రూ-అదుకు. 7. అతికించు, కూర్చు: చూ, సంధించు. 3; 8. పొందు: చూ, సక్తమగు; 9. తాకు: చూ, స్పృశించు.
అతుకుబడి, దే. వి: చూ, అమరకము.
అతుకువేయు, దే. స. క్రి. కూర్చు: చూ, సంధించు. 3.
అతులము, పం. విణ. సరిలేనిది: చూ, రూ-అతులితము, అన్యము, అసమానము.
అతులితము, సం. విణ.—పై.—
అతుఱుడు, వం. విణ: చూ, ఈడులేనివాడు.
అతుల్యలంబము, వా. వి: చూ, విషమచతుర్భుజము.
అతుల్యవిక్రమము, పం. వి. అ. పు: చూ, సింహము.
అతృప్తుడు, పం. విణ: చూ, తనివిలేనివాడు.
అత్త, నం. వి. ఆ. స్త్రీ. 1. అక్క: చూ, సహోదరి; 2. అమ్మ: చూ, మాత. 1; దే. వి. (1) మగనితల్లి: చూ, అత్తమ్మ, అత్తయ్య. (నం. వ) అంబిక; (2). భార్యతల్లి: చూ, అత్తమ్మ, అత్తయ్య, (సం.వ) అంబిక; (3). అండ్రితోబుట్టువు: చూ, మేనత్త; (4). మేనమామభార్య, మాతుల: చూ, భార్య. 1-౪౯: అం. శ: చూ, గయాపిండదానార్హులు.
అత్తడము, దే. వి. 1. కొన్నికాగితముల కలయిక, కాగితపు అట్ట: చూ, అట్ట. 4; వా. వి. 2. మాటమాటకలియుట; 3. భార్యాభర్తలకలయిక; 3. ఒకని మాటతో మఱియొకని మాట కలియుట.
అత్తడి, దే. వి. రూ-నత్తడి. గోడిగ బుతువు. గోడిగ=ఆడుగుఱ్ఱము: చూ, హయము. 1-ం. [ముడుచు*.
అత్తపత్తి, దే. వి. (వ్యు - అత్తుకొనునది): చూ, సోకుడు
అత్తమిల్లు, దే. అ. క్రి. 1. పండుకొను. అచ్చ. బాల. ం౫౬: చూ, శయనించు; 2. క్రమ్ము. జై. ౩-౯౭: చూ, వ్యాపించు; ఓ = అప్తమ్. అప్తమింపు. కా శ. ం-ం౩౩: చూ, నిండి
పడు; 4. ఒఱగు. స్వా. ౩-౩౭: చూ, వ్రాలు. 3; 5. ఉపశమిల్లు: చూ, క్రుక్కు (4); 6. చెడు: చూ, నశించు.
అత్తము, దే. వి. 1. అరటిపండ్లగెల. రూ-అత్తెము: చూ, గెల; 2. పూలగుత్తి: చూ, పూగుత్తి; 3. గెలలో నొకభాగము; 4. సస్యగుచ్ఛము, వరిపొట్ట; కట్ట: చూ, పొట్టకట్ట; 5: గుంపు: చూ, సమూహము: వా. 6. వ్యతి:- అంటము, చేరము.
అత్తమ్మ, ద్వ. వి. (అత్త+అమ్మ): చూ, అత్త. (1), (2), (3), (4), (5).
అత్తయ్య, ద్వ. వి.—పై.—
అత్తరము, దే. వి. తొందరపాటు: చూ, సంభ్రమము. 1.
అత్తరు, దే. వి. 1. రూ—అత్తరువు. తావినూనె: చూ, ప్రభోధనము, అం. 2: చూ, గంధములు.
అత్తటి, దే: వి. (ఆ+తటి) ఆసమయము.
అత్తలము, దే. వి. రూ-అత్తళము. 1. కుంతము, పొడుచువట్టి యొకానొక ఆయుధము. భార. శల్య. ం-౩౦ం: చూ, బాణము. 1-ంం; 2. బల్లెము. చెముడాకువంటి అలుగుగల బాణము. కళా. ం-ఇ౭: చూ, బాణము. 1-ఇం.
అత్తవారు, వా. వి. 1. భార్య పుట్టింటివారు; 2. భర్తపుట్టింటివారు.
అత్తి, వై. వి.=అంజీర్, అంజూరు.*: చూ, మేడి; 2. ఏమఱు: చూ, హస్తి. 1.
అత్తిక, సం. వి. ఆ. స్త్రీ. నాట్యపరిభాషయందు అక్క. అంతిక: చూ, అప్ప ౩.
అత్తిల్లు, వా. వి. 1. భార్యపుట్టిన యిల్లు: చూ, సదనము. 1-౭౪; 2. భర్త పుట్టినయిల్లు: చూ, సదనము. 1-౭ఇ.
అత్తు, దే. వి. 1. రూ-అత్తెము - హత్తు. మైనపుగుడ్డ: చూ, వస్త్రము. 1-౪ం; అ.క్రి. రూ-హత్తు. 2. పొందు. విజ్ఞా. వ్య. కాం. ం-౩౬: చూ, సక్తమగు; 3. కలుగు, పుట్టు. పంచ. నా. ం-ంం౯: చూ, సంభవించు; 4. యుక్తమగు: చూ, సరిపడు. 2; పా. 5. అకారము; చూ, వర్ణము. 1:
అత్తుకొను, దే.అ.క్రి.1. పొందు: చూ, సక్తమగు; 2. కలుగు: చూ, సంభవించు; 3.జితపడు: చూ, సూత్రపడు; 4.కత్తిరిగలయు: చూ, పంకిలమగు.
అత్తెము, దే. వి. 1. రూ-అత్తము: చూ, గెల; వై. వి. 2. = హస్తతోరణమ్. హస్తకవచము. ఉ. రా. ౭-౪ం౩; చూ, వారవారణము. 1-ం; 3. మైనపుగుడ్డ: చూ, వస్త్రము. 1-౪ం.
అత్తెనరు, దే. వి. (అత్తు+ఎనరు) (వ్యు-అత్తుకొనునది.) రూ-ఎత్తెసరు, గంజివారకుండా అన్నముతో నిమిడిపోవునట్లు పెట్టెడి ఎపరు "అత్తెసరు మెతుకులు"; 2. కోష్ణజలము, మొదట బియ్యము కడిగి నీటితో నింపి ప్రొయ్యిమీదనుంచువది, ఎత్తెసరు: చూ, నఖంపచము. (రూ-బ. అత్తెసళ్లు.)
అత్యంతకోపనుడు. సం. వి. అ. పు.మిక్కిలి కోపించువాడు: చూ, రోషణుడు.
అత్యంతతిరస్కృతవాచ్యములు, అం: పదగతము, వాక్యగతము (2)
అత్యంతము, సం. క్రి. విణ. 1. అతిశయము: చూ, హేరాళము. 1: 2. కడు, అందంద, ఆడాడ: చూ, మఱి మఱి.

1; 3. అధికమైనది: చూ, హేరాళము. 1-౩; అం. 4: చూ, సంఖ్యాభేదములు.

అత్యంతయుక్తి, అం; చూ. రతిబంధములు.

అత్యంతవంతుఁడు, సం. విణ. త్. మిక్కుటముగలవాఁడు: చూ. అనవరతుఁడు.

అత్యంతాతిశయోక్తి, అం. కారణము లేకుండఁగనే కార్యము జరుగుట; చూ, అలంకారము. 3.

అత్యంతాయ, సం. అవ్య. 1: చూ, అతివ; 2. మిక్కిలి, హెచ్చు: చూ, హేరాళము. 1.

అత్యగ్నిష్టోమము, అం. 1: చూ, నహీనతానములు; 2: చూ, సోమయజ్ఞములు.

అత్యధికము, సం. విణ. మిక్కిలిహెచ్చు: చూ, హేరాళము. 1-ఁ.

అత్యధ్యక్షము, సం. విణ. (ఇంద్రియముల కగువడనిది) అతీంద్రియము; కానరానిది: చూ, వినాశము. 2.

అత్యమ్లపర్ణి, పం. వి. ఆ. స్త్రీ. పుల్లబచ్చలి*: చూ. బచ్చలి. 1-౨.

అత్యయము, సం. వి. అ. పు. 1. మీఱుట: చూ, వ్యత్యయము; 2. చేటు: చూ, సంస్థ. 3; 3. ఙోహారు, నతి: చూ, హాచీగలు. 1-౫; 4. తప్పు: చూ, పొంటు; 5. మనఃపీడ: చూ, శోకము; 6. మరణము: చూ, సావు.

అత్యరాళము, పం. వి. అ. పు. 1. అరాళమనెడి యేనుఁగు కంటె మిక్కిలి ప్రమాణముగల యేనుఁగు: చూ, హస్తి. 1-౩-(౩). (ఇది నింద్యము); విణ. 2. నానావిధవక్రము, వంకరటింకర: చూ, వేల్లితము. 3-౨.

అత్యర్కము, సం. వి. అ. పు. వెట్టిజిల్లేడు*: చూ, వికీరణము. 1-౩.

అత్యర్థమధురము. సం. విణ. చెవులకు విన నింపయినది. (వలుకు): చూ, స్వాంతము. 3. (చూ, శబ్దము. 2.)

అత్యర్థము, వం. క్రి. విణ, అ. వ. 1; అతిశయము: చూ, హేరాళము. 1-ఁ; విణ. 2. అధికమైనది: చూ. హేరాళము. 1-౫.

అత్యల్పము, సం.విణ. 1. మిక్కిలి కొంచెము: చూ,స్వల్పము. 1-ఁ; 2. కొంచెము: చూ, స్వల్పము. 1.

అత్యష్టి, అం: చూ, ఛందస్సులు.

అత్యాకారము, పం. వి. అ. పు. తిరస్కారము: చూ, హేళనము.

అత్యాచారుఁడు. సం. విణ. క్రూరుఁడు: చూ, హింసకుఁడు.

అత్యాదానము, వం. వి. అ. న: చూ, వ్యత్యయము. 1.

అత్యారూఢము, వం. విణ. 1. లెప్పగా నెక్కఁబడినది: చూ, పమారూఢము; 2. అత్యధికము: చూ, హేరాళము. 1-౫.

అత్యావశ్యకము, వా. విణ. పేరాస: చూ, వాంఛ. 1-ఁ; 2.తప్పక కావలసినది.

అత్యాహితము, సం. వి. అ. న. 1. మిక్కిలి వెఱపు: చూ, పాధ్వసము. 1-౩; 2. బ్రతుకఁగోరనిపని: చూ, వ్యాపారము. 1-ఁ౪; విణ. 3. కూడఁబడినది: చూ, సంయుక్తము.

అత్యుక్త, అం: చూ, ఛందస్సులు.

అత్యుక్తి, అం. అద్భుతకావ్యవర్ణనము. "దాతవీవగుచుండ యాచకులె కల్పతరువులైరి". గోరంతలు కొండంతలుగా వర్ణించుట :చూ, అలంకారము. 3.

అత్యుష్ణవ్రతల, అం:చూ,ను ఖరజ్జువులు (అశ్వశాస్త్రములోనిది)

అత్యుచ్ఛ్రయఃపతనహేతుః. (చూ) పతనాంతాః సముచ్ఛ్రయాఃన్యా. పెరుఁగుట విఱుఁగుట కొఱకే.

అత్యుత్కటైఃపుణ్యపాపైరిహైవఫలముచ్యతే. న్యా. పుణ్యపాపము లధికమగునేని వాని ఫలమిచ్చటనే యనుభవించును.

అత్యుషిత, సం. వి. ఆ. స్త్రీ. పిట్టగట్టిన పెంటిక: చూ. శమలము. 1-౯.

అత్యూహము, సం. వి. అ. పు. 1. నీటిప్రాఁచి*: చూ, శైవలము. 1; 2. ఎనిమిదిపేటలుగల స్త్రీల మొలనూలు: చూ, భూషణము. 2-౭-(౩).

అత్రప, సం. వి. అ. న. క్షీరాన్నము: చూ, సాదము. (1)-౧౧-౧.

అత్రి, అం. 1: చూ, బ్రహ్మలు; 2. ఒకయృషి: చూ, పన్నాల్గవసి. 1-(౨); 3: చూ, మహర్షులు:(చూ, గోత్రము. 13-2-2); 4: చూ, స్మృతులు. "అత్రిస్మృతి". మొ॥

అత్రిజాతుఁడు, సం. వి. అ. పు. చంద్రుఁడు:చూ,హిమాంశువు.

అత్రినేత్రభువు, ఉ. పు. —పై.—

అత్రిస్మృతి, అం: చూ, స్మృతులు.

అదంత్రము, వై. విణ. = అతంత్రమ్: చూ, అతంత్రము.

అదక, దే. వి. (వ్యు-అంటియుండునది) ప్రాఁతచెప్పు: చూ, సమ్మాళిగలు. 1-౧.

అదటు, దే. వి. 1. గరువము. కాశీ. 6. ౨౨: చూ, హంకారము; 2. క్రొవ్వు. (వ్యు-దీనిచేతమదించును) స్వా. ౫-౨౪: చూ, హామిక.

అదత్తి, పం. విణ. ఇ. తిండిపోతు: చూ, భక్షకుఁడు. 1.

అదడ్భుజి, సం. వి. ఆ. స్త్రీ. కరుబూజాదోస*: చూ, హరివాలుకము. 1-౭.

అదనము, వై. విణ. = అధికమ్. హెచ్చైనది: చూ, హేరాళము. 1-౫.

ఆదనశీలుఁడు, సం. విణ: చూ, అదత్తి.

అదను, దే. వి. రూ-హదను. కాలము: చూ, సమయము. 1.

అదవైనవాఁడు, దే. వి. ఆఁకలిఁగొన్నవాఁడు; చూ, బుభుక్షితుఁడు.

అదభ్రము, సం. విణ. అధికమైనది: చూ, అదనము.

అదమాయింపు, దే. వి: చూ. మందలింపు. 3.

అదము, సం. వి. అ. పు. 1. యజ్ఞార్థమైన అపూపము. పురోడాశము, ఐంద్రాగ్నేయి: చూ, సాదము. (1)-౬౧; 2. ఇదమ్. ఈశబ్దమునకు అనుహవర్థక ప్రథమైక వచనము: చూ, ఇయ్యది; వా. 3. అయోడైన్ అనురాసాయనిక పదార్థము; వా. 4. పిండాకూడు. "నీఅదముపోపొమ్ము".

అదయుఁడు, సం. విణ. దయలేనివాఁడు; చూ, నిర్దయుఁడు.

అదరము, వై. వి. = అధరమ్, పెదవి: చూ, వాతెఱ.

అదరించు, దే. స. క్రి. రూ-అదలించు. 1. గద్దించు, అడలఁగొట్టు: చూ, వెఱపించు; 2. చూ, కదలుచు.

అదరిపాటు, దే. అవ్య: చూ, దడ్బాటు.

అదరు, దే. వి. రూ-అదరుగడ-అదురునదురు-అదలు-అడుకు-అలుకు-అఱుకు. 1. భయము: చూ. సాధ్వసము; 2. భయ

చలనము: చూ, సాధ్వసము. 1-ఁ; 3. కదలుట: చూ, లోలము. 1; అ. క్రి. 4. రూ-అదురు. అదలు, భయపడు: చూ, స్రుక్కు. 6; 5. కదలు: చూ, సలించు.

అదరుగడ, దే. వి. భయము: చూ, అదరు. 1.

అదరులు, దే. వి. బ. మిడుఁగుఱులు. భార. అర. ౫-ఁ౫ఁ: చూ, వహ్ని. 1-ఁ౪.

అదర్శనము, సం. వి. అ. న. 1. కల: చూ, స్వప్నము. 1; 2. కానరాకుండుట: చూ, వినాశము. 2; వా. 3. అక్షరములలోవగునవి కనఁబడకపోపుట.

అదలించు, దే. స. క్రి: చూ, రూ-ఆదరించు.

అదలు, దే. అ. క్రి. 1. భయపడు: చూ, స్రుక్కు. 6; స. క్రి. 2. భయపెట్టు: చూ, వెఱపించు. [అదలు. 2.

అదలుచు, దే. ద్రావే. రూ-అదల్చు. కోపమున గద్దించు: చూ,

అదలుపు, దే. వి. రూ-అదల్పు. దట్టన: చూ, తర్జనము. 1.

అదల్చు, దే. ద్రావే: చూ, రూ-అదలుచు.

అదల్పు, దే. వి: చూ, రూ-అదలుపు.

అదవ, దే. వి. 1. శైలదీర్ఘకోణము: చూ, కోన. 2; 2. ఇంటి అడ్డె: చూ, భాటకము.

అదవద, దే. వి. 1. కలఁత. రామా. ౫-ఁ౭౭: చూ, సంతాపము; విణ. 2. చింత, కలవరము: చూ, విప్రతీసారము; 3. అల్లకల్లోలము: చూ, వ్యత్యయము. 1.

అదవదపడు, ద్వ. అ. క్రి. కలఁతవడు: చూ, సంక్షోభించు.

అదవదలు, దే. వి. తొందరపాటు: చూ, సంభ్రమము. 1.

అదాటు, వై. అవ్య: చూ, అదిరి.

ఆదార్వి, సం. వి. ఈ. స్త్రీ. కోరింద*: చూ, ముచపత్ర.

అది, దే. సర్వ. (వ్యు-చూపుటను తెలుపువది) ఆళబమునకు అమహదర్థక ప్రథమైకవచనము. రూ-అద్ది. "ఆయాఁడుది, ఆపళ్వాది, ఆ జడవస్తువు" మొ: చూ, ఆయది.

అదిగాక, వా. అవ్య. క్రి. విణ. మఱియును: చూ, మఱియు.

అదిగొ, దె. ద్ర. రూ-అదిగో-చూపుటను తెలుపునది. కళా. ౮-ఁ౩౩: చూ, ఏ.

అఎగో, దే. ద్ర: చూ, రూ-ఆదిగొ.

అదితి, సం.వి.ఇ.స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1; 2. పుడమి: చూ, భూమి. 1; 3. దేవతలతల్లి: చూ, మాత. 1-౩; 4. పునర్వసు నక్షత్రము: చూ, రిక్క. 1-౭.

అదితినందనుఁడు, పం. వి. అ. పు. దేవుఁడు: చూ, వేలుపు.

అదితిభము, పం. వి. అ. న: చూ, అదితి. 4.

అదిర, దే. అవ్య. రూ-అదిరా-అద్దిర-అద్దిరా-1. ఔరా. ఆశ్చర్యార్థకము. పాంచా. ౫-౬౭: చూ, వింత. 1.

అదిరి, దే. అవ్య. ఉన్నట్టుండి: చూ, దబ్బాటు.

అదిరివడు, ద్వ. అ. క్రి. ఉలికిపడు: చూ. వడఁకు. 2.

అదిరిపాటు, ద్వ. అవ్య: చూ. అదిరి.

అదీనము, పం. వి. అ. పు. 1. ఏనుఁగు: చూ, హస్తి. 1; విణ. 2. దీనముకానిది.

అదీనుఁడు, సం. వి. అ. పు. ధైర్యశాలి: చూ, దిట్టఁడు.

అదుకు: చూ, రూ-ఆదుకు.

అదుము, దే. స. క్రి. 1. అడఁగజేయు: చూ, పిసుకు. 3; 2. నొక్కు: చూ, పిసుకు. 1.

అదుముడు, దే. వి. ఒరయిక: చూ, సమ్మర్దము. 1.

అదుముడుపడు, ద్వ. అ. క్రి. ఒత్తువడు: చూ, పీడితమగు.

అదురు, దే. వి. 1: చూ, రూ-అదరు. 1; 2, 3; అ. క్రి. 2: చూ, రూ-అదరు. 4, 5.

అదురుఁగ్రోవి, దే. వి. (అదురు+క్రోవి) వ్రూనియందు ఇనువగొట్టమును నాటించి వానియందు మఁదు గట్టించి అదురువట్లువేసెడిక్రోవి: చూ, అదురువేటు.

అదురుఁద్రిక్క. దే. వి. (అదురు+త్రిక్క) ఒకానొక పశురోగము. హరి. పూ. ౬-౪౬; భార. విణ. ౧-౨౯౬. రూ-అరువుఁద్రిక్క-అపుఁద్రిక్క: చూ, పశురోగము.

అదురుగడ, దే. వి: చూ, అదిరి. ఉ. రా. ౨-౪౨.

అదురుగుండియ, దే. విణ. రూ-అదురుగుండె. బెదరుగుండె

ఆదురుగుండె, —పై.— [వాఁడు: చూ, వెఱపరి.

అదురుచు. దే.అ.క్రి. రూ-అదురు అదుర్చు-అద్రుచు, ఁదలు: చూ, సలించు.

అదుర్చు, —పై.—

అదురువేటు, దే. వి: చూ, అదురుఁగ్రోవి.

అదువ, దే. విణ. రూ-అద్దువ. స్థిరము లేనిది: చూ, అస్థిరము.

అదువకాఁపు, దే. వి. రూ-అదువుకాఁపు: చూ, అడ్డెకాఁపు. 1.

అదువకాఁపురము, దే. వి: చూ, రూ-అదువుకాఁపురము.

అదువుకాఁపు, —పై.—

అదువుకాఁపురము, దే. వి. రూ-అదువకాఁపురము - అడ్డెకాఁపురము: చూ, ఔకాఁపు.

అదూరము, సం. విణ. సమీపించినది: చూ, సమీపము. 1-౨.

ఆదూషితము, అం. వ్యానకరణబంధము లిరువదియొకటింటిలో నొకటి. ఇది పదివిధములు:— వ్యానతము, నిప్వటితము, నిఘాతకము, చటకవిలసితము, జుప్పము, వరాహఘాతకము, వృషాధిఘాతకము, ధ్రైనుకము, ఐభము, మార్జారము (౧౦): చూ, వ్యానకరణబంధములు.

అదృక్కు, సం. విణ. శ్రీ. గ్రుడ్డివాఁడు: చూ, రేచీఁకు.

అదృశ్యమగు, మి. అ. క్రి. కనఁబడకపోవు: చూ, వమ్ముపోవు.

అదృశ్య. అం: చూ, కళలు.

అదృశ్యము, సం. విణ. దృశ్యముకానిది. (దృశ్యము-చూడఁదగినది): చూ, వినాశము. 2.

అదృశ్యుఁడు, సం. విణ: చూ, కానరానివాఁడు.

అదృష్టతరము, అం: చూ, షోడశసంధులు.

అదృష్టము, సం. వి. అ. న. 1. అగ్నిజలాదుల వలనఁబుట్టెడి కీడులు:— ఐంద్రి, దురదృష్టము, అనయము, దైవఘటన, దౌర్భాగ్యము, భాగ్యము, ఆదిశబ్దముచేత వ్యాధిదుర్భిక్ష మూషికశలభముల వలని భయములు; మఱియు దృష్టాదృష్ట ఫలప్రదాయకములలో రెండవది, మోక్షము; 2. భాగ్యము: చూ, సంపత్తి. 1; విణ. 3. చూడఁబడనిది, ముందుగా తెలియఁబడనిది: చూ, వినాశము. 2.

అదృష్టవంతుఁడు, సం. వి. త్. పు: చూ, సంపన్నుఁడు.

అదృష్టశాలి, సం. వి. న్. పు. —పై.—

అదృష్టహీనుఁడు, సం. వి అ. పు: చూ, పెట్టిపుట్టనివాఁడు.

అదృష్టి, సం. వి. ఈ. స్త్రీ. రోషముచేఁ గ్రూఁరమైనచూపు: చూ, వీక్షణము. 1-౧౬.

అదె, దే. ద్ర. రూ - అదే. చూపుటను తెలుపును, అదిగో, అదిగో-ఏ: చూ, వీక్షణము. 1-౧౮.

అదే, —పై.— (భార్యాది.)

అదేయము, సం. విణ. ఈయఁగూడనిది, ఈయఁదగనిది,

అదైవము, సం. విణ. 1. అదృష్టము లేనిది; 2. దైవములేనిది: చూ. అదోషము.

అద్ద, వై. వి. 1.=అర్ధమ్. రూ,అద్దము, సవము: చూ, సగము; 2. అరసోల: చూ, నికుంచకార్ధము; 3. నూర్చకవేసిన కుప్పయొక్క క్రింది సగము భాగము: చూ, నడివేటు; వా. 4. (వ్యతి-అద్దను) అద్దుట అనెడిపనిచేయును.

అద్దకము, దే. వి. 1. బట్టకు అద్దెడిరంగు: చూ, వర్ణము. 6-౧౩-(౧); వా. 2. అద్దుట; 3. అద్దుకాగితముతో అద్దుట.

అద్దగోడ, వై. వి. = అర్ధకుడ్యమ్: 1. సగముగోడ; 2 వంట యింటిలో వడ్డనపదార్థములు మఱుఁగుగా నుంచుటకై అడ్డముగా నమర్చిన పొట్టిగోడ: చూ, మఱుఁగుగోడ.

అద్దమరేయి, వై. వి. = అర్ధరాత్రమ్. (అద్ద + రేయి) అపరాతిరి: చూ, రాత్రి.

అద్దము, వై. వి. 1. = అర్ధమ్: చూ, సగము: 2. = అబ్ధిః. ముఖముచూచుకొనుటకుగాజుబిళ్ళ: చూ, ముకురము (ఒక ప్రక్కను కళాయి వేసినది.)

అద్దరి, దే. వి. ఆవలిదరి. రూ-అద్దఱి-ఆదఱి-ఆతల-అవతల-ఆవల-అవ్వల:చూ, రోధస్సు. 1-౩.

అద్ది, దే. సర్వ. 1: చూ, రూ-అది; వా. 2: చూ,రూ-అద్దియ.

అద్దించు, దే. స. క్రి.1. ఫలపరిమితి నూహించు: చూ,తోఁచు. 4; 2. ఉనుచు: చూ, రంగువేయు; 3. అద్దు: చూ, ముంచు.

అద్దికము, దే. వి. కావలి. సా. ౧-౭౩: చూ, సంరక్షణము.

అద్దిటి, దే. అవ్య. ప్రశంసనార్థకము: చూ, నేబాసు.

అద్దిటియ్య, —పై.—

అద్దియ, దే. వి. రూ-అద్దె: చూ, భాటకము.

అద్దిర, దే. అవ్య. (అద్ది + ర): చూ, రూ-అదిర. ఉ. రా. ౭-౧౭౫ (దీనికి అన్నఅయ్యలు అనుప్రయుక్తంబులగు-అద్దిరన్న-అద్దిరయ్య.)

అద్దిరపాటు, ద్వ. అవ్య. ఉన్నట్టుండి: చూ, డబ్బాటు.

అద్దిరా, దే. వి. (అద్ది + రా): చూ, రూ-అద్దిర.

అద్దు. దే. స. క్రి: చూ, అద్దించు. 1, 2, 3.

అద్దువ, దే. విణ: చూ. రూ-అదువ.

అద్దె, దే. వి. (వ్యు-కాలపరిమితిగలది): చూ, రూ-అదె.

అద్దెకాఁపు, దే. వి. (వ్యు-శాశ్వతముకానికాఁపు): చూ, రూ-అదువుకాఁపు.

అద్దెకాఁపురము, దే. వి. (వ్యు-కొలఁదికాలపు కాఁపురము): చూ, రూ-అదువుకాఁపురము.

అద్దెఱ, దే. అవ్య: చూ, అద్దిటి.

అద్బుద్ధి, నం. వి. ఇ. స్త్రీ. యజ్ఞోపవీతపు మేఢ్రస్థానావయవము.

అద్భుతదృష్టులు, అం: చూ, రసదృష్టులు.

అద్భుతపడు, ని. అ. క్రి: చూ, వెఱఁగొందు.

అద్భుతము, పం. వి. అ. న. 1. = అబ్బురము-అబ్రము: చూ, వింత. 1; అం. 2 ఉద్భ్రమము: చూ, రసములు: విణ. 3. అచ్చెరువయినది: చూ,వింత. 1; 4. తోఁకచుక్క-లోవగు ఉత్పాతము: చూ, తోఁకచుక్క.

అద్భుతశ్వనుఁడు, సం. వి. అ. పు: చూ, శివుఁడు. 1.

అద్భూతము, సం. వి. అ. న. కాఖ్లతడఁబడుట.

అద్మని, సం. వి. ఈ. స్త్ర. 1. కొయ్యతోఁజేసిన నీటిపాత్రము: చూ. పాత్రము. 6-౭; 2. యజ్ఞముసంబు పశుభక్షణము: చూ, సాపాటు.

అద్మరుఁడు, సం. విణ. తిండిపోతు: చూ, భక్షకుఁడు.

అద్య, సం. అవ్య. 1. నడచెడిపగలు: చూ, వాసరము. 1-౨; 2 .ఇప్పుడు: చూ, సాంప్రతము. 2.

అద్యతనము, సం. విణ. నేఁటిది. ఇప్పటిది.

అద్యత్వము, సం. వి. ఇ. న. ఇప్పుడు: చూ, అద్య. 2.

అద్యశ్వీనము, సం. విణ. ఆవుపొడుఁగు చేయుట: చూ, స్తైన్యము. 1-౩౧.

అద్రి, సం. వి. ఇ. పు. 1. కొండ: చూ, పర్వతము. 1; 2. శిల: చూ, రత్నములు. 1-౧౨(౫); 3. చెట్టు: చూ, వృక్షము. 1; 4. ఏడు అను అంకెకు వంకేతము: చూ, సప్తకము; 5: చూ, సూర్యుఁడు; 6. పరిమాణభేదము.

అద్రికాకము, సం. వి. అ. పు. కొండకాకి:చూ,వాయసము. 1.

అద్రిరాజు, సం. వి. అ. పు. హిమాలయము: చూ, పర్వతము. 1-౨౬.

అద్రిహాసుఁడు, సం. వి. అ. పు: చూ, శివుఁడు. 1.

అద్రుచు, దే. అ. క్రి: చూ, రూ-ఆదురుచు.

అద్వయవాది, సం. వి. న్. పు. జైనులదేవత:చూ,బుద్ధుడు. 1.

అద్వైతము, సం. వి. అ. న. 1. భేదములేమి: చూ, సమరసము. 2; 2. జీవేశ్వరుల కైక్యముచెప్పు మతము: చూ, మతములు.

అద్వితీయకము, నం. వి. అ. పు. తాళప్రాణకళాభేదము: చూ, తాళము. 2-౧. [కలవాఁడు.

అద్వైతి, నం. వి. ఇ. వు. జీవేశ్వరుల కైక్యముచెప్పు మతము

అధ, సం. అవ్య. రూ-అథో. 1. మంగళము: చూ,శుభము. 1; 2. పిమ్మట: చూ, వెనుక. 1-౨; 3. ఆరంభము: చూ, సన్నాహము; 4. ప్రశ్నము: చూ, సవాలు; 5. = అంత. యావత్తు:చూ, సర్వము, 6.అంగీకారము: చూ, వమ్మతి. 1; 7. అధికారము: చూ, రపము; 1; 8. చెదరిన వాని నొకటిగా ప్రోగుచేయుట యను వముచ్చయార్థకమును తెలుపును: చూ, వముచ్చయము. 1; 9. మాఱుదల: చూ, వ్యత్యయము. 2; 10. ఉదాహరణము:చూ,వృత్తాంతము. 1; 11. అధికారార్థకము, అదనము: చూ, హారాళము. 1-౬. 12. స్తుత్యర్థకము: చూ, ప్రోత్రము. 1; 13. మెడమ నమముగాఁజేయుట.

అధఃకరణము, నం. వి. అ. న. 1: చూ, క్రిందుపఱచుట; 2: చూ, తక్కువ పఱచుట; 3. = అతర్కణము: చూ, అతర్కణము.

అధఃకరించు, సం. న. క్రి. = అతకరించు: చూ, తగ్గించు. 1.

అధఃకారము, సం. వి. అ. పు: చూ, అధఃకరణము. 1, 2.

అధఃకృతము, సం. విణ. 1. క్రిందుపఱువఁబడినది: చూ, అధరితము. 1; 2. తక్కువ పఱుపఁబడినది: చూ, అధరితము. 2.

అధకిమ్, సం. అవ్య. అవును: చూ, సమ్మతి. 1.
అధనాశ్రము, సం. వి. అ. న. ఇంద్రుని విల్లు: చూ, బాణము. 1-౧౬.
అధమక్షేత్రములు, అం: నాభి, శ్రవణము, స్తనాగ్రము, మణిబంధము, హనువు, కంఠము. (౯).
అధమపక్షము, వా. వి. కనీసము.
అధమమగు, మి. అ. క్రి: చూ, క్రిందుపడు.
అధమము, సం. విణ. 1. తక్కువైనది: చూ, హీనము. 1; 2. నిందింపఁబడినది; 3. అస్ఫుటమైనది (కావ్యము): చూ, అస్ఫుటము; అం. 4: చూ, హస్తక్షేత్రములు.
అధమర్ణుఁడు, పం. విణ. అప్పుపుచ్చుకొన్నవాఁడు: చూ, ధనగ్రాహకుఁడు.
అధమాధమము, సం. విణ. మిక్కిలిచెడ్డది.
అధమాధముఁడు, సం. విణ. మిక్కిలి చెడ్డవాఁడు.
అధమాసారితక్రియ, వా. వి. నాటకాంగ భేదము: చూ, నాటకము. 1.
అధముఁడు, నం. విణ. నీచుఁడు: చూ, హీనుఁడు.
అధరకము, అం: చూ, చుంబనములు.
అధరచుంబనము, అం: చూ, చుంబనములు.
అధరము, నం. వి. అ. పు. 1. = అదరము. ఓష్ఠము, మోవి: చూ, పెద్దవి; అం. 2. పెదవి: చూ, కళాస్థానములు; 3: చూ, స్త్రీలక్షణాంగములు; 4: చూ, చుంబనస్థానములు; 5: చూ, నాట్యోపయోగాంగములు: చూ, అంగము. 9; 6. అధరములు:- నివర్తితము, కంపితము, విస్పష్టము, వినిగూహితము, సందష్టకము, సముద్గము (౬); 7: చూ, మధ్యమక్షేత్రములు: విణ. 8. క్రిందిది: చూ, అపరము. 3; 9. తక్కువైనది: చూ, హీనము. 1.
అధరితము, నం. వి: చూ, అదఃకృతము. 1, 2.
అధరీఱుఁడు, సం. విణ. పరులచేత నిందింపఁబడ్డవాఁడు: చూ, వెలివాఁడు.
అధర్యఁడు, సం. విణ: చూ, అధముఁడు.
అధరేడ, సం. అవ్య. చేరువ: చూ, సమీపము. 1:
అధరేద్యువు, సం. అవ్య: చూ, నిన్న.
అధరోష్ఠము, అం: చూ, వక్షణాంగములు.
అధర్మము, సం. వి. అ. పు. ధర్మముకానిది: చూ, ఉపరాగము. 3.
అధర్వణుఁడు, వం. వి. అ. పు. 1. అధర్వణవేదముఁ దెలిసిన బ్రాహ్మణుఁడు: చూ, స్వస్తిముఖుఁడు; 2. శుభాశుభవైదిక కర్మములను చేయుచు మేలుకీడులను తెలుపుచుండెడి యాచార్యుఁడు: చూ, స్థేయుఁడు 3:- చూ, శివుఁడు. 1.
అధర్వవేదము, అం. 1: చూ, వేదములు; 2: చూ, విద్యలు (అధర్వణవేదముఅని కొందఱు).
అధర్వుఁడు, వం. వి. న్. పు. 1. జన్నిగట్టు: చూ, వ్యస్తిముఖుఁడు; 2. ఒకానొక ఋషి: చూ, సన్యాసి. 1-౧౯.
అధవా, వం. అవ్య. తథానోచేదిత్యర్థకము, అలాగుకాకపోయినచో: చూ, కింవా.
అధస్థలము, అం: చూ, దృష్టిక్రియలు; 2: చూ, హస్తప్రచారములు.

అధార్మికుఁడు, పం. విణ. ధర్మబుద్ధిలేనివాఁడు: చూ, రూ-అధార్మికుఁడు.
అధార్ష్యము, పం. వి. అ. న. సాహసము లేకయుండుట.
అధి, పం. ఉప. 1. "అధి" యను ఉపపదర్గతోఁజేరిన శబ్దములు:- అధికరణము, అధ్యయనము, అధిక్షేపము, అధిగమము; అవ్య. 2. అధికము: చూ, హేరాళము. 1-౫; 3: చూ, శివుఁడు. 1; 4. కార్యము: చూ, వ్యాపారము. 1; 5. నడవడి: చూ, సమయము. 2; 6. ఉదకము: చూ, సలిలము 1.
అధికతాద్రూప్యరూపకము, అం: చూ, అలంకారము. 3.
అధికపదము, అం. ఉదా:- 1. యోగియును రణమున నభిముఖుఁడై చచ్చిన వీరుఁడును సూర్యమండలాకారమును భేదించిపోవుదురు. ఇందు "ఆకారము" అధికము. అక్కఱమాలినపదములఁజేర్చరాదు (లేనిపోని మాటలు చెప్పుట): చూ, వాక్యగతదోషములు. 1-౮.
అధికప్రసంగము, పం. వి. అ. పు. సంబంధములేని ప్రసంగము: చూ, అప్రస్తుత ప్రసంగము.
అధికమగు, మి. అ. క్రి: చూ, హెచ్చు. 4.
అధికమాసము, అం. రూ-అధిమాసము: చూ, మలమాసము.
అధికము, అం. 1. ఆధారముకంటె నాధేయము గాని ఆధేయముకంటె నాధారముగాని హెచ్చగుట. ఉదా. "నీదానోదకమందు ధరణియొక దీవియయ్యె": చూ, అలంకారము. 3; సం. వి. అ. పు. 2. క్రయవిక్రయములవలన వచ్చిన విశేషధనము: చూ, లాభము. 1; విణ. 3. అదనము: చూ, హేరాళము. 1-౫; ఉప. 3. ఇచ్చట "అధి" యనునది ప్రాతిపదికమై "క" అను తద్ధిత ప్రత్యయమును బొందినది.
అధికరణము, సం. వి. అ. న. 1. ప్రాపు. ఆదరువు: చూ, సమీపము, 1; పు. 2. కాఁచి సాగఁగొట్టెడు ఇనుము, బంగారులోనగువానికి ఱాతగా క్రిందనుండు ఇనుపముద్ద (లేక) వడ్రంగి చెక్కెడు ప్రామానుకకు ఱాతగా క్రిందనుంచుకొనెడి బల్లలోనగు కాఁడిదుంగ: చూ, డాకలి; అం. 4: చూ, కారకములు. (ఆధారము+కర్తకుగాని కర్మకుగాని సంబంధించి జరిగెడిస్థితి. రాజు పీఠమందుండెను. ఇచ్చట పీఠమధికరణము; దేవునియందుభక్తి. ఇచ్చట దేవుడధికరణము; ఉవ. 5. (ఇచ్చట "అధి" అనునది ధాత్వర్థమును "ఆధారమ"ను వర్థముగా మార్చినది.); 6. అధికరణమనఁగా నాధారము. ఇది మూఁడు విధములు:- జీవశ్లేషికము, వైషయికము, అభివ్యాపకము. (౩).
అధికరించు, సం. స. క్రి. చదువు: చూ, పఠించు.
అధికర్తి, సం. వి. ఇ. పు. స్త్రీ. అధికమైవ సంపదగలవాఁడు: చూ, సమృద్ధుడు.
అధికవృద్ధిన్యాయము. న్యా. వృద్ధిప్రయోజనన్యాయము, యథా [వృద్ధిన్యాయము.
అధికస్యాధికంఫలమ్, న్యా. అధికపూజాదులవలన నధికఫలమును గలుగుగుమ.
అధికాంగము, పం. వి. అ. న. నడికట్టు: చూ, వస్త్రము. 1-౧౦.
అధికాభేదరూపకము, అం: చూ, అలంకారము. 3.
అధికారము, నం. వి. అ. పు. 1. అధిక్రియ: చూ, రవము. 1; వా. ఆధిపత్యము; అం. 3: చూ, అనుబంధము.

అధికారి, నం. వి. న్. పు: చూ, స్వామి. 3.
అధికుఁడు, —పై.—
అధికురాలు, మి. వి. బ. అక్క-జురాలు: చూ, స్త్రీ. 1-ం.
అధికృతుఁడు, పం. వి. అ. పు: చూ, అధికారి.
అధికోపమము, అం. 1: చూ, వాక్యదోషములు. ఉ. హెచ్చు పదములుండిన నధికోపమము. "ఆయింతిఁబూచిన తీఁగ వలెమన్నది" ఇందు "బూచిన" యనుపద మెక్కు-వగ నున్నది. తీఁగ నింతి యుపమా నోపమేయములు; ఆరాజు విరోధుల స్త్రీలు వికల ముఖులై వాడిన పద్మ కుముదములు గల వేసఁగి నదులవలె నైరి. పద్మముసకు ముఖమునకు నుపమానోపమేయములు సరిపోగాఁ గుముదశబ్ద మధికము; 2: చూ, అర్థదోషములు. ఉ. అల్పుని గొప్పవారితోఁ బోల్చుట. అధికోపమము. ఉ. కొలనిలోని కొంగలు మునివరులఁబోలియుండెను. వాని తలలోని పేను శంకరుని శిరస్సులోని చంద్రునివలె నుండెను. ఇత్యాది.
అధిక్రియ, సం. వి. ఆ. స్త్రీ. చూ, అధికారము. 1.
అధిక్షిప్తము, నం. విణ. 1. ఉంచఁబడినది: చూ, వ్యూఢము; 2. నిందింపఁ బడినది: చూ, హీనము. 2; 3. బెదిరింపఁ బడినది: చూ, సాధ్వసము. 1-ఉ.
అధిక్షిప్తుఁడు, పం. వి. అ. పు. నిందితుఁడు: చూ, వ్యాధుఁడు. 2.
అధిక్షేపము, సం. వి. అ. పు. 1. నింద: చూ, నెగ్గింపు; 2. బెదరింపు; చూ, సాధ్వసము. 1-ఉ; ఉవ. 3. ఇచట ధాత్వర్థమును "ఆక్షేపించు" అను నర్థమునకు మార్చినది.
అధిక్షేపించు, సం. స. క్రి. 1. నిందించు: చూ, నెగ్గించు; 2. భయపెట్టు: చూ, వెఱపించు.
అధిగతము, సం. విణ. 1. చదువఁబడినది: చూ, పఠితము; 2. పొందఁబడినది: చూ, సంసక్తము.
అధిగమము, నం. వి. అ. పు. 1. చదువుట: చూ, విద్య. 1; 2. పొందుట: చూ, లాభము. 1; ఉప. 4. ఇచ్చట వ్యర్థమైనది.
అధిగమించు, సం. స. క్రి. 1. చదువు: చూ, పఠించు; 2. ఎఱుకవడు: చూ, విదితమగు; 3. పొందు: చూ. సక్తమగు.
అధిచ్ఛత్రము, పం. వి. అ. పు: చూ, తుమికి*.
అధిజ్యము, నం. విణ. ఎక్కు-పెట్టినది: చూ, మోపుచల. 1.
అధిత్యక, సం. వి. ఆ. త్రి. కొండమీఁది నేల: చూ, భూమి. 1-ళ.
అధిదైవికము, అం: చూ, తావత్త్రయము.
అధినగ్నిక, పం. వి. అ. స్త్రీ. వివాహముకావి వదునొకండు వత్సరముల కన్యక: చూ, స్త్రీ. 1-ంం.
అధిపతి, నం. విణ. ఇ. అధిపుఁడు: చూ, స్వామి. 1.
అధిపికము, సం. వి. అ. పు. 1. కోఁతి: చూ, వానరము. 1; 2. తుమ్మెద: చూ, షట్పదము. 1; 3. కోయిల: చూ, సాఁకుడుపులుఁగు.
అధిపుఁడు. సం. విణ: చూ, అధివతి.
అధిభువు, (ఉ). —పై.—
అదిమాసము, అం: చూ, రూ-అధికమాసము.
అధిరోహణము, సం. వి. ఆ. న. 1. ఆరోహణము, ఎక్కుట; చూ, ప్రాఁకుడు. 1; వా. 2. సింహాసన మెక్కుట.
అధిరోహించు, వం. స. క్రి. ఆరోహించు: చూ, ప్రాఁకు. 6.
అధిరోహిణి, సం. వి. ఈ. స్త్రీ: చూ, నిచ్చెన.
అధివసించు, సం. అ. క్రి: చూ, వసించు.
అధివాసము, నం. వి. అ. పు. 1. చోటు: చూ, స్థానము. 1; 2: చూ, వాసెనకట్టు; 3. గంధమాల్యాదులచేత వస్త్రతాంబూలాదులయొక్క సంస్కారము: చూ, సంస్కారము. 1; 4. నారింజ*: చూ. శర్క-రాంకము; 5: చూ, సపర్య.
అధివాసరము, సం. వి. అ. పు, న.=: చూ, అతివాసము.
అధివిన్న, సం. వి. అ. స్త్రీ. 1. మొదటిపెండ్లాము, సవతి తనిముచేత దుఃఖించునది: చూ, భార్య. 1-ఐ; 2: చూ, రాత్రి; 3. పితలను గుటించి చేయు హోమాదులందుఁ జెప్పు నట్టి యుద్దేశత్యాగము: చూ, స్వాహాకారము.
అధివేదనము, సం. వి అ. న. భార్యయుండఁగమఱలఁ బెండ్లి యాడుట: చూ, వివాహము. 1-ఎ.
అధిశనము, సం. విణ. ఘృతాదిక ద్రవ్యసంపర్శనము: చూ, అధిశ్యానము.
అధిశ్యానము, —పై.—
అధిశ్రయిణి, సం. వి. ఈ. స్త్రీ. ప్రొయ్యి: చూ, హసంతి. 1-ం.
అధిష్ఠాత, సం. విణ. అధిష్ఠించువాఁడు. (ఈకారాంతము అధిష్ఠాత్రీ.
అధిష్ఠానము, సం.వి అ.న. 1. చాయమేకు: చూ, బండికన్ను; 2. ఆక్రమణము, అఱుము: చూ, పురి (4); 3. కోశబలము వలనఁ గలిగిన తేజము: చూ, ప్రభావము. 1; 4. అధిష్ఠానును పట్టణము: చూ, దేశము. 1-ఉం-ం; 5. వ్యవస్థాకరణము; 6. అవరోహణము: చూ, ఆరోపము; పు. 7: చూ, విమర్శనము; 8. నర్తనము, నృత్యము: చూ, నృత్తము. 1; 9. ధాన్యపుకొట్టు (లేక) గాదె: చూ, వంటసాల.
అధిష్ఠించు, సం. స. క్రి. ఆశ్రయించి యుండు.
అధీతము, పం. విణ. అధ్యయనింపఁబడినది.
అధీతి, సం. వి. ఇ. స్త్రీ. 1. అధ్యయనము, గురుముఖమున ఆనుపూర్వ్యగ వేదముఁ జదువుట: చూ, విద్యలు. 6-ళ; వి. న్. పు. 2. అధ్యయనము చేసినవాఁడు.
అధీనమగు, మి. అ. క్రి: చూ, లోఁబడు.
అధీనము, సం. విణ. లోఁకువ: చూ, స్వాధీనము. 1.
అధీనముచేయు, మి. స. క్రి: చూ, వశవఱచు.
అధీనుఁడు, సం. విణ. ఒకరికిలోఁబడివ వాఁడు: చూ, పరాధీనుఁడు.
అధీర, సం. వి. ఆ. స్త్రీ. 1. మధ్యయమ నాయిక; 2. ప్రగల్భయను నాయిక; 3. మధ్యా ప్రగల్భలలో నొకతె, అన్యాసక్తుఁడైనను బతినేమియుననక బరాఙ్ముఖియయినది: చూ, మధ్యాప్రగల్భలు.
అధీరుఁడు, సం. విణ. వ్యసనాదులచేత వ్యాకులతవడినవాఁడు: చూ, వెఱపరి.
అధీశ్వరుఁడు, పం. వి. అ. పు. పమ్తసామంతులచేత సేవింపఁబడినరాజు: చూ. స్వామి. 1.
అధీశ్వరుఁడు, —పై.—

అధుతము, సం. విణ. చలింపఁబడనిది: చూ, స్థిరము. 4.
అధునా, సం. అవ్య. ఇప్పుడు: చూ, సాంప్రతము. 2.
అధూవరచ్ఛదము, సం. వి. అ. పు. మధురముగాఁ బలికెడు హంస, కలహంస: చూ, హంస. 1-3.
అధృష్టుఁడు, సం. విణ. వాజిమ్మ: చూ, వ్రాజె.
అధేయపర్యాయము, ఆం: చూ, అలంకారము. 3.
అధైర్యపడు, మి. అ. క్రి. బెదరు: చూ, స్రుక్కు. (6).
అధైర్యము, సం. వి. అ. న. వెఱుపు: చూ, సాధ్వసము. 1.
అధో, సం. అవ్య: చూ, రూ-అధ. 1 మొదలు 13 వఱకు; 14. వేఱుమతములలోని విశేషము; 15: చూ, సంశయము. 1; 16. ఒకపనియందుఁ బ్రవేశించినవానిని వేఱు పనికిఁ బుచ్చుకొనుట: చూ, అన్యాపేశము.
అధోంశుకము, సం. వి. అ. న. మొలను ధరించెడి వస్త్రము, కట్టుఁగోక: చూ, వస్త్రము 1-ఎ. (స్త్రీలు ధరించునదికోక (లేక) పీరె అనియు, పురుషులు ధరించునది పంచెఅనియు వాడుక).
అధోక్షజాయనమః, అం. (అధోక్షజః = జ్ఞాతృత్వాభావాన్-ఞానం, ప్రత్యక్షజ్ఞానం యస్యసః ఇంద్రియాగోచరత్వాత్ పంచమహాభౌతికేంద్రియా గమ్యఇత్యర్థః) సమస్తేంద్రియములచేఁ దెలిసికొనఁబడని వస్తువుకొఱకు నమస్కారము: చూ ఓమ్. 4-గం.
అధోక్షజుఁడు, సం. వి. అ. పు. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.
అధోగతము, అం. 1: చూ, హస్తప్రచారము; 2: చూ, భౌమమండలములు.
అధోగతుఁడు, సం. విణ. తక్కువస్థితిని పొందినవాఁడు.
అధోపుష్పి, సం. వి. ఈ. స్త్రీ. పక్క*: చూ, శాఖోట.
అధోభాగము, సం. వి. ఆ. పు. 1. క్రిందు: చూ, దిగువాటు
అధోభువనము, సం. వి. అ. న. ఒకానొకపాతాళలోకము: చూ. లోకములు. 1-ఉ-(ఎ).
అధోముఖము, సం. విణ. 1. దిగుముఖముగలది: చూ, తలకెడవ; అం. 2: చూ, శిరోభేదములు; 4: చూ, బాహుప్రచారములు.
అధోముఖి: చూ, అధోపుష్పి*.
అధోముఖుఁడు, సం. వి. అ. పు: చూ. అవాచీనుఁడు.
అధోయంత్రము, వా. విఁ చూ. బట్టీ.
అధోరేయుఁడు, సం. వి. అ. పు: చూ, అముఖ్యుఁడు.
అధోలోకములు, అం: అతలము, వితలము, సుతలము, తలాతలము, మహాతలము, రసాతలము, పాతాళము (ఉ): (చూ. లోకములు.)
అధోహలము, సం. వి. అ. న. ఏఁడికోంలేని నాఁగలిచుంప: చూ, లాంగలము. 1.
అధ్యక్షము, సం. విణ. 1. చక్షురాదీంద్రియ గోచరమయినది, ఐంద్రికము: చూ, స్పష్టము; 2. నల్లగురివెంద*: చూ, శ్వేతపాకి. 1-ళ; 3. పాము: చూ, సర్పము. 1.
అధ్యక్షించు, సం. స. క్రి. చక్కఁగాకాపాడు: చూ, రక్షించు.
అధ్యక్షుఁడు. సం. వి. అ. పు. 1: చూ, అధికారి; 2. జమదగ్నికొడుకు: చూ, పరశురాముఁడు; వా. 3: చూ, మునవఁడు; వా. 4. సభాధ్యక్షుఁడు: చూ, సభాసదుఁడు.
అధ్యగ్నికృతము, అం. వివాహవేళ అగ్నిహోత్రుని సన్నిధియందు చదివింపఁబడు స్త్రీధనము: చూ, స్త్రీధనములు.
అధ్యయనము, సం. వి. అ. న. 1: చూ, అధీతి; అం. 2: చూ, కర్మములు. 3; ఉప. 3. ఇచట నిరర్థకమైనది.
అధ్యవసాయము, సం. వి. అ. పు. యత్నము: చూ, సన్నాహము. 2.
అధ్యాఖ్యానము, సం. వి. అ. న. కల్ల, జగడము: చూ, యుద్ధము. 1-ళ.
అధ్యాఖ్యానుఁడు, సం.వి.అ.పు. లేనిదోషములనిరూపించువాఁడు.
అధ్యాత్మము, సం. అవ్య. మోక్షవిషయమైన జ్ఞానము, పరమాత్మస్వభావము: చూ, హ్యాల్లేఖము. 2.
అధ్యాత్మికము, సం. అవ్య. 1: చూ, అధ్యాత్మము; అం. 2: చూ, తాసములు.
అధ్యాపకుఁడు, సం. వి. అ. పు. వేదశాస్త్రములను చదివినవాఁడు: చూ, గణి. 2.
అధ్యాపనము, అం: 1: చూ, కర్మములు. 3; సం వి. అ. ని. 2. వేదముఁజదివించుట: చూ, విద్య. 1-ఈ.
అధ్యాయము, సం. వి. అ. పు. 1. = అజ్జము: చూ, వేదము. 1-ఎం.
అధ్యావహనికము, ఆం: చూ, స్త్రీధనములు.
అధ్యాసనము, సం. వి. అ. న. ఆక్రమణము: చూ, పురి. 4.
అధ్యాహారము, సం. వి. అ. పు. వాక్యపూరణమునకయి క్రొత్త పదములఁగొన్నింటినిఁ దెచ్చుకొనుట: చూ, హంసపాదము; 2. అపూర్వార్థకము నుత్పేక్షించుట.
అధ్యూఢ, సం. వి. ఆ. స్త్రీ. మొదటి పెండ్లాము: చూ, సహధర్మచి. 1-ం.
అధ్యూఢుఁడు, సం. వి. అ. పు: చూ, శివుఁడు.
అధ్యేత, సం. వి. ఋ. పు: చూ, పాఠకుఁడు 1.
అధ్యేషణ, సం. వి. ఆ. స్త్రీ. పూజ్యులను సత్కార పూర్వకముగా నొక కార్యమున నియోగించుట, అడిగికొనుట (అనికోఁదఱు): చూ, వ్యాపారము. 1-ంఱ.
అధ్రువము, సం. విణ. నశించువది: చూ, ప్రమృతము. 2.
అధ్వగ, సం. వి. ఆ. స్త్రీ. 1. ఆకాశగంగ: చూ, నది; 2: చూ, లొట్టిపిట్ట.
అధ్వగుఁడు, సం.వి.అ.పు.1:చూ, సూర్యుఁడు; 2.పాంథుఁడు: చూ, బాటసారి.
అధ్వనీనుఁడు, సం. వి. అ. పు. చూ, అధ్వగుఁడు. 2.
అధ్వన్యుఁడు, —పై.—
అధ్వన్, సం. వి. న్. పు. 1. త్రోవ: చూ. మార్గము. 1: 2. నాలుగు మార్గములు కలియుదారి. చతుష్పథము: చూ, మార్గము. 1-ంఉ; 3. కాలము: చూ, సమయము 1; 4. నిదుర్లలో నగు సమయములందు శత్రువులపైఁ బడుట.
అధ్వరము, సం. వి. అ. పు: చూ. యజ్ఞము. 1.
అధ్వరుఁడు, అం: చూ, వసువులు.
అధ్వర్యుఁడు, సం. వి. అ. పు. యజ్ఞమునందు యజుర్వేద తంత్రము నడపువాఁడు: చూ, ఋత్విజుఁడు. 1.
అధ్వవిభాగము, అం: చూ, షట్ప్రత్యయములు.
అధ్వానము, సం. వి. అ. పు. దారిలేమి (అద్ధాన్నము అనియు).

అధ్వానముచేయు. వా. స. క్రి. దారిలేకుండఁజేయు.
అధ్వాన్నము, సం. వి. అ. పు. దారిలోని అన్నము: చూ, పాదము. (1)-బిర
అన, సం. అవ్య. 1. ఏమియులేమి, అభావార్థకము: చూ, శూన్యము. 1; దే.వి. (1)రూ-అన్న-అప్ప: చూ, జ్యేష్ఠుఁడు 1; (2) అనకట్టు: చూ, నేతువు. 1: అవ్య. (3) ఇంకను. రూ-అనఁగ-అనఁగా-అనాఁగ-అనా: చూ, మఱి. 2.
అనంగమాత, సం. వి. ము. స్త్రీ: చూ, లక్క.
అనంగము, సం. వి. అ. న. 1. ఆకాశము: చూ, వ్యోమము. 1; 2. గుండె: చూ, హృదయము. 2.
అనంగలతిక, సం. వి. ఆ. స్త్రీ. స్వర్గమందుండు వేశ్య: చూ, వేశ్య. 1-ఆ.
అనంగలీలము, అం: చూ, జన్యతాళము లు.
అనంగీకారము, సం. విఁ: చూ, అనమ్మతి.
అనంగుఁడు, వం. వి. అ. పు. 1: చూ, మన్మథుఁడు; విణ. 2. అంగము లేనివాఁడు; అం. 3: చూ, మహారాజులు: (చూ, రాజు. 1-23).
అనంది, దే. వి. రూ-అవఁటి-అరఁటి: చూ, రంభ. 2.
అనంత, సం. వి. ఆ. స్త్రీ. 1. నేల: చూ, భూమి. 1; 2.గౌరి. చూ, పార్వతి. 1; 3. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1; 4. కరక*: చూ, హరీతకి; 5. దూర్వ, గటీక*: చూ. తృణము. 1-ఎఅ; 6. తటిగొఱ్ఱి*: చూ, హలిని. 1; 7. తివ్వతీఁగె*: చూ: సోమవల్లి; 8. తీఁటకసింద*: చూ, సముద్రాంత. 1; 9. నీరు విప్పలి*: చూ, శరులాదని. 2; 10. మామెన*: చూ, శారిబ; 11. దున్ననపుపు కట్టుచే వేర్పడిన చాలు: చూ, సీత. 2; 12. వాయువ్యమూల: చూ, హరిత్తు. 1-ఉ; 13: చూ, పున్నమ; 14. బుద్ధునిభార్య, ప్వాహ: చూ, భార్య. 1-ళం.
అవంతము, వం. వి. అ. వ. 1. ఆకనము: చూ, వ్యోమము. 1; విణ. 2. మేరలేనిది: చూ, అపారము; అం. 3: చూ, పంఖ్యాభేదములు.
అనంతరము, సం. క్రి. విణ. అ. న. 1. విదప: చూ, విమ్మట; విణ. అవ్య. 2. వెనుకటిది: చూ. వెనుక. 1-బి.
అవంతవిజయము, సం. వి. అ. పు. 1. ధర్మరాజుయొక్క శంఖము: చూ, సంకు. 1; విణ. 2. ఎన్నికకు మీటిన జయము గలది.
అవంతశయనము, అం. 1: చూ, క్షేత్రములు; వా.వి. 2. శైవుల కటుక.
అనంతశయనుఁడు, సం. వి. అ. పు: చూ, విష్ణువు. 1.
అనంతసముద్భవ, సం. వి. ఆ. స్త్రీ. తెల్లగటీక*: చూ, తృణము. 1-బం.
అనంతుఁడు, సం. వి. అ. పు. 1: చూ, అనంతశయనుఁడు; 2. శేషుఁడు: చూ. సర్పము. 1; 3: చూ. బలరాముఁడు; 4. బుద్ధభేదము: చూ, బుద్ధుఁడు. 1-ం.
అవఁగ, దే. ద్ర. ఇంకను: చూ, రూ-అన. (4).
అనఁగా, —పై.—
అనఁటి, దే. వి: చూ, రూ-అనంటి*.
అవఁటియాకు, దే. వి. కదళీపత్రము: చూ. రూ-అరఁటాకు.
అనకట్టు, దే. వి. రూ-ఆనకట్ట - ఏఱులోనగువాని నీళ్ళువెలికిఁ బోక కట్టెడుకట్ట: చూ, నేతువు. 1.
అనక్షరము, నం. విణ. 1. తిట్టు: చూ, శాపము. 1; 2. సైగఁగాఁ జెప్పినది (మాట): చూ, శబ్దము. 2.
అనగ్నిక, సం. వి. ఆ. స్త్రీ. వత్తి*: చూ, నముద్రాంత. 3.
అనఘము, సం. విణ. 1. దోషములేనిది: చూ, నిర్దోషము; 2. తేరినది: చూ, సమీచీనము. 2; 3. ఇంపైనది: చూ, హృద్యము. 2.
అనఘుఁడు, నం. వి. అ. పు. 1: చూ, పాపరహితుఁడు.
అనచ్ఛము, సం. విణ. కలఁక బాటినది: చూ, మలినము. 3.
అనడుహా, సం. వి. ఈ. స్త్రీ. రూ-అనడ్వాహి. ఆవు: చూ, ధేనువు. 1.
అనడ్వాహము, సం. వి. హ్మ. పు, ఎద్దు: చూ, వృషభము. 1.
అనడ్వాహి: చూ, రూ-అనడుహి
అనద, వై. విణ. 1. = అనాధ. నాథుఁడులేనిది, విధవ, స్త్రీ: చూ, స్త్రీ. 1-ం-ళ; 2.అల్పుఁడు: చూ, హీనుఁడు; 3.దిక్కులేనిది (స్త్రీ), విధవ: చూ, స్త్రీ. 1-ం-ఱ.
అనదతనము, వై. వి. = అనాధత్వము. దిక్కులేనిది: చూ, అనాధత్వము.
అనదరనము, అం: చూ, చుంబనములు. 2.
అనధిష్ణుఁడు, సం. విణ: చూ, సమర్థుఁడు.
అనధ్యయనము. వా. వి. రూ - అనధ్యాయము. 1 వేదము చదువఁగూడని కాలము; 2. విద్యార్థుంకు (శిష్యులకు) ఉపాధ్యాయుఁడు నెలనొసంగెడి కాలము, బదిలేని కాలము.
అనధ్యాయము. —పై. —
అనన్యజుఁడు. సం. వి. అ. పు: చూ, మన్మథుఁడు.
అనన్యఱ, సం. విణ. అదె: చూ, ఏ.
అనన్యవృత్తి, వా. విణ. 1: చూ, ఐకాగ్ర్యుఁడు; 2. ఏకాగ్ర చిత్తము.
అవనన్యసామాన్యము, వా. విణ. మఱియొక దానితో సమానము కానిది; అనన్యాదృశ్యము-రూ-అనన్యాదృశ్యము.
అనన్యాదృశము, } —పై.—
అనన్యాదృశ్యము, }
అనన్వయము, అం. ఒకొకొక అర్థాలంకారము. ఉపమానము లేక యుండుట. "గగనము గగనము వంటిది. సముద్రము సముద్రతుల్యము. దాతృత్వమునఁ గర్ణునిఁ బోలువాఁడు కర్ణుఁడె. అతని కతండెసాటి, చతురబ్ధిపరీత. మహీతలం బువన్". విజ. విలా: చూ, అలంకారము. 3; విణ. 2. అన్వయము లేనిది.
అనపరాధి, సం. విణ: చూ. నిరపరాధి.
అనపరార్థ్యుఁడు. సం. వి. అ. పు. రూ-అనవరార్థ్యుఁడు. అత్యుత్తమ మైన వానిగా పరిగణింపఁబడినవాఁడు: చూ, శ్రేష్ఠుఁడు. 1.
అనపాయము, సం. విణ. రూ-అనపాయి. అపాయములేనిది.
అనపాయి, —పై.—
అనభ్యాసే విషంశాస్త్ర మజీర్ణే భోజనంవిషమ్, న్యా. అభ్యసింప నపుడు శాస్త్రము విషప్రాయముగా నుండును. జీర్ణముఁ గాకున్నచో భోజనము విషప్రాయముగా మండును.

అనయము, సం.వి.అ. 1. వు. కీడు: చూ, హాని. 2; 2. ఆపద: చూ, విపత్తు; 3. దురదృష్టము: చూ, అదృష్టము; 4. ద్యూతాదివ్యసనము: చూ,వ్యసనములు: 4; 5. తప్పు: చూ,సొంటు; వె.ద్ర. (1) అత్యంతము, కడు: చూ, మటీమటీ; (2):చూ, ఆవశ్యకము; (3): చూ, సతతము. 2.

అనరానిమాట, వా. వి. తిట్టు: చూ, శాపము. 1.

అనరు, దే. వి. 1. ఇక్కట్టు: చూ, శోకము. 1; ఐ. 2. జీవస్థానము, కీలకము: చూ, మర్మము. 1; వా. 3: చూ, అవుకు. "అనరుపోయిందికాదు".

అనర్గళము, సం. విణ: చూ, నిరర్గళము.

అనర్గళుఁడు, సం. విణ. అడ్డంకిలేనివాఁడు: చూ, నిరర్గళుఁడు.

అనర్ఘము, వం. విణ. వెలలేనిది: చూ, గబ్బాటు.

అనర్ఘ్యము, సం. విణ. అర్ఘ్యముకానిది. (అర్ఘ్యము=వెలపెట్టఁదగినది; పూజకొఅక్కైనది.)

అనర్థకమగు, మి. అ. క్రి. 1: చూ, లోపించు 2; 2. నిరుపయోగమైనదగు; 3. అర్థములేనిదగు.

అనర్థకము, వం. విణ. వరస్పరాన్వయములేనిది. సాముదాయార్థకము లేని మాట (దశదాడిమములు షడపూపములు లోనగునవి) అసత్యపువలుకు: చూ, వితథము.

అనర్థము, సం. వి. అ. పు. 1. కీడు: చూ, హాని. 2; 2. అర్థములేనిది: చూ, అవశ్యము. 2.

అనర్ఘ్యము, సం. విణ: చూ, అపాత్రము.

అనర్హుఁడు, సం. విణ: చూ, అపాత్రుఁడు.

అనలప్రభ, సం. వి. ఆ. స్త్రీ. చూనేరు*: చూ, స్వరవల్లి.

అనలము, సం. వి. అ. పు. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2. జఠరాగ్ని: చూ, వహ్ని. 1-ఎ; అం. 3: చూ, అగ్నులు. 3.(చూ,వహ్ని. 1-ఐం.); 4: చూ,ఆగమములు.

అనలుఁడు, సం. వి. అ. వు : చూ, అనలము. 1; 2. విభీషణునిమంత్రి: చూ, మంత్రి. 1-ఐ; అం. 3:చూ,వసువులు.

అనవటిల్లు, దే. అ. క్రి: చూ. ఉమ్మగిల్లు.

అనవద్యము, నం. విణ: చూ, శ్లేష్యము.

అనవధానత, వం. వి. అ: స్త్రీ. ప్రమాదము: చూ, స్థాలిత్యము. 1-ఎ.

అనవధి, సం. విణ. ఇ: చూ, అపారము. 3.

అనవరతము, వం. క్రి. విణ. అ. న. 1. ఎల్లప్పుడు: చూ, సతతము. 2; విణ. 2. ఎడతెగనిది: చూ, సాంద్రము. 2.

అనవరతుఁడు, వం. విణ. మిక్కుటము గలవాఁడు: చూ, అత్యంత వంతుఁడు.

అనవరార్థ్యము, వం. విణ. ముఖ్యమైనది: చూ, శ్లేష్యము.

అనవరార్థ్యుఁడు: చూ, రూ-అన అరార్థ్యుఁడు.

అనవసరము, సం. విణ. సమయము తప్పినది: చూ, సమయము.

అనవస్కరము, సం. విణ: చూ, శోధితము.

అనశనము, నం. వి. అ. పు. పస్తు: చూ, లంకణము. 1.

అనశ్వరము, సం. విణ: చూ, శాశ్వతము.

అనసూయ, నం. వి. ఆ. స్త్రీ. 1. అత్రిమహర్షి భార్య: చూ, భార్య. 1-ఐ; అం. 2: చూ, సాత్త్విక గుణములు.

అనము, సం. వి. వ్. వ. బండి: చూ, శకటము. 1.

అనా, సం. అవ్య. 1. లేదనుట. కాదనుట: చూ, శూన్యము. 1; దే. ద్ర. (1): చూ, రూ-అన (4).

అనాఁగ, దే. ద్ర: చూ, రూ-అన. (4).

అనాకారి, వా. క్రి. విణ: చూ, కురూపి.

అనాగతము, సం. వి. అ. వు. 1: చూ, భవిష్యత్తు. 1. అం. 2: చూ, తాళగ్రహములు; విణ. 3: చూ, భవిష్యత్తు. 1-ఎ.

అనాగతార్తవ, సం. వి. ఆ. స్త్రీ. పెండ్లిలేని పదియేండ్లపడుచు, సమర్తాడనిది. నగ్నిక: చూ, స్త్రీ. 1-ఎ

అనాచారము, సం. వి. అ. పు. 1: చూ, దురాచారము. 1; 2: చూ, మలినము; విణ. 3: చూ, దురాచారము. 1-ఎ; అం. 4: చూ, అజ్ఞానదాయకములు.

అనాతకి, సం. వి. న్. పు. రూ-అనాథకి: చూ, పన్నాయి. 1.

అనాతురము, సం. విణ: చూ, నిరుత్సాహము.

అనాదరణము, సం. విణ: చూ, ఉపావృతము.

అనాచరము, సం. వి. అ. వు: చూ, వహేలనము.

అనాదరించు, మి. న. క్రి: చూ, భంగించు.

అనాది, సం. విణ. ఇ. 1. ఆది (మొదలు) తెలియనిది; వై. వి. (1) చింతలేనిది: చూ, అనాధిని.

అనాదిజటిలుఁడు, నం. వి. అ. పు: చూ, శివుఁడు.

అనాథ, సం. విణ. 1. = అనద, విధవ. (నాథుఁడులేనిది), విధవ: చూ, స్త్రీ. 1-ఇ: 2. = అనద, దిక్కులేనిది (స్త్రీ).

అనాథకి: చూ, రూ-అనాతకి.

అనాథత్వము, సం. విణ. = అనదతనము: చూ, అసదనము.

అనాథప్రేత సంస్కారాత్ కోటియజ్ఞ ఫలం లభేత్, న్యా. గతిలేని శవమును సంస్కరించుట వలనఁ గోటి యజ్ఞములు చేసిన ఫలము లభించును.

అనాధిని, సం. విణ. ఇ. స్త్రీ = అనాధి: చూ, అనాది. (1).

అనాథోదేవరక్షితః, న్యా. "దిక్కులేని వారికి దేవుఁడే దిక్కు."

అనామతు, వా. వి. చిఠాకుచేరని వద్దు.

అనామధేయుఁడు, వా. విణ: చూ, పేరు లేనివాఁడు.

అనామయము, వం. వి. అ. న. 1. ఆరోగ్యము: చూ, కల్యత్వము; వు. 2: చూ, అగరుచెక్క.

అనామయుఁడు, సం. విణ. నిరోగి.

అనామిక, సం. వి. ఆ. స్త్రీ. ఉంగరపువ్రేలు: చూ, వేలు. 1-ఐ-(ఐ).

అనామికాదిరేఖ, నం. వి. ఆ. స్త్రీ. చదువును దెలిపెడి రేఖ.

అనాయకము, సం. విణ: చూ, అరాజకము.

అనాయత్తము, దే. విణ: చూ, స్వతంత్రము.

అనాయాసకృతము, నం. వి. అ. పు. ఆయాసములేక చేయఁబడిన కషాయాదులు: చూ, పాంటము.

అనాయాసమరణము, వా. వి. ఆయాసములేని చావు: చూ, సావు. 1-ఎ.

అనాయాసము, న. వి. అ. పు. 1. ఆయాసములేమి; విణ. 2. ఆయాసములేనిది.

అనారతము, సం. క్రి. విణ: చూ, అనవరతము.

అనార్యతిక్తము, సం. వి. అ. పు: చూ, నేలవేము*.

అనావృష్టి, సం. విణ. స్త్రీ. 1: చూ, వఱువు; అం. 2: చూ, ఈతిబాధలు.

అనాశ్వానీత దుఃఖితే మనవి సర్వమసహ్యమ్, న్యా. ఊఁబట గొనక యుల్లముత్తలపకుచుండ నెల్లయు నేవఁగూర్చును.
అనాస, దే.వి.1. గోపిత*: చూ, మొగలిపనస; వా. 2. చంటి పిల్లల వృషణాగమున పుట్టెడి ఒకానొక తెవులు.
అనాసపండు, వా. వి. మొగలిపనసపండు, పువ్వులపండు, పుష్పసహూహపరిణామ ఫలము.
అనాసవనస, దే. వి: చూ, అవాన*. 1.
అనానిక, వం. వి. ఆ. స్త్రీ. —పై.—
అనానికము. వం. విణ. ముక్కు-నఁ బలుకఁబడనిది.
అనానికుఁడు, సం. విణ: చూ, ముక్కుఁడి.
అనాహతము, సం. విణ. 1. చలువచేయనిది (బట్ట) 1: చూ, వస్త్రము. 1-గగ-ఎ; అం. 2: చూ, షట్చక్రములు; 3: చూ, నాదములు.
అనాహలము, సం.వి. అ. పు. మాలకావి యొకానొక సీచజాతి.
అనాహూతోఽధ్వరంగచ్ఛేత్, న్యా. పిలువకుప్పను యజ్ఞము వకుఁ బోవలెను. (యజ్ఞమన్నచో దేవతల యాగమేకాక దేవోత్సవాదులని సామాన్యముగా గ్రహింప వలయును.)
అని, దే. వి. 1: చూ, యుద్ధము. 1; 2. అల్లిక మెరికలు: చూ, అన్ని. 2; పు. న. ఏ. 3: చూ, రూ-అన్ని. 1; అవ్య. 4 నవి. ఈ ప్రకారము అమ నర్థమును తెలుపును: చూ, సావి. 2; 5. ప్రకారమును తెలుపును: చూ, విధము. 1; 6. తలఁచుటను తెలుపును: చూ, స్మృతి. 1; 7. కారణమును. తెలుపును: చూ, హేతువు. 1; 8. ప్రసిద్ధిని తెలుపును: చూ, ప్రసిద్ధి. 1.
అనికి. దే. వి. 1. వెడల్పు నోరుగలకుండ: చూ, పాత్రము. 6-గ; 2. వేఁత, అల్లిక: చూ, వ్యూతి. [1-3.
అనిఱువు, సం. వి. ఉ. వు. నల్లనెఱుపు*: చూ, సుకుమారము.
అనిత్యము, సం. విణ: చూ, క్షణభంగురము.
అనిదంపూర్వము, సం. విణ. అబ్బురము: చూ, క్రొత్త. 2.
అనిన, దే. ద్ర. చెప్పిన, చెప్పినయెడల: చూ. రూ-అన్న. 3.
అనిపించు, దే. అ. క్రి. 1. కవిపించు: చూ, ప్రత్యక్షపుగు: వ. క్రి. 2. కపటముగాఁ బ్రవర్తించు: చూ, నటించు; 3. (మాటను) చెప్పించు; 4. (బలవంతముగా) పలికించు; 5. తానుచ్చరించు మాటలమాట సహాయముగా సంగీతాది స్వరములయందు సహాయము అనునటులఁజేయు.
అనిబద్ధవంతము, సం. విణ. నోటితో పాడెడు సంగీతము: చూ, స్వరము. 2-గఆ.
అనిమిషత్వము, సం.వి.అ.న. ఈశ్వరత్వము: చూ, దైవత్వము.
అనిమిషము, న. వి. అ. పు. రూ-అనిమేషము. చేఁప: చూ, మత్స్యము. 1.
అనిమిషుఁడు, స. వి. అ. పు. రూ-అనిమేషుఁడు: చూ, వేలుపు.
అనిమేషము: చూ, రూ-అనిమిషము.
అనిమేషుఁడు: చూ, రూ-అనిమిషుఁడు.
అనిరుద్ధము, సం. విణ. అడ్డంకిలేనిది: చూ, నిరర్గళము.
అనిరుద్ధుఁడు, సం. వి. అ. పు. 1. మన్మథుని కొడుకు: చూ, విశ్వకేతువు; విణ. 2. అడ్డగింపఁబడనివాఁడు.
అనిర్దిష్టము, సం. విణ: చూ, అనిశ్చయము.
అనిర్దిష్టములు. అం. ఇవి ప్రశ్నార్థకములు, సంబంధములు, తదితరములు అనిమూఁడు విధములు.
అనిర్వచనీయము, సం. విణ. చెప్పనలవిఁగానిది.
అనిలజుఁడు, సం. వి. అ. పు. 1. ఎఱ్ఱమూతిగలకోఁతి: చూ, వానరము. 1-ఆ; 2. హనుమ: చూ, వానరము. 1-ఎ; 3. లోఁటి కడుపువాఁడు, భీమసేనుఁడు: చూ, వృకోదరుఁడు.
అనిలము, అం. రూ-నలుబదితొమ్మిది వాయువులలో నొకటి: చూ, వాయువు. 1-ఇ; 2. గాలి. రూ-అనిలుఁడు: చూ, వాయువు. 1.
అనిలి, పం. వి. న్. పు. హనుమంతుఁడు: చూ, వానరము. 1-ఎ.
అనిలుఁడు, అం. 1: చూ, అనిలము. 1-ఇ; అం. 2: చూ, వసువులు.
అనివారణము, వం. విణ: చూ, అనిరుద్ధము.
అనివారణుఁడు, నం. విణ: చూ, నిరర్గళుఁడు.
అభ్రహ్మణ్యము, సం. విణ. 1. చంపతగనిది: చూ, అవధ్యము (నాట్యమందు అధ్యుఁడను మాట.)
అభ్రహ్మణ్యుఁడు, వం. విణ. చంపఁదగనివాఁడు.
అభ్రాశి, సం. వి. ఇ. పు: చూ, సముద్రము.
అభంగము, అం: చూ, జన్యతాళములు.
అభంగురము, సం. విణ. భంగురముకానిది. (భంగురము = నశించునది.)
అభతుఁడు, సం. వి. అ. పు: చూ, శివుఁడు. 1.
అభయ, పం. వి. ఆ. స్త్రీ. కరక*: చూ, హరీతకి.
అభయము, సం. వి. అ. న. 1. ఉశీరము*: చూ, వట్టివేరు; విణ. 2. భయములేనిది: చూ, విశ్వయము.
అభయుఁడు, : ఏణ: చూ, నిర్భయుఁడు.

అభరుక్కు, సం. వి. జ్. పు. తోడేలు: చూ. వృకము.
అభవుడు, సం. వి. అ. పు. 1: చూ, శివుడు. 1; విణ. 2. పుట్టుక లేనివాడు.
అభాగ్యము, నం. వి. అ. న. 1. బీదతనము: చూ, నీదరము. 1; 2. లేదు: చూ, శూన్యము. 1; విణ. 3. భాగ్యము లేనిది.
అభావము, సం. వి. అ. న. 1: చూ, అభాగ్యము. 1; 2: చూ, సావు.
అభావుడు, నం. విణ: చూ, బీదవాడు.
అభావేవిరక్తి, న్యా. (స్పష్టము.)
అభాషణము, సం. వి. అ. న. మాటలేమి: చూ, మౌనము.
అభాషణుడు, సం. విణ. మూగవాడు: చూ, మూగ. 3.
అభాసము, వా. విణ. భిన్నాభిప్రాయము కలిగియుండునది. రూ-అభాసు: చూ, రసాభాసు.
అభి, సం. అవ్య. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. ఇటువ టిదని చెప్పుట; 3. మరల మరల: చూ, వెండియు; 4. వంతు: చూ, భాగము. 1; 5. ఎదురు: చూ, ముందర. 1; ఉప. 6. "అభి"అను ఉపసర్గతోజేరిన శబ్దములు:-అభిభారము, అభివాదము, అభిషేకము అభివృద్ధి, ఆభియానము. మొ॥
అభికుడు, సం. విణ. రూ-అభీకుడు: చూ, వలపుకాడు.
అభికృతి, అం. 1: చూ. ఛందస్సులు, నర్వ. 2. ఇరువదియైదు.
అభిక్రమము, సం. వి. అ. పు. 1: చూ. అతిక్రమము. 2; 2. ఒకటి వెంబడి యొకటి.
అభిక్షము, సం. అవ్య. రూ-అభీక్షము. 1. అసకృదర్థకము, మఱిన్ని మాటిమాటికి: చూ, శశ్వత్తు; 2. శీఘ్రము: చూ, స్యదము. 1; 3: చూ, శైఘ్ర్యము; 4: చూ, సతతము. 2.
అభిఖ్య, సం. వి. ఆ. స్త్రీ. 1. నామధేయము: చూ, సంకేతము. 1; 2: చూ, యశస్సు; 3: చూ, వెలుతురు. 1.
అభిగతము, సం. విణ. పొందబడినది: చూ, సంసక్తము.
అభిగమనము, సం. వి. అ. న. 1. చెలిమి: చూ, స్నేహము. 1; 2. జయమువకై యెదురుకొనిపోవుట: చూ, లూటీ. 4.
అభిగమము, పు. —పై.—
అభిగమ్యము, సం విణ. పొందదగినది: చూ, సంసక్తము.
అభిగ్రస్తము, నం. విణ. క్రమింగబడినది: చూ, అభిపన్నము.
అభిగ్రహణము, సం. వి. అ. పు. ఎదురుగా దొంగలించుట, తెరువాటు: చూ, హరణము. 1.
అభిగ్రహము, సం. వి. అ. పు. 1. ఎదురుకొనిపోయి యాక్రమించుట: చూ, లూటీ. 4: 2. పగతెదురు: చూ, లూటీ 4; 3. తుర్యాద: చూ, సన్మానము; 4: చూ, అభిగ్రహణము.
అభిగ్రహుడు, సం. వి. అ. పు. అభియుక్తుడు: చూ, పగతెదురు.
అభిఘరించు, సం. స. క్రి. నెయ్యిమిడుచు, ద్రవద్రవ్యమును బొట్టుబొట్టుగామిడుచు: చూ, మిడుచు.
అభిఘాతము, సం. వి. అ. పు. 1. తాడనము, మొత్తు: చూ, హతి; వా. 2. ఒకానొకజ్వరము: చూ, రోగము. 1-౧౭-(౧)
అభిఘాతి, సం. వి. న్. పు: చూ, శత్రువు. 1.
అభిఘార, సం. వి. ఆ. స్త్రీ. నెయ్యి: చూ, తైలము. 2.
అభిఘారము, నం. వి. అ. పు. 1. తిరుగబోత: చూ, సాతాళింపు; వా. 2. నెయ్యి వడ్డించుట.
అభిచరించు, సం. అ. క్రి: చూ, సంచరించు.
అభిచరుడు, సం. విణ: చూ, సహాయుడు.
అభిచారము, సం. వి. అ. పు. హింసార్థమైన హోమకర్మము: చూ, హింసాకర్మ.
అభిజనము, నం. వి. అ. పు. 1. జన్మభూమి: చూ, పుట్టుచోటు; 2. కులము: చూ, వంగడము; 3. కులాగతమైన పెక్కేములో నగు బిరుదు: చూ, బిరుదము; 4. పొగడిక: చూ, స్తోత్రము; 5. గోత్రము: చూ, ప్రవరము. 1.
అభిజాతుడు, సం. విణ. 1. మంచికులమునఁ బుట్టినవాడు, అంగములతో వేదము చదువుకొనినవాడు: చూ, సజ్జనుడు; 2. చదువరి: సుధి; 3. తగవరి, న్యాయాధిపతి: చూ, స్వామి. 3.
అభిజిత్తు, నం. వి. త్. క్లీ. 1. పగటిబదునాలుగు గడియల మీద రెండు గడియల కాలము; అం. 2. కానరానిచుక్క, బొమ్మరిక్క: చూ, రిక్క. 1-౨౫.
అభిజ్ఞలు, అం. దివ్యదృష్టి, దివ్యశ్రోత్రము, పూర్వనివాసానుస్మృతి, పరచిత్తజ్ఞానము, వియద్గమనాగమన వ్యూహాది లక్షణమయిన బుద్ధి. (౬)
అభిజ్ఞానము, సం. వి. అ. న. 1. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. తెలివి: చూ, హ్యాల్లేఖము. 2.
అభిజ్ఞుడు, సం. విణ: చూ, నమర్థుడు.
అభితప్త, అం: చూ, సంచారీ భావమునఁ బుట్టిన దృష్టులు.
అభితము, సం. వి. అ. న. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; 2. ఇరుదెసలు: చూ, పార్శ్వము. 2-౭; 3. శీఘ్రము: చూ, స్యదము; 4. అంతయు: చూ, సర్వము; 5. ఎదురు: చూ, ముందర. 1.
అభిత్రికము, అం: చూ, తిర్యక్కరణబంధములు.
అభిదర్శించు, సం. స. క్రి. చూచు: చూ, వీక్షించు.
అభిద, సం. వి. అ. స్త్రీ. ఒక శబ్దవృత్తి. సంకేతికములగు పద పదార్థముల సంబంధము: చూ, వృత్తి; (ఇవి మూడు-అభిద, లక్షణ, వ్యంజన.)
అభిధానము, సం. వి. అ. న: చూ, అభిఖ్య. 1.
అభిధామూలధ్వని, అం: వివక్షితాన్వయపదవాచ్యము, అసంలక్ష్యక్రమ వ్యంగ్యము, రసాదిరూపము. (3).
అభిధాయకము, సం. విణ. తెలియఁజేయుట:చూ,సూచకము.6.
అభిధేయము, సం. వి. అ. న. 1: చూ, అభిధానము; 2. శబ్దార్థము: చూ, టీక.
అభిధ్య, సం. వి. ఆ. స్త్రీ. వరద్రవ్యాపేక్ష: చూ, వాంఛ. 1-౩.
అభినందనము, సం. వి. అ. న. సంతోషించుట: చూ, హ్లాదనము. 1.
అభినంది, సం. వి. న్. పు: చూ, జన్యతాళములు.
అభినందించు, సం. అ. క్రి. 1: చూ, సంతోషించు.
అభినయము, నం. వి. అ. పు. తనయొక్క గాని ఇతరుల యొక్కగాని యభిప్రాయములను దెలుపు హస్తాదిచలనము (ఇది చతుర్విధము.—౧. ఆహార్యము = భూషణాదులంచేఁ గలిగినది. ౨. వాచికము=వాక్కుచేతఁ గలిగినది; ౩.

ఆంగికము = అంగముచేత గలిగినది; ళ. సాత్వికము = సత్వముచేత గలిగినది): చూ, వ్యంజకము. 1.

అభినయములు, అం: ఆంగికము, వాచికము, ఆహార్యము, సాత్వికము. (ళ). [(ఎ).

అభినయహస్తములు, అం: సంయుతములు, అసంయుతములు,

అభినయించు, నం. స. క్రి. అంగన్యాసాదులచే అర్థమును సూచించు.

అభినవగుప్తుడు, అం: చూ, శాస్త్రప్రవర్తకుఁ.

అభినవము. నం. విణ. క్రొత్త: చూ, హాస.

అభినవోద్భిజ్జము, సం. విణ. క్రొత్తమొలక: చూ, మొక్క. 1.

అభిని, వా. వై. వి. = అహిఫేనమ్: చూ, నల్లమందు.

ఆభినిపాలు, మి. వి: చూ, నల్లమందుపాలు.

అభినిర్మక్తుడు, సం. వి. అ. పు. సూడస్తమించువేళ నిద్రించువాఁడు. (వ్యతి: చూ, అభ్యుదితుఁడు.)

అభినిర్యాణము, సం. వి. అ. పు. గెలువ నిచ్ఛయించిన రాజు ప్రయాణము, యాత్ర: చూ, సంచారము. 1.

అభినివేశము, సం. వి. అ. పు. 1. చొఱవ: చూ, సాహసము. 1; 2. పుచ్చికోలు: చూ, స్వీకారము. 2; 3. ఏదే నొక పనిని చేనెదనని దృఢముగా చెప్పుట, పంతము: చూ, నిర్బ. 4.

అభినిష్టానము, సం. వి. అ. పు. 1. అక్కరము: చూ, వర్ణము. 1; 2. రెండు సున్నలు: చూ, విసర్జనీయము. 1.

అభినీతము, సం. విణ. 1. న్యాయముతోఁ గూడినది: చూ, యోగ్యము. 2; 2. సంస్కరింపఁబడినది: చూ, సంస్కారము. 1; 3. కోపముగలది: చూ, రోషము. 1-ఆ.

అభినీతుఁడు, సం విణ. 1. కోవి: చూ, రోషణుఁడు.

అభినుతము, నం.విణ. చూ, స్తుతింపఁబడినది: చూ, స్తోత్రము. 1-ఇ.

అభినుతి, సం. వి. ఇ. స్త్రీ. స్తుతి: చూ స్తోత్రము. 1.

అభినుతించు, సం. స. క్రి. పొగడు: చూ, స్తుతించు.

అభిన్నత, సం. వి. ఆ. స్త్రీ. భేదములేమి: చూ, సమరసము. 2.

అభిన్నము, నం. విణ. అంతయు: చూ, సర్వము.

అభిన్యాసము, నం. వి. అ. న. 1. పెట్టుకొనుట. ఉంచుట: చూ, సంభృతి. 2; వా. 2. వాతపిత్తశ్లేష్మముల కలయిక గల ఒకానొక జన్మరోగము: చూ, రోగము. 1-ఎఇ

అభిపన్నము సం. విణ 1. తప్పినది: చూ, అపరాద్ధము; 2. క్రుంగఁబడినది: చూ, అభిగ్రస్తము; 3. ఆపదపొందినది: చూ, ఆపద్గతము; 4. శరణుఁజొచ్చినది: చూ, సంరక్షణము. 1-ఉ; 5. ప్రసిద్ధికెక్కినది: చూ, విజ్ఞాతము; 6. అంగీకరింపఁబడినది: చూ, స్వీకృతము. 1.

అభిపన్నుఁడు, సం. విణ. 1. అంగీకరింపఁబడినవాఁడు: చూ, ఈకోలుకాఁడు; 2. ఆపదపొందినవాఁడు: చూ, కడగండ్లపాలి; 3. తప్పుచేసినవాఁడు: చూ, దోషి; 4: చూ, దయాళువు; 5. శత్రువులచే నాక్రమింపఁబడినవాఁడు: 6: చూ, శరణీయుఁడు.

అభిపల్లవము, సం. వి. అ. పు. పగడము: చూ, రత్నము. 1.

అభిప్రాయము, సం. వి. అ. పు. తలఁపు: చూ, విషయము. 4.

అభిప్రేతము, నం. విణ. తలఁపఁబడినది: చూ, స్మృతము.

అభిభవము, సం. వి. అ. పు. తిరస్కారము: చూ, వహేలనము.

అభిభవించు, సం. స. క్రి. అనాదరించు: చూ, భంగించు.

అభిభావము, ఉప. ఇచట "అభి" అనునది ధాత్వర్థమును తిరస్కారము అను నర్థమునకు మార్చినది.

అభిభావితము, సం. వి. అ. న. రతి: చూ, సంయోగము.

అభిభూతము, సం. విణ. తిరస్కరింపఁబడినది: చూ, వహేలనము.

అభిభూతుఁడు, సం. వి. అ. పు. ఆత్మగంధుఁడు, విజయము గలవాఁడు: చూ, విజయి.

అభిమంత్రణము, సం. వి. అ. న. 1. పిలుపు: చూ, సంబోధనము; 2. మంత్రముచే సంస్కరించుట.

అభిమంత్రించు, సం. న. క్రి. చీపు: చూ, సంబోధించు; 2. మంత్రముచే సంస్కరించు.

అభిమంత్రితము, సం. విణ. పిలువఁబడినది: చూ, సంబోధనము. 1-ఎ.

అభిమతము, సం. వి. అ. న. 1. అంగీకారము: చూ, సమ్మతి. 1, 2. సమ్మతియైనది: చూ, స్వీకృతము. 1.

అభిమరము, సం. వి. అ. పు. రూ-అభీమరము, అభిమర్థము. 1. కయ్యము: చూ, యుద్ధము. 1; 2. చంపుట: చూ, హింస. 1; 3. కట్టు: చూ, బంధము. 1.

అభిమర్దము, సం. వి. అ. పు. 1. కయ్యము: చూ, యుద్ధము. 1; 2. రాయిడి: చూ, సమ్మర్దము.

అభిమర్శనము. సం. వి. అ. వ. ప్రేమచే శరీరము అల్లన తడవుట: చూ, నిమురుట.

అభిమర్శించు, సం. స. క్రి. ప్రేమచేశరీరము అల్లనతడవు: చూ, నిమురు.

అభిమాతి, నం. వి. ఇ. పు. పగతుఁడు: చూ, శత్రువు. 1.

అభిమానజము, అం: చూ, ప్రేమపంచకము.

అభిమానప్రీతి, అం: చూ, చతుర్విధప్రీతులు.

అభిమానము, సం. వి. అ. పు. (ధనాదులచేఁ గలిగెడు) గర్వము: చూ, హంకారము; 2. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 3. చెలిమి: చూ, స్నేహము. 1; 4. చంపుట: చూ, హింస. 1; 5. పొగడిక: చూ, స్తోత్రము.

అభిమాని, నం. విణ. (న్. ఈ. న్). అభిమానముగలవాఁడు.

అభిమానించు, సం. స. క్రి: చూ, సన్మానించు.

అభిమానుఁడు, సం. వి. అ. పు: చూ, బుద్ధుడు. 1.

అభిముఖమగు, మి. అ. క్రి. ఎదురగు: చూ, మోహరించు. 1.

అభిముఖము, పం. విణ. ఎదురుమొగమైనది: చూ, ముందర. 1.

అభిముఖుఁడు, సం. విణ. ఎదుటనున్నవాఁడు: చూ, సమ్ముఖుఁడు.

అభియాతి, సం. వి. ఇ. పు: చూ, అభిమాతి.

అభియానము, సం. వి. అ. న. 1. జయముకై ఎదురుకొని పోవుట: చూ, లూటీ. 4. ఉప. 2. ఇచట ధాత్వర్థమును "యుద్ధమ"ను నర్థమునకు మార్చినది.

అభియుక్తుఁడు, సం. విణ. 1. ఆసగలాఁడు: చూ, లుబ్ధుఁడు; 2. అభిగ్రహాఁడు: చూ, లూటీ. 4; 3. నేరస్థుఁడు, దోషి: చూ, వ్యాధుఁడు. 2-ఎ.

అభియోక్త, సం. వి. ఋ. పు: చూ, శత్రువు. 1.

అభియోగము, వం. వి. అ. పు. 1: చూ, అభిగ్రహము. 2;

2. పగకెదిరించుట, దాడి: చూ, యుద్ధము. 1; 3. పూనిక: చూ, వన్నాహము. 2; 4. తిట్టు: చూ, శాపము. 1; 5. ఒట్టు: చూ, శపథము; 6. అమృతము కాఱుట; 7. అపకీర్తి: చూ, సడి. 3; 8: చూ, అపదూఱు. వా.3.డావా.

అభియోగి, నం. వి. న్. పు: చూ, అభియోక్త.

అభియోగింప, నం. స. క్రి: పగకెదిరించు.

అభిరతి, వం. వి. ఇ. స్త్రీ. ఇచ్ఛ: చూ, వాంఛ. 1.

అభిరామము, సం. విణ. ఒప్పిదమైనది: చూ, హృద్యము.

అభిరుచి, నం. వి. ఇ. స్త్రీ. 1. పేరాస: చూ, వాంఛ. 1-ఁ; 2. కాంతి: చూ, వెలుతురు. 1.

అభిరుద్గత, అం: చూ, షడ్జగ్రామగత మూర్ఛనలు.

అభిరూపము, పం. విణ: చూ, అభిరామము.

అభిరూపుఁడు, వం. విణ 1. ఒప్పిదము గలవాఁడు: చూ, సురూపుఁడు. 1; 2. పండితుఁడు: చూ, మధి. 1; 3. తగిన వాఁడు, పూజితుఁడు: చూ, పన్మానితుఁడు.

అభిలషించు, సం. స. క్రి. కోరు: చూ, వాంఛించు.

అభిలాపము, సం. వి. అ. పు. ధ్వని: చూ, స్వరము. 2.

అభిలావము, వం. వి. అ. పు. పైర్లు మొదలయినవి కోయుట, కోఁత: చూ, లవనము.

అభిలాష, నం. వి. అ. పు. 1. కోరిక: చూ, వాంఛ. 1; అం: చూ, విప్రలంభములు.

అభిలాషకుఁడు, సం. విణ. (ఏవిషయమందైనను తెంపులేని) ఆసగలవాఁడు: చూ, లుబ్ధుఁడు. 2.

అభిలాషి, ఇ. —పై.—

అభివందనము, సం. వి. అ. న. నతి: చూ, మొఱిగలు 1-౩.

అభివాదకుఁడు, సం. విణ. మ్రొక్కువాఁడు చూ, వందారువు.

అభివాదనము, సం. వి. అ. న. 1. గోత్రనామములుచెప్పి పాదములుసోఁక మ్రొక్కుట: చూ, మణిగలు. 1-3; ఉప. 2. ఇచట ధాత్వర్థమును "నమస్కారము" అను నర్థమునకు మార్చినది.

అభివాస్య, సం. వి. అ. స్త్రీ. దూడలు బ్రతుకనియావు: చూ, ధేనువు. 1-౧౪.

అభివీక్షించు, సం. వ. క్రి. చూచు: చూ, వీక్షించు.

అభివృద్ధి, వం. వి. ఇ. స్త్రీ 1. అతిశయము: చూ, హేరాళము. 1-౧; ఉప. 2. ఇచట "అభి" అనునది వ్యర్థమైనది.

అభివేదనము, వం. వి. అ. వ 1. ఆక్రాంతి. ఆజ్ఞ: చూ, పురి. 4; 2. వేఱుపెండ్లామును సంపాదించుట: 3. దున్న పోతును గట్టెడుకన్నె, పలుపు: చూ, సూత్రము. 1-౬౫.

అభివ్యక్తము, సం. విణ. స్పష్టపఱచునది. ఐంద్రియకము: చూ, వెల్లడి.

అభివ్యక్త, సం. వి. ఇ. స్త్రీ. మాఱురూపము తోఁచుట: చూ, ప్రతిబింబము. 1.

అభివ్యాపించు, సం. అ, క్రి: చూ, వ్యాపించు.

అభిశంసవము, సం. వి. అ. వ. నింద: చూ, నెగ్గింపు.

అభిశక్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. —పై.—; 2. వేఁడుట: చూ, యాచన.

అభిశస్తుఁడు, సం. విణ. 1. పరస్త్రీ గమనాది దోషములచే దూఱఁబడినవాఁడు, ఆక్షేపితుఁడు: చూ, దోషకారి.

అభిశాపము, సం. వి. అ. పు. ఘోరకమోపిననింద: చూ నెగ్గింపు.

అభిషంగము, పం. వి అ. పు. రూ-అభీషంగము. 1. అవమానము: చూ, ప. 3; 2. ఒట్టు: చూ, శాపము. 1; 3. తిరస్కారము: చూ, వహేలనము; 4. తిట్టు: చూ, శపథము.

అభిషవము, సం.వి. అ. పు. 1. కల్లుతేట: చూ, సురామండము; 2: చూ, యజ్ఞము; 3: చూ, స్నానము. 1; 4: చూ, సోమపానము; 5. కల్లుత్రాగునపుడు తినుటకై ఆవాలు మొ॥ వాని చేతఁ బొగచిన మాంసపు ముక్క: చూ, శుక్తము. 1-౧౩.

అభిషిక్తము, పం. విణ. తలయంటు: చూ, స్నానము. 1-ఆ.

అభిషుకము, నం. వి. అ. పు. పులియఁబెట్టిన కడుగుపీరు: చూ, శుక్తము. 1.

అభిషుపు, నం. వి. ఉ. పు. రూ-అభిషుపు-అభీషవు-అభీషువు-అభీషవు. కిరణము: చూ, హాయనము. 2.

అభిషేకము, పం. వి. అ. పు. 1: చూ, స్నానము. 1; అం. 2. అభిషేకములు:- రాజ్యాభిషేకము, సూత్రాభిషేకము పాదుకాంతాభిషేకము; అం. 3. (స్నానము): చూ. ఉపచారములు; ఉప. 4. ఇచ్చట "అభి" అనునది నిరర్థకము.

అభిషేకించు, సం. అ. క్రి: చూ, మునింగించు.

అభిషేణనము, వం. వి. అ. న. వేనతో శత్రువు నెదుర్కొని పోవుట: చూ, లూటీ. 4.

అభిష్టుతము, సం. విణ. పొగడఁబడినది: చూ, స్తోత్రము.

అభిష్యందము, నం. వి. అ. పు. 1. కంటితెవులు: చూ, హర్షణము. 3-౪; 2. మిక్కిలికాఱుట: చూ, స్రవణము; 3. మిక్కిలినింపద, నింపు: చూ, సమృద్ధి; 4 రాగద్వేషాదులఁ బుట్టిన క్లేశము: చూ, శోకము. 1.

అభిష్వంగము, వం. వి. అ. పు. 1. పేరాస: చూ, వాంఛ. 1-౧; 2. తిట్టు: చూ, శాపము. 1.

అభిసంధము: చూ, అభిష్యందము. 1.

అభిసంధము: చూ, అభిష్యందము. 1.

అభిసంధానము, వం. వి. అ. న: చూ, వంచన.

అంభిసంపాతము, పం. వి. అ. పు: చూ, యుద్ధము. 1.

అభిసంహితుఁడు, పం. విణ. దుర్బోధ చేయఁబడ్డవాఁడు.

అభిసరుఁడు, సం. విణ: చూ, సహాయుఁడు. 1.

అభిసరించు, సం. స. క్రి. ప్రియులొకరొకరి నుద్దేశించు: చూ, విషయీకరించు.

అభిసారి, పం. విణ. 1. ఒకటినుద్దేశించి పోవువాఁడు; అం. 2: చూ, భోగ హ్యూహములు.

అభిసారిక, అం. 1: చూ, నాయికలు. (ప్రియుని గూర్చినంకేతస్థలమునకుఁ బోయెడి నాయిక-దీనికి:-దూతి, దాసి, సఖి, చేటి, ధాత్రేయి, ప్రాతివేశిని, లింగిని, శిల్పిని యనువారు సహాయులు.

అభిహారము, సం. వి. అ. పు. 1. వగకెదిరించుట: చూ, లూటీ. 4; 2. దొంగతనము: చూ, హరణము; 3. యుద్ధమునకు సమస్త బలము నాయత్తపఱుట: చూ, సర్వోపము.

అభిహితము, సం. విణ. భాషితము, చెప్పఁబడినది: చూ, శబ్దము. 2.

అభీకుఁడు, సం. వి. అ. పు. 1. కవి: చూ, మాటలల్లువాఁడు; 2: చూ, శివుఁడు; విణ. 3: చూ, నిర్భయుఁడు; 4: చూ, రూ-అభికుఁడు; 5. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 6: చూ, విటుఁడు.
అభీష్ణము: చూ, రూ-అభిక్ష్ణము.
అభీప్సితము, సం. విణ. కోరఁబడినది: చూ, వాంఛ. 1-ఐ.
అభీమరము: చూ, రూ-అభిమరము.
అభీరుపత్రి, సం. వి. ఈ. స్త్రీ. పిల్లపీఁచర*: చూ, శతమూలి.
అభీరువు, ఉ. 1. —పై.—; విణ. 2. భీరువుకావిది.
అభీశువు, 1: చూ, రూ-అభిషువు. 1; 2. పగ్గము: చూ, సూత్రము. 1.
అభీషువు, —పై.—
అభీష్టము, సం. వి. అ. న. 1. కోరిక: చూ, వాంఛ. 1; విణ. 2: చూ, అభీప్సితము; 3. మనస్సునకు హితమైనది: చూ, హృద్యము.
అభూతము, సం. విణ. జరగనిది.
అభేదత్వము, సం. విణ. భేదములేనిది: చూ, సమరసము. 2.
అభేదము, సం. వి. అ. పు. —పై.—
అభేద్యత, వా. వి. ఇతరపదార్థములను తనలోఁ ప్రవేశింపవీయని శక్తి.
అభేద్యము, సం. విణ. భేదింపఁదగనిది: చూ, సాంద్రము. 2.
అభోజనము, సం. వి. అ. న. పస్తు: చూ, లంకణము. 1.
అభోజ్యభోజనము, అం: చూ, అజ్ఞానదాయకములు.
అభ్యంక, సం. వి. ఆ. స్త్రీ, పు. ఒకటి రెండుసార్లు రక్షలు వేసినయావు: చూ, ధేనువు. 1-ఐఒ.
అభ్యంగనము, సం. వి. అ. పు. తలయంటు: చూ, స్నానము. 1-ఁ.
అభ్యంజనము, —పై.—
అభ్యంతరమగు, మి. అ. క్రి: చూ, నట్టువడు.
అభ్యంతరము, పం. వి. ఆ. న. 1. ఎల్లదిక్కులకు నడిమిచోటు: చూ, వఱదగుడి. 1-ఁ; 2. నడిమిచోటు: చూ, నందు. 6; 3. అడ్డము: చూ, వారణము. 1; 4. గుండె: చూ, హృదయము; విణ. 5: చూ, అబందన.
అభ్యక్తము, సం. విణ: చూ, అక్తము.
అభ్యగ్రము, సం. వి. అ. న. 1. దాఁపు: చూ, సమీపము. 1; విణ. 2. దాఁపైనవది: చూ, సమీపము. 1-ఐ.
అభ్యనుజ్ఞ, సం. వి. ఆ. స్త్రీ: చూ, నెలవు.
అభ్యమిత్రుఁడు, పం. విణ: చూ, వ్యాధితుఁడు.
అభ్యమిత్రణము, పం. వి. అ. పు. శత్రుపున కెదురుగాఁ బోపుట: చూ, లూటీ. 4.
అభ్యమిత్రీయము, —పై.—
అభ్యమిత్రీయుఁడు, సం. విణ. మగఁటిమితో నెప్పుడు శత్రువుల కెదురుగాఁ బలుమాఱు మోహరించువాఁడు. రూ-అభ్యమిత్రీయుఁడు-అభ్యమిత్రుఁడు, ప్రతివాది: చూ, శత్రువు. 1-ఇ.
అభ్యమిత్రీయుఁడు, —పై.—
అభ్యమిత్రుఁడు, —పై.—
అభ్యర్చన, సం. వి. ఆ. స్త్రీ. పూజ: చూ, నివర్య.
అభ్యర్థించు, సం. వ. క్రి: చూ, సమర్పించు. 2.
అభ్యర్చితుఁడు, సం. విణ: చూ, వేలుపు.
అభ్యర్ణము, సం. వి. అ. న. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; విణ. 2. సమీపమైనది: చూ, సమీపము. 1-ఎ.
అభ్యర్థి, వా. వి. ఒకపదవికొఱకు ప్రయత్నించువ్యక్తి.
అభ్యర్థించు, సం. ప. క్రి. 1: చూ, అపేక్షించు; 2. ప్రార్థించు: చూ, వేడికొను.
అభ్యర్థితుఁడు, పం. విణ. 1. కోరఁబడినవాఁడు: చూ, వాంఛితుఁడు. 1-ఇ; 2: చూ, వేఁడబడినవాఁడు.
అభ్యర్హితుఁడు, సం. విణ: చూ, సమర్థుఁడు.
అభ్యవకర్షణము, పం. వి. అ. న. 1. నాటిన ముల్లులోనగువాని నూడదీయుట; 2. పైరునకు విఘాతమైనగాదము మొదలైనవానిఁ బెఱుకుట: చూ, నిర్హారము.
అభ్యవస్కందనము, సం. వి. అ. న. మోసమున వరచక్రము నాక్రమించుట, దోఁపుడు, ముట్టడి: చూ, లూటీ. 4.
అభ్యవహారము, సం. వి. అ. పు. తిండి: చూ, సాపాటు.
అభ్యవహరించు, పం. స. క్రి: చూ, సాపడు.
అభ్యవహృతము, పం. విణ: చూ, లీఢము. 1.
అభ్యసనము, సం. వి. అ. న. = : చూ, అబ్బెసము.
అభ్యసనీయము, సం. విణ. అభ్యసింపఁబడినది: అభ్యసితము, అభ్యస్తము.
అభ్యసించు, సం. స: క్రి: చూ, వాడుకపడు.
అభ్యసితము, సం. విణ: చూ, అభ్యసనీయము.
అభ్యస్తము, —పై.—
అభ్యాతుఁడు, సం. విణ: చూ, వ్యాధితుఁడు.
అభ్యాఖ్యానము, సం. వి. అ. న: చూ, అధ్యాఖ్యానము.
అభ్యాగతస్వయం విష్ణుఃన్యా. అతిథి, స్వయముగా విష్ణువేయనుట.
అభ్యాగతి, సం. వి. ఇ. పు. భోజనసమయమునకు వచ్చినవాఁడు: చూ, విందు. 4.
అభ్యాగతుఁడు, అ. పు. —పై.—
అభ్యాగమము, సం. వి. అ. పు. 1: చూ, యుద్ధము. 1; 2: చూ, ఎదురుకొని లేచుట; 3. అడుపు: చూ, హతి. ; 4. దాఁపు: చూ, సమీపము. 1; 5. పగ: చూ, వైరము. 1; 6. చావు: చూ, సావు. 1.
అభ్యాగారికుఁడు, సం. విణ. కుటుంబమునందు మిక్కిలి ఆశగలవాఁడు: చూ, లుబ్ధుఁడు. 2.
అభ్యాఘాతము, సం. వి. అ. వ. పైఁబడుట.
అభ్యాదానము, సం. వి. అ. న. అభిముఖముగా స్వీకరించుట: చూ, పన్నాహము. ఎ-ఇ.
అభ్యాధానము, సం. వి. అ. న. ఉంచుట: చూ, సంభృతి. 2.
అభ్యామర్దము, సం. వి. అ. పు: చూ, యుద్ధము. 1.
అభ్యాశము, సం. వి. అ. న. విణ: చూ, అభ్యర్ణము. 1-ఎ.
అభ్యాపదనము, సం. వి. అ. న: చూ, రూ-అభ్యాసాదనము.
అభ్యాసపడు, మి. అ. క్రి: చూ, వాడుకపడు.
అభ్యాసము, సం. వి. అ. న. 1. అబ్బెనము, అలవాటు: చూ, స్వభావము; వి. విణ. 2: చూ, అభ్యర్ణము. 1-2.
అభ్యాసయోగము, ఆం: చూ, ప్రేమపంచకము.
అభ్యాసాదనము, సం. వి. అ. న. దోఁపుడు: చూ, లూటీ. 4.

అభ్యాసాధనము, —వై.—
అభ్యుండి, సం. వి. ఈ. స్త్రీ. కుంఠితకత్తియ: చూ, శంభళి.
అభ్యుచ్చయము, అం: చూ, ఆరోహివర్ణగతా లంకారములు, (చూ, అలంకారము. 3.)
అభ్యుత్థానము, సం. వి. అ. న. ఇంటికివచ్చిన పెద్దలకుఁ జేయుమర్యాద: చూ, అభ్యాగమము. 2.
అభ్యుదయము, సం. వి. అ. పు. 1. మేలుకొలుపు: చూ, శుభోదయము; అం. 2: చూ, రిహానతానములు.
అభ్యుదితుఁడు, సం. వి. అ. పు. 1. సూర్యుఁడుఉదయించువేళ నిద్రించువాఁడు. (వ్య. 3: చూ, అభినిర్ముక్తుఁడు): విణ. 2. పుట్టినవాఁడు: చూ, ఉదితుఁడు.
అభ్యుద్ధరించు, సం. స. క్రి. 1. పెల్లగించు: చూ, ద్రోటించు; 2: చూ, మీఁదికెత్తు.
అభ్యుపగమము, నం. వి. అ. పు. 1. ఇయ్యకోలు: చూ, సమ్మతము; 2. పుచ్చికోలు: చూ, స్వీకారము. 2; 3. దాఁపు: చూ, సమీపము. 1.
అభ్యుపపత్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. దయ: చూ, సాకతము. 2; 2. దాన సమ్మానములతోటి స్వీకారము: చూ, ప్రతిగ్రహము. 1.
అభ్యుషము: సం. వి. అ. పు. 1. ఉడికిన గుగ్గిళ్లు: చూ, పొళి; 2. నానఁబెట్టిన గుగ్గిళ్లు: చూ, పొళి; 3. నానఁబెట్టి వేఁచిన గుగ్గిళ్లు: చూ, పొళి. (రూ-అభ్యూషము. అభ్యోషము.)
అభ్యూషము, —వై.—
అభ్యోషము, —వై.—
అభ్రకము, సం. వి. అ. న. 1. గిరిజము: చూ, బేగడ; 2. అభ్రకభస్మమనుమందు; అం. 3: చూ, రదక్షితములు.
అభ్రగము, నం. వి. అ. పు. పిట్ట: చూ, పక్షి.
అభ్రజము, సం. వి. అ. పు: చూ, వానకోయిల. 2.
అభ్రపిశాచకము, సం. వి. అ. పు: చూ, రాహువు. 2.
అభ్రపుష్పము. సం. వి. అ. పు: చూ, ప్రబ్బలి.*.
అభ్రమయూరన్యాయము, న్యా. మేఘమునుజూచిన నెమలికి సంతోషము.
అభ్రమాతంగము, సం. వి. అ. పు. ఐరావతము: చూ, హస్తి. 1-౨-(౧)
అభ్రమార్దవము, సం. వి. అ. పు: చూ, ముల్లంగి. *.
అభ్రము, సం. వి. అ. న. 1: చూ, అభ్రకము. 1; 2.=ఉప్పరము: చూ, వ్యోమము. 1; 3. మబ్బు: చూ, మేఘము. 1; 4. బంగారము: చూ, లోహము. 1-౫; 5: చూ, స్వర్గము.
అభ్రమువు, నం. వి. ఉ. పు: చూ, మెఱుపు
అభ్రష్టన్యాయము. న్యా. తనకుచితమైన ధర్మమువలనఁ బలింపకయుండుట.
అభ్రి, సం. వి. ఇ. స్త్రీ. 1. = అబిక. ఓడలోనుండు కట్టగుద్దలి, లవణాదులఁ ద్రవ్వునట్టి క్రామనిగుద్దలి; చూ, పీలి. 2; 2: చూ, బ్రహ్మపురి.
అభ్రియము, నం. విణ. (మబ్బునఁబుట్టినది) అగ్ని: చూ, వహ్ని. 1.
అభ్రేషము, నం. వి. అ. పు. న్యాయము: చూ, సత్యము. 1.

అమ, సం. వి. ఆ. స్త్రీ. 1. = అసువస: చూ, సూర్యేందు సంగమము; అవ్య. 2. కూడ: చూ, సహితము; 3. దగ్గఱ: చూ, సమీపము. 1; వై. వి. (1). = అమ్మా. అమ్మ: చూ, మాత. 1; (2). = అమ్మా. అక్క: చూ, సహోదరి.
అమంగళము. సం. వి. అ. న. 1. చేటు: చూ, హాని. 2; విణ. 2. అశుభమైనది: చూ, ఓగు. 2.
అమండము, సం. వి. అ. పు.=ఆముదము. రూ-అమండము: చూ, వ్యడంబకము.
అమందము, సం. విణ. చుఱుకైనది.
అమంది, సం. వి. న్. పు. తల్లిమాట చెల్లించువాఁడు.
అమఠము, సం. వి. అ. న. పెంటబండి: చూ, శకటము. 1-౧౭.
అమదకాయ, వా. వి: చూ, జంటకాయ.
అమడపిల్లలు, వా. వి. బ: జంటలు, అంటిపెట్టుకొనియుండు బిడ్డలు.
అమడమాటలు, వా. వి. బ. మడతమాటలు.
అమడలు, వై. వి. బ. 1. కవలబిడ్డలు: చూ, యమళశిశువులు. "కుశలవు లమడలు"; 2. = యమళమ్. యమళమును ధాన్యము: చూ, ధాన్యము.
అమతి, సం. వి. ఇ. పు. 1: చూ, యముఁడు; 2: చూ, హిమాంశువు; 3. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు.
అమత్రము, సం. వి. అ. న. 1. కంచుగిన్నె: చూ, పాత్రము. 6-౫౭; 2. అన్నాదులు భుజించుపాత్రము: చూ, పాత్రము. 6-౫౮.
అమయు, దే. అ. క్రి. ఉపయుక్తమగు. ఉ. హరి. ౪-౨౧౩: చూ, సరిపడు. 1.
అమర, సం. వి. ఆ. స్త్రీ. 1. ఇంద్రుని పట్టణము, అమరావతి: చూ, దేశములు; 2: చూ, స్తంభము. i; 3. గజిట*: చూ, తృణము. 1-౧౮; 4. తిప్పతీఁగె*: చూ, సోమవల్లి; జరాయువు: చూ, మావి. 2.
ఆమరకము, దే. వి: చూ, అతుకుఁబడి.
అమరమంజరి, సం. వి. ఈ. స్త్రీ: చూ. లొద్దుగు*.
అమరము, సం. వి. అ. పు. 1: చూ, పాదరసము; 2. పొగడ*: చూ, వకుళము; దే. వి. (1): చూ, అమరకము; (2)1 అమరకోశము అను నామలింగాను శాసనము. (సం. అని కొండఱు.)
అమరసర్షప. సం. వి. ఆ. స్త్రీ: చూ, వాయింట*.
అమరారామము: చూ, ఆరామములు.
అమరావతి, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, అమర. 1; 2: చూ, దిక్పాలపట్టణములు.
అమరాశనము, సం. వి. అ. న. నెయ్యి: చూ, హవిస్సు. 2.
అమరి, సం. వి. ఇ. న. ఉమ్మి: చూ, గల్యము.
అమరించు, చే. స. క్రి. అ. క్రి: చూ, సమ్మతించు.
అమరిక, దే. వి. 1. రీతి: చూ, విధము. 1; 2. అందము: చూ, సౌందర్యము.
అమరు. దే. అ. క్రి. 1, అంగీకరించు, పాండు. ౧-౧౦౭: చూ, సమ్మతించు; 2. యుక్తమగు: చూ, సరిపడు. 2; 3. ఆయత్తపడు. ఉ. హరి. ౬-౧౪౭: చూ, సంసక్తుడు; 4. సమకూడు. అచ్చ. బాల. ౧౯౯: చూ, సిద్ధించు.

అమరుచు, దే. క్రి: చూ, అమరించు.
అమరుఁడు, పం. వి. అ. పు. 1: చూ, వేలుపు; 2: చూ, శివుఁడు. 1; 3. అమరసింహుఁడు, అమరకోశకర్త; 4. అమరుకకావ్యకర్త.
అమర్త్యుఁడు, సం. వి. ఆ. పు: చూ, వేలుపు.
అమర్యాద, పం. వి. అ. స్త్రీ. 1. మర్యాదలేమి: చూ, నడి. 3; విణ. 3. మర్యాదలేనిది: చూ, అగ్రహము. 3.
అమర్షణుఁడు, సం. విణ: చూ, రోషణుఁడు.
అమర్షము, నం. వి. అ. పు. 1: చూ, రోషము; 2. రోషమను వ్యభిచారీభావము: చూ, రోషము; 3. ఓరువలేనితనము: చూ, నూఱు. 1.
అమల, సం. వి. ఆ. స్త్రీ. 1. నేలయుసిరిక*: చూ, భూమ్యామలకి; 2. లచ్చి: చూ, లక్ష్మి. 1; 3. ఒకానొకక్రమాని కొఅమ్ముట్టు: చూ, బొడ్డుపుడక.
అమలకికము, సం. వి. అ. పు. ఉసిరిక*: చూ, శ్రీఫల. 1.
అమలము, సం. అ. న. 1: చూ, అభ్రకము. 1; విణ. 2. ముఱికిలేనిది: చూ, సమీచీనము. 2. [దేశములు
అమలావతి, పం. వి. ఈ. స్త్రీ. వరుణుని పట్టణము: చూ,
అమలినము, సం. వి. అ. పు. తెలుపు: చూ, వర్ణము. 6-ఁ-౫.
అమలు, వా. వి. 1. రెవెన్యూవసూలు: చూ, వసూలు; 2. పరిపాలన ఆచరణలో పెట్టుట; 3. చర్య. [1-౨.
అమలుఁడు, సం. విణ. పవిత్రమైనవాఁడు: చూ, సన్మానితుఁడు.
అమవస, వై. వి. = అమావస. రూ-అమాస. అమావాస్య: చూ, సూర్యేందు సంగమము.
అమహత్తు, వా. వి. స్త్రీలు, జింతువులు, తిర్యక్కులు, జడములు, దానివిశేషములు-ఉదా.-సీత, ఆవు, చెట్టు మొ॥
అమా, పం. వి. ఆ. స్త్రీ. 1. =: చూ, అమవస; అవ్య. 2. కూడ: చూ, సహితము; 3. నికటము: చూ, సమీపము. 1.
అమాంతగాఁడు, దే. వి. (అమాంతము + కాఁడు). 1: చూ, చిల్లరబేరగాఁడు; వా. 2. నమలకుండఁగనే మ్రింగెడివాఁడు.
అమాంతము, దే. వి. 1: చూ, చిల్లర బేరము; అవ్య. 2. అకస్మాత్తు: చూ, డబ్బుటు; వా. వి. 3. నమలకుండఁగనే మ్రింగుటయం దాలోచన.
అమాందస్తా, వా. వి. తాంబూలాదుల, నలగఁగొట్టు ఇనుప తోలు. రూ-ఆమానుదస్తా.
అమాంబాపతు, వా. వి. అన్నిబాపతులు, అన్నిరకములు, అన్ని సంగతులు, యావత్తు.
అమాంసభక్షణము, అం: చూ, భక్తులు.
అమాంసుఁడు, నం. విణ. బక్కవాఁడు: చూ, శాతుఁడు.
అమాత్యుఁడు, సం. వి. అ. పు: చూ, మంత్రి. 1.
అమాత్యులు, అం: చూ, రాజ్యాంగములు (అంగము. 9.)
అమానశ్యము, సం. వి. అ. న. 1. దుఃఖము: చూ, శోకము. 1; 2. రూ- ఆమనశ్యము, ప్రసవవేదన: చూ, బిడ్డకుట్టు.
అమానుదస్తా: చూ, రూ - అమాందస్తా.
అమానుషము, సం. విణ. మనుష్యకృతము కానిది. రూ-అమానుష్యము.
అమానుష్యము, —పై.—
అమాయకుఁడు, వా. విణ. మాయనెఱుంగనివాఁడు.
అమూరు, దే. వి. ఓడలంగరుమోకు: చూ, సూత్రము. 1-౭-౨; విణ. 2: చూ, సిద్ధము. 2.
అమూర్గము, సం. విణ: చూ, దారిలేమి.
అమావస, సం. వి. ఆ. స్త్రీ. 1. రూ - అమావసి-అమావస్య-అమావాసి--అమావాస్య.=:చూ, అమవస-అమాస; అం. 2: చూ, పర్వములు.
అమావసి, ఈ. —పై.—
అమావస్య, ఆ. —పై.—
అమావాస్య, ఆ.—పై.—
అమావాసి, ఈ. —పై.—
అమాస, వై. వి.=అమావాస్య. —పై.—
అమిజి, వా. వి. కూలిలేమి: చూ, వెట్టి. [వెట్టివాఁడు.
అమిజికాఁడు, ద్వ. వి. కూలిలేక చేసెడుపనివాఁడు: చూ,
అమితము, సం. విణ: చూ, అగణ్యము.
అమిత్రుఁడు, సం. వి. అ. పు. 1: చూ, శత్రువు. 1; 2: చూ, సూర్యుఁడు; 3: చూ, వ్రాజె.
అమిషము, సం. వి. అ. న. మాంసము: చూ, ఋక్తము. 2.
అమీ, సం. వి. ఈ. స్త్రీ. =: చూ, అమాస.
అమీఢ, సం, వి. ఆ. స్త్రీ. పొట్టేలు: చూ, మేషము. 1.
అమీఢురము, ఆ. పు. —పై.—
అమీను, వా. వి. కోర్టు ఉద్యోగి.
అమీరు, వా. వి. ప్రభువు.
అముక్తాన్వితము, అం: చూ, రతులు.
అముఖ్యుఁడు, సం. వి. అ. పు: చూ, అధోరేయుఁడు.
అముత్ర, సం. అవ్య. 1. త్రల్ప్రత్యయాంతావ్యయము; 2: చావుతరువాత కలిగెడు శరీరము: చూ, ప్రేత్య.
అముష్యపుత్రుఁడు, సం. వి. అ. పు: చూ, సద్వంశోద్భవుఁడు.
అముష్యాయణుఁడు, సం. 1. —పై.—; 2. ప్రసిద్ధికెక్కిన గోత్రముగల తండ్రికొడుకు: చూ, సూనుఁడు. 1-౧౮.
అమూదృక్కు, సం. వి. శ్. పు. అటువంటివాఁడు: చూ, రూ-అమూదృశుఁడు-ఆమూదృశుఁడు,
అమూదృశుఁడు, అమూదృశుఁడు, } సం. విణ. —పై.—
అమూర్తము, సం. విణ. రూపము ఆదిలేనిది.
అమూల్యము, సం. విణ. వెలలేనిది. (వెలకట్ట వీలులేనిది, హెచ్చువెలగలది.)
అమృణాళకము, పం. వి. అ. న. 1. ఉశీరము*: చూ, వట్టివేరు; 2. నీరువట్టివేరు*. చూ, వట్టివేరు.
అమృణాళము, పం. వి. అ. వ. —పై.—
అమృత, పం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక: చూ, శ్రీఫలి. 1; 2. కరక*: చూ, హరీతకి; 3. తీప్పతీగె*: చూ, సోమవల్లి. 4. పిప్పలితీగె: చూ, పిప్పలి. 1; 5: చూ, స్వాదుఫల*: 6. చేఁతిపొట్ల*: చూ, పొట్ల.
అమృతక, నం. వి. ఆ. స్త్రీ. నెయ్యి: చూ, హవిస్సు. 2.
అమృతకలశము, సం. వి. అ. న. 1. అమృతపుకుండ: చూ, భాండము. 3-౧; 2: చూ, భక్ష్యము. 1-౮౬.
అమృతనిర్గమము, పం.వి.అ. పు.నీరుల్లి*:చూ,సుకందకము. 1.

అమృతనిర్గముఁడు, **నం**. వి. అ. పు. చంద్రుఁడు: చూ, హిమాంశువు.
అమృతపత్రము, సం. వి. అ. పు. చూ, పూతికరజము*.
అమృతఫల, **నం**. వి. ఆ. స్త్రీ. 1. ఒకానొకద్రాక్ష*: చూ, స్వాదుఫల. **2**: చూ, అమృత.*
అమృతఫలము, సం. వి. అ. పు. 1. చేఁతిపొట్ల*: **చూ**, పొట్ల; **2**. అమృతఫలాలు: చూ, భక్ష్యము. 1-౮౭.
అమృతము, పం. వి. అ. న 1. ఉదకము: చూ, సలిలము. 1; 2. కైవల్యము: **చూ**, మోక్షము. 1; 3: **చూ**, అబ్ధి నవనీతము; 4. నెయ్యి: చూ, హవిస్సు. **2**; 5. యాచింపక బ్రతుకుట: చూ, అయాచితము; 6. దేవతలుసు, అతిథులను భుజింపఁగా మిగిలినయన్నాదులు: చూ, విఘసము; 7. అన్నము: చూ, సాదము (1); విణ. 8. అందమైనది: చూ, హృద్యము; అం. 9. పంచామృతములు (ఉదకము, పాలు, నెయ్యి, పెరుగు, తేనె.)
అమృతలత, సం. వి. ఆ. స్త్రీ: చూ, సోమవల్లి*.
అమృతవాక్కు, సం. వి. చ. స్త్రీ. మృదువైన పలుకు: (చూ, సాంత్వము. 3): చూ, శబ్దము. **2**.
అమృతహస్తము, వా. వి. 1. రోగినాడీ పరీక్షయందు త్తమమైన హస్తము: చూ, హస్తము. 1-౧౦; 1. దాతహస్తము: చూ, హస్తము. 1-౩౪.
అమృతహస్తుఁడు. వా. విణ. 1. వైద్యు: చూ, వైద్యుఁడు; 2. దాత: చూ, వదాన్యుఁడు.
అమృతాంధసుఁడు, సం. వి. స. పు: చూ, వేలుపు.
అమృతాంశువు, సం. వి. అ. పు. చంద్రుఁడు: చూ, అమృత నిర్గముఁడు.
అమృతాహరణుఁడు. సం. వి. అ. పు. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు. [వైద్యుఁడు.
అమృతుఁడు, సం. వి. అ. పు. 1: చూ, వేలుపు; **2**: చూ, అమృతోద్భూతము: చూ, అమృతనిర్గమము.
అమృష్యుఁడు, సం. వి. అ. పు: చూ, శత్రువు. 1.
అమెరికా, అం: చూ, ఖండములు.
అమేధ్యము, పం. విణ. మలము: చూ, శమలము.
అమేయము, నం. విణ. 1. మితియిదతగనిది; అం. **2**: చూ, సంఖ్యాభేదములు.
అమేషా (హమేషా), వా. 1. ఎల్లప్పుడు; **2**. ప్రత్యేకము; 3. కాపలా.
అమైథునుఁడు, సం. వి. అ. పు. ముంజిత్రాడులోనగువాని ధరించి వేదము చదివి బ్రహ్మచర్య వ్రతమునందుండు వాఁడు, బ్రహ్మచారి: చూ, వటువు.
అమోఘ, సం. వి. ఆ. స్త్రీ. 1. కరక*: చూ, హరీతకి; **2**: చూ, వాయువిళంగము*: చూ, స్థాలి. **2**; 4. రామబాణము: చూ, బాణము. 1-౬౨; విణ. 5. వ్యర్థముకానిది, ఫలముతోఁగూడినది: చూ, సార్థకము.
అమోఘము, వా. విణ: చూ. అమోఘ. 5.
అమ్మ, వై. వి. = అమ్మా. 1. రూ-అను, తల్లి: చూ, మాత. 1; **2**. పూజ్యస్త్రీ: స్త్రీ. 1-౭; అవ్య. 3. ఔర. ఆశ్చర్యాస్పదకము. (ఆమ్రే-అమ్మ): చూ, వింత. 1.

అమ్మకచెల్ల, ద్వ. అవ్య. (అమ్మ + అక్క + చెల్లెలు) విజి. ౧-౩౯: చూ, అమ్మ. 3.
అమ్మక్క, వై. అవ్య. —వై.—
అమ్మకము, దే. వి: చూ, విక్రయము.
అమ్మగారు, ద్వ. వి. బ. రూ-అమ్మవారు. 1. పూజ్యురాలగు బ్రాహ్మణస్త్రీ: చూ, స్త్రీ. 1-౭; **2**. పూజ్యస్త్రీ. చూ, స్త్రీ. 1-౭-(౧).
అమ్మచెల్ల, ద్వ. అవ్య: చూ, అమ్మ. 3.
అమ్మనబోంట్లు, దే. వి. బ: చూ, బాలక్రీడ.
అమ్మనములు, 1. —వై.—; 1. అమనలాడు (దొంగతొత్తులాడు) సాధనము.
అమ్మనలు, —వై.—
అమ్మమ్మ, వా. వి. (అమ్మ + అమ్మ) తల్లితల్లి: చూ, మాతామహి.
అమ్మయము, సం. విణ. 1. జలమయము: చూ, సలిలము. 1-౨; **2**. నీటియందుఁ బుట్టినది.
అమ్మయ్య, వా. వి. (అమ్మ + అయ్య) తల్లితండ్రి: చూ, మాతామహుఁడు; 1.నడచుటలోనగు వానియెందలి బడలికచే గలుగుధ్వన్యనుకరణము: చూ, హూహూ; విణ. 3. కష్టసమయము దాఁటి ప్రాణము గూటఁబడగానే పలికెడు శబ్దము.
అమ్మయ్యో, వా. అవ్య. 1. వీఁపుపైఁబడిన గుద్దునకు లోంగిపోయి పలుకు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; **2**. కష్టసమయమం దుచ్చరించెడి శబ్దము.
అమ్మరొ, ద్వ. అవ్య. రూ-అమ్మరో, పాంచా-౫, ౭౬: చూ, అమ్మక్క.
అమ్మరో, —వై.—
అమ్మవారు, ద్వ. వి. బ: చూ, రూ-అమ్మగారు. **1-2**; 3. రూ-అమ్మోరు. చూరియను స్త్రీ దేవత. ఆటలమ్మ, ఆట్లమ్మ పొంగులమ్మ, ఒకానొక గ్రామదేవత: **చూ**, స్ఫోటకము.
అమ్మాయి, వై. వి. = అమ్మికా. 1. పెండ్లికాని పడుచు: చూ, స్త్రీ. 1-౧; **2**. పదునాఱేండ్లకు లోఁబడిన బాలిక: చూ, స్త్రీ. 1-౧౧౦-(౨); 3. కూఁతురు: చూ, సూన. 1.
అమ్మి, } —వై.—
అమ్మిక, }
అమ్ము, వై. వి. 1. = అమ్బకమ్, రూ-అంబు: **చూ**, బాణము. 1; అం. **2**: చూ, హస్తరేఖలు; దే. **ప**. క్రి. 3: చూ, విక్రయించు.
అమ్ముడు, దే. వి: చూ, విక్రయము.
అమ్ముడుపోవు, దే. అ. క్రి. (అమ్ముడు + పోవు): చూ, వెలపోవు.
అమ్ములపొది, ద్వ. వి: చూ, రూ-అంబులపొది.
అమ్మలమెత్త, వా. వి. భీష్ముని బాణములశయ్య: చూ, అంపశయ్య.
అమ్ముమేటునేల, ద్వ. వి. ధన్వంతము, బాణముపోయి పడునంత దూరముగలనేల. వి. పు. ౪-౧౯౦: చూ, వింటిపట్టు.
అమ్మొయి, దే. వి: చూ, డబ్బాటు.
అమ్మొత్తు, ద్వ. వి. అదుముడు: చూ, సమ్మర్దము.
అమ్మోనియా, వా. వి: చూ, వాయువు 1-౨౨.

అమ్మోరు, వా. వి. 1: చూ, రూ-అమ్మవారు; 2. వాజిమ్మ.
అమ్రము, సం. వి. అ. పు. రూ-ఆమ్రము*: చూ, చూమిడి.
అమ్లకలంబ, సం. వి. ఆ. స్త్రీ. పుల్లబచ్చలి*: చూ, బచ్చలి.
అమ్లగంధకృత్తు, సం. వి. త్. పు. ఏఱువంగ*: చూ, వంగ.
అమ్లజిని, వా. వి. ప్రాణవాయువు: చూ,వాయువు. 1-ఁ-(ఁ).
అమ్లము, సం. వి. అ. పు. రూ-అంబ్లము, పుల్లన: చూ, శుక్తము. 3.
అమ్లలోణిక, సం. వి. ఆ. స్త్రీ. రూ-ఆమ్లలోణిక, పులిచంచల: చూ, సునిషణ్ణకము.
అమ్లవేతసము, సం. వి. అ. పు. రూ-ఆమ్లవేతసము, పుల్ల ప్రబ్బలి*: చూ, ప్రబ్బలి.
అమ్లానము, సం. వి. అ. పు. 1. రూ-ఆమ్లానము-ఆమ్లాయనము. తెల్లపెద్ద గోరఁట*: చూ, మహాసహ; 2. పెద్ద తేకుల చేమంతి*: చూ, నేమంతి; విణ. 3. వాడనిది; 4. నిర్మలమయినది: చూ, హ్లాదనము.
అమ్లామ్లిక, సం. వి. ఆ. స్త్రీ. చింత*: చూ, శుక్తిక.
అమ్లాయనము, సం. వి. అ. పు: చూ, రూ-అమ్లానము. 1. *.
అమ్లిక, సం. వి. ఆ. స్త్రీ. 1. పులుపు: చూ,అమ్లము; 2; చూ, త్రేణుపు. 3. చింత*: చూ,అమ్లామ్లిక; 4: చూ,అమ్లలోణిక.
అయ, వై. వి. రూ-అయ్య. 1. = ఆర్యః. తండ్రి: చూ, సవిత. 2; 2. పూజ్యఁడు: చూ, సన్మానితుఁడు.
అయంత్రితము, సం. విణ. అడ్డములేనిది: చూ, నిరర్గళము.
అయఃకాంతము, వా. వి. రూ-అయస్కాంతము. నూదంటు రాయి: చూ, రత్నము. 1-ఁ-(ఁ).
అయఃపచి, సం. వి. ఇ. పు. అగ్ని: చూ, వహ్ని. 1.
అయఃప్రతిమ, సం. వి. ఆ. స్త్రీ. ఇనుపప్రమిడె, సూర్మి: చూ, పాత్రము. 6-౫ఁ.
అయగారు, ద్వ. వి. రూ-అయ్యగారు-అయవారు-అయ్యవారు. 1. ఉపాధ్యాయుఁడు: చూ, పంతులు. 1. పూజ్యఁడు: చూ, అయ. 2; 3. పూజ్యఁడగు బ్రాహ్మణుఁడు: చూ, స్వస్తిముఖుఁడు. 1-ఁ-౨; 4. తండ్రి: చూ, సవిత. 2.
అయథార్థవర్ణుఁడు, సం. వి. అ. పు. చారుఁడు: చూ, సందేశహరుఁడు.
అయనము, నం. వి. అ. న. 1. త్రోవ: చూ, చూర్గము. 1; 2. మూఁడు ఋతువులుఁ గూడిన కాలము, సూర్యుని దక్షిణోత్తర దిశలపోఁక. (అయనములు. ఉత్తరాయనము, దక్షిణాయనము.); 3. ఇల్లు: చూ, సదనము. 1; 4. అలవాటు: చూ, స్వభావము.
అయము, సం. వి. అ. పు. 1. మేలుకలుగఁజేసెడి కర్మము; 2. మేలుకలుగఁజేసెడి దైవము; 3. కప్పము: చూ, సిస్తు. 1. (ఆయము)
అయయె, ద్వ. అవ్య. (అయ+అయ+ఒ) రూ-అయయో, సంతాపార్థకము: చూ, సంతాపము.
అయయో, —పై. —
అయల్లకము, సం. వి. ఆ. న: చూ, తహతహ.
అయవారు. ద్వ, వి: చూ, రూ-అయగారు.
అయస్కాంతము, వా. వి: చూ, రూ-అయఃకాంతము.
అయస్కారము, సం. వి. అ, పు. ఏనుఁగు పిక్కముందటి చోటు: చూ, హస్తి. 1-౨౨:
అయస్కారుఁడు, సం. వి. అ. పు. కమ్మరి: చూ, స్వర్ణకారుఁడు.
అయస్తంభిని, సం. వి. ఈ. స్త్రీ. లింగాకారపుదొండ*: చూ, రక్తఫల. 1-ఒ.
అయస్సారము, సం. వి. అ. న. ఇనుము: చూ, లోహము. 1-ఁ
అయారము, సం. వి. అ. పు. నాట్య చతుర్థకాంగభేదము: చూ, నాటకము. 1.
అయారె, ద్వ. అవ్య. (అయా+రె) రూ-అయారే. ఆశ్చర్యార్థకము: చూ, వింత 1.
అయారే, —పై.—
అయి, సం. అవ్య. 1. రూ-అయె. చేటికాదిసంబోధనార్థకము: చూ, ఓరీ; 2. అనుగుట: చూ, స్తోత్రము; 3: చూ, వేఁడికోలు; 4. ఊఅడించుట: చూ, సమూశ్వాసము; వి. అ. పు. 5. శుభప్రాపకమైన విధిగలవాఁడు.
అయిందా, వా వి 1. ఇంతకుముందు; క్రి. 2. రూ-అయినదా. "నీకుశాస్తి అయిందా (అయినదా)".
అయితి, దే. వి. రూ-ఐతి. అలవి: చూ, శక్యము.
అయితే, దే. ద్ర. 1. త్వర్థకము; వా. 2. అయినట్టయితే. "ఐతంపూటీకాఁపుగము అయితే గియితే".
అయిదవది, దే. స. రూ-ఐదవది: చూ, పంచమము.
అయిదార, దే. వి. అగ్ని: చూ, వహ్ని. 1.
అయిదు, దే. స. రూ-ఐదు. హరి. 3-౨౬: చూ, వంచకము
అయిదుగురు, దే. స. బ, ఏవురు, రూ - ఐదుగురు. (అయిదునకు మహస్మహత్యర్థకరూపము.)
అయిదుతులములు, వా.వి.బ. 1/6 ఏఁబులము: చూ,ఏఁబులము
అయిదుతూములు, వా. వి. బ. ఇరువది కుంచములు: చూ, ఏఁదుము. (తూము=4 కుం॥)
అయస్సు, సం. వి. ప్. న. 1. —పై.—; పు. 2. అన్నము: చూ, సాదము. (1).
అయాచితము, సం. వి. అ. న. యాచింపక బ్రతుకుట: చూ, అమృతము. 5.
అయాతయామము, సం. విణ. క్రొత్తది: చూ, హీన.
అయిదునాళ్లు, దే. వి. బ. ఆయిదు దివసములు: చూ, ఏనాళ్లు.1.
అయిదునూఱులు, దే. స.బ. అయిదు వందలు: చూ, ఏనూఱు.
అయిదుపదిచేయు, దే. అ. క్రి. 1. యుద్ధమువలనఁబాఱు. రూ. ఐదు వదిచేయు. కళా. ౮-౯౯: చూ, వెనుదీయు. 1; 2. నమస్కరించు: చూ, మొక్కు. 3.
అయిదుపదిచేయుట, జా. నమస్కరించుట. అనఁగా అయిదుగానున్న రెండుచేతుల వ్రేళ్ళనుగలిపి పదిచేయుట. "సామంతభూకాంతలు.....జయ జయ నినాదములతోఁ నైదుపదినేయఁగా" నవసచూగమవేళ నయ్యవసరమున నువిద లజ్జాభరంబున కోహటించి యైదువది వేనె నలరాజు నంతవాఁడు" నై ౭-౧౬౮.
అయిదుపదులు, దే, స. బ: చూ, చూ, ఏఁబది.
అయిదువందలు, దే. స. బ: చూ, ఏనూఱు.
అయిదుమంది, దే. స. బ. ఏవురు: చూ, ఐదుమంది.
అయిదుమోములవేల్పు, రూ-ఐదుమోములవేల్పు. ముక్కంటి: చూ, శివుఁడు.

అయిదువ, ద్వ. వి. (అయిదు + వన్నెలుగలది) రూ-ఐదువ. మాంగళ్యము గలఆడుఁది. (వన్నె=మంగళ సూత్రము, వసుపు, కుంకుమము, గాజులు, చెవ్వాకు ఇవి అయిదును): చూ, స్త్రీ. 1-౧౯.

అయిదువరాలు, (అయిదు + ఆలు)—పై.—

అయిన, దే.ద్ర. ముందు చెప్పఁబడినదానికి విరుద్ధమైన యర్థము దెలుపును, అఁట: చూ, రూ-ఐన.

అయినిల్లు, దే. వి. రూ-ఐనిల్లు. అంతర్గృహము: చూ, సదనము. 1.

అయిపు, దే. వి. రూ-ఐపు. 1. తప్పు: చూ, సొంటు; వా. 2. రూ-ఐపు. జాడ. "అయిపులేదు=జాడజివాబులేదు": చూ, సూచన. 1.

అయిపోవు, దే. అ. క్రి. రూ-ఐపోవు. 1. ముగియు: చూ, సరిపోవు 3; 2. వెచ్చమైతీఱు: చూ, చెల్లు. 4.

అయిమాయిషీ, వా.వి. రూ-అజమాయిషీ. అంచనా, పరిశోధన.

అయిమూల, దే. వి. రెండు దిక్కులను నడిమిచోటు: రూ-ఐమూల: చూ, హరిత్తు. 1.

అయిర, దే వి. రూ-కంటితెవులు: చూ, హర్షణము. ళ.

అయిరకొను, దే. స. క్రి. రూ - ఐరకొను. యుక్తమగు: చూ, సరిపడు. 2.

అయిరుపు. దే. వి. రూ-ఐరుపు. అగ్ని: చూ, వహ్ని. 1.

అయిరేని, దే. వి. ఏ. రూ-ఐరేని, బచ్చెనపనిచేసిన పెండ్లి కుండలు: చూ, భాండము. 3-౨.

అయిరేనికడవలు, దే. వి. బ. రూ-ఐరేకడవలు: చూ,అయిరేని.

అయిలారము, దే. వి. రూ-ఐలారము. ఒకానొక మూలిక*: చూ, వృషిము.

అయివచ్చు, దే. అ. క్రి. రూ-ఐవచ్చు: చూ, మేలైవచ్చు.

అయివజు, వా. వి. 1. పంట. "అయివజు తసరబుచేయసుము"; 2. పంటఫలితము. "అయివజుయెంత".

అయుక్తము, సం. విణ. యుక్తముకానిది (యుక్తము=తగినది): చూ, ఆగ్రహము. 3.

అయుగ్మపర్ణము, సం. వి. అ. పు. ఏడాకుల పొన్న*: చూ, పొన్న.

అయుతము, సం. వి. అ. న. 1: చూ, పదివేలు; విణ. 2. కూడుకొననిది.

అయె, సం అవ్య. 1. కోపము: చూ, రోషము; 2. వెత: చూ, శోకము; 3. వేగిరపాటు: చూ, సంభ్రమము; 4: చూ, అయి. 1.

అయో, ద్వ. అవ్య. వై. అవ్య. (అయ + ఓ) రూ-అయ్యో. సంతాపార్థకము: చూ, సంతాపము.

అయోగము, సం. వి. అ. పు. 1. ఎడబాటు: చూ, విరహము; 2. కూటికలేమి: చూ, అసంగతి; 3. మానినప్రయత్నము; 4. కపటము: చూ, వ్యాజము; 5. కపటప్రయత్నము: చూ, రూ-అయోగము; 6. కవచము: చూ, వారవారణము.

అయోగసంబంధాతిశయోక్తి. అం: చూ, అలంకారము. 3.

అయోగ(వు)ఁడు, సం. వి. (ఉ). అ. పు. భార్యావియోగమైన వాఁడు: చూ, విధురుఁడు.

అయోగ్యుఁడు, సం. విణ. కుటిలుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

అయోగ్రము, సం. వి. అ. న: చూ, రోఁకలి.

అయోఘనము, సం. అ. పు: చూ, సమ్మెట.

అయోధ్య, సం. వి. ఆ. స్త్రీ. అయోధ్యాపట్టణము: చూ, దేశములు; అం. 2: చూ, పుణ్యనగరములు.

అయోనామము, సం. వి. న్. న: చూ, మిరియము.

అయోనిజుఁడు, సం. విణ. గర్భమందుఁబుట్టనివాఁడు. (అయోనిజ=సీత.)

అయోమయము, సం. విణ. 1. ఇనుముది: చూ, ఆయసము; 2. గట్టి: చూ, బెడిదము. 5; వా. 3. కుదురుపాటులేనిది; 4. చికాకుగానున్నది.

అయోముఖము, సం. వి. అ. పు. 1. దక్షిణసముద్రతీర పర్వతము: చూ, పర్వతము. 1-౨౮; 1. ఒకరకము పాత్రము: చూ, పాత్రము. 6-౨౯; 3: చూ, రోఁకలి.

అయ్య, వై. వి. 1. = ఆర్యః. రూ-అయ. తండ్రి: చూ, సవిత. 2; 2. రూ-అయ. పూజ్యుఁడు. కళా. ౩-౩౩: చూ, సన్మానితుఁడు.

అయ్యగారు, ద్వ. వి: చూ, రూ-అయగారు.

అయ్యది, దే. స. (ఆ + అది) ఆశబ్దమునకు అమహదర్థక ప్రథమైకవచనము: చూ, రూ-అయది.

అయ్యమ్మ, వా. వి. (అయ్య + అమ్మ) తండ్రితల్లి: చూ, పితామహి.

అయ్యయొ, ద్వ. అవ్య. (అయ్య + అయ్య + ఒ) రూ-అయ్యయో-అయ్యయ్యో, సంతాపార్థకము: చూ, సంతాపము.

అయ్యయో, —పై.—

అయ్యయ్యో, —పై.—

అయ్యరె. ద్వ. అవ్య. (అయ్య + రె) రూ - అయ్యరే. ఔర: చూ, వింత. 1.

అయ్యరే, —పై.—

అయ్యలు, వై. అవ్య: చూ, అయ్యయొ.

అయ్యవారు, ద్వ. వి: చూ, రూ-అయవారు.

అయ్యారె, ద్వ. అవ్య: చూ, రూ-అయ్యరె. ఘజి. ౧-౪౦౪.

అయ్యారే, —పై —

అయ్యొ, దే. ద్ర. (అయి + యు) మీఁద విరుద్ధ ధర్మము కలుగుటను తెలుపును.

అయ్యెద, దే. ద్ర. అంద: చూ, తత్ర.

అయ్యొ, ద్వ. అవ్య. వై. అవ్య. = అహో. (అయ్యు + ఒ) రూ-అయ్యో: చూ, అయ్యయొ.

అయ్యో, —పై.—

అయ్యోధ్య, వై. వి. = అయోధ్య: చూ, అయోధ్య.

అర, వై. వి. = అర్థమ్. రూ-అఱ: చూ, నగము.

అరంధనికుఁడు, సం. విణ: చూ, వంటవాఁడు.

అరఁగు, దే. వి. రూ-అరుఁగు-అఱుఁగు-అఱుఁగు: చూ, వేదిక.

అరఁటాకు, దే. వి, (అరటి + ఆకు): చూ, రూ-అంటాకు.

అరఁటి, దే. వి. కదళి*: చూ, రూ-అంటి.

అరఁటిపండొలిచి చేతికిచ్చుట, జా. విస్పష్టము చేయుట కళా. ౧-౬.

అరక, దే. వి. 1. రూ - అఱక - అఱకడ. మూఁపు: చూ, స్కంధము. 1; 2. ఎద్దులఁగట్టి దున్నుటకు సిద్ధపఱచిన

నాఁగలి: చూ, లాంగలము. 1; వా. 3. అజీర్తి: చూ, రోగము. 1-ఎ.

అరకము, సం. వి. అ. న. నాఁచు*: చూ, శైవాలము.

అరకాఁడు, దే.వి. (అరక + కాఁడు) రయితు: చూ, హాలికుఁడు.

అరకాని, దే. వి. పైసన్నర: చూ, ఏగాని.

అరకాలు, దే. వి. రూ-అఱకాలు: చూ, హఙ్జ. 1-౧౯.

అరక్షము, సం. వి. అ. పు. ఏనుఁగు కుంభస్థలముల క్రింది చోటు: చూ, హస్తి. 1-ఙ.-(2).

అరఖు. వా. వి. 1. ద్రవరూపకమగుమందు: 2. చీట్లాటలోని ఎఱ్ఱని యొకానొక రంగుముక్క (అరఖు. డైమూను, కళావరు, ఇస్పేటు అనునాలుగింటిలో నొకరకము): చూ, పేక. 2.

అరఁగన్ను, ద్వ. వి. (అర + కన్ను) సగము మూయఁబడిన కన్ను: చూ, లోచనము.

అరగడము, దే. విణ: చూ, వృద్ధుఁడు. 1.

అరగడి, దే. వి: చూ, మఱుఁగుగోడ.

అరగడియ, వై. వి. =అర్ధఘటిక. 12 నిమిషముల కాలము: చూ, గడియ. 1.

అరగర్దము, సం. వి. అ. పు. 1. నీరుపాము: చూ, సర్పము. 1-ఎ౮; 2. నల్లత్రాఁచు: చూ, సర్పము. 1-ఎ.

అరగలి, ద్వ. వి. (అర + కలిమి) 1. అనుమానము: చూ, సంశయము; 2. పెడమొగము: చూ, మాఱుమొగము.

అరగలిగొను, ద్వ. అ. క్రి: చూ, సందేహించు.

అరగూఁడు, ద్వ. వి. గూఁడు, గోడలయందేర్పచిన గూడు: చూ, సదనము. 1-ఎ౬-(౪).

అరచట్ట, ద్వ. వి. 1. అంగరక: చూ, వస్త్రము. 1-౯; 2. పొగాకుచట్టలోసగము: చూ, చట్ట. 7. 3. తాబంసు: చూ, వస్త్రము. 1-౪; వా. 4. తొడకు వెలుపలి భాగములో సగభాగము.

అరచుట, అం. రూ-అఱచుట: చూ, దశావస్థలు.

అరచెయి, ద్వ. వి. కరతలము. రూ-అరచేయి-అరచెయ్యి-అఱచెయి-అఱచెయ్యి-అఱచేయి: చూ, హస్తము: 1-౭.

అర(ఱ)చేతికిఁబండ్లువచ్చుట, జా. ఎక్కువ శౌర్యముపచ్చుట కళా. ౩-౨౧౮; "పొలఁతుకఁదేనీ. యఱచేతఁబండ్లు వచ్చినఁ, గఱితువుగా" (నిరంకుశోపాఖ్యానము) (ఎన్న టికినిఁ జరుగని కార్యము).

అర(ఱ)చేతిలోనిమ్మపండు, జా. సౌఖ్యముగా నుంచవలసిన వస్తువు. సార. ౨-౧౧౨.

అరజుట్టు, ద్వ. వి. ఒకరకముకోడి: చూ, పుంజు.

అరడ, దే. వి. ఏఱుదాఁటదగిన సాధనము: చూ, హోడము. 1-౨.

అరడా, దే. వి. రూ-అఱడా. కత్తిఒరయొక్క మొదట కట్టెడిభూష: చూ, కుప్పె. 8.

అరణము, వై. వి.=హరణమ్. వివాహకాలమందు అల్లునకును ఆడుబిడ్డకును మామగారిచే నీయఁబడు ధనాదికము: చూ, హఁడణము.

అరణా, వా. వి. అర్థణా, పరక అని విశాఖపట్టణము జిల్లా ప్రాంతమున వాడుక, ఱు 0–0–6 పైసలు.

అరణి, సం. వి. ఇ. పు. స్త్ర. 1. త్రచ్చినిప్పుపుట్టించెడికొయ్య: చూ, అగ్నిగర్భము; పు. 2. కూరనెల్లి*:చూ, శ్రీపర్ణము. 1; 3. పిన్ననెల్లి*: చూ, శ్రీపర్ణము. 1.

అరణ్యకుఱుత్తము, సం. వి. అ. న. రూ-అరణ్యకుఱూత్థము. అడవియుల్లవలు: చూ, సలటి.

అరణ్యజము, సం. వి. అ. పు. కాఱుదున్న: చూ, మహిషము.

అరణ్యము, సం. వి. అ. న. 1. = అడవి: చూ, విపినము; పు. 2. యతిసంప్రదాయభేదజ్ఞానార్థ చిహ్నము: చూ, లక్షణము. 1.౩౮.

అరణ్యచంద్రికాన్యాయము, న్యా. "అడవిఁగాచిన వెన్నెల" అనఁగాఁ బ్రయోజనము లేదని భావము.

అరణ్యరుదితన్యాయము, న్యా. అడివి నేఁడ్చుచున్న వారినాదరించి యోదార్చువారుండరు.

అరణ్యరోదనన్యాఁయము, —వై.—

అరణ్యరోదనము, జా. అడవిలో మొఱ్ఱ. (నిష్ప్రయోజనము) "అరణ్యరుదితమ్ కృతమ్, శవశరీర ముద్వర్తితమ్". (కువలయానందము).

అరణ్యవాసిని, సం. వి. ఈ. స్త్రీ. 1. పుల్లబచ్చలి*: చూ, బచ్చలి; 2: చూ, చేతరాని*:

అరణ్యవాస్తుకము, సం. వి. అ. పు: చూ, కుణంజము.

అరణ్యశునకము, సం. వి. అ. పు. తోఁదేలు: చూ, వృకము,

అరణ్యాని, సం.వి.ఈ.స్త్రీ. పెద్దయడవి*: చూ, విపినము. 1-౭.

అరత, వై. ద్ర. = ఆరాత్. సమీపమునందు. రాఘవ. ౪—౧౪౬: చూ, సమీపము. 1.

అరతత్రపము, సం. వి. అ. పు. కుక్క: చూ, శునకము.

అరతి, సం. వి. ఇ. స్త్రీ. 1. తెఱపి: చూ, విరామము; అం. 2: చూ, ద్వాదశావస్థలు.

అరతూము, ద్వ. వి. 1. ఇరుస. రెండుకుంచములు: చూ, తూము. 3.

అరత్ని, సం. వి. ఇ. పు. 1. చిటికెనచాఁచినమూర: చూ, రత్ని; 2. రత్నిచాఁచిన చిటికెనవ్రేలుగల పిడికిలిఁగూడిన మూర: చూ, హస్తము. 1-ఎ౬; 3. రెండుజేనలకొలఁది హస్తము: చూ, హస్తము. 1-ఎ౭; 4. మోఁచేయి: చూ, హస్తము. 1-ఎ౯.

అరదండ, దే. వి. రెండుచేతులకుఁ దగిలించెడి సంకెలు: చూ, శృంఖలము. 3.

అరదండాలు, వా. వి. బ.—వై.—

అరధము, వై. వి. = రథః. బండి: చూ, శోకటము. 1.

అరదేసి, దే. వి. రూ-అరదేసి: చూ, విందు. 4.

అరప, దే. వి: చూ, మంచె.

అరపది, వై. స. రూ-అఱపది. అయిదు: చూ, పంచకము.

అరపమీవము, దే. వి. బ. మగవాని పైపెదవిమీఁది నరపెంట్రుకల వరుస: చూ, మీసము.

అరపలము, వై. వి. = అర్ధపలమ్-కర్షమెత్తు. పదునాఱు మణుగుల యెత్తు: చూ, పలము. 1.

అరపు, దే. వి: చూ, రూ-అఱపు.

అరమర, ద్వ. వి. (అర + మరలాట) రూ-అరమరిక - అరమరము. 1. అనుమానము: చూ, సంశయము; 2. భేదము: చూ, వేఱుపాటు.

అరమరము, ద్వ. వి.—పై.—(భేదమునకు: 1. పై. ల-ళ).
అరమరిక, —పై.—
అరమీటుమొన, అం: చూ, మొనలు.
అరము, వం. వి. అ. న. 1. బండికంటియాకు: చూ, శీఘ్రము. 2; క్రి. విణ. న. 2. త్వరితము: చూ, స్యదము; విణ. 3. వేగముగలది: చూ, స్యదము; అవ్య. 4. చివర: చూ, సుద; న. 5. ప్రవాహము: చూ, వెల్లువ; అవ్య. 6. నిశ్చయార్థకము: చూ, సత్యము. 1-ఎ; విణ. 7. ఉపద్రవము లేనిది: నిరుపద్రవము.
అరముడి, దే. క్రి. విణ. మాటిమాటికి: చూ, శశ్వత్తు.
అరమోడుచు, ద్వ. స. క్రి. రూ-అరమోడ్చు, సగము ముడుచు.
అరమోడ్చు: చూ, రూ-అరమోడుచు.
అరమోడుపు, ద్వ. వి. రూ-అరమోడ్పు. సగము ముడుపు.
అరమోడ్పు. —పై.—
అరమోముచేయు, ద్వ. అ. క్రి. నిరక్ష్యముచేయు.
అరయిక, దే. వి. ప్రయాణములచేత విషయమును పరిశీలించుట: చూ, సమీక్షణము. 1.
అరయు, దే. వ. క్రి. రూ-ఆరయు 1: చూ, వెతకు; 2: చూ, విచారించు. 1.
అరయుట, దే. వి. చూ, అరయిక.
అరరము, సం.వి.అ.న. 1. తలపు: చూ, అరళము; 2. ఆకు: చూ, పర్ణము. 1; 3. కుట్టుడాకు: చూ, విస్తరి. 1.
అరవిష్కంభి, సం. వి. ఇ. పు, స్త్రీ. 1; చూ, ఆరరము. 1; 2. తలపునకు వేనెడిగడియ: చూ, విష్కంభము. 2.
అరరుఁడు, సం. వి. ఆ. పు. 1: చూ, శివుఁడు. 1; 2: చూ, విష్ణువు. 1; 3. చంద్రుఁడు: చూ, హిమాంశువు.
అరవ, దే. వి. రూ-కురవ-కురువ-నరవ. కొండమీఁది కాలిత్రోవ: చూ, మార్గము. 1-ఁఒ.
అరవడి, దే. వి. 1. ఋణము: చూ, వారకము. 1-ఁ; 2. చేబదులు: చూ, శేషము. 1-ఎ.
అరవరలు, దే. విణ. బ. 1. రూ-అఱవఱలు. తుసుక: చూ, శకలము. 4; 2. ఎండినది వి. పు. ఒ-ఱలా: చూ, ఋష్మము. 2; 3. చిన్నచిన్న ముక్కలు: చూ, శకలము. 4.
అరవరి, దే. వి. రూ-అరువరి. అప్పుపుచ్చు కొనువాఁడు: చూ, ధనగ్రాహకుఁడు.
అరవాయి, వై. వి. 1. న్యూనత: చూ, వెలితి. 2; 2. అపైర్యము: చూ, వితికికండ; 3. జంకు: చూ, సంకోచము. 3.
అరవాయిగొను, ద్వ. అ. క్రి. 1. జడియు: చూ, స్రుక్కు. 6; 2: చూ, సంకోచించు,
అరవిందము, సం. వి. అ. న. 1. తామర*: చూ, సహస్రపత్రము. 1: 2. పదమటి మున్నీటి నడుమనుండు వరుణుని తోఁట: చూ, వనము. 2; అం. 3: చూ, మన్మథబాణములు.
అరవిందాలయ, సం. వి. ఆ. స్త్రీ: చూ, లక్ష్మి. 1.
అరవిందాలయము, సం. వి. అ. పు. పదమటి మున్నీటి నడుమ మండు వరుణునిసభ: చూ, సభ. 2.
అరవిరి, ద్వ. వి. వికసింపఁగలపరువైన మొగ్గ: చూ, మొగ్గ. 1.
అరవీసము, ద్వ. వి. 1. కాకిజీద్వయము; వా. 2. వరిగింజలో సగము ఎత్తుగల బంగారుతూనిక.
అరవుచు, దే. వి. రూ-అరువుడు. తునుక: చూ, శకలము. 4.
అరసంజ, వై. వి.=అసురసంధ్య. ప్రదోషము: చూ, సాయంకాలము.
అరసము, వై. వి. = హర్షః. రూ-అరిసము. అరినెము. అనుమోదము: చూ, హ్లాదనము.
అరసావు, ద్వ. వి. మూర్ఛ: చూ, రోగము. 1-ఎ: చూ, సొమ్మ. 1.
అరసున్న, వా. వి. రూ-అఱసున్న. (సం, ప) అర్ధబిందువు, ఖండానుస్వారము.
అరళము, సం. వి. అ. న. తలుపు; చూ, వాకిలి. 1-ఉ.
ఆరళువు, సం. వి. ఉ. పు: చూ, శోణకము*.
అరాచకము, వై. వి. = : చూ, అరాజికము.
అరాజికము, వం. విణ. = అరాచకము: చూ, అనాయకము.
అరాజి, వం. వి. ఈ. స్త్రీ: చూ, బొమ్మమేడి*.
అరాతి, సం. వి. ఇ. పు: చూ, అరి. 1.
అరాళకటకాముఖము, అం: చూ, నృత్తహస్తములు.
అరాళము, సం. వి. అ. పు. 1 మదపుటేనుఁగు: చూ, హస్తి. 1. (నింద్యము); 2: చూ, సజ్జరనము; 3. అభినయహస్తవిశేషము. బొట్టన వ్రేలిని వంచి చూపుడు వ్రేలి మొదటఁగూర్చి చూపుడు వ్రేలినివంచి తక్కిన వ్రేళ్ళనుఁ జిక్కఁగాఁజాఁచి పట్టినది: చూ, వ్యంజికము. 1; 4. మంగ*: చూ, శ్వసననము; విణ. 5. వంకరైనది: చూ, వేల్లితము. 3.అం. 6: చూ, అసంయుత హస్తములు.
అరాళవాలము, సం. వి. అ. పు. ముంగురులు: చూ, వెండ్రుక. 1-ఆ.
అరి, సం. వి. ఇ. పు. 1: చూ, శత్రువు. 1; 2. బండినిలాగు గుండ్రని చక్రము: చూ, శకటము. 1; 3. చాయమేకు: చూ, బండికన్ను: న్. పు. 4. విష్ణుచక్రము: చూ, బాణము. 1-ఐ; అం. 5: చూ, ద్వాదశరాజిమండలములు: దే. వి. (1) పన్ను: చూ, శిస్తు. 1; (2) వింటినారి, మౌర్వి; చూ, అరితోని.
అరిందముఁడు, సం. విణ. 1. శత్రుఘాతకుఁడు; 2: చూ, సూర్యుఁడు; 3. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు; 4. యుద్ధమునకు భయపడనివాఁడు: చూ, హంవీర్యుఁడు. 2.
అరికట్టు, దే. స. క్రి. 1. అడ్డగించు. చూ, వారించు; 2. చుట్టుకొను: చూ, వేష్టించు.
అరికట్లు, దే. వి. బ. దుప్పటిమెలిపెట్టి రెండుభుజముల యందును బిందెపువాటుగావైచి కట్టిన కట్లు
అరిగ, దే. వి. 1, చర్మఫలకము, కేడెము, డాలు, కళా. ఆ-ళఁ: చూ, హరిగ. 1; 2. ఒకానొకబిరుదు. కళా. ఒ-ఒఁ: చూ, బిరుదము,
అరిగాఁపు, దే. వి. (అరి + కాఁపు) కప్పము నొసంగువాఁడు: చూ, కట్టుకాఁపు.
అరిగాళ్ళు, దే. వి. బ. ద్వారపు గుఱ్ఱపుపీఁటలకు వెనుకటి భాగమున నూతగా నుంచెడు కమ్ములు: చూ, నిలువులు.
అరిగొను, దే. అ. క్రి. అడ్డిపడు: చూ, నట్టువడు.
అరిగోలు, దే. వి. (అరి + కోలు) రూ-హరిగోలు. ఏఱుదాఁటఁదగు నొక సాధనము: చూ, హోడము. 1-ఎ.

అరిజ, దే. వి. రూ-అరుజు. పొట్టిచేఁప: చూ, మత్స్యము. 1-౭.
అరిణ, దే.వి.అంబువాహిని. రూ-అరిణు: చూ, హోడము.1-౨.
అరిణు, —పై.—
అరితి, దే. వి. కూరిమి: చూ, స్నేహము. 1.
అరితోసి, దే. వి. రూ-అరిబోసి, కూర్పరి: చూ, స్థావరము. 1.
అరిత్రము, సం. వి. ఆ. న. చుక్కాను: చూ, పీలి. 2.
అరిదళము, వై. వి. = హరితాళమ్: చూ, రూ-హరిదళము.
అరిది, దే. విణ. 1. శక్యముకానిది. ఉ. హరి. ౪-౧౬౨: చూ, లావు. 7; 2. ఆశ్చర్యము: చూ, వింత. 1; 3. దుర్లభము: చూ, వెక్కసము. 3; 4. దుస్సహము, మూర్ఖ. ౨-౬౭: చూ, వెక్కసము. 4.
అరిదేసి, ద్వ. వి. రూ-అరదేసి: చూ, వింత. 4.
అరిపడు, ద్వ. అ. క్రి. అడ్డపడు. భాగ. ౩-౫౨౪: చూ, అరికొను.
అరిపె, దే. వి. బాలమూషిక: చూ, మూషికము.
అరిపెట్టు, దే. అ. క్రి. కప్పముచెల్లించు.
అరిపోయు, దే. స. క్రి. విల్లువంచిబాణము ఎక్కు-పెట్టు.
అరిపోసి, దే. వి: చూ, రూ-అరితోసి.
అరిముఱితనము, దే. వి. తొందఱు: చూ, సంభ్రమము.
అరిమి, దే. వి. బిడ్డలగొంతులోగము: చూ; రోగము. 1-౪.
అరీమిత్రమిత్రుఁడు, అం: చూ, ద్వాదశరాజిమండలములు.
అరిమిత్రుఁడు, —పై.—
అరిమెనకుండలు, ద్వ. వి. బ. రూ-అటిమెనకుండలు: చూ, అయిరేని.
అరిమేదము, సం. వి. అ. పు. 1. వెలితుమ్మ*: చూ, విట్టదిరము.
అరివర్గము, సం. వి. అ. పు. చంద్ర*: చూ, వెలిచంద్ర.
అరివర్గములు, అం. కామము. క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము(ఈ).
అరివాణము, వై. వి. = హరివాణః. 1. చిన్నపళ్లెరము: చూ, పాత్రము. 6; 2. గిన్నె. అచ్చ. బాల. కాం. ౩౪: చూ, పాత్రము. 6-౧౫.
అరివీర్యము, సం. వి. అ. పు. = అరివేరము-ఆర్వేరము. కలహము: చూ, యుద్ధము. 1; 2: చూ, విరోధము. 1; 3. కలఁత: చూ, సంతాపము.
అరివేరము, వై. వి. = అరివీర్యము. —పై.—
అరిషడ్వర్గములు, అం: చూ, అరివర్గములు
అరిష్ట, సం. వి. ఆ. స్త్రీ. కశ్యపబుషి భార్య: చూ, భార్య. 1-౯.
అరిష్టతాతి, సం. విణ. ఇ: చూ, క్షేభంకరుఁడు.
అరిష్టదుష్టధీమంతుఁడు, సం. విణ. (త్. ఈ త్.) మరణ హేతువుచే వరాధీనమైనమనస్సుకలవాఁడు: చూ, వివక్షుఁడు.
అరిష్టనేమి, సం. వి. ఇ. పు. చూ, విష్ణువు. 1.
అరిష్టము, సం. వి. అ. న. 1. కీడు: చూ, హాని. 2;2. పూరిటి ఇల్లు: చూ, సదనము. (1-౩౫); 3. చల్ల: చూ, మజ్జిగ. 1; 4. చావుగుఱుతు: చూ, లక్షణము. 1-౧౩; 5. కల్లు: చూ, సుర. 1; 6. మేలు: చూ, శుభము. 1; పుం. 7. కాకి: చూ, వాయసము. 1; 8. రాపులుఁగు: చూ, రాబందు; 9: చూ, వెల్లుల్లి *; 10. కుంకుడు*: చూ. పేనిలము. 2; 11. నింబము*: చూ, వేము; అం. 12; చూ, ముప్పది రెండాయుధములు.
అరిష్టసూదనుఁడు, సం. వి. అ. పు: చూ, అరిష్టనేమి.
అరిసము, వై. వి. = హర్షః: చూ, రూ-అరసము.
అరిసియ, వై. వి. = అతిరసమ్. రూ-అరిసె-అటిసె. కళా. ౭-౮౧: చూ, భక్ష్యము. 1-౩.
అరిసె, —పై.—
అరిసెము, పై. వి. = హర్షః: చూ, రూ-అరసము.
అరీతకము, అం: చూ, వాక్యదోషములు.
అరుంతుదము, సం. విణ. మర్మమును దాఁకునది: చూ, మర్మస్పృక్కు.
అరుంతుదుడు, సం. వి. అ. పు. మర్మమును నొప్పించు మాటలాడువాఁడు.
అరుంధతి, సం. వి. ఈ. స్త్రీ. = ఆరంధోతి. అక్షిమాల, అశ్మంతరి. వసిష్ఠనిభార్య: చూ, రిక్కు. 1-౨౯. ౪. (చూ, భార్య. 1-౬౯.) [సన్యాసి. 1-(౭).
అరుంధతీనాథుఁడు, సం. వి. అ. పు. వసిష్ఠమహాముని: చూ,
అరుంధతీప్రదర్శనన్యాయము, న్యా. సులభముగ గ్రహింపరాని సూక్ష్మవస్తువును తెలుపవలసిన యెడల ముందు దానినంటి యున్న స్థూలవస్తువునుతెలిపియది తెలిసిన పిమ్మట సూక్ష్మ వస్తువును దెలుపుట. అరుంధతినిఁజూపువారు తొలుదొల్త నరుంధతినిఁ జూపకముందుగ దానియంచుననుంతు పెద్ద నక్షత్రమును జూపితరువాత కనుపింపకున్నను "అదిగో నరుంధతియని" జూపుదురు. నిర్గుణబ్రహ్మమును ఉపాసించుటకు ముందు సగుణ బ్రహ్మమును ప్రతిమార్చా రూపముల నర్చించియందు మనస్సు స్థిరపడిన పిమ్మట నవ్యక్తబ్రహ్మమును ఉపాసింపవలయు ననురీతి.
అరుఁగు, దే. వి: చూ, రూ—అరఁగు—అఱుఁగు—అఱుఁగు. పాంచా. ౪-౨౧.
అరుఁడు, సం. విణ. 1: చూ, శత్రువు. 1; 2: చూ, శివుఁడు. 1; 3: చూ, వేగిరకాఁడు.
అరుగు, దే. అ. క్రి. రూ-అర్గు. పోవు: చూ, వెళ్ళు. 3.
అరుగుడమ్ము, దే. వి. ప్రయాణము: చూ, సంచారము. 1.
అరుగుడు, —పై.—
అరుగుదెంచు, దే. అ. కి. 1. రూ-అర్గుదెంచు.ఆగతమగు: చూ, వచ్చు. 2; 2. గమించు, పోవు. జై. ౪-౧౩౯: చూ, వెళ్ళు. 3.
అరుచి, సం. వి. ఇ. స్త్రీ. 1. రుచిలేమి: చూ, అరోచకము; ద్వ. వి (1) నంజుడు. మాంసము: చూ, శుక్తము. 2: అం. 2: చూ, దశావస్థలు.
అరుజాతి, మి. విణ. 1: చూ, చెడుజాతి; 2: చూ, వ్యాధుఁడు 2.
అరుజు, దే.వి.రూ-అరిజు. ఒకరకపుచేప: చూ, మత్స్యము.1-౭.
అరుణ, సం. వి. ఆ. స్త్రీ. 1. అతివిష*: చూ, విష; 2. తెల్లతెగడ*: చూ, సర్వానుభూతి; 3: చూ, మంజిటి.
అరుణపలాండువు, సం. వి. ఉ. పు. వీరుల్లి*: చూ, సుకందకము 1.
అరుణము, సం. వి. అ. పు. 1. = ఎఱ్ఱన: చూ, వర్ణము. 6-౪-(౫); 2. పసుపుమీఱిన ఎఱుపు, కపిలవర్ణము: చూ, వర్ణము. 6-౪-(౫); 3. పులుము: చూ, సితము. 1-౫; 4:

చూ, సందెజాము; విణ. 5. ఇంచుక యెఱుపుగలది: చూ, వర్ణము. 5-ళ-(౩); 6 కపిలవర్ణము కలది: చూ, వర్ణము. 6-ళ-(౫).

అరుణాక్షి, సం. వి. ఈ. స్త్రీ. కారేలకి*: చూ, కార్ష్ణ్యము.

అరుణాత్మజుఁడు, సం. వి. అ. పు. సంపాతి తమ్ముఁడు, జటాయువు: చూ, దాక్షిణ్యము.

అరుణాభము, సం. వి. అ. పు. ఎఱ్ఱని జిగి: చూ, వెలుతురు. 1.

అరుణాభుఁడు, సం. వి. అ. పు. 1. ఈశానుఁడు: చూ, దిగధిపతులు; 2: చూ, శివుఁడు. 1.

అరుణావరజుఁడు, సం. వి. అ. పు. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.

అరుణిమ, సం. వి. న్. పు. ఎఱుపు: చూ, వర్ణము. 6-ళ.

అరుణుఁడు, సం. వి. అ. 1: చూ, సూర్యుఁడు; 2. గరుత్మంతుని యన్న: చూ, సూరసూతుఁడు.

అరుణేశము, అం: చూ, తంత్రములు.

అరుణోదయము, సం. వి. అ. పు: చూ, సూర్యోదయము.

అరుదందు, దే. అ. క్రి: చూ, వెఱఁగొందు.

అరుదు, దే. వి, విణ. 1. ఆశ్చర్యము: చూ, వింత. 1; 2. అపురూపము: చూ, క్రొత్త. 2.

అరుదువడు, ద్వ. అ. క్రి: చూ, అరుదందు.

అరుదెంచు, దే. అ. క్రి: చూ, రూ-అరుగుదెంచు. 1-2. (పోవు:-జై. ళ-ఁ౨౨.)

అరుదొండ, దే. వి. దొండ*: చూ, గక్తఫల.

అరులు, దే. వి. రూ-అర్లు-ఆయర్లు: చూ, వాత్సల్యము.

అరులుమరులు, దే. వి. ముదిమివలనఁ గలిగెడి మదితబ్బిబ్బు: రూ-అర్లుమర్లు.

అరుళువు, సం. వి ఉ. పు: చూ, శోణకము.

అరువము, దే. వి: చూ, వాంఛ. 1.

అరువరి, దే. వి: చూ, రూ-అరవరి.

అరువు, దే. వి. 1. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 2. ధాన్యాదుల ఋణము: చూ, ఎరువు. 2.

అరువుడు, దే. వి: చూ, రూ-అరవుడు.

అరువుఁద్రిక్క, ద్వ. వి: చూ, రూ-అదురుఁద్రిక్క.

అరువుఁబూఁట, ద్వ. వి: చూ, రొక్క-పుపూఁట.

అరుష్కరము, సం. వి. అ. పు. 1, జీడి*: చూ, స్ఫోటశోఫ; 2: చూ, జీడిగింజ; విణ. 3. వ్రణమును కలుగఁజేయునది.

అరుసము, వై. వి. = హర్షః: చూ, రూ-అరసము.

అరుసు, వై. వి. = రాజా, ఏలిక: చూ, రాజు. 1.

అరుస్సు, సం. వి. స్. న: చూ, వ్రణము.

అరుహుఁడు, వై. విణ, = హర్షః: చూ, సమర్థుఁడు.

అరూపము, సం. విణ. రూపములేనిది.

అరె, దే. అవ్య. ప్రశంసనార్థకము: చూ, నేబాసు. (రూ-అరే, ఆమ్రేడితమందు - అరరె - అరరే) చంద్రా. ౩-ఁ౦౩; చంద్రా. ౩-ఁ౨౫.

అరే, దే. అవ్య. —వై.—

అరేబియా, దే. వి; చూ, దేశములు.

అరోచకము, సం. వి. అ. న. కాంతిలేని దినచంద్రాదులు: చూ, విగతాలోకము.

అరోగి, సం. వి. అ. వు. రోగముచే విడువఁబడినవాఁడు: చూ, పటువు. 4.

అరోచకము, వా: చూ, రూ-అరుచి. 1.

అరోటుపిండి, వా. వి. రూ-అరరోటుపిండి, మొక్క-జొన్న గింజలగుండ.

అర్క, సం. వి. ఆ. స్త్రీ.=అక్క-ఆక్క: చూ, సహోదరి.

అర్కజుఁడు, సం. వి. అ. పు. 1. శని: చూ, రాహువు. 2; 2. కర్ణుఁడు: చూ, సూతపుత్రకుఁడు.

అర్కనందనుఁడు, —వై.—

అర్కపర్ణము, సం. వి. అ. పు జిల్లేడు*: చూ, వికీరణము. 2.

అర్కపాదపము, సం. వి. అ. న: చూ, వేము*.

అర్కపుష్పిక, సం. వి. ఆ. స్త్రీ. చిత్రపత్రిక. *: చూ, సుమంగళ. 1-ళ.

అర్కబంధువు, సం. వి. అ. పు. 1. శాక్యసింహుఁడను బుద్ధుఁడు: చూ, బుద్ధుఁడు 1; 2. తామర*: చూ, సహస్రపత్రము. 1.

అర్కమందారము, సం.వి.అ.పు. ఉచ్చింత*: చూ, ఋండ. 5.

అర్కమచ్ఛంది, సం. వి. ఇ. పు. పేప*: చూ, వేత్రము. 2.

అర్కము, సం. వి. అ. పు. 1: చూ. అర్కపర్ణము: 2. స్ఫటికము: చూ, రత్నము. 1-ఁ౨-(౩); 3. రాగి: చూ, లోహము. 1-ఁ; అం. ళ: చూ, ఆసనములు.

అర్కరాజము, సం. వి. అ. పు. తెల్లజిల్లేడు*: చూ, వికీరణము. 2-౨.

అర్కలత, సం. వి. ఆ. స్త్రీ: చూ, సురుగుడు*.

అర్కవల్లి, సం. వి. ఈ. స్త్రీ: చూ, మంజిటి*.

అర్కారర, వా. వి. రూ-హర్కారా, దూత.

అర్కాహ్వము, సం. వి. అ. పు. 1: చూ, అర్కపర్ణము.*; 2. సూర్యకాంతమణి: చూ, రత్నము. 1-ఁ౦ఁ-(౭).

అర్కుఁడు, సం. వి. అ. పు. 1: చూ, సూర్యుఁడు; 2. అన్న: చూ, సహోదరుఁడు; 3. ఇంద్రుఁడు: చూ, వేలుపుతేఁడు; అం. 4: చూ, ఆదిత్యులు.

అర్కుఱము, సం. వి. అ. పు. జీడి*: చూ, స్ఫోటశోఫ.

అర్గళము, సం. వి. అ. న, ఆ. స్త్రీ. 1. తలుపు నడ్డగించుగడియ: చూ, విష్కంభము. 2; 2. పెద్దయల: చూ, వీచి. 1;3. అడ్డము: చూ, వారణము. 1;అం. 4: చూ, కరణములు.

అర్గు: చూ, రూ-అరుగు. కళా. ౩-ఁ౨౬.

అరుదెంచు: చూ, రూ-అరుగుదెంచు. 1-2.

అర్ఘటము, సం. వి. అ. న. భూతి: చూ, భస్మము.

అర్ఘము, సం. వి. అ. పు. 1. రూ-అర్ఘువు. విలువ: చూ, వెల. 1, 2. పూజ: చూ, సపర్య.

అర్ఘువు, ఉ: చూ, అర్ఘము. 1.

అర్ఘ్యము, సం. విణ. 1. పూజకుఁ దగినది; 2. పూజకొఱకై వది; అం. 3: చూ, ఉపచారములు; విణ. 4:చూ,శ్రైష్ఠ్యము.

అర్చ, సం. వి. ఆ. స్త్రీ. 1. పూజ: చూ, సపర్య; 2. విష్ణ్వాది మూర్తులకు సదృశముగా శిలాదులచేతఁ జేసిన ప్రతిమ:చూ, హరిడీ. 3. 1.

అర్చకత్వము. సం. విణ. దేవునకునిరంతరముచేయు పూజాదికము: చూ, సపర్య. 1.

అర్చకుఁడు, సం. వి. అ. పు. 1. పూజచేయువాఁడు: చూ, పూజారి. 1; 2. విష్ణుపూజకుఁడు, తంబలి: చూ, పూజారి.2; 3. శివార్చకుఁడు, తంబళి: చూ, పూజారి. 3.

అర్చణ, సం. వి. అ. స్త్రీ. పూజ: చూ, సపర్య.

అర్చన, —పై.— [ణములు.

అర్చనము, అ. పు. 1. —పై.—; అం. 2: చూ, భక్తిలక్ష

అర్చనీయుఁడు, సం. విణ. పూజకుఁదగినవాఁడు: చూ, సన్మానితుఁడు.

అర్చి, సం. వి. స్. స్త్రీ, న. 1. మంట: చూ, వహ్ని. 1-౨౬; 2. కాంతి: చూ, వెలుతురు. 1; 3. కిరణము: చూ, హాయనము. 2.

అర్చించు, సం. స. క్రి. పూజించు: చూ, సమర్పించు.

అర్చితము, సం. విణ. 1. పూజింపఁబడిన దేవతాదులు: చూ, అర్హితము; 2. మన్మథ లోకము.

అర్చితుఁడు, సం. విణ. పూజితుఁడు: చూ, సన్మానితుఁడు.

అర్చిష్మతి, సం. వి. ఈ స్త్రీ. అగ్నిహోత్రుని పట్టణము: చూ, దేశములు.

అర్చిస్సు, సం. వి. స్. స్త్రీ, న. 1. కాంతి: చూ, వెలుతురు.1; 2. కిరణము: చూ, హాయనము. 2.

అర్జకము, సం. వి. అ. పు. తెల్లగగ్గెర*: చూ, పర్ణాసము.

అర్జి, వా. వి. వ్రాఁతపూర్వకమయిన మనవి.

అర్జిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-అర్జిక.

అర్జునధ్వజుఁడు, సం. వి. అ. పు. అనుమఁడు: చూ, వానరము. 1-౨.

అర్జునము, సం. వి. అ. న. 1. కనపు*: చూ, తృణము. 1; 2. బంగారు: చూ, లోహము. 1-౫; 3. కంటితెవులు: చూ, హర్షణము. 3-౪; పు. 4. ఏఱుమద్ది*: చూ, సాలము; 5. తెలుపు: చూ, వర్ణము. 6-౫; 6. నెమలి: చూ, శిఖి; విణ. 7. తెల్లనిది: చూ, వర్ణము. 6-౫-(౧).

అర్జుని, సం. వి. ఈ. స్త్రీ. 1. ఆవు: చూ, ధేనువు. 1; 2. బాణాసురుని కూఁతురు, ఉష: చూ, సూన. 1-౯; 3. బాహుదయనునది. రూ-ఆర్జుని. బాహుద: చూ, నది. 1-౭. (౩); 4. కులట: చూ, అంకులాఁడి; 5. కుట్టని, తారుపుకత్తె. రూ-ఆరుని: చూ, శంభళి; 6. చేఁదు ఆనబ*: చూ, సొఱ.

అర్జునుఁడు, సం. వి. అ. పు. 1. ఒకతల్లికొక్క కొమరుఁడు: చూ, సూనుఁడు. 1-౨౨; 2. పాండురాజు కొడుకు, క్రీడి: చూ, విజయుఁడు. 1; అం. 3: చూ, పాండవులు; 4. కార్తవీర్యార్జునుఁడు: చూ, హైహయుఁడు; 5: చూ, శాస్త్ర ప్రవర్తకులు.

అర్ణము, సం. వి. స్. న. 1. నీరు: చూ, సలిలము; పుం. 2. అకారాద్యక్షరములలో నొకటి, అక్కరము: చూ, వర్ణము. 1.

అర్ణవము, సం. వి. అ. పు: చూ, సముద్రము.

అర్ణోరాశి, ఇ. —పై.—

అర్తనము, సం. వి. అ. న. 1. ఏవగింపు: చూ, సెగ్గింపు. 1; 2: చూ, దయ.

అర్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. వెత: చూ, శోకము. 1; 2. అటని: మా, వింటికొప్పు.

అర్థజ్ఞానము, సం. వి. అ. న. కూడుకొన్న శబ్దార్థములయొక్క భావకర్మములు: చూ, సాహిత్యము.

అర్థజ్ఞుఁడు, సం. విణ. చదువరి: చూ, సుధి.

అర్థతఃపురుషో నారీ యానారీ సార్థతఃపుమాన్, న్యా. పురుషుఁడు ధనములేమినిఁ బొలఁతియగును. పొలఁతి ధనము కలిమినిఁ బురుషుఁడగును.

అర్థతి, సం. వి. ఈ. స్త్రీ. తారుపుకత్తె: చూ, శంభళి.

అర్థత్యాగసుఖన్యాయము, న్యా. ధనము ఖర్చుచేసిన సుఖమున్న దనురీతి.

అర్థదీపనము, అం: చూ, కావ్యగుణములు.

అర్థదూషణములు, అం: చూ, కామజింబులు.

అర్థదోషములు, అం. 1: అపార్థము, వ్యర్థము, ఏకార్థము, సంశయము, అపక్రమము, భిన్నము, అతిమాత్రము, పరుషము, విరసము, హీనోపమము, అధికోపమము, అప్రసిద్ధోపమము, హేతుశూన్యము, నిరలంకృతి, అశ్లీలము, విరుద్ధము, సహచరము (ఇది విచార్యము), చ్యుతము (ఇది విచార్యము) (౧౮) (వీనినే అర్థగతములందురు); 2: చూ, కావ్యదోషములు (చూ, దోషములు).

అర్థన, సం.వి.ఆ.స్త్రీ. రూ-అర్దన. బిచ్చము: చూ, యాచన. 1.

అర్థనీయము, సం. విణ. వేఁడఁదగినది: చూ, అర్థ్యము.

అర్థపుఁడు, సం. వి. అ. పు. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

అరప్రయోగము, సం.వి.అ.పు. వడ్డిబ్రదుకు: చూ, వృద్ధిజీవిక.

అర్థభేదము, సం. వి. అ. న. భేదము; చూ, వేఱుపాటు.

అర్థమదము, అం: చూ, మదములు.

అర్థము, సం. వి. అ. పు. 1. శబ్దార్థము: చూ, టీక: 2. శబ్దాది విషయములు: చూ, విషయము. 3; 3: చూ, హేతువు. 1; 4: చూ, విత్తము. 1; 5: చూ, మరలఁబాటు; 6: చూ, సత్యము. 1; 7. కార్యము: చూ, వ్యాపారము. 1: 8. అక్కఱ, పని: చూ, వ్యాపారము. 1-౧; 9. పదార్థము: చూ, సరకు. 2; అం. 10: చూ, పురుషార్థములు; 11: చూ, విధము. 1; 12.మృత్పాషాణాదివస్తువు): చూ, సరకు. 2.

అర్థవంతుఁడు, సం. విణ. (త్. ఈ. త్.) ధనికుఁడు: చూ, సంపన్నుఁడు.

అర్థవాదము, సం. వి అ. పు. పొగడిక: చూ, స్తోత్రము. 1.

అర్థవాదములు, అం: అసదర్థ వాదము, భూతార్థవాదము, సదర్థవాక్కు. (౩).

అర్థవేదము, అం. యజుర్వేదోపవేదము, నవరత్నములకుఁ గలుగు జన్మస్థానములు జాతులు గ్రహములు వీని దోషము లెఱింగించుచుఁ దత్తద్రత్న ధారణమునఁ గలుగు ఫలాఫలములఁ దెలుపునది. (చూ, ఉపవిద్యలు.)

అర్థవైశసన్యాయము, న్యా సగము చంపుట. "విధినాకృత మర్థవైశసం బతఁ మాంకాముపధే విముంచెతా." కుమార సంభవము.

అర్థవ్యక్తి, అం: చూ, గుణములు.

అర్థశక్తిమూలము, అం: చూ, వ్యంజనములు.

అర్థశాస్త్రము, అం: చూ, విద్యలు.

అర్థసాధనము, సం. వి. అ. పు. కుంకుడు*: చూ, ఫేనిలము.

అర్థసావిత్రి, అం: చూ, నహానతానములు.

అర్థసిద్ధి, సం. వి. ఇ. స్త్రీ: చూ, పుత్రజీవి*.
అర్థస్య పురుషో దాసో దాస స్త్వర్థోనకస్యచిత్, న్యా. పురుషుఁడు ధనదాసుఁడగును, ధనమెవ్వరికిని దాసత్వమొనర్పదు.
అర్ధహరణము, అం: చూ, దండత్రయము: చూ, త్రయము.
అర్థహీనుఁడు, సం. విణ: చూ, బీదవాఁడు.
అర్థాంతరన్యాసము, అం. ఒకానొకయర్థాలంకారము సామాన్యమును విశేషముతోడ, విశేషమును సామాన్యముతోడ గుణసామ్య కల్పన మొనర్చుట. ఒకానొక వస్తువును ముందుగఁ జెప్పి దానిని సమర్థించుటకై మఱియొక యర్థముఁజెప్పుట (ఉ.—హనుమంతుఁడబ్ధిదాఁటె. మహాత్ముల కసాధ్యమేదిఁ పూలతోఁ గూడిన నారతలఁదాల్పఁబడును. వెలలేని రతనములచే నొప్పుచున్న యాహిమవంతుని మంచు శోభాహాని చేయలేదు. ఒక దోషము పెక్కుగుణములయందు మునిఁగిపోవుంగదా!): చూ, అలంకారము. 3. (చూ,అర్థాంతరము, అర్థాపత్తి.)
అర్థాంతరసంక్రమితవాచ్యము, అం. పదగతము, వాక్యగతము. (౨).
అర్థాతురోనగణయత్యపకర్షదోషమ్, న్యా. ధనాశగలవాఁడవమానమును బరిగణింపఁడు.
అర్థాపత్తి, అం. 1: చూ, అర్థాంతరన్యాసము; 2: చూ, ప్రత్యక్షాది, ప్రమాణములు; 3: చూ, రసవదలంకారములు.
అర్థాలంకారము, అం. అలంకారములు రెండింటిలోనొకటి. అర్థముప్రధానముగాఁ గలిగి కావ్యశోభాహేతువులైనవి: చూ, అలంకారము. 3.
అర్థావృత్తిదీపకము, అం: చూ, అలంకారము. 3.
అర్థాశ, సం. వి. ఆ. స్త్రీ. = అడియాస: చూ, వాంఛ. 1.
అర్థి, సం. వి. న్. పు. 1: చూ, యాచకుఁడు; 2. యక్షసేవకుఁడు; విణ. 3. ధనికుఁడు: చూ, పంపన్నుఁడు; 4: చూ, వాది; 5: చూ, సేవకుఁడు; 6: చూ, వాంఛ. 1.
అర్థించు, సం. స. క్రి. 1: చూ, వాంఛించు; 2: చూ, వేఁడుకొను.
అర్థితము, సం. విణ. రూ-ఆర్థితము. 1. కోరఁబడినది: చూ, వాంఛితము; 2. వేఁడబడినది: చూ, ప్రార్థితము.
అర్థోహి కన్యా పరకీయఏవ, న్యా. కన్యపరుల సొత్తేకదా?
అర్ధ్యము, సం. వి. అ. న. 1: చూ, సిలాజిత్తు; విణ. 2. తెలివిగలది: చూ, హృల్లేఖము. 2-౧౪; 3. న్యాయముతోఁ గూడినది: చూ, సత్యము. 1; 4. అర్థనీయము; 5. అర్థము వలన తొలఁగనిది.
అర్ధ్యుఁడు, సం. వి. అ. పు. 1. చదువరి: చూ, సుధి; 2. అర్థము(ద్రవ్యము)నుండి యెడఁబాయనివాఁడు.
అర్ధన: చూ, రూ-అర్థన.
అర్ధితము, సం. విణ. 1: చూ, రూ-అర్థితము. 1-2; 3. అడుగఁబడినది (వస్తువు): చూ, వాంఛితము; 4.నొప్పింపఁబడినది; 5. పూజింపఁబడినది: చూ, సన్యస్తము. 2.
అర్ధకంధర, అం: చూ, ముఖరజ్జువులు.
అర్ధకుడ్యము, సం. వి. అ. న: = చూ, అద్దగోడ.
అర్ధగంగ, నం. వి. ఆ. స్త్రీ కావేరి: చూ, నది. 1-(౧)-౧.
అర్ధగతి, అం: చూ, భూచారులు.
అర్ధఘటిక, నం. వి. ఆ. స్త్రీ. =: చూ, అరగడియ.
అర్ధచంద్ర, సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ*: చూ, సర్వానుభూతి.
అర్ధచంద్రము, సం.వి.అ.పు.1. శూరప్రమనెడిగొఱపము: చూ, బాణము. 1-౪; 2. మెడపట్టిత్రోచుట కమర్చిన యర్ధచంద్రాకారపు చేయి: చూ, అర్ధేందువు. 2; 3. గోటినెలవంక. అర్ధేందువు: చూ, నఖక్షతము. 1; అం. 4: చూ, ఉత్తానకరణ బంధములు; 5: చూ, బాణాగ్రములు; 6: చూ, అసంహత హ్యూహములు; 7: చూ, అసంయుత హస్తములు; 8: చూ, ఆసనములు: 9. అభినయహస్త విశేషము (చూపుడువ్రేలు మొదలయిన నాలుగువ్రేళ్ళ నొక్కపక్కసరిగాఁజేర్చి బొటనవ్రేలినెడముగాఁ జాచిపట్టినది): చూ, వ్యంజకము. 1; న. 10: చూ, నెమలికన్ను.
అర్ధచంద్రిక, సం. వి. ఆ. స్త్రీ. 1. త్రిపుట*: చూ, బొల్లిబూసర; 2. నాసాభరణము: చూ, భూషణము. 2-౯(౧); అం. 3: చూ, వృత్తము. 1.
అర్ధచోలకము, సం. వి. ఆ. న. అంగరక:చూ, వస్త్రము.1-౯.
అర్ధజరతీ(య)న్యాయము, న్యా. శరీరమందుఁ గొంతభాగమున ముసలితనమును, కొంతభాగమున పడుచుతనమునుగల స్త్రీ యుండడను రీతి.
అర్ధజాహ్నవి, సం. వి. ఈ. స్త్రీ: చూ, అర్ధగంగ.
అర్ధణా, వా. వి: చూ, అరణా.
అర్ధతూరము, సం. వి. అ. పు. యుద్ధారంభ వాద్యపు ధ్వని, పటహము: చూ, స్వరము. 2-౩౦.
అర్ధనారీశుఁడు, సం. వి. అ. పు. సామేను గరిత తాలుపు: చూ, శివుఁడు.
అర్ధనారీశ్వరుఁడు, —పై.—
అర్ధనావము, సం. వి. ఆ. పు. ఓడలోసగము, నౌకార్ధము: చూ, హోడము. 1-౯.
అర్ధనికుట్టణము, అం: చూ, కరణములు.
అర్ధనిమీలితము, అం: చూ, దృష్టిక్రియలు.
అర్ధనౌక, సం. వి. ఆ. స్త్రీ: చూ, అర్ధనావము.
అర్ధపతాకము, సం. వి. అ. పు. 1. అభినయహస్తవిశేషము; చూ, వ్యంజికము. 1; అం. 2: చూ, అసంయుత హస్తములు.
అర్ధపద్మాసనము, అం: చూ, ఉత్తానకరణబంధములు.
అర్ధపాదుక, అం: చూ, ఆవర్తరూపములు.
అర్ధపారావతము, సం. వి. అ. పు. 1. ఒకరకము పావురము: చూ, సురటి. 1-౪; 2: చూ, తీతువు.
అర్ధపిప్పలి, సం. వి. ఈ. స్త్రీ. పిప్పలిలో సగము.
అర్ధప్రస్తము, సం. వి. అ. పు. కుంచములో సగము: చూ, అడ్డ. 2.
అర్ధఫలము, సం. వి. అ. న. పదునాలుగు మాషములయెత్తు, కర్షము: చూ, ఫలము. 1.
అర్ధబిందువు, సం. వి. అ. పు: చూ, అరసున్న.
అర్ధమత్తల్లి, అం: చూ, కరణములు.
అర్ధమాణవకము, సం. వి. అ. పు. పదిపేటల ముత్యాలహారము: చూ, భూషణము. 2-౬-(౨౭).
అర్ధము, సం. వి. అ. న. 1. = అర్థ-అము. ప్రాసంశము: చూ,

సగము; పు. 2. తునుక: చూ, శకలము. 4.

అర్ధముకుళ, అం: చూ, సంచారీ భావమునఁ బుట్టిన దృష్టులు.

అర్ధరథుఁడు, వం. వి. అ. పు. ఐ. ఒక్క విలుకానితో సరిగా నిలిచి పోరలేనియోధులు: చూ, హంవీరుఁడు. 2.ఉ.

అర్ధరశ్మి, సం. వి. ఇ. స్త్రీ. పండ్రెండు పేటలుగల హారము: చూ, భూషణము. 2-ఎఁ.

అర్ధరాత్రము, నం. వి. అ. పు.=అద్దమరేయి: చూ, రాత్రి. 1-ం.

అర్ధరూప్యము, సం. వి. అ. పు. ఆరరూపాయ.

అర్ధరేచితము, అం. 1: చూ, నృత్తహస్తములు; 2: చూ, కరణములు.

అర్ధర్చ, సం. వి. ఆ. స్త్రీ. సగము ఋక్కు: చూ, వేదము. 1-ఎం. (ం).

అర్ధవేనరి, అం: చూ, మాళవకైశికిజి భాషలు.

అర్ధశఫరము, సం. వి. అ. న. తిమినిమ్రింగెడు చేఁప తిమింగిలము: చూ, మత్స్యము. 1-ఱ.

అర్ధసూచి, ఆం: చూ, కరణములు.

అర్ధసూచీముఖము, అం: చూ, అసంయుత హస్తములు.

అర్ధస్వస్తికము, అం; చూ, కరణములు.

అర్ధహారము, సం. వి. అ. పు. ఱొళ పేటలు (లేక) ఱళ పేటలు గల హారము: చూ, భూషణము. 2-ఉ-(ఎఁ).

అర్ధాంగనిపీడితము, అం: చూ, ఉత్తానకరణ బంధములు.

అర్ధాంగి, సం. వి. ఈ. స్త్రీ: చూ, భార్య. 1.

అర్ధాంగీకారము, సం. వి. అ. పు. 1. సగము ఒప్పుకోలు: చూ, సమ్మతి. 1; 2. సగము శరీరమగుటవలన ముడుచుకొనుట.

అర్ధాంబుజాసనము, అం: చూ, రతిబంధములు. 1-ం.

అర్ధేందువు, నం. వి. ఉ. పు. 1. గోటినెలవంక*: చూ, నఖక్షతము; 2. మెడపట్టి త్రోచుట కమర్చిన చేయి: చూ, అర్ధచంద్రము. 1; 3. కలయికవగ.

అర్ధోరుకము, సం. వి. అ. వ. వేశ్యలు సగముతొడవఱకుఁ తొడిగికొనుగుడిగి, చల్లడము: చూ, వస్త్రము. 1-ఁ-(ఁ).

అర్పటము, సం. వి. అ. పు. = అప్పడము - అప్పళము: చూ, భక్ష్యము. 1-ళ. [ఒప్పగింత.

అర్పణము, సం. వి. అ. న. = అర్పణ. అప్పనము: చూ,

అర్పము, సం. వి. అ. పు. పేప*: చూ, వేత్రము. 2.

అర్పించు, సం. న. క్రి. = అప్పగించు: చూ, సమర్పించు.

అర్పితము, సం. విణ. అర్పింపఁబడినది.

అప్పదఫలము, నం. వి. అ. పు. ఒకరకముమామిడి*: చూ, మామిడి. 1-ంఱ.

అర్బుదము, సం. వి. అ. న. దశకోటి, కోటి (అనికొందఱు): చూ, సంఖ్య. 1-ఎం; పుం. 2. కంటితెపులు: చూ, హర్షణము; 3. దంతరోగము: చూ, పంటితెవులు; 4. ఒకానొకకొండ: చూ, పర్వతము. 1; 5. మాంసపు కండ: చూ, ఋక్తము. 2; అం. 6: చూ, సంఖ్యాభేదములు.

అర్భకము, సం. వి. అ. పు. 1. ఋక్లశోణితపిండము: చూ, భ్రూణము. 1; 2. రతనము: చూ, రప్పనములు. 1-ం; 3. బీదతనము: చూ, నీదరము. 1. 4. గాలి: చూ, వాయువు. 1.

అర్భకుఁడు, సం. వి. అ. పు. 1. పదునాఱేండ్లకు లోఁబడిన పిల్లవాఁడు: చూ, శిశువు. 1-ఽ; 2. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు; విణ. 3. బక్కవాఁడు: చూ, శాతుఁడు; 4. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు.

అర్మపి, సం. వి. ఇ. స్త్రీ. కళ: చూ, మునికోల. 2.

అర్మము, సం. వి. న్. న. 1. కంటితెవులు: చూ, హర్షణము. 3-ళ; 2. తెప్పనడిమి వెంట్రుక. కొరి: చూ, వెంట్రుక. 1.

అర్మిలి, దే. వి. 1: చూ, స్నేహము. 1; 2: చూ, వాత్సల్యము; 3: చూ, వాంఛ. 1. విజ. ఎ-ంఽఉ.

అర్య, సం. వి. ఆ. స్త్రీ. కోమటిది: చూ, వైశ్య. 1.

అర్యమము, సం. వి. అ. న: చూ, మంకెన*.

అర్యముఁడు, సం. వి. న్. పు. 1: చూ, సూర్యుఁడు; అం. 2: చూ, ఆదిత్యులు.

అర్యమ్ణి, సం. వి. ఈ. స్త్రీ. ఉత్తర: చూ, రిక్క. 1-ంఎ.

అర్యాణి, సం. వి. ఈ. స్త్రీ: చూ, అర్య.

అర్యి, స. వి. ఈ. స్త్రీ. తాను శూద్రురాలయినను కోమటివాని పెండ్లాము: చూ, భార్య. 1-ంఎ. (కోమటివాని భార్య అని కొందఱు.)

అర్యుఁడు, సం. వి. అ. పు. 1. కోమటి: చూ, వైశ్యుఁడు; 2. అధిపతి: చూ, స్వామి. 1; 3. అంతఃపుర కావలివాఁడు; చూ, సౌవిదల్లుఁడు; 4. పూజ్యుఁడు: చూ, సన్మానితుఁడు.

అర్లు, దే. వి: చూ, రూ-అరులు.

అర్లుమర్లు, దే. వి. బ: చూ, రూ-అరులు మరులు.

అర్వంతము, సం. వి. త్. న. గుఱ్ఱము: చూ, హయము. 1.

అర్వంతుఁడు, సం.వి.అ.పు. కృత్రిముఁడు: చూ, వ్యాధుఁడు. 2.

అర్వది, సం. వి. ఈ. స్త్రీ. 1. తారుపుకత్తె: చూ, శంభళి; 2. ఆఁడుగుఱ్ఱము: చూ, హయము. 1-ం; వా. స. 3. అఱువది.

అర్వసు, సం. వి. త్. న. 1. గుఱ్ఱము: చూ, హయము. 1; 2. తులువగుఱ్ఱము: చూ, హయము. 1-ఎ-ఎ: విణ. 3. అధమము, కీడ్వడినది: చూ, హీనము. 1.

అర్వాచీనము, సం. విణ. క్రిందనుండునది.

అర్వానుఁడు, సం. విణ: చూ, హీనుఁడు.

అర్వుఁడు, సం. విణ: చూ, అర్వంతుఁడు.

అర్శము, సం. వి. స్. న. రూ-అర్శస్సు: చూ, మూలసంక.

అర్శసుఁడు, సం. విణ: చూ, మూలరోగి.

అర్శస్సు, 1: చూ, రూ-అర్శము; 1. జెలగ: చూ, ఐడ్డపిడుఁదు.

అర్శోఘ్నము, సం. వి. అ. న. 1. మీఁగడపెరుఁగు: చూ, పెరుఁగు. 1; పు. 2. కంద*: చూ, సూరణము.

అర్శోఘ్ని, సం. వి ఈ. స్త్రీ. 1. నేలతాడు*: చూ, శలీంద్రకము; 2. తాటిమొలక, తేగ: చూ, మొక్క. 1-ఒ; 3: చూ, అర్శోఘ్నకం. 2. *.

అర్శోహితము, సం. వి. అ. న. జీడి *: చూ, స్ఫోటసోఫ.

అర్షము, సం. వి. అ. పు. చాఅకంద*: చూ, సూరణము. 1-ఒ.

అర్షము, వై. వి. = హర్షమ్. రూ-అరసము: చూ, హ్లాదనము.

అర్హణ, సం. వి. ఆ. స్త్రీ. అర్చన: చూ, సపర్య.

అర్హత, సం. వి. ఆ. స్త్రీ. మంచి: చూ, సామర్థ్యము. 2.

అర్ష్మము, సం. వి. అ. పు. 1. పులిపిల్ల: చూ, శార్దూలము. 1-ఎ; విణ. తగినది: చూ, యోగ్యము.
అర్ష్మశయ్య, సం. వి. ఆ. స్త్రీ. ఉత్తరేణు*: చూ, శైఖరికము.
అర్ష్మితము, సం. విణ: చూ, అర్చితము.
అర్ష్మితుఁడు, సం. విణ: చూ, అర్చితుఁడు.
అర్ష్మఁడు. సం. విణ. 1: చూ, అర్వితుఁడు; వి. అ. పు. 2: చూ, శివుఁడు. 1; 3: చూ, బుద్ధుఁడు.
అఱ, దే. వి. 1. ఎల్లదిక్కు-లను నడిమిచోటు: చూ, వఱదగుడి. 1-ఁ; 2. వానగృహము. రూ-అఱ్ఱ, లోగది: చూ, సదనము. 1-ఁఁ; 3. హస్తాదితలము: చూ, హస్తము 1-ఉ; 4. పెఱ్ఱె లోనగువాని అఱ: చూ, రూ-అఱ్ఱ. 3; 5. రూ-అఱ్ఱ, పడకగది: చూ, సదనము. 1-ఁఁ. (ఇదే వాసగృహమందును); వై. వి. 6=అర్ధమ్: రూ-అర: చూ, నగము; 7. కీడు: చూ, హాని. 2; 8. మోపము. భా. ఆ-౩ఁ: చూ, వచన; 9. కొఱత: చూ, సొడ్డు. 1; 10. భేదము: చూ, వేఱుపాటు; 11. కంఠ, చింపి: చూ, వస్త్రము. 1-ఓ-ఎ; 12. లేనిది ఊహించుట: చూ, యోచన.
అఱిక, దే. వి. మూఁపు: చూ, స్కంధము. 1.
అఱికడ, దే. వి. 1. (అఱిక+కడ)—పై.—; 2. నితంబ పార్శ్వము; చూ, మంబె; 3. స్కంధ ప్రదేశము. భార. ఆది. ఓ-౧౧౫: రూ-అఱికడము.
అఱికడము. —పై.—(స్కంధ ప్రదేశమునకు. —జై. ౧-౧౦౧; 4. సంకటము: చూ, శోకము. 1.
అఱికము, దే. వి. అజీర్ణము: చూ, రోగము.
అఱికాలు, దే. వి. 1: చూ, రూ-అరకాలు; అం. 2: చూ, కళా స్థానములు.
అఱిచువ, దే. వి: చూ, రూ-ఆఱుకువ.
అఱిగమి: చూ. అఱిచువ.
అఱిగొండెతనము, ద్వ. వి. 1. రూ-అఱిగొండెము - అఱిగొట్టియము - అఱిగొట్టెము - అఱిగొడ్డియము - అఱిగొడ్డెము. గుండెధైర్యము: చూ, సాహసకృత్యము.

అఱిగొండెము,
అఱిగొట్టియము,
అఱిగొట్టెము,
అఱిగొడ్డియము,
అఱిగొడ్డెము,
—పై.—

అఱిగొఱ, ద్వ. వి. 1. కొఱత: చూ. సొడ్డు. 1; విణ. 2. న్యూనము: చూ, సొడ్డు. 1-ఁ.
అఱచు, దే. అ. క్రి. 1. తోలు, క్రందు. భార. ద్రో. ఎ-౧౩-ఎ: చూ, విలపించు; 2: చూ, రోదించు; 3. కూయు. రామా. ఎ-౧౩: చూ, శబ్దించు.
అఱచెయి, దే. వి. రూ-అరచెయి-అఱచెయ్యి-అఱచేయి: చూ, హస్తము. 1-ఉ.

అఱచెయ్యి,
అఱచేయి,
—పై.—

అఱజాతి, మి. విణ: చూ, అర్వంతుఁడు.
అఱఁటి, దె. వి. 1: చూ, రూ-అర్ఁటి*.
అఱడా, దే. వి. రూ-అఱడు. 1. కంఠభూషావిశేషము: చూ, భూషణము. 2-ఓ-(ఎ); 2. బడమీఁది కుచ్చుపూస; 3. పల్లకీ బొంగు కొనను వేనెడు సింహతలాటపు తగడు.
అఱడు, —పై.—
అఱపదిమోములవేల్పు, ద్వ. వి: చూ, శివుఁడు. 1.
అఱపు, దే. వి. రూ-అరపు-అఱుపు-ఆఱుపు. 1. కంఠధ్వని: చూ, స్వరము. 2-(౧ఎ); 2. ఆర్తకంఠరవము: చూ, స్వరము. 2-(౧౩); 3. ప్రణాదము: చూ, స్వరము. 2-(౧౪); 4. పెద్దకూఁత: చూ, స్వరము. 2-(౧౭); 5. మద్దెల ధ్వని: చూ, స్వరము. 2-(౭౮). 6. పశుకంఠరవము: చూ, స్వరము. 2-(౧౩౫). (ఇత్యాది.)
అఱపొఱఁడు, ద్వ. వి. పొట్టివాఁడు: చూ, వామనుఁడు. 2.
అఱమర, ద్వ. వి. (అఱ+మరలాట): చూ, రూ - అరమర. (సందేహము.-నిర్వ. ౯-౫౭.)
అఱమరిక. —పై —
అఱమఱ, ద్వ. వి. 1. —పై.—; 2: చూ, యోచన.
అఱమఱిక, —పై.—
అఱవ, దే. వి. 1. రూ - అఱ్ఱు - నఱ్ఱు. సుకత. సాధువు కాని యావు, ప్రయాసమునఁ బిదుకఁ దగినయావు, చూ. ధేనువు. 1-౩౦, విణ. 2. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 3. చెడ్డది: చూ, దుష్టము.
అఱవడు, దే. వి. సస్యవిశేషము. కాళ. 3-౫౫౧: చూ, స్తంబకరి 1-౨౬-౧.
అఱవత, ద్వ. వి. ద్రావిడ స్త్రీ: చూ, 1-౨౦౦.
అఱవము, వై. వి. (అఱ+వాయి) ద్రావిడభాష: చూ, భాషలు. 1-ఉ.
అఱవఱలు: చూ, రూ-అరవరలు.
అఱవఱనేయు, ద్వ. స. క్రి. (అఱవఱలు+నేయు) 1. ఖండించు: చూ, నెలగు; 2: చూ, పాడునేయు.
అఱవలు, వై. వి. బ. 1: చూ, ద్రావిడులు; 2; చూ, కఠినులు; 3: చూ, నిర్దయులు.
అఱి, (వ్యాక). అప. నాళనార్థమైరూపాదుల మీఁదివచ్చిన ప్రత్యయము. ఇదిక్వార్థము. ఉ. రూపఱి-సొంపఱి. మొ॥
అఱిముఱి, దే. వి. 1. తొందఱపాటు: చూ, సంభ్రమము. 1; 2 కలఁత: చూ, సంతాపము; 3. విరామము లేకుండుట: చూ, వితతము. 2; 4: చూ, మఱిమఱి; విణ. 5: చూ, నిరర్గళము; అవ్య. 6. చీటికి మాటికి: చూ, శశ్వత్తు; 7. ముందువెనుకలు.
అఱిముఱిపడు, ద్వ. అ. క్రి. 1: చూ, సంక్షోభించు; 2: చూ, సంభ్రమించు.
అఱిమెనకుండలు: చూ, రూ-అరిమెనకుండలు.
అఱినె: చూ, రూ-అరిసియ.
అఱు, దే. వి. 1. రూ-అఱ్ఱు. కంఠము. కాశీ. 3-౧ఎ: చూ, మెఱ; 2: చూ, సమీపము. 1; అ. క్రి. 3. తగ్గు: చూ, క్రుక్కు. 9; 4. మచ్చచూయు: చూ, సమయు. 3.
అఱుఁగు: చూ, రూ-అరుఁగు.
అఱుకువ: చూ, రూ-ఆఱుకువ.
అఱుక్రమ్మ, దే. అ. క్రి. క్రమ్ము: చూ, వ్యాపించు.

అఱుగఁదీయు, దే. స. క్రి. తోము; చూ, రుద్దు. 1.

అఱుగు, దే. అ. క్రి. 1: చూ, జీర్ణించు; 2. క్షయించు: చూ, క్రుక్కు-. 3.

అఱుగుఁదెవులు, దే.వి. (అఱుగు + తెవులు)రూ-అఱుఁదెవులు-అఱువుఁదెవులు. క్షయము: చూ, రోగము. 1-ం.

అఱుగువఱు, దే. అ. క్రి, స. క్రి: చూ, తగ్గించు.

అఱుట, దే. వి: చూ, విమోచనము.

అఱుఁదెవులు: చూ, రూ-అఱుగుఁదెవులు.

అఱుగుళ్లు, దే. వి. బ. రూ-అఱువుళ్లు. శ్లథము. అటిగిపోయినది. నై. ౭-౧౯౭. (వృత్తియంచేక వచనాంతము): చూ, శిథిలము.

అఱుగుడువఱు, ద్వ. అ. క్రి. (అఱుగుఱు + పఱు) 1: చూ, తగ్గించు; 2: చూ, అఱు. 4; 3: చూ, లులివఱు.

అఱుత, వై. ద్ర. = అరాత్: చూ, రూ-అరత.

అఱుపు, వా. వి. 1: చూ, రూ-అఱుపు; దే. స. క్రి. 2. రూ-ఆర్పు, చెల్లించు: చూ, దక్కించు.

అఱుమ, దే. వి. 1. బీరము: చూ, శౌర్యము. 1; 2. ఆక్రమణము: చూ, పురి. 4; స. క్రి. 3. ఎదురుచూచు. భార. ఉద్యో. 3-౨౭౭: చూ, ప్రతీక్షించు; 4. ఆక్రమించు: చూ, మొగరించు.

అఱుముట, దే. వి. ఎదురుకోలు: చూ, లూటీ. 4.

అఱువంట్రు, ద్వ. న. అఱువడికి మహన్మహత్యర్థకదూపము: చూ, అఱువదిమంది.

అఱువది, ద్వ. స. (ఆఱు + పది): చూ, అఱుపదులు.

అఱువదిమంది: చూ, రూ- అఱువంట్రు.

అఱువుఁదెవులు: చూ, రూ-అఱుగుఁదెవులు.

అఱువుళ్లు: చూ, రూ-అరుగుళ్లు. భార. విరా. ౫-౩౬.

అఱ్ఱ, దే. వి.1: చూ, రూ-అఱ. 1, 2, 3, ౪, 5.

అఱ్ఱము, దే. వి. ముండ్లమోపులోనగునది: చూ, రూ ఎఱ్ఱము.

అఱ్ఱాఁక, దే. వి. (ఆఁక + ఆఁక) 1. ఒత్తిడి, మిక్కిలి విజృంభణము (అనికొందఱు). కాళ. ౩-౮౯: చూ, హఠము. 2; 2. మఱుఁగు: చూ, వ్యవధానము. 3.

అఱ్ఱాఁకలి, దే. వి. (ఆఁకలి + ఆఁకలి) మిక్కిలిఱుత్తు. భో. ౬-౧౬౪: చూ, బుభుక్ష. 1-ం.

అఱ్ఱాడు, దే. అ. క్రి. (అఱ్ఱ + ఆడు)చేపువ చుట్టిమట్టి తిరుగు. మార్క-. ౫-౬: చూ, వేష్టించు.

అఱ్ఱియము, దే వి. రూ-అఱ్ఱెము. 1. అజీర్తి: చూ, రోగము. 1-౨; విజ్ఞా. 2. జీర్ణముకానిది: చూ, అజీర్ణము. 2.

అఱ్ఱు, దే. వి. 1: చూ, విపత్తు; 2: చూ, రూ-అఱు. 1; 3: చూ, సమీపము. 1.

అఱ్ఱెము: చూ, రూ-అఱ్ఱియము.

అల, దే. వి. 1. తరంగము: చూ, వీచి. 1; విజ్ఞా. 2. రూ-అల్ల-ఇల్ల. ప్రసిద్ధిని తెలుపును: చూ, సంధావస. 3; వై. అవ్య. 3. = హళ: చూ, సంబోధనమా. నిర్వ. ౨-౨౪.

అలమ్, సం. అవ్య. 1. కయిసేఁత: చూ, భూషణము. 2; 2. నిషేధార్థకము: చూ, వద్దు; 3. చాలుననుట: చూ, పర్యాప్తి; 4: అడ్డగించుట: చూ, సంరోధము; 5. అర్థము లేనిది: చూ, అనర్థము; 6. బలిమి: చూ, శక్తి. 1.

అలంకరించు, సం. స. క్రి: చూ, సింగారించు.

అలంకరిష్ణువు, సం. విణ. ఉ. 1: చూ, కైనేయువాఁడు; 2. కైనేయుస్వభావము గలవాఁడు: చూ, మండనుఁడు.

అలంకర్త, —పై.—

అలంకర్మణుఁడు, సం. విణ: చూ, సమర్థుఁడు.

అలంకారకౌశలము, అం: చూ, సుగుణనులు.

అలంకారము, 1. కైనేఁత: చూ; భూషణము. 2; 2. సరిగమాది వర్ణసందర్భము: చూ, స్వరము. 2-౩-౭; అం: 3: చూ, కళలు; మఱియు అలంకారముల వివరము:— అలంకారములు ం. శబ్దాలంకారములు, ౨. అర్థాలంకారములు, ౩. ఉభయాలంకారములు (అనికొందఱు); శబ్దాలంకారములు:— అర్థము విచారింపక శబ్దము వినఁగనే చెవులకింపుగా వినఁబడునది. ఇందులో ననేక భేదములుఁ గలవు.(ం.) ఛేకానుప్రాసము, (౨.) వృత్యనుప్రాసము, (౩.) లాటానుప్రాసము, (౪.) యమకము:- ఇందుపదయమకము, పాదయమకము, ముక్తపదగ్రస్తము, సింహావలోకనము, (౫.) అంత్యనియమము, (౬.) పునరుక్తవదాభాసము. మఱియు అనుప్రాసము మొ॥; మఱియు:- అర్థాలంకారములు-అర్థము ప్రధానముగాఁ గలిగి కావ్య శోభాహేతువులైనవి. (ప్రస్తుతము బ్ర.బులుసుపాపయ్యశాస్త్రిగారిచే వ్రాయఁబడి శ్రీ వావిళ్లవారిచేప్రకటింపఁబడిన శ్రీ విక్రమదేవవర్మ మహారాజీయముఅను (అలంకారసంగ్రహము) కొంతవఱకుతోడ్పడఁగలదు.) అలంకారములు:- ం. అతద్గుణము, ౨. అతిశయోక్తి, ౩. అత్యుక్తి, ౪. అధికము, ౫. అనన్వయము, ౬. అనుగుణము, ౭. అనుజ్ఞ, ౮. అనుమానము, ౯. అన్యోన్యము, ం౦. అపహ్నవము, ం౧. అర్థాంతరన్యాసము, ం౩. అల్పము, ం౪. అవజ్ఞ, ం౫. అసంగతి, ం౬. అసంభవము, ం౭. ఆక్షేపము, ం౮. ఆవృత్తిదీపకము, ం౯. ఉత్తరము. ౨౦. ఉత్ప్రేక్ష. ౨౧. ఉదాత్తము, ౨౨. ఉన్మీలితము, ౨౩. ఉపమానము, ౨౪. ఉపమేయోపమ, ౨౫. ఉల్లాసము, ౨౬. ఉల్లేఖ, ౨౭. ఏకావళి, ౨౮. కారకదీపకము, ౨౯. కారణమాల, ౩౦. కావ్యలింగము, ౩౧. కావ్యార్థాపత్తి, ౩౨. గూఢోక్తి, ౩౩. చిత్రము, ౩౪. ఛేకోక్తి, ౩౫. తద్గుణము, ౩౬. తుల్యయోగిత, ౩౭. దీపకము, ౩౮. దృష్టాంతము, ౩౯. నిదర్శనము, ౪౦. నిరుక్తి, ౪౧. పరికరము, ౪౨. పరిపరాంకురము, ౪౩. పరిణామము, ౪౪. పరివృత్తి, ౪౫. పరిసంఖ్య, ౪౬. పర్యాయము, ౪౭. పర్యాయోక్తము, ౪౮. పిహితము, ౪౯. పూర్వరూపము, ౫౦. ప్రతివస్తూపమము, ౫౧. ప్రతిషేధము, ౫౨. ప్రతీపము, ౫౩. ప్రత్యనీకము, ౫౪. ప్రస్తుతాంకురము, ౫౫. ప్రహర్షణము, ౫౬. ప్రౌఢోక్తి, ౫౭ భావికము, ౫౮. భ్రాంతి, ౫౯. మాలాదీపకము, ౬౦. మిథ్యాధ్యవసితి, ౬౧. మీలితము, ౬౨. ముద్ర, ౬౩. యథాసంఖ్యము, ౬౪. యుక్తి, ౬౫. రత్నావళి, ౬౬. రూపకము, ౬౭ లలితము, ౬౮. లేశము, ౬౯. లోకోక్తి, ౭౦. వక్రోక్తి, ౭౧. వికల్పము, ౭౨. వికస్వరము, ౭౩. విధి, ౭౪. వినోక్తి, ౭౫. విభావనము, ౭౬. విరోధాభాసము ౭౭. వివృతోక్తి, ౭౮. విశేషకము, ౭౯. విశేషోక్తి, ౮౦.

విషమము, ౯౧. విషాదము, ౯౨. వ్యతిరేకము, ౯౩. వ్యాఘాతము, ౯౪. వ్యాజనింద, ౯౫. వ్యాజస్తుతి, ౯౬. వ్యాజోక్తి, ౯౭. శ్లేష, ౯౮. సందేహము, ౯౯. సంశయన, ౧౦. సమము, ౧౧. సమాధి. ౧౨. సమాసోక్తి, ౧౩. సముచ్చయము, ౧౪. సహోక్తి, ౧౫. సామాన్యము ౧౬. సారము, ౧౭. సూక్ష్మము, ౧౮. స్మృతి. ౧౯. స్వభావోక్తి, ౧౦౦. హేతువు; మఱియు అర్థాలంకారములు రమారమి సహస్రము కలవు. గ్రంథవిస్తరభీతిచే వానిలోఁ గొన్ని మాత్ర ముదాహరింపఁబడెను:—౧౦౧. అంగాంగీభావ సంకరము, ౧౦౨. అక్రమాతిశయోక్తి, ౧౦౩. అత్యంతాతిశయోక్తి, ౧౦౪. అ(ఆ)ధేయపర్యాయము, ౧౦౫. అధికతాద్రూప్యరూపకము, ౧౦౬. అధికాభేదరూపకము, ౧౦౭ అనుక్తవిషయ స్వరూపోత్ప్రేక్ష, ౧౦౮. అనుపలబ్ధి, ౧౦౯ అనుభయతాద్రూప్య రూపకము, ౧౧౦. అనుభయోక్తిరూపకము, ౧౧౧.అన్యత్పర్యాయోక్తము, (అన్యత్పర్యాయోక్తి). ౧౧౨. అన్యద్విషయము. ౧౧౩. అన్యాతుల్యయోగిత, ౧౧౪. అన్యావినోక్తి, ౧౧౫. అన్యాసంగతి, ౧౧౬. అపరాతుల్యయోగిత, ౧౧౭. అపరాసంగతి, ౧౧౮. అపరివిషమము, ౧౧౯. అపహ్నుతి. ౧౨౦. అప్రకృతానేకవిషయశ్లేషము, ౧౨౧. అప్రస్తుత తుల్యయోగిత, ౧౨౨. అప్రస్తుత ప్రసంగము, ౧౨౩. అయోగ సంబంధాతిశయోక్తి, ౧౨౪. అర్థాంతరము, ౧౨౫. అర్థాపత్తి, ౧౨౬. అశ్లాఘ్యగుణోత్కర్షసారము, ౧౨౭.అసదర్థ నిదర్శనము, ౧౨౮. అసి, ౧౨౯. అసిద్ధ విషయహేతూత్ప్రేక్ష, ౧౩౦. అసిద్ధ విషయ ఫలోత్ప్రేక్ష. ౧౩౧. ఆక్షేపణ, ౧౩౨. ఆచార ప్రమాణ శబ్దము, ౧౩౩. ఆత్మతుష్టి ప్రమాణ శబ్దము, ౧౩౪. ఆరోహి, ౧౩౫. ఉక్తవిషయ స్వరూపోత్ప్రేక్ష, ౧౩౬. ఉన్మేయ ప్రశ్నోత్తరము, ౧౩౭. ఉపమానలుప్త, ౧౩౮. ఊర్జస్వి, ౧౩౯. ఏకవాచకానుప్రవేశ సంకరము, ౧౪౦. కారణ నిబంధనా ప్రస్తుతప్రశంస, ౧౪౧. కార్య నిబంధనా ప్రస్తుతప్రశంస, ౧౪౨. కైతవాపహ్నుతి, ౧౪౩. క్రమము, ౧౪౪. క్రియ, ౧౪౫. గుంఫము (గుంభము), ౧౪౬. పలాతిశయోక్తి, ౧౪౭. చిత్రోత్తరము, ౧౪౮. ఛేకాపహ్నుతి, ౧౪౯. జాతి, ౧౫౦. నిష్కృతి, ౧౫౧. ప్రసిద్ధి, ౧౫౨. భావోక్తి, ౧౫౩. మీలనము, ౧౫౪. విచిత్రము, ౧౫౫. శ్వేతకంటకాది. ఇత్యాది. తద్వి.—౧. వాక్యాలంకారము—ఖలు, ౨. కావ్యాలంకారము.—అర్థావృత్తిదీపకము, ౩. సంగీతాలంకారము.—ఆవరోహి. ఇత్యాది యొక నహ ప్రమ కానఁబడుచున్నవి; మఱియు—. గాంధర్వవేదములోని రాగాధ్యాయము నందలి అలంకారములు. ౬౩. —ప్రసన్నాది, ప్రసన్నాంతము, ప్రసన్నాద్యంతము, ప్రసన్న మధ్యము, క్రమరేచితము, ప్రస్తారము, ప్రసాదము (౭); (౮) ఆరోహివర్ణగతాలంకారములు.—విస్తీర్ణము, నిష్కర్షము, బిందువు, అభ్యుచ్చయము, హసితము, ప్రేంఖితము, ఆక్షిప్తము, సంధి ప్రచ్ఛాదితము, ఉద్గీర్ణము, ఉద్వాహితము, త్రివర్ణము, వేణువు. (౧౦); (౯) అవరోహివర్ణగతాలంకారములు:—వేణువు, త్రివర్ణము, ఉద్వాహితము, ఉద్గీర్ణము, సంధిప్రచ్ఛాదితము, ఆక్షిప్తము, ప్రేంఖితము, హసితము అభ్యుచ్చయము, బిందువు, నిష్కర్షము, విస్తీర్ణము.(౧౦); (౪) సంచారివర్ణగతాలంకారములు:— మంద్రాది, మంద్ర మధ్యమము, మంద్రాంతము, ప్రస్తారము, ప్రసాధము, వ్యావృత్తము, స్వవిరము, పరివర్తము, ఆక్షేపము,బిందువు, ఉద్వాహితము,ఊర్మి,ప్రేంఖము,నిష్కాజితము, శ్యేనము, క్రమము, ఉద్భూషితము, రంజితము, సన్నివృత్తము, ప్రవృత్తము, వేణువు,లలితస్వరము,హుంకారము,ప్రహ్లాదమానము. అవలోకితము (౨౫); మఱియు. (౫) అలంకారములు:—తారమంద్ర ప్రసన్నము, మంద్రతార ప్రసన్నము, ఆవర్తకము, సంప్రదానము, విధురము, ఉపలోలకము. ఉల్లాసితము, (౭)=౬౩; ఇత్యాది. అం. 4: చూ, అష్టాదశ పదార్థములు.

అలంకారములు, అం. 1. శబ్ద, అర్థ, ఉభయాలంకారములు: చూ, అలంకారము. 3; 2. వస్త్రము, భూషణము, మాల్యము, అనులేపనము, మజ్జనము. (౫).

అలంకారశాస్త్రము, అం: చూ, సిద్ధులు: (చూ, విభూతులు.)

అలంకృతము, సం. విణ. అలంకరింపఁబడినది: చూ, ఉపస్కృతము.

అలంకృతశిరచ్ఛేదన్యాయము, న్యా. ఒడలంతయు నలంకరించి తలఁదెగవేయుట, అట్టి వాని కలంకారమేల ?

అలంకృతి, సం వి. ఇ. స్త్రీ. కైనేత: చూ, భూషణము. 2.

అలంకృతుఁడు, సం. విణ: చూ, భూషితుఁడు.

అలంక్రియ, సం వి. ఆ. స్త్రీ: చూ, అలంకృతి.

అలంగము, దే. వి. కోట ప్రాకారపు గోడకుఆధారముగా మట్టి (లేక) బాళ్ళ చేతఁగాని యేర్పఱుపఁబడిన కొఱడు. రూ-అలఁగము: చూ, వప్రము. 2.

అలంగామీనుఁడు, సం. వి. అ. వు. తెరువరి: చూ, బాటసారి.

అలంఘనీయము, సం. విణ. దాఁటఁగూడనిది.

అలంఘ్యత, సం. విణ. దాఁటలేనిది.

అలంఘ్యము, సం. విణ. లంఘ్యము కానిది (లంఘ్య=దాఁటఁదగినది).

అలంజిము, సం. విణ. ప్రయోజనము లేని జన్మముగలది.

అలంజిరము, సం. వి. అ. పు. రూ-అలింజిరము-అళింజిరము-అవింజిరము, పెద్దబాన, కాఁగు: చూ, పాత్రము 6-౧.

అలంజీవనము, సం. విణ. జీవనముకొఱకుఁ జాలినది.

అలంజుఁడు, సం. విణ. వ్యర్థపు పుట్టుకఁగలవాఁడు.

అలంతాళము, సం. వి. అ. న: చూ, హరిదళము.

అలందురు, ధే. వి. రూ-అలఁదురు: చూ, శోకము. 1-౧.

అలంబుష, సం. వి. ఆ. స్త్రీ. అలంబుష యను నప్సర:చూ, స్త్రీ. 1-౫౬.

అలంబుషము, సం. వి. అ. పు. 1: చూ, వాంఛ. 2: చూ, ములుజెముడు*.

అలఁగఁజేయు, దే. క్రి: చూ, శ్రమపెట్టు.

అలఁగము: చూ, రూ-అలంగము.

అలఁగు, దే. అ. క్రి. 1. వగచు. భాగ. ౧-౧౪-౨: చూ, శోకించు; 2. ఆతురపడు: చూ, వేసరు. 2; 3. ఓడిపోవు. కళా. ౬-౬౬: చూ, వెనుదీయు. 1: 4. జంకు: చూ, సంకోచించు.

అలఁచు, దే. ప్రే: చూ, అలఁగఁజేయు.
అలఁత. దే. వి. 1. వగ: చూ, శోకము. 1-గ; 2. ఏతుపు: చూ, శోకము. 1; 3. అలసట: చూ, శ్రమము. 1.
అలఁతి, దే. వి. 1. క్షుద్రుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2. తేలిక. భార. ఉద్యో.౪-౨౪౬: చూ, లాఘవము; విజ. 3. అల్పము: చూ, స్వల్పము; 4. సన్నము: చూ, సూక్ష్మము. 4.
అలఁతినగవు, దే. వి. చిఱునవ్వు: చూ, హాస్యము. 1.
అలఁది, వై వి. = హరిద్ర. రూ-అళఁది. పచ్చ దనము: చూ, వర్ణము 6-ఉ.
అలఁదు, దే. స. క్రి: చూ, పూయు.
అలఁపురు, దే. వి. 1: చూ, రూ-అలఁదురు; ఆ. క్రి. 2 ఉమ్మ లించు. నిర్వ. ౫-౧౦౧: చూ, స్రుక్కు-. 5.
అలక, సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-అళక, కుబేరుని పట్టణము: చూ, దేశములు. 1-౫; దే. వి. రూ-అలుక. (1): చూ, రోషము; (2) ద్రోహచింత: చూ, విప్రతీసారము; విజ. (3) రూ-అలకన. సన్నము: చూ, స్వ ల్ప ము. 1; అం. 4: చూ, దిక్పాలపట్టణములు.
అలకన, దే. వి. 1. సూక్ష్మత: చూ, సూక్ష్మము. 4; సన్నము. స్వా. ౬-౩౧. (విశేషణమైనప్పుడు సమాసమునందు కడపటి ఆకారమునకు ఇకారమువచ్చెడి)చూ. స్వల్పము. 1.
అలకనంద, సం. వి. ఆ. స్త్రీ. పెండ్లికానిపడుచు: చూ, స్త్రీ 1-ఁ.
అలకప్రియము, నం. వి. అ. పు: చూ, వేగిస*.
అలకము, సం. వి. అ. పు. 1. రూ-అళకము, నెఱికురులు: చూ, వెండ్రుక. 1; 2. నుదురు: చూ, లలాటము; 3. తెల్లజిల్లేడు*: చూ, వికీరణము.
అలకాక్రీడితము, అం: చూ, కరణములు.
అలకి, వై. వి. = అలుకా కుండ: చూ, భాండము. 3.
అలసువ, దే. వి. 1. అలసట: చూ, శ్రమము. 1; 2. పెడ మొగము: చూ, వదనము. 2.
అలక్తకము, సం. వి. అ. పు. రూ-అలక్తము: చూ, లక్క-.
అలక్తము, —పై —
అలక్ష్మణుఁడు, సం. వి. అ. పు. పాండు పృష్ఠుఁడు: చూ, వ్యాధుఁడు. 2.
అలక్ష్మి, సం. వి. ఈ. స్త్రీ. జ్యేష్ఠాదేవి: చూ, పెద్దమ్మ. 1.
అలక్ష్యము, సం. విణ. = అలకన-అలాకు-ఉలకన, తిరస్కారము: చూ, వహేలనము.
అలగర్దము, నం. వి. అ. పు. 1. నీరుకట్టె: చూ, సర్పము. 1-౩౭; 2. నక్షత్రాఁచు: చూ, సర్పము. 1-౨.
అలగర్దము, —పై—
అలఘువు, సం విణ. (ఉ. ఈ. ఉ.) లఘువు కానిది (లఘువు=చులకన).
అలచందలు, వై. వి = అలసాంద్రము. రూ-అలసందియలు*: చూ, రాజమాషము.
అలచు' దే. వి. రూ-అలసు. తిరస్కారము: చూ, వహేలనము.
అలజము, సం. వి. అ. పు: చూ, బెళగువ్వ.
అలజ్జ, సం. వి. ఆ. స్త్రీ: చూ, ద్వాదశావస్థలు.
అలజడి, దే. వి. 1. రూ-అల్లడి. క్లేశము, దుఃఖరూపమగు చింత. లక్ష్మీ. 4. ఆ, 77: చూ, శ్రమము. 1; 2. ఆపద: చూ, విపత్తు; 3. వేదనవలనఁ గలుగు తొందర: చూ, సంభ్రమము. 1; 4: దుఃఖము: చూ, శోకము. 2.
అలజడిదరి, దే. వి. పక్షివిశేషము: చూ, పక్షి.
అలపద్మము, సం. వి. అ. పుం. అభినయ హస్తవిశేషము. అయిపువ్రేళ్ళను కొనలు కూడకుంచునట్లు విల్లువలెవంచి చిటికెనవ్రేలి వెంబడివ్రేళ్ళన్ని యెడముగలుగఁ ద్రిప్పఁబడినది: చూ, వ్యంజికము. 1.
అలపల్లవము, అం. అసంయుతహస్తములు నలువదై దింటిలో నొకటి: చూ, చూ, అసంయుతహస్తములు.
అలపు, దే.వి. రూ-అలపు, అతలకుతలము: చూ, శ్రమము. 1.
అలబిలము, దే. వి. కలకలము, గుంపునఁబుట్టిన పెద్దమోఁత. విజ. 3, ఆ. 142: చూ, స్వరము. 2 (౨౩).
అలబ్ధము, సం. విణ. అందరానిది: అలభ్యము.
అలభ్యము, నం. విణ. —పై.—(లభ్యము=పొందఁదగినది.)
అలమట, దే. వి. 1. చింత, తలపోఁత. భార. ఉద్యో. 2, ఆ. 23: చూ, విప్రతీసారము. 2. మనోవిచారము: చూ, శోకము.
అలమటపడు, ద్వ. అ. క్రి: చూ, స్రుక్కు-. 11.
అలమటించు, దే. అ. క్రి. —పై.—
అలమరించు, దే. అ. క్రి. —పై.—
ఆలమరు, దే. అ. క్రి. —పై.—
అలమారు, వా. వి. గోడబీరువ: చూ, బీరువ.
అలమారుచు, దే. స. క్రి. బండి యెడ్లను మూర్ఛిల్లఁజేయు.
అలము, సం. వి. అ. న. 1. తేలుకొండి*: చూ, వృశ్చికము. 2; 2. తేలుకొండి ముల్లు. రూ-ఆలము-ఆళము; దే. వి. (1). ఆక్రమణము, అఱుము; చూ, పురి, 4; (2) పచ్చి కాయ: చూ, శలాటువు. 2; (3) పిందె, పూపు: చూ, శలాటువు. 2; (4) శాకవిశేషము. (ఆకు, పువ్వు, కాయ, మొదలగునవి) అచ్చ. రా. సుం. కాం. 39: చూ, శాకము. 1; అ. క్రి. (5) కవియు. భార. శాం. 4, ఆ. ౨: చూ, వ్యాపించు; స. క్రి. (6) అలఁదు: చూ, లేపనముచేయు; (7) ఆక్రమించు: చూ, మొగరించు; (8) ఆలింగనము చేయు: చూ, సంశ్లేషించు; (9) ప్రియముతో పుచ్చుకొను. మార్క-. 8, ఆ. 205: చూ, స్వీకరించు. [వ్యాపించు.
అలముకొను, దే. అ. క్రి. కవియు. జై. 7, ఆ 22: చూ,
అలమున్మత్త వచవి కావ్యదూషణోద్భావనేన, న్యా. ఉన్మత్త ప్రలాపములందుఁ గావ్యదూషణములఁ నెత్తిచూపించి యేమి ప్రయోజనము.
అలయించు, దే. ఆ. క్రి. —పై.—
అలయిక, దే. వి. అతలకుతలము: చూ, శ్రమము. 1.
అలయు, దే. అ. క్రి. 1. ఆలస్యము చేయు. ఉ. హరి. 2, ఆ. 91: చూ, వివరించు. 3; 2. నిర్వేదించు. భార. అర 2; అ. 74: చూ, విసుగు. 2. 3. శ్రమపడు: చూ, వేసడు. 2.
అరఁజేయు, దే. ప్రే. ఒప్పునటులఁజేయు: చూ, అలరుచు. రూ-అలర్చు.
అలరాము, దే. ఆ. క్రి. 1. అంగీకరించు: చూ, సమ్మతించు; 2. వెలుఁగు: చూ, హవడిల్లు. 1.

అలరించు, దే. స. క్రి. సంతోషపెట్టు: చూ, సంతోషించు.
అలరింత, దే. వి. నవ్వు: చూ, హాస్యము. 1.
అలరు, దే. వి. 1: చూ, సంతోషము; 2. పువ్వు: చూ, సుమము; 3. శింగారము: చూ, సౌందర్యము; అ. క్రి. 4. అనుమోదించు, ఒప్పు: చూ, సమ్మతించు; 5. విరియు, వికాసముపొందు: చూ, వికసించు; 6: చూ, సంతోషించు.
అలరుఁబోఁడి, దే. వి. (అలరు+బోఁడి.) 1. పుష్పమువలె మనోజ్ఞురాలయిన ఆఁడుది: చూ, స్త్రీ; 1-ఎం; ఆఁడుది: చూ, స్త్రీ. 1.
అలరుచు, దే. క్రియ: చూ, రూ-అలర్చు. అలరఁజేయు. విజ.1, ఆ. 177. (అలరిచి=చేసి.)
అలరుపాయము, వా. వి: చూ, శైశవము.
అలరువిలుకాఁడు, దే. వి. రూ-అలరువిల్కాఁడు: చూ, మన్మథుఁడు.
అలరువిలుతుఁడు, దే. వి. —పై.—(రూ-అలరు విల్తుఁడు.)
అలర్కము, సం. వి. అ. పుం. 1. ప్రతాపసము, తెల్లజిల్లేడు*: చూ, వికీరణము; 2. ముద్దయుచ్చింత*: చూ, ఇండ.5; 3. మందుచే వెట్టెత్తినకుక్క, రోగముచే వెట్టెత్తినకుక్క: చూ, ఖనకము. 1-3.
అలర్కుఁడు, సం. వి. అ. పుం. అలర్కుఁడను రాజు: చూ, రాజు. 1-ఎం.
అలవ, దే. వి. 1. గుంజలు నాటి కమ్ములలోనగువాని వద్ద ముగాఁ జొప్పించిన వెలుఁగు. రా, వి. 3, ఆ. 81: చూ, ప్రాచీనము. 1; 2. గోడ: చూ, మఱుఁగుగోడ. 1-3.
అలవడు, ద్వ. అ. క్రి. (అలవు+పడు.) 1. అభ్యాసపడు: చూ, వాడుకవడు; 2. యుక్తమగు, తగు: చూ, నరిపడు 2; 3. ఈడేఱు. భార. ఆర. 7. ఆ. 464: చూ, సిద్ధించు; 4. ఆధీనమగు: చూ, లోఁబడు.
అలవడుట, ద్వ. వి. రూ-అలవాటు 1. అభ్యాసము: చూ, స్వభావము; విజ. 2. ఆయత్తమైనది: చూ, సిద్ధము. 2
అలవణము, పం. వి. అ. న. ఉప్పిడి: చూ, చప్పిడి.
అలవరి, దే. వి. రూ-అఱవరి. అలంగము: చూ, వప్రము. 2.
అలవరించు, ద్వ క్రియ. రూ-అల్వరించు, 1. అభ్యసించు: చూ, వాడుకపడు; 2. అలంకరించు: చూ, శింగారించు; 3. తాలుచు; జై. 8, ఆ. 120: చూ, వహించు; 4. దిద్దు: చూ, సవరణించు; 5 సిద్ధపఱచు. ఉ, హరి. 1, ఆ. 115: చూ, పమకట్టు. 3; 6. స్వాధీనముచేయు. భార. ఉద్యో 1, ఆ. 12: చూ, వశపఱచు. (అలవడుధాతువు).
అలవఱచు, ద్వ. క్రియ: చూ, రూ-అలవఱుచు. [వడు.
అలవఱుచు, ద్వ. క్రియ. రూ-అలవర్చు. అభ్యసించు: చూ, వాడు
అలవాటు: చూ, అలవడుట.
అలవాటు చేయు, దె. క్రియ: చూ, అలవఱుచు.
అలవి, దే. వి. 1. పరిమాణము, కొలఁది: చూ, పరిమితి; విజ. 2. వశము. భార. ఆ. 7, అర. 212: చూ, శక్యము.
అలవు, దే. వి. 1. అలపు. జై. 8, ఆ 71: చూ, శ్రమము 1; 2. బలిమి. వి, పు. 7, ఆ. 209: చూ, శక్తి. 1; 3. పరిశ్రమము, నిక్కిలి అలపు. మార్క. 3, ఆ. 318: చూ, హొంత.
అలవోక, ద్వ. వి. (అల్ల+పోక.) 1. ఉబలాటము: చూ, తహతహ; 2. క్రీడ: చూ, విలాసము. 1; 3. తిరస్కారము: చూ, పరిహాసము; 4. చిట్టకము. కాశీ. 6, ఆ. 96: చూ, విలాసము. 2; 5. అసడ్డ: చూ, సయాట. 4; 6. ఇచ్ఛ చొప్పున. కళా. 5, ఆ. 40: చూ, యథేచ్ఛము.
అలసంయము, వై. వి. బ: చూ, రూ-అలచందలు.
అలప, సం వి. ఆ. స్త్రీ: చూ, అల్లాఁడుతీఁగె*.
అలసగతి, అం. ఒకానొక వృత్తము. ఒక్కొక్క పాదమునందు న, స, న, భ, య గణములుగలిగి పదింటయతిగల పదునేనవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. "కరుణఁ గమమా విబుధ-కల్పకమురారీ,": చూ, వృత్తము. 1.
అలసట, దే. వి. ఆయాసము: చూ, శ్రమము. 1.
అలసటపెట్టు, దే. స. క్రి: చూ, శ్రమపెట్టు.
అలసత, వై. వి. = అలస్యమ్: చూ, విలంబము. 1.
అలసము, నం. వి. అ. పుం. ఒకచెట్టు: చూ, వృక్షము; 2. పాదరోగము: చూ, బోదకాలు; విజ. 3. మాలుగుబోతు: చూ, సోమరి; 4. = అర్ల: చూ, అలసత.
అలసాంద్రము, సం. వి. అ. పుం. =: చూ, అలచందలు.
అలసు, దే. వి: చూ, రూ-అలచు.
అలసుఁడు, నం. విజ. మాలుగుఁబోతు: చూ, సోమరి.
అలసురాలు, వా.వి.1. బద్ధకముగల ఆఁడుది:చూ, స్త్రీ.1-ఎంగ; 2. అలసురాలు అలసానియై అదియింటిపేరై "అలసాని" వారైరి వాఁలోనివాఁడు "అలసానిపెద్దన్న"(అనికొందఱు)
అలా, వై. అవ్యా = హళా. పంబోధనార్థకము. రూ-అల. చూ, సంబోధన ఎ.
అలాకు, వై. వి. 1. = అలక్ష్యమ్. తిరస్కారము: చూ, పరిహాసము. 1; దే. వి. 2. పడిలో యెనిమిదవవంతు. 1/8 (పడి=ఎనిమిది అళాకులు.) రూ-అళాకు.
అలాగు, దే. అవ్య. ఆప్రకారము. రూ-ఆలాగు: చూ, తథా 2.
అలాతకము, అం: చూ, ఆకాశమండలములు.
అలాతచక్రన్యాయము, న్యా. కొఱవిదయ్యమనుటయే గాని చూచినవారు లేరనురీతి.
అలాతము, సం. వి. అ. వ. కొఱవి: చూ, వహ్ని. 1-గళ.
అలాబువు, సం. వి. ఉ, ఊ. స్త్రీ. రూ-ఆలాబువు. ఆనబ*: చూ, సొఱ.
అలాబూపాషాణన్యాయము, న్యా. రాతిలోఁబుట్టిన ఆనబకాయ రాతినెటీయ యెట్లుండునో అట్లే పెరుఁగునమరీతి.
అలాయిదా, వా. వి ప్రత్యేకము.
అలారము, వా. వి. లేపెడుగడియారపుధ్వని.
అలింజరము, సం. వి. అ. న: చూ, రూ-అలంజిరము.
అలిందము, సం. వి. అ. పుం. ఇంటిచోపా, తాళ్వారము, తావారము: చూ, సదనము. 1. గఅ-(3)
అలికము, సం. వి. అ. న. రూ-అలీకము-ఆళికము-ఆళీకము: చూ, లలాటము.
అలికిడి, దే. వి. ధ్వ. ని. రూ-అలుకుడు: చూ, స్వరము. 2.
అలికులసంకుల, సం. వి. ఆ. స్త్రీ. నవమాలిక*: చూ, విరజాజి.
అలిగర్దము, సం. వి. అ. పు: చూ, రూ-అలగర్దము.

అలిది, వై. వి. రూ-అళిది=హళిది. 1. హరిద్రా. పచ్చఁదనము: చూ, వర్ణము. 6-ఒ; 2. తెల్లతెగడ*: చూ, పర్వానుభూతి. 1.

అలిపిరి, వై. వి. = అల్పః. రూ-అల్పిరి. అల్పశరీరము గల వాఁడు: చూ, పృశ్ని. 3.

అలిపిరిది, దే. వి. సన్ననూలు వడుకుసాధనము.

అలిప్రియము, సం. వి. అ. న. ఎఱ్ఱఁగలువ*: చూ, సహస్ర పత్రము. 1-౧౨-(౧).

అలిముకము, సం. వి. అ. పుం. 1. కప్ప: చూ, హరి. 14; 2. కోయిల: చూ, సాఁకుకుపులుంగు; 3. ఇప్ప*: చూ, మధూకము; 4. తామరదుద్దులోనగువానిచుట్టు నుండునది, కింజల్కము: చూ, సహస్రపత్రము. 1-౧౦-(౨).

అలివేణి, సం. వి. ఈ. స్త్రీ. 1. తుమ్మెదవంటి వెండ్రుకలుగల యాఁడుది: చూ, స్త్ర 2-౧౨౦; 2. ఆఁడుది: చూ, స్త్రీ. 1.

అలీకము, సం. వి. అ. న: చూ, రూ-అలికము.

అలుక, దే. వి. రూ-అలక-అల్క. 1. కోవము: చూ, రోషము: 2. ద్రోహచింత: చూ, విప్రతీసారము.

అలుపు, దే. వి. రూ-అల్క. 1. వెఱపు. రూ-అఱుకు-అఱ్ఱు: చూ, సాధ్వసము; 2. ఉపలేపక ద్రవ్యము; అ క్రి. 3. బెదరు: చూ, స్రుక్క. 6; స. క్రి. 4. ఇల్లలోనగువాని నలుకు. రూ-అల్క.

అలుకుగుడ్డ, వా. వి: చూ, అలుకుఁజుట్ట.

అలుకుఁజుట్ట, దే వి. (అలుకు+చుట్ట.) అలికెడు ప్రాఁత గుడ్డలోనగునది: చూ, వస్త్రము. 1-౫౨.

లలుకుట, దే. పి. ఉపలేపనము: చూ, మెత్తు. 1.

అలుకుడు, దే. వి: చూ, అలికిడి.

అలుకువ, దే. వి. కోపము. చంద్రా. 4, ఆ. 180: చూ, రోషము.

అలుగ, దే. వి. జలనిర్గమస్థలము. రూ-అలుగు-అలుపు-అల్గు: చూ, వాహనము. 2

అలుగు, దే వి. రూ-అల్గు. 1. —పై.—; 2. బాణ షముఖికి: చూ, బాణము. 1; 3. కత్తి: చూ, రిష్టి. 2.

అలుగు, దే. అ. క్రి. రూ-అలుపు-అల్గు. కోపముచేయు: చూ, రోషించు; 2. ద్రోహము తలఁచు మార్క. 8, ఆ. 23: చూ, వంచింపఁబడు.

అలుగురాజినములు, ద్వ. వి. బ. ఒకరకమువస్త్రు:- చూ, ధాన్యము.

అలుగుల, దే. వి. రూ-అలుగులము. 1. ఒరయిక: చూ, సమ్మర్దము; 2. బాధ: చూ, శోకము. 1.

అలుగులపడు, ద్వ. అ. క్రి. (అలుగులము+పడు.) 1. నలఁగుడువడు. ఉ, హరి. 3. ఆ. 27: చూ, పీడితమగు; 2. శ్రమపడు. నిర్వ. 10, ఆ. 79: చూ, వేసరు. 2.

అలుగులము, దే. వి: చూ, రూ-అలుగుల. 1-2.

అలుగుడ్డ, వా. వి; చూ, అలుకుఁజుట్ట.

అలుచు, వై. వి. = అలసః. మందుఁడు: భార. విరా. 3. ఆ. 107: చూ, సోమరి.

అలుపము, వై. విణ: 1.=అల్పమ్. అల్పము, మిక్కిలి కొంచెమైనది. భార. ఉద్యో. 3. ఆ. 117: చూ, స్వల్పము; 2. = అల్పమ్. అల్పము. తంతువు, సన్నవి నూలుపోఁగు: చూ, సూత్రము. 1.

అలుపు, దే. స. క్రి. ఒప్పు: చూ, సమ్మతించు.

అలుము, దే. వి. పైరులోని కసవులోనగునది: చూ, కలుపు.

అలువు, దే. వి. 1: చూ, రూ-అలుగ; అ. క్రి. 2. కోపము చేయు. రూ-అలుగు: చూ, రోషించు; 3. ద్రోహముతలఁచు: చూ, రూ-అలుగు. 2.

అల్క, దే. వి. రూ-అలక. 1. కోపము: చూ, రోషము; 2. ద్రోహచింత: చూ, విప్రతీసారము.

అల్కు: చూ, రూ-అలుకు.

అల్కుగుడ్డ, తా. వి: చూ, అలుకుఁజుట్ట.

అల్కుడు, దే. వి. ధ్వని: చూ, రూ-అలుకుడు.

అల్లోజా, వా. వి. రూ-అల్లోజా: పిల్లనగ్రోవి: చూ, వీణ. 1-౫౬.

అల్గు, దే. వి: చూ, రూ-అలుగు 1. 2. 3; అ. క్రి. రూ-అలుగు. 4. కోపముచేయు: చూ, రోషించు; 5. ద్రోహము తలఁచు: చూ, రూ-అలుగు. 2.

అల్లోజా, వా. వి: చూ, అల్లోజా.

అల్లడి, దే వి: చూ, రూ-అలజడి.

అల్పంపచుఁడు, సం. విణ. మిక్కిలి పిసినిగొట్టు: చూ, లోభి.

అల్పతనువు, సం. వి. ఉ. పుం. 1. అల్పశరీరముగలవాఁడు: చూ, పృశ్ని. 3; 2. చెంచువాఁడు: చూ, వ్యాధుఁడు. 1.

అల్పతనొందు, మి. స. క్రి. తక్కువగు: చూ, తగ్గించు.

అల్పనిద్ర, అం. ఉత్తమ స్త్రీపురుషలక్షణము (పిలువఁగానే పలికెడు నిద్దుర, కొద్దినిద్దుర.): చూ, లక్షణము. 1-౮.

అల్పభోజనము, అం. వి. ఉత్తమ నారీలక్షణము (కొద్దిగా తినుట.): చూ, లక్షణము. 1-౭.

అల్పమారిషము, సం. వి. అ. పుం. చిట్టికూర*: చూ, భండీరము. 2.

అల్పము, సం. విణ.=: చూ, అలుపము. 1. 2; అం. 3. ఒక అలంకారము. సూక్ష్మోధేయముకంటె ఘనాధారసూక్ష్మత. ఉదా —"నీ యుంగరము కంకణ మగుచున్నది.": చూ, అలంకారము. 3.

అల్పవిద్యామహాగర్వః, లో. కొద్ది విద్యగలవాఁడు గర్వియగును.

అల్పశత్రువు, సం. వి. ఉ. పుం. కంటకుఁడు, క్షుద్రశత్రువు: చూ, శత్రువు. 1.

అల్పశము, సం. సాంతావ్యయము. కొంచెము కొంచెము: చూ, స్వల్పము. 1-౨.

అల్పశార్దూలము, సం. వి. అ. పుం. ఒకరకము చిఱుతపులి: చూ, శార్దూలము. 1-౩.

అల్పసరము, సం. వి. స్. న. గుఱ్ఱము నడుము. కశ్యము: చూ, హయము. 1-౫౩.

అల్పసరస్సు, సం. వి. స్. న. నీళ్ళుగల చిన్నపల్లము: సరస్సు. 1-౧౪.

అల్పస్తూణ, సం. వి. ఆ. స్త్రీ. చోపాస్తం స్తంభము. 1-౧.

అల్పహర్మ్యము, సం. వి: అ. న: చూ, సదనము. 1. ౨-(౫.)

ఆల్పాక్కర, అం. ఒకవృత్తము. ఉ.—ఇంద్రగణములు రెండు, చంద్రగణము ఒకటి. చంద్రగణము మొదటియక్షరము యతి; "విరమంబు రెంటిపై-విస్తరిల్ల, సురపులిద్దఱునొక్క-సోముఁడురా, జరణ మీమూటిచే - సాగియెప్ప, హరిప పర్యంకయ-ల్పాక్కరంబు.": చూ, వృత్తము. 1.

ఆల్పాయువు, పం. వి. ప్. న. పొట్టలు: చూ, మేషము. 1.

అల్పారంభక్షేమకరః, న్యా. పెద్దయెత్తునఁ గార్యమారంభింపక యలఁతిగాఁ బూనుట మేలు.

అల్పాస్థి, సం. వి. న్. న. ఖర్జూర విశేషము*: చూ, మధు ఖర్జూరిక.

అల్పిష్ఠము, సం. విణ. మిక్కిలికొద్ది: చూ, స్వల్పము.

అల్పీయము, పం. విణ. —పై.—

అల్పుఁడు, సం. విణ: చూ, హీనుఁడు.

అల్ల, దే. విణ. రూ-అల. 1. ప్రసిద్ధిని తెలుపును: చూ, పొల; పై. వి. 2.=అలసమ్. మందము: చూ, విలంబము. 1.

అల్లకము, దే. వి: 1. గోఁచి: చూ, బొట్టము; 2. అల్లికఅల్లుట.

అల్లకల్లోలము, దే. విణ. తాఱుమాఱు: చూ, వ్యత్యయము.

అల్లట, దే. వి. 1. వగ: చూ, శోకము; 2. కష్టము, ఇడుమ: చూ, శోకము.

అల్లటపెట్టు, దే. స. క్రి. (అల్లాటము + పెట్టు) శ్రమపఱచు: చూ, శ్రమపెట్టు.

అల్లఁదనము, దే. వి. అందము: చూ, సౌందర్యము.

అల్లదిగొ, దే. అవ్య. పరిదృశ్యమానమగు దానిఁజూచుట. (రూ-అల్లదిగో.)

అల్లదిగో, దే. అవ్య.— పై.—

అల్లదె, దే. అవ్య. —పై.— (రూ-అల్లదే.)

అల్లదే, దే. అవ్య. —పై.—

అల్లన, పై. వి, తిన్నన: చూ, మెల్లన.

అల్లనల్లన, దే. విణ. (అల్లన + అల్లన.) మెల్లమెల్లఁగా రూ-అల్లలల్లన.

అల్లము, పై. వి. = ఓల్లః. ఆర్ద్రకము*: చూ, శృంగబేరము.

అల్లరి, దే. వి. 1. దోషముయొక్క ప్రకటనము: చూ, రద్దు. 2; విణ. 2. దోషమువలన ప్రకటితమయినది: చూ, రద్దు. 2

అల్లరిచేయు, దే స. క్రి. దోషముయొక్క ప్రకటనము గావించు: అగడుచేయు.

అల్లలనాడు, ద్వ. అ. క్రి. (అల్లన + అల్లన + ఆడు.) రూ-అల్లలాడు-అల్లల్లాడు. కదలు. స్వా. 2, అ29: చూ, సలించు.

అల్లల్లన, దే. విణ. (అల్లన + అల్లన): రూ-అల్లనల్లన.

అల్లాటప్పాలు, వా. వి. బ. విజములేనిపలుకులు. (డచ్చీలు.)

అల్లాడు, ద్వ. అ. క్రి (అల్ల + ఆడు.) 1. అల్లలనాడు. భార. ఆది. 6, ఆ. 14: చూ, సలించు; 2. తిరుగు: చూ, తిరుగఁబడు. 2.

ఁచు, ద్వ. ప్రే. రూ-అల్లార్చు. అల్లాడఁజేయు.

ద్వ. వి. అవయవముల కదలిక.రూ-అల్లార్పు: పము. 4.

ద్వ. విణ. (అల్ల + ఆరు + బెల్లము.) మిక్కిలి . 6, ఆ. 197: చూ, స్నేహము. 1.

. విణ. (అల్ల + ఆరు + ముద్దు)1.మిక్కిలి మనోజ్ఞము. వసు. 3, ఆ. 33: చూ, సౌందర్యము; 2. జన సమ్మతి: చూ, సమ్మతి. 1.

అల్లార్చు, ద్వ. ప్రే: చూ, రూ-అల్లారుచు.

అల్లి, దే. వి. 1. ఉత్పలభేదము, కలువవంటి యొకానొక జల పుష్పము: చూ, సహస్రపత్రము 1-ఁ౨-(౨); 2. అల్లిక: చూ, వ్యూతి; 3. బాలక్రీడా విశేషము: చూ, బాలక్రీడ; 4. పచ్చిగా నుండునపుడె మంటవేయుట కుపయుక్తమైన యొకచెట్టు: చూ, వృక్షము.

అల్లిక, దే. వి. నేఁత: చూ, వ్యూతి.

అల్లికజడ, ద్వ. వి. కకుప్పు: చూ, వేనలి. 1.

అల్లికబిల్లిక, దే. వి. రూ-అల్లిబిల్లి: చూ, పెనకువ; 2. మైత్రి, అంటు: చూ, స్నేహము. 1.

అల్లికాయ, దే. వి. అల్లిదుంప*: చూ, సహస్రపత్రము. 1-ఁ.

అల్లిగాలి, దే. వి. చలిగాలి: చూ, వాయువు. 1-ఁ౪.

అల్లితీఁగె, దే. వి. అల్లిదుంపను బుట్టిన లత.

అల్లితెమ్మెర, ద్వ. వి: చూ, అల్లిగాలి.

అల్లిదుంప, ద్వ. వి: చూ, అల్లికాయ*.

అల్లిపువ్వు, ద్వ. వి. కాకికలువ: చూ, సహస్రపత్రము 1-ఁ౨-(౨).

అల్లిబిల్లి, దే. వి: చూ, రూ-అల్లికబిల్లిక.

అల్లిబిల్లికొను, దే. అ. క్రి. పెనఁగొను. స్వా. 2, ఆ. 2: చూ, వెంటిగొను.

అల్లిమత్తు, దే. వి: చూ, కాయమానములు.

అల్లియ, దే. వి. రూ-అల్లె. వింటినారి; చూ, స్థావరము. 1.

అల్లియము, దే. వి. రూ-అల్లెము. పెండ్లి అయిన తోడనే యల్లునిఁ బిలిచి యత్తవారింటఁబెట్టెడువిందు, మనుగుడుపు: చూ, విందు. 2.

అల్లీలు, ఆం: చూ, పాదక్రియలు.

అల్లు, దే. అ. క్రి. తీఁగెప్రాఁకు, ఎక్కు: చూ, ప్రాఁకు. 3; స. క్రి. 2. అల్లికవేయు.

అల్లుఁడు, దే. వి. (అల్లు + వాఁడు.) రూ-అల్లువాఁడు. 1. కూఁతురు మగఁడు: చూ. జామాత; 2. తనతోఁబుట్టువు కొడుకు: చూ, మేనల్లుఁడు. 1; 3. తనభార్యతోడఁబుట్టినవానికొడుకు: చూ, మేనల్లుఁడు. 2; వా. 4, పదియవగ్రహము.

అల్లుఁడుకొమాళ్ళు, ద్వ. వి. బ. (అల్లుఁడు + కొమారుఁడు.) కొంచెము ఇంచుమించుగా దొరతో సమానమైన వేషమును భోజనమును గలిగి దొరకు అంగరక్షకుఁడుగా నుండువాఁడు.

అల్లుడు, దే. వి. నేఁత: చూ, వ్యూతి.

అల్లుడుతీఁగె, దే. వి: చూ, అలస*.

అల్లుడుబచ్చలి, ద్వ. వి. రూ-అల్లుబచ్చలి. తీఁగ బచ్చలి*: చూ, బచ్చలి. 1.

అల్లుబచ్చలి, ద్వ. వి. —పై.—

అల్లువాఁడు. దే. వి: చూ, రూ-అల్లుఁడు.

అల్లెలె, దే. వి: చూ, రూ-అల్లియ.

అల్లెలెదము, దే. వి. ఒకానొకచేప: చూ, మత్స్యము. 1-౬౫.

అల్లెలెదమ్ము, దే. వి. —పై.—

అల్లెలెము, దే. వి: చూ, రూ-అల్లియము.

అల్లోనేరెడు, దే.వి. రూ-అల్లానేరేడు-అల్లోనేరెడు-అల్లోనేరేడు

1. రాజజంబువు*: చూ, సురభిపత్రకః; 2. జంబుపు*: చూ, సురభిపత్ర. 1-ం; బ. 3. సంగీతవిశేషము: చూ, స్వరము. 2-ంఽ-(ం); 4: చూ, బాలికాక్రీడ.

అల్లోనేరెడు, దే. వి. —పై.—

అల్లోనేరెడు, దే. వి. —పై.—

అల్లోనేరేడు, దే. వి. —పై.— (సంగీత విశేషమునకు.— పాంచా. 4. ఆ. 24.

అవ, సం. ఉ. 1. చెడ్డఅనునర్థమును తెలుపునది. ఉదా. అవగుణము-అవమానము. మొ. (ఆధారము, తెలివి, భేదము, వ్యాపించుట, పరిశుద్ధి, ఇంచుక, తిరస్కారము ఈయర ములయందుపయోగించును.); 1. అవచ్ఛిన్నము = ఇచట "అవ" అనునది నిరర్థకమైనది; 2. అవజ్ఞ=ఇచట ధాత్వర్థ మును అవమానమను నర్థమునకు మార్చినది; 3. అవ తంసము=ఇచట ధాత్వర్థమును కర్ణభూషణమను నర్థమునకు మార్చినది; 4. అవతమసము=ఇచట తమశబ్దముతో సమ సించి గాఢమను నర్థముకలదియైనది; 5. అవతరణము= ఇచట ధాతువును దిగుట అనునర్థమునకు మార్చినది. సం. అవ్య. 2. ఉద్దేశింపఁ దగినది: చూ, విషయము. 4; 3. కాపాడుట: చూ, రక్షణము; 4. దానికి వ్యత్యయము; 5. దుర్మార్గుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 6. సప్తమీ పంచమీ ప్రథమావిభక్తులయర్థముగల క్రింది ది గ్దే శ కా ల ము లు (అవః); వై. వి. (1). = అమ్మా. జననీజనకులతల్లిఁ (జననితల్లి = అమ్మమ్మ, జనకునితల్లి = నాయనమ్మ): చూ, ముత్తవ్వ; (2).=అమ్మా. తల్లి: చూ, మాత. 1; (3).=అమ్మా. పూజ్య స్త్రీ: చూ, స్త్రీ. (రూ-అవ్వ.); పా. 4. సంఖ్యాపూర ణార్థక విశేషంబునందలి "అవ" కు "అగు" నగు ఉదా:- ఏడవపర్వము=ఏడగుపర్వము.

అవంటక, సం. వి. ఆ. స్త్రీ. వింటినారి: చూ, స్థావరము. 1.

అవంతి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఉజ్జయిని యనుపట్టణము, విక్రమార్కుఁడేలిన పట్టణము: చూ, దేశము; 2. అగ్రజ, అప్ప: చూ, జ్యేష్ఠ. 4; అం. 3: చూ, పుణ్యనగరములు; 4: చూ, దేశము.

అవంతికము, సం. వి. అ. పుం. వానెనకుము, ఉదపక్వ మను భక్ష్యము: చూ, భక్ష్యము. 1-ఴ.

అవంతీసోమము, సం. వి. అ. వ. బియ్యపుఁబిండిగు: చూ, ఋక్తము. 1.

అవంధ్య, సం. విణ. గొడ్డువోక ఫలించెడు స్త్రీఁకు: చూ, పండ్లస్త్రీఁకు.

అవకటము, సం. విణ. 1.=అవగడము, ఆగడము. విరుద్ధము, తప్పు: చూ, నేరము; 2. విరోధముగలది: చూ, విరోధము. 1.

అవకరము, సం. వి. అ. పుం. (1)పొరకతోఁజమ్మిచేర్చి కసవు కుప్ప: చూ, పెంట. 1; 2. స్త్రీ పురుషులగుహ్యప్రదేశము: చూ, భగము. 12; 3. కుండయడుగుననుండు అంటు: చూ, అవస్కరము.

అవకర్షణము, సం. వి. అ. వ. అవకృష్టము, వెడలించుట: చూ. వెడలఁబాటు.

అవకలివడిసీసము, అం. ఒకానొకసీసవృత్తము: చూ, వృత్తము. 1. (చూ, అప్ప, 4, అ. 342.)

అవకాశము, సం. వి. అ. పుం. 1. తెఱపి: చూ, సందు. 6. విణ. 2. మఱుఁగులేనిది: చూ, తెఱపి. 3; పా. 3. భా॥;

అవకీర్ణము, సం. విణ. చల్లఁబడినది: చూ, ఉక్షితము.

అవకీర్ణి, సం. విణ. పరస్త్రీగమనాదులచేత నశించిన బ్రహ్మ చర్యాదివ్రతముగలవాఁడు: చూ, నష్టవ్రతుఁడు.

అవకీర్యకము, సం. వి. అ. పుం. కానుగు, చీఁకటిమ్రాను. (అనికొందఱు)*: చూ, శాదఘ్నము.

అవకుంఠనము, సం. వి. అ. న. వ్యాపించుట: చూ, వ్యాపనము.

అవకుంఠితము, సం. విణ. చుట్టఁబడినది: చూ, వేష్టితము.

అవకుధారిక, సం. వి. ఆ. స్త్రీ. 1. గగురుపాటు: చూ, రోమాంచము; 2. సిగ్గు, వెఱపు మొదలగు వానిచేఁబుట్టిన వికారమును దోఁచుట.

అవకృష్ట, సం వి. ఆ. స్త్రీ. ఒకానొక నాటకాంగము: చూ, నాటకము. 1.

అవకృష్టము, సం. విణ: చూ, అవకర్షణము.

అవకేశి, సం. విణ. (గొడ్డుపోయినది.) చెట్టు: చూ, వృక్షము.

అవక్రయము, సం. వి. అ. పుం. 1. జీతము: చూ, వేతనము. 1; 2. వెల: చూ, విలువ.

అవక్షేపణము, సం. వి. అ. పుం. తప్పుపెట్టి క్రోయుట: అవ [క్షేపము.

అవక్షేపము, సం. వి. అ. పుం. —పై.—

అవక్షోణిక, సం. వి. ఆ. స్త్రీ. వల్ల, గుఱ్ఱమునోటి కళ్లెమునకు తగిలించెడు వగ్గము: చూ, వాగె.

అవగండము, సం. వి. అ. పుం. యువగండము, బొటిమ: చూ, మొటిమ. 1.

అవగడము, వై. వి, విణ=అవకటః: చూ, అవకటము. 1, 2.

అవగణన, సం. వి.ఆ.స్త్రీ. తిరస్కారము: చూ, వహేలనము.

అవగణితము, సం. విణ. తిరస్కరింపఁబడినది: చూ, నెగ్గింపు

అవగణితుఁడు, సం. విణ. తిరస్కరింపబడినవాడు: చూ, వహేలనుఁడు.

అవగతము, సం. విణ. 1. తెలియఁబడినది: చూ, విదితము. 1; 2. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1.

అవగతి, సం. వి. ఇ. స్త్రీ. మోక్షవిషయికజ్ఞానము: చూ, హ్యాల్లేఖము. 1.

అవగాధము, సం. వి. అ. పుం. ఉదయమున చేయు స్నానము: చూ, వేకువతానము. (చూ, స్నానము. 1-ఴ.)

అవగాహనము, సం. వి. అ. పు. పుం. 1:=ఆకళింత: చూ, ఆకళింపు; 2. తానము: చూ, స్నానము. 1.

అవగాహము, —పై.—

అవగాహించు, సం. అ. క్రి. 1. స్నానముచేయు: చూ, నీళ్లాడు. 2; స. క్రి. 2. అవగాహనముచేసికొను: చూ, ఆకళించు.

అవగీతము, సం. వి. అ. న. 1. ప్రసిద్ధమైననింద: చూ, వెగ్గింపు; 2. కయ్యము: చూ, యుద్ధము; విణ. 3. దూఱఁబడినది: చూ, అవధ్వస్తము; 4. చెప్పఁబడినది: చూ, శబ్దము. 2; 5.పలుమాఱు చూడఁబడినది; 6. వాదములేనిది.

అవగీతుఁడు, సం. విణ. 1. వంగినవాఁడు; 2. ప్రసిద్ధుఁడైన నిందితుఁడు: చూ, వెలివాఁడు. 1; 3. పలుమాఱు చూడఁబడనివాఁడు.

అవగీర్ణము, సం. విణ. పొగడఁబడినది: చూ, స్తోత్రము. 1.ఴ.

అవగుంఠనము, సం. వి. అ. న. మఱుఁగు: చూ, వ్యవధానము. 3.
అవగుణము, సం. వి.అ.వుం. చెడుతలఁపు: చూ, వ్యళీకము 2.
అవగ్రహణము, సం. వి. అ. న. 1: చూ, వ్యవధానము. 3; 2: చూ, అవగణన.
అవగ్రహము, సం. వి. అ. పుం. 1. ఏనుఁగు నొసలు: చూ, హస్తి; 1-ఐ-(౫). 2. రూ-అవగ్రాహము. అనావృష్టి:చూ, వఱపు; 3. అడ్డపాటు: చూ, వ్యవధానము. 3; 4. స్వాతంత్ర్యములేమి: చూ, అస్వతంత్రము.
అవగ్రాహము, సం. వి. అ. పుం. రూ-అవగ్రహము: చూ, వఱపు.
అవఘట్టము, సం. వి. అ. పుం. గర్తము, పల్లము: చూ, రంధ్రము. 1.
అవఘళము, దే. వి. 1. చుట్టుట. పాండు. 1. ఆ. 117: చూ, వ్యాపనము; 2. బలిమి: చూ, శక్తి. 1; విణ. 3. అధికమైనది: చూ, హేరాళము. 1-ఉ.
అవఘళించు, దే. అ. క్రి. 1. కలియు. కాశీ. 1, ఆ. 45:చూ, వ్యాపించు; 2. తుల్యమగు, జోడుపడు. కాశీ. 2, ఆ. 47: చూ, సరిపోవు. 1; స. క్రి. 3. అతిక్రమించు, మీఱు. స్వా. 3, ఆ. 19: చూ, దాఁటు. 8.
అవఘళుఁడు, దే. వి. వ్యాపించువాఁడు: చూ, వ్యాపకుఁడు.
అవచక్రము, నం. వి. అ. పుం. ఒకానొక పిట్ట: చూ, వఱి.
అవచూడము, సం. వి. అ. పుం. 1. పెకెక్కపు గుడ్డ యొక్క క్రిందికొనకుచ్చు: చూ, జల్లి. 6; 2. పిల్లజుట్టు:చూ,నిక. 4.
అవచూర్ణనము, సం. వి. అ. న. పొడిచేయుట: చూ,సుమము.
అవచూర్ణితము, సం. విణ. పొడిచేయఁబడినది: చూ, అవధ్వస్తము.
అవచూర్ణితుఁడు, సం. విణ. పరులచేత నిందింపఁబడ్డవాఁడు: చూ, అపధ్వస్తుఁడు. 2.
అవచూలకము, నం. వి. అ. వుం. రూ-అవచ్ఛాలకము:— అవచ్ఛాలకము. 1. వింజామరము, వట్రువ విసనకఱ్ఱ: చూ, సురఁటి; 1. జెండాను వ్రేలాడుకుచ్చు: చూ, సురఁటి.
అవచూఁము, సం. వి. అ. పు. గడ్డము మీసముల వెండ్రుకలు: చూ, వెండ్రుక. 1.
అవచ్ఛదము, సం. వి. అ. పుం. రూ.అవచ్ఛాదము, మఱుఁగు: చూ, వ్యవధానము. 3.
అవచ్ఛాదము, నం. వి. అ. వుం.—వై.—
అవచ్ఛాలకము, నం. వి. అ. పుం: చూ, రూ-అవచూలకము.
అవచ్ఛిత్తము, సం. వి. అ. పుం. —వై.—
అవచ్ఛేదము, వం. వి. అ. వుం. 1. వంతు: చూ, భాగము. 1; 1. భేదము: చూ, వేఱుపాటు. 1.
అవచాటము, వై. క్రి. విణ. అకస్మాత్తు: చూ, డబ్బాటు.
అవజ్ఞ, సం వి. అ. స్త్రీ. తిరస్కారము: చూ, వహేళనము; 1. ఒకానొక అలంకారము. (అధికాశ్రయమున్నియు ఫలసిద్ధిలేకుండుట) "ఉ. బ్రహ్మవాహనమయ్యు హంస తామరతూండ్లే తినును": చూ. అలంకారము. 3.
అవజ్ఞాతము, సం. విణ. అశుభమైనది: చూ, ఓగు. 1.
అవజ్ఞుఁడు, సం. విణ. తిరస్కరింపఁబడినవాఁడు: చూ, వహేళనుఁడు.
అవటము, సం. వి. అ. వుం. 1. బిలము, బొక్క: చూ, రంధ్రము. 1; 1. గరమ్ము, వల్లము: చూ, రంధ్రము. 1; 3. కూపము, యి: చూనూ,సరస్సు. 1-ంఒ; 4. వఱిపిల్ల: చూ, వఱి; 5. నింబము*: చూ, వేము; 6. నీరుల్లి*: చూ, సుకందకము. 1; విణ. 7. మోసమునఁ బ్రదుకునది.
అవటీట, సం. వి. అ. వ్య. చప్పుటముక్కు: చూ, నతనాసిక.
అవటీటము, సం. వి. అ. న. 1. —వై.—; విణ. 1. చప్పుటముక్కుగలది.
అవటువు, సం. వి. ఉ. వుం, స్త్రీ. 1. కృకాటిక, పెడతల (పెడతలయందలి ముచ్చిలిగుంట అనికొందఱు.): చూ, శిరము. 1; వి. ఉ. వుం. 1. అల్పుఁడు: చూ, హీనుఁడు; 3. నూయి: చూ, సరస్సు. 1-ంఒ;గర్తము, పల్లము: చూ, రంధ్రము. 1.
అవడు, దే. వి: చూ, అపదూఱు.
అవతంసము, సం. వి. అ. వుం. 1. (అలంకారార్థమైచెవులకు బెట్టు పువ్వులసొమ్ములు: చూ, భూషణము. 2; 2.సిగబంతి: చూ, భూషణము. 2.
అవతమసము, సం. వి. అ. న. తగ్గిన చీఁకటి: చూ, మేచకము. 1.
అవతరణము, సం. వి. అ. న. 1. అవరోహణము: చూ, దిగుట; 2. దాఁటు: చూ, లంఘ. 1; 3.నాటకాంగభేదము: చూ, నాటకము. 1: 4. పిశాచాది: చూ, భూతము. 2.
అవతరించు, సం. అ. క్రి. రూ-అవతరిల్లు. 1. డిగ్గు: చూ, దిగు. 4; 2. ఉద్భవించు: చూ, సంభవించు. 1.
అవతరిల్లు, సం. అ. క్రి. —వై.—
అవతల, ద్వ. వి. (అవల+తల.) రూ-అవల-ఆవ్వల-ఆవల. 1. అవలిప్రదేశము: చూ, పారము. 1; 2. అనంతరము: చూ, పిమ్మట.
అవతలి, ద్వ. విణ. అనంతరము: చూ, పిమ్మట.
అవతారము, నం. వి. అ. న. 1. అవరోహణము: చూ, దిగుట; 2. సముద్రమునంచు నరకులు ఎగుమతి దిగుమతి చేయు చోటు: చూ, రేవు; 3. కరివాక: చూ, భూమి. 1; 4. నద్యాదులయందు మనుష్యులు దిగుటకనువుగా నేర్పఱిచిన చారి: చూ, రేవు; 5.కోనేఱు: చూ, సరస్సు.1; 6.జన్మము: చూ, సంభవము. 1; 7. కంపుఁదుమ్మ*: చూ, విట్టదిరము; 8. దశసంజ్ఞ (చూ, పది); 9. ఒడలు: చూ, శరీరము; 10. మఱియొక జన్మము: చూ, సంభవము. 1-ఌ; 11-వసంతర్తువు: చూ, వసంతము. 1.
అవతారములు, అం. మత్స్యము, కూర్మము, వరాహము, నారసింహము, వామనము, పరశురామము (అన్యఱుఁడు), శ్రీరామము, బలరామము, బౌద్ధము, కలికి-కల్కి. (10.)
అవతారమెత్తు, మి. అ. క్రి. జన్మించు: చూ, సంభవించు. 1.
అవతారిక, సం. వి. అ. స్త్రీ. గ్రంథముఖమున వ్రాయఁబడు తదుత్పత్తిక్రమము: చూ, విషయసూచిక.
అవతీర్ణము, సం. విణ. 1. దిగినది; 2. దాఁటఁబడినది: చూ, లంఘ. 1-ఎ.
అవతోక, సం. వి. అ. స్త్రీ: చూ, రూ-అపతోక.

అవదంశము, నం. వి. అ. పుం. 1. డాలుగాయ: చూ, రుచిగాయ; 2. కల్లుత్రాగినపుడు నంజుకొనెడువస్తువు.
అవదగాకి, దే. విణ. దుష్టుడు. పంచ. వేం. 1, అ. 596: చూ, వ్యాధుడు. 2.
అవదాతము, సం. వి. అ. పుం. 1. తెల్లన: చూ, వర్ణము. 6; 2. పచ్చన: చూ, వర్ణము. 6: విణ. 3. తెల్లనిది: చూ, వర్ణము. 6; 4 పచ్చనిది; చూ, వర్ణము. 6; 5. తేరినది: చూ, సమీచీనము. 2; 6. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము
అవదానము, సం. వి. అ. న; చూ, రూ-అపదానము.
అవధారణము, సం. వి. అ. న. 1: చూ, చీల్చుట; 2. గుద్దలి: చూ, ముద్గరము.
అవదాహము, సం. వి. అ. న. 1. నీరువట్టివేరు*: చూ, వట్టివేరు; 2. ఉశీరము*: చూ, వట్టివేరు.
అవదీర్ణము, సం. విణ. 1. చీల్చబడినది: చూ, ద్రుతము; 2. పరగిం బడినది: చూ, ద్రుతము.
అవదూఱు, దే. వి: చూ, రూ-అపదూఱు.
అవదోహము, సం. వి. అ. న. క్షీరము: చూ, స్తన్యము.1-ం.
అవద్యము, సం. విణ. తక్కువైనది: చూ, హీనము. 1.
అవద్యుడు, సం. విణ: చూ, అవదగాకి.
అవధరము, నం. వి. అ. వ: చూ, అవధారు.
అవధరించు, సం. అ. క్రి. 1: చూ, ఎచ్చరికపడు; స. క్రి. 2. ధరించు: చూ, వహించు.
అవధానము, సం. వి. అ. న: చూ, హెచ్చరిక.
అవధానములు, అం: చతురంగము, కవిత్వము, వ్రాయుట, చదువుట, గణితము, సంగీతము, యుక్తిచెప్పుట, వ్యాఖ్యాతిరి. (8)తద్విశేషములు-అష్టావధానము,శతావధానము. మొ.
అవధాని, పం. విణ. అవధానముకలవాడు. తద్వి.- అష్టావధాని, శతావధాని.
అవధాయకుడు, సం. విణ. —పై —
అవధారణము, సం. వి. అ. న. 1. నిశ్చయము: చూ, సత్యము. 1; 2.=: చూ, అవధారు.
అవధారు, వా. వై. వి.=అవధారణమ్: చూ, వినుము. 1.
అవధి, వం. వి. ఇ. పుం. 1. గ్రామద్వయమధ్యసీమ: చూ, సీమ. 1; 2. ఎడము: చూ, సందు. 6; 3. బలిమి: చూ, శక్తి. 1; 4. వేళ: చూ, సమయము. 1; 5. బిలము: చూ, రంధ్రము. 1; 6. నంగతి బోధపఱచుకొనుట; 7. అవర్తము; చూ, నుడి. 1; 8. కొన: చూ, నుద. 2.
అవధీరణము, నం. వి. అ. న: చూ, అవధీరణ. [అనడు.
అవధీరితము, సం. విణ. తిరస్కరింపబడినది: చూ, వహే
అవధూత, నం. వి. అ. పుం. రూ-అవధూతుడు:చూ,ముని.1,
అపధూతము, నం. విణ. 1. దిగంబరత్వము; 2. కదలింపబడినది; అం. 3: చూ, శిరఃక్రియలు.
అవధూతుడు, నం. వి. అ. పుం, 1: చూ, అవధూత; విణ. 2. కదలింపబడినవాడు.
అవధ్యము, సం. విణ. 1. వధ్యముకానిది. (వధ్యము=చంపదగినది.): చూ, అబ్రహ్మణ్యము. 1; 2. అర్థము లేనిది: అనర్థము, అవ్య-అలమ్.
అవధ్వంసము, సం. వి. అ. పుం. 1. పొడిచేయుట: చూ, సురుము; 2. విడుపు: చూ, విమోచనము; 3. దూఱు: చూ, నెగ్గింపు.
అవధ్వస్తము, సం. విణ. 1: చూ, అవచూర్ణితము; 2: చూ, అపనీతము; 3. దూఱబడినది: అపక్షిప్తము, అవగీతము.
అవనతమగు, సం. అ. క్రి, ఒఱగు: చూ, వ్రాలు. 3.
అవనతము, సం. విణ. వంగినది: చూ, వక్రము.
అవనద్ధము, సం. వి. అ. న. చర్మాచ్ఛాదితమర్దలాది వాద్యము: చూ, స్వరము. 2-ం.
అవనము, నం. వి. అ. న. 1. తృప్తిపొందించుట: చూ, సౌహిత్యము; 2: చూ, రక్షణము.
అవనాట, నం. వి. ఆ. స్త్రీ. చప్పటముక్కు: చూ, నతనాసిక.
అవనాటుడు, సం. వి. అ. పుం: చూ, నతనాసికుడు.
అవనాయము, సం. వి. అ. పుం. 1. పెడత్రోయుట: చూ, నియామకము; వై. విణ. (1,=అన్యాయ. న్యాయములేనిది: చూ, ఉపరాగము. 3.
అవని, సం. వి. ఇ. స్త్రీ. నేల: చూ, భూమి. 1.
అవపథ్యము, సం. విణ: చూ, రూ-అపథ్యము.
అవపాతము, సం. వి. అ. పుం. ఏనుగులోనగు వాని పట్టువపుడు అవిపడుటకై త్రవ్వి మీదతేలుచున్న కణ్ణులను కంవలమ పలుచనగాగప్పి ఆపైన కొద్దిగా మట్టి పఱచి నేలమట్టముగా చేసినపల్లము: చూ, వారి. 6.
అవబోధము, సం. వి. అ. పుం. 1. మేలుకొని యుండుట: చూ, మేలుకోలు; 2 బోధించుట: చూ, బోధనము
అవభృథము, సం. వి. అ. పుం. యజ్ఞము కడపట న్యూనాతిరిక్తదోష పరిహారార్థము చేయుకర్మము: చూ, దీక్షాంతము.
అవభృథ, వం. వి. ఆ. స్త్రీ: చూ, అవనాట.
అవమతము, సం. విణ. అవగాహింపబడనది: చూ, నెగ్గింపు.
అవమతి, సం. వి. ఇ. స్త్రీ. 1. అగౌరవము: చూ, సడి. 3; 2: చూ, అవగణన.
అవమంతుడు, సం. విణ: చూ, అవగణితుడు.
అవమము, సం. వి. అ. పుం. 1. మూడు తిథులు గూడిన వారము: చూ, వారము; 2.తప్పుచైనది: చూ, హీన .1.
అవమర్దము, సం. వి. అ. పుం. పరుచేఁగలుగు రాయిడి: చూ, సంస్మర్దము.
అవమర్యాద: చూ, రూ-అమర్యాద.
అవమర్శము, సం. వి. అ. పుం. నాట్యముయొక్క నాలవ సంధి: చూ, నాటకము. 1.
అవమానన, సం. వి. ఆ. స్త్రీ: చూ, అవగణన.
అవమానపఱచు, ని. అ. క్రి. క్రోధపడు: చూ, మొక్కపోవు. 2.
అవమానపెట్టు, ని. స. క్రి: చూ, హేళనముచేయు.
అవమానము, సం. వి. అ. న. 1: చూ, అవమతి. 1; 2: చూ, అవగణన. 2; అం. 3. చూ, విగ్రహాదులు.
అవమానముచేయు, ని. స. క్రి: చూ, అవమానపెట్టు
అవమానించు, సం. స. క్రి. —పై.—
అవమానితము, సం. విణ: చూ, అవమతము.
అవమానితుడు, సం. విణ: చూ, అవమంత-అవమతుడు.
అవమతుడు, సం విణ: చూ, అవదగాకి. [షము. 3.
అవయవము, సం. వి. అ. పుం. కరచరణాదులు: చూ, విశే

అవయవి, వం. విణ. అవయవములు గలది: చూ. అంగము.7.
అవర, నం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-అపర. 1.
అవరజ, సం. వి. ఆ. స్త్రీ. ఒకనితరువాత గాని ఒకతె తరువాతగాని పుట్టిన తోబుట్టువు: చూ, సహోదరి.
అవరజుడు, సం. వి. అ. పుం: చూ, సహోదరుడు.
అవరణము. సం. వి. అ.పుం. ఉలిమిరి.*. చూ,శ్వేతపుష్పము.
అవరతి, సం. వి. ఇ. స్త్రీ. ఊఱట: చూ, విశ్రాంతి. 2.
అవరము, నం. వి. అ. న. 1. ఏనుగు వెనుకటి పిక్కలోనగుకాలు: చూ. రూ-అపరము. 1; 2. వెనుకటిది: చూ, వెనుక. 1.
అవరవర్ణుడు, సం. వి. ఆ. పుం. నాలవకొలమువాడు: చూ, శూద్రుడు.
అవరాహము, సం. వి. అ. పుం. గుఱ్ఱపుమూతి, మీను: చూ, మత్స్యము. 1-౫.
అవరీణము, సం. విణ. ధిక్కరింపబడినది: చూ, వహేలనము.
అవరీణుడు, సం. విణ. తిరస్కరింపబడినవాడు. వెలివేయబడినవాడు (అని కొందరు): చూ, వెలివాడు. 1.
అవరుద్ధము, సం. విణ. అడ్డగింపబడినది: చూ, రుద్ధము. 1.
అవరోధనము, సం. వి. అ. న. 1. రూ-అవరోధము. అంతఃపురము: చూ, సదనము. 1-ం స్త్రీ. 2. అంతఃపురకాంత: చూ, స్త్రీ. 1-ం.
అవరోధము, సం. పి. అ. పుం. 1.—పై.—; 2 —పై.—; 3. అడ్డము: చూ, సంరోధము. 1; 4. అడ్డపాటు: చూ, వ్యవధానము. 3; 5: చూ, స్వర్గము.
అవరోధించు, సం. స. క్రి. అడ్డగించు: చూ, సంరోధించు.
అవరోహణము. సం. వి. అ. పుం. రూ-అవరోహము: చూ, దిగుట.
అవరోహము, సం. వి. అ. పుం. 1. —పై.—; మట్టిలోనగువానిఱొడ, పడుగొమ్మ: చూ, శిఫ. 1; 3. చెట్టు మొదలనుంచి కొనకెగబ్రాకెడితీగె, ఎక్కుడుతీగె(కాకర బీఱ మొ.); 4. ఇంద్రునిపట్టణము: చూ, దేశము; 5: చూ, స్వర్గము; 6: చూ, పిఱ్ఱ.
ఆ. 1. ఒకానొకయక్షరము; చూ. వర్ణము.1; సం. ఉవ. 2. ఇది యొక పదమునకు ముందువచ్చునపుడు "వఱకు" అను నర్థము నిచ్చుచున్నది. (ఉదా.— ఆచంద్రతారకము = చంద్రతారకలున్నవఱకు, ఆబాలగోపాలము = బాలగోపాలపరవఱకు ఇట్లు ఆకంఠము, ఆచండాలము మొ.) 2. ప్రగృహ్యసంజ్ఞకమైన అవ్యయము; 3. స్మరణమును తెలుపును. "ఆ ఏవంకిలతత్" చూ. స్మృతి. 1; 4. మునుపుచెప్పిన వాక్యార్థమును సూచించుటను తెలుపును లేక వాక్యపూరణమందుగాని వర్తించును. "ఆ ఏవం మన్యసే - ఆ అద్య స్వాద్విష్టం భోజనంలబ్ధమ్." అని ప్రగృహ్యసంజ్ఞమైనందుకు "ఆఏవం" అనుదిక్కున సంధిలేక స్వభావమున నుండుట ప్రయోజనము; అవ్య. 5. ఆక్షేపించుటను తెలుపును : చూ. నెగ్గింపు; 6. అద్భుతమును తెలుపును; చూ. వింత. 1; 7. హర్షమును తెలుపును : చూ. సంతోషము; 8. ఊహించుటయందు వర్తించును: చూ. యోచన; 9. పీడయందు వర్తించును; చూ. శోకము; 1-ళ; 10. సంతాపమునందు వర్తించును: చూ. సంతాపము; 11. శాంతమునందు వర్తించును: చూ. వినయము. 1; 12. వైరాగ్యమునందు వర్తించును; చూ. వైరాగ్యము ; 13. నీచకర్మలయందు వర్తించును; 14. ప్రభావమునందు వర్తించును. కోళబలమువలనఁ గలిగిన తేజమును తెలుపును: చూ. ప్రభావము. 1; 15. సంబుద్ధియందు వర్తించును: చూ. సంబోధనము; 16 ప్రయోగమునందు వర్తించును: చూ. ప్రయోగము 1; 17. ముఖ్యనుటయందు వర్తించును: చూ. శ్రైష్ఠ్యము; 18. వితర్కమందు వర్తించును, సందేహము: చూ. సంశయము; 19. కోపమును దెలుపును: చూ. రోషము; 20. అలాగుననుంటను దెలుపును; చూ. తథా. 2; పుం. 21. చోటు: చూ. స్థానము. 1; 22. సత్తువ; చూ. శక్తి. 1; 23. తాపము: చూ. సంతాపము; 24. బమ్మ, నలువ: చూ. బ్రహ్మ. 1; 25, ఘటము, కడవ: చూ. భాండము. 3; 26. బరువు: చూ. భారము. 1; 27. పరితాపము; చూ. సంతాపము; 28. అర్చన. పూజ: చూ. సపర్య: 29. మంగళసూత్రము: చూ. భూషణము. 2; 30. తాత. తండ్రితండ్రి: చూ. పితామహుఁడు. 1; 31. అభిప్రాయము. తలఁపు: చూ. విషయము. 4; 32. చూ. ఱే; దే. స. (1) ముందు చెప్పఁబడిన దానిఁదెలుపును. "ఆవరము." (2) ఎదుట దానిఁ దెలుపును. "అ వాని కృపలేక యేదియుఁగలుగదు": చూ. ముందఱ. 1: (3) ఉద్దేశింపఁబడిన దానిఁ దెలుపును. చూ. యోచన; అవ్య. (4) అంగీకారమును తెలుపును. భై. 7, ఆ. 151: చూ. సమ్మతి. 1; (5) ఆశ్చర్యార్థకము. చూ. వింత. 1; (6) ప్రశ్నార్థకము. చూ. సవాలు. 1-౧; (7) ప్రార్థనార్థకము. చూ. స్తోత్రము. 1; (8) వ్యతిరేకార్థకము. ఎ. ఏ; (9) ఎదుటఁగలదానిఁ దెలుపును. "ఆయిల్లు"

"అకథలు" "వాఁడా; వాఁడున్నాఁడా; చెప్పుమా కమల ములవంటి కన్నులా." ఇత్యాదులు.

అమ్. సం. అవ్య. 1. మాచాగు, స్వయమంగీకారము, అంగీకారార్థకము; చూ. సమ్మతి. 1; 2. స్మరణమందు వర్తించును: చూ. స్మృతి 1; 3. నిశ్చయము దెలుపును: చూ. సత్యము. 1-ఎ.

అఱ్. సం. అవ్య. 1. కొంచెమును దెలుపును :చూ. స్వల్పము; 2. మొదలుకొని అంతటానున్న : చూ. అభివ్యాప్తి; 3. ఉద్గమము, పైకివచ్చుట : చూ. సంభవము 1; 4. గ్రహణము, పుచ్చుకొనుట : చూ. స్వీకారము-21;5 కోపగించుట : రోషము; 6. కౌగిలించుట; చూ. సంశ్లేషము; 7. తిట్టుట : చూ. శాపము : 1; 8. కోరుట : చూ. వాంఛ. 1; 9. తదేకశరణత్వము. అవష్టంభము : చూ. స్తంభనము. 1; 10. కాలము గడపుట : చూ. కాలయాపనము; 11. ఇష్టమైన వస్తువును పొందుటయందు వేగిరిపడుట, ఉత్కంఠ : చూ. తహతహ; 12. దగ్గఱ : చూ; సమీపము. 1; 13. పగ : చూ. విరోధము. 1; 14. ఆవాపము : చూ. విత్తుట; 15. అడ్డగించుట ; చూ. వారణము 1; 16. మోసము ; చూ. వంచన; 17. కట్టుట : చూ. బంధము. 1; 18. చంపుట ; చూ. వధము; 19. మునక : చూ. స్నానము. 1; 20. హద్దు ; చూ. సీమ. 1; 21. వాడుక : చూ. స్వభావము; 22. చూచుట: చూ. లక్షణము. 8; 23. ఆలోచించుట ; చూ. యోచన; 24. శాస్త్రజ్ఞానము: చూ. హ్యాల్లేఖము. 2; 25. తెలియఁజేయుట : చూ. జ్ఞాపనము; 26. పరాధీనము : చూ. పారతంత్ర్యము; 27. త్యాగము ; చూ. వితరణము; 28. ఉత్తరువు : చూ. సెలవు; 29. అలంకారము : చూ. భూషణము. 2; 30. ఒకరితో నొకరుమాటలాడుట, సంభాషణము : శబ్దము. 2; 31. చిత్తరువు వ్రాయుట : చూ. వ్రాత 1-ఎ; 32. ఎదురు ; చూ. ముంపు. 1; 33. ఆక్రమించుట ; చూ. పురి. 4; 34. జీవనోపాయము ; చూ. వృత్తి 4; 35. ముహూర్తార్థకము, చీటికి మాటికి : చూ. శశ్వత్తు; 36. నివృత్తి ; చూ. మానుట; 37. పొందించుట : లాభము. 1; 38. అంగీకారము ; చూ. సమ్మతి. 1; 39. మఱుపు : చూ. విస్మృతి; 40. నమ్మిక : చూ. విశ్వాసము; 41. దానితోకూడా, అభివిధి; 42. ఉద్యోగము, వ్యాపారము : చూ. సన్నాహము. 2; 43. తొట్రుపాటు : చూ. స్ఖలనము. 2; 44. భోజనము ; చూ. సాపాటు; 45. పిలుచుట : చూ. సంబోధనము; 46. కప్పుట, అడ్డపాటు : చూ. వ్యవధానము; 3; 47. అధ్మ ; చూ. పూరించుట; 48. సత్కారము. పూజ ; చూ. సపర్య; 49. బడలిక : చూ. శ్రమము. 1; 50. ఉక్తి : చూ. శబ్దము. 2. 51. పీడ ; చూ. శోకము; 1; 4. 52. అర్మిలి : చూ. వాత్సల్యము; 53. కూడఁ బెట్టుట : చూ. సంశయము. 2.

అంక్. వా. వి. బహిష్కారము. అపాంక్తేయునిగాఁ జేయుట: చూ. వెలి. 2; 2. శాసించుట.

అంగము. సం. వి. అ. పుం. కోమలమగు అంగము. చూ: శరీరము.1-ఎ.

అంగలదేశము. మి. వి. ఇంగ్లాండుదేశము : చూ. దేశము. (రూ. ఆంగ్లదేశము.) అంగలభూమి, ఆంగలభూమి. పై—

అంగారము. సం. వి. అ. వ : చూ. రూ-అంగారము. 1, 2.

అంగిక.సం. వి. ఆ. స్త్రీ. – అంగీ: చూ. రూ- అంగిక; అం. 2. అభినయ విశేషము ; చూ. అభినయము.

అంగికము. సం. విణ. అంగముచేతఁగలిగినది, కనుబొమ లెగురవేయుటలోను గాఁగలది. (రూ-అంగికము.) ; చూ. వ్యంజకము. 1

అంగిరసస్మృతి. అం. చూ. స్మృతులు.

అంగిరసుఁడు. సం. వి. అ. పుం. వేలుపుటొజ్జ : చూ. సురాచార్యుఁడు. (రూ- అంగీరసుఁడు.)

అంగీరస. సం. వి. అ. పుం. 1. చూ. సంవత్సరములు; 2. పుష్యమీనక్షత్రము ; చూ. రిక్క 1.ఎ.

అంగీరసుఁడు. సం. వి. ఆ. పుం ; చూ. రూ-అంగిరసుఁడు.

అంజనము. సం. వి. ఆ. న. 1. కాటుక. రూ-అంజనము : చూ. చాఁదు. 1.3; విణ. 2. కాటుక సంబంధమైనది. చూ. చాఁదు 1-4.

అంజనేయుఁడు. సం. వి. అ. పుం = అనుమఁడు. హనుమంతుఁడు. అంజనాదేవి కొడుకు : చూ. వానరము. ఎ.

అంతరము. అం. చూ. శౌచములు.

అంతరిక్షము. సం. విణ. అంతరిక్షమువలనఁ గలిగినది. రూ-అంతరిక్షము ; చూ. సురవర్త్మము.

అంతర్యము. సం, వి. అ. న. ఆకూతలము; తలఁపు ; చూ. విషయము. 4.

అంత్రటీక. అం. చూ. విసరులు

అంత్రము. సం. వి. అ. న. రూ- అంత్రము : చూ. ప్రేగు.

అంత్రసమావృతము. సం. వి. అ. పుం. జిలకుక్కుటము, నీరుకోడి ; చూ. పుంజు. 1-6.

ఆందోళనము. సం. వి. అ. న. 1. ఊఁగుట ; చూ. ఊఁగులాట: పుం. 2 = అందలము : చూ. ఆందోళము.

ఆందోళము. సం. వి. అ. పుం = అందలము. పార్శ్వములమఱుఁగులేని పల్లకి. (సవారియని కొందఱు.) ; చూ. సవారి. 1- ఎ.

ఆందోళించు. సం. అ. క్రి. ఊఁగు ; చూ. ప్రేలాడు.

ఆందోళిక. సం. వి. ఆ. స్త్రీ = అందలము : చూ. ఆందోళము.

ఆందోళితము. సం. విణ. ఊఁచఁ బడినది : చూ. ప్రేంఖితము.

ఆంధ్రకము. సం. వి. అ. న. 1. పాతాళలోకము; చూ. లోకము 1. 7-(ఎ) 2. గుర్రపువాళ్ల గుంపు : చూ. రేచీకు 3-ఎ.

ఆంధ్రకి. సం. వి. ఇ. స్త్రీ. నిర్ఋతిమూల : చూ. నైఋతిమూల; చూ. హరిత్తు. ఎ-ఒ.

ఆంధ్రతి. సం. వి. ఇ. పుం. నైఋతిపట్టణము ; చూ. దేశములు. 3-ఒ.

ఆంధసికుఁడు. సం. విణ : చూ. సూపకారుఁడు.

ఆంధ్యము, సం, వి. అ. న. అంధత్వము : గ్రుడ్డితనము ; చూ.చీఁకు. 2.

ఆంధ్రమండలము. సం. వి. అ. న: చూ. రూ- ఆంధ్రమండలము. శ్రీశైలకాళేశ్వర దాక్షారామంబులనెడి త్రిలింగ క్షేత్రములకు నడుమనుండు ప్రదేశము; చూ. దేశము.

ఆంధ్రము. సం. వి. అ. పుం, రూ- అంధ్రము. 1. —పై.—; 2. తెనుఁగుబాస: చూ. భాష. 1-ం.

ఆంధ్రవ్యాకరణము. అం: చూ. వ్యాకరణములు.

ఆంధ్రి. అం. స్వరజాతులలో నొకటి: చూ. స్వరము. 2.

ఆంధ్రుఁడు. సం. వి. ఆ. పుం. రూ- ఆంధ్రుఁడు; తెనుఁగు దేశమునఁ బుట్టినవాఁడు: చూ. తెలుఁగువాఁడు. 2. ఆంధ్ర దేశపురాజు; ఆంధ్రుఁడు.

ఆంబికేయుఁడు. సం. వి. అ. పుం. ధృతరాష్ట్రుఁడు; చూ. రాజు. 1-ం౪.

ఆంహోనము. అం. చూ. హస్తక్రియ.

ఆంధ్రులు. అం, తెలుఁగుభాషా ప్రచారముఁగల దేశ మాంధ్ర దేశము. దీనినే త్రిలింగదేశమని కూడ అందురు. ఈ యాంధ్రులు పంచద్రావిడులలో నొకతెగవారు. 1. వెలినాటి బ్రాహ్మణులు, 2. మురకనాటి బ్రాహ్మణులు, 3. కాసలనాటి బ్రాహ్మణులు, 4. తెలగాణ్యబ్రాహ్మణులు, 5. వెంగినాడు బ్రాహ్మణులు. 6. పరణసాల బ్రాహ్మణులు. 7. త్రైలింగ సాఁమవేదబ్రాహ్మణులు, 8. కరణకమ్మబ్రాహ్మణులు. 9. నియోగబ్రాహ్మణులు, 10. వాజిసనేయ బ్రాహ్మణులు, 11. ఆరాధ్యబ్రాహ్మణులు, 12. వైష్ణవబ్రాహ్మణులు. (వివరములు అయాఁపదములకడ చూచుకొన వలెను.): చూ. బ్రాహ్మణులు.

ఆఁక. దే. వి. 1. అభ్యంతరము. స్వా. 3, ఆ. 128; చూ. నిరోధము. 1; 2. ఆజ్ఞ; చూ. వెలవు; 3. కారాగృహము. ఉ, హరి. 5, ఆ: చూ. సదనము, 1-౫౮; 4. త్రోపు: చూ. నిషేధము.

ఆఁకట్టు. దే. స. క్రి. (ఆఁక + కట్టు.) అడ్డగించు. నీలా. 2. ఆ. చూ. సంరోధించు.

ఆఁకత్రాళ్ళు. దె. వి. బ. కవ్వమును దగిలించుటకై తరిగంబము నందుఁ గట్టెడుత్రాళ్లు. చూ. చల్లగుదులు.

ఆఁకపడు. ద్వ. అ. క్రి. అడ్డిపడు. చూ. నట్టువడు.

ఆఁకపెట్టు. ద్వ. స. క్రి. రూ-ఆఁకపెట్టు. అడ్డగించు. చూ. సంరోధించు.

ఆఁకయొనరించు. ద్వ. స. క్రి.—పై.—

ఆఁకరము. వై, వి. = ఆగ్రహః. కోపము: చూ, రోషము.

ఆఁకలి. దే. వి. గొద: చూ. బుభుక్ష.

ఆఁకలిఁజెందు. దే. అ. క్రి, ఆఁకలిఁగొను: ఆఁకొను.

ఆఁకలింపు. దే. వి. పొగడిక: చూ. స్తోత్రము.

ఆఁకపెట్టు. ద్వ. స. క్రి చూ, రూ-ఆఁకపెట్టు.

ఆఁకొంట దే. వి. చూ, ఆఁకలి.

ఆఁకొను. దే. అ. క్రి. (ఆఁకలి + కొను.) ఆఁకలిగొను.

ఆఁకొన్నవాఁడు. దే. వి. ఆఁకలిఁ గొన్నవాఁడు: చూ. బుభుక్షితుఁడు.

ఆఁగాఁకర. ద్వ. వి. (ఆకు + కాఁకర.) కరోటము, మట్టి కాఁకర * చూ, సుష.వి. 1.

ఆఁగించు. దే. స. క్రి. అడ్డగించు: చూ, సంరోధించు.

ఆఁగు. దే. స. క్రి. 1. —పై.—; 2. త్రొయు. చూ. నిపేధించు; 3. అవధరించు. మోచు. చూ. వహించు 4. కాపాడు: చూ. రక్షించు; అ. క్రి. 5. ఉపశమించు. అడఁగు చూ. స్రుక్కు. 4.

ఆఁచికొను, దే. స. క్రి. అపహరించు. కొల్లగొను. చూ: స్రుచ్చిలించు.

ఆఁచు, దే. క్రి. అణఁగించు. ఆఁగఁ జేయు.కళా. 1. ఆ. 76. ఆపు; చూ. ఆఁకట్టు.

ఆఁటది, దే. వి. రూ-ఆఁడుది. చూ. స్త్రీ. 1.

ఆఁటు. దే. వి. 1.—పై.—; 2. ఆఁడుతనము; చూ. స్త్రీ ౨౪౬; అ. క్రి. 3. ఓపు. చూ. పర్యాప్తమగు; 4. తాళిక యగు. చూ. తాళు.

ఆఁడంగి. దే. వి. 1. షండుఁడు, కొజ్జా : చూ, పోవిదల్లుఁడు; 2. ఆఁడుదానివలె మాటలాడువాఁడు: చూ. స్త్రీభాషి.

ఆఁడంగులు. దే. వి. బ. ఆఁడువారు: చూ. స్త్రీ.

ఆఁడతనము. దే. వి: 1: చూ, ఆఁటు. 2. (రూ-ఆఁడుతనము.) అం. 2: చూ. ఉత్తమస్త్రీ లక్షణములు.

ఆఁడపీక. వా. వి. బాలిక. (భద్రాచలప్రాంతమునవాడుక.)

ఆఁడది. దే. వి. రూ-ఆఁడుది: చూ. స్త్రీ. 1.

ఆఁడారిమాట. వా. వి. చేతకానిమాట. (కొజ్జావానిమాట. పుం సత్వములేని మాట.)

ఆఁడి. దే. అవ. కల యను నర్థమునంసు వచ్చేది యొక స్త్రీ ప్రత్యయము. "కులుకులాఁడి, వగలాఁడి." మొ॥ (రూ-ఆఁడు.)

ఆఁడు. దే. అప. 1.—పై.—"ముద్దులాఁడు." మొ: 2 ఆఁడుతనము: చూ, రూ- ఆఁడతనము.

ఆఁడుఎఱ్ఱి. ద్వ. వి. శిలి, ఒకరకపు చేప: చూ, మత్స్యము. 1.

ఆఁడుఒంటె. ద్వ. వి. ఉష్ట్రి; చూ, లొట్టపిట్ట.

ఆఁడుకట్టు దే. వి. ఆఁడుదాని కోకకట్టు.

ఆఁడుకూఁతురు. దే. వి. ఆఁడుది: చూ. స్త్రీ.

ఆఁడుకోయిల. ద్వ వి. కాదంబరి, ఆఁడుకోవెల: చూ. పికము.

ఆఁడుగుఱి. దే. వి. మరునిల్లు: చూ, భగము. 12.

ఆఁడుగుఱ్ఱము. ద్వ వి. అర్వతి: చూ, హయము.

ఆఁడుగొఱ్ఱె. ద్వ. వి. ఏలిక, మెషి: చూ, మెషము. 1.

ఆఁడుగోరింక. ద్వ. వి. కాదంబరి, ఆఁడుగోరువంక: చూ, శారిక. 1.

ఆఁడుతనము. దే. వి: చూ, రూ-ఆఁడతనము,

ఆఁడుతాఁబేలు. ద్వ వి. కచ్ఛపి; చూ, తాఁబేలు.

ఆఁడుదోఁడు. దే. వి. తోఁబుట్టువు. స్వా. 4, ఆ. 87: చూ. సహోదరి.

ఆఁడుది. దే. వి. రూ-ఆఁడది: చూ, స్త్రీ. 1.

ఆఁడుపంది. ద్వ. వి. కచ్ఛ: చూ, సూకరము. 1-ళ.

ఆఁడుపడుచు. దే. వి. 1. కూఁతురు: చూ, సూన-1; 2. మగని తోడఁ బుట్టినది: చూ, వదినె.

ఆఁడుపాప. దే. వి. 1. కన్యక, పెండ్లికానిపడుచు: చూ, స్త్రీ; 1-ఁ; 2. బాలిక, పదునాఱేండ్లకులోఁబడిన పిల్ల: చూ, స్త్రీ.1-ఁ.

ఆఁడుపుట్టువు. దే. వి. ఆఁడుది: చూ, స్త్రీ. 1.

ఆఁడుబిడ్డ. దే. వి. 1. కొమార్తె: చూ, సూన. 1. 2. మగని తోడఁ బుట్టినది: చూ, వదినె.

ఆఁడుమేఁక. ద్వ. వి. అజ: చూ, మేషము. 1-ఁ.

ఆఁడువారు. దే. వి. బ: చూ, ఆడంగులు.

ఆఁడేనుఁగు. ద్వ. వి. హస్తిని: చూ, హస్తి. 1-(ఉ).

ఆఁవోఁక. దే. వి. (ఆవు + తోఁక.) 1. ఆవుతోఁకవలె మొదట లావుగనుండి ఆవల క్రమక్రమముగా సన్నమైనట్టి యాకృతి. ఇక్కడ ఆవుఅనునది ఇతరమునకును ఉపలక్షణము.) 2.ఆవు తోఁక: చూ, గోవాలము.

ఆఁవోఁకపాటు. ద్వ. వి. ఆవుతోఁకవలె నగుట, ఆఁవోఁకపడుట.

ఆఁపు. దే. వి. 1. అడ్డగింత; చూ, సంరోధము. 1; ప్రే. 2. అణఁగించు, ఆఁగఁజేయు: ఆఁచు. (ఆఁపు ప్రేరణరూపమనుటకు కారణము కనఁబడదు.)

ఆఁపుచేయు. దే. స. క్రి. అడ్డగించు: చూ, ఆఁగించు.

ఆఁబిడ్డ. దే. వి. (ఆవు + పడ్డ.) ఏఁడాదిలోపుదూడ: చూ, వత్సము. 2.

ఆఁబసి. దే. వి. (ఆవు + పసి.) ఆవు: చూ, ధేనువు.

ఆఁబెయ్యి. దే. వి. (ఆవు + పెయ్యి.) : చూ, ఆఁబిడ్డ. (రూ-ఆబెయ్యి. వా.)

ఆఁబోతు. దే. వి. 1. (ఆవు + పోతు.) ఎద్దు: చూ, వృషభము. 1; 2. అచ్చుపోసి స్వేచ్ఛగాఁదిరుగవిడిచిన యెద్దు. అచ్చుపెద్దు: చూ, వృషభము. 1-ఁ.

ఆఁబోతురవుతు. ద్వ. వి. గిత్తతత్తడిబోఁడు, ముక్కంటి; చూ, శివుఁడు. 1.

ఆఁబోతుస్వరము. ద్వ. వి. అనేకపస్వరము. వీణయంసును కంఠమునందును బుట్టుస్వరవిశేషము: చూ, స్వరము 2: ౩౬-ఁ౩౩.

ఆకంపించు. సం. అ. క్రి. అదిరిపడు, కంపించు: చూ, వణఁకు 2.

ఆకంపితము. సం. విణ. 1. కదిలింపఁబడినది: చూ, ప్రేంఖితము; అం. 2. చూ. శిరఃక్రియలు.

ఆకట. దే. అవ్య. రూ. అకట. సంతాపార్థకము: చూ, సంతాపము.

ఆకడ. దే. అవ్య. అంద, అక్కడ; చూ, తత్ర.

ఆకతాయ, వై. విణ. = ఆతతాయి. తుంటరి. వి. పు, 2, ఆ. 123: చూ, వ్యాధుఁడు. 2.

ఆకరము. సం. వి. అ. పుం. 1. ఖని, బంగారులోనగునవి పుట్టుచోటు: చూ, భూమి. 1-ఁ౩; 2. మూఁక. చూ, సమూహము; 3. మేలు: చూ, శ్రైష్ఠ్యము; 4. పుట్టినచోటు: చూ, పుట్టుచోటు; అం. 5. చూ, ప్రచారములు.

ఆకరి. సం. వి. ఇ. పుం. 1. ఈశానుని పట్టణము: చూ, దేశము; వై. వి. (1) కిరాతుఁడు, ఎఱుక: చూ, వ్యాధుఁడు. 1.

ఆకరువు. దే. వి. తామరమడ్డు లోనగువానిపట్టునుండునది, అలిమకము. రూ-అకరు-అకరువు: చూ, పక్షము. 4.

ఆకర్ణనము. సం. వి. అ. న. ప్రస్తావనవిషయము ననుసరించిన, యితరజన సంభాషణములవినికి: చూ, వినికిడి.

ఆకర్ణించు. సం. స. క్రి. ఆలకించు: చూ, విను. 2.

ఆకర్షకము. సం. విణ. 1. ఆకర్షణము, ఈఁపు: చూ, లాగు. 3; 2. అయస్కాంతము, సూదంటురాయి; చూ, రత్నములు. 1-ఁ౨ (ఉ).

ఆకర్షణ. అం. 1. చూ, కళలు: 2. చూ, తంత్రములు.

ఆకర్షణము. సం. వి. అ. న. 1. షడ్విద్యలలో నొకటి: చూ విద్యలు; 2. స్వాత్మీయ వర్గసమూహము; అం. 3. చూ, హస్తక్రియలు; 4. చూ, హస్తలాఘవాములు.

ఆకర్షణహస్తప్రస్తావము. అం: చూ ధనుర్విద్యాప్రమేయములు.

ఆకర్షము. స. వి. అ. పుం. 1, ఆకర్షకము, ఈఁపు: చూ, లాగు. 3; 2. నేత్రాదీంద్రియము; చూ. హృషీకము; 3. జూదము: చూ. వ్యవహారము. 4; 4. సొగటాలపాళి, చతురంగపుపలక: చూ, శారిఫలము; జూదమాడెడి అడ్డ సాళ్లు: చూ, వ్యవహారము. 4-ఉ; వింటినభ్యసించెడివస్తువు; 7. నారిశరసంధానస్థానమైన యల్లెనఱము; చూ, స్థావరము. 1; 8. ఆయతము: చూ, సన్నాహము. 2; 9: సంతోషము; విణ. 10. లాగునట్టిది: చూ, లాగు. 3.

ఆకర్షించు. సం. స. క్రి. ఆకర్షముచేయు: చూ, రెమ్ము. 2.

ఆకలన. సం. వి. అ. న. = ఆకళింత. రూ-ఆకలనము: చూ, ఆకళింపు.

ఆకలనము. సం. వి. అ. న. 1.—పై.—; 2. మనోవ్యాపారము, ఎన్నిక, గణుతి: చూ, సంకల్పము; 3. అడుగుట: చూ, సవాలు; 4. కోరిక; చూ, వాంఛ; 5. కట్టు: చూ, బంధము. 1; 6. గుంపు: చూ, సమూహము; 7. జ్ఞానము; చూ, హృల్లేఖము. 2,

ఆకల్పకము. సం. వి. అ. పుం. 1. చీఁకటి: చూ, శ్యామిక. 1; 2, యువయువతి సంభృతప్రేమ, మోహము; చూ, వలపు; 8, దారములోనగువానిగ్రంధి ; చూ, ముడి. 2; 4. పొగడ్త: చూ, స్తోత్రము; 5, సంతోషము: చూ, సంతోషము.

ఆకల్పము సం. వి. అ. పుం. 1, వేషము, వస్త్రభూషణాద్యలంకారము, కైసేఁత; చూ, భూషణము, 2; 2. స్వభావముకాని వస్త్రభూషణాద్యలంకరణ శోభ: చూ, భూషణము. 2; 3. కల్పించుట, ఏన్నుగడ, మాల్యాదినిర్మాణము: చూ, రచన.

ఆకసనము. సం. వి. అ, న. గగురుపాటు; చూ, రోమాంచము.

ఆకసము. వై. వి. = ఆకాశః, మిన్ను: చూ, సురపర్మము.

ఆకస్మికము. సం. విణ. అకస్మాత్తుగాఁ గలిగినది: చూ, డబ్బాటు.

ఆకళించు. వై, స. క్రి. = ఆకలనమ్. అవగాహనము చేసికొను. అవగాహించు.

ఆకళింత. వై, వి. = ఆకలనమ్. అవగాహనము: చూ, ఆకళింపు.

ఆకళింపు. వై. వి. = ఆకలనమ్. —ఆకళింత; (సం. ప);- అవగాహనము. రూ-అవగాహము, ఆకలన. రూ-ఆకలనము, అవ్య.-ఐ.

ఆకాంక్ష. పం. వి. ఆ. స్త్రీ. 1, కోరిక: చూ, వాంఛ; 2. కక్కుర్తి: చూ, లోభము; 3. అన్వయము కొఱకు ఒకపదము మఱియొకపదమును కోరుట. క్రియాపదమును బట్టి కర్తృ కర్మాదులకును వాని విశేషణములకును జేసెడు ప్రశ్నము.

ఆకాంక్షించు. సం. స. క్రి 1. కోరు: వాంఛించు; 2. అన్వయముకొఱకు ఒకపదము మఱియొకపదమునుకోరు.

ఆకాంక్షితము. సం. విణ. కోరఁబడినది: వాంఛితము: చూ, వాంఛ. 1-33.

ఆకారణ. సం. వి, ఆ. స్త్రీ. ఆహూతి. పిలుపు: చూ, సం. బోధనము.

ఆకారణము. సం. వి. అ. న.—పై.—

ఆకారము. సం. వి. అ. న. 1. పోలిక: చూ, రూపు. 3; 2. అభిప్రాయసూచకమైన ముఖరాగాది వికారము, ఇంగితము: చూ, బొమముడిపాటు; పుం. 3. పోలిక: చూ, రూపు. 3: 4. గాత్రవికారము, శరీరవికారము; 5. చిహ్నము, గుఱుతు; చూ, లక్షణము. 1; 6. ఒడలు: చూ, శరీరము. 1.

ఆకారవంతుఁడు. సం. వి. అ. పుం. అందగాఁడు: చూ, సౌందర్యవంతుఁడు.

ఆకారితము. సం. విణ. పిలువఁబడినది: చూ, ఆవాహితము.

ఆకారుఁడు. సం. వి. అ. పుం. వీనుఁగు: చూ, శవము. 2.

ఆకారో హ్రస్వో గుణాస్తు విపులాఃం. న్యా. ఆకారము చిన్నది. గుణములు పెద్దవి.

మూర్తిచిన్నది. బుద్ధి పెద్దది. పిట్ట కొంచెము కూతఘనము అని యాంధ్రభాషీయము.

ఆకాలికి. సం. వి. ఈ. స్త్రీ. మెఱపు: చూ, విద్యుత్తు. 1.

ఆకాశగంగ. సం. వి. ఆ. స్త్రీ. విన్ను వాఁక చూ, నది. 1.

ఆకాశగరుడ. మి. వి. దొండతీఁగెవంటి తీఁగెమూలము * చూ, దొండ.

ఆకాశచారులు. అం. అతిక్రాంత, అపక్రాంత, ఆక్షిప్త, ఆలాత, ఆవిద్ధ, ఉద్వృత్త, ఊర్ధ్వజానువు, దోలాపాద, దండ, నూపుర పాదిక, పార్శ్వ క్రాంత, భ్రమరి, భుజంగత్రాసిత, మృగప్లుత, విద్యుద్భ్రాంత, సూచి. (16).

ఆకాశదీపము. వా. వి. 1. ఓడలకు రాత్రియం దపాయకరమగు స్థలముఁ దెలియుటకై యాతావున నున్నతముగా బెట్టిన దీపము: చూ, స్నేహాశము; 2. కార్తికమాసమందును శివరాత్రిమొదలు ఉత్సవాదులకు రాత్రులయందును, యెత్తైన తావులయందును వ్రేలాడఁదీయు దీపము: చూ, స్నేహాశము.

ఆకాశబాణము. వా. వి. 1. జ్యోవ్వ: చూ, బాణసంచు; 2. ఆకసమునైపుగా విడుచు (పోవు) ఒకానొక ఆయుధము: చూ, బాణము. 1-ం-ఏ

ఆకాశఛేదనన్యాయము. న్యా.ఆకాశమును బ్రద్దలుచేయుట కేమియు లేదు అనురీతి.

ఆకాశమండలములు. అం; అతిక్రాంతము, అలాతకకము, క్రాంతము, దండపాదము, వలితము, వలితసంచరము, వామావిద్ధము, విచిత్రము, విహితము,సూచీవిద్ధము. (10)

ఆకాశము. సం. వి. అ. న. 1. ఆకసము; చూ, సురవర్త్మము. అం. 2. చూ, భూతములు, 3. చూ. మూర్తులు; 4. భూమ్యాకాశములు రెండింటిలో నొకటి; వా. 5. ఒకానొకఱింటిపేరు.

ఆకాశములు. అం. గుణరహితము, తారకము, వరము, మహత్తత్వము. (5)

ఆకాశముష్టిహాననన్యాయము. న్యా. ఆకాశమును పిడికిలితో గ్రుద్దుటపు పీలు లేదనురీతి.

ఆకాశమూలి, సం. వి. ఱు. స్త్రీ. నీటిప్రాఁచి *: చూ, శైవలము. 1.

ఆకాశవల్లి. సం. వి. ఈ. స్త్రీ. అంతరదామర *: చూ, సహస్రపత్రము. 1.

ఆకాశవాణి. సం. వి. ఱు. స్త్రీ. శరీరాకారముచూపకనే ఆకసమునుండి వినిపించు శబ్దము: చూ, సర్వము. 2. 33,

ఆకించన్యము. సం. వి. అ. న. దారిద్ర్యము: చూ, సీదరము. 1.

ఆకీర్ణము, సం. విణ. 1. ఒకటితో నొకటి కలసినది: చూ, సంకీర్ణము. 1; 2. వ్యాపించినది, ఎడములేక నిండి యున్నది: చూ, సంకీర్ణము, 2.

ఆకు. దే. వి. 1. వాప్యాంకురాళి: చూ, నాఁకు. 1; 2. చెట్టునందలి యాకు, (వ్యు. ఆకసమువైపు చూచునది. పోవునది.) చూ, పర్ణము. 1; 3. శాకవిశేషము; శాకము; 4. తాటియాకు. చూ, తాళపత్రము; 1. 5. కర్ణపత్రము, చెవ్వాకు: చూ, భూషణము. 2. (ఆ-ఏ); 6. జాబు; చూ, లేఖ. 3; 7. క్షిల్లాకుచీటి: చూ, పురోణి; 8. పత్రపాత్రము; చూ. విస్తరి; 9. నాగవల్లీదళము; చూ, తమలపాకు; 10. ఇచ్చిపుచ్చుకోలుపత్రము. విజ్ఞా. వ్య. కాం. 38: చూ, లేఖ. 4; 11. బండికంటియాకు, అంచు. ఆరము; చూ, శీఘ్రము. 2; 12 మిద్దెటింట్లు లోనగువాని కమర్చెడి ఆకు.

ఆకుంచనము. సం. వి. అ. న. ముడుచుట: చూ, ముడ్చుట

ఆకుకూర. దే. వి: చూ, పర్ణశాకము.

ఆకుచిఱుత. ద్వ. వి. ఒకదినుసు చిఱుతపులి, అల్పశార్దూలము: చూ, శార్దూలము. 1.ఴ.

ఆకుచిలుక. ద్వ. వి. క్రిమి, కీటకము; చూ, పురుగు. 1.

ఆకుచుట్ట. దే. వి. ఆకుబుట్ట; చూ, పర్ణస్తబకము.

ఆకుచెప్పులు. ద్వ. వి. ఐ. పాదరక్షాభేదము, కవును; చూ, సమ్మళిగలు. 1. ం.

ఆకుజెముడు. దే. వి. సుఖవిరేచని* చూ, నువిరేచని.

ఆకుజెల్ల. దే. వి. ఒకరకపు చేఁప; చూ, మత్స్యము. 1. ఓ.

ఆకుటిల్లు. దే. వి. (ఆకు + ఇల్లు) పర్ణశాల, ఆకులతో ఏర్పరచిన గుడిసె: చూ, సదనము. 1. ళం. (ం)

ఆకుతేలు. దే. వి. ఒకరకము తేలు: చూ, వృశ్చికము. 1.

ఆకుతోఁట. దే. వి. తమలపాకులతోఁట: చూ, వనము. 2.

ఆకుపచ్చ. దే. వి. హరితము: చూ, వర్ణము. 6-8; విణ. 2. ఆకుపచ్చనిది: చూ, వర్ణము. 6. 8. (ం)

ఆగాయిత్యము. వై. వి. = చూ, రూ-ఆగాత్యము.
ఆగిడి, వా. ఆటంకము. (పనులు ఆగిడీ అయినవి, పెండ్లి ఆగిడి పడినది.) (రూ-ఆగిడీ.)
ఆగిడీమాటలు. వా. వి. బ. పని నెఱవేఱకుండుటకుఁగాను చెప్పెడిమాటలు.
ఆగుట. వా. క్రి. విణ. నిలుచుట.
ఆగుబ్బతిలు. దే. అ. క్రి. అతిశయించు. స్వా. 2, ఆ. 28: చూ, ముమ్మరించు.
ఆగుబ్బు. దే. వి. 1. అతిశయము: చూ, హేరాళము. 1; 2. అధికము; చూ, హేరాళము. 1-ఎ.
ఆగుబ్బుకొను. దే. అ. క్రి. అతిశయించు. చూ, ముమ్మరించు.
ఆగువు. సం. వి. ఓ. స్త్రీ. ఒప్పుకోలు: చూ, సమ్మతి. 1.
ఆగ్నాయి. సం. వి. ఈ. స్త్రీ. రూ-అగ్నాయి. అగ్నిభార్య, స్వాహా: చూ, భార్య. 1-ఎ.
అగ్నినిర్యాసము. సం. వి. అ. న. అగ్నిజ్వాల: చూ, వహ్ని. 1-ఎఒ.
ఆగ్నీధ్రుఁడు. సం. వి. అ. పుం, అగ్ని ప్రకాశింపఁజేయువాఁడు, పదియాఱుగురు ఋత్విజులు, యాజకులు అనువారలలో నొకఁడు: చూ, ఋత్విజుఁడు. 1.
ఆగ్నేయము సం. వి. అ. న. 1. దశాహశ్రాద్ధము, పదియవనాఁడుఁ జేయుశ్రాద్ధము: చూ, కర్మములు; అం. 2. సర్గ ప్రతిసర్గాదిపంచ లక్షణములతోఁగూడిన బ్రాహ్మాదిపదునెనిమిదింటిలోనొకటి: చూ, పురాణములు; వి. 3. ఆగ్నిజ్వాల చూ, నిప్పు; అం. 4. చూ, దిక్కులు; 5. చూ, కర్మములు.
ఆగ్నేయస్నానము. అం. చూ, స్నానములు.
ఆగ్నేయాస్త్రము. అం. చూ, అస్త్రములు.
ఆగ్నేయి. సం. వి. ఈ. స్త్రీ. 1, కృత్తికానక్షత్రము, మంగలికత్తిరూపురిక్క; చూ, రిక్క. 1-3; 2. ఆగ్నేయమూల: అగ్నిమూల. చూ, హరిత్తు. 1-ఎ.
ఆగ్రయణము. అం. చూ, పాకయజ్ఞములు.
ఆగ్రయణేష్టి. అం. చూ, హవిర్యజ్ఞములు.
ఆగ్రహము. సం. వి. అ. పుం. 1. కోపము: చూ, రోషము; 2. అనుగ్రహము: చూ, సాకతము; 3. ఆసక్తి, అపేక్ష చూ, వాంఛ; 4. క్రమము తప్పుట. అకార్యము, అక్రమము: అనౌచిత్యము, అమర్యాద, అయుక్తము; (తె. ప.)—అడ్డాదిడ్డి; గజిబిజి. 5. గ్రహణము, పుచ్చుకోలు: చూ, స్వీకారము. 2.
ఆగ్రహాయణి. సం. వి. ఈ. స్త్రీ. మృగశిరోనక్షత్రము, జింకతల, చుక్క: చూ, రిక్క. 1-ఎ.
ఆగ్రహాయణికము. సం. వి. అ. పుం. మార్గశీర్షమానము: చూ, మాసము 1.
ఆగ్రహించు. సం. స. క్రి. 1. కోపగించు: చూ, రోషించు; 2. మాత్సర్యముగొను; చూ, మచ్చరించు.
ఆగ్రియుఁడు. సం. విణ. చూ, అగ్రగణ్యుఁడు.
ఆగ్రేయ. సం. వి. ఆ. స్త్రీ. అగ్రజ, అప్ప: చూ, జ్యేష. 4.
ఆగ్రేయుఁడు. సం. వి. అ. పుం. పూర్వజుఁడు అన్న: చూ, జ్యేష్ఠుఁడు. 1.

ఆఘాటము. సం. వి. అ. పుం. 1. అలఁతి, వళము; చూ, శక్యము; 2. హద్దు, ఎల్ల; చూ, సీమ. 1.
ఆఘాతనము. సం. వి. అ. న. వధ్యస్థానము: ఆఘాతము.
ఆఘాతము. సం. వి. అ. పుం. 1.—పై.—; 2. హద్దు, ఎల్ల: చూ, సీమ. 1; 3. తాడనము, దెబ్బ; చూ, మొత్తు. 1: 4. గ్రుద్దు: చూ, పేశీకోశము.
ఆఘాతించు. సం. స. క్రి. చంపు; చూ, సంహరించు.
ఆఘాతుఁడు. సం. విణ. మృగపక్ష్యాదుల మాంసము విక్రయించి జీవించువాఁడు, కసాయి; మృగపక్ష్యాదులఁ జంపి మాంసము విక్రయించి జీవించువాఁడు, వైతంసికుఁడు; చూ, సంహారకుఁడు.
ఆఘారము. సం. వి. అ. పుం. ఘృతము, నెయ్యి: చూ, హవిస్సు. 2.
ఆఘూర్ణనము. సం. వి. అ. న. తిరుగుడునొక్కు; చూ, మఱి.
ఆఘూర్ణితము. సం. విణ. తిరుగుడు పడినది, ఆవృత్తము: చూ, ఉద్భ్రాంతము.
ఆఘోషణము. సం. వి. అ. న. ఓర్వలేని తనమున ఆడిపోసుకొను: చూ, రవ్వ. 1.
ఆఘోషించు. సం. అ. క్రి. 1. అఱచు: చూ, విలపించు; 2. ధ్వనించు, మ్రోగు: చూ, శబ్దించు.
ఆఘ్రాణము. సం. వి. ఆ. పుం. మూచూచుట; చూ, మూర్కొనుట.
ఆఘ్రాణించు. సం. స. క్రి. మూచూచు; చూ, మూర్కొను.
ఆఘ్రాతము. సం. వి. అ. న. 1. అలంకరణములధ్వని, నగలచప్పుడు; చూ, స్వరము. 2-ఒఒ: విణ. 2. మూర్కొనఁబడినది; 8. ఆక్రమించినది, అతిశయించినది.
ఆచంద్రతారకము. వా. వి. సూర్యచంద్రులున్నంతవఱకు: ఆచంద్రార్కము.
ఆచంద్రార్కము. —పై.—
ఆచమనము. సం. వి. అ. న. 1. ఆపోశనము. భోజనమప్పుడు పుడిసిట జలము పోసికొని మంత్రపూర్వకముగఁ బుచ్చుకొనుట, (అమృతమస్తు): చూ, శుద్ధాచమనము; 2. ఓం కేశవాయస్వాహా, నారాయణాయస్వాహా, మాధవాయస్వాహా, (అచ్యుతాయనమః, అనంతాయనమః, అచ్యుతానందగోవిందాయనమః) అనుచు ముమ్మారు చూపుడువ్రేలు పొడవుగా నిలిపి పుడిసిట జలము పోసికొని మంత్రపూర్వకముగాఁ బుచ్చుకొనుట; ఆచమనీయము. అం. 3. చూ, ఉపచారములు, ని. 4. కుసువేరు*: చూ, హ్రీబేరము.
ఆచమనీయము. సం. వి. అ. న. ఆచమనము: చూ, ఉపచారములు.
ఆచమించు. సం. స. క్రి. చూపుడువ్రేలు పొడవుగా నిలిపి పుడిసిట జలము గ్రహించి మూఁడుమార్లు పుచ్చుకొను, ఆపోశనించు: చూ, వారుచు. 1.
ఆచరణము. సం. వి. అ. న. అనుష్ఠానము, నడవడి: చూ, వర్తనము. 1.
ఆచరించు. సం. స. క్రి. నడచు: చూ, వర్తించు.
ఆచరితము. సం. విణ. నడపఁబడినది: చూ, ఉత్తేజితము.

ఆచాంతి. వం. వి. ఇ. స్త్రీ. ఆపోసనము: చూ, శుద్ధాచమనము.
ఆచామనకము. పం. వి. అ. వ. పీఁకెదాను చూ, పాత్రము. 6-3౫.
ఆచామము. పం. వి. అ. పుం. 1. నిస్రావము, గంజి, అన్న రసము: చూ, వారుపుడు; 2. అన్నముమీఁది గంజిపై మీఁగడ: చూ, వారుపుడు.
ఆచారఃప్రథమోధర్మఃి. న్యా. కులాచారము మొదటి ధర్మము.
ఆచారప్రమాణశబ్దము. సం. వి. అ. పుం. ఒకానొక అలం కారము: చూ, అలంకారము.
ఆచారము. సం. వి. అ. పుం: చూ, ఆచరణము; అం. 2. చూ, రసవదలంకారములు.
ఆచార్య. సం. వి. ఆ. స్త్రీ. వేదవ్యాఖ్యానము చేసెడు ఆఁడుది: చూ, స్త్రీ. 1-౧౨౧.
ఆచార్యకము. పం. వి. అ. వ. ఉపాధ్యాయత్వము: చూ, ఒజ్జనము.
ఆచార్యత్వము. సం. వి. అ. న. —పై.—
ఆచార్య బ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు ఉత్క-శబ్రాహ్మణులలో నొకతెగవారు. శుక్లయజుర్వేదులు. మాధ్యందిన శాఖవారు. చూ, బ్రాహ్మణులు.
ఆచార్యే అను బ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు సారస్వతులలోని రెండవతెగవారు. వీరు శుక్లయజుర్వేదులు. వీరు చేఁపలనుతప్ప యితర మాంసముల భుజింపనొల్లరు. ఈ శాఖలవారు కాంగడాయందును తత్సమీప వన్యముల యందును నివసించెదరు. వీరిలో నొకరికొకరికి సంబంధ బాంధవ్యములు కలవు. (రెండవ తెగవారు—ఆచార్యే అను బ్రాహ్మణులు కురుడుబ్రాహ్మణులు; ఖజూరీయబ్రాహ్మణులు-దీక్షితబ్రాహ్మణులు, నాగబ్రాహ్మణులు; శిష్టకరుణబ్రాహ్మణులు; రాయణీబ్రాహ్మణులు-వెదకబ్రాహ్మణులు,): చూ, బ్రాహ్మణులు.
ఆచార్యవ్యవస్థాదండపీతి, అం. చూ, కామందకము.
ఆచార్యాణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆచార్యుని పెండ్లామ, రూ-ఆచార్యాని: చూ, భార్య; 1-౬. 2. తనంతటనే మంత్ర వ్యాఖ్యానము చేసెడు స్త్రీ. చూ, స్త్రీ. 1-౧౨౨. (రూ-ఆచార్యావి.)
ఆచార్యావి. పం. వి. ఈ. స్త్రీ. —పై.—
ఆచార్యుఁడు. వం. వి. అ. పుం. 1. వేదవ్యాఖ్యానము చేయు వాఁడు: చూ, సన్మానితుఁడు; 2. గురువు: చూ, పంతులు. 1; 3. ఋషి: చూ, వన్నాసి, 1.
ఆచితము. సం. వి. అ. న. 1. పదిబారువులకొలఁది: 2. బండి తో(దే(దగినంత బరువు. బండిబరువు: చూ, శాకటము; విణ. 3. కప్పఁబడివది: చూ, స్థగితము. 4. సంగ్రహింపఁ బడినది; 5. పఱపఁబడినది: చూ, ఆస్తీర్ణము; పుం. 6. ఇరు వదివేల పలములయెత్తు.
ఆచోకి. వా. వి. జాడ, ఆచూకీ, కూపీ, (నేరగాని) జాడలు తీయుట.
ఆచోదనము. సం. వి. అ. న. మృగవ్యము: చూ, వేఁట. 3. (రూ-ఆచ్ఛోదనము.)
ఆచోలము. సం. వి. అ. పుం. జెండాకుచ్చు, కూర్చము: చూ, ప్రవిక.

ఆచ్ఛము, సం. విణ. అంతట పరిబద్ధమైనది: చూ, సమీచీనము. 2.
ఆచ్ఛాదనఫల. పం. వి. ఆ. స్త్రీ. ప్రత్తి; చూ, సముద్రాంత. 3.
ఆచ్ఛాదనము. సం. వి. అ. వ. 1. అడ్డపాటు; చూ, స్థగనము 1. 2. దోషమును గప్పుట: 3. శోక: చూ, వస్త్రము 1-౧; 4. క్రోపుడు: చూ, విషేధము.
ఆచ్ఛాదించు. సం. స. క్రి. కప్పు: చూ, స్థగనముచేయు.
ఆచ్ఛికము. సం. వా. వి. అచ్చతెమఁగు.
ఆచ్ఛురితకము. పం. వి. అ. న. 1. నఖక్షతవిశేషము; చూ, నఖక్షితము. 3; 2. ఒకానొకవవ్వు: చూ, హాస్యము. 1.
ఆచ్ఛోదనము. సం. వి. అ. న: చూ, రూ-ఆచోదనము.
ఆచంట. వా. వి. గ్రామనామము ఇంటిపేరుగాఁగలవారు.
ఆచక్కి. దే. వి. ఆస్థానము, ఆచోటు: చూ. తత్ర. 1.
ఆచూకి. దే. వి. (ఆ + చూడికి.) అందుల రహస్యము, జాడ, రూ-ఆచోకి: చూ, సూచన. 1.
ఆచోకి. దే. వి. —పై.—
ఆచోటు. దే. వి. ఏ: చూ, ఆచక్కి.
ఆజికము. సం. వి అ. న. ఆజిము, మేకలమంద: చూ, మేషము. 1-౨.
ఆజిగవము. పం. వి. అ. న. శివధనుస్సు, రూ-అజిగవము: చూ, బాణము. 1-౩౪.
ఆజిము. సం. వి. అ. వ: చూ, ఆజికము.
ఆజిలోమి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దనీలి*: చూ, రంజని.
ఆజివంజివము. సం వి. అ. పుం. కుటుంబము, ఆలుబిడ్డల తోడియునికి: చూ, సంసారము. 1.
ఆజానజదేవతలు. అం. చూ, దేవతలు.
ఆజానుబాహువు. సం. వి. ఉ. పుం. 1. సంపత్తు దీర్ఘాయుస్సు మొదలగునవి గలవాని గుఱుతు: చూ, లక్షణము. 1-౪౯; 2. దీర్ఘశరీరముగలిగిన బలముగలవాని గుఱుతు: చూ, లక్షణము. 1.౧౮.
ఆజాజీవి. పం. వి. ఇ. పుం. మేఁకలమంద బ్రదుకుగాఁగల వాఁడు, రూ-ఆజాజీవి: చూ, మేఁకలఁగాఁపరి.
ఆజానేయదేవతలు. అం. చూ, దేవతలు.
ఆజానేయము. పం. వి. అ. పుం. మేలుజాతి గుఱ్ఱము; చూ, హయము,
ఆజి. సం. వి. ఇ. స్త్రీ. 1. జగడము: చూ, యుద్ధము; 2.మిట్ట పల్లములు లేని నేల; చూ, భూమి 1-౧౦; 3. క్షణకాలము, చిటిక; చూ. వేర్కొన్నడి.
ఆజినము. సం.వి.అ.న.రూ-.అజినము, చర్మము:చూ, బెరకు. 1.
ఆజివయోని. సం. వి, అ. పుం. స్త్రీ. జింక: చూ, హరిణము. 1.
ఆజిసుఁడు. సం. వి. అ. పుం, మేఁకలమంద గలవాఁడు: చూ, ఆజాజీవి.
ఆజీవము. సం. వి. అ. పుం. జీవనోపాయము, బ్రదుకుతోర్పు: చూ. స్థితి, 5
ఆజుబాజు. వా. వి. దగ్గఅలో, ప్రక్క-నే.
ఆజువు. సం. వి. ఊ. స్త్రీ. 1. కూలిలేనిపని: చూ, వెట్టి; .2

బలాత్కారముగా నరకమునందు ద్రొబ్బుటవలన బాధ; చూ, శోకము.

అజృంభితము. అం. చూ, ఉత్తానకరణబంధములు.

అజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. = ఆన, అనుజ్ఞ, ఇది ఇట్లు చేయ వలసినదనెడి ఉత్తరువు ; చూ, నెలవు.

అజ్ఞప్తి. సం. వి. ఇ. స్త్రీ. = ఆన.—పై.—

అజ్ఞాచక్రము. అం. చూ, షట్చక్రములు.

అజ్ఞాతుఁడు. సం. విణ. ఆజ్ఞాపింపఁబడినవాఁడు: అనుజ్ఞాతుఁడు.

అజ్ఞానువర్తిని. సం. వి. ఇ. స్త్రీ. చెప్పిన ఉత్తరువును శిరసావహించి చేయునట్టి ఆఁడుది: చూ, స్త్రీ. 1,౧౧,

అజ్ఞానుసారిణి. సం. వి. ఇ. స్త్రీ.—పై.—

అజ్ఞాపనము. సం. వి. అ. న. ఆజ్ఞ; చూ, నెలవు.

అజ్ఞాపించు. సం. స. క్రి. ఆనతిచ్చు: చూ, నెలవిచ్చు.

అజ్ఞుఁడు సం. విణ రూ-అజ్ఞుఁడు; మూర్ఖుఁడు; (తెలివిలేని వాఁడు, తెలియఁజెప్పినను వినినివాఁడు.): చూ, స్తబ్ధుఁడు.

అజ్యాధార. సం. వి. ఆ. స్త్రీ. ఇర: చూ, నేతిచాలు.

అజ్యము. సం వి. అ. న. 1. నెయ్యి; చూ, హవిస్సు. 2; 2. ధూపద్రవ్యము: చూ, సరళదేవదారుబింక.

అజ్యాహుతి. సం వి. ఇ. స్త్రీ. నేతిహోమము: చూ, హోమము. 2

ఆట. దే. వి. 1. దూఱు. చూ, నెగ్గింపు 2. నర్తనము, వాక్యార్థము నభినయించుట: చూ, నృత్యము; (వినోదపుఆట: హిం అఖేలీ) 3. క్రీడ: చూ, విలాసము. 1; 4. ఎగతాళి: చూ, హాళి; 5. నువ్వులు లోనగువాని గానుఁగలో వేసి త్రిప్పుట చూ, గానుఁగాట; 6. ఆస్థానము, అక్కడ: చూ, తత్ర; అం. 7. ఆటతాళము: చూ, తాళము. 2. చూ, నూటకములు; చూ, స్వరము. ౭-౧౪౧-(౨) అం. 8. చూ, శోభవములు.

ఆటంకము. దే. వి. అడ్డంకి: సం. చూ, విరోధము. 1. (దీనిని పురుషోత్తమకవీయ మందు పంస్కృతముగా వాడియున్నారు.)

ఆటఁడాలు. దే. వి. బ. రూ-ఆట్రగడలు: చూ, ధాన్యము.

ఆటఁత్తియ. ద్వ. వి. నర్తకి, ఆటవెలఁది: చూ, లాసిక. (రూ-ఆటకత్తె.)

ఆటఁము. సం. వి. ఆ. పుం. 1. కూఁకటిమూఁగ: చూ, భృంగరాజము; 2. అకృష్టిక, ఆఁడుఱూఁబిచ్చుక: చూ, పిచ్చుక.

ఆటకాఁడు. దే. వి. వట్టివుఁడు. చూ, శైలూషుఁడు.

ఆటగొట్టు. దే. వి మూఁడుకఱ్ఱులుగల గొట్టు. దున్నినపొలము మీఁద దున్నెడు యంత్రము: చూ, హలము 1-౧.

ఆటడిగ్గియ. ద్వ. వి. క్రీడార్థము ఏర్పఱుపఁబడిన వడఁబావి: చూ, సరస్సు. 1-౧౫. (౪)

ఆటతాళము. వా. చూ. ఆటతాళము. (చూ, ఆట. 7)

ఆటతిప్ప. ద్వ. వి. క్రీడార్థము ఏర్పఱిచిన కొండ. ఆటపట్టు : చూ, పర్వతము. 1-౮.

ఆటతోఁట. దే. వి. 1. ఉద్యానవనము, ఆరాము, భార. ఆర. 7, ఆ.8: చూ, వనము. 2; 2. స్త్రీమదవనము, అంతఃపురస్త్రీలు మాత్రము విహరించుతోట. రామా. 3. ఆ: చూ, వనము. 2-౧.

ఆటపట్టు. దే. వి. 1: చూ, ఆటతిప్ప; 2. చూ, ఆటపాక; 3. వాసస్థానము; చూ, వీడుపట్టు. చూ, సదనము. 1-౧౮.

ఆటపాక. దే. వి. నాటకశాల: చూ, నాట్యశాల చూ, సదనము. 1-౫౫.

ఆటపైఆట. వా. వి. పేకాటలో వొకరకపు ఆట.

ఆటకాయతనము. వా. వి ఆకతాయతనము.

ఆటరి. దే వి. ఆటకత్తియ: చూ, లాసిక.

ఆటరూషము. సం. వి. అ. పుం. రూ-అటరుషము, ఆటరూషము, అడ్డసరము *. చూ, వైద్యమాత.

ఆటవికుఁడు. సం. వి. అ. పుం: చూ, అడవిమానిసి.

ఆటవిడుపు. దే వి 1, ఆఁడుకొనుటకై విద్యార్థులను కొంత నేపు వదలిపెట్టుట; 2. దినమంతయు నెలవొసంగుట: చూ, నెలవు. 3.

ఆటవెలఁది. ద్వ, వి. 1. బోగముది: చూ, వేశ్య: 2, ఆటకత్తె: చూ, లాసిక; అం. 3 ఒకానొకవృత్తము. ఇందు ఒకటి మూఁడు పాదములయందు మూఁడు సూర్యగణములును రెండు ఇంద్రగణములును, రెండు నాలుగుపాదములయందు ఐదేసి సూర్యగణములును గరిగి ప్రతిపాదమునను నాలుగవ గణావ్యక్షరము యతిగాగల పద్యము. "ఇనగణత్రయంబు-నింద్రద్వయంబును, హంసపంచకంబు-నాటవెలఁది."; చూ, వృత్తము. 1

ఆటాడు. దే. ఆ క్రి. క్రీడించు; చూ, చరలాడు.

ఆటి. సం. వి. ఇ స్త్రీ = ఆడి. జంపక్షివిశేషము, ఒకరకము బాతు; చూ, శరారి.

ఆటీతము సం. వి. అ. పుం: చూ, సంధి *.

ఆటు దే. వి తాడనము, అడుపు: చూ, మొత్తు. 1.

ఆటుపోటు. ద్వ. వి వగ: చూ, శోకము. 2.

ఆటువారము. ద్వ. వి బిచ్చము: చూ, యాచన 1.

ఆటోపము. సం. వి. అ పుం. తొందఱ: చూ, సంభ్రమము 1. (సంభ్రమము = తానుద్దేశించిన పనియందు మనస్సుతగిలిన మీఁదఁ కలుగు తొందఱ.); 2. గర్వము: చూ, హంకారము; 3. కపటము, పరద్రోహార్థ మొకటి యుద్దేశించినట్లు తెలిపి యొకటిచేయుట: చూ, వ్యాజము. 1

ఆటోపించు. సం. అ. క్రి 1. తొట్రుపడు: చూ, సంభ్రమించు; 2. గర్వించు: చూ, హంకరించు

ఆట్రగడములు. దే. వి. బ. రూ-ఆట్రగడలు: చూ, ధాన్యము.

ఆట్రగడఱు. దే. వి. బ.—పై —

ఆట్లఁడు. దే వి. దుష్టుఁడు : చూ, వ్యాధుఁడు. 2.

ఆట్లమ్మ దే. వి. ఒకానొక విసూచిరోగము. చూ, విషూచిక.

ఆట్లాట. దే వి. (ఆటలు + ఆట.) క్రీడ: చూ, విలాసము. 1.

ఆట్లాడు. దే. అ. క్రి (ఆటలు + ఆడు) క్రీడించు: చూ, చరలాడు.

ఆఠపుఁడు పం. వి. అ. పుం. అంతట టక్కుగలవాఁడు. చూ, వంచకుఁడు. 1.

ఆడ. దే. వి ఏ ఆస్థానము, ఆచక్కు చూ, తత్ర.

ఆడంబరము సం. వి. అ. పుం. 1 యుద్ధమందలి సంరంభము, యుద్ధ (వాద్యపు)ధ్వనోఁత, (పటహము:) చూ, స్వరము

2-౯౯: 2. యుద్ధమునకు సన్నద్ధుఁడగుట; 3. తొందఱ, చూ, సంభ్రమము. 1; 4. ఏనుఁగుయొక్క గీఁక: చూ: స్వరము. 2-౧౧౬; 6 ప్రారంభము, ఆయితము: చూ, సన్నాహము.

ఆదరము. పం. వి. అ. పుం ఆయితము: చూ, సన్నాహము.

ఆడాడ దే ద్ర 1. అందంద: చూ, మఱిమఱి; 2. అచ్చటచ్చట: చూ, అక్కడక్కడ.

ఆడాలు. దే. వి ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

ఆడి. సం. వి ఇ. స్త్రీ. ఆడెలు. మార్కం 2, ఆ. 20; చూ, శరారి. 1.

ఆడించు. దే. స. క్రి అంకించు; చూ. వెఱపించు

ఆడిక. దే. వి. 1. దూఱు: చూ, నెగ్గించు; 2. బాలక్రీడావిశేషము: చూ, బాలక్రీడ.

ఆడికపడు. ద్వ, అ. క్రి తిట్టుపడు. చూ, వీటిబోవు.

ఆడికోడలు. దే వి. చూ, బాలక్రీడ.

ఆడికోలు. దే. వి 1 కప్పము, పన్ను: చూ, శిస్తు 1; 2. దూఱు. చూ, నెగ్గించు

ఆడిపోసికొను. దే. స క్రి. దూఱు: చూ, నెగ్గించు.

ఆడు. దే. అ. క్రి. 1. అల్లాడు. చూ, సలించు; 2. ఆటాడు, క్రీడించు: చూ, చరలాడు; 3. చిందుద్రొక్కు: చూ, మలఁపుగొను; 4. స్నానముచేయు: చూ, స్నానమాడు; 5. నాటు, చూ, మొలవేయు; 6. చెరలాడు, మలయు. చూ, విహరించు; 7. తిరుగు, చూ, సంచరించు; స. క్రి. 8. దూఱు. చూ, నెగ్గించు; 9. భాషించు, మాటాడు: చూ, వచించు; 10. ఆచరించు, నడపు. చూ, వర్తించు; 11. నువ్వులులోనగువాని గానుగలోవేసిత్రిప్పు.

ఆడుకొను. దే. స. క్రి. 1. దూఱు: చూ, నెగ్గించు; 2. ఆటలాడుకొను.

ఆడువరి. దే వి, కోటకొఱకు, అలంగము: చూ, వప్రము.

ఆడె. దే వి. 1 కడితమునందు ఏకదేశము; 2. ఏఱుజాజి *: చూ, సుభిక్ష.

ఆడెఫలు. దే వి మేఘపరంపరలు, మొగిలిదొంతికలు: చూ. మెఘము. 1-౧౫ (రూ-ఆడెబలు)

ఆడెలు వై. వి, 1.—పై.—; 2. బాతు: చూ, శరారి; 3. కొక్కెర: చూ, బకము: (రూ-ఆడేలు.)

ఆఢకము. సం వి అ. న నాలుగుకుంచముల కొలఁది, ఆఢకి: చూ, తూము. 3.

ఆఢకి. సం. వి. ఈ. స్త్రీ. 1.—పై.—; 2. తొవరి ధాన్యము; చూ, ధాన్యము; 3. అడవికందితీఁగె, అడవితొగరి, కంది*: చూ, సురాష్ట్రిము 3; 4. తొగరిమన్ను: చూ, సురాష్ట్రిజము. 2.

ఆఢకికము. సం. విణ. తూమెడు విత్తులు విత్తఁదగిననేల. చూ, భూమి. 1-౧౩. తద్విశేషములు.—ద్రౌణికము: చూ, భూమి. 1-౬౮.

ఆఢ్యుఁడు. పం. విణ. 1. ధనికుఁడు. అచ్చుకుప్ప; చూ, పంపన్నుఁడు: 2. ప్రార్థింపఁదగిన వాఁడు; 3. మంచి మనస్సుగలవాఁడు.

ఆణవీనము. సం. వి. అ. న. నల్లవడ్లు పండెడునేల: చూ. భూమి. 1-౩.

ఆణి. సం. వి. ఇ. పుం. స్త్రీ. 1. ఇరుసు తుదిచీల, చాయమేకు; చూ, బండికన్ను. (రూ-ఆణీ, అణి.); 2. అంచు, కొంగు: చూ, మైజాఱు; 3. ఎల్ల: చూ, సీమ. 1; 4. అడ్డసారె. చూ, వ్యవహారము. 4. దే. వి. (1) మౌక్తికము, ఆణిముత్తియము: రూ-ఆణీ: చూ, రత్నము. 1-౧; 2. రూ-ఆణీ, కీలకము: చూ, మర్మము. 1.

ఆణికాఁడు. దే. విణ. రూ-ఆణీకాఁడు, మర్మముఁ దెలిసిన వాఁడు: చూ, మర్మజ్ఞుఁడు.

ఆణిపూస. దే. వి. మౌక్తికము, ముత్తెపుచిప్పవలన విడువఁబడినది. చూ, రత్నము. 1-౧.

ఆణిపోటు. దే. వి, జీవస్థానమునందు పొడిచిన పోటు: చూ, పోటు. 4.

ఆణిము. దే. వి. మేలుతరము: చూ, శ్రైష్ఠ్యము.

ఆణిముత్తెము. దే. వి; చూ, ఆణిపూస. (రూ-ఆణిముత్తియము.)

ఆణియ. దే. వి. రూ-ఆణె, దద్రురోగము; చూ, దద్రువు.

ఆణియము. దే. వి. మాగాణి, రూ-ఆణెము: చూ, దేశము.

ఆణీ, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-ఆణి.

ఆణీకాఁడు. దే, వి; చూ, రూ-ఆణికాఁడు.

ఆణె. దే. వి. చూ, రూ-ఆణియ.

ఆణెము. దే. వి. 1.—పై.—; 2: చూ, రూ-ఆణియము.

ఆత్. సం. అవ్య. 1. కొంచెము: చూ, స్వల్పము; వా. 2. కాకిని యెగురగొట్టుటయందగు ధ్వన్యనుకరణము. "ఆత్ కాకి, ఆష్‌కాకి. హాష్‌కాకి." (గోదావరీమండలమున వాడుక.)

ఆతంకము. సం. వి, అ. పుం. 1. తాపము: చూ, సంతాపము; 2. పేరుటకై పాలలో మజ్జిగ మిడుచుట, చేమిరి: చూ, తోడు. 4; 3. మద్దెలమ్రోఁత: చూ, స్వరము. 2-౭౮; 4. బిరుపు: చూ, సాధ్వసము. 1; 5. తెగులు: చూ, రోగము. 1: 6. శివునిధనువు: చూ, బాణము. 1-౮౩; 7. = అడ్డంకి: చూ, సంరోధము. 1.

ఆతంకితుఁడు. సం. విణ, అదురుగుండియ: చూ, వెఱపరి.

ఆతంచనము. సం. వి. అ. పుం. 1. పేరుటకై పాలలో మజ్జిగ మిడుచుట, చేమిరి: చూ, తోడు. 4; 2. పాతఱ: చూ, లిబ్బి. 1; 3. తనివి; చూ, సాహిత్యము; 4. కరగించుట; అవ్య. 5. త్వరితము: చూ, స్యదము. 3.

ఆతఁడు. దే. స. ఏ. (ఆ + డు) ఆమనుష్యుఁడు. చూ, రూ-ఆతఁడు.

ఆతగాఁడు. దే. స. ఏ. (ఆతఁడు + కాఁడు.) ఆమనుష్యుఁడు. రూ-ఆతగాఁడు; చూ, రూ- ఆతఁడు.

ఆతట్టు. దే. వి. ఆవైపు. చూ, ఆచిక్కు.

ఆతతము. సం. విణ. విరివియయినది: చూ. విపులము. (నిడుపు వెడల్పు మొ॥ వానిచేత హెచ్చైనది.)

ఆతతాయి. సం. విణ. 1. = ఆకతాయ: చూ, వ్యాధుఁడు. 2; 2. చంపనుద్యుక్తుఁడైనవాఁడు. (వీరాఱుగురు. — అగ్నిదుఁడు = ఇంటనిప్పిడువాఁడు; విషము పెట్టువాఁడు, కత్తిగొని నఱుకువాఁడు, ధనము దోచుకొనువాఁడు, నేల వపహరించువాఁడు, ఒకనిభార్యను జెఱపట్టువాఁడు.)

ఆతతాయిలు. అం: — 2. పై—

ఆతను. వా. స: చూ, ఆతఁడు.

ఆతపత్రము. సం. వి. అ. న. 1. గొడుగు: చూ, వారిత్ర : 2. గ్రుడ్డికామంచి*: చూ, తృణము. 1-౧౩.

ఆతపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చేఁతలాసి*: చూ, శకుల; 2. దంతి*: చూ, విశల్య.

ఆతప్యనీయము. అం. వ్రీహిధాన్యము; చూ, ధాన్యము.

ఆతపము. సం. వి. అ. పుం. ఎండ: చూ, వెలుఁగు. 3.

ఆతరము. సం. వి. అ. పుం. ఓడకిచ్చెడుకూలి, కేవు: చూ, తరపణ్యము.

ఆతరుఁడు. సం. వి. అ. పుం. ఓడదాఁటించువాఁడు; చూ, తరపణ్యుఁడు.

ఆతర్పణము. సం. వి. అ. న. 1. తనివి: చూ, ఆతంచనము. 3; 2. మంగళార్థమైన పూఁత; చూ. సమాలంభము. 1.

ఆతల. దే. వి. ఆవలిదరి: చూ, పారము. 1.

ఆతానము. సం, వి. అ. న. పడుగు: చూ, మగ్గము.

ఆతాపి. సం. వి. న్. పుం 1. చిల్లము, చీపరపిట్ట: చూ, హరి వాహనుఁడు. 3; 1. చెమరుకాకి: చూ, వాయసము. 1-ఎ.

అతామ్రఫలము. సం. వి. అ. పుం. అంకోలము. టోపుగు. *: చూ, మహాయమళపత్రిక.

ఆతాయి. సం. వి. ఇ. పుం. 1. చీపరపిట్ట; చూ, ఆతాపి. 1; 2. చెమటకాకి: చూ, ఆతాపి. 2: 3. చీపురు; చూ, సమ్మార్జని.

ఆతి. సం. వి. ఇ. స్త్రీ. ఆడెలు: చూ, శరారి.

ఆతిథేయము. సం. వి. అ. న. అతిథిసత్కారము, పరులను ఆదరణచేయుట; చూ, విందు. 2: విణ. 2. అతిథికి యోగ్యమైన యన్నాదులు: ఆతిథ్యము.

ఆతిథ్యము. సం. వి. అ. న. 1. అతిథిక్రియ: చూ, విందు. 2; 2. ఆతిథులకొఱకయిన యన్నాదులు; ఆతిథేయము: 3. తిథి లేనిదిగా నుండుట.

ఆతిథ్యుఁడు. సం. వి. అ. పుం. విందునకుపిలువబడినవాఁడు: చూ, విందు. 4.

ఆతుది. దే. వి. దినభవము: చూ, నాఁటిది.

ఆతుమ. వై. వి. 1. = ఆత్మ: చూ, పరమాత్మ; 2. = ఆత్మ, జీవాత్మ: చూ, హంసుఁడు.

ఆతురత: వై. వి. తొందరపాటు; చూ, సంభ్రమము. 1.

ఆతురపడు. మి. అ. క్రి. (ఆతురము + పడు.) శ్రమపడు, లంపటపడు: చూ, వేసరు. 2.

ఆతురము. పం. వి. అ. న. = ఆత్రము. తొందఱ; చూ, సంభ్రమము. 1.

ఆతురుఁడు. సం. విణ. 1. తెగులుగొంటు: చూ, వ్యాధితుఁడు; 2. ఆసక్తుఁడు: చూ, లుబ్ధుఁడు. 2.

ఆతురే నియమోనాస్తి. న్యా. వ్యాధిగ్రస్తుఁడై పడియున్నవాని కే నియమమును లేదు.

ఆతోద్యము. సం. వి. అ. న. తతము, ఆనద్ధము, సుషిరము. ఘనము. (వీణె, మద్దెల, పిల్లనగ్రోవి, తాళము.) మొదలగు చతుర్విధ వాద్యములు, వాచిత్రము: చూ, స్వరము. 2. (ఆతోద్యము = ఘనము); 2. అంకుశము, అంకుసము: చూ, సృణి.

ఆత్తగంధము. సం, విణ. తిరస్కరింపఁబడినది. రూ-అత్తగర్వము: చూ, వహేలనము.

ఆత్తగర్వము. సం. విణ. చూ, ఆత్తగంధము.

ఆత్తము. సం. విణ. 1. పొందఁబడినది: చూ, సంపక్తము. 1. 2. అపహరింపఁబడినది: చూ, హృతము.

ఆత్మ. సం. వి. న్. పుం. 1. = ఆతుమ; చూ, పరమాత్మ; 2. = ఆతుమ, జీవాత్మ; చూ, హంసుఁడు; 3. మోక్షవిషయమైన జ్ఞానము. పరమాత్మస్వభావము: చూ. హృల్లేఖము. 2; 4. గుండె: చూ, హృదయము. 2; 5. ఒడలు; చూ, శరీరము; 6. అలవాటు: చూ, స్వభావము; 7. చేవ, ధైర్యము: చూ; స్థైర్యము. 1: 8. ప్రయత్నము; చూ, సన్నాహము; 9. నేత్రాదిదశేంద్రియములు గాక మనస్సు అను ఏకాదశేంద్రియము: చూ, హృషీకము. (చూ, ఇంద్రియము.); 10. గాలి: చూ, వాయువు; అం. 11. చూ. ఋత్విక్కులు: 12. చూ, ద్రవ్యములు.

ఆత్మంభరి. సం. విణ, ఇ. తన పొట్టపోసికొనువాఁడు; చూ, పొట్టకూటివాఁడు.

ఆత్మకీయము. సం. విణ, తన సంబంధమైనది: చూ, స్వకీయము.

ఆత్మగంధుఁడు. సం. వి. అ. పుం. జయింపఁబడినవాఁడు: చూ, విజయి.

ఆత్మగుప్త. సం. వి. ఆ. స్త్రీ. దూలగొండి. *: చూ, కూకశింబి.

ఆత్మఘోషము. సం. వి. అ. పుం. 1. కాకి: చూ, వాయసము. 1; 2. తనధ్వని: చూ, స్వరము. 2.

ఆత్మచ్ఛిద్రంనవళ్యంతి పరచ్ఛిద్రానుసారిణఃా. న్యా. "తప్పులెన్ను వారు తమతప్పు లెఱుఁగరు" "గురివెందగింజ తనక్రింది నలుపెఱుఁగదు" అనియుమొదలగు పామెతలు.

ఆత్మజ. సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు: చూ, సూన. 1; విణ. 2, తనయందుఁబుట్టినది.

ఆత్మజుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు: చూ, సూనుఁడు. 1; విణ. 2. తనయందుఁ బుట్టినవాఁడు.

ఆత్మజ్ఞానము. సం. వి. అ. న. మోక్షవిషయమైన బుద్ధి: చూ, హృల్లేఖము. 2.

ఆత్మజ్ఞుఁడు. సం. వి. అ. పుం. 1, మోక్షవిషయమైన జ్ఞానము గలవాఁడు; 2. పండితుఁడు: చూ, విద్వాంసుడు.

ఆత్మతుష్టి. అం. చూ, రసవదలంకారములు.

ఆత్మతుష్టిప్రమాణశబ్దము. సం. వి. అ. పుం. అలంకారవిశేషము: చూ, అలంకారము. 3.

ఆత్మదర్శకము. సం. వి. అ. న. అద్దము, రూ-ఆత్మదర్శనము: చూ, ముకురము.

ఆత్మదర్శనము. సం. వి. అ. పుం.—పై.—

ఆత్మనివేదనము. అం. చూ. భక్తిలక్షణములు.

ఆత్మనీనము. సం. విణ. తనకిష్టమగునది: ఆత్మహితము.

ఆత్మనీనుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు; చూ, సూనుఁడు. 1; 2. భార్య తోడఁబుట్టినవాఁడు, బావ: చూ, శ్యాలుఁడు.

ఆత్మప్రశంస. సం. వి. అ. న. తమ్మునుదామెచ్చుకొనుట: చూ, ఆత్మస్తుతి.

ఆత్మభువు. సం. వి. ఉ. పుం. 1. నలువ, బమ్మ: చూ, బ్రహ్మ. 1; 2 మరుఁడు: చూ, మన్మథుఁడు; 3. ఈసరుఁడు: చూ, శివుఁడు; 4. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 5 కొడుకు: చూ, సూనుఁడు. 1; స్త్రీ. 6. కూఁతురు: చూ, సూన. 1.

ఆత్మయోని. సం. వి ఇ. పుం. 1. నలువ; చూ, బ్రహ్మ. 1; 2. మరుఁడు, డెందమ్ముచూలి: చూ, మన్మథుఁడు.

ఆత్మరక్షణవిధి. అం. చూ. కామందకము.

ఆత్మలు. అం. జీవాత్మ, అంతరాత్మ, పరమాత్మ, నిర్మలాత్మ, శుద్ధాత్మ, జ్ఞానాత్మ, మహదాత్మ, భూతాత్మ, సకలాత్మ. (9) ఆత్మవత్సర్వభూతానిలో తనవలెనే సమస్త భూతములని తలంపవలయు.

ఆత్మవత్సర్వభూతాని యఃపశ్యతి సపశ్యతి. న్యా. సర్వభూతము లను దనవలెఁచూచువాఁడే దేవునిఁ జూచును.

ఆత్మవన్మన్యతేజగత్. న్యా. జగత్తును దనవలెనేచూచుకొనును.

ఆత్మవీరుఁడు. సం. వి. అ. పుం. 1. మనుష్యాదిజంతువు: చూ, ప్రాణి. 1; 2. బావమఱఁదికొడుకు, తోఁబుట్టువుకొడుకు: చూ, మేవల్లుఁడు. 1; 3. శృంగారనాయక సచివులలో నొకడు. (శృంగారనాయకునకు సచివులు నలుగురు.—పీఠమర్దుఁడు, విటుఁడు, చేటుఁడు, విదూషకుఁడు.): చూ, సచివుఁడు.

ఆత్మస్తుతి, సం. వి. ఇ. న ఆత్మప్రశంస.

ఆత్మహితము సం. విణ. తనకిష్టమగునది: ఆత్మనీనము.

ఆత్మామిషము. అం. చూ, షోడశసంధులు.

ఆత్మాశి. సం. వి. న్. పుం. చేఁప; చూ, మత్స్యము. 1.

ఆత్మీయము. సం. విణ. ఇతరులతో సంబంధములేనిది, తనది; చూ, స్వతంత్రము.

ఆత్రగాఁడు. దే. విణ. (ఆత్రము + కాఁడు.) త్వరపడువాఁడు: చూ, వేగిరకాఁడు.

ఆత్రము. వై. వి. ఆతుర, తొందఱ: చూ, సంభ్రమము. 1.

ఆత్రేయి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఋతుమతి, ముట్టుది: చూ, రజస్వల; 2. సప్తగోదావరులలో నొకభాగము: చూ, వది; 1-(ళ); 3. అత్రిభార్య; చూ, భార్య. 1-ఎ. 4. అత్రికూఁతురు. 5. ఒకానొకగోత్రము: చూ, ప్రవర. 1-(ఙ).

ఆత్రేయుఁడు. సం, వి. అ. పుం. 1. చందురుఁడు: చూ, హిమాంశువు: విణ. 2. అత్రిమహాముని కొడుకు: చూ, సవ్యాసి. 1.

ఆద. దే. వి. 1. గుండె: చూ, హృదయము. 2; వై. వి. 2. = ఆధి. మనోవ్యధ, వంత: చూ, శోకము. 2; 3. ఆరాటము, విచారము. భో. 4, అ. 316: చూ, సంతాపము

ఆదంత్రము సం. విణ. హక్కులేనిది: చూ, రూ-అతంత్రము.

ఆదట. దే. వి. 1. ధర్మము: చూ, సుకృతము 1; 2. చెలిమి. విజ్ఞా. వ్య. కాం. 141: చూ, స్నేహము 1; 3. తనివి: చూ, పౌహిత్యము; అవ్య. 4. అవంతరము. పిదప; చూ, పిమ్మట.

ఆదటపోవు. దే. అ. క్రి. (ఆదట + పోవు.) తనియు. చూ, తృప్తిపడు.

ఆదర్తుఁడు. సం. వి. అ. పుం. 1. లంకెమానిసి, కుదువయుంచిన బానిసీఁడు; చూ, సేవకుఁడు.

ఆదమఱపు. దే. వి. పువ్వెము: చూ, సుకృతము. 1; 2. కలఁత నొందకుండుట, తత్పరత: చూ, స్థాలిత్యము.

ఆదరణ. సం. వి. అ. పుం. గౌరవము: (రూ-ఆదరణము.) చూ, సన్మానము. 1.

ఆదరబాదర. దే. క్రి. విణ. అతిత్వరగా: (రూ-ఆచరబాదరగా.)

ఆదరము. సం. వి. అ. పుం. 1. ప్రియమైనది: చూ, సౌందర్యము; 2. గౌరవము: చూ, ఆదరణ.

ఆదరించు. సం. ప. క్రి. 1, పాటించు; చూ, సంభాళించు; 2. గౌరవించు: చూ, సన్మానించు.

ఆదరువు. వై. వి. 1. = ఆధారః, ఆసరా: చూ, సన్నిధానము. 2; 2. ఇల్లు: చూ, సదనము. 1.

ఆదర్శగజన్యాయము. న్యా. ఆంతయేనుఁగు చిన్నయద్దములోఁ గాన్పించుసెనుఱీతి.

ఆదర్శనము. సం. వి అ. న. 1. దర్శనము, చూపు: చూ, లక్షణము. 3; 2. అద్దము, ముఖముచూచుకొను గాజుబిళ్ళ: చూ, ముకురము.

ఆదర్శన్యాయము. న్యా. అద్దమువలె నిర్మలముగా నుండుననుఱీతి. (దీనినుండియే అద్దాలవారను ఇంటిపేరుగలవారు వెలువడిరి.)

ఆదర్శమలినన్యాయము. న్యా. అద్దమునకు మకిలివట్టుకొనిన సులువుగా పోవుననుఱీతి.

ఆదర్శము. సం. వి, అ. పుం. 1, 2: చూ, ఆదరము; 3. అష్టీలము: చూ, ముంజెమొలనూలు; 4. అర్థవివరణము: చూ, టీక; 5. ప్రతియైన (నకలు) పుస్తకము: చూ, ప్రతి. 2.

ఆదర్శితము. సం. విణ: చూపఁబడినది. చూ, ఆలోకితము.

ఆదా. వా వి. లాభము, ఆదాయము.

ఆదానము సం. వి. అ. న. 1. గ్రహణము, పుచ్చుకోలు: చూ, స్వీకారము 2; 2 గుఱ్ఱముయొక్క అలంకారము: చూ, భూషణము. 2-ఎ. (చూ, హయము. 1-ఓ) 3. రోగకారణము. (స్కందత్రయము,—ఆదానము, నిదానము, చికిత్స: చూ, వైద్యశాస్త్రస్కందములు; స్కందపంచకము.—రూపము, వేదనము, విజ్ఞానము, సంజ్ఞ, సంస్కారములు ఇవి బౌద్ధశాస్త్రోక్తములు: చూ, స్కందము): 4. అంబులపొదినుండి బాణమును ఎత్తుట.

ఆదాయము సం. వి. అ. పుం. 1. లాభము: చూ, లాభము. 1; 2. ఆయము: చూ, వచ్చుబడి; 3 ధనము చూ, హిరణ్యము. 3; 4. తామ్రపర్ణిసింధుసంగమము.

ఆదాయి. సం. వి. న్. పుం. చిండిపిట్ట: చూ, హరివాహనుఁడు 1-ఇ.

ఆదారిక. సం. వి. ఆ. స్త్రీ. = ఆధారి

ఆది. సం. విణ. 1. మొదటిది: చూ, మొదలు. 4; ఇ. పుం. 2. ప్రథమము: చూ, మొదలు. 4. అవ్య. 3. ప్రకాశము: చూ, వెలుతురు. 1; దే. వి. (1) చిహ్నము, గుఱుతు; చూ, లక్షణము. 1.

ఆదికొను. దే. అ. క్రి. కన్నువేయు: చూ, దృష్టించు.

ఆదిక్కు. సం. వి. శ్. పుం. (తె. ప.):—ఆతట్టు, ఆప్రక్క, ఆవంక, ఆవల, ఆవైపు.

ఆదిగౌడబ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు గౌడులలో నొకతెగవారు. ఋక్లయజుర్వేదులు. కాణ్వ, మాధ్యందినశాఖలకుఁ జేరినవారు. కొందఱు కృష్ణయజుర్వేదులును, ఆపస్తంబీయులును కలరు. వీరిలోకొందఱు ఆమిషాహారమును వర్జించిరి. కొందఱు ఆమిషసురాదుల గ్రహించి శక్త్యుపాసకులై యున్నారు: చూ, బ్రాహ్మణులు.

ఆదితాళము. సం. వి. అ. పుం. 1. తాళభేదము, ఎనిమిది అక్షరముల కాలము: చూ, తాళము. 2-ఈ. అం. 2. చూ, జన్యతాళములు. (చూ, తాళము. 2-౧౪.)

ఆదితేయుఁడు. సం. వి. అ. పుం. దేవుఁడు: చూ, వేలుపు.

ఆదిత్య. సం. వి. ఆ. స్త్రీ. నలువరాణి: చూ, సరస్వతి. 1; అం. చూ, వహీనతానములు.

ఆదిత్యభక్త. సం. వి. ఆ. స్త్రీ. ప్రొద్దుతిరుగుడు*: చూ, సూర్యానువర్తిని.

ఆదిత్యవారము. సం వి. అ. పుం. భానువారము, ఆదివారము, తొలివారము: చూ, వారము. 2

ఆదిత్యుఁడు. సం వి. అ. పుం. 1. దేవుఁడు: చూ, వేలుపు; 2. ఎండదొర: చూ, సూర్యుఁడు.

ఆదిత్యులు. అం. వీరు పండ్రెండుగురు—ఇంద్రుఁడు, ధాత, పర్జన్యుఁడు, త్వష్ట, పూషుఁడు, అర్యముఁడు, భగుఁడు, వివస్వంతుఁడు, విష్ణువు, ఆంశుమంతుఁడు, వరుణుఁడు, అజఘన్యుఁడు.

ఆదిత్స. సం. వి. ఆ. స్త్రీ. కోరిక: చూ, వాంఛ. 1.

ఆదివేపుఁడు. సం. వి. అ. పుం. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఆదిపర్వము. అం. చూ, పర్వములు.

ఆదిభిక్షువు. సం. వి. ఉ. పుం. తొల్జంగమయ్య: చూ, శివుఁడు. 1.

ఆదిభౌతికము. అం. చూ, తాపములు.

ఆదిమము. సం. విణ. ప్రథమము: చూ, మొదలు. 4.

ఆదియూధిక. సం. వి. ఆ. స్త్రీ. దాసనము*: చూ, హయజీవన మారకము.

ఆదిరాజు. సం. వి. న్. పుం. పృథుచక్రవర్తి. వైన్యుఁడు: చూ, రాజు. 1-౨౨.

ఆదివరాహుఁడు. సం. వి. అ. పుం. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఆదివారము. అం. చూ, ఆదిత్యవారము.

ఆదిశక్తి. అం. చూ, శక్తులు.

ఆదిశక్తులు. నం. వి: ఈ. స్త్రీ, సరస్వతి, లక్ష్మి, పార్వతి. (3).

ఆదిశేషుఁడు. నం. వి. అ. పుం. సర్పరాజు: చూ, సర్పము. 1-౧.

ఆదిష్టము. సం. వి. అ. న. 1. భుజింపఁగా మిగిలిన పదార్థము, ఉచ్ఛిష్టము: చూ, ఎంగిలి; విణ. 2. భుజింపఁగా మిగిలినది; 3. ఆనతియ్యఁబడినది; 4. ఉపదేశింపఁబడినది: చూ, ఉపదిష్టము; 5. ఏర్పఱుపఁబడినది. చూ, విహితము; అం. 6. చూ, షోడశసంధులు.

ఆదిహేవాకవర్ధని. అం. చూ, భిన్నషడ్జజ విభాషలు. చూ.

ఆదీనవము. సం. వి. అ. పుం. 1, ఆయాసము. అతలకుతలము. చూ, శ్రమము. 1: 2. దోషము; చూ, సొంటు; న: 3. రాగద్వేషాదులతోఁ గూడిన దుఃఖము; చూ, శోకము 2; విణ. 4. దోషము: చూ, సొంటు; 5. కష్టము; చూ, శోకము. 2.

ఆదీనవుఁడు. సం. విణ. ప్రతిక్రియ లేనివాఁడు: చూ, దురంతుఁడు.

ఆదుకొను. దే. అ, క్రి. 1. తాల్చు. "ఆదుకొన్న కావరమున." రాఘు. 4. ఆ: చూ, వహించు; సం. క్రి. 2. పాటించు. చూ, సంబాళించు.

ఆదుర్దా. వా. వి. జిడుపు; చూ, సాధ్వసము. 1; (వాడుక)

ఆదృతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రియమైనది: చూ, ముద్దు.

ఆదేయము. సం. విణ. గ్రహింపఁదగినది; చూ, ఉపాదేయము.

ఆదేశము. సం వి. అ. పుం. 1. ఆజ్ఞ: చూ, నెలవు; 2. ఉపదేశము, మంచిమాట; చూ, హితవచనము; 3. మంత్రోపదేశము. "బ్రహ్మోపదేశము" ఇత్యాది; 4. వ్యాకరణమున —ఒకటిని బోఁగొట్టి వచ్చు మఱియొకవర్ణము లోనగునది. వా. 5. మఱియొకదానిని దెలిపెడిది (దేశము)

ఆదేశించు. సం. స క్రి. ఆజ్ఞాపించు: చూ, నెలవిచ్చు.

ఆదేష్ట. సం. వి. ఋ. పుం. 1. ఆజ్ఞాపించువాఁడు; 2. అధ్వర (యజ్ఞము) తంత్రము నుపదేశించువాఁడు: చూ, యజ్ఞకర్త.

ఆదేష్టృడు. సం. వి. అ. పుం.—పై.—

ఆద్యంపూజ్యోగణాధిపః. న్యా. ఎల్లవేల్పులకన్న మొదట గణపతిని బూజింపవలయును.

ఆద్యంతరహితము. సం. వి. ఆ. న. 1 నశింపనిది, అనశ్వరము: చూ, శాశ్వతము; విణ. 2. మొదలు తుది లేనిది.

ఆద్యము. సం. విణ. 1. ప్రథమము, మొపటిది: చూ, మొదలు. 4: 2. ముఖ్యము, మేలుతరము: చూ, శ్రైష్ఠ్యము: 3. తీఁన దగినది: చూ, భక్ష్యము: 4. మునుపటిది: చూ, పూర్వము. 1.

ఆద్యుమంబరి. సం. వి. ఈ స్త్రీ. శమ్మమేడి*; చూ, మేడి.

ఆద్యూనము, సం. విణ. పదిమందికూడి పానముచేయుస్థలము, ఆపానము; చూ, సదనము. 1-(ఐఐ)

ఆథర్వణము. సం. వి అ. న. అథర్వమంత్రముల సమూహము, (అథర్వుఁడను ఋషిచేఁ జెప్పఁబడిన వేదము, అభేదోపచారమువలన అథర్వమనఁబడును.) అథర్వమంత్రముల సమూహముల పేళ్ళు—కారీషము, వార్మణము, సాహస్రము. (3) (చూ, వాఙ్మయము)

ఆధాతువు. నం. వి. ఉ. స్త్రీ. ఆధారిక, పెక్కు-కొఱుగల ఒక జాతిజెట్టి: చూ, జెట్టి. 1-౧.

ఆధానము. సం. వి. అ. న. 1. న్యాసము, ఉంచుట: చూ, సంభృతి. 2; 2. కప్పుట: చూ, స్థాపనము; 3. తాలుపు: చూ, సంభృతి. 2; పుం. 4 కట్టగట్టి నీళ్ళు నిల్పిన మడుగు, హ్రదము: చూ, సరస్సు. 1-౧.

ఆధానికము. సం. వి. అ. పుం. ఆధానమను ఉత్సవము. (ఆధానికము, పుంసవనము, సీమంతోన్నయనము చూ. సీమంతము ఇవి ఋతుకర్మములు.)

ఆధారకుండము. సం. వి. అ. న. కుండలు లోనగునవి యుంచెడు కుదురు, కుదురు, చుట్టకుదురు: చూ, మట్టు. 3.

ఆధారదండము. సం. వి. అ. పుం. వెన్నెముక; చూ, శల్యము. 1.

ఆధారము. సం. వి. అ. పుం.1.=ఆదరువు, ఆసరా: చూ, సన్నిధానము 2; 2. చెఱువు: చూ, సరస్సు. 1; 3. కుదురు, ఆవాపము: చూ, విల్లము. 4. గుద్ద: చూ, ముడ్డి; 5. మోసి కొనియుంచు ఆధారము. "ఆధారచక్రము."

ఆధారాధేయసంబంధము. అం. చూ, సంబంధములు.

ఆధారి. సం. వి. ఈ. స్త్రీ, కోరిందక: చూ, ధార్య (రూ-ఆధారిక.)

ఆధారిక. సం. వి. ఆ. స్త్రీ. 1.—పై.—; 2: చూ, ఆధాతువు.

ఆధార్మికుఁడు. సం. విణ. ధర్మబుద్ధి లేనివాఁడు; రూ-అధార్మికుఁడు.

ఆధి. సం. వి. ఇ. పుం. 1.=ఆచ, వంత, మనోవ్యధ: చూ, శోకము; 2. అగావు: చూ, తారకము (1); 3. కలుగునటెడి ఆశ: చూ, వాంఛ; 4. వ్యసనము, నేగి: చూ, శోకము; 5. ఇల్లు, ఉనికిపట్టు: చూ, సదనము. 1.

ఆధిక్యము. సం. వి. అ. న. గొప్పదనము, ఆతిశయము: చూ, హేరాళము. 1-ఁ.

ఆధిదైవికము. సం. విణ. చూ, తాపత్రయములు.

ఆధిపత్యము. సం. వి. అ. న. దొరతనము: ప్రభుత్వము: చూ, స్వారాజ్యము.

ఆధిభౌతికము. సం. విణ. భూతమువలనఁ గలిగినది. (భూతము =పృథివ్యాది.) చూ, తాపత్రయములు.

ఆధీగవము. సం. వి. అ. పుం. సామభేదము; చూ, ఉపాయములు.

ఆధీగవుఁడు. సం. వి. అ. పుం. 1. తల్లితోడఁ బుట్టినవాఁడు: చూ, మేనమామ: 2. మునిభేదము: చూ, సన్యాసి. 1.

ఆధీన్యము. సం. వి. అ. న. అధీనత్వము: చూ, అగపాటు. 2.

ఆధుతము. సం. విణ. కదలింపఁబడినది: చూ, వేల్లితము. 2.

ఆధునికము. సం. విణ. 1. సద్యఃకాలసంబంధమయినది: చూ, ఇప్పటిది; 2. నవీనము, క్రొత్త: చూ, హాస.

ఆధునికుఁడు. సం. విణ. క్రొత్తవాఁడు: చూ, నూతనుఁడు:

ఆధూతము. సం. విణ. 1. కదలింపఁబడినది: చూ, ఆధుతము: అం, 2. చూ, శిరఃక్రియలు.

ఆధేయపర్యాయము. సం. వి. అ. పుం, అలంకారవిశేషము: చూ, అలంకారము. 2.

ఆధోరణుఁడు. సం. వి. అ. పుం. ఆరోహుఁడు, మావటివాఁడు: చూ, హస్త్యారోహుఁడు.

ఆధ్మాతము. సం. విణ. 1. చప్పుడు చెయ్యఁబడ్డది; 2. కాల్చఁబడినది; 3. గాలి: చూ, వాయువు; 4. వాతరోగము: చూ, రోగము. 1-3; 5. దధి: చూ, పెరుఁగు. 1.

ఆధ్యాత్మికము. సం. విణ. ఆత్మవలనఁ గలిగినది.

ఆధ్యానము. సం. వి. అ. న. 1. చింత, తలఁపు: చూ, స్మృతి. 1; 2. ఇష్టానిష్టములగు పనులను గుఱించి యాలోచించుట; అం. 3. చూ, సంచారిభావములు.

ఆన. వై. వి. 1.=ఆజ్ఞ, ఉత్తరువు; చూ, నెలవు; అన్యదే. 2.క్రీస్తుశకసూచన. (ఆన=హూణశకః 1944, స్న=ఫసలీ 1354, శాలివాహన శకాబ్దాః 1866, కల్యాద్యబ్దాః 5045; ఇవి సమానములు.)

ఆనంజ్ఞుఁడు. సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు; చూ, శ్రీదుఁడు; 2. ముక్కంటి: చూ, శివుఁడు; విణ. 3. స్వారస్యము వెఱుఁగువాఁడు, వ్యవహారజ్ఞాన మామూలాగ్రము గ్రహించినవాఁడు.

ఆనంద. సం. వి. అ. పుం. చూ, సంవత్సరములు. (రూ-ఆనందము.)

ఆనందకాననము. సం. వి. ఆ. న. కాశి, బనారస్, వారణాసి: చూ, దేశములు. 1-౩౬.

ఆనందథువు. సం. వి. ఉ. పుం. సంతోషము. చూ, హ్లాదనము. 1.

ఆనందము. పం. వి. అ. న. 1.—పై.—; 2. చుట్టములు మొదలగువారినాలింగనాదులచే సంతోషపఱచుట: చూ, సభాజనము.

ఆనందని. అం. బ్రహ్మపట్టణము: చూ, దేశములు. 1-౬౧-(౧౩).

ఆనందపటము. సం. వి. ఆ, న. పెండ్లిలో వధూవరుల కిచ్చెడు వస్త్రము, నవోఢావస్త్రము; చూ, వస్త్రము. 1-౩౩.

ఆనందభైరవి. వా. వి. 1. ఒకానొకమందు; 2. ఒకానొక రాగము: చూ, స్వరము. 2-౪౪.

ఆనందమయకోశము. అం, చూ, కోశములు.

ఆనందము. సం. వి, అ. పుం. 1: సంతోషము. చూ, హ్లాదనము. 1; 2. ఆకసము: చూ, సురవర్త్మము. 3. వర్షించెడు సూర్యకిరణము; 4. చూ, రూ-ఆనంద; 5. సన్యాసుల సంప్రదాయమును దెలిపెడి గుఱుతు: చూ, లక్షణము. 1-౪౭; అం. 6. చూ, మానసిక పూజాకుసుమములు.

ఆనందాత్మ. సం. వి. న్. పుం. నలువ: చూ, బ్రహ్మ. 1.

ఆనందాలయము. సం. వి. అ. పుం. చంద్రునియొక్క లోకము: చూ, దేశములు. 1-౬౪-(౧)

ఆనందించు. సం. అ. క్రి. చూ, సంతోషించు.

ఆనందితము. సం. విణ. 1. సంతోషము నొందినది. చూ, హ్లాదనము. 1-౫; 2. సంతోషపెట్టఁబడినది, చూ, హ్లాదనము. 1-౧౧.

ఆనందుఁడు. సం. విణ, సంతోషముగల మనస్సుకలవాఁడు: చూ, హృష్టుఁడు.

ఆనకట్ట. దే. వి. ఏటియడ్డకట్ట; చూ, వేతువు. 1.

ఆనకదుందుభి, సం. వి. ఇ. పుం. శ్రీకృష్ణునితండ్రి: చూ, వసుదేవుఁడు.

ఆనకము. సం. వి. అ. పుం. 1, కరక్కాయవంటి మృదంగము, అంక్యము: చూ, వీఱె; 2-౧౯; 2. భేరీయను వాద్య విశేషము: చూ, వీఱె; 2-౨౬; 3 మృదంగాది ధ్వని విశేషము: చూ, స్వరము. 2-౬౮; 4. ఉటిమెడి మబ్బు: చూ, మేఘము. 1: 5. ఆఁడుగుఱి; చూ, భగము. 12.

ఆనతము పం. విణ. 1. వంగినది; చూ, భుగ్నము. 1: 2. చివర కొంచెము క్రిందికి వంగినది.

ఆనతి. ప్రై. వి. = ఆజ్ఞప్తి. ఆజ్ఞ: చూ, నెలవు.

ఆనతిచ్చు. ద్వ న. క్రి. (ఆనతి + ఇచ్చు.) ఆజ్ఞాపించు. ఓ॥. 4. ఆ. 125: చూ, నెలవిచ్చు. (రూ-ఆనతియిచ్చు.)

ఆనద్ధము. సం. వి. అ. న. మృదంగాది చర్మవాద్యము: చూ, వీణె. 2-౫౦; విణ. 2. కట్టఁబడినది: చూ, సందానితము. 1.

ఆనద్ధవాద్యములు అం. ఝల్లరి, మురజము, భేరి, పటహము, కరడ, కుడుక్క, హాసుక్క, ధక్క, డమరుకము, నిస్సాణము, సోల్లుక, బాణము, తుంబురి, దుందుభి, మర్దువు, డిండిమము, ఝర్ఝరము, పణవము. (18.)

ఆననము. పం. వి. ఆ. న. 1. ముఖము; చూ, వదనము. 2: 2. నోరు: చూ, వదనము. 1.

ఆనప. దే. వి. అలాబువు*: చూ, సొఱ. 1. (రూ-అనప.)

ఆనపకాయ. దే. వి. 1. వాగస్వరపుకాయ; చూ, సొఱ; 2. శాకములలో నొకటి, కూర ఆనప; చూ, సొఱ 1; 3. పీడకు పైభాగమున నమర్పఁబడుకాయ.

ఆనము. సం. వి. అ. పుం. ఊపిరి వెలికిఁబుచ్చుట, ఉచ్ఛ్వాసము: చూ, శ్వాసము.

ఆనయము. సం. వి. ఆ. పుం. 1. అవత్తి, పొందించుట: చూ, పొందింపు; 2. ఆహరణము. ఆహృతి: చూ, తెచ్చుట.

ఆనయించు. సం. న. క్రి. కొనివచ్చు: చూ, తెచ్చు.

ఆనర్తము. సం. వి. అ. పుం. 1. ఆటపాక; చూ, నదనము. 1-౫౫; 2. ఉదకము: చూ, సలిలము. 1; 3. పోరు: చూ, యుద్ధము. 1; 4. పశ్చిమసముద్రతీరమున ద్వారకకు సమీపమున నున్న దేశము: చూ. దేశములు. 1-౬౪-(౬); ఐ: 5. మనుష్యులు; చూ, ప్రజ; 6. ఏఁడాది; చూ, సంవత్సరము; 7. ఇష్టములేమి: చూ, రోఁత, 2.

ఆనవాలు. దే. వి. 1. రూ-ఆనాలు, గుఱుతు: చూ, లక్షణము. 1: 2. (ఆన + పాలు.) జున్ను. కూర్చిక. ఇవురఁగాచిన పాలు. (రూ-ఆవాలు.): చూ, స్తన్యము. 1-౪.

ఆనవాలుపట్టు. దే. స. క్రి. గుఱుతువట్టు: చూ, గుర్తించు.

ఆనాది. దే. వి. కిరాతుఁడు: చూ, వ్యాధుఁడు. 1.

ఆనాయము. సం. వి. అ. పుం. 1. చేవవల: చూ, వల. 1; 2. అంతట తీసికొనిపోవుట.

ఆనాయ్యము. సం. వి. అ. పుం. గార్హపత్యాగ్నిలోనుండి యెత్తి దక్షిణాగ్నియందుంచిన అగ్ని: చూ, వహ్ని. 1-౩.

ఆనాలు. దే. వి. 1. గుఱుతు: (అనికయైయుండునది) చూ, లక్షణము. 1; 2. కూర్చిక, జున్ను. ఇవురఁగాచినపాలు: చూ, ఆనవాలు. 2.

ఆనాహము. పం. వి. అ. పుం. 1. దైర్ఘ్యము, నిడుపు: చూ, సోగ: 2. మలమూత్రబంధరోగము. ఇరువాయికట్టు: చూ, మూత్రకృచ్ఛ్రము. 1-౧.

ఆనించు. దే. అ. క్రి. అడఁగజేయు, ఆను: చూ, వినుకు. 3.

ఆనిక. దే. వి. 1. ఆశ్రయము, ఆసరా; చూ, సన్నిధానము: 2. బలిమి: చూ, శక్తి. 1; 3. త్రాగుడు; చూ, సరకము. 3.

ఆనియ. దే. వి. దద్రురోగము. రూ-ఆనె; చూ, దద్రువు.

ఆనిర్హతుఁడు. సం. వి. ఆ. పుం. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఆనిలి. సం. వి. ఇ. పుం. ఆంజనేయుఁడు: చూ, వానరము. 1-౨.

ఆనీచదర్శి. సం. వి. న్. పుం. బుద్ధభేదము; చూ. బుద్ధుఁడు 1.

ఆనీతము. సం. విణ. 1. పొందింపఁబడినది: చూ, సంసక్తము. 1: 2. తేఁబడినది.

ఆనీలయష్టిక. సం. వి. ఆ. స్త్రీ. అంబుదఫలి *: చూ, మూలుగు. 2.

ఆను. దే. వి 1. జీవస్థానము, కీలకము: చూ, మర్మము 1; 2. ప్రథమము, మొదటిది: చూ, మొదలు. 4; ప. క్రి. 3. తిను; చూ, పావకు; 4. అడ్డగించు: చూ, సంరోధించు; 5. పానముచేయు, త్రాగు. చూ, త్రాగు; 6. అణఁచు. అదుము. కళా. 3, ఆ. 266: చూ, వినుకు 3; 7. అడఁగఁజేయు. చూ, వినుకు, 3. 8. ధరించు, తాలుచు; చూ, వహించు: అ క్రి. 9. ఆనికయగు. చూ: వహించు.

ఆనుకట్టు. దే. వి ఊనుకొనెడు కట్టు: చూ, పట్టుఁగొమ్మ.

ఆనుకూల్యమగు. మి. అ. క్రి. అనుకూలపడు: చూ, సరిపడు. 1.

ఆనుకూల్యము. సం వి. అ. న. ఒద్దిక; చూ, స్నేహము. 1.

ఆనుకొను. దే. అ. క్రి. న. క్రి. ఆనికయగు: చూ, వహించు.

ఆనుగ. దే. వి. ఆనప*: చూ, సొఱ. 1.

ఆనుగము. దే. వి. రూ—పై.—

ఆనుగు. దే. వి. —పై.—

ఆనుగుణ్యము. సం. వి. అ. న. అనుగుణభావము, ఒద్దిక; చూ, స్నేహము. 1.

ఆనుఱుబిల్ల. దే. వి. ఒఱగుదిండు: చూ, లోడు.

ఆనుపూర్వి. సం విణ. న. ఈ. స్త్రీ. 1. అనుక్రమము, వరుసక్రమము, ఒకటి వెంబడి యొకటి: చూ, విధము. 1; 2. అనుక్రమణిక: చూ, పరిపాటి.

ఆనుపూర్వ్యము. సం. వి. అ. న.—పై.—

ఆనువు. దే. వి. బలము: చూ, శక్తి. 1.

ఆనె. దే. వి; చూ, రూ-ఆనియ.

ఆనేత. సం. విణ. 1: చూ, పొందించువాఁడు; 2: చూ, తెచ్చువాఁడు.

ఆనేతవ్యము, సం. వి. అ. న. 1. ఆనయము: చూ, తెచ్చుట; విణ. 2. పొందింపఁదగినది; ఆనేయము; 3. తేఁదగినది; అనేయము, ఆహార్యము.

ఆనేయము. సం. విణ. 1: చూ, ఆనేతవ్యము. 2; 2; చూ. ఆనేతవ్యము. 3.

ఆన్వయికుఁడు. సం. వి. అ. పుం. కౌలమతస్థుఁడు: చూ. కౌలుఁడు.

ఉద్గీథము, సం. వి. అ. పుం. 1. సామవేదము: చూ, వేదము. 1-ఎ; 2. సామవేదముయొక్క భాగము: చూ, వేదము. 1-ఎఁ; 3. సామవేదములోని ప్రణవము: చూ, వేదము. 1-ఎఁ ; ఓమ్, ఓమ్, ఓం. దీనికి ప్రణవమనియు, ఓంకారమనియు, ఉద్గీథమనియు, ఏకాక్షరమనియు, తారక మనియు, శబ్దబ్రహ్మమనియు నామాంతరములు గలవు. 4. సామగానము: చూ, స్వరము. 2-ఁగ: 5. గుడారము : చూ, సదనము. 1-ళం; 6. అంబుదము: చూ, మేఘము. 1; 7. దండు విడియుచోటు: చూ, శిబిరము.

ఉద్గీథుఁడు, సం. వి. అ. పుం. 1. చందురుఁడు: చూ, హిమాం శువు; 2. ఒకానొక ఋత్విజుఁడు. చూ, ఋత్విజుఁడు. 1.

ఉద్గీరణము, సం. వి. అ. న. ఉద్గిరి : చూ, క్రిమింగుడు.

ఉద్గీర్ణము, సం. విణ. 1. క్రక్కఁబడినది: చూ, వాంతము. 2; 2. చూ, ఆరోహివర్ణగతాలంకారములు. చూ, అలంకారము.

ఉద్గూర్ణఁ, సం. విణ. పైకెత్తఁబడినది. పొడవుగా నెత్తఁబడిన శస్త్రాదులు: చూ, ఉదస్తము.

ఉద్గ్రాహము, సం. వి. అ. పుం. 1. ఎగఁబట్టుట: చూ, శ్వాసము; 2. ఉగ్గిలి: చూ, ఉగ్గము; 3. ఎగరవేసిపట్టుట; 4. చెంబుమీఁది అంచును బట్టుట.

ఉద్గ్రాహితము, సం. విణ. 1. ఉపన్యాసము చేయఁబడ్డది: చూ, వ్యాఖ్యాతము. 2; 2. కట్టఁబడినది: చూ, సందానితము. 1; 3. గ్రహింపఁబడినది: చూ, సృజ్యము.

ఉద్గ్రీవము, అం. చూ, స్థితకరణబంధములు. (చూ, బంధములు.)

ఉద్గ్రీవుఁడు, సం. విణ. 1. పైకెత్తఁబడిన మెడగలవాఁడు: చూ, ఉన్ముఖుఁడు; 2. గర్వముగలవాఁడు: చూ, హేరంబుఁడు.

ఉద్ఘటనము, సం. వి. అ. న. 1. ఏతము: చూ, తలము. 2; 2. నూతిరాట్నము: చూ, గిఱిక.

ఉద్ఘుటితము, సం. వి. అ న. సంభోగక్రియాభేదము: చూ, రతి బంధము. 1-(ఁ).

ఉద్ఘట్టము, సం. వి. అ. పుం. 1. తాళప్రాణకళాభేదము: చూ, తాళము. 2; 2: చూ; తాళము. 2.

ఉద్ఘట్టితము, అం. 1. చూ, చరణక్రియలు; 2. చూ, కరణములు.

ఉద్ఘనము, సం. వి. అ. పుం. 1. చెక్కెడుబ్రామునికి ఱోతగా క్రిందనుంచుకొనెడి బల్లలోనగునది: చూ, దాఁగలి. 1; 2. కాఁచి సాగఁగొట్టెడు ఇనుము బంగారులోనగు వానికి ఱోతగా క్రిందనుంచెడు ఇనుపముద్దలోనగునది: చూ, దాఁగలి. 3.

ఉద్ఘము, సం. వి. అ. పుం. 1. ఇది వృత్తియందు ఉత్తరపదమై శ్రేష్ఠతను తెలుపును. "గవోద్ఘము" మొ; 2 అగ్ని : చూ, నిప్పు; 3. అఱచేయి: చూ, హస్తము; 4. దేహమునందలి గాలి: చూ, వాయువు. 1-ఁ-(3).

ఉద్ఘాటనము, సం. వి. అ. న. 1. ఏతము: చూ, తలము. 2; 2. నూతిరాట్నము: చూ, గిఱిక; 3. తెఱచుట: అవ్య. (అప.) 4. తెఱచుట.

ఉద్ఘాటించు, సం. స. క్రి. అగలు, ప్రచ్ఛు: చూ, స్ఫోటించు.

ఉద్ఘాటితజ్ఞ, సం. వి. ఆ. స్త్రీ. ప్రజ్ఞ: చూ, సామర్థ్యము. 1.

ఉద్ఘాటితము, సం. విణ. ఉగ్గడింపఁబడినది: చూ, వ్యాఖ్యాతము. 2; 2. భేదింపఁబడినది: చూ, భేదితము.

ఉద్ఘాతము, సం. వి అ. పుం. 1. ఇనుపగుదియ: చూ, ముద్గరము; 2. కాలితొట్రుపాటు: చూ, కాలుజాఱుట; 3. దెబ్బ: చూ, హతి; 4. ప్రారంభము, కడఁక; చూ, సన్నాహము; 5. కథావిభాగము: చూ, నాటకము. 1; 6. అభ్యాదానము: చూ, సన్నాహము; 7. వాయుభక్షణాభ్యాస యోగము, వాయువును నిలిపేయోగము, రేచక పూరక కుంభకములు, కుంభకాదిత్రయము. (చూ, త్రయము.); 8. శస్త్రము: బరిగోల: చూ, బాణము. 1; విణ. 9. ఉన్నతమైనది: చూ, సోగ. 2-3.

ఉద్ఘుష్టము, సం. విణ. ఉద్ఘోషింపఁబడినది.

ఉద్ఘోషము, సం. వి. అ. పుం. ఆర్తకంఠధ్వని. మొఱ: చూ, స్వరము. 2.

ఉద్ఘోషించు, సం. అ. క్రి: చూ, మొఱ్ఱపెట్టు.

ఉద్దండము, సం. విణ. 1. పొడవైనది: చూ, సోగ. 2-3; 2. ఎక్కువైనది; చూ, హేరాళము. 1-౫.

ఉద్దండపాలము, సం. వి. అ. పుం. 1. ఒకరకము సర్పము: చూ, సర్పము; 2. ఒకానొకచేప: చూ, మత్స్యము. 1-౧౫.

ఉద్దండించు, సం. అ. క్రి. 1: చూ, ఎక్కుడగు; 2. ఈసు: చూ, పొడవగు.

ఉద్దంతురము, సం. వి. అ. పుం. 1. ఉన్నతము: చూ, సోగ. 2; 2. మిట్టపండ్లది; 3. భయంకరము: చూ, రసములు.

ఉద్దంతురుఁడు, సం. వి. అ. పుం. 1. ఉత్కటదంతుఁడు: చూ, మిట్టపండ్లవాఁడు; 2. పొడవైనవాఁడు: సాఁగుమానిసి: 3: చూ, కరాణుఁడు,

ఉద్దంశము, సం. వి. అ. పుం. నల్లి: చూ. రక్తాంగము. 4.

ఉద్దసవు, దే. వి. 1. కుదువ: చూ, వారకము (1). 2. వడ్డీలేని యప్పు; ఉద్దర, ఉద్దరువు; (సం. ప.) :— ఉద్ధారము.

ఉద్దసు, దే. వి. రూ-బ. ఉద్దాలు. ఒకరకము పాదరక్షలు; చూ, సమ్మాళిగలు.

ఉద్దర, దే. వి. 1. కుదువ: చూ, వారకము (1); 2. వడ్డీలేని యప్పు: చూ, ఉద్దసవు. 2.

ఉద్దరి, ద్వ. వి. (ఉద్ద + దరి.) 1. వాటమై మిక్కిలి పొడవైన గట్టు, నదిలో దిగుటకు ననువుకాని దరి; 2. మనుష్యునికి అందనిలోఁతు: చూ, లోఁతు. 2.

ఉద్దరువు, వై. వి. 1. = ఉద్ధారః. ఆధి; చూ, తాకట్టు; 2. నేలలోనగునవి యుంచి తీసికొనెడి వడ్డిలేని యప్పు. చూ. ఉద్దసవు. 2.

ఉద్దవడి, దే. వి. 1. శీఘ్రము. చూ, స్యదము; 2. క్రమము: చూ, విధము. 1.

ఉద్దవిడి, దే. వి. 1. శీఘ్రము. జై. 5, ఆ.14: చూ, స్యదము; 2. క్రమము; చూ, విధము. 1.

ఉద్దానము, సం. వి. అ. పుం. 1. నిబంధనము: చూ, సమ్మె: 2. అనుబంధము: చూ, బంధము. 1; 3. స్మరణము తప్పుట: చూ, విస్మృతి.

ఉద్దామము, సం. వి. అ. న. 1. అధికము: చూ, హేరాళము. 1: విణ. 2. అడ్డములేనిది: చూ, నిరర్గళము.

ఉద్దాముఁడు, సం. వి. అ. పుం. 1. పీటితేఁడు: చూ, వగుణుఁడు. 1; విణ. 2: చూ, కట్టులేనివాఁడు; 3. అడ్డపాటులేనివాఁడు: చూ, స్వతంత్రుఁడు.

ఉద్దాలకము, సం. వి. అ. పుం. 1. జొన్నలలో భేదము, రక్తఘూర్ణము: చూ, ధాన్యము: 2. వ్రీహిభేదము: చూ, ధాన్యము; 3. అక్షోటము*: చూ, కొండగొనుఁగు, కొండగొనుఁగు పువ్వు (అని కొందఱు): 4. ఒకమణి; చూ, రత్నము. 1-౧౦-(౧).

ఉద్దాలకుఁడు, సం. వి. అ. పుం. ఉద్దాలకుఁదనుమునిః చూ, సన్న్యాసి. 1-౧౯.

ఉద్దాలము, సం. వి. అ. పుం. 1. విరిగి*: చూ, శ్లేష్మాతకము; 2. గుగ్గిలము *: చూ, గుగ్గులువు.

ఉద్దాలు, దే. వి. బ. రూ-ఏ-ఉద్దము. చెప్పులు. హంస, 3. ఆ. 90: చూ, సమ్మాళిగలు.

ఉద్ది, దే. వి. 1. ఉబ్బ, జిత: చూ, సంగడి. 5: 2. గూడలు లోనగు వానితోఁజిల్లు నీళ్ళుపాఱెడు కాలువ మొదట పచ్చిక పెళ్ళలు మొచలగు వానిచే నేర్పరుపఁబడిన మిట్టు; 3. ఒకరకము సస్యము: చూ, సస్యము 1; 4. ఒకరకము ధాన్యము: చూ. ఉద్దులుः వై. వి. 5 = వృద్ధి. పెంపు: చూ, హేరాళము. 1; విణ. ఏ. 6. పోలిక: చూ. సమానము. 2.

ఉద్దించు, దే. స. క్రి. 1. జితపఱచు. కళా. 8, ఆ. 98: చూ, సమపఱచు; 2. పోలు. ఉ. హరి. 2, ఆ. 146 చూ, సరిపోలు.

ఉద్దికాఁడు, దే. వి. 1. రూ-ఉద్దీఁడు, జితయైనవాఁడు. చూ, సమానుఁడు; 2. చెలికాఁడు. అచ్చ. అర, కాం. 59; చూ, స్నేహితుఁడు. 1; 3. నేర్పరి. రూ-ఉద్దీఁడు: చూ. సమర్థుఁడు.

ఉద్దితము, సం. విణ. కట్టఁబడినది: చూ, సందానితము. 1.

ఉద్దినము, సం. వి. అ. న. పట్టపగలు. కుతపము: చూ, పగలు.

ఉద్దియ, వై. వి. 1.=ఉద్యోగః ఆయితము: చూ, సన్నాహము; 2. పోలిక: చూ, సమానము. 2.

ఉద్దియనేయు, వై. అ. క్రి. (ఉద్దియ + చేయు.) తలపెట్టు. నై. 8. ఆ. 17: చూ. సమకట్టు. 2.

ఉద్దిష్టము, సం. విణ. 1. ఉద్దేశింపఁబడినది: చూ, స్మృతము; అం. 2. షట్ప్రత్యయములలో నొకటి. ఈ వృత్త మెన్నవ ఛందంబునం దెన్నవదనఁ జెప్పుట. వృత్తాక్షరము లెన్నో యన్నవ ఛందంబు. వృత్తాక్షరములను గురు లఘువులు చేసి కొని వానిక్రింద 1, 2, 4, 8 అని రెట్టించి వ్రాయుచు లఘువులక్రింది యంకెలను గూడి యందొకటి చేర్చిన నన్నవ సమవృత్త మగును: చూ, షట్ప్రత్యయములు: అం. 3. చూ, ప్రస్తారప్రత్యయ ప్రాణములు.

ఉద్దీఁడు, దే. వి. చూ, రూ - ఉద్దికాఁడు.

ఉద్దీక్షణము, సం. వి. అ. పుం. తాలప్రాణభూతమైన కళావిశేషము: చూ, తాళము. 2.

ఉద్దీపకము, సం. వి. అ. పుం. 1. కొండచీమ, వజ్రహేతువు: చూ, పిపీలిక; 2. చెట్టున తెల్లటిబెట్టు నల్లచీమ, అస్థ్యుపదేహిక: చూ, పిపీలిక; విణ. 3. వెలిగించునది, చూ, వెలుతురు.1 ౧౨.

ఉద్దీపనము, సం. వి. అ. న. కాంతి : చూ, వెలుతురు. 1; 2. విభావభేదము (ఆలంబనగుణాదికము.)

ఉద్దీపనవిభావము, అం. చూ, విభావములు (వయసు అలంకారము మొదలగునవి యుద్దీపనవిభావము=రసము నుద్వేగింపఁజేయునవి.) (ఉదా. — అహాఁ ఆమేను, ఆవయసు, ఆ చెక్కు, ఆ టక్కు, ఎవ్వని మనసుఁ గరంచదు; ఇది యుద్దీపన విభావము. ఉద్దీపనమునందు మన్మథచంద్ర మలయానిలాదులు తటస్థములని మఱియొక సంజ్ఞను బొందియుండును. (ఉదా. — ఓ మరుఁడా; యగ్నికిఁ గాలి తోడైనట్లు వీకు నీ చంద్రవసంత ఋతువికాసు లెట్లు తోడయ్యెను?) : చూ, ఉద్దీపనము. 2. (చూ, ఆలంబనవిభావము.)

ఉద్దీపితము, సం. విణ. వెలిఁగింపఁబడినది: చూ, వెలుతురు; 1-౧౪.

ఉద్దులు, దే. వి. బ. ఏ - ఉద్ది. ఒకరకము వడ్లు: చూ, ధాన్యము.

ఉద్దూషణము, సం. వి. అ. న. పెండ్లి మొదలయిన ఉత్సవము: చూ, సంబరము. 3.

ఉద్దేశపాదపము, సం. వి. అ. పుం. చైత్యము *: చూ, రచ్చ. 7

ఉద్దేశము, సం. వి. అ. పుం. 1, తలఁపు: చూ, విషయము. 4. 2. చూ, సంకల్పము. 3. ప్రేరక హేతువు.

ఉద్దేశించు, సం. స. క్రి. గుఱించు: చూ, విషయీకరించు.

ఉద్దేశ్యము, సం. విణ. గుఱింపఁదగినది, విషయీ - రింపఁదగినది, వివరింపఁదగినది.

ఉద్దేహిక, సం. వి. ఆ. స్త్రీ. అంగిటిముల్లు, కొండనాలుక, చూ, రోగము. 1,

ఉద్ద్యోతించు, సం. అ. క్రి. వెలుఁగు: చూ, హవణిల్లు.

ఉద్ధావము, సం. వి. అ. పుం. యుద్ధమువలనఁ బాఱుట, చూ, సంద్రావము.

ఉద్ధుర్షితము, సం. విణ. ఈడఁబోయినది, వెనుదీసినది, అపకర్షి మించినది.

ఉద్ధుడ, అం. చూ, విసరులు.

ఉద్ధతత్వము, సం. విణ. ఔద్ధత్యము; చూ, హేరాళము. 1-ఆ.

ఉద్ధతము, సం. విణ. 1. గర్వించినది: చూ, ఉద్వృత్తము; అం. 2 చూ, వ్యంజకము 1; (చూ, నాటకము. పాదక్రియలు.) అం. 3. ఒకానొక వృత్తము. ఇందు మొదటి పాదంబుసందు స, జ, య లును, రెండవ పాదమున న, స, జ గురువులును, మూఁడవ పాదమున భ, న, జ, గురువులును, నాల్గవ పాదమున స, జ, స, స గణములును గలిగి ఒకటి, రెండు, మూఁడు, నాలుగు పాదములయందుఁ గ్రమముగా ఆఱు, ఏడు, ఎనిమిది, తొమ్మిది స్థానముల యతి గల వృత్తము. అప్ప. 4, ఆ. 257 పుట: చూ, వృత్తము. 1.

ఉద్ధతి, సం. వి. ఇ. స్త్రీ. ఉద్వృత్తి, గర్వము: చూ, హంకారము.

ఉద్ధతుఁడు, సం. విణ. 1. గర్వించినవాఁడు: చూ, హేరంబుఁడు. 1. 2. ఓర్వఁగూడని స్వభావముగలవాఁడు: చూ, హేరంబుఁడు. 2-ఇ.

ఉద్ధరణము, సం. వి అ. న. 1. పెకలించుట; 2. పైకి లేవనెత్తుట, మీఁదికెత్తుట; ఉద్ధారము, ఉద్ధృతి; 3. వాంతియెత్తిన యన్నము: చూ, ఉద్ధృతము; 4. భుక్తోర్ధ్వితము: చూ, ఎంగిలి; 5. పునరుద్ధారణము.

ఉద్ధరణి, సం. వి. ఇ. స్త్రీ. 1. ఆచమనాదుల కుపయోగించు లోహసాధన వస్తువు; 2. ఏతాము: చూ, తలము; 3. గిలక, లోఁతుగల బావులనుండి నీరుతోడుట కిరుప్రక్కల గుంజిలు నాటి అడ్డుగ వాసముపేసి దాని నడుమ త్రాటినిలాగుట కేర్పఱచిన కప్పీవంటి సాధనము: చూ, తలము. (చూ- ఉద్ధరిణి.)

ఉద్ధరించు, సం. స. క్రి. 1. పెల్లగించు: చూ. సోపటించు. 1-ఇ. 2: చూ, మీఁదికెత్తు.

ఉద్ధరిణి, సం. వి. ఇ. స్త్రీ: చూ, రూ-ఉద్ధరణి.

ఉద్ధర్త, సం. విణ. ఉద్ధరించువాఁడు: ఉద్ధారకుఁడు.

ఉద్ధర్షము, సం. వి. అ. పుం. 1. పెండ్లి మొదలగు ఉత్సవము: చూ, సంబరము. 3; 2. మిగుల సంతోషము: చూ. హ్లాదనము.

ఉద్ధర్షితము, సం. వి. అ. న. గగుర్పాటు: చూ, రోమాంచము.

ఉద్ధవము, సం వి. అ. పుం: చూ, ఉద్ధర్షము. 1-2; 3. యజ్ఞ వహ్ని: చూ, వహ్ని. 1-ఎ.

ఉద్ధవుఁడు, సం. వి. అ. పుం. ఒక యాదవుఁడు. కృష్ణుని మంత్రి. కృష్ణునిభక్తుఁడు.

ఉద్ధసము, సం. వి. అ. న. పొలసు; మాంసము: చూ, ఋక్తము. 2.

ఉద్ధానము, సం. వి. అ. న. 1. ప్రొయ్యి: చూ, హసంతి; విణ. 2. భేదించుకొని వెలికుఱికినది; చూ, సంభూతము.

ఉద్ధారకంటకము, సం. వి: అ. న. ద్వారమునందుంచు లాటీకఱ్ఱ: చూ, లాటీ.

ఉద్ధారకుఁడు, సం. విణ. చూ, ఉద్ధర్త.

ఉద్ధారము, సం. వి. అ. పుం. 1. = ఉద్ధరువు. చూ, వారకము (1); 2. ఋణము: చూ, బాకి. 2; 3. వడ్డిలేని అప్పు: చూ, ఉద్ధనవు. 2; 4. పైకెత్తుట, లేపనెత్తుట: చూ, ఉద్ధరణము 2; 5. బంధము మొదలయినవాటిని యేర్పఱచుట: 6. యంత్రముచేయు రీతి.

ఉద్ధితకరణబంధములు, అం. జానుకూర్పరము, సింహవిక్రమము, కీర్తిబంధము, ద్వితలము, పార్శ్వవేష్టితము, దృతాఖ్యము. (6): (చూ, బంధములు.)

ఉద్ధితకరణము, అం. చిలుకలకొలికి నిలిచియున్నప్పుడు స్తంభ కుడ్యకుసూలాదు లానికగానుంచి పురుషుఁడు కూడుట: చూ, రతిబంధములు. 1-ళ.

ఉద్ధితము, సం. విణ. 1. పెరిగినది: చూ, సుర. 3; 2. పుట్టినది: చూ, సంభూతము; 3. లేచినది: చూ, ప్రోద్యతము.

ఉద్ధురము, సం. విణ. 1. బరువైనది: చూ, వివధము. 3; 2, దట్టమైనది: చూ, సాంద్రము. 2; 3 నిలుకడైనది: చూ, స్థిరము.

ఉద్ధృత, అం. చూ, ముఖరజ్జువులు.

ఉద్ధృతము, సం. విణ. 1. పయికెత్తఁబడినది: చూ, సముదక్తము 2. చేయఁబడినది. ఆహితము: చూ, కృతము; 3. వాంతి యెత్తిన అన్నము అనఁగా అనుభవించి విడువఁబడినది: చూ, ఉద్ధరణము. 3; 4. తూనిఅయినది; అం. 5. చూ, నృత్త హస్తములు.

ఉద్ధృతి, సం. వి. ఇ; స్త్రీ. 1. గర్వము: చూ, హంకారము; 2. ఒకానొక ఛందస్సు. (రూ-ఉత్కృతి అని తోఁచెడిని.): చూ, ఛందస్సులు; 3. పైకెత్తుట: చూ. ఉద్ధరణము. 2.

ఉద్ధృతుఁడు, సం. వి. అ. పుం. 1, పొలిమేర విధమును సామంతులవలన విని దాని యనుభవాదు లెఱిఁగి యా పొలిమేర నేర్పాటు చేసినవాఁడు; విణ. 2. పైకెత్తఁబడినవాఁడు.

ఉద్బహితము, సం. విణ, పెల్లగించఁబడ్డది: చూ, ఉన్మూలితము.

ఉద్బుద్ధము, సం. విణ. 1. తలఁపునకు వచ్చినది: చూ, స్మృతము; 2. మేలుకొన్నది: ఉన్నిద్రము; 3. వికసించినది: చూ, వ్యాకోచము.

ఉద్బుద్ధితము, సం. విణ. సంభోగభేదము: చూ, రతిబంధము. 1-(ఇ).

ఉద్బోధకుఁడు, సం. విణ. 1. తలఁపునకుఁ దెచ్చువాఁడు: చూ, ఎఱుకపఱచువాఁడు; 2. చూ, మెలుకొలుపువాఁడు.

ఉద్బోధము, సం. వి. అ. పుం. 1. తలఁపు: చూ, విషయము. 4; 2. మేలుకొనియుండుట: చూ, మేలుకోలు; 3. తెలివి: చూ, హృల్లేఖము. 2.

ఉద్భగ్నకము, అం. చూ, ఉత్తానకరణబంధములు.

ఉద్భగ్నము, సం. వి. అ. న. చూ, రతిబంధము. 1-3.

ఉద్భటము, సం. వి. అ. పుం. 1. కమఠము. చూ, తాఁబేలు; విణ. 2. అధికము; చూ, హేరాళము. 1-౨.

ఉద్భటుఁడు, సం. వి. అ. పుం. 1. చూ, సూర్యుఁడు; విణ. 2. అధికుఁడు: చూ, న్యాయాధిపతి; 3. నేర్పరి· చూ, సమర్థుఁడు.

ఉద్భవము, సం. వి. అ. పుం. జననము: చూ, సంభవము.

ఉద్భవించు, సం. అ. క్రి. జనించు: చూ, సంభవించు.

ఉద్భాసితము, సం. విణ. వెలిఁగింపఁబడినది: చూ, వెలుతురు. 1-౧౪.

ఉద్భిజ్జము, సం. విణ. భూమినిభేదించుకొని పుట్టినది, తరు గుల్మాది *: చూ, మొక్క 1. (చూ, సంభూతము.)

ఉద్భిజ్జములు, అం. చూ, సృష్టిభేదములు.

ఉద్భిత్తు, సం. విణ. ద్. 1. చూ, ఉద్భిజ్జము; అం. 2. చూ, నిహీనతానములు.

ఉద్భిదము, సం. విణ: చూ, ఉద్భిజ్జము.

ఉద్భిన్నము, సం. విణ. విరిసినది: చూ, వ్యాకోచము.

ఉద్భూతము, సం. విణ. (అ. ఆ. అ.) 1. పుట్టినది: చూ, సంభూతము; 2. పొడవైనది : చూ, సోగ. 2-3.

ఉద్భూషితము, అం. చూ, సంచారివర్ణగతాలంకారములు. (చూ, అలంకారము. 3.)

ఉద్భేదము, సం. వి. అ. పుం. 1. ఎగవ్రచ్చట; 2. జననము: చూ, సంభవము.

ఉద్భ్రమము, సం. వి. అ. పుం. 1. ఉద్వేగము: చూ, ఉబ్బిం చుట; 2. ఊర్ధ్వభాగమును కదలించుట: ఉద్వేగము; 3. అవ్యవస్థితచిత్తత : ఉద్వేగము; 4. ఉద్వేగము: చూ, చమత్కా ారము; అం. 5. చూ, రసములు. (చూ, అద్భుతము. 2.)

ఉద్భ్రముఁడు, సం. విణ. ఆశ్చర్యరసముగలవాఁడు.

ఉద్భ్రాంతము, సం. విణ. 1. తిరుగుడు పడినది: ఆఘూర్ణితము. ఆవృత్తము; అం. 2. చూ, ప్రచారములు.

ఉద్యతము, సం. విణ. 1. ఉత్థితము, యత్నించినది: చూ, సన్నాహము. 2; 2. పైకెత్తఁబడినది: చూ, ఉద్దూర్ణము.

ఉద్యతుఁడు, సం. విణ. పురుషార్థములయం దధికేచ్ఛగలవాఁడు: చూ, ఉదీర్ణుఁడు.

ఉద్యతి, సం. వి. ఇ. స్త్రీ. కదఁక: చూ, ఉద్యతము. 1.

ఉద్యమము, సం. వి. అ. పుం. 1. —పై.—; విణ. 2. ఎత్తఁబడ్డది: చూ, ఉద్దూర్ణము;

ఉద్యమించు, సం. అ. క్రి. కదఁగు: చూ, సమకట్టు. 2.

ఉద్యానము, సం. వి. అ. న. 1. అందఱు పోఁదగిన రాజుతోఁట: చూ, వనము. 2; 2. మనుష్యులుపేసి పెంచినతోఁట: చూ, వనము. 1; 3. పని: చూ, వ్యాపారము. 1; 4. వెడలుట: చూ, వెడలఁబాటు.

ఉద్యాపనము, సం. వి. అ. న. అవకర్షణము. "వ్రతోద్యాపనము": చూ, వెడలఁబాటు.

ఉద్యుక్తము, సం. విణ. ఉద్యోగించినది: చూ, సన్నాహము. 2-౩.

ఉద్యోగ, అం. చూ, భారతపర్వములు.

ఉద్యోగఃపురుషలక్షణమ్, న్యా. పురుషకారము పురుషలక్షణము.

ఉద్యోగమదము, అం. చూ, మదములు. (ఏనుఁగునకుఁబుట్టు మదములు యెనిమిదింటిలో నొకటి.)

ఉద్యోగము, సం. వి. అ. పుం. 1. కదఁక: చూ, సన్నాహము. 2; 2. పదవి: చూ, హోదా.

ఉద్యోగవిధి, అం. చూ, కామందకము.

ఉద్యోగస్థుఁడు, సం. విణ. ఉద్యోగము గలవాఁడు: ఉద్యోగి. 2. యత్నమునందుంచువాఁడు.

ఉద్యోగి, సం విణ. —పై.—

ఉద్యోగించు, సం. అ. క్రి. కదఁగు: చూ, యత్నించు.

ఉద్యోగో నరభూషణమ్, న్యా. ఉద్యోగమే నరభూషణము.

ఉద్యోతించు, సం. అ. క్రి. వెలుఁగు: చూ, హవణిల్లు.

ఉద్యోతితము, సం. విణ. వెలిఁగింపఁబడినది; చూ, వెలుతురు 1-౧౪.

ఉద్రంగము, సం. వి. అ. పుం. 1. అంతరమున నిలుచువస్తువు; 2. త్రంగ: చూ, ప్రతిమార్గకము; 3. భూమిపన్ను.

ఉద్రధము, సం. వి. అ. పుం. 1. కుక్క: చూ, శునకము: 2. కుక్కుటము: చూ. పుంజు.

ఉద్రము, సం. వి. అ. పుం. రూ- ఉద్రధము, జలబిడాలము, నీరు ల్లి: చూ. మత్స్యము. 1-౧౬.

ఉద్రిక్తము, సం. విణ. ఉద్రేకించినది: చూ, హసితము. 1.

ఉద్రేకము, సం. వి. అ. పుం. 1. విజృంభించుట: చూ, విజృం భణము; 2. అతిశయము: చూ, హేరాళము. 1.

ఉద్రేకించు, సం. అ. క్రి. 1. జృంభించు; చూ. విజృంభించు; 2. అతిశయించు: చూ, ముమ్మరించు.

ఉద్వర్తనము, సం. వి. అ. న. 1. ఉత్పతనము: చూ, ఎగయుట; 2, నూనెజిడ్డును పోఁగొట్టెడి వస్తువు: చూ, నలుఁగుఁబిండి; 3. ఉపద్రవము; చూ. విపత్తు; విణ. 4. అతిక్రమించిన నడతఁగలది.

ఉద్వర్తితము, అ.(వ్యు-నలుగుపెట్టఁబడినది): చూ.ఊరూకీయలు.

ఉద్వర్షనము, సం. వి. అ. న. లోలోన నవ్వు; చూ, హాస్యము.1.

ఉద్వహ, సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు: చూ, సూన. 1.

ఉద్వహనము, సం. వి. అ. న. చూ, ఎగఁబట్టుట, ఎగఁబీల్చి: చూ, శ్వాసము; 2: పెండ్లియాడుట.

ఉద్వహము, సం. వి. అ. పుం. 1. పెండ్లి: చూ, వివాహము. చూ, ఉద్వాహము. అం. ౭: చూ, సప్తవాయువులు.

ఉద్వహించు, సం స. క్రి. 1. ఎగఁబట్టు: చూ, ఎత్తిపెట్టు; 2. మోయు: చూ, వహించు.

ఉద్వహుఁడు, సం. వి. అ. పుం. 1. కొడుకు: చూ, సూనుఁడు. 1; విణ. 2. పైకెత్తువాఁడు.

ఉద్వాంతము, సం. వి. అ. పుం. 1, మదములేని యేనుఁగు: చూ, హస్తి-1-(౩౩)విణ. 2 కక్కఁబడినది: చూ,ఉద్గీర్ణము; 3, భేదించుకొని వెలికుబికినది: చూ, సంభూతము.

ఉద్వాసనము, సం. వి. అ. న. 1. విడుపు: చూ, విమోచనము; 2. చంపుట: చూ, వధము; అం. 3. చూ, ఉపచారములు.

ఉద్వాహన, సం. వి. ఆ. స్త్రీ. రజ్జువు: చూ. సూత్రము. 1.

ఉద్వాహనము, సం. వి. అ. న. 1. పెండ్లియాడుట; 2. పెండ్లి: చూ, వివాహము; 1;3. ఉత్కంఠ: చూ, తహతహ; 4. రెండుమారులు దున్నిననేల: చూ, భూమి. 1-ఁ.

ఉద్వాహము, సం. వి. అ. పుం. 1. పెండ్లి; చూ, వివాహము. 1; అం. 2. చూ, ముఖక్రియలు.

ఉద్వాహితము, అం. 1. చూ, పక్షక్రియలు; 2. చూ, కటిక్రియలు; 3. చూ, జంఘాక్రియలు; 4. చూ, ఆరోహివర్ణ గతాలంకారములు. (చూ, అలంకారము. 3): 5. చూ. అవరోహివర్ణ గతాలంకారములు. (చూ, అలంకారము. 3.); 6. చూ, సంచారివర్ణ గతాలంకారములు. (చూ, అలంకారము. 3.); 7. చూ, శిరోభేదములు.

ఉద్వాహిని, సం. వి. ఈ. స్త్రీ. త్రాడు: చూ, సూత్రము. 1.

ఉద్విగ్నము, సం. విణ. 1. వ్యవస్థతప్పినది; 2. వెఱపు నొందినది; చూ, భీతము.

ఉద్విహిత, అం. చూ, దూతీచతుష్టయము.

ఉద్వీక్షించు, సం. స. క్రి. చూచు; చూ, వీక్షించు.

ఉద్వృత్త, అం. చూ, ఆకాశచారులు.

ఉద్వృత్తము, సం. విణ. 1. గర్వించినది: చూ, బిట్టు. 4; అం. 2. చూ, కరణములు.

ఉద్వృత్తి, సం. వి. ఇ. స్త్రీ. గర్వము: చూ, హంకారము.

ఉద్వృత్తుఁడు, సం. వి. అ. పుం. దుర్జనుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

ఉద్వేగజనకము, సం. వి. అ. పుం. నెరవెంద *: చూ, రాజవృక్షము.

ఉద్వేగము, సం. వి. అ. న. 1. భయనము: చూ, సంచారము. 1; పుం. 2. ఉబ్బించుట: ఉద్రుమము; 3. ఊర్ధ్వభాగమును కదలించుట: ఉద్రుమము; 4. అవ్యవస్థితచిత్తత; ఉద్రుమము; 5. ఉద్రుమము: చూ, చమత్కారము. 6. భయము: చూ, సాధ్వసము. 1; 7. వంత: చూ, శోకము. 2; 8. పోఁకపండు: చూ. పోఁక; పుం. 9. నెరవంజి *: చూ, సరవెంద.

ఉద్వేగిల్లు, సం. అ. క్రి. భీతిల్లు: చూ, స్రుక్కు. 6.

ఉద్వేజజనకము, సం. వి. అ. పుం: చూ, ఉద్వేగజనకము. *

ఉద్వేజనము, సం. విణ. 1. భయము; చూ, సాధ్వసము. 1; 2. కలఁత: చూ, సంక్షోభము. 1.

ఉద్వేజితము, సం. విణ. 1. వెఱపింపఁబడినది; 2. కలఁతపెట్టఁబడినది: చూ, మలినము. 3.

ఉద్వేలము. సం. విణ. అతిశయము: చూ, హేరాళము. 1.

ఉద్వేష్టనము, సం. వి. అ. న. చుట్టుకొనుట: చూ, వ్యాపనము.

ఉద్వేష్టితము, సం. విణ. 1. చుట్టుకొనఁబడినది: చూ, వ్యావృత్తము. 1; అం. 2. చూ, బాహుప్రచారములు; 3. చూ, హస్తకరణములు; 4 చూ, హస్తప్రాణములు.

ఉధ్మానము, సం. వి. అ. న. బ్రొయ్యి: చూ, హసంతి. 1.

ఉధ్రము, సం. వి. అ. పుం: చూ, రూ-ఉద్రము.

ఉధ్వానము, సం. వి. అ. న; చూ, ఉధ్మానము.

ఉనికి, దే. వి. 1. ఉండుట. "క. వేఱొకతెఱఁగున నొరులకు, మాఱాడక యునికిలెస్స." భార. విరా. 1, ఆ. 128: చూ. స్థితి. 2; 2. నిలుకడ. "నిర్వికారవృత్తినున్న యునికికి." భార. ఆది. 3, ఆ. 180: చూ, స్థితి. 3; 3. చోటు, స్థితి: చూ, స్థానము. 1; 4. షడ్గుణములలో నొకటి: (చూ. ఆసనము.): చూ, సంధి. 10.

ఉనికిపట్టు, దే. వి. ఇల్లు: చూ, సదనము. 1.

ఉనుకువ, దే. వి. ఉనికి, చోటు: చూ, స్థానము. 1.

ఉనుచు, దే. క్రి. 1. ఉండఁజేయు: చూ, ఇడు. 2; 2. అద్దించు: చూ, రంగువేయు.

ఉన్నట్టివాఁడు, దే. విణ. ఉన్నటువంటివాఁడు: చూ, వ్యుషితుఁడు.

ఉన్నట్టుండి, దే. క్రి. విఱ: చూ, దబ్బాటు.

ఉన్నత, అం. చూ, అశ్వసంచారమార్గము.

ఉన్నతత్వము, సం. వి. అ. న. చూ, ఔన్నత్యము: చూ, సోగ. 2-ఎ.

ఉన్నతబాహుమూలము, సం: వి. అ. న. అదృష్టశాలి లక్షణము; చూ, లక్షణము. 1-ళ.

ఉన్నతము, సం. వి. అ. పుం, 1. కొండచిలువ; చూ, సర్పము. 1-ఎం; విణ. 2. పొడవైనది: చూ. సోగ. 2-ళ.

ఉన్నతానతము, సం. విణ. వంగినది; చూ, బంధూరము.

ఉన్నతి, సం. వి. ఇ. స్త్రీ. 1. పొడుగు: చూ, సోగ. 2; 2. గరుఁడునిభార్య: చూ, భార్య 1-ఁగ; 3. పరిపూర్ణత్వము, 4. అతిశయము: చూ, హేరాళము. 1.

ఉన్నతీశుఁడు, సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు; చూ, హరివాహనుఁడు.

ఉన్నమనము, సం. వి. అ. న. పైకెత్తుట: ఉన్నయము-రూ-ఉన్నాయము; (తె. ప):— ఎత్తుట.

ఉన్నమితము, సం. విణ. పైకెత్తఁబడినది, ఉత్సన్నము: చూ, ఉత్పాదితము.

ఉన్నము, సం. విణ. తడిసినది: చూ, వోదము.

ఉన్నయము, సం. వి. అ. పుం: చూ, ఉన్నమనము. (రూ-ఉన్నాయము.)

ఉన్నరూపు, ద్వ. వి. నిజము: చూ, సత్యము. 1.

ఉన్నవాఁడు, దే. విణ. 1. అన్యుఁడు. భాగ. 10, స్కం. ఉ. 34: చూ, పరాయివాఁడు; 2. చూ, ఉన్నట్టివాఁడు.

ఉన్నాయము, సం. వి. అ. పుం: చూ, రూ-ఉన్నయము.

ఉన్నాహము, సం. వి. అ. న. పులియఁబెట్టిన కడుగునీరు: చూ, ఉక్తము. 1.

ఉన్ని, దే. వి. గొఱ్ఱె లోనగువాని బొచ్చు: చూ, వెండ్రుక. 1.

ఉన్నిద్రము, సం. వి. అ. న. 1. గగురుపాటు: చూ, రోమాంచము; విణ. 2. మేలుకొన్నది: ఉద్బుద్ధము; 3. వికసించినది; చూ, వ్యాకోచము.

ఉన్నీవి, సం. వి. ఈ. స్త్రీ. ఉద్గతమైన వీపీబంధముగల యాఁకుది: చూ, స్త్రీ. 1-గా-ల.

ఉన్నుఁడు, సం. విణ. దయగలవాఁడు: చూ, దయాళువు.

ఉన్నె, వా. క్రి. ఉండునె. (రూ-ఉన్నే.) (చూ, వికల్పార్థకములు.)

ఉన్నేత, సం. వి. ఋ. పుం. చూ, ఋత్విజుఁడు. 1.

ఉన్నేయప్రశ్నోత్తరము, సం. వి. అ. న. ఉన్నేయప్రశ్నోత్త రాలంకారము: (చూ, అలంకారము. 3.)

ఉన్మంథనము, సం. వి. అ. న. 1. కదలించుట: చూ, లోలము. 1; 2. చంపుట: చూ, వధము.

ఉన్మంథము, సం. వి. అ. న. 1. చంపుట: చూ, వధము; 2. చిలుకుట: చూ, మథనము.

ఉన్మంథితము, సం. విణ. కదలింపఁబడినది; చూ, వేల్లితము. 2.

ఉన్మత్తము, సం. వి. అ. పుం. 1 = ఉమ్మెత్త *: చూ, హలా పుష్పము, 2. పుష్పవృక్ష విశేషము: చూ, వృక్షము (1-౧౭); విణ. 3. వెఱ్ఱెత్తినది: చూ, వెఱ్ఱి. 1.

ఉన్మత్తుఁడు, సం. విణ. 1. చూ, వెఱ్ఱివాఁడు; 2. నలువ; చూ, బ్రహ్మ. 1.

ఉన్మదితుఁడు, సం. విణ. చూ, వెఱ్ఱివాఁడు.

ఉన్మదిష్ణువు, సం. విణ. ఉ. — పై. —

ఉన్మనుఁడు, సం. విణ. న్. 1. ప్రియవస్తువు ఎప్పుడు దొరకునో యను త్వరకలవాఁడు; చూ, ఉత్కుఁడు. 2; 2: మదించిన వాఁడు; చూ, మత్తుఁడు.

ఉన్మాథము, సం. వి. అ. పుం. 1. తిమిరము, స్పర్శముఁ దెలి యని రోగము: చూ, తిమ్మిరి: 2. గాలము; చూ, మత్స్య బంధనము; 3. చంపుట; చూ, వధము; 4. కూటయంత్రము: చూ, బోను.

ఉన్మాథుఁడు, సం. వి. అ. పుం. మరణింపఁజేయువాఁడు: చూ, మారకుఁడు.

ఉన్మాదకుఁడు, సం. విణ. చూ, వెఱ్ఱివాఁడు.

ఉన్మాదనము, సం. వి. అ. పుం. మన్మథునియొక్క బాణము: చూ, బాణము 1-౬౩. (చూ, మన్మథ బాణములు.)

ఉన్మాదము, సం. వి. అ. పుం. 1. = ఉమాదము; చూ, వెఱ్ఱి: 1: (ప్రియ వియోగ విభవభ్రంశాదులచే చేతనాచేతనముల యందు సమానముగా ప్రవర్తించుట.) 2. అధిక చప్పుడు: చూ, స్వరము, 2-౧౬; 3. వ్యభిచారభావ భేదము, (సంచారీ భావ భేదము. (భ్రమము.) ఉదా:- "ఓ రసాతలమా ! నాపై దయగలిగెనేని సీత యేత్రోవ నేతెంచెనో యానతిమ్ము." చూ, సంచారీభావములు; అం. 4. చూ, శృంగారచేష్టలు: 5. చూ, ద్వాదశావస్థలు.

ఉన్మాదవంతుఁడు, సం. విణ: చూ, ఉన్మత్తుఁడు.

ఉన్మాదవతుఁడు, సం. విణ. రూ — పై. —

ఉన్మానము, సం వి. అ. న. తులామానము; చూ, తూనికె.

ఉన్మార్గము, సం. వి. అ. పుం. 1. చెడునడత: చూ, తప్పునడత: 2. తప్పుత్రోవ; పెడదారి. చూ, మార్గము. 1-౩.

ఉన్మిత్తము, సం. విణ. కొలువఁబడినది: చూ, వనిత. 5.

ఉన్మిషితము, సం. విణ. విరిసినది: చూ, వ్యాకోచము.

ఉన్మీలనము, సం. వి. అ. న. విఱుచుట, వికసించుట: చూ, వికాసము. (చూ, బుద్ధి.)

ఉన్మీలితము, సం. విణ. 1. విరిసినది: చూ, వ్యాకోచము; 2. ఉన్మీలితాలంకారము, చూ, అలంకారము. 3. అం. 3. చూ, దృష్టికియలు: 4. అర్థాలంకారములు నూటింటిలో నొకటి. ఉపమా నోపమేయములకు భేదవిస్ఫురణంబుఁ జూపుట. ఉ. నీకీర్తి కిరవైన హిమవన్నగమును దేవతలు మంచువలన, గనిపెట్టుచున్నారు: చూ, అలంకారము. 3.

ఉన్మీషితము, సం. విణ. చూ, రూ - ఉన్మిషితము.

ఉన్ముక్తకము, సం. వి. అ. పుం. శిరస్నాతము, పాదములదాఁక నుండెడు అంగి: చూ. వస్త్రము.

ఉన్ముఖుఁడు, సం. విణ. మీఁదుచూచువాఁడు:చూ, ఉద్గ్రీవుఁడు. 1.

ఉన్ముద్రము, సం. విణ. చూ, ఉన్మిషితము.

ఉన్మూలించు, సం. స. క్రి పెల్లగించు. చూ, స్ఫోటించు. 1-౧.

ఉన్మూలితమగు, మి. అ. క్రి. పెల్లగిల్లు — పై. —

ఉన్మూలితము, సం. విణ. 1. వేరుత్రెంపఁబడినది, పెల్లగింపఁబడినది: ఉత్ఖాతము, ఉత్పాటితము, ఉద్బహితము, ఉత్సన్నము, ఉత్పాదితము, ఉన్మూలితము: 2. అడుగుతోఁ జెఱుపఁబడినది.

ఉన్మేషము, సం. వి. అ. పుం. 1 తెలివి; చూ, హృల్లేఖము, 2. 2. కనుతెప్పలు విచ్చుట; 3. పుష్పాది వికాసము; చూ, వికాసము; అం. 4. చూ, పుటక్రియలు.

ఉప, సం. ఉపసర్గము, 1. ఉపగూహాము = ఇచట "ఉప" అనునది ధాత్వర్థమును ఆలింగనముగా మార్చినది; 2. ఉపయమము — ఇచట ధాత్వర్థమును వివాహార్థము కలదానినిఁగా మార్చినది; 3. ఉపమ — ఇచట ధాత్వర్థమును బోలికగా మార్చినది; 4. ఉపమాత — ఇచట మాతృశబ్దముతో సమసించి దగ్గఱయను నర్థము కలదియైనది; 5. ఉపప్లవము — ఇచట ధాత్వర్థమును ఉపద్రవమను నర్థమునకు మార్చినది. సం. అవ్య. 6. తక్కువ: చూ, వెలితి. 2: 7. దగ్గఱ: చూ, సమీపము; 8. ఆరంభము: చూ, యత్నము; 9. ఆచార్యుని క్రియ; 10. ఎక్కువ: చూ, హెచ్చు. 1; 11. రీతి: చూ, విధము; 12. చెప్పఁగూడనిది చేయుట; 13. గొల్లవేషము: 14. చెడుగును తలఁచుట: చూ, విప్రతీసారము.

ఉపకంఠము, సం. వి. అ. న. 1. దగ్గఱ; చూ, సమీపము, 2. గ్రామము చేరువనేల, ఉపశల్యము: చూ, భూమి. 1-౨౦; విణ. 3. సమీపించినది: చూ, సమీపము.

ఉపకరణము, సం. వి. అ. న. కొఱముట్టు, చూ, సాధనము. 2.

ఉపకరించు, సం. అ. క్రి. ఉపయుక్తమగు: చూ, సరిపడు.

ఉపకర్త, సం. విణ. ఉపకారి: చూ, శుభంకరుఁడు.

ఉపకారము, సం. వి. అ. పుం. 1. ఉపకృతి, చూ, మేలు. 12; 2. గుంపు: చూ, సమూహము; 3. చెదరిన పువ్వులోనగునది: చూ, ప్రకరము.

ఉపకారి, సం. విణ. చూ. ఉపకర్త.

ఉపకారిక, సం. వి. అ. స్త్రీ. 1. ఉపకారముచేసెడు స్త్రీ: చూ. స్త్రీ. 1-౧౯౯; 2 — ఉప్పరిగ, రాజసదనము. మేడ, చూ, సదనము. 1-౬౫; 3. శిబిరము, గుడారము: చూ, సదనము, 1-౪౦; 4. చక్కెరచేర్చి పొరటిన పిండి, ఆఖ్య: చూ, భక్ష్యము; 1-౭; 5. ఒకానొక బంక.

ఉపకార్య, సం. వి అ. స్త్రీ. 1. రాజసదనము. మేడ: చూ, ఉపకారిక 2; 2. రాజుల విడిది యిల్లు; ఉపణర్య: చూ, సదనము 1; విణ. 3. ఉపకరింపఁదగినది, ఉపకారమునుపొందఁదగినది, శుభమైనది: చూ. మేలు. 15.

ఉపకుంచిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, ఉపకుంభిక. 1-2.

ఉపకుంభిక, సం. వి. ఆ. స్త్రీ. 1. సన్నయేలకి *: చూ, పత్రల: 2. కారవి, సోపు, నల్లజీలకఱ్ఱ *: చూ, జీలకఱ్ఱ. (ఉపకుంచిక అ ి శబ్దరత్నాకరము, ఉ కుంభిక అని సర్వశబ్ద సంబోధిని.)

ఉపకుర్వాణుఁడు, సం. వి. అ. పుం. ఒకానొక బ్రహ్మచారి: చూ, వటువు.

ఉపకుల్య, సం. వి. ఆ. స్త్రీ. పిప్పలితీఁగె *: చూ, పిప్పలి. 1.

ఉపకృతము, సం. వి. అ. న. 1. ప్రయోజనము: చూ, పని. 2; విణ. 2. ఉపకరింపఁబడినది.

ఉపకృతి, సం. వి. ఇ. స్త్రీ. ఉపకారము: చూ, మేలు. 12.

ఉపక్రమము, సం. వి. అ. పుం. 1. ఉపాయమునెఱిఁగి ప్రారంభించుట: చూ, సన్నాహము; 2. రోగమునకుఁజేయు ప్రతిక్రియ: చూ, ప్రతిక్రియ 1; 3. గురుముఖమున ఆనుపూర్వ్యగ వేదముఁజదువుట; అధీతి, అధ్యయనము; చూ, విద్యలు. 5-ళ; 4. మంత్రులులోనగువారిఁ బరీక్షించుట: చూ, ప్రక్రమము. 2; 5. విక్రమము, బలిమి: చూ, శక్తి. 1; 6. ప్రారంభము; చూ, సన్నాహము (తెలివితోఁజేసిన తొలియారంభము, పనికి మొదలుఁబెట్టుట); 7. తంత్రము. ఎత్తుగడ: చూ, ఉపాయము; (ఉపక్రమము, ప్రక్రమము క్రియకుమొదట దొరఁకొనుటపేళ్లు, అధ్యయమునకు ప్రణవోచ్చారణము. వంటకు పొయి యలు కుట మొదలైనవి.)

ఉపక్రమించు, సం. అ.క్రి.స.క్రి. ప్రారంభించు. చూ, సమకట్టు.2.

ఉపక్రోశము, సం. వి. అ. పుం. దూఱు: చూ, నెగ్గింపు.

ఉపగణములు, అం. రెండక్షరములవి. —(4) గగ, గల, లగ, లల; నాలుగక్షరములవి. —(10) తగము, తలము, నగము, నలము, భగురు, భలము, రగము, రలము, మలఘు, సలము; ఐదక్షరములవి. —(7) నగలము, నగగము, నలలము, నలగము, సలలము, సలగము, సగలము.

ఉపగతము, సం. విణ. అంగీకరింపఁబడినది: చూ, స్వీకృతము.

ఉపగతి, సం. వి. ఇ. స్త్రీ. అదనము: చూ, లాభము. 1.

ఉపగమము, సం. వి. అ. పుం. 1. అంగీకారము: చూ, సమ్మతి. 1; 2. సమీపించుట: చూ, సమీపము.

ఉపగీతి, అం. ఒకానొకపద్యము. ఇది చపలాకందముచాయను నదచును. (చూ, కందము.) చూ, వృత్తము. 1.

ఉపగూఢము, సం. విణ. 1. కౌఁగిలింపఁబడినది: ఆలింగితము, ఆశ్లిష్టము; 2. దాఁచఁబడినది: చూ, రహస్యము. 3.

ఉపగూహనము, సం. వి. అ. న. 1. ఆలింగనము, చూ, సంశ్లేషము; కౌఁగిలి; 2: చూ, దాఁచుట.

ఉపగ్రహము, సం. వి. ఆ. పుం. 1. అనుకూలపడుట, పొత్తు: చూ, స్నేహము. 1; 2. మిక్కిలివృద్ధి: చూ, సమృద్ధి; 3. చెఱ: చూ, బంధనాలయము; 4. కారాగృహశిక్ష ననుభవించుట: చూ, బంది; 5. సూర్యాదిగ్రహణము: చూ, గ్రహణము. 1; అం. 6. చూ, షోడశసంధులు.

ఉపగ్రహుఁడు, సం. వి. అ. పుం. చెఱఁబడ్డవాఁడు: చూ, బందెకాఁడు.

ఉపగ్రాహ్యము, సం. వి. అ. న. కానుక: చూ, సూడిద.

ఉపఘాటకము, సం. వి. అ. న. సంభోగక్రియాభేదము: చూ, రతిబంధము. 1-(౧).

ఉపఘాతిని, సం. వి. ఈ. స్త్రీ. ఆఁబోతు త్రొక్కుటవలన నీచుకొనిన యావు: చూ, ధేనువు. 1-౩.

ఉపఘ్నము, సం. వి. అ. పుం. తీఁగయల్లుటకు సమీపమున నిడు కొయ్యలోనగునది: చూ, ప్రాఁకు.

ఉపచయము, సం. వి. అ. పుం. 1. ఉన్నతి: చూ, సోగ. 2; 2. అతిశయము: చూ, హేరాళము. 1.

ఉపచరము, సం. వి. అ. పుం. 1. గోమహిష్యాది ప్రథమ గర్భము; చూ, ప్రజినము. 1; 2. చూలగునట్టి కాలము. చూలు: చూ, ప్రజినము. 2; 3. ఎద్దు వెదగొనడము.

ఉపచరించు, సం. స. క్రి. 1. గౌరవించు: చూ, సన్మానించు: 2. కొలుచు: చూ, సేవించు.

ఉపచరితుఁడు, సం. విణ. సేవింపఁబడినవాఁడు: చూ, సేవితుఁడు.

ఉపచాయ్యము, సం. వి. అ. పుం. 1. చయనాగ్నియందుఁ ఉపయోగింపఁదగిన పేరు: పరిచాయ్యము, సమూహ్యము: చూ, వహ్ని. 1-౨; 2. గ్రామము కావలెనను కోరికఁగల వాని చేతఁ జేయబడునట్టి యొక యాగము చూ, యజ్ఞము. 1-౧౮.

ఉపచారగృహీతుఁడు, సం. వి. అ. పుం. మంచిమాటచేత దండును దెచ్చినవాఁడు. (చూ, అహిభయము): చూ, స్వపక్షములవారు.

ఉపచారము, సం. వి. అ. పుం. 1. మరియాద: చూ, సన్మానము. 1; 2. కొలువు: చూ, శుశ్రూష. 2; 3. తనపని చక్కఁబెట్టుకొనుటకై యొకనికి రహస్యముగానిచ్చు ధనము, ఆమిషము: చూ. సూడిద; 4. అలవాటు; చూ, స్వభావము; 5. వసంతఋతువు. వసంతము, చిగిరించేకాలము: చూ, మాసద్వయము.

ఉపచారములు, అం. 1. పదునాఱు.—ఆవాహనము, ఆసనము, పాద్యము, అర్ఘ్యము, ఆచమనీయము, స్నానము, వస్త్రము, యజ్ఞోపవీతము, గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యము, తాంబూలము, నమస్కారము, ఉద్వాసనము; (౧౬). 2. అయిదు.— స్నానము, పూజ, నైవేద్యము, ప్రదక్షిణము. నమస్కారము. (౫).

ఉపచారుఁడు, సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు.

ఉపచితము, సం. విణ. 1. కాలినది; 2. అలకడము (సున్నము చేత పెరిగినగోడ మొదలైనది.): చూ, నిదిగ్ధము: 3. కూడఁబెట్టినది: చూ, నిదిగ్ధము. 4. వర్ధిల్లినది: చూ, పృథులము.

ఉపచిత్ర, సం. వి. ఆ. స్త్రీ. 1. ఎలుకజీడి *: చూ, భల్లాతకి: అం. 2. ఒకానొకవృత్తము. ఇందు ఒకటి మూఁడు పాదములయందు మూఁడు సగణములును, యొక వగణంబును, రెండు నాలుగు పాదంబులందు భ, భ, భ, గగములుయుండి తొమ్మిదింట యతులు గల వృత్తము. అప్ప. 4, ఆ.253. పుట; చూ, వృత్తము. 1.

ఉపజలము, సం. వి. అ. పుం. కమ్మునీరు: చూ, నీరు. 1-౧౪.

ఉపజాతి, అం. ఒకానొకవృత్తము. ఇందు బేసిపాదంబులు ఇంద్రవజ్రచ్ఛాయను, సరిపాదములు ఉపేంద్రవజ్రచ్ఛాయను

నడచును దీనినే "నిశి" యనిరూఢ నందురు. తద్విశేషములు:—వ్యత్యస్తోపజాతి: — ఇందు బేసిపాదములు ఉపేంద్రవజ్రచ్ఛాయను, సరిపాదములు ఇంద్రవజ్రచ్ఛాయను నడచును; సమోపజాతి :— మొదటి రెండుపాదములు ఇంద్రవజ్రచ్ఛాయను, 3-4 పాదములు ఉపేంద్రవజ్రచ్ఛాయను నడచును; వ్యత్యస్తసమోపజాతి :— ఇది యుపేంద్రవజ్రచ్ఛాయను మొదటి రెండుపాదములున్ను, ఇంద్రవజ్రచ్ఛాయను గడమ రెండుపాదములున్ను నడచును: వైపరీత్యోపజాతి:—ఇది ఇంద్రవజ్రచ్ఛాయను మొదటిచరణమున్ను, కడమ మూఁడు పాదములు ఉపేంద్రవజ్రచ్ఛాయను నడచును: చూ, వృత్తము. 1.

ఉపజాతులు. అం. గీతములుతొమ్మిది, సీనములేడు. (కొందఱు చంపకోత్పల శార్దూలమత్తేభములు జాతులనియు, కందగీత సీసములుపజాతులనియు, తక్కినవి వృత్తములనియు వాడుచున్నారు.)

ఉపజాపము, సం. వి. అ. పుం. 1. భేదము; చూ, వేఱుపాటు, 1; అం. 2. రాజులయొక్క మూఁడవయుపాయము: చూ. ఉపాయములు.

ఉపజిహ్విక, సం. వి: ఆ. స్త్రీ. 1. కొండనాలుక: చూ, రోగము. 1; 2 చెట్టున తెట్టెపెట్టెపు నల్లచీమ: చూ, పిపీలిక.

ఉపజీవి, సం. విణ. ఒకరి ననుసరించి జీవించువాఁడు: చూ. జీవకుఁడు. 2.

ఉపజీవించు, సం. స. క్రి. ఒకరిని అనుసరించి జీవించు: చూ, జీవించు.

ఉపజీవిక, సం. వి. ఆ. స్త్రీ. ఒకరిని ఆశ్రయించి జీవించుట: చూ, బ్రదుకు. 1.

ఉపజ్ఞ, సం. వి. ఆ. స్త్రీ. ఉపదేశములేక తనంతట మొట్టమొదట పుట్టెపుజ్ఞానము. (వాల్మీకియొక్క శ్లోకనిర్మాణ జ్ఞానము వంటిది.); చూ, హృల్లేఖము. 2.

ఉపణర్య, సం. వి. ఆ. స్త్రీ. 1. రాజుల విడిదియిల్లు: చూ, సదనము. 1-ఉ; 2. డేరా: చూ, సదనము. 1-ళం.

ఉపతప్త, సం. వి. ఋు. పుం. తపింపఁజేయు రోగము; చూ, రోగము. 1.

ఉపతాపము, సం. వి. అ. పుం. 1. కలఁత: క్షోభము: చూ, సంతాపము; 2. తపింపఁజేయు రోగము: చూ. రోగము. 1; 3. తొందఱ; చూ, సంభ్రమము. 1.

ఉపతాయి, దే. వి. మల్లవిజ్ఞానము. భార. విరా. 2, ఆ. 15: చూ, మల్లశాస్త్రము.

ఉపత్యక, సం. వి. ఆ. స్త్రీ. కొండచేరువ నేల: చూ, భూమి. 1-ఎం.

ఉపత్తు, సం. వి. ద్. స్త్రీ. ఇచ్చుము: చూ, విపత్తు.

ఉపద, సం. వి. ఆ. స్త్రీ. కానుక: చూ, సూడిద.

ఉపదంశము, సం. వి. అ. పుం. 1. ఊరుఁగాయ: చూ, రుచిగాయ: 2. కల్లుఁద్రాగునపుడు నంజుకొనురొట్టె మాంసాములు; 3. మెఱ్ఱరోగము, కొఱుకురోగము, కొఱుకు, కొఱుకుపుండు: చూ, సవాయి. 1; 4. సమిష్టిల, ఏఱువంగ *: చూ, వంగ.

ఉపదానము. సం. వి. అ. న. 1. అరణము. వివాహకాలము నందు అల్లునకును ఆఁడుబిడ్డకును మామగారిచే నీయఁబడు ధనాదికము: చూ, హరణము; 2. కానుక: చూ. సూడిద.

ఉపదిష్టము. సం. విణ. ఉపదేశింపఁబడినది: ఆదిష్టము.

ఉపదూషితము. సం. విణ. 1. ఆసన్నమరణము, సన్నిహిత మరణము: చూ, సావు: 2. నిందింపఁబడనిది, నిందకానిది: చూ, అజిన్యము. 5.

ఉపదూషితుఁడు, సం. విణ. దాపించిన చావుఁగలవాఁడు; 2. నిందింపఁబడ్డవాఁడు; చూ, వ్యాధుఁడు. 2.

ఉపదేశకుఁడు, సం. విణ. ఉపదేశించువాఁడు; చూ, బోధకుఁడు. 2.

ఉపదేశకులు, అం. వర్ణమాల (అక్షరముల) నభ్యాసముచేసిన వారు, ఉపనయనకాలమందు గాయత్రిని ఉపదేశించినవారు. వేదాధ్యయనముఁ జేయించినవాఁడు, శాస్త్రాభ్యాసముఁ జేయించినవాఁడు, పురాణేతిహాసాములను తెలియఁజేసినవారు. శైవ వైష్ణవ మత సాంప్రదాయములను బోధించినవారు, టక్కుటమారగజకర్ణగోకర్ణ - ఇంద్రజాలమహేంద్రజాలాది విద్యలనుపదేశించినవారు. (8.)

ఉపదేశము, సం. వి. అ. పుం. 1. మంచిమాట: చూ, హితవచనము; 2 బోధించుట: చూ, బోధనము.

ఉపదేశించు, సం. స. క్రి. ఉపదేశముచేయు: చూ, పన్ను. 9.

ఉపదేష్ట, సం. విణ. చూ, ఉపదేశకుఁడు.

ఉపదేహిక, సం. వి, ఆ. స్త్రీ. చెదపురుగు: చూ, పిపీలిక.

ఉపద్రవము, సం. వి. అ. పుం. విప్లవము, హావడి: చూ, విపత్తు.

ఉపధ, సం. వి. ఆ. స్త్రీ. 1. ధర్మార్థకామములచేత మంత్రి లోనగువారి చిత్తమును పరీక్షించుట: చూ, ప్రక్రమము. 2; 2. తలగడ: చూ. లోడు, అం. 3. చూ, గతివిశేషములు; వా. 4. (వ్యాకరణమున) కడపటి యక్షరమునకు ముందటి యక్షరము ఉపధయనఁబడును. (ఉ.—వీచి-సంచి వీనిలోని తుదివర్ణము ఇకారము. దానివెనుక నున్నది చకారము. అది ఉపధయనఁబడును. (మ॥ సూ॥ గారి ఆంధ్రభాషానుశాసనము.)

ఉపధానము, సం. వి. అ. న. 1. తలగడ: చూ, లోడు; 2. చెలిమి; చూ, స్నేహము: 1: 3. విషము; చూ, విసము. 1.

ఉపధావించు, సం. అ. క్రి. పరుగిడు: చూ, వెళ్లు. 1.

ఉపధి, సం. వి. ఇ. పుం. 1. రూ - ఉపాధి. పరద్రోహార్థ మొకటి యుద్దేశించినట్లు తెలిపి యొకటి నేయుట: చూ, వ్యాజము. 1. 2. అక్షాగ్రకీలము: చూ, బండికన్ను.

ఉపధూపితము, సం. వి. అ. పుం. 1. సమీపించిన యస్తమయము:చూ,అస్తమనము. 1-గ విణ. 2. చావుసమీపంచినది; 3. పొగవేయఁబడినది.

ఉపధూపితుఁడు, సం. విణ. 1. ఆసన్నమరణము గలవాఁడు, 2. పీడింపఁబడినవాఁడు, ఉపరక్తుఁడు, చూ, వ్యసనాక్తుఁడు.

ఉపనక్తము, సం. వి. అ. పుం. చెప్పుతట్ట *: చూ, చర్మారము.

ఉపనతము, సం. విణ. కదిసినది: చూ, సంసక్తము. 1.

ఉపనయనకాలమందు గాయత్రిని ఉపదేశించినవారు; అం. చూ,ఉపదేశకులు.

ఉపనయనదానము, అం. చూ, షోడశమహాదానములు.

ఉపనయనము, సం. వి. అ. న. చూ, వడుగు; అం. 2. చూ, కర్మములు.

ఉపనయము, సం. వి. అ. న. — పై. —

ఉపనాయము, సం. వి. అ. న. — పై. —

ఉపనాయకులు, అం. (నలుగురు — దక్షిణుఁడు, అనుకూలుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు, చూ, పతులు.) చూ, నాయకులు. 2.

ఉపనాహము, సం. వి. అ. పుం. 1. వీణె లోనగువాని తంతి చుట్టెడు బిరడ; బిరడ. చూ, వీణ, 1-ఆఒ; 2. పుంటిమీఁద వాపునెడు మందు; చూ, మందు. 1; 3. జిలదారి: చూ, వాహసము. 2. 4. పుండు: చూ, వ్రణము: 5. తామర తూడు: చూ, సహస్రపత్రము, 1-ఈ. 6. గ్రాసము, ముద్ద. చూ, పాదము. (1)-ఎ3.

ఉపనిధి, సం. వి. ఇ. పుం. చెప్పక చూపక యుంచిన ఇల్లడ: చూ, వాడిక.

ఉపనిషత్తు, సం. వి. ద్. స్త్రీ. 1. వేదాంతము, ధర్మము: చూ, వేదాంతము; 2. వేదోక్తవిధి: చూ, ధర్మము; 3. ఏకాంతము: చూ. రహస్యము. 1.

ఉపనిషత్తులు, అం. ఈశావాశ్యము, తలవకారము, కఠవల్లి, ప్రశ్న. ముండకము, మాండూక్యము, భృగువల్లి, ఐతరేయము, ఛాందోగ్యము, బృహదారణ్యకము. (10)

ఉపనిష్కరము, సం. వి. అ. న. = ఉక్కళము. రూ - ఉపనిష్కరము, అభిముఖమైన రాజమార్గము: చూ, మార్గము. 1.

ఉపనిష్కరము, = ఉక్కళము. —పై.—

ఉపనీతుఁడు, సం. విణ. 1. వడుగైనవాఁడు, చూ, వటుఁడు; 2. సమీపమునకు తేఁబడినవాఁడు.

ఉపన్యసించు, సం. స. క్రి. 1. ఉండఁజేయు, ఉనుచు. చూ, ఇడు. 2; 2. ఉపన్యాసముచేయు.

ఉపన్యాసము, సం. వి. అ. పుం: 1. ఏదేనియొక విషయమునెత్తి విస్తరించి చెప్పుట; ఈ: చూ, వాఙ్ముఖము; 2: చూ. ఉదాహరణము; 3. చూ, షోడశసంధులు.

ఉపపట్టణము, సం. వి. అ. న. 1. శాఖానగరము, పేఁట: చూ, దేశమలు; 1-ఒ3-8-ఁ. 2. పట్టణమునకు దగ్గరయూరు: చూ, దేశములు. 4-ఒ.

ఉపపతి, సం. వి. ఇ. పుం. 1. జారుఁడు: చూ, అంకుమగఁడు; 2. చూ. నాయకులు. (శృంగార రసమందలి ముఖ్యుఁడైవయొకానొక నాయకుఁడు.)

ఉపపత్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. భాగ్యము: చూ, సంపత్తి. 1; 2. అలవాటు; చూ, స్వభావము: 3. మంచి: చూ. యోగ్యత, 4. కారణము; చూ, హేతువు, 5. చూ. ఉదాహరణము; 6. జన్మము; చూ; సంభవము; 7. కత: చూ. సమాచారము. 2; 8. రతి, కూడిక; చూ. సంయోగము.

ఉపపదము, అం. చూ, చిత్రబంధములు.

ఉపపన్నము, సం. విణ. 1. ఉపపత్తికలది, 2. పొందఁబడ్డది: చూ, సంసక్తము; 3. పుట్టినది: చూ. సంభూతము; 4 పూర్ణమయినది; చూ. వర్ధితము. 3.

ఉపపాదకము, సం. విణ. కలిగించునది: చూ, ప్రతిపాదకము.

ఉపపాదనము, సం. వి. అ. న. కలిగించుట: చూ, సంభవము. 1.

ఉపపురాణములు, అం. సనత్కుమారీయము, నారసింహీయము, స్కాందము, శివధర్మము, దౌర్వాసము, నారదీయము, కాపిలము, మానవము, ఔశనము, బ్రహ్మాండము, వారుణము, కాళీపురాణము, లైంగము, సాంబము, సౌరము, పారాశర్యము, మారీచము, భార్గవము. (18)

ఉపషష్టిక, సం. వి. ఆ. స్త్రీ. ఆవరింత: చూ, హాఫిక.

ఉపప్రదానము, సం. వి. అ. న. కానుక: చూ, సూడిద.

ఉపప్లవము, సం. వి. అ. పుం. 1. అంజన్యము. చూ, తోఁక చుక్క; 2. ఉపద్రవము, చూ, విపత్తు; 3. కేతువు: చూ, సుకేతనము; 4. రాహుగ్రహము: చూ, రాహువు. 1.5. సూర్యచంద్ర గ్రహణములు: చూ, గ్రహణము. 1. విణ. 6. తెలియక వచ్చునది. (ఉత్పాతము); 7. రాజకీయోపద్రవము.

ఉపప్లుతుఁడు, సం. విణ. వ్యసనవంతుఁడు: చూ, వ్యసనార్తుఁడు.

ఉపబర్హము, సం. వి. అ. పుం. తలగడ: చూ, లోడు.

ఉపబృంహణము, సం. వి. అ. న. చక్కఁగా పెరుగుట. చూ, సంవృద్ధి.

ఉపబృంహితము, సం. విణ. చక్కఁగా పెరిగినది: చూ, సంవర్ధితము.

ఉపభుక్తము, సం. విణ. అనుభవింపఁబడినది: చూ, లీఢము.

ఉపభృత్తు, సం. వి. త్. స్త్రీ. 1. హోమార్థమైన మిళ్ళివంటి యజ్ఞోపకరణ విశేషము: చూ, స్రువము; 2. కిరీటము, చూ, సీసకము. 1; 3. ఉపస్థమూలము; చూ, యోనిమూలము; 4. ఐ. చనుమొన: చూ, స్తన్యము, 1-ళ.

ఉపభోగము, సం. వి. అ. పుం. అనుభవము, చూ, భుక్తి. 2.

ఉపభోగ్యము, సం. విణ. అనుభవింపఁదగినది: చూ, భోగ్యము. 3.

ఉపమ, అం. 1. అర్థాలంకారము. (రూ - ఉపమానము): చూ, అలంకారము. 3, సమస్తాలంకారములకు నుపమ పూర్ణాదిగానున్నది. దానినుండియే సమస్తాలంకారములును బుట్టినవి. రెండు పదార్థములయందు వర్ణ్యావర్ణ్యములందు మనోహరమగు సామ్యమును స్పష్టముగాఁ జెప్పఁబడి యుండెనేనియుపమయగును. 1.ఉపమానము, 2.ఉపమేయము, 3. ఉపమావాచకము, 4. సాధారణ ధర్మము; అని నాలు గవయవములు కలవు. ఉదా:— రాముని కీర్తివెన్నెల దల్లనై లోకమున వ్యాపించియున్నది. ఒకదానితో నొకటి పోలిక గల రెండు వస్తువులలో గొప్పదియగు నప్రస్తుతవస్తువు ఉపమానము. అది యిందు వెన్నెల. అది తెలుపుచేత గొప్పదియఁ బ్రస్తుతము వర్ణించఁబడవిదియునై యున్నది కావున నుపమానము (ఉపమాన = పోలిక; ఉపమేయ = పోల్చఁబడునది: ఉపమావాచక = వలెప్రభృతులు; సాధారణధర్మ (గుణ)ములు కలది పూర్ణోపమ, ఇందులో నేవేని దక్కువైన లుప్తోపమ, మొత్తమున నెనిమిది విధములు. పూర్ణోపమ - ఉ. - నీ కీర్తి హంసాంగనవలె స్వర్గంగం దేలుచుండె. లుప్తోపమ.— ఉ.- నీ మోము సోమునింబోలు.); 2. పోలిక: చూ, సామ్యము, 3. పోల్చఁదగిన చంద్రాది: చూ. ఉపమానము: విణ. 4. ఉత్తరపదమైవచో,సమానము: నిభము, సంకాశము, నీకాశము,

ప్రతీకాశము, ఉపమ (చంద్రనిభ, లక్ష్మీసంకాశ, పద్మినీకాశం, సూర్యప్రతీకాశ, విష్ణూపమ అని సమాన శబ్దములు ఉత్తరపదములు కానప్పుడు సదృశవాచకములు. విభాదులైతే ఉత్తరపదములైనప్పుడే సదృశవాచకములని భేదము) చూ, ఉపమానము; వై. వి. (1) అనువు. హరిశ్చ. 5, ఆ. 110; వి. పు. 7. ఆ. 8: చూ, ఉపాయము, వా. (2) గోధుమ నూకతో జేసిన పిండివంటి భక్ష్యము; (రూ-ఉప్మా.) చూ, భక్ష్యము. 1-౧౪; సం. 1. ఉపాయము. (సూ. ని.)

ఉపమరి, వై. విణ. ఉపాయశాలి. వేమన, 527: చూ, సమర్థుడు.

ఉపమాత, సం. వి. ఋ. స్త్రీ. 1. పాలిచ్చి పెంచు (దాది) తల్లి: చూ, మాత. 1-౨; విణ. 2. ఉపమానము చెప్పువాడు.

ఉపమానము, సం. వి. అ. న. 1. ఒకానొక అర్థాలంకారము: చూ, ఉపమ. 1. 2. పోలిక: చూ, సామ్యము; 3. పోల్పదగిన చంద్రాది: చూ, ఉపమ. 3; 4. చూ, ఉపమ, 4: అం. 5. చూ, ప్రత్యక్షాది ప్రమాణములు; 6. చూ, తార్కిక ప్రమాణములు; (అర్థాలంకారమునకు :— ఉదా. —మిత్రమాఁనేఁటి నీరాక యిష్టదేవతా దర్శనంబు లభించినట్లును, పర్వదినంబు చేకూరినట్లును, చిరకాలకాంక్షితంబగు నర్థంబు సిద్ధించినట్లును, నష్టద్రవ్యము తిరుగ లభించిన చందంబునను మనంబున కత్యానందంబు సంధించుచుండె.)

ఉపమానలుప్త, సం. వి. ఆ. స్త్రీ. లుప్తోపమాలంకారము (చూ, ఉపమ 1.): చూ, అలంకారము. 3.

ఉపమించు, సం. స, క్రి. పోలఁజేయు: చూ, పోలుచు.

ఉపమితి, సం. వి. ఇ. స్త్రీ. పోలిక: చూ, సామ్యము.

ఉపమేయము, సం. వి. అ. న. ప్రకృతము వర్ణించు వస్తువు. పోలికగల రెండువస్తువులలోఁ గొంచెము తక్కువయై ప్రస్తుతము వర్ణింపఁబడుచున్నది యుపమేయము. అది యిందుఁ గీర్తియై యున్నది. అది తెలుపుచే వెన్నెలకంటెఁ దక్కువయైనదియుఁ బ్రస్తుతము వర్ణింపఁబడుచున్నదియును గావున నుపమేయము.

ఉపమేయోపమ, అం. ఒక యర్థాలంకారము: చూ, అలంకారము. 3. ఉపమానోపమేయములు రెండును ఒకదాని కొకటి యుపమానములైన యెడల నుపమేయోపమ. ఉదా.— రామునికి సముద్రుఁడేసాటి, సముద్రునికి రాముఁడేసాటి; ధర్మమర్థమువలె, అర్థము ధర్మమువలె నీయందున్నవి.

ఉపయమము, సం. వి. అ. పుం. 1. పెండ్లి: చూ, వివాహము; 2. యముని సమీపము; ఉపయామము.

ఉపయాచితకము, సం. వి. అ. న. అభీష్టసిద్ధికై దేవతలకీఁబడు ద్రవ్యము: చూ, మ్రొక్కుబడి.

ఉపయామము, సం. వి. అ. పుం: చూ, ఉపయమము.

ఉపయుక్తమగు, మి. అ. క్రి: పొందుపడు : చూ, సరిపడు. 1.

ఉపయుక్తము, సం. విణ. 1. ఒదవుబడియైనది; 2. సమృద్ధమైనది, పెరిగినది: చూ, సుర. 3.

ఉపయోగము, సం. వి. అ. పుం. ఒదవుబడి: చూ, సమృద్ధి.

ఉపయోగించు, సం. అ. క్రి. 1. ఒదువు: చూ, సమృద్ధమగు; 2. పొందువడు: చూ, సరిపడు.

ఉపర, సం. వి. ఆ. స్త్రీ. నూలుకండెనుంచెడునాడా: చూ, నాడె.

ఉపరంధ్రము, సం. వి. అ. న. మృగముల వెనుక కాలి మూలమునకును ప్రక్కకును నడిమిచోటు: చూ, తొలకు.

ఉపరక్తుఁడు, సం. విణ. 1. రాహువుచే పట్టఁబడినవాఁడు. (చంద్రుఁడు లేక సూర్యుఁడు.): చూ, గ్రహణము. 1: 2. జూదము మొదలైన వ్యసనములచేత దొందరబడ్డవాఁడు: చూ, వ్యసనార్తుఁడు.

ఉపరక్షణము, సం. వి. అ. న. 1. బెత్తములవారు సందడిలేక తొలగించుట: చూ, సజ్జనము; 2. శిబిరరక్షణార్థమై చుట్టును బెట్టిన వెలుఁగు లోనగునది: చూ, సజ్జనము.

ఉపరతి, సం. వి. ఇ. స్త్రీ. 1. ఊఱట: చూ, విశ్రాంతి; 2: చూ, పురుషాయితము; అం. 3. చూ. శమాదులు.

ఉపరథ్య, సం. వి. ఆ. స్త్రీ. పసులులోనగువాని రాకపోకలచేత నేర్పడిన ఊరిముందటి దారి: చూ. మార్గము. 1-ఉ.

ఉపరమము, సం. వి. అ. పుం. రూ-ఉపరామము. ఉడుకువ; చూ, విశ్రాంతి.

ఉపరాగము, సం. వి. అ. పుం. 1. రాహువు సూర్యచంద్రులను బట్టుట; చూ, గ్రహణము. 1; 2: చూ, గ్రహకల్లోలము; విణ. 3. ధర్మముకానిది: అధర్మము, అన్యాయము, అపన్యాయము; (తె. ప):—అన్నెము, అపపాడి. అవపాడి. అవనాయము; వి. 4. వ్యసనము: చూ, దుఃఖము.

ఉపరామము, సం. వి. అ. పుం: చూ, ఉపరమము.

ఉపరి. సం, అవ్య. మీఁదివైపు: చూ, మీఁదు. 2.

ఉపరిష్టాత్తు, సం. అవ్య. మీఁదివైపు: చూ. మీఁదు. 2.

ఉపరుద్ధము, సం. విణ. . అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1.

ఉపరోధము, సం. వి. అ. పుం. అడ్డగింత: చూ. సంరోధము.1.

ఉపరోధించు, సం. స. క్రి. అడ్డగించు, చూ, సంరోధించు.

ఉపల, సం. వి. అ. స్త్రీ. 1. కల్వపుగుండు: చూ. పొత్రము. 1-౧౨-(౧౦; 2. నూతెడుగుండ్రాయి: చూ, పొత్రము. 1-౧౨-(౧౦); 3. గుండ్రాయి; చూ, మెఱియ: చూ, రత్నములు. 1-౧౨-(౧౦).

ఉపలంభము, సం. వి. అ. పుం. 1. కుడుపు: చూ. భుక్తి. 2; 2. జ్ఞానము; చూ, హ్యాల్లేఖము. 2.

ఉపలనాడి, సం. వి. ఈ. స్త్రీ. చూ, పిడక.

ఉపలభ, సం. వి. అ. స్త్రీ. మతి: చూ, హ్యాల్లేఖము. 2.

ఉపలబ్ధము, సం. విణ, 1. పొందఁబడినది: చూ, సంసక్తము; 2. తెలియఁబడినది: చూ, వ్యక్తము. 2.

ఉపలబ్ధార్థ, సం. వి. ఆ. స్త్రీ. ఏయుపాయము చేతనైనను ఎఱుఁగఁబడిన అర్థముఁగలది: చూ, పరికథ.

ఉపలబ్ధి, సం. వి. ఇ. స్త్రీ. 1. జ్ఞానము: చూ, హ్యాల్లేఖము. 2; 2. పొందు: చూ, స్నేహము. 1.

ఉపలము, సం. వి. అ. పుం. 1. శిల: చూ. రత్నములు. 1-౧౦; 2. మణి: చూ, రత్నములు-౧౦; 3. కల్వపుగుండు: చూ, పొత్రము. 1-౧౨-(౧౦); 4. నూతెడుగుండ్రాయి: చూ, పొత్రము. 1-౧౨-(౧౦) 5. గుండ్రాయి: మెఱియ. చూ, 1-౧౨-(౧౦).

ఉపలసంప్రకీర్ణ, అం. చూ, అశ్వసంచారమార్గములు.

ఉపలాలనము, సం. వి. అ. న: బుజ్జగింత: చూ, సమరసము. 2.

ఉపలాలించు, సం, స. క్రి: చూ, బుజ్జగించు.

ఉపలాలితము, సం. విణ. బుజ్జగింపఁబడినది.

ఉపలాల్యము, అం. ఒకాంకము. కథ ప్రసిద్ధము. శృంగారహాస్య కరుణశోకములు ముఖ్యములు, కీర్తనలుండును: చూ, నాటికలు.

ఉపలింగము, సం. వి. అ. న. దేశోపద్రవము: చూ, విపత్తు.

ఉపలేపనము, సం. వి. అ. న. అలుకుట: చూ, గోముఖము.

ఉపలోలకము, అం. చూ, అలంకారము. 3.

ఉపవడము, దే. వి. రూ-ఉప్పవడము: చూ, మేలుకోలు.

ఉపవనము, సం. వి. అ. న. 1. మనుష్యులు వేసి పెంచిన తోఁట: చూ, వనము. 2; 2. ఇంటితోఁట: చూ, వనము. 2.

ఉపవర్గము, సం. వి. అ. పుం. 1. మారితెవులు: చూ, మారి; 2. ఉపద్రవము: చూ, విపత్తు.

ఉపవర్తనము, సం. వి. అ. న. 1. విలాతి; అనేక పట్టణములు గల గొప్ప భూభాగము: చూ, దేశము: 2. ఇరువదిగ్రామములు చేరిన భూభాగము: చూ, దేశములు. 1-౧౪.

ఉపవర్షుఁడు. సం. వి. అ. పుం. కృతకోటి, హలభృతుఁడు: చూ, సన్న్యాసి. 1-౧౯.

ఉపవసథము, సం. వి. అ. పుం. గ్రామము: చూ, దేశములు. 1-౬౩-౪-౨.

ఉపవసించు. సం. అ. క్రి. 1. వ్రతాదులయందు పస్తుండు. 2. జ్వరాదులచే లంకణముచేయు: చూ, పస్తుండు.

ఉపవస్తము, సం. వి. అ. పుం, న. 1. వ్రతాదులకొఱకుఁజేయు ఉపవాసము; చూ, లంకణము. 1-౧; 2. జ్వరాదులచేత నుండెడి యుపవాసము; చూ, లంకణము. 1-౧.

ఉపవాక్యము, అం. 1. చూ, వాక్యములు; 2. కర్తగాఁగాని, కర్మగాఁగాని వాడఁబడువాక్యముపవాక్యము. ఉ.—నీవేమి చేసితివో నాకుఁ దెలియదు. ఆడితివని వింటిని.

ఉపవాటిక, సం. వి. ఆ. స్త్రీ. 1. మంత్రుల గృహముతోఁజేరిన తోఁట; చూ, వనము. 2-౭; 1-2. వేశ్యాగృహారామము: చూ, వనము. 2-౯.

ఉపవాయువులు, అం. నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము. (5); చూ, వాయువు. 1-౨.

ఉపవాసము, సం. వి. అ. పుం, న: చూ, ఉపవసము. 1-2. భార. ఆను. 4, ఆ. 143.

ఉపవాహ్యము. సం. వి. అ. పుం. ఔపవాహ్యము, రాజెక్కెడి యేనుఁగు: చూ, హస్తి. 1-3-(౧).

ఉపవిద్యలు. అం. 1. శిక్ష. 2. వ్యాకరణము. 3. నిరుక్తము 4. జ్యోతిషము; (1) గణితశాస్త్రము. (2) వాస్తుశాస్త్రము (3) శకునశాస్త్రము. (4) స్వరశాస్త్రము. (5) ప్రశ్నశాస్త్రము, 5. కల్పము, 6. ఛందస్సు, 7. ఋగ్వేదము, 8. ఋగ్వేదోపవేదము. (ఆయుర్వేదము) (1) ధాతురసవాదము. — (2) అంజనవిద్య. (3) వశ్యౌషధప్రయోగము, 4. పాకశాస్త్రము,(5) దోహదశాస్త్రము, దాడిమాదివృక్షదోహదము. 9. యజుర్వేదము, (దీనిచేత దేవతలు పూజింపఁబడుదురు.) (1) కామశాస్త్రము. 10. యజుర్వేదోపవేదము, (అర్థవేదము.) (1) స్వర్ణరత్నాది పరీక్ష, (2) (2) ద్యూతము = ప్రాకృద్యూతము, అప్రాకృద్యూతము అని ద్వివిధము. (3) కృషి, (4)వాణిజ్యము, (5) గోశాస్త్రము, (6) భూపరీక్ష, (7) సూచీవానకర్మ, (సూదులచేతఁ గుట్టుపని విశేషములు) 11. అథర్వణవేదము, 1) ఆగమములు. 2౫. కామికాగమము, యోగము, చింత్యము, కారణము, అజితము, దీప్తము, సూక్ష్మము, సహస్రము, అంశుమత్తు, సుప్రభేదము, విజయము, నిశ్వాసము, స్వాయంభువము, అనలము, వీరము, రౌరవము, విమలము, చంద్రజ్ఞానము, బింబము, తంత్రము, ప్రోద్గీతము, లలితము, స్నిగ్ధము, సంతానము, సర్వోక్తము, పారమేశ్వరము, కిరణము, వాతూలము. ఈ యాగములయం దనేక మంత్ర యంత్ర తంత్ర ప్రయోగాదులఁ దెలియఁజేయునవి; (2) ఐంద్రజాలికము.—(లేనిది యున్నట్టును, ఉన్నది లేనట్టును, చూచువారి కన్నులకు భ్రమ గల్పించునది) అవాంతరములు మహేంద్రజాలము: గజకర్ణము, గోకర్ణము, గారడి, కనుమట్టు, హస్తలాఘవాదులు. (3) ప్రయోగము.— ఆకర్షణము, స్తంభనము, మారణము, మోహనము, వశీకరణము, ఉచ్చాటనములను నాఱువిధములగు మంత్రప్రయోగములఁ దెలుపునది: మంత్రశక్తిచే జలము, అగ్ని, వాయువు, వాక్కు, దృష్టి, ఖడ్గము, భుజము, ఖడ్గము మొదలగువానిని స్తంభింపఁజేయు విధ మెఱింగించునది; 12. ధనుర్వేదము.— (అథర్వవేదోపవేదము.)- (1) మల్లశాస్త్రము.— ఈ శాస్త్ర విషయ గ్రంథము లంతరించినను గొన్ని విషయములు లోకానుచారంబుగా నున్నవాని నీనిఘంటురాజిమందుఁ జూపఁబడియె :— (12 దండలు, 12 గతులు, 12 పరువళ్ళు, 12 మొనలు, 12 కాయమానములు, 14 విసరులు, 16 ఉపవీతములు, 32 విన్నాణములు, 32 ప్రచారములు, 8 నఱుకులు మొదలగునవి.) (2) గజశాస్త్రము.— (3) వ్యూహశాస్త్రము.— కామందకమునఁ జెప్పినరీతి నింకను వివరింపఁబడియె.— ప్రకృతి వ్యూహములు 4, దండవ్యూహములు 17, భోగవ్యూహములు 5, మండల వ్యూహములు 2, అసంహత వ్యూహములు 6, ప్రధానవ్యూహములు 6, గురుమతమున వ్యూహాంగములు 7, శుక్రమతమున వ్యూహాంగములు 5, (4) అశ్వహృదయ పరిజ్ఞానము, సారథి రథికుల యొక్కయుత్సాహము: 13 సామవేదము .—14. గాంధర్వవేదము:— (సామవేదోపవేదము వానిలో నాద్యోపయోగములైన యంగములు 19, శిరఃక్రియలు 17, దృష్టిక్రియలు 18, రసదృష్టులు 8, రసస్థాయీభావమునఁబుట్టిన దృష్టులు 8, సంచారీభావమునఁబుట్టిన దృష్టులు 20, తారాక్రియలు 9, పుటక్రియలు 9, భ్రూక్రియలు 7, నాసికాక్రియలు 6, గండక్రియలు 6, అధరము 6, చిబుకము 8, ముఖక్రియలు 6, కంఠక్రియలు 4, హస్తక్రియాభేదములు:— బాహుప్రచారములు 10, హస్తక్రియలు 20, హస్తప్రచారములు 15, హస్తకరణములు 4, హస్తక్షేత్రములు 3, ఉత్తమక్షేత్రములు 3, మధ్యమక్షేత్రములు 5, అధమక్షేత్రములు 6; మతాంతరము:— హస్తక్షేత్రములు 13, అసంయుత హస్తములు 15, సంయుతహస్తములు 32, నృత్తహస్తములు 29, హస్తప్రాణములు 12, వక్షఃక్రియలు 5, జఠర

క్రియలు 3, పార్శ్వక్రియలు 5, కటీక్రియలు 5, ఊరూక్రియలు 5, జంఘాక్రియలు 5, చరణక్రియలు 6, స్థానకములు 30, పుంస్థానకములు 6, స్త్రీస్థానకములు 3, ఏకవింశతి స్థానకములు 21, భూచారులు 16, ఆకాశచారులు 16, భౌమ మండలములు 10, ఆకాశమండలములు 10, కరణములు 108 మున్నగునవి వాడఁబడుచున్నవి; ఇది నందికేశ్వర విరచితమగు భరతార్ణవాది గ్రంథములలో లక్షణ వినియోగములతో వివరింపఁబడి యున్నది. మఱియు కావ్యములు 2, సాహిత్య కావ్యములు 2, రీతులు 4, వృత్తులు 4, గుణములు 23, పాకములు 4, శబ్దాలంకారములు 39, అర్థాలంకారములు 100, రసవదలంకారములు 18, రసస్థాయీ భావములు 9, సంచారీభావములు 33, శృంగార చేష్టలు 18, ద్వాదశావస్థలు 12. విప్రలంభము 4, అర్థాంతర సంక్రమిత వాచ్యములు 2, అత్యంత తిరస్కృతవాచ్యములు 2, అవిమూలధ్వనులు 3, సంలక్ష్యక్రమవ్యంగ్యము 3, శబ్దశక్తి మూలానురణనరూప వ్యంగ్యము 4. అర్థశక్తి మూలానురణనరూపవ్యంగ్యము 3, ఉభయశక్తి మూలానురణనరూపవ్యంగ్యము 1. ధ్వనిభేదములు 1326 ను సంకరములతోఁ గూడిన 5304 వీటితోఁగూడిన కావ్యముఁగూడ ధ్వనియనిపించుకొనును. ఇదే యుత్తమకావ్యము. ఇక రాగాధ్యాయమును తెలిసికొనవలెను. రాగజ్ఞానమును గుఱించి యపేక్షితములయిన ఆష్టాదశపదార్థములలో నాదము 2, శ్రుతులు 22, స్వరము 7, స్థాయి 3, గ్రామము 3. షడ్జగ్రామగత మూర్ఛనలు 7, మధ్యమగ్రామగత మూర్ఛనలు 7, గాంధార గ్రామగతమూర్ఛనలు 7, అందు తానముల వివరము షడ్జ మధ్యమగ్రామములలోఁ జెప్పఁబడిన మూర్ఛనాసప్తద్వయములో ప్రత్యేకమతాంతరభేదములు నాలుగుగలవు. వాటిచేత నొక్కొక్కసప్తక మిరువదెనిమిది భేదములుగానైనది. అవాంతరభేదములు 4, తానములు 3, శుద్ధతానములు 28, సహీనతానములు 7, రిహీనతానములు 7, నహీనతానములు 7, విహీనతానములు 7; కూటతానములు 28: — రహీనతానములు 7, రిహీనతానములు 7, గహీనతానములు 7, మహీనతానములు 7; సర్వతానములు 28:—స-మ- హీనతానములు 7, ప-రి-హీనతానములు 7, రి-ధ-హీనతానములు 7, ని-గ-హీనతానములు 7; వర్ణచతుష్కము, అలంకారములు 63:—స్థాయీవర్ణగతాలంకారములు 7, ఆరోహివర్ణగతాలంకారములు 12, అవరోహివర్ణగతాలంకారములు 12, సంచారీవర్ణగతాలంకారములు 25, అలంకారములు 7, గమకములు 15; అంశములు :—శుద్ధజాతులు 7, జాతులు 11, సప్తస్వరయుక్తరాగములు, షట్స్వరయుక్తరాగములు, పంచస్వరయుక్త రాగములు, చతుస్వరయుక్తరాగములు, త్రిస్వరయుక్తరాగములు, ద్విస్వరయుక్త రాగములు, ఏకస్వరయుక్త రాగములు; మఱియు రాగాంగములు 13; భాషలు :—సౌవీరజభాషలు 4, కకుజిభాషలు 7, టక్కజిభాషలు 21, పంచమజిభాషలు 10, భిన్నపంచమజిభాషలు 4, ఉత్కలకైశికిజభాషలు 2, హిందోళజభాషలు 9, భోటజిభాష 1, మాళవకైశికిజభాషలు 13, గాంధారపంచమిజభాష 1, భిన్నషడ్జకజిభాషలు 17, వేసరషాడవజిభాషలు 2, మాళవపంచమిజిభాషలు 3, తానజిభాష 1, పంచమషాడవజిభాషలు 3; సౌవీరాది 15 జనరాగములయందుఁ బుట్టిన భాషారాగములు:—భాషాంగములు 11: విభాషలు 20;—కకుజివిభాషలు 3, టక్కజివిభాషలు 4, పంచమిజిభాషలు 2, భిన్నపంచమిజిభాష 1, ఉత్కకైశికిజివిభాష 1, మాళవకైశికిజివిభాషలు 2, భిన్నషడ్జజివిభాషలు 4, వేసరషాడవజివిభాషలు 2, పంచమషాడవజివిభాష 1; అంతరభాషలు 4:—కకుజిభాషాంతభాష 1, వంచమషాడవజాంతర భాషలు 3; ఉపాంగములు 4: పరాట్యుపాంగములు 6; తుంబ్యుపాంగములు 2; మూర్జన్యుపాంగములు 4; వేణావన్యుపాంగములు 4; క్రియాంగములు 12; మఱియు సామకృతి, గౌడకృతి, దేవకృతి, నాదము మొదలు క్రియాంగము పర్యంతమునైన యష్టాదశపదార్థములను సంగీతరత్నాకరము మొదలగు గ్రంథములలోఁ జెప్పఁబడియున్న ప్రకారముగ నుద్దేశలక్షణ వినియోగములను సద్గురుముఖమువలన సంప్రదాయపూర్వకముగఁ జనువుకొని వాటిని నిండా అభ్యసించి సాధించి జితశ్రముఁడై సందష్టోష్ఠత మొదలుకొని సానునాసిక్యత్వ పర్యంతమునైన నిరువదిమూఁడు గాయకత్వ దోషములలో నేదోషమును జెందక రూక్షత్వము మొదలుగాగల కంఠధ్వని దోషములు లేక సుగుణములు యిరువదెనిమిది మొదలగునవి కలిగియున్న గాయకోత్తముఁడు తాళవర్జితములు మొదలగు దోషములు లేక ప్రభుసభయందు సభాసదుల కాహ్లాదనార్థముగఁ బాడవలసినరీతిని యీ విధములుగ వినికిఁ జేసిన శాస్త్రపండితుఁ డనఁబడును. ఇక తాళాధ్యాయము చూతము .— తాళము అనఁగ తలనక్రియ (అనఁగా నృత్తగీతములయొక్కఁ బ్రాది ప్రమాణసహితమైన పదకవితా దళ్ళావృత్తకాలమును అవాప. నిష్క్రామాది క్రియలచేతఁ గొలిచి సరిపెట్టి నిలుపుట, తాళమునకు ప్రాణములు 10 :— కాలప్రాణములు 12; మార్గప్రాణము 6, నిశ్శబ్దక్రియలు 4, సశబ్దక్రియలు 4, దేశీయక్రియలు 8, అంగప్రాణము 6, గ్రహప్రాణము 4, జాతిక్రియ 5, ముఖ్యకాలప్రాణము 5: - ఈ యైదింటియందే 96 తాళములు పుట్టి 101 తాళమయ్యెను. జన్యతాళములు 96, లయప్రాణములు 3, యతిప్రాణము 6, ప్రస్తారప్రత్యయ ప్రాణము 19, సూచకము (సూళాది సప్తతాళములు) 7, వాద్యములు 4, తతవాద్యములు 20, ఆనద్ధవాద్యములు 18, సుషిరవాద్యములు 10, ఘనవాద్యము 6. పంచమహావాద్యములు 5, 15. మీమాంస :— మీమాంస అనఁగా విచారణ. (1) యోగశాస్త్రము. (2) సాంఖ్యము, (3) వేదాంతశాస్త్రము, (4) అలంకారశాస్త్రము. (5) అణిమాదిసిద్ధులు. (6) అదృశ్యము, (7) పరకాయప్రవేశము. (8) ఆకాశగమనము మున్నగునవి. 16. న్యాయశాస్త్రము —న్యాయము అనఁగా దృష్టాంతము. 17. పురాణము. 18. ధర్మశాస్త్రము. (1) సాముద్రికము.— ఇందు లక్షణాంగములు 58: మహావిద్యలు 18; ఉపవిద్యలు 46 ను గూడి చతుష్షష్టివిద్యలయ్యెను.

ఉపవిష. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱఅతివప *: చూ, విష.

ఉపవిష్టుఁడు, సం. విణ. కూర్చున్నవాఁడు: ఆసీనుఁడు, ఆపేది వంతుఁడు: (తె. ప.):—కూరుచున్నవాఁడు- రూ- కూర్చున్న వాఁడు. తద్వి-దగ్గఱ కూర్చున్నవాఁడు:— (సం. ప.)— ఉపోపవిష్టుఁడు.

ఉపవీతము, సం. వి. ఆ. న. 1. ఎడమ భుజము మీఁదుగా కుడి పార్శ్వమున వ్రేలెడు జందెము: యజ్ఞోపవీతము: చూ, సూత్రము 1-౧౫; 2. ఉత్తరీయము: చూ, వస్త్రము. 1-౧౧.

ఉపవీతములు, అం. మల్లశాస్త్రము లోనివి.— దండనిలుకడ, కదలునిలుకడ, కదలుమెలుకువ, విదళింపునిలుకడ, దిశావ దిశలు, హస్తపుపారువు, దేహపుపారువు, వయపుపారువు, పాదపుపారువు, వీవ, రాకడ, ఏకపద, పైసర, ఝంపు, ఏక్షు కరలాఘవము. (16.)

ఉపవేదచతుష్టయము, అం. ఆయుర్వేదము, అర్థవేదము, ధనుర్వేదము, గాంధర్వవేదము. (4): మహావిద్యలు పదునెనిమిదింటిలోనివి. (4); చూ, మహావిద్యలు: (చూ, ఉపవిద్యలు.)

ఉపవేళకాలము, అం. చూ, శిక్షాకాలములు.

ఉపవేశము, సం. వి. అ. పుం. కూర్చుండుట: చూ, స్థితి. 2.

ఉపశమము, సం. వి. అ. పుం. 1. ఉపశాంతి (తె. వ.) అడఁగుట: అణఁగుట; 2. ఓర్పు: చూ, శాంతము. 1.

ఉపశమించు, సం. అ. క్రి. 1. అడఁగారు: చూ, సుక్కు-. 4; 2. ఓర్చు: చూ, సుక్కు-. 8.

ఉపశమిల్లు, సం. అ. క్రి.—పై.—

ఉపశయము, సం. వి. అ. పుం. వలయొడ్డి యాచెంత తాను దాఁగి యుండుటకై త్రవ్విన పల్లము; అనుపు. మాటు. 8: చూ, రంధ్రము. 1-౪.

ఉపశల్యము, సం. వి. అ. న. గ్రామము చేరువ నేల, ఉపకంఠము: చూ, భూమి. 1-౨౦.

ఉపశాంతి, సం. వి. ఇ. స్త్రీ. 1. అడఁగుట: చూ, ఉపశమము. 1; 2. ఓర్పు: చూ, శాంతము. 1.

ఉపశాఖ, పం. వి. ఆ. స్త్రీ. పిల్లకొమ్మ, ఉపకాండము, చాఁగునట్టి లేఁతకొమ్మ, రెమ్మ; చూ, శాఖ. 1-౨.
(ఇట్లు ఉపధనుస్సు; ఉపజీవస్థానము; ఉపవృంతము ఇత్యాది.)

ఉపశాయము, సం. వి. అ. పుం. 1. కావలివారు వరుసక్రమమున నుండుట: చూ, విశాయము; 2. బంధుత్వక్రమము: చూ, వరుస.

ఉపశోభితము, సం. విణ. వ్రకాశించినది: చూ, వెలుతురు. 1.

ఉపశ్రుతము, సం. విణ. సమ్మతింపఁబడినది: చూ, స్వీకృతము.

ఉపశ్రుతి, సం. వి. ఇ. స్త్రీ. 1. తమ భాషణమప్పుడు డబ్బాటునఁ గలిగెడి శుభసూచకమగు అన్యసంభాషణ శ్రవణము: చూ, వినికిడి; 2. ఒడఁబాటు: చూ, సమ్మతి. 1.

ఉపష్టువు, సం. విణ. ఎడమది: చూ, సవ్యము. 1.

ఉపసంపన్నము, సం. విణ. 1. యజ్ఞార్థము చంపఁబడినది (పశ్వాది): చూ, ప్రోక్షితము; 2. వీక్షింపోసివండిన యన్నాదులు.

ఉపసంవ్యానము, సం. వి. అ. వ. అధోవస్త్రము, కట్టుకొనెడు బట్ట: చూ, వస్త్రము. 1-౨.

ఉపసంహరించు, సం. స. క్రి. 1. క్రమ్మఱించు: చూ, మఱలించు: 2. చంపు: చూ, సంహరించు.

ఉపసంహారము, సం. వి. అ. పుం. 1. అప్రవృత్తి: చూ, మరలఁబాటు; 2. చంపుట: చూ, వధము.

ఉపసంహృతి, అం. నాట్యముయొక్క- యయిదవసంధి (విమర్శమునకు సావమర్శమనియు, నిర్వహణమునకుఁ బ్రిరోహము లేక ఉపసంహృతి యనియు నామాంతరములున్నవి.)

ఉపసత్త, సం. విణ. 1. చూ, సేవకుఁడు; 2. దగ్గఱ నుండువాఁడు: (సూ. ని.)

ఉపసత్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. చూ, సేవ; 2. అనుసరించుట: (సూ. ని.)

ఉపసభాపతి, వా. ఉపాధ్యక్షుఁడు.

ఉపసరము, సం. వి. అ. పుం. 1. చూ, ఉపచరము. 2. ఎఱుపు, చూ, వర్ణము, 6; 3. తెలియుకవచ్చు కీడు లోనగునది: చూ, శోకచుక్క-; 4. అడ్డగింపు; చూ, నిరోధము. 1. 5 ఇగురు, చిగురు: చూ, విద్రుమము, 6. మారితెవులు: చూ, మారి.

ఉపసర్జనము, సం. విణ. 1 ప్రధానముకానిది: చూ, అప్రధానము; 2. తరువాతది, ముఖ్యముగానిది (వస్తువు.,: చూ, అపాగ్రము.

ఉపసర్పణము, సం.వి.అ.న. ఆశ్రయము: ప్రాపు: చూ, సమీపము.

ఉపసర్పించు, సం. స. క్రి. ఆశ్రయించు: చూ, పాఱిపుఁగొను.

ఉపసర్య, సం. వి. ఆ. స్త్రీ. కట్టుటకు నీడువచ్చిన (తొలిచూలి) యావు: చూ, ధేనువు. 1-౧౩.

ఉపసూర్యకము, నం. వి. ఆ. న. సూర్యునిచుట్టుము గుడికట్టుట: చూ, పరివేషము.

ఉపసృష్టకము, సం. వి. అ. న. స్త్రీపురుషుల కలయిక: చూ, సంయోగము.

ఉపసేదివంతుఁడు, సం. వి. స్. పుం. విద్యకొఱకు దగ్గఱఁ జేరి సేవచేయుచు శిక్షింపఁబడువాఁడు: చూ, శిష్యుఁడు.

ఉపస్కంధము, పా: చూ, ఉపపరిచ్ఛేదము.

ఉపస్కరము, సం. వి. అ. పుం. చూ, సంభారము.

ఉపస్కృతము, సం. విణ. చూ, అలంకృతిము.

ఉపసృతము, అం. చూ, కరణములు.

ఉపస్థ, సం. వి. ఆ. స్త్రీ. 1. నేత్రాది దశేంద్రియములలో నొకటి. చూ, హృషీకము: 2. జననేంద్రియము, ఆఁడుగుఱి: చూ, భగము. 12; విణ. 3. పరస్పరము సమీపమున నుండునది: 4. మగగుఱి: చూ. శిశ్నము; 5. తొడ పైభాగము: చూ, ఒడి. 2; 6. ఊరువు: చూ, తొడ, 7. అరసంజ: చూ, సాయంకాలము; 8. గుదము: చూ, ముడ్డి; అం. 9. చూ. ఇంద్రియములు; 10. చూ, ద్వారములు.

ఉపస్థానము, సం. వి. అ. న. 1. కూడిక: చూ, సంయోగము; 2. కొలువు: చూ, శుశ్రూష.

ఉపస్థానవరాటి, అం. చూ, వరాట్యుపాంగములు. (చూ, అంగము. 9.)

ఎత్తివేయు, దే. స. క్రి. 1. తగ్గించివేయు. "వానిపేరెత్తి వేయుము.": చూ, తీసివేయు; 2. అలక్ష్యముచేయు. "నన్నెత్తి వేసి మాటాడెను." చూ, హేళనముచేయు.

ఎత్తు, దే. వి. 1. దయ్యము. ఆం, పదా. సుర. 39: చూ, భూతము; వై. వి. 2.=యుక్తి. జిత్తు: చూ, యుక్తి; 3.=యుక్తి. ఉపాయము, ఎత్తుగడ. రామా. 7, ఆ. 48: చూ, వెరవు; 4=యత్నము. పూనిక. హంస. 1, ఆ. 1114: చూ, సన్నాహము; 5. పూలదండ; చూ, భూషణము. 2-౫౯; 6. చదరంగపుఎత్తు. చూ, కాఁపు; 7. ఉన్నతి. వసు, 5, ఆ. 102; చూ, సోగ, 2. 8. $\frac{1}{4}$ మణుగు = పాతిక మణుగు - రెండువీసెలు. "చింతపండు ఎత్తు తూఁచి యిమ్ము" చూ, తక్కె: 9. ఉన్మానము. విజ్ఞా. వ్య. కాం. 117: చూ, తూనికె; ఐ. 10. వలపుకత్తె వలచిన వానికిచ్చు ధనము. ఆము. 2, ఆ. 21: చూ, ఎమరు (బ. త్తులు); విణ. 11. ఉన్నతము. శేష. 4, ఆ: చూ, సోగ, 2. అ. క్రి. 12. జనించు. భార. శాంతి. 1, ఆ. 13; చూ, సంభవించు; 13. నిర్మించు, బయలుదేఱు, భార. విరా. 3, ఆ. 132: చూ, వెళ్లు, 3, స. క్రి. 14. అపహరించు. "ఆ సొమ్ము వాఁడే ఎత్తినాఁడు." చూ, ముర్చిచ్చిలించు, 15. యుద్ధమునకు ప్రయత్నించు. భార. ఉద్యో. 2, ఆ. 168: చూ, దండెత్తు; 16. ఉద్ధరించు. చూ, మీఁదికెత్తు; 17. గ్రహించు, కైకొను. "నీవా పుస్తకము నెత్తితివా", చూ, పుచ్చుకొను; 18. వెలకుఁదీయు. "ఈబండిని ఏలముల్ నేను ఎత్తితిని. చూ, విలుచు; 19. (చల్లుటనీఁ) పాఱించు. కిరా. 4, ఆ. 76: చూ, పాఱించు; 20. భాషించు. "అక్కడ యీమాట యెత్తకుము.": చూ, వంచించు; 21. మోయు. "వాఁడు మంచి పేరెత్తెను.": చూ, వహించు; 22. ఎత్తి నకలు వ్రాయు. "ఇది మఱియొక గ్రంథమునుండి యెత్తి వ్రాసితిని.": చూ, సంగ్రహించు; 23. (సానమీఁద గందము) ఱుర్చు: చూ, ఱాపుచు. 2: (మాట్లాడ యత్నించు: చూ, నోరెత్తు; 25. పరుగెత్తుటను యత్నించు: చూ, పరుగెత్తు; 26. బిచ్చమెత్తుటకు యత్నించు: చూ, బిచ్చమెత్తు; 37. నేలపైగింజ లొక్కొకటి పైకియేఱు: చూ, ఏఱు; 28. అల్లరిపుట్టు: గోలెత్తు: 29. నొప్పి పుట్టు: చూ, నొప్పియెత్తు. మున్నగునవి సందర్భానుసారముగ నూహింపఁదగును.)

ఎత్తుకోలు, దే. వి. చూ, రూ-ఎత్తుకోలు. 4. (సూ. ని.)

ఎత్తుగడ, దే. వి. 1. ఉపాయము: చూ, వెరవు; 2. ఎడఁక: చూ, సన్నాహము.

ఎత్తుగడ్డలు, ద్వ. వి. బ. ఎత్తుడు పొయ్యిగడ్డలు, ప్రొయ్యి పొక్కిళ్ళు (వా): చూ, హసంతి. 1-3.

ఎత్తుగీలి, అం. గీతి: చూ, తేఁటగీతి. చూ, వృత్తము. 1.

ఎత్తుగున్న. ద్వ. వి. లేఁత యేనుఁగుపిల్ల. చంద్రా. 1, ఆ. 43: చూ, హస్తి. 1-(౬౯.)

ఎత్తుట, దే. వి. పైకెత్తుట. (సం. ప): —ఉన్నమనము - రూ-ఉన్నయము - ఉన్నాయము.

ఎత్తుదెంచు, దే. అ. క్రి. (ఎత్తు + తెంచు.) దండెత్తివచ్చు. హరి. ఉ. 2, ఆ. 107. (ఏఁగుదేర అని పాఠాంతరము.): చూ, ఎత్తు. 15.

ఎత్తుపడు. ద్వ. అ. క్రి. ఓపికలేనిదగు. ఆం. భా. తృ. కాం. 95; చూ, వలియు. (రూ-ఎత్తువడు.)

ఎత్తుపెట్టు, దే. స. క్రి. పురికొలుపు. హంస. 1, ఆ. 114: చూ, ప్రేరేపించు.

ఎత్తుపైయెత్తు, వా. వి. యుక్తిపైయుక్తి.

ఎత్తుబరికాఁడు, వి. చూ, రూ-ఎత్తుబఁకాఁడు.

ఎత్తుబిడ్డ. ద్వ. వి. తల్లిలేని లోటులేక పెంచినబిడ్డ: చూ, శిశువు.

ఎత్తుభారము, మి. విణ. పాడు : చూ, శూన్యము.

ఎత్తులకెకిమీఁడు, ద్వ. వి. భూతేపుఁడు : చూ, శివుఁడు. (ఇట్లు ఎత్తులవేలుపు. మో.)

ఎత్తులమారి, ద్వ. వి. తంత్రగొట్టు, తంత్రములు పన్నువాఁడు.

ఎత్తువచ్చు, వే. అ. క్రి. అసమానమగు. భాగ. 10, స్క్రం. ఉ. 300 : చూ, సరిపోవు. 1.

ఎత్తువడు, ద్వ. అ. క్రి. 1 : రూ- ఎత్తుపడు. 152; 2. చెడు. చూ, నశించు.

ఎత్తువేయు, దే. స. క్రి. 1. తూనికవేయు : చూ. తూఁచు; 2. (చదరంగమున) ఎత్తువేయు. "ఎత్తువేసి ఆటఁబట్టినాఁడు.

ఎత్తువోవు, దే. అ. క్రి. (ఎత్తు + పోవు.) 1. చెడు: రామా. 4, ఆ. 57: చూ, సమయము; 2.క్షీణించు, తగ్గు. ఉ. హరి. 6, ఆ. 160: చూ, స్రుక్కు. 9.

ఎత్తెల, దే. వి. చేఁపలబట్టు అడ్డువల. భార. శాంతి. 3, ఆ. 193: చూ, వల. 1.

ఎత్తెసరు, వా. వి. చూ, రూ-అత్తెసరు.

ఎద, దే. వి. 1. పఱుబుతువు. స్వా. 4, ఆ. 37: చూ, రేతస్సు. 1; వై. వి. 2.= హృత్, గుండె; అచ్చ. సుం, కాం. 12: చూ, హృదయము. 2; 3. భయము. చూ, సాధ్వసము; 4. తొమ్ము: చూ, వక్షము.

ఎదఁగందు. ద్వ. వి: కంసుగల దుండగీఁడు, చందమామ: చూ, హిమాంశువు.

ఎదచూలి, ద్వ. వి. గాలి. ఆం. పదా. సుర. 35: చూ, వాయువు. ఆం, పదా. సుర. 35 : చూ, వాయువు.

ఎదవఁలము, ద్వ. వి. అవధానము. ఆం, పదా. గుణ. 12: చూ, హెచ్చరిక.

ఎదుపుట్టులు, ద్వ. వి. బ. చన్ను. ఆం. పదా. 2, స. 77: చూ, స్తనము.

ఎదమచ్చగలసామి, ద్వ. వి. తొమ్మినందు శ్రీవత్సము పుట్టు మచ్చగల దేవుఁడు, వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

ఎదవడు, వై. అ. క్రి. (ఎద + పడు.) అడలు. భయపడు. జై. 7, ఆ. 42: చూ, స్రుక్కు. (౬).

ఎదావు, దే. వి. (ఎద + ఆవు.) సంధిని. (గర్భము దీనియందు ధరింపఁబడును. వెదయై యాఁబోతుచేత పెంచాడఁబడిన యావు.) రూ-వెదావు: చూ, ధేనువు. 1-౨౩.

ఎది, దే. స. ఏశబ్దమునపు అమహదర్థక ప్రథమైకవచనము. "ఏయాఁడుది, ఏపశ్వాది, ఏజడవస్తువు.": రూ-ఎద్ది-ఎయ్యది-ఏది-ఏదీ-ఏయది. ఏమి.

ఎదిరి, దే. వి. 1. పగతుఁడు: చూ, శత్రువు. 1; 2. అభియానము. జయమునకయి ఎదురుకొని పోపుట: తలపాటు. చూ, లూటీ. 4.

ఎదిరించు, దే. స. క్రి. ఎదురుకొను: చూ, వక్కఱించు.

ఎదిరించుట, దే. వి. అభియానము, జయమునకయి ఎదురుకొని పోవుట: చూ, ఎదిరి. 2.

ఎదిరికొనుట,—పై.—

ఎదిరికోలు, —పై.—ఆం. భా. ద్వి, కాం. 173.

ఎదిరొక్కనుట, దే. వి. చూ, రూ-ఎదిరికొనుట.

ఎదుగు, వై. వి. 1. అధికము. ఆం, భా. తృ. కాం. 24: చూ. హేరాళము. 1. వై. అ. క్రి. 2. పెరుగు. చూ, పర్ధిల్లు.

ఎదుగుడు, వై. వి. అధికము: చూ, హేరాళము. 1.

ఎదుట, దే. దర్శి. పురోర్ధకము: చూ, మ్రోల.

ఎదుటివాఁడు, ద్వ. వి. అభిముఖుఁడు: చూ, సమ్ముఖుఁడు.

ఎదురగు, దే. అ. క్రి. అభిముఖమగు: చూ, మోహరించు. 1.

ఎదురాడు, దే. అ. క్రి. (ఎదురు + ఆడు.) వ్యతిరేకముగా సంభాషించు, మాఱాడు, మాఱుపలుకు: చూ, వచించు.

ఎదురీదు, జా. క్రి. ఎదురుగానీదు. "నీటికియెదురీదు."

ఎదురు, దే. వి. 1. ముందు. భార. విరా. 5, ఆ. 55: చూ, ముందఱి. 1, 2. రూ-ఎదిరి. పగఁతుఁడు. భార.విరా. 4,ఆ చూ, శత్రువు. 1; 3. వలపుకత్తె వలచినవాని కిచ్చు ధనము. హంస. 2, ఆ. 112: చూ, ఎత్తు. 11; 4. ఎదుటివాఁడు. భార. కర్ణ. 1, ఆ. 313: చూ, సమ్ముఖుఁడు; విణ. 5. అన్యుఁడు. భార. ఉద్యో 1, ఆ. 9: చూ. ఏరాయివాఁడు; స. క్రి. 6: చూ, ఎదిరించు; 7. ప్రత్యభియోగము. దావా; 8. శకునము. "నంబి నీకెదురుగ రాకుండుటయే ఉపకారమన్నాఁడట.".

ఎదురుకట్టుట, దే. దర్శి. రూ-ఎదురుకట్ల. ఎదుటిప్రదేశమున. భో. 5, ఆ. 216: చూ, మ్రోల.

ఎదురుకట్ల, పై. - వి. పు. 7, ఆ. 137.

ఎదురుకుత్తుక, దే. వి. అంకిళ్లపట్టుకొనెడి యొకతెవులు: చూ, రోగము. 1.

ఎదురుకొనిలేచుట, దే. వి. ఇంటికివచ్చిన పెద్దలకుఁ జేయు మర్యాద: (సం. ప.):—అభ్యాగమము, అభ్యుత్థానము.

ఎదురుకొను, దే. అ. క్రి. 1. రూ-ఎదురొక్కను. అభిముఖమగు చూ, మోహరించు. 1; స.క్రి. 2. రూ-ఎదురొక్కను,ఎదిరించు. చూ, ఎదిరించు.

ఎదురుకొనుట, దే. వి. రూ-ఎదురొక్కనుట. చూ, ఎదిరి. 2.

ఎదురుకోలు, 1.—పై.—: 2. వివాహమునఁ బడుచు యింటి వారు వరుని కెదురుఁగా బోవుట. 3. పూజ్యులు వచ్చునపుడు ఎదురునాఁబోపుట. (రూ-ఎదురొక్కలు.)—పై.—

ఎదురుగడ, దే. వి. (ఎదురు + కడ.) సమానాకృతిక భాగము, ప్రతిరూపము, మాఱువ్రాసిన యెడంబడికలోనగునది.

ఎదురుగాలి, ద్వ వి. గోగంధనము: చూ. వాయువు. 1-ఆ-(ఁ).

ఎదురుచు, దే. అ. క్రి. 1. రూ-ఎదుర్చు-ఎదుర్చు. అనుకూలము కానిదగు: చూ, ప్రతికూలమగు: 2. రూ-ఎదుర్చు-ఎదురుచు. చూ, ఎదిరించు,

ఎదురుచుక్క, ద్వ. విణ. 1, అశుభప్రదము, అనిష్టము, కానిది, కూడనిది. (చుక్క-అనఁగా శుక్రుఁడు. శుక్రుఁడెదురగుట యనిష్టప్రదము గనుక లక్షణచే నీయర్థమువచ్చినది.) జా. 2. చుక్క యెనుగు. విరోధము. (ఒరయికగా నెదురుచుక్కయును గాకున్న. రామా.)

ఎదురుచూచు, దే. స. క్రి. వేచు:చూ, ప్రతీక్షించు.

ఎదురుతంటసము, వా. వి. పితూరీదారునకు వెయు జరిమానా, వాదికి వేయు జరిమానా.

ఎదురుపడు, ద్వ. అ. క్రి. 1. రూ-ఎదుర్పడు. ఎదురుగావచ్చు. చూ, మోహరించు. 1; 2. రూ-ఎదుర్పడు. ఎదుటితిరుగు. చూ, ఎదిరించు.

ఎదురుపాటు, ద్వ. వి. రూ-ఎదుర్పాటు. ఎదురుపడుట: చూ, లూటీ. 4.

ఎదురుబడి, ద్వ. వి. 1: చూ, ఎదురుపాటు; వా. 2. ఎదురుగ నుంచఁబడిన పాఠశాల.

ఎదురుబిడి, వా. వి. ఎదురుగ (కక్షిగ) మాట్లాడుట. (గోదావరీ మండలమున వాడుక.)

ఎదురుబిడివాఁడు, వా. వి. చెప్పినమాటకు అడ్డుచెప్పువాఁడు.

ఎదురుబిడివాదము, వా. వి. 1. చెప్పినది సబబు అయినను యెదుటివాఁడు అడ్డుచెప్పుటయే ప్రథానముగాఁగల వాదము; 2. ఒకపక్కీలు చెప్పిన దానిని ఖండించుచు ఎదుటివక్కీలు చెప్పెడి సమాధానము.

ఎదురుమ్రోల, ద్వ. వి: చూ, ఎదురుబడి. 1.

ఎదురుమ్రోయు, ధ్వ. అ. క్రి. ప్రతిధ్వనించు: చూ, మాఱు మ్రోయు.

ఎదురుమొగ్గు, ద్వ. వి. మొగ్గునడిమిభాగము: చూ. వక్షము.

ఎదురెక్క, ద్వ. స. క్రి. 1. (నీటికి, ఎదురుగాబోవు. 2. తిరుగఁబడు. చూ. పల్లటిల్లు.

ఎదురెత్తు, జా. అడ్డు. పైఎత్తువేయుట. "అలపైవంబిత్తరి మన కెదురెత్తు వేయుచున్నది." ధర్మజ.

ఎదురేగు, దే. అ. క్రి. (ఎదురు + ఏగు.) ఎదురగు, ఎదురుగాఁబోవు: చూ, మోహరించు. 1.

ఎదురేగుట, దే. వి. 1. అభిగమము: చూ. ఎదిరి. 2; 2. ఎదురు సన్నాహము, పెండ్లి నాలవనాటిరేయి దొంగవేఁటి (శేష హోమము) ముందు తెల్లవారుజామున జరుపు ఊరేగింపు టుత్సవము.

ఎదురొత్తు, దే. అ. క్రి. (ఎదురు + ఒత్తు.) రతియందలి చేష్టః చూ, మాఱొత్తు. (చూ, రతిబంధము.)

ఎదురొత్తులు, దే. వి. బ. (ఎదురు + ఒత్తులు.) రతియందు పురుషుఁడొత్తినపుడు స్త్రీ మరల నొత్తుట: చూ, మాఱొత్తులు. (చూ, రతిబంధము.)

ఎదురొక్కను, దే. అ. క్రి. స. క్రి: చూ, రూ- ఎదురుకొను.

ఎదురొక్కనుట, దే. వి: చూ, రూ-ఎదురుకొనుట.

ఎదురోక్-లు, దే. వి. చూ, రూ- ఎదురుకోలు. కళా. 2, ఆ. 32.
ఎదుర్చు, దే. అ. క్రి. 1: చూ, రూ- ఎదురుచు. 1; స. క్రి. 2: చూ, రూ- ఎదురుచు. 2. భార. భీష్మ. 2, ఆ. 232.
ఎదుర్పడు, దే. అ. క్రి: చూ, రూ-ఎదురుపడు. (ఎదురుతిరుగు. భాగ. 3, స్క-ం. 92.)
ఎదుర్వాటు, ద్వ. వి: చూ, రూ-ఎదురుపాటు.
ఎదుచొమ్ము, అం. చూ, కళాస్థానములు.
ఎదుటొమ్ముకుంపటి, జా. గుండెలబరువు. అనివార్యమయిన కష్టమును గలిగించు వస్తువు. "పతికెదుటొమ్ము కుంపటిగఁ బాల్పడకుండనిలక్ష్మీ." క్రొనెవాసవిలాసము.
ఎద్దడి, దే. వి. 1. దారిద్ర్యము: చూ, సీచరము. 1: విణ. 2. దరిద్రము: చూ, సీచరము. 1. 3. వట్టి: హరి. పూ. 7, ఆ. 69: చూ, శూన్యము.
ఎద్దడినేల, దే. వి. నిర్జలభూమి, పుంజ: చూ, భూమి. 1 వ-.
ఎద్దము, దే. వి పక్షితీరినయంచు.
ఎద్ది, దే. స. రూ- ఏది: చూ, ఎది.
ఎద్దినినదన్నఁగోటానఁగట్టివేయుమన్నట్లు, లో. యోచనలేని తప్పుతీర్మానము.
ఎద్దు, దే. వి. బ. ఎడ్లు-ఎద్ద్ళు: చూ, వృషభము. 1.
ఎద్దుకఱువంకెలు, ద్వ. వి. బ. ఒకరకము వడ్లు: చూ, ధాన్యము.
ఎద్దునాలిక, ద్వ. వి. రూ- ఎద్దునాలుక *: చూ, గోజిహ్వ.
ఎద్దునాలుక, ద్వ. వి.—పై.—
ఎద్దుపట్టు, దే. స. క్రి. ఎద్దుపిచ్చలుతీయు. హరి. పూ. 6. ఆ. 130: చూ, పిడిగొట్టు.
ఎద్దుపుంచు కాకికిముద్దా, లో. ఎటుటిబాధ తెలియనేరని బుద్ధి.
ఎద్దుముట్టె, దే. వి. ఒకరకము గడ్డి *: చూ, వృక్షము. 1-ంర.
ఎద్దుమొద్దు, జా. పనికిమాలినవాఁడు. "ఆ. ఎద్దు మొద్దు వాని కేల శాస్త్రంబులు, ముద్దునాతికేల ముసలిమగఁడు, చద్దిమిగులనిల్లు సంసారమేలరా." వేమన. 650.
ఎద్దురాశి, ద్వ. వి. వృషభరాశి, ద్వాదశరాసులలో రెండవది: చూ, వృషభము. (చూ, రాశి.
ఎద్దులబండియునేకమైనఁ గొండమీఁదికిఁ బోవును, లో. "ఉదా. —ఎక్కసిద్ధెము వెవ్వరునెఱుఁగకుండ, నెట్లుకొనిపోయెదో యనసేల శంక, ఎందు నెద్దులు బండియు నేకమైనఁ, గొండ మీఁదికిఁ బోవునో కొమ్మయనుచు." కళాపూర్ణోదయము.
ఎద్రుచు, దే. అ. క్రి. స. క్రి: రూ-ఎదురుచు. ప్రతికూలమగు. ఉ. హరి. 4, ఆ. 109. (ఇందుపదాదియందున్న ఎకారము లఘువు.)
ఎన, దే. విణ. ఎ పోలిక. భార. అను. 2, ఆ. 358; భార. ఉద్యో. 4, ఆ. 230: చూ, సమానము.
ఎనఁబది, దే. స. అశీతి: చూ, రూ-ఎనుఁబది.
ఎనకరి, దే. వి. ఒకానొక కిరాతుఁడు. అం. భా. ద్వి, కాం. శూ. 289: చూ, వ్యాధుఁడు. 1.
ఎనపదూడ, ద్వ. వి. దూడ: చూ, వత్సము. 2.
ఎనమండ్రు, దే. స. ఎనిమిదిమంది, రూ- ఎనమండ్రురు.
ఎనమండ్రురు, దే. స. —పై.— (ఎనిమిదికి మహన్మహత్యర్థక రూపము.)
ఎనమందుము, ద్వ. వి. (ఎనిమిది + తూచు.):రూ- ఎన్మందుము; (సం. ప): —— అష్టాధికి.
ఎనమనూఱు, దే. స. (ఎనిమిది + నూఱు.) ఎనిమిదినూఱులు. రూ-ఎనమన్నూఱు; (సం. ప):—అష్టాశతము.
ఎనమన్నూఱు,—పై.—
ఎనభయి, వా. స : చూ, ఎనఁబది. (రూ-ఎనభై.)
ఎనయిక, దే. వి. 1. కూడిక. ఆము. 6, ఆ. 119 : చూ, పంయోగము; 2. పోలిక : చూ, సమానము.
ఎనయు, దే. అ. క్రి. 1 అనుగలమగు. హరి. ఉ. 5, ఆ. 176 : చూ, సరిపోవు. 1; స. క్రి. 2. పొందు; హరి. పూ. 1, ఆ: 170, చూ, సక్తమగు; 3. అంగీకరించు. భార. కర్ణ. 2, ఆ 23 : చూ, సమ్మతించు.
ఎని, ద్వ. స. ఏ. 1. (ఎంతశబ్దమునకు అమహాదర్థక బహువచనాదేశము. హల్లు పరమగుచో నిత్యలోపము వికల్పముగ నగు.) ఎంతసంఖ్య కలవి, చూ, రూ-ఎన్ని; 2. అన్నియు, ఎన్నిగలవో అన్నియును: చూ, రూ-ఎన్ని.
ఎనిక, దే. వి. 1. నాలుగుపోఁగుల నూలుదారము: రూ-ఎనికె; చూ, సూత్రము. 1-ాళ. 2. రూ-ఎనికె, ఎన్నిక, గణనము. విజ్ఞా. పా్ర్థి. కాం. 45: చూ, సంకల్పము.
ఎనికె, దే. వి. రూ — పై. —
ఎనిమిదఱుగులమెకము, ద్వ. వి. దచ్చియఱుగుల మెకము: చూ, కరభము. 1.
ఎనిమిదవది, దే. వి. 1. జ్యోతిష.— ఆయుస్థానము: (సం. ప): అష్టమము; 2. ఎనిమిదవ యంకెకు గుఱుతు: చూ, అష్టమము. 2.
ఎనిమిది, దే. స. రూ-ఎన్మిది. చూ, దచ్చి.
ఎనిమిదికాళ్ళచక్క, ద్వ. వి. అజైకపాత్తు, పూర్వభద్రపదానక్షత్రము : చూ, చిక్క. 1. వఱ.
ఎనిమిదికాళ్ళరిక్క-నెల, ద్వ. వి. భాద్రపదమాసము: చూ, మాసము. 1.
ఎనిమిది యక్కరములు, అం. 1. (సూర్యుని) అష్టాక్షరి: 2. య ర ల వ మ డ న స.
ఎనియు, దే. ల. క్రి. కలిసికొను. "పప్పు బాగుగా ఎనిసినది.": చూ, సంకరమగు.
ఎనుచు, దే. పే్ర్థి. ఎనియఁజేయు, ఎనుపు: చూ, కలియఁబెట్టు.
ఎనుపతేలు, ద్వ. వి. (ఎనుము + తేలు.) నల్లతేలు. చూ, వృశ్చికము. 1.
ఎనుపదూడ, దే. వి. గేదెదూడ: చూ, కయూహము.
ఎనుపమోఁకాలు, ద్వ. వి. ఒకానొకచెట్టు: చూ, వృక్షము.
ఎనుపసరము, ద్వ. వి. (ఎనుము + పసరము.) బఱ్ఱె: చూ, మహిషి.
ఎనుపు, దే. పే్ర్థి. ఎనియఁజేయు. "పప్పులో ఉప్పుపెసి ఎనుపుము.": చూ, రూ-ఎనుచు.
ఎనుపెంటి, ద్వ. వి. (ఎనుము + పెంటి.) గేదె: చూ, మహిషి.
ఎనుపోతు, ద్వ. వి. (ఎనుము + పోతు.)దున్న: చూ, మహిషము.
ఎనుబంతుర్థి, ద్వ. స. ఎనుబదిమంది. (ఎనుబదికి మహన్మహత్యర్థకరూపము.)
ఎనుబదవది, ద్వ. విణ: చూ, అశీతితమము.

ఎనుబది, ద్వ. స. (ఎనిమిది + పది.) ఎనిమిదిపదులు. చూ, అశీతి. (80.)
ఎనుఁబోతు, వా. వి. అనూపము. చూ, మహిషము.
ఎనుము, వై. వి. రూ-ఎన్మ. బఱ్ఱె: చూ, మహిషి, (వృత్తియందు అంత్యవర్ణలోపము. "ఎనుపెంటి, ఎనుపోతు" మొ.)
ఎనెమ్మ, దే. వి. పురిటిపురుగు. రూ-ఎన్నెమ-ఎన్నెమ్మ.
ఎన్నఁడు, దే. వి. ఏ. (ఏ + వాఁడు.) 1. ఏకాలము. "ఆతఁడెన్నఁడు వచ్చును,": ఎపుడు-రూ-ఎప్పుడు - ఎప్డు; 2. ఎప్పుడు. కాశీ. 2, ఆ. 51. (ఎన్నఁడేని యనుచో ఏనిశబ్దము వాక్యాలంకారార్థము. : ఎపుడు-రూ-ఎప్పుడు-ఎప్డు: 3. ఎల్లప్పుడు. (ఇది యీ యర్థమందు దృష్టాంతము.): ఎపుడు-రూ-ఎప్పుడు-ఎప్డు; (సం. ప):—కర్త్రి.
ఎన్నాళ్లు, దే. వి. బ. (ఎన్ని + నాళ్లు.) ఎన్ని దినములు.
ఎన్ని, ద్వ. న. ఏ. 1. (ఎంతశబ్దమునకు అమహాదర్థక బహువచనాదేశము.) ఎంతసంఖ్యకలవి.చూ.రూ-ఎని: 2. అన్నియు య్యు, ఎన్నిగలవో అన్నియు. భో. 1, ఆ. 7: చూ, రూ-ఎని. (చూ, ఎవ్వఁడు. భార. ఉద్యో. 3, ఆ. 41: చూ, ఇన్ని.)
ఎన్నిక, దే. వి. 1:చూ, రూ ఎనిక. వా. 2. ప్రతినిధుల నెన్ను కొనుట.
ఎన్నికచేయు, ద్వ. స. క్రి. లెక్క-పెట్టు: చూ, లెక్కించు.
ఎన్నికపెట్టు, ద్వ. స. క్రి. చూ, లెక్కించు.
ఎన్నికయిడు, ద్వ. స. క్రి: చూ, ఎన్నికచేయు.
ఎన్నిగుండెలు గలవు, జా. ఎంతధైర్యముండెను. "ఎవఁడు వేత లంక నేరికి నెన్నిగుం, డియలు గలవు నాదుప్రిసును జేర." కిరాతార్జునీయము.
ఎన్ను, దే. వి. 1. వరియెన్న మొ : చూ, వెన్ను; స. క్రి 2 ఆక్షేపించు, ఎంచు, రసి, 1, ఆ. 54 : చూ- నెగ్గి చు; 3. గణించు, లెక్క-పెట్టు : చూ, లెక్కించు.
ఎన్నువ, దే. వి. ఆఁడువారేడ్చునపుడు అనుభవము నెంచి యేఁచి పాటగాఁబాడెడు చచ్చినవారి చారిత్రము, ఈదుపు లెత్తుట అని కొందఱు).
ఎన్నెమ, దే. వి. చూ. రూ- ఎనెమ్మ.
ఎన్నెమ్మ, —పై.— (ఇందు కొక కథ కలదు.)
ఎన్నబది, ద్వ. స : చూ, రూ-ఎనుబది.
ఎన్మందుము, ద్వ. వి : చూ, రూ- ఎనమందుము.
ఎన్మిది, దే. స : చూ, రూ- ఎనిమిది.
ఎన్మ, దే. వి : చూ, రూ- ఎనుము.
ఎపుడు, ద్వ. వి. ఏ : చూ, ఎన్నఁడు (రూ-ఎప్డు)
ఎప్పటి, దే. అవ్య. పునరర్థకము. అప్పటి. భో. 5, ఆ. 255: చూ, పెండియు.
ఎప్పుడు, ద్వ. వి. ఏ : చూ, ఎన్నఁడు.
ఎబెట్టు, దే. వి. జగుప్స. రూ-ఎబ్బెట్టు చూ, రోఁత 2.
ఎబ్బెట్టు, దే. వి. 1 : చూ, రూ- ఎబెట్టు; 2. మిక్కిలి రోఁత ఏకు-క : చూ, రోఁత. 2; వా. విణ. 3. తిండి ఎబ్బెట్టైనది, ఉదాత్తమైనది.
ఎబ్బెర, దే. వి. ఒకానొకవిట్ట : చూ. సక్కి.
ఎబ్బెరాని, ద్వ. వి. రోఁతకలవాఁడు (లేక) రోఁతకలది.
ఎబ్బెరికము, దే. వి. అసహ్యము: చూ, రోఁత. 2. (రూ-ఎబ్బెటి కము.) (ఏబ్రము అని సూ. ని.)
ఎబ్బెలిము, దే. వి.—పై.— ఉ. రా. 6, ఆ. 200.
ఎబ్బే. వా. వి. (రూ-అబ్బె-అబ్బే) రోఁతగల పలుకు, పెదవి విరుపు.
ఎమికె, వా. వి. రూ-ఎముక: చూ, శల్యము. 1.
ఎమిడిక, దే. వి. కడుపులోఁగలుగు పామువంటి క్రిమి, ఏటిక పాము: చూ, సర్పము. 1-ఱఁ.
ఎముక, దే. వి. రూ-ఎమ్ముక: చూ, శల్యము. 1.
ఎముకలగూఁడు, ద్వ. వి. కంకాళము, అస్థిపంజరము. చూ, శల్యము. 1.
ఎముకలవఱ్ఱు, దే. విణ. 1. రోగముచే చిక్కినవాఁడు: చూ, బక్కవాఁడు; 2. బక్కటిల్లినది: చూ, బక్క.
ఎమ్మిక, దే. వి. పొత్తు: చూ, స్నేహము. 1.
ఎమ్ము, దే. వి. అస్థి: చూ, శల్యము. 1.
ఎమ్ముక, —పై. — (రూ- ఎముక.)
ఎమ్మూట, ద్వ.వి. (ఎమ్ము + ఊట.) ఎముకలలోని క్రొవ్వు.కవిక. 2, ఆ. 196. (ఎయ్యూట పాఠభేదము.) చూ, మూలగ.
ఎమ్మె, దే. వి. 1. మనోహరత్వము. చంద్రా. 3, ఆ. 6: చూ, సౌందర్యము: 2. యౌవనాదులవలన గలుగు గర్వచేష్ట. అచ్చ. బాల, కాం. 120; సానం. 3, ఆ. 55: చూ,విలాసము.
ఎమ్మెకాఁడు, దే. విణ. అందగాఁడు: చూ, సౌందర్యవంతుఁడు.
ఎమ్మెలాఁడి, దే. వి. (ఎమ్మెలు + ఆఁడి.) విలాసిని: చూ. స్త్రీ. 1.
ఎయిదు, దే. స. క్రి. 1. రూ- ఎయ్యు. అనుగమించు. భార. ఆర. 4, ఆ. 337 : చూ, వెంబడించు; 2. రూ- ఎయ్దు. పొందు. భార. విరా. 2, ఆ. 282 : చూ, సక్తమగు.
ఎయ్దు, —పై.— (వెంబడించు.—భార. విరా. 3, ఆ. 141 : పొందు—భార. విరా. 5, ఆ. 402)
ఎయ్యది, దే. స. (ఎ + అది) ఏశబ్దమునకు అహమదర్థక ప్రథమైకవచనము. కిరా. 8, ఆ. 193 : చూ, రూ- ఎది.
ఎయ్యెడ, దే. ద్ర. ఎక్కడ : చూ, యత్ర. 1.
ఎర, దే. వి 1. రూ- ఎఱ, తిండి. భార. అను. 5, ఆ. 55 : చూ, సాపాటు; 2. పొలి. భార. శల్య. 1. ఆ. 214 : చూ, బలి; 3. పగ. భార. ఆది. 1, ఆ. 153 : చూ, శోకము. 2.
ఎరఁగు, దే. అ. క్రి. 1. దిగ్గు. భార. విరా. 3, ఆ. 218 : చూ, దిగు. 4; 2. రూ- ఎఱఁగు. నమస్కరించు. భార. ఆది. 7, ఆ. 112. చూ, మొక్కు.—3.
ఎరఁగుడు, దే. వి. రూ- ఎఱఁగుడు. దండము: చూ, హతిగలు.
ఎరఁగుడుకాఁడు, ద్వ. వి. అభిపన్నుఁడు : చూ, శరణీయుఁడు.
ఎరఁలి దే. వి. రూ- ఎరవలి. దావము, వ్రేను ఒకటితోనొకటి ఒరసికొనఁగా పుట్టి అడవిని దహించెడి అగ్ని : చూ, వహ్ని. 1—తి.
ఏరగొను, దే. స క్రి (ఎర + కొను.) 1 కటిక. చు. భార. 5, ఆ. 261 : చూ, క్రమింగు; ఆ. క్రి. 2. విచ్చేయుఁడు: చూ, విస్మృతినొందు.
ఎరచిల్లపురుగు, ద్వ. వి. క్షుద్రజంతువు : చూ, మత్స్యము. 1—ఱ.
ఎరవలి, దే. వి. చూ, రూ- ఎరఁలి.

ఎరవు, దే. వి. 1. రూ-ఎరువు. చేబదులు, ఒకటి రెండు దిన మలు వాడుకొనుటకై యడిగి తెచ్చుకొనెడిసొమ్ము. చూ, బాకి. 2; 2. రూ-ఎరువు. ధాన్యాదుల ఋణము: చూ, బాకి. 2; 3. భేదము. భార. ఉద్యో. 1, ఆ. 58 చూ, వేఱుపాటు. 1; విణ. 4. అన్యము. వసు. 3, ఆ. 102. చూ, ఏరాయి.

ఎరియు, దే. అ. క్రి. 1. జ్వలించు. భార. శల్య. 2, ఆ. 137: చూ, మండు; 2. ఉత్తలపడు. భార. ఉద్యో. 2, ఆ. 58; చూ, సంభ్రమించు.

ఎరివి, దే. వి. రూ-ఎరువు. పాంథువు, పైరు బలమునకై పెక్కు నాళ్లు ప్రోగుచేసిపెట్టిన ఆవు మేక లోనగు పశువుల పేడ లోనగునది: చూ, పిడక.

ఎరువంటి, దే. వి. గంటుబారంగి, పంజె *: చూ, హుంజిక.

ఎరువాటు, దే. వి. (ఎరువు + వాటు.) ఎఱపువైచుట. రా, వి. 3, ఆ. 81.

ఎరువు, దే. వి. 1. చేబదుల్కు చూ, రూ- ఎరవు. 1; 2. ధాన్యాదుల ఋణము: చూ, రూ- ఎరవు, 2; 3. పాంథువు: చూ, ఎరివి.

ఎరుసు, వై. వి. 1.= ఈర్ష్య. ఓరువలేనితము. రాజ 1, ఆ. 64: చూ, సూడు. 1; దే వి. 2. దీనారము, బారిముద్ర, చూ, ఎఱబట్టు.

ఎర్కు, దే. వి. రూ- ఎఱుకు. కిరాతుడు. హరి, పూ, 9, ఆ. 191; చూ, వ్యాధుడు. 1.

ఎర్గు, దే. స. క్రి. చూ, ఎఱుగు.

ఎఱ, వై. వి. 1. రూ- ఎఱ్ఱ. కింపులికము, వానపాముకు చూ, సర్పము -1-(౨౨), 2. రూ- ఎర. తిండి: చూ, సాపాటు; విణ. 3. రూ- ఎఱ్ఱ. ఎఱ్ఱనైనది. భార. ద్రోణ 2, ఆ. 127: చూ, వర్ణము. 6.-ళ-(౧)

ఎఱగు, దే. అ.క్రి. 1. చూ, రూ- ఎరగు. 2. భార. ఆను. 4, ఆ. 105; అ. క్రి. 2. దిగు. అవతరించు. భార. ఆను. 1, ఆ. 237: చూ, సంభవించు.

ఎఱగుడు. దే. వి; చూ, రూ-ఎరగుడు.

ఎఱక, దే. వి. 1. ఈక, పక్షము. భార. ఆర. 6. ఆ. 145; చూ, తెక్క. 1; 2. ఎముక. ఆం. భా. ద్వి. మ. 133; చూ, శల్యము. 1. 3. భుజము. రా. సుం. కాం: చూ, స్కంధము. 1.

ఎఱగందు. ద్వ. వి. (ఎఱ + కండు.) లేతబిడ్డ. హరి. పూ. 6. ఆ. 107: చూ. శిశువు.

ఎఱగన్ను, ద్వ. వి. (ఎఱ + కన్ను.) శివునియొక్క అగ్నినేత్ర మనఱెడు మూడవకన్ను. ద్వా. 7, ఆ: చూ, లోచనము. 1–4.

ఎఱగొను. ద్వ. అ. క్రి. (ఎఱ + కొను.) కోపగించు. రా. ఆర, కాం; రా. యు. కాం; చూ, రోషించు.

ఎఱచి. దే. వి. పొలసు. భార. ఆర. 4, 205: చూ. శుక్తము 2.

ఎఱచిదిండు, దే. వి. (ఎఱచి + తిండి.) 1. పొలసుదిండి, రక్కసుడు: చూ, రాక్షసుడు; 2. క్రవ్యాదుడు: చూ, మాంస భక్షకుడు,

ఎఱచివిఱుతు, దే. వి. బోరపుష్పి, కట్లప*: చూ, శంకిని.

ఎఱడాలు, దే. వి. బ. ఒకరకము వడ్లు: చూ [illegible]ము.

ఎఱపఱికము, దే. వి. అవంగీకారము: భ

15

ఎఱబఱికము, దే. వి. అసహ్యము. ఉ, రా. 6, ఆ. 112: చూ, రోత. 2.

ఎఱమంట, ద్వ. వి. ప్రకాశించుచున్న ఎఱ్ఱనిమంట. చూ, వహ్ని. 1—౫౬.

ఎఱయు, దే. వి. అంతట నేల వ్యాపించుట. ఆం, భా. ద్వి. ఉ. 220: చూ, ప్రసరణ.

ఎఱసంజ, వై. వి. 1. తొలిసంజ. రామా. 5, ఆ. 114; చూ, సూర్యోదయము: 2. అసురసంజె: చూ, సాయంకాలము.

ఎఱికెత, దే. వి. ఈక్షణిక: చూ, సోదెకత్తె. (రూ-ఎఱుకత.)

ఎఱిగించు, దే. స. క్రి: తెలియఁజేయు: చూ, బోధించు.

ఎఱుంగమి, దే. వి. తెలివిలేనితనము: చూ, మఱపు. 2.

ఎఱుఁగు, దే. స. క్రి. రూ-ఎఱ్గు: చూ; తెలియు.

ఎఱుఁగుట, దే. వి. తెలియుట, కలన: చూ, విదితము. 1.

ఎఱుక, దే. వి. 1. జ్ఞానము, తెలివి. భార. ఆది. 3, ఆ. 203; లక్ష్మి. 4, ఆ. 105: చూ, హృల్లేఖము. 2; 2. గుఱుతు. చూ, లక్షణము. 1; 3. పరిచయము, ఎఱిగియుండుట. చూ, సంస్తవము; 4. రాఁగల మేలుకీడులనుగూర్చి చేయుప్రశ్నము, రంగము. వీర. 2, ఆ: చూ, సోదె; 5. జ్యోతిషము. విజ్ఞా. ప్రా, కాం. 137: చూ, జ్యోస్యము; 6. అభిదాయకము, తెలియఁజేయుట. వేమన. 691: చూ, సూచకము. 6.

ఎఱుకచేయు, ద్వ. స. క్రి. ఆవేదించు, తెలియఁ జేయు చూ, సూచించు. 2.

ఎఱుకత, దే. వి. (ఎఱుక + త.)= చూ, రూ-ఎఱికెత.

ఎఱుకపడు, ద్వ. అ. క్రి. తెలియు. భార. ఆది. 6, ఆ. 114; భార. ఆది. 2, ఆ. 135: చూ, విదితమగు.

ఎఱుకపిడికెడుధనము, జా. పరిచయము; దాఁచుకొనిన సొమ్ము. ఉదా.—"పూర్వసఖుఁడైన యాచవపుంగవుండు, మిమ్ముఁ బొడఁగన్న సిరులెల్ల మిన్నకొనఁగు, నెఱుకపిడికెడు ధన మన్న గుఱుతుమాడు, తధ్యమౌఁగాదె యెంతైన దానవేంద్ర." (కుచేలోపాఖ్యానము.)

ఎఱుకవాడు, ద్వ. వి. 1. బోయవాడు, కిరాతుఁడు: చూ, వ్యాధుఁడు. 1; 2. చదువులయ్య; చూ, విద్వాంసుడు. (రూ-ఎఱ్క.)

ఎఱుకసాని, ద్వ. వి. దైవజ్ఞ, ఎఱుకత. చూ, సోదెకత్తె.

ఎఱుకు, దే. వి. చూ, రూ-ఎఱ్క. భార. ఆర. 1, ఆ. 326; భార. ఆర. 5, ఆ. 134.

ఎఱుకువ, దే. వి. చూ, రూ- ఎఱుక. 1.

ఎఱుపు, వై. వి. ఎఱ్ఱన; చూ, వర్ణము. 6-ళ.

ఎఱుపుడవులు, వా. వి. మిక్కిలి ఎఱుపు. (కొద్దియెఱుపు అని కొందఱు.)

ఎఱుపులు, వై. వి. బ. 1. అగ్ని. ఆం, పదా. సుర. 31: చూ, వహ్ని. 1; అం. 2. రంగులు నాలుగింటికో నొకటి: చూ, రంగులు; 4. కండ్లకలకయందలి దోషములచే కలిగిన రంగు లోనగునవి.

ఎఱ్ఱ, వై. వి. 1 = అరుణ. రూ - ఎఱ. ఎఱుపు, భార. అశ్వ. 4. ఆ. 8, చూ, వర్ణము, 6. 2. రూ - ఎఱ, గండూపదము: చూ, సర్పము; 3. నెత్తురు: చూ, రక్తము. 1; విణ. 4. ఎఱ్ఱి

నైనది. వేమన. 695: చూ, వర్ణము. 6. ళ (ఎఱ్ఱ అను విశేషణము ముందుగల సంజ్ఞావాచకములు ప్రత్యేకముగా వ్రాయఁబడియె.)

ఎఱ్ఱఅగిసె, ద్వ. వి. రుద్రపర్ణిక *: చూ, శుకనాసము.

ఎఱ్ఱఅతివస, ద్వ. వి. శ్వేతరక్తవిష * చూ, విష.

ఎఱ్ఱఉత్తరేణి, ద్వ. వి. రక్తభిటి *: చూ, శైఖరికము.

ఎఱ్ఱఎంబళి, ద్వ. వి. ఆస్తరణము : చూ, కల్లకము.

ఎఱ్ఱఎసింద, ద్వ. వి. అంకపీలి*; వ్రేని పేసుపు : చూ, హరిద్రువు.

ఎఱ్ఱకాంచనము, ద్వ. వి. కాంచనము *: చూ, దేవకాంచనము.

ఎఱ్ఱకానుగు, ద్వ. వి. అంగారమంజిరి * : చూ, కానుగు.

ఎఱ్ఱకిత్తలి, ద్వ. వి. పారేవతము *. చూ, శర్కరాంకము.

ఎఱ్ఱగంచము, ద్వ. వి. కుచందనము: చూ, సుగంధము.

ఎఱ్ఱగడ్డ, ద్వ. వి. 1. నీరుల్లి * : చూ, సుకందకము; 2. పొరలు పొరలుగా వచ్చెడు ఒకిరికము పుండు. నెత్తురుగడ్డ; చూ, వ్రణము 1.

ఎఱ్ఱగన్నేరు, ద్వ. వి. చండకము * : చూ, హయమారకము.

ఎఱ్ఱగరువు, ద్వ. వి. ఎఱ్ఱమన్నగలనేల : చూ, భూమి 1 -ఉ.

ఎఱ్ఱగలిజేరు, ద్వ. వి. వర్షాభువు *: చూ, వర్షకేతువు.

ఎఱ్ఱగలువ, ద్వ. వి. చెంగలువ, హల్లకము *; చూ, సహస్రపత్రము, 1-ం.

ఎఱ్ఱగిసె, ద్వ. వి. లాలసి. రూ - ఎఱ్ఱఅగిసె *; చూ, శుకనాసము.

ఎఱ్ఱగుఱిజి, ద్వ. వి. కృష్ణల, గురిట * చూ, శ్వేతపాకి.

ఎఱ్ఱగొల్ల, ద్వ. వి. ఒకరకము గొల్లవాఁడు: చూ, మహాభద్రుడు.

ఎఱ్ఱగోరంట, ద్వ. వి. ఎఱ్ఱపూవుల పెద్దగోరంట, కొమ్మ, కురవకము * చూ, సహ, 2.

ఎఱ్ఱగోగు, ద్వ. వి: చూ, రక్తపీలుపు.

ఎఱ్ఱచిత్రమూలము, మి. వి రక్తచిత్రమూలము * చూ, వహ్ని సంజ్ఞికము.

ఎఱ్ఱచీమ, ద్వ. వి. తైలపిపీలిక : చూ, పిపీలిక.

ఎఱ్ఱచెన్నంగి, ద్వ. వి. అగ్నికము * చూ, స్కంధఫలము.

ఎఱ్ఱచేమంతి, ద్వ. వి. రక్తనేమంతిక * చూ, నేమంతిక.

ఎఱ్ఱచందనము, ద్వ. వి. రక్తచందనము * : చూ, రాజార్హము.

ఎఱ్ఱజిల్లేఁడు, ద్వ. వి. రక్తార్కము * : చూ, వికిరణము. 2-ం

ఎఱ్ఱజెట్టి, ద్వ. వి. ఆఘాతువు : చూ, జెట్టి.

ఎఱ్ఱతామర, ద్వ. వి. రక్తాంబుజము, కెందామర * : చూ, సహస్రపత్రము. 1-3.

ఎఱ్ఱతుమ్మెద, ద్వ. వి. గండోలి : చూ, భ్రమరము.

ఎఱ్ఱతెగడ, ద్వ. వి. కాకనాసిక, కాకికొండ * : చూ, దొండ.

ఎఱ్ఱతేలు, ద్వ. వి. ఒకరకము తేలు: చూ, వృశ్చికము. 1.

ఎఱ్ఱతొళసి, ద్వ. వి. రక్తతులసి * : చూ, హరిప్రియ.

ఎఱ్ఱతోలు, ద్వ. వి. ఎఱ్ఱనిచర్మము. (వా.) (ఎఱ్ఱతోలు = ఎఱ్ఱని శరీరచ్ఛాయ అని భావము.): చూ, ఎఱ్ఱ 4.

ఎఱ్ఱన, వై. వి. 1. = అరుణ. ఎరుపు : చూ, వర్ణము. 6-ళ; విణ. 2. ఎఱ్ఱనిది. రా. యు, కాం. 1606; వేమన. 696 : చూ, వర్ణము. 6-ళ

ఎఱ్ఱనిజిగి, ద్వ. వి. అరుణాభము : చూ, రక్తకాంతి.

ఎఱ్ఱనివేలుపు, ద్వ. వి. 1. జ్వలనుఁడు, అగ్ని : చూ, వహ్ని. 1 2. వినుకెంపు : చూ, సూర్యుఁడు.

ఎఱ్ఱపగడ, ద్వ. వి. ఆఖువిషమ్ని * : చూ, దేవతాళము.

ఎఱ్ఱపులుము, ద్వ, వి, ఒకరకము. కుష్ఠరోగము : చూ, సితము — 1-3

ఎఱ్ఱపూల పెద్దగోరంట. ద్వ. వి. రక్తమహాసహ * : చూ, సహ. 2.

ఎఱ్ఱపోతమ్మ, ద్వ. వి. ఒకానొక గ్రామదేవత : చూ, మహాలక్ష్మి. 3.

ఎఱ్ఱప్రత్తి, ద్వ. వి. రక్తకార్పాసము * : చూ, సముద్రాంత. 3-ఎ.

ఎఱ్ఱబుడమలు, ద్వ. వి. రక్తధాన్యము : చూ, ధాన్యము.

ఎఱ్ఱమద్ది, ద్వ. వి. ఏఱుమద్ది * : చూ, సాలము. 3- ం.

ఎఱ్ఱమన్ను, ద్వ. వి. చూ. ఎఱ్ఱగరువు:

ఎఱ్ఱమల్లె, ద్వ. వి. ముచుండ * : చూ, హాసంతి. 2-ఎ.

ఎఱ్ఱమోరికమ్మ, ద్వ. వి. ఒకానొక గ్రామదేవత: చూ, మహాలక్ష్మి. —3.

ఎఱ్ఱమిరెప, ద్వ. వి. ఒకరకము పొడుగుమిరెప * (లంకలపట్టున పెరుగును.): చూ, మిరెప. (కారముతక్కువ.)

ఎఱ్ఱమిర్చి, —పై.—

ఎఱ్ఱమీను, ద్వ. వి. రోహితము : చూ, మత్స్యము. 1-ంలా.

ఎఱ్ఱము, దే. వి. కంపతొడుగు, అలవ : చూ, ప్రాచీనము. 1.(చూ, అఱ్ఱము, చూ, పితాగ్రము.)

ఎఱ్ఱమునుగ, ద్వ. వి. మధుశిగ్రువు, ఎఱ్ఱపువ్వులమునుగ. *: చూ, శిగ్రువు. 1.

ఎఱ్ఱయుల్లి, ద్వ. వి: చూ, ఎఱ్ఱగడ్డ. 1.

ఎఱ్ఱరాజినాలు, ద్వ. వి. శాలిధాన్యము. (కన్న-కెంపురాజిన.): చూ, ధాన్యము.

ఎఱ్ఱలొద్దుగు, ద్వ. వి. పట్టికాఖ్యము*: చూ, లొద్దుగు.

ఎఱ్ఱవిస, ద్వ. వి. రక్తవచ*: చూ, విష.

ఎఱ్ఱవాఱు, ద్వ. అ. క్రి. (ఎఱ్ఱ + పాఱు.) 1. ఎఱ్ఱనగు. ఆము. 5, ఆ. 127: చూ, పల్లటిల్లు; 2. కోపించు, కినఁచు. నై. 8, ఆ. 45: చూ, రోషించు.

ఎఱ్ఱవాలుఁడు, ద్వ. వి. జ్యోతిష్మతి *:

ఎఱ్ఱాకులతోఁటకూర, ద్వ. వి. రాగిణి, తైలపాయిక *: చూ, మారిషము. 1-ఎ.

ఎఱ్ఱాముదము, ద్వ. వి. హస్తిపర్ణి *: చూ, వ్యడంబకము.

ఎల, దే. విణ. 1. యౌవనముగలది. భార. అశ్వ. 3, ఆ. 76 : పడుచుది; చూ, స్త్రీ 1-ంఁం. (ం); 2. కొద్ది. "ఎలనగవు.": చూ, స్వల్పము; 3. ఏదేని యొక కార్యమును కనిగాని వినిగాని తెలిసినవాఁడు, పాకిరి. అచ్చ. అ, కాం. 70: చూ, పాక్షి; క్రి. విణ. 4. స్వల్పముగా. "ఎలనగుచుఁ." "ఎల చూచుఁ.": చూ, స్వల్పము.

ఎలక, వా. వి. రూ-ఎలుక: చూ, మూషికము.

ఎలకజీడికూర, ద్వ. వి. ఒకరకము శాకము *

ఎలగోలచూపు, ద్వ. వి: చూ, మొదటిచూపు.

ఎలగోలు, నే — మొదట పటపటమని వచ్చు వాన. కాశీ 2, ఆ. 5 — 1. -ఱు; 2. గుంపున పుట్టిన పెద్ద మ్రోఁ — ను- 2. ఆ. 114: చూ, స్వరము.

2; 3. ముందునడచుట. వసు. 2, ఆ. 114: 4. మొదటిగాలి వీచుట. ఆము. 4, ఆ. 130. (ఇక్కడ మొదలుశబ్దమునకు పూర్వమర్థము.); విణ. 5. మొదటిది. పా. 2, ఆ. 53: చూ, మొనలు 4; 6. ముందునడచునది." పా. 3, ఆ. 51.

ఎలగోలుజిల్లు, ద్వ. వి. చూ, ఎలగోలు. 1.

ఎలగోలునేన, వా. వి. ముందుంటునేన: చూ, నేన. 1-త.

ఎలదోఁట, దే. ష. ఆరామము. కళా. 1, ఆ, 62: చూ, వనము.2.

ఎలనవ్వు, ద్వ. వి. స్మితము, చిరునవ్వు: చూ, హాస్యము. 1.

ఎలనాఁగ, దే. వి. 1. ఆఁడుది : చూ, స్త్రీ. 1; 2. యౌవనముఁగల యాఁడుది. భార. ఆర. 5, ఆ. 10: చూ, స్త్రీ. 1-ఉ.

ఎలనీరు, ద్వ. వి. చూ, రూ- ఎడనీరు.

ఎలమావి, ద్వ. వి. సహకారము, తేనెమామిడి *; చూ, మామిడి. 1—*.

ఎలమి, దే. ష. 1. ఆనందము: చూ, హ్లాదనము; 2. ప్రేమము, ఎలసము: చూ, స్నేహము. 1; 3. ఉద్భోధము, లలి. భార. విరా. 3, ఆ. 56; భార. ఉద్యో. 2, ఆ. 110: చూ, వికాసము.

ఎలిమికాఁడు, దే. విణ. ఉద్భోధకుఁడు: చూ, వికాసవంతుఁడు.

ఎలయు, దే. స. క్రి. 1. పొందు. భార. శాంతి. 4, ఆ. 451: చూ, సక్రమమగు; అ. క్రి. 2. చేయు.భార.భీష్మ. 1, ఆ. 101: చూ, సమీపించు; 3. చొచ్చు. భార. శాంతి. 5, ఆ. 496: చూ, సోఁకు. 4; 4. జనించు. భార. ఆర. 7, ఆ. 374: చూ, సంభవించు; 5. అక్కఱపడు. భార. ఆర. 5, ఆ. 81: చూ, వాంఛించు.

ఎలరాచు, దే. అ. క్రి. (ఎలరు + ఆరు.) 1. అతిశయించు, అంపిల్లు: చూ, వందడించు; 2. ఒప్పు. చూ, సమ్మతించు.

ఎలరు, దే. వి. 1. అతిశయము: చూ, హేరాళము. 1; 2. ఉద్భోధము: చూ, వికాసము.

ఎలరుచు, దే. అ. క్రి. 1. రూ- ఎలర్చు. అతిశయించు. హరి. ఉ. 8, ఆ. 115: చూ, సందడించు; 2. రూ- ఎలర్చు. విరియు. అము. 5, ఆ. 104: చూ, వికసించు; 3. రూ- ఎలర్చు. ఆనందించు. భార. ఉద్యో. 4, ఆ, 158: చూ, సంతోషించు.

ఎలరుపు, దే. వి రూ- ఎలర్పు. ఆనందము: చూ, హ్లాదనము.

ఎలర్చు, దే. అ. క్రి: చూ, రూ- ఎలరుచు.

ఎలర్పు, దే. వి: చూ, రూ- ఎలరుపు. భార. శాంతి. 6. ఆ. 574.

ఎలసము, దే. వి. 1. ఉత్సాహము, పూనిక: చూ, సన్నాహము; 2. ప్రేమము. చెలిమి: చూ, స్నేహము. 1.

ఎలికె, వా. వి. చూ, రూ- ఎలుక. "ఎలికెవల."

ఎలికెబోను, వా. వి. ఎలుకలఁబట్టుబోను: ఎలికెవల, ఎలుకబోను.

ఎలుకెవల, వా. వి.—పై.—

ఎలిసె, దే. వి. వాచూరు: చూ, రూ- పెలిసె.

ఎలుగించు, దే. అ. క్రి. కూయు. భార. ఆర. 6, ఆ. 194. (లక్షణ ప్రకారము ఎలిగించు అని యుంచవలయును.): చూ, శబ్దించు.

ఎలుఁగు, దే. వి. 1. రూ-ఎల్లు. అఱుపు: చూ, స్వరము; 2. రూ- ఎల్లు, భల్లూకము: చూ, వెలుఁగుబంటి.

ఎలుఁగుగొడ్డు, ద్వ. వి. చూ, వెలుఁగుబంటి.

ఎలుఁగుబంటి, —పై.—

ఎలుక, దే. వి. 1. రూ- ఎలక - ఎలికె: చూ, మూషికము; 2. ఈతిబాధ లాటింటిలో నొకటి: చూ, పందికొక్కులు. (చూ, ఈతిబాధలు.)

ఎలుకకుఁబిల్లిసాక్షి, లో. ఎలుకను బట్టునది పిల్లిగావున విసుప యోగమని భావము.

ఎలుకచెవి, ద్వ. వి. మూషకపర్ణి *: చూ, స్ఫోటశోఫ.

ఎలుకచెవిపల్లిక, —పై.—

ఎలుకబీడి, —పై.—

ఎగకబీడిపల్లిక, —పై.—

ఎలుకెబోను, ద్వ. వి. చూ, ఎలికెబోను.

ఎలుకమొక్క, ద్వ. వి. చూ, ఎలుకచెవి *.

ఎలువు, దే. వి. చూ, రూ- ఎలుఁగు. (రూ- ఎల్గు.)

ఎల్లు, — రూ.—పై.—

ఎల్కెక్ట్రిసిటీ, వా. విద్యుచ్ఛక్తి: చూ, విద్యుత్తు.

ఎల్ల, దే. వి. 1. పొలిమేర: చూ, సీమ. 1; ద్ర. 2. ఎల్లవెంట. పమస్తము. చూ, సర్వము.

ఎల్లపుపు, దే. వి. రూ- ఎల్లప్పుపు: చూ, సతతము. 2.

ఎల్లపుపు ద్రిమ్మరు తెరుదొర, ద్వ. వి. చూ, చన్మాథుఁడు.

ఎల్లప్పుపు, దే. వి. చూ, రూ ఎల్లపుపు.

ఎల్లమ్మ, ద్వ. వి. (ఎల్ల + అమ్మ.) ఎల్లయందుంచు ఒకానొక గ్రామదేవత, పొలిమేరమ్మ: చూ, మహాలక్ష్మి. 3.

ఎల్లరు, దే. స. బ. (ఎల్ల + వారు.) (దీనికి ఏ-వ. ఎల్లవాఁడు.): చూ, అందఱు. 1-2. (రూ-ఎల్లవారు.)

ఎల్లవాఁడు, దే. స. ఎవ్వఁడును. పా. 1. ఆ. 45; చూ, వేఁడు (చూ. ఎతఁడు.)

ఎల్లవారు, దే. స. బ. 1. సమస్తపురుషులు, సమస్తస్త్రీలు: చూ, అందఱు- రూ. అంపొఱు, ఎల్లరు; 2. అంత సంఖ్యగలవారు అందఱు- రూ-అందొఱు, ఎల్లరు.

ఎల్లవెంట, దే. ద్ర. ఎల్లవెంటకు: చూ, సర్వము.

ఎల్లవెంటకు, దే. ద్ర.—పై. ఆం. భా. 3. కాం. 74.

ఎల్లాఁడి, దే. వి. (ఎల్ల + అఁడి.) 1. దొంగ: చూ, హారకుఁడు; 2. అడవియందుఁ జోటుచేసికొని ఎల్లయం దుండి కొట్టి దోఁచెడు దొంగ: చూ, హారకుఁడు. 1-ఉ.

ఎల్లాఁడిత్తియ, ద్వ. వి. దొంగతనముగల స్త్రీ: చూ, స్త్రీ;!-ంఉ. (రూ- ఎల్లాఁడికత్తె.) (చూ. ముచ్చు. 1.)

ఎల్లి, దే. వి. ఏ. 1. పశ్చాద్దినము. భార. ఉద్యో. 2, ఆ. 130; వేమన. 701: చూ, తేపు; 2. గొడుగు. భార. శల్య. 1, ఆ. 133: చూ, వారిత్ర.

ఎల్లితము. దే. వి. 1. రూ-ఎల్లిదము. తిరస్కారము: చూ, పరిహాలనము; విణ. 2.—పై.—.

ఎల్లిదము, దే. వి. విణ.—పై.—(విణయందు. భార. అశ్వ. 1. 317: భార ఉద్యో. 2. ఆ. 88.

ఎల్లిద్దు [illegible]ఁడు. నిర్వ్య. 8,

ఎల్లువెలినోటిమెకము, ద్వ. వి. బెబ్బులికిని చిరుతపులికిని పుట్టిన పులి. భల్లూకము. సాంబ. 4. వర్గు. 2: చూ, వెలుఁగుబంటి.

ఎల్లెఱ. దే. వి. పందిరి లోనగువానిలోపల మీఁదఁ గట్టెడు మేలు కట్టు. ఉల్లడ: చూ, వితానము.

ఎల్లెలుక, ద్వ. వి. రాజమూషికము. రూ-ఎల్లెల్క-: చూ, మూషికము. 1-ఆ.

ఎల్లెల్క-. —పై.—

ఎవఁడు, దే. వి: చూ, ఎతఁడు.

ఎవత, దే. స. ఏ, ఏయాఁడుది. రూ-ఎవతి: చూ, స్త్రీ. 1-ఎళ.

ఎవతి, —పై.—(రూ-ఎవతె.)

ఎవతుక, (ఎవత + క.)—పై.— (ఇక్కడ స్వార్థమున కప్రత్యయము. కప్రత్యయము పరమగునపుడు ఉకారమువచ్చును. ఇట్లు ఇతరస్థలములయందును తెలియునది.) (రూ-ఎవ్వతుక.)

ఎవతె, —పై.—(రూ-ఎవ్వతె.)

ఎవయు, దే. అ. క్రి. రూ-ఎగయు. భార. సభా. 1. ఆ. 255: చూ, లంఘించు.

ఎవరిత, దే. ప. ఏ. (ఎవరి + త.) రూ-ఎవర్త: చూ, స్త్రీ.

ఎవరితి, (ఎవరి + తి.)—పై.—(రూ-ఎవర్తి.)

ఎవర్త, —పై.—(రూ-ఎవరిత.)

ఎవర్తి, —పై.—(రూ-ఎవరితి.)

ఎవర్తుక, (ఎవర్త + క.)—పై.— (రూ-ఎవతుక.)

ఎవర్తె, —పై.—(రూ-ఎవరితె.)

ఎవుచు, దే. స. క్రి. 1. ఎగయుఁజేయు చూ, రూ-ఎగచు. 1; 2. తఱుము. రూ-ఎగచు. నిర్వ 1, ఆ. 39; కకు- 5, ఆ. 37: చూ, వెంబడించు.

ఎవ్వ. దే. వి. కష్టము. ఇడుమ: చూ, శోకము. 2.

ఎవ్వఁడు, దే. వి. చూ, రూ-ఎవఁడు (ఎల్లవాఁడు.- భార. ఆర. 2; ఆ. 341.)

ఎవ్వత, దే. స. ఏ. ఏయాఁడుది. రూ-ఎవ్వరిత: చూ, రూ-ఎవర్త.

ఎవ్వతి, -పై.- (రూ-ఎవ్వరితి.)

ఎవ్వతుక, (ఎవ్వత + క.) -పై.- (రూ-ఎవతుక.)

ఎవ్వతె, —పై.— (రూ-ఎవ్వరితె.)

ఎవ్వరిత, (ఎవ్వరి + త.) —పై.— (రూ- ఎవ్వర్త.)

ఎవ్వరితి, (ఎవ్వరి + తి.) —పై.— (రూ- ఎవ్వర్తి.)

ఎవ్వరితె, (ఎవ్వరి + తె.) —పై.— (రూ-ఎవ్వర్తె.)

ఎవ్వర్త, —పై.— (రూ- ఎవ్వరిత.)

ఎవ్వర్తి, —పై.— (రూ-ఎవ్వరితి.)

ఎవ్వర్తుక, —పై.— (రూ-ఎవ్వతుక.)

ఎవ్వర్తె, —పై.— (రూ- ఎవ్వరితె.)

ఎవ్వల, దే. వి. ఏప్రక్క, ఏవైపు. "క. ఇవ్విధముననే వర్ణము వెవ్వల్ల బొడలేకపోవ." హరి. ఉ, 8. ఆ. 57: చూ, రూ-ఏవల.

ఎవ్వాఁడు, దే. స. (ఎ + వాఁడు.) 99: చూ, [illegible]

ఎస, దే. వి. 1. అతిశ [illegible]

ఎసఁగు, దే. అ. క్రి. 1. అతిశయించు. తనరు. భార. ఆర. 7, ఆ. 448; వేమన. 711: చూ, సందడించు. 2; 2. ఉప్పొంగు. ఉ. హరి. 5, ఆ. 220: చూ, విజృంభించు; 3. ఒప్పు. ఆం. భా. తృ. కాం, 83: చూ, సమ్మతించు.

ఎసకము, దే. వి. 1. అతిశయము. హరి. పూ. 8, ఆ. 6: చూ, హేరాళము. 1; 2. ఎగసిపాటు. భార. ఉద్యో. 4, ఆ. 324: చూ, విజృంభణము; 3. రీతి. అనురిక. కాశీ. 6, ఆ. 185: చూ, విధము. 1.

ఎసకొను, దే. అ. క్రి. పరికొను: చూ, వ్యాపించు.

ఎసకొలుపు, దే. ప్రే. పురికొలుపు. భార. ఉద్యో. 4, ఆ. 207: చూ, ప్రేరేపించు.

ఎసగొట్టు, ద్వ, వి. అంబేద, పనికిమాలినవాఁడు: చూ, వ్రాఁజె.

ఎసటిపోఁతలు, దే. వి. బ. ఆహతతంతులమీఁటలు, ఎసటుచేయఁదగిన బియ్యము. కళా. 6, ఆ. 120: చూ, సడింపులు.

ఎసరు, దే. వి. 1. అత్తెసరు, కోష్ణజలము, ఎత్తెసరు: చూ, నఖంపచము; అ. క్రి. 2. రూ- ఏసరు. అతిశయించు. పాండు. 4, ఆ. 180: చూ, సందడించు. 2.

ఎసరేఁగు, దే. అ. క్రి. ఉప్పొంగు. చూ, విజృంభించు.

ఎసల, దే. వి. ఒకరకము మట్టిపిడత, అటికె: చూ, పాత్రము. 6—ఎ.

ఎసలారు, దే. అ. క్రి. (ఎసలు + ఆరు.) అతిశయించు, మీరు. భార. విరా. 1, ఆ. 172: చూ, సందడించు. 2.

ఎసలిక, దే. వి. అతికాశము. తీఱిక: చూ, సంము. 6.

ఎసలు, దే. వి. సంకులరణము, దొమ్మి: చూ, యుద్ధము.

ఎసవు, దే. అ. క్రి. చూ, రూ- ఎసఁగు.

ఎసవెట్టు, దే. ప. క్రి. (ఎస + పెట్టు.) పురికొలుపు. కళా. 6, ఆ. 231: చూ, ప్రేరేపించు.

ఎసళ్ళు, దే. వి. బ. చూ, రూ - ఏ - ఎసరు. 1.

ఎళనీరు, ద్వ. వి: చూ, రూ-ఎడనీరు.

ఎళ్ళము, మి. వా. వి. (ఏఱు + పలము.) ఏఱుపలములు. ఆం. భా. ద్వి. వై. 269: చూ, మెల్లము.

ఎళ్ళు. దే. వి. బ. 1. రూ-ఎద్దు. హరి. పూ, 6. ఆ. 22: చూ, వృషభము. 1; వా. 2. వెడలు. వెళ్లె (వకాఁము పుకలేని క్రింది జాతుల యుచ్చారణలోపము.)

ఏ

ఏ, అచ్చులలో నొక యక్కరము. సం. అవ్య. 1. దుఃఖమును భావించుట: చూ, శోకము. 2; 2. కోపమును దెలుపును: చూ, రోషము; 3. ప్రత్యక్షమును దెలుపును: చూ, ఈ. (1); 4. సన్నధిని తెలుపును: చూ, సమీపము; 5. తలఁచుటను తెలుపును: చూ, స్మృతి. 1; 6. పిలుపును తెలుపును: చూ, సంబోధనము; వి. ఆ. పుం. 7. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 8. తేజస్సు: చూ, వెలుతురు. 1; 9. ఉదకము: చూ, సలిలము. 1; 10. రేయి: చూ, రాత్రి; 11. హాత్మ్యోదరము, మేద యొక్క నడిమిభాగము: చూ, సదనము. 1-3; (ఓ); 12. ఆకాశము: చూ, సురవర్త్మము; 13. ఏకాదశసంఖ్య: చూ, పదునొకటి; 14. అరుణోదయము: చూ, సూర్యోదయము; 15. మణికుట్టిమము, రత్నఖచితమును తిన్నె: చూ, వేదిక.

(రత్నమయమైన శిరోగృహమని సర్వశబ్దసంబోధిని.): దే. స. (1) రూ-ఎ. అడుగుట: "ఏతలఁపు."; చూ, సవాలు; (2) ఉద్దేశము. భాష. 8, స్కం: చూ, యోచన; దే. అవ్య. (3) రూ-ఎ. అడుగుటను దెలిపెడి. భాగ. 1, స్కం. 347: చూ, సవాలు; (4) రూ-ఎ. కాకుస్వరమున వ్యతిరేకమును దెలిపెడి. భార. ద్రోణ. 2, ఆ. 205: చూ, వేఱుపాటు; (5) రూ-ఎ. అడుదగుటను దెలిపెడి. "అపునే, ఏమే.": చూ, ఎ. 3; (6) రూ-ఎ. మెచ్చుకొనుటను దెలిపెడి. భార. ఉద్యో. 2, ఆ. 117: చూ, పేటాను; (7) రూ-ఎ. ఎక్కువ తక్కువలను దెలిపెడి. ఉ. హరి. 5, ఆ. రూ-ఎ; (8.) దుఃఖమును దెలిపెడి. భార. ఉద్యో. 3, ఆ. 183: చూ, శోకము. 2; (9 విచారమును దెలిపెడి. భార. ఉద్యో. 3, ఆ. 378. చూ, శోకము. 2; (10, రూ-ఎ. ప్రార్థించుటను దెలిపెడి. పర. 1, ఆ: చూ, స్తోత్రము; వై. అవ్య. (11) అ. రూ-ఎ. మఱియొకదాని లేమిని తెలిపెడి. చూ,అ. (2)(12)ఏవ, రూ-ఎ చూషటను దెలిపెడి. రామా. 4, ఆ. 81: అదిగో-రూ-అదిగో, అడె-రూ-అపే. రూ-ఎ; (సం. ప):—అనన్యము, ఏవ; (13) తనంతట అనుసర్థమును దెలిపెడి. కళా. 3, ఆ. 208: అ, రూ-ఎ; (14) ఎక్కువను తెలిపెడి; పా. (15) వక్రములలో నొకటి. (ఎ ఏ ఒ ఓ లకు వక్రములని పేరు): చూ, వక్రములు; (16) అవ్య. ఏవార్థకములలో నొకటి. (ఏవార్థకములు.— అ - ఆ - ఎ - ఏ.): చూ, ఏవార్థకములు; (17) ప్రార్థనార్థకము మీఁద వచ్చువానిలో నొకటి (ప్రార్థనార్థకముమీఁద వచ్చునవి — ఇ-ఈ-ఎ-ఏ-ఓ-ఓ అనునవి.) "వండవే"; (18) ఇ-ఈ-ఎ-ఏ లం గూడిన వర్ణములు తాలవ్యంబులు. వానిలో నిదియొకటి: చూ, తాలవ్యములు; (19) కంఠతాలువులఁ బుట్టినవి.—ఏ-ఐ; (20) సంస్కృత శబ్దసంధి ప్రకరణము.-గుణములు. - ఏ-ఓ-అర్-అల్; (21) ఏచ్చులలోనిది యొకటి. (ఏచ్చులు.—ఏ-ఓ-ఐ - ఔ.): చూ, ఏచ్చులు; (22) ఉబ్బులలో నిది యొకటి. (ఉబ్బులు.—ఉ-ఋ-ఌ-ఏ-ఓ.) : చూ, ఉబ్బులు.

ఏండ్లను, బ. ఏఁబదియేండ్లు. అనేక వత్సరములు. ...తటనుండి తుట్టతుదవఱకు వర్ణింపుట కేఁబండ్లుం ...టును." ధర్మజి.

...1. అపేక్ష. స్వా. 3, ఆ. 7 : చూ, వాంఛ; 2. ...రిక : చూ, వాంఛ.

...వి. ఒకానొక కిరాతుఁడు. ఆం, భా. ద్వి. శూ. 289 : ...వ్యాధుఁడు. 1.

...య, దే. అ. క్రి. వాఁచిపోవు. రుక్మాం. 4, ఆ. 134: చూ, వాఁచు. (రూ-ఏఁకారు.)

ఏఁకఱుపెట్టు, ద్వ. స. క్రి. ఉన్నది ఉన్నట్టు మొదటినుండియు పెట్టు: ఏఁకరుపుపెట్టు.

ఏఁకరువుపెట్టు, —పై.— (వాడుక.)

ఏఁకారు, దే. అ. క్రి: చూ, రూ-ఏఁకగు. ఉ. రా. 8, ఆ.

ఏఁచు, దే. స. క్రి. కాపఁించు, బాధపెట్టు. భార. ఉద్యో 101: చూ, బాధించు.

ఏఁజెల్ల, దే. అవ్య. (ఏను + చెల్ల.) సంతాపమును దెలిపెడి. హరిశ్చ. 2, భా. 926: చూ, సంతాపము.

ఏఁట, దే. వి. గొఱ్ఱె: చూ, మేషము. 1-రా (సూ.ని.)

ఏఁడాది, దే. వి. (ఏఁడు + ఆది.) ఏఁడు (ఏడాది అనునో ఆది శబ్దము నిరర్థకము.ఇట్లు శబ్దములు మహాప్రయోగములందు యింకను కొన్నికలవు. పంచాది, పాఱాది మొ.): చూ, సంవత్సరము.

ఏఁడి, దే. వి. ఎక్కడనున్నాఁడు. "వాఁడేఁడి" రూ-ఏఁడీ, బ. ఏరి-రూ-ఏరీ.

ఏఁడీ, —పై.— అచ్చ. అ, కాం. 88.

ఏఁడికోల, దే. వి. ఈశ-రూ-ఈష, నాఁగటి మేఁడికోల: చూ, లాంగలము.

ఏఁడు, దే. వి. 1. ఏఁడాది: చూ, సంవత్సరము; స. 2: చూ, రూ-ఎతఁడు. 1, 2, 3. (ఎల్లవాఁడు.—భార. ఉద్యో. 1, ఆ. 119.)

ఏఁడుడి, దే. వి. (ఏఁడు + ఉడి.) 1. చనిపోయినతరువాత సంవత్సరాంతమున జరిగించు శ్రాద్ధము: చూ, సాంవత్సరికము; 2. ఆబ్దికము, తద్దినము, మృతినొందినవారికి వర్తిసంవత్సరమునఁ జేసెడి కర్మము: చూ, సాంవత్సరికము.

ఏఁదర, దే. వి. 1. కుటుంబముతోఁజేరని స్వతంత్రపుసొత్తు. విణ. 2. కుటుంబముతోఁ జేరక స్వతంత్రమైనది.

ఏఁదుము, దే. వి. (ఏను + తూము.) 1. ఇరువది కుంచములు. (గోదావరీమండలములోని యుత్తరభాగమున ఇపవదిపంచములును, దక్షిణభాగంబున ఏఁబదిపంచములును, విశాఖమండల ప్రాంతమున అయిదు కుంచములును వాడుక) అయిదు తూములు; 2. రెండు యకరములనేల.

ఏఁదుపుబియ్యము ఏకాదశి - పందుముబియ్యము పరగడుపు లో. కడుపునిండఁగ మెక్కినను ఒక్కమెతుకైనను తిననట్టున్నాఁడని భావము.

ఏఁపు, దే. వి. బాధ, కాటీయ. చూ, శోకము. 2.

ఏఁబంచుక్రి, ద్వ. స. ఏఁబదిమంచికి మహాన్మహాత్యర్థకరూపము: ఏఁబదిమంది.

ఏఁబది, ద్వ. స. (ఏను + పది.) 5 × 10 = 50: చూ, అయిదు పదులు.

ఏఁబలము, ఱు. వి. (ఏను + పలము.) రూ-ఏఁబులము. ముప్పది తూములు.

—(వాడుక.)

ఏ. వి. అ. వ. ఐకకంఠ్యము, ఒద్దిక, పొత్తు: 1.

ఏ. అ. పుం. 1. ఒంటిపోఁగు, రోఁకలి ...యుధుఁడు: 2. కుబేరుఁడు: చూ, ...ను, పాపహేరుడు: చూ, సర్పము. 1-ఎ. ...హాయుఁడు: ఒంటరీడు: 2; 2.

...ములుగల ఒక పని.

ఏకగురువు, సం. వి. ఉ. పుం. కూడ చదువువాఁడు, సతీర్థ్యుఁడు: చూ, సహపాఠి.

ఏకచక్రము, అం. 1. శుంభపురి : చూ, దేశములు. 1-ఓ౧-౧౯.

ఏకచరము, సం. వి. అ. పుం. 1. ఏఁకీఁడు, వనసూకరము: చూ, సూకరము: ౧-౯; విణ. 2. ఏకాంతమైనది: చూ, రహస్యము. 1.

ఏకచారిణుఁడు, సం. వి. న్. బ. బుద్ధనిశిష్యులలో నొకఁడు : చూ, బుద్ధుఁడు. 1.

ఏకచ్ఛత్రాధిపత్యము, వా. సర్వాధికారము.

ఏకజ్ఞుఁడు, సం. వి. న్. పుం. అధీశ్వర సార్వభౌములకంటె యితరుఁడైన రాజు. భయాపహుఁడు, మండలేశుఁడు, మండలేశ్వరుఁడు : చూ, రాజు. 1.

ఏకజానుకృతము, అం. చూ. ఏకవింశతి స్థానకములు.

ఏకడ, దే. ద్ర. ఎచట. ఎందుఁ: చూ, యత్ర. 1.

ఏకతమాడు, ద్వ. అ. క్రి. తలఁచు, రహస్యముగా నాలోచించు. స్వా. ౬, అ. ౪౬ : చూ, యోచించు.

ఏకతము, వై. వి. 1.=ఏకాంతము. ఆలోచనకుఁ దగిన చోటు; విజ. ౩, ఆ ; చూ, రహస్యము. 1; 2. ఆలోచన : చూ, యోచన.

ఏకతరము, సం. విణ. అన్యము : పరాయి : చూ, వేఱు ౩.

ఏకతరుఁడు, సం. విణ. ఖిన్నుఁడు, అపమానము చేసినంచువలన విశ్చేష్టుఁడుగా నుండెడువాఁడు, తిరస్కరింపఁబడినవాఁడు : చూ, వహేలనుఁడు.

ఏకతానము, సం. వి. అ. పుం. పాట వాద్యము తాళము అభినయము వీనిసమమైన క్రియ. (ఇవి సరిగానుండుట) : ఏకతాళము.

ఏకతానుఁడు, సం. విణ. ఒక విషయమునసే మనస్సు నిలిపినవాఁడు : చూ, ఐకాగ్రుఁడు.

ఏకతాళము, సం. వి. అ. పుం. 1 : చూ, ఏకతానము; 2. తాళప్రాఁభూతమైన కాలవిశేషము, నాలుగక్షరముల కాలము : చూ, తాళము. 2; అం. 3: చూ, జన్యతాళములు; 4. చూడక ములు. (సూళాది సప్తతాళములు.) ఏడింటిలో నొకటి : చూ సూడకములు.

ఏకత్రింశత్తు, సం. వి. త్. నిత్యైకవచనము. ముప్పదియొకటి లేక ముప్పదియొక్క ద్రవ్యములు.

ఏకత్రింశుఁడు, సం. వి.అ.పుం. చందమామ : చూ, [illegible] ళువు.

ఏకత్వము, సం. విణ. అభేదము : చూ, సమ[illegible]

ఏకదంతుఁడు, సం. వి. అ. పుం. ఒంటికొమ్ము వినాయకుఁడు. 1.

ఏకదశారతి, ద్వ. వి. ఆరాత్రికావిశేషము :

ఏకదృక్కు, సం. వి. క్. పుం. ఒంటికన్ను

ఏకదృష్టి, సం. వి. ఇ. పుం. 1. కాకి 2. ఒంటిచూపుకలది : ఏకాక్షి

ఏకదేశము, సం. వి. అ

ఏకదేశవి కృతన్యాయ[illegible] నను అ[illegible]

ఏకదో[illegible]

ఏకధురము, సం. వి. అ. పుం. నాఁగటినైనను బండినైనను మఱి దేనినైనను ఒక్కటిని లాగెడి యెద్దులోనగునది. ఒక విధము బరువు క్రమోనెడి జంతువు : ఏకధురావహము, ఏకధురీణము.

ఏకధురావహము, — పై.—

ఏకధురీణము, — పై.—

ఏకన, వా. వి. అశ్రి, అంచు. "ఆకులో ఊరుఁగాయ ఏకన వడ్డింపుము.": చూ, సుద. 1-3.

ఏకనటుఁడు, సం. వి. అ. పుం. కథకుఁడు: చూ, పౌరాణికుఁడు.

ఏకనాళఫలబాహుళ్యన్యాయము, న్యా. ఒకకాడను చాల పెండ్లి వ్రేలుచున్నరీతి : చూ, న్యాయములు.

ఏకపక్షుఁడు, సం. వి. అ. పుం. తోడువచ్చినవాఁడు: చూ, సహాయుఁడు, 1.

ఏకపత్ని, సం. వి. ఈ. స్త్రీ. పతివ్రత, క్రొత్తడి, చూ, స్త్రీ. 1-౧౬.

ఏకపదము, సం. వి. అ. పుం. 1. ఒకానొక రతిబంధము : చూ, రతిబంధము: వి. అ. న. 2. చూ, సద్యస్కారము.

ఏకపది, సం. వి. ఈ. స్త్రీ. త్రోవ: చూ, మార్గము. 1

ఏకపాటల, సం. వి. ఆ. స్త్రీ. గౌరి; చూ, పార్వతి. 1.

ఏకపాదము, అం. చూ. ఏకవింశతి స్థానకములు.

ఏకపాది, అం. చిత్రకవిత్వములో నొకటి. ఉదా :— " మతివి నాయ యభరితస - మ్మదుఁడనంగ." ఇదే మూఁడు పాదంబులం దుండు - ఏకపాదమనఁబడు : చూ, వృత్తము. 1.

ఏకపార్శ్వగతము, అం. —పై.—

ఏకఃపాపాని కురుతే ఫలం భుంక్తే మహాజనః, న్యా. ఒకఁడు చెడుగును జేయును. మహాజనులు దానిఫల మనుభవింపరు.

ఏకపింగళుఁడు, సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీమంతుఁడు.

ఏకపింగుఁడు, —పై.—

ఏకపాత్తు, సం. వి. త్. ముక్కంటి: చూ, శివుఁడు. 1.

ఏకపార్శ్వగతము, అం. చూ. ఏకవింశతి స్థానకములు.

ఏకము, సం. న. విణ. 1. అన్యము: చూ, వేఱు, 3; 2. అసహాయము: చూ, దిక్కుమాలినతనము; 3. గామిడి, ముఖ్యము; చూ, శ్రైష్ఠ్యము; ఏ. 4. ఒక్కటి: చూ. వంచి; అం. 5. తాళము లేడింటిలో నొకటి. (చూ, తాళము. 2.) చూ. [illegible] ములు; 6. చూ, సంఖ్యాభేదములు; వా. 7. ఏకత్వము సారి, (ఏకముగా).

ఏకయష్టిక, సం. వి. ఆ. స్త్రీ. ఒంటిపేట హారము చూ, భూషణము. 2-౩౪.

ఏకరాత్రము, సం. వి. అ. పుం. ఒకదినముతో యజ్ఞము: చూ, యజ్ఞము.

ఏకరాత్రుఁడు, సం. వి. అ. పుం. కూతురుభర్త, అల్లుఁడు, జామాత: చూ, స్వకీయుఁడు. 1—౨.

ఏకరూప, అం. ఒకానొక వృత్తము. ఇందొక్కొక్క పాదము మ-భ-జ-గ గములు గలిగి ఎనిమిదవయింట యతిగల ఏకాక్షర ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా:— " ఏపారు గావ్యముల, నేకరూపుల్, మ్మొపుత్రీతుఁ మభజ। గాగణంబుల్ గాపించుంగుంజరవి। రామమొప్పఁ, బాపంబుల్ వాయు ప్రస్తుతింపఁ." చూ, వృత్తము. 1.

సం. వి. అ. పుం 1. ఏఁకీఁడు, వనసూకరము, (ఇది పదముగా వాడుక కాని పూర్వకవిప్రయోగములయ

దట్లు లేదు. రాఘ. 1. ఆ. 39 పీఠిక : చూ, సూకరము, విణ 2. అసహాయము : చూ, దిక్కుమాలినతనము.

ఏకలీఁడు : వై. వి. = ఏకలఃఁ : అడవిపంది. చూ, ఏకచరము, 1. హన-2- 24.

ఏకవాచకానుప్రవేశసంకరము, సం. వి. అ. పుం. ఒకానొక అలంకారము : (చూ, అలంకారము.)

ఏకవాలి, సం. వి. ఇ. స్త్రీ. కతారి. నిమిచా కత్తి. కరవాలిక: చూ, రిష్టి. 2.

ఏకవింశతి మహాదోషములు, అం. పంచాంగశుద్ధి హీనము, సంక్రాంత్యహస్సు, పాపషడ్వర్గము. కునవాంశము, అష్టమ కుజుఁడు, భృగుషట్కము, కర్తరి, లగ్నాష్టమదోషము, అష్టమ చంద్రుఁడు, షడష్టరిస్థచంద్రదోషము, చంద్రసహదోషము, వాసజనితదుర్ముహూర్తము, భార్జూరిష్ట నవమాంఘ్రిభము, గ్రహణభము, ఉత్పాతభము, క్రూరయుద్ధిష్ట్యము, అశుభవిద్ధము. విషయుతలగ్నము, లగ్నాస్తదోషము, గండాంతము, వ్యతీపాతవైధృతి మహాయోగము. (21.)

ఏకనింశతస్థానకములు, అం. సంహతము, సమపాదము, స్వస్తికము, వర్ధమానము, నంద్యావర్తము, చతురశ్రము, పార్ష్ణివిద్ధము, పార్ష్ణిపార్శ్వగతము, ఏకపార్శ్వగతము, ఏకజానుకృతము, పరావృత్తము, పృష్ఠోద్ధానతలము, ఏకపాదము, బ్రాహ్మము, వైష్ణవము, శైవము, గారుడము, వృషభాసనము, సమసూచికము, విషమసూచికము, చండసూచికము. (21.)

ఏకవింశన్మహామణి, సం. వి. ఇ. పుం. కళేరుక, వెన్నెముక : చూ, శల్యము. 1.

ఏకవీరము, సం. వి. అ. పుం. ఆఖుపాషాణము, ఉల్లిపాషాణము: చూ, సౌవీరము. 2.

ఏకవీరుఁడు, సం. వి. అ. పుం. 1. అంగాధిపుఁడు, కర్ణుఁడు : చూ, రాధేయుఁడు; 2. శ్రీరాముఁడు, కౌశలేయుఁడు : చూ, రాముఁడు ; 3. అర్జునుఁడు : చూ, విజయుఁడు. 1; 4. ఒక వీరుఁడు : చూ, భటుఁడు. 1; 5. జింక : చూ, హరిణము. 1.

ఏకశఫము, సం. వి. అ. న. గుఱ్ఱము : చూ, హయము. 1.

ఏకశుఁడు, సం. విణ. బ్రాహ్మణుఁడు : చూ, స్వస్తిముఖుఁడు.

ఏకశృంగుఁడు, సం. వి. అ. పుం. వెన్నుఁడు : చూ, విష్ణువు.1.

ఏకసర, అం : చూ, ఉపవీతములు.

ఏకసరము, సం. వి. అ. పుం : చూ, ఏకయష్టిక.

ఏకసహుఁడు, సం. విణ. ఏకతానుఁడు (ఒక పదార్థమందు నిశ్చయము గలవాఁడు) చూ, ఐకాగ్ర్యుఁడు.

ఏకసూత్రము, సం. వి. అ. పుం. వైడూర్యము, విమానందుఁ బుట్టిన రత్నము, పిల్లికఱ్ఱ చూ, 1-ఎ.

ఏకస్మి, సం. వి. ఈ వి.

ఏకాంగము, సం. వి. అ. పుం, న. మంచిగంధము : చూ, సుగంధము.

ఏకాంగి, సం. వి. స్. పుం. 1. పుత్రమిత్రకళత్రాదులం బరిత్యజించి భగవత్సేవకుఁడే పరమప్రయోజనమని కావిపట్టములుఁ గట్టుకొని భగవత్సేవార్థము శరీరమును ప్రాణమును అర్థమును తృణముగాఁ జూచుచు విరక్తుఁడైన విష్ణుభక్తుఁడు. ఆము. 2, ఆ. 96: (చూ, ఒంటరీఁడు. 2.) ; 2. బుధుఁడు : చూ, సాయ్యుఁడు; విణ. 3. ఏకాకి,అసహాయుఁడు చూ, ఒంటరీఁడు. 2.

ఏకాంగుఁడు, సం. వి. అ. పుం. బుధుఁడు : చూ, ఏకాంగి. 2.

ఏకాంగులము, సం. వి. అ. న. ఉచ్చ : చూ, మూత్రము.

ఏకాండము, వై. విణ = అఖండమ్. అంతయు. సై. 6, ఆ. 98; కవిక. 3, ఆ. 195 : చూ, సర్వము.

ఏకాంతము, సం. క్రి. విణ. న. 1. అత్యంతము, కడు : చూ, మఱిమఱి; 2. అధికము, మిక్కిలి; చూ, హేరాళము. 1. 3 = ఏకతము. ఇద్దఱికంటె నెక్కువమంది లేనిది. అనురహస్యము: చూ, రహస్యము. 1; 4. తెలియఁబడనిది. (చోటు.) చూ, రహస్యము. 1. [1) ఏకాంత, రహస్య. గుప్త, (2) వ్యక్తిసంబంధము: (3, ఆత్మీయ, స్వంతము; (4) స్వతంత్రము, (5) లౌకిక.

ఏకాంతుఁడు, సం. విణ. అతిశయవంతుఁడు: చూ, హెచ్చుగలవాఁడు.

ఏకాకి, సం. విణ. 1: చూ, ఏకాంగి, 3: అం. 2. చూ, భూచారులు.

ఏకాక్షము, సం. వి. అ. పుం. 1. కాకి. మెల్లకంటి: చూ, వాయసము; విణ. 2. ఒకకన్ను గలది: చూ, ఏకదృష్టి. 2.

ఏకాక్షరము, అం. చూ, శబ్దాలంకారములు. (చూ, అలంకారము. 3.)

ఏకాక్షరి, అం. ఇది అన్నియు నొకేయక్షరముగాఁగలది: చూ, హేతువు. 2.

ఏకాక్షుఁడు, సం. వి. అ. పుం. ఒంటికంటిగాము, చూ, శుక్రుఁడు

ఏకాగ్ర్యుఁడు, సం. విణ. 1. ఒకవిషయమునందే మనస్సునిలిపినవాఁడు: చూ, ఐకాగ్ర్యుఁడు; 2. ధైర్యశాలి: చూ, దిట్టఁడు.

ఏకాగ్ర్యుఁడు, సం. విణ. చూ, రూ-ఐకాగ్ర్యుఁడు.

ఏకాలంకారము, అం. చూ, శబ్దాలంకారములు. చూ, అలంకారము.

[illegible]స. న్. 1. ఏకాదశము: చూ, పదునొకండు; [illegible]కండవది.

[illegible]న్. 1. ఏకాదశకము: చూ, పదునొకండు; [illegible]స్త్రీ. 1. పదునొకండవ తిథి, హరిప్రియ : [illegible]నొకండు తంత్రులుగల పనివాని యను 3. చూ, తిథులు; 4. చూ, తతవాద్య[illegible]గా

[illegible]. గౌరి: చూ, పార్వతి. 1.

[illegible], ఏకహాయని.

ఏకార్థాభినివేశము, అం : చూ, విగ్రహములు.

ఏకావళి, అం. ఒకానొక అర్థాలంకారము. గృహీతముక్తరీతిని వర్ణించుట ఉదా—కన్నులు శ్రవణాంతదీర్ఘములు. శ్రవణములు. భుజాంతర లంబిసములు. భుజములు జాను దఘ్నములు. చూ, అలంకారము. 3. 2. ఒంటిపేట హారము: చూ. భూషణము. 2.

ఏకాష్ఠిల, సం. వి. ఆ. స్త్రీ. చిఱుకొద్ది* : చూ, విష్వక్సేన.

ఏకాష్ఠిలము. సం. వి. ఆ. పుం. శివమల్లి : చూ, శ్రీకొల్లి*.

ఏకాహభవము, సం. వి అ. న. ఒకదినమునఁబుట్టినది : చూ, ఐకాహికము.

ఏకాహము, సం. వి. అ. పుం. 1: చూ, ఒకరోజు; 2. మృతిఁ బొందినవారికి పదునొకండవనాఁడు చేయు శ్రాద్ధము: చూ, కర్మములు; వా. 3. ఒకరోజుచేయు శ్రీరామాదుల స్మరణోత్సవము. (సప్తాహము మున్నగునవి.)

ఏకియేకివదలు, లో, కోపముతీరువఱకు సాధించి పొడుముచేసి వదలు.(వాడుక.) "కానీ నిన్ను ఏకియేకి వదలెద."

ఏకీభవించు, సం. అ. క్రి. ఒక్కటియగు. కదియు: చూ, సక్తమగు.

ఏకీభావము, సం. వి. అ. పుం. ఐక్యము, ఒక్కటి యగుట: చూ, స్నేహము. 1.

ఏకీయుఁడు, సం. వి. అ. పుం. తోడువచ్చినవాఁడు: చూ, సహాయుఁడు. 1.

ఏకు, దే. వి. 1. ఏకిన దూదిచుట్ట, తూలనాళిక. చూ, దూదిచుట్ట: స. క్రి. 2. దూదిని చక్కఁజేయు; వా. 3. దూఱు. "కానీ నిన్ను నలుగురిలో ఏకి యెగనటికి కాకులకు వేనెదను." చూ, నెగ్గించు.

ఏకుఱు, దే. వి. దూదిపింజ. ఆం. భా. ద్వి. భూ. 294: చూ, సముద్రాంత. 1—ఆ.

ఏకె, ద్వ. స. ఏ. (ఏ + అక.) ఏపూజ్యారాలు: ఏపె-రూ-ఏపె, ఏబిడ. (ఆకె ఈకె ఏకె ఎవతె ఒకతె ఇత్యాదులయందు ఎకారము ఆదేశముగా వచ్చెనవి యెఱుంగునది.; (చూ. ఆకె.)

ఏకేనచక్రేణ నరథస్యగతిర్భవేత్, న్యా. ఏకచక్రముతో రథము నడవదు.

ఏకోద్దిష్టము, సం. విణ. ఒకరిఁను ఉద్దేశింపఁబడిన (శ్రాద్ధము.): గతించిన పదునొకండవ (శ్రాద్ధము.): చూ. కర్మములు.

ఏకోద్దేశము, సం. వి. అ. పుం. ఒకరిని గూ (ఒక అపరాధముఁజేసిన నేరగాండ్రఁ తూర్పుదిశ ముంచుట.)

ఏకో నగచ్ఛేచధ్వానమ్, న్యా. ఒంటఁగా "నడవకుమీ తెరువొ-ఒంట."

ఏకోనవింశతి, సం. వి. ఇ. స్త్రీ: చూ

ఏకోనవింశుఁడు, సం. వి. అ. పుం: చూ, పందొమ్మిదవవాఁడు.

ఏకోను, దే. వి. సమిష్టి, అంతయు ఏకోనుకు మొత్తమెంత." మొ: చూ, సర్వము.

ఏకోహిదోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోఃకిరణేష్వి వాంకః, న్యా. చంద్రకిరణములందు మచ్చవలెనే గుణసముదాయమునందొక దోషమడఁగును.

ఏక్కు, వా. వి. మిక్కిలిరోఁత, ఎబ్బెట్టు: చూ, రోఁత. 2.

ఏగడము, దే. వి. పయనము: చూ, సంచారము. 1.

ఏగాని, దే. వి. చూ. అరకాని.

ఏగు, దే. అ క్రి. 1. గమించు, పోవు: చూ, వెళ్ళు. 3; 2. చను. ఆం, భా. తృ. కాం. 87: చూ, సమయు.

ఏగుడు, దే. వి. పయనము: చూ, సంచారము.

ఏగుదెంచు, దే. అ. క్రి. (ఏగు + తెంచు.) 1. రూ-ఏతెంచు, పోవు, మించు. జై. 2, ఆ. 73: చూ, వెళ్ళు. 3; 2. రూ-ఏతెంచు, వచ్చు, ఆగతమగు. భార. ఆది. 6, ఆ. 228: చూ, వచ్చు. 2.

ఏగుపెండ్లి, దే. వి. ఊరేగింపు, పెండ్లియయిన పిదప వధూవరులను ఊరేగించునట్టిపేరుక. వసు, 3, ఆ. 10. చూ, మెఱవణి.

ఏగుచు, దే. స. (ఏను + గుచు.) (ఏనునకు మహన్మత్యర్థక రూపము. : రూ- ఏవురు. అయిదుగురు- రూ- ఐదుగురు. అయిదుమంది-రూ-ఐదుమంది.

ఏగుస, ద్వ. వి. (ఏను + కుంచము.): చూ. రూ- ఎంగుస. ఆం, భా. ద్వి. వై. 271.

ఏచ, దే. విణ. 1. రూ- ఏస. పామరులమాట. యు. 1, ఆ. 102; కాళ. 3, ఆ. 36: చూ, గ్రామ్యము. 4: రూ- ఏస. వక్రము. చూ, వంకర.

ఏచుంబోటిచుక్క, ద్వ. వి. ఉత్తరాషాఢానక్షత్రము: చూ, రిక్క. 1—ఐ.

ఏచు, దే. అ. క్రి. 1. అతిశయించు. విక్ర. 2. ఆ. 100: చూ, సందడించు. 2; 2. పెఱుఁగు. చూ, వర్ధిల్లు, 3. ఎసరేఁగు. చూ, విజృంభించు.

ోటు, దే. వి. ఎక్కడ: చూ, యత్ర. 1.

ఐలు, అం; ఇ-ఓ-ఐ-ఔ. (ళ).

దే. వి. రూ- ఏటము, సక్షము: చూ, ప్రక్క. 2.

దే. వి. పై.—

దే. వి. ఇ. పంపు. స్వా. 3, ఆ. 84;

ఏటిఱేఁడు, దే. వి. (ఏరు + ఱేఁడు.) సరిత్పతి. య.-3, ఆ. 28 : చూ, సముద్రము. 1.

ఏటు, దే. వి. 1. బాణప్రయోగము: 2, బాణహతి: చూ, హతి. 1-4.

ఏటులాఁడు, దే. అ. క్రి. (ఏటులు + ఆడు.) ఆయుధపాణులై పోట్లాడు. శకాం. 5, ఆ. 21 ; భార. విరా. 5, ఆ. 133 : చూ, వాటులాడు.

ఏట్రింత, దే. వి : చూ, రూ-ఏటిరింత.

ఏఁడ, దే. వి. ఏ. ఎక్కఁడ. భార. ఆర. 2, ఆ. 47; కాశీ. 4, ఆ. 108 : చూ, యత్ర. 1.

ఏడక, సం. వి. ఆ. స్త్రీ. = ఏడిక. ఆఁడుగొఱ్ఱె, చూ, మేషము. 1. ౯.

ఏడకము, సం. వి. అ, పుం. మేఁక, పొట్టేలు; చూ, మేషము.1.

ఏడగజము, సం. వి. అ. పుం. తగిరిస * : చూ, ప్రపున్నాటము.

ఏడమూకుఁడు, సం. విణ. 1. అనేడమూకుఁడు : చూ, చెవిటి మూఁగ; 2. మోసగాఁడు: చూ.వంచకుఁడు; 3. కుశ్చితుఁడు, మొక్కలీఁడు.: చూ, వ్యాధుఁడు. 2.

ఏడాకులపొన్న, ద్వ. వి. (ఏడు + ఆకులపొన్న.)అయుగ్మపర్ణము * : చూ, సురపున్నాగము. 1-ఎ.

ఏడాకులనఁటి, దే. వి. (ఏడు + ఆకుల + అనఁటి.) సప్తపర్ణము. * రంభ. 2. (రూ-ఏడాకులరఁటి.)

ఏడాకులవాఁడు, ఒకానొక తెగవాఁడు.

ఏడాకు లెక్కువ చదివినవాఁడవు, వా. వి. అంపటికంటె ఘనుఁడవు అని వ్యధికరణము.

ఏడాకోడము, దే. విణ. రూ-ఏడాగోడము : చూ, విరుద్ధము.

ఏడాగోడము, దే. విణ. రూ—పై.—

ఏడాటలాడించు, దే. స. క్రి. (ఏడు + ఆటలు + ఆడించు. మిక్కిలి శ్రమపఱచు. చూ, శ్రమపెట్టు.

ఏడాళి. సం. వి.ఇ. పుం. చెవిటివాండ్రవరుస.

ఏడిక, వై. వి. = ఏడకము. 1 చూ, బధిరుఁడు. 1-ఎ. మేఁక. పొట్టేలు : చూ, మేషము. 1: 2. ఆఁడుగొఱ్ఱె : చూ, మేషము. 1-౯.

ఏడికవజీయ, ద్వ. వి. అగ్ని. ఆం, ప. సుర. 30; చూ, వహ్ని.1.

ఏడిమక్తు, సం. వి. ఆ. న. చెవిటివాండ్రకులము. చూ, బధిరుఁడు. 1-3.

ఏడీరితము, సం. విణ. చెవిటివాండ్రచేఁగాని కూయుచేత చెప్పఁబడినది.

ఏడు, దే. స. 1 ఆఱునొకటి. వేమన. 733-734 : చూ, సప్తకము; అ. క్రి. 2. ఏడుచు. ఏడ్చుచుండుటను తుర్థము. వాఁడుఁ యందిట్లున్నది.): చూ, రోదించు.

ఏడుఁడు, సం. విణ. చెవిటి ; చూ, బధిరుఁడు.

ఏడుకము, సం. వి. అ. న. నడుమును యెముకలుంచి పెట్టినగోడ, రూ-ఏడూకము ; చూ, బొమికెలగోడ.

ఏడుకొండలరాయఁడు, ద్వ. వి. తిరుపతివేంకటేశ్వరుఁడు.

ఏడుగడ, దే. అవ్య. 1. సమస్తపదార్థము. ఆం, భా. తృ. అవ్య. 78 : రూ-ఏడ్డడ; విణ. 2. (ఏడు + కడ.) (గురుతు తల్లి తండ్రి పురుషుఁడు విద్య దైవము దాత అని సప్త ప్రకారములుగల) రక్షకము రూ- ఏడ్గడ. వాసి. 1, ఆ : చూ, రక్షణము.

ఏడుగురు, దే. స. ఆఱుగొక్కమంది. (ఏడునకు మహన్మహత్యర్థకరూపము) : ఏడుమంది.

ఏడుగుఱ్ఱములతేరెక్కెఁజోదు, ద్వ. వి. సతహుమాదఱి : చూ, సూర్యుఁడు.

ఏడుచు, దే. అ. క్రి. రూ-ఏడ్చు: చూ, రోదించు.

ఏడుతూములు, దే. వి. బ. ఇరువది ఎనిమిది పంచములు: ఏడ్డము.

ఏడుపు, దే. వి. 1. రూ-ఏడ్పు : చూ, శోకము. 2;2. రూ-ఏడ్పు, అఱుపు : చూ, స్వరము. 2-ణ.

ఏడుమంది, దే. స. చూ, ఏడుగురు. (అప్ర.)

ఏడులాఁబూడులు, జా. ఏండ్లును బూండ్లు. "ఎఱకలుఁ గట్టుకొన్న మఱి యేడులాఁ బూడులాఁ బట్టు." మనుచరిత్ర.

ఏడువారములనగలు, జా. వా. ప్రతి ఆదివారముమొదలు ప్రతి శనివారము వఱకున్ను అమ్మవారికి సమర్పించెడి నగల మాప్పనకుఁ జెందిన పేరు.

ఏడూకము. సం. వి. అ. న : చూ, రూ-ఏడుకము.

ఏడేషము, చూ, ఏడగజము.

ఏడేహితము, సం. వి. అ. న. చెవిటివాని కోరిక : చూ, వాంఛ. 1-3౪. (ఇట్లు ఏడైశ్వర్యము, ఏడోద్వాహము, ఏడౌర్ధ్వదైహికము ఇత్యాదులూహ్యంబులు.)

ఏడ్డడ, దే. అవ్య. విణ : చూ, రూ-ఏడుగడ

ఏడ్చు, దే. అ. క్రి : చూ, రూ-ఏడుచు.

ఏడ్చును, అం : చూ, చిహ్నములు.

ఏడ్పు, దే. వి : చూ, రూ- ఏడుపు.

ఏడ్డెఅ, దే. వి. 1. అతిశయము : చూ, హేరాళము 1; 2. ఎసకము. భార. శల్య. 2, ఆ. 387 : చూ, విజృంభణము; 3. పరాక్రమము; బీరము. భార. ద్రోణ. 3, ఆ. 41 : చూ, శౌర్యము; 4. జిగడము. ఆం, ప. నర. 113 : చూ యుద్ధము.

ఏడ్డెఅ, దే. వి. అధికోత్సాహము : చూ, సంతోషము, ప్లోచనము, 1-ం.

ఏడ్డుము, ద్వ. వి. ఏడు + తూములు) 1 : చూ, ఏడుతూములు. వా. 2. "ఏడ్చెదము. ఏదోఒకవిధముగా చూచుకొందుము. నీవు వెళ్ళినపని చెప్పుము. చెప్పిన యెటులనో యేడ్చుము. నష్టమైన ననుభవింతుము." (ఏడ్డుము = ఏడ్చెదము. ప్రయోగానర్హము.) రూ-ఏడుద్దుము.)

ఏణతిలకుఁడు. సం. వి. అ. పుం. చంచమామ : చూ, హిమాంశువు.

ఏణము, సం. వి. అ. పుం. పెద్దకన్నులుగల యిట్టి : చూ, హరిణము. 1-ఱ.

ఏణి, సం. వి. ఈ. స్త్రీ. పెద్దకన్నులుగల నల్లలేడి : చూ, హరిణము. 1-ఱ; వి. ఇ. న. 2. ఏణములకులము : చూ, సంతతి. 1-ం౦.

ఏణేచ్ఛ, సం. వి. ఆ. స్త్రీ. ఇట్టియంచలి యాశ. చూ, వాంఛ. 1-౩౫. (ఇట్లుఏడై పుత్యాదు, ఏడోద్వాహము,ఏడౌర్ధ్వదైహికము ఇత్యాదులు.)

ఏతఁడు, దే. స. ఏ. (ఏ + డు.) చూ, రూ- ఎతఁడు.
ఏతము. సం. వి. అ. పుం. 1, చిత్రవర్ణము : చూ, వర్ణము. 6; విణ. 2. చిత్రవర్ణముగలది, చూ, వర్ణము. 6; 3. వచ్చినది, ఆగతము, ఉపాగతము; వై. వి. (1) = యంత్రమ్. రూ- ఏతాము.
ఏతరి, దే. విణ. కుచ్చితుఁడు, తుంటరి. స్వా. 6, ఆ. 46 : చూ, వ్యాధుఁడు. 2.
ఏతలము, వై. వి. = ఏకల, ఏకవీఁడు వనసూకరము : చూ, సూకరము. 1-ఊ.
ఏతర్హి, సం. అవ్య. అద్య, ఇప్పుడు : చూ, సాంప్రతము. 2.
ఏతాదృక్షము, సం. విణ. ఇటువంటిది : చూ, ఏతాదృశము.
ఏతాదృశము, —వై.— ఈదృక్షము, ఈదృశము.
ఏతాము, వై. వి. = యంత్రమ్ : చూ, రూ-ఏతము. (ఏఁతము, ఏఁతాము అని పురుషోత్తమ కవీయము.)
ఏతి జీవంతమానందో నరం వర్షశతాదపి. న్యా. "బ్రదికియుండిన సుఖములుఁ బడయవచ్చు" అని యాంధ్రజాతీయము.
ఏతు, దే వి. గర్వము. నై. 8, ఆ. 37 : చూ, హంకారము.
ఏతుల, దే. వి. చాఁపలల్లెడు యొకానొకజాతి: చూ, మేషరి.
ఏతెంచు, దే. అ. క్రి. 1. రూ- ఏగుదెంచు వి. పు. 7, ఆ. 330: చూ, వెళ్లు. 5: 2. రూ-ఏగుదెంచు, వచ్చు: చూ, వచ్చు. 2.
ఏత్వములకందము. వా. కేవేదేదేలేఁడే, నేవేరే యెమ్మెహెచ్చె నేడేమేలే, తేవేవేవేనేనే, నేవేనేనేదేదేనే జేజేజేజే." షట్చ క్రవర్తి చరిత్రము. 3, ఆ. 105–114.
ఏద, దే. వి. 1. నిపథము, అవధానము, ఎచ్చరిక: చూ, హెచ్చరిక 2. ఒకచెట్టు: చూ, వృక్షము.
ఏదడి. దే. వి. ఒకరకము ఎలుఁగుగొడ్డు : చూ, వెలుఁగుబంటి.
ఏదాలాబము, వా. వి. ఇష్టార్థసారము.
ఏది, దే. స. 1: చూ, రూ- ఎది; అవ్య. 2. ఏప్రశ్నకారము. కళా. 1, ఆ. 92: చూ, రూ-ఏదీ; వి. 3. ఎక్కడ నున్నది: ఏదీ.
ఏదీ, దే. స. 1: చూ, రూ- ఏది. 1; అవ్య. 2. ఏప్రశ్నకారము: రూ- ఏది. ఎటు-రూ-ఎటులు-ఎట్టు- ఎట్టులు-ఎట్లు-ఎటువలె, ఎట్టు వోలె; వి. 3. ఎక్కడనున్నది. చూ, ఏది. 3.
ఏదు, దే. వి. 1. ముండ్లపంది: చూ, సూకరము. 1-ఎ, వై. స. క్రి. 2 = ఏధనమ్. పోషించు, పెంచు. రాచూ. 3, ఆ. 135: చూ, రక్షించు; 3. త్యజించు. ఆం. భా. తృ. సోకర్మక. 130: చూ, విసర్జించు. అ. 3). 4. మచ్చమాయు, చెడు. భార. ఉద్యో- 3. ఆ. 12: చూ, సమయు. 3.
ఏదుడు, దే. వి. విడుపు: చూ, విమోచనము.
ఏదుపంది. దే. వి. ముండ్లపంది: చూ, సూకరము. 1-ఎ.
ఏదువేఁట, దే. వి. ఒకరకమువేఁట. రామా. 2, ఆ. 29: చూ, వేఁట. 3.
ఏధ, సం. వి. ఆ. స్త్రీ. ధనాదిసమృద్ధి. నింపు: చూ, సమృద్ధి.
ఏధతుఁడు, సం. వి. అ. పుం. 1. మనుజుఁడు; చూ, మనుష్యుఁడు 2. అగ్ని: చూ, వహ్ని .1.
కటుకీఫలము. సం. వి. అ. వ. అగ్నిమంథని*: చూ, వైజయంతి. 4.

కటుఁడు. సం. ఏణ. వీచుఁడు: చూ, హీనుఁడు.

కటుకోశాతకి, సం. వి. ఈ. స్త్రీ. చేఁతిబీజి*: చూ, బీజి.

కటుక్కు, దే. వి. కొఱుకుటయందగ్గ ధ్వన్యనుకరణము: చూ, కొఱుకూ.

కటుత్వాణము, సం. వి. అ. పుం. టిట్టిభము: చూ, లకుముకి.

కటుక్వాణము, సం. వి అ. పుం.—పై.—(రూ-కటుక్వణము.)

కటగు, పై. వి. = కాటి. రూ-కటువు. పాడె: చూ, శవయానము.

కటుగ్రంథి. సం. వి. న్. వ. ఔషణ*: చూ, పిప్పలి.

కటుచాతుర్జాతకము, సం. వి. అ. న. 1. ఏలకి*: చూ, పత్రల; 2 పట్ట: చూ, తోలు*: 3. మరీచాత్మకచతుష్కము.

కటుతిక్తకము. సం. వి అ. పుం. జీమము*: చూ, వణము.

కటుతిక్తిక. సం. వి. ఆ. స్త్రీ. చేఁదుఆనబ*: చూ, సొఱ.

కటుతుండి, సం. వి. ఈ. స్త్రీ. ఒకరకముతీఁగె, చూ, లత. 1.

కటుతుంబి, సం. వి. ఈ. స్త్రీ. చేఁదుఆనబ*: చూ, సొఱ.

కటుత్వము, సం. వి. అ. న. కాటవము: చూ, కాటుకము.

కటుత్రయము. సం. వి. అ. న. సొంఠి విప్పలి మిరియములు: చూ, త్రికటుకము.

కటుదళ, సం. వి. ఆ. స్త్రీ. వక్కా దోస*: చూ, హరివాలుకము. 1-౩.

కటునిష్పావము. సం వి. అ. పుం. గింజపట్టని ధాన్యము, పొల్లు: చూ, ధాన్యము.

కటుపత్రము. సం. వి అ. పుం. 1. పాపట*: చూ, వృక ధూమకము; 2. తెల్లతొళని*: చూ, హరిప్రియ. 1-౧.

కటుపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకరకముచెట్టు: చూ, వృక్షము.

కటుపల, సం. వి. ఆ. స్త్రీ. లింగిదొండ*: చూ, దొండ.

కటుఫలము, సం. వి. అ. పుం. 1. చేఁతిపొట్ల*: చూ, పొట్ల; 2 త్రికంటకము*: చూ, పల్లేరు; 3. బొబ్బరి*: చూ, శాక పుష్పము.

కటుబీజి, సం. వి. ఆ. స్త్రీ. పిప్పలతీఁగె*: చూ, పిప్పలి.

కటుభంగము, సం. వి. అ. పుం. 1. సొంటి*; చూ, శుంఠి; 2. అల్లము*: చూ, శృంగబేరము.

కటుభద్రము,—పై.—

కటుమంజరిక, సం. వి. ఆ. స్త్రీ. కిత్తరేకు*: చూ, శైవరికము.

కటుమరటా, దే. వి. ఐ. హానువు, ఋగ్వి. చంద్రా. 1, ఆ. 98: చూ, పార్శ్వము. 2. (రూ-కటుమర్దు.)

కటుమోదము, సం. వి. అ. న. జవాది మొదలగు సుగంధ ద్రవ్యము: చూ, సుగంధద్రవ్యము.

కటురము, సం. వి. అ. వ. క్షుద్రము: చూ, మజ్జిగ.

కటురవము, సం.వి. అ. పుం. కవ్వము: చూ, హరి. 12.

కటురోహిణి, సం. వి. ఈ. స్త్రీ 1: చూ, రూ-కటుకిరోహిణి*: 2, తక్కెడ*: చూ, వైజయంతి. 4.

కటువార్తాకి. సం. విం. ఈ. స్త్రీ. తెల్లవాఁకుడు*: చూ, వాఁకుడు.

కటువు, సం. వి. ఉ. స్త్రీ 1. కటుకరోహిణి*: చూ, శకులాచని; 2 రాజిక. నల్లావాలు*: చూ, సర్షపము; 3. అంకోలగిరి*: చూ, ప్రేంకణము, 4. కానివసు: చూ, వ్యాఘికము 2; ఉ. పుం. 5. ఒజ్జ: చూ, కారము. 1; 6. గంధము: చూ, వాసన. 1-౨౦; 7. చేదు: చూ, తిక్తము; 8. చేఁతిపొట్ల*. చూ, పొట్ల; 9. లవణధర్మము: (తె. ప):—ఉప్పఁదనము, ఉప్పన; విణ. 10. ఇంపుకావిది; 11. కారముగలది; 12. మచ్చెము గలది; 13. వాఁడిమి గలది:చూ, శితము; 14 వాపనగలది; పై. వి. (1) = కాటి. పాడె: చూ, శవయానము.

కటుళ్యంగాలము. సం. వి. అ. వ. అగ్నిమంథము*: చూ, నెల్లి.

కటుస్నేహము, వం. వి. అ. పుం. నల్లావాలు*: చూ, సర్షపము.

కటూత్కటకము. పం. వి. అ. న. 1. పొటి*: చూ, ఱుంతి; 2 అల్లము*. చూ, శృంగబేరము.

కటూత్కము, —వై.—

కటేరకము, సం. వి. అ. పుం. కలింజకము: చూ, చాప.

కటోలము. సం. వి. అ. పుం. చేతిపొట్ల*: చూ, పొట్ల.

కటోలవీణ, సం. వి. ఆ. స్త్రీ. మాఱవీణె: చూ, వీణ. 1-గళ.

కట్ట, దే. వి. 1. అడ్డకట్ట: చూ, నేతువు. 1; 2. చెఱువుచోనగు వానికట్ట: చూ, నేతువు; 1-గ; వై. అవ్య. 3. = కష్ట. సంతాపార్థకము: చూ, సంతాపము. (రూ-కట్టా).

కట్టకడ, దే. వి (కడ + కడ) చిట్టచివర, తుట్టతుద: చూ, నుద. 2.

కట్టడ, దే. వి. 1. రూ-కట్టడి. ఏర్పాటు. కళా. 7, ఆ 265: చూ, నియమము; 2. రీతి. నిర్వ. 10, ఆ. 120: చూ, విధము. 1; 3 దేవతాకార్యనియమము; 4. ఆజ్ఞ: చూ, నెలవు; 5. గౌరవము: చూ, మర్యాద.

కట్టడచేయు, దే. స. క్రి. ఆజ్ఞాపించు. జై. 2. ఆ. 107: చూ, నెలవిచ్చు.

కట్టడి, దే. వి. 1. రూ-కట్టడ. ఏర్పాటు: చూ, నియమము. 2 కఠినత్వము: చూ, వ్యాధుత్వము. 2; 3. కఠినురాలు.

కట్టనము, దే వి. 1. కట్టుగోక. ఆం. భా. ద్వి. మ 151: వస్త్రము. 1-గ; 2. రూ-కట్టము. కానుక. జై. 7, ఆ: చూ, లంచము; 3. కట్టు. హరి. ఉ. 2, ఆ. 1. 6: చూ, బంధము. 1.

కట్టపుట్టచెండ్లు, ద్వ. వి. బ: చూ, బాలక్రీడ.

కట్టరము, సం. వి. అ. పుం. 1. ఆముసు: చూ, బురద; వై. వి. (1) రూ-కట్టారము నాట్యబంధము. ఆం. భా. ప్ర. నాట్య. 130: చూ, నాటకము. 1.

కట్టా, వై అవ్య. = కష్ట: చూ, రూ-కట్ట.

కట్టాణి, దే వి. ఒకానొక మౌక్తికము: చూ, రత్నములు. 1-గ-(ఇ).

కట్టాణిగుండ్లు, ద్వ. వి. బ. మెఱనగ: చూ, భూషణము. 2-ఓ-(ఙ).

కట్టాయితము, దే. వి ఆయుత్తము: చూ, యత్నము.

కట్టారము, దే. వి. నాట్యబంధము. రూ-కట్టరము: చూ, నాటకము. 1.

కట్టావి, ద్వ. వి. మిక్కిలివేడిమి: చూ, వేడిమి.

కట్టిడి, దే. విశే. (కట్టు + ఇడి) క్రూరుడు. పాండు. 5. ఆ. 75: చూ, వ్యాధుడు. 2.

కట్టిక, వై. వి = ఖట్టిక: చూ, రూ-కటిక. (రూ-కట్టికము).

కట్టికుడుపుట, జా. (పాపమును) అనుభవింపజేయుట, "నా పాపపలము తోడనేకట్టికుడిపినది" (నీతిచంద్రిక-విగ్రహము)

కట్టియ, వై. వి. 1. = కాష్ఠమ్ రూ-కట్టె: చూ, వంటచెఱకు; 2. రూ-కట్టె. దుడ్డుకఱ్ఱ. స్వా. 4, ఆ. 24: చూ, వేత్రము. 1; 3. రూ-కట్టె. అమ్మ భార. శల్య. 1, ఆ. 377: చూ, బాణము. 1; వా. 4. తూఁకెతూఁచురాళ్ళు: రూ-కట్టె: చూ, రత్నములు. 1-గఎ-(గఅ).

కట్టు, దే. వి 1. చోటు, కా శే. 6, ఆ, 262 (ఇట్లు చనుకట్టులోనగువి : చూ, స్థానము. 1; 2. తొట్టికట్టు: చూ, ముంగిలి. 2; 3 గింజపట్టని వడ్లు: చూ, ధాన్యము; 4. గింజ పట్టని వడ్లరాసి. ఆము. 4, ఆ. 13: చూ, ధాన్యము; 5. కట్టుచారు, చూ, యూషము; 6. కట్టనము: చూ, బంధము. 1; 7. బట్టకట్టుకొనుట. 8 కట్టుపాటు: చూ, బంధము. 1; 9. కదలమెదలగూడని కట్టు: చూ, హతము; 10 గడువు. య. 3, ఆ. 101: చూ, మితి; 11. పద్యముల అంత్యాక్షరము లంకుకొనుచు పద్యములను చదువుట. ఆ. క్రి. 12. (ఆవులోనగునది) గర్భము ధరించు; 13 కట్టఁబడినదగు. మార్క. 2. ఆ. 34. (అంచెలు గట్టు, అంటలుగట్టు, ఆట్టకట్టు, కరుకుకట్టు, కాలువలుకట్టు, గొలుసుకట్టు ఇత్యాదులందిలి అగు ధ్వ్యర్థకమగు): చూ, సంధించు; 14. కట్టువేయు: చూ, బంధించు; 15. ఆరోపించు. విజ్ఞా. ఆచా. కాం. 108: చూ, పొదవెట్టు; 16 నేకఱించు. భార, ఆది. 5, ఆ. 58: చూ, సంగ్రహించు; 17. తయారుచేయు: చూ, విరచించు; 18. బట్టకట్టుకొను. నిర్వ 1, ఆ. 38; 19. (చదరంగమునందు) ఆటనుకట్టు. "తోసిరాజు అటకట్టు."; 20. గట్టిపడు. "పప్పు ముద్దకట్టు"; 21. ఒకదానితో నింకొకటి అంటతీయు. "పందిరిరాటలకు వెదుళ్ళుకట్టు"; 22 అలుమగలను కలుపు. "భార్యాభర్తలకట్టు ఇప్పటికి కుదిరినది."; 23 మాటలపొందు "వాక్యములకట్టు సరసముగానున్నది." ఇత్యాది.

కట్టుఁగంబము, ద్వ. వి (కట్టు + కంబము) ఏనుఁగు లోనగు వానిఁ గట్టునట్టి కంబము.
హరి. పూ 9, ఆ. 50; స్వా. 4, ఆ. 27: చూ, స్తంభము. 1-ళ. (1-ఎ).

కట్టుఁగొంగు, ద్వ. వి. (కట్టు + కొంగు) కోకయొక్క కట్టుకొను చెఱఁగు: చూ, చెంగు.

కట్టుఁగొమ్మ, ద్వ. వి (కట్టు + కొమ్మ). అడ్డకట్ట: చూ, నేతువు. 1.

కట్టుఁగొయ్య, ద్వ. వి. (కట్టు + కొయ్య) నాఁగటిదుంప వెనుక నిలిపినకొయ్య: చూ, మేఁడితోక.

కట్టుఁగొట్టు, ద్వ. వి.—వై.—

కట్టుఁగోక, ద్వ. వి. (కట్టు + కోక) అధోవస్త్రకము, కట్టుబట్ట: చూ, వస్త్రము. 1-ఆ

కట్టుక, దే. వి. 1. గర్భస్రావము, రూ-కట్టుగ. కడుపులోని పిండాదులు బయటికి వచ్చుట. (కాఁబోటు): చూ, ప్రసవము. 6; 2. పసుగర్భస్రావము. రూ-కట్టుగ: చూ, ప్రసవము. 6

కట్టుకావలి, ద్వ వి. కప్పడు నొసంగువాఁడు: అరిగాఁపు.

కట్టుకాసులపేరు, వా. వి. మెడనుధరించు కాసులదండ: చూ, భూషణము. 2.

కట్టుగ, దే. వి. చూ, రూ-కట్టుక.

కట్టుగడ, దే వినా. (చేర్చిపెట్టిన) ధాన్యము: చూ, ధాన్యము.

కట్టుగొట్టు, దే. వి. (కట్టు + కొట్టు) మేథి, పసులుగట్టుటకు కళ్ళమునఁబాతిన గుంజ: చూ, స్తంభము. 1-గం.

కట్టుచారు, ద్వ. వి. చారు: చూ, యూషము.

కట్టుట, దే. వి. కట్టు: చూ, బంధము. 1.
కట్టుదిట్టము, దే. వి: చూ, కట్టుపాటు. 1. (వా)
కట్టుదొన, ద్వ. వి కోనేఱు. పుష్కరిణి. చంద్రా. 5, ఆ 147: చూ, సరస్సు. 1-ళ.
కట్టుపకాని, ద్వ. వి. పోటుమగఁడు: చూ, హంపీరుఁడు. 2.
కట్టుపకాసు, దే. విణ అచలుఁడు: చూ, స్థిరుఁడు.
కట్టుపడు, ద్వ. అ. క్రి: చూ, బద్ధమగు.
కట్టుపాటు, ద్వ. వి. 1. కట్టుపడుట, కట్టుదిట్టము, కటుళ్ళు; 2 కట్టు: చూ, బంధము. 1.
కట్టుపాటుచేయు, ద్వ. వి. ఆజ్ఞాపించు, నేమించు: చూ, నెఱవిచ్చు.
కట్టుబండి, ద్వ. వి. (సకలపరికరసహితమైన) బండి, వి, పు. 7, ఆ. 120: చూ, శకటము. 1.
కట్టుబట్ట, వా. వి. మొలనుచుట్టిన బట్ట. చూ, వస్త్రము. 1-ఎ.
కట్టుబడి, ద్వ. వి. బంటునకిచ్చెడు మాన్యము. చంద్రా. 4, ఆ. 84: చూ, మాన్యము. 1.
కట్టుమట్టు, దే. వి. 1. పసులనుగట్టుచోటు. (కట్టుముట్టని వాడుక.): చూ, స్థానము. 1: 2. ఉండుచోటు. చూ, స్థానము. 1; 3. ఏర్పాటు. రామా. 5, ఆ. 325: చూ, నిజము 2.
కట్టుమామిడి, ద్వ. వి. చిలుకలులోనగునవి కొఱుకకుండ పండ్లు మూసి, కట్టఁబడిన మామిడి*: చూ, మామిడి.
కట్టుమ్రానము, ద్వ. వి. తెప్ప: చూ, హోడము.
కట్టులేనివాఁడు, ద్వ. వి. నియమము లేనివాఁడు: ఉద్దాముఁడు.
కట్టువ, దే. వి. వృతి. అచ్చ. సుం, కాం. 95: చూ, ప్రాచీనము. 1.
కట్టువర్గము, మి. వి. ధరించు వస్త్రాదికము. (వా)
కట్టుళ్ళు, వా. వి. బ: చూ, కట్టుపాటు. 1. (బందెకానా అని కొందఱు).
కట్టె, వై. వి. = కాష్ఠ: చూ, రూ-కట్టియ.
కట్టెఁగుఱ్ఱము, ద్వ. వి. ఓంబాయి. చూ, బాలక్రీడ.
కట్టెచీమ, ద్వ. వి. పెద్దనల్లచీమ: చూ, పిపీలిక.
కట్టెదడ. దే. వి. (ఎడనెడకట్లుగలది) కట్లపాము: చూ, సర్పము. 1-ళ. (ళఎ).
కట్టెపాఁపర, ద్వ. వి. ఒకానొకచెట్టు*: చూ, వృక్షము.
కట్టెర, దే. వి. పుట్టె: చూ, శల్యము. 1-ఎ.
కట్టెవిఱుపుమాట, ద్వ. వి. అతివాదము: చూ, పరుషము. 2.
కట్టెము. దే. వి. రూ-కట్టనము. కానుక. హరి. పూ. 9, ఆ. 16: చూ, లంచము.
కట్పరము, సం. వి. అ వుం. ముద్దపప్పు: చూ, సూపము.
కట్ఫల, సం. వి. అ. స్త్రీ. పాఁపరఱుమ*: శ్రీపర్ణి: చూ, సర్వతోభద్ర. 1.ఓ.
కట్ఫలము, సం. వి. అ. పుం: వినగుమ్ముడు*: చూ, సర్వతోభద్ర. 1.ఙ.
కట్యాశ్లిష్టకము, సం. వి. అ. న. ఒకరకము కౌఁగిలింత: చూ, సంశ్లేషము.
కట్ల, వై. వి. 1. = ఖట్వా. రూ-కట్లియ. ఎఱచివిడుక*;చూ, శంకిని; 2. మంచపుదోలి: చూ, పాలకి. (రూ-కట్లి-కట్టీ-కట్లె-కట్లమంచము.)
కట్లంక, దే. వి. వరుసడ్డలపైనుంచెడి. యొంటిగడ్డ: చూ, వస్త్రము. 1-ఈ.
కట్లగుదియ, ద్వ. వి. ముసుండి: చూ, బాణము. 1-గఈ.(గ).
కట్లజెట్టి. ద్వ వి. కట్లుగల పెద్దజెట్టి: చూ, సర్పము. 1-ళ (ళఎ.)
కట్లదండ, ద్వ. వి. ఎడనెడ బంగారుకట్లుగ్రుచ్చిన నల్లపూసల సరము: చూ, భూషణము. 2-ఒ. (ఇ)
కట్లపాము, ద్వ. వి. కట్లజెట్టి: చూ, సర్పము 1-ళ. (ళఎ)
కట్లపురుగు,—పై —(రూ-కట్టెడ.)
కట్లబల్ల, ద్వ. వి. (కట్లు+బల్ల) కత్తెరకాళ్ళ మదుపుబల్ల: చూ, సింహాసనము. 1-ఒ.
కట్లమంచము, ద్వ వి. మంచపుదోలి: చూ, సవారి.
కట్లమారి, ద్వ. విణ. కట్లుగలది. చంద్రా. 4, ఆ 127.
కట్లసంచి, దే. వి. (కట్లు+సంచి) చుట్టు అఱలేచ్చఱచి కట్టిన నిడుపాటిగుండుసంచి: చూ, సంచి.
కట్లి, వై. వి. 1. = ఖట్వా. రూ-కట్లె. ఎఱచి విడుక*: చూ, శంకిని; 2. కట్లమంచము: చూ, పాలకి; 3. బంగారు. తూనికగుండు: చూ, పడికట్టు.
కట్లె, వై. వి. 1-2-3-పై..; 4. కట్లెకోఁగె*: చూ, పర్యంక పాళిక.
కట్వ, సం. వి. అ. స్త్రీ. కటుకరోహిణి*: చూ, శకులాదని.
కట్వంగము, సం. వి. అ. పుం. 1. దుండిగము*: చూ, శోణకము.
కట్వరము, సం. వి. అ. న. 1. నవనీతము: చూ, వెన్న; 2. కూర: చూ, వ్యంజనము. 1; 3. తక్రము: చూ, మజ్జిగ.
కట్వామ్లిక, సం వి. అ. స్త్రీ. జిమ్మి: చూ, శమి.
కట్వి, సం. వి. ఈ. 1. కటుకరోహిణి*: చూ, శకులాదని; 2. ఒకరకముతీఁగె*: చూ, లత. 1.
కఠకాలాపుఁడు, సం. వి. అ. పుం. కఠమహర్షిచేఁ అధ్యయనము చేయఁబడిన కాఠకమను శాఖను చదువువాఁడు: కఠుఁడు.
కఠకుఁడు. సం. వి. అ. పుం. కఠమహర్షి: చూ, సన్యాసి. 1.
కఠమర్దుఁడు, సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.
కఠము, సం. వి. అ. న. 1. కళ్ళి: చూ, వేత్రము. 1. పుం, 2. కూఁత: చూ, స్వరము. 2-ళఒ. (గఎ); 3. = కడాఁ, బంగారు: చూ, లోహము. 1; 4. వాఁత్రీ ముఖకమలము.
కఠరము, సం. విణ. గట్టి: చూ, బెడిదము.
కఠలము, సం. విణ.—పై.—
కఠవల్లి, సం. వి. ఈ. స్త్రీ. చూ, ఉపనిషత్తులు.
కఠారము, సం. వి. అ. వుం. 1. కత్తి; భీ. 1, ఆ. 82: రా. ఆర. 1, ఆ. 155 : చూ, రిష్టి. 2; 2. బాఁకు; వీర. 4, ఆ, 81; రా. యు, కాం. 1752: చూ, బాణము. 1.
కఠారి, వై. వి. = కఠార.—పై.—(పురు. క.)
కఠాలుపు, సం. వి. ఉ. పుం. = కటారి—పై.—
కఠాహకము, సం. వి. అ. పుం. కూకుయగుండంగి: చూ, దాత్యూహ .
కఠి, సం, వి. ఈ. స్త్రీ. చిఱుతేఁకు*: చూ, బారంగి.
కఠింజరము, సం. వి. అ. పుం. వల్లగగ్గెర*: చూ, పర్ణాసము.
కఠిగ్లౌడువు, సం. వి. అ. పుం. లతనము: వెల్లుల్లి.

కఠిన, సం. వి. ఆ. స్త్రీ. 1. ఉంట: చూ, గోళము; 2. గుడము: చూ, బెల్లము. 1.

కఠినదండనము, ఆం. చూ, సప్తవ్యసనములు.

కఠినఫలము. వా. వి అవి. దీర్ఘకఠినఫలము. (కొబ్బరిపండు లోనగునవి.)

కఠినపృష్ఠకము, సం. వి. ఆ. పుం. కచ్ఛపము: చూ, తాఁబేలు.

కఠినము, సం. వి. అ. న. 1. వంటకుండ: చూ, భాండము. 3-ఆ; విణ. 2. గట్టి: చూ, బెడిదము; 3. పరుసఁదనము: చూ, పరుషము. 2-ఎ.

కఠిని, సం. వి. ఈ. స్త్రీ. 1. = కడ్డి. పలకమీఁద వ్రాయుపుల్ల: చూ, బలపము; 2. చిత్తరువు వ్రాసెడు తూలిక: చూ, లేఖిని.

కఠినిక, సం. వి. ఆ. స్త్రీ. జేసురుజాయి: చూ, రత్నములు. 1-ఎ-ఎ-(ఎ).

కఠినుఁడు, సం. విణ. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

కఠినులు, సం. విణ. బ. కఠినాత్ములు: చూ, నిర్దయులు.

కఠినోక్తి, సం. వి. ఇ. స్త్రీ. అతివాదము: చూ, పరుషము. 2-ఎ.

కఠిల్ల, సం. వి. ఆ. స్త్రీ ఎట్టగలజేరు*: చూ, వర్షకేతువు.

కఠిల్లము. సం. వి. అ. పుం. 1. కారవేల్లము*. కాఁకర: చూ, సుషవి. 1; 2 గలిజేరు*: చూ, వర్షకేతువు; 3. తొఁటసి*: చూ, హరిప్రియ. 3.

కఠిల్లము, —పై.—

కఠిల్లు, దే. వి. హతియందగు ధ్వన్యనుకరణము. స్వా. 4 ఆ: 37: చూ, హూ హూ.

కఠుఁడు, సం. వి అ. పుం: చూ, క్రూరకాలాపుఁడు.

కఠేరుఁడు, సం. విణ. = కొంటిక. మిక్కిలి పిసినిగొట్టు: చూ, లోభి.

కఠేరువు, సం. వి. ఉ. పుం. చామరపుగాలి: చూ, వాయువు 1-ఐం.

కఠోరము, సం. విణ. గట్టి: చూ, బెడిదము.

కఠోరుఁడు, సం. విణ. పాపాలమున్దఁ: చూ, వ్యాధుఁడు. 2.

కఠోలము, సం. విణ: చూ, రూ-కఠోరము.

కఠోలుఁడు, సం. విణ: చూ, కఠోరుఁడు.

కడ, వై. వి 1. = కాష్ఠా. దిక్కు. అచ్చ. అయో, కాం. 12: చూ, హరిత్తు; 2 తావు: చూ, స్థానము. 1; 3. దవ్వు, దూరము. కళా. 4, ఆ. 93: చూ, విప్రకృష్టము; 4. దగ్గఱ: చూ, సమీపము; 5. వైపు. కళా. 7, ఆ. 72: చూ, పార్శ్వము. 2; 6. చివర. భార. భీష్మ. 1, ఆ. 21: చూ, సుద. 2; 7. చావు: చూ, సావు; వై. విణ. 8. తక్కువైనది. భార. శాంతి. 1, ఆ. 231: చూ, హీనము. 1.

కడంక, దే. వి. 1. ఉద్రేకము, ఏపు: చూ, విజృంభణము; 2. చేవ, ధైర్యము: చూ, స్థైర్యము; 3. రూ-కడఁక. ఆయితము: చూ, యత్నము; 4. తెంపు: చూ, సాహసము.

కడంగము, సం. వి. అ. పుం. ఒకవిధమగు సారాయి: చూ, సుర. 1-ఎఅ.

కడఁగరము, సం. వి. అ పుం. 1. రూ-కటంగరము. పొల్లు: చూ, ధాన్యము; 2. పొల్లుకసవు: చూ, తృణము. 1.

కడంగరీయము, సం. వి. అ. పుం. పొల్లుకసవుమేసెడి ఎద్దు: చూ, వృషభము. 1.

కడంజో. దే. వి. గోకర్ణమృగము: చూ, గోకర్ణము.

కడంతి, దే. వి. ఒంటెపిల్ల. ఆం. భా. ద్వి. వీం. 85: చూ, లొట్టిపిట్ట. (రూ-కడఁతి.)

కడంబము, సం. వి. అ. పుం. 1. కలంబము: చూ, కూరనార; 2. అమ్మ: చూ, బాణము. 1.

కడంబి, సం. వి. ఈ స్త్రీ. బచ్చలికూర*: చూ, బచ్చలి.

కడఁక, దే. వి. ఆయితము. విక్ర. 3, ఆ. 76: చూ, యత్నము. (రూ-కడంక-కణఁక-కదలిక-కదలి).

కడఁగు, దే. అ. క్రి. రూ-కణఁగు. పూను. ఉ, హరి. ర్, ఆ. 179: చూ, యత్నించు.

కడఁజో, దే. వి: చూ, రూ-కడంజు. (రూ-కణఁజు-కణుజు-కడితి-కణితి.)

కడత, దే. వి. రూ-కణత. కంటకడ ప్రక్కచోటు, శిరఃపార్శ్వము. ఆం. భా. ద్వి. మ. 144: చూ, పార్శ్వము. 2.

కడతి, దే. వి. 1.(తద్భవమని పురుషోత్తమకవీయము = కణ) గంధర్వమృగము. ఆం. భా. ద్వి. సీం. 85; శుక. 1, ఆ. 182: చూ, లొట్టిపిట్ట. (ఒంటెపిల్ల అనుట యుక్తము.); వై. వి. 2. = గ్రన్థి. కంతి: చూ, దద్రువు.

కడఁబడు, ద్వ. అ. క్రి. (కడమ + పడు) ఱియించు, తగ్గు. పంచ. వేం. 1, ఆ. 176: చూ, క్రుక్కు. 9.

కడక, దే. వి: చూ, కడత.

కడకంటిచూపు. దే స. క్రి. 1. కటాక్షించు: చూ, చూపు: 2. (ప్రేమతోఁగూడిన) తుట్టతుదచూపు; అవసానికాలమందలి చూపు; క్రియాంతమందలి చూపు; కడసారి చూపు. (వా.)

కడకన్ను. ద్వ. వి కటాక్షము: చూ, లోచనము. 1-ఎ; చూ, హస్తి. 1-ఒ-(7). (రూ-కడగన్ను-క్రేగన్ను.)

కడకము, సం. వి. అ. న. ఒకానొక ఉప్పు: చూ, లవణము. 1.

కడకు, దే. వి. కడిమి*: చూ, నీపము. (రూ-కడప-కడిమ-కడిమి-కడ్మి.)

కడకుఁబోవు, ద్వ. అ. క్రి. (కడకుఁ + పోవు) కొంగుమాయు: చూ, సమర్థుడు.

కడకేక, దే. వి. మరణసమయమున వేయుకేక: చూ, స్వరము. 2-ళఒ-(౨౦).

కడకొవి, దే. వి. కాఁగా మిగిలినకట్టె. భార. ఉద్యో. 2, ఆ. 275: హరిశ్చ. 2, భా. 2056: కొఱకచ్చు: చూ, వహ్ని. 1-౨౪.

కడగంటఁజూచుట, జా. కటాక్షదృష్టి, దయతోఁగూడిన చూపు. "విడువాలం గడగంటఁ జూచుమనుచుఁ." (పారిజాతాపహరణము.)

కడగండ్లమారి, దే. విణ. ఆపదలు పొందుటయే స్వభావముగా గలవాఁడు: అగచాట్లపోతు, అగచాట్లమారి, రూ-ఎసాట్లమారి; (సం. వ.):— ఆపన్నుఁడు, ఆపన్నుఁడు, కష్టశీలుఁడు, కిష్టాత్ముఁడు.

కడగండ్లు, దే. వి. బ. (కడ + కండ్లు) కష్టము, ఇబ్బంది: చూ, శోకము. 2.

కడగట్టు, ద్వ. వ. క్రి. (కడ + కట్టు) ఏర్పఱచు, హరి. పూ. 8, ఆ. 139; వి. శకుం. 2, ఆ. 157: చూ, సృజించు.

కడగన్ను, ద్వ. వి: చూ, రూ-కడకన్ను.

కడగొట్టు, ద్వ. అ. క్రి. (కడ + కొట్టు). 1. చచ్చు. సా. 1, ఆ. 107: చూ, మరణించు; విణ. 2. కడపటిది. "కడగొట్టు కొడుకు-కడగొట్టు చెల్లెలు.": చూ, వెరసి. 2.

కడచను, ద్వ. అ. క్రి. 1. చచ్చు. భార. శల్య. 1, ఆ. 9: చూ, మరణించు, 2 మచ్చమాయు, భార. అను. 1, ఆ. 19: చూ, నశించు; 3. ముగియు. భార. ఆది. 2, ఆ. 210: చూ, సరిపోవు. 3; స. క్రి. 4. దాటు. రా. కిష్కిం, కాం. 771: చూ, తరించు.

కడచు, దే. అ క్రి. 1. చచ్చు. రా. కిష్కిం, కాం. 703: చూ, మరణించు; 2. కడవఁబడు. చూ, గతించు; 3. మచ్చ మాయు: చూ, నశించు, 4. అతిక్రమించు. మార్క. 2, ఆ 13: చూ, దాటు. 6; 5. అధికమగు. భో. 6, ఆ. 24: చూ, హెచ్చు. 3; స. క్రి. 6. దాటు. రామా. 5, ఆ. 28: చూ, తరించు.

కడచుక్క, ద్వ. వి. రేవతీనక్షత్రము: చూ. నక్షత్రము. 1.

కడజాతివాఁడు, దే, వి. చండాలుఁడు, బ్రాహ్మణస్త్రీ శూద్రులకుం బుట్టినవాఁడు: చూ, మాల. (1).

కడతెగు, ద్వ. అ. క్రి ముగియు: చూ, సరిపోవు. 3.

కడతేఱు, ద్వ. అ. క్రి. 1. చచ్చు. (రూ-కడగొట్టు-కడచను-కడచు.) అచ్చ. రా. సుం, కాం. 123: చూ, మరణించు; 2. తీఱు. భో. 3, ఆ. 249: చూ, నశించు; 3. సమాప్తమగు, ముగియు. భార. కాం. 6, ఆ. 126: చూ, సరిపోవు. 3; 4. కడచు. ఆం, భా. తృ. కాం. 94: చూ, గతించు.

కడత్రము, సం. వి. అ. న. 1. ఒకరకము పాత్రము: చూ, పాత్రము. 6; 2. పెండ్లాము. రూ-కళత్రము: చూ, భార్య.

కడదెసంగాచెడినా, దే. వి. ఈశానదిక్పతి, ముక్కంటి. ఆం. పదా. సుర. 37: చూ, శివుఁడు.

కడప, దే. వి. 1. రూ-గడప: చూ. దేహళి (ఇల్లు పరుషాదిగా కొందఱు); వై. వి. 2. = కడందిము. చూ, పీనుము; (రూ-కడిమి.)

కడపట, దే. వి. అగ్రము: చూ, సుద. 2.

కడపటిమల, దే. వి. చక్రవాళపర్వతము: చూ, పర్వతము.

కడపల, వై. వి. తుద. భీ. 6, ఆ. 75; పర్వ. 8, ఆ. 73: చూ, సుద. 2. (రూ-కడ.)

కడపు, దే. ప్రే. 1. ఇయ్యకపొమ్మను. భో. 3, ఆ. 137; భార. ఆర. 5, ఆ. 13; 2. చంపు. హరిశ్చ. 5. ఆ. 112: చూ, మరణించు; 3. బండ్లు పనులు లోనగు వానిని నడపించు. ఉ, హరి. 4, ఆ. 214: చూ, వెలుచు; 4. వదలు. భార. ఉద్యో. 4, ఆ. 70; భార. స్త్రీ. 1, ఆ. 25: చూ, విసర్జించు.

కడపుఁజేయి, దే. వి. (కడపు + చేయి) అరిత్రము, చుక్కాని. పా. 1, ఆ. 24: చూ, పీలి. 2.

కడమ, దే. వి. 1. కొఱత. హరి. ఉ. 3, ఆ. 168: చూ, వెలితి. 2; 2. అన్యము: చూ, పరాయి; 3. ఎగులు. పర. 4, ఆ. 140: చూ, శేషము. 1.

కడమపడు, ద్వ. అ. క్రి. కొఱతపడు: చూ, లోపించు (రూ-కీడుపడు-కీడ్పడు.)

కడముంత, ద్వ. వి. కొయ్యవంటి చిన్న మట్టిపాత్రము, రూ-కడుముంత: చూ, భాండము. 3-ఉ

కడమట్టు, ద్వ. అ. క్రి. 1. ముగియు. కాళ 3, ఆ. 130: చూ, సరిపోవు. 3: 2, సమకూరు. పాండు. 1. ఆ. 208: చూ, సిద్ధించు.

కడయొత్తు, ద్వ. వి. (కడ + ఒత్తు) గృహవిశేషముయొక్క చుట్టుగోడయందలి కంఒముల మీఁదిమూలము; తుల: చూ, దూలము.

కడరాసి, ద్వ. వి. మీనరాశి, చేపరాసి: చూ, రాశి.

కడలి, దే వి. సంద్రము: చూ, సముద్రము.

కడలికానుపు, దే. వి. ఈవులక్రమాను: చూ, వేఁపుఁజెట్టు.

కడలికూఁతురు, దే. వి. అబ్జ, లచ్చి: చూ, లక్ష్మి.

కడలిబత్తిలికదునేదాకి, దే వి. సముద్రము తూనీరముగాఁ గలవాఁడు, ముక్కంటి. ఆం. పదా. సుర. 10: చూ, శివుఁడు.

కడలిమీఁగడముద్ద, దే. వి. చందమామ: చూ, చంద్రుఁడు.

కడలియల్లుఁడు, ద్వ. వి. వెన్నుఁడు. సాంబ. దేవ. 4: చూ, విష్ణువు. 1.

కడలిరాతత్తడి, దే. వి నక్రము. మొసలి. ఆం. పదా. ఆచర. 46: చూ, మత్స్యము. 1.

కడలిఱేఁడు, దే. వి. పీటిరాయఁడు: చూ, వరుణుఁడు. 1.

కడలివెన్న, ద్వ. వి. చందురుఁడు. అచ్చ. రా. యు, కాం. 64: చూ, చందురుఁడు.

కడలివేఁది, దే. వి. మిన్నేఱు: చూ, నది.

కడలు, దే. వి. 1. అల. హరి, పూ. 9, ఆ 153: చూ, వీచి. 1; 2. పెద్దఅల: చూ, వీచి. 1. (రూ-కరండము-కర-కరము-కరడము.)

కడలుకొను, దే అ. క్రి. 1. రూ-కడలొక్కను. అతిశయించు: చూ, ముమ్మరించు; 2. రూ-కడలొక్కను. మిక్కిలి సంతోషించు, ఉప్పొంగు. భార. ఉద్యో. 3, ఆ. 412: చూ, పంతోషించు; 3. రూ-కడలొక్కను. క్రమ్ము: చూ, వ్యాపించు.

కడలొత్తు, ద్వ. అ. క్రి. (కడలు + ఒత్తు) కమ్ము. హరి. పూ. 8, ఆ. 168: చూ, వ్యాపించు.

కడలొక్కను, దే. అ. క్రి: చూ, రూ-కడలుకొను. (వ్యాపించు.—భార. ఉద్యో. 2, ఆ. 110.)

కడవ, వై. వి. 1. = కటాహము. పెద్దకుండ: చూ, భాండము 3; 2. = కటాహము-ఘటి. బిచ్చగాని పాత్ర: చూ, పాత్రము. 6. (రూ-కడువ.)

కడవఁబడు, ద్వ. అ. క్రి. (కడవఁ + పడు) కడతేరు. భార. ఆది. 2, ఆ. 222. (స్వార్థమున పడు: చూ, గతించు.

కడవతీటు. ద్వ. వి. రూ-కడువతీటు, తుడుము, మద్దువు: చూ: పీణ. 1-౪౫. (౧).

కడవరాసి. ద్వ. వి. కుంభరాశి: చూ, రాశి. 2.

కడవసము, దే. వి. చర్మము. భార. ఆది, 7, ఆ. 227: చూ, తోలు. 1.

కడవాఁడు, ద్వ. విణ. 1. అన్యుఁడు: చూ, పరాయివాఁడు; 2. అనుజాఁడు. పా. 5, అ. 4: చూ, సహోదరుఁడు.

కడివెళ్ళ ద్వ. క్రి. విణ. ఆమూలము: చూ, మూలమట్టు.

కడివెళ్ళు, ద్వ. అ. క్రి. 1. ముగియు: చూ, సరిపోవు. 3; న. క్రి. 2. దాఁటు. ప్రభా. 3, అ. 124: చూ, తరించు.

కడసరము, దే. వి. ఒకానొకదేగ. రసి. 1, అ. 115: చూ, శ్యేనము.

కడసాఁచూపు, వా. వి. మరణకాలమున చూచెడిచూపు.

కడాని, దే. వి. మేలిమి: చూ, లోహము. 1. (తత్ప-కథ-పురుషోత్తమకవీయము.)

కడారము, సం. వి. అ. పుం. 1. గోరోజనమువంటి రంగు: చూ, వర్ణము. 6-ళ-(౫); విణ. 2. గోరోజనమువంటి రంగుగలది: చూ, వర్ణము, 6-ళ-(౫); పుం. 3. ఏనుఁగు కపోలమదము: చూ, మదము. 1.

కడాసము, దే. వి: చూ, రూ-కదవసము; ఆం. భా. ద్వి. ప్ర. 177.

కడి, దే. వి. 1. పని. ఆము. 2, అ. 19: చూ, వాసన. 1; 2. కబళము, ముద్ద: చూ, సాపాటు; 3 అధముఁడు: చూ, హీనుఁడు; 4. గాయము: చూ, నరుకు; 5: చూ, పేడముద్ద; పేడకడి. (వా).

కడిఁడి, దే. వి. 1. ఆపద. పంచ. నా. 1. అ. 385: చూ, విపత్తు; వై. వి. 2. = కఠినము. కష్టము: చూ, దుఃఖము; 3 బీరము. (రూ-కడిమి-కడ్మి-కడుదు.) ఆం. భా. ద్వి. ఉ. 221: చూ, శౌర్యము; విణ. 4 క్రొవ్వినది: చూ, స్థూలము. 2; 5 అధికము. భార. ఆర. 3, అ. 235: చూ, హేరాళము; 6. అళక్యము. భార. ఆర. 6, అ. 111: చూ, లావు. 7; 7. అందరానిది: చూ, వెక్కసము. 3; 8. కఠినము. కళా. 7, అ. 130: చూ, బెడిదము.

కడిఁదండలు, ద్వ వి. బ. ఖండఖండములు, ముక్కముక్కలు. భార. విరా. 5, అ. 151: చూ, శకలము. 4.

కడిగొను, దే. అ క్రి. (కడి + కొను) కఱచు. భాగ. 8, పక్కం. 246: చూ, క్రింగు.

కడితము, వై. వి. = ఘట్టితము, కవిలెట్ట. ఘట్టించిన నీల పటపు లెక్కపొత్తము. పాండు. 5, అ. 78: చూ, పుస్తకము.

కడితి, దే. వి. రూ-కణితి; స్వా. 4, అ. 37: చూ, గోకర్ణము.

కడితులము, సం. వి. అ. పుం. కత్తి: చూ, ఋష్టి 2.

కడిదఱఁగు, దే. వి. చుట్టువాలు, చక్రాయుధము. ఆంధ్ర. పదా. మర. 16: చూ, బాణము. 1-30.

కడిమి, దే వి. 1, అతిశయము. రూ-కడ్మి. ఉ, రా. 5, అ. 181; వసు. 3, అ. 185: చూ, హెచ్చు. 2; 2. రూ-కడ్మి. అధిక్యము. య. 2, అ. 122: చూ, హెచ్చు. 2;) 3. రూ-కడ్మి. పరాక్రమము. అచ్చ. యు, కాం. 489: చూ, శౌర్యము. 1; వై. వి. 4. = కదంబ*: చూ, నీపము (దీని భేదములు.—నీరుకడమి, బట్టకడిమి.)

కడిఁగి, దే. విణ. పచ్చికగలది (నేల) రా. ఆర. 2, అ. 376: చూ, భూమి. 1-ఐ.

కడియపుటట్టు, ద్వ. వి. (కడియము + అట్టు) ఒకానొక భక్ష్యము: కళా. 7, అ. 81: చూ, భక్ష్యము.

కడియము, వై. వి. 1 = కటకము. ఒకానొపహస్తభూష. రూ-కడెము: చూ, భూషణము. 2; దే. వి. 3. వరికుప్ప నూర్పు చేయుచు గడ్డిచలిపుచు చుట్టునువేయుగడ్డివామి: రూ-కడెము.

కడిల, వై. వి = ఉట్టా. (రూ-కడిలము-కొట్ల-కట్టియ.) ఎఱచి పిడుకి*: చూ, శంకివి.

కడిలము, వై. వి. = ఉట్టా.—వై.—

కడివోవు, దే. అ. క్రి. (కడి + పోవు) చెడు. ఉ, హరి. 5, అ. 202: హరిశ్చ. 1, అ. 2414: చూ, నశించు.

కడివెల, దే. వి. ఒకానొక చేఁప: చూ, మత్స్యము. 1.

కడు, దే. ద్ర. అత్యంతము. (వృత్తియందు అచ్చుపరమగుచో దకారమునకు టకారద్వయ మాదేశంబగు. ఉ —కట్టనిఁగు, కట్టనువు, కట్టలుక, కట్టాణి, కట్టాయితము, కట్టావి, కిట్టెండ, కిట్టెడురు, కిట్టెఱ్ఱి మొ.) చూ, మటిమటి.

కడుఁదురీఁగ, వై. వి. = గంధోలి. రూ - కడుఁదురు: చూ, మక్షిక. 1-ఎ.

కడుఁదురు, వై వి. = గంధోలి.—వై.—భార. ద్రోణ. 1, అ. 258.

కడుకొను, దే. అ. క్రి. 1. అతిశయించు: చూ, ముమ్మరించు; 2. ఉత్సహించు. భార. ఆది. 6, అ. 302: చూ, యత్నించు.

కడుగు, దే. వి. 1. కుడితి. (రూ-కడ్డు-కడువు, కఱఁగు.): చూ, ఋక్తము. 1-ఁ; 2. రూ-కడ్డు. సోదన: చూ. శోధనము; అ. క్రి. 3. రూ-కడువు-కడ్డు, తొడయు: చూ, ప్రవేశించు.

కడుగుచారు, దే. వి. కడుగుతోకాఁచినచారు. (ఇందు బచ్చలి ఆకు, తోఁటఆకు, నెల్లిఆకు లోనగునవి వేయుదురు.): చూ, లచ్చించారు. (చూ, యూషము.)

కడుగుట, దే. వి. క్షాళనము: చూ, ప్రక్షాళనము.

కడుజు, దే. వి. ఒకానొక దేగ: చూ, శ్యేనము. (రూ-కఱుజు.)

కడుదు, దే. వి. బీరము: చూ, శౌర్యము.

కడువు, వై. వి. 1. = గర్భః. ఱుల్లశోణితపిండము. రూ-కడ్పు-కరువ: చూ, భ్రూణము 1; 2. = గర్భః. కుక్షి. రూ- డ్పు: చూ, భ్రూణము. 1. తా. 3. గర్భకుహరము; అం. 4: చూ, స్త్రీలక్షణాంగములఁ: చూ, కళలుండు స్థలములు.

కడుపుగక్కుటీతి, జా. తొందఅపాటు. "తడవులఁబట్టి యేము పతతఁబును బోదుము వానివీటికిం, గడుమలిచాలమిం గడువు కక్కుటీతి మ్మరనాథ." ప్రభావతీ ప్రద్యుమ్నము.

కడుపుబ్బు, ద్వ. వి. 1. అజీర్తి: చూ, రోగము. 1; 2 ఓరువలేఁతనము: చూ, నూడు. 1.

కడుపుమంట, ద్వ. వి. ఈర్ష్య: చూ, నూడు. 1.

కడుపూఁద, ద్వ. వి. (కడుపు + ఊఁద) 1. —వై.—; 2. బిలమలములు కట్టి కడుపుబ్బరించెడి పశురోగము. హరి. పూ 6, అ. 46: చూ, పశురోగము.

కడుపేడు, దే. వి (కడుఁ + పేడు) మేదరవాఁడు కట్టుకఱ్ఱెడు సన్నని వెదురుపేము.

కడుముంత, ద్వ. వి: చూ, రూ-కదముంత.

కడువ, వై. వి. = కటాహ ఘటము: చూ, రూ-కడవ.
కడువతీటు, ద్వ. వి: చూ, రూ-కడవతీటు.
కడువరాని, ద్వ. వి. చూ, రూ-కడవరాని.
కడువు, దే అ. క్రి. రూ-కడుగు: చూ, ప్రక్షాళించు.
కడెము, వై. వి. దే వి: చూ, రూ-కడియము. (తత్ప-కటక-పురుషోత్తమకవీయము.) (రూ-కడ్యము)
కడేరాత్ర, వా. వి. ఆగుమని గట్టిగా చెప్పుట.
కడ్డు: చూ, రూ-కడుగు (ప్రక్షాళించు.— "అడుగులు కడ్డి" భార. అశ్వ. 4, ఆ. 223)
కడ్డాయము, దే. వి. నిర్బంధము: చూ, బలవంతము.
కడ్డి, వై. వి. 1. = ఖటికా. రూ-కడ్డీ: చూ, బలపము; 2. = ఖటికా. బంగారులోనగువాని కడ్డి, పాళము. రూ-కడ్డీ: చూ, శలాక.
కడ్డీ, వై. వి.—వై.—
కడ్డీగంధకము, మి. వి: చూ, అగరశిలాగంధకము.
కడ్పు, వై. వి. = గర్భమ్. చూ, రూ-కడుపు. హరి, పూ. 5, ఆ. 224.
కడ్మి, దే. వి: చూ, రూ-కడిమి. (పరాక్రమము.— రా. బాల, కాం. 494.) (తత్ప-కదంబ-పురుషోత్తమకవీయము.)
కణ, సం. వి. ఆ. స్త్రీ 1. కండరీగ: చూ, మక్షిక. 1-ఎ; 2. అజాజి*: జీలకఱ్ఱ: చూ, సుషవి. 2; 3. పిప్పలిమోడి*: చూ, పిప్పలి.
కణఁ, దే. విణ. రూ-కడఁక. ఆయతము. భాగ. 5, స్క-ం. 2, ఆ. 93: చూ, యత్నము.
కణఁకు, దే. వి. అగ్ని. పంచ. నా. 1. ఆ, 504: చూ, నిప్పు.
కణఁగు, దే. అ. క్రి. రూ-కడఁగు: చూ, యత్నించు.
కణఁజము, వై. వి. 1. = గ-జ. కుసూలము. ఉ, రా. 1, ఆ. 265. (ఇక్కడ కోట ఉల్లేఖింపఁబడియె.): చూ, పంట సా-: 2. ధాన్యముంచెడు పాత్రఅ. చంద్రా. 1, ఆ 25: చూ, పటసాల.
కణఁజు, దే. వి: చూ, రూ-కడఁజు.
కణఁత, దే. వి: చూ, రూ-కడఁత. (ప్రకృతి-కణ-పురుషోత్తమకవీయము.)
కణఁతి, దే. వి. 1. రూ-కడఁతి కాళ. 3, ఆ. 48: చూ, లొట్టిపిట్ట; వై. వి 2 = గ్రంథి, కంతి: చూ, దద్రువు.
కణకము, సం. వా వి. పెసపప్పుదులపిల్ల: చూ, శిరువు. 1-ఇ.
కణగుగ్గులువు, సం. వి. ఉ. పుం. గుగ్గులుప్రభేదము: చూ, గుగ్గులువు.
కణచీర, సం. వి. ఆ స్త్రీ. ఎఱ్ఱని మణిసిల: చూ, రత్నములు. 1-ఎ-(ఎఎ).
కణజిమూషకన్యాయము, న్యా. గాడిక్రింది పందికొక్కు గాది లోనే జీవించునట్లుపడ్డది.
కణజీరము, సం. వి. అ. న. సన్నజీలకఱ్ఱ*: చూ, జీలకఱ్ఱ.
కణజీరము, సం. వి. అ. పుం. 1. తెల్లజీలకఱ్ఱ*: చూ, సుషవి. 2-ఇ; 2. నల్లజీలకఱ్ఱ: చూ, సుషవి. 2-ఎ.
కణభక్షకము, సం. వి. అ. పుం: చూ, భారిటము.
కణమారిషము, సం. వి. అ. పుం. చిట్టి*: చూ, భండీరము.

కణము, సం. వి. అ. పుం. 1. అంప: చూ, బాణము. 1; 2. వరిపండు: చూ, ధాన్యము; 3. చిన్నకొలత: చూ, పరిమితి; 4. తండులకణము: చూ, మూక; 5. ధాన్యములోని భాగము: చూ, ధాన్యము; 6. నీటిబొట్టు: చూ, బొట్టు; 7. చంక: చూ, కక్షము 1; 8. కొంచెము; చూ, స్వల్పము; న. 9. = కడఁత, కంటిదవ్రక్కచోటు: చూ, పార్శ్వము. 2.
కణయము, సం. వి అ. పుం. 1. ఒకరకపు ఈఁచె. ఉ, హరి. 4, ఆ. 213. శరపరిశేషమందురు.): చూ, బాణము. 1-ంా.
కణలాభము, సం. వి. అ. పుం. అంభసాంక్రమము: చూ, పీళ్ళసుడి.
కణవెరము, దే. వి. ఒకరకము దేఁగ: చూ, శ్యేనము. (దేగ అని పురుషోత్తమకవీయము. రూ-కనివెరము-కడసరము-కడుజు-కణుజు-కరుజు.)
కణాటీనము, సం. వి. అ. పుం. మందపిచ్చుక: చూ, పిచ్చుక.
కణాటీరకము, సం. వి. అ. పుం.—వై.—
కణాతిగోడ, ద్వ. వి. రూ-కనాతిగోడ: చూ, ప్రాచీనము. 1.
కణాదుఁడు, సం. వి. అ. పుం. ఒకానొక ముని: చూ, ముని. 1.
కణాది, సం. వి. ఇ. పుం. తెల్లజీలకఱ్ఱ*: చూ, సుషవి. 2-ఇ.
కణాదిబొంగు, దే. వి. బొంగువెదురు: చూ, వెదురు.
కణి, సం. వి. ఇ. పుం. 1. లూతిత్తుడు: చూ, వస్తాగు; ఈ. స్త్రీ 2. అంకణపు స్త్రీల కుపయోగించెడు బండి: చూ, శకటము. 1.
కణీతి, వై. వి: చూ, రూ-కంతి: చూ, దద్రువు.
కణితి, దే. వి: చూ, రూ-కడితి. (రూ-కణీతి-కడఁతి-కంతి.) (ఆంధ్రపదపారిజాతము)
కణిక, సం. వి ఆ. స్త్రీ. 1. నీటిబొట్టు: చూ, బొట్టు; 2. గోధుమ లోపగువాని రవ: చూ, మూక; 3 కొంచెము: చూ, స్వల్పము; 4. అత్యంత సూక్ష్మవస్తువు: చూ, నెరసు; 5. నడిమిప్రేలు: చూ, హస్తము. 1-ఎఁ-(ళ); 6. అగ్ని మంథము*: చూ, చిల్లి.
కణికము, సం. వి. అ. పుం. 1. వరిపండు: చూ, ధాన్యము; 2. కొంచెము: చూ, స్వల్పము.
కణిచి, సం. వి. ఈ. స్త్రీ 1. పుష్పించినతీఁగె*: చూ, వృక్షము; 2 గుంజ*: చూ, తులాబీజము; 3. బండి: చూ, శకటము. 1. (రూ-కణీచి.)
కణిశము, సం. వి. అ. న. ఎన్ను: చూ, వెన్ను.
కణిశవృంతము, సం. వి. అ. న. జొన్న లోపగువాని కంకికాడ: ఈచ, ఊఁచ.
కణిష్ఠము, సం. విణ. కడుఁగొంచెము: చూ, స్వల్పము.
కణీకము, సం. విణ.—వై.—
కణీచి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-కణిచి.
కణీయము, సం. విణ. అత్యల్పము: చూ, స్వల్పము.
కణీయస్సు, సం. విణ. రూ—వై.—
కణీష్ఠము, సం. విణ.—వై.—(రూ-కణిష్ఠము).
కణుఁదురీఁగ, వై. వి. = గంధోలి: చూ, మక్షిక. 1-ఎ.
కణుఁచురుఁడు, వై. వి. = గంధోలి.—వై.—
కణుజు, దే. వి. ప్రవాళమణుల యెత్తు: రూ-కణుజు.

కణుజు, దే వి. 1.—పై—; 2. దేగలంలో నొకజాతి: చూ, శ్యేనము; 3 రూ-కణఁజు: చూ, గోకర్ణము.

కణుపు, దే. వి. పెదురు చెఱకు లోనగువానిబుడిపి: చూ, బుడిపి. (రూ-కీమపు, కన్ను-కొడుపు-గనుపు.)

కణ్వ, నం. వి. అ. స్త్రీ 1. బోగముచాని: చూ, వేశ్య; 2. హస్తినీజాతిస్త్రీ: చూ, స్త్రీ. 1-ం; వా. బలవంతముగ అపుట.

కణ్వము, పు. వి. అ. వుం: చూ, మృదుద్రుమము.

కణ్వేరువు, పం. వి. ఉ. పుం. 1.—పై.—; స్త్రీ 2 బోగముచాన: చూ, వేశ్య.

కణ్వము, నం. వి. అ. న. 1. దోసము: చూ, పాపము; 2. కొండగొఱ్ఱె: చూ, మేషము. 1.

కణ్వస్మృతి, అం: చూ, స్మృతులు.

కణ్వుఁడు, వం. వి. అ. పుం. కణ్వుఁడను ఋషి: చూ, పన్నాళ్వరి. 1.

కత, వై. వి. 1. = కథ. రూ-కద-కదా. ఇంచుక వర్ణమైన ప్రబంధము. కాదంబర్యాది. స్వా. 3, ఆ. 128: చూ, సమాచారము. 2; 2. = కథ. రూ-కద-కదా. తొల్లింటికత. రామా. 8, ఆ. 182: చూ, సమాచారము. 2.

కతకము, నం. వి. అ. పుం. చిల్ల*: చూ, సల్లకి.

కతకరేణువ్యాయము, న్యా. చిల్లగింజ అరగదీసి సీళ్ళోఁగలపిన నాగంధము నీటియందలి బురదను వేఱుపఱచి తాను గాన్పించకుండఁ బోయినరీతి.

కతఫలము, పం. వి. అ. పుం. చిల్ల*: చూ, సల్లకి.

కతమము, పం. వి. అ. పుం. అశ్వపృష్ఠావర్తము: చూ, హయము. 1-ఌ-(ం).

కతమాలము, వం. వి. అ. పుం. అగ్ని: చూ, నిప్పు.

కతము, వై. వి. 1. గుఱుకు. రాజూ. 4, ఆ. 169: చూ, లక్షణము. 1; 2. = గత. కారణము,(రూ-కతనము.) భార. అర. 4. ఆ. 123: చూ, హేతువు.

కతలము, వం. వి. అ. వ. కడఁత: చూ, పార్శ్వము. 2.

కతిసోలము, వం. వి. అ. పుం. కతిసోల అను పక్షి.చూ, పక్షి.

కతుక్కు, దే. వి. కొఱుకుటయందగు ధ్వన్యనుకరణము. ఋక. 1, ఆ. 189: చూ, హూహూ.

కత్తరి, దే. విణ. 1. కబలము. నానావర్ణములుగలది. ("కత్తరియావు, కత్తరియెద్దు" మొ: చూ, వర్ణము. 6-ఆ; 2. వర్ణసాంకర్యము గలది. విజ్ఞా. అచా, కాం. 112: చూ, వంకరము. 4; వి. 3. భేదము తెలియని కూడిక: చూ, వంకరము. 1; 4. ఎరచిల్లపురుగు: చూ, మత్స్యము. 1.

కత్తరిగలయు, దే. అ. క్రి. (కత్తరి+కలయు.) కలిసికొను. జై. 8, ఆ. 213; కాశీ. 2, ఆ. 98: చూ, సంకరమగు.

కత్తరిల్లు, దే. అ. క్రి. అల్లల్లాడు, చలించు. వై. 7, ఆ. 40: చూ, సలించు.

కత్తలాన, వై. వి = కర్తలాణ. తెల్లని గొరిజయుఁ దోఁకయు వెండ్రుకలుము గల నల్లగుఱ్ఱము: చూ, హయము. 1-ఁగ. (రూ-కత్తలాని-కత్తళఁడు.)

కత్తలాని, వై. వి. = కర్తలాణ—పై.— అచ్చ. బాల, కాం. 11.

కత్తళఁడు, వై. వి. = గంధర్వ.—పై.—

కత్తళము, దే. వి. కవచము. భార. శల్య. 2, ఆ. 35: చూ, బొందడము.

కత్తళీఁడు, దే. విణ. (కత్తళము+ఈఁడు) బొందలీఁడు: చూ, వర్మితఁడు.

కత్తవ, దే వి 1. రూ-కత్తువ, మడికిచుట్టు నేర్పఱచిన చిన్న గట్టు: చూ, నేతువు. 1-ఎ; 2. బాణమువంటి పనిముట్టు: మట్టి పెల్లగించెడు పనిముట్టు: (రూ-కత్తువ, కత్తిముడ, గనిక.)

కత్తి, వై. వి. 1. కర్త్రి. ఖడ్గమ్. మల్లబంధవిశేషము: చూ, విన్నాణములు; 2. = కర్త్రి. ఖడ్గమ్. కత్తి: చూ, రిష్టి. 2; 3. = ఖడ్గమ్ కైదువు: చూ, బాణము. 1; 4. మంగలికత్తి; (రూ-కత్తియ-కత్తె. పురుషోత్తమకవీయము.): చూ, రిష్టి. 2-ఈ.

కత్తికాను, వై. వి. వడ్లవాని ఆయుధవిశేషము: చూ, బాణము. 1-ంఈ-(ం).

కత్తికలాఁడు, ద్వ. వి. అసికుఁడు: చూ, ఖడ్గి.

కత్తిగంటము, వా. వి. ఒకకొనము కత్తిగల గంటము.

కత్తినూఱుట, జా. కలహాముసకు సిద్ధమగుట. "నామీఁద కత్తి నూఱుచున్నాడు." "ఇత్తటి మనపైఁ గత్తినూఱుచున్న వాఁడెవండో యెఱుఁగరా" ధర్మజరాజసూయము.)

కత్తిపిడక, వై. వి. ఈంద్రవాని కత్తులబుట్ట.

కత్తిపీఁట, వై. వి. కూరలు లోనగునవి తఱుగుటకుఁ బీఁటయందమర్చిన కత్తి: చూ, రిష్టి. 2-ళ.

కత్తిమందు, ద్వ. వి. 1. ముళ్ళుగలిగి కాడతోఁగూడిన పాలచెట్టు. *; 2. కత్తి యొఱకు పూయు వర్ణము; 3 గడ్డలకు పూయు మందు.

కత్తిమీఁదిసాము, జా. కష్టమగు పనులు. "దొరతనపున్సరవు ల్మాటి కత్తిమీఁది పాములు మస్మ్యి." కువలయాశ్వ. వేమా. 499.

కత్తియ, అప. 1. ఒకానొక ప్రత్యయము. "అంటుకత్తియ, చెలికత్తియ, సొగసుకత్తియ." మొ. రూ-కత్తె.; 2. వై. వి. = కర్త్రి. ఆఁడుది: చూ, స్త్రీ.(పురుషోత్తమకవీయము.)

కత్తియము, దే. వి. అంకెలబంతి: రూ-కత్తెము.

కత్తిరించు, వై. ప్రే. రూ-కత్రించు. వస్త్రము లోనగువాని ఛేదించు. చంద్రా. 2, ఆ. 88: చూ, చించు.

కత్తిరిల్లు, వై. అ. క్రి. భిన్నమగు. ఋక. 1, 177: చూ, వేఱుపడు.

కత్తివాతియమ్మ, వై వి. (కత్తివాయి+అమ్మ) అర్ధచంద్రబాణము: చూ, బాణము. 1-ళ.

కత్తులపాన, వై. వి కర్షణక్రము: చూ, సాన. 2.

కత్తువ, దే. వి: చూ, రూ-కత్తవ.

కత్తృణము, నం. వి. అ. న. 1. పలమ్నము కాని చి*: చూ, తృణము. 1; 2. నాఁచు*: చూ, శైవలము. 1.

కత్తె: చూ, రూ-కత్తియ.

కత్తెము, దే. వి: చూ, రూ-కత్తియము.

కత్తెర, వై. వి. 1. = కృత్తికా. కృత్తికానక్షత్రము. కా. శి. 1, ఆ. 138: చూ, నక్షత్రము. 1; 2. = కర్తరీ. కత్తిరించెడి ఆయుధము: చూ, బాణము. 1-అ; 3. భరణీ మూఁడు నాలుగు పాదములయందును కృత్తికయందును రోహిణి మొదటిపాదమందును సూర్యుఁడుండు కాలము: కర్తరి; 4 కత్తెరవలె మృగములను ఖండించుటచే కుక్కకియ్యఁబడిన పేరు: చూ, సివఁగి. 2; 5: చూ, విన్నాణములు.

కత్తెరకాలు, ద్వ. వి. అందలపుకాళ్ళకు అడుగున పోటీగా నమర్చెడు మార్పుకాలు.

కత్తెరగాయము, ద్వ. వి. గవాక్షవిశేషము. ఉ, హరి. 2, ఆ. 94: చూ, గవాక్షము.

కత్తెరచీల, ద్వ. వి. మీఁదమునసలచీల వదలి రాకుండ దాని చివర రంధ్రమున వడ్డముగా వేసెడు చీల.

కత్తెరచుక్క, వై. వి. కృత్తిక: చూ, నక్షత్రము. 1.

కత్తెరదొంగ, ద్వ. వి. ముడియకత్తిరించు దొంగ: చూ, ముచ్చు. 1.

కత్తెరనెల, ద్వ. వి. కార్తికమాసము: చూ, మాసము 1.

కత్తెరబావిలీ, ద్వ. వి. స్త్రీకర్ణభూషావిశేషము: చూ, భూషణము. 2-ఆ-2.

కత్తెరబోను, ద్వ. వి. 1. ఎలుకవల; పా. 2. అపాయకరమగు స్థితి. (వా).

కత్తెరవంగ, వై. వి. = కర్తారికా, పెద్దవంగ*: చూ, వంగ.

కత్తెరవాసము, ద్వ. వి. ఎదుటెదురుగాఁ గత్తెరవలె నుంచెడు వాసము.

కత్థోయము, వం. వి. అ. న. కల్లు: చూ, సుర. 1.

కత్రి, దే. వి. బక్కణీయను ఆటయొక్క ఒక యంగము. ఉ, రా. 6, ఆ. 139.

కత్రించు, వై. ప. క్రి: చూ, రూ-కత్తిరించు. రా. యు, కాం. 351. పుట.

కత్వరము, నం. వి. అ. న. మూఁపు: చూ, స్కంధము. 1.

కథ, నం. వి. అ. స్త్రీ. 1 = కత-కద. ఇంచుక సత్యమైన ప్రబంధము; కాదంబర్యాది: చూ, సమాచారము. 2; 2. తొల్లింటికత: చూ, సమాచారము. 2; 3. వాస్తవార్థముగల హర్షచరితాదిగ్రంథము, ఆఖ్యాయిక: చూ, పరికథ; 4. గౌరి: చూ, పార్వతి. 1; 5. మాహిష్మతీపురము: చూ, దేశము.

కథంకథికుఁడు, పం. విణ. అడుగువాఁడు: చూ, ప్రశ్నకర్త.

కథంకథిత, పం. వి. అ. స్త్రీ. అడుగుట: చూ, ప్రశ్నము.

కథకము, నం. వి. అ. పుం. అరగడియ: చూ, గడియ. 1.

కథకుఁడు, నం. విణ. 1. కథ చెప్పెడువాఁడు: కథాప్రాణుఁడు; 2 సూతుని కొడుకు: చూ, సూనుఁడు. 1-ఆ; 3. చెప్పెడువాఁడు: కథాప్రాణుఁడు; 4. పురాణము తెలిసినవాఁడు: చూ, పౌరాణికుఁడు.

కథనము, నం. విణ. చెప్పుట: అవభాషణము.

కథముఖ, అం: చూ, అష్టవర్గము.

కథలుచెప్పునది, అం: చూ, దూతీచతుష్టయము. (దీనికి మతాంతరములు మూఁడుగలవు. మూఁడవదానిలోఁ బనియాతీంటిలో విదియొకటి.)

కథాప్రసంగము, పం. వి. అ. పుం. 1. వాతూలము, సుడిగాలి: చూ, వాయువు. 1-ళ-(ఱ); 2. ఆవులమంద: చూ, ధెనువు; 3. తొల్లింటికత: చూ, సమాచారము 2; 4. వేదాంగమైన విధి; కల్పము.

కథాప్రసంగుఁడు, నం. వి. అ. పుం. 1. చండాలుఁడు: చూ, మాల (1); విణ. 2. గారడిఁడు: చూ, ప్రాతిహారకుఁడు.

కథాప్రాణుఁడు, నం. విణ: చూ, కథకుఁడు. 1-3-4.

కథించు, నం. స. క్రి. ఆజ్ఞాపించు. హరి. ఉ. 5, ఆ. 110: చూ, నెఱవిచ్చు.

కథితము, నం. విణ. చెప్పఁబడినది: చూ, శబ్దము. 2-ఐ.

కథితుఁడు, నం. విణ. చెప్పఁబడినవాఁడు; ఉక్తుఁడు.

కథోద్ఘాతము. అం: చూ, ప్రస్తావనాంగములు. (తనకనుకూలించు సూత్రధారుని మాటగాని సంగతిగాని గ్రహించి చెప్పుట.)

కద, వై. వి. 1. = కథ రూ-కదా. ఇంచుక సత్యమైన ప్రబంధము. కాదంబర్యాది: చూ, సమాచారము. 2; 2 = కథ. రూ-కదా. తొల్లింటికత, రా. యు, కాం. 72: చూ, సమాచారము. 2; దే. అవ్య. 3 ప్రసిద్ధిని దెలిపెడి. ఉ, రా. 4, ఆ 174: రూ-కదా-క్షిదె-కదే, కా-కాదా-కాదె-కాదే.

కదంపదము, నం వి. అ. పుం. తెల్లావాలు: చూ, సర్షపము.

కదంబకము, నం. వి అ. పుం. 1.—వై.—; 2. గుంపు: చూ, సమూహము: వై. విణ. = (1) కదంబ. కలిసినది. (కర్పూరము అగురు చందనము కస్తూరి తక్కోలము కుంకుమపువ్వు వీ తోఁ జేయఁబడినది.) పంచ. నా. 2, ఆ. 226: చూ, మిశ్రము. (రూ-కదంబము.)

కదంబపుష్ప, నం. వి ఆ. స్త్రీ ముందతిక*: చూ, ముందరిక.

కదంబపుష్పి, నం. వి. ఈ. స్త్రీ. పెద్దబోడితరము*: చూ, ముండిని.

కదంబము, నం వి. అ. న. 1. కడుపు, గుంపు: చూ, సమూహము; పుం. 2. తెల్లావాలు: చూ, సర్షపము; 3 = ఏడిమి*: చూ, నీపము; 4. కైదువు: చూ, బాణము. 1; 5. శాకనిరవితము, కూరలో తీసివేసిన తొడిమెలు పీచు మొదలైనవి; 6 కలంబము: చూ, కూరనార; 7. పక్షువు, పొదిపిండి: చూ, సాదము. (1)-ళ; వై. విణ. (1) మిశ్రితము. అము. 2, ఆ. 75; అం. భా. ద్వి. మ. 163: (వ్యక్తియందు అంత్యవర్ణలోపంబు వికల్పంబుగానగు. కదంబకావి.): చూ, మిశ్రము.

కదంబముకుళన్యాయము, న్యా. కడిమిచెట్టు పుష్ప ఒకదానిలో నుండి యొకటి వరుసగా దండవలె నుండుననురీతి.

కదంబి, నం. వి. ఈ. స్త్రీ. ఒకానొక తీఁగె*: చూ, లత. 1.

కదంబించు, వై. అ. క్రి. 1. మిళితమగు. భై. 7, ఆ. 49: చూ, మేళగించు. 1; అం. క్రి. 2. మిళితముచేయు.

కదకము, నం. వి. అ. పుం. ఉల్లడ: చూ, వితానము.

కదక్షరము, నం. వి. అ. న. కుత్సితమైన అక్షరము: చూ, వర్ణము. 1.

కదధ్వము, నం. వి. న్. పుం. చెడుత్రోవ: చూ, మార్గము. 1.

కదనము, నం. వి. అ. న. 1. దోసము: చూ, పాపము; 2. జగడము: చూ, యుద్ధము; 3. కీడు: చూ, విపత్తు; అం. 4: చూ, విన్నాణములు.

కదమ, దే. వి. అశ్వగతివిశేషము: చూ, హయము.

కదన్నము, సం. వి. అ. వ. కుత్సితమైన అన్నము: చూ, సాదము. (1)-౧౫.

కదపా, వా. వి: చూ, ముచ్చిలక.

కదము, వై. వి. = న్కందము. ఆన్కందితము. రవగాలు: చూ, ఖురి: చూ, హయము. 1-౬౪-(౧.)

కదర, దే. అవ్య. (కద + ర) రూ-కదరె. సంతాపార్థకము: చూ, సంతాపము.

కదరము, సం. వి. అ. పుం. 1. నల్లచంద్ర*: చూ, విట్ఖదిరము; 2. ఒకానొకరోగము: చూ, రోగము. 1; 3. క్రకచము: చూ, అంపము; 4. సోమవల్కము, తెల్లతుమ్మ*: చూ, విట్ఖదిరము; 5. కరీరము*: చూ. వెఱుతుఱు; 6. కానుక: చూ. లంచము.

కదరె, దే. అవ్య. (కద + రె.) రూ-కదరే. రసి. 4, ఆ. 177: చూ. సంతాపము.

కదరే, దే. అవ్య.—వై.—రుక్మి. 2, ఆ. 73.

కదర్యుడు, సం. విణ. పిసినిగొట్టు: చూ, లోభి.

కదలడము, దే వి. యాత్ర, పయనము: చూ, ప్రయాణము. (రూ-కదలిక-కదలిపోక-కదలుడు.)

కదలాడు, దే. అ. క్రి. (కదలి + ఆడు) అల్లల్లాడు. పు 2, ఆ. 47: చూ, సలించు. (రూ.కదలు-కదులు-కనెరు.)

కదలించు, దే. స. క్రి. ఉత్సారించు: చూ, కదలుచు.

కదలిక, దే. వి. 1. కదలు. పర. 4, ఆ. 111: చూ, చలనము. 1; 2. పయాణము: చూ, ప్రయాణము; 3. పూనిక. రామా, 6, ఆ. 106: చూ. యత్నము; 4. అవయవముల కదలిక: చూ, విక్షేపము. 3.

కదలిపోక, వా. వి. వయనము: చూ, ప్రయాణము.

కదలు, దే. వి. 1. కదలిక. భార. ఆర. 7, ఆ. 28: చూ, చలనము. 1; 2. వయనము: చూ. ప్రయాణము; 3. పూనిక, ఉ హరి. 5, ఆ. 184: చూ, యత్నము. అ. క్రి. 4. కదలాడు: చూ, సలించు; 5. ఏతెంచు: చూ, వెళ్లు. 3; 6. పూను. జై. 5, ఆ. 122: చూ, యత్నించు; 7. పరుగిడు. ఆం భా. తృ 86: చూ, వరుగెత్తు.

కదలుచు, దే. స. క్రి. రూ-కదల్చు: అదరించు-రూ-ఆదలించు, కదలించు-రూ-కదల్చు; (నం. ప.); ఉత్సారించు.

కదల్చు, దే. ప. క్రి.—వై.—

కదలుడు, దే. వి. వయనము. శకాం. 4, ఆ. 187: చూ, ప్రయాణము.

కదలుతులుము, అం: చూ. విన్నాణములు.

కదలుసలుకడ, అం: చూ, ఉపవీతములు.

కదలుపరువడి, అం: చూ, పరువెత్తు.

కదలుమెలకువ, అం: చూ, ఉపవీతములు.

కదలుమొన, అం: చూ. మొనలు.

కదళ, సం. వి. ఆ స్త్రీ. 1. కోలపొన్న*: చూ, పృశ్నిపర్ణి; 2. తుండకేరి*: చూ, దొండ; 3. బూరుగు*: చూ, శాల్మలి.

కదళకము, సం. వి. అ. పుం. అరటి*: చూ, రంభ. 2.

కదళము, సం. వి. అ. పుం. 1.—వై.— 2. కోలపొన్న*: చూ, పృశ్నిపర్ణి.

కదళి, సం. వి. ఈ. స్త్రీ. 1. అరటి*: (దీనిపుష్పము శీలీంధ్రము): చూ. రంభ, 2; 2. ఏనుగు అంబారిమీది పెక్కెము: చూ, సిబము; 3. (ఇరువదియంగుళముల నిడివి గల లేడి; న్. పుం. ఇరువదియంగుళముల నిడివిగల ఇట్టి అనకొండ.): చూ, రూ కందళి. 4; 4. కవచము: చూ, వారవారణము; అం. 5: చూ, కావ్యవాక్యములు.

కదళీకంద, అం: చూ, ఘృతములు.

కదళీపాకము, అం: చూ, పాకములు.

కదళీవంధ్య, అం. అరటిచెట్టువలె నొకసారి ప్రసవించినది స్త్రీ: (చూ, స్త్రీ) 1-౧౩౪: చూ, వంధ్యలు.

కదళీవంధ్యాన్యాయము, న్యా. తనజీవితకాలములో నరటి యొక్క మారే ఫలించును. అక్లే యొక్క బిడ్డను మాత్రము గని పిమ్మట గొడ్రాలయినస్త్రీ.

కదా, సం. అవ్య. 1. ఎప్పుడు: కదాచన; దే. అవ్య. (1). కిలార్థకము: చూ, రూ-కద. 3. (రూ-కద-కదె-కదే-కాకాదా-కాదె-కాదే.)

కదాచన, సం. అవ్య: చూ, కదా. 1.

కదాడిక, సం. వి ఆ. స్త్రీ. దొంత: చూ, వస్త్రము. 1-౬౧.

కదించు, దే. స. క్రి. రూ-కదియించు. కదియఁజేయు, హంస. 2, ఆ. 214. (కదించి = మూసి): చూ, మూయు. 1.

కదియఁడు, ద్వ. అ. క్రి. (కదియన్ + పడు) చేరు. నిర్వ. 3, ఆ. 27. (స్వార్థమున పడు.): చూ, సమీపించు.

కదియించు, దే. స. క్రి: చూ, రూ-కదించు.

కదియు, దే. అ. క్రి. 1. చేరు. భార. సౌ. 1, ఆ. 164: చూ, సమీపించు; 2. సమానమగు. భార. ఆర. 2, ఆ: చూ, సరిపోవు 1; 3. సక్తమగు. జై. 7, ఆ. 80: చూ, ప్రాపించు.

కదిర, దే. వి. ఒకానొక చేప: చూ, మత్స్యము 1.

కదీక్షణము, సం. వి. అ. న. కుత్సితమైనచూపు: చూ, లక్షణము. 3. (ఇత్యాది.)

కదీరితము, సం. వి. అ. న. కుత్సితవచనము: చూ, వ్యాఖ్యాతము. 2. (ఇత్యాది.)

కదీశిత్వము, సం. వి. అ. న. కుత్సితప్రభుత్వము: చూ, రక్షణము. (ఇత్యాది.)

కదీహ, సం. వి. ఆ. స్త్రీ. కుత్సితపు ఆశ: చూ, వాంఛ. (ఇత్యాది పదము లూహ్యంబులు.)

కదుకొను, దే అ. క్రి (కదుము + కొను) అతిశయించు. రా, యు, కాం. 2356: చూ, ముమ్మరించు.

కదుపు, వై. వి. 1. = కదంబ. ఆవులమంద: భార. భీష్మ. 2, ఆ. 215; భార విరా. 1, ఆ. 101: చూ, ధేనువు; 2. సజాతీయుపశుపక్ష్యాది సమూహము. "ఎనుపకదుపు, బక్కికదుపు, పండికదుపు లేటికదుపు. గూబకదుపు, చిలకకదుపు, తేటికదుపు" మొ: చూ, వంగడము.

కదుము, దే. వి. 1. గ్రంథి. వుంగుడు: చూ. బొప్పి; స. క్రి. 2. ఆక్రమించు. అలము. ప్రభా. 5, ఆ. 214: చూ, మొగరించు.

కదుఱు, దే వి. 1. నూలువడికెడు (కదురు) కపాలనాలిక: చూ, తర్కువు; అ. క్రి. 2. అతిశయించు. భార. ద్రోణ. 2, ఆ. 231: చూ, ముమ్మరించు; 3. జనించు. భార. విరా 2, ఆ. 33: చూ, పుట్టు. 2; 4. పొంగారు. కళా. 8, ఆ. 99: చూ, విజృంభించు.

కదుష్ణము, సం. వి. అ. న. 1. ఇసుమంతకారక: చూ, మదోష్ణము; (చూ, వేడిమి.); విణ 2. ఇంచు వేడియెగలది: చూ, మిది. 4. (చూ, వేడిమి.)

కదె, దే. అవ్య. రూ-కదే: చూ, కద. 3.

కదే, దే. అవ్య.—పై.—నై. 5, ఆ. 176; భార. ఉద్యో. 3, ఆ. 72.

కద్దుము, దే. విణ. దట్టము య. 2, ఆ. 81: చూ, సాంద్రము.

కద్రువ, సం వి. ఊ. స్త్రీ. పన్నగులతల్లి; చూ, సర్పము. 1-ళ-(౩౫.)

కద్రువు, సం. వి. ఊ. స్త్రీ 1 —పై.—(సర్వశబ్దసంబోధిని.); ఉ పుం. 2. గోరోజనమువంటి వర్ణము: చూ, వర్ణము. 6-ళ-(౫; విణ. 3. గోరోజనమువంటి వర్ణముగలది: చూ, వర్ణము. 6-ళ-(౫.)

కద్రుసూతుఁడు, సం. వి. అ. పుం. పాఁపతేఁడు: చూ, సర్పము. 1-ం.

కద్వదుఁడు, సం. విణ. నిందింపఁదగు మాటలాడువాఁడు: గర్హ్యవాది.

కధాక, అం: చూ, విసరులు.

కన, దే. ద్ర. ఇది వాక్యాలంకారముగఁ బ్రయోగింపఁబడున: చూ, కనుక.

కనఁజేయు, దే. స. క్రి. కనఁబడఁజేయు: చూ, ప్రత్యక్షమగు.

కనఁబడకపోవు, ద్వ. అ. క్రి, అదృశ్యమగు: చూ, వమ్ముపోవు.

కనఁబడనివాఁడు, ద్వ. వి. అగోచరుఁడు: చూ, కానరానివాఁడు.

కనఁబడు, ద్వ. అ. క్రి.గోచరించు, చూపట్టు:చూ, ప్రత్యక్షమగు.

కనక, సం. వి. ఆ. త్రి. 1. కోయంబత్తూరుజిల్లా కొళ్ళికాలం తాలూకాలో కావేరితోఁ జేరినదియు తులాకావేరీ మాహాత్మ్యమునఁ జెప్పఁబడినదియు నైన పురాణనది: చూ, నది; దే. ద్ర. (1) కనుక: చూ, హేతువు (రూ-కనుకఁ-కానఁ-కావునఁ-కాఁగఁ.)

కనకకారుఁడు, సం. వి. అ. పుం. కంసాలి: చూ, స్వర్ణకారుఁడు.

కనకక్షారము, సం. వి. అ పుం. టంకణము: చూ. వెలిగారము.

కనకచ్ఛద, సం. వి. ఆ. స్త్రీ. గేదఁగి*: చూ, మొగలి.

కనకతప్పెట, ద్వ. వి. పటహము: చూ, పీఁజె.

కనకదండకము, సం. వి. అ. న. రాజచ్ఛత్రము: చూ, ఛత్రము.

కనకన, దే. వి. నిష్పునందలి అధికప్రకాశము: చూ, వెలుతురు 1.

కనకనమను, దే అ. క్రి. (కనకన + అను) (నిష్పు) మిక్కిలి ప్రకాశించు. య. 2, ఆ. 76: చూ, ప్రకాశించు. 1.

కనకనలాడు, దే. అ. క్రి. (కనకనలు + ఆడు) —పై.—

కనకపర్వతము, అం: చూ, మహాదానములు

కనకపలము, సం. వి. అ. పుం. నాలుగుకర్షముల యెత్తు బంగారము: కుడుబిస్తము.

కనకపుష్పకము, సం. వి. అ. పుం. కొండఁగోగు*: చూ, మృదుద్రుమము.

కనకప్రభ, సం. వి ఆ. స్త్రీ. మహాజ్యోతిష్మతి*: చూ, మానేరు.

కనకప్రభము, పం వి. అ. న. అరిదళము: చూ, హరిదళము.

కనకప్రయోగ, అం: చూ, తంత్రములు.

కనకప్రసవ, పం. వి. ఆ. స్త్రీ. బంగారు మొల్లి*: చూ, మొగలి.

కనకము, సం. వి ఆ. న. 1 బంగారు: చూ, లోహము. 1; పు. 2 ఉమ్మెత్త*: చూ, హలాపుష్పము; 3. చంపకము*: చూ. సంపెఁగ; 4. కోవిదారము*: చూ, దేవకాంచనము; 5. నల్లఅగలు: చూ, రాజాహ్వము; 1-ంఽ; 6. ఇభాహ్యము*: చూ, నాగకేసరము; 1-ంఽ; 7. కింశుకము*: చూ, మోదుగు.

కనకరంభ, సం. వి. ఆ. స్త్రీ. సువర్ణకదళి*: చూ, రంభ 2.

కనకరసము, సం. వి. అ. పు. అరిదళము: చూ, హరిదళము.

కనకలత, పా. ఒకానొక వృత్తము:—ఇందొక్కొక్క పాదమున యాఱునగణములు, ఒక సగణమును గలదై పదునూఁడవయింట యతిగలిగి ఏకవింశచ్ఛందస్సునందుఁబుట్టినవృత్తము. ఉదా:—"జవమున భగభగయనుచు వ్ర-జనములఁబొదవినం, దశిఖినుడిపిన మధుమర-నరకదమనయనిపే. లవముగఁ బలుమఱు నిరుపది-లఘువులుగము పదునూఁ, డవ యెడ విరలిఁబొసఁగిన బె-ఱిఁగిడుఁ గనక లతిక.": చూ, వృత్తము. 1.

కనకలోద్భవము, సం. వి అ. పుం: చూ, సజ్జరసము.

కనకాంగి, సం. వి ఈ. స్త్రీ. బంగరువంటి యవయములుగల స్త్రీ: చూ, స్త్రీ 1-ంఽళ.

కనకాక్షి, సం. వి. ఈ స్త్రీ. పైఁడికంటపక్కి, గుడ్లగూబ: చూ, పకినంపుఁబులుఁగు.

కనకాచలము, సం. వి అ. పుం 1. సూర్యుఁడు అస్తమించుకొండ: చూ, పర్వతము; 2. మేరుపర్వతము: చూ, పర్వతము.

కనకాక్రి, సం. వి. ఇ. పుం. —పై.—

కనకాధ్యక్షుఁడు, సం. వి. అ. పు. సువర్ణరక్షకుఁడు: చూ, భౌరికుఁడు.

కనకాపగ, సం. వి. ఆ. స్త్రీ కావేరినది: చూ, నది.

కనకారకము, సం. వి అ. పుం. కాంచనము*: చూ, దేవకాంచనము.

కనకాలుక, సం. వి. ఆ. స్త్రీ. రాజద్వారమున నుంచెడి బంగారపు గిండిచెంబు, భృంగారము: చూ, పాత్రము. 6.

కనకాసనము, సం. వి. ఆ. న. బంగరుపీఁట: చూ, సింహాసనము. 1-ం.

కనకాహ్వము, పం వి. అ. న. నాగకేసరము*: చూ, నాగకేసరము.

కనకాహ్వయము, సం. వి. అ. పుం. ఉమ్మెత్త*: చూ, హలాపుష్పము.

కనపపులు, దే వి తెల్లు*: చూ. తృణము. 1.

కనరు, దే. వి. 1. ఒగరు. అము. 2, ఆ. 63: చూ. రసము. 5; 2. చేదు చూ, తిక్తము; 3. విటగంధము. వెగటు: చూ, వాసన. 1-ం*; 4. సుగంధము; 4. కోపము: చూ, రోషము; (రూ-కనలు-కనుపు-కలుచ.): 5. కందగడ్డి లోనగువాని యందలి నస, దురద: చూ, మసము; విణ. 6. హితవు కానిది: చూ, అహితము.

కనలు, దే. వి. 1.కోపము. హరి. ఉ. 4, ఆ. 55:చూ, రోషము. 2. జ్వాల. లక్ష్మీ. 4, ఆ. 178: చూ, వహ్ని. 1-ఎ; అ. క్రి. 3. కోపగించు:చూ. రోషించు;(రూ-కనారిలు-కాగు.) 4. జ్వలించు. హరి. పూ. 6, ఆ. 105: చూ, మండు.

కనాతిగోడ, ద్వ.వి చూ, రూ-కణాతిగోడ. ఆం,భా, ద్వి. మ. 159.

కనారిలు, దే. అ. క్రి. కోపించు. ఉ, రా. 3, ఆ. 314: చూ, రోషించు.

కనికట్టు, దే వి. కండ్లకు కనఁబడనీయకుండఁగఁజేయు గారడి: చూ, మాయము. 1. (రూ-కనుకట్టు.) (చూ, ఐంద్ర జాలికము)

కనికరము, దే, వి. 1. అక్కటిక: చూ, దయ; 2. ఏడుపు, శోకము: చూ, శోకము. 2.

కనికరించు, దే. అ. క్రి. 1. వగచు: చూ, శోకించు; 2. కరుణించు: చూ, దయనేయు.

కనిగ్రుడ్డివినిచెవుడు, జా. తెలినీయు తెలియకపోవుట. "వను జాంతక రేతస్కృత, జనమనవరతానుభూతి శాస్త్రంబులచేఁ, గనిగ్రుడ్డియు వినిచెవుడును, జనవర నీమాయ కిఁక నసాధ్యముఁగలదే". (కవికర్ణరసాయనము.)

కనిపట్టు, దే. స. క్రి:చూ, వెదకిపట్టు. భార. శాం. 3, ఆ.505.

కనిపించు, దే. ద్రే. (కను+ఇంచు) 1. రూ-కానిపించు: చూ, ప్రత్యక్షమగు; అ. క్రి. 2. రూ-కానిపించు: చూ, ప్రత్యక్షమగు. (రూ-కానిపించు-కాన్పించు-కానఁబట్టు)

కనిపెట్టు, దే. అ. క్రి. రూ-కనుపెట్టు: చూ, ప్రతీక్షించు.

కనియ, వై. వి. = ఖండము. రూ-గనియ: చూ, శకలము. 4.

కనియు, దే. అ. క్రి. కమియఁబండు. భార ఆర. 7, ఆ. 446: చూ, మాఁగు.

కనిష్ఠ, సం. వి. ఆ. స్త్రీ. 1. చిటికెనవ్రేలు: చూ, హస్తము. 1-ఎ. (x); 2. అందఱికంటె చిన్నదగు చెల్లెలు (చూ, చెల్లెలు.): చూ, సహోదరి.

కనిష్ఠకము, సం. వి. అ. వ. ఱూకతృణము: చూ, తృణము. 1.

కనిష్ఠగుఁడు, సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁడు. 1.

కనిష్ఠము, సం. వి. అ. పుం. 1. కొలఁది. రెండరత్నాలు కొరవడినయేనుఁగు: చూ, హస్తి. 1-(xఉ); విణ. 2 బహు వ్వల్పమైనది: చూ, స్వల్పము.

కనిష్ఠక, సం. వి. ఆ. స్త్రీ: చూ, కనిష్ఠ.

కనిష్ఠుఁడు, సం. విణ. 1. అవరజుఁడు (చూ, తమ్ముఁడు): చూ, సహోదరుఁడు; 2. మిక్కిలి అల్పుఁడు: చూ, హీనుఁడు; 3. మిక్కిలి కొద్దివయస్సు కలవాఁడు: చూ, శిశువు.

కనివెరము, వై. వి. ఒకరకము దేగ. రూ-కణవెరము: చూ, శ్యేనము.

కనిచి, సం. వి. ఇ. స్త్రీ. గురివెందశి: చూ, తులాబీజము.

కనీవి, సం. వి. ఈ. స్త్రీ. చిటికెనవ్రేలు: చూ, హస్తము. 1-ఎx. (x.)

కనీనిక, సం. వి. ఆ. స్త్రీ 1. కంటినల్లగ్రుడ్డు: చూ, హర్షణము. 2; 2, కంటినల్లగ్రుడ్డులోని ప్రతిఫలనము: చూ, లోచనము. 1-ఎఅ; 3. చిటికెనవ్రేలు: చూ, హస్తము. 1-ఎx.(x.)

కనీయసము, సం. వి. అ. న. తామ్రము, రాగి:చూ, లోహము. 1.

కనీయసి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకచెట్టు: చూ, వృక్షము; 2. చెల్లెలు: చూ, సహోదరి.

కనీయుఁడు, సం. విణ: చూ, కనిష్ఠుఁడు.

కనీసము, వై. విణ. = కనీయ. తక్కువైనది: చూ, హీనము. 1.

కను, దే. వి. 1. రూ-కన్ను: చూ, లోచనము 1; 2. చెఱకు లోనగువాని కనుపుక్రింది గుంట, "నీ. కనుగలవింటఁ జొక్కపు చవుల్వాట్టించి,....కంకేళిఁ బ్రబలరాగంబు వించి." వ. సు. 3, ఆ. 53. (హల్లుపరమగుచో ఉకారమునకు వైకల్పికముగ లోపంబగు. ఉదా. "కన్గలిగి" మొ.); స. క్రి. 3. చూచు: చూ. వీక్షించు; 4. నీళ్ళాడు: చూ, ప్రసవించు; 5. ఎఱుఁగు. భార. సౌ. 2, ఆ. 76: చూ, తెలియు; 6. పొందు, పక్తమగు. భార. ఆర. 7, ఆ. 431: చూ, ప్రాపించు; 7. భాగ్యముపొందు. భార. సభా. 2, ఆ 305: చూ, ప్రాపించు.

కనుఁగొను, దే. స. క్రి. (కను+కొను) 1. చూచు: చూ, వీక్షించు, 2. ఎఱుఁగు, తెలినికొను: చూ, తెలియు.

కనుఁబాటు, దే. వి. 1. చూపు. విక్ర. 8, ఆ. 52: చూ, లక్షణము. 3; 2. దృష్టిదోషము. భార. భీష్మ. 1, ఆ. 11 : చూ, దృష్టిదోషము.

కనుఁగ్రామ, దే. స. క్రి. (కను+గ్రామ) మోసపుచ్చు, కనుమాయు. రామా. 5, ఆ. 316: చూ. వంచించు.

కనుక, దే. ద్ర. 1. హేతువునుదెలిపెడి, అటుగాన: చూ, హేతుష్ణ; 2. ఇది వాక్యాలంకారముగఁ బ్రయోగింపఁబడును. ఉ, రా. 8. ఆ. 86: కన.

కనుకట్టు. దే. వి: చూ, రూ-కనికట్టు. (చూ, ఐంద్రజాలికము.)

కనుకని, దే. వి. రూ-కన్కని. తొందఅపాటు. కళా. 7, ఆ. 158: చూ, సంభ్రమము.

కనుకలి, దే. వి. చూపు. ప్రభా. 3, ఆ. 25: చూ, లక్షణము. 3. (రూ-కన్ను-కానుపు-కాన్పు-నుదాటు.)

కనుకుట్టు, దే. విణ. బాధకుఁడు, రా, వి. 3, ఆ, 8: చూ, హింసకుఁడు.

కనుకుట్టుఁదనము, ద్వ. వి. (కనుకుట్టు+తనము) ఈర్ష్య. భో. 6. ఆ. 125: చూ, సూకు. 1.

కనుకూలి, దే. వి. ధాన్యరూపమైన కూలి.

కనుగిలుపు, దే. వి. కనుసైగచేయుట. రూ-కనుగిల్పు, కనుగీటు-కన్గీటు, కన్గిల్పు.

కనుగిల్పు, దే. వి.—వై.—

కనుగీటు, దే. వి.—వై.—

కనుగీటుట, జా. రమ్మనుట, పొమ్మనుట, కావలెననుట, అక్కఱలేదనుట, మున్నగునవి. "మీరు కాసంత కనుగీటినచో నెంతటిపనియేని రవంతలో గోటమీటుకొని వచ్చువారము." (ధర్మజ రాజసూయము.)

కనుగుఁజేప, ద్వ. వి. ఒకరకము చేప: చూ, మత్స్యము. 1.

కనుచీఁకటి, దే. వి: లేఁజీఁకటి: చూ, మేచకము. 1.

కనుట, దే వి. చూచుట: చూ, లక్షణము. 3.

కమఁదురు, వై. వి = గంధోలి. కందురీఁగ: చూ, మక్షిక. 1-ఎ.

కనుపట్టు, దే. అ. క్రి. రూ-కన్పట్టు: చూ, ప్రత్యక్షమగు.
కనుపాప, దే. వి. కంటిలోని ప్రతిమ: చూ, లోచనము. 1-ది. (రూ-కనుపు-ప-పూప.)
కనుపాలవిత్తులు, దే. వి. బ. కుసుత్థాంజనము.
కనుపు, దే. వి. వెడుదు చెఱకు మున్నగువానియం దెడనెడ నేర్పడియుండు ముడి. (ఇట్లు పరుషాదిగా గోదావరీమండల మున వాడుక.): చూ, బుడిపి. (రూ-గనుపు.)
కనుపుగొట్టు, దే. స. క్రి. (కనుపు + కొట్టు) 1. ఖండించు. భార. భీష్మ. 3, ఆ. 248: చూ, నెలగు; అవమానపెట్టు. భార. భీష్మ. 2. ఆ. 251: చూ, భంగించు; 3. విశేషముగా గొట్టు. ఆం. భా. తృ. 129: ఊచమట్టుగా గొట్టు
కనుపులగుండ్లు, దే. వి. బ. (కనుపులు + గుండ్లు) మణిమయమైన ఒకానొక హస్తభూష: చూ, భూషణము. 2.
కనుపెట్టు, దే. అ. క్రి. ఎదురుచూచు. ఆము. 6, ఆ. 70: చూ, ప్రతీక్షించు.
కనుపొట్టలు, దే. వి. బ. కంటిపై క్రింది తెప్పలు: చూ, తెప్ప.
కనుబంటి, దే. వి. జీలుగుపక్షి. ఆము. 6. ఆ. 66: చూ, జీలుగు
కనుబడి, దే. వి. ఉత్పత్తి: చూ, పుట్టుక.
కనుబొమ, దే. వి. కూర్చిక: చూ, భ్రూవు. (రూ-బొమ-బొమ్మ-కనుబొమ్మ.)
కనుబొమలు, పా. దీనికి ఉపమానము:—విండ్లు.
కనుమ, దే. వి. 1. కందరము, క్రింత. కవిక. 4, ఆ, 120: చూ, రంధ్రము. 1; 2. కొండలపందుత్రోవ. స్వా. 4, ఆ. 37: ఓనికిట్టు.
కనుమరి, దే. వి. కమ్మరి. ఆం. భా. తృ. కూ. 294: చూ, వర్ణకారుడు. (రూ-కమ్మతీడు-కమ్మరవాడు-కమ్మరి-కమ్మతీడు-కరుమల-కరుమలి.) (ప్రకృతి. కర్మార. పురుషోత్తమ కవీయము.)
కనుమరుపు, వా. వి. 1. అడ్డపాటు: చూ, వ్యవధానము. 3; 2. కండ్లకుగట్టినిగంత: చూ, గంత. (బ.)
కనుము, దే. వి. 1. శరము: చూ, తృణము. 1; 2. కదంబం: చూ, లత. 1; 3. మకరసంక్రమణమునకు ఆపలిదినము.
కనుమూయు, దే. స. క్రి. కనుగ్రక్కు. తెలుగు. 4, ఆ. 167: చూ, వంచించు.
కనుమూసిగంతలు, దే. వి. బ. దాగుడుమూతలాట. కళా. 6, ఆ: 200: చూ, బాలక్రీడ.
కనుమొఱగు, దే. స. క్రి. వంచనచేయు; ఆము. 1, ఆ. 2: చూ, వంచించు. (రూ-కన్ను మొఱగు-కన్మొఱగు, కనుమూయు-కనుగ్రక్కు.)
కనుతెప్ప, దే వి. కంటినిరక్షించు తెప్ప: చూ, తెప్ప.
కనుఱెజూచుట, అం: చూ, మన్మథాస్త్రస్థలు.
కనువినికి, దే. వి. చక్షుశ్రవము, పాము. య. 3, ఆ. 40: చూ. పర్పము. (రూ-కనువిన్నాలి.)
కనువిప్పు, దే. వి. మెలకువయుండుట: చూ, హుసారు.
కనువెచ్చ, దే. విణ. గోరువెచ్చ: చూ. మందోష్ణము.
కనోజ, వై. వి. రూ-కన్నోజ: చూ, భాష. 1.

కన్కవి, దే. వి. రూ-కనుకవి: చూ, పంక్తిరథము. 1; భార. ఆశ్వ. 4, ఆ. 128.
కన్కంట, దే ద్ర. (కంటన్ + కంటన్) ప్రత్యక్షముగా. భాగ. 8, స్కం. 239.
కన్నిసరు, దే. వి కోపయుక్త నేత్రదోషము.
కన్నిలి, దే. వి: చూ, రూ-కనుగిలివు.
కన్నిలు, దే. వి. —పై —
కన్నిలుపు, దే. వి. —పై —
కన్నిల్పు, దే. వి. —పై —
కన్నీటు, దే. వి. —పై —
కన్నోము, దే. స. క్రి. (కను + కోము): చూ, రూ-కనుగోము.
కన్న, దే. అవ. ఒకానొక ప్రత్యయము. వసు. 2, ఆ. 56.
కన్నడు, వై. వి. = కృష్ణ. కృష్ణుడు: చూ, విష్ణువు. 1. (రూ-కన్నయ్య.)
కన్నకొడుకు, ద్వ. వి. కొడుకు: చూ, పుత్రుడు. 1.
కన్నగత్తి, వా. వి. దొంగ కన్నముత్రవ్వుకత్తి: చూ, బొంగు. 1.
కన్నగాడు, వై. వి. (కన్నము + కాడు) గండిదొంగ: చూ, ప్రముచ్చు. 1. (రూ-కన్నడీడు.)
కన్నడ, దే. వి. 1. ఉపేక్ష. చంద్రా. 1, ఆ. 21: చూ, మందె మేలము. 2; అం. 2. స్త్రీరాగములు ఇరువదివానిలో నొకటి: చూ, స్త్రీరాగములు: (చూ, స్వరము. 2)
కన్నడబ్రాహ్మణులు, అం. శైవబ్రాహ్మణులలోని కర్ణాటకులలో నొక తెగవారు: చూ, బ్రాహ్మణులు.
కన్నడము, వై. వి = కర్ణట. కర్ణాటదేశభాష: చూ, భాష 1.
కన్నడి, వై. వి = కర్ణాట. కర్ణాటదేశస్థుడు: రూ-కన్నడీడు.
కన్నడించు, దే. స. క్రి. ఆశ్రద్ధ చేయు: ఒప్పరికించు. (సం. ప):—ఉపేక్షించు.
కన్నడీడు, దే. విణ. 1. (కన్నడ + కాడు) ఉపేక్షించువాడు: ఒప్పరికించువాడు; (సం. ప):— ఉపేక్షకుడు; 2 రూ-కన్నగాడు: చూ, ప్రముచ్చు. 1; వై. వి. 3. కర్ణాట: చూ, కన్నడి. (పురుషోత్తమకవీయము.)
కన్నది, వా. వి. తల్లి: చూ, మాత. 1.
కన్ననాకొడుకు, వా. వి. 1. బెదరివచ్చినవిడి జేరదీసి మాపరించెడు పలుకు; 2. ముద్దుబిడ్డడు.
కన్నపుగత్తి, ద్వ. వి: చూ, కన్నగత్తి.
కన్నపెట్టు, ద్వ. స. క్రి. (కన్నము + పెట్టు) కన్నువేయు. సాసం. 2. ఆ. 95. పర. 4, ఆ. 185.
కన్నపోవు, ద్వ. అ. క్రి. (కన్నము + పోవు) కన్నువేయబడు. పర. 6, ఆ. 15.
కన్నము, వై. వి. 1. = కర్ణ. గోడక్రింత: చూ, రంధ్రము. 1; 2. = కర్ణ, కనుమ: చూ, రంధ్రము. 1.
కన్నయ్య, వై. వి. 1. (కన్నడు + అయ్య) = కృష్ణ. కృష్ణుడు: చూ, విష్ణువు. 1; ద్వ. వి. 2. (కన్న + అయ్య) కన్నతండ్రి: చూ, పితకుడు.
కన్నఱి, దే. వి. వగ. రామా. 2, ఆ. 41: చూ, దుఃఖము.
కన్నఱి, దే. విణ. (కన్నఱి + ఱి) దుఃఖితుడు; ఉ, హరి. 6, ఆ. 28: చూ, విచనుండు.

కన్నళవు, దే. వి. ఉపేక్ష. వసు. 4, ఆ. 86: చూ, మండె మేలము. 2.

కన్నవిటి, దే. విణ. (కన్ను + అవిటి) అంధుఁడు: చూ, గ్రుడ్డి.

కన్నాకు, దే. విణ. (కన్ను + ఆకు.) 1. మేలుతరము: చూ, శ్రైష్ఠ్యము; 2. మేలుబంతి. భార. భీష్మ, 1, ఆ. 76: చూ, శ్రేష్ఠుఁడు; 3. అగ్రేసరుఁడు. స్వా. 4, ఆ. 42: చూ, శ్రేష్ఠుఁడు; వి. 4. తములపాకుల కట్టయందు మొదట నుండెడియాకు.

కన్నాత, దే. వి: చూ, విన్నాణములు (చూ, మల్లశాస్త్రము.) (రూ-కన్నాతు-కర్ణాతు.)

కన్ని, వా. వి. దొడకన్నె: చూ, కన్నియ. 7.

కన్నియ, వై. వి. 1. = కన్యక. పెండ్లికానిపడుచు: చూ. స్త్రీ; 1-ం; 2 = కన్యక. కూఁతురు: చూ, పుత్రిక. 1: 3. = కన్య. కన్యారాశి: చూ, రాశి. 2; 4. = కన్య. ఆఁడుది. లక్ష్మి. 3, అ. 89: చూ, స్త్రీ; విణ. 5. రూ-కన్నె. క్రొత్త. చూ, నూతనము; 6. చిన్న, అల్పము: చూ, స్వల్పము. 7. పసుపుమెడత్రాడు: కన్నె, కన్ని: చూ, సూత్రము. 1-ఓ.

కన్నియలేడి, ద్వ. వి. కారండము; హరిశ్చ. 1, భా. 637; చూ, మహాఋషిము. (రూ - కన్నెవేడి - కన్నెవేడు - కన్నెవేడుపిట్ట.)

కన్నీరు. ద్వ. వి. (కన్ను + నీరు) హర్షశోకములవలన కన్నులఁ గాతెడునీరు; రోదనము. 2. (రూ-కన్ననీరు-నీరు.) చూ: సలిలము. 1-ఐ.

కన్నీరుమున్నీరు. జా. కన్నీరునంద్రము. ఎక్కువగాయేడ్చుట. "హంసుండు కన్నీరు మున్నీరగుచుండఁ గృపాణంబునకుఁ దనప్రాణంబులు బలియిచ్చెఁ." (ధర్మజరాయసూయము.)

కన్ను, దే. వి. 1. కపటము. ఆం, పదా. గుణ. 10: చూ, వ్యాజము. 1; 2. పర్వము, గనుపు: చూ, బుడిపి; 3. నెమలి పురికన్ను: చూ, పించెము; 4. రూ-కను, అంబకము: చూ, లోచనము 1; 5. చూపు. భార. ఆశ్ర. 1, ఆ. 143; ఆము. 5, ఆ: చూ, లక్షణము. 3; 6. జాడ. భార. ఆర. 7, ఆ. 63: చూ. సూచన. 1; 7. బండిచక్రము. అచ్చ. అయో, కాం. 19: చూ, బండికల్లు, 8. వంతెనద్వారము; 9 మృదంగాది వాద్యభాండముఖమునం దేర్పఱుపఁబడిన వృత్త విలమండలము. ఆము. 4, ఆ. 187; 10. వలయందరి రంద్రములు. కవిక. 4, ఆ, 113; 11. వ్రణాదిరంద్రము: చూ, రంద్రము. 1-ఈ.

కన్నుండఁ గనుపాపతీయుట, జా. మోసపుచ్చుట. "వినువల్లభ కన్నుండం, గనుపాపం దివియ నేర్పుగల మునిము చ్చీవఁత." (కళాపూర్ణోదయము)

కన్నుగానకుండుట, జా. కంటికోఁజూపునిస్తితి వచ్చుట. క్రిందు మీఁదు లెఱుఁగకుండుట. మదమెక్కుట." జరాసంధుఁడు గర్వాంధకారమునఁ గన్నుగానకున్నవాఁడు." (ధర్మజరాజసూయము.)

కన్నుగుట్టుట, జా. సహించకపోవుట. "వానిసిరిఁజూచి కన్ను గుట్టుచున్నది." (వా.)

కన్ననీరు. వా. వి: చూ, రూ-కన్నీరు.

కన్నుమొఱఁగు, దే. స. క్రి: రూ-చూ, కనుమొఱఁగు.

కన్నులఁగప్పుకొనుట. జా. ఎక్కువగా ప్రేమించుట. "కన్న వారితెఱంగునఁ గన్నులగప్పుకొను గొప్పతనంబు."(ధర్మజ.)

కన్నులకఱవు, జా. కన్నులకు చూచుభాగ్యములేమి. "నీవిచ్చటకు విచ్చేయుటంజేసి యాకొన్న నాకన్నులకఱవుదీరె." (ధర్మజ.)

కన్నులపండువ. జా. నేత్రపర్వము. "కన్నుల పండువై పొలుచుఁ గన్గొన నప్పురలక్ష్మి." (వి కర్ణరసాయనము.)

కన్నులమంద, దే. వి. చెఱకు*: చూ, సుకుమారము. 1-ఉ

కన్నులమ్రాను, —వై —

కన్నులవిలుకాఁడు, దే. వి. రూ-కన్నుల విల్కాఁడు చూ, మన్మథుఁడు.

కన్నులవిలుతుఁడు, దే. వి —వై.—(రూ-కన్నులవిల్తుఁడు.)

కన్నులుగలపక్కి, ద్వ. వి. నెమలి: చూ, మయూరము; వేంకటేశ్వరఆంధ్రము. 97.

కన్నులులేనిప్రాణి, అం. చూ, నిరర్థకములు.

కన్నులులేని ముఖము. అం: చూ, అస్త్రికాళములు.

కన్నువేయు, దే. అ. క్రి. ఆదికొను: చూ, దృష్టించు.

కన్నె. వై. వి. = కన్యక, కన్య: చూ, రూ-కన్నియ. (కూఁతునకు.— రా. బాల, కాం 33. పుట; క్రొత్తకు..కన్నె నెయ్యము, కన్నెతమ్మి, కన్నెయెండ మొ.)

కన్నెకయ్యము, ద్వ. వి. ప్రథమయుద్ధము: చూ, యుద్ధము.

కన్నెకోమలి, ద్వ. వి. ఔషధములలోని యొకానొక మూలిక*: చూ, వృక్షము.

కన్నెగోరుకోఁత, ద్వ. వి. కన్యకల గోళ్ళుతీయువిధి.

కన్నెత్రాడు, వా. వి. కన్నియ: చూ, సూత్రము. 1-ఓ.

కన్నెబావి, దే. వి. నీళ్ళులేనిబావి, కోనేటిపంటి పెద్దబావి. (అని కొందఱు.)

కన్నెము. దే వి. కోరిగుండెకాయ.

కన్నెటికము, ద్వ. వి. 1. కన్యాత్వము; 2. వార. న్యాప్రథమ సంగమము. క్షేత్రయ. 186 పొరట, 161. పదము.

కన్నెఱుంగుట, జా. అభిప్రాయము. తెలిసికొనుట, ఇంగిత మెఱుంగుట. "రాజు కన్నెటెంగినవాఁడవై యాతని చిత్త వృత్తి ననువర్తింపవలయు." (నీతిచంద్రిక-విగ్రహము.)

కన్నెలేడి, ద్వ. వి: చూ, కన్నియలేడి. య. 2, ఆ. 24.

కన్నెలేకు, ద్వ వి —వై.— (వా.)

కన్నోజ. వై. వి. = కన్యాకుబ్జ: చూ, రూ-కనోజ.

కన్నోటు. దే. వి. (కన్ను + ఓటు) భయము: చూ, వెఱపు.

కన్పట్టు, దే: అ. క్రి: చూ, రూ-కనుపట్టు.

కన్మొఱఁగు, దే. స. క్రి: చూ, రూ-కన్ను మొఱఁగు.

కన్య, సం. వి. అ. స్త్రీ. = కన్నియ-కన్నె. 1. పెండ్లికానిపడుచు: చూ, స్త్రీ: 1-ఁ; 2 కూఁతురు: చూ, పుత్రిక. 1; 3. కన్యా రాశి: చూ, రాశి. 2; 4. ఆఁడుది: చూ. స్త్రీ; 5. గృహ కన్య*: చూ, కలుబంద; 6. పటోలిక*: చూ, పొట్ల; అం. 7: చూ, రాసులు; 8: చూ, దూతీచతుష్టయము; 9. పరకీయ ములలో నొకతె. వివాహముకానిది (కన్య): చూ, పరకీయ. అం. (10) ఒకానొక వృత్తము:— ఒక్కొక్క పాద మునకు ఒకమగణము ఒక గురువనుగలదై నాలవ చందస్సు నందుఁ బుట్టిన వృత్తము. ఉదా:—భావింపన్మా, గావాప్తిన్న, న్యా వృత్తం బీ, తేవ న్నొల్ల్చిక.": చూ, వృత్తము. 1. వై. విణ. (1) క్రొత్త: చూ, నూతనము. రాఘ. 1, ఆ. 7; వై. వి. = కన్నియ-కన్నె. (2) పెండ్లికాని పడుచు: చూ, స్త్రీ; (3) కూఁతురు: చూ, పుత్రిక. 1; (4) కన్యా రాశి: చూ, రాశి. 2; (5) ఆఁడుది: చూ, స్త్రీ. 1-ఁ.

కన్యక, సం. వి. ఆ. స్త్రీ 1. పె ట్లికాని పడుచు: చూ, స్త్రీ. 1-ఁ; 2. చూ, సహోదరి; 3. పెద్దఏలకి:* చూ, పత్రిల; అం. 4. ఏడుమొదలు ఎనిమిదిసంవత్సరముల వఱకు మొలక జవ్వనముగలది (స్త్రీ): చూ, స్త్రీ. 1-౨ఁ.

కన్యకలు, అం. అహల్య, ద్రౌఁది, సీత, తార, మందోదరి.

కన్యకాజాతుఁడు, సం. వి. అ. పుం. అవివాహితపుత్త్రిఁడు.చూ, సూనుఁడు. 1-ఁ౨.

కన్యస, సం. వి. ఆ. స్త్రీ. చిన్నచెల్లెలు: చూ, సహోదరి.

కన్యసుఁడు, సం. వి. అ. పుం. చిన్నతమ్ముఁడు: చూ, సహోదరుఁడు.

కన్యాకుబ్జము, సం. వి. అ. పుం. 1, కొమ్మపొట్ల*: చూ, పొట్ల; 2 = కనోజా. ఒకానొక దేశము: చూ, దేశము.

కన్యాకుబ్జులు, అం. కుశనాభు కుమార్తెలు నూర్వురు వాయు దేవుని శాపముచే కుబ్జులుకాగా వారి బూళి అనునొక ఋషి శ్రేష్ఠునకును సోమద యను నొక యప్సరసకును బుట్టిన బ్రహ్మదత్తుఁడను ఋషికి నిచ్చి వివాహముచేయఁగా ఆబ్రహ్మ దత్తుఁడు తన తపోమహిమాతిశయముచే వారి కుబ్జత్వమును బోఁగొట్టి వారితోఁగూడి సుఖముగ విహరించి యథేచ్ఛముగ వినినించినప్రదేశము కన్యాకుబ్జమనఁబడినది. ఈదేశనివాసులు కన్యాకుబ్జులు. ఇది హస్తినాపురమునకు సమీపము. వీరు పంచగౌడులలో నొకతెగవారు. వీరిలో ఉపాధ్యాయ బ్రాహ్మ ణులు - బేబేబ్రాహ్మణులు - తివారిబ్రాహ్మణులు - దీక్షితబ్రాహ్మ ణులు - దుబేబ్రాహ్మణులు - మిశ్రబ్రాహ్మణులు - ఫుల్లబ్రాహ్మ ణులు అని ఏడువిధములుగ నున్నారు: చూ, బ్రాహ్మణులు.

కన్యాటము, సం. వి. అ. పుం. ఇల్లు: చూ, గృహము. 1.

కన్యాదానము, అం. 1: చూ, దానములు; 2: చూ, మహాదాన ములు: 3: చూ, కన్యాదానాంగములు; 4: చూ, అష్టవర్గము.

కన్యాదానాంగములు, అం. వాగ్దానము, ఫలదానము, కన్యాసంవర ణము, కన్యాదానము, నిరీక్షణము. (5.)

కన్యాపితృత్వంబిలనామ కష్టమ్, న్యా. కన్యకు పితగానుండుట యనఁగా నాఁడుబిడ్డను గాంచుట, లేక పెండ్లికానిబిడ్డ యింటనుండుట మిక్కిలి దుఃఖకారణము.

కన్యాపిపీలిక, పం వి. అ. స్త్రీ. నల్లచీమ: చూ, పిపీలిక.

కన్యాప్రయుక్తత, అం: చూ, సప్తాధికరణములఁ: (చూ, ఔప నిషదికము, కామశాస్త్రము.)

కన్యారామఁడు, సం. వి. అ. పుం. బుద్ధభేదము: చూ,బుద్ధుఁడు.1.

కన్యావాద, అం: చూ, కిళలు.

కన్యాశుల్కము, సం. వి. అ. న. ఓలి: చూ, సిస్తు. 1-ఁ౩.

కన్యాసంవరణము, అం: చూ, కన్యాదానాంగములు.

కన్యుషము, సం. వి. అ. న. హస్తావయవములు (వ్రేళ్ళు.): చూ, హస్తపుచ్ఛము.

కన్నన్న, ద్వ. వి. కనుసైగ: చూ, సైగ.

కపటనాటకము, వా. వి. ద్రోహచింతతోఁగూడిన నాటకము; 2. మనసులోలేనిమాట.

కపటము, సం. వి. అ. పుం, న = కపుడు-కువాళము: చూ, వ్యాజము. 1.

కపటాతి, సం. వి. ఇ. స్త్రీ. పుల్లబచ్చలి*: చూ, బచ్చలి.

కపటి, సం. విణ. కపటముతోఁగూడినవాఁడు: కిఁటికుఁడు, కిపటుఁడు. కృతకుఁడు, కృత్రిముఁడు; (తె. ప): —కిప్ప యెలుంగుపాము; న. పుం. 2. ఏనుఁగు: చూ, హస్తి.

కపటించు, సం. అ. క్రి. కపటమించు. రా. ఆర, కాం. 157.

కపటికుఁడు, సం. విణ: చూ, కపటి.

కపటివి, సం. వి. ఈ. స్త్రీ. చీడానామక గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-ఁ౩.

కపటుఁడు, సం. వి. అ. పుం: చూ, కపటి.

కపటేశ్వరి, సం. వి. ఈ. స్త్రీ. తెల్లవాకుఁడు*: చూ, వాఁకుడు.

కపట్టాము, వా. వి. జాగ్రత్తవానుండుమనుట.

కపర్దకము, సం. వి. అ. పుం. 1. శివుని జటాజూటము: కప ర్దము; 2. గవ్వ: చూ, వరాటము.

కపర్దము, సం. వి. అ. పుం —పై.—

కపర్ది, సం. వి. న్. పుం. ముక్కంటి: చూ. శివుఁడు.

కపాటము, సం విణ రూ-కవాటము: చూ. తలుపు.

కపార్థము, సం. వి. అ. న. ప్రొద్దుతిరుగుడు*: చూ, సూర్యాను వర్తిని

కపాలనాలిక, సం. వి. ఆ. స్త్రీ. కదురు: చూ, తర్కువు.

కపాలభృత్తు, సం వి. త్. పుం: చూ, శివుఁడు.

కపాలము, సం. వి. అ. పుం. న. 1. తలపుఱ్ఱె: చూ, శల్యము. 1-౨; 2. కుండలోనగువాని పెంచిక: చూ, బోలె; 3. గుంపు: చూ, సమూహము; 4. పులుపు: చూ, సితము. 1-౩; 3; పుం. 5. పాము: చూ, సర్పము.

కపాలసంధి. అం: చూ, శోణితసంధులు.

కపాలిక, సం. వి. న్. పుం. 1. పునుకతాలుపు: చూ, శివుఁడు; 2 కపాలమాత్రప్రవర్తకుఁడు; 3: చూ, రుద్రుఁడు; 1: చూ, పంటితెవులు.

కపాలిని. సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి.

కపాలుఁడు, సం. వి. అ. పుం. చెడుగఁడు: చూ, వ్యాధుఁడు. 2.

కపి, పం. వి. ఇ. పుం. 1. నల్లమామిడి*: చూ, మామిడి; 2. తురష్కమను గంధద్రవ్యము: చూ, రాజార్హము; 1-గా; 3 కోతి: చూ, వానరము; 4. వెన్నుడు: చూ, విష్ణువు. 1; 5: చూ, సూర్యుడు: 6. చిల్లమద్ది: చూ, నల్లకి: 7.ఏనుగు: చూ, హస్తి.

కపింజల, సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకనది: చూ, నది.

కపింజలము, సం. వి. ఆ. పుం. = వుజు డెక్కలయందు చిత్రవర్ణముగల ఱట్టవన్నెపిట్ట: చూ, కౌజు.

కపింజిక, సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱచీమ: చూ, పిపీలిక.

కపిక, సం. వి. ఆ. స్త్రీ నీలసిందువారము*: చూ, వావిలి.

కపికందుకము, సం వి అ. న. శిరోస్థి: చూ, శల్యము. 1-ఇ.

కపికచ్ఛక, సం. వి. ఆ. స్త్రీ. చూ, దూలగొండి*.

కపికచ్ఛఫలోపమ, సం. వి ఆ. స్త్రీ. కోరింద*:చూ, ముచవత్ర.

కపికచ్ఛుర, సం. వి. ఆ. స్త్రీ: చూ. దూలగొండి*.

కపికచ్ఛువు, సం. వి. ఊ. స్త్రీ. 1.—పై.—; 2. ఎలుకజీడి*: చూ, భల్లాతకి.

కపికచ్ఛ్వము, సం. వి. న. పుం. పారిభద్రము*: చూ, బాడిద.

కపికోలి, సం. వి. ఇ. న. ఒకానొక చెట్టు: కోలి.

కపిచము, సం. వి. అ. న. అందువ*: చూ, నల్లకి.

కపిచూడ, సం. వి. ఆ. స్త్రీ. అంబాళము*: చూ, మామిడి.

కపిచూతము, సం. వి. అ. పుం.—పై —

కపిజము, సం. వి. అ. పుం. తురుష్కమను గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-గా.

కపిత్తైలము, సం. వి అ న.—పై — కపిత్థం సర్వదా పథ్యం కదళీ వ కదాచ న. న్యా. వెలగకాయ ఎల్లప్పుడును పథ్యమే; అరటి యెన్నడును పథ్యము గాదు.

కపిత్థత్వక్కు, సం. వి. చ్. న. నూగుదోస*: చూ, దోస.

కపిత్థపత్ర, సం. వి. ఆ. స్త్రీ: చూ, చేతరాసి*.

కపిత్థపర్ణి, సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

కపిత్థము, సం. వి. అ. పుం. 1: చూ, వెలగ*; 2. కందురోగు*: చూ, రోగు; 3. నిమ్మటాయి*: చూ, సుపుష్పము; పా. 4. అభినయహస్తవిశేషము. నడిమిప్రేలు మొదలగు మూటివి ముడిచి బొట్టనప్రేలివి చూపుడుప్రేలిని కొనలుకూర్చి పట్టినది: చూ, వ్యంజకము. 1; అం. 5: చూ, అనంయుత హస్తములు.

కపిత్థాస్యుడు, సం. వి. అ. పుం. ఒకానొక కోతి: చూ, వానరము. 1-ఆ.

కపిదంతము, సం. వి. అ. పుం: చూ, కోతికోఱ.

కపిధ్వజుడు, సం. వి. అ. పుం. కిరీటి: చూ, విజయుడు. 1.

కపినామము, సం. వి. న్. పుం. 1. అండుగుబంకతో జేసిన ధూపద్రవ్యము: చూ, రాజార్హము, 1-గ; 2. చిల్ల*: చూ, వల్లకి.

కపిప్పలి, సం. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱఉత్తరేణి*: చూ, శైఖరికము.

కపిప్రభ, సం. వి. ఆ. స్త్రీ: చూ, దూలగొండి*.

కపిప్రభుడు, సం. వి. ఉ. పుం. శ్రీరాముడు: చూ, రాముడు.

కపిప్రియము, సం. వి. అ. పుం. 1: చూ, వెలగ*; 2. నల్లమామిడి*: చూ, మామిడి.

కపిరథుడు, సం. వి. అ. పుం: చూ, కపిధ్వజుడు.

కపిరసాఢ్యము, సం. వి అ. పుం. నల్లమామిడి*: చూ, మామిడి.

కపిరోమఫల, సం. వి. ఆ. స్త్రీ. పెద్దదూల గోవెల*: చూ, దూలగొండి.

కపిల, సం. వి. ఆ. స్త్రీ: 1. ఆగ్నేయదిశయందలి యేడేనుగు: చూ, హస్తి. 1-ఎ-(౫); 2. పుల్లావు: చూ, ధేనువు; 3. ఇరుగుడు*: చూ, శింశప; 4 కంపుటిరుగుడు*: చూ, శింశప; 5. రేణుకయను గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-ఙ-౨; 6 చిల్ల*: చూ, నల్లకి; 7. హొన్నిత్తడి: చూ, లోహము. 1. అం. 8: చూ, దిగ్గజభార్యలు.

కపిలద్యుతి, సం. వి. ఇ. పుం: చూ, సూర్యుడు.

కపిలవర్ణి, అం: చూ, అనువర్ణములు.

కపిలద్రాక్ష, సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకద్రాక్ష*: చూ, ద్రాక్ష.

కపిలధార, సం. వి. ఆ. స్త్రీ. 1. పర్ణదీతీర్థవిశేషము; చూ, నది; 2. కపిలతీర్థము.

కపిలబ్రాహ్మణులు, అం: వీరు ఘూర్జరబ్రాహ్మణులలో నొక తెగవారు. సామవేదులు. జైమినీయ సూత్రములవారు. దేవ ఉపాసకులు. సూరతు భరోజిల్లాలయండు గానందడియెదరు: చూ, బ్రాహ్మణులు.

కపిలమచ్ఛము, సం. వి. అ. పుం. స్త్రీసౌభాగ్యలక్షణము: చూ, లక్షణము. 1-౫.

కపిలము, సం. వి. అ. పుం. 1. గోరోజనమువంటి వర్ణము: చూ, వర్ణము 6-ళ-(౫); 2. బ్రాహ్మణవర్ణము: చూ, వంగడము; 3. ఒకానొకపాము: చూ, సర్పము. 1-ళ-(౨౧.); 4. పందెపుకోడి: చూ, పుంజు; 5. కుక్క: చూ, శునకము; విణ. 6. గోరోజనమువంటి వర్ణముగలది: చూ, వర్ణము. 6-ళ(-౫); అం. 7: చూ, అసంయుతహస్తములు.

కపిలశింశుష, సం. వి. ఆ. స్త్రీ. పచ్చఇరుగుడు*: చూ, శింశప.

కపిలస్మృతి, అం: చూ, స్మృతులు.

కపిలాక్షి, సం. వి ఈ. స్త్రీ: కపిలశింశప.

కపిలాక్ష్యుడు, సం. వి. ఆ. పుం. ఇంద్రుడు: చూ, సహస్రాక్షుడు.

కపిలుడు, సం. వి. ఆ. పుం. 1. కపిలమహాముని: చూ, ముని. 1; 2. లచ్చిమగడు: చూ, విష్ణువు. 1; 3. అగ్ని: చూ, విప్పు.

కపిలె, దే వి. ఎడ్లనుగట్టి తోలి పీరెత్తిడి యంత్రము: చూ, మోట.

కపిలెగుండు, వా. వి గుండు:చూ, రత్నములు. 1-గ౨-(౨౬.)

కపిలోమ, సం. వి. ఆ. స్త్రీ. రేణుక*: చూ, నల్లకి.

కపిలోమఫల, సం. వి. ఆ. స్త్రీ: చూ, దూలగొండి*.

కపిలోహము, సం. వి. అ. న. ఇత్తడి: చూ, లోహము. 1.

కపిల్లిక, నం. వి. ఆ. స్త్రీ. గజపిప్పలి*: చూ, పిప్పలి.

కపివక్త్రుడు, నం. వి. అ. పుం. నారదుడు: చూ, ముని. 1.

కపివల్లి, సం. వి. ఈ. స్త్రీ. చూ, కపిల్లిక*.

కపిశ, సం. వి. ఆ. స్త్రీ. 1. చిన్న ఎఱ్ఱచీమ: చూ, పిపీలిక; 2. కపిశానది: చూ, నది; 3. పూలగురివెంద*: చూ, తులాబీజము.

కపిళము, సం. వి. అ. పుం. 1. చిల్లమడ్డి: చూ, సల్లకి; 2. పసుపుమీఱిన యెఱుపు: చూ, వర్ణము. 6-ళ-(౫); 3. కోఁతి చాయ; విణ. 4. పసుపుమీఱిన యెఱుపుగలది: చూ, వర్ణము. 6-ళ-(౫.)

కపిశాంజనుఁడు, సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

కపిశాపుత్త్రుఁడు, సం. వి అ. పుం. దయ్యము: చూ, భూతము.

కపిశి, సం. వి. ఈ. స్త్రీ. పూలగురివెంద*: చూ, తులాబీజము; 2. కల్లు: చూ, సుర. 1.

కపిశిక, సం. వి. ఆ. స్త్రీ. కల్లు: చూ, సుర. 1.

కపిశీర్షకము, సం. వి. అ. న. 1. కపిశీర్షము: చూ, కోటకొమ్మ; 2. గోడపైచివర: చూ, సుద: 2; 3. ఇంగిలీకము: చూ, హింగుళము.

కపిశీర్షము, సం. వి. అ. న: చూ, కపిశీర్షకము. 1; 2. గోడ పైఁచివర: చూ, సుద. 2.

కపిశృంగము, సం. వి. అ. న. 1. కరాపువు*: చూ, లవంగము; 2. కర్పూరము: చూ, నిరము; 3. మేరుపర్వతపు కొమ్ము: చూ, శిఖరము.

కపిసగోత్రము, అం: చూ, గోత్రము. 13.

కపీకచ్చువు, సం వి. ఈ. స్త్రీ. రూ-కపికచ్చువు*: చూ, దూల గొండి.

కపీజ్యము, సం. వి. అ పుం. క్షీరిక*: చూ, పాల.

కపీంద్రుఁడు, సం. వి. అ. పుం. హనుమంతుఁడు: చూ, వానరము. 1-౨.

కపీతనము, సం. వి. అ. పుం. నల్లమామిడి*: చూ, మామిడి; 2. కలుజువ్వి*: చూ, ప్లక్షము; 3. దిరిసెనము*: చూ, శిరీషము; 4. బోధిద్రుమము*: చూ, రావి.

కపీష్టము, సం. వి అ. పుం. క్షీరిక*: చూ, పాల.

కపుత్త్రుఁడు, సం. వి. అ. పుం. 1. బ్రహ్మపుత్త్రుఁడు: చూ, కజుఁడు; 2. విష్ణుపుత్త్రుఁడు: కసూనుఁడు.

కపురపుటనఁటి, ద్వ. వి. రూ-కప్పురపుటనఁటి*: చూ, రంభ. 2.

కపురము, వై. వి = కర్పూరమ్. రూ-కప్రము, కప్పురము; వసు. 2, ఆ. 116: చూ, విరము.

కపురుషుఁడు, సం. వి. అ. పుం. 1. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు, 2; 2. నీటిమనుష్యుఁడు: చూ, నీరుమానిసి.

కపూరియెబ్రాహ్మణులు, అం. పంచగౌడులలోని సారస్వతులలో మొదటి తెగవారు. (సరస్వతీనదీతీరమున నివసించెడిబ్రాహ్మణులు సారస్వతు లనందిడుదురు. వీరు పంచగౌడులలోని వారు. వీరిలో మొదటిభాష ప్రాకృతము. పాంచాలదేశమందును సింధుదేశమందును రాజపుత్రస్థానమందును ముఖ్యముగ నివసించుచున్నారు.): చూ, బ్రాహ్మణులు. కపూరియెబ్రాహ్మణులు:— కాటపాలె—కాలియె - కుమడియె—కురల—గైంధర -చుని - దత్త - ధన్నపోత్రే - సవలె-పండిత-పాఠక-ప్రభాకర-బగె-బాలె-భరద్వాజీ-మాలియె-ముఖూల-మోహన-వరాడె-లవ-సర్వాలియె - సాండ - సింఘెపోత్రే - షోరీ - వీరు మాధ్యందిన కాణ్వశాఖలకుఁ జెందిన శుక్లయజుర్వేదమువారు. వీరు మేఁకలను, గొట్టెలను, దుప్పులను, పక్షిజాతులను, చేఁపలను భక్షించెదరు వీరిలో కొందఱు సంబంధబాంధవ్యములు కలవారు, కొందఱు భోజనముమాత్రము కలవారు, కొందఱు యీదెండును లేకున్నవారు. ఈశాఖలవారు లాహోరు,అమృతసర్, బటాలా, గురుదాస్‌పూర్, జలందర్, ముల్తాన్, షహరన్‌పూర్ యీ స్థలములయందుఁ గానంబడియెదరు.): చూ, బ్రాహ్మణులు

కపోణి, సం. వి. ఇ. పుం. స్త్రీ. కూర్పరము: మోఁచేయి. (రూ-కపణి): చూ, హస్తము. 1-౨౮.

కపోతక, సం. వి. ఆ. స్త్రీ. చిన్నపిలకి*: చూ, పత్రల.

కపోతకము, వా. వి. స్రోరోంజనము: చూ, సౌవీరము. 2.

కపోతచరణ, సం. వి. ఆ స్త్రీ అంజనకేళి*: చూ, రాజార్హము. 1-౮.

కపోతివంక, సం. వి. ఆ. స్త్రీ. ప్రొద్దుతిరుగుడు*: చూ, సూర్యానువర్తిని.

కపోతపాలి, సం. వి. ఈ. స్త్రీ. 1. చోపాస్తంభములమీఁది శ్రేణీకట్టు: చూ, కపోతపాలిక, వటంకము; 2. కొణిగయం దేర్పఱచిన పావురపుగూఁడు: కపోతపాలిక, వటంకము.

కపోతపాలిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

కపోతబంక, సం. వి. ఆ స్త్రీ. బ్రహ్మి*: చూ, సోమెద.

కపోతబాణ, సం. వి. ఆ. స్త్రీ: చూ, కపోతచరణ*.

కపోతము, సం. వి. అ. పుం. 1. అడవి పావురము. గువ్వ: చూ, పావురము, 2. పారావతము: చూ, పావురము; 3. పదునైదు సంవత్సరముల యేనుఁగు: చూ, హస్తి. 1-(౭౧); అం. 4: చూ, సంయుతహస్తములు; 5: చూ, నృత్తహస్తములు.

కపోతవము, సం. వి. అ. న. ప్రొద్దుతిరుగుడు*: చూ, సూర్యానువర్తిని.

కపోతపి, సం. వి. ఈ. స్త్రీ. కపోతక.

కపోత *, సం. వి. ఆ. స్త్రీ: కపోతబంక.

కపోతసారము, సం. వి. అ. న: సౌవీరాంజనశిల: చూ, సౌవీరము. 2: (చూ, రాయి.)

కపోతాంఘ్రి, సం. వి. ఇ. స్త్రీ. గువ్వగుత్తి*: చూ, రాజార్హము. 1-౮.

కపోతాంజనము, అం: చూ, అంజనములు.

కపోతారి, సం. వి. ఇ. పుం. డేగ: చూ, శ్యేనము.

కపోదా, దే వి. శితిలధనువు: చూ, బాణము. 1-౮-౩.

కపోలకల్పన, వా. వి. స్థూలపు అంచనా.

కపోలము, సం. వి. అ. పుం. 1. చెక్కిలి: చూ, లెంప; 2: చూ, కళలుండు స్థలములు.

కపోలములు, అం. 1. స్త్రీలక్షణాంగములు ఏఁబదిఎనిమిదింటిలో నొకటి; కపోలములు బలిసి యద్దములవలె నునుపుగలిగిన పూజ్యురాలగు. నునుపులైనను కుడిసుడులున్నను సుఖవతి యగు. రోమములులేకున్న స్వేచ్ఛావిహారిణి యగు. మాటుల వలె లొట్టలెయున్న విధవయగు: చూ, స్త్రీలక్షణాంగములు; 2. పురుషలక్షణాంగములు ఏఁబదియెనిమిదింటిలో నొకటి; (చెక్కిలు):—సంపూర్ణములై పద్మపత్రసమకాంతి గలిగిన భోగియు లక్ష్మీవంతుఁడును సకలవిద్యాసంపన్నుఁడును నగు. సింహ, వ్యాఘ్ర, గజసమములైన వ్యవసాయము చేయుచు భోగియై బహుసంతతి నొందును: చూ, లక్షణాంగములు; 3: చూ, మధ్యమక్షేత్రములు.

కపోలావర్తము, నం. వి. అ. పుం. స్త్రీసౌభ్యలక్షణము: చూ, లక్షణములు. 1-ఉ.

కపోళి, దే. వి ఒకానొక భక్ష్యము: చూ, భక్ష్యము.

కప్ప, దే. వి: చూ, మండూకము. 1.

కప్పకుఱుపు, దే. వి. కారకముచేత అజీర్ణాలియందు లేచెడు గుల్ల: చూ, వ్రణము. 1-ంగ.

కప్పచిప్ప, దే.వి. నీటియందలిగుల్ల, శంబూకము: చూ, సంకు. 1.

కప్పటము, అం: చూ, ఆయుధములు.

కప్పడము, వై. వి. 1. = కర్పటః. స్త్రీకట్టుకోక. పా. 2, ఆ. 35: చూ, వస్త్రము. 1-ం; 2 = కర్పటః, చిరిగినబట్ట. భార. ఆది. 7, ఆ. 227: చూ, వస్త్రము; 1-ఒ-ఎ; 3. = కర్పటః. మాసినబట్ట: చూ, వస్త్రము. 1-ఆఒ; 4. = కర్పటః, సన్న్యాసులకాటి: చూ, వస్త్రము. 1-ఒ3.

కప్పతాళము, మి. వి. కప్పవలెచుండు తాళము: చూ, బీగము.

కప్పనావురు, దే. వి. చిఱుప్పకాటుచేత పనులకుఁ గలిగెడు పానసపురోగము. హరి, పూ. 6, ఆ. 46: చూ, పసురోగము.

కప్పము, దే. వి. 1. పన్ను: చూ, సిస్తు. 1; 2. కట్నము: చూ, లంచము.

కప్పయెలుంగుపాము, దే. వి మండూకధ్వనిచేయుపాము: చూ, సర్పము; 1-ళ-(౧౬); 2: చూ, కపటి.

కప్పరపడు, ద్వ అ. క్రి. (కప్పరము + పడు) తొట్రుపడు, జై. 6, ఆ. 89: చూ, సంభ్రమించు.

కప్పరపాటు, ద్వ. వి. తొందఱపాటు. భాగ. 6, స్కం. 332: చూ, సంభ్రమము.

కప్పరము, దే. వి 1.–పై.–; 2. = కర్పురము, పలురంగులు: చూ, వర్ణము. 6-ఆ.

కప్పలి, వై. వి. = కర్పర. ఓడ. పర. 3. ఆ. 280: ఋక. 2, ఆ. 11: చూ, హోడము.

కప్పిరి, దే. వి. (కప్పు + ఇరుడు) కొద్దిచీఁటి: చూ, మేచకము. 1.

కప్పీ, దే. వి: చూ, గిరక. (పుల్లీ.)

కప్పు, దే. వి. 1. ఆచ్ఛాదనము: చూ, వ్యవధానము. 3; 2. నలుపు: చూ, వర్ణము. 6-ఒ; 3. చీఁకటి; హన. 4. ఆ. 5: చూ, మేచకము. 1; 4. పల్నాళ్ళు; హన. 4, ఆ. 8: చూ, దంతక్షతము; 5. ఇంటిపైకప్పు: చూ, పటలము; స. క్రి. 6 ఆచ్ఛాదించు: చూ, మాయు. 1; అ. క్రి. 7. క్రమ్ము. భార. ఆది. 2, ఆ. 15: చూ, వ్యాపించు.

కప్పుఁగుత్తుకపుల్గు, దే. వి. (కప్పు + కుత్తుకపుల్గు) నెమలి: అచ్చ. కిష్కిం. కాం. 69: చూ, మయూరము.

కప్పుఁదెరువరి, దే. వి. (కప్పు + తెరువు + అరి) అగ్ని: చూ, నిప్పు.

కప్పుఁదెరువుజోడ, దే వి. (కప్పు + తెరువుజోడ) అగ్ని; ఆంధ్రనామసంగ్రహము. దేవ. 18: చూ, నిప్పు.

కప్పుఁదెరువుదారి. దే. వి. (కప్పు + తెరువుదారి) —పై.—

కప్పుట, దే. నిః చూ, స్థాపనము.

కప్పుటేటిగొంగ, దే. వి: చూ, బిలరాముఁడు; వేంక. ఆం. దే. 19.

కప్పుపైనువ పెనిమిటి, దే. వి: చూ, శిక్షకుఁడు; (సాంబ. దే. 3.)

కప్పుడు, దే. వి. ఆచ్ఛాదనము: చూ, వ్యవధానము. 3.

కప్పుత్రోవరి, దే. వి. అగ్ని; సాంబ. దే. 12: చూ, నిప్పు.

కప్పుదెంచు, దే. అ. క్రి. (కప్పు + తెంచు) క్రమ్ము. భార. ద్రోణ 1, ఆ 89: చూ, వ్యాపించు.

కప్పుబల్ల, దే, వి. ద్వారముమీఁద గొడుగుబల్లకును తన్ను బల్లకును నడుమనుండెడి పలక.

కప్పుమల, దే. వి కాటుకకొండ: చూ, పర్వతము.

కప్పుమేఁగాము, ద్వ. వి. (కప్పుమేఁక + గాము) శంబూకము: (చూ, శని,) చూ, శని.

కప్పురగంది. వై. వి. = కర్పూరగంధి. కర్పూరగంధమువంటి గంధముగల ఆడుది; పా. 3, ఆ. 11: చూ, స్త్రీ. 1-ంఇఇ.

కప్పురపుటనఁటి, ద్వ. వి. (కప్పురము + అనఁటి): చూ, రూ. కపురపుటనఁటి.*

కప్పురపునూనె, ద్వ. వి. కర్పూరతైలము: చూ, స్నేహము: 2-ఈ.

కప్పురపుబెండ, ద్వ. వి (కప్పురము + బెండ) గంధమూలము*: చూ, షడ్గ్రంథ.

కప్పురపువంగ, ద్వ. వి. (కప్పురము + వంగ) కత్తెరవంగ*: చూ, వంగ.

కప్పురబోగి, వై. వి = కర్పూరపుభోగి అను సస్యము: చూ, సస్యము. (సంబకరి. 1-ఎఒ. ఇ)

కప్పురభోగులు. వై. వి బ. = కర్పూరభోగః. ఒకరకము వడ్లు; భి. 2, ఆ. 140: చూ, ధాన్యము. (వృత్తియందేకవచనాంతము.)

కప్పురము, వై. వి = కర్పూరమ్: చూ, రూ. కప్పురము. (వృత్తియందుఁ గప్పురశబ్దమువలె నెఱుంగునది.)

కప్పురములక, ద్వ. వి (కప్పురము + ములక): చూ, కప్పురపువంగ*.

కఫకూర్చిక, సం. వి. ఆ. స్త్రీ. చొంగ: చూ, లాల.

కఫఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. 1. కాశవఱి*: చూ, బోడతరము; 2. పిప్పలితీఁగె*: చూ, పిప్పళి.

కఫజి. సం. వి ఇ పుం. కూర్పరము: చూ, కపోజి.

కఫము, సం. వి. అ. పుం. తెమడ: చూ, శ్లేష్మము.

కఫవర్ధనము, సం. విణ. 1. శ్లేష్మవృద్ధికారకము; పుం. 2: చూ, పిండీతగర*.
కఫవికోధి, సం. వి ఇ. న: చూ, మిరియము.
కఫాంతకము, సం. వి. అ. పుం; చూ, బొబ్బలి*.
కఫామయము, సం. వి. అ. పుం. చూ, కఫము.
కఫారి, సం. వి. ఇ. పుం. సొంఠి: చూ, శుంఠి.
కఫేలువు, సం. వి. ఊ, స్త్రీ. పాముపడగ: చూ, పటము.
కఫోణి, సం. వి. ఇ. పుం. కూర్పరము: మోచెయ్యి: చూ, హస్తము. 1-బి.
కబంధము, సం. వి. అ. న. 1. జలము: చూ, నీరు. 1: పుం. న. 2. (రూ-బంధము.) తలతెగి త్రుళ్లెడుశరీరము: చూ, మొండెము; పుం. 3. కడలి: చూ, సముద్రము; 4. కడుపు, గర్భము: చూ, భూర్ణము. 1.
కబంధుడు, సం. వి. అ. పుం. 1. కబంధుడను రాక్షసుడు: చూ, రాక్షసుడు. 1-ళ: 2. కేతుగ్రహము: చూ, నుకేతనము.
కబర, సం. వి ఆ. స్త్రీ. బర్బర*: చూ, వాయింట.
కబరము, సం. విణ. కలసినది: చూ, మిశ్రము.
కబరి, సం వి. ఈ. స్త్రీ. 1. రూ-కబర*: చూ, వాయింట: 2. 2. కుక్కవాయింట*: చూ, వాయింట; 3, ఇంగువమ్రానుకు*: చూ, హింగుపు. 1; 4. ఇంగువచెట్టుఆకు; 5. కొప్పు: చూ, వేనలి. (రూ-కబరీభరము-కబరము).
కబలి, సం. వి. ఈ. స్త్రీ. కాకోలి*: చూ, వాయసోలి,
కబళనము, సం. వి. అ. న. ఉద్గిరి: చూ, క్రిందుడు.
కబళము, సం. వి. అ. పుం. 1. = కవలము, ముద్ద: చూ, సాదము. (1) -ఐ; (సాపాటు); 2: చూ, అజాగళస్తనము; చూ, స్తనము. 1-ం; 3. దిగంబరవ్రతము.
కబళించు, సం. స. క్రి. ఎరగొను: చూ, క్రింగు.
కబళితము, అం: చూ, ముఖరతులు.
కబాడిము, దే. వి. ఎద్దుమీదవేసి తెచ్చెడు కసవులోనగువాని బింటమోపు.
కబాధ, సం. వి. ఆ. స్త్రీ. రూ-కంబాధ: చూ, తలనొప్పి.
కబాయి, దే. వి. రూ-కిబాయి. అంగి. కళా. 5, ఆ. 179:చూ, వస్త్రము. 1-ా.
కబాయీ, —పై.— హంస. 5, ఆ. 356.
కభిందువ్వు, సం. వి. ఉ. పుం. నీటిబొట్టు: చూ, బొట్టు.
కబిత్థము, సం. వి అ. పుం. రూ-కపిత్థము*: చూ, వెలగ.
కబిలము, సం. వి. అ. పుం. గోరోజనమువంటి వర్ణము: చూ, వర్ణము. 6-ళ-(ఱ).
కబుస్ఫుదము, సం. వి. అ. పుం. అంబుస్ఫోటము, నీరుబుగ్గ: చూ, బుద్బుదము, 1.
కబురు, దే. వి. ఉబుసు: చూ, సమాచారము. 2. (వా).
కబొద్దుడు, సం. వి. అ. పుం. కుత్సితపు బొద్దుడు: చూ, బుద్ధడు. 1.
కబ్బపుగూర్మరి, వ్య. వి. కవి, గ్రంథకర్త. అచ్చ. బాల, కాం. పీఠిక. 12: చూ, మాటల్లల్లినవాడు. (రూ-కబ్బపుగూర్మరి-కబ్బపుగైతరి.)

కబ్బపుగైతరి, —పై —
కబ్బము, పై. వి. 1. = కావ్యము: చూ, పుస్తకము; 2. గ్రంథము. పర. 2, ఆ. 234: చూ, పుస్తకము.
కబ్బిలి, దే. వి శౌండికుడు, కల్లమ్మువాడు: చూ, సురాజీవి.
కబ్బిలివాడు, దే. వి. —పై.—
కభార్య, సం. వి. ఆ. స్త్రీ. 1. బ్రహ్మభార్య: చూ, సరస్వతి; 2. విష్ణుపత్ని, లచ్చి: చూ, లక్ష్మి. 1.
కభూషణము, సం. వి. అ. న. నిగబంతి: చూ, భూషణము. 2.
కమ, సం. వి. ఆ. స్త్రీ. 1. కాంతి: చూ, వెలుతురు. 1; 2 రూ. కమల: చూ, లక్ష్మి.
కమండలము, పై. వి. = కమండలువు. వన్నాశులపాత్రము: చూ, పాత్రము. 6.
కమండలుపదము, సం. వి అ. పుం. జువ్వి*: చూ, ప్లక్షము.
కమండలువు, వం. వి. ఉ. పుం. 1. = కమండలము: చూ, పాత్రము. 6 ;2 నక్కదోస*: చూ, హరివాలుకము. 1-ఇ; 3. జువ్వి*; చూ, ప్లక్షము.
కమంధము, సం. వి. అ. న. 1. జలము: చూ, నీరు. 1; 2. కబంధము: చూ, మొండెము.
కమటము, దే. వి. కమసాలెహానికుంపటి: చూ, ప్రొయ్యి. (రూ-కమ్మటము-కుమురు.)
కమఠము, సం. వి. అ. న. 1. భిక్షాపాత్రము, కొప్పెర: చూ, పాత్రము. 6; పుం. 2. కూర్మము: చూ, తాంబేలు; 3. గిడస: చూ, పొట్టి; 4. వెదురుమొలక: చూ, మొక్క. 1; 5. కుండ మీదివాద్యము: చూ, వీణ. 1-ఱఉ; స్వరము. 2; ఱఉ-(గంధ.) 6. కుబేరునిపత్ని: చూ, రిద్ధి 2. ళ: (చూ, బాణము. 1.)
కమఠి, సం. వి. ఈ స్త్రీ. ఆడుతాబేలు: చూ, తాబేలు.
కమితీక్ష్ణపానన్యాయము, న్యా. ఏమియులేదనురీతి.
కమతకాడు, దే. వి. (కమతము + కాడు) ఆరకాడు; చూ, వ్యవసాయి.
కమతము, దే. వి రూ-కమ్మతము: చూ, వ్యవసాయము. 2.
కమతీడు, దే. వి. (కమతము + ఈడు): చూ, కమతకాడు; పా. 1, ఆ. 73.
కమనచ్ఛదము, సం. వి. అ. పుం. కంకము: చూ, రాబందు.
కమనము, సం. వి. ఆ. పుం. 1. అనోగము*: చూ, హేమతుష్ణము; విణ 2. ఒప్పిదము: చూ, రమ్యము. 3; 3. ఇచ్ఛగలది: చూ, వాంఛ. 1-ఐ.
కమనీయము, నం. విణ. ఇంపైనది: చూ, హృద్యము.
కమనుడు, పం. వి. అ. పుం. 1. మరుడు: చూ, మన్మథుడు; 2. ఒప్పిదముగలవాడు: చూ, సురూపుడు. 1; విణ. 3. ఇచ్ఛగలవాడు; చూ, వలపుకాడు. (స్త్రీల వలచువాడు:— రూ- కామనుడు - కమ్రుడు - కామి - కాముకుడు-కమిల- కమ్రుడు - కామయిత - కామయిత్యుడు.)
కమరు, దే. వి. 1. రూ-కమ్మరు. పెుల్లంనూలు. కాశీ. 7, ఆ. 5: చూ, భూషణము. 2; 2. కాలినకంపు. భో. 5, ఆ: చూ, వాసన. 1-ఇ అ. స్త్రీ. తె. కాళి. భార. ఆర. 7, ఆ. 21; చూ, మంచు.

కమరుఁడు, సం. విణ. కమనుఁడు: చూ, వలపుకాఁడు.

కమరుచు, దే. స. క్రి. రూ-కమర్చు. కాల్చు. రా. సుం, కాం. 271 పొరట: చూ, దహించు.

కమర్చు, దే. స. క్రి. —పై.—

కమల, సం. వి. ఆ. స్త్రీ. 1. లచ్చి: చూ, లక్ష్మి. 1; 2. గౌరి: చూ, పార్వతి. 1; 3. పూజ్యస్త్రీ: చూ, స్త్రీ; 1-౬; 4. కమలాఫలము: చూ, శర్కరాంశము. 1-౫.

కమలకంద, సం. వి ఆ. స్త్రీ. తామరదుంప*: చూ, సహస్రపత్రము. 1-ర.

కమలచ్ఛదము, సం. వి అ. పుం క్లీ. కంకము: చూ, రాబందు.

కమలవగీతి, అం. ఒకానొక గీతపద్యభేదము. ఇందొక్కొక్క పాదమునందు ఏడు సూర్యగణంబులుండి యైదవగణాద్యక్షరము యతిగాగల పద్యము: చూ, వృత్తము. 1.

కమలబీజము, సం వి. అ. న. పద్మబీజము: చూ, సహస్రపత్రము. 1-౬.

కమలము, సం. వి. అ. న. తామర*: చూ, సహస్రపత్రము. 1; 2. ఎఱ్ఱతామర*: చూ, సహస్రపత్రము. 1-౭; 3. జలము: చూ, సలిలము. 1; 4. ఔషధము: చూ, మందు 1; 5. కడుపులో నొక ప్రక్కనుండెడి ఎఱ్ఱని మాంసము: చూ, ఋక్తము. 2-౭; 6. రాగి: చూ, లోహము. 1. పుం. 7. శివుఁచేతియిట్టి: చూ, హరిణము. 1-౧౪; 8. నైఋతి ధనువు: చూ, బాణము. 1-౪౧; 9. కడలి: చూ, సముద్రము.

కమలములులేని సరస్సు, అం: చూ, అప్రకాశములు.

కమలవల్లభ, సం. వి. ఆ. స్త్రీ. పిన్నవరగోఁగు*: చూ, పీలుపు.

కమలవిలసితము, అం. ఒకానొకవృత్తము. ఇందొక్కొక్క పాదమునందు న, న, న, న, గ, గ చులు గలిగి తొమ్మిదింట యతియుండి పదునాలుగవ ఛందస్సునందుబుట్టిన వృత్తము. ఉదా:—"క్రమమున ననన గగములు గూడన్, గమల విలసితము - కమలజవిశ్రామము జగతినినగు - మహితచరిత్రా, కమలదళనయన-కడుఁబొగడొందున్.": చూ, వృత్తము. 1.

కమలాగ్ని, సం. వి. ఇ. పుం: చూ, వహ్ని. 1-౨.

కమలాపండు, మి. వి. కమలాఫలము, చూ, శర్కరాంకము. 1-౫. (వా).

కమలాప్తుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

కమలాఫలము, సం. వి అ. పుం: చూ, కమలాపండు. 1-౫.

కమలాసనము, సం. వి. అ. పుం. 1. పంది: చూ, సూకరము; 2. మబ్బు: చూ, మేఘము. 1.

కమలాసనుఁడు, సం. వి. అ. పుం. 1. నలువ: చూ, బ్రహ్మ. 1; 2: చూ, సూర్యుఁడు.

కమలిని, సం. వి. ఈ. స్త్రీ 1. తామరకొలను: చూ, సరస్సు. 1; 2. తామరతీఁగె*: చూ, సహస్రపత్రము. 1-౯. (ఁ).

కమలు, దే. అ. క్రి. 1. తపించు. భార. 8. ఆ: చూ, సంతాపించు; 2. కాలు. రా. కిష్కిం, కాం. 710: చూ, మండు.

కమలుఁడు, సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు: చూ, వేలుపు ఱేఁడు; 2. బమ్మ: చూ, బ్రహ్మ. 1.

కమలోత్తరము, సం. వి. అ. న. కుసుమపువ్వు: చూ, వహ్ని శిఖము. 2.

కమసాలి, దే. వి. కంసాలి: చూ, స్వర్ణకారుఁడు.

కమసాలె, దే. వి. —పై.—(రూ-కమసాలవాఁడు - కమసాలె వాఁడు. కంసాలవాఁడు - కంసాలి - అగసాలి - అగసాలె.)

కమాను, అన్య. దే. వి. 1. పయనము: చూ, ప్రయాణము; 2. విల్లు: చూ, బాణము. 1-౭౭.

కమి, దే. వి. 1. పంపఁబడిన వ్రేళ్ళుగల పుడిసిలి. భీ. 3. ఆ. 7: చూ, హస్తము. 1-౨౪; 2. కఱళనము: చూ, మ్రింగుడు.

కమికిలి, దే. వి: చూ, కమీ. 1.

కమిచీ, హిం. వి. చబుకు: చూ, మునికోల. 2.

కమిత, సం. విణ. ఇచ్ఛగలవాఁడు: చూ, వలపుకాఁడు.

కమిత్రుఁడు, సం. విణ. —పై.—

కమియు, దే. అ. క్రి. 1. కవియు: చూ, వ్యాపించు; 2 నలఁగు; రా. సుం, కాం. 84: చూ, పీడితమగు; 3 కమియఁబించు; హరి. పూ. 6, ఆ 83: చూ, మాఁగు

కమీష, వా. 1. బేరగాఁకిచ్చు అదనపుసొమ్ము; 2. మని ఆర్డరు పంపినందులకిచ్చు అదనపుసొమ్ము: 3. లంచము.

కమీజు, వా. లోనధరించు చొక్కా: చూ, వస్త్రము. 1-౯.

కమీషితము, సం. వి. అ. న. సుఖము ఇచ్ఛింపబడినది.

కముఁజు, వై. వి. = కపింజలః. రూ-కింజు. నళ. 3, భా. 323: చూ, కోఁజు.

కముకుడెబ్బ, పా. కండరము పొంగెడిదెబ్బ.

కముచు, దే. స. క్రి. 1. గ్రహించు, నై. 5, ఆ. 16: చూ, పుచ్చుకొను, 2. ఎరగొను, ప్వా. 4, ఆ. 113: చూ, మ్రింగు.

కమ్మ, దే. వి. 1. తాటియాకు; అం. భా. ద్వి. వనౌ. 77: చూ, తాళపత్రము; 2. తాటంకము, దంతము లోనగువానిచే చేయఁబడిన చెవికమ్మ: చూ, భూషణము. 2; వై. వి. 3. = కర్మ. డాబు; అచ్చ. బాల, కాం. 161: చూ, లేఖ. 3; 4. రూ-కాడ. మృణాళము, తామరతూఁడు: చూ, సహస్రపత్రము. 1-౯; 5. కమ్మకొలము: చూ, శూద్రుఁడు; 6. కమ్మకొలమువాడు: చూ, శూద్రుఁడు; విణ. 7. పులుసులేనిది; "కమ్మఁగూర" మొ; 8. తియ్యనిది. రూ-కమ్మన; "కమ్మనీరు" మొ: చూ, మధురము; 9. వాసనగలది. "కమ్మనూనియ" మొ.

కమ్మగాడుపు, దే. వి. మలయమారుతము: చూ, వాయువు. 1-౧౧. (రూ-కమ్మగాడ్పు.)

కమ్మచ్చు, వై. వి. = కంబ్యుచ్చువు. (కమ్మి + అచ్చు) లోహపుఁదీఁగల లాగునది రూ-కమ్మెచ్చు. అము. 4, ఆ. 148: చూ, బహారంధ్రిణి.

కమ్మచ్చునఁదీయుట, జా. లొంగఁదీయుట.

కమ్మటము, దే. వి. 1: చూ, రూ - కమటము. చంద్రా. 4, ఆ. 17; 2. అయస్కారకర్మ: కమ్మరము. (పర్శికృతి. కర్మత. షోపురు త్తాముకఫీయము.)

కమ్మటీఁడు, దే. వి. (కమ్మటము + ఈఁడు) కంసాలి: చూ, స్వర్ణకారుఁడు.

కమ్మతము, దే. వి: చూ, రూ-కమతము. పరిణతి. కర్మఠ. (పురుషోత్తమకవీయము.)

కమ్మతీఁడు, దే. వి. (కమ్మతము + ఈఁడు) 1: చూ, రూ-కమతీఁడు. స్వా. 5, ఆ. 47; 2. కమ్మరి: చూ, స్వర్ణకారుఁడు.

కమ్మన, దే. వి. 1. కమ్మఁదనము: చూ, మాధుర్యము: 2. (మాధుర్యము) కావ్యగుణములలో నొకటి: (చూ, గుణము.); 3. సౌరభము, (ఇది విశేషణమగుచో ఇకారాంతము.) భార. ఆర. 7, ఆ. 11: చూ, వాసన. 1.

కమ్మనిమ్మ, దే. వి. తియ్యనిమ్మ: చూ, శర్కరాంకము.

కమ్మనీసు, ద్వ. వి. పూఁదేనె. ఆము. 5. ఆ. 12; నై. 3. ఆ. 102: చూ, మకరందము.

కమ్మనూనియ, ద్వ వి. సంపెంగ మొదలగు వానిఁజేర్చి చేసినతైలము. రూ-కమ్మనూనె. భార. ఆను. 2 ఆ: చూ, స్నేహము. 1.౧౪.

కమ్మపంజొన్న, దే. వి. ఐ. రత్నతాటంకము, పంజులకమ్మలు. స్వా. 3, ఆ. 28: చూ, భూషణము 2-ఆ-(౧౦).

కమ్మబిల్లి, ద్వ. వి. పునుఁగుపిల్లి. పి, శకుం. 1, ఆ. 93: చూ, మార్జాలము.

కమ్మర, వై. వి. 1. = కర్మార. ఇనుముపనిచేసి బ్రతికెడుజాతి; కరుమల; 2. = కర్మార. ఇనుముపనిచేసి బ్రతికెడు జాతి వాఁడు: చూ, స్వర్ణకారుఁడు. (రూ-కమ్మరి-కనుమరి-కరుమరి-కరుమల.)

కమ్మరత, వై. వి. అయస్కారస్త్రీ: కమ్మరది.

కమ్మరది, వా. వి.—వై —

కమ్మరము, వై. వి: కమ్మరిపని: రూ-కమ్మటము. (పరిణతి. కర్మార. పురుషోత్తమకవీయము.)

కమ్మరవాఁడు, ద్వ వి. కమ్మరి: చూ, స్వర్ణకారుఁడు.

కమ్మరి, వై. వి. = కర్మారః (కమ్మర + ఇ.) 1.—వై.—ఆం. భా. ద్వి. భూ. 284; 2. బాణాకారుఁడు. అచ్చ. అయో, కాం. 15: కమ్మరీఁడు.

కమ్మరీఁడు, వై. వి. = కర్మారః (కమ్మర + ఈఁడు). —వై.— (బాణాకారుఁడు.—నీలా. 3, ఆ. 10.)

కమ్మరు, దే. వి: చూ, రూ-కమరు.

కమ్మరుబొందు, దే. వి. రెండుగాఁడికమ్మల వడిమిబిగిబద్ద.

కమ్మరేఁగు, దే. వి. కశేరుకము*: చూ, రేఁగు. (రూ-కమరేను-కమ్మరేను.)

కమ్మరేను, దే. వి. —వై —

కమ్మవిలుకాఁడు, దే. వి. రూ-కమ్మవిల్కాఁడు, మరుఁడు: చూ, మన్మథుఁడు. విక్ర. 8, ఆ. 57.

కమ్మవిలుతుఁడు, దే. వి. రూ-కమ్మవిల్తుఁడు. —వై —

కమ్మి, వై. వి. 1. = కంబి-కంబీ. వెదురులోనగువాని కమ్మి: చూ, వంశాంశము; 2. = కంబి-కంబీ. బంగారులోనగువాని కమ్మి: చూ, భూషణము. 2-ఆ-(ఆ); 3. వస్త్రపుఁగమ్మి. భీ. 1, ఆ. 116: చూ, చెంగు; 4. బండికంటి కడకమ్మి. భాగ. 5, స్కం. 2, ఆ. 81; 5. పేముబొద్దు: చూ, బొద్దు.

కమ్మిబండి, ద్వ. వి. కమ్మివేసిన క్రొనిచక్రపుబండి: చూ, శకటము. 1.

కమ్మిరించు, దే. అ. క్రి. ఆచ్ఛాదించు. భో. 3, ఆ. 44: చూ, మూయు. 1.

కమ్ము, వై. స. క్రి. 1. కమ్మిగా చాఁగఁగొట్టు. వసు. 2, ఆ. 32; 2. చుట్టుకొను: చూ, వేష్టించు.

కమ్ముకొను, వై. స. క్రి. గుట్టుగానుంచుకొను.

కమ్మనీరు, ద్వ. వి. ఉపజిలము: చూ; సలిలము. 1-౧౪.

కమ్మలపైబండి, దే. వి. ధూమశకటము: చూ, పొగబండి. (రైలు), (ట్రామ్), (డీసెల్ రైలుకారు).

కమ్మెచ్చ, వై. వి. చూ, రూ-కమ్మచ్చ.

కమ్మెరాకు, దే. వి. (కమ్మెర + ఆకు) కారపు నల్లతములపాకు: చూ, తములపాకు.

కమ్మెరాకుతీఁగె, దే. వి. కారపు నల్లతములపాకులతీఁగె*: చూ; లాంబూలవల్లిక.

కమ్ర, సం. వి. ఆ. స్త్రీ. ఏఱు: చూ, నది.

కమ్రము, సం. వి అ. న. 1. పిడచప్పు: చూ, వహ్ని; 1-౨౫; విణ. 2. ఇంపైనది: చూ, హృద్యము; 3 ఇచ్ఛ కలది: చూ, వాంఛ. 1-౩౧.

కమ్రుఁడు, సం. విణ. కాముకుఁడు: చూ, వలపుకాఁడు.

కయస్థ, సం. వి. ఆ. స్త్రీ. ఉనిరిక*: చూ, శ్రీఫలి. 1.

కయానము, సం. వి. అ. న. జిలయానము.

కయాహము, సం. వి అ. పుం: చూ, ఎనుపదూడ.

కయి, దే. వి. 1. చేయి, రూ-కై: చూ, హస్తము: వై. వి. 2. = కివి. రూ-కై: చూ, మాటలల్లువాఁడు; (రూ-యీసరుఁడు-కై-కైసరుఁడు.) 3. తొండము: చూ, హస్తి. 1 (౬౫); అప. 4. చతుర్థీవిభక్తి ప్రత్యయము. రూ-కై.

కయింకర్యము, వా. వి: చూ, రూ-కైంకర్యము.

కయిక, వై. వి. 1. = కైకేయి. కేకయరాజుకూఁతురు: చూ, కైకేయి; 2. దశరథమహారాజు భార్య: చూ, కైకేయి.

కయికట్టు, ద్వ. వి. రూ-కైకట్టు. సందర్భము: చూ, సమయము. 1.

కయికానుక, దే. వి. రూ-కైకానుక. రాజులులోనగు వారినిఁ జూడఁబోవునపుడు కొనిపోయెడి యుపహారము. రామా. 2, ఆ 5; య. 1, ఆ. 104: చూ, లంచము.

కయికొను, దే. అ. క్రి. 1. రూ-కైకొను, హూను: చూ, యత్నించు; స. క్రి. 2. రూ-కైకొను. గ్రహించు: చూ, పుచ్చుకొను; 3. రూ-కైకొను, లక్ష్యపెట్టు: చూ, లెక్కసేయు.

కయికొలుపు, దే. ప్రే. కైకొనఁజేయు. రూ-కైకొలుపు.

కయికోల, దే. వి. గుద్దలినేని బ్రదికెడు ఒకానొకజాతి: రూ-కైకోల.

కయికోలవాఁడు, దే. వి. ఒకరకము సాలెవాఁడు. రూ-కైకలవాఁడు-కైకోలవాఁడు: చూ, సాలెవాఁడు,

కయికోలు, దే. వి. 1. రూ - కైకోలు. అంగీకారము: చూ, సమ్మతి. 1; 2. రూ-కైకోలు, గ్రహణము: చూ, ప్రతిగ్రహము. 1.

కయిచాఁపులు, దే. వి. ఐ: రూ-కైచాఁపులు: చూ, నమస్కారము.
కయిజీతము, ద్వ. వి. రూ-కైజీతము: చూ, బత్తెము.
కయిజా, దే. వి. వాగెను వెనుక కీడ్చికట్టుట: రూ-కైజా.
కయిజాఱు, దే. అ. క్రి. ఒఱగు: చూ, వ్రాలు. 3.
కయిఁజు, దే. వి. రూ-కైఁజు: చూ, కొఁజు. (ప్రకృతి-కపింజల. పురుషోత్తమకవీయము.)
కయిడువు, దే. వి. పోలిక: చూ, సామ్యము. (రూ-కైడువు.)
కయిత, వై. వి. = కవితా. కవిత్వము: చూ, మాటలల్లుట. (రూ-కయితము-కైతము-కైత.)
కయిదండ, దే. వి. రూ-కైదండ: చూ, భూషణము. 2.
కయిదు, దే. వి. 1. రూ-కైదు. కపింజలము: చూ, కొఁజు; 2. రూ-కైదు, చెఱ: చూ, బంధనాలయము; (చూ, గృహము.1.)
కయిదువు, దే. వి. రూ-కైదువు: చూ, బాణము. 1.
కయిపదము, వై. వి. = కవిపదమ్. రూ-కైపదము. కవిపరిజ్ఞాన పరీక్షార్థము పూరింపనిచ్చెడి పద్యాంశము: చూ, సమస్య.
కయిపు, దే. వి. 1. రూ-కైపు. క్రొవ్వు: చూ, మదము. 1; 2. రూ-కైపు. అందము: చూ, సౌందర్యము; 3. రూ-కైపు. రీతి: చూ, విధము. 1; 4 రూ-కైపు. ఉంకింపు: చూ, విజృంభణము; ర్. రూ-కైపు. కపటము: చూ, వ్యాజము. 1.
కయిముడి, దే వి. రూ-కైముడి. చర్మవాద్యములలో నొకటి: చూ, వీణ. 1-ళ-(ం).
కయిమోఁపు, ద్వ. వి. రూ-కైమోఁపు: చూ, నమస్కారము.
కయిరఁడు, దే. వి. రూ-కైరఁడు. కయిరఁడను పేరుగల గుఱ్ఱము: చూ, హయము. 1-౨౩.
కయిరవడి, వై. వి. = ఖాదిరవటకః. రూ-కైరవడి: చూ, రంగదము.
కయిలాగు, దే. వి. రూ-కైలాగు: చూ, భూషణము. 2.
కయిలాటకాఁడు, దే. విణ (కయిలాటము+కాఁడు) రూ-కైలాటకాఁడు) మాయావి: చూ, ప్రాతిహారకుఁడు.
కయిలాటము, దే. వి రూ-కైలాటము: చూ, మాయము. 1.
కయిలు, దే. వి. పండిన ధాన్యపుకొలత: చూ, రూ-కైలు.
కయివడి, దే. వి. 1. ప్రకారము. రూ-కైవడి: చూ, విధము. 1; 2. రూ-కైవడి. పోలిక: చూ, సామ్యము. (రూ-కయివళి-కవుడవు-కైవడి-కైవళి); 3: చూ, కయివడిముస్తె.
కయివడిముస్తె, వై. వి.=కైవర్తిముస్తకమ్. రూ-కైవడిముస్తె*: చూ, ముస్తకము.
కయివళి, దే. వి. రూ-కైవడి. పోలిక: చూ, సామ్యము.
కయివారము, దే. వి. 1. గనిమయంచు: చూ, రూ-కైవారము; వై. వి. 2. = కవిహార. రూ-కైవారము. పొగడిక: చూ, స్తోత్రము.
కయివారముసేయు, ద్వ. స. క్రి. రూ-కైవారముసేయు. పొగడు: చూ, స్తుతించు.
కయివు, దే. వి. 1. రూ-కైవు. ఉన్మాదము: చూ, వెట్టి. 1; 2 రూ-కైవు. లాహిరి: చూ, మదము. 1.
కయివ్రాలు, దే. అ. క్రి. 1. రూ-కైవ్రాలు. ఒఱగు: చూ, వ్రాలు 3; 2. పశులులోనగునవి క్రిందికిదిగు: రూ-కైవ్రాలు; 3. రూ-కైవ్రాలు. కాఱు: చూ, స్రవించు.
కయివ్రాలుచు, దే. క్రి. కైవ్రాలఁజేయు: రూ-కైవ్రాలుచు.
కయిసరుఁడు, వై. వి. = కవీశ్వరః: చూ, రూ-కయిసరుఁడు.
కయిసాటిచుక్క, ద్వ. వి. హస్తానక్షత్రము. రూ-కైసాటిచుక్క: చూ, నక్షత్రము. 1.
కయినేత, ద్వ. వి. 1. రూ-కైనేఁత. అలంకారము: చూ, భూషణము. 2; 2. రూ-కైనేఁత. పూజ: చూ, సపర్య.
కయినేయు, ద్వ. స. క్రి. 1. రూ-కైనెయు. అలంకరించు: చూ, సింగారించు; 2. రూ-కైనేయు అర్చించు: చూ పూజించు.
కయిసరుఁడు, వై. వి. = కవీశ్వరః. రూ-కైసరుఁడు: చూ, మాటలల్లువాఁడు.
కయ్య, దే. వి. 1. రూ-క్రయ్య. చిన్ననీటికాలువ: చూ, నది; (ప్రకృతి-కుల్య. పురుషోత్తమ.వీయము.); 2. పరిఖ: పొలము: చూ, భూమి. 1-ళ-౨.
కయ్యపుఁదిండి, దే. వి. (కయ్యము+తిండి) కలహభోజనుఁడు, నారదుఁడు. అచ్చ. సుం, కాం. 2: చూ, మని. 1.
కయ్యము, దే. వి. జగడము: చూ, యుద్ధము. (ప్రకృతి-కలహ. పురుషోత్తమకవీయము.)
కయ్యర, దే. వి. హీనజాతిమౌక్తికము: చూ, (ముత్తెము.) రత్నములు. 1-ం-(ళ).
కయ్యాలకర్రిచ్చ, దే. వి. కజ్జాకోరు. పాండు 4, ఆ. 10: చూ, పెచీకోరు.
కయ్యాలమెకము, ద్వ. వి. జంబుకము: చూ, నక్క.
కర, వై. విణ. 1. = ఖరమ్. తీక్ష్ణము. "కరసార.": చూ, తీవ్రము; (రూ-కరా-కఱుకు.) దే. వి. 2. అల; చూ, వీచి. 1; (రూ-కరడు- కరడము-కరండము-కడలు.) 3. ఒడ్డు. లక్ష్మీ. 1, ఆ. 42: చూ, తీరము; 4. పసులమేయుటకై దున్నక నిలిపిన పొలము: (చూ, విపీతము.): చూ, భూమి: 1-౭ం; (రూ-కొరక-కొరన-కొఱకు-కొఱను); ర్. గౌరవము: చూ, మర్యాద.
కరంకము, సం. వి. అ. పుం. 1. లోపలనేమియులేని బొండ్లపుఁజిప్ప: కరకము; (తె. ప):— చిప్ప; 2. కంకాళము, ఎముకలగూఁడు: చూ, కల్యము. 1-౨; 3. తల: చూ; శిరము. 1; 4. వక్కలాకులతిత్తి: చూ, హడపము. 1; 5. పుఱ్ఱె, కపాలము: చూ, కల్యము. 1.
కరంకకాలి, సం వి. ఇ. పుం. కరంకమను పేరుగల చెఱకు*: చూ, సుకుమారము. 1-౭. (౨).
కరంగము, సం. వి. అ. పుం. కొంచెము పొడవుగల జింక: చూ, హరిణము. 1-౧౦.
కరంజికము, సం. వి. అ. పుం. కానుగు*; చూ, కాదమ్నము.
కరంజిఫలకము, సం. వి. అ. పుం. కపిత్థము*: చూ, వెలఁగ.
కరంజము, సం. వి. అ. పుం. 1. కానుగు*: చూ, కాదమ్నకు; న. 2, పులిగోరు*: చూ, రాజార్హము (వ్యాఘ్రునఖము): 1-౨౪: 3. కర్జకాయ: చూ, భక్ష్యము.
కరండకము, సం. వి. అ. పుం. కరాటము: చూ, పాత్రము. 6.
కరండము, సం. వి. అ. పుం, స్త్రీ, న. 1 = కరవడము. —పై.—; 2. కత్తి: చూ, రిష్టి 2; 3. తేనెపెర:

చూ, మధుపటలము; 4 కన్నెలేడి: చూ: మహోపక్షము; 5. తెలికలు*:చూ, నుష్వయి; దే. వి. (1) అల:చూ, వీచి. 1.

కరండి, సం. వి. న్. పు. ఒకరకముచేప: చూ, మత్స్యము. 1-౨౩.

కరంబము, సం. వి. అ. పుం. 1. కంపిల్లము*: చూ, రోచని; 2. కూడిక: చూ, సంయోగము; 3 రూ-కరంభము. (పెరుగులోకలిపిన) పేలపిండి: చూ, సాదము. 1-౩౪; విణ. 4. కలిసినది. చూ, మిశ్రము.

కరంబితము, సం. విణ. 1. కలిసినది: చూ, మిశ్రము; 2. చెక్కబడినది: చూ, రుషితము.

కరంభ, సం. వి. ఆ. స్త్రీ దుట్టుపు*: చూ, విషాణి.

కరంభకము, సం. వి. అ. న. (పెరుగులోగలిసిన) పేలపిండి: చూ, సాదము. (1)-౩౬.

కరంభము, సం. వి. అ. పుం. 1.—పై.—; 2. వనపిప్పలి*: చూ, పిప్పలి.

కరగు, దే. వి. 1. కరగుట; అ. క్రి. 2 కాఱు. లక్ష్మీ. 3, ఆ. 71: చూ, స్రవించు; అం. ప్రే. 3. కరగించు. భార. విరా. 2, ఆ. 27: కరచు.

కరగువడు, ద్వ. అ. క్రి. (కరగు + పడు) కరగు. స్వా. 6, ఆ 9: చూ, స్రవించు.

కరచు, దే. ప్రే. కరగజేయు: చూ, కరగు. 3.

కరక, సం. వి. ఆ. స్త్రీ. అ. పుం. 1. ఇరాచరము: చూ, వడగల్లు; 2. = గరగ. గళంతిక; చూ, పాత్రము. 6; దే. వి. (1) కరక*: చూ, హరీతకి; (2) బూతి: చూ, భస్మము: అం. 3. చూ, ఫలములు.

కరకంచు, దే. విణ. (కరక + అంచు) కరక్కాయ నీటితో వ్రాసిన అంచు: చూ, చెంగు.

కరకంటకము, సం. వి అ. పుం. గోరు: చూ, నఖము.

కరకటి, దే. వి. వలము: చూ, స్థూలము. 2.

కరకడి, దె. వి. వేటాడుటకు ఉపయుక్తమగు ఒకానొక సాధనము. రుక్మాం. 3, ఆ. 70: చూ, వాగుల.

కరపత్రిక, సం. వి. ఆ స్త్రీ. నీళ్లముంచు తోలుబొక్కెన: చూ, బొక్కెన.

కరకము, సం. వి. అ. పుం. 1. ఎముకలగూడు: చూ, శల్యము. 1: పుం. న. 2. కమండలువు: చూ, పాత్రము. 6; 3. లోపలను ఏమియులేని బొండ్లపుచిప్ప: చూ, కరంకము. 1; పుం. 4. దాడిమము*: చూ, దానిమ్మ; 5. ఒక రకముపక్కి: చూ, పక్షి: 6 అహిచ్ఛత్రము*: చూ, పుట్టగొడుగు; 7. కరక: చూ, వడగల్లు. (రూ-కరము.)

కరకర, దే. వి. 1. వ్రాయుట, నెనగలు మొదలగునప్పు డమలుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 2. బొగ్గిద్దు పొడుచుటయందగు ననుకరణము: చూ, హూహూ.

కరకరి, దే. వి. 1. నొప్పించుస్వభావము; 2. మచ్చరము: చూ, మాత్సర్యము; 3. కోపము: చూ, రోషము; 4. పగ: చూ, విరోధము. 1; 5. కలత, క్షోభము: చూ, సంతాపము.

కరకసా, వై. విణ. కఱకు. "కరకసానేల." "మనకు కరకసా మాటలేల?" చూ, బెడిదము.

కరకాంభము, సం. వి. స్. పుం. కొబ్బరి*: చూ, నారికేళము.

కరకావృష్టిన్యాయము, న్యా. రాతినేలపై వానకురిసినరీతి.

కరకొమ్మ, దే. వి. మచ్చరము: చూ, మాత్సర్యము.

కరక్కాయ, దే. వి. (కరక + కాయ) కరకచెట్టుకాయ. (శ్లేష్మ హరము. విరేచనకారి.)

కరగ, దె. వి. కురిమిడిగట్టు: చూ, సేతువు. 1-౧.

కరగసము, వై. వి = క్రకచ: చూ, అంపము.

కరగోడ. ద్వ. వి. కోరడి: చూ, ప్రాచీనము.

కరగ్రహణము, సం. వి. అ. న. 1. పెండ్లి: చూ, వివాహము; 2. చేపట్టు: చూ, హస్తగ్రహణము.

కరఘర్షణము, సం. వి. అ. పుం. పెరుగుత్రచ్చ కవ్వపుపట్టి: చూ, మంథానము.

కరఘ్ని, సం. వి. న్. పుం.—పై.—

కరచ్ఛద, సం. వి. ఆ. స్త్రీ. అధోష్ఠ్యి*: చూ, బరివెంక.

కరచ్ఛదము, సం. వి. అ. పుం.—పై.—

కరచ్ఛురిక, సం. వి. ఆ. స్త్రీ = కరాచూరికత్తి: చూ, రిష్టి 2.

కరజము, సం. వి. అ. న. 1. పులిగోరు. రూ-కరంజము*: చూ, రాజార్హము. 1-౩౪. (వ్యాఘ్రనఖము): న. 2. గోరు: చూ, నఖము; 3. కానుగు. రూ - కరంజకము*: చూ, శాచఘ్నము; 4: చూ, చెడుదుమ్మ.

కరజాఖ్యము, సం. వి. అ. పుం. పులిగోరు*: చూ, రాజార్హము. 1-౩౪. (వ్యాఘ్రనఖము.)

కరజ్యోది, సం. వి. ఇ పుం: చూ, హస్తజ్యోది*.

కరట, సం. వి. ఆ. స్త్రీ 1. సుత, ప్రయాసచే బిదుకదగిన ఆవు: చూ, ధేనువు; 2. కాచి*: చూ, వాయసి.

కరటదంతన్యాయము, న్యా కాకిదంతములు పరిశోధింప మొదలిడినరీతి.

కరటము, సం. వి. అ. పుం. 1. కాకి: చూ, వాయసము; 2. కుసుమపుష్ప: చూ, వహ్నిశిఖము; 3. గోడురుకప్ప: చూ, హరి. 12-౩; 4. ఏనుగుచెక్కిలి: చూ, హస్తి; (రూ-కటము.) 5. పడికిమాలిన బ్రదుకు; 6. ఒకానొక ధ్వని: చూ. వీణ. 1-౩౭; (స్వరము. 2); 7. చనిపోయిన వానికి పదునొకండవనాడుచేయు శ్రాద్ధము: చూ, కర్మములు; 8. బిల్యము*: చూ, మారేడు; 9. వాద్యభాండము: చూ, వీణ. 1-౪౬.

కరటి, సం. వి. న్. పుం. ఏనుగు: హస్తి.

కరటుడు, సం. వి. అ. పుం. 1. పరలోకము లేదనువాడు: చూ, నాస్తికుడు; 2 కుత్సిత బ్రాహ్మణుడు: చూ, వ్యస్తిముఖుడు.

కరటుకము, సం. వి. అ. పుం. స్త్రీ. గురుగువల్లిక*: చూ, భూరుండి.

కరటువు, సం. వి. ఉ. పుం. ఒకానొక పక్కి: చూ, పక్షి.

కరడ, దే. వి. 1. రూ-కరవటము. కరవడము. (కరవటము = కరడ అయినది.) కరాటము: చూ, పాత్రము. 6; అం. 2: చూ, ఆనద్ధవాద్యము౹౹.

కరడము, సం. వి. అ. పుం. 1. జేగంట: చూ, స్వరము. 2; దే. వి. (1) అల. భీ. 5, ఆ. 168: చూ, వీచి. 1.

కరడిగ, వై. వి. కరండికా. పుష్పాదులుంచెడు కరండము: చూ, బుట్ట. (రూ-కరడు-గరిడియ.)

కరడు, వై. వి. 1.—పై.—: దే. వి. 2. ఒకానొక పిట: చూ, పక్షి; 3. అల; భార. ద్రోణ 2, ఆ. 126: చూ, నీచి. 1.

కరణకమ్మబ్రాహ్మణులు. అం. వీరిలో మూఁడుశాఖలవారున్నారు. 1. ఓగోటికరణకమ్మలు, ఓగోటికరణ తుమ్మలు; 2. కొలిజేటి కరణకమ్మలు; 3. బగల్నాటి కరణకమ్మలు అని మూఁడు భేదములు. వీరు ఋగ్వేదులు. ఆశ్వలాయన సూత్రానుష్ఠాతలు. వీరు లౌకికమం దతిసమర్థులు: చూ, బ్రాహ్మణులు.

కరణకమ్మలు, అ. బ. బ్రాహ్మణులలో నొక తెగవారు: చూ, బ్రాహ్మణులు.

కరణత్రాణము, సం. వి. అ. న. తల: చూ, శిరము. 1.

కరణము, సం. వి. అ. న. 1. గణికుఁడు: చూ, పంజీకరుఁడు; (రూ-కరిణీకుఁడు.) 2. ఉపకరణము: చూ, పనిముట్టు; 3. ఇంద్రియము త్వగాది; 4. కారణము: చూ, హేతువు; 5 క్రియాభేదము: 6. పని: చూ, ప్రయోజనము. 1; 7. గణితశాస్త్రసంబంధము: చూ, క్షేత్రము; 8. గీతాభేదము; 9. నృత్యభేదము: చూ, నృత్యము; 10. చందనాదుల పూఁత: చూ, పూఁత. 3; 11. ఒకానొక రతిబంధము: చూ, రతిబంధములు; 12. ఒడలు: చూ, శరీరము; 13. రెండుపాదములతో తిరుగుట; అం. 14. బవాదిః—(ఇవి 11: బవ, బాలవ, కౌలవ, తైతిల, గరజి, వణిక్కు-, భద్ర, శకుని, చతుష్పాత్తు, నాగవము, కింస్తుఘ్నము.); 15: చూ, దినాంగములు; 16: చూ, కారకములు; 17: చూ, జన్యతాళములు.

కరణములు, అం. 1. మనస్సు, వాక్కు, కాయము. (3); 2 బవాదిః చూ, కరణము. 14; 3. గాంధర్వ వేదమునందలి భావాధ్యాయ ప్రమేయములోనివిః— ఇవి 108— తలపుష్పపుటము, లీనము, వర్తితము, వలితము, మండలస్వస్తికము, వక్షస్స్వస్తికము, అక్షిప్తరేచితము, అర్ధస్వస్తికము, పృష్ఠస్వస్తికము, దిక్స్వస్తికము, స్వస్తికము, అంచితము, అపవిద్ధము, నమనఖము, ఉన్మత్తము, స్వస్తికరేచితము, నికుట్టనము, అర్ధనికుట్టనము, కటిచ్ఛన్నము, కటీసమము, భుజంగత్రాసితము, అలాతము, విక్షిప్తము, అక్షిప్తము, నికుంచితము, ఘూర్ణితము, ఊర్ధ్వజానువు, అర్ధరేచితము, మత్తల్లీ, అర్ధమత్తల్లీరేచక, పిశృష్టకము, లలితము, వలితము, దండపక్షము, పాదావవిద్ధకము, నూపురము, భ్రమరము, చిన్నము, భుజంగత్రస్తరేచితము, భుజంగాంచితకము, అర్ధరేచితము, చతురము, కటీభ్రాంతము, వ్యంసితము, చక్రాంతము, వైశాఖరేచితము, వృశ్చికాపకృష్టితము, వృశ్చికరేచితము, లతావృశ్చికము, ఆక్షిప్తము, అర్గళము, తలవిలాసితము, లతాటతిలకము పార్శ్వనికుట్టనము, చక్రమండలము, ఉరోమండలము, ఆవృత్తము, కుంచితము, డోలాపాతము, విస్మృత్తము, వివృత్తము, పార్శ్వక్రాంతము, నిసుంభితము, విష్కంభ్రాంతము, అతిక్రాంతము, విక్షిప్తము, వివర్తితము, గజక్రీడితము, గండసూచితము, గరుడప్లుతము, తలసంస్ఫోటితము, పార్శ్వజానువు, గృధ్రావలీనకము, సూచి, అర్ధసూచి, సూచీవిద్ధము, హరిణప్లుతము, పరివృత్తము, దండపాదము, మయూరలతితము, ప్రేంఖోళితము, సన్నతము, పర్వితము, కరిహస్తకము, ప్రసర్పితము, అపక్రాంతము, నితంబము, స్థలితము, సింహావిక్రీడితము, సింహాకర్షితము, అవహిత్థకము, నివేశము, అలకాక్రీడితము, జనితము, ఉపసృతము, తలసంఘటితము, ఉద్వృత్తము, విష్ణుక్రాంతము, లోలితము, మదస్ఖలితము, సంభ్రాంతము, విష్కంభము, ఉద్ఘట్టితము, శకటాస్యము, డోలావృత్తము, వృషభక్రీడితము, నాగాపసర్పితము, గంగావతరణము. (108).

కరణి, సం. వి. ఈ. స్త్రీ. 1. కొంరణవేశమునందలి ప్రసిద్ధమగు చెట్టు: చూ, వృక్షము; దే. వి. (1) రీతి. హరి. ఉ 6, ఆ. 160: చూ, విధము. 1; పా 3. ఐమూలరాశి: చూ, రాశి. 2.

కరణీకము, వై. వి. కరణముచేయుపని: రూ-కరణీము, కరిణీకము-కరిణీకము.

కరణీకము, వై. వి. —పై.—

కరణీయము, సం. విణ. చేయుఁదగినది: కర్తవ్యము.

కరణుఁడు, సం. వి. అ. పుం. శూద్రస్త్రీకిని వైశ్యునకును బుట్టినవాఁడు.

కరణులు, అం. సంజీవకరణి. సంధానకరణి, సౌవర్ణకరణి, విశల్యకరణి. (4) మృతియు, అదృశ్యకరణి.

కరతలము, సం. వి. అ. పు. అఱచేయి: చూ, హస్తము. 1-ఉ.

కరతలములు, అం: చూ, స్త్రీలక్షణాంగములు. (అఱచేతులు).—కోమలములయిన భాగ్యవతియగు. పద్మములఁబోలి మెత్తనైనను సమములయినను సుఖవంతురాలగు, పెద్దవిగానున్న దరిద్రురాలగు. పొడుగైన పరిక్లేశమొందును. లావైన విధవయగు.

కరతలామలకము, జా. అఱచేతిలోని ఉసిరికకాయ. సులభముగ స్వాధీనమగునది. "సకలవృత్తంబులకును చిత్తంబునకుఁ గరతలామలకమైయున్నవి."

కరతలామలకన్యాయము, న్యా. చేతిలోని ఉసిరికకాయవలె స్పష్టముగనున్నదనురీతి: (కరామలకన్యాయము; హస్తామలకన్యాయము అనియు.)

కరతాళము. సం. వి. అ. న. అఱచేతులు తట్టుటలో కలుగు చప్పుడు: చూ, స్వరము. 2-ళఉ (౧౦౪).

కరతాళి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

కరతాళిక, సం. వి. ఆ. స్త్రీ. నిప్పువన్నెగుత్తుల కానుగు*: చూ, కాదమ్ము.

కరతిత్తి, వై. వి. = కరదృతిః. వడ్రివుసంచి. హరిశ్చ 2, భా. 1127: చూ, హడపము. 1.

కరతోయ, సం. వి. ఆ. స్త్రీ. గౌరీవివాహకాలమందు ఈశ్వరుని హస్తమువలనఁబుట్టినయేఱు, అగోదః చూ, నది.

కరదనము, అం. చూ, విన్నాణములు.

కరదము, సం. వి. అ. పుం. కానుక: చూ, లంచము.

కరదీవియ, వై. వి. = కరదీపిక. కాగడా: చూ, దివిటి (రూ-కరంవ్వియ - కరదివ్వె. "ద్వి. కరమునఁబూనినఁ .. గరదివ్వె." హరిశ్చ 1, భా. 1866): చూ, స్నేహాళము. 1-ఉ.

కరదీపిక, సం. వి ఆ. స్త్రీ. = కరదివియ—పై.—: చూ, స్నేహాళము. 1-ఉ.

కరదీపికాన్యాయము, న్యా. తనచేతిలోని దీపము తనకుపయోగింపక యితరుల కుపయోగించునను రీతి.

కరక్రమము, సం. వి. అ. పుం. అంఘ్రిపము*: చూ, వృక్షము.

కరపక్క, దే. వి. వర్ణహీనమైన కెంపు: చూ, రత్నములు. 1-౨-(౧.)

కరపత్రము, సం. వి. అ. న. 1. క్రకచము: చూ, అంపము; పా 2. ప్రకటనపత్రము. (నోటీసు.)

కరపత్రవంతము, సం. వి. త్. పుం. తాళము*: చూ, తాళు. 2.

కరపత్రిక, సం. వి. ఆ. స్త్రీ. జలక్రీడ: చూ, విలాసము. 1.

కరపర్ణము, సం. వి. అ. పుం. 1. కందరోద్భవ*: చూ, హ్రస్వశాఖాశిఫము; 2. రక్తదండము: చూ, స్నేహము. 2-ఆ.

కరపల్లవము, సం. వి. అ. పుం. కరశాఖ. అంగుళము: చూ, హస్తము. 1-౨౫.

కరపాత్రము, సం. వి. అ. న. జలక్రీడ: చూ, విలాసము. 1.

కరపాదము, అం: చూ, ఉర్ధ్వానకరణ బంధములు: (చూ, బంధములు.)

కరపాలము, సం. వి. అ. పుం. = కరవాలు. ముప్పది యంగుళములకు మించినకత్తి: చూ, రిష్టి. 2.

కరపుచ్ఛ, దే. వి. కర్బూజా*: చూ, సోమకర్కటి.

కరపృష్ఠములు, అం: చూ, స్త్రీలక్షణాంగములు. (మీచేతులు):-స్థూలములై యెత్తుగనున్న దుశ్శీలురాలగు.

కరఫలి, సం. వి. ఆ. స్త్రీ. కలివె*: చూ, సామ్లపుష్పఫల.

కరభము, సం. వి. అ. పుం. 1 గుఱ్ఱమునుదోమెడు గొఱపము: చూ, బాణము. 1-౨౯; 2. ఱొఱప్రమనెడి గొఱపము: చూ, బాణము. 1-౪.

కరబదరన్యాయము, న్యా. చేతిలోని రేగుపండువలె తేలికగా నుండుననురీతి. (కరస్థబిల్వన్యాయము.)

కరబదరము, జా. అఱచేతిలోవి రేగుపండు. (సులభమైనది.)

కరబీజము, దే. వి. ఇక్షాంము*: చూ పగిడి.

కరబూజా, వా. వి: చూ, కరపుచ్ఛ*: (రూ-కర్బూజా. హిం.)

కరభకాండిక, పం. వి. ఆ. స్త్రీ: చూ, ఉష్ట్రకర్ణి*.

కరభదోహనన్యాయము, న్యా. ఆవు ఉండగా గాడిదెపాలు పితికినరీతి.

కరభప్రియ, సం. వి. ఆ. స్త్రీ. పిన్నరేగడిదూల*: చూ, స్వల్ప దురాలభ.

కరభము, సం. వి. అ. పుం. 1. మవికట్టుమొదలు చిటికెనవ్రేలి మొదలుదాకగల చేతి వెలుపలిచోటు; 2. ఒంటెపిల్ల: చూ, లొట్టిపిట్ట; 3. గాడిద: చూ, గార్దభము.

కరభర్జితము, సం. వి. అ. న. నానబెట్టి వేయించిన గుగ్గిళ్ళు: చూ, పొళి.

కరభవల్లభము, సం. వి. అ. పుం. 1 కపిత్థము*: చూ, వెలగ; 2. గొలుగు*: చూ, పీలువు.

కరభాదని, సం. వి. ఈ. స్త్రీ. పిన్నరేగడిదూల*: చూ, స్వల్ప దురాలభ.

కరభి, సం. వి. న్. పుం. 1. ఏనుగు. చూ, హస్తి; ఈ. స్త్రీ. 2. ఆడుఒంటె: చూ, లొట్టిపిట్ట; 3. ఆడుగుఱ్ఱము: చూ, హయము. 1-౧.

కరభిరము, సం. వి. అ. పుం. సింగము: చూ, సింహము.

కరభూషణము, సం. వి. అ. న. పోచీలు-చేఁటలు మొ: చూ, భూషణము. 2

కరభోరు, సం. వి ఊ. స్త్రీ. మనికట్టు మొదలుకొని చిటికెన వ్రేలువఱకు నుండెడు ప్రదేశమువలెను ఏటవాలుగానుండు తొడలుగల ఆడుది: చూ, స్త్రీ. 1-౧౩౬.

కరమట్టము, సం. వి. అ. పుం. గువాకము*: చూ, పోక.

కరమరి, సం. వి. ఈ. స్త్రీ. 1. కైదుచేయుట: చూ, బండి; 2. కారాగృహము: చూ, బంధనాలయము: (చూ, సదనము. 1.)

కరమర్దకము, సం. వి. అ. పుం. = కలివె*: చూ, సామ్లపుష్పఫల.

కరమర్దము, —పై —

కరమర్ది, సం. వి. ఈ. స్త్రీ —పై —

కరమర్దిక, సం. వి ఆ. స్త్రీ. గోస్తని*: చూ, ద్రాక్ష.

కరమాలము, సం. వి అ. పుం. 1. ధూపము; చూ, పొగ; 2. మబ్బు: చూ, మేఘము. 1.

కరము, సం. వి. అ. పుం. 1. చేయి: చూ, హస్తము; 2. కిరణము: చూ, మయూఖము. 1; 3. తొండము, ఱుండము: చూ, హస్తి. 1-(౬౫); 4. రూ-కారము. కిప్పుఁ: చూ, సిస్తు 1; 5. కరక: చూ, వడగల్లు; 6. రెండుజేనలకొలఁది కిష్కు: చూ, హస్తము. 1-౨౭. 7. మబ్బు: చూ, మేఘము. 1; 8. అజాజి*: చూ, సుషవి. 2, దే అవ్య. (1) కడు. (వృత్తియందు దీనికి వాఁడిశబ్దము పరమగుచో ముందర్ణలోపము మహాకవి ప్రయోగములయందుఁ గానఁబడుచున్నది. "కరవాఁడి చూపులు. కరవాఁడినఖములు" మొ.): చూ, మఱిమఱి.

కరముక్తకము, సం. వి అ. న. అస్త్రవిశేషము: చూ, బాణము. 1-౧౫.

కరములు, అ. వీనికి ఉపమానములు-పద్మము, చిగురు.

కరములురెండు, అం. ఇవి అంగములు ఎనిమిదింటిలోనివి: చూ, అంగము. 9.

కరయుత్రము, సం. వి. అ. న. బాణము నారివిఁగూర్చి వ్రేళ్ళను వఱ్ఱెడిపట్టు: చూ, ముక్తకము.

కరరుట్టు, సం. వి. హ్రా. పుం. గోరు: చూ, నఖము.

కరరుహము, సం. వి. అ. పుం. 1. —పై.—; 2. నఖము చిప్ప: చూ, కోలము: (చూ, నఖము.)

కరర్ది, సం. వి ఇ స్త్రీ. కరతాళ: చూ, స్వరము. 2-౪౬-(౧౦౪.)

కరలాఘవము, అం: చూ, ఉపవీతములు.

కరవంది, సం. వి. ఈ. స్త్రీ. కలివె*: చూ, సామ్లపుష్పఫల.

కరవటము, వై. వి. = కరండ. రూ-కరాటము, బరిణె; లక్ష్మ. 3, ఆ. 80: చూ, పాత్రము. 6.

కరవడము, వై. వి. = —పై.—

కరవర్తక, సం. వి ఆ. స్త్రీ. బాణము వేయునప్పుడు బొటన వ్రేలికిఁ దగిలించుకొను యుంగరము: చూ, భూషణము. 2.

కరవాఁక, దే. వి. సముద్రపుగట్టు నోరనుండెడు బురదనేల : చూ, భూమి. 1-ఠా.

కరవాఁడి, దే. వి. మిక్కిలివాఁడి : చూ, తీండ్రము.

కరవాఁడు. దే. వి. రూ - కఱవాఁడు. ఎండిన చేఁప: చూ, మత్స్యము. 1-౨౪.

కరవాతి, సం. వి. ఈ. స్త్రీ. కర్త్రి: చూ, రిష్టి. 2.

కరవాయి. దే. వి. లోహకారుఁడు, సుత్తితోఁ బాత్రములను చాఁగఁగొట్టునప్పుడు ఒత్తుడుగా వానిలోపలఁ జొప్పించెడి మొనవంటి దిమ్మెమొగపు యినుపకమ్మి.

కరవాలము, సం. వి. ఆ. పుం. 1 = కరవాలు. రూ-రపాలము-కరాపాలము, నిమిచాకత్తి: చూ, రిష్టి. 2. 2. గోరు : చూ, నఖము.

కరవాలు, వై. వి.= కరవాలము. కత్తి, అచ్చ. సుం. కాం. 58: చూ, రిష్టి. 2

కరవాళిక, సం. వి. ఆ. స్త్రీ. 1. కర్తరీఁట: చూ, రిష్టి. 2-౧౬: (చూ, రిష్టి. ౬-౨౪) 2. బాఁకు: చూ, బాణము. 1.

కరవి. సం. వి ఈ. స్త్రీ. 1. కొప్పు: చూ, వేనలి: 2, ఇంగువ*: చూ. హింగువు. 1.

కరవింద, సం. వి. ఆ. స్త్రీ.= కలివె*: చూ, సొమ్లపుష్పఫల.

కరవీర. సం. వి. ఆ. స్త్రీ. తామ్రవర్ణ మనశ్శిల: చూ, రత్న ములు. 1.౧౨.(౧౩)

కరవీరక, పం. వి. ఆ. స్త్రీ, సౌరాష్ట్రి, అపరధాన్యవిశేషము: చూ, ధాన్యము. (స్తంబకరి. 1.౨౬-౨.)

కరవీరకందసఁజ్ఞము, సం. వి. ఆ. పుం. ఒకరకముకంద*: చూ, సూరణము.

కరవీరకనము, అం: చూ, శస్త్రములు.

కరవీరకము, సం. వి. ఆ. పుం.ఏఱుమద్ది*: చూ, సాలము.౩.౧.

కరవీరభుజ, సం. వి. ఆ. స్త్రీ. తొగరి*: చూ, సురాష్ట్రిజము.1.

కరవీరము, సం. వి. ఆ. పుం. 1. కత్తి: చూ, రిష్టి. 2. 2. = గన్నేరు.: చూ, హయమారకము.

కరవీరి, పం. వి. ఈ. స్త్రీ. 1. పుత్త్రివతి: చూ, స్త్రీ. 1.౨౮; 2. ఉత్తమమైన ఆవు: చూ, ధేనువు: 3. దేవతల తల్లి: చూ, దేవమాత.

కరవీరుఁడు, సం. వి. ఆ. పుం. ఒకానొక రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1-౪.

కరళాఖ, సం. వి. ఆ. స్త్రీ. వ్రేలు: చూ, హస్తము 1.౨౫.

కరశీకరము, సం. వి. ఆ. పుం. ఏనుఁగు తొండము చివరను పుట్టెడు మదము: చూ, మదము. 1.

కరశూకము. సం. వి. ఆ. పుం. గోరు: చూ, నఖము.

కరసాన, వై. వి. = కరళాణ. రత్నాదులు సానఁబట్టెడు చక్రాకారమైనసాన; భాను. 3. ఆ; విర్వ. 6, ఆ. 43: చూ, సాన. రత్నములు. 1.౧౨. (౧౪).

కరసు. వై. వి.= పరుష. రూ-కరును. పరుసఁదనము: చూ, పరుషము. 1.

కరస్థబిల్వన్యాయము, న్యా. (చూ, కరబదర న్యాయము.) (స్పష్టము.)

కరస్నువు, సం. వి. ఉ. పుం. చేయి: చూ, హస్తము.

కరహాట. అం: చూ, దేశము. (రూ-కరహాటము.)

కరహాటకము. సం. వి. అ. పుం. క్రమంగ*: చూ, శ్వసనము.

కరహాటము, సం. వి. అ. పుం. 1. తామరదుంప*: చూ, సహస్రపత్రము. 1-ఠా; 2 పుష్పవిశేషము: చూ, సంధ్య: 3. పెద్దక్రమంగ*: చూ, శ్వసనము; 4: చూ, రూ-కరహాటి.

కరా, వై. విణ.=ఖరమ్.రూ-కర."కరాచురి": చూ,తీండ్రము.

కరాంగణము, సం. వి. అ. పుం. పెక్కుజనులచే వ్యాప్తమైన అంగడివీధి: చూ, మార్గము. 1.

కరాంబుకము, సం. వి. అ. పుం. కలివె*: చూ, సొమ్లపుష్పఫల.

కరాంబుజము, సం. వి. అ. పుం. —వై.—

కరాంగుళనఖములు, అం: (రక్తిమగలిగి వర్తులమైయున్న సుఖభోగములందును, తెల్లగనున్నను పుప్పిగలిగినను దరిద్రురాలగు.): చూ, స్త్రీలక్షణాంగములు.

కరాంగుళులు, అం. 1: చూ, స్త్రీలక్షణాంగములు: చేతివ్రేళ్లు:-గూఢములైన సుఖవతియు, నునుపులై బలిసియు సందులేకున్న రాజపత్నియగు. ఎత్తులై వ్యత్యయములైన కలహప్రియయగు. వికటములైనను వక్రములయినను విధవయగు): చూ, స్త్రీలక్షణాంగములు.

కరాగా, వా. వి. నికార్సుగా. పట్టినపట్టువదలకుండఁగ. "డబ్బు యిచ్చినఁగాని కదలనని కరాగా కూర్చున్నాఁడు". ఖరాగా.

కరాచురకత్తి, వై. వి = కరచ్ఛురిక. కత్తి. స్వా. 4, ఆ. 28: చూ, రిష్టి. 2. (రూ-కరాచురి-కరాచూరి, కరవాలు.)

కరాచురి. వై. వి. = కరచ్ఛురిక. —వై.—స్వా. 5, ఆ. 71. (రూ-కరాచూరి.)

కరాచూరి, వై వి. =-వై.— రామా 1, ఆ. 6.

కరాటము, వై. వి. కరండము : చూ, రూ-కరవటము. చంద్రా. 1, ఆ. 45.

కరాపాఁము. సం. వి. అ. పుం. కత్తి, ముప్పది అంగుళములకు మించిన కత్తి : చూ, రిష్టి. 2.

కరాపువు, వై. వి. ఉత్కటము*: చూ, లవంగము.

కరామర్దము, సం. వి. అ. పుం. కలివె*: చూ, సొమ్లపుష్పఫల.

కరామ్లకము, సం. వి. అ. పుం. —వై.—

కరాయిక. సం. వి. ఆ. స్త్రీ. పెద్దపెంటికొక్కెర, బలాక: చూ, బకము.

కరారు, వా. వి. ఏర్పాటు: ఖరారు.

కరారునామా, వా. వి. ఒడంబడికపత్రము : ఖరారునామా.

కరారోటము, సం. వి. అ. పుం. ఉంగరము: చూ, భూషణము. 2.

కరాళకము, సం. వి. అ. పుం. నల్లతొళసి* : చూ. హరిప్రియ. 3-౩

కరాళత్రిపుట, పం. వి. ఆ. స్త్రీ. మామెన*; కారిబ.

కరాళము. సం. వి. అ. న. 1. నల్లగగ్గెర*: చూ, పర్ణాసము; 2. వెన్నెముక : చూ. శల్యము. 1; పుం. 3. సర్జరసము నూనె: చూ, స్నేహము. 1-౧౬; 4. ఒకానొక నరకము :, చూ, నరకములు; విణ. 5. ఒడ్డుమిట్టయినది; 6. తుంగము; పొడవైనది : చూ, పొడవు. 2; 7. వెఱపుఁబుట్టించునది చూ, భయంకరము; 8. దంతురము. ప్రక్కలఁగిగి నడుము పొడవైనది. చూ, పొడవు. 2; 9. జిహ్మము: వంకరైనది: చూ, వంకర.

కరాళి, సం. విణ. 1. క్రూరమైనది; 2. అగ్నియొక్క పది కళలలో రెండవది: చూ, వహ్ని. 1-ళ.

కరాళించు, దే. అ. క్రి. 1. బొబ్బరించు. వీర. 4, ఆ. 108: చూ, శబ్దించు; 2. సకిలించు: చూ, హేషించు, స. క్రి. 3. దూఱు. హరిశ్చ. 2, భా. 1474: చూ, నిందించు

కరాళికము, సం, వి. అ. పుం. ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

కరాళికుఁడు, సం. వి. అ. పుం. దంతురుఁడు: చూ, మిడిపండ్ల వాఁడు.

కరి, సం. వి. న్. పుం. 1. ఏనుఁగు: చూ, హస్తి; 2. కోతి: చూ, వానరము; దె. వి. (1) ఎల్ల; హరి. పూ. 7, ఆ. 93: చూ, సమ. 1; (2) తెలివిడి: చూ, నిదర్శనము. 1; (3) ఆడుగుజీ: చూ, భగము. 12; (4) పశుయోని: చూ, భగము. 12; (5) కఱుకుటమ్ము: చూ, బాణము. 1-ఎ; విజ. (6) సాకిరి; భార ఆది. 2, ఆ. 120: చూ, సాక్షి.

కరికణావల్లి, సం. వి. ఈ స్త్రీ. చవ్యము*: చూ, నేవ్యము. (నేవ్యమనుగ్రంథ్యము.) (చూ, రాజార్హము.)

కరికపిత్థన్యాయము, న్యా. ఏనుఁగుమ్రింగిన వెలఁగపండు పండు వలెనుండియు లోపలిగుంజు అంతయు హరించుననురీతి.

కరికరక్రీడ, అం. ఒకానొకదాహ్యరతి: చూ, రతిబంధములు: (1-ం.)

కరికరక్రీడనము, —పై.—

కరికరజంఘలు, అం. (కరికరజంఘలైన శ్రీమంతుండగు): చూ, లక్షణాంగములు.

కరికవలము, సం. వి. అ. న. ఏనుఁగునకిచ్చు ఆహారపుముద్ద: చూ, (విధానము. 4.) (చూ, సాదము (1)-ఎ.)

కరికుంభజము, సం. వి. అ. పుం. ఏనుఁగు కుంభస్థనముమీఁద బుట్టు నుసిరికపండంతముత్తెము: చూ, (ముత్తెము.) రత్నములు. 1-ం. (*)

కరికుసుంభము, సం. వి. అ. పుం: చూ, నాగకేసర చూర్ణకము.

కరిఖలము, సం. వి. అ. పుం. వేసుకిగానాడెసు జూజిము: చూ, వ్యవహారము. 4.

కరిగర్జితము, సం. వి. అ. న. ఏనుఁగుగీఁక, బృంహితము: చూ, స్వరము. 2.

కరిజము, సం. వి. అ. పుం. లేఁత ఏనుఁగుపిల్ల: చూ, హస్తి. 1-(ఉ.)

కరిణబత్తుఁడు, దే. వి. ఒకానొకసాలెవాఁడు: చూ, సాలెవాఁడు.

కరిణలు, దే. వి. బ.—పై.—

కరిణవాఁడు, దే. వి.—పై.—(చూ-కరిణీబత్తుఁడు - కరిణెవాఁడు.)

కరిణి, సం. వి. ఈ. స్త్రీ. ఆఁడేనుఁగు: చూ, హస్తి. 1-(ఆ.)

కరిణీబత్తుఁడు, దే. వి: చూ, కరిణబత్తుఁడు.

కరిణీకము, వై. వి: చూ, రూ-కరణీకము (రూ-కరిణీకము.)

కరిణికుఁడు, వై. వి. కరణము: చూ, పంజీకరుఁడు.

కరిణిప్రసవన్యాయము, న్యా. పందికి వది పిల్లలు పుట్టుటకన్న పేనుఁగున కొకపిల్లపుట్టిన మేలు అనురీతి.

కరిణెబత్తుఁడు, దే వి: చూ, రూ-కరిణబత్తుఁడు.

కరిణెలు, దే వి. బ.—పై.—

కరిణెవాఁడు, దే. వి.—పై.—

కరిత్తము, సం. వి. అ. పుం. ఇనుపగరిఁబె: చూ, దర్వి. 1. (చూ, పాత్రము. 6.)

కరిదారకము, సం. వి. అ. పుం. సింగము: చూ, సింహము.

కరిది. దే. వి. 1. వీణకరివె: చూ, వీణాదండము; 2. చర్మవాద్యములలో నొకటి: చూ, వీణె. 2.

కరిపత్రము, సం. వి. అ. స: చూ, తాళిసపత్రి*.

కరిపదము, సం వి. అ. న. రతివిశేషము: చూ, రతిబంధములు. 1-ఎ.

కరిపిప్పలి, సం. వి. ఈ స్త్రీ. ఏనుఁగుపిప్పలి*: చూ, పిప్పలి.

కరిపోతము, సం. వి. అ. పుం. ఎత్తుగున్న, లేఁతఏనుఁగుపిల్ల: చూ, హస్తి. 1-(ఉ.)(కరిపోతనము అనికొందఱు.)

కరిబృంహితము, అం. ఒకానొక వృత్తము. ఉదా—ఈవృత్తము నందు ఒక్కొక్క పాదమున భ, న, భ, న, భ, న, రగణములుగలిగి పదుమూఁడవయింటయతిగల ఏకవింశచ్ఛందస్సునందుఁ బుట్టినవృత్తము. ఉదా.— "మూఁడుభనములు రేఫమును బదు-మూఁటవిరతియు సొంపుగాఁ, గూడుకొనఁ గరిబృంహితము సమ-కూర్చివసుమతిమండలా, పీడమను కరిబృంహితరవము - పెల్లుగాఁబలుకుచుండఁగా, గోడిగపు చిననాఁడు శంటునిఁగూర్చిన హరి నుతించెదఁ.": చూ, వృత్తము. 1.

కరిబంధము, సం. వి. అ. పుం. ఏనుఁగునకుకట్టు స్తంభము: చూ, హస్తి. 1-(ఉ.)

కరిభము, సం. వి. అ. పుం. చైత్యము*: చూ, రచ్చ 7.

కరిమాచలము, సం. వి. అ. పుం. సింగము: చూ, సింహము.

కరిముఖుఁడు, సం. వి. అ. పుం. ఏనుఁగుమోముసామి: చూ, వినాయకుఁడు. 1.

కరివె, దే. వి. 1. వీణకరివె: చూ, వీణాదండము; 2. కలివె*: చూ, సామ్లపుష్పఫల.

కరివెద, దే. వి. నేలదున్నివిత్తుటకు వాన నెదురుచూచుట.

కరివేఁప, దే. వి. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

కరివేఁపాకు, దే వి. తాలింపులోవేయు ఒకానొక చెట్టుఆకు.

కరివేలుపురిక్క, అం. శ్రవణానక్షత్రము: చూ. రిక్క. 1-ఎ.

కరిశాబకము, సం. వి. అ. పుం. లేఁత ఏనుఁగుపిల్ల: చూ, హస్తి. 1. (ఉ.)

కరిశోలుఁబు, సం. వి. అ. న. దిక్కులికొన: చూ, దిగంతము.

కరిసంవర్తకము, సం. వి. అ. పుం. తాండ్ర*: చూ, విభీతకము.

కరిసనము, వై. వి. 1. = కర్షణము. కమతము; భార. ఆర. 4, ఆ. 293: చూ, వ్యవసాయము. 2; (రూ-కరిసె-కరిసెనము-కరిసెము - కర్సనము.) 2. = ఘర్షణము. రూ-కర్సనము. ఒత్తుడు: చూ, పీడనము.

కరిసించు, వై. స. క్రి. = ఘృష్ ఘర్షించు. బహులాశ్వచరిత్రము. 1, ఆ. 102: చూ, రాయిడిచేయు. (రూ-కరసించు.)

కరిసె, వై. వి. 1. = కర్షము. కాలుపలము: చూ, పలము. 1; (ఎఱ్ఱావుతులమెత్తు); 2. కమతము: చూ, వ్యవసాయము. 2. (రూ-కరిసె-కరిసెనము.)

కరిసెనము, వై. వి. 1. = కర్షణము: చూ, రూ-కరిసనము. 1 2. = ఘర్షణము. చూ, రూ-కరిసనము. 2.

కరిసెము, వై. వి. = కర్షణము. కమతము: చూ, వ్యవసాయము. 2.
కరిహస్తకము, అం: చూ, కరణములు.
కరిహస్తము, అం: చూ, నృత్తహస్తములు.
కరీర, పం. వి. ఆ. స్త్రీ. 1. చిమ్మట: చూ, రిల్లు; 2 ఏనుఁగు కొమ్మ మొదలు: చూ, కరీరిక; 3 దురదగొండి* చూ, దూలగొండి.
కరీరపత్ని, నం. వి. ఈ. స్త్రీ. కొబ్బరి*: చూ, నారికేళము.
కరీరము, పం. వి. అ. పుం. న. 1. వెదురుమొక్క*: చూ, మొక్క. 1; పుం. 2. కుండ: చూ, భాండము. 3; 3. క్రకరము*: చూ, వెదురుతురు.
కరీరి, సం. వి. ఈ. స్త్రీ. 1. చిమ్మట: చూ, రిల్లు; 2. ఏనుఁగు కొమ్మ మొదలు: చూ, కరీరిక. (ఏనుఁగు దంతములక్రింది చోటు. రూ-కరీరము. పురుషోత్తమకవీయము.)
కరీరిక, సం. వి. ఆ. స్త్రీ. 1. గజదంతమూలము: కరీర, కరీరి, (తె. ప):— ఏనుఁగు కొమ్మమొదలు: చూ, హస్తి. 1-ం-(ళ)-(ఴ). 2. చిమ్మట: చూ, రిల్లు.
కరీరిణము, సం. వి. అ. పుం. బొబ్బరి*: చూ, శాకపుష్పము.
కరీషము, సం. వి. అ. పుం. న. 1. పాంశువు, ఎరువు: చూ, పిడక; 2. ఏఱుపిడక: చూ, పిడక; 3. గోమయపిష్టము. చూ, పిడక.
కరీషాగ్ని, సం. వి. ఇ. పుం ఎండిన పిడకనిప్పు, కవ్రము: చూ, వహ్ని. 1-ఎఽ.
కరుఁడు, సం. వి అ. పుం. ఇచ్ఛగలవాఁడు: చూ, వలపుకాఁడు.
కరుకు, దే. వి. మందాకు మాప్పి రాసినపొడి. రూ-ఱుఱు: చూ, భస్మము.
కరుగు, దే వి. 1. సస్యగుచ్ఛము: చూ, పొట్టక్టి; 2. పోఁత పోసెది అచ్చు; చంద్రా. 2, ఆ. 12: చూ, పోఁతఅచ్చు.
కరుఁగు, దే. వి. 1. గట్టిపడినముద్ద. భార. స్త్రీ. 1, ఆ. 36: చూ, సాదము. (1)-ఎళ; 2; 3. దినదినము వ్రానెడు పంకీర్ణపులెక్క. చిట్టా-రూ-చితా: చూ, పద్దు. 3.
కరుడుగట్టు, దే. అ. క్రి. గట్టిముద్దఅగు: చూ, మడ్డగట్టు.
కరుణ, సం. వి. ఆ. స్త్రీ. 1. కనికరము: చూ, దయ; అం. 2: చూ, రసములఁ; ఏ: చూ, రసదృష్టులు.
కరుణమల్లి, సం. వి. ఈ. స్త్రీ. నవమాలిక*: చూ, విరజాజి.
కరుణము, సం. వి. అ. పుం. 1. వింఁ: చూ, నిమ్మ; 2. కరుణరసము: చూ, రసములు.
కరుణవిప్రలంభము, అం. విప్రలంభ విశేషము: చూ, రసములు.
కరుణాకూర్చుఁడు, సం. వి. అ. పుం. అద్వయవాది: చూ, బుద్ధుఁడు.
కరుణాఖ్యము, సం. వి. అ. న. తాళప్రాణకళావిశేషము: చూ, తాళము. 2.
కరుణాపరము, సం. విణ: చూ, దయాపరము.
కరుణామోహము, అం: చూ, మోహచతుష్టయము.
కరుణి, సం. వి. ఈ. స్త్రీ. పుష్పవృక్షవిశేషము: చూ, వృక్షము.
కరుణించు, సం. అ. క్రి. కనికరించు: చూ, దయసేయు.
కరుదు, దే. వి. మాట: చూ, వ్యాఖ్యాతము. 2. (రూ-కఱవ.)
కరుబుజాదోస, దే. వి. అతిక్తఫల*: చూ, హరివాలుకము. 1-ఒ.
కరుమరి, వై. వి. = కర్మార: చూ, కరుమలి.
కరుమల, వై. వి. 1. ఇనుముపనిచేసి బ్రదికెడుజాతి. "కరుమల వాఁడు, కరుమలది.": చూ, కమ్మర; 2. ఇనుముపనిచేయువాఁడు: చూ, స్వర్ణకారుఁడు.
కరుమలి, వై. వి. ఇనుముపనిచేయువాఁడు: చూ, స్వర్ణకారుఁడు.
కరులు, దే. వి. బి. పద్మకింజల్కములు: చూ, సహస్రపత్రము. 1-౧౦-(ఎ).
కరువ, వై. వి. = గ్రావన్. కొండ: చూ, పర్వతము.
కరువలి, దే. వి రూ-కర్వలి. గాలి: చూ, వాయువు.
కరువలిపట్టి, దే వి 1. గాలిచూలి: చూ, భీముఁడు; 2 అంజనేయుఁడు: చూ, వానరము; 3. కోతి: చూ, వానరము. 1-ఎ.
కరువలిరిక్క, ద్వ వి. స్వాతి, కెంపుసవతు: చూ, నక్షత్రము. 1.
కరువలివిఁదు, దే. వి. అగ్ని: రామా. 6, ఆ. 67: చూ, వహ్ని. 1.
కరువు, దే. వి 1. రూ-కరుగు, పోఁతపోసెది అచ్చు; ఆము. 2, ఆ. 47: చూ, పోఁతఅచ్చు; వై. వి. 2. = కర్ష. కడుపులోని పిండము. భార. ఆను. 1, ఆ. 11: చూ, భ్రూణము. 1.
కరుసు, వై. వి. = 1. పరుష. కట్టెవిసపుమూట, రూ-గుఱుకు-కాఱు-కాఱొడ్డెము: చూ, పరుషము 2. (రూ-కఱసు; దే. వి 2. పచ్చిచర్మము: చూ, తోలు. 1.
కరూశము, సం. వి అ. పుం: చూ, దేశము.
కరూశుఁడు, సం. వి. అ. పుం. 1. కరూశదేశపురాజు: చూ, రాజు. 1-ఐఐ; 2. ప్రజాపాలనతత్పరుఁడు: చూ, రాజు. 1; 3 శివార్చకుఁడు: చూ, పూజారి.
కరేంకుకము, సం. వి. అ. న. వాసనగడ్డి*: చూ, తృణము. 1.
కరేకరము, సం. వి. అ. న. 1. పిడికిటిపోటు: చూ, యుద్ధము; 2. బాహుమధ్యము: చూ, మోఁచేతిమడుపు.
కరేటము, సం. వి. అ. పుం. గోరు: చూ, నఖము.
కరేటవ్య, సం. వి. అ. స్త్రీ. పెద్దకక్కెర: చూ, బఱము.
కరేటువు, సం వి. ఉ. పుం స్త్రీ. 1. రూ-కర్కరేటువు —పై:—; 2. గోరు: చూ, నఖము.
కరేణుభువు, సం వి. ఉ. పుం. పాలకాప్యముని: చూ, సన్న్యసి. 1.
కరేణువు, సం. వి. ఉ. స్త్రీ. 1. ఆఁడేనుఁగు: చూ, హస్తి. 1-(ఐఽ); పుం. 2. ఏనుఁగు: చూ, హస్తి 1; 3. అక్షోటము*: చూ, మృదుద్రుమము; 4. పాలకాప్యముని: చూ, ముని. 1.
కరేణుసుతుఁడు, సం. వి. అ. పుం. పాలకాప్యముని: చూ, ముని. 1.
కరేబరము, సం. వి. అ. పుం. తురుష్కమను గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-ఁ౯.
కరేరువు, సం. వి. ఉ. పుం. 1. చెట్టు: చూ, వృక్షము; 2 కోతి: చూ, వానరము.
కరేష్టము, సం వి. అ. పుం. కర్ణికారము*: చూ. మృదుద్రుమము.
కరైక్యము, సం. వి. అ. న. రెండుచేతులు ఒకటిగాచేర్చుట.
కరోటకము, సం. వి. అ. న. బట్టలపెట్టె: చూ, పెట్టె.

కరోటము, సం. వి. అ. న. పుట్టె: చూ, కల్యము. 1-ఎ.
కరోటి, సం. వి. ఇ. స్త్రీ.—పై.—
కరోటీ, సం. వి. ఈ. స్త్రీ —పై.—
కర్కంధు, సం. వి ఊ. స్త్రీ. బదరి*: చూ, రేగు. 1.
కర్కంధువు, సం. వి. ఉ. న. 1 —పై.—; 2. రేగుపండు: చూ, రేగు. 1; 3. = గంగరేగ*: చూ, లికుచము.
కర్కచిర్భిటి, సం. వి. ఈ స్త్రీ. నక్కదోస*. చూ, హరి వాలుకము. 1-ఇ.
కర్కటకము, సం. వి. అ. పుం. 1. ఎండ్రకాయ: చూ, పీత; 2. ఇక్షువు*: చూ, సుకుమారము. 1-ఓ; 3. కర్కటకరాశి, కర్కటము, కర్కి: చూ, రాశి. 2; అం. 4. కర్కటము. అం. చూ, రతిబంధములు: చూ, రాసులు.
కర్కటరేఖ, వా. వి. ఉత్తరాయణరేఖ, భూమధ్యరేఖకు ఉత్తరము $23\frac{1}{2}$ అంశలయందు గల రేఖ.
కర్కటకశృంగి, సం వి. ఈ. స్త్రీ. కర్కటకి* చూ, శృంగి.
కర్కటకి, సం. వి. ఈ. స్త్రీ. గొడ్డుకాకర*: చూ, సుషవి 1-ఇ.
కర్కటచ్ఛద, సం. వి. ఆ స్త్రీ. అధోక్షష్వి*; చూ, బరివెంక.
కర్కటప్రియ, సం. వి. ఆ. స్త్రీ. ఖదరి*: చూ, ఇచ్చలి.
కర్కటము. సం. వి. అ. పుం. 1. ఎండ్రకాయ: చూ, పీత; 2. ఇక్షువు*: చూ, సుకుమారము. 1-ఓ; 3 కక్కెర: చూ, బకము; 4 నూగుదోస*: చూ, దోస; 5. బూరుగుకాయ: చూ, శాల్మలిశలాటువు; అం. 6 కర్కాటకరాశి: చూ, రాశి 2; 7. అభినయహస్తవిశేషము, రెండుచేతులబ్రేళ్ళను నొకటొకటిసందున నడికినట్టుగాఁగూర్చి పట్టినది: చూ, వ్యంజకము. 1; 8. రాపులుగు: చూ, రాబందు; 9. చూ, రతిబంధము; 10. ఒకానొకచెట్టు: చూ, వృక్షము; అం. 11 చూ, సంయుతహస్తములు.
కర్కటముఖము, సం. వి. అ. న. విషవిద్యాతంత్రవిశేషము: చూ, మాయము. 1.
కర్కటరాశి, అం. కర్కాటకరాశి: చూ, రాశి 2.
కర్కటశృంగిక, సం. వి. ఆ స్త్రీ: చూ, విష. 1-ర.
కర్కటాఖ్య, సం. వి. ఆ. స్త్రీ —పై.—
కర్కటాహ్వ, సం. వి. ఆ. స్త్రీ.—పై.—
కర్కటాహ్వము, సం. వి. అ. పుం. బిల్వ*: చూ, మారేడు.
కర్కటాహ్వయ, సం. వి. ఆ. స్త్రీ కుటింగి*: చూ. శృంగి.
కర్కటి, సం. వి. ఇ. స్త్రీ. ఇర్వారువు*. దోస: చూ, హరి వాలుకము. 1-ఇ.
కర్కటిని, సం. వి. ఈ. స్త్రీ. అంకపీలి*: చూ, వ్రామనిపసుపు.
కర్కటీ, సం. వి. ఈ. స్త్రీ. 1. ఇర్వారువు*: చూ, రూ- కర్కటి; 2. నక్కదోస*: చూ, దోస.
కర్కటీగర్భన్యాయము, న్యా. పీత పిల్లలు పుట్టిన తోడనే చచ్చినమరీతి.
కర్కటువు, సం. వి ఉ. పుం. పెద్దకక్కెర: చూ, బకము.
కర్కము, సం. వి. అ. పుం. 1. అందము: చూ, సౌందర్యము. 2. అద్దము: చూ, ముకురము; 3. ఎండ్రకాయ: చూ, పీత; 4. కుండ: చూ, భాండము. 3; 5. తెల్లగుఱ్ఱము: చూ, హయము; 6. అగ్ని: చూ. విప్పు; విణ. 7. తెల్లనిది: చూ, వర్ణము. 6-ఇ-(ఇ); 8. మంచిది: చూ, సాధు; అం. 9: చూ, వర్ణముది.
కర్కరము, సం. వి. అ. న. 1.=కంకర-కరకరి. నున్నముగా అగు కంకరరాయి: చూ, రాయి, 2. ఇనుపగుదియ: చూ, ముద్గరము; పుం. 3 అద్దము: చూ, ముకురము; విణ. 4. కఱకైనది: చూ, బెడిదము; 5. గట్టిది: చూ, బెడిదము.
కర్కరాంగము, సం. వి. అ. పుం. కూకటిగుడ్డంగి: చూ, దాత్యూహము.
కర్కరాంధకము, సం. వి. అ. పుం. పాడునుయ్యి: చూ, నరస్సు. 1-ఇఇ-(ఇ).
కర్కరాక్షము, సం వి. అ పుం. పేటింత: చూ. వ్యాఘ్రాటము.
కర్కరాటుకము, సం. వి అ పుం. పెద్దకక్కెర: చూ, బకము
కర్కరాటువు, సం. వి. ఉ. పుం. కడకన్ను; చూ, లోచనము. 1-ఇ.
కర్కరాలము, సం వి. అ. పుం. భ్రమరకము, ముంగురులు: చూ, వెండ్రుక.
కర్కరాహ్వ, సం వి. ఆ స్త్రీ. జిమ్మి*: చూ, శమి.
కర్కరి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, కర్కటి*; ఆ ము. 2, ఆ. 73; 2. గిండిచెంబు: చూ, పాత్రము. 6.
కర్కరిక, సం. వి. ఆ స్త్రీ 1. ఇక్షువు*: చూ, సుకుమారము. 1-ఓ; 2. గిండిచెంబు: చూ, పాత్రము. 6
కర్కరికము. సం. వి. అ. పుం. గిండిచెంబు, నీటిచెంబు (అని కొందఱు): చూ, పాత్రము. 6.
కర్కరేటము, సం. వి. అ. న. మెఱపట్టి గెంటుట: చూ, గెంటుట.
కర్కరేటువు, సం వి ఉ. పుం. స్త్రీ పెద్దకక్కెర: చూ, బకము.
కర్కలి, సం. వి ఈ. స్త్రీ. 1: చూ, కర్కటి*; 2 గిండి: చూ, పాత్రము. 6.
కర్కశ, సం. వి. ఆ. స్త్రీ 1. తేలుకొండి* చూ, వృశ్చికము. 2; 2 బూరుగు*: చూ, శారద.
కర్కశచ్ఛద, సం. వి. ఆ. స్త్రీ కోశాతకి*: చూ, పొట్ల.
కర్కశచ్ఛదము, సం. వి. అ. పుం. 1-పై -; 2. పెద్దచేప*: చూ, శాకోటము.
కర్కశదల. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక చెట్టు: చూ, దగ్ధ*.
కర్కశదలము, సం. వి. అ. పుం. చేతిపొట్ల*: చూ, పొట్ల.
కర్కశము, సం. వి. అ. పుం. 1. కంపిల్లము*: చూ, రోచన; 2 కసిద*: చూ, బలుసు; 3. ఇక్షువు*: చూ, సుకుమారము. 1-ఓ; 4. కత్తి: చూ, దిష్టి. 2; 5. = కఱకు. కెంపులయందలి గఱుకు: చూ, గఱుకు; 6 మకరత దోషము: చూ. రత్నములు. 1-ఈ-(ఇ); 7. విద్రుమదోషము: చూ. రత్నములు. 1-ళ-(ఇ); విణ. 8. కనికరములేనిది; చూ, నిర్దయ; 9. కఱకైనది: చూ, బెడిదము: 10 గట్టి: చూ, బెడిదము; 11. తెరువగలది: చూ, సాహసము; 12. నొప్పించునది: చూ, ఘస్రము; వి. 13 కంకరరాయి: చూ, రత్నములు. 1-ఇఎ-(ఇఈ).
కర్కశవాక్యము, సం. వి. అ. న. కఠినోక్తి: చూ, పరుషము. 2-ఈ.

కర్కశిక, సం. వి. ఆ. స్త్రీ. అడవిరేగు*: చూ, రేగు. 1.
కర్కశుఁడు, సం. విణ. అదయుఁడు: చూ, నిర్దయుఁడు.
కర్కసారము, సం. వి. అ. న. (పెరుఁగుతోఁగలిపిన) పేల పిండి: చూ, సాదము. (1)-౩౬.
కర్కాటకశృంగి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-కర్కటకశృంగి*.
కర్కాటకబ్రాహ్మణులు, అం. బొంబాయి రాజధానిలో చేరిన పతారాకు దక్షిణమున కృష్ణకొయన యను నదులు సంగమించుచోటనుండు కర్హాడ యను పురమువలన వీరికీపేరు కలిగినది. వీనిని పరశురాముఁడు ఒంటె ఎముకలనుండి సృష్టించెననియు భారద్వాజ, కౌశి, వాత్స, కౌండిన్య, కశ్యప, వశిష్ఠ, జమదగ్ని, విశ్వామిత్ర, గౌతమ, అత్రి యను పది గోత్రంబులు గలవారనియు సహ్యాద్రి కాండమునఁ జెప్పుచున్నది: చూ, బ్రాహ్మణులు.
కర్కాటకి, సం. వి. ఈ. స్త్రీ. 1. తీఁగె*: చూ, లత. 1; 2: చూ, కర్కటకశృంగి*.
కర్కారుకము, సం. వి అ. పుం. కళింగము*: చూ, పుచ్చ.
కర్కారుకి, సం. వి. ఈ. స్త్రీ. ముల్లుదోస*: చూ, దోస.
కర్కారువు, సం. వి ఉ. పుం. కూష్మాండము*: గుమ్మడి: చూ, సర్వతోభద్ర. 1-ఠ.
కర్కి, సం. వి. న్. ఇ. పుం. కర్కాటకరాశి: చూ, రాశి. 2.
కర్కోటకము, సం. వి. అ. పుం. 1. బిల్వ*: చూ, మారేడు; 2 తేలు: చూ, వృశ్చికము. 3. నాగుపాము: చూ, సర్పము. 1-ఁ; 4. విషవిశేషము: చూ, విషము. 1; 5. కర్కోటకుఁడను అష్టనాగములలో నొకటి: చూ, సర్పము. 1-ఴ.
కర్కోటకి, సం. వి. ఈ. స్త్రీ. 1. పెద్దబీఱ*: చూ, బీఱ. 2; 2. కుమారి*: చూ, కలబంద; 3 అల్లితీఁగె; అల్లిసంప*: చూ, సహస్రపత్రము. 1-ఠ; 4. మట్టుకాఁకర*: చూ, సుషవి. 1-ఎ; 5. అడవికాకర: చూ, సుషవి. 1-ఒ.
కర్కోటకుఁడు, సం. వి. అ. పుం. 1. దోసకాయ: చూ, వ్యాధుఁడు. 2; 2. కర్కోటకము. 3-ళ.
కర్కోటము, సం. వి. అ. పుం. 1 నాగుఁబాము: చూ, సర్పము. 1-ఁ; (1-ఴ); 2. మట్టుకాఁకర*: చూ, సుషవి. 1-ఎ.
కర్కోటి, సం. వి. ఈ. స్త్రీ. డావరడంగి*: చూ, దేవతాళము.
కర్కోటిక, సం వి. ఆ. స్త్రీ: చూ, కర్కటకశృంగి*.
కర్కోలకము, సం. వి. అ. న. తక్కోల*: చూ, వైజయంతి. 4. (రూ-కర్కోలకము.)
కర్కోలికము, సం. వి. అ. న. —పై.—
కర్ఘారకము, సం. వి. అ. పుం. ఒట్టినింద*: చూ, షడ్గ్రంథ.
కర్ఘారము, సం. వి. అ. పుం. 1. —పై.—; 2. బంగారు: చూ, లోహము. 1.
కర్జకాయ, దే. వి. కరంజమును భక్ష్యము: చూ, భక్ష్యము.
కర్జకారుఁడు, దే. వి. ఓడవాఁడు: చూ, సరంగు.
కర్జము, వై. వి = కార్యమ్: చూ, పని 2.
కర్ణ, సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకచెట్టు: చూ, సువర్ణావళి.
కర్ణకండువు, సం. వి. ఉ. పుం. ఒకానొక చెవిరోగము: చూ, బాధిర్యము.
కర్ణకీటి, సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక పురుగు. కీటకవిశేషము: చూ, పురుగు.
కర్ణక్ష్వేడము, సం. వి. అ. పుం. ఒకానొక చెవిరోగము: చూ, బాధిర్యము.
కర్ణగూథకము, సం. వి. అ. పుం. —పై —
కర్ణగూథము, సం. వి అ. న. గులిమి: చూ, గులివి.
కర్ణజిముతము, సం. వి. అ. న. —పై —
కర్ణజిహ్మక, సం. వి. ఆ. స్త్రీ. చెవిచొరుపాము: చూ, సర్పము. 1-౪-(౪ం). (రూ-కర్ణజిహ్మకము).
కర్ణజిహ్మకము, సం. వి. న్. పుం. —పై.—
కర్ణజాహము, సం. వి. అ. న: చూ, చెవిగూబ.
కర్ణజిత్తు. సం. వి. త్. పుం. అర్జునుఁడు: చూ, విజయుఁడు. 1.
కర్ణదర్పణము, సం. వి. అ. పుం. తాటంకము: చూ, భూషణము. 2.
కర్ణదుందుభి, సం. వి. ఇ. స్త్రీ 1. ఒకానొక పురుగు: చూ, పురుగు; వా. 2. (టంపెనం) చెవుగూబలోని ధ్వనినాకర్షించు పలుచనిపొర.
కర్ణధారుఁడు, సం. వి. అ. పుం. ఓడంగి: చూ, సరంగు.
కర్ణపత్రము, సం. వి. అ. న. చెవిబమ్మ: చూ, భూషణము. 2.
కర్ణపర్వము, అం: చూ, పర్వములు.
కర్ణపాలి, సం. వి. ఈ. స్త్రీ: చూ, కర్ణపత్రము.
కర్ణపుష్పము, సం. వి. అ. పుం. ప్రియాలము*: చూ, మోరటి.
కర్ణపూరకము, సం. వి. అ. పుం. తుంగ*: చూ, తృణము. 1.
కర్ణపూరము, సం. వి. అ. పుం. 1. అశోగము*: చూ, హేమపుష్పము; 2. కడప*: చూ, నీపము; 3. పుష్పాదులచేఁ జేయఁబడిన చెవికమ్మ: చూ, భూషణము. 2; 4. దిరిసెనము*: చూ, శిరీషము; 5. నల్లఁగలువ*: చూ, సహస్రపత్రము. 1-౧౨-(౪).
కర్ణప్రతినాహము, సం. వి. అ. పుం. చెవిరోగములలో నొకటి: చూ, బాధిర్యము.
కర్ణఫలము, సం. వి. అ. పుం. ఒకానొక చేఁప. చూ, మత్స్యము. 1-౨౫.
కర్ణమచ్ఛము, సం. వి. అ. పుం. ధార్మికలక్షణము: చూ, లక్షణము. 1-౨౦.
కర్ణమలము, సం. వి. అ. న. గులిమి: చూ, గులివి.
కర్ణము, సం. వి. అ. న. 1. చెవి: చూ, శ్రోత్రము; 2. = కన్నుఁడు, గోడక్రింత: చూ, రంధ్రము. 1; 3. చుక్కాను: చూ, పీలి. 2; పా. 4 కోణము. మూ౨. (ఏంగిల్).
కర్ణముకురము, సం. వి అ. పుం. తాటంకము, చెవికమ్మ: చూ, భూషణము. 2.
కర్ణములు, అం. 1: పురుష:—ఇవి హ్రస్వములైన మహాభాగుఁడగు. దీర్ఘములైన మధ్యముఁడు. రోమమున్న సుఖి. మచ్చగలిగిన ధార్మికుఁడగు: చూ, లక్షణాంగములు; 2: స్త్రీ:—ఇవి శ్రీకారములఁబోలినను చక్కిలములవలె నుండినను భాగ్యవతియగు. రోమములేపన్న భోగియగు. మొదటను కుటిసుడియున్న నదృష్టశాలియగు. శంఖములవలెనున్న దుశ్శీలురాలగు. రోమమున్న మగనితోఁ బోరుచుండును. నెల్లనిమచ్చయున్న పుత్త్రిసతియు సుఖవతియు నగు. అతిస్థూలములైన మగనిఁజంపును: చూ, స్త్రీలక్షణాంగములు; వా.

3. వీనికి ఉపమానములు:— శ్రీకారములు. నవసంఖ్య, చక్రాలములు.

కర్ణమూలము, సం. వి. అ. న: చూ, చెవిగూబ.

కర్ణమూలావర్తము, సం. వి. అ. పుం. స్త్రీ సౌభాగ్యలక్షణము: చూ, లక్షణము. 1-౫౨.

కర్ణమోటి, సం. వి. ఈ. స్త్రీ. చాముండాదేవి: చూ, మాతృకలు.

కర్ణరంధ్రము, సం. వి. అ. న. చూ, చెవిగూబ.

కర్ణరసాయనము, నా. చెప్పులకింపైనది. "వానిపాట కర్ణరసాయనంబుగా నున్నది."

కర్ణలత, సం. వి. ఆ. స్త్రీ. చెవితమ్మె: చూ, భూషణము. 2.

కర్ణవంశము, సం. వి. అ. పుం. చౌకమగు మంచము: చూ, శయ్య. 1-౫.

కర్ణవర్జితము, సం. వి. అ. పుం. 1. పాము: చూ, సర్పము; విణ. 2. చెవిలేనిది.

కర్ణవట్టు సం. వి. ఓ. పుం. గులిమి: చూ, గులివి.

కర్ణవేధని, సం. వి. ఈ స్త్రీ. అంకుశము: చూ, సృణి.

కర్ణవేష్టకము, సం. వి అ. న. కుండలము. పులుల చెవి పోగులు: చూ, భూషణము. 2.

కర్ణవేష్టనము, సం. వి. అ. న. —పై —

కర్ణసంస్రావము, సం. వి. అ. పుం. చెవిరోగము: చూ, బాధిర్యము.

కర్ణస్ఫోట, సం వి. ఆ. స్త్రీ. త్రిపుట*: చూ, బొల్లిబూసర.

కర్ణాందువు, సం. వి. ఉ. పుం. చెవిపోగు: చూ, భూషణము. 2.

కర్ణాకర్ణి, పా. వినికిపిడుస.

కర్ణాకర్ణి, అం. కర్ణాటదేశము: చూ, దేశము. (రూ-కర్ణాటము.)

కర్ణాటకులు, అం. శైవబ్రాహ్మణులలోని పంచద్రావిడులలో నొకతెగ. కన్నడభాష మాట్లాడుదేశమందలి బ్రాహ్మణులు కర్ణాటకులు. వీరిలో అరవలొక్కలను బ్రాహ్మణులు, ఉరిచి బ్రాహ్మణులు, కన్నడబ్రాహ్మణులు, కుమ్మెబ్రాహ్మణులు, నగరబ్రాహ్మణులు, పొచ్చెరబ్రాహ్మణులు అని ఆఱువిధములు: చూ, బ్రాహ్మణులు.

కర్ణాటచతుష్పద, అం. ఒకానొకవృత్తము: చూ, వృత్తము. 1; అప్ప. 4, ఆ. 286.

కర్ణాతు, అం: చూ, విన్నాణములు.

కర్ణానుజుడు, సం. వి. అ. పుం. యుధిష్ఠిరుడు: చూ, ధర్మరాజు. 1.

కర్ణాభరణము, సం. వి. అ. పుం. రేల*: చూ, బేల.

కర్ణార, సం. వి. ఆ. స్త్రీ. అంకుశము: చూ, సృణి.

కర్ణారి, సం. వి. ఇ. పుం. కిరీటి: చూ, విజయుడు. 1.

కర్ణాస్ఫాలనము, సం. వి. అ. పుం. ఏనుగు చెవిటిల్లాడించుట: చూ, ఝుఱ్ఱుల.

కర్ణి, సం. వి. ఈ. స్త్రీ. 1. కదళి*: చూ, రంభ. 2; న్. పుం. 2. రేల*: చూ, బేల: 3. ఒకానొకకొండ: చూ, పర్వతము.

కర్ణిక, సం. వి. ఆ స్త్రీ 1. చెవికమ్మ: చూ, భూషణము. 2; 2. తొండముచివర; హస్తి. 1-ం-ర-(౧౬): చూ, హస్తి. 1-ర-(48) 3. తామరదుద్దు. మిద్దె: చూ, సహస్రపత్రము: 1-౧౦-(౧); 4. నడిమిప్రేలు: చూ, హస్తము. 1-౨౫-(౪); 5. ఒకరకము బాణము: చూ, బాణము. 1-౧౫; 6. అగ్నిమంథని*: చూ, వైజయంతి. 1; 7. పిన్న గోరటి*: చూ, సహా. 2; 8. కుట్టని: చూ, శంభళి.

కర్ణికము, అం. 1: చూ, ఆసనములు; 2: చూ, బాణాగ్రములు.

కర్ణికాచలము, సం. వి. అ. పుం. సుమేరుపర్వతము: చూ, పర్వతము.

కర్ణికారము, సం. వి అ. పుం. 1. రేల*: చూ, బేల; 2. అశోటము*: చూ, కొండగొనుగు. (దీనికి దోహదక్రియ సల్లాపము.); 3. గోరటి*: చూ, మృదుదుర్మిషము.

కర్ణికి, సం. వి. న్. పుం. ఏనుగు: చూ, హస్తి.

కర్ణికిశరము, వా. వి: చూ, బాణము. 1-౩౫.

కర్ణీరథము, సం. వి. ఆ. పుం. బాలక్రీడాది శకటము: చూ, శకటము. 1.

కర్ణీసుత, సం. వి. ఆ. స్త్రీ గ్రామదేవత: చూ, మహాలక్ష్మి. 3.

కర్ణీసుతుడు, సం. వి. అ. పుం. కంసుడు: చూ, మూలదేవుడు.

కర్ణుడు, సం. వి. అ. పుం. 1. కుంతి పెద్దకొడుకు, కుంతికి కన్యకావస్థయందు సూర్యునివలనబుట్టిన కొడుకు: చూ, రాధేయుడు.

కర్ణుడు, అం. 2: చూ, దుష్టులు.

కర్ణేజపుడు, సం. వి ఉ. పుం. 1. చెవిసగ: చూ, భూషణము 2; 2. కర్ణప్రదేశము.

కర్ణేజపుడు, సం. విణ. చాడీగొట్టు: చూ, తంటలమారి. 1.

కర్ణ్యము, సం. వి. అ. న. గులిమి: చూ, గులివి.

కర్త, స. వి. ఋు. పుం. 1. బమ్మ, నలువ: చూ, బ్రహ్మ. 1; విణ. 2. కారకుడు: చూ, పనివాడు; అం. 3. కర్త = క్రియయందు స్వాతంత్ర్యముకలది: చూ, కారకములు.

కర్తనము, సం. వి. అ. న. 1. కత్తిరించుట: చూ, ఛేదనము; 2. స్త్రీలు రాట్నము వడకుట: చూ, తర్కుటము; 3. స్త్రీలు దారముతయారుచేయుట; 4. తుంగ*: చూ, తృణము. 1.

కర్తరి, సం. వి. ఈ. స్త్రీ. 1. కత్తెర: చూ, బాణము. 1-౨౩; 2. = కత్తెర. భరణి మూడు నాలుగు పాదములయందును, కృత్తికయందును, రోహిణి మొదటి పాదమునందును సూర్యుడుండుకాలము: చూ, కత్తెర; అం: చూ, ఏకవింశతి మహాదోషములు.

కర్తరీముఖము, అం. 1. అభినయహస్తవిశేషము అనగా బొటనవ్రేలినివంచి చూపుడువ్రేలి మొదటగూర్చి ఉంగరపువ్రేలిని వంచి చూపుడు నడిమివ్రేళ్ళను కత్తెరవలె పట్టినది: చూ, వ్యంజితము. 1; 2: చూ, అసంయుతహస్తములు.

కర్తరీస్వస్తకము, సం. వి. అ. పుం. 1: కర్తరీముఖము. 1; అం. 2: చూ, సంయుతహస్తములు.

కర్తలాణము, సం. వి. అ. పుం. = కత్తలాన-కత్తలావి. తెల్లని గొరిజియుఁ దోకయు వెంట్రుకలను గల నల్లగుఱ్ఱము. నై. 6, ఆ. 96. (విశ్వేశ్వరవముతో దీని సరిఁబోల్చి తెల్లని యని విశేషణ మిచ్చియుండుటచేత నిక్కడ నిది యశ్వమాత్రవరమని యెఱుంగునది.): చూ, హయము. 1-౧౯.

కర్తవ్యము, సం. విణ. చేయఁదగినది: కరణీయము.

కర్తాని, సం. వి. ఈ స్త్రీ మెట్టవంగ*: చూ, వంగ.

కర్తృక, సం. వి. ఆ. స్త్రీ. ఱొద్రఖడ్డము: చూ, రిష్టి. 2-౧౫.

కర్తృతర్కియము, అం. ప్రకృతి; జీవాత్మ, పరమాత్మ: చూ, త్రయము.
కర్తృత్వము, సం. వి అ న. 1. కర్తృభావము: కారకత్వము; 2. కర్తృధర్మము.
కర్త్రి, సం. వి. ఈ. స్త్రీ =కత్తి: చూ, కిష్టి 2.
కర్త్రీ, సం. వి. ఈ. స్త్రీ. =కర్తియ 1. ఆడుది: చూ, స్త్రీ. 2. క్రియావతి: చూ, స్త్రీ. 1-౨౨.
కర్దటము, సం. వి. అ. పుం. తామరదుంప*: చూ, సహస్ర పత్రము. 1-ఒ.
కర్దమము, సం. వి. అ. న. 1 నంజుడు: చూ, మానసము; పుం. 2. పంకము: చూ, బురద.
కర్దమి, సం. వి ఈ. స్త్రీ. చైత్రిపూర్ణిమ: చూ, పున్నమ.
కర్దము, సం. వి. అ. పుం. పంకము: చూ, బురద.
కర్దముడు, సం. వి. అ. పుం. కర్దముడను పేరుగల బ్రహ్మ: చూ, బ్రహ్మ. 1.
కర్ణికి, సం. వి ఈ స్త్రీ. అష్టాపది* మల్లె: చూ, హసంతి. 1.
కర్పటధారి, సం. విణ. 1. మానినగుడ్డలు ధరించినవాడు: కర్పటికుడు; 2. ఊరజోగి: చూ, యాచకుడు.
కర్పటము, సం. వి. అ. పుం. 1. బట్ట: చూ, వస్త్రము. 1-ం; 2. =చినిగినబట్ట: చూ, వస్త్రము. 1-ఒఒ; 3. మానినగుడ్డ: చూ, వస్త్రము. 1-౬౨; 4. సన్నాసులగుడ్డ: చూ, వస్త్రము. 1-౬౩. (తద్ధ-కర్పటము) (రూ-కరపటము-పటి): 5. తడి తుడుచుకొను బట్ట: చూ, వస్త్రము. 1-౨౯.
కర్పటికుడు, సం. విణ: చూ, కర్పటధారి.
కర్పశి, సం. వి. ఈ స్త్రీ. చిఱుపాల*: చూ, మనుపాల.
కర్పరము, సం. వి. అ. పుం. 1. =కపాల. పుట్టె: చూ, శల్యము. 1-౨; 2. = కపాల. పెడల్పాము ఖముగల పెద్ద పాత్రము: చూ, పాత్రము. 6; 3. =కపాల. బిచ్చగాని గిన్నె: చూ, పాత్రము. 6; 4 ఒక రకము బాణము: చూ, బాణము. 1; 5. =కప్పలి. ఓడ: చూ, హోడము. (పురుషోత్తమకవీయము.)
కర్పరాలము, సం. వి. అ. పుం. అక్షోటము*: చూ, కొండ గొనుగు.
కర్పరి, సం. వి. ఈ. స్త్రీ. ప్రమానిపసుపున వంటిన అంజన విశేషము: చూ, రసాంజనము.
కర్పరికాతుత్థము, సం. వి. అ. న. —పై.—
కర్పాసము, సం. వి. అ. పుం. న. రూ-కార్పాసము*: చూ, ప్రత్తి.
కర్పాసి, సం. వి. ఈ స్త్రీ. రూ-కార్పాసి*. —పై.—
కర్పూర, అం: చూ, అంజనములు. (కర్పూరాంజనము.)
కర్పూరకము, సం. వి అ. పుం. 1. ఒట్టికసింద*: చూ, షడ్గ్రంథ; 2. అంకపీలి*: చూ, ప్రమానిపసుపు.
కర్పూరగంధి, సం. వి. ఈ. స్త్రీ. =కప్పురగంది: చూ, స్త్రీ 1-౧౩౭.
కర్పూరతృణము, సం వి. అ. న వాసనగడ్డి*: చూ, తృణము. 1
కర్పూరతైలము, సం. వి. అ. న. కప్పురపునూనె: చూ, స్నేహము. 2-౫.
కర్పూరనాళిక, సం. వి. అ. స్త్రీ. పక్వాన్నవిశేషము: చూ, పాదము. (1)-౧౬.
కర్పూరభోగి, సం. వి న్. న. = కప్పురబోగి.
కర్పూరమణి, సం. వి. ఇ. పుం. ఒకరకము పాషాణము: చూ, సౌవీరము.
కర్పూరము, సం. వి. అ. పుం. న. = చూ, కప్పురము; అం. 2: చూ, గంధములు.
కర్పూరవంగ, వా. వి సీమవంకాయ, రామములగ. (టొమేటో.)*: చూ, వంగ.
కర్పూరవేదిక, సం. వి. అ. స్త్రీ. కైలాసము: చూ, పర్వతము.
కర్పూరస్నేహము, సం. వి. అ. న. కప్పురపునూనె: చూ, స్నేహము. 2-౫.
కర్పూరాది, అం: చూ, చూర్ణములు.
కర్ఫరము, సం. వి. అ. పుం. అద్దము: చూ, ముకురము.
కర్బరము, సం. వి. అ. పుం. పెద్దపులి: చూ, శార్దూలము. 1.
కర్బరి, సం. వి. ఈ. స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1; 2. ఆడుపులి: చూ, శార్దూలము. 1-ం; (రూ-కర్బరి).
కర్బరుడు, సం. వి. అ పుం. రూ-కర్బురుడు. నైరృతి: చూ, మూలభేదు.
కర్బురాకారకము, సం. వి అ. పుం. విరిగి*: చూ, శ్లేష్మాతకము.
కర్బురారము, సం. వి. అ. పుం. కాంచనము*: చూ, దేవ కాంచనము.
కర్బుర, సం. వి. అ. స్త్రీ. కలిగొట్టు*: చూ, స్థాలి 2.
కర్బురటము, సం. వి. అ. పుం: చూ, కర్బురారకము*.
కర్బురఫలము, సం. వి. అ. పుం: చూ, సాకురుండము*.
కర్బురము, సం. వి అ. న. 1. జలము: చూ, నీరు. 1; 2. రూ-కర్బురము-కార్బురము, బంగారు: చూ, లోహము. 1; పుం. 3. దోషము: చూ, పాపము; 4. కప్పురము. చిత్రవర్ణము: చూ, వర్ణము. 6-ఒ; 5. కుందురుష్కమను గ్రంథ్యము: చూ, రాజార్హము. 1-౫; విణ. 6. చిత్రవర్ణముగలది: చూ, వర్ణము 6-ఒ-(ం.)
కర్బురశిలాజతువు, సం. వి ఉ. న: చూ, సిలాజిత్తు.
కర్బురసుహృత్తు, సం. వి. ద్. పుం. లత్తుక: చూ, లక్క.
కర్బురి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-కర్బరి.
కర్బురుడు, సం. వి. అ. పుం: చూ, రూ-కర్బరుడు. (రూ-కర్బూరుడు.)
కర్బూరకము, సం. వి. అ. న. అంకపీలి*: చూ, ప్రమానిపసుపు.
కర్బూరము, సం. వి అ. న. 1. రూ-కర్బురము. బంగారు: చూ, లోహము. 1; 2. అరిదళము: చూ, హరిదళము; పుం. 3. కటి. నల్లని అతివస*: చూ, విష: 4. ఒట్టికసింద*: షడ్గ్రంథ.
కర్బూరుడు, సం. వి. అ. పుం. చూ, రూ-కర్బురుడు.
కర్మ, సం. వి. న్. న. 1. చేయుట. దేనిని, వేనిని మొదలగు ఆకాంక్షలపైనవచ్చు సమాధానము: చూ, విధి; 2. =కమ్మ. జాతి: చూ, లేఖ. 3; అం, 3: క్రియార్థములయొక్క ఫలమున కాధారమైనది: చూ, కారకములు; 4. ఘనవాద్యములు ఆబంటిలోనొకటి: చూ, ఘనవాద్యములు.
కర్మంది, సం. వి. అ. పుం. యతి: చూ, ముని. 1.

కర్మకరి, సం. వి. ఈ. స్త్రీ. 1. వెలకుఁగొన్నదాని: పరిచారిక; చూ, స్త్రీ 1.౫౩; (చూ, స్త్రీ. 1.౨౬-(౧); 2. బింబి:*: చూ, దొండ; 3. చాగ*: చూ, ద్రవ.

కర్మకరుఁడు, సం. విణ. 1. పరిచారకుఁడు: చూ, సేవకుఁడు. 1; 2. జముఁడు: చూ, యముఁడు; 3. కూలివాఁడు: చూ, సంబళకాఁడు.

కర్మకారుఁడు, సం. వి. అ. పుం. 1 ఇనుముపని చేయువాఁడు. అయస్కారుఁడు, కర్మాకారుడు: (తె. ప):— కనుమరి, కమ్మతీఁడు, కమ్మర, కమ్మరవాఁడు, కమ్మరి, కమరీఁడు, కరుమల-రూ-కరుమలి, చూ, స్వర్ణకారుఁడు; విణ. 2 అమిజి కాఁడు: చూ, వెట్టివాఁడు.

కర్మకీలకుఁడు, సం. వి. అ. పుం. చాకలి: చూ, రజకుఁడు.

కర్మకుముఁడు, సం. విణ. పనియందునేర్పరి: చూ, పనివాఁడు.

కర్మజదేవతలు, అం: చూ, దేవతలు. 1.

కర్మజము, సం. వి. అ. పుం. 1. కర్మయుగము: చూ, కలియుగము; 2 వటము*: చూ, మట్టి; విణ. 3. క్రియాజన్యము.

కర్మఠుఁడు, సం. విణ. నెఱవేఱువాఁక నొకపని చేయువాఁడు: చూ, పనివాఁడు.

కర్మణిప్రయోగము, అం: చూ, ప్రయోగములు.

కర్మణిప్రవ్యతేప్రజ్ఞా, స్వస్థే కోవా నపండితః. న్యా. పనిపడినపుడు ప్రజ్ఞ బయలువడును. పనిలేనపుడు ప్రతివాఁడును ప్రజ్ఞావంతుఁడే.

కర్మణ్య, సం. వి. అ స్త్రీ. జీతము: చూ, వేతనము. 1.

కర్మణ్యభుజుఁడు, సం. విణ. జ్ఞ. కూలివాఁడు: చూ, సంబళకాఁడు.

కర్మణ్యము, సం. విణ. 1. కర్మయోగ్యమైనది; కర్మార్హము; 2. క్రియాపూర్వమైనది: చూ, కర్మార్హము.

కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన, న్యా. నీకుఁగర్మయందే యధికారముగానీ ఫలమందులేదు.

కర్మత్రయము, అం. 1. పుణ్యము, పాపము, పుణ్యపాప మిశ్రమము: చూ, త్రయము: 2. ఆగామి, సంచితము, ప్రారబ్ధము: చూ, త్రయము.

కర్మధారము, సం. వి. అ. పుం. పట్టిక: చూ, దాఁగలి. 1.

కర్మధారయసమాసము, పా. ఇందుగల రెండు పదములలో నొకటి విశేషణము, ఒకటి విశేష్యమునై యుండును. ఉదా:– నల్లఁగలువ, కృష్ణసర్పము, మయూరవ్యంసకము: చూ, సమాసము. 1; ఇందుకు సంబంధించిన సమాసములు:—

1. విశేషణపూర్వపద కర్మధారయము,
2. విశేష్యపూర్వపద కర్మధారయము,
3. విశేషణోభయపద కర్మధారయము,
4. ఉపమానోత్తరపద కర్మధారయము,
5. ఉపమానపూర్వపద కర్మధారయము,
6. సంభావనాపూర్వపద కర్మధారయము,
7. అవధారణపూర్వపద కర్మధారయము.

కర్మఫలము, సం. వి. అ. న. 1. కర్మవిపాకము; 2. కర్మరంగఫలము.

కర్మభువి, సం. వి. ఊ. స్త్రీ. నల్లనేల: చూ, భూమి. 1.

కర్మభూమి, సం. వి. ఇ. స్త్రీ: చూ, ఆర్యావర్తము (చూ, భూమి. 1.౩౦.)

కర్మము, సం. వి. న్. న. 1 ఆఱుసంజ్ఞగలది: చూ, షట్కము, 2. కార్యము, పని: చూ, ప్రయోజనము 1.

కర్మములు, అం. 1. ఇవి. 16.—గర్భాధానము, పుంసవనము, సీమంతము, జాతకర్మము, నామకరణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, ప్రాజాపత్యము, సౌమ్యము, ఆగ్నేయము, వైశ్వదేవము, గోదానము, సమావర్తనము, వివాహము, అంత్యకర్మము. (16); 2. తర్కశాస్త్రమునందలి పంచవిధ కర్మములు.— అవక్షేపణము, ఆకుంచనము, ప్రసారణము, గమనము, ఉత్క్షేపణము; 3. షట్కర్మములు—యజనము, యాజనము, అధ్యయనము, అధ్యాపనము, దానము, ప్రతిగ్రహము. (6): 4 కర్మములు.— కాయిక కర్మ, వాచికకర్మ, మానసికకర్మ. (3.)

కర్మమూలము, సం. వి. అ. న. దర్భ*: చూ, తృణము. 1.

కర్మమోటి, సం. వి. ఈ. స్త్రీ. చూ, పరిచారిక.

కర్మయుగము, సం. వి. అ. న: చూ, కలియుగము.

కర్మయోగము, అం: చూ, యోగములు.

కర్మరంగము, సం. వి. అ. పుం. స్త్రీ. ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

కర్మరహితుఁడు, సం. విణ: చూ, పనిలేనివాఁడు.

కర్మరి, సం. వి. ఈ. స్త్రీ. తుకాషీరి*: చూ, వంశరోచన.

కర్మలు, అం: చూ, కర్మములు.

కర్మవజ్రుఁడు, సం. వి. అ. పుం. అడుసుపుట్టువు: చూ, శూద్రుఁడు.

కర్మశీలుఁడు, సం. విణ. ఫలముకలిగినను లేకున్నను కార్యమునుజేయు స్వభావము కలవాఁడు; కార్మఁడు.

కర్మశూకుఁడు, సం. విణ: చూ, కర్మక్షముఁడు.

కర్మసంచయపురి, అం. పురులలోనిమిడింటిలో నొకటి: చూ, పురులు.

కర్మసచివుఁడు, సం. వి. అ. పుం. రాచకార్యముకంటె తక్కిన ప్రయోజనములయందు జాగరూకుఁడై యుండువాఁడు.

కర్మసన్న్యాసికుఁడు, సం. వి అ. పుం. యతి: చూ, ముని. 1.

కర్మసమర్థుఁడు, సం. విణ. పనియందు సమర్థుఁడు: చూ, సమర్థుఁడు.

కర్మసాక్షి, సం. వి. న్ పుం. చెయ్యలసాకిరి: చూ, సూర్యుఁడు.

కర్మహీనుఁడగు విప్రుఁడు, అం. నిరర్థములు ఏడింటిలో నొకటి: చూ, నిరర్థకములు.

కర్మాగారము, వా. పరిశ్రమాలయము.

కర్మారము, సం. వి. అ. న. వెదురు*: చూ, వేణువు.

కర్మారవి, అం: చూ, స్వరము. 2-౧౧.

కర్మారుఁడు, సం. వి. అ. పుం. = కమ్మరి: చూ, కర్మకారుఁడు.

కర్మార్హము, సం. విణ: చూ, కర్మణ్యము.

కర్మార్హుఁడు, సం. వి. అ. పుం. మనుజుఁడు: చూ, మనుష్యుఁడు.

కర్మాలయము, వా. కర్మాగారము.

కర్మి, సం. వి. న్. పుం. 1. నాగరంగము*. నారింజ: చూ, శర్కరాంకము. 1-౧౧; 2. మనుజుఁడు: చూ, మనుష్యుఁడు; 3. అంతరంగము: చూ, హృదయము. 2;

4 ఒడలు: చూ, శరీరము: 5 కొలువుకాఁడు: చూ, సేవకుఁడు. 1.

కర్మణి, సం. వి. ఈ స్త్రీ: చూ, పూర్వమీమాంస.

కర్మిష్ఠుఁడు, సం. విణ. కర్మయందు అధికనిష్ఠగలవాఁడు.

కర్మువు, సం. వి. ఉ. న. పని: చూ, ప్రయోజనము. 1.

కర్మేంద్రియపంచకము, అం. వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థ. (5): చూ, ఇంద్రియములు.

కర్మేంద్రియపురి, అం: చూ, పురులు.

కర్మేంద్రియములు, అం: చూ, వికారములు.

కర్వటము, సం. వి. అ. న. 1. కోఁచేకను అగడ్తచేతను దుర్గమమైన ప్రధాననగరము: చూ, దేశము; 2. రెండు వందల గ్రామములమధ్యనుండు మనోజ్ఞమైన గ్రామము. 804 గ్రామములలో ముఖ్యగ్రామమని కొందఱు. 400 గ్రామములలో సుందరమగు గ్రామమని కొందఱు (త్రికాండశేషము.) (రూ-ఖర్వటము.): చూ, దేశము.

కర్వకు, సం. వి. అ. పుం. ఎలుక: చూ, మూషికము.

కర్వరము, సం. వి. అ. పుం. పెద్దపులి: చూ, శార్దూలము.

కర్వరి, సం. వి. ఈ. స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1; 2. ఇంగువవ్రేసిన*: చూ, హింగువు. 1.

కర్వరుఁడు, సం. వి. అ. పుం. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

కర్వలి, దే. వి. గాలి: చూ, వాయువు. (రూ-కరువలి.)

కర్శము, సం. వి. అ. పుం. ఒల్లకనీఁడ*: చూ, షష్టిగ్రంథ.

కర్షకుఁడు, సం. విణ. 1. ఈడ్చువాఁడు: చూ, తిగుచువాఁడు; 2. దున్నుకొని బ్రతుకువాఁడు: చూ, వ్యవసాయి.

కర్షచక్రము, సం. వి. అ. పుం. కత్తులసాన: చూ, సాన. 2.

కర్షణము, సం. వి. అ. న. 1. ఈడ్చుట: చూ, లాగు. 3; 2 = కరిసెనము. దున్నుట: చూ, వ్యవసాయము. 2: 3 ఒఱపిడి: చూ, పీడనము.

కర్షణి, సం. వి. ఇ స్త్రీ. 1. కులట: చూ, అంకులాఁడి; ఈ. స్త్రీ 2. చిఱుపాల*: చూ, మనుపాల.

కర్షఫల, సం. వి. అ. స్త్రీ. ఉసిరిక*: చూ, శ్రీఫల. 1.

కర్షఫలము, సం. వి. అ. పుం. తాఁడె*: చూ, విభీతకము.

కర్షము, సం. వి. అ. పుం. న. 1. = కరిసె, అరపలము, పదునాఱుమాషముల యెత్తు: చూ, వలము. 1; (ముప్పావు తులమెత్తు అని పురుషోత్తమవీయము.); పుం. 2. ఒరయిక: చూ, పీడనము.

కర్షాపణము, సం వి. అ. పుం. పదునాఱుమాషములయెత్తు వెండినాణెము. ఎనిమిది చిన్నములయెత్తు వెండినాణెము. (రూ-కార్షాపణము-కార్షాపణ:ము-కార్షికము.)

కర్షిణి, సం. వి. ఈ. స్త్రీ. చిఱుపాల*: చూ, మనుపాల.

కర్షువు, సం. వి. ఊ. స్త్రీ. 1. కాలువ: చూ, నది; 2. యజ్ఞార్థమైనదుక్కు: చూ, వ్యవసాయము. 2; 3. వార్తాకము*: చూ, వంగ; 4. ఏఱు: చూ, నద; ఉ. పుం. 5. పిడకనిప్పు: చూ, నిప్పు.

కర్సనము, వై. వి. 1. = కర్షణము. రూ-కరిసెనము. భార. సౌ. 1, ఆ. 31. చూ, వ్యవసాయము. 2; 2. = ఘర్షణము. రూ-కరిసెనము: చూ, పీడనము.

కర్హి, సం. అవ్య. ఎప్పుడు: చూ, ఎన్నఁడు. 3.

కఱి, వై. వి. 1. = కాల:. నలుష; హరి. పూ. 8, ఆ. 156: చూ, వర్ణము. 6.ఉ; (రూ-కఱియ-కఱీ-కఱీయ-కఱ్ఱు-కఱ్ఱీ-కారియ-కారు-కాఱీయ.) (పుగు-క) 2. మరక; హరి. పూ 5, ఆ: చూ, మఱక (రూ-కఱ్ఱు-గఱ్ఱు.)

కఱకుచ్చీఱ, ద్వ. వి. చిత్రవర్ణపుకోక: చూ, వస్త్రము. 1-ఉం.

కఱకంటుఁడు, వై. వి. = గరళకంఠుఁడు: చూ, శివుఁడు. (రూ-కఱకంఠుఁడు.)

కఱకంఠుఁడు, వై. గ్రా. వి.—వై.—

కఱకంపతలమానికము, ద్వ. గ్రా. వి. చంద్రసూసు: చూ, చంద్రుఁడు.

కఱకంఠతలయేఱు, ద్వ. గ్రా. వి.—వై.—

కఱకరి, వై. విణ. (కఱకు + అరి) 1. = కర్కర, కఠినుఁడు: చూ, వ్యాఘుఁడు. 2; 2. నేర్పరి. స్వా. 4. ఆ. 7: చూ, సమర్థుఁడు.

కఱకఱ, దే. వి. కండుట ప్రొద్దుపోడుచుట ఒరయుట తఱుపట నమఱుట లోనగువానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

కఱకటి, దే. వి. 1. బలాత్కారము: చూ, బలవంతము; 2. బాధ; ఆము. 5, ఆ. 61: చూ, దుఃఖము.

కఱకు, వై. వి. 1. = కర్కరమ్. గట్టి; హరి ఉ. 7, ఆ. 183: చూ, బెడిదము; 2. కక్కు. రూ-కఱుకు: చూ, గఱుకు; వై. విణ. 3. = కర్కర. గట్టి. "కఱకునేల.": చూ, బెడిదము; 4. రూ-కఱుకు. పరుసదనము. "కఱకుమాట" మొ: పరుషము 1.

కఱకుఁదనము, వై. వి. = కర్కరమ్. గట్టి: చూ, బెడిదము.

కఱకుగిఱి, వై. అ. క్రి. = కర్కర. గట్టిపఱు. కవిక. 5, ఆ. 110: చూ, బిరుసగు.

కఱకుపటమ్ము, ద్వ. వి. రూ-కఱుకుటమ్ము. వాఁడిగలబాణము: చూ, బాణము. 1-ఎఱ.

కఱకుట్లు, దే. వి. బ. తూల్యము: చూ, ముక్తము. 2-గఱ. (రూ-కఱుకట్లు-కఱ్ఱికుట్లు-కఱ్ఱిపుట్లు.)

కఱకుదుమ్ము, ద్వ. వి. ఇసుక. స్వా. 5, ఆ. 38: చూ, సికత. 4.

కఱకులు, వై. వి. బ. పరుషవచసము: చూ, పరుషము. 2.

కఱచు, దే. స. క్రి. 1. అలవాటుచేయు: చూ, వాడుకపడు; 2. కాటుచేయు. భార. ఆది. 3, ఆ 203: చూ, మాకొను.

కఱమట, దే. వి. పంటితోకొఱికి గాయపఱచుట, చూ, కాటు.

కఱవటి, దే. విణ. 1. దబ్బఱికాఁడు. భార. ఆది. 4, ఆ. 72; హరి. 9. పూ. ఆ. 224: చూ, వంచకుఁడు; 2. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 3. అజ్ఞాని: చూ, మూర్ఖుఁడు.

కఱత, వై. వి. 1. = కృత, చేష్ట: చూ, పని. 2; 2. చెడుపని; లక్ష్మీ 4, ఆ. 135: చూ, దుశ్చేష్ట.

కఱతలాఁడు, వై. విణ. = కృత. (కఱతలు + ఆఁడు) చెడువ్యాపారముగలవాఁడు; హరి. పూ. 5, ఆ. 215: చూ, వ్యాధుఁడు. 2.

కఱద, వై. వి. = 1 బుద్ధి: చూ, బుద్ధి; 2. మాట: చూ, వ్యాఖ్యాతము. 2.

కఅదు, దే. వి. మోసము: చూ, వంచన.
కఅమూవము, వై. వి కాలధూపః. ధుంధుమారము. భీ 2, ఆ. 45: చూ, పొగ.
కఅమూనె, ద్వ. వి. (కట్టి + మూనె) క్రూనితైలము: చూ, తైలము.
కఅపు, దే. వి. 1. చెడుబోధ. భార. భీష్మ. 1, ఆ 30: చూ, బోధనము; స. క్రి. 2. ఎటిగించు: చూ, బోధించు.
కఅపుట, దే. వి. తెలియఁజేయుట: చూ, బోధనము.
కఅీయ, దే. వి. నలుపు: చూ, వర్ణము. 6.
కఅవ, దే. వి. ఒకానొక మూలిక*: చూ, వృక్షము.
కఅవాఁడు, దే. వి. 1. ఎండినచేప: రూ-కరవాడు; 2. నిగ బంతి: చూ, భూషణము. 2.
కఅవు, దే. వి. 1. కాటకము; భార. శాంతి. 4, ఆ. 73; రామా. 5, ఆ. 148: చూ, దుర్భిక్షము; (ప్రకృతి: = ఖర్వ. పురుషోత్తమకవీయము.) 2 పూరింపక్లు కప్పునపుడు యేర్పఅచు కొనిన మితి; అచ్చ. బాల, కాం. 21.
కటి, వై. వి. 1. = కాలఃి. నలుపు: చూ, వర్ణము. 6-ఉ; 2. పురుయోని: చూ. భగము. 12; 3. ఇంద్రుఁడు: చూ, వేలుపుజేఁడు; విఱ. 4. నల్లనిది: చూ, వర్ణము. 6-ఉ-(ం).
కటిచిలుకు, ద్వ. వి. ఉండసురియ అను బాణము: చూ, బాణము. 1-ంఱ-(ం).
కటిచేడియ, ద్వ. వి. గౌరి: చూ, పార్వతి. 1.
కటినేల, ద్వ. వి. ముప్పదిరెండు కుంటల పొలము: చూ, భూమి. 1-ఒ.
కటిపక్కము, వై. వి. = కాలపక్షి. నెలయందలి రెండవ సమ భాగము: చూ, బహుళపక్షము.
కటిమొన, ద్వ. వి. కట్టియొక్క మొన: చూ, మొన.
కటిమొల, ద్వ. వి. అడ్డుకుతగిలించు నాగవాసము: చూ, నాగవాసము.
కటీయ, వై. వి. = కాల. నల్లనిది. పాండు. 5, ఆ. 268: చూ, వర్ణము. 6-ఉ; (6-ఉ-(ం).
కటియావు, ద్వ. వి. నల్లని ఆవు: చూ, ధేనువు.
కటివేము, ద్వ. వి. కాలశాకము, కరివేఁపాకు*: చూ, బల. (రూ-కరివేప.)
కటివేఱపు, ద్వ. వి. కృష్ణుఁడు, నల్లనయ్య: చూ, విష్ణువు. 1. (రూ-కటివేల్పు.)
కటివేల్పుడాకన్ను, ద్వ. వి. విష్ణువునకు వామనేత్రము, చందురుఁడు: చూ, చంద్రుఁడు.
కటివేల్పురిక్క, ద్వ. వి. శ్రవణము, తూపురిక్క, తూపురూపురిక్క: చూ, వక్షత్రము. 1.
కటివేల్పునిల్లాలు, ద్వ. వి. లచ్చి: చూ, లక్ష్మి. 1.
కటివేల్పుదాయి, ద్వ వి. కప్పుదాయి, వీలము: చూ, రత్నము. 1.
కఅకు, దే. వి. 1. తీక్ష్ణము: చూ, తీంద్రము; 2: చూ, రూ-కరుకు; 3. రూ-కఅకు: చూ, వరుషము; 4. దాయి లోసగువానికిఁ గలుగఁజేసెడు కఅకు: చూ, గఅకు; 5. వీరము: చూ, శౌర్యము; స. క్రి. 6. ఒరయు; స్వా. 4, ఆ. 58: చూ. రుద్దు. 1.
కఅకుటమ్మ, ద్వ. వి: చూ, రూ-కఅకుటమ్మ.
కఅకుకట్లు, దే. వి. బ: చూ, రూ, రూ-ఇఅకుట్లు. చంద్రా. 6, ఆ. 100.
కఅకుక్క, దే. వి. నఅకుటయందగు ధ్వన్యనుకరణము; ఉ రా. 7, ఆ. 211: చూ, హూహూ.
కఅకోల, దే. వి: చూ, రూ-ఇఅగోల. (వా.)
కఅగోల, దే. వి. (కట్టి + గోల) 1. వాఁతవేసెడు ఇనుప కమ్మి: చూ, చూపుఁగొడుపు; 2. నాఁగటిముంకొన నమర్చెడు ఇనుపకమ్మి; కఅకోల, కట్టి, కాఅ, నక్క; (సం. ప.):—కుశి, కూటము, కృషకము-రూ-కృషికము.
కఅను, వై. వి. = కృతి, నేర్పు; ఉ. రా. 2, ఆ 60; హరి. ఉ 10, ఆ. 251; ప్రభా. 3, ఆ. 52: చూ, సామర్థ్యము. 1.
కఅనులాఁడు, వై. విణ (కఅనులు + ఆఁడు) ఉపాయశాలి, నేర్పరి. హరి. ఉ. 7, ఆ 36; చూ, సమర్థుఁడు.
కట్టి, వై. వి. 1. = కాల. రూ-కఅ. నలుపు; హరి. పూ. 5, ఆ. 255; చూ, వర్ణము. 6-ఉ; 2. మరక: చూ, మఱఁ; 3. కాష్ఠము, కొయ్య; చూ, వంటచెఱకు.
కట్టికుట్లు, దే. వి. బ: చూ, రూ-కిఱికుట్లు.
కట్టిగుద్దలి, వై. వి. కాష్ఠగుద్దాలము: చూ, ముద్గరము.
కట్టిచేఁద, ద్వ. వి. అంటువాహిని: చూ, పాత్రము. 6. భాక్తేక. 4-ం.
కట్టినూనె, ద్వ. వి. దారుతైలము: చూ, స్నేహము 2-ఉ.
కట్టిపెండలము, ద్వ. వి. ఒకరకము దుంప*: చూ, పెండలము.
కట్టిమడ, ద్వ వి. పెల్లగింప నుపయుక్తమైన పనిముట్టు; పంచ. వా. 1, ఆ. 248: చూ, కత్తవ. 2.
కట్టి, వై. వి. 1. = కాల. నలుపు: చూ, వర్ణము. 6-ఉ; 2. అర్జునుఁడు: చూ, విజయుఁడు. 1; విఱ. 3. కాఁడు. హరి. పూ. 9 ఆ. 255: చూ, నల్లనివాఁడు.
కట్టినెచ్చెలి, ద్వ. వి. వెమ్మాఁడు: చూ, విష్ణువు. 1.
కట్టినేస్తి, ద్వ. వి. —వై.—
కట్టు, దే. వి. 1. నాఁగటిదుంపయం దమర్చెడి యినుపపాశము: చూ, కఅగోల. 2; 2. డాగు: చూ, మఅక.
కట్టుకుట్లు, దే. వి. బ: చూ, కఅకుట్లు. రుక్మా. 3, ఆ. 226.
కట్టుగుద్దలి, ద్వ. వి. తొళ్ళిక, త్రవ్వుట కుపయుక్తమైన పాఅ వంటి పనిముట్టు; కళా. 4, ఆ. 78: చూ, తొల్లిక.
కల, సం. వి. ఆ. స్త్రీ. విణ: చూ, రూ-కళ; దే. వి. (1) అర సావు: చూ, మూర్ఛ; 2. అదర్శనము: చూ, స్వప్నము. 1.
కలంక, వై. వి. 1.=కలం: మ్. గుఱుతు: చూ, లక్షణము. 1; కలుషము. దోషము: చూ, పాపము; 3. ఒకానొకదేశము: చూ, దేశము; విఱ. 4. కలఁగినది. (రూ-కలంకు-కళకు-కలచ.): చూ, వ్యాకులము.
కలంకనీరు, ద్వ. వి. కలుషోదకము: చూ, సలిలము. 1-ంం.
కలంకము, సం. వి. ఆ. పుం. 1. = కలంక. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. ఇనుపచిప్పము: చూ, మండూరము; 3. రూ-కళంకము. దూఱు: చూ, నింద. 1; 4. కాలాయసముయొక్క మలము. రూ-కళంకము.
కలంకష, సం. వి. ఆ. స్త్రీ. కరతాళి: చూ, స్వరము. 2-ళఉ-(ంళ.)
కలంకషము, సం. వి. ఆ. పుం. సింగము: చూ, సింహము.

కలంకారి, దే. వి. వ్రాఁతపనిబట్టి: చూ, వస్త్రము. 1-౭౦.
కలంకి, సం. విణ. నిందతోఁగూడినది: చూ, నిందాస్పదము.
కలంకు, దే. వి. 1. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. అప వాదము: చూ, నింద. 1; 3. కలంక, దోషము: చూ, పాపము. (ప్రకృతి.—కలంక. పురుషోత్తమకవీయము.)
కలంకురము, సం. వి. అ. పుం. అంబసాంభ్రమము: చూ, నీటిసుడి.
కలంజము, సం. వి. అ. పుం. = గంజాయి*: చూ, త్రిశూలిని
కలంత, వై. వి. = గళంతిక: చూ, పాత్రము. 6.
కలంతాజా, వా. వి. క్రిందఁగనఁబఱచు అదనపు సంగతి. (ఫుట్‌నోట్) (వాడుక.)
కలందరము, సం. వి. అ. పుం. వర్ణసంకరజాతి విశేషము.
కలందాను, వా. వి. వ్రాఁతకలములుంచు పెట్టె.
కలందిక, సం. వి. ఆ. స్త్రీ. సర్వవిద్య.
కలందువు, సం. వి ఉ. పుం. ఒకరకముకూరారు: చూ, గోళి, ఘోలి.
కలంబకుఁడు, సం. విణ. చెవుడుగలవాఁడు: చూ, మూఁగ వాఁడు. 3.
కలంబము, సం. వి. అ. పుం. 1: చూ, కూరనార; 2. అమ్మ. రూ-కళంబము: చూ, బాణము. 1; 3. కడిమి*: చూ, నీపము.
కలంబి, సం. వి. ఈ. స్త్రీ తీఁగబచ్చలి*: చూ, బచ్చలి.
కలంబిక, సం. వి. ఆ. స్త్రీ. తీఁగబచ్చలికూర: కలఁబువు.
కలంబుటము, సం. వి. అ. న. అప్పుడు తఱచితీసినవెన్న, ఆవెన్నకాఁచిన నెయ్యి: చూ, మంథజము.
కలంబువు, సం. వి. ఉ. పుం: చూ, కలంబిక.
కలఁక, దే. వి 1. దోసము: చూ, పాపము; 2. కంటికలఁక: చూ, హర్షణము. 3-ళ. (రూ-కలఁగుఁడు-కలఁగుండు.) (ప్రకృతి. కలుష. పురుషోత్తమకవీయము.)
కలఁఁఁ

కలంతిక, సం. వి. ఆ. స్త్రీ భుజశిరస్సుక్రింద నాలుగు అంగుల ములవరకుగల ప్రదేశము.

కలతూలిక, సం. వి. ఆ. స్త్రీ. 1. సంభోగము తక్కు తక్కిన విషయములయందు ఇచ్ఛగల స్త్రీ: చూ, స్త్రీ; 2. కులట: అంకులాడి: చూ, స్త్రీ. 1-ఆఁ.

కలతెఱఁగు, దే వి. విజము: చూ, సత్యము. 1.

కలత్రము, సం. వి. అ. న. 1. రూ-కళత్రము. పెండ్లాము: చూ, భార్య: 2: వితంబము, తొడలమీఁద నడుమక్రింది భాగము: చూ, పిఱ్ఱ.

కలధూతము, సం. వి. అ. న. వెండిబంగారము లోనగువాని వాఱెము: చూ, నాఱెము.

కలధౌతము, సం. వి. అ. వ. 1. —పై.—: 2. బంగారు: చూ, లోహము. 1; 3. వెండి: చూ, లోహము. 1; 4 అవ్యక్త మధురధ్వని: చూ, స్వరము. 2-ళఁ.(౧౫).

కలధ్వని, సం. వి ఇ. పుం. 1. అవ్యక్తమధురధ్వని: చూ, స్వరము. 2-ళఁ (౧౫): 2 కోయిల: చూ, పికము; 3. 3. నెమలి: చూ, మయూరము; 4. పారావతము: చూ, పావురము.

కలన, సం. వి. అ స్త్రీ. 1. తెలియుట: చూ. వ్యక్తము. 2; 2. పొందుట: చూ. ప్రాప్తము, 1: దే. వి. (1) జగడము: చూ, యుద్ధము. (రూ-కలను-కలఁకు-కయ్యము) ప్రకృతి-కలహ. పురుషోత్తమ కవీయము.)

కలనఁజాపకులతెన్న, దే. వి: చూ. సూర్యుఁడు.

కలనతపసి వై వి.=కలితాపసి. నారదుఁడు: చూ, ముని. 1. పురు.

కలనతపసితల్లి. ద్వ. వి, నలువరాశి: చూ. పరస్వతి.

కలనము, సం. వి. అ. పుం. 1. పేతసము: చూ, ప్రబ్బలి: న. 2 గుఱుతు: చూ, లక్షణము. 1; 3. దోషము: చూ, పాపము.

కలమ, వై. వి 1.=ఖలమ్. తానము. భార: శాంతి. 3, ఆ. 61: చూ, స్థానము. 1. 2.=కలిః. జగడము; రామా. 8. ఆ. 54: చూ, యుద్ధము: (యుద్ధభూమి యని కొందరు) 3 = ఖలః కళ్ళము; ఓజ్ఞా. ఆ. కాం 104: చూ, ఖలము.4.

కలప. దే. వి. 1. నాఁగటిదుంప: చూ, నాఁగలి; 2. ఇల్లుకట్టుటకుపయోగించెడు దూలములు వాసముది లోవగునవి; భార. ఆశ్వ. 1, ఆ. 56; 3. కట్టలగుట్ట. "కలప అడితీ."

కలపట్టియ, వై. వి.=కలమ, కట్టపుల్లలోఁజేసిన కలము: చూ, లేఖిని, (రూ-కలపకట్టె.)

కలపడము, దే. వి. 1. ఒకసంఖ్యతో మరియొక సంఖ్య కలుపుట, కూటము: చూ, సంకలనము; 2. యుక్తవయస్సు వచ్చినపిల్లను భర్తతోఁకలుపుట: చూ, గర్భాధానము.

కలపతాల్పి, దే. వి. 1. నాఁగటిజోడు: చూ, బలరాముఁడు; 2. నాలవకులమువాఁడు: చూ, శూద్రుఁడు.

కలపనగంప, దే. విణ. కట్టకోరు; హరి. పూ. 5, ఆ. 92: చూ, పేచీకోరు.

కలపనఁబిండి, దే. వి. (కలపడము+పిండి) కలఁత; ఉ. హరి. 5, ఆ. 59; చూ, సంతాపము.

కలపము, దే. వి. 1. కలయఁజేయుట. య. 4, ఆ. 95; 2. పరిమళద్రవ్యములు చేర్చి కలిపిన చందనము. భార. విరా. 1, ఆ. 107: చూ, మిశ్రమము.

కలపు, దే. వి. 1. రూ.కలుపు. మిశ్రదధి; చూ, పెరుఁగు. 1, 2. కలియుట. మార్క. 5, ఆ. 72; స. క్రి. 3. కలియఁజేయు. రాఘు. 2, ఆ. 99.

కలబంగ, దే. వి. గృహకన్య*. చూ-కలుబంద*.

కలభకర్ణిక, పం. వి. ఆ. స్త్రీ: చూ, ఉష్ట్రికర్ణి*.

కలభము, సం. వి. ఆ. పుం. 1. రూ-కళభము. ఏనుగుఁగున్న: చూ, హస్తి: 1-(౬౯.); 2. రూ-కళభము, ముప్పదియేండ్ల ఏనుఁగు: చూ. హస్తి 1-(౭౧.); 3 ఒకానొకచేప: చూ, మత్స్యము. 1-౨౩; 4. ఎలుకజీడి*: చూ, భల్లాతకి.

కలభవల్లభము. సం. వి. అ. పుం. గొఱగు*: చూ, పీలు.

కలమి, సం. వి. ఈ స్త్రీ ఆమోదము: చూ, వ్యడంబికము.

కలమము, సం. వి. అ. పుం. 1. కలము: చూ. లేఖి ; 2. వరిపైరు: చూ, పప్యము: 3. అత్తుక: చూ, లక్క; 4. ఎఱ్ఱబుడమలు: చూ, ధాన్యము; 5. నల్లగుఱ్ఱము: చూ, హయము: 1-౧౫; 6. మొలక: చూ, మొక్క. 1: 7. ఇరువదిపేండ్ల ఏనుఁగు: చూ, హస్తి: 1-(౭౧): 8. చారము *: చూ, ప్రవ; 9. వరిపొట్ట: చూ, పొట్ట. 2.

కలమోత్తమము. సం. వి. అ. పుం. శాలిధాన్యము: చూ. ధాన్యము.

కలమరి. దే. విణ. (కలము+అరి) ఓడ యెక్కిపోవువాఁడు. భార. శాం. 5, ఆ. 588.

కలము, సం. వి. అ. న. 1. రేతము: చూ, రేతస్సు. 1: 2. కోలి*: చూ, గృధ్రపక్షి: పుం. 3. పిన్నవరగోఁగు*: చూ. పీలుపు: 1. అజీర్ణము: చూ, రోగము. 1; విణ. 5. అవ్యక్త మధురాక్షరధ్వని: చూ, స్వరము. 2-ళఁ-(౧౫): దే. వి. (1) కలుషగంధము: చూ, వాసన: 1-ళ; (2) ఓడ: కాశీ. 3. ఆ. 128; చూ. పూడము; (3) పండ్రెండు తూముల కొలఁదిగల పరిమాణవిశేషము. పర. 8. ఆ. 166; వై. వి. (4)=కలమ. లేఖని: చూ. లేఖిని.

కలముఁడు, సం. వి. అ. పుం. దొంగ: చూ. క్రుచ్చు. 1.

కలయ, దే. క్రి. అంతట. భార. ఉద్యో. 2, ఆ. 115: చూ, విమ్మట. (రూ-కలయఁగ.)

కలయంపి, దే. వి. దుమ్మడఁగుటకై కస్తూరి చందనము లోనుగాఁగల సుగంధవస్తువులగలపి చల్లెడు వీరు: పెన్నీళ్లు. (రూ-కలపడము కలాపి.) (పెన్నీళ్ళు అమనవి అపరిశుద్ధ వస్తువులను శుద్ధిచేయుటయందు వాడెదరు): చూ. పలిలము. 1-౩౩.

కలియఁగ, దే. క్రి: చూ, కలయ.

కలయఁబడు, ద్వ. అ. క్రి. (కలయ+పడు) కలయు. జై. 3, ఆ. 62. (స్వార్థమునపడు). చూ. ప్రాపించు.

కలయిక, దే. వి, సంగమము: చూ, సంయోగము. (రూ-కలియిక - కలువ.

కలయు, దే. స. క్రి. 1. కామించు: చూ, వలచు; 2. కూడు. హ, న. 2, ఆ. 54: చూ, ప్రాపించు; అ. క్రి. 3 అనఁగి పెనఁగు: చూ, మేళగించు. 1.

కలయుమొలుకువ, ద్వ. వి: చూ, మల్లికాష్టము.

కలరపము, సం. వి. అ. పుం. కపోతము: చూ, పావురము.

కలరా, వా. వి విషూచి, వమనవిరేచనవ్యాధి: చూ, విషూచిక.

కిలగు, దే. వి. 1. కలిగినవారు. ఆం. 2. రంగు.

కిలరూపు, ద్వ. వి. యాథార్థ్యము: చూ, సత్యము. 1.

కలలడము, సం. వి. అ. పుం: చూ, సజ్జరసము.

కిలజోద్భవము, సం. వి. అ. పుం. సీసము*: చూ, సీసము. 3-ఁ.

కలలము, సం. వి. అ. పుం, న 1 = కరుపు. రూ-కలిలము. గర్భపిండము: చూ, భ్రూణము. 1, 2. టంగాయుపు: చూ, మావి 2.

కవ, దే. వి. 1. రూ-కలువ.కల్వ*: చూ, సహస్రపత్రము. 1-ఁఎ; 1; 2. కలయుట: చూ, సంయోగము; 3. కలసిన యిసుకయు సున్నమును; 4. కలుషములగు జలామిలు; విణ. 5. కలసినది: చూ, మిశ్రము. (ప్రకృతి-కలుష. పురుషోత్తమకవీయము.)

కలవటకము, దే వి. (కలపు + వటకము.) నూవుపొడిలోనిగువానితోఁ గలపినవంటకము. చిత్రాన్నము: చూ, సాదము. (1)-ంఱ.

కలవడము, దే. వి: చూ, కలయంపి.

కవపడు, ద్వ. అ. క్రి. (కలపు + ఎడు) కలయు. రుక్మాం. 3. ఆ. 64: చూ, ప్రాపించు. (రూ-కలయఁబడు-కిలయు-కలియు-కలుగు-కల్గు-కలపు.)(పురు-క.)

కవరపడు, ద్వ. అ. క్రి. (కలవరము + పడు) కలఁతపడు: చూ, సంక్షోభించు.

కలవఁబోవు, దే. అ. క్రి. (కలవరము + పోవు)—పై.—

కలవరము, దే. వి. 1. కలఁత: చూ, సంతాపము: 2. చింత: చూ, పశ్చాత్తాపము; 3. కలవరింత: చూ, స్వప్నము. 1. (రూ-కలవరింత-కలవరింపు-కలవలము-కలువరింత - కలువరింపు-కళవళము-పలవరింత.) (పురు-క.)

కలవరించు, దే. అ. క్రి. మైమఱచి మాటాడు అచ్చ. ఆర. కాం. 96.

కలరింత, దే. వి. రూ-కలువరింత. కళా. 5, ఆ. 53: చూ, స్వప్నము. 1. (రూ-పలవరింత.)

కలవరింపు, దే. వి. —పై.— (రూ-కలువరింపు.)

కలవలము, దే. వి. —పై.—(రూ-కలవరము.)

కలవాఁడు, దే. విణ. 1. అప్తుఁడు. భార. ఉద్యో. 2, ఆ. 164: చూ, స్నేహితుఁడు. 1; 2. ధనవంతుఁడు. నైష. 4, ఆ. 68; చూ, సంపన్నుఁడు; 3. శక్తుఁడు. భార. ఉద్యో. 3. ఆ 201: చూ, లావరి.

కలవాలము, సం. వి. అ. పుం. = కరవాలము, కత్తి: చూ, రిష్టి. 2.

కలవిండ్లు, సం. వి. అ. పుం. 1. ఊరఁబిచ్చుక: చూ, పిచ్చుక; 2. కూఁకటిమూఁగ: చూ, భృంగరాజము. 3.

కలశము, సం. వి. అ. పుం, న. ఈ. స్త్రీ. 1. ఘటనము, కుంభ: చూ, భాండము. 3; (రూ-కలసము-కలశి = నీళ్ళ కడవ) 2. అభినయహస్త విశేషము: చూ, వ్యంజకము. 1; అం. 3. చూ, సంయుతహస్తములు.

కలశరేఖ, అం లక్షణాంగములలోనొకటి: చూ, లక్షణాంగము ఐ.

కలశాబ్ధి, సం. వి ఇ. పుం. పాల్కడలి: చూ, సముద్రము.

కలశాబిజి, సం. వి. ఆ. స్త్రీ పాలమున్నీటి కూఁతురు: చూ, లక్ష్మి. 1.

కలశి, సం. వి ఇ ఈ. స్త్రీ. 1. కోలపొన్న*: చూ, పృశ్నిపర్ణి; 2. కుండ: చూ, భాండము. 3; పెరుగుజిలికెపు కుండ: చూ, భాండము. 3-ఁ; 4. నీళ్ళకుండ: చూ, భాండము. 3-ంఎ; 5 నక్షత్రపు పొన్న*: సృగాలవిన్న.

కలశీక్షేతని, సం. వి. ఈ. స్త్రీ. కోలపొన్న*: చూ, పృశ్నిపర్ణి.

కలశోదధి, సం. వి. ఇ పుం. పాలసముద్రము: చూ, సముద్రము.

కలసము, సం. వి అ. పుం. కుండ: చూ, భాండము. 3. పెరుగుజిలికెపు కుండ.

కలసి, సం. వి. ఇ. ఈ స్త్రీ 1. కోలపొన్న*: పృశ్నిపర్ణి; 2. పెరుగుజిలికెపు కుండ: చూ, భాండము. 3; 3. కుండ: చూ, భాండము. 3; 3. నీళ్ళకుండ: చూ, భాండము. 3-ఁ.

కలసికొను, దే. అ. క్రి. రూ-కలిసికొను: చూ, సంయుక్తుఁడు.

కలసీసుకుఁడు, సం. వి. అ. పుం. 1. అగస్త్యుఁడనుమని: చూ, ముని. 1; 2. వేఁపుటొజ్జ: చూ, బృహస్పతి.

కలసోదధి, సం. వి. ఇ పుం. పాలకడలి: చూ, సముద్రము.

కలహంస, సం. వి. అ. పుం. 1. కాదంబము, ధూమ్రవర్ణము లైన ముక్కు కాళ్ళు తెక్కుచుగలహంస, మధురముగాఁ బలుకుహంస: చూ, హంస; 2. రాజహంస, ఎఱ్ఱనిముక్కు కాళ్ళు గల హంస: చూ, హంస; ("రాజహంసస్తు కాదంబే కలహంసే నృపోత్తమే ఇతి. కలహంసస్తు కాదంబే రాజహంసే నృపోత్తమే." అని విశ్వకోశము); 3. రాజశ్రేష్ఠుఁడు: చూ, రాజు. 1-ంం; 4. కమలికలహంస నాటికయందు నాయకుఁడై చెప్పఁబడ్డరాజు: చూ, రాజు. 1-ఙ. (రూ-కలహంసము.)

కలహంసము, —పై.—

కలహనాశనము, సం. వి అ. పుం. నెమిలిడుగు*: చూ, భూతికరజము.

కలహప్రియ, సం. వి. ఆ. స్త్రీ. గోరువంక: చూ, శారిక.

కలహప్రియుఁడు, సం. వి. ఆ. పుం. నారదుఁడు: చూ, ముని. 1.

కలహము, సం. వి. అ. పుం, న 1. = కలన-కయ్యము. చూ, యుద్ధము; పుం. 2. సమరము: చూ, యుద్ధము; 3. కత్తియొఱ: చూ, ప్రహారము; 4. కట్టుట: చూ, బంధము. 1; 5. శోభ: చూ, వెలుతురు. 1.

కలహశీలుఁడు, సం. విణ. కచ్చెపోతు: చూ, పేచీకోరు.

కలహాంతరిత, అం. మందు కోపముచేఁ బ్రియుని విడనాడి వెనుక పరితాపమునొందెడు నాయిక. నాయికలు ఎనమండ్రులో నొకతె: చూ, నాయికలు.

కలహాశనుఁడు. సం. వి.అ.పుం. నారదుఁడు: చూ, సన్న్యాసి. 1.

కలహించు, సం. అ. క్రి. జగడమాడు: చూ, వాటులాడు.

కలహించుట, అం. చూ, గుణములు.
కలాంకురము, సం. వి. అ. పుం. బెగ్గురు: చూ, సారసము.
కలాంకురుఁడు, సం. వి. అ. పుం. కింసుఁడు: చూ, మూల దేవుఁడు.
కలాంతరము, సం. వి. అ.న. 1. వృద్ధి: చూ, వడ్డి; 2. లాబము: చూ, లాభము. 1.
కలాంబిక, సం. వి. ఆ. స్త్రీ. వడ్డిబ్రదుకు: చూ, వృద్ధిజీవిక.
కలాకూలము, సం. వి. అ. న. విషము: చూ, ఓసము. 1.
కలాకేళి, సం. వి. ఇ. పుం. మరుఁడు: చూ, మన్మథుఁడు.
కలాచి, సం. వి. ఈ. స్త్రీ. = కాళంజి. తమ్మ పడిగము: చూ, పాత్రము. 6,
కలాచి, సం. వి. ఆ. స్త్రీ. 1. రొట్టిట్టు: చూ, ముంగిలి. 2; 2. ఇంటికొన: చూ, ప్రకోష్ఠము; 3. బుజమ్ముతుద.
కలాటీనము, సం. వి. అ. పుం. ఏట్రింత: చూ, వ్యాఘ్రాటము.
కలాదము, సం. వి. అ. పుం. 1. జువ్విపండు; 2. కుక్కల మైథునము: చూ, సంయోగము.
కలాదుఁడు, సం వి అ. పుం. 1. అగసాలె: చూ, స్వర్ణకారుఁడు; 2. చందమామ: చూ, హిమాంశువు; 3. విద్య చెప్పినవాఁడు: చూ, పంతులు. 1; 4. మాలుఁడు: చూ, మేనమామ; 5. మేనమామకొడుకు: చూ, మేనబావ; 6. జ్ఞాతి: చూ, దాయాదుడు; 7. కఠినచిత్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 8. మొండెపుగాము, రాహువు: చూ, రాహువు. 9. కేతుగ్రహము: చూ, సుకేతనము.
కలానిధి, సం. వి. ఇ. పుం. 1. చంద్రుఁడు: చూ, చంద్రుఁడు; 2. ముక్కంటి: చూ, శివుఁడు; 3. పండితుఁడు: చూ, విద్వాంసుఁడు.
కలానువాది, సం. వి. ఇ. పుం. 1. తుమ్మెద: చూ, భ్రమరము; 2. చటకము: చూ, పిచ్చుక; 3 కయిజా: చూ, కౌఁజు.
కలాపకము, సం. వి. అ. పుం. 1. ఏనుఁగు మెడసంకెల; చూ, హస్తి. 1-ఐ. (ఎఐ); (శృంఖలము.) 2; 2. పండ్రెండు పేటల హారము: చూ, భూషణము. 2; 3. నొసటిబొట్టు: చూ, బొట్టు. 1.
కలాపతి, సం. వి. ఇ. పుం. చందురుఁడు: చూ, చంద్రుఁడు.
కలాపన, దే. వి. కలఁత: చూ, సంతాపము. వా. వి. 2. కల్పన.
కలాపము, సం. వి. అ. పుం. 1. ఇరువదియైదు పేటలుగల స్త్రీలయొద్దాణము: చూ, భూషణము. 2; 2. నెమలిపురి: చూ, పించము. 1; 3. అమ్ములపొది: చూ, బాణము. 1-ఐ; 4. తొడవు: చూ, భూషణము. 2; 5. గుంపు: చూ, సమూహము; 6. ఓంకారము: చూ, ప్రణవము; 7. చెడ్డవలుకు: చూ, శబ్దము. 2-ళ; 8. మంచిచితమగు ప్రదేశములేక తిన్నె; 9. ఒదలు: చూ, శరీరము; 10. తెలివి: చూ, హృల్లేఖము. 2; 11. ముక్తి: చూ, మోక్షము. 1; 12. చేయుట: 13. నర్తనమునందు రెండుకాళ్ళతోను మూఁడు మారులు నృత్యముచేయుట; 14. కళలలో భేదము; 15. వేదవాక్యము; 16. ఒకవిధమగు కాలము, దే. వి. (1) కలఁత: చూ, సంతాపము.

కలాపి, సం. వి. న్. పుం. 1. నెమలి: చూ, మయూరము; 2. జువ్వి*: చూ, ప్లక్షము; దే. వి. (1) రూ-కలయంపి. ఆం. భా. ద్వి. పు. 23: పేన్నిక్కు: చూ, సలిలము. 1-ఐ.
కలాపిని, సం. వి. ఈ. స్త్రీ. 1. రాతిరి: చూ, రాత్రి; 2. నాగరముస్త*: చూ, తృణము. 1.
కలాపుఁడు, సం. వి. అ. పుం. 1. కంసాలి: చూ, స్వర్ణకారుఁడు; 2 చందురుఁడు: చూ, చంద్రుఁడు; 3. ఇనుఁడు: చూ, సూర్యుఁడు; విణ. 4. వ్రాసెడువాఁడు: చూ, శిల్పి.
కలాపూర్ణుఁడు, సం. వి. అ. పుం. చందమామ: చూ, చంద్రుఁడు.
కలాబాక్షము, సం. వి. అ. పుం. వ్రీహిధాన్యము: చూ, ధాన్యము.
కలాభృత్తు, సం. వి. త్. పుం. చందమామ: చూ, చంద్రుఁడు.
కలామకము, సం. వి. అ. పుం. కలమధాన్యము: చూ, ధాన్యము.
కలాయ, సం. వి. ఆ. స్త్రీ. గండదూర్వ*: చూ, తృణము. 1.
కలాయకము, సం. వి. అ. పుం. లంకలనెడువల్లు: చూ, ధాన్యము,
కలాయసము. సం. వి అ. పుం. బేరము: చూ, వర్తకము.
కలాయసుఁడు, సం. వి. అ. పుం. నట్టువఁడు: చూ, నర్తకుఁడు.
కలాయము, సం. వి. అ. పుం. 1. గుండ్రవి నెనగలు: చూ, పెనగలు. (బోడనెనగలని వాడుక); 2. లంక లనెడువల్లు: చూ, ధాన్యము.
కలాయి, వా. వి. పాత్రలకు తగరముపూయుట. (కళాయిఅనియు.)
కలాలాపము, సం. వి అ. పుం. తుమ్మెద: చూ, భ్రమరము.
కలాళి, వా. వి. కల్లు, సారాయ లమ్మువాఁడు.
కలావతి, సం. వి. ఈ. స్త్రీ. 1. తుంబురువీణ: చూ, వీణ. 1-ఐ; (తుంబురను గంధర్వునివీణె); (రూ-కళావతి); 2. కళలను దెలిసినయాఁడుది, రూ - కళావతి: చూ, స్త్రీ. 1-ఐఐ; అం. 3: చూ, తతవాద్యములు.
కలాలుఖానా, వా. వి. కల్లుసారాయలమ్ము దుకాణము.
కలావరు, అం. వి. 1. (రూ-కళావసు) చీట్లాటలోని నలుపు గుఱుతుగల కాకితము. 2. నానాభరణము: చూ, భూషణము. 2-ఓ-(ఎ).
కలావాదము, అం: చూ, తంత్రములు.
కలావికము, సం. వి. అ. పుం. కోడి: చూ, పుంజు.
కలావికలము, సం. వి. అ. పుం. చటకము: చూ, పిచ్చుక.
కలాసకము, సం. వి. అ. పుం. పదునాలుగంగములుగల నర్తన భేదము: చూ, నాటకము. 1. (తె. ప:—కలానికి.)
కలాసము, దే. వి. కుమ్మరి కుండలుచేయు సాధనము.
కలాని, వా. వి. ఓడమీఁదిపనివాఁడు. (రూ-కళాని. తెనుఁగున వాడుక.)
కలానికి, వై. వి. = కలాసకము: చూ, నాటకము. 1.
కలాహరము, సం. వి. అ. పుం. కాహళమను వాద్యము, వహిరి: చూ, వీణ. 1-ఐఓ.
కలి, సం. వి. ఇ. పుం. 1. కయ్యము: చూ, యుద్ధము; 2. జగడము: చూ, యుద్ధము; 3. కలియుగము. 4,32,000 వత్సరములకాలము: చూ, యుగములు. (చూ, ఉగము. 2); 4. ఈఁచబోయిన కాలుగలవాఁడు: చూ, వంగువు; 5.

శూరుఁడు: చూ, హంపీరుఁడు. 2; 6. తాఁడె*: చూ, విభీతకము; ఇ. స్త్రీ. 7. కళ్లెము: చూ, వాగె; 8. సీలి*: చూ, రంజన; 9. పుష్పించుటకు సిద్ధమైన మొగ్గ: చూ, మొగ్గ. 1; దే. వి. (1) కడుగు: చూ, శుక్తము. 1-ఁ; (2) పులియఁ బెట్టిన కడుగునీరు: చూ, శుక్తము 1-ఇ.

కలింగ, సం. వి. ఆ. స్త్రీ. పెద్దపిఱుఁదులు గల యాఁడుది: చూ, స్త్రీ. 1-ఎ.

కలింగకము, సం. వి. అ. పు. కొడిసెకాయ: చూ, వత్సకము. (ఇంద్రయవము.)

కలింగము, సం. వి. అ. పుం. 1. కొడిసె *: చూ, వత్సకము. 2. కర్కారుకము*: చూ, పుచ్చ; 3. కూఁకటిమూఁగ: చూ, భృంగరాజము. 3; 4. నెమిలడుగు*: చూ, పూతికరజము; 5. కళింగదేశము: చూ, దేశము; 6. కొడిసెకాయ: చూ, వత్సకము. (ఇంద్రయవము); 7. కొండ: చూ, పర్వతము; 8. చక్కఁదనము: చూ, సౌందర్యము.

కలింగి, సం. వి. ఈ. స్త్రీ. కొడిసెకాయ: చూ, వత్సకము. (ఇంద్రయవము).

కలింగుఁడు, సం. విణ. 1. నేర్పరి: చూ, సమర్థుఁడు; పుం. 2. వాయులింగము అనఁగా శ్రీకాళహస్తీశుఁడు. (అని వాడుక).

కలింజకము, సం. వి. పుం. కటము: చూ, చాఁప. (రూ-కిలింజకము).

కలింజనము, సం. వి. అ. పుం. మంగలిపల్లె: చూ, దేశము.

కలింజము, సం. వి. అ. పుం. కటము: చూ, చాఁప.

కలిందకన్య, సం. వి ఆ స్త్రీ. యమునానది: చూ, నది.

కలిందజ, సం. వి. ఆ. స్త్రీ.—వై.—

కలిందము, సం. వి. అ. పుం. 1. తాఁడె*: విభీతకము; వా. 2. కలిందమనుకొండ: చూ, పర్వతము.

కలిందుఁడు, సం. వి. అ. పుం. సూరుఁడు: చూ, సూర్యుఁడు.

కలిక, సం. వి. అ. పుం, స్త్రీ. 1. = కళ్లెము: చూ, వాగె; 2. ముకుళము: చూ, మొగ్గ. 1.

కలికము, సం. వి. అ. పుం. 1. కొంగ: చూ, బకము; దే. వి. (1) శైత్యనివారణార్థము కంటికివేసెడు మందు.

కలికారకము, సం. వి. అ. పుం. నెమిలడుగు*: చూ, పూతికరజము.

కలికారకుఁడు, సం. వి అ. పుం. నారదుఁడు: చూ, ముని. 1.

కలికారము, సం. వి. అ. పుం. 1. కూఁకటిమూఁగ: చూ, భృంగరాజము. 3; 2. కావ్యకమను పక్షి: చూ, పీతమస్తకము; 3. నెమిలడుగు:* చూ, పూతికరజము.

కలికారి, సం. వి. ఈ. స్త్రీ. ఉపవిషభేదము*: చూ, విష.

కలికాలి, సం. వి. ఈ. స్త్రీ. కలికాలియను తరి గొజ్జ*: చూ, హాలిని.

కలికి, దే.వి.1. రూ-కల్కి, ఆఁడుది: చూ, స్త్రీ; 2. రూ-కల్కి. మనోజ్ఞురాలగు ఆఁడుది: చూ, స్త్రీ; 3. కొంగతలఈఁక: చూ, తెక్క. 1; 4. మనోజ్ఞము; ఉ. హరి. 3, ఆ. 147: చూ, సౌందర్యము.

కలికోత్కలిక, వా. వి. కావ్యలక్షణములోని క్షుద్రప్రబంధలక్షణమును తెలుపునది: చూ, క్షుద్రప్రబంధము.

కలిగించు, దే స. క్రి. 1. కలుగఁజేయు: చూ, సృజించు; 2. లేనిది కలుగఁజేయు: చూ, సృజించు.

కలిగించుట, దే. వి: చూ, పుట్టించుట.

కలిగొట్టు, దే. వి. పాటల*: చూ, స్థాలి. 2.

కలితనము, దే వి. నేర్పు. భార. విరా. 4, ఆ. 223: చూ, సామర్థ్యము. 1.

కలితము, సం. వి. అ. పుం, స్త్రీ. 1. కళ్లెము: చూ, వాగె; విణ. 2. ఎఱుఁగఁబడినది. చూ, విదితము. 1; 3. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1.

కలితాంతము, (గీతాలంబనము) అం. ఒకానొక వృత్తము. ఇందొక్కొక్కపాదమునందు త, జ, జ, వ గణములుగలదై ఎనిమిదవయింట యతిగల ఏకాదశ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా.—"సామోదనవిశ్రమసంయుతమై, వేమాఱుతలాలగ విస్తృతమై, దామోదరదేవుక, థల్యాకఁ, భూమింగలితాంతము పూర్ణమగుఁ."

కలితాపసుఁడు, సం. వి. అ. పుం = కలనతపసి. నారదుఁడు: చూ, సన్న్యాసి. 1.

కలితి, క్ల్తి. హిం. మిశ్రితము, స్వచ్ఛముకానిది.

కలితుఁడు, సం. విణ. 1. ఆప్తుఁడు: చూ, స్నేహితుఁడు 1; 2. జ్ఞాతి: చూ, దాయాదుఁడు; 3. చుట్టము: చూ, బంధువు.

కలిదైవత్య, సం. వి. ఆ. స్త్రీ. పదునాలుగవ తిథి, చతుర్దశి: చూ, తిథి. 1.

కలిద్రుమము, సం. వి. అ. పుం. తాంబ్ర*: చూ, విభీతకము.

కలిప్రియుఁడు, సం. వి. అ. పుం. 1. నారదుఁడు: చూ, ముని. 1; 2. కోఁతి: చూ, వానరము.

కలిభుజశకము, అం: చూ, శకములు.

కలిమము, దే. వి. నంజుడు. భార. శాం. 3. ఆ. 285: చూ, మాంసము.

కలిమారకము, సం. వి. అ. పుం. నెమిలడుగు*: చూ, పూతికరజము. (రూ-కలికారకము.)

కలిమాలకము, సం. వి. అ. పుం. చూ, రూ-కలిమారకము.

కలిమాలకుఁడు, సం. వి. అ. పుం. ఎకిమీఁడు: చూ, ప్రభువు. 2.

కలిమాల్యము, సం. వి. అ. పుం. నెమిలడుగు*: చూ, పూతికరజము.

కలిమి, దే. వి. రూ-కల్మి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. సంపద. భార. శాం. 1, ఆ. 51: చూ, సంపత్తి. 1; 3. తానము: చూ, స్థానము. 1; 4. కలుగుట. భార. ఆర. 4, ఆ. 189: చూ, పుట్టించుట.

కలిమిచెలి. దే. వి. లచ్చి: చూ, లక్ష్మి. 1.

కలిమిదండుగ, ద్వ. వి. నేరములేకున్నను ధనవంతునియొద్ద తాను పుచ్చుకొనెడు ధనము.

కలిమిలేములు, లో. ఔగాములు: చూ, కష్టసుఖములు. "కలిమి లేములు కావడికుండలు."

కలిమోహనము, నం. వి. అ. పుం. వండ్లతోనిండిన మేడి*: చూ, మేడి.

కలియకట్టు, దే. అ. క్రి. 1. కలిసిగట్టిగా అంటఁగట్టు; 2. అంటుకట్టు: చూ, క్రొక్కు. 3.

కలియఁబెట్టు, దే. స. క్రి. ఎనియఁజేయు: చూ, ఎనుచు, ఎనుపు.

కలియిక, దే. వి: చూ, రూ-కలయిక.

కలియికలాగులు, అం. ఒకానొక రతిబంధము: చూ, రతి బంధములు.

కలియు, దే. స. క్రి. రూ-కలయు. పొందు: చూ, ప్రాప్తించు. (కలుపు. కలుపుఁగోలు ఇత్యాది సాధారణప్రయోగములం బట్టి ఇట్లు ఇకారమధ్యముగాను వ్రాయఁబడియె.)

కలియుగము, అం. 1: చూ, యుగములు (చూ, కలి. 3.)సా. 2. కలియుగంబున భూపతనలగ్నమే జన్మలగ్న మని శాస్త్రము చెప్పుచున్నది. ఈసమయమునుబట్టి జన్మలగ్నము కనిపెట్టవలెను.

కలియుగవర్జ్యములు, అం. సముద్రయానము, అన్యవర్ణస్త్రీనిఁ బెండ్లియాడుట, పుత్రోత్పత్తి మధుపర్కములయందుఁ బశు వధము, శ్రాద్ధములయిందు మాంసపరిగ్రహము, వానప్రస్థ సన్న్యాసములు, పెండ్లియైన పడుచునకు మఱలఁబెండ్లిచేయుట, నరమేధాశ్వమేధ గోమేధములు, మహాప్రస్థానగమనము.(8).

కలిలము, సం. వి. అ. న. 1. ఆఁడుదాని రక్తమును మగవాని రేతస్సును కలిసినముద్ద: చూ, రేతస్సు. 1; తద్వి: చూ, రూ-కలలము. 1: పుం. 2. గండ్రగొడ్డలి: చూ, ముద్గరము; 3 పరస్త్రీ పంగమము: చూ, సంయోగము; 4. ఎఱుఁగరానిది: చూ, రహస్యము; 5. చొరరానిది: చూ, దుర్గమము.

కలివ, సం. వి. అ. స్త్రీ. కళ్ళెము: చూ, వాగె.

కలివి, దే. వి. రూ-కలివె*: చూ, సామ్లపుష్పఫ. (ప్రకృతి. కరివిండా. పురుషోత్తమకవీయము.)

కలివె, దే. వి. రూ—పై.— (ప్రకృతి. కరమర్ద పురుషోత్తమ కవీయము.)

కలీనము, సం. వి. అ. పుం. పచ్చగుఱ్ఱము: చూ, హయము. 1-గఽ.

కలీయము, సం. వి. అ. పుం. న. కళ్లెము: చూ, వాగె.

కలు, దే. వి. రూ-కల్లు. 1. శిల. లక్ష్మీ. 2, ఆ. 56: చూ, రత్నములు. 1-గఽ-(ఽ); 2. బండిచక్రము. కాశీ, 1, ఆ. 77: చూ, బండికల్లు; వై. వి. 3. మధ్యము. ఉ. హరి. 4, ఆ. 132: చూ, సుర. 1; 4. మద్యవిశేషము: చూ, సుర. 1.

కలుఁగానుగు, దే. వి. (కలు + కానుగు) త్రాయంతి *: చూ, వార్షికము 1. (రూ-కలుఁగ్గానుగు.)

కలుఁగు, దే. వి. 1. బొక్క: చూ, రంధ్రము. 1-గ; 2. గుహ. అచ్చ. కిష్కిం, కాం. 27: చూ, రంధ్రము. 1-ఏ; 3. గర్తము: చూ, రంధ్రము. 1-ఇ. (రూ-కల్గు.)

కలుఁగ్రానుగు, దే. వి: చూ, రూ-కలుఁగానుగు.

కలుఁజు, దే. వి. చెఱువులోనగువాని నీళ్ళుపోవుటకు జాతితోఁ గట్టిన మార్గము: చూ, మరిగొమ్మ.

కలుక్కు, దే. వి. మనసు నొచ్చుటయందగు నసుకరణము; సా. 3, ఆ. 50: చూ, హూహూ.

కలుక్రాంత, దే. వి: చూ, కలుఁగానుగు*.

కలుగచ్చ, దే. వి. ఒకరకిముగచ్చ*: చూ, సోమరాజి.

కలుగానుగ, దే. వి. జాతిగానుగ; రామా. 1, ఆ. 127: చూ, గానుగ. (సున్నపుగానుగ అని వాడుక.)

కాఁపురించు, దే అ. క్రి. కాఁపురముచేయు: చూ, వసించు.

కాఁపులకెల్లను నోమిపంట, జా. కాఁపులకు జయప్రదము. "ఒప్పు గాఁపులకెల్ల నోమువంట." రసికజన మనోరంజకము.

కాఁబట్టి, దే. అవ్య. (కాఁ + పట్టి) (హిం. అతఃి) హేత్యర్థకము: చూ, హేతువు.

కాఁబట్టు, వా. అ. క్రి. (కాఁ + పట్టు.) కావలసియుండు. "అది నాకు కాఁబట్టదు" "కాఁబట్టని కాఁపురము".

కాఁబడు, దే. అ. క్రి. (కాఁ + పడు) ఒప్పిదమగు. జై. 2, ఆ. 61 (స్వార్థమున పుచ్చు: చూ, రవఁజేయు.

కాఁబోలు, దే. ద్ర (కాఁ + పోలు): బొనేమో.

కాక, సం. వి. ఆ. స్త్రీ. 1. కాఁచి*: చూ, వాయసి; 2. కాకి దొండ*: చూ, దొండ; 3. కారుకొల్లి*: సో౬; 4. తువ్వ-: చూ, వామేడి*: చూ, బొమ్మమేడి; 5. కాకజంఘ*: చూ, వెలమసంది; దే. అవ్య. (1) ఆశీరాద్యర్థకము. "అట్టులకాక. ఏండెకుఁగాక.": చూ, దీవన; (2) తక్కినమనుసర్థమును తెలుపును: చూ, వినా; (3) ఉతార్థకము; (4) ఇంతే కాకుండ: చూ, మఱియు.

కాకకంగువు, సం. వి ఉ. స్త్రీ. చీనక మను ధాన్యము: చూ, ధాన్యముది.

కాకకల, సం. వి ఆ. స్త్రీ కాకజంఘ*: చూ, వెలమసంది.

కాకకుష్ఠము, సం. వి. అ. న. రూ-కాలకుష్ఠము: చూ, రాజార్హము. 1-ళ.

కాకకృష్ణ, సం. వి. ఆ. స్త్రీ. కంకష్ఠము*: చూ, స్వర్ణక్షీరిణి.

కాకగతి, అం. (కాకగతి దుఃఖకరము): చూ, గతి: (చూ, లక్షణాంగములు.).

కాకగుదము, సం. వి ఆ. పుం. తెలుగు (బ): చూ, నువ్వులు.

కాకఘ్ని, సం. వి. ఈ స్త్రీ నిప్పువన్నె గుత్తుల కానుగ*. చూ, కాదఘ్నము.

కాకచించ, సం. వి ఆ స్త్రీ. గురిజ*: చూ, తులాబీజము.

కాకచించి, సం. వి. ఈ స్త్రీ.—పై.—.

కాకచించిక, సం. వి. ఆ. స్త్రీ. —పై —.

కాకచ్ఛదము, సం. వి. ఆ పుం. మందపిచ్చుక: చూ, పిచ్చుక.

కాకచ్ఛది, సం. వి. ఇ. పుం. —పై.—.

కాకజంఘ, సం. వి. ఆ స్త్రీ. 1. కాకకల*: చూ, వెలమసంది; 2 కాకిదొండ*: చూ, దొండ; 3 గురిజ*: చూ, తులాబీజము.

కాకజంఘలు, అం. పురుష లక్షణాంగములలోని జంఘల (పిక్కల) యందలి విశేషము. (కాకజంఘలైన రాజగు): చూ, లక్షణాంగములు.

కాకజంఘిక, సం. వి. ఆ. స్త్రీ. నేలనేరుడు* చూ, సురభిపత్ర. 1-ఎ.

కాకజంబువు, సం. వి ఉ. స్త్రీ. —పై —.

కాకణంతి. సం. వి. ఈ స్త్రీ గురిజ*: చూ, తులాబీజము.

కాకణంతిక. సం. వి. ఆ. స్త్రీ. —పై. — .

కాకణము, సం. వి. అ. న. కుష్ఠభేదము: చూ, సితము. 1-ళ.

కాకణి, సం వి. ఈ. స్త్రీ. 1. = కాణి, నాలుగు మినపగింజల యెత్తు; 2. ఇరువదిగవ్వలు; 3. ఒకగవ్వ; 4. ఒకగజములో నాలవవంతు; 5. ఒకఅణాలో నాలవవంతు: చూ, డిద్దు; 6 పండ్రెండు అణాలయెత్తు: కాణి-రూ-కాకిని.

కాకతాళన్యాయము, కాకతాళీయము, } అం. కాకివ్రాలఁగానే అప్రయత్నముగ తాటి పండు పడిన రీతి.

కాకతిందుకము, సం వి. ఆ. పుం. కాకితుమ్మికి*: చూ, తుమికి.

కాకతిక్త, సం. వి. ఆ. స్త్రీ. బండిగురివెంద*: చూ, తులాబీజము.

కాకతుండకము, సం వి. ఆ. పుం. కమ్మరవాకాఁకు: చూ, సందంశకము.

కాకతుండపు, సం. వి. ఆ. స్త్రీ. కాకిదొండ* చూ, దొండ.

కాకతుండము, సం. వి అ. పుం. 1. అగలు: చూ, రాజార్హము 1; 2 కాహళమను వాద్యము: చూ, వీణ. 1-ఱఒ; 3. ఒకరకము బాణము: చూ, బాణము. 1-ంఇ

కాకతుంటి, సం. వి. ఈ. స్త్రీ. 1. గురిజ*: చూ, సప్తలః 2. హొన్నెత్తడి: చూ, లోహము 1.

కాకతుండిక, సం. వి. ఆ. స్త్రీ. 1. గురుజ*: చూ, తులాబీజము; 2. బండిగురివెంద*: చూ, తులాబిజము.

కాకత్రోటివింబన్యాయము, న్యా. కాకిముక్కున దొండపండు కట్టిన విధము.

కాకదంతపరీక్ష, న్యా. వ్యర్థవ్యాపారము. కాకికి దంతములుండవు. కావున నవి పరీక్షించుట వ్యర్థపుపని. "సీ. వానినేమడిగె దెవ్వఁడు గాక నీకేమి, యిది కాకదంత పరీక్ష సుమ్ము." (కళాపూర్ణోదయము.) (చూ-కాకదంతగణనా; కాకదంత గవేషణా).

కాకదీక్ష, సం. వి. ఆ. స్త్రీ. గురిజ*: చూ, తులాబీజము.

కాకధాన్యము, సం. వి. ఉ. పుం. కామంచి*; చూ, తృణము. 1.

కాకధ్వజము, సం. వి. అ. పుం. బడబాగ్ని: చూ, వహ్ని. 1-బి.

కాకధ్వని, సం. వి. ఇ. పుం. కాకిమాత: చూ, స్వర్ణము. 2-ళఒ. (గ-బిఒ).

కాకనచి, సం. వి ఈ స్త్రీ గురిజ*: చూ, తులాబీజము.

కాకనామము, సం. వి. న్, పుం. శ్రీవల్లి*: చూ, ఒ పుష్పము.

కాకనాస, సం. వి. ఆ. స్త్రీ. కాకిదొండ*: చూ, దొండ.

కాకనాసము, సం. వి. అ. పుం. చూ, వికంటము *.

కాకనాసిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కాకిదొండ*: చూ, దొండ; 2. కాకచించ*: చూ, తులాబీజము.

కాకపక్షీము, సం. వి. అ. పుం. 2 పిల్లజుట్టు: చూ, నిగ. 1-గ; 2 జూనపము: చూ, నిగ. 1-గళ; 3. నీరుతుమికి *: చూ, తుమికి.

కాకపదము, సం. వి. అ. పుం. 1. అర్ధముగాను పొడవుగాను ఉండుగీఱు లను వ్రణదోషము: చూ, రత్నములు. 1-3-(3); 2. రతిబంధవిశేషము: చూ; రతిబంధములు.

కాకపర్ణి, సం. వి. ఈ. స్త్రీ. పిల్లపెసర*: చూ, పెసర.

కాకపాణి, సం. వి. ఇ. పుం. ముత్తెముయొక్క నల్లనికాంతి దోషము:చూ, (ముత్తెము.) రత్నములు. 1-గ-(ఒ).

కాకపాదము, సం. వి. అ. పుం. 1. అగ్నివృక్షము: చూ, రేగు. 1; 2 తాళప్రాణాంగ భేదము: చూ, తాళము. 2; అం. 3: (చూ, తాళాంగములు): చూ, అంగపారిణములు.

కాకపి, సం. వి. ఇ. పుం. కాకపి యనుపాము: చూ, సర్పము. 1-ళ-(౨౦).

కాకపిండి, సం. వి. ఈ. స్త్రీ. వెలిచ*: చూ, పిండీతకము.

కాకపిక్కన్యాయము, న్యా. కోవెల కాకులలోఁ బెరిగియుఁ దుదకు వేఱుగఁబోవువిధము.

కాకపిత్త, సం. వి. ఆ స్త్రీ. కాకతుండి*: చూ, సప్తల.

కాకపీలి, సం. వి. ఈ. స్త్రీ. గురిజ*: చూ, తులాబీజము.

కాకపీలుకము, సం. వి అ. పుం. కాకితుమ్మికి*: చూ, తుమికి.

కాకపీలువు. సం. వి. ఉ. స్త్రీ. 1. గురిజ*: చూ, తులాబీజము; 2 కాకితుమ్మికి*: చూ, తుమికి; 3 కాకతుండి *: చూ, సప్తల.

కాకపుచ్ఛము, సం. వి అ. పుం. కోయిల: చూ, పికము.

కాకపుష్టము,—పై.—.

కాకపుష్పము, సం. వి. అ. న. స్థౌజేయక *: చూ, మాచిపత్రి.

కాకఫలము, సం. వి. అ. పుం. నింబ*: చూ, నిమ్మ.

కాకఫలి, సం. వి. ఈ. స్త్రీ కారముగలిగి పుల్లగానుండు నిమ్మ పండు: చూ, నిమ్మ.

కాకభంజి, సం. వి. ఈ. స్త్రీ. గురుజ*: చూ, సప్తల.

కాకభాండి. సం. వి. ఈ. స్త్రీ. మహాకరంజిమ* శాఖోటము.

కాకభీరువు, సం. వి. ఉ. పుం. గుడ్లగూబ: చూ, సకినంపుఁ బులుఁగు.

కాకమద్గువు, సం. వి. ఉ. పుం. కూకుటగుండంగి: చూ, దాత్యూహము.

కాకమర్దకము, సం. వి. అ. పుం. మునిణి*: చూ, మునిఁడి.

కాకమర్దము, —పై.—

కాకమల్లి, సం. వి. ఈ. స్త్రీ. అడవిమల్లె*: చూ, హాసంతి. 2-గగ.

కాకమాచి, సం. వి. ఈ. స్త్రీ. = కామంచి -కాచి*: చూ, వాయసి.

కాకమాచిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

కాకమాత, —పై.—

కాకమాలి, సం. వి. ఈ స్త్రీ. కామంచి*: చూ, తృణము. 1.

కాకము, సం. వి. అ న 1. కాకులగుంపు: చూ, వాయసము. 1; 2. రతిబంధవిశేషము: చూ, రతిబంధములు; పుం. 3 = కాకి: చూ, వాయసము. 1; 4. కొండగోఁగు*: చూ, పీతపుష్పము; విణ. ర అల్పము: చూ, స్వల్పము.

కాకముద్గ, సం. వి. ఆ. స్త్రీ కాకిపెసర*: చూ, పెసర.

కాకమూచి, సం. వి. ఈ. స్త్రీ. కామంచి*: చూ, తృణము. 1.

కాకయవము, సం. వి. అ. పుం. గింజిపట్టని ధాన్యము: చూ, ధాన్యము.

కాకరక్త, సం. వి. ఆ. స్త్రీ. గురిజ*: చూ, తులాబీజము.

కాకరుకము, సం. వి. అ. పుం. గుడ్లగూబ: చూ, సకినంపుఁ బులుఁగు.

కాకరుకుఁడు, సం. వి. అ. పుం. మందుమాఁకులచేత ఆఁడుదానికి వశుఁడైనవాఁడు: చూ, స్త్రీవశీభూతుఁడు. (చూ-కారూకుఁడు.)

కాకరుతభీరున్యాయము, న్యా, పగలు కాకికూఁతవిని జడిసి వెనిమిటిసిఁ గౌఁగిలించుకొను వెలఁది రాత్రి నర్మదానదిదాఁటి వెళ్ళినరీతి.

కాకరుహ. సం. వి ఆ స్త్రీ బదనిక*: చూ, పదనిక.

కాకరుహము, సం. వి. అ. పుం. తిలము: చూ, నువ్వులు.

కాకరూకము, సం. వి. అ. పుం. 1. గుడ్లగూబ: చూ, సకినంపుఁ బులుఁగు; 2. అపదేశము: చూ, వ్యాజము. 1.

కాకరూకుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, రూ-కారుకుఁడు; విణ. 2 అంగమొలవాఁడు:చూ, దిగంబరుఁడు; 3 భయముకలవాఁడు; చూ, వెఱపరి; 4. పేదవాఁడు: చూ, బీదవాఁడు.

కాకరూటి, సం. వి. ఇ. పుం. పంది: చూ, సూకరము.

కాకలకము, సం. వి. అ. పుం. కుత్తుకయందు పైకిఁగనఁబడు బుడిపి: చూ, గొంతుముది.

కాకలము, 1. — పై. —; 2. = కాకితము: చూ, పట పత్రిము.

కాకలి, సం. వి. ఈ. స్త్రీ. సూక్ష్మమైన యవ్యక్తాక్షర మధుర ధ్వని: చూ, సర్వము 2. ళఒ-(౧౫).

కాకలీద్రాక్ష, సం. వి. ఆ. స్త్రీ. ఒకరకము ద్రాక్ష*: చూ, స్వాదుఫల.

కాకలీమూర్ఛన, అం: చూ, అవాంతరభేదములు.

కాకలీయుత సం. వి. ఆ. స్త్రీ. సంగీతశాస్త్రములోని మూర్ఛా భేదము: చూ, స్వరము. 2-౯.

కాకలిరవము, సం. వి అ. పుం. కోయిల: చూ, పికము.

కాకలూకము, సం. వి. అ. పుం. 1. గుడ్లగూబ: చూ, సకినంపుఁబులుఁగు; 2. దంభము: చూ, వ్యాజము. 1.

కాకలూకుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, కారుకుఁడు; విణ. 2. అంగమొలవాఁడు: చూ, దిగంబరుఁడు 3. భయపడువాఁడు: చూ, వెఱపరి; 4. పేదవాఁడు: చూ, బీదవాఁడు.

కాకల్యంతరమూర్ఛన, అం: చూ, అవాంతరభేదములు.

కాకల్యంతరయుక్తి, సం వి. జ్ఞ. స్త్రీ: చూ, కాసలీయుత.

కాకవంధ్య, సం. వి ఆ. స్త్రీ: (చూ, స్త్రీ. 1-౧౪౦): చూ, వంధ్యలు.

కాకవంధ్యాన్యాయము, న్యా. కాక తనజీవి కాలములో రెండు గ్రుడ్లు మాత్రమే పెట్టును. అట్లేయిరువురు బిడ్డలను మాత్రమే కని గొడ్రాలయినస్త్రీ.

కాకవల్లరి, సం. వి. ఈ. స్త్రీ. ఎక్కుడుదీఁగ*: చూ, మానేరు.

కాకశీర్షము, సం. వి. అ పుం. శ్రీవల్లి*: చూ, బికపుష్పము.

కాకశ్యామ, సం. వి. ఆ. స్త్రీ నల్లతీఁగె, కృష్ణవల్లి*: చూ, సుఖి.

కాకసత్వ, అం: చూ, ద్వాదశసత్వలు.

కాకస్కరము, సం. వి. అ. పుం; చూ, కాకమర్దకము *.

కాకత్రి, సం. వి. ఈ. స్త్రీ. కాకఘ్ని *: చూ, నిప్పువన్నె గుత్తుల కాసుగు.

కాకస్ఫోర్జము, సం. వి. అ. పుం. కాకితుమ్మికి*: చూ, తుమ్మికి.

కాకస్వరము, అం: చూ, గాయకదోషములు.

కాకస్వాహ, సం. వి. ఆ. స్త్రీ. గురిజ*: చూ, తులాబీజము.

కాకాంగము, సం. వి. ఆ. స్త్రీ. సురపాది *: చూ, సురవాలి.

కాకాంగ, సం వి ఆ. స్త్రీ. కాకిదొండ*: చూ, దొండ.

కాకాంగి, సం. వి. ఈ. స్త్రీ. —పై. —.

కాకాంచి, —పై.—.

కాకాండ, సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకతీఁగె*: చూ, లత. 1.

కాకాండము, సం వి అ. పుం, 1. చెప్పుటట్ట *: చూ, హంసపాది; 2. పెద్దవేము*: చూ, వేము; 3. కాకితుమ్మికి *: చూ, తుమ్మికి.

కాకాండి, సం. వి. ఈ స్త్రీ. మహాజ్యోతిష్మతి*: చూ, మానేరు.

కాకాందోల, సం వి. ఆ. స్త్రీ. —పై. —.

కాకాందోలము, సం. వి. అ. పుం. మాషము*: చూ, మినుము.

కాకాంధము, సం. వి. న్. పుం. పెద్దవేము*: చూ, వేము.

కాకాకులము, సం. విణ. కాకులచే నాకులమైనది.

కాకాక్షీన్యాయము, న్యా. కాకిచూపువలె నేదేనొకప్రక్క కొఅగునన్నరీతి. (కాకి ఒకకన్ను కనపడును, అదిఎటు పసికలిగినవటున్న కన్ను కాన్పించును.) (దేహళీదీపన్యాయ మిట్టిదే)

కాకాఖ్యము, సం. వి. అ. న. కాకికలువ*: చూ, సహస్రపత్రము. 1-౧౨-(౨).

కాకాదని, సం. వి ఈ. స్త్రీ 1. గురిజ*: చూ, తులాబీజము; 2 నల్లఉప్పి*: చూ, లవణి; 3. పెద్దకాఁచి*: చూ, వాయసి.

కాకాదు, దే అవ్య. నఞర్థము: చూ, లేదు. 2.

కాకాక్రము. సం. వి. అ. పుం. ఏఱువంగ*: చూ, వంగ.

కాకాయుపు, సం. వి. ఉ పుం. ఎక్కుడుఁదీఁగె*: చూ, మానేరు.

కాకారి, సం. వి. ఇ. పుం. గుడ్లగూబ: చూ, సకినంపుఁబులుఁగు.

కాకాలము, సం. వి. అ. పుం. బొంతకాకి: చూ, వాయసము. 1.

కాకాసురుఁడు, సం. వి. అ. పుం. 1. జయంతుఁడు, ఇంద్రుని కొడుకు: చూ, సూనుఁడు. 1-౨౯; 2. కాకాసురుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1-౫.

కాకాహి, సం. వి ఇ. పుం. కప్ప: చూ, హరి. 12.

కాకి, సం. వి. ఈ స్త్రీ 1. అడుకాకి: చూ, వాయసము. 1; 2. కాఁచి *: చూ, వాయసి; వై.వి. (1) = కాకము. కాకి: చూ, వాయసము. 1; విణ. (2) అల్పము. "కాకి కలువ." మొ: చూ, స్వల్పము; (3) కాకిఅను పక్షియొక్క ఇంటిపేరు గలవారు కలరు.

కాకికలువ, వై.వి. = కాకవైరవ, అల్లిపువ్వు*: చూ, కాకాఖ్యము.

కాకికూఁత, ద్వ. వి. 1. కా, కాకియఱపు: చూ, స్వరము. 2. (కావుకావు అనివాపుక.); 2: చూ, కాకరుతఫలము.

కాకిచిప్ప, ద్వ. వి. నీటియందలి గుల్ల, శంబూక. "క. అక్కడిలిఁ గాకిచిప్పలు " య. 3, ఆ. 30: చూ, సంకు. 1.

కాకిచెఱకు, ద్వ. వి. తేజినకము, చెఱకువంటి తృణము*: చూ, తృణము 1.

కాకిచావు, ద్వ. వి. ఆకస్మికమృతి: చూ, సావు 1-౧.

కాకిణి, సం. వి ఈ. స్త్రీ. 1. = కాణి. కర్షమునందు నాలవపాలు: చూ, దుడ్డు; 2. ఒకపలములో నాలవపాలు: చూ, కాకణి. 6; 3. గవ్వ: చూ, వరాటము; 4. కొలిచెక్కోల; 5. తూనిక భాగము; 6. ఎఱ్ఱగురిజ *: చూ, తులాబీజము.

కాకిణీద్వయము, సం. వి. అ. న: చూ, అరవీరసము.

కాకితము, వై. వి. = కాకలము: చూ, పటపత్రము. (రూ-కాకిదము-కాగితము-కాకిదము.).

కాకితీపు, దే. వి. మూర్ఛావిశేషము: చూ, మూర్ఛ.

కాకితుమ్మికి, ద్వ. వి. నల్లతుమ్మికి*: చూ, తుమికి.

కాకిదము, వై వి = కాకలము] చూ, కాకితము. (వా).

కాకిదొండ, వై. వి. = కాకతుండఫల. అడవిదొండ*: చూ, దొండ.

కాకిని, సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకఅణాలో నాలవవంతు, కాని: చూ,దుడ్డు; 2. ఒకపలములో నాలవపాలు: చూ, కాకిణి. 6; 3. గవ్వ: చూ, వరాటము. (రూ-కాకిణి)

కాకినేరేడు, ద్వ. వి కా జంబువు, నేలనేరేడు*: చూ, సురభిపత్ర-1-౨. (రూ-కాకినేరేడు.).

కాకిపిల్ల కాకిముద్దు, లో, ఎవనిపిల్లయందు వానికిప్రేమ.

కాకిపెసర, ద్వ. వి. కాకిముద్ద, పిల్లపెసర*: చూ, పెసర.

కాకిబంగారము, ద్వ. వి. పీతాభ్రకము: చూ, బేడ.

కాకిబాతు, ద్వ వి. ఒకవిధమైన అడివిబాతు: చూ, శరారి.

కాకిమేడి, ద్వ. వి. బమ్మమేడి*. బొమ్మమేడి.

కాకితెక్కలు, ద్వ. వి. బ. ఒకరకపు వడ్లు: చూ, ధాన్యములు.
కాకితెల్లు, ద్వ. వి. కాకిచెఱకు* (దీని పుల్లలను చివ్వి వ్రాయుదురు) : చూ, తృణము. 1.
కాకిలము, సం. వి. అ. పుం. కంఠమణి: చూ, గొంతుముడి.
కాకివన్నె, ద్వ. వి. కాకివన్నెగం పందెపు కోడిపుంజు (వా): చూ, పుంజు.
కాకివెదురు, ద్వ. వి. గుంద్రము (గుంద్రము = కాకిచెఱకు)*: చూ, శరము.
కాకిసొమ్మ, వై. వి: చూ, కాకితిప్పు.
కాకు, దే. వి. 1. గాసి; రామా. 6. ఆ. 25: చూ, శ్రమము. 1; 2. తిరస్కారము; కాశీ. 5. ఆ. 88: చూ, పరిహాలనము; వివా. 3. పొల్లు. చూ, వ్యర్థము; 4. ఉళకిక: చూ, శూన్యము. 1.
కాకుడు, సం. వి. అ. పుం. పిచ్చుకకుంటు: చూ, సూర సూతుడు.
కాకుత్స్థుడు సం. వి. అ. పుం. శ్రీరాముడు: చూ, రాముడు.
కాకుదము, సం. వి. అ. న. తాలువు: చూ, దవుడ.
కాకున్నె, దే. అవ్య. (కాక + ఉన్నె) నిశ్చయార్థకము; భార. ఆ. 2. ఆ. 165: చూ, నిశ్చయము.
కాకువు, (కాకుస్వరము.) సం. వి. ఉ. స్త్రీ. శోకభయాదులచేఁ గలిగెడు ధ్వనివికారము: చూ, స్వరము. 2-ఆఁ- (౧౧౧.
కాకృత్యము, సం. వి. అ. న. 1. కూడనిపని: చూ, వ్యళీకము; 2. వగపు: చూ, పశ్చాత్తాపము.
కాకేంచువు, సం. వి. ఉ. పుం. కాకితుమ్మికి*: చూ, తుమికి.
కాకేక్షువు, సం. వి. ఉ. పుం. 1. కత్తి: చూ, రిష్టి. 2: 2. కాకిచెఱకు; తెల్లు (శ. ర.)*: చూ, తృణము. 1.
కాకేమి, దే. అవ్య. (కాక + ఏమి) మఱియొకదాని లేమిని తెలుపును; భార. ఆది. 1. ఆ, 98: చూ, అ. (2.)
కాకేష్టము, సం. వి. అ. పుం. నింబము*: చూ, వేము.
కాకోచి, సం. వి. ఈ. స్త్రీ. కాకోచియను చేఁప: చూ, మత్స్యము. 1-౩౦.
కాకోచికము, సం. వి. అ. పుం.—పై.—
కాకోటి, సం. వి. ఈ. స్త్రీ. కావడి: చూ, భారయష్టి. (కావడిబద్ద).
కాకోడుంబరము, సం. వి. అ. పుం. బొమ్మమేడి*: చూ, బొమ్మమేడి.
కాకోడుంబరిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—
కాకోత్పలము, సం. వి. అ. న కాకికలువ*: చూ: కాకాఖ్యము.
కాకోదరము, సం. వి. అ. పుం. 1. పాము: చూ, సర్పము; 2. గుడ్లగూబ: చూ, సకినంపుఁ బులుఁగు; 3. శీఘ్రము: చూ, వెగము. 3; 4. కాకమర్దకము*: చూ, మునిఁడి.
కాకోదుంబరిక, సం. వి. ఆ. స్త్రీ. బొమ్మమేడి*: చూ, బొమ్మమేడి.
కాకోలము, సం. వి. అ. పుం, న. 1. ఎఱ్ఱనిపాము విషము: చూ, విసము. 1; పుం. 2. బొంతకాకి: చూ, వాయసము. 1; 3. రక్తవర్ణముగల యొకానొక పాము: చూ, సర్పము; 1-ళ-(౩); అం. 4. నరకములు ఇరువదియొకటింటిలో నొకటి: చూ, నరకములు.
కాకోలి, సం. వి. ఈ. స్త్రీ. 1. = కారుకొల్లి*: చూ వాయసోలి: 2. తేలుమణి*: చూ, వృశ్చికము. 2.
కాకోలుఁడు, సం. వి. అ. పుం. కుమ్మరి: చూ, చక్రి. 5.
కాక్షము, సం. వి. అ. పుం. 1. కడకన్ను: చూ, లోచనము. 1-ం; 2. మెల్లకన్ను: చూ, నేత్రము. 1.
కాక్షి, సం. వి. ఈ. స్త్రీ. 1. తొగరి: చూ, సురాష్ట్రిజము. 1; 2. తొగరిమన్ను: చూ, సురాష్ట్రిము. 2; 3. అడవితొగరి తీఁగె: చూ, సురాష్ట్రిజము. 3.
కాక్షీవకము, సం. వి. ఆ. పుం. మునగ*: చూ, శిగ్రువు. 1.
కాక్షీవము, —పై.—
కాఁగడ, దే. వి. (కాఁగు + గడ): చూ, రూ-కాగతా. (వా.
కాఁగడా, దే. వి. (కాఁగు + గడ) కొయ్యలేక గుడ్డకొనే యేర్పాటిన చేతిదివ్వటీ. హంస. 3. ఆ. 2౮: చూ, స్నేహాశము. 1-ళ.
కాగరము, అం: చూ, బాణము. 1.
కాగలము, సం. వి. అ. పుం. కాకితము: చూ, పటపత్రము.
కాగారము, సం. వి. అ. పుం. 1. చెడ్డ ఇల్లు: చూ, గృహము.!; 2. గాలి ఇల్లు: చూ, గృహము. 1. (ఇట్టి పదములు పెట్కొలూహ్యంబులు.)
కాగితపుఅట్ట, ద్వ. వి: చూ, అట్ట. 4.
కాగితము, వై.వి. = కాకలఃచూ, పటపత్రము. (రూ-కాకిదము.)
కాగిస, దే. వి. ఒకరకముచేఁప: చూ, మత్స్యము. 1.
కాగ్నేయి, సం వి ఈ. స్త్రీ. మంట: చూ, వహ్ని. 1-౩౬. (ఇట్టి పదము లూహ్యంబులు.)
కాచకుంభదీపన్యాయము, న్యా. లాంతరులోని దీపము ఎంతగాలి వేసినను కదలకుండు విధము.
కాచనికము, సం. వి. అ. న. పండ్లముఱికి: చూ, వండ్లపాఁచి.
కాచపాత్రము, సం. వి. అ. న. గాజుగిన్నె: చూ, పాత్రము. 6.
కాచభాజనము, సం. వి. అ. న —పై.—
కాచమణిన్యాయము, న్యా. కాచముకాచమే (గాజు); మణిమణియే. "మణి ర్లుఠతి పాదేషు కాచ శ్శిరసి ధార్యతే. యథైవాస్తే తథైవాస్తాం కాచః కాచో మణిర్మణిః॥ ఇట్టిదే కాకపికన్యాయము, హంసబకన్యాయము.
కాచమలము, సం. వి. అ. న. గాజుప్పు: చూ, లవణము. 1.
కాచము, సం. వి. అ. న, పుం. 1. —పై.—; 2 = గాజు. గాజునున్ను: చూ, భూమి. 1-౩౪; 3. గాజుపూస: చూ, పూస: 5. కావడిమట్టు: చూ, శిక్యము. 2; 5. కంటితెవులు: చూ, హర్షణము. 2-ళ; 6. దుగ్గానిలో నాలవభాగము; దుగ్గానిలో పదియవభాగము (అని కొందఱు.) (దుగ్గాని = రెండు దమ్మిళ్ళు. టంకమునకు పదియాఱు డబ్బులు కనుక ఆలెక్కప్రకారము ఇక్కడ కానియనఁగా దమ్మిడి.) "శో॥ కాచాయ నీచం కమనీయవాచా..... స్థితే కుచేలే శ్రితమాకుచేలే." : (తె ప.):—
కాచమూల్యేన విక్రీతో హంతః చింతామణి ర్మయా. న్యా. అయ్యో! చింతామణిని గాజుముక్కకమ్ముకొంటిని.
కాచలవణము, సం. వి. అ. న. 1: చూ, కాచమలము; అం. 2: చూ, క్షారములు.
కాచసంభవము, సం. వి. అ, న: చూ, కాచలవణము.
కాచస్థాలి, సం. వి. ఈ. స్త్రీ. వాటల*: చూ, స్థాలి. 2. (రూ-కాలస్థాలి.)

కాచహారిణి, సం. వి. ఈ. స్త్రీ. నల్లయుప్పి*: చూ, లవణి.

కాచిఘము, సం. వి. అ. పుం. 1. బంగారు: చూ, లోహము. 1; 2. ఎలుక: చూ, మూషికము.

కాచిఘుఁడు, సం. వి. అ. పుం. తండ్రిలేనివాఁడు.

కాచితము, సం. విఱ. కావడి యుట్టియం దుంచఁబడిన బిందె కుండ లోనగునవి: చూ, శిక్యితము.

కాచిమము, సం. వి. అ. పుం: చూ, దేవకులోద్భవము*.

కాచివాచిని, సం. వి. ఈ. స్త్రీ. పొట్టిగుమ్మడి*: చూ, మహా ఫలము.

కాఁచు, దే. అ. క్రి. 1. (కాయ) కాచు; 2. (ఎండ) కాయు; అచ్చ. ఆర. కాం. 42; స. క్రి. 3. బాధలు తొలఁగించి రక్షించు. "మముం గావుము ప్రోవుము." హరి పూ. 7, ఆ: చూ. రక్షించు; 4. ఎదురుచూచు: చూ, ప్రతీక్షించు; 5. ఓర్చు; భార. ఉద్యో. 3, ఆ. 114: చూ. సహించు; 6. చూచు: చూ. వీక్షించు.

కాఁచుఁ, దే. వి: చూ. అవేక్ష. 2.

కాఁచుమేపరి, దే. వి. మాంసము తినువాఁడు: చూ. మాంసాహారి.

కాఁచువాఁడు, దే. వి: చూ. రక్షికుఁడు.

కాజి, దే. వి. 1. ఒకరకముచెట్టు; "వెలితమ్మి కాజిపువ్వులు ముడుంగ." పా. 2, ఆ. 50: చూ. వృక్షము; 2. మహమ్మదీయుల ఆచారి.

కాటకము, దే. వి. కఱవు: చూ, దుర్భిక్షము.

కాటపాలెబ్రాహ్మణులు, అం. కపూరియే బ్రాహ్మణులలో నొక తెగవారు: చూ, బ్రాహ్మణులు.

కాటవము, సం. వి. అ. న: చూ, కటుత్వము.

కాటా, హి. వి. పెద్దత్రాసు; ధాన్యాదులు తూఁచు పెద్దతక్కెడ: చూ, త్రాసు.

కాటిక, సం. వి. ఆ. స్త్రీ. అడవి: చూ. విపినము.

కాటికాఁపరి, దే వి. శ్మశానమందు కాఁచువాఁడు. (హరిశ్చంద్రుని కథ గుర్తింపుము.)

కాటికిఁగాళ్ళుచాఁచుట, జా. చావనిద్ధముగా నుంటుట. "నేనిప్పుడు నిరాశ్రయతాదశను మ్రుగ్గి కాటికిఁగాళ్ళుసాఁచుకొని యుంటిని." (నీతిచంద్రిక-విగ్రహము.)

కాటిగాఁడు, దే. వి. ఒకరకము పక్షి: చూ, పక్షి.

కాటిపావఁడు, దే. వి. (కాఁడు + పావఁడు) గోపాలకుఁడు: చూ, మాహాభాద్రుఁడు.

కాటిపావలవాండ్రు, దే. వి. బ. జాలవిద్యచేసెడి ఆటవికజన విశేషము.

కాటిబోఁడు, దే. వి. (కాడు + బోఁడు) ముక్కంటి; కాళ. 3, ఆ. 49: చూ, శివుఁడు. (రూ-కాబోఁడు.)

కాటు, దే. వి. 1. మాడియడుగంటుట: చూ, అడుగంటుట; 2. కఱచిన గాయము; లక్ష్మీ. 4, ఆ. 43: చూ. నరుకు; 3: చూ, కఱచుట.

కాటుక, దే. విఱ చూ. చాఁదు. 1.

కాటుకకంకి, వా. వి. ఒకవిధమైన తెగులువలన చెడిపోయి నల్లఁబడిన జొన్నలోనగువాని వెన్ను.

కాటుకకంటిగుఱ్ఱము, దే. వి. ఇంద్రాయుధమను గుఱ్ఱము: చూ, హయము. 1-౬.

కాటుకకొండ, దే. వి. అంజనపర్వతము: చూ, పర్వతము 1-ం.

కాటుకపట్టు, దే. అ. క్రి: చూ. నలుపుపాఱు; స్వా. 3, ఆ. 18.

కాటుకపిట్ట, ద్వ. వి. ఖంజరీటము: చూ, పిచ్చుక.

కాటుకము, సం. వి. అ. న. కటుత్వము. కాటవము.

కాటుకకాయి, దే. వి. సౌవీరాంజనము: చూ, సౌవీరము 2.

కాటుకతేకులపాము, దే. వి. పులిపెంజర: చూ, సర్పము 1-౪-(౧౭).

కాటులాడు, దే. అ. క్రి. (కాటులు + ఆడు) కలహించు; భార. శాం. 1, ఆ. 45: చూ, వాటులాడు.

కాటువోవు, దే. అ. క్రి. (కాటు + పోవు) అడుగంటు: చూ. శోషించు.

కాఁటెల్లి, దే. వి. ఒకానొక క్షుద్రదేవత: చూ, మహాలక్ష్మి. 3. (రూ-కాఁటి.)

కాఁటి, దే. వి. —పై.—

కాట్రగడ, దే. వి. కంపకోట: చూ, ప్రాచీనము. 1.

కాట్రాయి, వా. వి. అడ్డుగావేసిన తాయి. (పానకములో పుల్ల వంటిది.)

కాట్రేఁడు, దే. వి. (కాపు + తేఁడు): చూ, రూ-కాటితేఁడు. య. 2., ఆ. 3.

కాఠము, వా. యజుర్వేదమున మహామంత్రములుగల యొక భాగము.

కాఠకము, సం. వి. అ. పుం. పాషాణము: చూ, రత్నములు. 1-౧౨-(౫).

కాఠిన్యఫలము, సం. వి. అ. పుం. కపిత్థము*: చూ, వెలఁగ. (పై పెంకు కండకాయ.)

కాడంబము, సం. వా. వి. బాణములగుంపు: చూ, బాణము. 1-౫౬.

కాడు, వై. వి. 1. = కటః. వల్లకాడు: చూ, శ్మశానము; 2. అడవి: చూ, విపినము; 3. చేటు: చూ, రుత్త; 4. మఱపు: చూ, విస్మృతి.

కాడుచేయు, వై. స. క్రి. నాశముచేయు; భీ. 4, ఆ. 80: చూ, పాడుసేయు.

కాడుపడు, వై. అ. క్రి. 1. రూ-కాడ్పడు. కలఁతపడు; హరి. ఉ. 9, ఆ. 42; నిర్వ. 4, ఆ. 76: చూ, సంక్షోభించు; 2. కనఁబడకపోవు. భార. శాం. 3, ఆ 158; భీ. 4, ఆ. 58. (పే్. కాడుపఱచు): చూ, వమ్ముపోవు.

కాడ్పడు, —పై.—

కాణము, సం. వి. అ. పుం 1. కాకి: చూ, వాయసము. 1; 2. తెల్లకాకి: చూ. వాయసము. 1; వై. వి (1). = ఖాదన. గుఱ్ఱము మొదలగువాని యొక్క యులవలు లోనుగాఁగల భక్ష్యము; భార. ఉద్యో. 1, ఆ. 93: చూ, సాదము. (1)-౫౫.

కాణయాచి, దే. వి. 1. చిరకాల వాసస్థానము; రామా. 6. ఆ. 193: రూ-కాణాచి; విణ. 2. చిరకాలానుభవము కలది: రూ-కాణాచి.

కాణాచి. —పై.— (1.-విజ. 1, అ. 20; 2.- కళా. 3, ఆ. 191.)

కాణాదము, అం. కణాదఋషిప్రోక్తన్యాయశాస్త్రము (తర్కము రెండు విధములు :— న్యాయము, కాణాదము.): చూ, తర్కము.

కాణి, పై. వి. = కాకిణి: చూ, దుడ్డు. (రూ-కాని.)

కాణుఁడు, సం. వి. అ. పుం ఏకాక్షుఁడు: చూ, ఒంటికంటి వాఁడు.

కాణ్వకము, సం. వి. అ. పుం. కాకి: చూ, వాయసము. 1.

కాణ్వులు, అం. మహారాష్ట్ర బ్రాహ్మణులలో నొకతెగ. వీరు శుక్ల యజుర్వేదులలో నొక శాఖవారు. వీరిది శతపథ బ్రాహ్మణము. కాత్యాయన సూత్రము. ప్రథమశాఖీయు లనంబడుదురు: చూ, బ్రాహ్మణులు.

కాత, దే. ద్ర. అగుఁగాక, అంగీకారార్థకము: చూ, సమ్మతి. 1. (ఆశీరర్థమునందు తద్ధర్మార్థకక్రియల కనుప్రయుక్తమగు శబ్దము. "అఖిలభూతములకు నానందమగుఁగాత." మార్క. 8, ఆ. 9.): రూ-కావుత.

కాతసు. వా. వి. లక్ష్యము. "వానిని కాతరుచేయను": చూ, లక్ష్యము. 1.

కాతరుఁడు, సం. విశే. అధీరుఁడు, భయశీలుఁడు (అని కొందఱు): చూ, వెఱపరి.

కాతరము, సం. వి. అ. న. కాతలమను చేఁప: చూ, మత్స్యము. 1-౩౧.

కాతలము, —పై.—

కాతా, ఖాతా, హిం. వి. ఇచ్చి పుచ్చుకోలు లెక్క.

కాతాళము, దే. వి. కోపము, జై. 7, అ. 94: చూ, రోషము.

కాతిలలు, సం. వి. అ. న. బ. పొట్టి నువ్వులు*: చూ, నువ్వులు.

కాతువరిక, సం. వి. అ. స్త్రీ. —పై.—

కాతృణము, సం. వి. అ. న. కామంచి*: చూ, తృణము. 1.

కాత్యాయనము, అం. 1: చూ, కల్పము. 2: చూ, స్మృతులు.

కాత్యాయని, సం. వి. ఈ. స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1. 2. సగము వయసుచెల్లి కావిచీరగట్టిన విధవ: చూ, స్త్రీ. 1-౧౪౧.

కాత్యాయనీయము, అం: చూ, పంచసూత్రములు.

కాత్యాయనుఁడు, సం. వి. అ. పుం. వరరుచిమహర్షి: చూ, ముని. 1.

కాత్సు, సం. వి. ఇ. స్త్రీ. తొవరిమన్ను: చూ, సురాష్ట్రజము. 2.

కాదంబ, సం. వి. ఆ. స్త్రీ. పెద్దబోడతరము*: చూ, ముండరిక.

కాదంబకము, సం. వి. అ. పుం. అమ్ము: చూ, బాణము. 1.

కాదంబము, 1. —పై.— (రూ-కదంబము - కడంబము - కలంబము.) 2. మధురముగాఁ బలుకు హంస: చూ, హంస; 3. చెఱకు: చూ, సుకుమారము. 1-౬; విణ. 4. కడపచెట్టు సంబంధమైనది.

కాదంబరము, సం. వి. అ. న. 1. పెరుగుమీఁది తెట్టె: చూ, స్తన్యము. 1-౨౪, మీగడ; 2. వాద్యవిశేషము: చూ, వీణ. 1-౨౫; 3. ఎల్ల: చూ, సీమ. 1; 4. కల్లు: చూ, సుర. 2-౬; 5. కడిమిపూలకల్లు: చూ, సుర. 2-౧౧; 6. పక్వమైన చెఱకురసమునఁ జేసిన కల్లు. శీధువు: చూ, సుర. 2-౬.

కాదంబరి, సం. వి. ఈ. స్త్రీ. 1. కల్లు: చూ, సుర. 2; 2. ఆఁడు కోయిల: చూ, పికము; 3. ఆఁడుగోరింక: చూ, శారిక. 1; 4. నలువరాణి: చూ, సరస్వతి. 1; 5. ఒకానొక కావ్యము: చూ, కావ్యములు; 6. కాదంబరీ కావ్యకర్త బాణుఁడు.

కాదంబరీబీజము, సం. వి. అ. న. సురాబీజము.

కాదంబర్యము, సం. వి. అ. పుం. సీరుకడిమి*: చూ, నీపము.

కాదంబిని, సం. వి. ఈ. స్త్రీ. మేఘపంక్తి: చూ, మేఘము. 1.

కాదరి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకనది: చూ, నది; 2. పసుపు: చూ, వర్ణము. 6-౭; 3. లంజె: చూ, వేశ్య.

కాదలి, సం. వి. ఈ. స్త్రీ. అరటి*: చూ, రంభ. 2. (రూ-కాదళి.)

కాదా, దే. అవ్య. (కాదు + ఆ): చూ, కద. 3.

కాదాచిత్కము, సం. విణ. ఒకానొకప్పుడు కలుగునది: చూ, కదాచిద్భవము.

కాది, సం. వి. ఈ. స్త్రీ. కకారమును మొదలుగాగలది. (కాదివిద్య యని మంత్రశాస్త్రప్రసిద్ధము.)

కాదు, దే. అవ్య. నఞ్ అనెడు: చూ, లేదు. 2.

కాదె, దే. అవ్య. (కాదు + ఎ) కాదా; భార. శాం. 1, ఆ. 79: చూ, కద 3.

కాదే, దే. అవ్య. (కాదు + ఏ) —పై.— వి. పు. 7, ఆ. 183.

కాద్రవేయుడు, సం. వి. అ. పుం. కద్రువ కొడుకు, పాము: చూ, సర్పము.

కాధేనుపు, సం. వి. ఉ. స్త్రీ. సుకత: చూ, ధేనువు (ఇత్యాదిపదము లూహ్యంబులు.)

కాన, దే. అవ్య. 1. తెనుగు సంబోధనంబున అనుప్రయుక్తమగు శబ్దము. "తల్లికాన-సామికాన" మొ; దే. ద్ర. 2. కనుక: చూ, హేతువు; పై. వి. 3. = కానన. అడవి: చూ, విపినము.

కానఁబట్టు, దే. అ. క్రి. (కానన్ + పట్టు) కనఁబడు; రా. యు. కాం. 15: చూ, ప్రత్యక్షమగు.

కానఁబడు, దే. అ. క్రి. —పై.—

కాననయేరండము, సం. వి. అ. పుం. అడవిఆముదము.

కాననము, సం. వి. అ. న. 1. = కాన-కోన. అడవి: చూ, విపినము; 2. ఇల్లు: చూ, సదనము. 1; 3. మనుష్యులు వేసి పెంచినతోఁట: చూ, వనము. 2; 4. బ్రహ్మముఖము.

కాననారి, సం. వి. ఇ. పుం. జమ్మి*: చూ, శమి.

కాననివాడు, దే. విణ. అంధుఁడు; భాగ. 7. స్కం. 182: చూ, గ్రుడ్డి.

కానపుంజు, ద్వ. వి. గునపనకోడి: చూ, పుంజు.

కానరము, సం. వి. అ. న. కాఱుపోతు: చూ, మహిషము.

కానరానడుగులుగలమేటి, దే. వి. పాము: చూ, సర్పము.

కానరానిచుక్క, ద్వ. వి. అభిజిత్తు: చూ, రిక్క. 1.

కానరానివాఁడు, దే. వి. 1. అంధుఁడు: చూ, గ్రుడ్డి; 2. కనఁబడనివాఁడు; (సం ప.):— అంతర్హితుఁడు, అగోచరుఁడు, అదృశ్యుఁడు.

కానరేఁగు, దే. వి. ములువెలమ*: చూ, రేఁగు. 1.

కాని, పై. వి. 1. = కాకిణి. ఒకఅణాలో నాలవవంతు; రుక్మాం.

3. ఆ. 45: చూ. దుడ్డు; దే. అవ్య. 2. వికల్పమును తెలుపును. "నేఁడుకాని రేపుకాని వచ్చును.": చూ. వికల్పము. 2; ఏ. రూ-కానీ. తక్కినయనుసర్థము తెలుపును. భార.ఉద్యో. 2,ఆ. 137 (హిం-అన్): చూ. వినా; వా. 4. లక్ష్యపెట్టకుండుటను తెలుపును.

కానిక, దే. వి. ఉపహారము; భార ఆను. 4. ఆ. 433: చూ. సూడిద (రూ-కానికె).

కానికూడు, జా. తగనికూడు, నీచార్జనము. "కానికూడు తినినను కడుపునిండవలెను."

కానిత్రోవ, దే. వి. ఆకాశమార్గము లేక నక్షత్రమార్గము: చూ. ఉత్పథము.

కానిపని, దే వి. చెడ్డపని: చూ. వ్యళీకము. 2.

కానిపించు, దే. అ. క్రి. 1. రూ- కనిపించు. కళా. 2. ఆ. 93: చూ. ప్రత్యక్షమగు; ప్రే. 2. కనఁజేయు. — పై. —

కానిమాట, దే. వి. ఊఱక మోపిననింద: చూ. నెగ్గింపు.

కానివాఁడు, దే. వి. అంబేద: చూ. నిష్ప్రయోజకుఁడు.

కానిష్ఠనేయుఁడు, సం. వి. అ. పుం. చెల్లెలికొడుకు: చూ. మేనల్లుఁడు.

కానిస్టేబిలు, వా. వి. రక్షకభటుఁడు.

కానీ, దే. అవ్య. 1. వికల్పమును తెలుపును; ఆము. 2, ఆ. 26: చూ. వికల్పము. 2; 2. వినార్థకము. కాశీ. 2, ఆ. 9: చూ. వినా; 3. ఆలాగునేచేయుము అనుటను తెలుపును. "ఆలాగునే కానీ."

కానీనుఁడు, సం. వి. అ. పుం. 1. కన్యకకొడుకు: చూ. సూనుఁడు. 1-ఎ; 2: చూ, కర్ణుఁడు; 3. వ్యాసుఁడు: చూ, ముని. 1; అం. 4. పుత్రులు పన్నిద్దటిలో నొకఁడు: చూ. పుత్రులు.

కానీయరా, వా. వి. 1. వెఱపించెడుమాట; 2. అంపును. (రూ కానీరా).

కాను, దే. వి. 1. పీళ్ళుకలియని మజ్జిగ: చూ. మజ్జిగ. 2 ఉప్పుగడ్డి*: చూ. తృణము 1 వా. వి. 3 కాఁపాగము.

కానుక, దే వి॥ కావ్య. ఉపహారము; భాగ. 10. స్క్రం ఉ. 170: చూ. లంచము.

కానుగు, దే. వి. రూ-కాఁనుగు *: చూ. శాదమ్నము.

కానున్నదికాకమానదు, లో. ఉ.- "కానున్నది కాకమానదు కానున్నది కాకమానదు నిన్ననఁబనియేమున్నది." (ధర్మజ రాజసూయము)

కానుపు, దే వి 1. రూ- కాన్పు. ప్రసూతి: చూ. ప్రసవము; 2. రూ-కాన్పు. చూపు; హరి. ఉ. 7, ఆ: చూ. లక్షణము. 3.

కాన్క, దే. వి: చూ. రూ- కానుక.

కాన్పించు, దే. అ. క్రి: చూ. రూ- కానిపించు.

కాన్పు, దే. వి: చూ. రూ- కానుపు.

కాన్యకుబ్జము, సం. వి. అ. న: చూ. రూ- కన్యాకుబ్జము.

కాన్యజి, నం.వి. ఆ. స్త్రీ. నదియను నంచదర్శ్యము: చూ. రాజార్హము. 1-ఠ.

కాపంతము, దే. వి. కుక్కనుగట్టెడి కొయ్య; ఆం. భా. ద్వి. భా. 290: చూ. స్తంభము. 1.

కాపటికుఁడు, సం. వి. అ. పుం. 1. ఇంద్రజాలికుఁడు: చూ, ప్రాతిహారకుఁడు; 2. సిసువుఁడు: చూ, శిష్యుఁడు; 3. కూరదినుసులను తినుటను విధించువాఁడు.

కాపట్యము, సం. వి. అ. న. జిత్తు, కపటము: చూ. వ్యాజము. 1.

కాపథము, సం. వి. అ న. 1. నీరు వట్టివేరు *: చూ. వట్టివేరు. అం. 2. కుత్సితపుత్రోవ: చూ. మార్గము. 1.

కాపరి, దే. 2. (కాపు+అరి) మనుపరి; భాగ 10. స్క్రం; 482: చూ. రక్షకుఁడు.

కాపలా, వా. వి కాపలాయుండుట.

కాపాడు, దే. అ. క్రి. (కాపు+ఆడు) బాదలుతొలగించి రక్షించు: చూ. రక్షించు.

కాపాడుట, దే. వి. కాపుగడ: చూ. రక్షణము.

కాపాలము, సం. వి. అ. న 1. అష్టాదశ కుష్ఠలలో నొకటగు వాతికకుష్ఠము: చూ. సితము.1-ళ; అం. 2: చూ. మతములు, 3: చూ. అస్త్రములు.

కాపాలి, సం. వి. ఈ. స్త్రీ. కోమటిది: చూ. వైశ్య.

కాపాలికుఁడు, సం. వి అ. పుం. కాపాలికమతము గలవాఁడు.

కాపాలికేయుఁడు, అం: చూ, రుద్రులు.

కాపి, వా. వి. 1. అచ్చరములబంతి: చూ. వఱివడి; 2. నకలు: చూ. ప్రతి. 2; 3. కాపిగింజ; 4. కాపీగింజల పొడి పాలలో కలిపి త్రాగెడి ద్రవపదార్థము, (రూ-కాపీ-కాఫీ).

కాపిలము, సం. వి, అ. న, 1.కపిలమతము; 2. సాంఖ్యశాస్త్రము; అం; 3: చూ, ఉపపురాణములు.

కాపిళము, సం. వి. అ. న. కల్లు: చూ, సుర. 2.

కాపిశాయనము, —పై —

కాపిశాయిని, సం. వి. ఇ. న. —పై.—

కాపిశేయము, సం. వి. అ. పుం. పిశాచము: చూ, భూతము

కాపీనసము, సం. వి. అ. పుం. పడిసెము: చూ, రొంప.

కాపు, దే. వి. 1. కాపుగడ: చూ, రక్షణము; 2. కాయలు కాచుట.

కాపుగడ, దే. వి. కాపు: రా. అ, కాం. 138. పుట: చూ, రక్షణము.

కాపురుషుఁడు, సం. వి. అ. పుం. కుత్సితపురుఁడు: కాపూరుషుఁడు, గేహేనర్ది.

కాపూరుషుఁడు, —పై.—

కాపృథ్వి, సం. వి. ఈ. స్త్రీ. చెడ్డనేల: చూ, భూమి 1-ఐ. (ఇట్టిపదము లూహ్యంబులు.)

కాపేయము, సం. వి. అ. న. 1. కోతిబుద్ధి; 2. కోతి ర్మ; 3 కోతులగుంపు; దే. వి. (1) కృపణత: చూ దయ.

కాపోతము, సం. వి. అ. న. 1. పావురముల గుంపు: చూ పావురము; 2. అంజనవిశేషము: చూ, సౌవీరము.

కాపోతాంజనము, సం. వి. అ న. అంజనవిశేషము: చూ, సౌవీరము.

కాప్యకిల్బిషి, సం. వి. అ. పుం. తన చిత్తమున పాపముంచి మాట్లాడుట. రూ-కాప్యకారము.

కాప్యకౌషము, సం. వి. అ. పుం. —పై.—

కాఫలము, సం. వి అ. పుం: చూ, మినగుమ్మడు*: చూ, పర్వతోభద్ర. 1-ఐ.

కాపాలము. సం. వి అ. న. చెడుగొడ్డలి: చూ, ముద్గరము.
కాపి, కాఫీ. వా. వి: చూ, కాపి. 3-4.
కాఫీట్కారము. సం. వి. అ. పుం. ఏనుఁగు చెడ్డకూఁత: చూ, స్వరము. 2-౪౬-(౧౧౭).
కాఁ పు. దే. వి. 1. తామరలోనగువాని కాఁడ; హరి. పూ. 7, ఆ. 51: చూ, సహస్రపత్రము. 1-౯; 2. ఆకులనరము: చూ, పర్వరీణము; 3. కూరాకులోనగువాని కాఁడ: చూ, కాఁడ. 4; 4. తొడిమె: చూ, వృంతము; 5. గొడుగులోనగువాని దండము. హరి. పూ. 7, ఆ. 178; (కనకపు కామతోమరము, పడగకామ, బంగరు కామకుంచె మొదలగునవి); 6. మగగుఱి. చూ, శిశ్నము; 7. చనుమొన: చూ, స్తనము. 1.
కామంగామి. సం. విణ. న్. స్వేచ్ఛాగమనశీలుఁడు: కామగామి, కామచారి.
కామంచి, వై. వి. 1. = కామంజిక, కత్తృణము: చూ, తృణము 1. (రూ-కావంచి); 2. నల్లబుడుసర*: చూ, వాయసి.
కామంజిక. సం. వి. ఆ. స్త్రీ = కామంచి. కత్తృణము*: చూ, తృణము. 1.
కామందకార్యర్థశాస్త్రము, అం. దండనీతియను శాస్త్రము: చూ, విద్యలు.
కామంధమి, సం. వి న్. పుం. కంచరి: చూ, కాంస్యకారుఁడు: (చూ, స్వర్ణకారుఁడు.)
కామకళ, సం. వి. ఆ. స్త్రీ. కలయిక. రతి: చూ, సంయోగము.
కామకూటము, సం. వి అ. పుం. 1. వేశ్యాప్రణయము; 2. వేశ్యావిభ్రమము; 3 బ్రహ్మరాక్షిససంహతి.
కామకేళి. సం వి. ఇ, ఈ. స్త్రీ. 1. సురతము: చూ, సంయోగము; విణ. 2. షిద్దుఁడు: చూ, విటుఁడు.
కామగుణము, సం వి అ. పుం. చెలిమి: చూ, స్నేహము. 1.
కామఖడ్గదళ. సం. వి. ఆ స్త్రీ. బంగరుమొగలి: చూ, మొగలి
కామగామి, సం. విణ. న్: చూ, రూ-కామంగామి.
కామచారి. 1 —పై.—; 2. కాముకుఁడు: చూ, వలపుకాఁడు; 3. చటకము: చూ, పిచ్చుక.
కామజంబులు. అం. ద్యూతము, వేఁట, స్త్రీ, పానము. అర్థదూషణము. (5).
కామజానము. సం. వి. అ. పుం. కోయిల: చూ, పికము.
కామజుఁడు, సం. వి. అ. పుం. మరుఁడు: చూ. మన్మథుఁడు.
కామత, సం. వి. ఆ. స్త్రీ. ముయ్యాకుపొన్న*: చూ. సాలపర్ణి
కామతాత, సం. వి అ. పుం. వెన్నుఁడు: చూ. విష్ణువు 1.
కామతాలము, సం. వి. అ పుం. కోయిల: చూ, పికము.
కామద, సం. వి. ఆ. స్త్రీ. కామధేనువు: చూ, ధేనువు.
కామదుఁడు. పం. విణ. కోరికలనిచ్చువాఁడు.
కామదుఘ, సం. వి. ఆ. స్త్రీ: చూ. కామద.
కామమాతి, సం. వి. ఈ. స్త్రీ. కలిగొట్టు*: చూ, స్థాలి. 2.
కామమాతిక, సం. వి ఆ. స్త్రీ. కాందేరి*: చూ. నాగదంతి.
కామదేవుఁడు. సం. వి. అ. పుం. వలపురాయఁడు: చూ, మన్మథుఁడు.
కామధక్కా, సం. వి హ్రా. పుం. 1. ముక్కంటి: చూ, శివుఁడు; 2 సన్నాసి: చూ, సన్న్యాసి 1. (యోగాభ్యాసముచేయుయోగి.)
కామధుక్కా, సం. వి. హ్రా. స్త్రీ: చూ, కామధేనువు.
కామధేనువు, సం. వి. ఉ. స్త్రీ. 1. కోరినవస్తువు లిచ్చెడి వేల్పు టావు: చూ, ధేనువు; 2. మహాదానములు పదునాఱింటిలో నొకటి: చూ, మహాదానములు.
కామధ్వంసి, సం. వి. న్. పుం. వలరాజుసూఁడు: చూ, శివుఁడు. 1.
కామన, సం వి. అ. స్త్రీ. ఇచ్ఛ: చూ, వాంఛ.
కామనము, సం. వి. అ. పుం. కంగేలి*: చూ, హేమపుష్పము; విణ. 2. ఇచ్ఛగలది: చూ, వాంఛ. 1-౩౧; 3. చక్కనిది: చూ, హృద్యము.
కామనిక, సం. వి. అ. స్త్రీ. కనుపాప: చూ, లోచనము. 1-౧౧.
కామనుఁడు, సం. విణ. 1 ఇచ్ఛగలవాఁడు, స్త్రీకాముకుఁడు: చూ, వలపుకాఁడు; 2. అందగాఁడు: సౌందర్యవంతుఁడు.
కామపత్ని, సం. వి. ఈ. స్త్రీ. రతి: చూ, సంయోగము.
కామపాలుఁడు, సం. వి. అ. పుం. బలదేవుఁడు: చూ, హలాయుధుఁడు.
కామపీడితుఁడు, సం. విణ. కామాతురుఁడు: చూ, వలపుకాఁడు
కామప్రపము, సం. వి. అం. పుం. కలియిక లాగులు: చూ, రతిబంధములు.
కామఫలము, సం. వి అ. పుం. మహారాజామ్రము*: చూ, మామిడి.
కామముందిరము. సం. వి. అ. న. ఆఁడుగుజీ: చూ, భగము. 12.
కామముహము, సం. వి. అ. పుం. చైత్రపౌర్ణిమ, చిత్తా నక్షత్ర యుక్తమగు పున్నమ: చూ, పున్నమ.
కామము. సం. వి. అ. న. 1. కోరిక: చూ, వాంఛ; 2 మత్తు: చూ, మదము. 1; 3. పురుషరజస్సు: చూ, రేతస్సు. 1; పుం. 4. ఇచ్ఛ: చూ, వాంఛ, 5 క్రి. విణ. అ. న. ఇచ్ఛ వచ్చినట్లు అలవో: చూ, యథేచ్ఛము; అం 4: చూ, పురుషార్థములు; 5. (స్వభార్యయందే) కామము: చూ, రాజముఖ్యగుణములు; 6: చూ, అరిషడ్వర్గములు; 7: చూ, హేయగుణములు: 8. కామము అనఁగా మనప్పు మొదలగు పంచేంద్రియములచేత కోరఁబడిన విషయానుభవసుఖమును గోరుట. ఇది మన్మథదైవత్యమై ధర్మార్థములకంటె నిహపరలోక సుఖసాధకమై మోక్షకరంబై యుండును.
కాపుమిత, సం. విణ. కాపుకుఁడు: చూ, వలపుకాఁడు.
కామరుచి. అం: చూ, శస్త్రములు.
కామరూప. అం. కామశాస్త్రమునందలి కామరూప దేశస్త్రీలలో నొకతె: చూ, స్త్రీ. 1-౩.
కామరూపము. సం. వి. అ. న. ప్రాగ్జ్యోతిషనగరము: చూ, దేశము; పుం. 2. కామరూపమను దేశము: చూ, దేశము; విణ 3 మనోజ్ఞమగు రూపము: చూ, సౌందర్యము; అం: చూ, శస్త్రములు.
కామరూపి, సం. వి. న్. పుం. 1. ఊనరవెల్లి: చూ, సరటము 1-౨; 2. ఖేచరుఁడు: చూ, విద్యాధరుఁడు
కామరూపిణి, సం. వి. ఈ స్త్రీ. అశ్వగంధ*: చూ, పెన్నేరు.

కామరేఖ, సం. వి. ఆ. స్త్రీ. బోగముది: చూ, వేశ్య.
కామల, సం. వి. ఆ. స్త్రీ. = కామెల: చూ, పసరిక.
కామలత, సం. వి. ఆ. స్త్రీ మగగుఱి: చూ, శిశ్నము.
కామలము, సం. వి. అ. పుం. 1. = కామల: చూ, పసరిక; 2. మరుభూమి: చూ, భూమి.1-3౬; 3. వసంతఋతువు: చూ, మాసద్వయము: (చూ, ఋతువులు.)
కామలుఁడు, సం. విణ. 1. కాముకుఁడు: చూ, వలపుకాఁడు; 2. లంజెకాఁడు: చూ, విటుఁడు.
కామవతి, సం. వి. ఈ. స్త్రీ. అంకపీలి*: చూ, బ్రహ్మనిపసుపు.
కామవల్లభ, సం. వి. ఆ. స్త్రీ. చందిరిక: చూ, వెన్నెల.
కామవల్లభము, సం. వి. అ పుం. ఆమ్రము*: చూ, మామిడి.
కామవ్యంత, సం. వి. ఆ. స్త్రీ. కలిగొట్టు*: చూ, స్థాలి 2.
కామవృక్షము, సం. వి. అ. పుం. బదనిక*: చూ, వదనిక.
కామవృద్ధినామము, సం. వి. అం. పుం. పొట్టికొమ్మలాడలుగల చెట్టు: చూ, హ్రీస్వశాఖాశిఫము.
కామశరము, సం. వి. అ. పుం. ఆమ్రము*: చూ, మామిడి.
కామశాస్త్రము, సం. వి. అ. న. కొక్కోకము మొదలైనవి: చూ, కామము. 8.
కామసఖము, సం. వి. అ. పుం. వసంతఋతువు: చూ, మాసద్వయము: (చూ, ఋతువులు.)
కామసుతుఁడు, మన్మథుని కొడుకు: చూ, విశ్వకేతువు.
కామాంకుశము, సం. వి. అ. పుం. 1. గోరు: చూ, నఖము; 2. మగగుఱి: చూ, శిశ్నము.
కామాంగము, సం. వి. అ. పుం. ఆమ్రము*: చూ, మామిడి.
కామాంతకము, సం. వి. అ. పుం. ఏడుపు: చూ, దుఃఖము.
కామాంతకుఁడు, సం. వి. ఆ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.
కామాంధ, సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి: చూ, మృగమదము.
కామాంధము, సం. వి. అ. పుం. కోయిల: చూ, పికము.
కామాటము, వై. వి. = కర్మఠ: రాచూ. 8, ఆ. 185: చూ, మోటపని.
కామాటి, వై. విణ. = కర్మఠ. (కామాటము + ఇ) మోటపని చేయువాఁడు.
కామాతురుఁడు, సం. విణ. కామార్తుఁడు: చూ, వలపుకాఁడు.
కామాధిదేవత, సం. వి. ఆ. స్త్రీ. త్రయోదశితిథి: చూ, తిథి. 1.
కామాయుధము, సం. వి. అ. న. 1. కామదేవాస్త్రము: చూ, బాణము. 1-౨౬; 2. మహారాజచూతము*: చూ, మామడి.
కామాయువు, సం. వి. న్. పుం. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.
కామారణ్యము, సం. వి. అ. న. మనోజ్ఞమైన వనము: చూ, వనము. 2.
కామారి, సం వి. ఇ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు. 1.
కామార్తాహి ప్రకృతికృపణా శ్చేతనాచేతనేషు. న్యా. కామార్తులు యుక్తాయుక్తవివేకశూన్యులు; గానఁ జేతనాచేతనములను దీనులై యాచింతురు.
కామాస్తుఁడు, సం. విఱ: చూ, కామాతురుఁడు.
కామాలిక, సం. వి. ఆ. స్త్రీ. కల్లు: చూ, సుర. 2.
కామాళువు, సం. వి. ఉ. పుం: చూ, రక్తకాంచనము*.

కామి, సం. వి. ఇ. పుం. 1. కాముకుఁడు: చూ, వలపుకాఁడు; విణ. 2.—పై.—; వి. ఇ. న్. 3. జక్కవ: చూ, చక్రవాకము; 4. పారావతము: చూ, పావురము: ఇ. స్త్రీ. 5. ఇచ్ఛ: చూ, వాంఛ; 6 రతి, మన్మథుని భార్య: చూ, భార్య; ఇ. పుం. 7. లంజెకాఁడు: చూ, విటుఁడు.
కామికము, సం. వి. అ. పుం. 1. కన్నియలేడి: చూ, మహాపక్షము; అం. 2: చూ, తంత్రములు.
కామికాగమము, అం: చూ, ఆగమములు: (చూ, ఉపవిద్యలు.1-ం.)
కామిని, సం. వి. ఈ. స్త్రీ. 1. ప్రియసంగమమునందు మిక్కిలి ఆసగల యాఁడుది: చూ, స్త్రీ; 1-౧౪-౨; 2. ఆఁడు: చూ, స్త్రీ; 3. ఆఁడుజక్కవ: చూ, చక్రవాకము; 4. ఆఁడు పావురము: చూ, పావురము; 5. బదనిక*: చూ, వదనిక; 6. అంకోలగిరి*: చూ, ద్రోణకణము.
కామినీశము, సం. వి. అ. పుం. మునగ*: చూ, శిగ్రువు. 1.
కామేస్వతాంపశ్యతి, న్యా. కాముకుఁడు తన వలచిన యువతి యొక్క చేష్టలన్నియుఁ దన్నుఁగూర్చినవనియే తలంచును.
కాముఁడు, సం. వి. అ. పుం మరుఁడు: చూ, మన్మథుఁడు.
కాముక, సం. వి. ఆ. స్త్రీ. గంధపుష్పాలంకారములయం దపేక్షగల యాఁడుది: చూ, స్త్రీ. 1-౧౪౩.
కాముకకాంత, సం. వి. ఆ. స్త్రీ. అతిముక్తలత, పూలగురివెంద*: చూ, తులాబీజము.
కాముకప్రియము, సం. వి. అ. పుం. కస్తూరి వసుపు*: చూ, వర్ణము. 6-౭. (౨.)
కాముకము, సం. వి. పుం. 1. ఇరుగుడు*. చూ, శింకువ; 2. నెమ్మి*: చూ, తినాసము; 3. పూలగురివెంద*: చూ, తులాబీజము; 4. కంగేలి*: చూ, హేమపుష్పము; విణ. 5. ఇచ్ఛగలది: చూ, వాంఛ. 1-౩౧.
కాముకి, సం. వి. ఈ. స్త్రీ. సంభోగమునం దిచ్ఛగల యాఁడుది: చూ, స్త్రీ. 1-౩౬.
కాముకుఁడు, సం. విఱ. కామయిత: చూ, వలపుకాఁడు.
కామ్యుతి, సం. వి. ఇ. స్త్రీ. చెడ్డచావు: చూ, సావు. 1-౪. (ఇట్టి శబ్దంబు లూహ్యంబులు.)
కామ్యత్తిక, సం. వి. ఆ. స్త్రీ. చెడ్డమన్ను: చూ, భూమి. 1-౩౫.
కామెల, వై. వి. = కామల: చూ, పసరిక.
కామేశ్వరి, సం. వి. ఈ. స్త్రీ. పరాశక్తి: చూ, మహాలక్ష్మి. 3.
కామేశ్వరుఁడు, సం. వి. ఆ. పుం. సగుణబ్రహ్మము.
కామేష్టము, సం. వి. అ. పుం. రాచమామిడి*: చూ, మామిడి.
కామోత్సవము, సం. వి. ఆ. పుం. నూతనదంపతుల కలియిక: చూ, సంయోగము.
కామ్యానము, సం. వి. అ. న. కోరినది ఇచ్చుట. ప్రవారణము: చూ, స్పర్శము. 3-౬.
కామ్యము, సం.వి.అ.న.1. అగ్నిహోత్రాది; విణ. 2. కోరఁదగినది: చూ, వాంఛ. 1-౩౨; పుం. 3. సర్జకము*: చూ, వేఁగిస.
కాయ, దే. వి. 1. చెట్టునఁగాచెడుకాయ: చూ, ఫలాటువు. 2; 2. కఠినవస్తుసంస్పర్శనముచే హస్తాదులయందు కాఁచెడు కాయ; భార. విరా. 2. ఆ. 221: (సం. వ.):— కిణము, ఖాటి; 3. కంటితెవులు: చూ, హర్షణము. 3-౩; 4. పెసలు లోనగువాని పైతోలు: చూ, శింబి; 5. జూదమునందలి

సారెలోనగువది: చూ, పాచిక; 6. వీజె సొరకాయ; హరిశ్చ. 2, అ. 106.

కాయకంటి, దే. వి. (కాయ + కన్ను) రూ-కాయకన్నేటి, కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

కాయకన్ను, దె. వి. కాయకాచినకన్ను: చూ, లోచనము. 1-ఎ.

కాయకము, దే. వి. జీవనము: చూ, బ్రదుకు. 1.

కాయజలము, సం. వి. అ. న. ఉచ్చ: చూ, మూత్రము.

కాయజుఁడు, సం. వి. అ. పుం. రూ. కామజుఁడు, మరుఁడు: చూ, మన్మథుఁడు.

కాయధాన్యములు, వా. వి. బ. దక్షిణపుగాలిచేఁ బండెడు ఉలవ, పెసర, కంది మొదలగునవి. ఈ తరగతి లోనివానిని పయరలు, అపరాలు అందురు: చూ, ధాన్యము.

కాయపెండలము, దే. వి. ఒకరకము పెండలము*.

కాయబలనము, సం. వి. అ. న. కవచము: చూ, వారవారణము.

కాయమానము, సం. వి. అ. న. పందిరి: చూ, సదనము. 1.

కాయమానములు, అం. మల్లశాస్త్రముకోనివి:— విష్ణుచక్రము, రామబాణము, నాగబంధము, తొలకరిమెఱుపు, అల్లిమత్తు, విస్సందు, హస్తాభరణము, పదఖండనము, ఉరిత్రాడు, లోబిత్తరి, వెలిబిత్తరి, సర్పాంకుశము. (12.)

కాయము, సం. వి. అ. పుం. 1. మేను: చూ, శరీరము; 2. గుంపు: చూ, సమూహము; 3. అలవాటు: చూ, స్వభావము; 4. చిహ్నము: చూ, లక్షణము. 1; విణ. 5. ఋషిదేవతాకము. ఋషితర్పణ యోగ్యస్థానము. "స్వల్పాజ్ఞుళ్యో ర్మూలేకాయమ్." = చిటికెనవేలు దర్భవ్రేలు పినిమొదట ఋషితీర్థ ముండును. పులస్త్యాదిప్రజాపతులు దేవతలుగాఁ గలిగినది పులస్త్యాదిప్రజాపతులు ఋషులు గనుక ఆప్రదేశముల వలననే ఋషితర్పణము నేయవలెననుట అని భావము; అ. న. 6. చలిపందిలి: (చూ, పానీయశాలిక.): చూ, సదనము. 1; అం. 7: చూ, కరణములు: (చూ, త్రయము.)

దే. వి. (1) బాలింతకిచ్చెడు మందు, స్పర్మ్య: చూ, మందు.1.

కాయలాసి, ద్వ. వి. తప్పవద్లుగలవాసి, ఆగాడి, కాయధాన్యము. "కాఁపు కాయలు కొలిపించినాఁడు." (కాయలు = గట్టిగింజలేనివడ్లు).

[బలనము

కాయవలనము, సం. వి. అ. పుం. కవచము: చూ, రూ.కాయ

కాయస్థ, సం. వి ఆ. స్త్రీ. 1. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1; 2. కరక*: చూ, హరీతకి. (రూ-వయస్థ); 3. దారి: చూ, మార్గము. 1; 4. కాకుకొల్లి*: చూ, వాయసోలి; 5. తొలసి*: చూ, హరిప్రియ. 3; 6. ఆత్మ: చూ, హంసుఁడు. 2; 7. కాయతీజాతి.

కాయస్థుఁడు, సం. వి. అ. పుం. 1. లెక్కవ్రాయువాఁడు, కరణము: చూ, పంజీకరుఁడు; 2. ఆత్మ: చూ, హంసుఁడు. 2; 3. పరమాత్ముఁడు: చూ, పరమాత్మ; 4. బ్రాహ్మణస్త్రీయందు క్షత్రియునకు జన్మించినవాఁడు.

కాయావరోహణేశ్వరుఁడు, సం. వి. అ. పుం నాగపట్టణము నందలి ఈశ్వరుఁడు: చూ, శివుఁడు.

కాయాసక్తి, సం. వి. ఇ స్త్రీ శరీరాభిమానము; కాయేహ.

కాయిక, సం. వి. ఆ. స్త్రీ. నానాఁటివడ్డి: చూ, వడ్డి.

కాయికము, సం. విణ. 1. శరీరసంబంధమైనది: చూ, శారీరము; అం. 2. కర్మములు మూఁడింటిలో నొకటి: చూ, కర్మములు: (చూ, త్రయము); దే. విణ. (1) సారములేనిది: చూ, ఫల్గువు. 2.

కాయికవృద్ధి, అం: చూ, ధనవృద్ధులు.

కాయిదా, ఖాయిదా. హిం విధి. నిర్ణయము; కమీషను; అడితి.

కాయిలా, ఖాయిలా. హిం. తెగులు, రోగము.

కాయు, వై. అ. క్రి. = కాస్. ఎండ వెన్నెల లోనగునది ప్రకాశించు; కళా. 8, ఆ. 10: చూ, ప్రకాశించు. 1.

కాయుఁడు, సం. వి. అ. పుం. కోమటి: చూ, వైశ్యుఁడు.

కాయుక్తి, సం. వి. ఇ. స్త్రీ. కుయుక్తి: చూ, యుక్తి.

కాయువు, దే. వి. రూ-కాయ్వు. 1. అనురాగము: చూ, స్నేహము, 1; 2. కోరిక: చూ, వాంఛ.

కాయ్వు, —పై.— మాస్క్ 5. ఆ. 232.

కాయూక, సం. వి. ఆ. స్త్రీ చెడ్డపేను: చూ, యూకము.

కాయేంధనప్రియము, సం. వి. అ. పుం. అగ్ని: చూ, నిప్పు.

కాయేహ, సం. వి. ఆ. స్త్రీ: చూ, కాయాసక్తి.

కాయోపండో, జా. సఫలమోవిఫలమో, అవునోకాదో, "పొలఁతి కాయో పండో పోయినపని యన్నఁ జిలుకమాటపు సవ్వి సొలపుదేట." (విజయవిలాసము); "చనినపని కాయయో పండో యనుచునడుగ." (రసికజనమనోరంజనము.)

కార, సం. వి. ఆ. స్త్రీ. 1. చెఱసాల: చూ, బంధనాలయము. (చూ, సదనము. 1.); 2. నిర్బంధము: చూ, బలవంతము; 3. కుంకెనకత్తె: చూ, శంఖిళి; 4. కరివె: చూ, వీణాదండము; 5. బంగరుపనికత్తె: చూ, స్వర్ణకారుఁడు.

కారండవము, సం. వి. అ. పుం. కన్నియలేడి: చూ, మహాపక్షము.

కారండవ్యూహుఁడు, సం. వి. అ. పుం. బుద్ధభేదము: చూ, బుద్ధుఁడు. 1.

కారంధమి, సం. వి. న్. పుం. 1. కంచువనివాఁడు: చూ, స్వర్ణకారుఁడు; 2. ధాతువాదమెఱిగినవాఁడు: చూ, రసవాది.

కారంభ, సం. వి. ఆ. స్త్రీ. 1. అంకోలగిరి*: చూ, క్రేంకణము; 2. కుత్సితమైన రంభ: చూ, స్త్రీ. 1-ఎ.

కారంభము, సం. వి. అ. పుం. వనపిప్పలి*: చూ, పిప్పలి. 1.

కారకదీపకము, సం. వి. అ. న. ఒకొనొక అలంకారము, క్రమాగతమైన కార్యగుంభనము. ఉ:— చనియెడు, వచ్చెడు, చూచెడు, మరలనడిగెడు: చూ, అలంకారము. 3.

కారకము, సం. వి. అ. న. 1. కర్మాదిషట్కము; విణ. 2. చేయునది: చూ, వ్యాపారము. 1.

కారకసివింద, దే. వి. కసింద*: చూ, బలుసు.

కారకుఁడు, సం. విణ. 1. కర్త, చేయువాఁడు చూ, పనివాఁడు; పుం. 2. వశిష్ఠుఁడు: చూ, ముని. 1; 3. అగస్త్యుఁడు: చూ, ముని. 1.

కారకుక్షేయము, సం వి. అ. పుం. కాల్యదేశము: చూ, దేశము.

కారగ్ని, ద్వ. వి. (కారు + అగ్ని) దావానలము, కాఱుచిచ్చు; భార. ఆశ్ర. 2, ఆ. 183: చూ, వహ్ని. 1-ఎ.

కారటము, సం. విణ. కాకి సంబంధమైనది

కారట్టు, వా. పి. (క్యారట్టు) (1) రత్నముతూనిక. రతి ఒక క్యారట్టునకు 4 వడ్లగింజలు; (2) బంగారువన్నె: 24 వన్నెల పరిమితి.

కారడవి. ద్వ. వి. చిట్టడవి: చూ, విపినము.

కారడుగు. ద్వ. వి. (కారు + అడుగు) 1. రెండవకారు; 2. అల్ప ధాన్యము: చూ, ధాన్యము.

కారణ, సం. వి. ఆ. స్త్రీ. కాతీయ: చూ, యాతన.

కారణగుణన్యాయము, న్యా. "కారణగుణాః కార్యేషు సంక్రామంతి" అనఁగా ఘటమున కుపాదానకారణమగు మంటియొక్క గుణమైన నైల్యాదులు కార్యమగు ఘటమందుఁ గవఁబడును.

కారణనిబంధనాప్రస్తుతప్రశంస, సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక అలంకారము: చూ. హేతువు. 2: (చూ, అలంకారము. 3.)

కారణమాల. అం. ఒకానొక అర్థాలంకారము.— పూర్వపూర్వములకుఁ గాని, ఉత్తరోత్తరములకుగాని క్రమముగ నొకదాని కొకటి హేతువులుగ వర్ణించుట ఉ:—విద్యవలన వినయము, వినయముచే గౌరవము. గౌరవమున ధనము, ధనముచేత ధర్మము. ధర్మమువలన మోక్షము గలుగుచున్నది: చూ, అలంకారము 3.

కారణము, సం. వి. అ. న. 1. సబబు: చూ, హేతువు; 2. కొల: చూ, వధము; 3. ఉపకరణము: చూ, పనిముట్టు; అం. 4. లక్ష్యములు ఆటింటిలో నొకటి: చూ, లక్ష్యములు.

కారణికుఁడు, సం. విణ. పాత్రాపాత్రములఁ బరిశోధించువాఁడు: చూ, వరీక్షకుఁడు.

కారపుఁజెక్క, వై. వి. (కారము + చెక్క) ద్రాక్షత్వక్కు: చూ, తోలు. 1.

కారపుఁబడుగు, ద్వ. వి. (కారము + పడుగు) గట్టి నూలిపడుగు; హంస. 2, ఆ. 11: చూ, మగ్గము.

కారపుకిళ్ళి, వా. వి. మసాలాపదార్థములు చేరిన తాంబూలము. (రూ-కారాకిళ్లి.)

కారపుమన్ను, ద్వ. వి. ఊషరమృత్తిక: చూ, భూమి. 1-ఉ.

కారభి, సం. వి. ఇ. పుం. ఇల్లిందల*: చూ, మాతులుంగము.

కారభూషణుఁడు, సం. వి. అ. పుం. శాక్యబుద్ధదేవుఁడు: చూ, బుద్ధుడు. 1.

కారమిహిక, సం. వి. ఆ. స్త్రీ. కర్పూరము: చూ, సిరము.

కారము, సం. వి. అ. పుం. 1. = కోరు, కప్పము: చూ, సిస్తు.1; 2. ఏర్పాటు: చూ, విజిము. 2; 3. మంచుకొండ: చూ, పర్వతము; 4 ఆయతము: చూ, యత్నము; 5. కొల: చూ, వధము; అం. 6: చూ, రసములు; వై. వి. (1.) = ఱిరః. ఒఱ్ఱు, ఒఱ్ఱుదనము, ఒఱ్ఱున, ఒఱ్ఱు, కారము, గాటు, (వా) వఱ్ఱు; (సం. ప.):— కటువు, ఱిరము; (2) వస్త్రభావన పదార్థము: చూ, సబ్బు: (3) ఉప్పుమన్ను; భార. శాం. 3, ఆ. 364: చూ, భూమి. 1-ఉ; 4. నూలుతడిపెడి యొకానొక ద్రవద్రవ్య విశేషము; 5. బిడ్డలకుఁ బోసెడిమందు; చమ. 1, ఆ. 32: చూ, మంము. 1.

కారయిత, సం. విణ. కర్త: చూ, పనివాఁడు.

కారవల్లి, సం వి. ఈ. స్త్రీ. కాఁకర*: చూ, సుషవి. 1.

కారవి, సం. వి ఈ స్త్రీ. 1. ఇంగువమాను*: చూ, హింగువు.1; 2. ఓమము*: చూ, యవాని; 3. నల్లజీలకఱ్ఱ*: చూ, సుషవి 2-ఁ; 4. శతపుష్ప*: చూ, సూపు; 5. చిత్తానక్షత్రము, ముత్తెపునవతు: చూ, నక్షత్రము. 1.

కారవిచి, సం. వి. ఈ. స్త్రీ. కారవి*: చూ, సదాప.

కారవుఁడు, సం. వి. అ. పుం. పిచ్చుకకుంటు: చూ, సూర సూతుఁడు.

కారవేల్లకము, సం. వి. అ. పుం. = కాఁకర*: చూ, సుషవి. 1.

కారవేల్లము, సం. వి. అ. పుం. = —పై.— (రూ-కారవల్లి)

కారస్కరము, సం. వి. అ. పుం. ఒకరకముచెట్టు: కాలపీలుకము, కుపీలువు.

కారస్కరాటిక. నం. వి. ఆ. స్త్రీ. శతపది, చెవిఁజొరుపాము: చూ, సర్పము. 1-ళ-(౪౧).

కారాకిళ్ళి, వా. వి: చూ, రూ-కారపుకిళ్ళి.

కారాకు, దే.వి.(కారు + ఆకు) 1. చెట్టునపండిన ఆకు: భార.భీష్మ. 1, ఆ. 204: చూ, పర్ణము. 1; 2. ఎండాకు: చూ, పర్ణము. 1.

కారాగారము, దే. విణ. 1. కలఁగినది: చూ, మలినము. 3; జా. 2. చిందఱవందఱ. ఉ. రా. 1, ఆ 75.

కారాగారము, పం. వి. అ. న. చెఱ: చూ, బంధనాలయము: (చూ, సదనము. 1.)

కారాట, దే. వి. వ్యాపించుట: చూ, వ్యాపనము.

కారామళ్లు, దే. వి. బ. తెల్ల ఆలచందలు: చూ, రాజమాషము: (చూ, స్తంబకరి. 1-౨౬-౧౦).

కారాగుప్తుఁడు, సం. విణ. చెఱయందున్నవాఁడు.

కారాబ్రాహ్మణులు, అం ఉత్కళ దేశమున వసించు బ్రాహ్మణులలో నొకతెగవారు. వీరు శుక్లయజుర్వేదులు. కాణ్వశాఖీయులు: చూ, బ్రాహ్మణులు.

కారాయిక, సం. వి. ఆ. స్త్రీ. పెద్దకత్తెర: చూ, బకము.

కారాలుమిరియాలునూఱుట, జా. మిక్కిలి కోపముచేయుట: మొదలు కారము, అందులో మిరియములు గూడ గలిపి నూఱినపక్షమున మఱింత కారముగానుండును. "నోరెఱుఁగని వానిపై కారాలు మిరియాలు నూఱుచు." (ధర్మజిరాజ సూయము)

కారావేశ్మ, సం వి. న్. న. చెఱ: చూ, బంధనాలయము: (చూ, సదనము. 1.)

కారి, సం. వి ఇ. స్త్రీ. 1 ఉత్తరప్రత్యుత్తరములు: కారిక; 2. నాఁగటిమేఁడి: చూ, మేఁడితోక; 3. ఒకానొక చెట్టు. కార్య.

కారించు, సం. స క్రి. = కారిక. నొగుల్చు; లక్ష్మీ. 2, ఆ. 113: చూ, బాధించు.

కారిక, సం. వి ఆ. స్త్రీ. 1: చూ, కారి. 1; 2 = కాతీయ. తినుకు: చూ, యాతన; 3. కృతి, చేయుట: చూ, వ్యాపారము 1; 4. మంగలిపని: చూ, ముండనము; 5. నట్టువుని పెండ్లాము: చూ, భార్య; 6. పద్యము: చూ, వృత్తము. 1

కారికము, దే. విణ. చలువచేయని క్రొత్తది. (బట్ట): చూ, వస్త్రము. 1-ఆ.

కారిజము, వై. వి. = కాలేయము రూ-కార్జము, కడుపులో నీరు తిత్తిక్రింద నుండెడి మాంసఖండ విశేషము, కాలఖండము: రుక్మాం. 3, ఆ. 226: చూ, యకృత్తు. (లివర్.)

కారిత, సం. వి. ఆ. స్త్రీ అడిగినప్పుడిచ్చేది ఎడ్డి, ఒడఁబాటు వడ్డి: చూ, వడ్డి.

కారితవృద్ధి. అం: చూ, ధనవృద్ధులు.
కారితుఁడు, సం. విణ. చూ, శిక్షితుఁడు.
కారియ, వై. వి. 1. రూ-కాటీయ. నలుపు: చూ, వర్ణము. 6-ఒ; 2. = కారికా. రూ-కాటీయ. వగ: చూ, శోకము. 2.
కారియము, వై. వి. 1. = కార్యమ్. కృత్యము, నేఁత: చూ, వ్యాపారము. 1; 2. = కార్యమ్. రూ-కర్జము, పని: చూ, ప్రయోజనము. 1.
కారీషము, పం. వి. అ. న. 1. కరీషముల సమూహము (కరీషము = ఏఱుపిడక): చూ, పిడక; 2. అధర్వణమంత్రముల సమూహము: చూ, ఆధర్వణము.
కారు, వై. వి. = కాలఃు. 1. జ్యేష్ఠమాసము మొదలు నాలుగేసి నెలల కాలము. "ముక్కారు." ఆయతి, (సం. ప.): — కందాయము. (ఆం, భా. మున తెలుగున కలదు): చూ, మాసవ్యయము 2. వర్షర్తువు; పాండు. 4, ఆ. 19: చూ, మాసద్వయము; 3. అదను; "వనకారు.": చూ, సమయము. 1; 4. వలుపు; "కారుమొగులు": చూ, వర్ణము. 6-ఒ; దే. వి. 5. ఊషరపృథివి; భార. పౌ. 1, ఆ. 31: చూ, భూమి. 1-ఒ; 6. అడవి; "కారుచిచ్చు": చూ, విపినము; 7. ఎండకాలమున చల్లెడు వరిధాన్యము: చూ, స్తంబకరి. 1-౨౬-౧౧; ధాన్యము; (స్తంబకరి. 1-౪.); "కారువడ్లు"; 8. ముదిమి; "కారాకు": చూ, ముపలితనము; 9. కోరకము, నన; "కారుపిందె"; చూ, మొగ్గ. 1; 10. రూ-కాఱు. పట కారు: చూ, సందంశకము; వా. 11. ధూమశకటభేదము, రహదారిని ఎడ్లు లోనగువవి లాగనక్కఱలేకుండఁగ పోవు వది (బస్సు-మోటారు-మోటారుకారు; ట్రామ్, డిసెల్, కారు-రైలు.): చూ, పొగబండి.
కారుండి, సం. వి. ఈ. స్త్రీ. జిలగ. చూ, బుడ్డపిఱుఁదు.
కారుకంద, దే. వి. రూ-కాఱుకంద, వనతువరి*: చూ, సూరణము.
కారుకుఁడు, సం. విణ. వడ్లంగి: చూ, స్వర్ణకారుఁడు.
కారుకొను, ద్వ. అ. క్రి. రూ-కార్కొను-కాఱుకొను, నల్లబాఱు; భార. భీష్మ. 2, ఆ. 169: చూ, సందడించు.
కారుకొమ్మమెకము, ద్వ. వి. దుప్పి: పృషతము: చూ, హరిణము. 1-ఁ.
కారుకొల్లి, వై. వి = కాగోలి*: చూ, వాయసోలి.
కారుకొల్లి, వై. వి. = —పై.—
కారుకోడి, ద్వ. వి. అడవికోడి: చూ, పుంజు. (రూ-కాఱుకోడి.)
కారుగచ్చ, ద్వ. వి. వాగుజి*: చూ, సోమరాజి.
కారుగృహము, సం. వి. అ. న. వడ్లవాఁడు పనిచేయుసాల, అన్వాసము: చూ, సదవము 1.
కారుచిచ్చు, ద్వ. వి. (రూ - కార్చిచ్చు - కాఱుచిచ్చు - కాఱ్చిచ్చు) దావానలము, ఎరగలి: చూ, వహ్ని. 1-౩౩.
కారుచు, దే. స. క్రి. 1. ఓలుకు; (రూ-కార్చు-కాఱుచు): చూ; వడుచు; 2. కాఱఁజేయు: రూ-కార్చు-కాఱుచు.
కారుజము, సం. వి. అ. పుం. 1. కడఁగానుగు, కాఱునువ్వు*: చూ, వార్షికము. 1; 2. జిగడచుఱు: చూ, యుద్ధము; 3. మరుగు: చూ, ఫేనము; 4. గైరికము: చూ, నీలాజితు; 5 నాభి, విషభేదము*: చూ, విషము. 1; 6. అహంకేపరము*: చూ, నాగకేసరము; 7. ఏనుఁగుపిల్ల: చూ, హస్తి. 1-(౬౯); 8. శిల్పిచిత్రము: చూ, శిల్పము; 9. పుట్ట: చూ, వల్మీకము.
కారుజనము, ద్వ. వి. గిలగిచ్చ*: చూ. శణపుష్పిక.
కారుణికుఁడు, సం. విణ. దయాళువు: చూ, సురతుఁడు.
కారుణ్యము, సం. వి. అ. న. రూ-కరుణ: చూ, దయ.
కారునూవు, దే. వి. జర్తిలము. రూ-కాఱునువ్వు*: చూ, వార్షికము. 1.
కారుపెసర, దే. వి. 1. ముద్గపర్ణి, పిల్లపెసర*: చూ, పెసర; 2. వనముద్గము*: చూ, పెసర. (రూ-కాఱుపెసర.)
కారుపోఁక, ద్వ. వి. శైలపూగము*: చూ, పోఁక.
కారుపోఁతు, దే. వి. కొఱుదున్న: చూ, మహిషము.
కారుబుడమ, దే. వి. తీవ్రిగంధము*: చూ, బుడమ.
కారుమినుము, దే. వి. మాషపర్ణి. రూ-కాఱుమినుము*: చూ, మినుము.
కారుమునగ, ద్వ. వి. వనశిగ్రువు*: చూ. శిగ్రువు
కారువు, సం వి. ఉ. పుం. 1. శిల్పకర్మ: చూ, పనివాఁడు; విణ. 2.—పై.—; 3. వడ్లంగి, శిల్పి: చూ, స్వర్ణకారుఁడు.
కారుషుఁడు, సం. వి. అ. పుం. 1. కరూషదేశస్థుఁడు: రూ-కారూళుఁడు-కారూషుఁడు; 2. కరూశదేశాధిపతి: రూ-కారూళుఁడు-కారూషుఁడు.
కారూత్తముఁడు. సం. విణ. శిల్పులలోశ్రేష్ఠుఁడు: చూ. స్వర్ణకారుఁడు.
కారూరు, దే. వి. (కారు + ఊరు) అడవిపల్లె; హరి. పూ. 5, ఆ. 143: చూ, దేశము.
కారూళము, సం. వి. అ. పుం. బృషద్గుహ, ఒకానొకదేశము: చూ, దేశము.
కారూళుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ-కారుషుఁడు.
కారూషుఁడు, సం. వి. అ. పుం: చూ, కారూళుఁడు.
కార్కె, వై. వి. = క్షార. ఉప్పుగడ్డి*: చూ, తృణము. 1.
కార్కెము, దే. వి. మళ్ళకునీరెత్తెడు తాటిదోనె: చూ, తలము. 2.
కార్కేలకి, ద్వ. వి.(కారు + ఏలకి)ఏలాపర్ణి *: చూ, షన్నక్తమాలి.
కార్తోత్తమము, సం. వి. అ. పుం. కల్లుతేట: చూ.(సురామండము). సుర. 2-౨౧; (సుర. 2-౧౪.)
కార్తోత్తరము, సం వి. అ. పుం. 1. సురాగ్రిభాగము: చూ, సుర; 2. బావి: చూ, సరస్సు. 1-౧౫.
కార్కటకము. అం: చూ, ఉత్తానకరణబంధములు.
కార్కటము, సం. వి. అ. న. 1.—పై —; 2 రతిబంధవిశేషము: చూ, రతిబంధములు.
కార్కరకము, సం.వి.అ.పుం. పాలనురుగు: చూ. స్తన్యము. 1-౫.
కార్కరికము. —పై.—
కార్కశ్యము, సం. వి. అ. న. = కఱుకుదనము, గట్టి: చూ, బెడిదము.
కార్కొను, ద్వ. అ. క్రి: చూ, రూ-కారుకొను.
కార్ష్ణా, ఖార్కా-నా. వా. పనిచేయుస్థలము.
కార్చ్చు, దే. వి. రూ-కారుచిచ్చు: చూ, వహ్ని. 1-౩౩.
కార్చు, దే. ప. క్రి: చూ, రూ-కారుచు.
కార్ష్ణము, వై. వి = కాలేయము: చూ, రూ-కారిజము. (లివర్).

కార్తవీర్యంపువు. సం. వి. ఉ. పుం. జమదగ్నికొడుకు: చూ, పరశురాముఁడు.

కార్తవీర్యార్జునుఁడు. అం. 1: చూ, చక్రికర్తలు; పుం. 2. బాహుసహస్రభృత్తు: చూ, హైహయుఁడు.

కార్తవీర్యుఁడు. సం. వి. అ. పుం. బాహుసహస్రభృత్తు: చూ. హైహయుఁడు.

కార్తస్వరము. నం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2. చెడ్డదీనధ్వని: చూ. స్వరము. 2-౪౬-(౭౩).

కార్తాంతికుఁడు, సం. వి. అ. పుం. జోస్యుఁడు: చూ, సాంవత్సరుఁడు.

కార్తికము. సం. వి. అ. పుం. కత్తెరనెల: చూ. మాసము. 1. (రూ-కార్తికము - కార్తికికము - కృత్తికానక్షత్రయుక్తమైన పున్నమగలనెల. శత్రుల గెలువ నిశ్చయించినవారికి నుత్సాహముగలదు.)

కార్తికి. సం. వి. ఈ. స్త్రీ. విశ్వేదేవులలో భేదము. తద్విశేషములు.— కాలుఁడు, కువేరుఁడు, కుష్మాండుఁడు, క్రతువు, క్షిత్రపాలుఁడు-క్షి. మొ: చూ. విశ్వేదేవులు.

కార్తికికము. సం. వి. అ. పుం: చూ, కార్తికము.

కార్తికేయుఁడు, సం. వి. అ. పుం. కుమారస్వామి: చూ, స్కందుఁడు.

కార్తికేప్రసువు, సం. వి. ఊ. స్త్రీ. వెనకయ్యతల్లి: చూ, పార్వతి. 1.

కార్తికోత్సవము, సం. వి. అ. పుం. చంద్రిక: చూ, వెన్నెల.

కార్తికము, అం: చూ, కార్తికము: చూ, మాసములు.

కార్ష్ణాజి, సం. వి. ఆ. స్త్రీ. 1. భుజంగాక్షి*: చూ, సర్పాక్షి; 2. ఏలాపర్ణి*: చూ, విరంగిచెక్క.

కార్ష్ణ్యము, సం. వి. అ. న. అంతయు: చూ, సర్వము.

కార్త్తె, వై. పి. 1. = కృత్తిక. కృత్తికానక్షత్రము; భార. ఆను. 2, ఆ. 378: చూ, రెక్క. 1-౩; 2. = క్రాంతి. సూర్యుఁడుండు నక్షత్రము; "చిత్తకార్త్తె, స్వాతికార్త్తె" మొ: చూ, నక్షత్రము. 1.

కార్దమి, సం. వి. ఇ. పుం. కదలిజేఁడు: చూ, వరుణుఁడు.

కార్దమికము, సం. విణ. బురదలోఁగూడుకొన్నది: కార్దమికి.

కార్దమికి, సం. వి. ఈ. స్త్రీ. —పై.—

కార్దముఁడు, సం. వి. అ. పుం: చూ, కార్దమి.

కార్పటము, సం. వి. అ. పుం. 1. లాక్షి: చూ, లక్క; విణ. 2. చింపిగుడ్డల సంబంధమయినది.

కార్పటికుఁడు, సం. వి. అ. పుం. 1. = కోమటి: చూ, వైశ్యుఁడు; 2. తీర్థము మోసికొనిపోయెడు బాటసారి: చూ, పాంథుఁడు; 3. పరాయివానిగుట్టు తెలిసినవాఁడు: రూ-కార్పాటకుఁడు.

కార్పణ్యము, స. వి. అ. న. 1. కృపణత్వము; 2. విషవిశేషము: చూ, విషము. 1.

కార్పాటకుఁడు, సం. వి. అ. పుం. 1. పరాయివానిగుట్టు తెలిసినవాఁడు: చూ, కార్పటికుఁడు. 3; 2. సిసువుఁడు: చూ, శిష్యుఁడు.

కార్పారి, వై. వి. = కార్యకారి: చూ, వ్యవహర్త. 2.

కార్పాసనాసిక, సం. వి. ఆ. స్త్రీ. కదురు: చూ, తర్కువు.

కార్పాసము, సం. వి. అ. పుం, న. 1. రూ-కర్పాసము*: చూ, ప్రత్తి; విణ. 2. నూలిచేత నేయఁబడినది (చీర,: చూ, వస్త్రము. 1-౧. (1-౧౦౫.)

కార్పాసి, సం వి. ఈ. స్త్రీ. రూ-కర్పాసి*: చూ, ప్రత్తి.

కార్పాసిక, సం, వి. ఆ. స్త్రీ. —పై.—

కార్పారి, వై. వి. = కార్యకారి. రూ-కార్పారి: చూ, వ్యవహర్త. 2.

కార్పీఱి, ద్వ. వి. అడవిబీఱి*: చూ, బీఱి. 2.

కార్బురము, సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2. దోసము: చూ, పాపము; 3. జలము: చూ, నీరు. 1; 4. ఆకాశము: చూ, విన్ను; విణ. 5. బంగరుచేఁజేయఁబడినది.

కార్మణము, సం. వి. అ. న, 1. చిల్లింగి, మూలికలచేతఁజేసెడి యుచ్చాటనాదిక్రియ: చూ, మూలకర్మ; విణ. 2. నెఱివేఱు దాఁకఁ బనిచేయునది; పు. 3. హింసాకర్మ.

కార్మణశీలుఁడు, సం. విణ: చూ, తోడుబోతు. 2.

కార్ముఁడు, సం. విణ: చూ, కర్మశీలుఁడు.

కార్ముకము, సం. వి. అ. న. 1. విల్లు: చూ, బాణము. 1-౩౭; 2. శాస్త్రము: చూ, శాస్త్రములు; పుం. 3. వెదురు*: చూ, వేణువు; 4. పెద్దవేప*: చూ, వేము; 5. తెల్లతుమ్మ*: చూ, విట్టదిరము; 6. కులము: చూ, వంగడము; అం. 7. ఇది - చాపము, ధనుస్సు, కోదండము అని త్రివిధము. (ఇది బ్రాహ్మణునకు ఉపనయనకాలమునందు యజ్ఞోపవీతధారణము వలెను క్షత్రియునకు వామభుజాగ్రమందు నాఁటరక్షణ దీక్షా పూర్వకముగను ధరింపఁదగినదిగా వేదవిధివాక్యములచేత విధింపఁబడియున్నది): చూ, బాణము. 1-౧౯.(1-౪౯)

కార్ముకుఁడు, సం. విణ: చూ, పనివాఁడు.

కార్య, సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకచెట్టు: చూ, కారి 3: (చూ, వృక్షము.) [పెద్దది.

కార్యంలఘు; ప్రయోజనంగుర్వేన, కార్యముచిన్నది. లాభము

కార్యకము, సం. వి. అ. పుం. దూసరతీఁగె*: చూ, వత్సాదని.

కార్యకర్త, సం. వి. ఋ పుం. ఉత్సాహముచేఁ బనులు చేయువాఁడు: చూ, వ్యవహర్త. 2.

కార్యకారణన్యాయము, న్యా. కార్యవస్తువుండట్టి కారణవస్తువు ఉన్నట్లూహించురీతి.

కార్యకారి, సం. వి. న్. పుం: చూ, కార్యకర్త.

కార్యకుశలుఁడు, నం. విణ. —పై.—

కార్యకూటుఁడు, సం. వి. అ. పుం. 1. పిసినిగొట్టు: చూ, లోభి; 2. ఉన్మత్తుఁడు: చూ, వెఱ్ఱివాఁడు; 3. ఉన్మాదుఁడు. మారకుఁడు.

కార్యక్షముఁడు, సం. విణ. తాపములేనివాఁడు: చూ, వేడిమిలేనివాఁడు.

కార్యత్రయము, అం. సృష్టి, స్థితి, లయములు, (3): చూ, త్రయము.

కార్యదర్శి, సం. విణ: చూ, కార్యకర్త.

కార్యనిబంధనాప్రస్తుతప్రశంస, సం. వి. అ. స్త్రీ. ఒకానొక అలంకారము: చూ, హేతువు. 2.

కార్యపుటము, సం. వి. అ. షం. 1. అశుచిభావము: చూ, మీవణము; 2. ఉమ్మెత్త*: చూ, హలాపుష్పము.

కార్యప్రద్వేషము, సం. వి. అ. పుం. ఆలస్యము: చూ, విలంబము. 1.

కార్యము, సం. వి. అ. న. 1. = కారియము. కృత్యము: చూ, వ్యాపారము. 1; 2. = కర్జము. పని: చూ, ప్రయోజనము. 1; 3. కారణము: చూ, హేతువు; వా. 4. సంపూర్ణఫలప్రాప్తి. ఫలాగమము. ఫలవంతమైనకృత్యము, కార్యము; వా. 5. గర్భాధానము. "మా అబ్బాయికార్యము, ఆశీర్వాదమునకు తాంబూలమునకు దయచేయండి." (వివాహమందును కార్యమ ని వాడుక.)

కార్యములుగట్టెక్కించుట, జా. నెఱవేర్చుట. "సమరంబున నరినేలమట్టి కార్యము గట్టెంచుకొనువాడను." (ధర్మజరాజసూయము.)

కార్యనముద్భవుడు, వా. వి. న్వపక్షిమువారేడుగురిలో నొకడు: చూ, అహిభయము.

కార్యసిద్ధి, అం. అంగపంచకములోనొకటి: చూ, అంగపంచకము.

కార్యాధికారి, అం. 1. సాక్షులు పండ్రెండుగురిలో నొకడు: చూ, సాక్షులు; 2. అకృతసాక్షులలో నొ-డు: చూ, అకృతసాక్షులు.

కార్యార్థిన్యాయము, న్యా. కార్యములు గోరినవారికి గర్వమేల? గర్వమువలన గార్యము చెడునను నీతి.

కార్ముకగ, ద్వ. వి. రూ-కారుముకగ, వనశిగ్రువు*: చూ, శిగ్రువు. 1.

కార్మ్యము, సం. వి. అ. పుం. 1. సర్జము*: చూ, సాలము. 3-ఎ; 2. ద్వాదశావస్థలు: (చూ, అవస్థలు.)

కూకీపలుకు, దే. వి. రతికూజితము: (చూ, కూజితము. 2; కూజితములు): చూ, స్వరము. 2-ళఒ-(గ౩ళ.)

కూకు, దే. వి. ఆమిష; అం, భా. ద్వి. బ్ర, 172: పాలవిఱుఁగుపు: చూ, స్తన్యము. 1-ఒ.

కూకుదుఁడు, సం. విణ. వరుని సత్కరించి యలంకృతురాలగు కూఁతునిచ్చువాఁడు: చూ, రూ-కుకుదుఁడు.

కూఁకురుగుండఁగి, దే. వి. రూ-కూఁకటిగుడ్డంగి: చూ, దాత్యూహము.

కూఁకురుగుండె, దే. వి. రూ—వై.—

కూకువు, సం. వి. ఉ. స్త్రీ. ఎనిమిదేండ్లవఱకుఁ బెండ్లిలేని పడుచు: చూ, స్త్రీ. 1-గ-(గ).

కూచము, సం. వి. అ. పుం. చన్ను: చూ, స్తనము. 1-ఎ.

కూచి, దే. విణ. 1. యుద్ధయాత్రకు సైనికులు హెచ్చరిక పడుటకై యుద్ధవాద్యములను వాయించుట; 2. వాఁడి: చూ, వాలు. 6.

కూచిక, నం. వి. ఆ. స్త్రీ కలము: చూ, లేఖిని.

కూచిమారమని, అం. సప్తాధికరణములలో నొకటగు జౌప నిషదికమును రచించినవాఁడు: (చూ. జౌపనిషదికము): చూ, మని. 1: (చూ, సప్తాధికకరణములు కామశాస్త్రము).

కూచిమారుఁడు, అం. పురుషజాతులు నాలుగింటిలో నొక తర గతివాఁడు: చూ, పురుషజాతులు.

కూచేము, దే. వి. 1. గూటము; చూ, తోలుత్రాను; 2. కంబము: చూ, స్తంభము; 3. పట్టికొగ్రము:చూ, కువి. 1.

కూజితము, సం. వి. అ. న. 1. వక్షి ధ్వని: చూ, స్వరము. 2.ళఒ.(౧౧౩.); 2. కూకిపలుకు, స్త్రీపురుషుల రతికాలమున కలిగెడు కంఠధ్వని: చూ, స్వరము. 2–ళఒ. ౧౩౪).

కూజితములు, (లేక) పలుకులు. అం. (రతికూజితములు)= నెమలి - హంస - లకుముకి - కోకిల - పావురము. (5).

కూజో, వా. వి. ఒకరకము మూతిపొడవుగల పాత్రము: చూ, పాత్రము. 6.

కూటకము, సం. వి. అ. న. 1.=గొడగ. ఏడికోలలేని నాగలి: చూ, లాంగలము. 1; 2. ఫాలము: చూ, కఱుగోల; పుం. 3. వెండ్రుకలకొప్పు: చూ, వేనలి; 4. కికీదివి: చూ, పాలపిట్ట; 5. కమ్మరవాని పమ్మెట: చూ, సమ్మెట.

కూటకృత్తు, సం. వి. త్. పుం. 1. ముక్కంటి: చూ, శివుడు; 2. కరణము: చూ, పంజీకరుడు; 3. ఉమ్మెత్త *: చూ, హలాపుష్పము.

కూటజము, సం. వి. అ. పుం. రూ-కుటజము. కొడిసె*: చూ, వత్సకము.

కూటతానములు, అం: చూ, తానములు.

కూటపాలకము, సం. వి. అ. పుం. పిత్తజ్వరము: చూ, రోగము. 1.

కూటపుష్పము, సం. వి. అ. పుం. 1. కూటపుప్పమను చెట్టు: అట్టహాపకము; (తె. ప.):—కుంద; 2. కుందము *: చూ, హసంతి. 2; (2—౧).

కూటపూర్వము, సం. వి. అ. పుం. త్రిదోషజ్వరము: చూ, రోగము. 1. (ఏనుగులయొక్క త్రిదోషజ్వరమని కొందఱు.)

కూటమి, దే. వి. 1. కూడిక; చూ, సంయోగము; 2. సురతము: చూ, సంయోగము.

కూటము, సం. వి. అ. పుం, వ. 1. అమ్ము: చూ, బాణము. 1; 2. ఆకాశములోనగునవి; 3. కపటము: చూ, వ్యాజము. 1; 4 కట్టు: చూ, కఱుగోల; 5. కొండకొమ్మ: చూ, శిఖరము; 6. గవను, పెద్దవాకిలి: చూ, సదనము. 1; 7. గారడము: చూ, మాయము. 1; 8. ఏడుపు: చూ, శోకము; 9.= కూటువ. ప్రోగు: చూ, రాశి. 1; 10. బొంకు: చూ, వితథము; 11. కూటయంత్రము: చూ, బోను; 12. సంపెట: చూ, సమ్మెట; పుం. 13. ఇల్లు: చూ, సదనము. 1; 14. విఱిగిన కొమ్మగలఎద్దు: చూ, వృషభము. 1; 15. పుట్ట: చూ, వల్మీకము; 16. లెక్కకలిచుకూడదము: చూ, సంకలనము; 17. కానెయులి: చూ, వృక్షదనము; పుం. న. 18. కష్టపడి చేయవలసినపనివి కష్టపడక చేయునట్లు ఏర్పఱచిన సాధన విశేషము: చూ, యంత్రము. "అచ్చుకూటము." మొ: 19. నిక్కము చూ. విజము. 2; 20. ఇనుపగుదియ: చూ, ముద్గరము. 2. దోషము: చూ, పాపము. 1; దే. వి. (1) రూ-కూటాము. కొలుపుకూటము: భార. ఉద్యో. 3, ఆ. 125: చూ, సభ. 2; (2) చావడి, చవికె. రూ-కూటాము: చూ, సదనము. 1.

కూటయంత్రము, సం. వి. అ. న. వ్యాఘ్రాదులను పట్టెడిబోను; పాలము (అని కొందఱు): చూ, బోను.

కూటయుద్ధము, సం. వి. అ. పుం. ఒకరకముయుద్ధము: చూ, యుద్ధము.

కూటవార్తాకి, సం. వి ఈ. స్త్రీ. కప్పురపువంగ*: చూ, వంగ.

కూటశాల్మలి, సం. వి. ఇ. స్త్రీ. కొండబూరుగు, రోచనము *: చూ, వారిజము.

కూటసాక్షి, సం. విణ. న్. మిథ్యాసాక్షి: చూ, సాక్షి (ఇట్లు కూటసాక్ష్యము, కూటవృత్తి, కూటవాది, కూటాగారము ఇత్యాదులూహ్యంబులు.)

కూటస్థము, సం. విణ. 1. ఎల్లకాలము నొక్కరూపయియుండెడి నది (ఆకాశాదికము): న. 2. వ్యాఘ్రనఖమనుగ్రంథ్యము: చూ, రాజార్హము 1–౨౩.

కూటస్థుడు, సం. వి. అ. పుం. అన్వయుడు: చూ, మూల పురుషుడు.

కూటాగారము, సం. వి. అ. న. 1. మేడమీది యిల్లు: చూ, సదనము. 1: 2. ఇంటికప్పు: చూ, సదనము. 1.

కూటాము, దే. వి: చూ, రూ.కూటము.

కూటాయుపు, సం. వి. ఉ. పుం. గుగ్గిలము *. చూ, మహిసాక్షి.

కూటికుండ, ద్వ. వి. అన్నపుకుండ: చూ, భాండము. 3-౧౦.

కూటినీళ్ళు, దే. వి. పుల్లపీళ్ళు: చూ, ఋక్తము. 1.

కూటిముత్తెము, ద్వ. వి. మనుష్యులచేఁ జేయఁబడునట్టి ఒక రకము ముత్యము: చూ.(ముత్తెము). రత్నములు 1-౧-(౭).

కూటిసారా, ద్వ. వి. అన్నమునఁబుట్టినసారాయి: చూ, సుర. 2-౧౨.

కూటు, దే. వి. ధాన్యముంచుటకు వెంటితో నేర్పఱచెడు గరిపె: పఁటసాల.

కూటుఁడు, సం. వి. అ. పుం. డాయి తొలుచువాఁడు, కాసీఁడు: చూ, తూతిపనివాఁడు.

కూటువ, దే వి. (రూ-కూటువు-కూట.) 1. పోగు; రసి. 3,ఆ, 80: చూ, రాశి. 1: 2. దంపు; ఆం, పదా. నర. 111: చూ, సేన. 1; 3. ప్రాణిసమూహము: చూ, సమూహము

కూటువమూక, దే. వి పోగొత్సాహపఱచి అక్కడక్కడ వెదకి తెచ్చిన పిటికిబలము; భార. ఉద్యో. 2, ఆ. 208; దశ. 4,ఆ. 117: చూ, సేన. 1-౪.

కూటువు, దే. వి: చూ, రూ-కూటువ. (గుంపు. అచ్చ. ఆర, కాం. 26.)

కూడ, దే. ద్ర. సహితమనునర్థమును దెలుపునది; వి, పు. 7,ఆ. 1098 : చూ, సైతము.

కూడఁబడు, దే క్రి. (కూడ + పడు) చేరు; హరి. 5, ఆ. 280: చూ, పమీపించు.

కూడఁబెట్టు దే. స. క్రి. (కూడన్ + పెట్టు)చేర్చు: విక్ర. 2, ఆ. 168: చూ. పంగ్రహించు.

కూడముట్టు, దే. స. క్రి. తఱుముకొనిపోవు : చూ, వెంబడించు.

కూడలి, దే. వి. రెంటిమూఁటికూడిక. "కూడలిత్రోవ": చూ, సంభేదము. 1.

కూడలిపాయి, దే. వి. ఎల్లపాయి. (ఇది హద్దును తెలుపును): చూ, రత్నములు. (1-౧౨-(౨౧).

కూడలివాయి, ద్వ. వి. రెండుపంచలు చేరెడుమూల నేర్పఱచిన వీటిదారి.

కూడిక, దే. వి. 1. చేరిక: చూ, సంయోగము; 2. కూడుకొన్న శబ్దార్థములయొక్క భావకర్మములు: చూ, సాహిత్యము. 1.

కూడు, దే. వి. 1. అన్నము: చూ, సాదము. 1; అం. ప్రే. 2. కూడఁబెట్టు. "లెక్కఁగూడు- మతిఁగూడు.": చూ, సంగ్రహించు; అ. క్రి. 3. అతుకు: చూ, సంధించు; 4. అనువుపడు. యుక్తమగు; భార. శాం. 1, ఆ. 251: చూ, సరిపడు. 2; స. క్రి. 5. పొందు: చూ, ప్రాప్తించు.

కూడుగుడ్డ, దే. వి. అన్నవస్త్రములు: కశిపువు: చూ, సాదము. (1).

కూడుదల, దే. వి. మిగులు: చూ, లాభము. 1.

కూడ్యము, పం. వి. అ. న. రూ - కుడ్యము = గోడ: చూ, మఱుఁగుగోడ.

కూజి, సం. విణ. ఇ: చూ, రూ - కుజి. 2.

కూజిక, సం. వి. ఆ. స్త్రీ. కొమ్ముబూర: చూ, వీణ. 1-౩౬.

కూతము, సం. వి. అ. న. అభిప్రాయము: చూ, స్మృతి. 1.

కూత్తముఁడు, సం. వి. అ. పుం. భూమిలో నుత్తముఁడు. (ఇట్లు కూత్తారణము, కూత్తీర్ణము, కూత్తుంగము, కూత్ఫుల్లము ఇత్యాదు లూహ్యంబులు.)

కూదరుఁడు, సం వి. అ. పుం. కుత్సితమైన కడుపుగలవాఁడు. (ఇట్లు కూద్గతము, కూదియము, కూదంతము ఇత్యాదు లూహ్యంబులు)

కూద్దాలము, సం. వి. అ. పుం: చూ, రూ - కుద్దాలము. 1-2.

కూన, వై. వి = కుఱకఱ. 1. రూ - కున్న - కుఱ్ఱ. పిల్ల. ఆం. భా. ద్వి. 99: చూ, శిశువు: 2. రూ-కున్న-కుఱ్ఱ- బిడ్డ. అచ్చ. బాల, కాం. 76: చూ, శిశువు. 1-౩.

కూనగుంత, వై. వి. మీట మొదలు అనెడు పల్లము: హంస. 1, ఆ. 193.

కూనమ్మ. వా. వి. 1. వడువనేరనిది: (ఆఁడుది) "కుంటికూనమ్మ"; 2. ముదుసలి.

కూనలమ్మ, వా. వి. పిల్లలతల్లి: "కూనలమ్మ కూనలకై మ్యావు అని అఱచుచున్నది."

కూని-కూనీ, వా. వి. హత్య.

కూన్నతుఁడు, సం. వి. అ. పుం. భూమియం దున్నతుఁడైన వాఁడు: (ఇట్లు కూన్నముర్వీఁడు, కూన్నామము, కూన్నేత, కూన్నేయుఁడు ఇత్యాదు లూహ్యంబులు.)

కూపకము, పం. వి. అ. పుం. 1. ఆఁడుదావి పిఱుఁదులమీఁది గుంటలు: చూ, గుంత. 2; 2. చెఱువు: చూ, సరస్సు. 1-౧౩;(1-౧౫౫-(౬):): 3. ఓడకంబము: చూ, స్తంభము. (1-౧౨): 4. చేతిపిడ్డె: చూ, పిడ్డె.

కూపకూర్మన్యాయము, న్యా. నూతిలోనున్న తాఁబేలు అనూయియే సమస్తప్రపంచమవి యూహించినవిధము.

కూపఖననన్యాయము, న్యా. కొంపలంటుకొనిన తరువాత నూయి త్రవ్వనారంభించిన విధము.

కూపగండము, సం. వి. అ. పుం. విధవాలక్షణము: చూ, లక్షణము. 1.

కూపమండూకన్యాయము, న్యా. నూతిలోనికప్ప అనూయియే సమస్తప్రపంచ మనుకొను విధము. (కూపస్థమండూక న్యాయము.)

కూపము, సం. వి. అ. పుం. 1. బెజ్జము: చూ, రంధ్రము. 1; 2. పిటీఁదిమీఁది గుంత: చూ, గుంత. 2; 3. ఓడకంబము: చూ, స్తంభము. 1-౧౨; 4. చెలమ: చూ, సరస్సు. 1-౧౩; 5. ఉదపానము: చూ, సరస్సు. 1-౧౫; అం. 6: చూ, సంతానములు.

కూపయంత్రఘటికాన్యాయము, న్యా. ఏతాము నూతియొక్క క్రిందికిని మీఁదికివి బోవుచుండును. మనుష్యుఁడును కర్మముగా నుచ్చనీచతలను బొందుచుండును.

కూపాంగము, సం. వి. అ. పుం. గగురుపాటు: చూ, రోమాంచలము.

కూపాండక, సం. వి. ఆ. స్త్రీ. ఉపిరిక *: చూ, శ్రీఫలి.

కూపారము, సం. వి. అ. పుం. కడలి: చూ, సముద్రము. 1.

కూపాలయము, సం. వి. అ. పుం. 1. కమలము: చూ, తాఁబేలు; 2. గుడిపె: చూ, సదనము. 1.

కూపి, సం. వి. ఈ. స్త్రీ: చూ, కుప్పియ. 1-2.

కూపిక, సం. వి. ఆ. స్త్రీ. నీటినడిమి కొండ: చూ, పర్వతము.

కూపీ, వా. వి. గుట్టు, రహస్యము. (రూ- కూబీ.)

కూపెట్టు, దే. అ. క్రి. (కూయి + పెట్టు) 1. అఱచు; కా శి. 7, ఆ: చూ, శబ్దించు; 2. మొఱయిడు: అము. 4, ఆ 204: చూ, రోదించు.

కూబరము, సం. వి. అ. పుం. 1. బండినొగ: చూ, రూ - కుబరము; 2. ఏనుఁగు: చూ, హస్తి; 3. కపోణి: చూ, హస్తము. 1-౨౮; విణ. 4.=కొమరు. మనోజ్ఞము: చూ, హృద్యము.

కూబరద్రువు, సం. వి. ఉ. పుం. తివిశము *: చూ, వంజులము.

కూబరి, సం. వి. న్. పుం. రథము: చూ, శకటము.

కూమము, సం. వి. అ. న. సరోవరము: చూ, సరస్సు. 1.

కూయి, దే. వి. 1. రూ - కుయి - కుయ్యి. మొఱ భార. విరా. 2, ఆ. 177: చూ, స్వరము. 2-౪౬-(౧౩); 2. రూ - కుయి - కుయ్యి. కావలి. భార. విరా. 5, ఆ 284: చూ, రణము.

కూయు, దే. అ. క్రి. 1. అఱచు: చూ, శబ్దించు; 2. మొరపెట్టు: చూ, రోదించు.

కూర, వై. వి. 1. శాకము: చూ, వ్యంజనము. 1; 2. ఆకు పువ్వు కాయ లోనగు భేదములచే పదిపిధములుగలది: చూ, శాకము. 1.

కూరకాడ, ద్వ. వి. కూర: చూ, శాకము. 1. (తోఁటకూరకాఁడ లోనగునవి.)

కూరనార, ద్వ. —వై.—

కూరట, దే. వి. పొరలాట: చూ, భ్రాంతము.

కూరవెల్లి, ద్వ. వి. వెల్లి*: చూ, శ్రీవర్ణము. 1.

కూరపనుపు, ద్వ. వి. కూరలోవేయు పనుపు: చూ, వర్ణము. 6-౭-(౬): (ఇదె చాయపనుపు అని కొందఱు.)

కూరము, సం. ప. అ. వ. అన్నము: చూ, సాదము. (1).

కూరపుముక్క, ద్వ. ప. కూరలోని తునుక.

కూరముక్క, ద్వ. వి. ఒకరకము చేప: చూ, మత్స్యము. 1.

కూరరము, సం. వి. అ. పుం. కపోణి: మోఁచేయి: చూ, హస్తము. 1-౨౮.

కూరాడు, దే. వి. కాఁచినకలి: చూ, ఱుక్తము. 1.

కూరిచి, దే. అవ్య. రూ - కూర్చి. గుఱించి. ఉద్దేశార్థమునందు ద్వితీయావిభక్తితో చేరివచ్చునది. "రామునిఁగూరిచి, సోమునిఁ గూరిచి."

కూరిమి, దే. వి. రూ - కూర్మి. చెలిమి: చూ, స్నేహము. 1.

కూరు, దే. అ. క్రి. 1. కలుగు. భార. భీష్మ. 2, ఆ. 364 : చూ. పుట్టు. 2; 2. దూసుకొనిపోవు. భార. ఉద్యో. 3, ఆ. 268 : చూ, దుస్సిపోవు; న. క్రి. 3. పొందు. హరి. ఉ. 9, ఆ. 44 : చూ, ప్రాప్తించు.

కూరుకు, దే. వి. 1. రూ - కూర్కు. నిద్దుర. భాగ. 10, స్కం. పూ. 1714 : చూ, స్వప్నము. 2; అ. క్రి. 2. కునికిపడు; నై. 3, ఆ. 116 : చూ, నిద్రించు. (ఇక్కడ కూరుకుట యనఁగా మందముగానుండుట అని యర్థము).

కూరుకుపాటు, దే. వి: చూ, రూ - కురుక - కూర్కుపాటు.

కూరుకువాఁడు, దే. వి. రూ-కూర్కువాఁడు: చూ, నిద్రాళువు.

కూరుకొను, దే. అ. క్రి. 1. చొచ్చు, రూ-కూర్కొను: చూ, పోఁకు. 4; అం. ప్రే. 2. రూ-కూర్కొను చొప్పించు, క్రుక్కు: చూ, చొప్పఅచు.

కూరుచు, దే. అ. క్రి. 1. రూ-కూర్చు, ప్రియపడు: చూ, పందించు. 2; ప్రే. 2. రూ-కూర్చు. కూడఁబెట్టు: చూ, సంగ్రహించు.

కూరుచుండు, దే. అ. క్రి. (కూరిచి + ఉండు) ఆసీనుఁడగు. రూ-కూర్చుండు. కాశీ. 5, అ. 40: చూ, వేంచేయు.

కూరుచుండుట, దే. వి. ఉపవేశము: చూ, స్థితి. 2.

కూరుచున్నవాఁడు, దే. వి. రూ-కూర్చున్నవాఁడు: చూ, ఉపవిష్టుఁడు.

కూరుపరి, దే. విణ. (కూరుపు + అరి) ఘటకుఁడు. కూరు నట్టివాఁడు. రూ-కూర్పరి: చూ, సంధాయకుఁడు.

కూరుపు, దే. వి. రూ-కూర్పు, ఘటన: చూ, సంధానము. 1.

కూరుమొన, దే. వి. యుద్ధసన్నద్ధసేన: చూ, సేన. 1-ఎ.

కూర్కు, దే. వి: చూ, రూ-కూరుకు.

కూర్కుపాటు, దే. వి: చూ, రూ-కురుక-కూరుకుపాటు.

కూర్కువాఁడు, దే. వి: చూ, రూ-కూరుకువాఁడు.

కూర్కొను, దే. అ. క్రి: చూ, రూ-కూరుకొను. (చొచ్చు.— రామా. 3, అ. 98; క్రుక్కు. — భార. స్త్రీ. 1, అ. 142.)

కూర్చ, సం. వి. ఆ. స్త్రీ. 1. తవయాలు: చూ, భార్య; 2. కళము: చూ, తృణము. 1; 3. కపటము: చూ, వ్యాజము. 1; 4. పీఠము. పీఁట: చూ, సింహాసనము. 1-3.

కూర్చకుఁడు, సం. వి. ఆ. పుం. బట్టలకుట్టు శిల్పిజాలెవాఁడు; చూ, పొచికుఁడు.

కూర్చకేసరము, సం. వి. ఆ. పుం. కొబ్బరి*: చూ, స్కంధ వల్కము.

కూర్చపర్ణిక, సం. వి. ఆ. స్త్రీ. దూసరితీఁగ *: చూ, వత్సాదని.

కూర్చము, సం. వి. ఆ. పుం. న. 1. దర్భపిడికిలి: చూ, పిడికిలి; 2. కనుబొమల వడుము: చూ, భ్రూమధ్యము; 3 పెరిగిన మీసగడ్డములు: చూ, శ్మశ్రువు; 4. మెచ్చు: చూ, స్తోత్రము; 5. మోసము: చూ, వంచన; 6. కతినము: చూ, బెడిదము; 7. కపటము: చూ, వ్యాజము. 1; పుం. 8. జెండా కుచ్చులు: చూ, ప్రవక; 9. దంభము: చూ, హంకారము; 10. పొగడిక: చూ, స్తోత్రము.

కూర్చశీర్షము, సం. వి. ఆ. పుం. జీవకమనెడి గంధద్రవ్యము*: చూ, రాజార్హము. 1-ఎ.

కూర్చకేశరము, సం. వి. ఆ. పుం: చూ, కూర్చకేసరము. *.

కూర్చి, సం. వి. ఈ. స్త్రీ. 1. చిత్తరువు వ్రాయు పోగర. వైధనిక:చూ, సూది. 1-ఈ. అవ్య. 2. చూ, రూ-కూరిచి.

కూర్చిక, సం. వి. ఆ. స్త్రీ. 1. కుంచెకోల: చూ, బీగము; 2. జున్ను. (ఇది ద్వివిధము. — దధికూర్చిక, తక్రకూర్చిక): చూ, స్తన్యము. 1-ళ, 3. చిత్తరువు వ్రాసెడు తూలిక: చూ, లేఖిని; 4. ముకుళము: చూ, మొగ్గ. 1; 5. సూచి: చూ, సూది; 6. జట్టలకుట్టు, జట్టముడి (అని కొందఱు): చూ, తున్నవాయము; 7. కనుబొమ: చూ, భ్రూవు; 8. గడ్డము: చూ, చిబుకము; 9. వలపుకీలు: చూ, పోఁకముడి; 10. బంక: చూ. భ్రామనిబంక.

కూర్చు, దే. అ. క్రి: చూ. రూ-కూరుచు.

కూర్చుండఁబడు, ద్వ. అ. క్రి. (కూర్చుండన్ + పడు) కూర్చుండు. (స్వార్థమునపడు) భార. భీష్మ. 1, ఆ. 188: చూ. వేంచేయు.

కూర్చుండు, దే. అ. క్రి: చూ, రూ-కూరుచుండు.

కూర్దనము, సం. వి. ఆ. న. స్త్రీపురుషుల వనవిహారము. రూ-కుర్దనము. కందుకాదిక్రీడ: చూ, విలాసము. 1.

కూర్దని, సం. వి. ఈ. స్త్రీ. చైత్రశుద్ధ పౌర్ణమి: చూ. పునఁమ.

కూర్వకుఁడు, సం. వి. ఆ. పుం. కుట్రపువాఁడు: చూ. సౌచికుఁడు.

కూర్పరము, సం. వి. ఆ. పుం. 1: చూ, రూ-కుర్పరము: 2. జానువు: చూ. మోఁకాలు; 3. మండ: చూ, సీమమండ.

కూర్పరి. దే. వి. 1. రూ-కూరుపరి: చూ, సంధాయకుఁడు; 2. మౌర్వీమధ్యతంతుబంధము: చూ, మౌర్వి. 1; విణ. వి. 3. సంధానముచేయునది.

కూర్పాసకము, సం. వి. అ. పుం. న. 1. = కుఱుచ. అరచట్ట, గొంతుక మొదలు పాదములదాఁక వేసికొను చొక్కాయ. (అనికొందఱు): చూ, వస్త్రము: 2. = కుబుసము: చూ, అవిక: చూ, వస్త్రము. 1-ఆ.

కూర్పాసము, సం. వి. అ. పుం. 1-2. — పై. —; 3. కవచము: చూ, వారవారణము.

కూర్పు, దే. వి: చూ. రూ-కూరుపు.

కూర్మకము, అం. చూ, ఉత్తానకరణబంధములు.

కూర్మపృష్ఠకము, సం. వి. అ. న. మూఁకుడు: చూ, పాత్రము. 8.

కూర్మపృష్ఠము, సం. వి. అ. పుం. 1. తెల్లపెద్దగోరంట *; చూ, పహా. 2-8; 2. తాఁబేలు వెనుకప్రక్క బొరుసు.

కూర్మము. సం. వి. అ. పుం. 1. కమఠము: చూ, తాఁబేలు: అం. 2: చూ, ఉపవాయువులు: (చూ, వాయువు. 1-ఎ;) 3: చూ, అవతారములు; 4: చూ. పురాణములు; 5: చూ, సంయుతహస్తములు.

కూర్మమోహము, అం. చూ, మోహచతుష్టయము.

కూర్మరాట్టు, సం. వి. జ్ఞ. పుం. 1. ఆదికూర్మమగు విష్ణువు: చూ, విష్ణువు. 1; 2. గుఱ్ఱపు ముఖముగల చేఁప : చూ, మత్స్యము. 1.

కూర్మాంగన్యాయము, న్యా. తాఁబేలు తనతల కాళ్లు మొదలగు నవి లోపలకు లాగుకొని భద్రపఱచుకొనువిధము.

కూర్మావతారము, అం: చూ, కూర్మము. 3: (చూ, అవతారములు.)

కూర్మిక, సం. వి. ఆ. స్త్రీ. వీణయొక్క తంతులనుండి పుట్టు స్వరాశ్రయమైన యొకానొక క్రియ: చూ, స్వరము. 2-ఉ.

కూలంకష, సం. వి. ఆ. స్త్రీ. ఏఱు: చూ, నది.

కూలంకషము, సం. వి. అ. పుం. మున్నీరు: చూ, సముద్రము. 1.

కూలఁబఱు, ద్వ. అ. క్రి. (కూల + పఱు) కూలు. పఱు. రామా. 8, ఆ. 61: చూ, దొరలు (స్వార్థమున పఱు).

కూలకము, సం. వి. అ. పుం, న. 1.స్తూపము, మట్టి మొదలగు వానిదిబ్బ: చూ, భూమి. 1-ళం; 2. ఎడగడ్డ. చూ, తీరము; పుం. 3. లక్ష్-జనించు కొండ. కృమిశైలము: చూ, పర్వతము.

కూలదిక్కు, సం. వి. శ. స్త్రీ. చెలియలిగట్టు: చూ, తీరము.

కూలము, సం. వి. అ. న. 1. దరి : చూ, రోధస్సు; 2. గుంట. పల్లము: చూ, రంధ్రము. 1-ఁ; 3. స్తూపము, మట్టిలోనగు వాని దిబ్బ: చూ, భూమి. 1-ళం; 4. మూఁకవెనుక: చూ, సేన. 1-ఉ; 5. కొండకొమ్మ, కూటము: చూ, శిఖరము; 6. = కొలకు, తటాకము: చూ, సరస్సు. 1.

కూలవతి, సం. వి. ఈ. స్త్రీ. ఏఱు : చూ, నది.

కూలహంటకము, సం. వి. అ. పుం. నీళ్ళసుడి: చూ, సుడి. 1.

కూలహలము, సం. వి. అ. పుం. శ్రావణి*: చూ, బోడతరము.

కూలి, దే. వి. 1. పనిచేసినదానికిఁగా నిచ్చెడు ధనము. వేమన. 1163: చూ, వేతనము; 2. పన్ను. మార్క్. 5, ఆ. 138 : చూ, సిస్తు. 1.

కూలివాఁడు, దే. వి. జీతగాఁడు: చూ, సంబళకాఁడు.

కూలు, దే. వి. 1. లవిత్రమూలము: చూ, రిష్టి. 2-ఎ; అ. క్రి. 2. పడు: చూ, కూలఁబడు; 3. చచ్చు. భార. ఉద్యో. 2, ఆ. 271: చూ, మరణించు.

కూలుచు, దే. ప్రే రూ - కూల్చు. 1. పడఁజేయు; 2. చంపు: చూ, మరణించు.

కూల్చు, దే. ప్రే. —పై.— (పడఁజేయు— భార. సభా. 2, ఆ. 296.)

కూవరము, సం. విణ. మనోజ్ఞము: చూ, హృద్యము. 1.

కూవరి, సం. విన్. పుం. రథము: చూ, శకటము. 1.

కూవలము, పం. వి. అ. న. అనేక రంగులుగల కలువపువ్వు : చూ, సహస్రపత్రము. 1-గఽ.(ఉ).

కూష్మాండకము, సం. వి. అ. పుం. రూ - కూష్మాండకము *: చూ. సర్వతోభద్ర. 1-ఠ.

కూష్మాండము, —పై.—

కూష్మాండికము, —పై.—

కూష్మాండము, 1.—పై.—; 2. ఒకానొక విచాచము: చూ, భూతము; 3. భ్రూణము, భ్రూణవిశేషము (అని కొందఱు): చూ, శిశువు; అం. 4: చూ, ఘృతములు.

కూష్మాండస్తేయన్యాయము, న్యా. గుమ్మడికాయలదొంగ యనిన బుజము తడవి చూచుకొనెనని రీతి.

కూష్మాండి, సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1.

కూష్మాండుఁడు, సం. వి. అ. పుం. దేవతాగణవిశేషము: చూ, దేవతావిశేషము.

కూసము, వై. వి. = కూర్పాస: చూ, రూ - కుప్పసము - కుబుసము.

కూసలేఱుగుట, జా. వా. సర్పకంచుకముతో సమమగుట. "వాని వ్యవహారమంతయు కూసలేఱయ్యె." (కోసలేఱుగుట అని కొందఱు).

కూసువిద్య, వా. వి. అలవాటయిన పని "అభ్యాసము కూసువిద్య."

కూహకుఁడు, సం. విణ. 1. ఈర్ష్యాళువు: చూ, సూడుకాఁడు; 2. మోసకాఁడు: చూ, వంచకుఁడు. 1.

కూహన, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-కూహన. కూహకుఠితము: రూ-కుహఠితము.

కూళ, వై. విణ. = క్రూర. రూ-కూళఁడు. కుత్సితుఁడు. రసి. 3, ఆ. 89. వేమన. 1164: చూ, వ్యాధుఁడు. 2.

కూళతనము, ద్వ. విణ. కుచ్చితము: చూ, హీనము. 1.

కూళుఁడు, వై. విణ. 1. = క్రూర. కుచ్చితుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2. మూఢుఁడు: చూ, మూర్ఖుఁడు.

కూళ్ళాపిడలు, దే. వి. ఒకరకముపిండివంట: చూ, భక్ష్యము.

కృ

కృ, సం. అవ్య. ఎక్కడ: చూ, యత్ర. 1.

కృంతత్రము, సం. వి. అ. న. నాఁగలి: చూ, లాంగలము. 1.

కృంతనము, సం. వి. అ. న. కత్తిరించుట: చూ, ఛేదనము.

కృకణము, సం. వి. అ. పుం. 1. కక్కెర, పిన్నకక్కెర (అని కొందఱు): చూ, బకము; 2. కృమి: చూ, పురుగు.

కృకము, సం. వి. అ. పుం. కంఠనాళము: చూ, బొండుగ: 2. కంఠము: చూ, మెడ; 3. ముచ్చిలిగుంటమీఁది బుడిపి: చూ, బుడిపి.

కృకరము, సం. వి. అ. పుం. 1: చూ, ఉపవాయువులు: (చూ, వాయువు. 1-ఎ.); 2. కక్కెర, పిన్నకక్కెర (అని కొందఱు-రెండు నొకటియే యనికొందఱు): చూ, బకము; 3 చవ్యమను మందుదినుసు: చూ, రాజార్హము. 1-ంగ; 4. కరవీరము*: చూ, హయమారకము.

కృకరుఁడు, సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

కృకల, సం. వి. ఆ. స్త్రీ. శౌండి*: చూ, పిప్పలి. 1.

కృకలాశము, సం. వి. అ. పుం. రూ-కృకలాసము. 1. ఉసరవెల్లి: చూ, సరటము 1-ఎ; 2. తొండ: చూ, సరటము.

కృకలాసము, —పై.—

కృకలాసుఁడు, సం. వి. అ. పుం. గర్వాగ్రస్తుఁడు: చూ, పొగరుబోఁతు.

కృకవాకుధ్వజుఁడు, సం. వి. అ. పుం. కుమారస్వామి: చూ, స్కందుఁడు.

కృకవాసువు, సం. వి. ఉ. పుం. 1. కోడి: చూ, పుంజు; 2. నిశాకరమనుగ్రామపుకోడి: చూ, పుంజు; 3. మైలచాయకొండ: చూ. సరటము; 1-౨;4.తొండ: చూ, సరటము; 5. నెమలి: చూ, మయూరము.

కృకాటిక, సం. వి. ఆ. స్త్రీ. పెడతల, పెడతల యందలి ముచ్చిలిగుంట (అనికొందఱు): చూ, పెడతల.

కృకూలాసము, సం. వి. అ. పుం: చూ, రూ. కృకలాసము.

కృక్రమము, సం. వి. అ. పుం. చిల్లమడ్డి*: చూ, సల్లకి.

కృచ్ఛ్రము. సం. వి. అ. న. 1. కనటు: చూ, పాపము. 1; 2. బాధ: చూ, శోకము.2; 3. సాంతపనాదికము.

కృచ్ఛ్రారి, సం. వి. ఇ. పుం: చూ. బిల్వాంతర*.

కృచ్ఛ్రార్ధము, పాఁ: చూ, అర్ధకృచ్ఛ్రము.

కృణువు, సం. వి. ఉ. పుం. చిత్రకారుఁడు: చూ, చిత్రకరుఁడు.

కృతకము, సం. విణ. 1. మనుష్యులచేఁ జేయఁబడినది: చూ, కృత్రిమము; (తె. ప.):— ఏలి; 2. విడాలవణము: చూ, లవణము. 1.

కృతకర్మ, సం. విణ. నేర్పరి: చూ. సమర్థుఁడు.

కృతకర్ముఁడు, —వై —

కృతకాద్రి, సం. వి. ఇ. పుం. క్రీడించుటకొఱకు నేర్పఱుపఁబడిన కొండ. చేతఁగట్టు: చూ, పర్వతము.

కృతకృత్యుఁడు, సం. విణ. నెఱవేఱిన పనిగలవాఁడు: చూ, సుకృతి. 1.

కృతకోటి, సం. వి. ఇ. పుం. 1. కాశ్యపముని: చూ, ముని. 1; 2. ఉపవర్షముని: చూ, సన్న్యాసి. 1.

కృతగంధ, సం. వి. ఆ. స్త్రీ కందారి*: చూ, దుష్టావేశ.

కృతఘ్నుఁడు, సం. విణ. చేసినమేలు మఱచినవాఁడు.

కృతచ్ఛిద్ర, సం. వి. ఆ. స్త్రీ. కోశాతకి*: చూ, బీఱ. 2.

కృతజిజ్ఞము, సం. వి. అ. పుం. గర్భాండము*: చూ, పుత్రజీవి.

కృతజ్ఞము, సం. వి. అ. పుం. కుక్క: చూ, శునకము.

కృతజ్ఞుఁడు, సం. విణ. చేసినమేలు తలఁచువాఁడు: చూ. శుభంకరుఁడు.

కృతత్ర, సం. వి. ఆ. స్త్రీ. త్రాయమాణ*: చూ, వార్షికము. 1.

కృతత్రాణ, సం. వి. ఆ. స్త్రీ. కలుఁగానుగు*: చూ, వార్షికము. 1.

కృతవడు, మి. అ. క్రి. (కృతము + పడు). 1. కడచు. భార. కర్ణ. 1, ఆ. 226: చూ, గతించు; 2. విడఁబడు. మార్క. 1, ఆ. 97: చూ, విరియు. 5.

కృతపుంఖుఁడు, సం. విణ. గుతితప్పకయేయువాఁడు: చూ, సూటికాఁడు. 2.

కృతఫలము, సం. వి. అ. న. తక్కలిపండు: చూ, వైజయంతి.

కృతమాల, సం. వి. ఆ. స్త్రీ. మలయపర్వతమునఁ బుట్టిన కృతమాలయనునది: చూ, నది.

కృతమాలకము, సం. వి. అ. పుం. 1. నల్లగుడ్లగూబ : చూ, సకినంపుఁ బులుఁగు; 2. రేల*: చూ, తేల.

కృతమాలము, సం. వి. అ. పుం. ఆరగ్వధము*: చూ, తేల.

కృతము. సం. వి. అ. న. 1. యుగములు నాలుగింటిలో మొదటిది: చూ,యుగములు; క్రి. విణ. 2. పెల్లు: చూ. హారాళము; విణ. 3. చేయఁబడినది: చూ, వ్యాపారము. 1; 4. నొప్పింపఁబడినది: చూ, హింసితము.

కృతముఖుఁడు, సం. విణ. 1. నేర్పరి: చూ, సమర్థుఁడు; 2. కృతపుంఖుఁడు: చూ, సూటికాఁడు. 2.

కృతమూలకము, సం. వి. అ. పుం. నల్లగుడ్లగూబ: చూ. సకినంపుఁబులుఁగు.

కృతయుగము, అం: చూ, కృతము. 1-2.

కృతలక్షణుఁడు. సం. విణ. గుణములచేతఁ బ్రసిద్ధిఁజెందినవాఁడు: చూ, సరస్వంతుఁడు. 3.

కృతవేదన, సం. వి. ఆ. స్త్రీ. చేతిబీఱ*: చూ, బీఱ. 2.

కృతశ్రమము, సం. విణ. మహోత్సాహము: చూ, సంతోషము.

కృతసాక్షులు, అం. లిఖితుఁడు, స్మారితుఁడు, యదృచ్ఛాభిజ్ఞుఁడు, గూఢుఁడు, ఉత్తరుఁడు. 5.

కృతసావిత్నిక, సం. వి. ఆ. స్త్రీ. మొదటిపెండ్లాము: చూ, భార్య.

కృతహస్తుఁడు, సం. వి. అ. పుం. 1. గుతితప్పకయేయువాఁడు: చూ, సూటికాఁడు 2; 2. నేర్పరి: చూ, సమర్థుఁడు.

కృతాంత, సం. వి. ఆ. స్త్రీ. రేణుకయనుగంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-౩-౨.

కృతాంతజనకుఁడు, సం. వి. అ. పుం. ఇనుఁడు: చూ, సూర్యుఁడు.

కృతాంతము, సం. వి. ఆ. న. 1. అశుభకర్మము: చూ, దుశ్చితి; 2. భాగ్యము: చూ, సంపత్తి; 3. స్థిరమైనవిషము: చూ, సిద్ధాంతము. 1.

కృతాంతుఁడు, సం. వి. అ పుం. 1. జముఁడు: చూ. యముఁడు; 2. ధూర్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

కృతార్థుఁడు, సం. విణ. ధన్యుఁడు: చూ, సుకృతి. 1.

కృతాలయము, సం. వి. అ. పుం. కప్ప: చూ, హరి. 12.

కృతి, సం. వి. ఇ. స్త్రీ. 1. ఇరువది: చూ, వింశతి; 2. వాగ్విషయ కర్మ: చూ, ఉత్తరప్రత్యుత్తరములు; 3. ప్రయత్నము: చూ, యత్నము; 4. వర్గగణితము: చూ, వర్గు; 5. చేయుట: చూ, వ్యాపారము. 1; 6. నొప్పించుట: చూ, దుఃఖము; 7. ప్రబంధము: చూ. పుస్తకము; న్. పుం. 8. చదువరి: చూ, విద్వాంసుఁడు; విణ. 9. ధన్యుఁడు: చూ, సుకృతి. 1; 10. నేర్పరి: చూ, సమర్థుఁడు; అం. 11: చూ, ఛందస్సులు; 12: చూ, సంతానములు: (చూ, ప్రబంధము): (చూ, కావ్యము).

కృతికరుఁడు, సం. వి. అ. పుం. రావణుఁడు: చూ, రాక్షసుఁడు. 1.—3.

కృతికర్త, వా. వి. గ్రంథము విరచించినవాఁడు, కవి: (చూ, కవులు).

కృతిపతి, సం. వి. ఇ. పుం. గ్రంథము నంకితమందినవాఁడు.

కృతిభర్త, అంకితుఁడు.

కృతిభర్త, సం. వి. ఋ. పుం.—వై.— (స్త్రీలింగమందు.— కృతిభర్త్రి.)

కృతుఁడు, సం. వి. అ. పుం. కడుపుకూటివాఁడు: చూ, జిఘత్సువు.

కృతేకార్యే కిం ముహూర్తప్రశ్నేన: న్యా. పని ముగిసినవెనుక ముహూర్తప్రశ్నమేల:

కృత్తము, సం. విణ. 1. ఛేదింపఁబడినది: చూ, భేదితము; 2. కోయఁబడినది: చూ, వృష్ణము.

కృత్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. చర్మము: చూ, తోలు. 1; 2. ఒకానొక దేవత: చూ, వేలుపు; 3. చెట్టుపైపట్ట: చూ, పట్ట. 1; 4. బుజపత్తిరి*: చూ, భూర్జము; 5. కత్తిరించడము: చూ, ఛేదనము.

కృత్తిక, సం. వి. ఆ. స్త్రీ. = కత్తెర — కార్తి: చూ, రిక్క, 1-3; (కృత్తియవి విశ్వకోశము); 2. = కిత్తి- కిత్తు. అగ్ని: చూ, వహ్ని. 1.

కృత్తికాసుతుఁడు, సం. వి. అ. పుం. కుమారస్వామి: చూ, స్కందుఁడు.

కృత్తివాసుఁడు, సం. వి. స్. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

కృత్నువు. సం. వి. ఉ. పుం. శిల్పి: చూ, స్వర్ణకారుఁడు.

కృత్య, సం. వి. ఆ. స్త్రీ. 1. చేయుట: చూ, వ్యాపారము. 1; 2. ఒకానొక దేవత: చూ, వేలుపు; 3. రచించిన ప్రుగ్గు: చూ, రంగవల్లి.

కృత్యము, సం. వి. అ. న. 1. పని: చూ, వ్యాపారము. 1; విణ. 2. ధనాదుఁచే భేదింపఁదగినది. (శత్రుగృహాది.)

కృత్యుఁడు, సం. విణ. కుపితుఁడు: చూ, రోషణుఁడు.

కృత్రిమ, సం. వి. ఆ. స్త్రీ. 1. గజపిప్పలి*: చూ, పిప్పలి. 1; 2. రసవాదమువలనఁ జేసినవెండి: చూ, లోహము. 1.

కృత్రిమకము, సం. వి. అ. పుం. తురుష్కమను గ్రంధ్యము: చూ, రాజార్హము.

కృత్రిమధూపకము, సం. వి. అ. పుం. అనేక పరిమళ వస్తువులు కూర్చి చేసిన ధూపద్రవ్యము: చూ, వాసన. 1-ఉ.

కృత్రిమము, సం. వి. అ. న. 1. కృత్రిమపుఉప్పు, బిడాలవణము-కాచలవణము (అని కొందఱు): చూ, లవణము. 1; 2. చిల్లమడ్డి*: చూ, సల్లకి; పుం. 3. జవాదియను గంధ ద్రవ్యము: చూ, రాజార్హము; 1-గళ; 4. తురుష్కమను గంధ ద్రవ్యము: చూ, రాజార్హము; 1-గఁ; 5. శైలము: చూ, రసాంజనము; 6. రతిబంధవిశేషము: చూ, రతిబంధములు. 1-ఒ, విణ. 7. మనుష్యులచేఁ జేయఁబడినది. ఏలి: చూ, కృతకము. 1.

కృత్రిమువుఁడు, సం. విణ. 1: చూ, కపటి. 1; 2. క్రీతుఁడు; చూ, సూనుఁడు. 1-గళ; అం. 3: చూ, పుత్రులు; 4: చూ, పుత్రులు.

కృత్వము, సం. వి. అ. న. జలము: చూ, నీరు. 1.

కృత్వ్నము, సం. వి. అ. న. 1. కడుపు: చూ, భూర్ణము. 1; 2. జలము: చూ, నీరు. 1; విణ. 3. అంతయు; చూ, సర్వము.

కృదరము, సం. వి. అ. న. ధాన్యాదిగృహము: చూ, పంట పాల: (చూ, సదనము. 1.)

కృద్ధ, అం: చూ, దృష్టులు.

కృప, సం. వి. ఆ. స్త్రీ. 1. కనికరము: చూ, దయ; 2. దయా రసము: చూ, కరుణము. 2.

కృపణధనన్యాయము, న్యా. లోభివాని సొమ్ము పరుల పాలగు వను విధము.

కృపణము, సం. వి. అ. పుం. 1. కీటకము: చూ, పురుగు; విణ. 2. కుటిలమైనది.

కృపణుఁడు, సం. విణ. 1. వివినిగొట్టు: చూ, లోభి; 2. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

కృపాణకము, సం. వి. అ. పుం. కత్తి-పెద్దకత్తి; చూ, రిష్టి. 2.

కృపాణము, సం. వి. అ. పుం.—పై.—

కృపాణి, సం. వి. ఈ. స్త్రీ. 1. —పై.—; 2. కత్తెర: చూ, బాణము. 1-ఒ.

కృపాణిక, సం. వి. ఆ. స్త్రీ. పెద్దకత్తి: చూ, రిష్టి. 2.

కృపాద్వైతుఁడు, సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁడు.

కృపాళువు, సం. విణ. ఉ. కనికరముగలవాఁడు: చూ, దయాళువు.

కృపి, సం. వి. ఈ. స్త్రీ. ద్రోణుని పెండ్లాము: చూ, భార్య. 1.-ఒ.

కృపీటకము, సం. వి. అ. న. కడుపు: చూ, భ్రూణము 1.

కృపీటము, 1.—పై—; 2. జలము; చూ, నీరు. 1; 3. అడవి: చూ, విపినము; 4. చిదుగు: చూ, సమిధ.

కృపీటపాలము, సం. వి. అ. న. 1. ఓడతెడ్డు. కేనిపాతము: చూ, పీలి. 2; పుం, 2. కడలి: చూ. సముద్రము; 3. గాలి: చూ, వాయువు. 1.

కృపీటయోని, సం. వి. ఇ. పుం. అగ్ని: చూ, నిప్పు.

కృపీసుతుఁడు, సం. వి. అ. పుం. అశ్వత్థామ: చూ, ద్రౌణాయనుఁడు.

కృపుఁడు, సం. వి. అ. పుం. ద్రోణుని మఱఁది; (వ్యాసమహర్షి యని విశ్వకోశము.)

కృమి, సం. వి. ఇ. పుం. 1. కీటకము: చూ, పురుగు; 2. చెట్లమీఁది నల్లపురుగు: చూ, పురుగు; 3. లత్తుక: చూ, లక్క.

కృమికంటకము, సం. వి. అ. న. 1. క్రిమిఘ్నము*: చూ, వాయువిళంగము; 2. చిత్రమూలము*: చూ, వహ్నిసంజ్ఞికము; 3. ఉదుంబరము*: చూ, మేడి.

కృమిఘ్న, సం. వి. ఆ. స్త్రీ. పసుపు: చూ, వర్ణము. 6-ఉ.

కృమిఘ్నము, సం. వి. అ. పుం. 1. విడంగము: చూ, వాయువిళంగము; 2. వీరుల్లి*: చూ, సుకందకము; 3. లశునము*: చూ, వెల్లుల్లి; 4. పారిభద్రము*: చూ, సూక్ష్మదారువు; 5. జీడి. *: చూ, భల్లాతకి.

కృమిఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. విడంగము*: చూ, వాయువిళంగము.

కృమిజ, సం. వి. ఆ. స్త్రీ. లత్తుక: చూ, లక్క.

కృమిజగ్ధము, సం. వి. అ. న. అగురు: చూ, రాజార్హము. 1.

కృమిజము, —పై.—

కృమిరిపువు, సం. వి. ఉ. పుం. విడంగము*: చూ, వాయువిళంగము.

కృమిశుక్తి, సం. వి ఇ. స్త్రీ. జలశుక్తి: చూ, సంకు. 1

కృమిశైలకము, సం. వి. అ. పుం. పుట్ట: చూ, వల్మీకము.

కృమీలకము, సం. వి. అ. న. వవముద్గము*: పెసర.

కృవి, సం. వి ఇ. పుం. తంతువాయుఁడు: చూ, సాలెవాఁడు.
కృశనము, అం: చూ. శస్త్రములు : (చూ, బాణము. 1.)
కృశము, సం. విణ. 1. అల్పము: చూ, స్వల్పము : 2. బక్క-టిల్లినది: చూ, బిక్క; 3. సన్నము: చూ, సూక్ష్మము. 4.
కృశమైనకడుపు, పా. ఉత్తమస్త్రీ సామాన్య లక్షణములలో నొకటి. (పుత్త్రీభోగభాగ్యసుఖము అనుభవించును,: చూ, ఉత్తమస్త్రీ సామాన్యలక్షణములు
కృశాంగి, సం. వి. ఈ. స్త్రీ 1. అంకోలగిరి*: చూ, ప్రియం గువు; విణ. 2. బక్క-టిల్లినది. (ఆఁడుది): చూ, స్త్రీ. 1-౧౯౮.
కృశానురేతసుఁడు, సం. వి. న్. పుం. ముక్కంటి: చూ, శివుఁడు. 1.
కృశానువు, సం. వి. ఉ. పుం. అగ్ని: చూ, నిప్పు.
కృశాశ్వి, సం. వి. న్. పుం. మేళముకట్టుకొని జీవించువాఁడు: చూ, శైలూషుఁడు.
కృశించు, సం. అ. క్రి. 1. బక్క-టిల్లు: చూ, సొటసొటవోవు: 2. సన్నగిల్లు: చూ, సన్నవాఱు.
కృషకము, సం. వి. అ. పుం. రూ-కృషికము. ఫాలము: చూ, కఱుగోల.
కృషకుఁడు, సం. వి. అ. పుం. దున్నువాఁడు: చూ, వ్యవసాయి.(రూ-కృషికుఁడు-కర్షకుఁడు-కార్షకుఁడు-కార్షికుఁడు.)
కృషాణుఁడు, —పై.—
కృషాణువు, సం వి. ఆ. పుం: చూ, కృశానువు.
కృషి, సం. వి. ఇ. స్త్రీ. 1.= కరిసనము, కిసుక: చూ, వ్యవసాయము: అం. 2. మనుజవృత్తులు నాలుగింటిలో నొకటి: చూ, మనుజవృత్తులు; 3. అర్థవేదముకోని అష్టవర్గములో నొఁటి: చూ, అష్టవర్గము; 4. చతుష్షష్టి విద్యావివరణములలోని అర్థవేదము. (యజుర్వేదోపవేదము): చూ, ఉపవిద్యలు.
కృషికము, సం. వి. అ. పుం, న: చూ, రూ-కృషకము.
కృషికుఁడు, సం. వి. అ. పుం. 1. దున్నువాఁడు: చూ, వ్యవసాయి; విణ. 2. దున్నుకొని జీవించువాఁడు: చూ, వ్యవసాయి.
కృషితో నాస్తి దుర్భిక్షమ్, న్యా. కృషివలన ననఁగాఁగృషిచేసినచో గఱవులేదు.
కృషిబలుఁడు, దున్నుకొని జీవించువాఁడు: చూ, కృషికుఁడు.
కృషీవలము, సం. విణ. కాకిదొండ*: చూ, దొండ.
కృషీవలుఁడు: చూ, కృషికుఁడు.
కృష్ణకరుఁడు, సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు. 1.
కృష్ణము, సం. విణ. 1. నీత్యము.ఒకసారి దున్నఁబడినది(నేల): చూ, భూమి. 1-౪౧; 2. ఈడువఁబడినది.
కృష్ణవచ్యము, అం. వ్రీహిధాన్యము: చూ, ధాన్యము.
కృష్ణపాక్యము, సం. విణ: చూ, కృష్ణపచ్యము.
కృష్టి, సం. వి. ఇ. స్త్రీ. 1. దుక్కి: చూ, కృషి. 1; పుం. 2. చదువరి: చూ, విద్వాంసుఁడు.
కృష్ణ, సం. వి. ఆ. స్త్రీ. 1. కృష్ణానది: చూ, నది; 2. యమునానది: చూ, నది; 3. ద్రౌపది: చూ. స్త్రీ; 4. ద్రాక్ష*: చూ, స్వాదుఫల; 5. నీలి*: చూ, రంజిఁ; 6. శొంఠి*: చూ, పిప్పలి.1;7. జీలకఱ్ఱ. నల్లజీలకఱ్ఱ(అవికొందఱు)*:చూ,సుషవి. 2; (సుషవి.2-౧.): 8. కృష్ణతులసి*: చూ, హరిప్రియ.3-3; 9. నల్లగలిజేరు*; చూ, వర్షకేతువు; 10. గుమ్ముడు*: చూ, మహాఫలము;11.అశోక*: చూ.శకులాచని 1; 12. మామెన*: చూ, శారిబ; 13 నల్లావలు*: చూ, సర్షపము; 14. పర్పటి, ఉత్తరదేశపు సుగంధిద్రవ్యము: చూ, రాజార్హము. - 1-౨; 15. కాకోలి*: చూ, వాయసోలి; 16. కారుగచ్చ*: చూ, సోమరాజి; 17. గురుగు*: చూ, హస్తిని.
కృష్ణకందము, సం. వి. అ. న. ఎఱ్ఱకలువ*: చూ, సహస్రపత్రము. 1-౧౨-(౧).
కృష్ణకర్ముఁడు, సం. విణ. దురాచారుఁడు: చూ, వ్యాధుఁడు. 2.
కృష్ణకాంభోజి, సం. వి. ఈ. స్త్రీ. నల్లగురివెంద*: చూ, తులాబీజము.
కృష్ణకాకము, సం. వి. అ. పుం. బొంతకాకి: చూ, వాయసము.1.
కృష్ణకాష్ఠము, సం. వి. అ. న. కాలాగురువు: చూ, రాజార్హము. 1-౧౫.
కృష్ణకుటజ, సం. వి. ఆ. స్త్రీ. అంకుడు*: చూ, హైమారక.
కృష్ణకోహళుఁడు, సం. వి. అ. పుం. జూదరి: చూ, పందెకాఁడు.
కృష్ణగంధ, సం. వి. ఆ. స్త్రీ. 1. మునగ*: చూ, శిగ్రువు. 1; 2. కంకుష్ఠము*: చూ, స్వర్ణక్షీరిణి.
కృష్ణగర్భము, సం. వి. అ. పుం. పినగుమ్ముడు, కట్ఫలము*: చూ, సర్వతోభద్ర. 1-౩.
కృష్ణచంచుకము, సం. వి. అ. పుం. చణకము*: చూ, నెనగలు.
కృష్ణచూడిక, సం. వి. ఆ. స్త్రీ. గురివెంద*: చూ, తులాబీజము.
కృష్ణచూర్ణము, సం. వి.అ.న. లోహామలము: చూ, లోహము.1.
కృష్ణజట, సం. వి. ఆ. స్త్రీ. జటామాంసి*: చూ, మాంసి. 1.
కృష్ణజన్మస్థానము, వా. వి. బంధనాలయము. 1; 2. శ్రీకృష్ణుఁడు పుట్టినచోటు.
కృష్ణజీరకము, సం. వి. అ. పుం. నల్లజీలకఱ్ఱ*: చూ, సుషవి. 2-౧.
కృష్ణతంత్రి, సం. వి. ఆ. స్త్రీ. త్రిప్పుట*: చూ బొల్లిబూసర.
కృష్ణతామ్రము, సం. వి. అ. న. గోశీర్షచందనము: చూ, వాసన. 1-౬.
కృష్ణతారము, సం. వి. అ. పుం. జింక: చూ, హరిణము. 1.
కృష్ణతాలము, సం. వి. అ. పుం. తమాలము*: చూ, శ్వేతపుష్పము.
కృష్ణతాలుని, సం. వి. ఉ. న. ద్వి. దారిద్ర్యవతియొక్క లక్షణము. 1-౧౪.
కృష్ణతులసి, సం. వి. ఈ. స్త్రీ. నల్లతొళసి*: చూ, హరిప్రియ. 3-౩.
కృష్ణత్రివృత, సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ*: చూ, సర్వానుభూతి.
కృష్ణదేహము, సం. వి. అ. పుం. తుమ్మెద: చూ, భ్రమరము.1.
కృష్ణద్వైపాయనుఁడు, సం. వి. అ. పుం. వేదవ్యాసుఁడు: చూ, ముని. 1.
కృష్ణధుత్తూరకము, సం. వి. అ. పుం. నల్లఉమ్మెత్త*: చూ, హలాపుష్పము.
కృష్ణనామకము, సం. వి. అ. న. బిడాలవణము: చూ, లవణము. 1.

కృష్ణనింబము, సం. వి అ. పు. కరివేప*: చూ, బిల.
కృష్ణపక్షచతుర్దశి, అం: చూ, పర్వములు.
కృష్ణపక్షతిథులు, అం: చూ, తిథులు.
కృష్ణపక్షము, సం. వి. అ. పుం. 1. కటీపక్ష్మము: చూ, పక్షము. 1; అం. 2: చూ, పక్షములు.
కృష్ణపక్ష్మి, అం: చూ, పర్వములు.
కృష్ణపర్ణము, సం. వి. అ. పుం. పెద్దబ్రహ్మంగ*: చూ, శ్వసనము.
కృష్ణపర్ణి, సం. వి. ఈ. స్త్రీ. కాలతులసి*: చూ, తులసి.
కృష్ణపాకఫలము. సం. వి. అ. పుం. కలివె*: చూ, సామ్లపుష్పఫల (కృష్ణపాకఫల అని కొందఱు.)
కృష్ణపాకము, —పై.—.
కృష్ణపాకి, సం. వి. ఈ స్త్రీ. నల్లగురిగింజ*: చూ, తులాబీజము.
కృష్ణపింగళ, సం. వి. ఆ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1.
కృష్ణపిండీతగము, సం. వి. అ. పు. నల్లబ్రహ్మంగ*: చూ, శ్వసనము.
కృష్ణపిండీరము, —పై.—
కృష్ణపిపీలి, సం. వి. ఈ. స్త్రీ. నల్లచీమ: చూ, పిపీలిక.
కృష్ణపులంగవము. సం వి. అ. పుం. పెద్దకంచచీమ: చూ, పిపీలిక.
కృష్ణపుష్పము, సం వి. అ. పుం: చూ, కృష్ణధుత్తూరకము*.
కృష్ణపుష్పి, సం. వి. ఈ. స్త్రీ. అంకోలగిరి*: చూ, ప్రేంకణము.
కృష్ణపుష్పిక, సం. వి ఆ. స్త్రీ: చూ, కృష్ణపుష్పము.
కృష్ణఫల, సం. వి. ఆ. స్త్రీ. కారుగచ్చ*: చూ, సోమరాజి.
కృష్ణఫలపాకము. సం. వి. అ. పుం. ఓఁకపంటు: చూ, సామ్లపుష్పఫల.
కృష్ణఫలము, సం. వి అ. న. 1. తక్కోలి*: చూ, వైజయంతి; పుం. 2. ఓఁకపంటు: చూ, సామ్లపుష్పఫల; 3: చూ, ఏలకిపంటు. 2.
కృష్ణఫలి, సం. వి. ఈ. స్త్రీ: చూ, కృష్ణఫల*.
కృష్ణబర్బరకము, సం. వి. అ. పుం. చిఱుతేఁకు*: చూ, బారంగి.
కృష్ణబీజము, సం. వి. అ. న. 1. కాలింగము*: చూ, పుచ్చ; పుం. 2. కుంకుడు*: చూ, ఫేనిలము. 2; 3. ఎఱ్ఱమునగ*: చూ, శిగ్రువు. 1.
కృష్ణభూమి. సం. వి. ఇ. స్త్రీ. నల్లనేల: చూ, భూమి. 1-౩ం.
కృష్ణభూమిజ, సం. వి. ఆ. స్త్రీ. గోమూత్రిక*: చూ, తృణము.1.
కృష్ణభేద, సం. వి. ఆ. స్త్రీ. రూ-కృష్ణభేది, కటుకరోహిణి*: చూ, శకులాదని. 1.
కృష్ణభేది. సం. వి. ఈ. స్త్రీ. —పై.—
కృష్ణభోజికుఁడు, సం. వి. అ. పుం. జూదమాడెడివాఁడు: చూ, పందెకాఁడు.
కృష్ణమల్లిక, సం. వి. ఆ. స్త్రీ. నల్లగగ్గెర*: చూ. పర్ణాసము.
కృష్ణము. సం. వి. అ. న. 1. ఇనుము: చూ, లోహము. 1; 2. మరీచము: చూ, మిరియము; 3. దోషము: చూ, పాపము. 1; 4. సీలాంజనము: చూ, సౌవీరము. 2; 5. కాలాగురువు చూ, రాజార్హము. 1-౧౫; పుం. 6. నలుపు: చూ, వర్ణము. 6-౧; (6-౬); 7. కాకి: చూ, వాయసము. 1; 8. కోకిలము: చూ, పికము; 9. దున్న: చూ, మహిషము; 10. కృష్ణపక్షము: చూ, పక్షము. 1; 11. నల్లని కడుపుగల మందపిచ్చుక: చూ, పిచ్చుక; 12. ఓఁక*: చూ, సామ్ల పుష్పఫల; 13. ఏనుఁగు: చూ, హస్తి; 14. (యజ్ఞమునకుఁ దగిన చిత్రవర్ణముగల) ఇట్టి: చూ, హరిణము. 1-౧౧; 15. శూద్రజాతి: చూ, వర్ణము. 7; విణ. 16 నల్లనిది: చూ, వర్ణము. 6-౬-(౧).
కృష్ణముద్గము. సం వి. అ. పుం నల్లపెసర*: చూ, పెసర.
కృష్ణమూర్తి, అం: చూ, కృష్ణావతారము.
కృష్ణమూలి, సం. వి. ఈ. స్త్రీ. నల్లసుగంధిపాల*: చూ, శారిబ.
కృష్ణమూలిక, సం. వి. ఆ స్త్రీ. నల్లగగ్గెర*: చూ, పర్ణాసము.
కృష్ణరక్తకము, సం. వి. అ. పుం. గురివెంద*: చూ, తులా బీజము.
కృష్ణరక్తిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—
కృష్ణరుహ, సం. వి ఆ. స్త్రీ. కృష్ణవల్లి*: చూ, సురలి.(సరళి).
కృష్ణరేఖ, సం వి ఆ. స్త్రీ. దాస్యలక్షణము: చూ, లక్షణము. 1-౧౭.
కృష్ణల, సం. వి. ఆ. స్త్రీ. గురిజ. ఎఱ్ఱగురిజ (అని కొందఱు)*: చూ, తులాబీజము.
కృష్ణలకము, సం. వి అ. పుం. —పై.—
కృష్ణలము, సం. వి. అ. న. నేతిక, మూఁడు యవల యెత్తు వెండి: చూ, లోహము. 1.
కృష్ణలవణము, సం. వి అ. న 1. సౌవర్చలవణము: చూ, లవణము. 1; 2. కాచలవణము: చూ, లవణము 1.
కృష్ణలోహము, సం. వి. అ న. ఇనుము: చూ, లోహము 1.
కృష్ణలోహమయము, సం. వి. అ. పుం చిట్టెము: చూ, లోహము. 1.
కృష్ణలోహితము, సం వి. అ పుం. 1. నలుపు మించఁగలినని యెఱుపు, ధూమ్రము. చూ, వర్ణము. 6-౪-(౪); విణ 2. నలుపు మించఁగలినని యెఱుపుగలది, ధూమ్రము: చూ, వర్ణము. 6-౪ (౪.)
కృష్ణవక్త్రుఁడు, సం. వి. అ. పుం. కోఁతి: చూ, వానరము.
కృష్ణవర్త్మ, సం వి. న్. పుం. 1. అగ్ని: చూ, నిప్పు; 2. దురాచారుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 3. తలగాము, రాహుగ్రహము: చూ, రాహువు 1.
కృష్ణవల్కలము, సం. వి. అ. పుం. ఏపె*: చూ, మద్ది
కృష్ణవల్లి, సం. వి. ఈ. స్త్రీ. 1. కమ్మెరాకుతీఁగె, నల్లతీఁగె*, చూ, సురలి (సురళి); 2. మామెన*: చూ, శారిబ.
కృష్ణవల్లిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—
కృష్ణవృక్షము, సం. వి. అ. పుం. అగరుబ్రహ్మను*: చూ, చందనము.
కృష్ణవృంత, సం. వి. ఆ. స్త్రీ. 1. కలిగొట్టు*: చూ, స్థాలి. 2. 2. కారుమినుము*: చూ, మినుము; 3. పెద్దగుమ్మడు*; శ్రీపర్ణి: చూ. సర్వతోభద్ర 1-౬.
కృష్ణవృంతిక, సం. వి ఆ. స్త్రీ. 1. గుమ్మడి*: చూ. మహాఫలము; 2. పేటికావృక్షము: చూ, పేటిక.
కృష్ణవేణి, సం. వి. ఈ. స్త్రీ. 1. కృష్ణవేణియను నది: చూ, నది; అం. 2: చూ. గంగలు (రూ-కృష్ణవెణ్ణ).
కృష్ణవేణ్ణ, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

కృష్ణవ్రీహి, సం. వి. ఇ. పుం. ఒకరకము వ్రీహిధాన్యము: చూ' ధాన్యము.

కృష్ణశారము, సం. వి. అ. పుం. 1. యజ్ఞమునకుఁ దగిన చిత్రవర్ణపులేడి(రూ-కృష్ణసారము): చూ, హరిణము. 1-ం-ఎ; 2. ఇసుగుడు*: చూ. శింశుప; 3. చెముడు*: చూ, స్నుహి.

కృష్ణశాలి, సం. వి. ఇ. పుం. ఒకరకము శాలిధాన్యము: చూ, ధాన్యము.

కృష్ణశింశుప, సం. వి. ఆ స్త్రీ. నల్లఇరుగుడు*: చూ, శింశుప.

కృష్ణశిగ్రువు, సం. వి. ఉ. పుం. శోభాంజనము*:చూ, శిగ్రువు.1.

కృష్ణశర్కర, సం. వి. ఆ స్త్రీ. గుడివెండ*: చూ, తులాబీజము.

కృష్ణశీర్షకము, సం. వి. అ. న. అగరువు: చూ, రాజార్హము. 1.

కృష్ణశృంగము, సం. వి. అ. పుం. దున్నపోతు:చూ, మహిషము.

కృష్ణసఖి, సం. వి. ఈ. స్త్రీ. జొంకఱ్ఱ: చూ, సుషవి. 2.

కృష్ణసర్పము, సం. వి. అ. పుం. 1. నల్లత్రాచు: చూ, సర్పము. 1-ఎ; 2. కేతకి*: చూ, మొగలి.

కృష్ణసర్పరాజు, సం. వి. అ. పుం. కర్కోటకమను మొదటి రకము పాము: చూ, సర్పము. 1. ం.

కృష్ణసర్షపము, సం. వి. అ. పుం. నల్లావలు*: చూ, సర్షపము.

కృష్ణసార, సం. వి. ఆ. స్త్రీ. ఇసుగుడు*: చూ, శింశుప.

కృష్ణసారకము, సం. వి. అ. షం. 1. వెదురు: చూ, వేణువు; 2. ఇసుగుడు*: చూ, శింశుప; 3. చెముడు*: చూ, స్నుహి; 4 యజ్ఞమునకుఁ దగిన చిత్రవర్ణపులేడి: చూ, హరిణము. 1-ం-ఎ.

కృష్ణసారథి, సం. వి. ఇ. పుం. అర్జునము, ఏఱుమద్ది *: చూ, సాలము. 3-ం.

కృష్ణసారము, సం. వి. అ. పుం: చూ, రూ-కృష్ణశారము.

కృష్ణస్కంధము, సం. వి. అ. పుం. కాలస్కంధము*: చూ, తమాలము.

కృష్ణహయము, సం వి. అ. పుం. సూర్యాశ్వము: చూ, హయము. 1-ఎ.

కృష్ణాంగన, అ : చూ, దిక్పాలపట్టణములు: (చూ, దేశము.)

కృష్ణాంగము, సం. వి. అ. న. విషవిద్యాతంత్రవిశేషము: చూ, మాయము. 1.

కృష్ణాంజని, సం. వి. ఈ. స్త్రీ కాలాంజని*: చూ, హ్రస్వ శాఖాశిఫము.

కృష్ణాగురువు, సం. వి. అ. న. నల్లఅగరు: చూ, రాజార్హము. 1-ం౫.

కృష్ణాచలము, సం. వి. అ. పుం. రైవతపర్వతము: చూ, పర్వతము.

కృష్ణానది, సం. వి. ఈ. స్త్రీ. కృష్ణాజిల్లాయందున ప్రవహించు చున్నవది: చూ, నది.

కృష్ణాభ, సం. వి. ఆ. స్త్రీ: చూ, కృష్ణాంజని*.

కృష్ణామిషము, సం. వి. అ. న: చూ, కృష్ణలోహము.

కృష్ణాయసము, సం. వి. అ. పుం. చింత*: చూ, తింత్రిణి.

కృష్ణాయసము, సం. వి. అ. న. —పై.—

కృష్ణార్చి, సం. వి. స్. పుం. అగ్ని: చూ, నిప్పు.

కృష్ణార్జకము, సం. వి. అ. పుం. 1. నల్లగగ్గెర*: చూ, పర్ణపము: 2. ఎల్లతులసి*. చూ, హరిప్రియ. 3-3.

కృష్ణార్పణము, వా. శ్రీకృష్ణభగవానునికి సమర్పణము. " నీవు చేసిన నతి కృష్ణార్పణము."

కృష్ణాలువు, సం. వి. ఉ. పుం. నీలాలువు, నల్లకంద*: చూ, సూరణము.

కృష్ణావతారము, అం. ఇది యొక అవతారము. ఇది దశావతారములలోఁ జేరియుండలేదు.

కృష్ణావాసము, సం. వి. అ. పుం. అశ్వత్థము *: చూ, రావి.

కృష్ణికా, సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లావలు *: చూ, సర్షపము; 2. తవిఁద లను వడ్లు: చూ, ధాన్యము; 3. నల్లపిచ్చుక: చూ, పిచ్చుక.

కృష్ణుఁడు, సం. వి. అ. పుం. 1 = కన్నయ్య: (చూ, కృష్ణావతారము) వెన్నుఁడు (అన్నిటినిఁ జేయువాఁడు, దైత్యులను నలిపివేయువాఁడు, కృష్ణవర్ణుఁడు, గీత నుపదేశించిన శ్రీకృష్ణభగవానుఁడు మొ.: చూ,విష్ణువు.1; 2. వేదవ్యాసుఁడు: చూ, సన్న్యాసి. 1; 3. అర్జునుఁడు (పాండవమధ్యముఁడు): చూ, విజయుఁడు. 1; 4 అగ్నిహోత్రుఁడు: చూ, నిప్పు.

కృష్ణేక్షువు, సం. వి. ఉ. పుం. నల్లచెఱకు *: చూ, సుకుమారము. 1-3.

కృష్ణోదుంబరిక, సం. వి. అ. స్త్రీ. కాకోదుంబరిక *: చూ, బొమ్మమేడి.

కృష్య, సం. వి. ఆ. స్త్రీ. 1. తాళప్రాణకళావిశేషము: చూ, తాళము. 2; అం. 2: చూ, దేశీయక్రియలు.

కృసరము, సం. వి. అ. న. 1. పులగము: చూ, సాదము. (1) -ం-ఎ; 2. శ్రాద్ధమున నిమంత్రితులకు అభ్యంజనకాలమందు కలిపియిచ్చెడు నువ్వులు బెల్లము. (నువ్వుల పులగమని హారావళి.)

కె

కైవర్తకీల, సం. వి. ఆ. స్త్రీ. వ్యవస్థాపత్రిము, పట్టోలికా: చూ, పట్టా.

కైవర్తధూపము, సం. వి. అ. పుం. అందుగుబంకతోఁ జేసిన ధూపద్రవ్యము, సిహ్లకము: చూ, రాజార్హము. 1.

కైవర్తము, సం. విణ. ఏర్పాటుచేయఁబడినది: చూ, స్థితము. 3.

కైవర్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. ఏర్పాటు: చూ, నిజము. 2; 2. కల్పనము: చూ, సంగ్రహము.

కైవర్తికుఁడు, సం. విణ. క్రీతుఁడు: చూ, పుత్రుఁడు: 1.

కై

కై, దే. విణ. వృత్తియందు కెంపుశబ్దమునకు మీఁది వర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (దీనికి పరుషసరళములు పరమగునపుడు నుగాగమమును, తదితరములు పరమగునపుడు మీఁదిదానికి ద్విత్వమును వచ్చును. కెంగేలు, కెంజిడ. కెంజాయ. కెంజిగ, కెంజిగురు, కెందిలిరు, కెందళుకు,

కెందామర, కెందొవ, కెంబట్టు, కెంబువ్వు, కెంబెదవి, కెన్నురువు, కెమ్మొక్క-, కెమ్మోవి మొ.)

కెంగట, దే. వి. తాళబిజము. రూ-గెంగెట. ఆం, భా. ద్వి. 78: చూ, తేగ.

కెంజాయ, దే. వి. ఎఱుపు. వేం, ఆం. 83: చూ, వర్ణము. 6-ళ.

కెంజిగురు, దే. వి. ఎఱ్ఱనిగురు.

కెందమ్మి, ద్వ. వి. (కెంపు + తమ్మి) ఎఱ్ఱదామర *: చూ, సహస్రపత్రము 1-3.

కెందామర, —పై.—

కెందొగ, ద్వ. వి. ఎఱ్ఱగలువ *: చూ, సహస్రపత్రము. 1-ంఅ-(ం).

కెంపు, దే. వి. 1. ఎఱుపు. భార. విరా. 2, ఆ. 318: చూ, వర్ణము. 6—ళ; 2. పద్మరాగమణి: చూ, రత్నములు. 1-ఎ: 3. అధరమందలి దంతక్షతము: చూ, దంతక్షతములు. వివి. 4. ఎఱ్ఱనిది. చమ. 1, ఆ. 86: చూ, వర్ణము. 6-ళ-(ం); (ఈయర్థమున వృత్తియందుఁ గొన్నియెడల నంత్యవర్ణలోపము. కెం.)

కెంపుకంటి, దే. వి. (కెంపు + కన్ను) కోయిల: చూ, పికము.

కెంపుకనులపుఁగు, దే. వి.—పై.—. సాంబ. తిర్య. 7.

కెంపుగాతు, ద్వ. వి. అంగారకుఁడు, రూ-కెంపుగాము: చూ, వక్రుఁడు. 1.

కెంపుగాము, —పై.—

కెంపురా, ద్వ. వి. ఇనుఁడు. ఆం. పదా. సుర. 21: చూ, సూర్యుఁడు.

కెంపుసవతు, ద్వ. వి. స్వాతి: చూ, నక్షత్రము. 1.

కెడ, దే. వి. వైపు. భార. ద్రోణ. 4, ఆ. 303: చూ, పార్శ్వము. 1. (రూ-కెడను-కెలఁకు-కెలను-కెలవు-కెళవు).

కెడను. దే. వి. —పై.—

కెడపు, దే. ప్రే. 1. పడఁజేయు. జై. 3, ఆ. 109; 2. త్రోయు. రామా. 4, ఆ. 50; 3. చంపు: చూ, మరణించు.

కెడయిక, దే. వి. 1. పడుట: చూ. పతనము; 2. చావు: చూ, మరణము.

కెడయు, దే. అ. క్రి. 1. పతనమగు. ఉ, హరి. 2, ఆ. 181: చూ, పడు. 5; 2. చచ్చు: చూ, మరణించు; 3. భేదమగు ఆం, భా. తృ. 85: చూ, వేఱుపడు; స. క్రి. 4. ఉద్దేశించు: చూ, విషయీకరించు.

కెడవు, దే. వి. పడుట: చూ, పతనము.

కెమ్మోవి, దే. వి. ఓష్ఠము. సాంబ. దేవ. 51; చూ, పెదవి.

కెమ్మోవిగుఱి, దే. వి. పలునొక్కు-, సాంబ. దేవ. 51: చూ, దంతక్షతము.

కెరకొట్టు, దే. అ. క్రి. (కెరలు + కొట్టు) కలకలకూయు: చూ, కిలకిలలాడు.

కెరలియాడు, దే. అ. క్రి. (కెరలి + ఆడు) చెలరేఁగు. ఉ, హరి. 5, ఆ. 42: చూ, విజృంభించు. (కెరలుఁబొడుచు-కెరయు-కెరలు-కేరు-కేరించు).

కెరలు, దే. అ. క్రి. 1. అతిశయించు. స్వా. 6, ఆ. 35: చూ, ముమ్మరించు; 2. ఆగ్రహించు. స్వా. 6, ఆ. 47: చూ, రోషించు; 3. కూయు. స్వా. 3, ఆ. 111; 4: చూ, శబ్దించు; 5. చెలరేఁగు. హరి. ఉ. 7, ఆ, 42: చూ, విజృంభించు; 6. తొట్రుపడు. రా. యు, కాం. 408. పొరట: చూ, పరిభ్రమించు.

కెరలుచు, దే. ప్రే. కెరలఁజేయు.

కెరలుఁబొడుచు. దే. అ. క్రి. (కెరలు + పొడుచు) 1. వృద్ధిఁబొందు. భాగ. 5, స్క-ం. 1, ఆ. 106: చూ, వర్ధిల్లు; 2. చెలరేఁగు. భాగ. 8, స్క-ం. 295: చూ, విజృంభించు.

కెరసనాయిలు. వా. వి. మట్టినూనె: చూ, కిరసనాయిలు.

కెర్జము, వై. వి. కేరజమనుపక్క-. రూ-కేరజము. కేర్జము: చూ, పక్షి.

కెర్ల, దే. వి. తాపము: చూ, సంతాపము.

కెర్లి: చూ, రూ-కిర్లి.

కెలఁకు, దే. వి. 1. దిక్కు- భార. ఆర. 3, ఆ. 297: చూ, హరిత్తు; 2. వైపు: చూ, పార్శ్వము. 1; స. క్రి. 3. కలపెట్టు. ఆము. 6, ఆ. 38; 4. ఉన్మాలించు. "భగుని కన్నులు కెలఁకె." కాశీ 7, ఆ. 95: చూ, భేదిల్లు. 2.

కెలను, దే. వి. 1. దిక్కు-: చూ, హరిత్తు: 2. వైపు: చూ, పార్శ్వము. 1. (రూ-కెలఁకు-కెలవు-కెళవు).

కెలయు, దే. అ. క్రి. చెలరేఁగు. రా. అర, కాం. 166, పొరట: చూ, విజృంభించు.

కెలవు, దే. వి. 1. వైపు: చూ, పార్శ్వము. 1; 2. అనురాగము. కాశీ. 3, ఆ. 144: చూ, స్నేహము. 1.

కెలసము, దే. వి. 1. అరసము: చూ, సంతోషము; 2. ఉత్సాహము: చూ, యత్నము; 3. కాంక్ష: చూ, వాంఛ; 4. పని. భార. ఆర. 6, ఆ. 30; భార. ఆర. 5, ఆ. 228: చూ, వ్యాపారము. 1.

కెల్లగించు, దే. స. క్రి. 1. పెల్లగించు: చూ, భేదిల్లు. 2; 2. పురికొలుపు: చూ, ప్రేరేపించు.

కెల్లి, వా. వి: చూ, రూ-కిర్లి-కెర్లి.

కెళకుళి, వై. వి.= ఖేలాకూలమ్. నడబావి, క్రీడాసరస్సు: చూ, సరస్సు. 1. (రూ-కెళాకుళి-కెళాకూళి-కేళకుళి - కేళకూళి - కేళాకుళి-కేళాకూళి).

కెళగు, దే. వి. ఆర్తవము. ఆం, పదా. ర. 68: చూ, ముట్టు. 1.

కెళవు, దే. వి. 1. వైపు: చూ, పార్శ్వము. 1; 2. దూరము. జై 5, ఆ. 53; ఆము. 5, ఆ. 26: చూ విప్రకృష్టము.

కెళాకుళి, వై. వి.=: చూ, రూ-కెళకుళి. రసి. 3, ఆ. 117.

కెళాకూళి, —పై.—

కే

కే. దే. వి. ధ్వన్యనుకరణము. హరి: పూ. 5, ఆ. 215: చూ, హూహూ. (రూ-కేక).

కేందుకము, సం. వి. అ. పుం. 1. కప్ప: చూ, హరి. 12; 2. గాలవము *: చూ, లొద్దుగు.

కేందువు, సం. వి. ఉ. పుం. తిందుకము*: చూ, తుమికి.

కేక, సం. వి. అ. స్త్రీ. 1.=కేస. నెమలికూఁత: చూ, స్వరము. 2-ళఒ-(౧౨౭): దే. వి. (1) పెద్దకూఁత, రూ-కే: చూ, స్వరము. 2.

కేకయము, సం. వి. అ. పుం. 1: చూ, దేశములు; 2. స్త్రీలు కాళ్ళనుధరించు అందియ: చూ, భూషణము. 2.

కేకయి, సం. వి. ఈ. స్త్రీ: చూ, కైకేయి.

కేకయుఁడు, సం. వి. అ. పుం. కేకయదేశపురాజు: చూ, రాజు. 1-౪౩.

కేకరము, సం. వి. అ. పుం. 1 కడకన్ను: చూ, లోచనము. 1-ఁ; 2. మెల్లకన్ను: చూ, నేత్రము. 1.

కేకరాక్షన్యాయము. న్యా. మెల్లకంటివాఁడు ఒకనివైపు చూచు చుండ మఱియొకనివైపుఁ జూచుచున్నట్లు గాన్పించువిధము.

కేకరించు, సం. స. క్రి. 1. కటాక్షించు. హరి. పూ. 7, ఆ. 196: చూ, చూపు; దే. అ. క్రి. (1) కేకలువేయు: చూ, శబ్దించు. 1-3; (2) సకిలించునట్లు శబ్దించు; చూ, శబ్దించు. 1-౪.

కేకరింత, దే. వి. 1. కేకలువేయుట; 2. సకిలించునట్లు శబ్దించుట. ఆము. 5, ఆ. 60.

కేకరుఁడు, సం. వి. అ. పుం. వశిరుఁడు: చూ, మెల్లకంటివాఁడు.

కేకలబండి, వా. వి. శైలు: చూ, పొగబండి: (చూ, కమ్ములపైబండి) (చప్పుడుతోఁగూడినది.)

కేకాలము, సం. వి. అ. పుం. నెమలి: చూ, మయూరము.

కేకావలము, సం. వి. అ. పుం.—పై.—

కేకి, సం వి. న్. పుం.—పై.—

కేకిశిఖ, సం. వి. అ. స్త్రీ. బర్హిపర్హి *: చూ, పూతికరజిము.

కేకిస, దే. వి. నెమలికూఁత. ఆం, పా. 5-33: చూ, స్వరము.2.

కేకిసలు, దే. వి. బ. 1: చూ, చప్పట్లు; 2. నతి. హంస. 4, ఆ. 213; బహు. 2, అ. 41: చూ, నమస్కారము; 3. నతివిశేషము: చూ, నమస్కారము.

కేకుందకము, సం. వి. అ. పుం. కుడుము: చూ, భక్ష్యము.

కేకుందము, సం. వి. అ. పుం.—పై.—

కేకేయి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-కేకయి.

కేజు, దే. వి. 1. అడుసు: చూ, బురద; వా. వి. 2 దావా. రూ-కేసు.

కేటత్రాడు, దే. వి. యమపాశము. నీలా. 1, ఆ. 22: చూ, సూత్రము. 1.

కేటభ, సం. వి. అ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి 1.

కేటాయించు, వా. క్రి. వేఱుపఱుచు. (రూ-భేటాయించు.)

కేటలాగు, వా. వి. రూ-కేట్లాగు. అమ్మకమునకు సిద్ధపఱిచిన పొత్తములలోనగువాని పట్టిక.

కేట్లాగు, వా వి —పై —

కేడ, దే. వి. ధూర్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

కేడము, వై. వి.=భేటకము డాలు: చూ, హరిగ. (రూ-కేడియము-కేడెము-కేవడము-కేళము.)

కేడి, వా. వి. ప్రాతనేరస్థుడు. "కేడీలరిజిస్టరు."(రూ-కేడి-కేళీ.)

కేడించు, దే. అ. క్రి. 1. తొలఁగు: చూ, విరియు. 5; స క్రి. 2. అలక్ష్యముచేయు: చూ, రూ-క్రేడించు; 3. ఎడఁబాయు. అం, ధా. తృ. 85: చూ, వేఱుపడు. (కేటాయించు అని వాడుక.)

కేడియము, వై. వి.=భేటకము. డాలు. రూ-కేడెము: చూ, హరిగ.

కేడెము, వై. వి. = —పై.—

కేణిక, సం. వి. ఆ. స్త్రీ. దేరా: చూ, సదనము. 1.

కేతకము, సం. వి. అ. పుం.=గేవఁగి *: చూ, మొగలి.

కేతకి, సం. వి. ఈ. స్త్రీ. 1.=—పై. –(ఇది శివపూజ కనర్హము. ; 2. జాజి *: చూ, మాలతి; వా. 3. ఒకానొక తైలము: చూ, స్నేహము. 1-౨౩.

కేతకీకుసుమన్యాయము, న్యా. మొగలిపూవు సుగంధము గలదియైనను ముండ్లచేత కోసికొన శక్యముకాదు అనెడి విధము.

కేతనము, సం. వి. అ. న. 1. పెక్కెము: చూ, సిడము; 2. గుఱుతు: చూ, లక్షణము. 1: 3. ఇల్లు: చూ, సదనము 1: 4. పిలుచుట, బ్రాహ్మణుల నిమంత్రణము చేయుట. (అని కొందఱు): చూ, సంబోధనము.

కేతుధరము, సం. వి. అ. పుం. గాలి: చూ, వాయువు. 1.

కేతుధరుఁడు, సం. వి. అ. పుం. పెక్కెముపట్టువాఁడు: చూ, ధ్వజిధరుఁడు.

కేతుప్రియము. సం. వి. అ. న. వైడూర్యము: చూ, రత్నము. 1.ఁ.

కేతుభము, సం. వి. అ. పుం. మబ్బు: చూ, మేఘము. 1.

కేతుమతి. అం. ఒకానొక వృత్తము. — ఇందు బేసిపాదము లందు స, జ, న, గురువులును, సరిపాదంబుల భ, ర, న, గగములును గలిగి ఏడింటయఁగల వృత్తము. ఉదా. — "జితబేసుఁన్న-జినగముల్,భాతసరిభరే-ఫనగగంబుల్ యతి శైలసంఖ్య. నమరఁగా.": చూ, వృత్తము. 1.

కేతుమాలము, అం. చూ, వర్షములు.

కేతురత్నము, సం. వి. అ. న. వైడూర్యము: చూ, రత్నములు. 1.ఁ.

కేతువు సం. వి. ఉ. పుం. కేతువను నొక గ్రహము: చూ, సుకేతనము: (చూ, ఆశ్లేషాభవము) కేతువునకు శుభవర్గములు 13. పాపవర్గములు 3; కేతుడశాపత్సంములు యేడు ఇత్యాది; 2. పెక్కెము: చూ, సిడము; 3. గురుతు: చూ, లక్షణము 1; 4. అగ్ని: చూ, నిప్పు; 5. కాంతి: చూ, వెలుతురు. 1; 6. దుమగలికేతువు: చూ, తోఁకచుక్క; 7. తక్కెల *: చూ, వైజయంతి; అం. 8: చూ, గ్రహములు.

కేదంతి, సం. వి. ఇ. పుం అనిరుద్ధుఁడు: చూ, విశ్వకేతువు.

కేదరము, సం. వి. అ. పుం. 1. తుమ్మ *: చూ, విట్ఖదిరము; 2. రూ-కేదారము. ఓడుపుమడి: చూ, భూమి. 1: (చూ,రూ-కేదారము.)

కేదారకటుక, సం. వి. అ. స్త్రీ. కటుకరోహిణి *: చూ, శకులాదని. 1.

కేదారము, సం. వి. అ. పుం. న. 1. వరిమడి: చూ, భూమి.1: (కైదారకము-కైదార్యము-కేదారికము); 2. వరిండునేల,

ఊరుపుమడి: చూ, భూమి. 1.-శ్రీ; (కైదారము - కైదార్యము - కేదారికము,: పుం. 3. కొండ: చూ, పర్వతము; 4. కేదారపర్వతము: చూ, పర్వతము; 5. కుదురు: చూ, పాదు 1; 6. కాశీపట్టణమునందలి పుణ్యక్షేత్రములలో నొకటి. (కేదారమట్టమని వాడుక.)

కేదారశృంగము, సం. వి. అ. న. బోదారసింగి *: చూ, మూర్ధజ కరంజము.

కేనతి, సం. వి. ఈ. స్త్రీ. మన్మథుని భార్య: చూ, భార్య.

కేనారము, సం. వి. అ. పుం. 1. కుంభీపాకమను నరకము: చూ, కుంభీపాకము: చూ, నరకములు; 2. చెక్కిలి, పుట్టె ప్రదేశము (అనికొందఱు): చూ. లెంప. 2; 3. సంధి: చూ, బుజ్జగింత. (ఇది విచార్యము.)

కేనాయుడు, సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుడు.

కేనిపాతకము, సం. వి. అ. పుం. చుక్కాని: ఓడతెడ్డు (అని కొందఱు : చూ, పీలి 2.

కేనిపాతనము, సం. వి. అ. పు.—పై —

కేనిపాతము, సం. వి. అ. పుం.—పై.—

కేమము, సం. వి అ. న. పులిపిరికాయ: చూ, వ్రణము. 1-గఉ.

కేముకము, సం. వి. అ. పుం. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

కేయూరము, సం. వి. అ. న. 1. భుజకీర్తులు: చూ, భూషణము.2; పుం. 2. ఒకానొక రతిబంధము: చూ, రతిబంధములు.

కేరజము, వై. వి. = గేరజఃు. రూ-కేరిజము-కేర్జము - కెర్జము: చూ, పక్షి.

కేరడము, దే. వి. 1. ఉపేక్ష. హరి. పూ. 1, ఆ. 180: చూ, మందెమేలము 1; 2. తిరస్కారము. ఉ. హరి. 5, ఆ. 276: చూ, వహేలనము; 3. తిరస్కారపుమాట. ఉ. రా. 1-ఆ. 89: చూ, శబ్దము. 2-ఱ; 4. వంకరమాట. కా. 2,ఆ. 21: చూ, వ్యాఖ్యాతము. 2; 5. ఒయ్యారము: చూ, విలాసము; 6. ఎగతాళి: చూ, పరిహాసము.

కేరడములుచ్చు, దే. వి. ధూర్తుడు: చూ, వ్యాధుడు. 2.

కేరడములుచ్చుదనము, దే. వి. ధూర్తత్వము: చూ, నీచుతనము.

కేరడించు, దే. స. క్రి. వక్రముచేయు. పసు. 5, ఆ. 76: చూ, వంకరవోవు.

కేరళము, సం. వి. అ. న. 1. చిత్రతండులము*: చూ, వాయు విళంగము; 2: చూ, దేశము. (రూ-కేరళము).

కేరలి, సం. వి. ఈ. స్త్రీ. 1. జ్యోతిర్గంధవిశేషము, ఒకరకము వేపుడుపిండి: చూ, సాదము. (1); -ఱ; 2 అహోరాత్రము: చూ, రోజు.

కేరించు, దే. అ. క్రి. చెలరేగు; య. 5, ఆ. 76: చూ, విజృంభించు.

కేరింత, దే. వి. అలరింత: చూ, హాస్యము. 1.

కేరిజము, వై. వి. = గేరజఃు. రూ-కేరజము: చూ, పక్షి.

కేరు, దే అ. క్రి 1. ఉత్సహించు. రుక్మి. 2, ఆ. 16: చూ, యత్నించు; 2. చెలరేగు. కళా. 6, ఆ. 145: చూ, విజృంభించు; 3. కృతూహలపడు. రుక్మి. 5, ఆ. 26: చూ, సంతోషించు; స. క్రి. 4. అనాదరించు. అచ్చ. ఆం.కాం.32: చూ, తిరస్కరించు; 5. అపహసించు పా. 4, ఆ. 67: చూ, వెక్కిరించు.

కేరువు, దే. వి. జృంభణము: చూ, విజృంభణము.

కేర్జము, వై. వి = గేరజఃు. రూ-కేరజము: చూ, పక్షి.

కేల, సం. వి. ఆ. స్త్రీ. 1. మోచేతిపోటు: చూ, పోటు. 4; 2. గసిక: చూ, మేకు. 3. మంట: చూ, వహ్ని. 1—ఱ.

కేలకుడు, సం. వి. అ. పుం కత్తివాయిపైన ఆడెడువాడు: చూ, వ్లవకుడు.

కేలాసము, సం. వి. అ. పుం. కైలాసము : చూ, పర్వతము.

కేలి, సం. వి. ఇ. పుం. స్త్రీ: చూ, రూ-కేళి.

కేలికము, సం. వి. అ. పుం. అశోకము*. చూ, హేమ పుష్పము.

కేలికల, సం. వి. ఆ. స్త్రీ. సరస్వతీదేవియొక్క వీడె: చూ, వీణ. 1—ఎ.

కేలికళావతి, సం. వి. ఈ. స్త్రీ మన్మథుపత్నీ: చూ, భార్య.

కేలికిలము, సం వి. అ. పుం గుమ్మడి*: చూ, మహాఫలము.

కేలికీర్ణము, సం. వి. అ. పుం. ఒంటె: చూ, లొట్టిపిట్ట.

కేలిసంచిక, సం వి. ఆ. స్త్రీ. భార్యతోబుట్టువు: చూ, శ్యాలిక.

కేలిశోకుడు, సం. వి. అ. పుం. నటుడు: చూ, శైలూషుడు.

కేలివృక్షము, సం. వి. అ. పుం. కదంబము*: చూ, నీపము.

కేలు, వై. వి. = కులి. కులికి. 1. చేయి : చూ, హస్తము; 2. తొండము. భార. ఆర. 6, ఆ. 229: చూ, హస్తి. 1-(ఓ.)

కేలుదమ్మి, వై. వి. పద్మమువంటి హస్తము: చూ, హస్తము. 1-ర.

కేలుపట్టు, వై. వి. పాణిగ్రహణము: చూ, వివాహము. (రూ-కేల్పటు.)

కేలుమొగుట, వై. వి. చేమోడ్పు: చూ, నమస్కారము. (రూ-కేలుమొగుపు- కేలుమొగ్గ - కేలుమోపు - కేలుమోడ్పు - కేల్మొగుట - కేల్మొగుడ్పు- కేల్మొపుపు- కేల్మొడ్పు - కేల్మోడుపు- కేల్మోడ్పు).

కేలుమొగుపు, —పై.—

కేలుమొగ్గ, —పై.—

కేలుమోడుపు, —పై.—

కేలుమోడ్పు, —పై.—

కేల్పట్టు, వై. వి: చూ, రూ-కేలుపట్టు.

కేల్మొగుట, వై. వి: చూ, రూ-కేలుమొగుట.

కేల్మొగుడ్పు, —పై.—

కేల్మోడుపు, —పై.—

కేల్మోడుపు, —పై.—

కేల్మోడ్పు, —పై.—

కేవ, దే. వి. దగ్గఱి. ఆం, భా. త్య. 242 : చూ, సమీపము. 1.

కేవడము, వై. వి: చూ, రూ - కేడెము. స్వా. 4, ఆ. 28.

కేవరి, దే. వి. (కేవు + అరి) కేవు పుచ్చుకొనువాడు : చూ, సుంకరి.

కేవలద్రవ్యము, సం. వి. అ. న. మరిచము : చూ, మిరియము.

కేవలము, సం. వి అ. వ. 1. విర్ణయింపఁబడినది: చూ, స్థితము. 3; 2. జ్ఞానవిశేషము: చూ, బుద్ధి; విణ. 3. అంత : చూ, సర్వము; 4. ఒకటి : చూ, వంచి.

కేవలి, సం. వి. న్. పుం. 1. బుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁడు. 1; 2. శాక్యబుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁడు. 1; 3. జైనవిశేషము: చూ, బుద్ధుఁడు. 1.

కేవలుఁడు, సం. వి. అ. పుం పరమాత్మ: చూ, హంసుఁడు.

కేవు, దే. వి. ఓడకిచ్చెడు కూలి: చూ, తరపణ్యము.

కేశకలాపము, సం. వి. అ. పుం 1. వెండ్రుకలముడి: చూ, ముడి. 3; 2. వెండ్రుకల సమూహము: చూ, వెండ్రుక. 1.

కేశకారము, సం. వి. అ. పుం. 1. కరఫలము: చూ, బాణము. 1-౨౯. 2. ఒక రకము చెఱకు*: చూ, సుకుమారము. 1-౭-(౧.)

కేశకీటము, సం. వి. అ పుం పేను: చూ, యూకము.

కేశగర్భకము. సం. వి. అ. పుం. కబరి: చూ, వేనలి.

కేశఘ్నము, సం. వి. అ. న. పేనుకొఱుకుట: చూ, బట్టతల.

కేశచ్ఛత్తు, సం. వి ద్. పుం. నాపితుఁడు: చూ, మంగలి.

కేశటము, సం. వి. అ. పుం. 1. భాగము: చూ, మేషము. 1; 2. ఆంటుపేను: చూ, యూకము: 3. దుంపిగము*: చూ, శోణకము; 4. కామదేవునియొక్క శోషణమను బాణము: చూ, బాణము. 1-౭౬.

కేశటుఁడు, సం. వి. అ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2. తోడఁబుట్టినవాఁడు, భ్రాత: చూ, సహోదరుఁడు.

కేశనామము, సం. వి. న్. న: చూ, రూ - కేశాంబునామము*.

కేశపక్షము, సం. వి అ.పుం. కేశసమూహము. (రూ-కేశపాశము-కేశహస్తము): చూ, వెండ్రుక. 1.

కేశపద్ధతి, సం. వి. ఇ. స్త్రీ. పాపట: చూ, సీమంతము. 1.

కేశపల్లి, సం. వి. ఈ. స్త్రీ. క్షురేను*: చూ, క్షైఖరికము.

కేశపాశము, సం. వి. అ. పుం: చూ, రూ-కేశపక్షము.

కేశపాశి, సం. వి. ఈ. స్త్రీ. నిగ, మొగవానిజుట్టు. (అనికొందఱు): చూ, సిక. 1-౧.

కేశబంధము, సం. వి. అ పుం. (1. పువ్వులు ముడిచిన) కొప్పు: చూ, వేనలి; అం. 2: చూ, నృత్తహస్తములు.

కేశభువు, సం. వి. ఊ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

కేశమధని, సం. వి. ఈ. స్త్రీ. జిమ్మి*: చూ, శమి.

కేశమార్జకము. సం. వి. అ. న కంకతము: చూ, ప్రసాధని.

కేశమార్జనము. సం. వి. అ. న. —పై.—

కేశము, సం. వి. అ పుం. 1. తలవెండ్రుక: చూ, వెండ్రుక.1; 2. కురువేరు*: చూ, హ్రీబేరము.

కేశముష్టి, సం. వి. ఇ. పుం. 1. విషముష్టి*: చూ, ముసిఁడి; 2. మహావింబము*: చూ, వేము; 3: చూ, తేనెమ్రాను.

కేశముష్టిక, వం. వి. ఆ. స్త్రీ. విషముష్టి*: చూ, ముసిఁడి.

కేశముష్టికము, సం. వి. అ. పుం. పెద్దవేము*: చూ, వేము.

కేశరంజనము, సం. వి. అ. పుం. గుంటగలగర*: చూ, భృఁగరాజము. 1.

కేశరంజని, సం. వి. ఈ. స్త్రీ. పిన్నగోరంట*: చూ. సహ. 2.

కేశరము, సం. వి. అ. పుం. న. రూ-కేసరము. 1. అకరువు: చూ, సహస్రపత్రము. 1-౧౦-(౨); 2. విషవిశేషము: చూ, విసము. 1; 3. అహికేసరము*: చూ, నాగకేసరము; 4. పొగడ*: చూ, వకుళము. 5. పున్నాగము*: చూ, పొన్న; 6. = కోస. జూలు.సింగములోనగువాని మెడమీది వెండ్రుక: చూ, వెండ్రుక. 1; న. 7. ఇంగువ*: చూ, హింగువు. 2; 8. వింజామరము: చూ, సురటి; 9. లవంగపుపువ్వు: చూ, లవంగపుష్పము.

కేశరాహ్వము, సం. వి. అ. పుం. మాదీఫలము*: చూ, మాతులుంగము.

కేశరి, సం. వి. న్ పుం. చూ-కేసరి. 1. సింగము: చూ, సింహము; 2. గుఱ్ఱము: చూ, హయము; 3. పున్నాగము*: చూ, పొన్న; 4. అహికేసరము*: చూ, నాగకేసరము.

కేశరుహ, సం. వి ఆ. స్త్రీ. భద్రదంతిక*: చూ, విశల్య. 5.

కేశరూప, సం. వి. ఆ. స్త్రీ. వృక్షోపరివృక్షము, బదనిక: చూ. వదనిక.

కేశవము, సం. వి. అ. పుం. పున్నాగము*: చూ, పొన్న.

కేశవర్ధని, సం. వి. ఈ. స్త్రీ. 1. సహదేవి*: చూ. ముత్తవపులగము; వా. 2. వెండ్రుకలు పెరుగు తైలము. (దుకాణములలో విక్రయమునకు దొరకును).

కేశవాయుధము, సం. వి. అ. న. 1. రథాంగము: చూ, బండికన్ను; పుం. 2. ఆక్రమము*: చూ, మామిడి.

కేశవాలయము, సం. వి. అ. పుం. అశ్వత్థము*: చూ, రావి.

కేశవావాసము, సం. వి. అ. పుం.—పై —

కేశవుఁడు, సం. వి. అ. పుం. 1. రూ-కేశికుఁడు-కేశి. వెన్నుఁడు: చూ, విష్ణువు. (కేశవాయస్వాహా = ప్రవర్తియందు బ్రహ్మ విష్ణు రుద్రస్వరూపులుగాను లయమందొక పరమాత్మగా నుండుటయే స్వభావముగాగలవస్తువే కేశవుఁడు. అట్టివస్తువు వాపావములను భస్మీకరించుఁగాత! అనిభావము: చూ, ఓమ్); 2. ఎనిమిదేండ్ల బాలుఁడు: చూ, శిశువు. 1-౬; విణ. 3. మంచి తలవెండ్రుకలు కలవాఁడు: చూ, సుకేశుఁడు.

కేశవేశము, సం. వి. అ. పుం. కొప్పు: చూ, వేనలి.

కేశహంత్రువల, సం. వి. ఆ. స్త్రీ. జిమ్మి*: చూ, శమి.

కేశహంత్రి, సం. వి. ఈ. స్త్రీ. —పై.—

కేశహస్తము, సం. వి. అ. పుం: చూ, కేశపక్షము.

కేశాంతజములు. అం: చూ, ఆగంతుకములు. (అనుబంధములో చూడుము.)

కేశాంబునామము, సం. వి. న్. న. కురువేరు*: చూ, హ్రీబేరము.

కేశాకేశి, సం. అవ్య. నిగపట్ల పోట్లాట: చూ, యుద్ధము.

కేశాగ్రము, సం. వి. అ. న: అగ్రకేశము.

కేశారుహ. సం. వి. ఆ స్త్రీ: చూ, కేశవర్ధని*.

కేశార్జ, సం. వి. ఆ స్త్రీ. పెద్దనీలి*: చూ, రంజని.

కేశాహ్వము, సం. వి. అ. పుం. కురువేరు*: చూ, హ్రీబేరము.

కేశి, సం. వి. న్. పుం. 1. ఒకానొక రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1-౪; 2. ప్రచేతసుఁడు: చూ, వరుణుఁడు. 1; 3. కురువేరు*: చూ, హ్రీబేరము; 4. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1;

5. సింగము: చూ, సింహము: విణ. 6. మంచి తల వెండ్రుకలు గలవాఁడు: చూ, సుకేశుఁడు; ఈ. స్త్రీ. 7 నఖముచిప్ప: చూ, నఖము; 8. సీలి*: చూ, రంజని; 9. చిప్పగడ్డి*: చూ, తృణము. 1; 10. అగ్రవర్ణి, అజలోమ*. 11. జటామాంసి*: చూ, మాంసి. 2; 12. పిల్ల పీచర*: చూ, శతమూలి.

కేశిక, నం. వి. ఆ. స్త్రీ. పిల్లపీచర*: చూ, శతమూలి.

కేశికుఁడు, సం. విణ. మంచి తలవెండ్రుకలుగలవాఁడు: చూ, సుకేశుఁడు.

కేశిని, సం. వి. ఈ. స్త్రీ. 1. కట్లతీఁగె*: చూ, పర్యంకపాళిక; 2. పద్మపుతీఁగె*: చూ, శంకిని; విణ. 3. మంచితలవెండ్రు కలుగలది. (ఆఁడుది): చూ, స్త్రీ 1-గళ.

కేశిసూచనుఁడు, సం. వి. అ, పుం. శ్రీకృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.

కేశిహానుఁడు, సం. వి. న్. పుం. —పై.—

కేశుఁడు. సం. వి అ. పుం. 1. నీటితేఁడు: చూ, వరుణుఁడు; 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

కేశ్యము. సం. వి. అ. న. 1. కృష్ణాగురువు: చూ, రాజార్హము. ; (1-గఅ): పు. 2 గుంటగలగర*: చూ, భృంగరాజము.

కేస, పై. వి. = కేళ. నెమలికూఁత. ఆం. భా. ద్వి. 86: చూ, స్వరము. 2.

కేసర, సం. వి. ఆ. స్త్రీ. కార్పాసము*: చూ, ప్రత్తి.

కేసరపూరకము, సం. వి. అ. పుం. పుల్లమాదీఫలము*: చూ, మాతులుంగము.

కేసరబ్రాహ్మణులు, అం. పంచగౌడులందలి సారస్వతులలోని మూఁడవతెగవారు: చూ, బ్రాహ్మణులు: (చూ, ఆమగోత్ర బ్రాహ్మణులు.)

కేసరము, సం. వి. అ. పుం. న: చూ, రూ-కేశరము.

కేసరవరము, సం. వి. అ. న. కుంకుమము: చూ, వహ్ని శిఖము. 1.

కేసరాంజనము, సం. వి. అ. పుం. గుంటగలగర *: చూ, భృంగరాజము.

కేసరాహ్వము, సం. వి. అ. పుం. బీజపూరము *: చూ, మాతులుంగము.

కేసరి, సం. వి. న్. పుం. 1. సింగము: చూ, సింహము; 2. గుఱ్ఱము: చూ, హయము; 3 పున్నాగము*: చూ, పొన్న; 4. అహికేసరము*: చూ, నాగకేసరము; 5. హనుమంతుని తండ్రి: చూ, వానరము; 6. చూదీఫలము *: చూ, మాతులుంగము; 7. రక్తశిగ్రువు *: చూ, మునగ; పై. వి. (1) = ఖేచరః. ఖేచరమను మృగము: చూ, ఖేచరము; (2)ఒక రకము వరిపైరు: చూ, సస్యము; (3) ఐ. కేసరి యను వడ్లు: చూ, ధాన్యము. (స్తంబకరి. 1-౨౬—గఅ).

కేసరిక, సం. వి. ఆ. స్త్రీ. సహదేవి *: చూ, ముత్తవపుల్లగము.

కేసరిజుఁడు, సం. వి. అ. పుం. ఆంజనేయుఁడు: చూ, వానరము.

కేసు, వా. వి. 1. అచ్చుకూర్చు అక్షరములు గల గళ్ళతొట్టె; 2. దావా: (చూ, కేజు.) ఉ. "కేసు వాయిదావేసిరి"

కేళకుళి, పై. వి. = ఖేలాకూలమ్. క్రీడాసరస్సు. కవిక. 2, ఆ. 57 : చూ, రూ-కెళకుళి.

కేళకూళి, పై. వి. = -పై.-విక్ర. 5. ఆ. 19 భీమ. 3, ఆ. 190.

కేళాకుళి, పై. వి. = —పై.—

కేళాకూళి, పై. వి. = —పై.—

కేళి. సం. వి. ఇ. పుం. స్త్రీ. = కేళిక. గేలి-రూ-కేలి. 1. పురుషులు స్నేహమున స్త్రీలు లోనగువారిని గద్దించుట కొట్టుట పరిహసించుట మొదలుగాఁగలది; 2. ఆట: చూ, విలాసము. 1; 3. ప్రియునితోడి విహారమునందలి నాయికయొక్క క్రీడ: చూ, విలాసము. 1; 4. స్త్రీపురుషులు వినోదము నిమిత్తమై యాడెడు చతురంగము మొదలైన యాట: చూ, విలాసము. 1; 5. పుడమి చూ, భూమి. 1; వా. 6. ప్రాఁతదొంగ, కేడి "నిన్ను కేడీ(శీ)ల రిజిస్టరులో చేర్చినారు."

కేళిక, పై. వి. = కేళి. శరీర హస్త నేత్రాభినయములచేత భావమును తెలుపుచు నాడెడు ఆట. రామా. 2, ఆ. 131: చూ, నృత్యము.

కేళికీలుఁడు, సం విణ. నవ్వించువాఁడు: చూ, హాస్యగాఁడు.

కేళిముఖము, సం. వి అ. న. పరియాచకము: చూ, పరిహాసము.

కేళిశీలుఁడు, సం. విణ: చూ, కేళికీలుఁడు.

కేళీలు, పా. సస్యమునందు అక్కడక్కడఁ గనఁబడు సామాన్యపు మొక్కలు (Sports.)

కై

కై, దే. అవ. 1. చతుర్థీవిభక్తియందు వచ్చెడు ఒకప్రత్యయము: కొఱకు: పై. వి. 2. = కర. చేయి. రూ-కయి. ఉ. రా: 6, ఆ. 56: చూ, హస్తము; 3. తొండము. రూ-కయి: చూ, హస్తి. 1-(ఉఅ) (దేశ్యమని శబ్దరత్నాకరము): వా. 4. కోపము చూపుటయందగు ధ్వన్యనుకరణము. "మాట్లాడిన 'కై' అని మీఁదపడెదవు. నీతో మాటలాడు పెట్లు: చూ, హూహూ (రూ-కయి-కయ్యి.)

కైంకర్యము, వా. వి. 1. రూ-కయింకర్యము: చూ, శుశ్రూష: 2. దొంగతనము.

కైక, పై. వి. = కైకేయి, రూ-కయిక. అచ్చ. అ, కాం. 48: వేమన. 1167: చూ, కైకేయి.

కైకట్టు, ద్వ. వి: చూ. రూ-కయికట్టు.

కైకయి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-కైకేయి.

కైకలవాఁడు, దే. వి: చూ, రూ కయికోలవాఁడు.

కైకానుక. దే. వి: చూ, రూ-కయికానుక. రామా. 2, ఆ. 5; య. 1, ఆ. 104.

కైకుండికము, సం. వి. అ. న. కుడుములరాని: చూ, భక్ష్యము.

కైకేయి, సం. వి. ఈ. స్త్రీ. = కయిక - కైక. కేకయరాజు కూఁతురు. దశరథుని భార్య. భరతునితల్లి: కేకయి-కేకేయి-కైకయి: (తె.ప.):-కయిక-కైక.

కైకొను, దే. అ. క్రి: చూ, రూ-కయికొను. (పూను-ఉ, హరి. 4, ఆ. 98; లక్ష్యపెట్టు. భార. శాం. 3, ఆ. 173.)

కైకొలుపు, దే. ప్రే: చూ, రూ-కయికొలుపు. భో. 4, ఆ. 74.

కైకోల, దే. వి: చూ, రూ-కయికోల.

కైకోలవాఁడు, దే. వి: చూ, రూ-కయికోలవాఁడు.

కైకోల. దే. వి: చూ, రూ-కయికోలు (అంగీకారము.— భాగ. 8 స్క-ం. 192; గ్రహణము -కా. 1, ఆ. 5.)

కైచాఁపులు, దే. వి బి: చూ, రూ - కయిచాఁపులు. హంస 4, ఆ. 213.

కైజీతకాఁడు, దే. వి. కంబిలాయుధసేవి. ఆం, భా. ద్వి. 185: చూ, గురిమాస్థి.

కైజీతము, ద్వ. వి: చూ, రూ-కయిజీతము.

కైజొ, దే. వి: చూ, రూ-కయిజొ. చంద్రా. 2, ఆ. 58.

కైజొమోర, దే. వి. హయశిరఃకంపము.

కైజొఱు, దే. అ. క్రి: చూ, రూ-: యిజొఱు

కైజు, వై. వి.=కపింజల: చూ, రూ-కయిజు (దేశ్యమని శబ్ద కల్పాకరము.)

కైటజము: సం. వి. అ. పుం కుటజము*: చూ, వత్సకము.

కైటభ, సం. వి. ఆ. స్త్రీ. గౌరి: చూ. పార్వతి. 1.

కైటభజిత్తు, సం. వి. త్. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

కైటభహానుఁడు, సం. వి. న్. పుం.—పై.—

కైటభారి, సం వి. ఇ. పుం.—పై —

కైటభి, సం. వి. ఈ స్త్రీ దుర్గ: చూ, పార్వతి. 1.

కైటభుఁడు, సం. వి. అ. పుం. కైటభుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.-ళ.

కైటర్యము, సం. వి. అ. పుం. 1. కట్ఫలము *: చూ, పిన గుమ్ముడు; 2. నింబము *: చూ, వేము; 3. మహానింబము *: చూ, వేము; 4. ఉమ్మెత్త *: చూ, హలాపుష్పము.

కైతికము, సం. వి. అ. పుం. కొండనిమ్మ *: చూ, నిమ్మ.

కైతర్య, సం. వి. ఆ. స్త్రీ 1. నల్లగినియ *: చూ, ఱుకనాసము. 1; 2. కటివేము *: చూ, బల.

కైతర్యము, సం. వి అ. పుం. 1. కటివేము *: చూ, బల; 2. కట్ఫలము *: పినగుమ్ముడు : చూ; సర్వతోభద్ర. 1-3; 3. నెమలియడుగుమ్రానుు *: చూ, పూతి రజము: 4. గుమ్ముడు *: చూ, మహాఫలము.

కైతువు, దే. వి. చూ, రూ-కయితువు.

కైత, వై. వి =కవితా: చూ, రూ-కయిత.

కైతకము, సం. వి అ. న. 1. కేతకీపుష్పము: చూ, మొగలి (గేదంగిపువ్వు); 2. తిక్తకటుకము *: చూ, శకులాదని. 1.

కైతట్ట, దే. వి. గిండి: చూ, పాత్రము. 6.

కైతము, వై. వి.=కవితా: చూ, కైత.

కైతవము, సం. వి. ఆ. న. 1. కపటము: చూ, వ్యాజము. 1; 2. జూదము: చూ, వ్యవహారము. 4; 3. వైడూర్యమణి: చూ, రత్నములు. 1-ఓ.

కైతవాపహ్నుతి, అం. చూ, అలంకారములు. 3.

కైతాళము. మి. వి. చేతితోవాయించు కంచుతాళము: చూ, వీణ. 1-ళఓ. (ం).

కైదండ, దే. వి: చూ, రూ-కయిదండ.

కైదారకము, సం. వి. అ. న. కేదారముల సమూహము (కేదారము = వరిమడి) (రూ-కైదారికము-కైదార్యము.): చూ, భూమి. 1-ళ3.

కైదారము, 1. —పై.—; పుం. 2. శాలిధాన్యము: చూ. ధాన్యము.

కైదారికము, చూ, కైదారకము.

కైదారిణము, —పై.—

కైదార్యము, —పై —

కైచి. దే. వి: చూ, ఖైచి

కైదు, దే వి: చూ, రూ-కయిదు.

కైదువ, దే. వి. రూ- కైదువు. 1. ఆయుధము: చూ, బాణము.1: 2 కత్తి: చూ, రిష్టి. 2.

కైదువు, దే. వి. —పై.— రూ-కయిదువు. భార. ద్రో. 5, ఆ. 51; హరిశ్చ. 4, ఆ. 71.

కైపదము, వై. వి.=కవిపద. భో. 2, ఆ. 50: చూ, రూ-కయిపదము.

కైపాల, ద్వ. వి. 1. మంగలితిత: చూ, హడపము. 2; వై. వి. 2.=కపాల. బైరాగులజోలె: చూ, పాత్రము. 6. (రూ-కకపాల-కక్కపాల.)

కైపు, దే. వి. చూ, రూ-కయిపు. (ఆందము - రామా. 2, ఆ. విజృంభణము. - వేమన 1170: వాఁడు. 4, ఆ. 19; విధము.-రామా. 6, ఆ 103.)

కైఫీయతు, దే. వి. సమాధానము: చూ, కయిఫీయతు.

కైముడి, ద్వ. వి: చూ, రూ-కయిముడి.

కైముతికన్యాయము, న్యా. అధికులు పొందు బాధలకంటె అల్పులు పొందు బాధ లెక్కువ కావను రీతి.

కైమోడుపు, ద్వ. వి: చూ, రూ-కయిమోడుపు. హంస. 4, ఆ. 213. (రూ-కైమోడ్పు-కయిమోడుపు-కయిమోడ్పు.)

కైరఁడు, దే వి: చూ, రూ-కయిరఁడు.

కైరజీర్ణభయా ద్భోజనం పరిహీయతేఽన్యా. సోదరుఁడా: అజీర్ణభయమున నెవఁడు భోజనమును మానును?

కైరవడి, వై. వి.=ఖాదిరవటక: చూ, రూ-కయిరవడి.

కైరవము. సం. వి. అ. పుం. 1. కేతకి* : చూ, మొగలి; 2. = : కలువ*: చూ, 1. సహస్రపత్రము. 1-ం-ఎ. (3).

కైరవి, సం. వి. న్. పుం, 1. చందమామ: చూ, చంద్రుడు, ఈ స్త్రీ. 2. చంద్రిక: చూ, వెన్నెల; 3. మెంతి*: చూ మేంథి; 4. వేఁపుడుపిండి: చూ, సాదము. (1)-ఱఅ.

కైరవిణి, సం. వి. ఈ. స్త్రీ. కలువలాంటి కొలను: చూ, సరస్సు. 1.

కైరవుఁడు, సం వి. అ. పుం. 1. వైరి: చూ, శత్రువు. 1; 2. కితవుఁడు: చూ, వంచకుఁడు. 1.

కైరాతతండులము, సం. వి. అ. పుం. విడంగము*: చూ, వాయువిళంగము.

కైరాతము, సం. వి. అ. న. 1. నేలవేము*: చూ, భూనింబము; 2. శంబరచందనము: చూ, వాసన. 1-ం.

కైరాతుఁడు, సం. వి. అ. పుం. బలవంతుఁడు: చూ, లావరి.

కైరాలము. సం. వి. అ. న. విడంగము*: చూ, వాయు విళంగము.

కైరాలి, సం. వి. ఈ. స్త్రీ. బోగముది: చూ, వేశ్య.

కైలాగు. దే. వి: చూ. రూ-కయిలాగు.

కైలాటకాఁడు, దే. విణ. (కైలాటము + కాఁడు): చూ. రూ-కయిలాటకాఁడు.

కైలాటము, దే. వి. 1. మాయోపాయము. కాశీ. 6, ఆ. 141: చూ, రూ-కయిలాటము; 2. నతివిశేషము: చూ. నమస్కారము; 3. కుత్సితము: చూ, హీనము. 1.

కైలాసనాథుఁడు, సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

కైలాసనికేతనుఁడు, సం. వి. అ. పుం. ముక్కంటి: చూ. శివుఁడు. 1.

కైలాసమందిరుఁడు, —పై.—

కైలాసము, సం. వి. అ. షం. కుబేరుని యునికిపట్టు, కుబేరుని పట్టణము; ఈశానుఁడుండు వెండికొండ: చూ, పర్వతము.

కైలాసాధిపుఁడు, సం. వి. న్. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

కైలు, దే. వి: చూ, రూ-కయిలు.

కైవడి, వై. వి. = కైవర్తి. చూ, రూ-కయివడి. (దేశ్యమని శబ్దరత్నాకరము.)

కైవడిముస్తె, వై. వి. = కైవర్తిముస్తకమ్: చూ, రూ-కయివడిముస్తె: చూ, ముస్తకము.

కైవర్తము, సం. వి. అ. న. = కైవడిముస్తె*: —పై.—

కైవర్తముస్తకము, —పై —

కైవర్తముస్తుకము, —పై.—

కైవర్తి, సం. వి. ఈ. స్త్రీ. = కయివడి-

కైవర్తిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

కైవర్తిముస్తకము, చూ, రూ-కైవర్తముస్తకము.

కైవర్తీముస్తకము, —పై.—

కైవర్తుఁడు, సం. వి. అ. షం. జాలరి. పడవ నడుపువాఁడు (అని కొందిఱు): చూ, వలతోఁడు.

కైవలము, సం వి. అ. న. విహంగము*: చూ, వాయువిహంగము.

కైవల్యము, సం. వి. అ. న 1. ముక్తి: చూ, మోక్షము. 1; 2. విషయేచ్ఛారహితత్వము: చూ, వైరాగ్యము; 3. ఏకాంతము: చూ, రహస్యము. 1.

కైవల్యుఁడు, సం. విణ. గొప్పవాఁడు: చూ, హేమాహేములు, (మోక్షార్థుఁడనుపుడు వాడెదరు.)

కైవళి, వై. వి. = కైవర్తి: చూ, రూ-కయివళి. (దేశ్యమని శబ్దరత్నాకరము.)

కైవసము, దే. వి. అధీనము: చూ, వశము. 1.

కైవారపునేతులు, ద్వ. వి. బ. ఒకానొకనతి: చూ, నమస్కారము.

కైవారము, సం. వి. అ. న. 1. వందిస్తోత్రము నై. 7, ఆ. 89: చూ, స్తోత్రము; దే. వి. వై. వి. (1): చూ, రూ-కయివారము.

కైవారమునేయు, ద్వ. స. క్రి: చూ, రూ-కయివారమునేయు.

కైవారి, సం. వి. న్. పుం. బట్టువాఁడు. హరి. పూ. 1, ఆ. 4: చూ, వంది.

కైవు, దే. వి: చూ, రూ-కయివు. (ఉన్మాదము—ఉ. హరి. 2, ఆ. 750).

కైవ్రాలు, దే. అ. క్రి: చూ, రూ-కయివ్రాలు. (ఒఱగు—విక్ర. 4, ఆ. 38; పఱులులోనగునవి క్రిందికిదిగు.—ఉ. రా. 3, ఆ. 103; కాఱు.—ఆము. 4, ఆ. 35).

కైవ్రాలుచు, దే. క్రి: చూ, రూ-కయివ్రాలుచు.

కైశికము, సం. వి. అ. న. 1. వెంఱుకల సమూహము: చూ, వెంఱుక. 1; పుం. 2. శృంగారరసము: చూ, రసములు.

కైశికి, అం. 1. కావ్యవృత్తులు నాలుగింటిలో నొకటి: చూ, వృత్తులు; 2. ఒకకావ్యవృత్తి.— "మృదువయి శృంగార, కరుణరసములను దెలుపు అర్థరచన. ఇందు టవర్గము తప్ప కారము మొదలు మకారముదనుక నుండు నక్షరములు పూర్ణానుస్వార పూర్వకముగాఁ గలవియు, దీర్ఘములులేని రేఫణకారములును, సమాసము లేకపోవుటగాని, కొలఁది సమాసములుండుట గాని గలదియు, మధురపదములతో సంబంధము కలుగునట్టిదియుగను మాధుర్యము గలిగి యుండును. 3. (అంశములు అఱువది మూఁడింటిలో ఱువ్వడాకులు యేఁబునుగాక మిగతజాతులు పదునొకటింటిలో ఆఱవదియగు యీ కైశికి ఆఱువిధంబులుగలదై యున్నది: చూ, అంశములు. (ఇది గాంధర్వ వేదమునందలి రాగాధ్యాయములోనిది); 4: (చూ, పంచమజిభాషలు): చూ, భాష. 1: (చూ, స్వరము. 2-గం).

కైశికుఁడు, సం. వి. అ. పుం చందమామ: చూ, చంద్రుఁడు.

కైశిక్యము, సం. వి. అ. పుం. 1. పెద్దదేఁకు*: చూ, శాకోటము; 2. తలవెంఱుకల గుంపు: చూ, వెంఱుక. 1.

కైశోరము, సం. వి. అ. న. పండ్లుమొలచినది మొదలు మూఁడేండ్లవఱకుగల వయస్సు: చూ, వయస్సు. 1.

కైశ్యము, సం. వి. అ. న. తలవెంఱుకల గుంపు, కొప్పు (అని కొందఱు): చూ, వెంఱుక. 1.

కైసన్న, వై. వి. పిలుపు: చూ, సంబోధనము.

కైసరుఁడు, వై. వి. = కవీశ్వరః: చూ, రూ-కయిసరుఁడు.

కైసాటిచక్క, ద్వ. వి: చూ, రూ-కయిసాటిచక్క.

కైసేఁత, ద్వ. వి: చూ, రూ-కయిసేఁత.

కైసేతకాఁడు, ద్వ. వి. అలంకరింపఁబడినవాఁడు: చూ, భూషితుఁడు.

కైసేయు, ద్వ. స. క్రి: చూ, రూ-కయిసేయు .(అలంకరించు.—విక్ర. 4, ఆ 192; పూజించు.—భీ. 4, ఆ. 203.)

కైసేయువాఁడు, ద్వ. వి. అలంకర్తృ: చూ, అలంకరిష్ణువు.

కొ

కొంకగొనుగు, దే. వి. కొండగోఁగు: చూ, పీతపుష్పము.

కొంకణము, అం: చూ, దేశములు. (రూ-కొంకణము).

కొంకణస్థబ్రాహ్మణులు, అం. వీరిని చిత్రపావనులందురు. వరళు రామమూర్తి అఱువదిమందిని పవిత్రులుగాఁ జేసి బ్రాహ్మణత్వమునీయఁగా బ్రాహ్మణులైనట్లు సహ్యాద్రి కొండమునఁ జెప్పఁబడియున్నది: చూ, బ్రాహ్మణులు.

కొంకనక్క, ద్వ. వి, చిన్నజాతినక్క, కిఖి. భార. అశ్వ. 2, అ. 117: చూ, నృగాలము.

కొంకర, దే. వి. వంపు: చూ, వేల్లితము. 2.

కొంకరలువోవు, దే. అ. క్రి. (కొంకరలు + పోవు) శైత్యాదుల చేతఁ గాళ్ళుచేతులు లోనగునవి నిగిడికొను. రామా. 7, ఆ. 258: చూ, వంకరవోవు.

కొంకి, దే. వి. రూ-క్రొంకి. 1. వంపుచీల; 2. అందనిఁదుల లోనగువానిఁ గోయుటకు ఉపయుక్తముగా వంకరచిల్లదోపిన కోల: క్రొంకి. దోఁటి; ఐ. 3. ముచ్చిలి గుఁతకుఁ బార్శ్వములనుండెడి యెముకలు: చూ, శల్యము. 1-ళ; 4. మోఁకాలిచిప్పకు లోతట్టు రెండుప్రక్కలనుండెడి యెముకలు: చూ, శల్యము. 1-ఌ; (కొంకివ్రేళ్ళు = గొంకి వలెనుండు వ్రేళ్ళు.)

కొంకిపురుగు, వా. వి. మనుజునిశరీరమునఁ బ్రవేశించి హింసించు ఒకానొక పురుగు. (నులిపురుగువంటిది): చూ, పురుగు.

కొంకు, దే. వి. 1. భయము: చూ, వెఱపు. 2: చూ, వెనుదీయుట. విక్ర. 3, ఆ. 97; 3.జంకు: చూ, సంకోచము. 3; అ. క్రి. 4 జంకు. విక్ర. 7, ఆ. 127: చూ, భయపడు; 5. వెనుకదీయు: చూ, వెనుదీయు. 1; 6. మోమోడు: చూ, సంకోచించు.

కొంకుపాటు, ద్వ. వి. 1. భయపడుట. కవిక. 4, ఆ. 107; 2. సంకోచపడుట. హంస. 3, ఆ. 220; 3. జాఱుపాటు: చూ, స్ఖలనము. 2.

కొంకువోవు, దే. అ. క్రి. (కొంకు + పోవు) కాళ్ళేతులు నిగుడుకొను; భార. శాం. 3, ఆ. 313: చూ, వంకరపోవు (రూ-కొంకరఱువోవు-కోరవోవు).

కొంగ, వై. వి = క్రుఙ్. క్రౌంచము: చూ, బకము.

కొంగకాళ్ళవాఁడు, ద్వ. విణ. నిడుపుమోఁకాళ్ళవాఁడు: చూ, ఊర్ధ్వజానువు. 1.

కొంగవాలు, వై. వి. = కృఙ్వాల. మాదిగకత్తి. య. 2, ఆ. 10: చూ, రిష్టి. 2-ఒ.

కొంగు, దే. వి: చూ, చెంగు.

కొంగుపసిఁడి, జా. కొంగుబంగారు. సులభముగా నభీష్టమును దీర్చునది. "కోపమొకింత లేదు. బుధకోటికిఁ గొంగుపసిండి." (విజయవిలాసము).

కొంగుమాయు, దే. అ. క్రి: చూ, సమర్థుడు.

కొంగోవువడు, ద్వ. అ. క్రి. (కొంగోడు + పడు) అవనత మగు: చూ, వ్రాలు. 3.

కొంగోడువోవు, దే. అ. క్రి. (కొంగోడు + పోవు) —పై.—

కొంచించు, దే. అ. క్రి. రూ-కొంచు. రని. 5, ఆ. 139: చూ, సంకోచించు.

కొంచియము, వై. విణ. = కించిత్. రూ-కొంచెము. 1.=కుంచిత. మ్యానత: చూ, వెలితి. 2: విణ. 2. అల్పము. కాశీ. 3, ఆ. 140: చూ, స్వల్పము.

కొంచెకత్తె, వై. వి. (కొంచెము + కత్తె) 1. సామాన్యురాలు: చూ, స్త్రీ. 1-ఐ; 2. అల్పురాలు: చూ, స్త్రీ. 1-ఐ.

కొంచెకాఁడు, ద్వ. విణ. (కొంచెము + కాఁడు) 1. అల్పుఁడు: చూ, హీనుఁడు; 2. సాధారణుఁడు: చూ, సామాన్యుఁడు.

కొంచెకొంచెము, వై. వి. (కొంచెము + కొంచెము) ఇంచించుక: చూ, స్వల్పము.

కొంచెతనము, వై. వి. (కొంచెము + తనము) అల్పభావము. అప్ప. ఆర, కాం. 28: చూ, సన్నఁదనము.

కొంచెపడు, వై. అ. క్రి. (కొంచెము + పడు) 1. తక్కువ పడు. భో. 6, ఆ. 191: చూ, లోపించు. 2; 2 సన్నగిల్లు: చూ, సన్నవాఱు.

కొంచెము, వై. వి, విణ: చూ, రూ-కొంఁచియము (న్యూనత.—భాగ. 1, స్కం. 95.)

కొంచ, వై. వి. = క్రౌంచఃి. 1. క్రౌంచపర్వతము: చూ, పర్వతము; 2. కొంగ. భార. భీష్మ. 2, ఆ. 30: చూ, బకము.

కొంచగుబ్బలి, ద్వ. వి. క్రౌంచపర్వతము: చూ, పర్వతము. (ఇట్లు కొంచమల).

కొంచదీవి, వై. వి. = క్రౌంచద్వీపము: చూ, లంక. 1.

కొంచమలఁగొట్టిన జాణఁడు, ద్వ. వి. కుమారస్వామి. ఆం, భా. స్వ. 44: చూ, స్కందుఁడు.

కొంచమొగ్గరము, ద్వ. వి. క్రౌంచవ్యూహము.

కొంచసారము, వై. వి. = కౌంచస్వరము. మధ్యమ స్వరము: చూ, స్వరము. (2-3-4).

కొంచు, దే. వి. 1. మలినస్వేదము. ఆం, భా. ప్ర. నా. 140: చూ, స్వేదము; వై. అ. క్రి. 2. జింకు. భార. ఆది. 5. ఆ. 166: చూ, సంకోచించు. (రూ - కొంచించు - కొంజు - కొంగు.)

కొంజు, వై. అ. క్రి. రూ - కొంచు. భాగ. 10, స్కం. పూ. 1317: చూ, సంకోచించు.

కొంట, దే. వి. కొనుట (అనుప్రయుక్తమైన కొను ధాతువునకును రూపమిచ్చెఱుంగునది. కనుఁగొంట - కయికొంట - పయికొంట మొ.)

కొంటె, దే. విణ. అకార్యశీలుఁడు భో. 5, ఆ. 331: చూ, వ్యాధుఁడు. 2.

కొంటెతనము, ద్వ. వి: చూ, పైఱున్యము.

కొంటెపనులు, దే. వి. బ: చూ, ఆగడులు.

కొండ, వై. వి. = కుండ. 1. మల: చూ, పర్వతము; 2. ఒకానొక యింటిపేరు.

కొండంగి, వై. వి. = కుండగ: చూ, రూ - కుండఁగి (రూ-కొండెంగ, కుండంగి, కొండముచ్చు.)

కొండకంది, ద్వ. వి. 1. సస్యవిశేషము: చూ, సస్యము; బి. 2. కొండకందులను ధాన్యము: చూ, సురాష్ట్రజిము (స్తంబకరి. 1-ఎఒ-గి.)

కొండకసింద, వై. వి. ఒకరకము కసింద *: చూ, బలుసు. (దీనివేరుయొక్క కషాయము జ్వరమును, మన్యపుజ్వరమును తగ్గించును.)

కొండకాకి, వై. వి. అద్రికాకము: చూ, వాయసము. 1.

కొండకాలువ, వై. వి దురము: చూ, నది.

కొండకావిఱాయి, ద్వ. వి. ఇంగిలికము: చూ, హింగుళము.

కొండకొన, వై. వి. కొండకొమ్మ: చూ, శిఖరము. 1.
కొండకొమ్మ, ద్వ. వి. —పై.—
కొండకోఁతి, ద్వ. వి. బాలక్రీడావిశేషము: చూ, బాలక్రీడ.
కొండకోట, ద్వ. వి. వరణాకారమైన కోట: చూ, పర్వతము.
కొండకోలు, ద్వ. వి. కొద్దియగుట.
కొండగీఁడు, ద్వ. వి. కొండెము చెప్పువాఁడు: చూ, తంటలమారి 1.
కొండగుద్దలి, వై. వి. డొక్కు పెకలించుగుద్దలి: చూ, ముద్గరము.
కొండగుఱుతు, ద్వ. వి. సామాన్యలక్షణము: చూ, లక్షణము. 1-ఱం.
కొండగొనుగు, ద్వ. వి. అక్షోటము *: చూ, మృదుద్రుమము.
కొండగొఱియ, వై. వి = కుండకురరి. గాడిదవంటి మృగము, రౌహిషము: చూ, మేషము. 1. (రూ-కొండగొట్టియ- కొండగొత్తె.)
కొండగోఁగు, ద్వ. వి. చూ, కొండగొనుగు *.
కొండగోను, ద్వి. వి. —పై —
కొండగోల, ద్వ. వి. ఒకానొకమృగము: చూ, మృగము.
కొండచటీయ, ద్వ. వి. తటము: చూ, చటీయ.
కొండచిలువ, ద్వ. వి. కొండపాము, అజగరము: చూ, సర్పము. 1-ళ-(ఎం) (కొండచెలమ అనియువాడుక.)
కొండచీమ, ద్వ. వి. ఉద్దీపకము: చూ, పిపీలిక.
కొండచూలి, ద్వ. వి. గటార్గిచూలి. భాగ. 9, స్కం. 514: చూ, పార్వతి. 1. (ఇట్లుకొండరాచూలి.)
కొండజొన్న, వై. వి. = కుండజార్ణ. 1. ఒకరకము సస్యము: చూ, సస్యము; బి. 2. జొన్నలను ధాన్యము: చూ, ధాన్యము. (స్తంబకరి. 1-ఎఒ-౧౭.)
కొండతంగేడు, ద్వ. వి. శైలగోశ్రేణి *: చూ, తంగేడు.
కొండతలక్రిందఁబెట్టుకొని రాళ్ళకుపరువెత్తినట్లు, లో. తనకోరిక దగ్గఅనే ఫలించుచుండఁగా అదితెలిసికొనక దూరమేగిన విధము. (ఉయ్యాలలోని బిడ్డంగానక ఊరంతయు వెదకుట వంటిది.)
కొండతేనె, ద్వ. వి. కొండయందుఁబుట్టిన తేనె: చూ, మధువు.5.
కొండతిర్గిమ్మరి, ద్వ. వి. కోఁతి. (ఇట్లు తిప్పతిర్గిమ్మరి, ఎలతిర్గిమ్మరి మొ.): చూ, వానరము.
కొండనడుము, ద్వ. వి: చూ, కొండచటీయ.
కొండనాలుక, ద్వ. వి. 1. చిఱునాలుక, గళశుండిక: చూ, రోగము. 1; 2. తాలూర్ధ్వసూక్ష్మజిహ్వా: చూ, రసన
కొండపగతుఁడు, ద్వ. వి. ఇంద్రుఁడు: చూ. సహస్రాక్షుఁడు.
కొండపగులు, ద్వ. వి: చూ, లోయ.
కొండపలుకు, ద్వ. వి. పర్వతబిలమునంపలి ప్రతిధ్వని: చూ, స్వరము. 2-ళఒ-(ళం.)
కొండపిండి, వై. వి. నగభేది. ఆం, భా. ద్వి. వ. 65: చూ, పిండికొండ.
కొండపిండికొట్టుట, జా. దుర్ఘటమైన కార్యము సాధించుట. "మెము ముగ్గురము పనికి మ్రొగ్గితిమేనిఁ గొండపిండి కొట్ట వేర్తుము." (ధర్మజరాజసూయము.)

కొండప్రత్తి, వై. వి ఒకరకము ప్రత్తి *: చూ, ప్రత్తి.
కొండబూఁగు, ద్వ. వి. కూటశాల్మలి *: చూ, వారిజము.
కొండబెండ, ద్వ. వి. 1. తస్కరి *: చూ, షడ్గ్రంథ; 2. కచ్చూరకము *: చూ, షడ్గ్రంథ.
కొండమంచయల్లయ్య, ద్వ. వి. ముక్కంటి: చూ, శివుఁడు. 1.
కొండమల్లె, వై. వి. = కుండమల్లికా. గిరిమల్లిక *: చూ, వత్సకము.
కొండమామిడి, ద్వ. వి. కోశామ్రము *: చూ, మామిడి.
కొండమారేడు, ద్వ. వి. సింధుగర్భము *: చూ, మారేడు.
కొండము, వై. వి. = కుండమ్. గుండము; నిప్పులగుండము. ఆం, భా. ద్వి. వై. 241: చూ, వహ్ని. 1-33.
కొండముచ్చు, ద్వ. వి. గోలాంగూలము. నల్లని మూఁతిగల కోఁతి. వేమన. 1180: చూ, వానరము. 1-ళ. (రూ-కొండమర్కిచ్చు-కొండముసువ.)
కొండముసువ, —పై.—
కొండమ్రుచ్చు, —పై —
కొండయల్లుఁడు, ద్వ. వి. (కొండ + అల్లుఁడు): చూ, కొండమల్లయ్య
కొండయూట, ద్వ. వి: చూ, నెలయూట.
కొండరాచూలి, ద్వ. వి: చూ, కొండచూలి.
కొండఱెక్కలాఁగొట్టినదడి, ద్వ. వి. ఇంద్రుఁడు. సాంబ. దే. 11: చూ, సహస్రాక్షుఁడు.
కొండఱెఁడు, ద్వ. వి. హిమవంతుఁడు. భోజ. 5, ఆ. 191: చూ, పర్వతము.
కొండల్లము, వై. వి = కుంఠోల్ల. (కొండ + అల్లము) తృణపుష్పిక *: చూ, శృంగబేరము.
కొండవాఁడు, ద్వ. వి. కొండబోయ: చూ, వ్యాధుఁడు. 1.
కొండవీటిజంగము, ద్వ. వి: చూ, కొండమల్లయ్య. ఆం, సం. దేవ. 6.
కొండసిక, వై. వి. పర్వతశృంగము: చూ, శిఖరము.
కొండాటము, దే. వి. ఆనందము. వీర. 1, ఆ. 201: చూ, సంతోషము.
కొండాడు, దే. ఆ. క్రి. పొగడు: చూ. స్తుతించు.
కొండి, దే. వి. 1. తేలుతోఁక: చూ, వాలము. 1; 2. తొక్కతలుపునకు అంచులయందుఁ గొట్టెడు తేలుతోఁకవంటి యినుపగొళ్ళెము. (రూ-కొండె): చూ, గొణ్ణెము.
కొండిక, వై.వి. = కుణక. రూ-కొండొక. 1. చిన్న. య. 4, ఆ. 127; పాంచు. 2, ఆ. 60: చూ, స్వల్పము; 2. బాలుఁడు: చూ, శిశువు. 1-ళ; 3. బాలిక: చూ, స్త్రీ. 1-ం.
కొండికనాఁడు, ద్వ. వి. బాల్యకాలము.
కొండికవాఁడు, ద్వ. వి. బాలుఁడు. సాంబ. మాన. 5: చూ, శిశువు 1.ళ.
కొండియ, దే. వి. రాజులులోనగువాఁడు మొగముత్తట్టువేసికొనెడు వెంట్రుకలముడి (రూ-కొండె: చూ, సిక. 1-ళ; కొండెసిగ అనివాడుక.)
కొండియము, వై. వి. = కుండకీట. 1. రూ-కొండెము, చాడి: చూ, తంటా; 2. పిశునత్వము: చూ, పైశున్యము. (దేశ్యమని శబ్దరత్నాకరము.)

కొండియుఁడు, వై. విణ = కుంటకీట, (రూ-కొండీడు. కొంచెము చెప్పువాఁడు. భార. కాం. 3, ఆ. 469: చూ, సూచకుఁడు. 1. (దేశ్యమని శబ్దరత్నాకరము.)

కొండీఁడు, వై. విణ. —పై.—మార్క 2, ఆ. 96.

కొండె, దే. వి. 1. తేలుతోఁక; చూ, వాలము. 1; 2: చూ, రూ-కొండియ

కొండెంగ, వై. వి. = కుండగఃకొండయందుండెడి నల్లకోఁతి. హరిశ్చ. 2, భా. 1059: చూ, వానరము. 1-ఎ.

కొండెకత్తె, ద్వ. విణ. (కొండెము + కత్తె) కొండెము చెప్పునది (ఆఁడుది): చూ, స్త్రీ. 1-బం-బి.

కొండెకానితనము, ద్వ. వి. కొంచెతనము: చూ, వైశున్యము.

కొండెగాఁడు. ద్వ. విణ. (కొంచెము + కాఁడు): చూ, రూ-కొండియఁడు.

కొండెము, వై. వి: చూ, రూ-కొండియము. (తంటా.—అచ్చ. బాల, కాం. 21.)

కొండెవల, దే. వి. చేఁపలఁబట్టుటకు ఒకఁడు వేసెడు వల: చూ, వల. 1.

కొండొక, వై. విణ. 1. రూ-కొండిక. చిన్న. రాఘు. 1, ఆ. 71: చూ, స్వల్పము; 2. కొంచెము. "కొండొకనేపు": చూ, స్వల్పము; 3. రూ-కొండిక. బాలుఁడు. భార. స్త్రీ. 2, ఆ. 84: చూ, శిశువు. 1-ఎ.

కొండ్ర, దే. వి. మళ్ళించిదున్నినచాలు. కాశీ. 4, ఆ. 299: చూ, గొంట్ర.

కొండ్రకైదువు, దే. వి. నాఁగలి: చూ, లాంగలము. 1.

కొంత, వై. స. (కొంచెము + అంత) ఇంచుక కొలఁది. "కొంతదవ్వు": చూ, స్వల్పము.

కొంతము. వై. వి. = కుంతము. అత్తలము: చూ, బాణము. 1-గఁ.

కొందఱు, వై. స. (కొంత + వారు) కొంతశబ్దమునకు మహన్మహత్యర్థక బహువచనరూపము: చూ, అపరము. 8.

కొందలపడు, ద్వ. అ. క్రి. (కొందలము + పడు) కలఁతపడు: చూ, సంక్షోభించు

కొందలపాటు, ద్వ. వి. కలఁత, కొందలపడుట: చూ, సంతాపము.

కొందలము, దే. వి. 1. —పై.— భార. విరా. 4, ఆ. 172; 2. వగ: చూ, శోకము. 2.

కొందలించు, దే. ఆ. క్రి. కలఁతపడు: చూ, సంక్షోభించు.

కొందు, దే. స. క్రి. నజ్జుగనఱకు (నజ్జు = అణువు).

కొంప, దే. వి. 1. లొంప. చిన్న ఇల్లు: చూ, సదనము. 1; 2. ఇల్లు. సానం. 5, ఆ. 211; వేమన. 1190: చూ, సదనము. 1. (విందమొదలగు సమయములయందే యిది ప్రయోగింపఁబడును.)

కొంపచెఱువు, దే. వి: చూ, వ్రాజె.

కొంపతీయుట, జా. మోసముచేసి నష్టపుచ్చుట, గుట్టుచెప్పుట మొ.

కొంపోవు, దే. వ. క్రి. (కొని + పోవు). రూ-కొనిపోవు. తీసికొనిపోవు. ప్రభా. 3, ఆ. 143: చూ, లాగించు.

కొకిబికి, దే. విణ. చక్కనతప్పినది. ప్యా. 4, ఆ. 73.

కొక్కరాయి, వై. వి. = కృజ్. వక్కుకొంగ. రూ-కొక్కరాయి: చూ, బకము.

కొక్కరించు, దే. అ. క్రి. 1. (కోఁతి) వెక్కిరించు. రా. సుం, కాం. 274 పొరట: చూ, వెక్కిరించు. 2; 2. (పక్షులుకాళ్ళతో) కెల్లగించు. పంచ. నా. 2, ఆ. 281: చూ, భేదిల్లు.

కొక్కరింత, దే. వి. కొక్కరించుట.

కొక్కరాయి, వై. వి. = : చూ, కొక్కరాయి.

కొక్కి, దే. విణ. ఎచ్చు తక్కువైనది. చూ, గొగ్గి.

కొక్కిస, దే. వి: చూ, విన్నాణములు.

కొక్కు, దే. వి. పందికొక్కు. వేమన. 1173: చూ, మూషికము.

కొక్కురవుతు, ద్వ. వి. గణపతి: చూ, వినాయకుఁడు. 1. (రూ-కొక్కురౌతు).

కొక్కెము, వా. వి. తగిలింపుకొయ్య.

కొక్కెర, వై. వి. = కృజ్. (రూ-కొక్కర - కొక్కరాయి - కొక్కురాయి-కొక్కెర-కొక్కు-కొక్కరాయి-కొక్కరాయి). భార. శాం. 3, ఆ. 478: చూ, బకము.

కొక్కెరకొలివేల్పు. ద్వ. వి. బకాసురుఁడు: చూ, రాక్షసుఁడు. 1-ళ.

కొక్కెస, దే. వి. ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

కొక్కొక్కొకో, దే. వి. కోడికూయుటయందగు ధ్వన్యనుకరణము. కాశీ. 3, ఆ. 235: చూ, హూహూ (కొక్కొక్కోకో).

కొక్కొక్కోకో, —పై.—(కొత్తరూకో యనివాడుక).

కొచ్చెమాట, దే. వి. తొందరమాట: చూ, శబ్దము. 2-ఐ.

కొజ్జ, దే. వి. రూ-కొజ్జా. రాజవాసపు కావలివాఁడు, అం, పు. నర. 44: చూ, సౌవిదల్లుఁడు.

కొజ్జా, —పై.—. భో. 4, ఆ. 319.

కొటారము, దే. వి. 1. ధాన్యాదిరాసులుండెడి చోటు. వసు. 2. ఆ. 149: చూ, పంటసాల; 2. ఉప్పురాసులుండెడి చోటు. "ఉప్పుకొటారు." (ఇట్లు గోదావరీమండలమునవాడుక): చూ, భూమి. 1. (రూ-కొటారు-కొట్టరువు-కొఠారు).

కొటారి, దే. వి. ఉగ్రాణపువాఁడు; బస. 2, భా. 46: చూ, కొట్టుపెద్ద.

కొటారు, దే. వి: చూ, కొటారము. అచ్చ. బాల, కాం. 8.

కొటిక, వై. వి. = 1. ఖేటకఃరూ-కొట్టిక. గ్రామము జై. 1, ఆ. 86: చూ, దేశము; 2. పొట్టివాఁడు: చూ, వామనుఁడు. 3. = కఠేర. పిసినిగొట్టు: చూ, లోభి.

కొటికాఁడు, దే. వి. రూ-కొట్టికాఁడు. జై. 8, ఆ. 41: చూ, వేగువాఁడు. (రూ-కొట్టికాండ్రు - కోటికాండ్రు-గొట్టికాండ్రు.)

కొటికీబ్రాహ్మణులు, అం. వీరు ఉత్కళదేశపు బ్రాహ్మణులు. ఋగ్వేదులు. ఆశ్వలాయన సూత్రములవారు: చూ, బ్రాహ్మణులు.

కొట్టఁబడినవాఁడు, దే. వి: చూ, ఆహతఁడు. 2.

కొట్టకొన, దే. వి. (కొన + కొన) అన్నిటికిఁ గొన: చూ సుద. 2.

కొట్టడి, వై. వి. = కోష్ఠము. సామగ్రులుంచెడు గది: చూ, పంటసాల.

కొట్టము, దే. వి. 1. హల్లీసకము, కోలాటము ఆం, భా. ప్ర. నా 130: చూ, వ్యంజికము. 1: (రూ-కొట్టాము); వై.వి.= కోష్ఠ. 2. అనుకూలమగు సాల: చూ,సదనము. 1;3. పసులు లోనగువానికిఁ గట్టెడుసాల: చూ, సదనము. 1; 4. ఉగ్రా ణము: చూ, పంటసాల: (చూ, సదనము. 1.)

కొట్టరువు, దే. వి: చూ, రూ-కొటారు. 1, 2, 3; 4. ఒకానొక గ్రామము; 5. కొట్టరువు అను గ్రామనామము, తిక్కన సోమ యాజిగారి యింటిపేరని కొందఱు; 6. ఆంధ్రవాచస్పత్య కర్త యింటిపేరు మొదట కొట్టరువువారఁయు రానురాను కొట్ర అను పేరుగ మారెననియు కొందఱు:(చూ,కొట్ర. 3,4.)

కొట్టాడు, దే. అ. క్రి. (కొట్టు + ఆడు) 1. జగడమాడు: చూ, వాటులాడు; 2. గానిల్లు; భాగ. 6,స్క-ం. 43: చూ, బాధపడు.

కొట్టాము, దే. వి. ఒకానొకదేశము. స్వా. 1, ఆ. 37: చూ, దేశము; వై. వి. 2.=కోష్ఠ : చూ, రూ-కొట్టము. 2-3-4.

కొట్టి, దే. వి. రూ-కోటి. రాజ్యసమాచారము: చూ, వేగు.

కొట్టిక, వై. వి.=ఖేటకః. ఊరు: చూ, రూ-కొటిక.

కొట్టికాఁడు, దే. వి: చూ, రూ-కొటికాఁడు. ఆము. 3, ఆ. 26.

కొట్టికోలాహలముచేయుట, జా. ఎక్కి-వ గంద్రగోళముచేయుట. (చెండి చెకపికలాడుట) "ఎ, గీ. కొట్టి కోలాహలముఁజేసి కూలఁగ్రుమ్మి, చెండి చెకపికలాడమా యుంచెనేని". (సార 1, ఆ. 74.)

కొట్టిగడ్డ, ద్వ. వి. నమ్మదుంప *: చూ, సుపుష్పము.

కొట్టినపిండి, జా. స్వాధీనము, ఎటోఁగినది. "ఉ. కోమలినాకు నెట్టియెడఁ గొట్టినపిండి సమస్తలోకముల్." కళా. 6, ఆ. 34. (బెల్లమువండిన పొయ్యివంటిదని వాడుక.)

కొట్టు, వై. వి. 1.=కోష్ఠము. ఉగ్రాణము. అచ్చ. బాల, కాం. 21: చూ, పంటసాల: (చూ, సదనము. 1.); దే. వి. 2. చతురుపాయములలో నొకటి (కొట్టు=దండ,: (చూ,ఈగి): చూ, ఉపాయములు; 3 అడపు: చూ, మొత్తు. 1; స. క్రి. 4. అడుచు: చూ, మొత్తు. 2; అం. 5: చూ, చిహ్నములు.

కొట్టుపడు, ద్వ. అ. క్రి. వ్యయమగు చూ, వ్యయించు.

కొట్టుపెద్ద, ద్వ. వి: చూ, కొటారి.

కొట్టులాడు, దే. అ. క్రి. (కొట్టుట + ఆడు) పోట్లాడు: చూ, వాటులాడు.

కొట్టులాట, దే. వి. రూ-కొట్లాట: చూ, యుద్ధము.

కొట్టె, దే. వి. 1. మట్టియొఅలయంతటి దళముగల కాఁగు. ఆం, భా. ద్వి. వై. 240: చూ, పాత్రము. 6; 2. కొట్టు: చూ, పంటసాల: (చూ, సదనము. 1.)

కొట్నము, దే. వి. 1. వడ్లదంపు: చూ, దంపుడు; 2. వివాహ తంత్రములలో నొకటి. వడ్లదంపు. "పేరటాండ్రు కొట్నాల పాట పాడుచున్నారు.": చూ, దంపుడు; 3. ఊడిగము. య. 2. ఆ. 61: చూ, శుశ్రూష.

కొట్ర, వై. వి. 1.=ఖట్టేరక: రూ-కొట్రి, పొట్టివాఁడు: చూ, వామనుఁడు; దే. వి. 2. పిండి లోనగువాని నుడకఁబెట్టు టకిఁ బెట్టెడి యెసరు. కాళ. 3, ఆ. 36: చూ, సాచము (1)-ం; 3. ఒకానొక యింటిపేరు. "కొట్రవారు" 4. ఒకా నొక గ్రామనామము: (చూ, కొట్టరువు.)

కొట్రి, వై. వి.=ఖట్టేరక: చూ, రూ-కొట్ర. 1.

కొట్లమారి, దే. విణ. (కొట్లు + మారి) కొట్లుపడు స్వభావము గలవాఁడు.

కొట్లాట, దే వి: చూ, కొట్టులాట.

కొఠారు, వా. వి.=కోష్ఠము. ఆం, భా. ద్వి. 15: చూ- రూ-కొటారు.

కొత్తే, వా. వి. 1. సాహాకారు ఇల్లు: చూ, సదనము. 1; 2. వరకసంఘము; 3. ఒకానొక యింటిపేరు.

కొడపడు, వై. వి. =కురప, గొఱపము: చూ, బాణము.1-ఆ.

కొడము, దే. వి. ముఖభాగమునఁగట్టు లేక నడుమ వలవలె నల్లిక గల యూఁతవంటియొక మత్స్యగ్రహణ సాధన విశేషము, అడ్డకొడమ. తిట్టి: పల. 1.

కొడవలి. దే. వి. లిక్కి-: చూ, రిష్ట. 2-ఎ. (చిన్నకొడవలిని "గిద్ద" అని గోదావరీమండలమున వాడెదరు:)

కొడస, వై. వి. =కుటజ. కొండమల్లె. రూ-కొడిస *: చూ: వత్సకము.

కొడి, వై. వి. =కోటి. 1. దీపశిఖ. పాండు. 2, ఆ. 127: 2. జుట్టుముడి =: చూ, సిగ. 1-ఎ.

కొడిచ, దే. వి నిషంచ్య చతురంగుళి. వంచినచేర. ఆం, భా. ద్వి. 140: రూ-కొడిదిలి-కొడివిలి: చూ, హస్తము. 1-గళ.

కొడిచి, దే. వి. కొడిదిచెట్టు. పంచ. వేం. 1, ఆ. 598: చూ, రూ-కొడ్డి.

కొడిదిలి, దే. వి. రూ-కొడిదిరి. 1: చూ, రూ-కొడిద.

కొడిమె. దే. వి. 1. దోషము. జై. 1, ఆ. 2: చూ, పాపము. 1; 2. అనృతవాక్కు-: చూ, వితథము; 3. ఆవదూఱు. కళా. 5, ఆ. 56: చూ, నింద. 1; 4. కష్టము: చూ, శోకము; 5 చేఁపలబుట్ట. ఆం, భా. ప్ర. వారి. 159: చూ, వల. 1; 6. దురవస్థ: చూ, పీనుఁగుపెంట.

కొడిమెలాఁడు, దే. విణ (కొడిమెలు + ఆఁడు) పాపాలమున్దఃచూ, పాపాత్ముఁడు.

కొడివె, దే. వి. 1. అబద్ధోక్తి: చూ, వితథము; 2. కష్టము: చూ, దుఃఖము; 3. చేఁపలబుట్ట: చూ. వల. 1; 4. దురవస్థ: చూ, పీనుఁగుపెంట.

కొడిస, వై. వి. =కుటజఃరూ-కొడిసె *: చూ, వత్సకము.

కొడిసె, వై. వి. =—వై.—(దీనికాయ ఇంద్రయవము.)

కొడిసెకాము, ద్వ. వి: చూ, ఇంద్రయవము (గ్రహణి. అతిసారాదులలో వాడెదరు)

కొడిసెపాఁ, ద్వ.—వై.—

కొడిసెప్రాలు, ద్వ. —వై —

కొడుఁగురు, దే. వి. (రూ - కొణుఁగురు - కొణుమురు) దీపము యొక్క చిట్టెము: చూ, సిగ. 4

కొడుకఁడు, వై. వి. = కుణకః (రూ-కొడుకు-కొడ్కు-కన్న కొడుకు): చూ, పుత్త్రుఁడు. 1.

కొడుకు, వై. వి. =కుణకః. 1.—వై—; అం. 2: చూ, స్త్రీ రక్షకులు.

కొడుకులుచెడుట, అం: చూ, నష్టములు.

కొడుపు, వై. వి. 1.=కోణ. గంటలోనగువానిని వాయించెడు సన్నకొయ్య. (దేశ్యమని శబ్దరత్నాకరము): చూ, కోణము. 3: దే. వి. 2. బలములోనగువాని కోపు: చూ, బలపము: 3. తంత్రి మీటుటకు బంగారు లోనగువానితో జేసి వ్రేలికి వేసికొనెడు గోరు: చూ, నఖము; శలాక; 4. వెదురుకను పుల నడిమిభాగము: చూ, బుడిపి.

కొడుము, దే. వి. బిందెవంటికుండ: చూ, భాండము. 3.—౧౧.

కొడుక్క, వై. వి.=కుణక: చూ, రూ-కొడుకిడు.

కొడ్డి, దే. వి: చూ, రూ-కొడిది. జై. 3, ఆ. 74.

కొణజా, దే. వి. వాకిటి కావలియిల్లు: చూ, సదనము. 1.

కొఅత, దే. వి. 1. కుక్కనుగట్టెడు కొయ్య: చూ, స్తంభము. 1—ళ; 2. మల్లపరికర విశేషము. ఆం. భా. ద్వి. ఉ. 207: చూ, మల్లపరికర విశేషము. (రూ-కొణతము).

కొణతము. దే. వి. —వై.— (కుక్కనుగట్టెడు కొయ్య.—విరుదుగల్గినయింటఁ బెరిగిన కొణతంబు విప్పినంతన కుక్క వెదకఁ జెప్పు". వేణుగోపాల శతకము; మల్లపరికర విశేషము.—శకాం. 2, ఆ. 117.)

కొణిఁగె, దే. వి. కుప్ప, దిబ్బ కృష్ణ. 1, ఆ. 20. (పీఠిక): చూ, రాశి. 1.

కొణిగ. దే. వి. ముంజూరు, వాచూరు. స్వా 6, ఆ. 3: చూ, వెలినె: (చూ, పదనము. 1.)

కొణిగె, దే. వి. —వై.—

కొణిద, దే. వి. ఒకరకముజాతి: చూ, వర్ణము. 7.

కొణిదిలి, దే. వి: చూ, రూ-కొడిదిలి.

కొణుఁగురు, దే. వి: చూ, రూ-కొడుఁగురు.

కొణుజు, దే. వి: చూ, పిడుఁజు.

కొణుదురు, దే. వి: చూ, రూ-కొడుఁగురు.

కొతిమిరి, వై. వి. 1.=కుస్తుంబరి. (రూ-కొతిమెర-కొతిమెరి-కొత్తమరి-కొత్తిమిరి)*: చూ, వితున్నకము (ఇది ధనియాలమొక్క. వీనివిత్తనములను ధనియాలు అని వాడెదరు. నేత్రరోగములను, వైత్యాదులను సంహరించును): చూ, ధనియాలు.

కొతిమెర, వై. వి.=—వై.—

కొతిమెరి, వై. వి.=—వై.—

కొతుకు, దే. వి రూ-కొదుకు. 1. వర్ణలోపముగలమాట. ఆం, భా. ప్ర. వాగ్వ. 119: చూ, శబ్దము. 2-౩౧; 2. జంకు: చూ, సంకోచము. 3; అ. క్రి. 3. వర్ణలోపముగా మాటాడు: చూ, కొతుకుపడు; 4. సంకుచితమగు. రని. 5, ఆ. 46: చూ, సంకోచించు.

కొతుకువడు, దే. అ. క్రి. 1. (మాట) అప్రవర్ణమగు: చూ, కొతుకు. 3; 2. సంకుచితమగు. హంస. 2, ఆ. 80: చూ, సంకోచించు.

కొత్తడము, దే. వి. (రూ-కొత్తళము-క్రొత్తళము-క్రొత్తడము) కోటబురుజు: చూ, సదనము. 1.

కొత్తడి, దే. వి: చూ, రూ-క్రొత్తడి.

కొత్తమరి, వై. వి: చూ, కొతిమిరి.

కొత్తము, దే. వి. తాటిపండ్లయందు విత్తులేనికండ: రూ-కొత్తెము.

కొత్తమట్టు, దే. వి. 1. నూలిపోఁగు అతుకు; 2. ప్రథమ రజస్వల (అనిహాటుక).

కొత్తళము, దే. వి: చూ, రూ-కొత్తడము.

కొత్తిమిరి, వై. వి: చూ, రూ-కొతిమిరి*.

కొత్తెము, దే. వి. 1: చూ, రూ-కొత్తము; వా. వి. 2. దెబ్బ. "నీవుచేసిన నేరమునకు నాలుగు కొరడా కొత్తెములు విధించితిని."

కొత్వాలు, వా. వి. పోలీసు అధికారి. (శబ్దరత్నాకరము).

కొద, దే. వి. రూ-కొదవ, కొఅత; నిర్వ. 5, ఆ. 105. నిర్వ. 6, ఆ. 63; కాశీ. 7, ఆ 70: చూ, వెలితి. 2.

కొదము, దే. వి. 1. పశుపక్ష్యాదులపిల్ల; ఆం. భా. ద్వి. 99: చూ, శిశువు. 1-౩; ("సింగపుగొదమ-అంచకొదమ-తేఁటి కొదమ"మొ.); 2. ఆఁడుమేఁకపిల్ల: చూ, మేషము. 1; విణ. 3. యౌవనము తలచూపినది; (పశుపక్ష్యాదికము) (కొదమపెంటి-కొదమ తుమ్మెద." మొ.): 3. దృఢము. "కొదమపిడుగు.": చూ, స్థిరము.

కొదమఁబేనుఁగు, దే. వి. ఏనుఁగు గున్న: చూ, హస్తి: 1-(౬౯).

కొదమమ్లు, వై. వి. బ. కొతిమెరవిత్తులు: చూ, ధనియాలు.

కొదరు, దే. అ. క్రి. 1. అతిశయించు. హరి. ఉ. 7, ఆ. 193: చూ, ముమ్మరించు; 2. చెదరు: చూ. వెల్లివిరియు; 3. ఎగయు. చూ, రేఁగు.

కొదవ, దే. వి: చూ, రూ-కొద-కొదువ. రామా. 3, ఆ. 65.

కొదుక, దే. విణ. —వై.—. ఆం. భా. తృ. వి. 24.

కొదుకు: చూ, రూ-కొతుకు. 1-2-3-4 (సంకోచించు "క. ఒదుఁగుచు లక్షణమెఱుఁగక, కొదుకుచు బ్రాసంబువడియుఁ గూడక." కవిగజాంకుశము): వి. 5. రూ-కొదుగు. వెడ మోము: చూ, మాఱుమొగము.

కొదుపు, దే. స. క్రి. ఏదేని నోటవేసికొని క్రింగక ఊరక నములు: చూ, సాపడు.

కొదువ, దే. వి. రూ-కొదవ: చూ, వెలితి. 2.

కొద్ది, దే. వి. 1. రూ-కొఱది-కొల్ది-కొలత. రా. బాల, కాం. 20: చూ, పరిమితి; 2. అల్పము. ఆం. భా. తృ. 67: చూ, స్వల్పము.

కొద్దికాఁడు. దే. వి. 1. అల్పుఁడు: చూ, హీనుఁడు; 2. క్షుద్రుఁడు. ఆం, భా. తృ. 13: చూ, వ్యాధుఁడు. 2.

కొద్దికొద్ది. దే. అవ్య. అల్పార్థకము; ఆం. భా. తృ. 67: చూ, పాటపాట.

కొద్దిగావినుట, దే. వి: చూ, సవసవ.

కొన, వై. వి. 1. రూ-కోన. చివర: చూ. నుద. 3; 2. చెట్టు కొమ్మచివర; భార. శాం. 3, ఆ. 394: చూ, నుద. 3.

కొనకాడ, వా: చూ. కొనదిమ్మ.

కొనఁగొను, ద్వ. అ. క్రి. ప్రయత్నించు; భార. శాం. 3, ఆ 211-212 (కొన్నిట సరళాదిగా నున్నది) (రూ-కోలుకొను-కోల్కొను-గొనకొను).

కొనచెవి, ద్వ. వి: చూ, చెవికొణక.

కొనటి, వై. విణ. = కునష్ఠి. అంగహీనుఁడు. భార. ఆను 5, ఆ. 93: చూ, సూఁసూతుఁడు.

కొనరిక్క, వై. వి. రేవతి; అచ్చ. బాల, కాం. 132: చూ, రిక్క. 1-ఎఱ.

కొనలిచు, ద్వ. అ. క్రి. (కొనలు + ఇడు) ఎచ్చరిలు; భాగ. 9, స్క-ం. 577: చూ, వర్ధిల్లు.

కొనలుసాగుట, జా. వృద్ధిపొందుట. చిగుర్చుట, (అగ్రము లెదుగుటనుబట్టి వచ్చినది.) "వినెడు వేడుక మదిలోనఁ గొనలుసాఁగ." (రసికజనమనోరంజనము.)

కొనలొత్తు, ద్వ. అ. క్రి. (కొనలు + ఒత్తు) —పై.—; రా. బాల, కాం. 25. పొరట.

కొనసాగు, ద్వ. అ. క్రి. 1. —పై.—. ఉ. హరి. 4, ఆ. 178; 2. సమకూడు: చూ, సిద్ధించు.

కొనాకులుమేయుట జా. చిట్టచివరనుగల ఆకులు తినుట.

కొని. ద్వ. స. ఏ. (కొంతశబ్దమునకు అమహాదర్థక బహువచనాదేశము) కొంతసంఖ్యగలవి. నిర్వ. 7, ఆ. 63. (హల్లు పరమగుచో ఇకారలోపము; పాండు. 4, ఆ. 147.): చూ, రూ-కొన్ని.

కొనిపోవు, దే. స. క్రి. రూ-కొంపోవు: చూ, లాగించు.

కొనియాట, దే. వి. (కొనియాడుట) 1. నుతించుట; భార. ద్రో. 1, ఆ. 73: చూ, స్తోత్రము; 2. ఆదరించుట; చూ, సన్మానము; 3. కాపాడుట. భార. ఆర. 5, ఆ. 44: చూ, రక్షణము; 4. కొలుచుట. హరి. ఉ. 3, ఆ. 53: చూ, శుశ్రూష. 2.

కొనియాడు, దే. స క్రి. (కొని + ఆడు) 1. నుతించు. రూ-కొండాడు: చూ, స్తుతించు; 2. ఆదరించు. మార్క-. 7, ఆ. 19: చూ, సంభాళించు; 3. కాపాడు. భార. కర్ణ. 2, ఆ. 54: చూ, రక్షించు.

కొనివచ్చు, దే. స. క్రి, ఆనయించు: చూ, తెచ్చు.

కొను, దే. అ. క్రి. నాటు. మార్క-. 7, ఆ. 275: చూ, మొల వేయు; 2. అనువుపడు. భార. విరా. 4, ఆ. 197: చూ. సరిపడు. 2; స. క్రి. 3. అవహరించు. మార్క-. 2, ఆ. 119: చూ, క్రుచ్చిలించు; 4. వెలకుఁదీయు: చూ, విలుచు; 5. గ్రహించు. రా. యు, కాం. 863: చూ, పుచ్చుకొను; 6. తీసికొను. భార. మౌ. 1, ఆ. 115: చూ, తీసికొను. 7. పట్టుకొను. భార. ఆది. 8, ఆ. 148: చూ, మట్టుపడు; 8. పరిగ్రహించు. భార. శాం. 4, ఆ. 150: చూ, పుచ్చుకొను; 9. లక్ష్యపెట్టు. భార. ఉద్యో. 4, ఆ. 224: చూ, లెక్క-నేయు; 10. వ్రేయు. భార. భీష్మ. 3, ఆ. 319; య. 2, 4: చూ, వ్రేయు. 3; 11. ప్రహరణముచేయు. ఆం. భా. తృ. క్రి. 182: చూ. మొత్తు. 2. (5, 6, 7, 8, అర్థములు స్వల్పభేదముగలవియై యున్నవి.)

కొనుగోలు. దే. వి 1. క్రయము: చూ, పణము; 2. నట్టువుఁడు కొలిపించుట.

కొనుజు, దే. వి. రూ- కొణుజు. హరి. పూ. 4, ఆ: చూ. పిడుఁజు.

కొనుట, దే. వి. క్రయము: చూ, పణము.

కొనుబడి, దే. వి. —పై.—

కొనుమొసలు, దే. వి. కొనుటకిచ్చినధనము: చూ, విత్తము. 1.

కొన్నాళ్ళు, ద్వ. వి. బ. (కొన్ని + నాళ్ళు) కొన్నిదినములు.

కొన్ని, ద్వ. స. ఎ: చూ, రూ-కొని: (చూ, అన్ని).

కొపురు, వై. వి. 1. కొండకొమ్మ. (రూ-కొప్పరము-కొప్రము. కొమ్మ). అచ్చ. కిష్క-ం, కాం. 103: చూ, శిఖరము. 1; 2. ఉన్నతి. రూ-కొప్పరము. అచ్చ. ఆర, కాం. 23: చూ, సోగ. 2.

కొప్పరము, వై. వి. 1. కొండకొమ్మ. రూ-కొపురు: చూ, శిఖరము. 1; 2. ఉన్నతి. రూ-కొపురు: చూ, సోగ. 2; 3. మూఁపు. ఆం, భా. ద్వి. మ. 137: చూ, స్కంధము. 1; 4. ఎసకము. ఉ. హరి. 6, ఆ. 108: చూ, విజృంభణము; విణ 5. వికసించినది. "రోగముల్ కొప్పరమైనచో" దాశరథీ శతకము: చూ. విజృంభితము.

కొప్పరించు, వై. అ. క్రి. 1. అతిశయించు. పా. 2, ఆ. 53: చూ, ముమ్మరించు; 2. చెలరేఁగు. ఉ, హరి. 4, ఆ. 256: చూ, విజృంభించు.

కొప్పరింత, వై. వి. 1. అతిశయించుట: చూ, హెచ్చు. 2; 2. ఎసకము: చూ, విజృంభణము.

కొప్పు, దే. వి. 1. తలయందుదోఁపిన వెండ్రుకలముడి. వేమన. 1192: చూ. వేణి; 2. వింటికొన: చూ, వింటికొప్పు; 3. ఇంటి నడికొప్పు, మొగుసు: చూ, సదనము. 1; 4. ఉపమానములు: నెమలిపింఛము, వింజామర.

కొప్పువల, ద్వ. వి. జిడబిల్ల ఆం, భా. ద్వి. మ. 147: చూ, భూషణము 2.

కొప్పె, వా. వి. మందుడుంగ: చూ, ఉలట.

కొప్పెర, వై. వి. 1. చిప్పలీసిన. బెంకాయ: చూ. కొబ్బరికాయ; 2. నారికేళపేశము: చూ, పేనెము; 3. = కర్పర. వెడల్పాముఖముగల పెద్దపాత్రము. జై. 4, ఆ. 110. చూ, ప్రాతము. 6.

కొప్రము, వై. వి: చూ. రూ-కొప్పరము. కొండకొమ్మ.—నీలా. 1, ఆ. 28.)

కొబ్బరి, దే. వి: చూ, రూ-కొప్పెర. 1-2.(రూ-కొబ్బెర).

కొబ్బరికల్లు, ద్వ. వి. నారికేళాసవము: చూ, సుర. 2.—గి.

కొబ్బరికాయ, దే. వి. బెంకాయ: చూ, స్కంధఫలము. 1. ఉ. (ఆవిదీర్ణకఠినఫలము) (దీని నీరు భోజనానంతరము గ్రాగినచో అజీర్తివ్యాధి నివారించును.) (రూ-కొబ్బెరకాయ.)

కొబ్బరితాల్తు, దే వి. కంబతాల్తు: తాల్తు: (చూ, సూత్రము. 1-ఎళ.)

కొబ్బరినూనె, ద్వ. వి. కొబ్బరిముక్కల చమురు: చూ, తైలము.

కొబ్బరిపండు, ద్వ. వి: చూ, కొబ్బరికాయ. నీలా. 1, ఆ. 7.

కొబ్బరిబొండము, దే. వి.—పై.—

కొబ్బరియుండ, దే. వి. మోండము. భక్ష్యవిశేషము: చూ, భక్ష్యము.

కొబ్బెర, దే. వి. రూ-కొబ్బరి.

కొబ్బెరకాయ, దే. వి. చూ, రూ-కొబ్బరికాయ.
కొమ, దే. వి. 1. మంత్ర. రూ-కొమ్మ : చూ, శాఖ: 2, ఆడుది. రూ-కొమ్మ: చూ, స్త్రీ. 1. (రూ-కొమ్మ-కోమ-కోమలి.)
కొమరసామి, వై. వి. = కుమారస్వామి. భీ. 2, ఆ. 28: చూ, స్కందుడు.
కొమరాలు, ద్వ. వి. (కొమరు + ఆలు) 1. యౌవనవతి: చూ, స్త్రీ; 1-తఱ; 2. సౌందర్యవతి: చూ, స్త్రీ (రూ-కొమరితె-కొమరె-కొమిరె.)
కొమరిత, వై. వి. = కుమారి. కూతురు: చూ, పుత్రిక. 1. (రూ - కొమారిత - కొమరె - కొమారి-కొమారితె-కొమార్త-కొమార్తె.)
కొమరితె, వై. వి. = —వై.—
కొమరు, వై. వి. 1. వృత్తియందు కొమిరెశబ్దమునకగు ఆదేశము. "కొమరాలు." మొ: 2. మేలుదూలమునమీది గుజ్జు. (బ. కొమరుఱు): చూ, గుజ్జు. 5; 3. = కూబర. మనోజ్ఞత. భార. విరా. 1, ఆ. 228: చూ, హృద్యము; వివ. 4. మనోజ్ఞము: చూ, హృద్యము; 5. అందము: చూ, సౌందర్యము.
కొమఱడు, వై. వి = కుమార. 1. రూ-కొమారుడు. కొడుకు: చూ, పుత్రుడు. 1; 2. కుమారస్వామి: చూ, స్కందుడు; 3. పిన్నవయసువాడు: చూ, శిశువు 1-ళ.
కొమఱతనము, వై. వి. (కొమరు + తనము) యౌవనము, కళా 4, ఆ. 49: చూ, వయస్సు. 1.
కొమఱపాయము, వై. వి. (కొమరు + పాయము) —వై.— కళా. 4, ఆ. 156.
కొమరుడాలు, ద్వ. వి. కోడి: చూ, పుంజు.
కొమరుసామి, వై. వి. = కుమారస్వామి: చూ, స్కందుడు. (రూ-కొమరసామి.)
కొమరె, వై. వి. = కుమారి. 1. అప్పుడేయౌవనము పుట్టుచున్న ఆడుది. రూ-కొమిరె: చూ, స్త్రీ: 1 -ళం; 2. కూతురు: చూ, సూన. 1.
కొమరేఱు, ద్వ. వి. (కొమర + ఏఱు) స్వామిపుష్కరిణి: చూ, నది.
కొమారి, వై. వి. = కుమారి. కూతురు: (చూ, రూ-కొమరిత): చూ, పుత్రిక. 1.
కొమారిత, వై. వి. = —వై.—
కొమారితె, వై. వి. = —వై.—
కొమారుడు, వై. వి. = కుమార. 1. రూ-కొమరుడు: చూ, సూనుడు. 1; (బ. కొమారులు-కొమార్లు): 2: చూ, కొమారుడు. 3.
కొమార్త, వై. వి: = చూ, రూ-కొమారిత. య. 4, ఆ. 57.
కొమార్తె, వై. వి. = —వై.—
కొమార్తెలు, అం: చూ, గయాపిండదానాస్పులు
కొమార, వై. వి. = కుమార. పిన్నవయసువాడు: చూ, శిశువు. 1-ళ. (రూ-కొమరుడు-కొమారుడు.)
కొమిరె, వై. వి. = కుమారి: చూ, రూ-కొమరె. (యౌవనవతి — ఉ. రా. 4, ఆ. 210.)
కొమ్మ, దే. వి: చూ, రూ-కొమ. 1-2; 3. కవిశీర్షకము. భో. 2, ఆ. 46: చూ, కోటకొమ్మ.
కొమ్మచెంకిమెకము, ద్వ. వి. కోతి: చూ, వానరము.
కొమ్మతామరపుగుల్ల, దే. వి. ఎడకర్రియ: చూ, శంభళి.
కొమ్మత్రిమ్మరి, దే. వి. కోతి అచ్చ. యు. కాం. 123. వేమన. 1193: చూ, వానరము.
కొమ్మదాటుమెకము, ద్వ. వి.—వై —వేంక, ఆం 93.
కొమ్మనటి, దే. వి. (కొమ్మ + నటి) కొమ్మరటి*: చూ, రంభ. 2.
కొమ్మనగొబ్బెపిండి, ద్వ. వి. నిత్యపుష్పి*: చూ, పూతిక.
కొమ్మనగొలిమిడి, దే. వి: చూ, మూలఫల*.
కొమ్మనగోర, దే. వి ఒకరకము చెట్టు: చూ, వృక్షము.
కొమ్మమెకము, ద్వ. వి. కోతి. య. 3, ఆ. 28: చూ, వానరము.
కొమ్మరటి, దే. వి. (కొమ్మ + నరటి): చూ, కొమ్మనటి*.
కొమ్మి, దే. వి. రూ-క్రొమ్మి. ఎఱ్ఱగోరంట*: చూ, సహ. 2-ం.
కొమ్ము, దే. వి. 1. ఉకారముయొక్క రూపాంతరనామము; 2. ఎద్దులోనగువాని కొమ్ము: చూ, శృంగము. 1; 3. ఉత్సాహము. భాగ. 10, స్కం. పూ. 1144: చూ, యత్నము; 4. కొపురు, సిగము. అచ్చ. యు, కాం. 241: చూ, శిఖరము. 1; 5 కొమ్మ. హాస. 2, ఆ. 16: చూ, శాఖ; 6. అగ్రము. కొన. భో. 5, ఆ. 27: చూ, సుడ. 3; 7. పల్లకిబొంగు: చూ, బొంగు; 8. జలము. భాగ. 10, స్కం. ఉ. 187: చూ, శక్తి. 1; 9. బూరకొమ్ము. కాళ. 3,ఆ. 36: చూ, వీణ. 1-తఱ. 10. మావిగవాడు కొమ్మించు పాత్రము: చూ, పాత్రము. 6; 11. పసుపులోనగువాని యెండిన నిడుపాటిగడ్డ: చూ, వేరు. 1; 12. చిమ్మనగ్రోవి: చూ, శృంగము. 3; 13. ఏనుగదంతము. భార. భీష్మ. 2,ఆ. 211: చూ, పల్లు 1: చూ, హస్తి. 1-(ఇర); 14. పంది కోఱ. పా. 1, ఆ.49: చూ, పల్లు. 1; 15. గవుండ్లవాడు బంధము తగిలించెడు కత్తిపిడిలోవి వంకరకొయ్య.
కొమ్మకాకర, ద్వ. వి. ఒకరకముకాకర*: చూ, సుషవి. 1-3.
కొమ్ముకాడు, దే. వి. 1. పంది: చూ, సూకరము. 2. అగసాలె, పసు. 1, ఆ. 61: చూ, స్వర్ణకారుడు; 3. కొమ్మాడెడు మాదిగవాడు. ఆం. భా. ద్వి. శూ. 289: చూ, బోయనేడు.
కొమ్ముకాటు, దే. వి. పంది. సాంబ. తిర్య. 5: చూ, సూకరము.
కొమ్ముచేప, దే. వి. ఒకానొక ఆడుచేప, శృంగి: చూ, మత్స్యము. 1.
కొమ్ముచేనుగు, దే. వి. (కొమ్మ + ఏనుగు) మగయేనుగు. విక్ర. 5, ఆ. 187: చూ. హస్తి. 1-(ఉఉ.)
కొమ్ముపనస, దే. వి. కాష్ఠ*: చూ, పనస 2.
కొమ్ముపెసర, దే. వి ఒకరకము పెసర*: చూ, పెసర: (చూ, ధాన్యము.)
కొమ్ముపెసలు, దే. వి బ. —వై.—
కొమ్మపొట్ల, దే. వి. కన్యాకుబ్జము*: చూ, పొట్ల.
కొమ్ముబూర, దే. వి. బూరగొమ్ము: చూ, వీణ 1-తఱ.
కొమ్ముమాచకమ్మ, దే. వి. తొమ్ములుగలమాచకమ్మ: చూ, స్త్రీ. 1-ంర-(ం).

కొమ్మువాఁడు, దే వి కొమ్మోఁడెడు మాదిగవాఁడు: చూ, బోయనేఁడు.

కొమ్మునుద్దులాడుట, జా. సంకేతవృత్తాంతములు పల్కుట

కొయికొయ్యలబ్రాహ్మణులు, అం. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకతెగ: చూ, బ్రాహ్మణులు.

కొయినా, వా. వి: చూ, రూ-క్వైనా.

కొయినాలబ్రాహ్మణులు. అం: చూ, కొయికొయ్యలబ్రాహ్మణులు.

కొయినాలబ్రాహ్మణులు, పా.—పై.—

కొయుగూర, ద్వ. వి. (కోయు + కూర) కోయదగిన నల్లతోఁట కూర*: చూ, మానిషము. (రూ-కొయ్యగూ-కొయ్యుగూర.)

కొయ్య, దే. ఏ. 1. = కఱ్ఱ. కొయ్య: చూ, వంటచెఱకు (చూ, వేత్రము. 1.); 2. మ్రోఁకు, మ్రాను, చెట్టు: చూ, వృక్షము; 3: చూ, ఓడిత.

కొయ్యగరిఁకె, వా. వి. అగపు: చూ, డోకి.

కొయ్యగాలు, దే. వి. (కోయు + కాలు) కోఁతకోసినమోఁకు; చూ, మ్రోడు.

కొయ్యగూటము, దే. వి. దున్నిన మంటిగడ్డలు చితకఁగొట్టునది: చూ, రూ-కొయ్యగూటాము; (సం. పు.):—కోటిళము-రూ-కోటీళము.

కొయ్యగూటాము, —పై.—

కొయ్యగూర, ద్వ. వి: చూ, రూ-కొయుగూర*.

కొయ్యతెడ్డు, ద్వ. వి. 1. ఓడతెడ్డు: చూ, పీలి. 2; 2. కఱ్ఱిగరిఁకె: చూ, దర్వి. 1. (కొయ్యగరికె అనియు వాడుక.)

కొయ్యతోఁటకూర, ద్వ. వి: చూ, కొయుగూర*.

కొయ్యద్రిప్పు, దే. వి. అడిబండ: చూ, వ్యాధుఁడు. 2.

కొయ్యుగూర, ద్వ. వి: చూ, రూ-కొయుగూర*.

కొరక, దే. వి. బీటినేల: చూ, భూమి. 1-ఐం. (చూ, వివీతము) (రూ-కొరను-కొఱుకు-కొఱను-కిర.)

కొరడా, వా. వి. కళ, చబుకు: చూ, మునికోల. 2.

కొరడు, దే. వి. 1. వంకరగాక సరిగానుండెడి యింద్రధనుస్సు. రూ-కొఱుడు: చూ, బాణము. 1-ంఒ; వై. వి. 2. = కొట. గుడ్లగూబ: చూ, సకినంపుఁబులుఁగు; 3. ఒకరకముచేఁప: చూ, మత్స్యము. 1.

కొరద, దే. వి. ఒకరకముచేఁప. హంస. 4, ఆ. 187: చూ, మత్స్యము. 1.

కొరన, వా. వి: చూ, కొరక.

కొరనాసిగండు, ద్వ. వి: చూ, దుమ్మలగొండి.

కొరను, దే. వి: చూ, కొరక.

కొరపంజి, దే. వి. 1. ఎఱుకువాఁడు: చూ, వ్యాధుఁడు. 1; 2. ఎఱుకుది. సోదెకత్తె: చూ, స్త్రీ. 1-ంఒ.

కొరవి, వై. వి. 1. కదంబము*: చూ, సీపము. 1; 2. = కురవకః ఎఱ్ఱగోరంట*. పా. 4, ఆ. 10: చూ, సహ. 1-వి.

కొరసాఁగండు, ద్వ వి: చూ, కొరనాసిగండు.

కొరి, దే. వి. తెప్ప నడిమి వెండ్రుక: చూ, వెఁడ్రుక. 1.

కొర్నవగంటు, ద్వ. వి: చూ, కొరనాసిగండు.

కొఱ, దే. వి. 1. రూ-కొఱ్ఱ. పాఠీనము: చూ, మత్స్యము 1; 2. రూ-కొఱ్ఱ. ప్రియంగువు: చూ, ధాన్యము. (బ-కొఱలు-కొఱ్ఱలు; 3. కొఱత. ఉ. హరి. 4, ఆ. 272: చూ, వెలితి.2; 4. చిత్తరువులు వ్రాయుటలోనగు శిల్పులపని: చూ, శిల్పము; 5. కార్యము, అక్కఱ: చూ, ప్రయోజనము. 1; వీణ. 6. ప్రయోజకము. హరి ఉ. 6, ఆ. 144: చూ, ప్రయోజనము. 1.

కొఱకు, దే. వి. 1. కొఱను. పసులుమేయుకంచె: చూ, భూమి. 1-ఐం; 2. పక్షులెర యేఱితినుచోటు, కొఱను: చూ, భూమి. 1-ళళ.

కొఱత, దే వి. న్యూనము: చూ, వెలితి. 2.

కొఱతనుఱుకు, దే.విణ. (కొఱత + ఱుకు) 1. అకార్యము చేయువాఁడు. భార. ఉద్యో. 1, ఆ. 343: చూ, వ్యాధుఁడు.2; స. క్రి. 2. అకార్యముచేయు. భార. స్త్రీ. 1, ఆ. 17; హరి. పూ. 7, ఆ. 29.

కొఱతపాటు, దే. వి. తక్కువపాటు: చూ, లోపము. 2.

కొఱకచ్చు, దే. వి. కొఱవి. రామా. 2, ఆ. 94: చూ, వహ్ని. 1-ఒఒ. (1-వళ) (కొఱకంచు అనియు వాడుక.)

కొఱకరానికొయ్య, జా. మూర్ఖుఁడు, చెప్పినమాట వినినివాఁడు.

కొఱకు, దే. అప. చతుర్థీవిభక్తియందు వచ్చెడు ఒకానొక ప్రత్యయము. కళా. 2, ఆ. 6: చూ, కై. 1.

కొఱకొఱ, దే. వి. కోపవికారము. అచ్చ. బాల, కాం 82.

కొఱకొఱలాడు, దే. అ. క్రి. (కొఱకొఱలు + ఆడు) కోపగించు: చూ, రోషించు.

కొఱగానివాఁడు, దే. వి. అప్రయోజకుఁడు. ఆం, భా. తృ. 27: చూ, వ్రాజె.

కొఱగామి, దే. వి. (కొఱ + కామి) 1. అకార్యము. ఉ, హరి. 5, ఆ. 148: చూ, వ్యళీకము. 2; 2. దుర్లక్షణము. స్వా 4, ఆ. 62: చూ, లక్షణము. 1-వఒ; 3. దోషము భార. ఉద్యో. 2, ఆ. 22: చూ, పాపము. 1.

కొఱఁడు, దే. వి. 1. ఒకరకము ఆయుధము. కళా. 9, ఆ. 98: చూ, రూ-కొరకు. 1; 2. మ్రోఁకు మ్రోకు: చూ, వృక్షము.

కొఱపుకోల, దే వి: చూ, కొరఁబు. 1.

కొఱపుపాఱు, దే అ. క్రి: చూ, తిమురుపట్టు.

కొఱను, దే. వి: చూ, కొఱకు. 1, 2.

కొఱనోము, దే. వి. తక్కువనోము.

కొఱపము, వై వి. = కురప-ఝర్ఝర. 1. గుఱ్ఱమును బోమెడు గొఱపము. ఇట్లు పరుషావిగాఁ గొన్ని దేశములయందు వ్యవహారము (కొఱపము అనికొందఱు): చూ, బాణము. 1-వఔ; 2. అర్ధచంద్రబాణము: చూ, బాణము 1-ళ.

కొఱప్రాణము, మి. వి. కుట్టుసుఱు. ఆము. 3, ఆ. 23: చూ, ప్రాణము. 6.

కొఱముట్టు, దే. వి. ఉపకరణము: చూ, పనిముట్టు.

కొఱఱు, దే అ. క్రి. 1. ఒప్పు. ఆం. భా. తృ. 88: చూ, నమ్మించు; 2. ఉంకు, భార. స్త్రీ. 2, ఆ. 87: చూ, వసించు; 3. ప్రకాశించు. య. 3, ఆ. 161: చూ, వెలువఁడు; స.క్రి. 4. పొందు. భార. ఆను. 5,ఆ. 553: చూ, ప్రాపించు.

కొఱవ, దే. వి. ఒకానొక తక్కువజాతి: చూ, వర్ణము. 7.

కొఱవత, దే. వి. కొఱవది.

కొఱవవాఁడు, దే. వి. ఒకానొక తక్కువజాతివాఁడు.

కొఅపి, దే. వి. చూ, కొఅికచ్చు. భార ఆర. 6, ఆ. 226.
కొఅవిచీమ, దే. వి. పెద్ద యెఱ్ఱచీమ: చూ, పిపీలిక.
కొఅవిచేఁదలగోఁకికొనుట, లో. ఉదా:—"జలధిఁబడ గడపె మును నను, వలదు నరభ్రాంతి నీకు వైరంబేలా, బలవంతుఁడితోఁ కొఅవిం దలగోఁకి కొనంగఁదగునె దనుజాధీశా." (రామా భ్యుదయము.
కొఅవితాల్పు, దే. వి. పిశాచము. సాంబ. దేవ. 19: చూ. భూతము.
కొఅవిదయ్యము, దే. వి. ఒకానొక దయ్యము. నై. 2, ఆ. 122. చూ, భూతము.
కొఅవోవు, దే. అ. క్రి. (కొఅ + పోవు) మూర్ఛిల్లు. భార. అశ్వ. 2, ఆ. 22: చూ, సొమ్మసిల్లు.
కొఅసంది, ద్వ. వి. ఆయము, జీవస్థానము. నిర్వ. 10, ఆ. 29: చూ, మర్మము. 1.
కొఅు, దే. వి. మెకు. రూ-కొట్టు: చూ, శూలము.
కొఅుకు, దే. వి. ఒకరకము మేహరోగము: చూ, సవాయి. 1.
కొఅుకుపుండు, దే. వి. —పై.—
కొఅుకుట, వా. వి. పంటితోనొక్కుట.
కొట్టు, దే. వి: చూ. రూ-కొఅు.
కొట్టుమీను, ద్వ. వి. —పై.— (వేయికోఅులచేఁప అనివాడుక).
కొట్టు, దే. విఃచూ, రూ-కొఅు.
కొల. దే. వి. 1. కసటు: చూ, పాపము. 1; 2 హింస: చూ, వధము.
కొఱకు, వై. వి. = కూల. రూ-కొలను: చూ, సరస్సు. 1-గ.
కొఱకువు, వై. వి. = —పై.—
కొలఁది, దే. వి. 1. రూ-కొల్ది. పరిమాణము: చూ, పరిమితి; విణ. 2. రూ-కొల్ది. సాధ్యము. హరి. పూ. 5, ఆ. 34: చూ, శక్యము.
కొలగాల, వై. వి. = కలకలము. నై. 3, ఆ. 13: చూ, స్వరము. 2-ళ-(౨౩).
కొలగాఁడు, దే. వి. (కొలత + కాఁడు) ధాన్యముకొలుచువాఁడు.
కొలగారము, దే. వి. కొలగానికి ధాన్యదులు తూచినందుకు ఇచ్చెడుకూలి.
కొలత, దే. వి. 1. కొలఁది: చూ, పరిమితి: (చూ, కాలపరిమాణము); 2. (ధాన్యాదులను) కుంచము మున్నగువానితో కొలుచుట; రూ-కొలారకము-కొలువడి; 3. (సర్వేకుసంబంధించిన) భూములను గొలుసుతో కొలుచుట; 4. వస్త్రాదులను కొలతబద్దతో కొలుచుట.
కొలను, వై. వి. = కూల. రూ-కొలఁకు-కొల్ను; చూ, సరస్సు. 1-గ.
కొలము, వై. వి. = కులము. 1. వంశము: చూ, వంగడము; 2. సజాతీయప్రాణిసమూహము. య. 4, ఆ. 15: చూ, వంగడము.
కొలారకము, దే. వి. ధాన్యాదుల కొలత. వేం. ఆం. మాన. 70: చూ, కొలత. 2.
కొలాసము, దే. వి. నడుమబయలును నాలుగు ప్రక్కలఁ గట్టడమును గల యిల్లు. రూ-కొల్లారము: చూ, సదనము. i. (రూ-కొలారు-కొల్లారము-కొల్లారు-చుట్టుకొల్లారము)
కొలారు, దే. వి. —పై.—
కొలారుబండి, దే. వి. గాడీ రూ-కొల్లారుబండి-కొల్లాబండి: చూ, శకటము. 1.
కొలి, దే. వి. బిల్లంగోడాడునప్పుడు బిల్లఁబెట్టి కొట్టుటకుఁ ద్రవ్వినవల్లము. ఉ, హరి. 5, ఆ. 306: చూ. రంధ్రము. 1-ల.
కొలికి, దే. వి ముక్కునంటినకంటిమూల; 2. హారములోనగువాని తగిల్చెడు వంకరకమ్మి; 3. పరిపాకము. వీర. 3, ఆ. 56; హాటక్ష. 2, భా. 170: చూ, పరుపు; 4. కంతము: చూ, మెడ.
కొలికిపూస, దే. వి. కొలికికిఁదగిలించెడు పూస: చూ, రత్నములు. 1-ఁ-(ల.)
కొలికిముక్కి, దే. వి: చూ, పదలుముడి.
కొలిపించు, దే. అ. క్రి. 1. నట్టువుఁడు కొనుగోలుచేయు; ప్రే. 2. ధాన్యాదికము కొలువఁజేయు.
కొలిమి, దే. వి. కమ్మరి విప్పుంచెడు పల్లము. మార్క. 3, ఆ. 315: చూ. రంధ్రము. 1-ఁఁ.
కొలిమిడి, దే. వి. రూ-గొలిమిడి*: చూ, మొగబీర.
కొలిమితిత్తి, ద్వ. వి. (కమ్మరవాని) కొలిమియూఁదెడు తిత్తి. చూ. భస్త్ర.
కొలుచు, దే. వి. 1. దవసము. భార. సౌ. 1, ఆ. 31: చూ, ధాన్యము; 2. వరిధాన్యము. మార్క. 2, ఆ. 114: చూ, ధాన్యము; స. క్రి. 3. ఉపాసించు, భార. సభా. 1, ఆ. 139: చూ, సేవించు; 4. ధాన్యాదికముకొలతచేయు. భార. సౌ. 1, ఆ. 31.
కొలుపు, దే. వి. 1. గ్రామశక్తికిచేసెడు ఉత్సవము: చూ, పంఱుగ. 2; ఆ. క్రి. 2. నట్టువుఁడు కొలిపించు; 3. అంగీకరించు. భార. భీష్మ. 3. ఆ. 253: చూ, సమ్మతించు; 4. యుక్తమగు. భార. ఆను. 1, ఆ. 11; పద. నా. 1, ఆ. 506; భో. 4, ఆ. 36: చూ, సరిపడు. 2; 5. చెల్లు. హరిశ్చ. 1, భా. 2188: చూ, సను. 5; అం. ప్రే. 6. పురికొలుపు. భార. భీష్మ. 3, ఆ. 151: చూ, ప్రేరేపించు; 7. కలిగించు. జై. 3, ఆ. 70: చూ, పుట్టించు; 8. కనుఁగీటు, సైగచేయు. నీలా. 1, ఆ. 84: చూ, గీటు. 2; 9. అనుపయుక్తమైన కొనుఁతువునకు ప్రేరణమునందు వచ్చెడి రూపము. "అడలుకొలుపు-పురికొలుపు" మొ.
కొలువడి, దే. వి. (కొలుచు + వడి): చూ, కొలత. 2.
కొలువాసములు, దే. వి. బ. చొక్కా: చూ, మత్స్యము. 1-ఁఁ.
కొలువు, దే. వి. రూ-కొల్వు. 1. ఓలగము. భార. విరా. 1, ఆ. 246: చూ, సభ. 2; 2. గ్రామశక్తికిచేసెడు ఉత్సవము. ఆం, భా. ప్ర. నా. 43: చూ, పండుగ. 2; 3. ఊడిగము: చూ, శుశ్రూష. 2; 4. ఉద్యోగము: చూ, హోదా.
కొలువుకాఁడు, దే. విఃచూ, సేవకుఁడు (రూ-కొలువుడుకాఁడు-కొల్వుడుకాఁడు).
కొలువుకూటము, దే. వి. ఆస్థానమండపము: చూ, సభ. 2.
కొలువుగొను, దే. స. క్రి. (కొలువు + కొను) సేవకునిగా పరిగ్రహించు, భార. విరా. 1, ఆ. 224.

కొలువుడుకాఁడు, దే. వి: చూ, రూ-కొలువుకాఁడు.

కొలె, దే. ద్ర. మొదలుకొనియమునర్థమును దెలుపునది వసు. 4, ఆ. 76: చూ, రూ-కోలె.

కొల్చి, చూ, రూ-కొలఁది. నీలా. 3, ఆ. 13.

కొల్ప్న, దే. వి: చూ, రూ-కొలను. పంచ. నా. 3, ఆ 112.

కొల్వడుచేయి, దే. వి. ఒకరకమునతి. చూ, నమస్కారము.

కొల్ల, దే. వి. దోఁపుడు: చూ, తలపాటు. 2.

కొల్లకత్తె. ద్వ. విణ. కొల్లపెట్టునది. (ఆఁడుది), దొడ్డకత్తె: చూ. స్త్రీ. 1-3ఉ.

కొల్లకాఁడు, దే. విణ. కొల్లపెట్టువాఁడు. దొంగ: చూ, ముచ్చు 1.

కొల్లకొట్టు, దే. స. క్రి. 1. కొల్లపెట్టు, అపహరించు. (రూ-కొల్లగొను-కొల్లపెట్టు-కొల్లలాడు-కొల్లాడు): చూ, ముచ్చిలించు; 2. (అధికలాభమును) గడించు: చూ, సంపాదించు.

కొల్లగొను, —పై —

కొల్లపెట్టు, దే. స. క్రి. కొల్లకొట్టు: చూ, ముచ్చిలించు.

కొల్లలాడు, (కొల్లలు + ఆడు) —పై.—

కొల్లవోవు, దే. అ. క్రి. (కొల్ల + పోవు), చూఅపోవు: చూ, పెటివోవు.

కొల్లాడు, దే. స. క్రి. (కొల్ల + ఆడు): చూ, కొల్లపెట్టు. కాశీ. 2, ఆ. 37.

కొల్లాండి, దే. వి: చూ, రూ-కొలాడుబండి.

కొల్లాయసంచె, దే. వి. చిన్నఅంగవస్త్రము, గావంచ, కొల్లాయ గుడ్డ (అని కొందఱు): చూ, వస్త్రము. 1-ంం-(ం)

కొల్లారము, దే. వి: చూ, రూ-కొలారము.

కొల్లారు, దే. వి. —పై.—

కొల్లారుబండి, దే. వి: చూ, రూ-కొలారుబండి.

కొల్లి, దే. వి. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

కొల్వ, దే. వి: చూ, రూ-కొలువు.

కొల్వడుకాఁడు, దే. వి: చూ, రూ-కొలువుకాఁడు. ఆం, భా. ద్వి. 184.

కొవ్వొత్తి, వా. వి: చూ, రూ-క్రొవ్వొత్తి.

కొస, దే. వి. 1. కొన. కవిక. 4, ఆ. 166: చూ, నుద. 8: 2. ఉపయుక్తముకాని తృణాదుల యగ్రాంశము; 3. పట్టికాగ్రము. ఆం, పదా 4-40: చూ, రూ-కుసి. 1; 4. కొరడాకఱ్ఱ కొననుకట్టెది సన్ననితోలు.

కొసరు, దే. వి. 1. కోరిక, ఉ, హరి. 5, ఆ. 120: చూ, వాంఛ: 2. ఏదేనొకవస్తువును దీసికొన్నదానికిచ్చెడు పెచ్చు: చూ, పెచ్చు. 4; 3. పొగడిక. శశాం. 3, ఆ. 97: చూ, స్తోత్రము; 4. జంకు. భార. విరా. 2, ఆ. 128: చూ, సంకోచము. 3; 5. అతిశయము: చూ, హెచ్చు. 2; అ. క్రి. 6. చెలరేఁగు. కాశీ. 5, ఆ. 167: చూ, విజృంభించు; 7. జంకు. పర. 5, ఆ. 250: చూ, సంకోచించు; 8. ప్రార్థించు. ఉ. హరి. 3, ఆ. 120: చూ, వేఁడికొను.

కొన్నె, దే వి. = కుళ. చర్మ. దబ్బ: చూ, తృణము. 1.

కొహలి, అం: చూ, భాషాంగములు. (చూ, భాష. 1)

కో

కో, దే. వి. 1. ఆబపునంచగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; వా. వి. 2. రహస్యముగ పిలుచుటయందును, బహిరంగముగ గట్టిగా పిలుచుటయందును స్వరభేదమునుబట్టి సూచించు ఒకానొక యక్కరము.

కోంకణకము, సం. వి. అ. పుం: చూ, రూ-కోంకణము. 2.

కోంకణము, సం. వి. అ. న. 1. కోంకణమను నాయుధము: చూ, బాణము. 1-ంఒ; పుం. 2. ఏఁబదియాఱు దేశములలోనొకటి, రూ-కోంకాణము-కొంకణము: చూ, దేశము; 3. కోంకణమను పక్షి: చూ, పక్షి; 4. కోంకణమనుచేప: చూ, మత్స్యము. 1.

కోంకణాసుతుఁడు, సం. వి. అ. పుం. జమదగ్నికొడుకు: చూ, పరశురాముఁడు.

కోఁగట, దే. వి. క్షౌరము: చూ, ముండనము. (రూ-గొఱుగుట, గోఁగుట), (కోఁతయను పని కోఁగట అయినది).

కోఁగు, దే. వి. 1. వాప్యాంకురాళి. ఆం, పదా. 6-52: చూ, నాఱు. 1; స. క్రి 2. క్షౌరముచేయు: చూ, గొఱుగు.

కోఁగుట, దే. వి. క్షౌరము. ఆం, భా. ద్వి. బ్ర. 177: చూ, ముండనము.

కోఁచ, దే. వి. పిటికి: చూ, వెఱసరి.

కోఁచవాఱు, దే. అ. క్రి. (కోఁచ + పాఱు) బెదరు. ప్రభా. 2, ఆ. 58: చూ, భయపడు.

కోఁడు, దే. స. క్రి. బిమ్మ్యముఁజోనగువానిని చేటలోఁబోసి ప్రక్కవాటుగా నిటునటు త్రిప్పు: చూ, మల్చు.

కోఁత, దే. వి. కోయుట: చూ, లవనము.

కోఁతపట్టు, దే. అ. క్రి. కోఁత కోయనారంభించు.

కోఁతపడు, ద్వ. అ. క్రి. ఖండితమగు: చూ, ప్రక్కవాఱు

కోఁతి, దే. వి. మల్లు. రూ-క్రోఁతి: చూ, వానరము.

కోఁతికొమ్మచ్చి, దే. వి. బాలక్రీడా విశేషము: చూ, బాలక్రీడ.

కోఁతిగూడు, దే. వి: చూ, కోతిబెంకి.

కోఁతిబెంకి, —పై.—

కోఁతికోఱ, దే. వి. కపిదంతము: చూ, శు. 5.

కోఁతిపిఱ్ఱమామిడి, దే. వి. ఒకరకము మామిడి*: చూ. మాపిడి.

కోఁతిపుల్లలు, దే. వి. బ. మగ్గపుపలకదారములను మీఁదికిదగిల్చెడు పుల్లలు.

కోఁతిమామిడి, దే. వి. రసాలము*: చూ, మామిడి. (అందాళము అని శబ్దరత్నాకరము .

కోదాఁడు, వే. వి. = కుంతాల. తాళవ్యక్షిశేషము* హంస. 4, ఆ. 11. "ఏఁదాఁడు అనినికోదాఁడు అనును.": చూ, శ్రీతాళము.

కోక, దే. వి. 1. వలువ. పర. 1, ఆ. 36: చూ, వస్త్రము. 1 2. చీర: చూ, వస్త్రము. 1-ం.

కోకడము, సం. వి. అ. పుం. బిలేశయ—: చూ, తేలుమేపరి.

కోకదేశము, సం. వి. అ. పుం. కపోతము: చూ, పావురము

కోకనదచ్ఛవి, సం. వి. ఇ. పుం. 1. ఎఱుపు: చూ, వర్ణము. 6-ళ; విణ. 2. ఎఱ్ఱనిది: చూ, వర్ణము. 6-ళ-(ం).

కోకనదము, సం. వి. అ. న. 1. చెంగలువ: చూ, సహస్ర పత్రము. 1-౧౨-(౧): 1; 2. చెందమ్మి: చూ, సహస్ర పత్రము. 1-౩.

కోకనదుఁడు, సం. వి. అ. పుం. చుక్క-ంటి: చూ, శివుఁడు.

కోకబంధువు, సం. వి. ఉ. పుం. ఇనుఁడు: చూ, సూర్యుఁడు.

కోకము, సం. వి. అ. పుం. 1. జక్క-వ: చూ, చక్రవాకము; 2. తోఁడేలు: చూ, వృకము; 3. గొళ్ళి: చూ, బల్లి; 4 కప్ప: చూ, మండూకము. 1; 5. ఈఁదు*: చూ, హింతాలము; 6. కొండగోఁగు*: చూ, మృదుద్రుమము; 7. బట్ట: చూ, వస్త్రము. 1-౧.

కోకిస్క-రము, సం. వి. అ. పుం: చూ, ముసిఁడి*.

కోకాగ్రము, సం. వి. అ. పుం. ఏఱువంగ*: చూ, వంగ.

కోకాహము, సం. వి. అ. పుం. కప్ప: చూ, హరి. 12.

కోకిల, అం. కామశాస్త్రమునందలి పలుకులు (లేక) కూజిత ములు అయిదింటిలో నొకటి: చూ, కూజితములు. (రూ - కోకిలము.)

కోకిలనయనము, సం. వి. అ. పుం: చూ, కోకిలాక్షకము*.

కోకిలప్రియము, అం: చూ, జన్యతాళములు: (చూ, తాళము. 2.)

కోకిలము, సం. వి. అ. పుం. 1. = కోయిల: చూ, పికము; 2. ఇంగాలము; చూ, నిప్పు: 3. చిలుక: చూ, శుకము; న. 4. రేఁగుపండు: చూ, రేఁగు; వా. వి. 5. గానముయొక్క మాధుర్యము మెచ్చుకొనుటయం దుపయోగించునది; కోకిల స్వరము: చూ, స్వరము. 2-౪౬-(౧౩౦). (ఇట్లు కోకిల ధ్వని): అం. 6: చూ, రూ-కోకిల.

కోకిలాక్షకము, పం. వి. అ. పుం. ములుగొలిమిడి*: చూ, మొగటీర.

కోకిలాక్షము, సం. వి. అ. పుం. —పై.—

కోకిలానందము, సం. వి. అ. పుం. రాజామ్రము*: చూ, మామిడి.

కోకిలావాసము. సం. వి. అ. పుం. —పై.—

కోకిలుఁడు, సం. వి. అ. పుం. ముక్క-ంటి: చూ, శివుఁడు.

కోకిలేక్షువు, సం. వి. ఉ. పుం. కృష్ణేక్షువు*: చూ, సుకుమారము. 1-౩. సుకుమారము. 1

కోకిలేష్ట, సం. వి. అ. స్త్రీ మహాజంబువు*: చూ, నేరేడు.

కోకిలోత్సవము, సం. వి. అ. పుం. రాజామ్రము*: చూ, మామిడి.

కోకుఁడు, సం. వి. అ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2. అన్న: చూ, సహోదరుఁడు; 3. ఒకానొక పండితుఁడు: చూ: విద్వాంసుఁడు.

కోగిరి, రూ-ళోగిరి. హిం. వి. గుఱ్ఱపుజీను.

కోగెల, వై. వి. = కోకిలః. (శ. ర.): చూ, పికము.

కోజాగరము, సం. వి. అ. పుం. ఆశ్వయుజపౌర్ణమి: చూ, పున్నమ.

కోట, వై. వి. = కోట్టః. 1. ప్రహరి. (పట్టణము చుట్టుగల ప్రహరి అని శబ్దరత్నాకరము): చూ, ప్రాకారము; 2. దుర్గపురము. భార. శాం. 2, ఆ. 284: చూ. దేశము; అం. 3. దుర్గము: చూ, రాజ్యాంగములు.

కోటఁడు, వై. వి = కౌట్ల. గుడ్లగూబ: చూ, సకినంపుఁబులుఁగు.

గంధరాజి, సం. వి. ఈ. స్త్రీ. నఖియను గంధద్రవ్యము*: చూ, రాజార్హము. 1-౨౩.

గంధర్వనగరన్యాయము, న్యా. ఆకాశమున మేఘబృంద మను క్షణమును జిత్రవిచిత్రరూపములఁ బొందుచు మాఱుచుండును. దీనిని గంధర్వనగర మందురు. అనఁగా నగరమను భ్రాంతినిఁ గలిగించు చిత్రము (తత్వమచంద్రిక.)

గంధర్వము, సం. వి. అ. పుం. 1. = కటకరము. (పెద్ద కడుపును, వట్రుతోఁకయును గల మృగము): చూ, శరభము. 1. (ఒంటెపిల్ల అవియు); 2. = కస్తూరి. గుఱ్ఱము: చూ, హయము; 3. అంతరపిశాచము: చూ, భూతము; 4. మగ కోయిల: చూ, పికము; 5. పశువు: చూ, మృగము. 1;అం. 6: చూ, ఖంజములు; అం. 7. గానము: చూ, స్వరము. 2-౧౩.

గంధర్వవేదము, అం: చూ, రూ-గాంధర్వవేదము.

గంధర్వసత్వ, అం: చూ, ద్వాదశసత్వలు.

గంధర్వహస్తకము, సం. వి. అ. పుం. ఆముదము*: చూ, వ్యడంబకము.

గంధర్వహస్తము, సం. వి. అ. పుం. —పై.—

గంధర్వులు, సం. వి. అ. పుం. బ. రూ-గాంధర్వులు. 1. దేవ లోకమునందుఁ బాడెడు విశ్వావసుఁడు మొదలగువారు. (గానముచేయునపుడు హాయను శబ్దమును వలికెడివాఁడును-హూ యని పాడెడువాఁడును వీరు దేవగంధర్వులు.): చూ, దేవతాభేదము; 2. పాట పాడువాఁడు: చూ, సీకారి; అం. 3: చూ, దేవతలు.

గంధలక్ష్మీప్రయోగము, అం: చూ, తంత్రములు.

గంధలేశిక, సం. వి. అ. స్త్రీ. జవ్వాదివిల్లి: చూ, మార్జాలము.

గంధలోలుప, సం. వి. అ. స్త్రీ. ఈఁగ: చూ, మక్షిక.

గంధవంతము, సం. వి. త్. పుం. కస్తూరి: చూ, మృగమదము.

గంధవతి, సం. వి. ఈ. స్త్రీ. 1. కల్లు: చూ, సుర. 2; 2. వ్యాసుని తల్లి; 3. నేల: చూ, భూమి. 1; 4: చూ, వనమల్లి*; 5. మురయను గంధద్రవ్యము*: చూ, రాజార్హము. 1-౩౦; 6. గంధవతీ పట్టణము (వాయులోకమునఁ బ్రసిద్ధము): చూ, దేశము; అం. 7: చూ, దిక్పాలపట్టణములు: (చూ, దేశము.)

గంధవధువు, సం. వి. ఊ. స్త్రీ. 1. శటి*: చూ, విష; 2. చీడయను గంధద్రవ్యము*: చూ, రాజార్హము. 1-౧౨.

గంధవల్కలము, సం. వి. అ. న. లవంగపుచెక్క: చూ, వరాంగకము.

గంధవహ, సం. వి. ఆ. స్త్రీ: చూ, ముక్కు: (రూ-గంధవాహ.)

గంధవహాలము, సం. వి. అ. పుం. తెల్లతులసి*: చూ, హరిప్రియ. ౩-౧.

గంధవహము. సం. వి. అ. పుం. 1: చూ, మయూరము; 2: చూ, భ్రమరము; 3: చూ, సూకరము; 4. కల్లుకుండ; చూ, భాండము. 3-౧౩.

గంధవహుఁడు, సం. వి. అ. పుం. రూ - గంధవాహుఁడు. 1. గాలి: చూ, వాయువు; 2. దూషకుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

గంధవాహ, సం. వి. అ. స్త్రీ: చూ, రూ-గంధవహ.

గంధవాహుఁడు, సం. వి అ. పుం: చూ, రూ-గంధవహుఁడు.

గంధవిహ్వాలము, సం. వి. అ. పుం. యవలను గోధుమలు: చూ, ధాన్యము.

గంధవృక్షికము. సం. వి. అ. పుం: చూ, మద్ది*.

గంధవేశిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-గంధలేశిక.

గంధవ్యాకులము, సం. వి. అ. న: చూ, వైజయంతి.

గంధళటి, సం. వి. ఈ. స్త్రీ. శటి*: చూ, విష.
గంధశాకము, సం. వి. అ. న. 1. నెల్లికూర*: చూ, శ్రీపర్ణము. 1. (సువర్ణశాకము): 2. బంగారు: చూ, లోహము. 1.
గంధశాలి, సం. వి. ఇ. పుం. శాలిధాన్యము: చూ, ధాన్యము.
గంధశుండిని, సం. వి. ఇ. పుం. చుంచు: చూ, మూషికము.
గంధసారము, సం. వి. అ. పుం. 1. పచ్చగందము: చూ, వాసన; 2: చూ, పెసర*.
గంధహరిద్రాభము, సం. విణ: చూ, కాముకప్రియము.
గంధసోమము, సం. వి. అ. న. తెల్లఁగలువ*: చూ, సహస్ర పత్రము. 1-ం౨(౩).
గంధాంకూరి, సం. వి. న్. పుం: చూ, మరువము*.
గంధాఖువు, సం. వి. ఉ. పుం. చుంచు: చూ, మూషికము.
గంధాఢ్య, సం. వి. ఆ. స్త్రీ. 1. ముకయను నోషది*: చూ, రాజార్హము 1-౩ం; 2. నెల్లి*: చూ, శ్రీపర్ణము. 1; 3. తరుణి: చూ, స్త్రీ. 1-౨౬; 4. గొడిసాల*: చూ, దేవ గంధ.
గంధాఢ్యము, సం. వి. అ. న. 1. జవాదియను గ్రంధద్రవ్యము*: చూ, రాజార్హము. 1-ం౪; 2. చందనము: చూ, వాసన; పుం. 3. నారింజ*: చూ, కర్కరాంకము. 1-ం౧.
గంధారి, సం. వి. ఆ. స్త్రీ. 1. గంజాయి*: చూ, త్రిశూలిని; 2. పిన్నరేగడిదూలగొంది*: చూ, స్వల్పదురాలభ.
గంధాలువు, సం. వి. ఉ. స్త్రీ. రూ-గంధాఖువు. అశ్మజాత*: చూ, పుత్రధాత్రి.
గంధాశ్మము, సం. వి. న్. పుం. గంధకము. సౌవీరము (అని కొందఱు): చూ, సౌగంధికము. 4: (చూ, సౌవీరము. 2.) (రత్నములు. 1-ం౨-(౨౫).
గంధాహ్వము, సం. వి. అ. పుం. ఆఱుగండ్లకచోరము*: చూ, షడ్గ్రంథ.
గంధాళి, సం. వి. ఈ. స్త్రీ: కచోరము*: చూ, షడ్గ్రంథ.
గంధిక, పం. వి. ఆ. స్త్రీ: చూ, గంధాశ్మము.
గంధికము, సం. వి. అ. పుం: చూ, రూ-గంధకము. 1. (రత్నములు. 1-ం౨-(౨౫).
గంధివి, సం. వి. ఈ. స్త్రీ: చూ, గంధకుటి*.
గంధిపర్ణము, సం. వి. అ. పుం: చూ, పొన్న*.
గంధిలము, సం. వి. అ. పుం. 1. వఱుడు: చూ, సృగాలము; విణ. 2. వాసనగలది: చూ, వాసన. 1-౨ం.
గంధోత్కట, సం. వి. ఆ. స్త్రీ. చమనకము*: చూ, శరము.
గంధోత్తమ, సం. వి. ఆ. స్త్రీ. కల్లు: చూ, సుర. 2
గంధోత్పలాహ్వయ, సం. వి. ఆ. స్త్రీ: చూ, సహదేవి*.
గంధోలి, చూ, రూ-గండోలి.
గంప, దే. వి. కండోలము: చూ, సజ్జ. 1.
గంపచిక్కాలు, బా. గుంటచిక్కాలు, ఆవికాని బాధలు.
గంపపులుఁగు, దే. వి. రూ-కంపపులుఁగు: చూ, బెగువ్వ.
గంబర, వై. వి. = కర్పూరము: చూ, నిరము. (రూ-గంబురము-గంబురా-గంబూర-గంబూరము-గంబూరు.)
గంబురము, వై. వి. = —పై.—
గంబురా, వై. వి. = —పై.—
గంబూర, వై. వి. = —పై.— (పా. 2, ఆ. 54.)
గంబూరము, వై. వి. = —పై.— (వసు. 8, ఆ. 84.)
గంబూరరాజినాలు, దే. వి. బ. ఒకరకము వడ్లు: చూ, ధాన్యము.
గంబూరు, వై. వి. =: చూ, గంబుర.
గంధారి, సం. వి. ఈ. స్త్రీ. కంధారి. గుమ్మడు. పెగ్గుమ్మడు (అని కొందఱు)*. మహాఫలము: చూ, సర్వతోభద్ర. 1-౬.
గంభారిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—
గంభి, సం. వి. ఈ. స్త్రీ: చూ, నిమ్మ*.
గంభీరనాభి, సం. వి. ఈ. స్త్రీ. స్త్రీపూజ్యలక్షణము: చూ, లక్షణము. 1-౫౧.
గంభీరము, సం. వి. అ. పుం. 1: చూ, నిమ్మ*: 2. పంకజము: చూ, సహస్రపత్రము: 3. అగరుప్రాను*: చూ, సుగంధము. 1; 4. ఋఙ్మంత్రము: చూ, వేదము; 5. గంభీరధ్వని: చూ, స్వరము. 2-౪౬-(౧౧౪): (విణ. అని కొందఱు): 6. రూ-గభీరము, బాదవ: చూ, భూమి. 1-౫ం; విణ. 7. రూ-గభీరము. లోఁతుగలది: చూ, లోఁతు. 2: (చూ, రంధ్రము. 1-ం౨.)
గంభీరవేది, సం. వి. న్. పుం. తోలుతోఁగునట్లును నెత్తురుకాయినట్లును కండ యూడునట్లును బరిగోలలతోడను అంకుశముల తోడను పొడిచి యెంత బాధపెట్టినను ఒడ లెఱుంగకుండ నట్టి మదపుటేనుఁగు: చూ, హస్తి. 1-(౭౨): (చూ, గజశాస్త్రము.)
గంభీరిమ, సం. వి. న్. పుం. గంభీరభావము: రూ.గభీరిమ.
గగనకుసుమన్యాయము, న్యా. ఏమియు లేదనురీతి.
గగనకుసుమము, జా. ఏమియులేనిది: చూ, నభఃకుసుమము.
గగనధ్వజము, సం. వి. అ. పుం. మబ్బు: చూ, మేఘము. 1.
గగనధ్వజుఁడు, సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.
గగనము, సం. వి. అ. న. 1. ఆకాశము: చూ, విన్ను; 2. నడక: చూ, వర్తనము. 1; అం. 3. చక్రములు తొమ్మిదింటిలో నొకటి: చూ, చక్రములు, వై. విణ. (1) = ఘన - గహన. దుర్లభము. వసు 3, ఆ. 99: చూ, వెక్కసము. 3.
గగనరోమంథన్యాయము, న్యా. ఆకాశమును నెమరువేయుట. అనఁగా నసాధ్యమైన పనికిఁ బూనుట.
గగనాధ్వగుఁడు, సం. వి. అ. పుం: చూ, గగనధ్వజుఁడు.
గగనారవిందన్యాయము, న్యా. (రూ - గగనకుసుమన్యాయము; నభఃపుష్పన్యాయము.)
గగనేచరము, సం. వి. అ. పుం. 1. (సూర్యాది) గ్రహము: చూ, రాహువు. 2: 2. (అశ్విన్యాది): చూ, ఋక్షము. 1.
గగనోత్సుకుఁడు. అం. అంగారకుఁడు: చూ, వక్రుఁడు. 1.
గగనోల్మాకుఁడు, —పై.—
గగురు, దే. వి. పులకాంకురము: చూ, రోమాంచము (రూ - గగురుపాటు-గగుర్పాటు - గగురుపు-గగుప్పు - గగ్గురు-గరు-గరుదాల్పు-గరుపారు.)
గగురుపాటు, ద్వ. వి. —పై.—
గగురుపు, దే. వి. —పై.—

గగురుపొడుచు, దే. అ. క్రి. రోమాంచితమగు: చూ, పులకరించు.

గగురుపొడుపు, దే. వి: చూ, రూ-గగురు.

గగుర్పాటు, ద్వ. వి. —పై.— (వేంకటేశాంధ్రము. 44.)

గగుర్పు, దే. వి. —పై.—

గగుర్పొడుపు, —పై.—

గగ్గు, పై. వి. = గద్గద. బొంగుగొంతు, సంతోషాద్యుచేతఁ గలిగెడు గొంతడుపు. ఆం, భా. పర్వ. శ. 122: చూ, స్వరము. 2-శ్ల-(౨౧).

గగ్గురు, దే. వి: చూ, రూ-గగురు.

గగ్గులకాఁడు, దే. వి. ధాన్యమురాల్చిన కంకుల సమూహము: చూ, వెన్ను.

గగ్గులు, దే. వి. ఐ. గింజలురాల్చిన కంకులు: చూ, వెన్ను.

గగ్గెర, దే. వి: చూ, వర్ణసము.* (తెల్లగగ్గెర నల్లగగ్గెర అని ద్వివిధము.)

గగ్గోలు, దే. వి. 1: చూ, వెఱపు; 2. కలఁత: చూ, సంతాపము: వా. శి. గంధరగోళము "వాని గగ్గోలు హెచ్చుగానున్నది.": చూ, రద్దు. 2.

గగ్గోలవడు, ద్వ. అ. క్రి. (గగ్గోలు + పడు) కలఁతపడు: చూ, సంక్షోభించు.

గచ్చ, దే. వి. రూ-గెచ్చ-గ్రచ్చ*: చూ, సోమరాజి.

గచ్చకాయలాట, దే. వి: చూ, బాలక్రీడ.

గచ్చపొద కదలించినట్లు, లో. ఉదా:- "కుచ్చితురాలైన యచ్చపలలోచనం జూచి పౌరులందఱు గచ్చుకొని గచ్చపొదఁ గదలించినకైవడి విచ్చలవిడి నోరికివచ్చినట్లు వెచ్చానకిచ్చువారును." సారంగధర చరిత్రము.

గచ్చు దే. వి. 1. కాంతి: చూ, వెలుతురు; 2. లేపనము: చూ, పూత. శి; 3. గారపూత: చూ, పూత. 3; పై. విణ. 4. వర్ణలోపముగాని, పదలోపముగాని కలిగినది (మాట) రూ-గ్రచ్చు. ఆం. భా. ప్ర. వాగ్వ. 118: చూ, శబ్దము. 2. ౩౧.

గచ్చుకొను, దే. స. క్రి. వాయుంోగము మొదలగువానిచేత బిగిసికొను: చూ, వట్టుకొను.

గచ్చులాఁడి, దే. వి. (గచ్చులు + ఆఁడి) బయటికి యోగ్యురాలివలె నటించునట్టి ఆఁడుది: చూ, స్త్రీ. 1-౨౪ం.

గచ్చువిచ్చగు, దే. అ. క్రి. (గచ్చువిచ్చు + అగు) (కార్య) వైకల్యమగు: (అంధ్రనామశేషము.): చూ, వైకల్యమగు.

గచ్చువిచ్చు, దే. వి. 1. అఱుమూడు: చూ, వైకల్యము: 2. తాఱుమాఱు: చూ, వ్యత్యయము.

గజకంద, సం. వి. అ. వుం: చూ, ముల్లంగి*.

గజకచ్ఛపములపోరు, లో. ఎవరైన ఎడతెగక జగడమాడుచుండినచో 'గజకచ్ఛపములపోరు' అనుట కలదు.

గజకణ, సం. వి. ఆ. స్త్రీ. గజపిప్పలి*: చూ. పిప్పలి. 1,

గజకర్ణ, అం. కళలు: చూ, కళలు.

గజకర్ణము, సం. వి. ఆ. పుం. 1. ఏనుఁగు చెవివంటి యొక రకము వినసకఱ్ఱ: చూ, సురటి: 2: చూ, స్వర్ణక్షీరి. 2 *; అం. 3. ఇంద్రజాలవిశేషము: చూ, ఐంద్రజాలికము, అవాంతరములు, ఉపవిద్యలు.

గజకర్ణిక, సం. వి. ఆ. స్త్రీ: గజకర్ణము. 2.

గజకూర్మాశి, సం. వి. నా. పుం. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.

గజక్రీడ, సం వి. ఆ. స్త్రీ ఏనుఁగు ఆట: చూ, హస్తి.

గజక్రీడితము, అం: చూ, కరణములు.

గజచిచ్ఛిట, సం. వి ఆ. స్త్రీ: పావరబుఱము, శ్రీవర్ణి*: చూ, సర్వతోభద్ర. 1-ఓ.

గజచిర్భట, —పై.—

గజచిర్భిట, —పై.—

గజచోదని, సం. వి. ఈ. స్త్రీ. చేతిబీఱ*: చూ, బీఱ. 2.

గజచ్ఛోటీయము, అం. తానములు మూఁడు. అందు నర్వతానములు ఇరువది యెనిమిది. అందు రి-థ. హీనతానములు ఏడు. వానిలో గజచ్ఛోటీయ మొకటి: చూ, రి-ధ, హీనతానములు: (చూ, సర్వతానములు).

గజచ్ఛాయ, సం. వి. ఆ. స్త్రీ. 1. కొండ: చూ, పర్వతము; 2. ఒకానొక పుణ్యకాలము.

గజచ్ఛాయము, సం. వి. అ. పుం. దున్నపోతు: చూ, మహిషము.

గజజాతులు, అం: భద్రము, మందము, మృగము. (3): చూ, హస్తి: (చూ, గజము-గజజాత్రము).

గజఝుంప, అం: చూ, జన్యతాళములు: (చూ, తాళము. 2.)

గజఝక్క, సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుపైనుండు నగారా, మదామాత్నము: చూ, పీఁజె.

గజత, సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుం గుంపు: చూ, హస్తి. 1-(౫౨).

గజతుండము, అం: చూ, అసంయుతహస్తములు.

గజదండ, అం: చూ, దండలు.

గజదంతఫలము, సం. వి. అ. పుం: చూ, దోస*.

గజదంతము, సం. వి. అ. పుం. 1. అభినయహస్తవిశేషము: చూ, వ్యంజికము. 1: 2. ఏనుఁగువల్లు: చూ, పల్లు: 1: (చూ, నాగదంతము): చూ, హస్తి. 1-(౫౮); అం. 3: చూ, సంయుతహస్తములు: 4: చూ, నృత్తహస్తములు.

గజదానము, సం. వి. అ. న. ఏనుఁగుమదము: చూ, మదము. 1.

గజనిమీలనము, సం. వి. అ. న. కపటము: చూ, వ్యాజము. 1.

గజనిమీలిక, సం. వి. ఆ. స్త్రీ. ముందు ఒప్పుకొని వెనుక లేదని వాదించుట, వినంవాదము: చూ, శబ్దము. 2-ఓ.

గజపర్దనన్యాయము, న్యా. గజశర్దు (గజక్షర్దు అని వాడుక.)

గజపాదవము, సం. వి. అ. పుం. పాదిరి*: చూ, స్థాలి.

గజపిప్పలి, సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగుపిప్పలి*: చూ, పిప్పలి. 1. (వాతమును శ్లేష్మమను అగ్నిమాంద్యమును పోఁగొట్టును.)

గజపుటము, సం. వి. అ. పుం. ఔషధము వండుట కేర్పఱిచిన గజములోఁతుగల గొయ్యి: చూ, రంధ్రము. 1-౧౩.

గజప్రియము, సం. వి. అ. పుం. చామలు: చూ, ధాన్యము.

గజబంధని, సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగును కట్టెడిచోటు: చూ, స్థానము. 1: (చూ, హస్తి. 1-ఁ(౫ం).

గజభక్షికము, సం. వి. అ. పుం: చూ, రావి*.

గజభక్ష్య, సం. వి. అ. స్త్రీ. అందుగు*: చూ, సల్లకి (గజభక్ష అని కొందఱు.)

గజభుక్తకపిత్థన్యాయము, న్యా. "ఏనుఁగుతిన్న వెలగపండు" "కం. విరిదాఁటోయినఁ బోవను, గరిమ్రింగిన వెల పండు కరణిని సుమతీ."

గజమదము లా, అం. దానము, పీథువు, సాగరము, శీరము, శ్యము, మదము, ఘర్మము, మేఘము. (8) (తదితరములకు: చూ, హస్తి.)

గజమాచలము, సం. వి అ. పుం, స్త్రీ: చూ, సింహము.

గజము, సం. వి. అ. పుం. 1. ఏనుఁగు: చూ, హస్తి; (ఇందుల వివరము లన్నియు 'హస్తి' అను పదముకడఁ జూచుకొన వలెను.); 2. మూఁడడుగుల కొలఁది, 36 అంగుళముల కొలఁది; 3. వాసుస్థానవిశేషము; 4. (చతురంగబలము): చూ, సేనాంగములు: (చూ, అంగము. 4.); 5: చూ, దండలు; 6: చూ, గతులు; 7: చూ, మహాదానములు. 1; 8. (తులాపురుషహిరణ్యగర్భాది): చూ, మహాదానములు. 2; 9. (గోవు, గజము మొదలగునవి): చూ, దానములు

గజమోటనెము, సం. వి. అ. పుం, ను: చూ, సింహము.

గజయాన, సం. వి. అ. స్త్రీ. 1. ఏనుఁగునడవంటి నడగల ఆఁడుది: చూ, స్త్రీ; 1-ం౫-౨; 2. ఆఁడుది: చూ, స్త్రీ. 1. ఇట్లు ఇభయాన మొ.)

గజరక్ష, అం: చూ, తంత్రములు.

గజరిపువు, సం. వి. ఉ. పుం. ఏనుఁగుగొంగ: చూ, సింహము.

గజలక్షణము, అం: చూ, కళ.

గజలీలము, అం: చూ, జాత్యతాళములు: (చూ, తాళము. 2.)

గజవదనుఁడు, సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. 1.

గజవల్లభ, సం. వి. అ. స్త్రీ. 1. గిరికదళి*: చూ, రంభ. 2; 2. అందుగు*: చూ, సల్లకి.

గజవిద్విషము, సం. వి. అ. పుం: చూ, పాఁపర*.

గజవిలసితము, పా. ఒకానొక వృత్తము. ఇది యొక్కొక్క పాదమునందు భ, ర, న, న, న, గురువులుండి ఎనిమిదింట యతిగల షోడశచ్ఛందస్సునందుఁ బుట్టినవృత్తము. ఉదా:— "బాలసరోజనాభ-వరదతను మిళితజం, బాల దిగంబరాస-మస్మఱకటిళ కరలం, బాలక మంగళావ-హ గజవిలసితమున, న్నాగ్రిలు భరేపనాన-గము లిభపిరమమునై": చూ, వృత్తము. 1.

గజవైద్య, అం: చూ, కళ.

గజశర్ధు, వా. వి. నిష్ప్రయోజకుఁడు.(గజశ్రద్ధు అనియు వాడుక.)

గజశాస్త్రము, అం. గజములనుగూర్చి మృగచర్మీయము, రాజపుత్రీయ మను గ్రంథములయందు విపరిమాణబుద్ధి యున్నది. స్వా. 5, ఆ. 98: చూ, గంభీరవేది: (చూ, హస్తి.)

గజసాహ్వయము, సం. వి. అ. న. హస్తినాపురము: చూ, దేశము.

గజస్నానన్యాయము, న్యా. "నిష్ఫలము అనియర్థము. స్నాన మాడినను గజము నెత్తిపై మట్టినిఁబోసికొనును. అట్టివాఁడు "స్నాత్వా కాలఁడు" అనఁబడును.

గజహంసగతి, సం. వి. ఇ. స్త్రీ. రాజపత్నీలక్షణము: చూ, లక్షణము. 1-౪ం.

గజాఖ్యము, సం. వి. అ. పుం: చూ, జిల్లేడు*.

గజాగ్రణి, సం. వి. ఈ. స్త్రీ. ఐరావతమను ఏనుఁగు: చూ, హస్తి. 1 (౩౬).

గజాజీవుఁడు, సం. వి. అ. పుం: చూ, హస్త్యారోహుఁడు.

గజాదిమదము, సం. వి. అ. పుం. మత్తు: చూ, మదము. 1.

గజాననుఁడు, సం. వి. అ. పుం. ఏనుఁగుమోము సామి: చూ, వినాయకుఁడు. 1.

గజారి, సం. వి. ఇ. పుం. 1. ఏనుఁగుగొంగ: చూ, సింహము; 2: చూ. ఏనుఁగుల గొంగసూఁడు; 3. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

గజారోహణ, అం: చూ, కళలు.

గజారోహణశరప్రయోగవిభాగము, అం: చూ, ఉపమేయములు.

గజాశన, సం. వి. అ. స్త్రీ. 1. అందుగు*: చూ, సల్లకి; 2. పద్మమూలము: చూ, సహస్రపత్రము. 1-ం.

గజాశనము, సం. వి. అ. పుం: చూ, రావి*.

గజాసురారి, సం. వి. ఇ. పుం: చూ, శివుఁడు.

గజాస్యుఁడు, సం. వి. అ. పుం: చూ, గజాననుఁడు.

గజాహ్వ, సం. వి. అ. స్త్రీ. 1. ఏనుఁగుపిప్పలి*: చూ, పిప్పలి. 1; 2. హస్తినాపురము: చూ, దేశము.

గజాహ్వము, సం. వి. అ. న. హస్తినాపురము: చూ, దేశము.

గజాహ్వయము, సం. వి. అ. న. —పై.—

గజిబిజి, దే. వి. 1. సందడి: చూ, స్వరము. 2-౪౬(౩౯): 2. కలఁత: చూ, సంతాపము; 3. నలఁగుడు: చూ, పీడనము; 4. అక్రమము: ఆగ్రహము. 4; విణ. గీ. కలఁగినది: చూ, సకలము; 6. నలఁగినది: చూ, పీడితము.

గజిబిజించు, దే. అ. క్రి. కలఁగు: చూ, సంక్షోభించు.

గజిముచ్చు, దే. వి. గరిడిముచ్చు: చూ, హారకుఁడు. (గజదొంగ-గడిదొంగ అని వాడుక.)

గజ్జ, వై. వి. = కచ్ఛా-ఖర్జూ. తీఁటకుఱుపు: చూ, విర్చిక: (చూ, వ్రణము.)

గజ్జియ, దే. వి. కింకిణి. రూ-గజ్జె: చూ, భూషణము. 2.

గజ్జె, దే. వి. —పై.—

గజ్జెగొలుసు, ద్వ. వి. పాఁదేఱు: చూ, భూషణము. 2.

గజ్జెలపట్టెద, దే. వి. దవురుగళ్ళి: చూ, భూషణము. 2-౬-(ం).

గజ్జియాలబ్రాహ్మణులు, అం. నేపాళదేశపు బ్రాహ్మణులు. వారి జాతుల యొక్క నామములలో నొకతెగవారు: చూ, బ్రాహ్మణులు.

గజ, వై. విణ. పెద్ద. "గజనిమ్మ": చూ, విపులము.

గజగజ, దే. వి. వడఁకుటయందగు ధ్వన్యనుకరణము. హరిశ్చ. 3, ఆ. 106: చూ, హూహూ.

గజినిమ్మ, ద్వ. వి. దహనవు: చూ, లకుచము *: చూ, సురభి పత్రి. 1-ఎ.

గజిను, దే. వి. కపటము: చూ, వ్యాజము. 1.

గజిము, దే. వి. తుపాకికి మందుగట్టించెడి యినుప సలాక: చూ, శలాక.

గజొబు, వ. వి. కొద్దిగా వానకురియుట.

గజ్జి, దే. వి. తొడసందు: చూ, వంక్షణము.

గజ్జలు, అం: చూ, సఖషితస్థానములు.

గజ్జు, వై. వి. మత్తు. పాండు. 4, ఆ. 37: చూ, మదము. 1.

గజ్జురము, వై. వి. = ఖర్జూరము *: చూ, మధుఖర్జూరిక. (రూ - కజూరము - కజ్జరము - కజ్జూరము.)

గటక, దే. వి. పిండితోఁజేసిన జావ: చూ, సాదము. (1) 3ఓ-(ఎ).

గట్ట, వై. వి. = ఘట్టన. సిద్దెనోటికి వేసి గట్టించెడు బిరడ: చూ, బిరడ.

గట్టన, వై. వి. = ఘట్టన. గట్టించుట: చూ, దిమ్మిన.

గట్టి, దే. విణ. 1. = కఠినము: చూ, బెడిదము; 2. దృఢము: చూ, ధైర్యము. 1; 3. ఉచ్చైర్నాదముకలది. "వాఁడు గట్టి మాటాడఁడు."; 4. బీరము: చూ, శౌర్యము. 1.

గట్టించు, వై. స. క్రి. గట్టనచేయు.

గట్టినబోది, దే. వి: చూ, బాలక్రీడ.

గట్టిపఱు, దే. అ. క్రి: చూ, గడితపడు.

గట్టివ, ద్వ. విణ. (గట్టి + వా) 1. ధూర్తుఁడు. పా. 1, ఆ. 127: చూ, వ్యాధుఁడు. 2: 2. గట్టిగమాటలాడువాఁడు: చూ, వక్త. 1; 3. రూ-గట్టివా. గట్టిగ మాటలాడునది: చూ, స్త్రీ; 4. ధూర్తురాలు. రూ-గట్టివా: చూ, స్త్రీ. 1-ళఒ. (ఁ).

గట్టివయనుది, ధ్వ. విణ. పౌర్తిఁ: చూ, స్త్రీ. 1-ఁఁం.

గట్టివా, ద్వ. వి. రాలు: చూ, రూ-గట్టివ. 3-4.

గట్టివాఁడు, దే. విణ. నేర్పరి: చూ, సమర్థుఁడు. (మహత్యమహాదర్థకరూపము గట్టిది.)

గట్టివాతనము, దే. విణ. స్త్రీ ధైర్యము.

గట్టివాయి, ద్వ. విణ. ధూర్తురాలు: చూ, స్త్రీ. 1-ళఒ. (1-ళఒ-(ఁ.)

గట్టివాల్‌బోటులు, ద్వ. వి. బ. పుష్పలావికలు: చూ, స్త్రీ. 1-ఁ౩.

గట్టివాలు, ద్వ. వి. రూ - గట్టివ - గట్టివా - గట్టువాయి - గట్టువాగట్టువాలు. వైరంధ్రి. (పర్వతమువలేఁ బ్రవర్తించునది అనఁగా పురుషసాంగత్యమునుఁగోరక ధైర్యముతో నుండునది యని వ్యుత్పత్త్యర్థము): చూ, స్త్రీ. 1-ళఒ. (1-ళఒ-(ఁ).

గట్టు, వై. వి. = ఘట్ట. 1. ఒడ్డు: చూ, తీరము; 2. కొండ: చూ, పర్వతము; 3. చెఱువుగట్టు: చూ, సేతువు. 1, ఁ; 4. మళ్ళకువేసినగట్టు: చూ, సేతువు. 1-ఎ.

గట్టుఁదిగ్రిమ్మరి, ద్వ. వి. (గట్టు + తిగ్రిమ్మరి) అగచరము, కోఁతి. (ఇట్లు త్రిప్పత్రిమ్మరి, మలత్రిమ్మరి మొ): చూ, వానరము.

గట్టుగ, దే. అవ్య: చూ, బిగ్గర.

గట్టుతాలుపు, ద్వ. ఓ: చూ, విష్ణువు. 1.

గట్టుదాయ, వై. వి: చూ, వేలుపుతోఁడు.

గట్టుపట్టి, వై. వి. 1. గౌరి: చూ, పార్వతి. 1; 2. మైనాకపర్వతము: చూ, పర్వతము.

గట్టురాచూలి, ద్వ. వి. —వై.—

గట్టులతోఁడు, ద్వ. వి. హిమవంతుఁడు: చూ, పర్వతము.

గట్టువా, ద్వ. విణ: చూ, రూ-గట్టివా.

గట్టువాయ, వై. వి. = కఠినవాక్. వరుషభాషణుఁడు.

గట్టువాలు, ద్వ. విణ. 1. వైరంధ్రి: చూ, రూ-గట్టివాలు; దే. వి. 2. విచ్చలవిడియై యొకరియింట్లనుండి శృంగారించుట లోనగు వనులు చేయునట్టి ఆఁడుది: చూ, స్త్రీ.

గట్టువిలుకాఁడు, ద్వ. వి. శైలధన్వుఁడు: చూ, శివుఁడు (ఇట్లు గట్టువిల్కాఁడు- గుబ్బలి విలుకాఁడు. మొ.)

గట్టువిలుతుఁడు, ద్వ. వి. —వై.— (ఇట్లు రూ-గట్టువిల్తుఁడు-మలవిలుతుఁడు మొ.)

గట్టువిల్లారి, ద్వ. వి. —వై.—(ఆంధ్ర పదా. సుర. 10.)

గట్టొరయు, దే. అ. క్రి: చూ, క్రేతొట్టు.

గటాచూలి, ద్వ. వి: చూ, రూ-గట్టురాచూలి. జై. 7, ఆ. 92.

గట్టయెకిమీఁడు, ద్వ. వి: చూ, రూ-గట్టుల తోఁడు.

గట్టయేలికమనుమఁడు, ద్వ. వి. కుమారస్వామి. సాంబ. దే. 7: చూ. స్కందుఁడు.

గడ, వై. వి. 1. = కాండ, విడుపాటికోల. (ఏతపుగడ, చెఱకుగడ, వెదురుగడ మొ.): చూ, స్తంభము. 1-ఓ; 2. = ఘటా. గుంపు: చూ, సమూహము; 3. ఓడకంబము: చూ, స్తంభము. 1-ంఎ; 4. కంబము: చూ, స్తంభము. 1. (ఇక్కడ గడయనఁగా అరఁటిచెట్టుయొక్క అడుగుభాగము.) 5. = కాండ. వెదురు: చూ, వేణువు; 6. = గణన. ఎన్నిక: చూ, సంకల్పము.

గడకము, సం. వి. అ. వుం. గండెచేప: చూ, మత్స్యము 1. (జెల్లలని కొందఱు)

గడగడ, దే. వి. వడకుఁట వీరుత్రాగుట లోనగువానియందగు వనుకరణము: చూ, హాహాహా.

గడగడలాడు, దే. అ. క్రి. (గడగడల + ఆడు) వడఁకు: చూ, వణఁకు. 2.

గడచీల, దే. వి. ఏతపుబానయం దమర్చియుండెడు దండెపు బీఁటలా కగుల్చుటకు గడతల నుండెడు చీల.

గడదేళజము, సం. వి. అ. వ. సాంబరలవణము: చూ, లవణము. 1.

గడన, వై. వి. 1. = గణన. ఎన్నిక: చూ, సంకల్పము; 2. = గణన. పొగడిక: చూ, స్తోత్రము; 3. = అర్జన. చూ, సంపాదనము; 4. = ఘటన. కూర్పు.

గడనకత్తె, వై. వి. బోగముది: చూ, వేశ్య.

గడనపడఁతి ద్వ. వి.— వై.—

గడప, దే. వి. వాకిటిక్రిందిభాగము. రూ-కడప: చూ, దేహళి.
గడపడము, వా. వి. పంటకాఁపులు వాలేరు వాండ్రకు యిచ్చు ధాన్యాదికము: గడపుఁదల-రూ-గడుపుఁదల.
గడపుఁదల, వా. వి. —పై.—
గడబిడ, వా. వి. అల్లరి: రూ-గడబిడి.
గడబిడి, వా. వి.—పై.—
గడమంచె, వా. వి. రూ-గడవంచె: చూ, బిడ్డీ.
గడము, సం. వి. అ. పుం. 1 = గండె: చూ, మత్స్యము. 1; 2. అడ్డము: చూ, నిరోధము. 1; 3: చూ, విఘ్నము; 4: చూ, పరిఖ: 5. అడ్డపాటు: చూ, వ్యవధానము. 3; 6. గడమను దేశము: చూ, దేశము; దే. వి. (1) కుంతలోనగువాని మూఁత. ఆం, భా. ద్ర. ది. 95: చూ, శరావము. (రూ-గడి.)
గడయంతము, సం. వి. అ. పుం. మబ్బు: చూ, మేఘము. 1.
గడరుఁగోయిల, ద్వ. వి: చూ, రూ-గండుఁ గోయిల.
గడలవణము, సం. వి. అ. న. సంబరదేశమునఁ బుట్టిన ఉప్పు: చూ, లవణము. 1.
గడవంచె, వా, వి: చూ, రూ-గడమంచె.
గడసాదన, వై. వి. వ్యాయామము: చూ, సాము. 3.
గడవె, దే. వి. అటుక (అప్ర): చూ, మనెల.
గడి, సం. వి. ఇ. పుం. 1. ఏఁడాది: చూ, సంవత్సరము: దే.వి. (1): చూ, శరావము; (2) ఎల్ల: చూ, సీము. 1; (3) వాప్యాంకుర విశేషము; (4) బలము: చూ, శక్తి. 1; (5) మరియాద: చూ, సన్మానము; (6) కోటబురుజు: చూ, సదనము. 1; వా. వి. (7) (బట్టమడత) హద్దు; (8) క్షేత్రగణిత సంబంధమగు భాగము. (బ. గళ్లు) వ్వేనువర్కు పొత్తము నిండుగ నెన్నియో గళ్లు గలవు."; (9) (తలుపుయొక్క) అడ్డు. "అడ్డుగడి వేయిము." (గడియ,; (10) (చెవులు దిమ్మెక్కినపుడు కలుగు) అడ్డు "చెవులు గళ్లుపడ్డవి" మొ; (11) (చదరంగపు) గడి; (12) (ఉప్పుబట్టె. చెడుగుడి లోనగు నాటలయందలి) గీత. "గడిదాఁటిరమ్ము." మొ.
గడించు, వై. స. క్రి. = ఘట. రూ-గడియించు. 1. ఆర్జించు: చూ, సంపాదించు; 2. కల్పించు: చూ, సృజించు.
గడించుపడఁతి, ద్వ. వి: చూ, వేశ్య.
గడించువాఁడు, ద్వ. వి: చూ, సంపాదించువాఁడు.
గడికట్టు, ద్వ. వి: చూ, ఆరితీఱు.
గడికాళ్లవేయు, దే. స. క్రి. (రెండు రెండు పఱువులను) ఒక్కొక్కక్క కాలుచేర్చి లంకెవేయు: చూ, లంకె వెట్టు. 3.
గడితపడు, వై. అ. క్రి. (గడితము + పడు): చూ, గట్టిపడు.
గడితము, వై. వి. 1. రూ-సుగ్గడితము. సాంద్రపత్రము: చూ, వస్త్రము; 2. = ఘటిత. తఱచు: చూ, మొత్తము; 3. ముదుగు: చూ, లావు. 8; విణ. 4. తఱచైనది: చూ, మొల్లము; 5. ముదుగైనది: చూ, స్థూలము.
గడిత్రాడు, దే. వి. (రెండు రెండు పఱువులను) ఒక్కొక్కక్క కాలుచేర్చి లంకెవేవెడు-పలుపు: చూ, సూత్రము. 1.
గడిదేఱు, దే. అ. క్రి. (గడి + తేఱు): చూ, సమర్థుఁడగు.
గడిదొంగ, దే. వి, ఒళవెటిఁగివదొంగ, గజదొంగ: చూ, హారకుఁడు.
గడిపోతు, దే. విణ. ఆఁబోతు: చూ, వృషభము.
గడిబిడి, వా. వి: చూ, రూ-గడబిడి.
గడిమెకము, దే. వి. వ్రేటునకుం జిక్కని మెకము: చూ, మృగము. 1-3.
గడియ, వై. వి. 1. = ఘటిక. ఇరువదినాలుగు నిమిషముల కాలము: రూ-గడె; (సం. ప): — ఘటిక; తద్వ్యేషము.- అరగడియ:— (తె. ప.):— అరగడియ:— (సం. ప.):- అర్ధఘటిక, కథకము, 2. = ఘటిక. గడెమ్రాను, రూ-గడె. "తఱుపు గడియ": చూ, విష్కంభము. 2.
గడియమాఁను, ద్వ. వి: రూ-గడెమ్రాను: చూ, విష్కంభము. 2.
గడియారము, వై. వి. = ఘంటికారము. ఘటీకారము, కాలపరిమాణమును తెలుపునట్టి యొక యంత్రము. పా. 2, అ. 50: చూ, ఘటీకారము; (గడియారమునుబట్టి క్షేత్రగణితమునకు సంబంధించిన ఒకేషాంశములన్నియు తెలిసికొనవచ్చును.)
గడివడ, దే. వి. కఠినముగనుండెడి వడియము: చూ, వడియము.
గడివాఁడు, దే. వి. ఎల్లలవద్ద కాఁపున్నవాఁడు.
గడివోతు, దే. వి. ఒకానొక కుక్క: చూ, ఘనకము.
గడు, దే. వి. ఒకానొక దారువు. ఆం, భా. ద్వి. వ. 38: చూ, చెక్క. 3.
గడుపుఁదల, వా. వి: చూ, గడపడము. (రూ-గడుపుదల).
గడురుఁడు, సం. విణ. బొక్కబొమ్మవాఁడు: చూ, వామనుఁడు.
గడులుఁడు, సం. విణ. —పై.—
గడువు, సం. వి. ఉ. పుం. 1. —పై.—; 2. గ్రంథి, మాంసగ్రంథి: చూ, బుడిపి; దే. వి. (1) మర్యాద: చూ, సన్మానము; (2) నిర్ణయకాలము: చూ, మితి.
గడుసరి, దే. విణ. (గడుసు + అరి) 1. అసాధ్యుఁడు, వై. విణ. 2. = కఠినుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 3. = కఠిన. శూరుఁడు. సాంబ. మానవ. 31: చూ, హంవీరుఁడు. 2; 4. = - తన ధైర్యముగలవాఁడు: చూ, దిట్టరి. (దేశ్యమని శ, ర.)
గడుసు, దే. వి. 1. కాఠిన్యము: చూ, బెడిదము; 2. ధైర్యము: చూ, స్థైర్యము; విణ. 3. కుజనుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 4. కుత్సితస్త్రీ: చూ, స్త్రీ. 1-ళ్ళ; 5. అసాధ్యము: చూ, ముగ్గొయ్య; 6. కఠినము: చూ, బెడిదము.
గడుసుకుంక, వా. వి. గడుసరివాఁడు.
గడుసువడు, ద్వ. అ. క్రి. (గడుసు + పడు) ధీరుఁడగు. పాఁడు. 3, ఆ. 14.
గడుసువాఁడు, వా. వి. నేర్పుగా తనపని నిర్వహించుకొను పమర్దుఁడు.
గడె, వై. వి. = ఘటిక: చూ, రూ-గడియ.
గడెంకొట్టుట, వా. వి. వ్యవసాయముచేయుట: (భద్రాచలప్రాంతమున వాడుక).
గడెత్తు, వా. వి. 1. దాఁటుకొనిపోవుటకు యెత్తు; 2. యుక్తిపై యుక్తి; 3. పెద్దఆలోచన: చూ, యోచన.
గడెత్తువాఁడు, వా. వి. ఎత్తులమారి.
గడెమ్రాను, దే వి. గడియ: చూ, విష్కంభము. 2.
గడేకారి, వా. వి. 1. అల్లరిచేయువాఁడు; 2. జాఱుచెక్కకు మిద్దె కట్టువాఁడు (భద్రాచలప్రాంతమున గొండాలు అవి వాడుక.)

గడేకారీజట్టు, వా. వి. అల్లరిగుంపు.
గడేరము, సం. వి. అ. పుం. 1. మబ్బు: చూ, మేఘము. 1; వా. వై. వి. 2. = ఘటీకారము: చూ, రూ - గడియారము. (భద్రాచలప్రాంతమున వాడుక.)
గడోష్ఠము, సం. వి. అ. న. గడలనఁబడు: చూ, లవణము. 1.
గడోలము, పం. వి. అ. పుం. 1. గుడము: చూ, బెల్లము. 1; 2. గ్రాసము: చూ, సాపాటు
గడ్డ, వై. వి. 1. = గండ. కుఱుపు: చూ, వ్రణము; 2. = కంద, మూలము: చూ, వేరు. 1; 3. మంటిగడ్డ: చూ, భూమి. 1; 4 ద్వీపము: చూ, లంక. 1.
గడ్డకట్టు, దే. అ. క్రి: చూ, ముద్దకట్టు.
గడ్డఁబలుగు, ద్వ. వి: చూ, పలుగుగుఁబటక.
గడ్డపాఱ. ద్వ. వి. ఖనిత్రము: చూ, ముద్గరము.
గడ్డప్రొయ్యి, ద్వ. వి. గడ్డలప్రొయ్యి: చూ, హసంతి. 1-ళ-(ం).
గడ్డము, వై. వి = గండ. 1. గద్దువ: చూ, శ్మశ్రువు; 2. గడ్డము మీసమునఁ: చూ, శ్మశ్రువు. 3. దీనికి ఉపమానము మట్టిపుండు.
గడ్డర, సం. వి. ఆ స్త్రీ. ఆఁబగొట్టె: చూ, మేషము. 1.
గడ్డరికాప్రవాహన్యాయము (రూ) గడ్డూలికాప్రవాహన్యాయము. న్యా. గడ్డరిక = గొట్టె. ఒక గొట్టె ప్రవాహమునఁ బడఁగా దానివెంటనే వచ్చుచున్న మందగొట్టె లన్నియును బడును. "అంధపరంపరాన్యాయము" వంటిది.
గడ్డి, దే. వి. కసవు: చూ, తృణము. (పచ్చిగడ్డి, ఎండుగడ్డి అని ద్వివిధము. ఎండుగడ్డి = వట్టిగడ్డి అని వాడుక.)
గడ్డికట్టుట, దే. వి: చూ, ఆబంధము. 1.
గడ్డిగఱచుట, జా. 1. చిక్కులుఁబడుట; 2. లంచములుఁదిట్టుట; వా. 3. గడ్డి నోటఁబెట్టుకొని తినుట.
గడ్డితినుట, —పై.—
గడ్డిపాము, దే. వి. ఒకానొక పాము: చూ, సర్పము. 1-ళ-(౨౮).
గడ్డిపిట్ట, ద్వ. వి. ఒకరకము పిట్ట: చూ, పక్షి.
గడ్డిపెట్టు, వా. స. క్రి. 1. చీవాట్లుపెట్టు: (గోదావరీమండలమున వాడుక): 2. గడ్డితినిపించు.
గడ్డిబొద్దు, దే. వి. 1. చుట్టకుదురు, చంద్రరేఖావిలాపము. 1, అ. 69: చూ, మట్టు. 8; వా. వి. 2. పొడవుగను గుంపుగను చుట్టి బండిమీఁదవేయు ఎండుగడ్డిచుట్ట: చూ, బొద్దు. 2. (గోదావరీప్రాంతమున వాడుక.)
గడ్డిమేటి, వా. వి. కసవుఁగుప్ప: చూ, మేటి.
గడ్డివామి, వా. వి. —పై.—
గడ్డిమొలత్రాడు, దే. వి. ముంజదర్భల మొలత్రాడు, ముంజ: చూ, సూత్రము. 1.
గడ్డు, దే. విణ. 1. అసాధ్యము: చూ, ముగ్గొయ్య (రూ-గంటు-గడుసు; 2. మిక్కిలి. "గడ్డపనులు - గడ్డుఱుకు" మొ: చూ, హెచ్చు. 1; 3. బలాత్కారము: చూ, హఠము.
గడ్డుకము, పం. వి. అ. పుం. రూ-గడ్డూకము. జలపాత్రము: చూ, పాత్రము. 6.
గడ్డుకొను, దే. అ. క్రి: చూ, ముమ్మరించు.

గడ్డూకము, సం. వి. అ. పుం: చూ, రూ-గడ్డుకము.
గడ్డెనబొద్దు, దే. వి: చూ, బాలక్రీడ.
గణకకర్మము, సం. వి. అ. న. లెక్కవ్రాయుట.
గణకర్ణిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, పెద్దపాఁపర*.
గణకి, సం. వి. ఈ. స్త్రీ. జ్యోతిషకస్త్రీ: (చూ, స్త్రీ. 1-౧౫౪.)
గణకుఁడు, సం. వి. అ. పుం. జ్యోస్యుఁడు: చూ, సాంవత్సరుఁడు; 2. = కరణము: చూ, పంచీకరుఁడు. (రూ-గణికుఁడు.)
గణగణ, దే. వి. 1. ఘంటాధ్వనియందగు ననుకరణము: చూ, హూహూ; 2. చుఱుకుగా మాటలాడుటయందగు ననుకరణము: చూ, హూహూ.
గణచక్రికము, సం. వి. అ. న. ధార్మికులు కలసి భోజనము చేయుట.
గణదేవతలు, అం. 1. ఆదిత్యులు పన్నిద్దఱు.— ఇంద్రుఁడు, ధాత, పర్జన్యుఁడు, త్వష్ట, పూష, అర్యముఁడు, భగుఁడు, వివస్వంతుఁడు, విష్ణువు, అంశుమంతుఁడు, వరుణుఁడు, మిత్రుఁడు; 2. విశ్వేదేవులు పదుగురు.— వసుదంధులు, కర్తుదక్షులు, కాలకాములు, ధురివిరోచనులు, పురూరవాద్రివులు; 3. వసవులు ఎనమండ్రు.— ఆపుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, అధ్వరుఁడు, అనిలుఁడు, ప్రత్యూషుఁడు, అనలుఁడు, ప్రభానుఁడు; 4. తుషితులు ముప్పదియాఱుగురు; 5. భాస్వరులు అఱువది వలుగురు; 6. అనిలులు నలుబది తొమ్మండ్రు; 7. మహారాజికులు (మహారాజులు) రెండువందల యిరువది మంది; 8. సాధ్యులు పండ్రెండుమంది.— మనుఁడు, హనుమంతుఁడు, విష్ణువు, ధర్ముఁడు, నారాయణుఁడు మొదలగువారు; 9. రుద్రులు పదునొకండుమంది.— అజుఁడు, ఏకపాదుఁడు, అహిర్బుధ్న్యుఁడు, త్వష్ట, రుద్రుఁడు, హరుఁడు, శంభుఁడు, త్ర్యంబకుఁడు, అపరాజితుఁడు, ఈశానుఁడు, త్రిభువనుఁడు.
గళము, పా. 3. దీనికి ఉపమానములు.— శంఖము, పోఁకకుత్తుక.
గణన, సం. వి. ఆ. స్త్రీ, అ. న. 1. = గడన. ఎన్నిక: చూ, సంకల్పము; 2. రూ - గణనము. లెక్కపెట్టుట: చూ, సంఖ్య. 1.
గణనము, సం. వి. అ. న. లెక్కపెట్టుట: చూ, రూ-గణన. 2.
గణనాయిక, సం. వి. ఆ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1.
గణనీయము, సం. విణ. లెక్కపెట్టఁదగినది (నక్షత్రాదులు): చూ, సంఖ్యేయము (రూ-గణేయము-గాణేయము.)
గణపతి, సం. వి. ఇ. షం: చూ, వినాయకుఁడు. 1.
గణపతీసుతుఁడు, అం. కాశీరాజు: చూ, రాజు 1-ఓ.
గణపర్వతము, సం. వి. అ. పుం. కైలాసము: చూ, పర్వతము. (ఇట్లు గణాచలము.)
గణము, సం. వి. అ. పుం. 1. గుంపు: చూ, సమూహము; 2. ప్రమథుల సమూహము: చూ, సమూహము; 3. సేనావిశేషము. (ఇరువదియేడు రథములు అన్ని యేనుఁగులు ఎనుబదియొక్క గుఱ్ఱము నూటముప్పదియేవురు కాల్వారును

గలది.): చూ, వేన. 1-ం; (మూఁడుగుల్మము లొకగణము); అం. 4. గురులఘువర్ణముల కూడిక కలది. సామాన్యముగా గురులఘువులు మూఁడుకూడినది గణము. కాని రెండు-మూఁడు-నాలుగు-ఐదు వర్ణములుగల గణములుం గఁవు: చూ, అష్టగణలక్షణము-ఉపగణము లు. (సులభముగ గుర్తించు శ్లోకము. - "ఆదిమధ్యావసానేషు యరతా యాంతి లాఘవం. భజసా గౌరవంయాంతి మనౌతు గురులాఘవే." మఱియు-న, హాలు (2) సూర్యగణములు; భ, ర, త, నగ, నల, సలములు 8) ఇంద్రగణములు: తగ, తల, రగ, రల, భగ, భల, మల, సగల, నలగ, నగగ, నలల. సగల, సలగ, సలల లు (14) చంద్రగణములు, చంద్రగణము లక్కరాదు లందగు, శ్లో॥ పామస్వారో విసర్గాంతో దీర్ఘోయుక్త పదశ్చయః। గురు మేతం విజానీయా దన్యో లఘుహ్యాదాహృతః॥ తఱుచుగ నింద్ర సూర్యగణములె యుపయుక్తములు. పద్యములనుబట్టి యీ యీ గణములు నిన్నిగణములు నని నియమముండును.

గణరాత్రము. సం. వి. అ. న. పెక్కు రాత్రుల సమూహము: చూ, రాత్రి.

గణరూపకము, సం. వి. అ. పుం. వెట్టిజిల్లేకు, జిల్లేకు (అని కొందఱు)*: చూ, వికీరణము.

గణరూపము, సం. వి. అ. పుం. అర్కము*: చూ, వికీరణము.

గాణరూపి, సం. వి. న్. పుం. తెల్లజిల్లేడు*: చూ, వికీరణము.

గణపతి, సం. వి. ఈ. స్త్రీ. ధన్వంతరితల్లి: చూ, పాలకాఖ్య.

గణపతీసుతుఁడు. సం. వి. అ. పుం. దివోదాసుఁడను రాజు: చూ, రాజు. 1.

గణహాసకము, సం. వి. అ. పుం. 1. నల్లకచోరము, చోరమను గంధద్రవ్యము (వాడుక)*: చూ, రాజార్హము; 1-ం౩; 2. చండయను గంధద్రవ్యము: చూ. రాజార్హము: 1-ం౦; 3: చూ, బలురక్కసి*.

గణహాసము, సం. వి. అ. పుం. చోరమను గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-ం౩.

గణాగ్రణి, సం. వి. ఈ. పుం: చూ, వినాయకుఁడు. 1.

గణాధిపతి. సం. వి. ఇ. పుం. 1: చూ, శివుఁడు, 2: చూ. వినాయకుఁడు. 1. (ఇట్లు గణాధిపుఁడు.)

గణి, సం. వి. ఇ. పుం. 1: చూ, గణనము; 2. సాంగముగా వేదాధ్యయనము చేసినవాఁడు. (అనఁగా బుక్కు--యజుస్సు-సామము-అథర్వణవేదములను, శిక్ష-వ్యాకరణము-ఛందస్సు-నిరుక్తము-కల్పమను ఆఱు వేదాంగములను జదివినవాఁడు.): (సం. ప.) అధ్యాపకుఁడు, ఉపాధ్యాయుఁడు, గురువు.

గణించు, సం. స. క్రి. 1. ఎంచు: చూ, లెక్కించు: 2: చూ, లక్ష్యపెట్టు.

గణిక, సం. వి. ఆ. స్త్రీ. 1. బోగముది: చూ, వేశ్య; 2: ఆఁడేనుఁగు: చూ, హస్తి: 1-౩౫; 3. అడవిమొల్ల*: చూ, యూథిక. 1; 4. శతపుష్పి*: చూ, సదాప; 5. ఇల్లింద*: చూ, మాతులాంగము; 6. నెల్లి. కూరనెల్లి (అని కొందఱు)*: చూ, శ్రీపర్ణము. 1.

గణికారిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, గణిక. 6*.

గణికుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ-గణకుఁడు. (అని కొందఱు.)

గణితము, సం. వి. అ. న. 1. అంకవిద్య: చూ, సంఖ్య. 1: (చూ, గణితశాస్త్రము); విణ. 2. ఎంచఁబడినది.సంఖ్యాతము: చూ, సంఖ్య. 1; అం. 3: చూ, అవధానము లు.

గణితములు, అం. అంకగణితము, క్షేత్రగణితము.

గణితవ్యము, సం. విణ. ఎంచఁదగినది: చూ, సంఖ్యేయము.

గణితశాస్త్రము, సం. వి. అ. న: చూ, అంకగణితము.

గణితి, వా. వి. ఎంచఁదగినలెక్క. "మనుష్యుల గణితి, పశువుల గణితి." మో.

గణిల్లు, దే. వి. ఎద్దు అంకెవేయుట లోనగువానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

గిణుతి, వై. వి. 1. = గణన. ఎన్నిక: చూ, సంకల్పము; 2. పొగడ్త: చూ, స్తోత్రము; 3. గుఱి: చూ, లక్ష్యము. 1.

గణుతించు, వై. స. క్రి. 1. ఎంచు: చూ, లెక్కించు; 2. పొగడు: చూ, స్తుతించు; 3. లెక్కపెట్టు: చూ, లెక్కసేయు.

గణుతిచేయు, వై. స. క్రి. ఎంచు: చూ, లెక్కించు.

గణెము, దే. వి. వేషధారులు ధరించెడు లక్కసొమ్ము: చూ, భూషణము. 2.

గణేయము, సం. విణ: చూ. రూ-గణనీయము.

గణేరుక, సం. వి. ఆ. స్త్రీ. కుంటెనక త్తె: చూ, శంభళి.

గణేరువు, సం. వి. ఉ. స్త్రీ. 1. బోగముది. చూ, వేశ్య; 2. ఏనుఁగు: చూ, హస్తి: 1-(౩౫); పుం. 3. కొండగోఁగు*: చూ, మృదుద్రుమము.

గణేశకుసుమము, సం. వి. అ. పుం. ఎఱ్ఱగన్నేరు*: చూ, హయమారకము.

గణేశభూషణము, సం. వి. అ. న. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 1.

గణేశుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

గణోత్సాహము, సం. వి. అ. పుం. కుచ్చులమీను: చూ. మత్స్యము. 1.-౨౬.

గణ్యుఁడు.సం. విణ. ఎంచఁదగినవాఁడు: చూ, సంఖ్యావంతుఁడు.2.

గతజలసేతుబంధనన్యాయము, న్యా. నీరు పోయిన తరువాత గట్టువేసిన విధము.

గతజలసేతుబంధనము, జా. గతించినదానికి విచారించుట. నీరు పోయినతరువాత నేతువుగట్టుట. "చ. గతజలసేతుబంధనము గాదె యికం బరితాపమొందుటల్." (శంతనూపాఖ్యానము.)

గతజీవస్యపునఃకిమౌషధైఃకిం, న్యా. చచ్చినవాఁకి మందులెందుకుఃకిం

గతపడు, మి. అ. క్రి. (గతము + పడు) 1. కడచు: చూ, సను. 3: 2. చచ్చు: చూ, సమయు.

గతము, సం. వి. అ. న. 1. పోక: చూ, ప్రయాణము: విణ. 2. పోయినది: చూ, హితము. 3; 3. తెలియఁబడినది. పొందఁబడినది. (అవి కొందఱు): చూ, వ్యక్తము. 2.

గతసన్నకము. సం. వి. అ. పుం. మదముడిగిన యేనుఁగు, విర్మదము: చూ, హస్తి. 1-(౩౩).

గతానుగతికో లోకో నలోకః పారమార్థికః, న్యా. లోకులు ముందుఁ బోవువానిని వెంబడించిపోవుదురు. కానీ పరమార్థముఁ దెలిసి వెంబడింపరు.

గతి, సం. వి. ఇ. స్త్రీ. 1. పోక. (గతులు మూఁడు:– దానము, భోగము, నాశము): చూ, వర్తనము. 1; 2. = గండి. త్రోవ: చూ, మార్గము. 1; 3 నారిపుంటికఁటిత్రోవ; 4. ఉపాయము: చూ, వెరవు; 5. తెలివి: చూ, బుద్ధి; 6. బాల్యము లోనగు దశ: చూ, వయస్సు. 1; 7. చందము. (ఈ యర్థమునకు పెనుఁగున వాఁడుక.): చూ, విధము. 1; 8. మూఁడునొకటి: చూ, నాలుగు; 9. సెలవేసిన కుఱుపు: చూ, వ్రణము. 1–ఎ; 10. పయనము: చూ, యాత్ర; 11. బ. అవస్థ, దశ: (చూ, అవస్థలు, ద్వాదశావస్థలు); అం. 12. పురుషలక్షణాంగము లలో నొకటి. (గతి. = నడక:— వృషభము, సింహము, శార్దూలము, గజము, హంసగతిగలిగిన రాజగు; ఱుకగతి భోగియగు; శ్వాన, ఉష్ట్ర, మహిష, సూకరగతులైన భాగ్య హీనుఁడగు; నీటితరగలగతి ద్రవ్యక్షయమగు; కాకగతి దుఃఖకరము; ఉలూకగతి రోగకరము): చూ, లక్షణాంగ ములు; 13. స్త్రీ లక్షణాంగములలో నొకటి: (గతి.=నడక:– హంసవలె నేను గువలెనున్న రాజపత్నియగు భూమి యదురునట్లు నడిచిన సర్వజనవిరోధురాలగు.): చూ, స్త్రీ లక్షణాంగములు; 14: చూ, గుణములు.

గతించు, సం. అ. క్రి; చూ, గతపడు.

గతిభేదములు, అం. ఋషి, స్నాతకుఁడు, యతి, స్థాండిలుఁడు, ద్వ్యాతిగుఁడు, మూలికుఁడు, లోచకుఁడు, ఔర్వుఁడు, ఖపుటుఁడు. (9).

గతిల, సం. వి. అ. స్త్రీ. గతీయనునది; చూ, నది.

గతివిశేషములు, అ.. అశ్వశాస్త్రమునందలి (వీధిలో) గతివిశేష ములు:– ఉరశ్చాలి, శిరశ్చాలి, పృథులము, బధ్యమానకము, ఆలీఢము, ప్రత్యాలీఢము, ఉపధ. పాదచారి. సర్వగము. (9).

గతుకు, దే. వి. 1. రూ-గదుకు. ఎంగిలితినుట: చూ, సాపాటు; స. క్రి. 2. రూ-గదుకు. ఎంగిలితిను: చూ, సాపడు. (కతుకు అనియు వాడుక.)

గతులు, అం. మల్లశాస్త్రములోనివి.–హరి, గజము, వ్యాఘ్రము, పక్షి, నరుఁడు, మహిషము, జంబుకము, మర్కటము (కుక్కటమని కొందఱు), హరిణము, మార్జాలము, చటకము, తాండవము; (12): చూ, మల్లశాస్త్రము.

గత్త, దే. వి. రూ-గత్తము. ఎరువు: చూ, పిడక.

గత్తము, దే. వి —పై.—

గత్తర, దే. వి. 1. ఉపద్రవము: చూ, విపత్తు: 2. దోషము యొక్క ప్రకటనము: చూ, రద్దు. 2; విణ. 3. దోషమువలన ప్రకటితమైనది: చూ, రద్దు. 2.

గత్తు, దే. వి. మూత్రగంధము (గచ్చుకంపు-గస్తుకంపు అని వాడుక): చూ, వాసన. 1–ళ.

గద, సం. వి. అ. స్త్రీ. 1. = గుదియ. నాలుగుమూరలు నిడివి గల దండము: చూ, బాణము. 1–౧౫; (1–౪౦); 2. పాడిరి*: చూ, స్థాలి. 2; అం. 3: చూ, విష్ణ్వాయుధములు; 4: చూ, మువ్వదిరెండాయుధములు: (చూ, బాణము. 1.)

గదమాయించు, వా. క్రి: చూ, గద్దించు.

గదము, సం. వి. అ. పుం. తెవ్వలివిషము (అనికొందఱు): చూ, రోగము. 1.

గదయిత్నువు, సం. విణ. ఉ. 1. కాముకుఁడు: చూ, పంపు కాఁడు; 2. మిక్కిలి అసహ్యముగ మాటలాడువాఁడు, జల్పా కుఁడు (పుంలింగమని కొందఱు): చూ, వక్త. 1.

గదాఁబరము, సం. వి. అ. పుం. మబ్బు: చూ, మేఘము. 1. (గదాంబరము అనియు.)

గదాఖ్యము, సం. వి. అ. న. కుష్ఠము: చూ, సితము. 1–౫.

గదాగదులు, సం. వి. అ. పుం. స్వర్వ్యెమ్మలు.

గదాగ్రజుఁడు, సం. వి. అ. పుం. గదునియన్న: చూ, విష్ణువు 1.

గదాగ్రజి, సం. వి. ఈ. పుం. శీయరోగము: చూ, దగ్గు, (ఇకారాంతమని కొందఱు).

గదాధరుఁడు, సం. వి. అ పుం: చూ, గదాగ్రజుఁడు.

గదాభృత్తు, (గదాభృకుఁడు) సం. వి. త్. పుం. —పై.—

గదారాతి, సం. వి. ఇ. పుం. ఔషధము: చూ, మందు. 1.

గదాహ్వము, సం. వి. అ. న: చూ, గదాఖ్యము.

గది, సం. వి. న్. పుం. 1. గదనుధరించినవాఁడు: చూ, విష్ణువు. 1; విణ. 2. తెవులుగలవాఁడు: చూ, వ్యాధికుఁడు; దే. వి. (1) ఇంటిలోపలి యఱ: చూ, సదనము. 1. "పడకగది, వంటిగది." మొ; (2) రెండుచూలముల మధ్యదేశము. కాను (అని వాడుక), కాళీభాగము.

గదుఁడు, సం. వి. అ. పుం. కృష్ణుని తమ్ముఁడు, కృష్ణునియన్న (అని కొందరు).

గదుకు, దే. స. క్రి: చూ, రూ-గతుకు.

గదుగుడు, దే. వి. గళనము. ఆం, వదా. నర. 109: చూ, జాఱుఁడు.

గదుము, దే. స. క్రి. రూ-గద్దించు: చూ, జళిపించు.

గదుముకొను, దే. స. క్రి.—పై.—(స్వార్థముఁకొను).

గదుపు, దే. వి. చెడుకంపు, పాండు. 2, ఆ. 56: చూ, వాసన. 1–ళ.

గద్గదము, సం. విణ. = గగ్గు. 1. డగ్గుత్తికపడినది (మాట): చూ, శబ్దము. (2.—౨ళ.); 2: చూ, గద్గదస్వరము. 2.

గద్గదస్వరము, సం. వి. అ పుం. 1. ఎనుపోతు: చూ, మహిషము; 2. మన్మనము, డగ్గుత్తికపడిన యెలుఁగు చూ, స్వరము. 2–౪౬–(౨౧).

గద్గదిక, సం. వి. ఆ. స్త్రీ = గగ్గ: చూ, గద్గదము.

గద్ద, వై. వి. = గృధ్రః. రూ-గ్రద్ది: దాక్షియ్యము: చూ, హరి వాహనుఁడు. 1–౧.

గద్దకత్తె, వై. వి. అసాధ్యురాలు (రూ - గద్దఱి - గడుసు - గరాసు): చూ, స్త్రీ. 1–౪౯.

గద్దగోరు, వై. వి. 1– = గృధ్రనఖర, గరుడిగోరు రూ-గ్రద్దగోరు: చోరసాధనవిశేషము. ములుబంతి: చూ, రిష్టి. 2–౨౩; వా. వి. 2. అందమునకై తాళపుచెవులగుత్తిలో తగిలించి మొలత్రాడున నుంచుకొనెడి వెండిలోనగువాని అభరణము: చూ, భూషణము. 2.

గద్దన. దే. వి. గద్దింపు.

గద్దముక్కుచేఁప, ద్వ. వి. కంకత్రోటమనుచేఁప: చూ, మత్స్యము. 1.

గద్దముక్కువాఁడు, ద్వ. విణ. రూ-గ్రద్దముక్కువాఁడు: చూ, వాఁడిముక్కువాఁడు.

గద్దటి, దే. వి. దిట్టతనముకలది. "గద్దటిగద్ది" : చూ, స్త్రీ. 1-ఴ.

గద్దటికాఁడు, దే. విణ. దిట్టతనము కలవాఁడు. అచ్చ.సుం, కాం. 12 : చూ, దిట్టఁడు. (స్వార్థమునకాఁడు)

గద్దించు, వై. అ. క్రి=గర్జించు,కోపమున అదలించు. రూ-గదుము, గదుముకొను: చూ, గదుము (దేశ్యమని శబ్దరత్నాకరము.)

గద్దియ, వై. వి. రూ-గద్దె. 1: చూ, సింహాసనము, 2 = ఖటికా. ఉన్నతపీఠము. పీఠము (అని కొందఱు.): చూ, సింహాసనము., 1-3; 3. = గద్యాణ. దీనారము, పైఁడినాణెము: చూ, లోహము. 1.

గద్దువ, వై. వి. గండ. గడ్డము: చూ, శ్మశ్రువు (దేశ్యమని శబ్దరత్నాకరము.)

గద్దె, వై. వి. = : చూ, రూ-గద్దియ.

గద్దెకాకులది, ద్వ. వి. ఒకరకము కోడి: చూ, పుంజు.

గద్దెపొంకము, ద్వ. వి. 1. పరువునకుఁ దగిన గౌరవంపుమాట: చూ, శబ్దము. 2.—30; జూ. 2. అధికారి పీఠముపైఁ గూర్చుండి చెప్పుమాటలు.

గద్య, అం. (గద్యము) అసంఖ్యాబద్ధములగు రగడ, గద్య, ద్విపద, దండకము, మంజర్యాదులలో నిదియొకటి: (చూ, గద్యము.)

గద్యకావ్యము, అం:చూ, కావ్యము. ఇది పద్యకావ్యమువలె ఛందోబద్ధముగాదుగాని తక్కిన సకల లక్షణములు కలిగియుండును. నీతిచంద్రిక॥ మొ.)

గద్యము, పం. వి. అ. వ. 1. = గద్దె. వచనము. (గద్య అని వాడుక) (యగణతిగణజగణాదులును, పాదములేని కవనము.) (సూ.) గద్యంబున నుచ్చారణ శ్రవణపారుష్య విరహితంబుగ యథాయోగ్యత వక్త యిచ్చకొలఁది సంధి విభక్తీయనగు.); 2. చెప్పఁదగినది: చూ, శబ్దము. ఎ-ఎఴ.

గద్యాణము, పం. వి. అ. పుం.=గద్దె. 1. బంగారు వరహా. రెండుధరణములయెత్తు వెండి (అని కొందఱు): చూ, లోహము. 1.

గనగన, దే. వి. 1. తపించుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 2. మంటుట, నిప్పులు ఎట్టగ నగుట లోనగు వానియందలి ననుకరణము (కర్మధారయ సమాసమునందు దీనికి నిగాగమంబు వచ్చును. "గనగనని నిప్పులు": చూ, హూహూ.

గనప, దే. విణ. పెద్ద: చూ, విపులము (రూ - గఱువ - గజ - గంగ.)

గనపరాకులు, దే. వి. బ. గన్నేరాకులవంటి ముల్కాలు.

గనము, వై. వి. = ఘన. అధికము: చూ, హెచ్చు. 1.

గనయము, దే. వి. 1. సీవీబంధము: చూ, పోఁకముడి; 2. అటని. పా. 4, ఆ. 81: చూ, వింటికొప్పు.

గని, వై. వి. 1. = ఖని. బంగారులలోనగునని పుట్టుచోటు: చూ, భూమి. 1-ఁ-౫; 2. బిలము: చూ, రంధ్రము. 1.

గనిమ, దే. వి. మడికిఁ జుట్టు నేర్పఱచిన చిన్న కట్ట. రూ-గనిమె: చూ, నేతువు. 1-ఁ.

గనిమె.—వై.—

గనియ, వై. వి. = కణ. రూ-గనె. 1. ఖండము: చూ, శకలము. 4; 2. చెఱువు మొదలగువాని ఖండము: చూ, గండ్ర. 5.

గనీజు, దే. వి. ఒజ: చూ, నిచోళము (తలగడయొఱ = గలీబు అని వాడుక).

గనుపు, దే. వి. 1. రూ-కనుపు. వెదురు చెఱుకు లోనగువానియం దెడ నెడ నేర్పడియుండు ముడి, పర్వము: చూ, బుఁవి; వా. 2. దెబ్బవాపు: చూ, బొప్పి.

గనె, వై. వి. = : చూ, రూ- గనియ.

గన్నేర, వై. వి. = కరవీరము. రూ-గన్నెరు-గన్నేరు. (ఎఱ్ఱగన్నేరు, తెల్లగన్నేరు, పచ్చగన్నేరు అని త్రివిధము): చూ, హయమారకము (దేశ్యమని శబ్దరత్నాకరము.)

గన్నెరాకమ్ము, ద్వ. వి. (గన్నెరు + ఆకు + అమ్ము) గన్నేరాకువంటి యలఁగుగల బాణము: చూ, బాణము. 1-ఎఒ.

గన్నెరు, వై. వి. = : చూ, రూ-గన్నెర.

గన్నేరు, వై. వి. = —వై.—

గపటిక, సం. వి. అ. స్త్రీ. = గంపె, వరిగపైరు. పెద్దారుగపైరు: చూ, స్తంబకరి. 1—ఎ-౪. (సస్యము. 1.)

గప్పాలు, వా. బ. గొప్పలు. టప్పాలు, డచ్చీలు, డబుక్కాలు, డాబులు. డాబుసరులు, బడాయిలు. వంకాయకోఁతలు, సొరకాయకోఁతలు, (అతిశయపుమాటలు).

గబాలు, వా. వి. దాఁటుటయందగు ధ్వన్యనుకరణము: చూ. హూహూ.

గబీగుబీ, వా. వి. నేల అదరునట్లు వడిగా నడచుట, గ్రుద్దుట లోనగువానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

గబీలు, వా. వి. మండుట, కూలుట, గ్రుద్దుట లోవగువానియం దగు ధ్వన్యనుకరణము: చూ: హూహూ.

గబుకు, వా. వి. రూ-గబుక్కు, చటుకు, "గబుకున గ్రుద్దినాఁడు." "గబుకు గబుకు ముద్దలు మ్రింగినాఁడు."

గబుక్కు. — వై.—(అవ్య. గబుక్కున, చటుక్కున మొ.) "గోడ గబుక్కున కూలినది.' (వాడుక.)

గబ్బ, వై. = కపటము. కూబీ: చూ, వ్యాజము. 1.

గబ్బాటు, దే. వి. 1. కలఁత: చూ, సంతాపము; విణ. 2. వెలతక్కువైనది. అనర్ఘము. (పసుపు, కంద, చేమ, గెనసు, పెండలము మొ.)

గబ్బి, వై. వి. 1. కపటము. ఆం. భా. ప్ర. 138: చూ, వ్యాజము. 1; 2. = గర్వగాంభీర్యమును బట్టి కుక్కకిమ్మఁబడిన పేరు. స్వా. 4, ఆ. 32: చూ, శివఁగి. 2; విణ. 3. = గర్వి, గర్వము గలవాఁడు: చూ, పొగరుఁబోతు.

గబ్బిడము, దే. వి. రూ-గబ్బిలము: చూ, తైలపాయిక. (రూ. గబ్బిడా-గబ్బిడాయి-గబ్బిలము-గబ్బిరాయి-గబ్బిలాయి.)

గబ్బిడా, —వై.—

గబ్బిడాయి, —వై.—

గబ్బిరాయి, —వై.—

గబ్బిలము, —పై.—
గబ్బిలాయి. —పై.—
గబ్బిలి. దే. వి. రూ-గుప్పిలి. పిడికిలి, ముష్టి: చూ, హస్తము. 1-౨ం.
గబ్బిస, దే. వి. ఒకానొక మూలిక*: చూ, వృశ్చికము.
గబ్బు. దే. వి. 1. చెడుకంపు. జై. 3, ఆ. 74: చూ, వాసన; 1-ళ; 2. గంధము. ఆం, భా.ప్ర. 106: చూ, వాసన; వై. వి. 3. = గర్వము. పాండు. 1, ఆ. 117: చూ, హంకారము; 4. మత్తు: చూ, మదము 1; 5. కక్కుభము: చూ, బెళగువ్వ.
గబ్బుచీఁకటి, దే. వి. గాఢాంధకారము: చూ, మేచకము. 1.
గబ్బుచెంకమొకము, ద్వ. వి. ఏనుఁగు: చూ, హస్తి.
గబ్బులుఁగు, దే. వి. ఒకరకము శకునపుపక్షి, భాసంతము: చూ, బెళగువ్వ.
గభస్తి, సం. వి. ఇ. పుం. 1. సూర్యకిరణము, సూర్యచంద్రాదుల రశ్మి (అవి కొందఱు): చూ, హాయనము. 2; 2. ఇనుఁడు: చూ, సూర్యుఁడు; 3. ఆగ్నాయి, స్వాహా, అగ్నిపెండ్లామ: చూ, భార్య. 1-౨; అం. 4: చూ, ఖండములు
గభస్తిమంతుఁడు, సం. వి. త్. పుం: చూ, సూర్యుఁడు.
గభస్తిహస్తుఁడు, సం. వి. అ. పుం. —పై.—
గభస్త్యస్త్రము, అం: చూ, అస్త్రములు: (చూ, బాణము. 1. శస్త్రములు, ముప్పదిరెండాయుధములు.)
గభీరము, సం. వి. అ న. = 1: చూ, రూ-గంభీరము. 6; విణ. 2. నీచస్థానము: చూ, స్థానము. 1; విణ. 3: చూ, రూ-గంభీరము. 7.
గభీరిక, సం. వి. ఆ. స్త్రీ. బృహద్ధక్కా: చూ, వీణ. 1-౩౬.
గభీరిమ, సం. వి. న్. పుం: చూ, రూ- గంభీరమ.
గభోలికము, సం. వి. అ. పుం. చిఱుసెనగలు: చూ, సెనగలు.
గభోళి, సం. వి. ఇ. స్త్రీ. ఒఅగుచిండు : చూ, లోడు.
గమకము, సం. వి. అ. పుం. 1. సంగీతశాస్త్రమునందలి స్వర విన్యాసభేదము: చూ, స్వరము. 2—౩౬; 2. క్రిందిపెదవి క్రింది గుంట: చూ, పెదవి: (చూ, రంధ్రము. 1-౧౪.): విణ. 3. తోఁపఁజేయునది; అం. 4: చూ, అష్టాదశపదార్థములు; దే. వి. (1) లావు: చూ. స్థూలము 2; (2) ఆధిక్యము: చూ, పెచ్చు. 1: (3) ప్రయత్నము: చూ, యత్నము; విణ. (4) మనోజ్ఞము: చూ, హృద్యము.
గమకములు, అం. రిరిపువు, స్ఫురితము, కంపితము, లీనము, ఆదోళితము, వల్లి, త్రిభిన్నము, కురళము, ఆహతము, ఉల్లాసితము, ప్లాలితము, గుంఫితము, ముద్రితము, నామితము, మిశ్రము. (15): (చూ, దశవిధగమకములు.)
గమకారిత్వము, సం. వి. అ. న: చూ, రభసము.
గమకించు, దే. అ. క్రి: చూ. యత్నించు.
గమగమ, దే. వి. వాసనకొట్టుటయందగు ననుకరణము. స్వా. 2, ఆ. 55: చూ, హూహూ.
గమగమించు, దే. అ. క్రి. గమగమయని వాసనకొట్టు: (తె. వ.) గమాయించు.

గమథుఁడు, సం. విణ. తెరువరి: చూ, పాంథుఁడు.
గమనము, సం. వి. అ. న. 1. రూ గమము. పోఁక: చూ, వర్తనము. 1; 2: చూ, ప్రయాణము 3. తలఁపు: చూ, స్మృతి. 1; 4. కోరిక : చూ, వాంఛ; అం. 5: చూ, కర్మములు.
గమనించు, సం. అ. క్రి. 1. పోవు : చూ, వెళ్ళు. 3; 2. తఁచు : చూ, యోచించు.
గమనిక, సం. వి. ఆ. స్త్రీ. 1. నడవడి : చూ, వర్తనము. 1; దే. వి. (1) చందము : చూ, విధము. 1.
గమము, సం. వి. అ. పుం. 1. నడవడి : చూ, వర్తనము. 1; 2. పయనము : చూ, ప్రయాణము; 3. త్రోవ : చూ, మార్గము. 1.
గమళ్ళవాఁడు, దే. వి. క్షత్రియస్త్రీకి శూద్రునకుంబొడమి అయిదు విధములఁ సారాయి నమ్మువాఁడు : చూ. సురాజీవి.
గమాయించు, దే. అ. క్రి : చూ, గమగమించు.
గమి, సం. విణ. న్. 1. తెరువరి: చూ, పాంథుఁడు; దే. వి. (1) గుంపు. రూ - గుమి గుమురు - గుబురు; చూ, సమూహము; విణ. 2. తఱచు : చూ, మొత్తము.
గమించు, సం. అ. క్రి. పోవు. రూ.గమియించు: చూ, వెళ్లు. 3.
గమికత్తె, ద్వ. వి. అంతఃపురమునందు కావలియుండెడు ఆఁడుది. శకాం. 4, ఆ. 164 : చూ, స్త్రీ.
గమికాఁడు, దే. వి. 1. కాకి: చూ, వాయసము; 2. అధిపతి : చూ, ప్రభువు 2; 3 దళపతి: చూ, సైనికుఁడు; 4. అల్ప సైన్యాధిపతి: చూ, సైనికుఁడు. (ఆం. భా. ద్వి. 184.): 5. ముఖ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.
గమికొను, దే. అ. క్రి. అంటలుగట్టు: చూ, ప్రోగుపడు.
గమియించు, సం. అ. క్రి: చూ, రూ-గమించు.
గమిష్ణువు, సం. వి. ఉ. పుం. 1. కురుక్షేత్రము: చూ, దేశము; 2. గాలి: చూ, వాయువు.
గమ్మత్తు, వా. వి. 1. వేడుక; 2. తమాషా; 3. కనుకట్టు; 4. రహస్యము.
గమ్ము, దే. వి. 1. వాసనకొట్టుటయందగు ననుకరణము. వసు. 5, ఆ. 106: చూ, హూహూ; వా. వి, 2. తుమ్మబంక: చూ, జిగురు.
గమ్మున, వా. అవ్య. త్వరితముగ "గమ్మున వెళ్ళరమ్ము."
గమ్యము, సం. విణ. పొందఁదగినది: చూ, ప్రాప్యము.
గయ, సం. వి. అ. స్త్రీ. 1. ఫల్గునీనదీతీరమున నుండు గయయను పట్టణము: చూ, దేశము, 2. తీర్థవిశేషము: చూ, భూమి. 1-౧; అం. 3: చూ, క్షేత్రములు. (విశేషము.—శిరోగయ-గయ, నాభిగయ-భువనేశ్వరము, పాదగయ-పీఠికాపురము.)
గయము, సం. వి. అ. పుం. పశువు: చూ, మృగము. 1.
గయావళీబ్రాహ్మణులు, అం. 1. పూర్వరబ్రాహ్మణులలో నొక తెగవారు. వీరు యజుర్వేదులు. ఖేడాజిల్లాలో చేరిన అదాన నడ్యాదగ్రామములయందుఁ గానంబడియెదరు: చూ, బ్రాహ్మణులు: 2. గయయందలి ఫల్గునీనదియందు పిండములమ వేయించు క్షేత్రపౌరోహితులు. (గయావాలా.)

గయాళము, రూ-గయ్యాళము. ధిక్కారపుమాట: చూ, శబ్దము. 2-బి.

గయాళి, దే. విణ. ధిక్కరించుచు మాటలాడునది. రూ-గయ్యాళి: చూ, స్త్రీ. 1-ఆఒ-(ం).

గయాళించు, దే. అ. క్రి. ధిక్కరించి మాటలాడు: చూ, రూ-గయ్యాళించు.

గయాళు, దే. వి. రూ-గయ్యాళు. వేద్యముచేయుటకుఁ దగవి పొలము: చూ, భూమి. 1-ఇం.

గయిరమ్మ, వై. వి. = గౌరి: చూ, రూ-గవరమ్మ. (వాడుక). "గయిరమ్మ పండుగ": చూ, పార్వతి. 1.

గయుఁడు, సం. వి. అ. పుం. 1. ముక్కంటి: చూ, శివుఁడు; 2. గయుఁడను కోతి: చూ, వానరము; 1-ం-ఎ; 3. గయుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1-ళ; అం. 4: చూ, మహారాజులు-రాజు. 1.

గయ్యాళము, దే. వి: చూ, రూ-గయాళము.

గయ్యాళి, దే. విణ: చూ, రూ-గయాళి "నీవెంత గయ్యాళి గంపవే."

గయ్యాళించు, దే. అ. క్రి: చూ, రూ-గయాళించు. కళా. 3, ఆ. 222.

గయ్యాళు, దే. వి: చూ, రూ-గయాళు.

గర, సం. వి. ఆ. స్త్రీ. 1. భోజనము: చూ, సాపాటు; దే. వి. (1) మంటిగడ్డ, మంటిముద్ద: చూ, భూమి. 1.

గరకట్టు, దే. అ. క్రి. గడ్డకట్టు. జై. 6, ఆ. 196: చూ, ముద్దకట్టు (రూ-గరమును-గరవడు.)

గరకొను, దే. అ. క్రి. —వై.—

గరగ, వై. పి. = కరకా. రూ-గరిగ. 1. చిన్నకుండ, పెండ్లిలో వసంత ముంచెడు గరగముంత (అని కొందఱు): చూ, భాండము. 3-ంఅ; 2. నీళ్ళత్రాగుట లోనగువాని కుపయోగించెడు చిన్నపాత్రము: చూ, పాత్రము. 6; 3. గ్రామదేవత (అమ్మవారు) ఘటము. "నూకాలమ్మ గరగ": చూ, పాత్రము. 6.

గరగచ, దే. వి (గరగ + గడ) నూనె మొదలగునవి చిన్నోరుగల పాత్రములలోఁ బోయుటకు అనుగున ఆఁదోఁక వలె క్రోవియమర్చి చేసిన విశాలమగు ముఖపాత్రవిశేషము. గళ్ళు: చూ, పాత్రము. 6.

గరగముంత, వా. వి: చూ, గరగ. 1. 2.

గరగర, దే. విణ. నైర్మల్యము: చూ, సొచ్చెము. 2.

గరగరనివాఁడు, దే. వి. మేదుఁడు: చూ, మినమినఁవాఁడు.

గరగరిక, దే. వి. 1. నైర్మల్యము: చూ, గరగర; 2. అందము: చూ, సౌందర్యము; 3. తెలివి: చూ, బుద్ధి.

గరఘ్నము, సం. వి. అ. పుం. 1. నల్లగగ్గెర*: చూ, పర్ణాసము; 2. బర్బరము*: చూ, బారంగి.

గరఘ్ని, సం. వి. ఈ స్త్రీ. గరఘ్నియనుచేఁప: చూ, మత్స్యము. 1.

గరజి, సం. వి. ఇ. పుం: చూ, కరణము. 14: (చూ, కరణములు. 2.)

గరది, వై. వి. = : చూ, రూ-గరిడి. 2.

గరణము, సం. వి. అ. న. భోజనము: చూ, సాపాటు. (తెనుఁగు అని కొందఱు.)

గరదము, సం. వి. అ. న. విషము: చూ, విసము. 1.

గరదుఁడు, సం. విణ. విషముపెట్టువాఁడు.

గరపనేల, ద్వ. వి. మెరకనేల (గులకరాలచే గట్టియైనది): చూ, భూమి. 1-ళం.

గరభము, సం. వి. అ. పుం: చూ, రూ-గర్భము.

గరమాపంచకము, అం. రేలపండు, తుంగముస్తెలు, కరక్కాయ, కటుకరోహిణి, పిప్పలీమూలము. (5).

గరము, సం. వి. అ. పుం. 1. (గరము = గరజి): చూ, గరజి; 2.రూ-గరళము. కృత్రిమ విషము "గరస్తు కృతకమ్ విషమ్" అ. పా. వ్ర. భో: చూ, విసము. 1; 3. వత్సనాభి*: చూ, విష. 1; 4. ఒకానొక రోగము: చూ, రోగము. 1.

గరలారి, సం. వి. ఇ. పుం. మరకతమణి: చూ, రత్నములు. 1-ఇ.

గరవడు, దే. అ. క్రి. (గర + పడు): చూ, గడ్డకట్టు.

గరళము, సం. వి. అ. న. 1. విషము: చూ, విసము. 1; 2. సర్పవిషము: చూ, విసము. 1; (కడుపులోగాని పేగులలోగాని పుండుగల రోగులకు గరళముతోఁగూడిన మందులు వాడకూడదు); 3. వత్సనాభి*: చూ, విష. 1; 4. గార*: చూ, హింగుది; 5. కసవుప్రోగు: చూ, వెంటి; 6. కొలఁది: చూ, పరిమాణము.

గరళముఖము, సం. వి. అ. పుం. పాము: చూ, సర్పము. 1-గ.

గరవ్రితము, సం. వి. అ. పుం. నెమిలి: చూ, మయూరము.

గరాగరి, సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-ఖరాగరి*: చూ, దేవతాళము: వా. విణ. (1) ఉన్నదున్నటుల, సత్యమైనది. (తెలుఁగున గోదావరీమండల ప్రాంతమున వాడుక.)

గరాత్మకము, సం. వి. అ. న. శోభాంజనబీజము*: చూ, శిగ్రువు. 1.

గరాధిక, సం వి. ఆ. స్త్రీ: చూ, లక్క.

గరాసు, వై. విణ. 1. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2: 2. కుత్సిత స్త్రీ: చూ, స్త్రీ. 1-ళఒ; 3. = క్రవ్యాది. రక్కసి: చూ, రాక్షసి. 1.

గరి, సం. వి. ఈ. స్త్రీ: చూ, దేవతాళము*; వా. వి. (1) వాఁడి: చూ, వాలు. 6.

గరిండము, సం. వి. అ. న: చూ, పడక.

గరిఁకె, దే. వి: చూ, రూ-గఁరె. 1. (రూ-గఱిఁకె.)

గరిపూజలమెచ్చుగబ్బివేల్పు. మి. ద్వ. వి: చూ, వినాయకుఁడు. 1.

గరిగ, వై. వి. = కరకా: చూ, రూ-గరగ.

గరిడి, వై. వి. 1. చోటు: చూ, స్థానము. 1; 2. = ఖరళి. సామకూటము. రూ-గరిడీ-గరడి: చూ, సదనము. 1; 3 గడ సాదన. రూ-గరిడీ. కళా. 7, ఆ 34: చూ, సామి. 3; 4. దగ్గఱ. రాఘు. 2, ఆ. 18: చూ, సమీపము. 1.

గరిడిముచ్చు, ద్వ. వి. గడిమచ్చు. మంచివానివలె దగ్గఱఁజేరి

యుండి సమయముచూచి దొంగిలించెడు దొంగ. కళా. 2, ఆ. 45: చూ, హారకుఁడు.

గరిడియ, వై. వి. = కరండికా. పూలబుట్ట: చూ, సజ్జ.

గరిడీ, వై. వి (రూ-గరడి-గరిడి) 1. = ఖురళి. సాముఖాటము. వసు. 4, ఆ, 72: చూ, సదనము. 1; 2. గదసాదన: చూ, సాము. 3.

గరిత, వై. వి = గృహస్థా. 1. ఇల్లాలు: చూ, భార్య; 2. పతివ్రత. అచ్చ. యు, కాం. 356: చూ. స్త్రీ. 1-ంఒ.

గరిమ, సం. వి. న్. పుం. 1. రూ-గరిమము. గొప్పతనము: చూ, యోగ్యత; అం. 2: చూ, సిద్ధులు (విభూతులు); వా 3. (బరువు) ఒకవస్తువును భూమి యెంతశక్తితో నాకర్షి చునో ఆశక్తిపరిమాణమే ఆ వస్తువుయొక్క గరిమ (దీనివలన బరువునకును, ద్రవ్యరాశికిని గల భేదము తేటపడుచున్నది.) గరిమము.

గరిమము: చూ, గరిమ; అం. 4. తర్కశాస్త్రమునందలి పంచ విధకర్మములలో నొకటి: చూ, కర్మములు. 2.

గరిమిడి, దే. వి. 1. రూ-గఱిక. దూర్వ*: చూ, తృణము. 1; 2. ఎల్లెలుక: చూ, మూషికము.

గరిమిపికొక్కు, దే. వి. 2. —వై.—స్వా. 4, ఆ. 25.

గరియ, దే. వి రూ-గరుగు*: చూ, మలుగ.

గడివడి, వై. వి. = ఖాదిరవటకము: చూ, రంగదము.

గడివడియము, వై. వి. = —వై.—

గరివి, వై. వి. = గర్వి. గర్వముగలవాఁడు: చూ, పొగరుఁబోతు.

గరివించు, వై. వి = గర్వించు: చూ, హంకరించు.

గరిష్ఠము, సం. విణ. 1. మిక్కిలిగురువు, మిక్కిలిబరువైనది: చూ, స్థవిష్ఠము.

గరిసె, వై. వి = కర్ష. 1. రూ-గఱిసె. గంజి. ధాన్యముంచెడు కొట్టు: చూ, పంటసాల; 2. రూ-గఱిసె మానవిశేషము (గరిసె = 3 మలకపుట్లు. 7½ పల్లెపుట్లు, 15 పందుములు, 30 ఏనుములు, 150 తూములు, 600 కుంచములు.) (గోదావరిజిల్లాలో వాడుక.)

గరిసెబావి, వై. వి. మెల్లెలతో గరిసెవలెనల్లి భూమిలోవరికి కుంచియెత్తెడునూయి: చూ, సరస్సు. 1-ంఒ (3).

గరు, దే వి: చూ, రూ-గగురు.

గరుగు, దే. వి: చూ, గరియ.

గరుజు, పా. వి. అక్కఱ, అగత్యము, అవసరము. "నాకేమిగరుజు అనుకొన్నావా," (గోదావరీమండలప్రాంతమున వాడుక.)

గరుటామంతుఁడు, వై. వి. = గరుత్మంతుఁడు (రూ-గరుటాలమంతుఁడు - గరుడాలమంతుఁడు.గరుటి.గరుడి): చూ, హరివాహనుఁడు.

గరుటాలమంతుఁడు, వై. వి. = —వై.—

గరుటి, వై. వి. = —వై.—.

గరుడండు, దే. వి. ఒకానొక కోడి: చూ, పు జా.

గరుడకంబము, వై. వి. = (విష్ణువు గుడియందలి) గరుడస్తంభము: చూ, స్తంభము. 1-ఎ. (నిస్సారపుసంభాషణమందు గాడిదెగుడ్డు గరుడకంబము అని గోదావరీమండలమున వాడెదరు.)

గరుడతాళము, సం. వి. అ. పుం. తాళప్రాణకళావిశేషము: చూ, తాళము. 2.

గరుడధ్వజుఁడు, సం. వి. అ. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు.1.

గరుడపక్షము, అం: చూ, నృత్తహస్తములు.

గరుడపచ్చ, వై. వి. మరకతము: చూ, రత్నములు. 1-ఒ.

గరుడప్లుతము, అం: చూ, కరణములు.

గరుడము, అం. 1: చూ, సంయుతహస్తములు; 2. చూ, జన్యతాళములు.

గరుడసరులు, వై. వి. బ. మేలైన శాలిధాన్యము: చూ, ధాన్యము.

గరుడస్తంభము, సం. వి. అ. పుం. = :చూ, గరుడకంబము.

గరుడాంకితము, సం. వి. అ. న. మరకతమణి: చూ, రత్నములు. 1-ఒ.

గరుడాంజినము అం: చూ, అంజినములు.

గరుడాగ్రజుఁడు, సం. వి. అ. పుం. గరుత్మంతునియన్న: చూ, సూరసూతుఁడు.

గరుడారతి, ద్వ. వి. ఆరాత్రికావిశేషము: చూ, అళహారతి.

గరుడాశ్మము, సం వి. న. పుం: చూ, గరుడాంకితము.

గరుడి, వై. వి. = గరుడ: చూ, గరుటామంతుఁడు.

గరుడిరవుకు, వై. వి. = గరుడరాహుత్త: చూ, విష్ణువు. 1 (రూ-గరుడిరౌతు.)

గరుడుఁడు, సం. వి. అ. పుం. = గరుడి: చూ, హరివాహనుఁడు.

గరుడోత్తర్ణము, సం. వి. అ. న: చూ, గరుడాంకితము.

గరుత్తు, సం. వి. త్. పుం. 1. = గఱి. పక్షము: చూ, రెక్క. 1; 2. ఇనుఁడు: చూ, సూర్యుఁడు; 3. ధ్వని: చూ, స్వరము. 2.

గరుత్మంతము, సం. వి. త్. పుం. పక్క: చూ. పక్షి.

గరుత్మంతుఁడు, సం. వి. త్. పుం. 1. = గరుటామంతుఁడు: చూ, హరివాహనుఁడు.

గరుదాల్పు, ద్వ. వి: చూ, గగురు.

గరుద్యోధి, సం. వి. న్. పుం. భారతీపక్షి: చూ, వ్యోమనాసిక.

గరుపనేల, ద్వ. వి: చూ, రూ-గరపనేల.

గరుపాటు, ద్వ. వి: చూ, రూ-గగురు (శకాం. 3, ఆ. 64.)

గరుపాటు, ద్వ. వి: చూ, రూ-గగురు (శకాం. 3, ఆ. 64.)

గరుపాటుమొన, ద్వ. వి. పందిమూఁతి ముల్లె

గరుపాఱు, దే. అ. క్రి: చూ, గగురుపొడుచు.

గరుము, వై. విణ. 1. = ఒరటూ. (గులకఱాలచే గట్టియైనది) నేల: చూ, గరపనేల; 2. విరివి: చూ, విస్తారము. 1.

గరువతనము, దే. వి. 1: చూ, నియమము; 2. (శృంగార) గర్వము: చూ, హంకారము.

గరువపడు, వై. అ. క్రి. = గర్వపడు: చూ, హంకరించు.

గరువము, వై. వి. 1. = గర్వము. రూ-గరువతనము. అచ్చ. యు, కా. 116: చూ, హంకారము; 2. = గౌరవము: చూ, సన్మానము.

గరువు, దే. వి. 1. గర్వము: చూ, హంకారము; 2. చెక్కి-లి. న్వా. 5, ఆ. 58: చూ, లెంప 2; వై. విణ. 3. = ఖరభూ. రూ-గరుము. స్వా. 4, ఆ. 60: చూ, గరవనేల.

గరుసు, దే. వి. 1. మేర: చూ, మర్యాద; 2. చర్మము: చూ, బెరడు; 3. ముఖభీతి: చూ, మోమోటము; వై. విణ. 4. = ఖరభూ. ఆం. భా. ద్వి. భూ. 4: చూ, గరపనేల.

గర్గము, సం. వి. అ. పుం. 1. దేవయోని సర్ప విశేషము: చూ, సర్పము; 2. గర్గమని: చూ, ముని. 1.

గర్గరము, సం. వి. అ. పుం. గర్గరమనుచేప: చూ, మత్స్యము. 1.

గర్గరి, సం. వి. ఈ. స్త్రీ. పెరుగుచిలికెడుకుండ, తరిగడవ: చూ, భాండము. 3-ఇ.

గర్గాటము, సం. వి. అ. పుం. యోగనాలికయను చేప: చూ, మత్స్యము. 1.

గర్జ, సం. వి. ఆ. స్త్రీ. 1. గర్జనము. (మేఘము లోనగువాని) ధ్వని: చూ, స్వరము. 2-ళఒ-(౧౧ఇ); 2. ఏనుగుధ్వని: చూ, స్వరము. 2-ళఒ-(౧౧ఒ); 3. సింహధ్వని: చూ, స్వరము. 2; 4. వ్యాఘ్రధ్వని: చూ, స్వరము. 2-ళఒ-(౧౧ర).

గర్జకము, సం. వి. అ. పుం. గర్జకమను చేప: చూ, మత్స్యము. 1.

గర్జనము, సం. వి. అ. న. 1: చూ, గర్జ. 1; 2: చూ, రోషము.

గర్జము, సం. వి. అ. న. 1. ఏనుగుధ్వని: చూ, గర్జ. 2; 2. (మేఘములోనగువాని) ధ్వని: చూ, గర్జ. 1.

గర్జావలము, సం. వి. అ. పుం. 1: చూ, సముద్రాంత*; 2. పోరు: చూ, యుద్ధము; 3: చూ, బెడరింపు; 4: చూ, ప్రేరేచుట.

గర్జి, సం. వి. ఇ. పుం. మేఘధ్వని: చూ, స్వరము. 2.

గర్జించు, సం. అ. క్రి. 1. (మేఘము లోనగునవి) ధ్వనించు: చూ, శబ్దించు; 2. కోపించు: చూ, రోషించు; 3 = గద్దించు: చూ, గదుము.

గర్జితము, సం. వి. అ. న: చూ, గర్జము. 1-2; షం. 3. మదపు టేనుగు: చూ, హస్తి. 1-(౭ఒ).

గర్జిబుకన్యాయము, న్యా. గుంటనక్క చేష్టలరీతి.

గర్తము, సం. వి. అ. పుం. 1. = గుంట. క్రింత. గోయి-గర్త. పల్లము. (గొయ్యి, బొక్కనున్న): చూ, రంధ్రము. 1-ఇ; 2. పిఱుదులమీది గుంతలు: చూ, రంధ్రము. 1-ఒ; 3. త్రిగర్తదేశవిశేషము: చూ, దేశములు.

గర్తాటము, సం. వి. అ. పుం. 1. ఎలుక: చూ, మూషికము; 2. పందికొక్కు: చూ, మూషికము.

గర్తిక, సం. వి. అ. స్త్రీ. పట్టుపాలెవాని యిల్లు: చూ, సదనము. 1.

గర్దభకము, సం. వి. అ. పుం. తెల్లగలువ*: చూ, సహస్రపత్రము. 1-ఇ౨-(౩).

గర్దభగదము, సం. వి. అ. పుం. ఒకానొక రోగము: చూ, రోగము. 1.

గర్దభచందనన్యాయము, న్యా. గాడిదమీద నెంత గంధపుచెక్క వేసినను దాని వాసన తెలిసికొనలేనిరీతి.

గర్దభము, సం. వి. అ. వ. 1: చూ, గర్దభకము*; 2: చూ, వాయువిళంగము*; 3. డావరడంగి*: చూ, దేవతాళము; పుం. 4. గాడిద: చూ, రాసభము; 5. క్షుద్రరోగము (స్త్రీలింగమని కొందఱు): చూ, రోగము. 1.

గర్దభకాఖు, సం. వి. అ స్త్రీ. చిఱుతేరకప్ప*: చూ. బారంగి.

గర్దభకాఖము, సం. వి. అ. పుం. —పై.—

గర్దభకాఖి, సం. వి. ఈ. స్త్రీ. —పై.—

గర్దభాండజనక, సం. వి. అ. స్త్రీ: చూ, దేవతాళము*.

గర్దభాండము, సం. వి. అ. పుం. కిలజువ్వి. జువ్వి (అని కొందఱు)*: చూ, వృక్షము.

గర్దభాహ్వయము, సం. వి. అ. పుం. కుముదము*: చూ, గర్దభకము.

గర్దభి, సం. వి. ఈ. స్త్రీ. తెల్లవాకుడు*: చూ, వాకుడు.

గర్దభిక, సం. వి. అ. స్త్రీ. క్షుద్రరోగవిశేషము: చూ, రోగము 1.

గర్దనము, సం. విణ. 1. రూ-గృధ్నువు. ఇచ్చగలవాడు, ఇచ్చగలది (అనియు): చూ, వలపుకాడు: 2. పరద్రవ్యాక్తుడు: చూ, లుబ్ధుడు. (గర్దనము అని శ.ర.) గర్దనుడు (అని కొందఱు.)

గర్దము, సం. వి. అ. పుం: చూ, గర్దభాండము*.

గర్వాడు, దే. అ. క్రి. తిండిలిను. ఆం, భా. తృ. 97: చూ, మేపుమేయు.

గర్భకంకము, సం. వి. అ. పుం. కాయబొద్దు: చూ. నాభి గుడకము

గర్భకము, సం. వి. అ. న. వెండ్రుకల లోపల ముడుచుకొన్న పూవండ: చూ, భూషణము. 2-ఒ-(౪ం).

గర్భకరము, సం. వి. అ. పుం: చూ, పుత్త్రజీవి*.

గర్భకవిత్వము, వా. వి. (ఒక పద్యములో నొకటి రెండు మూఁచు పద్యముల గణాది నియమసమన్వితముగ నిముడ్చుట. (కవి రచనమే కవిత్వము. ఇది నాలుగువిధములు:— ఆశు-విత్వము, బంధకవిత్వము, గర్భకవిత్వము, చిత్రకవిత్వము అని) ఈ నాలుగువిధములలో గర్భకవిత్వ మొంటి): చూ, మాటలల్లుట.

గర్భఘాతిని, సం. వి. ఈ. స్త్రీ: చూ, భూకశింబి*.

గర్భదము, సం. వి. అ. పుం: చూ, గర్భకము*.

గర్భనుత్తు, సం. వి. త్. పుం. ఒకరకము అతివస*: చూ, విష.

గుండతుంగ, ద్వ. వి. రూ.గుంద్రతుంగ. తీఁగె గటికగడ్డి (అని కొందఱు)*: చూ, తృణము. 1.
గుండము, సం. వి. అ. పుం. 1. —పై.—; వై. వి. (1)=కుండమ్. నిప్పులగుంట: చూ, వహ్ని. 1-౩౩; (హోమ గుండము అని వాడుక); (2)=కుండమ్. గొయ్యి, పల్లము: చూ. రంధ్రము. 1-ం.
గుండా, దే. విణ: చూ, దిట్టఁడు.
గుండారము, వై. వి.=గుణాలయ. డేరా: చూ, సదనము. 1.
గుండాల, సం. వి. ఆ. స్త్రీ: చూ, గుండతుంగ*.
గుండాలువు, సం. వి. ఉ. పుం. నీళ్ళమీఁదబలిసి పాకే కూర*: చూ, పాఁకుడు.
గుండాసిని, సం. వి. ఈ. స్త్రీ: చూ, గుండతుంగ *.
గుండిక, సం. వి. ఆ. స్త్రీ. గుండికమునునది: చూ, నది.
గుండికము, సం. వి. అ. పుం. బియ్యము లోనగువాని పిండి: చూ, సురుము.
గుండిగ, వై. వి.=కుండికా: చూ, పాత్రము. 6.
గుండియ, దే. వి: చూ, రూ-గుండె.
గుండియరాయివడి, జా. ఒడలెఱుంగక "మార్జాలం బాయెఱుకుం దూరమునుండికాంచి గుండియ రాయివడి యంగమాకంపింప నెలుక కిట్లనియె." (నీతిచంద్రిక-విగ్రహము.)
గుండిలము, సం. వి. అ. పుం. ముద్దెలమ్రోఁత: చూ, స్వరము. 2-ళఒ-(౭౮).
గుండీ, వై. వి. 1.=కరండము. బరణి: చూ, పాత్రము. 6; వా. వి. 2; చూ, బొత్తాము.
గుండు, వై. వి.=కుండమ్. 1. కొండ. అచ్చ. సుం, కాం. 67: చూ, పర్వతము; 2. గుంద్రపు తాయి: చూ, రత్నములు. 1-ం౨-(౧౦); 3. తూనికగుండు: చూ, (పడికట్టు) రత్నములు.1 -ం౨-(౧౭); 4. బొటుగుండు: చూ, పిరంగిగుండు; 5. కపిలెగుండు: చూ, రత్నములు. 1-ం౨-(౨౬); 6. పెద్దతాయి: చూ, రాయి; 7. గోళకము: ఆం, భా. ద్వి. 275: చూ, పూస; దే. వి. 8. గుళ్మము: చూ, పొద. 2; 9. గుఱ్ఱము: చూ, హయము; వా. వి. 10. (వెండ్రుకలు గొఱిగఁబడిన) తల. "బోడిగుండు.": చూ, శిరము. 1; 11. (తప్పిన లెక్కపై నుంచఁబడిన) సున్న. "గుండుసున్న.": చూ, సున్న. 1. మొ.
గుండుకొను, ద్వ. స. క్రి: చూ, వేష్టించు. (అ. క్రి. గుండుగిలు).
గుండుగుత్త, వై. వి: చూ, ఖండగుత్త.
గుండుజిల్ల, ద్వ. వి. పెద్దగంప: చూ, సజ్జ. 1.
గుండపాగ, వా. వి: చూ. సీసకము. (1)-ఎ.
గుండుపులుఁగు, ద్వ. వి: చూ, బటువుగువ్వ.
గుండుబెండు, వా. వి. ఇలారము ఇటునటు బెసఁగకుండుటకై చుట్టును కట్టిన కట్టు.
గుండుమల్లె, ద్వ. వి: వృత్తమల్లిక*: చూ, హసంతి. 2-ఆ.
గుండుములాపుగాఁడు, దే. వి. ఒకానొకపిట్ట; చూ, పక్షి.
గుండుసూది, వా. వై. వి. తలగల సూది: చూ, సూది 1-ళ.
గుండె, దే. వి. రూ-గుండియ. 1: చూ, హృదయము. (కుడికర్ణిక-కుడీజతరిక, ఎడమకర్ణిక-ఎడమజతరిక అను నాలుగు గదులుఁగలిగి రక్తముతో నిండినదై గుప్పెడు పరిమాణము గల ప్రాణాధారపు భాగము); 2: చూ, మనస్సు.
గుండెకాయ, దే. వి: చూ, హృదయము.
గుండెగాలి, దే. వి ప్రాణవాయువు: చూ, వాయువు. 1-ం-(ం).
గుండెచెఱుఁగుట. జా భయకంపితములు పుట్టుట "ఆ హాహాహళిఁగాంచి వారిగుండె చెఱువైపోయెను." (ధర్మజ రాజ సూయము.)
గుండెలుతీసినబంటు, జా. దయాదాక్షిణ్యాదులు లేని బంటువంటి హృదయముగలవాఁడు.
గుంద్ర, వై. విణ. = కుంతల. వృత్తియందు గుంద్రమునకు మీఁది వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము (ఉదా:— గుంద్రకంబము-గుంద్రకడుపు. మొ.)
గుంద్రతుంగ. ద్వ. వి: చూ, రూ-గుండతుంగ*.
గుంద్రచనము, దే. వి: చూ, వర్తులము.
గుంద్రన, వై. వి.=కుండల.—పై.—
గుంద్రము. వై. విణ.=కుండల: —పై.— (కొన్నియెడల వృత్తియందు అంత్యవర్ణలోపము: చూ, గుంద్ర.)
గుంద్రలు, దే. వి. బ. 1. పిండికొట్టి చెరుగఁగా వెనుకనిలిచిన ఉంద్రలు: చూ, మొఱములు; 2. చెఱుకుగాట్నపు కంబములు: చూ, స్తంభము. 1-ఒ.
గుంద్రలుకొలుపు, దే. అ. క్రి. గుడ్లగూబకూయు. భాగ. 1, స్కం. 842: చూ, శబ్దించు. 1-ఒ.
గుంద్రా. వై. వి.=గుంద్రా: చూ, గుండతుంగ*. (దేశ్యమని శబ్దరత్నాకరము) (రూ-గుండతుంగ-గుంద్రతుంగ.)
గుంద్రాయి, ద్వ. వి. (గుండు+తాయి) పొత్తరము, కల్వపు గుండు (అని కొందఱు): చూ, రత్నములు. 1-ం౨-(౧౦).
గుంద్రించు, దే. అ. క్రి. కడుపులోత్రిప్పు: చూ, త్రిప్పు.
గుంద్రింపు, దే. వి. 1. కడుపులో వికారము: చూ, వికారము. 1; 2. గుంద్రించుట.
గుంత, వై. వి. 1.=కుండమ్-గర్త. పల్లము: చూ, రంధ్రము. 1-ం; (1-ఒ); 2.=గర్త. రూ-గుంట. పిఱిఁదిమీఁదిగుంట: చూ, పిఱ్ఱి. (రంధ్రము. 1—ఒ.)
గుందలము, సం. వి. అ. పుం. మర్దలశబ్దము: చూ, స్వరము. 2-ళఒ- (౭౮).
గుంద్ర, సం. వి. ఆ స్త్రీ. 1.=గుంద్రా. నాగముత్తె*: చూ, తృణము. 1; 2. మోరటి*: చూ, ద్రోణకణము: 3. తెల్లు*: చూ, తృణము. 1.

గుంద్రము, సం. వి. అ. పుం. 1. కాకిచెఱకు*: చూ, తృణము. 1; 2. ఒకానొకపక్షి: చూ, పక్షి.

గుంద్రమూల, సం. వి. ఆ. స్త్రీ. ఏరకతృణము*: చూ, తృణము. 1.

గుంద్రాలము, సం. వి. అ. పుం: చూ, వెన్నెలపుఱుగు.

గుంధము, సం. వి. అ. పుం. = గుంజి: చూ, స్తంభము. 1.

గుంపించు, దే. స. క్రి. 1. కుప్పవెయు: చూ, రాసిపడు; 2. అతిక్రమించు. భాగ. 7, స్కం, 270: చూ, దాటు. 6.

గుంపు, దే. వి. ప్రాణిసమూహము: చూ, సమూహము.

గుంపుగూడు, దే. వి: చూ, పోగుపడు.

గుంపెన, దే. వి. 1. ఒకానొక చెట్టు: చూ, వృక్షము; 2. ఎసకము: చూ, విజృంభణము.

గుంఫనము, సం. వి. అ. న. రూ-గుంధనము: చూ, మాట లల్లుట.

గుంఫము, సం. వి అ. పుం. 1. —పై.—; 2 బాహుభూషణము: చూ, భూషణము. 2; 3. ఒకానొక అలంకారము: చూ, హేతువు. 2.

గుంఫించు, సం. అ. క్రి. గుంఫితమగు.

గుంఫితము, సం. విణ. 1. కూర్పఁబడినది: చూ, సంయోజితము; అం. 2: చూ, గమకములు.

గుంబము, దే. వి: చూ, రూ-గుమ్మము.

గుంభితము, సం. విణ: చూ, రూ-గుంఫితము.

గుంభనము, సం. వి. అ. న: చూ, రూ-గుంఫనము.

గుంభము, సం. వి. అ. పుం. —పై.—

గుక్క, వా. వి: చూ, రూ-గ్రుక్క.

గుక్కెఁడు, వా. వి: చూ, రూ-గ్రుక్కెఁడు.

గుగలిబ్రాహ్మణులు, అం. వీరు యజుర్వేదులు. వల్లభమత సంప్రదాయ ప్రవర్తకులు. వీరు కృష్ణ విగ్రహముల నర్చించుచు జీవించువారు. వీరి తెగ బొంబాయియం దధికముగ గలదు: చూ, బ్రాహ్మణులు.

గుగ్గిలపుఁజెట్టు, ద్వ. వి: చూ, మహిసాక్షి*.

గుగ్గిలము, వై. వి. 1. = గుగ్గులువు. —పై.—; 2. = గుగ్గులు. గుగ్గులు వృక్షముయొక్క బంక.

గుగ్గిళ్లు, దే. వి. బ: చూ, పొళి.

గుగ్గులువు, సం. వి. ఉ. పుం. 1. = గుగ్గిలము*: చూ, మహిసాక్షి; 2. ఎఱ్ఱమునగ*: చూ, శిగ్రువు. 1.

గుచ్ఛకంటకము, సం. వి. అ. పుం: చూ, బ్రహ్మండి*.

గుచ్ఛకణీశము, సం. వి. అ. పుం. బ. చోళ్లు: చూ, ధాన్యము.

గుచ్ఛకము, సం. వి. అ. పుం. 1. = కుచ్ఛ - గుత్తి - గొత్తు: చూ, పూగుత్తి; 2. నెమలిపురి: చూ, పించము. 1; 3. గుల్మము: చూ, పొద. 2; 4. ముప్పదిరెండు మణులు గ్రుచ్చిన హారము: చూ, భూషణము. 2-ఓ-(౩౦); 5. గ్రంథిపర్ణము*: చూ, రాజార్హము (1-౩౯) (1-౧౩) (పుం. అని కొందఱు.)

గుచ్ఛకరంజము, సం. వి. అ. పుం. కరంజ విశేషము*: చూ, కాదఘ్నము.

గుచ్ఛకుసుమము, సం. వి. అ. పుం. ఏడాకుల అరటి*: చూ, రంభ. 2.

గుచ్ఛద తిక; సం. వి ఆ. స్త్రీ. అరటి*: చూ, రంభ. 2

గుచ్ఛపత్రము, సం. వి. అ పుం. 1. ఏడాకుల పొన్న*: చూ, పొన్న: 2. కోరింద*: చూ, ముర్మరి.

గుచ్ఛపుత్రి, సం. వి ఈ. స్త్రీ: చూ, బంతి 4.

గుచ్ఛపుష్ప, సం. వి. ఆ. స్త్రీ: —పై.—

గుచ్ఛపుష్పము, సం. వి. అ. పుం. 1: చూ, గుచ్ఛపత్రము.1*; 2. చూ, పూతరజము*.

గుచ్ఛపుష్పి, సం. వి. ఈ. స్త్రీ: చూ, నుభిక్ష*.

గుచ్ఛపుష్పిక, సం. వి. ఆ. స్త్రీ. తెల్లు*: చూ, తృణము. 1.

గుచ్ఛఫల, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, వాయసి*; 2: చూ, స్వాదుఫల*; 3. కడిళి*: చూ, రంభ. 2.

గుచ్ఛఫలము, సం. వి. అ. పుం: చూ, సల్లకి*.

గుచ్ఛఫలికము, సం. వి. అ. పుం: చూ, స్వాదుఫల*.

గుచ్ఛబంధ, సం వి. ఆ. స్త్రీ: చూ, గూడాల*.

గుచ్ఛబంధము, అం: చూ, శబ్దాలంకారములు: (చూ, అలంకారము. 3.)

గుచ్ఛభద్ర, సం. వి. ఆ స్త్రీ: చూ, గుచ్ఛబంధ*.

గుచ్ఛము, సం. వి. అ. పుం = కుచ్ఛ-గుత్తి-గొత్తు. (రూ-గుత్సము-గుత్సకము-గుంధము - గుపచ్ఛము - గుపత్సము - గులత్సకము): చూ, గుచ్ఛకము 1-2-3 4-5; పుం. 6. అల్లపుకొమ్మలవంటి వేళ్ళగడ్డి, నడ్డివేళ్ళడ్డి, వృత్తతృణము: చూ, తృణము. 1; 7. దుబ్బు, కసవుకొడ: చూ, పొటబ్బు: (చూ, తృణము. 1.); 8. గుంపు: చూ, సమూహము.

గుచ్ఛమూలిక, సం వి. ఆ. స్త్రీ: చూ, గుడాసిని*.

గుచ్ఛార్ధము, సం వి. అ. పుం. పదియాఱుపేటల ముత్యాల హారము: చూ, భూషణము. 2-ఓ-(౩౧.

గుచ్ఛి, సం. వి. ఈ స్త్రీ. 1: చూ, గుచ్ఛారంజిము*; బ. 2. = కుచ్ఛెళ్ళు: చూ, పించె. 1.

గుచ్ఛిలి, దే. వి. ఘోలి*: చూ, శకుల.

గుజము, సం. వి. అ. పుం: చూ, మాతలు గము*.

గుజరీ, వా. వి: చూ, రూ-గుజరీ. 4.

గుజ్జరి, సం. వి. ఈ. స్త్రీ. రూ-గుర్జరి. ఎట్టాకిల తోటకూర*: చూ, మారిషము.

గుజ్జెనగూళ్ళు, దే. వి. బ. (గుజ్జు + ఎన + కూళ్ళు) 1: చూ, బాలక్రీడ; 2. బాలిక లాడుకొనునపుడు గుసగులతోవండిన వంటకము: చూ, సాదము. (1)-౨౯; (రూ-గుజ్జనగూళ్లు.)

గుజగుజ, దే. విణ. అడుముడు. భాగ. 6, స్కం. 409: చూ, పీడితము.

గుజగుజలేఁలు, దే. వి. బ: చూ, బాలికాక్రీడ. హంస. 5,ఆ. 155.

గుజగుజలాడు, దే. అ. క్రి. (గుజగుజలు + ఆడు) (రూ-గుజగుజపోవు-గుజగుజలుపోవు) త్రొక్కుటపడు: చూ సంతాపించు.

గుజగుజలాడు, దే. అ. క్రి. —పై.—

గుజగుజలాడువోవు, దే. అ. క్రి. —పై.—

గుజగుజలాడువోవుట, జా. రహస్యమాడుకొనుట. "కొంతవడి పొట్టుపొరలై గుజగుజలాడువోయి డాయఁజూచిన." (నీతి చంద్రిక-విగ్రహము.)

గుజరాతి, పై. వి. = ఘూర్జర. రూ-గుజిరి-గుజరు-గుజ్జరాతి-గుజ్జరి. 1. నాట్యభేదము. ఆం, భా. ప్ర. నా. 130: చూ, వ్యంజికము; 2. ఘూర్జరభాష: చూ, భాష. 1; 3. ఘూర్జర దేశము: చూ, దేశము.

గుజరీ, 1. పై. వి. = —పై —; వా. వి. 4. రూ-గుజిరీ. సంతచోటు: చూ, సదనము. 1.

గుజస్తా. వా. వి. గడచిపోయినది. "పాఁగుజస్తాఁరైతు."

గుజారతు, వా. వి. వళము.

గుజాతీ, దే. వి. ధనికుఁడు; చూ, విడిముడిగలవాఁడు.

గుజారు. దే. వి: చూ, రూ-గిజురు.

గుజ్జనగూళ్లు. దే. వి. బ: రూ-గుజ్జెనగూళ్ళు: చూ. సాదము. (1)-౨౯.

గుజ్జరాతి, పై. వి: చూ, రూ-గుజరాతి. 2-3.

గుజ్జరి. పై. వి. —పై —(రూ-గుజరీ-గుజ్జరీ.)

గుజ్జరిదుముకు, అం: చూ, సెలుకులు.

గుజ్జరివాఁడు, ద్వ. వి. ఘూర్జరుఁడు.

గుజ్జు, దే. వి. 1. అనుకగు రసద్రవ్యము; పై. వి. 2. = కుబ్జ. కుబ్జత్వము: చూ, పొఅడు; 3. పొట్టియెద్దు: చూ,వృషభము. 1; 4. గుంటకగుజ్జు; 5. దూలపుగుజ్జు: చూ, రూ-కురుజు-కొమరు; 6. బండివఱపుగుజ్జు; 7. కుబ్జదారువు; విణ. 8. పాపటపుగుజ్జు; 9. పొట్టివాఁడు: చూ, వామనుఁడు.

గుజ్జుకొమరులకుఁదండ్రి, ద్వ. వి: చూ, శివుఁడు. (అం. పదా. సుర. 10.)

గుజ్జుతనము, పై. వి. = కుబ్జత: చూ, గుజ్జు. 2.

గుజ్జునారికెడము, పై. వి. అఖండుకము: చూ, స్కంధఫలము. 1-ఁ.

గుజ్జుపొట్ల, పై. వి. పొట్టిపొట్ల *: చూ, పొట్ల.

గుజ్జుమామిడి, దే. వి. పొట్టిమామిడి *: చూ, మామిడి.

గుజ్జువేలుపు, ద్వ. వి: చూ, వినాయకుఁడు. 1.

గుజ్జువేల్పుతండ్రి, ద్వ. వి: చూ, శివుఁడు.

గుజ్జుసైదోఁడు, ద్వ. వి: చూ, స్కంధుఁడు. (అం. పదా. సుర. 19.)

గుట, నం. వి. ఆ. స్త్రీ. రేఁగుపండు: చూ, రేఁగు. 1.

గుటక, వా. వి. గ్రుక్కెడునీటికొలత: చూ, నోఁచెఁడు.

గుటకలఁగ్రుఁగు, వా. వి: చూ, రూ-గ్రుక్కలు గ్రుంగు.

గుటగుట, దే. వి. 1. అన్నముడుకుట-నీళ్ళు త్రాగుట-ప్రాణము లుడువదలుట-కడుపులో తిప్పుట-పులికూయుట లోనగు వానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 2. వంది కూఁత: చూ, ధ్వరము. 2-౪౬-(౧౨౨); 3. బ. పెద్దరికపు మాఁటలు. స్వా. 5, ఆ. 19: చూ, శబ్దము. 2-౨౩.

గుటిక, సం. వి. ఆ. స్త్రీ. నల్లమట్టి*: చూ, మట్టి.

గుటుకు, దే. వి: చూ, రూ.గుటుక్కు-గుటుక్కు (ఆమ్రేడిత మందు గుటుగుటుకు.): చూ, హూహూ.

గుటుక్కును, దే. అ. క్రి. (గుటుక్కు + అను) 1: చూ, మరణించు; వా. 2 లటుక్కున గ్రుంగు, నమలకుండ గ్రుంగు, త్వరితముగ గ్రుంగు, మాయచేసిగ్రుఁగు మొ.

గుటుక్కు. దే. వి. లటుక్కు. గ్రుంగుటయందగు ధ్వన్యనుకరణము: చూ, రూ-గుటుకు.

గుటగుటుకు, వా. వి. (గుటుకు + గుటుకు). రూ-గుటుకు: చూ, హూహూ.

గుట్ట, పై. వి. = ఘట్ట. కుంద. 1. కొండ: చూ, పర్వతము; 2. చిన్నకొండ: చూ, పర్వతము; 3. ప్రోవు: చూ, రాశి. 2.

గుట్టు, పై. వి. = గూఢ. 1. కీలు : చూ, మర్మము. 1; 2. గాంభీర్యము: చూ, పేరిమి.

గుట్టుబేడు, ద్వ. వి. (గుట్టు + పేడు) రాజమంత్రము బయలు పడుట.

గుట్టుసాకిరి, పై. విణ. = గూఢసాక్షి: చూ, సాక్షి.

గుడ సం. వి. ఆ. స్త్రీ. 1. ఉంట: చూ, గోళము. 2; 2. జెముడు *: చూ, స్నుహి; 3. ద్రాక్ష *: చూ, స్వాదుఫల; 4. నిద్ర: చూ, స్వప్నము. 2; 5. దూడతోఁగూడిన యావు: చూ, ధేనువు; 6. జ్ఞానముక్ర.

గుడంబము, అం: చూ, స్రచారములు.

గుడక, పై. వి = గుండిక. 1. బెంకాయబుట్ట లోనగునది: 2: చూ, పాలడ.

గుడకము, సం. వి. అ. పుం. బెల్లముతోవండిన మందు: చూ, మాఁదు. 1.

గుడకరి, నం. వి. ఈ. స్త్రీ. ఎట్టాపుల తోఁటకూర*: చూ, మారిషము. 1.

గుడగుడ, వా. వి: చూ, గుటగుట. 1.

గుడచి, సం. వి. ఈ. స్త్రీ: చూ, సోమవల్లి*.

గుడజిహ్వాకాన్యాయము, న్యా. బెల్లము నాలుకమీదఁ నున్నంత నేపే రుచి యనురీతి.

గుడతృణము, సం. వి. అ. పుం. చెఱకు*: చూ, సుకుమారము. 1-౬.

గుడత్రిణము, సం. వి. అ. న. —పై.— (చెఱకుగడ అని కొందఱు.)

గుడత్వక్కు, సం. వి. చ్. న: చూ, వరాంగకము* (గుడ త్వచము అనియు.)

గుడదానము, అం: చూ, దానములు.

గుడదారువు, సం. వి. ఉ. న: చూ, గుడత్రిణము *.

గుడద్రవము, సం. వి. అ. పుం: చూ, లక్క.

గుడధేనువు, సం. వి. ఉ. స్త్రీ. బెల్లముతోఁ జేసిన ఆవు: చూ, ధేనువు.

గుడపము, సం. వి. అ. పుం: చూ, కృష్ణలము.
గుడపాకి, సం. వి. ఈ. స్త్రీ: చూ, శ్రీతాళము *.
గుడపిండము, సం. వి. అ. పుం. బెల్లముతో జేసిన పిండి పోఁకలు: చూ, భక్ష్యము.
గుడపుష్పము, సం. వి. అ. పుం: చూ, మధూకము *.
గుడఫల. సం. వి. ఆ. స్త్రీ. 1. కామంచి *: చూ. తృణము. 1; 2. కాకమాచి *: చూ, వాయసి.
గుడఫలము, సం. వి. అ. పుం. గోఁగు *: చూ, పీలువు.
గుడబిల, సం. వి. ఆ. స్త్రీ: చూ, పూతిక *.
గుడబీజకము, సం. వి. అ న. అందాళము*: చూ, మామిడి.
గుడమంజరి, సం. వి. ఈ. స్త్రీ: చూ, శణపుష్పిక *.
గుడము, సం. వి. అ. పుం, నపుంసకము (అని కొందఱు)1. రూ-గూడము: చూ, బెల్లము. 1; 2. గోలి (పుం, స్త్రీలింగ మని కొందఱు) ఉంట: చూ. పూస; 3. ఏనుఁగుకవచము: చూ, బొందడము: 4. చేయి: చూ, హస్తము; 5. (యుద్ధమునకు) పన్నాహము: చూ,యత్నము; 6. గుడమనుచేఁప: చూ, మత్స్యము. 1; 7. తెపులు: చూ. రోగము. 1; న. 8. కుంకుమము: చూ, వహ్నిశిఖము. 1.
గుడమూలము, సం. వి. అ. పుం. చెఱకు *: చూ,రసాలము. 3.
గుడశర్కర, సం. వి. ఆ. స్త్రీ. బెల్లపుచక్కెర: చూ, శర్కర.
గుడశిగ్రువు, సం. వి. ఉ. పుం. ఎఱ్ఱమొనగ *: చూ, శిగ్రువు.1.
గుడాక, సం. వి. ఆ. స్త్రీ. = గుఱుఁక. నిద్ర: చూ, స్వప్నము.2.
గుడాకు. మి. వి. గ్రా. (గుడము + ఆకు) బెల్లముతోఁజేర్చి మర్దించిన పొగాకు: చూ, పొగాకు.
గుడాకేశము, సం. వి. అ. పుం. తెల్లపువ్వుల నీరుల్లి*: చూ, సుకందకము.
గుడాకేశుఁడు, సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు: చూ, విజయుఁడు. 1; 2: చూ. శివుఁడు (గుహాకేశుఁడని కొఁడఱు.)
గుడారము, వై, వి. = గుడాలయః. (రూ-గుడారు- గూడారము-గూడారు-గుండారము): చూ, సదనము. 1.
గుడారు, వై. వి. = —పై.—
గుడారోచన. సం. అంగరక్తము *
గుడాశ్రయము, సం. వి. అ. పుం: చూ, మృదుద్రుమము.
గుడాసార, సం. వి. ఆ. స్త్రీ: చూ, ప్వాదుఫల*.
గుడి, దే. వి. 1. ఇకార రూపాంతరనామము; 2. రూ-గుడుసు. ఆం. భా. వ్ర. ది. 80: చూ పరివేషము; 3. వలయాకారపు రేఖ: చూ, రేఖ. 3; వై. వి. 4. = కుటి. దేవాలయము: చూ, వేలుపు ఱెంకి: (చూ, సదనము. 1.); 5. = కుడిళ. ఒక చేఁప: చూ, మత్స్యము. 1-౨౦.
గుడికట్టు. దే. వి. గ్రామము నాలుగుదిక్కులఁ యెల్లల యేర్పాటు, గ్రామకంతము.ఆయకట్టు (అని కొందఱు.)
గుడుకొను. దే. అ. క్రి. క్రిమ్ము. పా. 3, ఆ. 164: చూ, వ్యాపించు.
గుడిగి, దే. వి. చెడ్డి: చూ, వస్త్రము. 1-ఁ-(ఁ).
గుడిగుడి, దే. విణ. 1.అల్పము: చూ, స్వల్పము; వా. వి. 2. గంజాయిత్రాగుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
గుడిగుడిగుంచములు, వా. వి. బ: చూ, రూ-గుడుగుడు గుంచములు.
గుడిచుట్టు, దే. వి: చూ, పరివేషము.
గుడిజెల్ల, ద్వ. వి. ఒకానొక చేఁప: చూ, మత్స్యము. 1-౨౦.
గుడిఁదిరుగు, దే. అ. క్రి (గుడి + తిరుగు) గుండ్రముగాతిరుగు. జై. ౬, ఆ. 35.
గుడినుండి గుడిత్రాట్లు తెగఁగోయుట, లో. ఉదా. "క. కుడిచిన యింటికి రెండెప్పుడు దలఁతురనంగవలదు భూతలమెఱుఁగున్, గుడినుండియె గుడిత్రాళ్లై, క్కుడుగాఁ గోయుట సగోత్ర గుణములు సుమ్మీ."
గుడిత్రింగినవానికిఁ దల్వాలప్పడములు, లో. ఉదా, "అలమి గుడిత్రింగువానికిఁ దలుపు లప్పడములు గాకుండునే." పాండురంగ మాహాత్మ్యము.
గుడిని, వై. వి. = కుటి. ఆకుటి: చూ, సదనము. 1. (రూ-గుడినె-గుడుసు.)
గుడినె, వై. వి. 1. = —పై —; దే. వి. 2. ఒకవిత్తగల చింతపండు: చూ, చింతపండు.
గుడినెవాటు. ద్వ వి: చూ, అంకులాఁడి.
గుడుము, వా. క్రి. చప్పరించు.
గుడుక్కు, దే. వి: చూ, రూ-గుటుకు.
గుడుగుడు, వా. వి. 1. ఒన్నహుక్కా; దే. వి. 2. పరుగెత్తుట, చిగుడాట, గంజాయి త్రాగుట, అన్నముడుకుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
గుడుగుడుగుంచములు, దే. వి. బ: చూ, బాలక్రీడ. కాళ. 3, ఆ. 38.
గుడుగురావిలము, దే. వి. ఒకరకముపిట్ట: చూ, పక్షి.
గుడిచి, సం. వి. ఈ. స్త్రీ: చూ. రూ-గుడూచి *.
గుడుసు, దే. వి. ఇనుపదుడ్డు: చూ, ముద్గరము.
గుడుసరి, దే. విణ. (గుడుసు + అరి): చూ, కపటి.
గుడుసు, దే. వి. 1. గుడి. ఆం, భా. వ్ర. ది. 80: చూ. పరివేషము; వై. వి. 2. = కుటీర. రూ- గుడిసి: చూ, సదనము. 1; విణ. 3. గుండ్రము: చూ, వర్తులము.
గుడుసుకయిదువు, దే. వి విష్ణుచక్రము: చూ, బాణము. 1-౩౦.
గుడుసువఱు, ద్వ. అ. క్రి. (గుడుసు + వడు) గుండ్రమగు.
గుడుసువాలా. దే. వి: చూ, గుడుసుకయిదువు.
గుడూచి, సం. వి. ఈ. స్త్రీ. రూ-గుళూచి, తిప్పతీఁగె*: చూ, సోమవల్లి.
గుడెము, దే. వి. చిన్నవల్లె (రూ-గూడెము-గోడము-గోడెము): చూ, దేశము.
గుడేరకము, సం. వి. అ. పుం తిండి: చూ, సాపాటు.
గుడేరము. సం. వి. పుం. 1.—పై.—; 2: చూ, గుడకము.
గుడోద్భవ, సం. వి. ఆ. స్త్రీ: చూ, శర్కర.
గుడోవలన్యాయము, న్యా. బెల్లముఁగొట్టినఁబాయివలె ననురీతి.
గుడ్డ, దే. వి. రూ-గుండ. 1. బట్ట: చూ. వస్త్రము. 1; 2. వస్త్ర ఖండము: చూ, వస్త్రము. 1-౬-౨.
గుడ్డగొడుగు, వా. వి: చూ. వారిత్ర.

గుడ్డము, దే. వి. రూ-గుడ్డాము. 1. చేసు. పాండు. 3, ఆ. 75: చూ, భూమి. 1; 2. చేనుతుమక: చూ, భూమి. 1-ళ-౨.

గుడ్డి, వా. విణ రూ-గ్రుడ్డి. 1. అంధుఁడు: చూ, రూ-గ్రుడ్డి: వి. 2. అంధభావము. (విణ. అవి కొందఱు): చూ, చీఁకు: 3. ఆట చెమ్మ ఆటలో వెలికిలఁబడ్డ ఒంటికాయ.

గుడ్డికన్‌పాదుసా, ద్వ. వి: చూ, శ్రీదుఁడు.

గుడ్డికొక్కెర, ద్వ. వి. చీఁకుఁగొక్కెర: చూ, బకము.

గుడ్డికొక్కెరాయి, ద్వ. వి. —పై.—

గుడ్డితనము, దే. వి. రూ-గ్రుడ్డితనము: చూ, చీఁకు.

గుడ్డు, వా. వి. 1. అండము. రూ-గ్రుడ్డు: చూ, పేశీకోశము: 2. సున్న. "వీలెక్కగుడ్డు."

గుడ్వలము, సం. వి. అ. పుం: చూ, సీలమంద.

గుడ్వము, సం. వి. అ. పుం. —పై.—

గుడ్లగుబ్బలి, దే. వి: చూ, సకినంపుఁబులుఁగు.

గుడ్లగూబ, దే. వి. —పై.— (రూ - గుబ-గూబ -గ్రుడ్లగూబ-గ్రుల్లగుబ్బలి.)

గుణ, సం. వి. ఆ. స్త్రీ. దూర్వ*: చూ, తృణము. 1.

గుణకబిందువు, అం: చూ, రదక్షితములు.

గుణకము, సం. వి. అ. పుం. పెంపుడులెక్క, పూరకాంకము.

గుణకహారవథకము, పా. ఎక్కములు.

గుణకారము, వా: చూ, హెచ్చవేఁత.

గుణకారుఁడు, సం. వి. అ. పుం: చూ, వృకోదరుఁడు.

గుణకీర్తనము, అం: చూ, సామపంచకము.

గుణజ్ఞుఁడు, సం. విణ: చూ, సమర్థుఁడు.

గుణత్రయపురి, అం: చూ, పురులు.

గుణధర్మములు, అం: చూ, ధర్మములు.

గుణధ్వని, సం. వి. ఇ. పుం. ధనుష్టంకారము: చూ, స్వరము. 2-ళఒ-(౪౧).

గుణని, సం. వి. ఈ. స్త్రీ: చూ, శీలనము.

గుణనిక. సం. వి. ఆ స్త్రీ. 1. నాట్యమునందుఁ బ్రయోగింపఁ దగిన యర్థము; 2. విలావిద్య మొదలగువాని నేర్చుకొనుట: 3. లోళ్లభాష్యము; 4. రెట్టించిన వడ్డి; 5 మరలమరలయను వర్థము.

గుణనీయము, సం. వి. అ. న: చూ, స్వభావము.

గుణపడు, మి. అ. క్రి. (గుణము+పడు) చక్కఁబడు: చూ, పరిపడు. 2.

గుణప్రియ. సం. వి. అ. స్త్రీ. అతివస*: చూ, విష.

గుణభ్రంశము, సం. విణ. గుణనాశవము: చూ, పర్యంతిక.

గుణము, సం. వి. అ పుం. 1. రూ-గూణము = గొనయము. అల్లెత్రాడు: చూ, మౌర్వి. 1; 2. త్రాడు, దారము (అని కొందఱు): చూ, సూత్రము. 1; 3. = గొనము. మఱుఁగు. "ఇనుమడుఁగు-మమ్మడుఁగు" మొ: చూ, రెట్టి. 2; 4. ఇంద్రియము: చూ. హృషీకము; 5. అప్రధానకార్యము: చూ, అప్రధానము; 6. = గొనుబు. అలవాటు: చూ, స్వభావము; 7. గుణకారము: చూ, హెచ్చవేఁత; 8. మూఁడనుసంఖ్య (తిగ): చూ, మూఁడు; 9. ఱుక్కము: చూ, సిస్తు. 1-ఎ.

గుణములను గొనియాడుట, అం: చూ, సామములు.

గుణములు, అం. 1. కావ్యగుణములు.—మాధుర్యము, ఓజస్సు, ప్రసాదము, శ్లేష, సౌకుమార్యము, అర్థవ్యక్తి, సమత, ఔదార్యము, కాంతి, సమాధి, సంశబ్దత, ప్రేయస్సు, ఔర్జిత్యము, విస్తరము, సౌక్ష్మ్యము, గాంభీర్యము, సంక్షేపము, భావితము, సమ్మితత్వము, ప్రౌఢి, రీతి, ఉక్తి, గతి. (23) పదియని శబ్దరత్నాకరము.-శ్లేషము, ప్రసాదము, మాధుర్యము, సౌకుమార్యము, సమత, అర్థదీపనము, ఔదార్యము, కాంతి, ఓజస్సు, సమాధి: (చూ, కమ్మన. 2. మాధుర్యము=కమ్మన. ; 2. సత్త్వాది.—సత్త్వము, రజస్సు, తమము (వీనికిళక్తులనియు నామాంతరములుగలదు. ఈ మూఁడుగుణములు సాధ్యవస్తుస్వరితము, సతతోద్దితమను భేదముల నాఱువిధములగును): చూ, త్రయము: 3. సంధ్యాది.—ఇవియాఱు.—సంధి, విగ్రహము, యౌవనము, ఆసవము, ద్వైధము (భేదము). ఆశ్రయము: 4. శక్త్యాది.—ఇవి యాఱు. — శక్తి, జ్ఞానము, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజస్సు.-మఱియొక విధము - ఐశ్వర్యము, వీర్యము, యశము, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము: 5. శబ్దాది.—ఇవియైదు.—శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము (ఇవియైదును భూతగణములు ; 6 త్యాగశౌర్యాది; 7. ఐశ్వర్యాది: 8. ఋక్షాది; పా. 9. ఏ, ఓ, అర్, అవ్; 10. పరీక్షయం దుత్తీర్ణుఁడైన వాని ఫలితము (మార్కులు.)

గుణమూలము, సం. వి. అ. న. చెఱకు*: చూ, సుకుమారము. 1—౬.

గుణరహితము, అం: చూ, ఆకాశములు.

గుణలయని, సం. వి. ఈ. స్త్రీ.—పై.—

గుణలయనిక, సం. వి. ఆ. స్త్రీ. గుడారము: చూ, సదనము. 1.

గుణవంతుఁడు, సం. విణ. త్; చూ, సమర్థుఁడు.

గుణవతి, సం. వి. ఈ. స్త్రీ: చూ. గుణలయనిక.

గుణవర్ణనము, సం. వి. అ. న: చూ, స్తోత్రము.

గుణవినుతి, అం: చూ, దశావస్థలు.

గుణవృక్షికము, సం. వి. అ. పుం. ఓడకంబము: చూ, స్తంభము. 1-౧౨.

గుణసాగరుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, బ్రహ్మ. 1; 2. బుద్ధవిశేషము: చూ, బుద్ధుఁడు. 1; విణ. 3. సకలగుణాధారుఁడు.

గుణాః పూజాస్థానం గుణిషు;నచలింగం నచవయః, న్యా. గుణములు పూజ్యములుగానీ గుణియొక్క స్త్రీ పుంసత్వభేదముగానీ వయస్సుగానీ కాదు.

గుణకరుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, బుద్ధుఁడు. 1; విణ. 2: చూ, సమర్థుఁడు.

గుణాలయము, సం. వి. అ. పుం =గుడారము: చూ, సదనము. 1.

గుణాస్పర్వత్రపూజ్యంతే పిత్రవంశోనిరర్థకః, న్యా. గుణములే పూజ్యములు. పితృవంశము నిరర్థకము.

గుణి, సం. వి. న్. పుం. 1. విల్లు: చూ, బాణము. 1-౩౭; విణ. 2. గుణముగలవాఁడు: చూ, సమర్థుఁడు.

గుణించు, సం. స. క్రి. గుణకముచేయు.

గుణితము, సం. వి అ. న. 1. హల్లులలో అచ్చులను జేర్చి చెప్పుట (గుణింతమని వాడుక); విణ. 2. గుణింపఁబడినది: చూ, హెచ్చవేత; 3. రెట్టింపుగాఁ జేయఁబడినది: చూ, హితము.

గుణీ గుణం వేత్తి నవేత్తి నిర్గుణ, న్నా. గుణవంతుఁడు గుణమును గ్రహించును; నిర్గుణుఁడు గ్రహింపఁజాలఁడు.

గుణుఁడు, సం. వి. అ. పుం. 1. = గూణుఁడు: చూ, వ్యకోదరుఁడు; విణ. 2: చూ, సూపకారుఁడు.

గుణేశ్వరము, సం. వి. అ. పుం. చిత్రకూటము: చూ, పర్వతము.

గుణోజ్జ్వల, సం. వి. ఆ. స్త్రీ. అడవిమొల్ల: చూ, యూథిక. 1.

గుణ్యము, సం. విణ గుణింపఁదగినది.

గుత్త, వై. వి. = గుప్తి. 1. ఫలప్రదమైన యొక సొత్తును ఆ సొత్తుగలవానికి తత్ఫలార్థము తగిన ధనమిచ్చి తన యను భవమున నుంచుకొనుట: చూ, స్వాధీనపుగుత్త: వా. వి. 2. బట్ట: చూ, వస్త్రము: 1-ం; 3. గుత్తగ: చూ, ఇదాగా; 4. సమస్తమును ఒకేసారి వెలకుఁగొనుట: జట్టి-రూ-జిట్టీ.

గుత్తకాఁడు, ద్వ. విణ: చూ, పాలెగాఁడు: చూ, రాజు. 1-వ.

గుత్తగ, వై. వి = గుప్తి. రూ-గుత్తవ: చూ, గుత్త. 3.

గుత్తగొను, ద్వ. స. క్రి. (గుత్త + కొను) గుత్తయెత్తు. కళా. 3, ఆ. 73.

గుత్తము, వై. వి. = గుప్త. 1. కచ్చితము: చూ, సున్నితము; 2. బిగువు చూ, లవడి.

గుత్తవ, వై. వి. = గుప్తి: చూ, రూ-గుత్తగ.

గుత్తి, వై: వి. 1. = గుచ్ఛ. రూ-గుది-గొత్తు: చూ, పూగుత్తి; 2: చూ, సీలమండ.

గుత్తికగువ్వ, ద్వ. వి. రూ-గువ్వగుత్తిక - గువ్వగుత్తుక *: చూ, రాజార్హము. 1-ఁ.

గుత్తికవ్వము, ద్వ. వి. కుఱరి: చూ, మంథానము.

గుత్తినెమిలడుగుమ్రాను. ద్వ. వి: చూ, పూతిరజిము *.

గుత్తిపండ్లు, ద్వ. వి. బ. గుత్తులు గుత్తులుగా పండెడు పండ్లు.

గుత్తిమల్లెలు, వై. వి. బ. ఒకిరకము వట్లు: చూ, ధాన్యము.

గుత్తిలుగుత్తులు, వై. వి. బ. —వై.—

గుత్తివడు, వై. అ. క్రి. (గుత్తి + పడు) ముడుఁగు: చూ, స్రుక్కు. 8.

గుత్తులు, వై, వి. బ: చూ, గుత్తిమల్లెలు.

గుత్తికము, సం. వి. అ. న. గండివనము *: చూ, రాజార్హము. 1-ఱ.

గుత్సకపుష్పము. సం. వి. అ. పుం, న: చూ, గుచ్ఛపత్రము *.

గుత్సకము, సం. వి. అ. పుం. 1. = గుత్తి: చూ, పూగుత్తి; 2. గ్రంథపరిచ్ఛేదము: చూ, పుస్తకము.

గుత్సము, సం. వి. అ. పుం. 1. వరి లోనగువాని గంట: చూ, పొట్టకఱ్ఱ: (చూ, తృణము. 1.); 2. = గుత్తి: చూ, పూగుత్తి; 3. ముప్పదిరెండుమణులు గ్రుచ్చిన హారము: చూ, భూషణము. 2-ఉ-(౩౦); 4. గండివనము *: చూ, రాజార్హము; 5. కంబము: చూ, స్తంభము. 1.

గుత్సార్థము, సం. వి. అ. పుం: చూ, గుచ్ఛార్థము.

గుత్సికము, సం. వి. అ. న: చూ, సురటి.

గుదకీలకము, సం. వి. అ. పుం: చూ, మూలసంక.

గుదకేలము, సం. వి. అ. పుం.—వై.—

గుదగుదలాడు, దే. అ. క్రి. (గుదగుదలు + ఆడు) దగ్గుత్తికతో నేడ్చు: చూ, రోదించు.

గుదనాడి, అం: చూ, నాడులు.

గుదము, సం. వి. అ. న = గుద్ద: చూ, ముడ్డి.

గుదస్థానము, అం: చూ, రంధ్రములు.

గుదాంకురము, సం. వి. అ. పు : చూ, గుదకీలకము.

గుది, వై. వి. = గుచ్ఛ. రూ-గుత్తి: చూ, పూగుత్తి (దేశ్యమని శబ్దరత్నాకరము,; దే. వి. 2: చూ, సీమండ. అం. భా. ద్వి. 135; 3. ఆకులలోనగువాని గ్రుచ్చిన సరము; వా. పి. 4. పశుబంధరజ్జువు; 5. పదములకూర్పు. గుదికూర్పు: చూ, మాటలల్లిక.

గుదికాలు, దే. వి: చూ, పార్ష్ణి.

గుదికూర్పు, దే. వి: చూ, మాటలల్లిక.

గుదిగట్టి, దే. వి. (గుది + కట్టి) దుష్టమగుగోవు మొదలుగాగల వానికి మెడనుగట్టెడుకొయ్య: చూ, బండ 3.

గుదిగుంజిలు, ద్వ. వి. బ. (పనులదొడ్డిలోనగు వాని ద్వార మందు) నిలువుగాఁ బాతిన కంబములు: చూ, స్తంభము. 1-ంఇ.

గుదిగుంపులాచేయుట, జా. అవిచ్ఛిన్నము చేయుట. "అదిగనక దివిజవేశ్యల, సదనంబున నున్న మౌనిసంతతిఁ బుల్ గుదిగుంపులుఁజేసి మథింపడె." నిరంకుశోపాఖ్యానము.

గుదిగొను, దే. అ. క్రి. (గుది + కొను) అతిశయించు: చూ, ముమ్మరించు; 2. దట్టమగు: చూ, వ్యాపించు; 3. మూట కట్టుగాఁ గూలఁబడు. హరిశ్చ. 4, ఆ. 214: చూ, చాఁప చుట్టువడు.

గుదిత్రాడు, దే. వి. 1. రూడకాలికిఁగట్టుత్రాడు: చూ, సూత్రము. 1; వా. వి. 2. పాలుపిండుసమయపు ఆపు వెనుకటికాళ్ళకు గట్టు త్రాడు: చూ, (బంధము. 3.): చూ, సూత్రము. 1 ఐ, 3. చెట్టెక్కువానిత్రాడు: చూ, సూత్రము. 1-ఇ-ఎ.

గుదిత్రోయు, దే. స. క్రి. కాళ్ళుకట్టి త్రోయు. హరిశ్చ. 4, ఆ. 34: చూ, తన్ను. 2.

గుదిబండ, దే. వి: చూ, గుదిగట్టి.

గుదియ, వై. వి = గదా. (రూ-గుదె-గురికట్టి-గుదిగట్టి.) 1: చూ, గుదిగట్టి; 2. ఇనుపదుడ్డు. ఆం, భా. ద్వి. 21t: చూ, ముద్గరము; 3. నాలుగుమూరలు నిడివిగల దండము: చూ, బాణము. 1-ళం.

గుదియకట్టిలు, ద్వ. వి. బ. గుదిగుంజిల కడ్డముగాఁ జొప్పించెడు కట్టిలు: చూ, స్తంభము. 1-ంళ.

గుదియతాలుపు, ద్వ. వి: చూ, యముఁడు. అచ్చ. నుం, కాం. 23.

గుదివడు, ద్వ. అ. క్రి. (గుది + పడు): చూ, బద్ధమగు.

గుదె, వై. వి. = గద: చూ, రూ-గుదియ.

గుద్ద, వై. వి. = గుదము: చూ, ముడ్డి.

గుద్దలి, వై. వి. = కుద్దాలము: చూ, ముద్గరము.

గుద్దలించు, వై. స. క్రి. 1. గుద్దలితోఁ బెల్లగించు: చూ, భేదిల్లు. 1; 2. అన్వేషించు; చూ, వెదకు.

గుద్దు, వా. వి. 1. (రూ-గ్రుద్దు-గ్రుమ్మ) పిడికిటిపోటు: చూ, యుద్ధము; స. క్రి. 2. పిడికిటితోపొడుచు: చూ, చదుము.
గుద్దులాట, వా. వి. రూ-గ్రుద్దులాట. ముష్టాముష్టి: చూ, యుద్ధము.
గుద్దులాడు, వా. అ. క్రి: చూ, రూ-గ్రుద్దులాడు.
గునక, దే. వి: చూ, రూ-గునుక.
గునకలు, దే వి. బ. తృణధాన్యము: చూ, ధాన్యము.
గునగున, దే. వి. వేగముగ నడచుటయందగు ననుకరణము: చూ, హూహూ.
గునపకోడి, ద్వ. వి: చూ, పుంజు.
గునపము, వై. వి. = ఖనిత్ర: చూ, రూ-గునుపము. కళా. 6, ఆ. 8. (దేశ్యమని శబ్దరత్నాకరము.)
గునామొలనూలు, దే. వి. బిడ్డలాకట్టకొనెడు కటిసూత్రవిశేషము (భానుమద్విజయము): చూ, భూషణము. 2.
గునియు, దే అ. క్రి. 1. నర్తించు: చూ, ,మలపుగొను; 2. కులుకు: చూ, పూయు.
గునిసాడు, దే. అ. క్రి.—పై.—(మొదటి రూపము గునిసియాడు.)
గునిసె, వా. వి. పొట్టి, (రూ-గొనిసె-గొనబ-గొనప-గొసను-గున్న-గుజ్జు): చూ, వామనుడు.
గునుక, దే. వి. అల్పధావనము: చూ, పరుగు. 2. (రూ-గునుకు గునుకుడు-గునుగుడు గునుగుపరుగు.)
గునుకు, దే. వి. 1.—పై.—ఆం. భా. ద్వి. 224: 2. తృణవిశేషము *: చూ, తృణము. 1; బ. 3. తృణధాన్యము: చూ, ధాన్యము; అ. క్రి. 4. కొద్దిపరువుగా పరుగెత్తు: చూ, పరుగెత్తు.
గునుకుడు, దే. వి: చూ, గునుక. ఆం, భా. ద్వి. 224.
గునుకులు, దే. వి. బ. తృణధాన్యము: చూ, ధాన్యము.
గునుగుడు, దే. వి: చూ, రూ-గునుకుడు.
గునుగుపరుగు, దే వి.—పై.—
గునుపము, వై. వి. = ఖనిత్ర: చూ, రూ-గునపము.
గునుపు, దే. వి. రూ-గొనపు. విలాసవిశేషము: చూ, విలాసము.
గున్న, వై. వి. 1. పిల్ల (ఏనుగుగున్న-పందిగున్న-మామిడిగున్న మొ.): చూ, శిశువు. 1-ఆ; 2: చూ, వామనుడు; 3. ఏనుగుగున్న: చూ, హస్తి: 1-(ఓ); 4. ఋషము: చూ, హ్రస్వకాకారిపము; 5. కురువమనుచెట్టు *: చూ, వృక్షము.
గున్నంగి, దే. వి. ఒకానొక పక్కి: చూ, పక్షి.
గుపారము, అం. రూ-గుబారము. మల్లబంధవిశేషము: చూ, మల్లశాస్త్రము.
గుపారు, దే. వి. ఆషోషణము. ఆం. భా. వ్ర. 115: చూ, స్వరము. 2-ళఒ-(ఇర .
గుప్త, సం. వి. అ. స్త్రీ. 1. రాజీవాసపు స్త్రీ: చూ, భుద్రాంతము: (చూ, స్త్రీ.) 1-ర; 2. దూలగొండి *: చూ, కూకశింబి; వా. 3. కోమటివాని బిరుదము.
గుప్తకేళి, సం. వి. ఈ. స్త్రీ దాగిలిమూతలు: చూ, బాలక్రీడ.
గుప్తచరుడు, సం. వి. అ. పుం: చూ, బలరాముడు.
గుప్తము, సం. విణ. 1. కావబడినది: చూ, రక్షితము; 2. దాచబడినది: చూ, రహస్యము. 3.
గుప్తాగము, సం. వి. అ. పు: చూ, మొగలి *.
గుప్తన్నేహము, సం. వి. అ. పుం: చూ, మహాయమళపత్రిక *.
గుప్తాసనము, సం. వి. అ. న: చూ, ఆసనములు.
గుప్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. కాపాడుట: చూ, రక్షణము; 2: చూ, దాచుట; 3: చూ, బంధనాలయము; 4. పాతఅ: చూ, లిబ్బి. 2; 5. వడ్లపాతర: చూ, పంటసాల; 6. బొక్క: చూ, రంధ్రము. 1; 7. లోతైనగొయ్యి: చూ, రంధ్రము. 1-ంఎ; పుం. 8. దాసుడు: చూ, సేవకుడు. 9: చూ, యముడు.
గుప్పనగూర, దే. వి. చిందఱవందఱ: చూ, సంతాపము.
గుప్పళించు, దే. స. క్రి. 1. వస్త్రము మొదలగువాని ఉసును (ఉప్పళించు అనియు వాడుక): 2: చూ, పుకిలించు; 3. ఉంచు: చూ, పెట్టు. 5.
గుప్పించు, దే. స. క్రి. 1. (బాణాదులను) ప్రయోగించు, గుప్పు: చూ, ప్రయోగించు. 2; 2: చూ, వర్షించు.
గుప్పిలి, దే. వి. పిడికిలి (రూ-గబ్బిలి): చూ, హస్తము. 1-ంం.
గుప్పు, దే. వి. 1. ఎగయుటయందును, మ్రోయుటయందును, వాసనకొట్టుటయందును, వైచుటయందును నగు ననుకరణము. కళాం. 1, ఆ. 106; స్వా. 4, ఆ. 31: చూ, హూహూ; స. క్రి. 2. ఉంచు: చూ, పెట్టు. 5; 3. చల్లు: చూ, ప్రోషించు; 4. (దూడ పాలు త్రాగునపుడు తలతో) పొదుగును పొడుచు; 5. (బాణాదులను) ప్రయోగించు: చూ, ప్రయోగించు. 2; 6. విసరివైచు.
గుప్పున, దే. ద్ర. క్రి. విణ. శీఘ్రముగా: చూ, వేగము. 3.
గుప్పుమను, వా. అ. క్రి. ఒక్కమాఱుగా వెల్లడియగు.
గుబ, వై. వి. = ఘూకము. రూ-గూబ: చూ, పకినంపుబులుగు.
గుబక, వై. వి. తలపుగండెపట్టెమీది గుబ్బ.
గుబగుబ, దే. వి. కోకిలధ్వనియందగు ననుకరణము: చూ, హూహూ.
గుబారము, అం: చూ, రూ-గుపారము.
గుబాలు, దే. వి. రూ-గుబేలు-గుబీలు. పడుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
గుబాళించు, దే. అ. క్రి. వాసనకొట్టు: చూ, వలచు. 1.
గుబిలి, దే. వి. 1. (రూ-గుమిలి-గుబ్బలికాడు-గుబ్బలికాడు-గులిబి-గులిమి-గుల్మి) కనకాక్షి. ఆం, భా. ద్వి. సం. 91 చూ, సకినంపుబులుగు: 2. గులిమి: చూ, పింజూషము.
గుబీలు, వా. వి: చూ, రూ-గుబాలు. "గుండె గుబీలుమను చున్నది."
గుబుకు, దే. స. క్రి. రూ-గుమికు. పిడికిటితో పొడుచు: చూ, పోట్లాడు.
గుబురు, దే. వి. (రూ-గుమురు-గుమి-గమి-గుంపు) 1. దట్టము: చూ, సాంద్రము; 2. గుంపు: చూ, సమూహము; 3. వృక్షవిటపము.
గుబురువేళ్లు, వా. వి. బ. జల్లివేళ్లు: చూ, వేరు. 1.
గుబులు, దే. వి. 1: చూ, బుగులు; 2: చూ, వెఱపు.
గుబులుకొను, దే. అ. క్రి: చూ, గుబాళించు. కళాం. 3: ఆ. 53.

గుబుసు, దే. వి. కపటము: చూ, వ్యాజము. 1.
గుబేలు, వా. వి: చూ, రూ-గుబాలు.
గుబ్బ, వై. వి. = కుంభ. 1. కుచము: చూ, స్తనము. 1-ఎ; (బ. గుబ్బలు); 2. కంతి, ఆం, భా. ద్వి. 74: చూ, బుడిపి; 3 గొడుగుమీఁది గుబ్బ: కుప్పియ-కుప్పె; 4. తలపుగండె వట్టెమీఁదిగుబ్బ: చూ, బొగడ; 6. బాణము నలుఁగుక్రింది గుబ్బ. స్వా. 4, ఆ. 115; విణ. 6. గుండ్రమైనది: చూ, బొండు. 2.
గుబ్బకాయ, దే. వి. వీణాగ్రళలాటువు: చూ, వీణ. 1-ఓళ.
గుబ్బటిలు, వై. అ. క్రి. రూ-గుబ్బటిల్లు: చూ, పరిభ్రమించు.
గుబ్బటిల్లు, వై. అ. క్రి. —వై.—
గుబ్బతిలు, వై. అ. క్రి. రూ-గుబ్బతిల్లు. 1. ఉప్పొంగు. జై. 8, ఆ. 92: చూ, విజృంభించు; 2. అతిశయించు. వసు. 1, ఆ. 135: చూ, ముమ్మరించు.
గుబ్బతిల్లు, వై. అ. క్రి —వై.—
గుబ్బన, దే. ద్ర. క్రి. విణ. శీఘ్రముగా: చూ, వేగము. 3.
గుబ్బపేట, దే. వి. 1. కొంతకొన. ఆం, భా. ద్వి. 30: చూ, శిఖరము; 2. కొండచటీయ: చూ, చటీయ.
గుబ్బబ్రామ్ను, దే. వి. కుండలుచేయు సాధనము.
గుబ్బలాఁడి, ద్వ. వి. (గుబ్బలు + ఆఁడి)యువతి: చూ, స్త్రీ. 1-ఎఓ.
గుబ్బలి. దే. వి. కొండ: చూ, పర్వతము.
గుబ్బలికాఁడు, దే. వి: చూ, గుబ.
గుబ్బలిదొర, దే. వి. హిమాద్రి: చూ, పర్వతము.
గుబ్బలిపట్టిగుజ్జము, దే. వి: చూ, సింహము.
గుబ్బలివిలుకాఁడు, దే. వి: చూ, శివుఁడు.
గుబ్బసరము, వై. వి.= గుంభసరః. వలుకకముల మణులు గ్రుచ్చినసరము. కళా. 3, ఆ. 204: చూ, భూషణము. 2.—ఓ-(౩౯).
గుబ్బిక, దే. వి: చూ, వాగుర.
గుబ్బిరి, దే. వి. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.
గుబ్బిలికాఁడు, దే. వి. గూబ: చూ, సకినంపుఁ బులుఁగు.
గుబ్బు, దే. వి. గుండె అదరుటయందగు ననుకరణము. కళా. 4, ఆ. 20: చూ, హూహూ.
గుబ్బుమను, దే. అ. క్రి. (గుబ్బు + అను) గుండె గుబ్బని యదరు. కళా. 4, ఆ. 20: చూ, భయపడు.
గుబ్బురను, దే. అ. క్రి. (గుబ్బు + అను) —వై.— రా. వి. 2, ఆ. 68 (ఆక్రమేడితమంపు గుబ్బగుబ్బురను.)
గుబ్బెత, వై. వి. (గుబ్బ + ఎత): చూ, గుబ్బలాఁడి.
గుమగుమ, దే. వి. 1. గుమగుమయను వాసన: చూ, వాసన. 1; 2. వాసనకొట్టుటయందగు ననుకరణము: చూ, హూహూ.
గుమాను, వా. వి. 1. లోకమున పుట్టినవార్త: చూ, సమాచారము. 2; 2. అనుమానము: చూ, సందేహము.
గుమాయింపు, వా. వి. ఎండవేఁడిమిచే చెమఁటపోవి తపించుట.
గుమాస్తా, వా. వి. క్రిందియుద్యోగి.
గుమి, దే. వి. 1: గుంపు. చూ, సమూహము; 2. రూ-కుమి: చూ, పంటసాల.
గుమికాఁడు, దే. వి. కాకి: చూ, వాయసము.
గుమితి, దే. వి. రూ-గుమ్మితి. శకాం. 2, ఆ. 17: చూ, బాణము. 1-౧౫-(౧).
గుమిలి, దే. వి: చూ, రూ-గుబిలి.
గుమకు, దే. స. క్రి: చూ, రూ-గుమికు.
గుమ్ముడు, వై. వి. = కుముదా. రూ-గుమ్ముడు* (లేఁతఆకుల కషాయము నెగలలో పనిచేయును,: చూ, మహాఫలము.
గుమురు, దే. వి: చూ, రూ-గుబురు.
గుమ్మ, దే. వి. 1. పాలుపిండునప్పుడు వచ్చెడుధార: చూ, వీరు; 2. ఆఁడుది: చూ, స్త్రీ; 3. గాజువంటి బొట్ట.
గుమ్మఁడు, దే. విణ. అలంకరించుకొనువాఁడు: చూ, సౌందర్యవంతుఁడు.
గుమ్మటము, దే. వి. 1. దీపముంచెడు కాగితపుగూఁడు: వా. వి. 2. ఉత్సవాదులయందు విగ్రహాదులనుంచి ఊరేగించు విమానాదికము.
గుమ్మడి, వై. వి. = కూశ్మాండము*: చూ, సర్వలోభద్ర. 1-ఎ.
గుమ్మతీలు, దే. వి. బ. చెవితమ్మెలనుంచుకొనునగ: చూ, భూషణము. 2-ఎ-(౧౧).
గుమ్మపాలు, వా. వి. పొదుఁగుదగ్గఱ పాలు, అప్పుడే విడికిన పాలు. (రఁగా. 1, ఆ. 52.): చూ, స్తన్యము. 1-ఎ.
గుమ్మము, దే వి. రూ-గుంబము: చూ, వాకిలి.
గుమ్మాళి, దే. వి: చూ, సమ్మాళిగలు. 1-౧.
గుమ్మి, దే. వి. గాదె: చూ, వంటసాల.
గుమ్మితి. దే. వి: చూ, రూ-గుమితి. శకాం. 2, ఆ. 70.
గుమ్మ, దే. వి. 1. పిడికిడిపోటు: చూ, యుద్ధము; 2. వాసన కొట్టుటయందగు ధ్వన్యనుకరణము (అభిమన్యు ద్విపద), చూ, హూహూ; స. క్రి. 3. పిడికిటితోపొడుచు: చూ: పొట్లాడు.
గుమ్ముడు, వై. వి.= కుముదా: చూ, రూ-గుముడు (ఇది ద్వివిధము-పెదగుమ్ముడు, చినగుమ్ముడు అని. ఇదే పెద గుమ్ముడు.
గుమ్మెట, వై. వి. = గుంభిత. రూ-గుమ్మెత. 1. తుడుము: చూ, వీణ. 1-ళఽ-(౧); (దేశ్యమని శబ్దరత్నాకరము); అం. 2: చూ, వాద్యములు. (రూ-గుమ్మెడ అని కొంచఱు.)
గుమ్మెత, వై. వి. 1-2 = —వై.— (దేశ్యమని శబ్దరత్నాకరము): 3. అల్పవటగృహము: చూ, పదవము. 1.
గుమ్మెతకాఁడు, దే. వి. గుమ్మెతవాయించువాఁడు.
గురగాయిబ్రాహ్మణులు, అం. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొక తెగవారు: చూ, బ్రాహ్మణులు.
గురగుర, వై. వి. 1 = ఘుర్ఘుర. పందికూఁత: చూ, స్వరము. 2-ళఓ- (1-౧౨౨.); 2. రూ-గుఱగుఱ. దురద: చూ, విదర్చిక.
గురణము, సం. వి. అ. న. రూ-గూరణము. ఉద్యోగము: చూ, యత్నము.
గురవిడి, దే. వి. అడవియావు· చూ, ధేనువు.
గురపోతు, దే. వి. రూ-గురువోతు: చూ, శరభము. 1.
గురికొచ్చ, దే. వి: చూ, బుద్ధి.

గురిగ, దే. వి. రూ-గురిగ-గురియ. ఆఁడుపడుచులు ఆడుకొను చిన్నపిడశ: చూ, భాండము. 3-గఒ.

గురిగి, —పై.—

గురిగింజ, వై. వి. = గుంజా. రూ-గురుగింజ. (గురిజ + గింజ) 1. గుంజాలత*: చూ, శ్వేతపాకి (దేశ్యమని శబ్ద రత్నాకరము); 2. గురిజపూస: చూ, శిలాపాకి; 3. ఒకా నొక బాలక్రీడ: చూ, బాలక్రీడ.

గురిజ, వై. వి. = గృంజన. గుంజ (రూ- గుంజ - గురిగింజ - గురివెంద-గురువెంద*. (ఇది త్రివిధము.- ఎఱ్ఱగురిజ, తెల్లగురిజ, నల్లగురిజ అని. ఇదే ఎఱ్ఱగురిజ): చూ, శ్వేతపాకి.

గురిమానిసి, ద్వ. వి: చూ, కైజీతకాఁడు.

గురియ: చూ, గురిగి.

గురివెంద, ద్వ. వి. (గురిజ + వెంద): చూ, గురిజ*.

గురు, దే. వి. రూ-గురుపోతు-గుఱుపోతు - గోవ: చూ, శరభము. 1.

గురుంటకము, సం. వి. అ. న. తిలమయూరము: చూ, మయూరము.

గురుఁడు, సం. వి. ఉ. పుం: చూ, గురువు. 2: (చూ, గ్రహములు.)

గురుక, దే. వి. నిద్దుర. అం, భా. ప్ర. 141: చూ, న్నప్పము.

గురుకు, దే. వి. 1: చూ, పశురోగము; వా. వి. 2. ఊపిరికుట్టు: చూ, యౌకము.

గురుకృతదండో న దోషావహఃి, న్యా. పెద్దలుచేసిన దండము దోషావహము గాదు.

గురుగింజ, ద్వ. వి: చూ, రూ-గురిగింజ. 1-2.

గురుగు, వై. వి. = కురకిట. భూసుంది*: చూ, హస్తిని. (దేశ్యమని శబ్దరత్నాకరము.)

గురుగుండితము, సం. విణ. చెక్కఁబడినది: చూ, సంయోజితము.

గురుగుపల్లిక, ద్వ. వి. చూ, గురుగు*.

గురుఘ్నము, సం. వి. అ. పుం. తెల్లావాలు*: చూ, సర్షపము.

గురుజ, దే. వి. ఉత్తుండి*: చూ, సప్తల.

గురుజా, దే. వి. వజ్రము: అం. భా. ద్వి. 278: చూ, రత్నములు. 1-3.

గురుజు, వా. వి. చూ, రూ-గురుసు. 5.

గురుతు, దే. వి: చూ, రూ-గురుతు.

గురుదైవతము, సం. వి. అ. పుం. పుష్యమి: చూ, రిక్క. 1-ఆ.

గురునిందా అధోగతిఃి, న్యా. గురునింద అధోగతికిఁ గారణము.

గురుపత్నీగమనము, అం: చూ, మహాపాతకములు.

గురుపత్ర, సం. వి. ఆ. స్త్రీ. చింత*: చూ, తింత్రిణి.

గురుపత్రము, సం. వి. అ. న. వంగము: చూ, లోహము. 1.

గురుపోతు, దే. వి: చూ, రూ-గురపోతు. అం. పదా. 5-20.

గురుప్రణామవ్యేయము, అం: చూ, ప్రమేయములు.

గురుప్రియము, సం. వి. అ. పుం. పుష్యరాగము: చూ, రత్నములు. 1-ఆ.

గురుభార్య, అం: చూ, మాతలు.

గురుమర్దలము, సం. వి. అ. పుం. డిండిమవాద్యము: చూ, స్వరము. 2-ళఒ-(౧౦౧).

గురుమేరుసృష్టము, అం: చూ, ప్రస్తారప్రత్యయప్రాణములు.

గురుమేరూద్దిష్టము, అం. —పై.—

గురుమేడువు, అం. 1: చూ, ప్రస్తారము; 2: చూ, ప్రస్తార ప్రత్యయప్రాణములు.

గురురత్నము, సం. వి. అ. న: చూ, గురుప్రియము.

గురువందనము, అం: చూ, సుజ్ఞానదాయకములు.

గురువారము, సం. వి. అ. పుం. బృహస్పతివారము: చూ, వారము.

గురువు, సం. వి. ఉ. పుం. 1. ఉపాధ్యాయుఁడు: చూ, పంతులు. 1; 2. బృహస్పతి యను గ్రహము; చూ. రాహువు. 2; 3. కులముపెద్ద; 4. తండ్రి: చూ, సవిత. 2; 5. తండ్రి తోడఁబుట్టినవాఁడు: చూ, సవిత. 2-ళ; 6. తాత, తండ్రి తండ్రి: చూ. పితామహుఁడు. 1; 7. అన్న: చూ, సహోదరుఁడు. (చూ, జ్యేష్ఠుఁడు. 1); 8. అలుమగల తండ్రి, మామ: చూ. శ్వశురుఁడు; 9. మెనమామ: చూ, మామకుఁడు; 10. పురోహితుఁడు: చూ, యాజ్ఞికుఁడు; 11. ఏలిక: చూ, రాజు; 1-ఎ; 12. కాపాడువాఁడు: చూ, రక్షకుఁడు; 13. నిషేక వివాహాదులుచేయించు ఉపాధ్యాయుఁడు (లేక) తండ్రి, యథాశాస్త్రముగ పంచదశకర్మములు చేసినవాఁడు (అని కొందఱు): చూ, సవిత. 2-ఒ; 14. =గుర్వ్-గుఱువ. పరిసిద్ధిఁ జెందినవాఁడు: చూ, యశస్వి; 15. బరువు: చూ, భారము. 1; 16. వేదముచదివించువాఁడు; చూ, గణి. 2; 17. కీర్తిభాజుఁడు: చూ, ద్రోణుఁడు; విణ. 18. గొప్పది: చూ. విపులము; 19. భరింపఁగూడనిది; 20. ఉత్తమమైనది; 21. అలఘువు; 22. ముసలితనములేనిది (నశింపనిది); అం. 23: (చూ, అంగము. 9): చూ, తాళాంగములు; 24: చూ, కాలప్రాణము; దే. వి. (1) వేగపుపురుగు: చూ, పురుగు.

గురుతునకు పుచ్చపాదు, జా. గురువునకు అపకారము.

గురువుదేఱు, దే. అ. క్రి. (గురువు + తేఱు) జిఱ్ఱునచిప్పిలు.

గురువునకు పంగనామము, జా. గురుతిరస్కారము.

గురువులవాఱు, దే. అ. క్రి. 1. అతిశయించు: చూ, ముమ్మరించు; 2. వేగపుపురువుగాపాఱు.

గురుసంకీర్తనము, అం: చూ, ప్రమేయములు.

గురుసు, దే వి. 1. జీవస్థానము: చూ, మర్మము. 1; 2. మేర: చూ, సీమ. 1; 3. బీరము: చూ, శౌర్యము; 4. పశువుల తోక చివర వెండ్రుకలు మొల్చుటకాధారముగా నుండు తావు; వా. వి. 5. తిరుగలిపై గుంటకొయ్య: చూ, గురుజు.

గురుసులు, దే. వి. బ. కేశమూలములు.

గురుసేవ, అం: చూ, శకునరహితములు.

గుర్గురించుమెకము, ద్వ. వి. పంది. వేం. అం. 93: చూ, సూకరము.

గుర్గురింత, దే. వి.—పై.—సాంబ. తిర్య. 5.

గుర్జరి, సం. వి. ఈ. స్త్రీ. ఎట్టాకుల తోఁటకూర *: చూ, మారిషము.

గుర్తించు, దే. స. క్రి. గుఱుతువట్టు: చూ, లెక్క-నేయు.

గుర్తు, దే. వి: చూ, రూ-గుఱుతు.

గుర్వి, నం. వి. ఈ. స్త్రీ. 1. గర్భిణి: చూ, భ్రూణ: 2. గురువత్ని: చూ, భార్య.

గుర్విణి, సం. వి. ఈ. స్త్రీ. గర్భిణి: చూ, భ్రూణ.

గుర్వు, వై. విణ. = గురుః. అధికము: చూ, హేరాళము. 1.

గుర్వెట్టు, దే. అ. క్రి: చూ, రూ-గుఱువెట్టు.

గుఱక, వై. వి = గుడాక. 1. నిద్రయందలి ధ్వని. రూ-గుఱు: చూ, స్వరము. 2. (దేశ్యమని శబ్దరత్నాకరము); 2. నిద్దుర: చూ, స్వప్నము 2.

గుఱగుఱ, దే. వి. 1: చూ. రూ-గురగుర. 2; 2. దురదయందగు ననుకరణము: చూ, హూహూ.

గుఱము, వై. వి. = కుదర. రూ-గుఱ్ఱము: చూ, హయము.

గుఱాలగోచ, దే. వి: చూ, సాహిణి.

గుఱి, దే. వి. 1. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. లెప్పము: చూ, లక్ష్యము. 1; 3. దృష్టాంతము: చూ, నిదర్శనము. 1; 4. నిర్ణయము: చూ, నిజము. 2; 5. గడువు. పాండు. 5, అ. 51: చూ, మితి; 6. అభిప్రాయము: చూ, స్మృతి. 1; వా. అప. 7. స్త్రీపురుషుల గురుతును సూచించుగురుతు (ఆఁడుగుఱి-మగగుఱి.)

గుఱించు, దే. స. క్రి. 1: చూ, గుర్తించు; 2: చూ, సృజించు; 3. చూ, విషయీకరించు.

గుఱికట్టు, దే. వి. 1. అంచు: చూ, మైజాఱు: 2. గడువు: చూ, మితి.

గుఱికాఁడు, దే. విణ. లక్ష్యము తప్పక యేయువాఁడు: చూ, సూటికాఁడు. 2.

గుఱికొండి, దే. వి. 1. జీవస్థానము: చూ, మర్మము. 1; 2. న్యూనము: చూ, వెలితి. 2.

గుఱికొను, దే. స. క్రి: చూ, లెక్క-నేయు.

గుఱిచి, దే. అప. (రూ-కూరిచి-కూర్చి-గుఱించి): చూ, రూ-కూరిచి.

గుఱిక, వై. వి. = గుడాక: చూ, రూ-గుఱ్ఱు. 2-3-4-5.

గుఱుక, వై. వి. = —వై.—

గుఱుకొను, ద్వ. అ. క్రి: చూ, యత్నించు.

గుఱుగుఱ్ఱు, దే. వి. ఒఱలుటయందగు ధ్వన్యనుకరణము చూ, హూహూ.

గురుతు, దే వి. 1. రూ-గురుతు-గుర్తు-గుఱి-గుర్తు: చూ, లక్షణము. 1; 2. మేర. లక్ష్మీ. 1, అ. 142: చూ, సీమ. 1.

గురుతుగలవాఁడు, దే. విణ: చూ, అంటకాయుఁడు.

గుఱుతుపట్టు, దే. స. క్రి: చూ, లెక్క-నేయు.

గురుతుపొడుచు, దే. అ. క్రి: చూ, గుఱుతువెట్టు.

గుఱుములు, దే. వి. బ. గింజలు: చూ, విత్తనము.

గుఱువెట్టు. దే. అ. క్రి. (గుఱ్ఱు + పెట్టు) గుఱకపుఱు. అచ్చయు, కాం. 225: రూ-గుర్వెట్టు-గుఱుతుపొడుచు.

గుఱ్ఱపుఁజొక్క, వై. వి. (గుఱ్ఱము + చుక్క) అశ్వని: చూ, రిక్క. 1.

గుఱ్ఱపుఁజొంగ, ద్వ. వి. విషభేదము: చూ, హాలాహలము 3.

గుఱ్ఱపుఁదొడవు, ద్వ. వి. అశ్వాభరణము: చూ, భూషణము. 2: చూ, భాండము. 2: చూ, హయము. 1-ళ.

గుఱ్ఱపుఁబీఁట, వై. వి. (గుఱ్ఱము + పీఁట) ద్వారబంధముమీఁదనుండెడు గుఱ్ఱపుమూఁతి కొయ్య.

గుఱ్ఱపుతోఁక, ద్వ. వి. అశ్వవాలము: చూ, హయము. 1-ఱఁ.

గుఱ్ఱపుపిల్ల, వై. వి. అంబరీషము: చూ, హయము. 1-ఎ.

గుఱ్ఱపుమూఁక, ద్వ. వి. గుఱ్ఱములగుంపు: చూ, హయము.

గుఱ్ఱపుమోమువేల్పు, ద్వ. వి. కింపురుషుఁడు: చూ, దేవతాభేదము.

గుఱ్ఱపురౌతు, ద్వ. వి. అశ్వారోహకుఁడు: చూ, హయము.

గుఱ్ఱపుసుడి, ద్వ. వి. ఆవర్తి. (ఆవర్తము): చూ, హయము.

గుఱ్ఱపుసొరము వై. వి. ధైవతము, సప్తస్వరములలో నొకటి: చూ, స్వరము. 2-ఇ-(ఓ).

గుఱ్ఱపెక్కుడు, వా. వి: చూ, బాలక్రీడ.

గుఱ్ఱము, వై. వి. = ఖరు. 1. రూ-గుఱము. (దీనికి బహువచనమున గుఱాలనియు రూపము గలదు. పాండు. 2, అ. 38): చూ, హయము; అం. 2: చూ, దిక్పాలవాహనములు (కుబేరుని వాహనము.)

గుఱ్ఱములు, అం. బ. చతురంగబలములలోని జంతువులు: చూ, చతురంగములు, చదరంగము.

గుఱ్ఱు, దే. వి. రూ-గుఱు. 1. కోపమునందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; వై. వి. 2.=గుడాక. నిద్రయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ. (దేశ్యమని శబ్దరత్నాకరము.); 3. నిద్రయందగు ధ్వని: చూ, స్వరము. 2.ళఁ-(ఇఁ) (దేశ్యమని శబ్దరత్నాకరము.); 4. కడుపులోని కపటము: చూ, వ్యాజము. 1; ఏ. కోపము: చూ, రోషము.

గుల, సం. వి. అ. స్త్రీ. 1. జెముడు*: చూ, స్నుహి; వా. వి. (1) దురద: చూ, విదర్చిక.

గులక, వై. వి. 1. ఒకానొక రాయి: చూ, రత్నములు. 1-ఎ-(ఎఇ): వా. వి. 2. కొబ్బరి, తాడి లోనగువాని పూలనంటియుండు భాగాదులు: గుల్ల-దొలక - దొల్ల: చూ, బోలు.

గులకరించు, దే. అ. క్రి: చూ, రవణించు.

గులగుల, దే. వి. 1. పుట్టలను కోరాడుటయందగు ననుకరణము: చూ, హూహూ; 2. బ. చూర్ణము: చూ, సురుము: 3. నలఁగుడు. పాండు. 4, అ 296: చూ, పీడనము; 4. రూ-గుఱిగుఱి. దురద: చూ, విదర్చిక.

గులప, దే. వి: చూ, సాహిణి.

గులము. సం. వి. అ. పుం. గుడము: చూ, శర్కర.

గులాబి, వా. వి: చూ, గాజంగి*.

గులాము, వై. వి. రూ-గుల్లాము. 1. దాసుఁడు: చూ, సేవకుఁడు. (గులాపువాఁడు-గులాపాఁడు అనియు వాడుక): 2. దాసురాలు. వానిసె: చూ, స్త్రీ. 1-ఇఅ; 3. అశ్వవాలకుఁడు: చూ, సాహిణి.

గులి, సం. వి. ఈ. స్త్రీ. 1. = గోలీ. ఱాలు రాడుకొను చిన్న ఱాతిముండ: చూ, గోలీ; 2. = గుల్ల. తీఁటగుల్ల: చూ, వ్రణము. 1-౧౦.

గులిక, సం. వి. అ. స్త్రీ. రూ-గుళిక.

గులిబి, దే వి: చూ, రూ-గులిమి. (ఇట్లు బకారోపధముగా కొందఱు)

గులిమి, దే. వి. రూ-గుల్మి: చూ, పింజూషము.

గులిమికదుకు, దే. వి: చూ, గులిమితెడ్డు.

గులిమితెడ్డు, దే. వి. —పై.—

గులివి, వా. వి: చూ, రూ-గులిమి.

గులుచ్ఛము, సం. వి. అ. పుం. వికసించిన పువ్వులగుత్తి, (ఇట్లు- గులుచ్ఛకము- గులుఞ్ఛము- గులుఞ్ఛకము- గుళుచ్ఛకము- గుళుచ్ఛము- గుళుఞ్ఛకము- గుళుఞ్ఛము.)

గులూచి, సం. వి. ఈ. స్త్రీ. రూ-గుళూచి. 1. తిప్పతీఁగె *: చూ, సోమవల్లి; 2. గుగ్గులువు *: చూ, మహిసాక్షి; 3: చూ, స్వర్గము; 4. జలబిందువు: చూ, బొట్టు; 5. పర్వతప్రాంతము: చూ, పర్వతము.

గుల్ఫము, సం. వి. అ. పుం. 1. (రూ-గుల్ఫము - గుద్ఫము- గుద్ఫము): చూ, సీలమండ; 2. స్త్రీ. కళాస్థానవిశేషము (అని కొందఱు): చూ, కళాస్థానములు.

గుల్ఫము, సం. వి. అ. పుం. —పై.—

గుల్ఫములు, అం. 1. పురుషలక్షణాంగములు ఏఁబదిఎనిమిదింటిలో నొకటి. (గుల్ఫములు = చీలమండలు. సమములైనఁ బ్రశస్తములు): చూ, లక్షణాంగములు; 2. (సమములైన భాగ్యవతియగు): చూ, స్త్రీలక్షణాంగములు.

గుల్మ, సం. వి. ఆ. స్త్రీ. ఉసిరిక *: చూ, శ్రీఫలి

గుల్మకేతువు, సం. వి. ఉ. పుం. పుల్లప్రబ్బ*: చూ, ప్రబ్బలి.

గుల్మము, సం. వి. అ. పుం. 1. బోదెలేనిచెట్టు: చూ, పొద. 2: (చూ, వృక్షము); 2. గుల్మరోగము, (కడుపులో పైత్యము చేతఁ బుట్టిన మాంసగ్రంథి): చూ, రోగము. 1; 3 సేనావిశేషము. (3 రథములు, అన్నియేనుఁగులు, ఇరువదేడు గుఱ్ఱములు, నలువదేవురు కాల్బలము గలది. నగరనైన్యవిశేషమూ (అనికొందఱు): చూ, సేన. 1-౧; 4. నైన్యరక్షణము: చూ, రక్షణము; 5. పురాభిముఖమైన రాజమార్గము: చూ, మార్గము. 1; 6. గుల్మమను చేఁప: చూ, మత్స్యము. 1; 7: చూ, స్నీహము; 8. కుండ: చూ, భాండము. 3; 9. కోట మొదలగునది: చూ, సదనము. 1: 10. గుంపు: చూ, సమూహము; 11. నాభి: చూ, బొడ్డు. (పు. అనికొందఱు).

గుల్మమూలము, సం. వి. అ. న. అల్లము*: చూ, శృంగబేరము.

గుల్మవల్లి, సం. వి. ఈ. స్త్రీ: చూ, సోమలత*.

గుల్మవినాశము, సం. వి. అ. పుం. వరగోరు*: చూ, పీలువు.

గుల్మి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1; 2. ఏలా*: చూ, పత్రల; 3. నిప్పు: చూ, వహ్ని. 1; 4. నల్ల ఉప్పి* చూ, లవణి: 5. దేరా: చూ, సదనము. 1; విణ. న్. 6. గుల్మరోగయుక్తుఁడు; దే. వి. (1,: చూ, రూ-గులిమి.

గుల్మిని, సం. వి. ఈ. స్త్రీ. ఉలపము, దట్టముగా అల్లుకొనెడి తీఁగె (అని కొందఱు)*: చూ, పొద. 2: (చూ, వృక్షము.

గుల్మీఁడు, సం. వి. అ. పుం. 1. దండకాపాడువాఁడు: చూ, సైనికుఁడు; 2: చూ, వైద్యుఁడు.

గుల్ల, వై. వి. 1. = జుల్లకః. గులి, నత్తగుల్ల, కప్ప చిప్ప: చూ, నంకు. 1; 2. బొబ్బ, గులి, తెల్లని వ్రణము (అని కొందఱు): చూ, వ్రణము. 1-౧౦; విణ. 3. అల్పము: చూ, స్వల్పము; 4. లోపల యేమియులేనిది: చూ, బోలు.

గుల్లకడియము, వా. వి. వరికుప్ప మట్టుచుట్టును నూర్చునపుడు వేయు వరి.

గుల్లకాఁడు, ద్వ. విణ. ఏమియు లేనివాఁడు. "గుల్లకాఁడై మనయింటి గుఱుతు లడుగవచ్చిన." క్షేత్రయ: చూ, బీదవాఁడు.

గుల్లపడు, వై. అ. క్రి: చూ, భంగపడు.

గుల్లపుటికె, దే. వి. చిన్నబుట్ట: చూ, సజ్జ. 1.

గుల్లాము, వై. వి: చూ, రూ-గులాము.

గుల్యము, సం. వి. అ. పుం కమ్మన: చూ, మాధుర్యము.

గువాకము, సం. వి. అ. పుం. రూ-గూవాకము. 1: చూ, పోఁక*; 2. కండకము: చూ, బంతి. 3; బ. 3. మల్లె మొగ్గలు: చూ, హసంతి. 2-౧౬; 4. చేట: చూ, శూర్పము; 5. చంద్ర*: చూ, వెలిచంద్ర; 6. గేదెయీనిక: చూ, ప్రసవము. 6.

గువాకువు, సం. వి. ఉ. పుం గువాకము. 1-3-4-6: చూ, సురటీ.

గువ్వ, దే. వి. 1. అడవిపావురము. పావురము (అనికొందఱు) "గువ్వ గూఁడెక్కెను రాజు మేడ యెక్కెను.": చూ, సురటి; 2. పక్కి: చూ, పక్షి.

గువ్వకరి, దే. వి. గువ్వలగుంపు: చూ, పక్షి.

గువ్వకరిగొను, దే. స. క్రి: చూ, వేష్టించు: జై. 4, ఆ. 72.

గువ్వకుత్తిక, దే. వి. (ఆఁకటిచేఁ గలుగు) హీనస్వరము. పాండు. 3, ఆ. 20: చూ, స్వరము. 2-౪-(౨౧).

గువ్వకుత్తికపడు, ద్వ. అ. క్రి. (ఆఁకటిచేత) హీనస్వరమగు.

గువ్వకోలుగొను, దే. స. క్రి. రూ-గువ్వకోల్గొను: చూ, వేష్టించు.

గువ్వగుత్తి, ద్వ. వి. రూ-గువ్వగుత్తిక - గువ్వగుత్తుక - గుత్తిక గువ్వ. కపోతాంఘ్రి*: చూ, రాజార్హము. 1-౮.

గువ్వగుత్తుక, దే. వి. —పై.—

గుసగుస, దే. వి. రహస్యపుమాటల చప్పుడు: చూ, సల్లాపము: చూ, స్వరము. 2-౪-(౧౯).

గుసగుసలుపోవు, దే. అ. క్రి. గుసగుసయని మాటలాడు. విజ. 3, ఆ. 107.

గుహ, సం. వి. ఆ. స్త్రీ. 1. = గొబి, కొండయందు తొలువఁబడిన బిలము: చూ, రంధ్రము. 1-౨; 2. పల్లము: చూ, రంధ్రము. 1-౧; 3: చూ, నృగాలవిన్న*; 4: చూ, సాలపర్ణి*; 5: చూ, పృశ్నిపర్ణి; 6: చూ, హృదయము; 7: చూ, సౌందర్యము.

గుహప్రసువు, సం. వి. ఊ. స్త్రీ. పార్వతీదేవి: చూ, పార్వతి. 1.

గుహాకేతుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

గుహాశయము. సం. వి. అ. పుం 1: చూ, మృదుద్రుమము*; 2: చూ, శార్దూలము; 3: చూ, భల్లూకము; 4: చూ, సింహము.

గుహినము, సం. వి. అ. న. వసనము: చూ, వస్త్రము.

గుహిలము, సం. వి. అ. న: చూ, విత్తము.

గుహీనము, సం. వి. అ. న. వనము: చూ, విపినము.

గుహుఁడు, సం. వి. అ. పుం. 1. కందుఁడు: చూ, స్కందుఁడు; 2. ఎఱుకలవాఁడు; చూ, వ్యాధుఁడు. 1.

గుహ్య, సం. వి. ఆ. స్త్రీ. రూ-గృహ్య. పేఁట, శాఖానగరము: చూ, దేశము.

గుహ్యకుఁడు, సం. వి. అ. పుం. 1. మాణిభద్రుఁడు మొదలగు గుహ్యకజాతి అవఁగా యక్షులను దేవతావిశేషము: చూ, దేవతాభేదము; 2. గుహ్యకుఁడను పేరిటివాఁడు.

గుహ్యకేశ్వరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

గుహ్యగురువు, సం. వి. ఉ. పుం: చూ, శివుఁడు.

గుహ్యతంత్రము, అం: చూ, తంత్రములు.

గుహ్యనిష్యందము. సం. వి. అ. పుం. ఉచ్చ: చూ, మూత్రము.

గుహ్యపుష్పము. సం. వి. అ. పుం: చూ, రావి*.

గుహ్యబిజము, సం. వి. అ. పుం. చిప్పగడ్డి*: చూ, తృణము.1.

గుహ్యభాషితము, సం. వి. అ. న. 1. మంతరము: చూ, మంత్రము. 1; 2. గుప్తమైనది. (మాట): చూ, శబ్దము. 2-అఁ.

గుహ్యము. సం. వి. అ. న. 1. ఏకాంతము: చూ, రహస్యము. 1; 2. పురీషమార్గము: చూ, ముడ్డి; 3. ఆఁడుగుఱి: చూ, భగము. 12; 4. స్త్రీ పురుషుల గుఱి: చూ, భగము. 12; పుం, న. (అనికొందఱు); 5. కమఠము: చూ, తాఁబేలు; పుం. 6: చూ, హంకారము; 7. నెపము: చూ, వ్యాజము. 1; విణ. 8. దాఁచఁదగినది: చూ, రహస్యము. 3.

గుళిక, సం. వి. ఆ. స్త్రీ. = గుళిగ. పాదరసపుటుండ: చూ, పూస.

గుళిగ, వై. వి. = గుళిక. —వై.—

గుఱుచ్ఛము, సం. వి. అ. పుం. = గుత్తి: చూ, పూగుత్తి.

గుఱుత్సకము, సం. వి. అ. పుం. = —వై.—

గుఱుత్సము, సం. వి. అ. పుం. = —వై.—

గుఱూచి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-గులూచి.

గుళ్ల, దే. వి. ఐ. కుండెనెగుడియను బాలక్రీడ: చూ, బాలక్రీడ; వా. 2. దేవాలయములు. "గుళ్లగోపురములు."

గూ

గూండ్రి, దే. వి. గుడ్లగూబ కూఁత: చూ, స్వరము. 2-ళఁ-(౧౩౧.)

గూండ్రించు, దే. అ. క్రి. 1. (గుడ్లగూబ) కూయు: చూ, శబ్దించు; 1-ఁ; 2. (కడుపు) త్రిప్పు. రూ-గుండ్రించు: చూ, త్రిప్పు.

గూఁటి, వై. వి. = ఘోటి-ప్రుష్టి: చూ, సూకరము.

గూఁటిగువ్వ. దే. వి. (గూఁడు + గువ్వ) ఒఁకటి పక్షి: చూ, పక్షి.

గూఁడు, వై. వి. = కులాయ. 1. నీడము: చూ, సదనము. 1; 2. గోడయందు దీపముంచుట కేర్పఱిచినచోటు: చూ, ఆరగూఁడు; 3 (పెంపుడు చిలుకలు లోనగునవియుండు) పంజరము: చూ, పంజరము; 4. ఆకుగుడినె: చూ, సదనము. 1 (ఈనాలుగర్థములును దేశ్యములని శబ్దరత్నాకరము); వా. వి. 5 (బండి) గూఁడు.

గూఁడుకానుపు, చే వి నీడోద్భవము. అచ్చ. సుం, కాం. 57: చూ, పక్షి.

గూఁడుబండి, దే. వి. చాఁప కట్టినబండి: చూ, శకటము. 1.

గూటము, వై. వి. రూ-గూటాము = కూట. 1. గుంజ: చూ, స్తంభము. 1; 2. మెకు: చూ, శూలము; 3. వడ్లవాని యొకానొక కొఱమట్టు: రూ-గూటాము; 4. కుబుసము: చూ, సీదరము. 3; 5: చూ, తోలుత్రాను.

గూటాము, వై. వి. = —వై.—

గూటింపు, వా. వి. గూటించుట, లోపలకు పదేపదే నొక్కుట.

గూడ, దే. వి. 1. జిమ్మగూడ: చూ, వారిత్ర; 2. వైష్ణవుల తిరుమణితాటాకుల బుట్ట: చూ, తిరుపగూడ; 3. నీళ్లచల్లెడు వెదురుబుట్ట: చూ, సజ్జ. 1; 4. పూవులులోనగునవియుంచెడు బుట్ట: చూ, సజ్జ. 1; 5. మత్స్యములనుబట్టెడి యొకానొక సాధనము: చూ, వల. 1; 6. తాగుట కుపయోగమైన దొప్ప: చూ, పాత్రము. 6; 7. వెదురుపేళ్లతో జేయఁబడు కోణాకృతి గల బుట్ట (నీరుతోడు సాధనము): చూ, సజ్జ. 1.

గూడఁట్టు, దే. వి కచ్చములేకట్టిన దోవతి యడ్డకట్టు.

గూడచాఁప, వా. వి. గూడ: చూ, వారిత్ర.

గూడపాల, దే. వి: చూ, శారిబ* (దూడపాల అని కొందఱు.)

గూడబాతు, దే. వి. 1. ఒకరకము కొంగ: చూ, బకము; 2. ఒకరకము బాతు: చూ, శరారి.

గూడము, సం. వి. అ. పుం: చూ, రూ-గుడము. 1.

గూడారము, వై. వి. = గుణాలయ: చూ, రూ-గుడారము.

గూడారు, వై. వి. = —వై.—

గూడెము, దే. వి. (రూ-గోడము - గోడెము - గుడెము) కొండ దొర నాశ్రయించి యుండెడి బోయపల్లె. అప్ప. బాల, కాం. 13. పీఠిక: చూ, రూ-గుడెము.

గూఢజుఁడు, సం. వి. అ. పుం. భార్యయందు తనకుఁ దెలియకుండ అంకురమగుటకిఁ బుట్టిన కొడుకు: చూ, సూనుఁడు. 1-౧౦; (1-౧౩): (చూ, గూఢోత్పన్నుఁడు.)

గూఢనీడము, సం. వి. అ. పుం. కాటుకపిట్ట: చూ, పిచ్చుక.

గూఢపత్ని. సం. వి. అ. స్త్రీ: చూ, భూమ్యాలకి*.

గూఢపత్నిము, సం. వి. అ. పుం: చూ, వెణుతురు*.

గూఢపథము, సం. వి. అ. పుం. అంతఃకరణము: చూ, హృదయము. 2.

గూఢవాకి. సం. వి. ఈ. స్త్రీ: చూ, శ్రీతాళము*.

గూఢపాత్తు, సం. వి. త్. పుం. కానరాని కాళ్లది, పాము: చూ, సర్పము.

[illegible]ముఖుఁడు, సం. వి. అ. పుం: చూ, వేగువాఁడు.

[illegible]ము, సం వి. అ. పుం. బ: చూ, నెవగలు.

గూఢపుష్పము, సం. వి. అ. పుం: చూ, వకుళము.
గూఢఫలము, సం. వి. అ పుం. బదరి: చూ, రేగు. 1.
గూఢమణి, సం. వి. ఇ. స్త్రీ: చూ, బాలక్రీడ.
గూఢమార్గము, సం. వి. అ. పుం. భువోంతరమార్గము: చూ, మార్గము. 1.
గూఢము, సం. వి. అ. న. = గుట్టు. 1. ఏకాంతము: చూ, రహస్యము; 2. స్త్రీపురుషుల గుఱి: చూ, భగము. 12; 3. అమేధ్యము: చూ, గూథము. 1; విణ. 4. దాచబడినది: చూ, రహస్యము. 3. (దాగియున్నది అని కొందఱు.)
గూఢముష్కము, సం. వి. అ. పుం. ఏనుగు: చూ, హస్తి.
గూఢమైథునము, సం. వి. అ. పుం. కాకి: చూ, వాయసము.
గూఢవర్చస్కము, సం. వి. అ. న. పురీషము: చూ, మలము. 1.
గూఢవర్చస్సు, సం. వి. స్. పుం. కప్ప: చూ, హరి. 12.
గూఢవల్లిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, మహాయమళపత్రిక.
గూఢసాక్షి, సం. విణ. = గుట్టు సాకిరి: చూ, కృతసాక్షులు: (చూ, గూఢుడు).
గూఢాంగము, సం. వి. అ. పుం: చూ, తాబేలు.
గూఢాంఘ్రి, సం. వి. ఇ. పుం. పాము: చూ, సర్పము.
గూఢార్థకము, అం: చూ, పదదోషములు.
గూఢార్థము, అం. (అర్థము వెల్లడికానిది): చూ, కావ్యదోషములు.
గూఢుడు, అం. 1: చూ, కృతసాక్షులు; 2: చూ, సాక్షులు.
గూఢోక్తి, అం. గూఢోక్త్యలంకారము. అర్థాలంకారములలో నొకటి. ఒకరిని గూర్చినది వేరొక్కని సంగతిగా నుగ్గడించు నట్లు వర్ణించుట. ఉదా- "ఒరునిచేను నీవుమేయఁ దగునె, అదె క్షేత్రస్వామి వచ్చుచున్నాఁడు. వృష యవ్వలఁ బొమ్ము.": చూ, అలంకారము. 3.
గూఢోత్తరము, —పై.—
గూఢోత్పన్నుఁడు, సం. వి. అ. పుం చూ, గూఢజుఁడు.
గూద, వా. వి. 1: చూ, రూ-గుద్ద; 2. జాతిన పేర్కొను. "గూద దిగివది." (నింద్యము.)
గూథము, సం. వి. అ. న. (పుం, న. అని కొందఱు.) పురీషము: చూ, శమలము. 1.
గూథలక్తము, సం. వి. అ పుం. ఒకానొక పక్షి: చూ, పక్షి.
గూన, దే. వి. పెద్దకుండ: చూ, భాండము. 3—ర.
గూనము, సం. విణ. విడువఁబడిన మలాదులు: (చూ, గూథము.)
గూనివాఁడు, దే. విణ. (గూను + వాఁడు): కుబ్జుఁడు: చూ, వామనుఁడు.
గూను, దే. వి. 1. నిడుముమీఁదివంపు; 2. కుఱుచదనము: చూ, పొఱుడు.
గూనుఁడు, సం. విణ: చూ, విసర్పుఁడు (వాడుక).
గూనుగిల్లు, దే. అ. క్రి: చూ, పొఱుడుపోవు.
గూబ, వై. వి. 1. = ఘూకము. రూ-గుబ: చూ, సకినంపుఁబులుఁగు; దే. వి. 2: చూ, చెవిగూబ. 1.
గూబతన, దే. వి: చూ, మహాబల*.
గూబరి, దే. వి: చూ, మాపిగ. ఆం. భా. ద్వి. భూ. 2?
గూరణము, సం. వి. అ. వ: చూ, రూ-గురణము.
గూవనాలు, దే. వి. బ. బాలక్రీడ. వి. పు. 7, ఆ. 202.
గూవాకము, సం. వి. అ. పుం: చూ. రూ-గువాకము.
గూహనము, సం. వి అ. వ: చూ, దాచుట.
గూహనాలింగనము, అం: చూ, ఆలింగనములు.

గృ

గృంజనము, సం. వి. అ. న. 1. విషము తిన్నపశువుయొక్క-మాంసము, పొదిగినమాంసము (లేక) విషముపూసిన ఆయుధముచే జంపఁబడిన పశుమాంసము (అని కొందఱు): చూ, శుక్తము. 2-గ-3; పుం. 2. తెల్లఉల్లి*: చూ, వెల్లుల్లి: 3. కారుమునగ*: చూ, శిగ్రువు. 1; 1 = గురిజ. గురిగింజ*: చూ, హస్తికంద.
గృండీరము, సం. వి. అ. పుం. పెద్దనక్క: చూ, సృగాలము.
గృత్సుఁడు, సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు.
గృత్స్నుఁడు, సం. వి అ. పుం. వేదాంగము లాఱిటితోఁ గూడ వేదముఁజదివినవాఁడు: చూ, బ్రాహ్మణుఁడు.
గృధువు, సం. వి. ఉ. పుం. 1: చూ, మన్మథుఁడు; 2. ఆసగలాఁడు: చూ, లుబ్ధుఁడు. 2; ఊ పుం. 3: చూ, బుద్ధి.
గృధ్నుత, సం. వి. అ. స్త్రీ. అనురాగము: చూ, స్నేహము 1.
గృధ్నువు, సం. విణ. ఉ: చూ, గర్ధనుఁడు. 1-2.
గృధ్రనఖి, సం. వి. ఆ. స్త్రీ. ఉప్పి*: చూ, అవఱి.
గృధ్రనఖి, సం. వి. ఈ. స్త్రీ. కలము, కోలి*.
గృధ్రపత్ర, సం. వి. ఆ స్త్రీ: చూ, పొగాకు.
గృధ్రవల, సం. వి. ఆ. స్త్రీ: చూ, గృధ్రనఖ*.
గృధ్రము, సం, వి. అ. పుం. 1 = గర్ధ: చూ, హరివాహనుఁడు. 1-గ; విణ. 2: చూ, లోభి.
గృధ్రరాజము, సం. వి. అ. పుం. జటాయువు: చూ, హరివాహనుఁడు.
గృధ్రవక్త్రి, సం. వి. ఆ. స్త్రీ: చూ, గృధ్రనఖ*.
గృధ్రశీర్షి, సం. వి. ఈ. స్త్రీ. 1. వృక్షాగ్రము: చూ, సుద. 3; 2. పద్మకేసరము: చూ. పక్ష్మము. 4.
గృధ్రసఖి, సం. వి. ఈ. స్త్రీ: చూ, గృధ్రనఖ*.
గృధ్రసి, సం. వి. ఈ. స్త్రీ. = కిరుదెస. దొండిలోని వాతము: చూ, రోగము. 1.
గృధ్రహా, సం. వి. అ. స్త్రీ: చూ, గృధ్రనఖ*.
గృధ్రాక్షి, సం. వి. ఈ. స్త్రీ: చూ. గృధ్రపత్ర*.
గృధ్రాని, సం. వి. ఈ. స్త్రీ. —పై.—
గృష్టి, సం. వి. ఇ. స్త్రీ. 1. ఒకతూరి యీనినయావు: చూ, ధేనువు; 2. పాఁచితీగె*: చూ, శైవలము; పుం. 3. పందిః చూ, సూకరము; విణ. 4: చూ, అవష్టబ్ధము.
గృష్ణి, సం. వి. ఇ. పుం. 1: చూ, పాషండుఁడు; 2. షండుఁడు: చూ, సోవిదల్లుఁడు.
గృహ, అం: చూ, చేతనరత్నములు.
గృహకచ్ఛపము, సం. వి. అ. న. (నూఱెడు) సన్నికల్లు తిరుగలి (అని కొందఱు): చూ, రత్నములు. 1-గ-(-3) అగ్ర్య, సం. వి. ఆ. స్త్రీ. అంబుధిప్రసవ, తద్వి. అంబుధి*, ఘృతకుమారి, అజిర, కలబంద: చూ, కలబంద*.

గృహకపోతము, సం. వి. అ. పుం: చూ, పావురము.
గృహకాండము, సం. వి. అ. పుం. గజపిప్పలి*: చూ, పిప్పలి. 1.
గృహకారి, సం. వి. న్. పుం. ఒకానొక పురుగు: చూ, పురుగు.
గృహగోధ, సం. వి. ఆ. స్త్రీ: చూ, బల్లి.
గృహగోధిక, —పై.—
గృహగోలిక, —పై.—
గృహఘటి, సం. వి. ఈ. స్త్రీ: చూ, ఋక్తము. 1.
గృహతటి, సం. వి. ఈ. స్త్రీ. వీధి. బజారు (అని కొంచము): చూ, మార్గము. 1.
గృహదాహకుఁడు, అం. ఇంట నిప్పిడువాఁడు: చూ, ఆత తాయి. 2.
గృహదీపికాన్యాయము, న్యా. ఇంటదీపమున్నయెడల నిల్లం తయుఁ ప్రకాశింపఁజేయురీతి.
గృహదుశ్చరితము, అం: చూ, ప్రకాశింపఁజేయగూడనివి.
గృహదేవత, సం. వి. ఆ. స్త్రీ. గృహదైవము, ఇష్టదేవత, కుల దేవత; (తె. ప):-ఇలువేలుపు.
గృహదైవము, సం. వి. అ. పుం —పై.—
గృహద్రుమము, సం. వి. అ. పుం. 1: చూ, సర్వతో భద్ర. 1—ళ; పాలతేఁకు*; 2. పినగుమ్మిడు, తేఁకు*: చూ, సర్వతోభద్ర. 1—ఇ; 3. పెద్దతేఁకు*, శాకోటము: చూ, సర్వతోభద్ర. 1—ఌ.
గృహధూమము, సం. వి. అ. పుం: చూ, పొగ.
గృహనాశనము, సం. వి. అ. పుం: చూ, పావురము.
గృహపీడము, సం. వి. అ. పుం: చూ, పిచ్చుక.
గృహపతి, సం. వి. ఇ. పుం. 1. గృహస్థుఁడు, గృహవిత్తుఁడు, నిత్యాగ్నిహోత్రి (అని కొందఱు): చూ, యజమానుఁడు; 2. ప్రెగ్గడ; చూ, మంత్రి. 1; 3. సదాదాత: చూ, సత్రి; 4. తపాలా కాగితము తెచ్చెడువాఁడు (పోస్టుమేన్): చూ, వేగువాఁడు.
గృహపోతకము, సం. వి. అ. పుం. ఇల్లు, వాస్తువు: చూ, సదనము. 1.
గృహబద్ధకుమారీన్యాయము, న్యా. కలబంచ యింట్లోఁబుట్టిన పెరుగను పెరుఁగదు చావనుచావదు అను ఎఱము. (పెరుఁగు నని కొందఱు.)
గృహబలిప్రియము, సం. వి. అ. పుం. కొంగ: చూ, బకము.
గృహబలిభుక్కు, సం. వి. జ్. పుం. 1: చూ, పిచ్చుక; 2. కొంగ: చూ, బకము; 3. కాకి: చూ, వాయసము.
గృహభూదారము, సం. వి. అ. పుం. పందికొక్కు: చూ, మూషికము.
గృహమణి, సం. వి. ఇ. స్త్రీ. దివ్వె: చూ, స్నేహాళము.
గృహమాచిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, సకినంపుఁబులుఁగు.
గోలోమి, సం. వి. ఈ. స్త్రీ. తెల్లగటిక*: చూ, తృణము. 1; 2: చూ, మర్కటాతంగి*; 3. వస, నల్లవస (అని కొందఱు)*: చూ, విష; 4: చూ, నేలగొలిమిడి*; 5. భూతకేశము*: చూ. జటామాంసి; 6. శమీధాన్యము: చూ, ధాన్యము.

గోల్గోలు, దే. వి: చూ, రూ - గోలుగోలు.

గోవ. దే. వి. 1. యౌవనము. స్వా. 4, ఆ. 83: చూ, వయస్సు. 1; వై. వి. 2. = గవయ: చూ, శరభము. 1; దే. విణ. 3. మనోజ్ఞము. "గోవపని.": చూ, హృద్యము; వా. 4. పొడవు.

గోవందని, సం. వి. ఈ. స్త్రీ: చూ. ప్రేంకణము*.

గోవందిని, సం. వి. ఈ. స్త్రీ.—వై.—

గోవణము, వై. వి. = కౌపీనము: చూ, బొట్టము.

గోవత్సన్యాయము, న్యా. ఆవునమ్మినపుడు దూడకు వేరే ఖరీదు లేదనురీతి.

గోవమొలత్రాడు, దే. వి. మగవాని మొలనూలు. శృంఖలము: చూ, సూత్రము. 1-౬౪.

గోవర్ధనధరుడు, సం. వి. అ. పుం. శ్రీకృష్ణుడు: చూ, విష్ణువు. 1.

గోవర్ధనము, సం. వి. అ. పుం. 1: చూ, సింహాము; 2: చూ, మాతులుంగము*; 3. సారములేని దూది మొదలగు వస్తువు; 4. గోవర్ధన పర్వతము: చూ, పర్వతము.

గోవళ, సం. వి. ఆ. స్త్రీ. గొడ్డావు: చూ, ధేనువు.

గోవాలము, సం. వి. అ. పుం. ఆవుయొక్కతోక: ఆవోక-రూ-ఆవుతోక.

గోవావు, దే వి. (గోవు + ఆవు) సాధువుకాని యావు. కరట: చూ. ధేనువు.

గోవాళ్లు, దే. వి. బ: చూ, యోధుడు. స్వా. 4, ఆ. 83; 2. మండలమారి. ఆం, భా. ద్వి. 116: చూ, విటుడు.

గోవిందము, సం. వి. అ. పుం. కొండ: చూ, పర్వతము.

గోవిందములు, దే. వి. బ. నతివిశేషము: చూ, హణిగలు.

గోవిందములుకొట్టుచు, జా. ఉత్సాహముతో గోవిందస్మరణ చేయుచు. "చతుర్విధాహార పరిధానాభీష్టమృష్టాన్నంబుల విందుపెట్టులనుకొంచు గోవిందములు కొట్టుకొంచు జిహ్వాలు చివురించునట్లు భుజించుచు." (ధర్మజ రాజసూయము.)

గోవిందుడు. సం. వి. అ. పుం. 1. శ్రీకృష్ణుడు: చూ, విష్ణువు. 1; 2 అలకాపరి: చూ, మహాభూద్రుడు; 3. బృహస్పతి గ)హము: చూ, రాహువు. 2; 4. నలువ: చూ, బ్రహ్మ. 1; 5. ఇంద్రుడు: చూ, వేలుపు జేడు; 6. భూపతి: చూ, రాజు. 1-౫౧; 7. పరమాత్మ: చూ, హంసుడు; 8 మనస్సు మొదలగు నింద్రియముల నడపు అంతర్యామి (గోవిందాయ నమః): చూ, ఓమ్.

గోవిట్టు, సం. వి. ష్. (శ్). పుం, స్త్రీ: చూ, గోమయము.

గోవిరేచనము, సం. వి. అ. ని. 1: చూ, గోమూత్రము; వా. 2. ఆవుపేద: గోవిష్ఠ.

గోవిష్ఠ, సం. వి. ఆ. స్త్రీ: చూ, గోమయము.

గోవు, సం. వి. ఓ. స్త్రీ. 1. ఆవు. (దీని ధ్వని హంభ. శిరోదేశము నైఋతము): చూ, ధేనువు; 2. కన్ను (పుం, స్త్రీ అని కొందఱు) : చూ, లోచనము. 1; 3. దిక్కు: చూ, హరిత్తు; 4. తూపు (పుం, స్త్రీ అని కొందఱు): చూ, బాణము. 1; 5. పుడమి: చూ. భూమి. 1; 6. వాక్కు: చూ, శబ్దము. 2; 7. బ. జలము (పుం, స్త్రీ అని కొందఱు): చూ, సలిలము; 8. నలువరాణి: చూ, సరస్వతి; 9. కోసుదూరము: చూ. పరువు. 2; 10. గుఱి: చూ, లక్ష్యము. 1; 11. చూపు: చూ, లక్షణము. 3; పుం. 12. (బండిలాగు) ఎద్దు: చూ. వృషభము. 1; 13. కిరణము. (పుం. స్త్రీ అని కొందఱు): చూ, హాయనము. 2; 14. నాకము (పుం, స్త్రీ అని కొందఱు): చూ, స్వర్గము; 15. చందమామ: చూ, హిమాంశువు; 16. వజ్రాయుధము. (పుం. స్త్రీ అని కొందఱు): చూ, బాణము. 1. ఒఒ; 17: చూ, సూర్యుడు; 18. వెండ్రుక (పుం, స్త్రీ అనికొందఱు): చూ, వెండ్రుక. 1; 19 జన్నము: చూ, యజ్ఞము; 20. ఒక మునిః చూ, ముని. 1; 21. అర్జునుడు; చూ, విజయుడు. 1; స్త్రీ, న. 22. తేజస్సు: చూ, వెలుతురు. 1; అం. 23; చూ, దానములు.

గోవృందము, నం. వి. అ. న. ఆవులమంద: చూ, ధేనువు.

గోవృకము, సం. వి. అ. పుం. 1. కోడి: చూ, పుంజు: 2. జిక్కవపిట్ట: చూ, బటువుగువ్వ.
గోవృషము, సం. వి. అ. పుం. ఆఁబోతు: చూ, వృషభము. 1.
గోశకృత్తు, సం. వి. త్. న: చూ, గోమయము.
గోశాల, సం. వి. ఆ. స్త్రీ ఆవులసాల. రూ - గోశాలము: చూ, సదనము. 1.
గోశాలము, సం. వి. అ. న. —వై.—
గోశీర్షము, సం. వి. అ. న. హరిచందనము: చూ, వాసన.1-ఉ.
గోశృంగము, సం. వి. అ. పుం. తుమ్మ*: చూ, విట్టపిరము.
గోశృంగోదకన్యాయము, న్యా. గోశృంగమునందు నీటినిపోసి గాయత్రిచేత మూఁడుపర్యాయము లభిమంత్రించి ఆయుదకము చేత స్నానమొనర్చుట అను విధము.
గోశ్రేణి, సం. వి. ఈ. స్త్రీ. తంగేడు*: చూ, హేమపుష్ప*ము.
గోసా, వా. వి రాణివాసము (గోషా అనియు.)
గోష్ఠము, సం. వి. అ. న. = కొట్టము. రూ-గౌష్టము. గోవుల మంద యుండు చోటు: చూ, సదనము. 1.
గోష్ఠశ్వఁడు, సం. విఁ. తానుండెడుచోట నుండుకొని వరులను ద్వేషించువాఁడు.
గోష్ఠి, సం. వి. ఈ. స్త్రీ. 1. సభ: చూ, సభ. 2; 2. రాజసభ: చూ, సభ. 2; 3. మహారాజసభ: చూ, సభ. 2; 4. పరిషత్సభ: చూ, సభ. 2; 5. ఇష్టాగోష్ఠి: చూ, సల్లాపము; అం. 6. నాటికలు పదునెనిమిదింటిలోనొకటి. (1. అంకము కథప్రణయము. పురుషపాత్ర 9 లేక 10. స్త్రీలు 5 లేక 6): చూ, నాటిలు.
గోష్ఠీనము, సం. వి. పుం. న. రూ-గౌష్ఠీనము. మునుపావులున్న సాల: చూ, సదనము. 1.
గోష్పదము, సం. వి. అ. న. 1. ఆవుడెక్క-, (అవుయొక్క- అడుగుకొలఁది): చూ, వింఖము; 2. గోవుగొరిసె యిడిన గుంట: చూ, రంధ్రము. 1-౧౭; 3. గోవులు తిరిగెడిచోటు: చూ, స్థానము. 1.
గోస, వా. వి. తిట్టు, (ఘోషతద్భవము గోస).
గోసంఖ్యుఁడు, సం. వి. అ. పుం. గొల్ల: చూ, మహాభూద్రుడు.
గోసంగము, సం. వి. అ. పుం: చూ, వేగుజాము.
గోసంగి, వై. వి. 1.= గోహింసకుఁ. రూ - గోసఁగి. ఆం, భా. ద్వి. 289: చూ, మాదిగ; 2 కడజాతివాఁడు: చూ, మాల(1).
గోసఁగి, —వై.—
గోసడుచు, దే. స. క్రి. (గోసు + అడుచు): చూ, నిందించు.
గోసన, వై. వి.= ఘోషణ. రూ- గోసు - గోసన. చాటించుట: చూ, ఘోషణ.
గోసము, వై. వి. 1: చూ, బోళము; 2: చూ, వేగుజాము.
గోసరము, సం. వి. అ. పుం. గోమేధయజ్ఞము: చూ, యజ్ఞము.
గోసర్గము, సం. వి. అ. పుం: చూ, వేగుజాము.
గోసవము, అం: చూ, రిహీనతానములు: (చూ, శుద్ధతానములు).
గోసు, వై. వి. 1.= ఘోషణ: చూ, రూ - గోసు; 2. అపదూషు: చూ, నింద. 1; 3. దోషము: చూ, పాపము. 1.
గోసున, వై. వి.= ఘోషణ. ఆం. భా. ప్ర. 114: చూ, రూ - గోసన.
గోస్తన, సం. వి ఆ. స్త్రీ: చూ, గోస్తని*.
గోస్తనము, సం. వి. అ. పుం. నలువదిపూసలసరము (పుం, న. అని కొందఱు.): చూ, భూషణము. 2-ఓ-(౩౨).
గోస్తని, సం. వి. ఈ. స్త్రీ. 1. ద్రాక్ష*: చూ, స్వాదుఫల: చా. 2. ఒకానొకనది.
గోస్థానకము, సం. వి. అ. న: చూ, గోష్ఠము.
గోస్వామి, సం. వి. న్. పుం. 1: చూ, గోపుఁడు. 4; 2. (నాట్యపరిభాషయందు) ఇతరరాజుయొక్క- కొడుకు: చూ, సూనుఁడు. 1-౨౩.
గోహన్నము, సం. వి. అ. న: చూ, గోమయము
గోహరి, దే. వి. పరాక్రమము. జై. 6, ఆ. 154: చూ, శౌర్యము. 1.
గోహరితకి, సం. వి. ఈ. స్త్రీ: చూ, మారేడు *.
గోహలకుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.
గోహలము, సం. వి. అ. పుం ఏఱుపిడక. రూ-గోహళము: చూ, పిడక.
గోహళము, సం. వి. అ. పుం.—వై.—
గోహింసకుఁడు, సం. వి. అ. పుం.= గోసంగి: చూ, మాదిగ.
గోహితము, సం. వి. అ. పుం: చూ, మారేడు*.
గోళకుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ-గోలకుఁడు.
గోళము: చూ, రూ-గోలము.
గోళి, వై. వి.= ఘోలీ. కుచ్చలి *: చూ, విచిల్లిక.
గోళ్లకుతికంటు, ద్వ. వి. స్త్రీకంఠభూష: చూ, భూషణము. 2-ఓ-(౧౧).
గోళ్ళగొండి, ద్వ. వి. 1. ఒకరకము గడ్డి*: చూ, తృణము. 1; 2. తృణధాన్యము: చూ, ధాన్యము.

గౌ

గౌంజికుఁడు, సం వి. అ. పుం. బంగారు పనివాఁడు: చూ, స్వర్ణకారుఁడు.
గౌండవాఁడు, వై. వి.= గోండ. రూ - గవుండ్లవాఁడు: చూ, సురాజీవి.
గౌండ్లవాఁడు, —వై.—
గౌఁడు, —వై.—
గౌడకట్టు, దే. వి. చెంపలను మూసికట్టుట. ఆం. భా. తృ. 37.
గౌడకృతి, అం. క్రియాంగములకు సంబంధించిన సామకృతి, గౌడకృతి, దేవకృతి యను మూఁడింటిలో నిది యొకటి.
గౌడదేశిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, వాయసోలి*.
గౌడము, సం. వి. అ. పుం. రూ-గౌళము. 1. ఏఁబదియాఱు దేశములలో నొకటి: చూ, దేశము; అం. 2. రాగాంగములు పదుమూఁడింటిలో నొకటి: చూ, రాగాంగములు.
గౌడలి, వై. వి. ముసలిది (ఆఁడుది): చూ, స్త్రీ. 1-౫౦.
గౌడసరము, ద్వ. వి: చూ. రూ-గవుడసరము. కళా. 7, ఆ. 68.
గౌడి, సం. వి. అ. పుం. .. వాళ్కిలి. అరవూవుసారాయి: జెల్లముతోఁజేసిన సారాయి (అని కొందఱు): చూ. నుర.2—ఒ;

అం. 2. (కఠినపదములు, దీర్ఘ సమాసములుగలది): చూ, కావ్యరీతులు; 3: చూ, రీతులు; 4: (చూ, భాష. 1): చూ, మాళవకైశికిజభాషలు; 5: (చూ, భాష. 1): చూ, హింసోళజ భాషలు; వా. 6. పొట్టి.

గౌడిగేదె, దే. వి. పొట్టికొమ్ముల బఱ్ఱె: చూ, మహిషి.

గౌడిబ్రాహ్మణులు, అం. బేహారునకు వంగదేశమునకు బంగాళమునకు ముఖ్యపట్టణముగా నుండిన గౌడి యను పట్టణమును బట్టి యా ప్రదేశ బ్రాహ్మణులకు గౌడిబ్రాహ్మణులను పేరు కలిగినది. వీరు మత్స్యములను మాంసమును మధువును గూడ భక్షింతురు. వీరిలో (చూ) అగ్రదానీ బ్రాహ్మణులు, ఆచార్జబ్రాహ్మణులు, ఆదిగౌడ బ్రాహ్మణులు, కీర్తన్య గౌడబ్రాహ్మణులు, త్రిగౌడబ్రాహ్మణులు, శుక్లవాలగౌడ బ్రాహ్మణులు అనువారు కలరు: చూ, బ్రాహ్మణులు. (వీరు గౌడబ్రాహ్మణులు.)

గౌణము, సం. విణ. ముఖ్యముకానిది.

గౌణవిధి, సం. వి. ఇ. పుం: చూ, అనుకల్పము.

గౌతమ, అం: చూ, స్మృతులు.

గౌతమము, సం. వి. అ. పుం. ఏనుగుతుమ్మి*: చూ, తుమికి.

గౌతమసగోత్రము, అం: చూ, గోత్రము. 13.

గౌతమస్మృతి, అం: చూ, స్మృతులు. (త్రేతాయుగంబున గౌతమస్మృతి ప్రతిపాదిత ధర్మంబులను ప్రచురించినది.)

గౌతమి, సం. వి. ఈ. స్త్రీ. 1. గౌతమి యను (అఖండగౌతమితో జేరినది): చూ, నది. 1; 2. గౌరి: చూ, పార్వతి. 1; అం. 3: చూ, గంగలు.

గౌతమీద్వారము, సం. వి. అ. న. కైలాసగిరి: చూ, పర్వతము.

గౌతముడు, సం. వి. అ. పుం. గౌతమఋషి: చూ, ముని. 1; 2. జినుడు: చూ, బుద్ధుడు. 1; 3. సప్తఋషులలో నొకడు: చూ, మహర్షులు; 4: చూ, శాస్త్రప్రవర్తకులు.

గౌద, వై. వి. = గండ: చూ, రూ-గవుద (దేశ్యమని శబ్దరత్నాకరము.)

గౌధారము, సం. వి. అ. పుం. ఉడుముయొక్క పిల్ల: చూ, బిలేశయ (గోధ యనగా ఉడుము; దానిపిల్ల గనుక గౌధేరము-గౌధారము-గౌధేయము అనంబరగు.)

గౌధేయము, —వై.—

గౌధేరము, —వై.—

గౌపుచ్ఛికము, సం. వి. అ. పుం. రెండు త్రాటిమ్రాకులనుజేర్చి కట్టి నీడుదాటెడు సాధనము, సంగడి: చూ, హోడము.

గౌర, దే. వి: చూ, రూ-గవుర.

గౌరజీరకము, సం. వి. అ. పుం. తెల్లజీలకఱ్ఱ*: చూ, సుషవి. 2.

గౌరము, సం. వి. అ. న. 1. బ. ఆకరువు, కింజల్కములు: చూ, సహస్రపత్రము. 1-౧౦-(౨); పుం. 2. బ. తెల్లావలు (న. అని కొందఱు): చూ, సర్షపము; 3. తెలుపు: చూ, వర్ణము. 6; 4. పసుపుపచ్చ: చూ, వర్ణము. 6-ఇ పసుపుపచ్చరంగు అధికముగా గలిగిన యెఱుపు. వర్ణము. 6-4-(౫); 6. నారింజ*: చూ, శర్కర 7. నెమిలడుగుమ్రాను*: చూ, పూతికరజము; రకము వస్తు: చూ, ధాన్యము; 9. = గవరన. ఎఱుపు: చూ, వర్ణము. 6-ళ-(౧); 10. జింక: చూ, హరిణము; విణ. 11. ఎఱ్ఱనిది: చూ, వర్ణము. 6; 12. తెల్లనిది: చూ, వర్ణము. 6; 13. పసుపుపచ్చనిది: చూ, వర్ణము. 6-ఇ-(౧); 14. స్వచ్ఛమైనది: చూ, శుద్ధము. 3.

గౌరవం లాఘవంచాపి ధనాధననిబంధనమ్, న్యా. కలిమినిబట్టి గౌరవము, లేమినిబట్టి లాఘవము.

గౌరవము, సం. వి. అ. న. = గరువము-గారాము, మరియాద: చూ, సన్మానము.

గౌరవించు, సం. స. క్రి: చూ, సన్మానించు.

గౌరవితుడు, సం. వి. అ. పుం. ఆర్యమిత్రుడు: చూ, మర్యాద.

గౌరశాకము, సం. వి. అ. పుం. 1. నీరుఇప్ప*: చూ, మధూకము; 2. చాగ*: చూ, స్రవ.

గౌరసర్షపము, సం. వి. అ. పుం. తెల్లావాలు: చూ, సర్షపము.

గౌరసువర్ణము, సం. వి. అ. పుం: చూ, నెల్లి*.

గౌరసౌవర్ణము, —వై.—

గౌరాత్మిక, సం. వి. ఆ. స్త్రీ. తదియతిథి: చూ, తిథి. 1.

గౌరి, సం. వి. ఈ. స్త్రీ. 1. = గౌరు. దుర్గ: చూ, పార్వతి. 1; 2. పమర్తాడని కన్యక. పెండ్లిగాని పదేండ్లపడుచు, చీరకట్టని కన్నియ: చూ, స్త్రీ. 1-ళఇ. 1-౧-(౨); 3. పసుపు: చూ, వర్ణము. 6-ఇ; 4. చేతరాని*: చూ, శకుల; 5. గోరోచనము: చూ, రోచన; 6. ఇంగువ: చూ, హింగుపు. 2; 7. బ. కొఱ్ఱలు: చూ, ధాన్యము; 8. వరుణుని యిల్లాలు: చూ, భార్య. 1; 9: చూ, రాత్రి. 10. నేల: చూ, భూమి. 1. 11. ఏఱు: చూ, నది; 12. నలువరాణి: చూ, సరస్వతి. 1; 13. చూ, స్వరము. 2-ఆఁ; అం 14. యౌవన భేదములు గల స్త్రీలలో తొమ్మిది వత్సరముల లేత జవ్వనముగల కన్యక: చూ, యౌవనభేదములు; 15. చూ, భాషాంగములు: (చూ, భాష. 1.)

గౌరిక, సం. వి. ఆ. స్త్రీ. = గోరువంక: చూ, శారిక. 1.

గౌరికము, సం. వి. అ. పుం. తెల్లలావుకపిట్ట: చూ, లావుక.

గౌరికుంకుమలు, దే. వి. బ. ఒకరకము వస్తు: చూ, ధాన్యము.

గౌరిపిండ, సం. వి. ఆ. స్త్రీ: చూ, గోరోచన.

గౌరీక, సం. వి. ఆ. స్త్రీ. = : చూ, రూ-గౌరిక.

గౌరీపోత్రి, సం. వి. ఈ. స్త్రీ బుద్ధునితల్లి: చూ, బుద్ధుడు. 1.

గౌరీవాసము, సం. వి. అ. పుం: చూ, మధూకము*.

గౌరు, దే. వి: చూ, రూ-గవురు. 1-2-3-4; వై. వి. 5 = గౌరి: చూ, రూ-గవురు. 5.

గౌరుడు, సం. వి. ఆ. పుం. చంద్రుడు: చూ, హిమాంశువు.

గౌర్ధాళికము, సం. వి. అ. న. గుద్దలికంటె సఱువుగనుంచు పనిముట్టు: చూ, గుద్దలి.

గౌలు, దే. వి: చూ, రూ-గవులు.

కము, సం. వి. అ. పుం. కొండపోకచిక*: చూ, పోకచిక.

సం. వి. అ. న. మునుపావులున్న సాల: చూ, సద

గొనెన, వై. వి. = కోశ. స్వా, 4, ఆ. 33: చూ, రూ-గవునెన.
గొళ, అం. 1: చూ, పురుషరాగములు; 2: చూ, స్త్రీరాగములు.
గొళదేళస్త్రీ, అం: చూ, స్త్రీ: (చూ, దేళస్త్రీలు.)
గొళము, సం. వి. అ. పుం: చూ, రూ-గొడిము.
గొళి, దే. వి: చూ, రూ-గవుళి.

గ

గ్రంత, వై. వి. = కందరము: చూ, రూ-క్రంత 2.
గ్రంథకర్త, సం విణ. ఋు. గ్రంథకారుఁడు.
గ్రంథకుటి, సం. వి. ఈ. స్త్రీ. వ్రావెడి గది, కరణము లెక్కలు వ్రానెడి చావడి (అని కొందఱు), గ్రంథములుగల గది, పుస్తకభాండాగారము (అని కొందఱు): చూ, సదనము. 1.
గ్రంథనము, సం. వి. అ. న. 1. కూర్పు, చంపూప్రబంధ రచన (అనియు): చూ, మాటలల్లుట; 2. పూలు మొదఁగునవి గ్రుచ్చుట: రూ-గ్రథనము. (గ్రంథన అనియు.)
గ్రంథము, సం. వి. అ. పుం. 1. కావ్యము. (కవి కల్పిత మైనది): చూ, పుస్తకము; 2. మాటలబొంచిక; 3. ముప్పది రెండక్షరముల శ్లోకము, అనుష్టుప్పు: చూ, ఛందస్సులు; 4. నియమగ్రంథము: చూ, శాస్త్రము. 1: (చూ, కావ్యము); 5. ధనము: చూ, విత్తము. 1.
గ్రంథసంధి, సం. వి. ఇ పుం. ప్రకరణము: చూ, సర్గము. 1.
గ్రంథి, సం. వి. ఇ. పుం. = కంతి: 1. వెదురు లోనగువాని బుడిపి: చూ, బుడిపి; 2. గడ్డవలెఁబుట్టెడు రోగము: చూ, దద్రువు; 3. పుంగుడు: చూ, బొప్పి: 4. దద్దు: చూ, దద్రువు; 5. చెట్టులోనగువాని ముడి: చూ, ముడి. 1; 6. దారము లోనగువాని ముడి: చూ, ముడి. 2; 7. వెండ్రుకల ముడి: చూ, ముడి. 3; 8. రూ-కలముడి: చూ, ముడి. 4; 9. కీళ్ళముడి; 10. గండివనము*: చూ, రాజార్హము. 1-ఐ; 11. రథాభరణము: చూ, భూషణము. 2; 12. వంకర: చూ, వేల్లితము. 2; వా. వి. 13. తలుపు అడ్డుగడియ: చూ, గడియ. 2; వా. 14. ఒకానొక గృహనామము.
గ్రంథిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కట్లతీఁగె*: చూ, పర్యంకపాళిక; 2. పచ్చవస*: చూ, విష.
గ్రంథికము, సం. వి. అ. న. పిప్పలివేరు: చూ, పిప్పలి. 1; 2. గండివనము*: చూ, రాజార్హము. 1-ఐ; పుం. 3. గుగ్గిలము*: చూ, మహిసాక్షి; 4. కరీరము*: చూ, వెణుతురు; 5. అగరుబ్రాను*: చూ, సుగంధము. 1; 6: చూ, మరువము*; 7: చూ, గ్రంథిక. 2.
గ్రంథికుఁడు. సం. వి. అ. పుం. 1. జోస్యుఁడు: చూ, సాంవత్సరుఁడు; 2. యుధిష్ఠిరుని కడగొట్టు తమ్ముఁడు.
గ్రంథితము. సం. విణ. 1. రూ-గ్రధితము, దృబ్ధము, (కూర్పఁబడిన పుష్పమాలికాదులని అమరము) కూర్పఁబడినది: సంయోజితము; 2. హింసింపఁబడినది: చూ, హింస
గ్రంథిపర్ణకము, సం. వి. అ. న. 1: చూ. మాచిపత్రి స్థానేయమను గంధద్రవ్యము: చూ, రాజార్హము.
గ్రంథిపర్ణము. సం. వి. అ. న. 1. = గండివనము. గ్రంథిపర్ణకము*: చూ, రాజార్హము. 1-ఐ; 2. పచ్చాకు*: చూ, హరితపత్రిక.
గ్రంథిపర్ణి, సం. వి. ఈ. స్త్రీ. గంధదూర్వ*: చూ, తృణము. 1.
గ్రంథిపాత్తు, సం. వి. ద్. పుం. ఒంపె: చూ, లొట్టిపిట్ట.
గ్రంథిఫలము, సం వి. అ. పుం: చూ, వెలఁగ*.
గ్రంథిలము, సం. వి. అ. పుం. 1. పుల్లవెలఁగ: చూ, ములువెలఁగ; 2: చూ, వెణుతురు*; విణ. 3. గనుపులుగలది.
గ్రంథిహరుఁడు, సం. వి. అ. పుం: చూ, మంత్రి.
గ్రంది, వై వి. = గ్రంథి. దారబందము లోనగువాని నిలువుల యందు బిగఁగొట్టిన చీలలకు తగిలించెడు తలపులయందలి యినుపపై; తలపు అడ్డుగడియ (అనియు)
గ్రక్కఁతిల్లు, దే. అ. క్రి: చూ, భయపడు.
గ్రక్కదలు, దే. అ. క్రి. (కదలు + కదలు) మిక్కిలి కదలు.
గ్రక్కున, దే. ద్ర. క్రి. విణ. శీఘ్రముగ. పా. 1, ఆ. 21: చూ, స్యదము.
గ్రక్కున, —వై.—
గ్రగ్గులుకాఁడు, దే. వి. 1. పాటిపోయినవాఁడు: చూ, పలాయితుఁడు; 2. భయముతోఁ గూడినవాఁడు: చూ, భయశీలుఁడు.
గ్రచ్చ, దే. వి: చూ, రూ-గచ్చ*.
గ్రచ్చకాయలు, దే. వి. బ. 1: చూ, బాలక్రీడ; 2. గచ్చచెట్టు కాయలు.
గ్రచ్చు, వై. విణ. = గ్రస్త. గ్రస్తోక్తి: చూ, శబ్దము. 2-ఐ.
గ్రథనము, సం. వి. అ. న: చూ, రూ-గ్రంథనము.
గ్రథితము, సం. విణ. 1: చూ, గ్రంథితము. 1; 2. గుర్విఁబడినది.
గ్రద్ద, వై. వి. = గృధ్రము: చూ, రూ-గద్ద.
గ్రద్దగోరు, వై. వి. = గృధ్రనఖ. చోరసాధన విశేషము: చూ, రూ - గద్దగోరు.
గ్రద్దన, దే. ద్ర. క్రి. విణ: చూ. గ్రక్కున.
గ్రమ్మన. —వై.— జై. 3, ఆ. 5.
గ్రమ్మున, —వై.—
గ్రసించు. సం. స. క్రి. 1. కవ్వు: చూ, మ్రింగు; 2. తిను: చూ, సాపడు; 3. గుటకవేయు: చూ, మ్రింగు.
గ్రసిష్ణువు, సం. విణ. ఉ. 1. నమలితినువాఁడు: చూ, మ్రింగువాఁడు; 2. నమలకనే గుటకవేయువాఁడు: చూ, మ్రింగువాఁడు.
గ్రస్తము, సం. విణ. 1. రూ - గ్లస్తము. తినఁబడినది: చూ, భుక్తము. 2; 2. మ్రింగఁబడినది: చూ, భుక్తము. 2; 3: చూ, గచ్చు; 4. లోపించిన వర్ణములు పదములు గలవాక్యము. (వి. అనికొందఱు.)
గ్రస్థు, వై. వి. = గృహస్థుఁ: చూ. ఇంటికాఁపు (రూ - గేస్తు - స్తుఁడు.)
గ్రహోల్లోలము, సం. వి. అ. పుం. రాహుగ్రహము: చూ, రాహువు.

గ్రహణము, సం. వి. అ. న. 1. రాహుపు సూర్యచంద్రులను బట్టుట (ఇది ద్వివిధము- చంద్రగ్రహణము (లే) నెలపట్ట; సూర్యగ్రహణము) ఉపగ్రహము; విసర్జకుడు ఉపరాగము, కందళము, గ్రహము; 2. గ్రహించుట: చూ, ప్రతిగ్రహము. 1; 3 ఆదరణము, ప్రేమము: చూ, స్నేహము. 1; 4. చెవి నిడిన ప్రాణి; 5. చేయి: చూ, హస్తము; 6. తెలివి. బుద్ధి: చూ, హ్యాల్లేఖము. 2.

గ్రహణి, సం. వి. ఈ స్త్రీ. ప్రవాహిక: చూ, రోగము. 1.

గ్రహనాళము, సం. వి. అ. పుం. ఏటాకు లరటి*: చూ, రంభ. 2.

గ్రహపతి, సం. వి. ఇ. పుం: చూ, సూర్యుడు.

గ్రహప్రాణములు, పా. అతీతము, అనాగతము. సమము, విషమము (4): (చూ, తారాప్రాణములు.)

గ్రహము, సం. వి. అ. పుం. 1: చూ, గ్రహణము. 1; 2. రాహుగ్రహము. తలగాము: చూ, రాహువు. 2; 3. సూర్యాది: చూ, గ్రహములు; 4. రూ - గ్రాహము. గ్రహించుట: చూ, ప్రతిగ్రహము. 1; 5. అనుగ్రహము: చూ, సాకతము. 2; 6. (పూతకి మొదలగు) పిశాచము: చూ, భూతము; 7. (ఊర్ధ్వాకారమైన) యజ్ఞపాత్రవిశేషము: చూ, పాత్రము. 6; 8. (యుద్ధ) ప్రయత్నము: చూ, యత్నము; 9 తొందరపాటు: చూ, సంభ్రమము.1; 10. రొమ్మిది: చూ, ముమ్మూర్తి; 11. = గాము: చూ, రాహువు 2; 12: చూ, తాళప్రాణములు.

గ్రహములు, అం. సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని, రాహువు, కేతువు. (9; వరుణగ్రహము (యూరేనస్), ఇంద్రగ్రహము (నెప్ట్యూన్), ప్లూటోగ్రహము (ప్లూటో) మొ.

గ్రహయాతువు, సం. పుం. ఉ: చూ, గ్రహారి.

గ్రహరాజు, సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుడు; 2: చూ, పామాంతువు.

గ్రహర్షభుడు, సం. వి. అ. పుం. జ్యోతిర్ఘుడు: చూ, ధృవుడు.

గ్రహించు, సం. స. క్రి. 1. కైకొను: చూ, పుచ్చుకొను; 2: చూ, తీసికొను; 3. తెలిసికొను: చూ, విదితమగు; 4. పొందు: చూ, ప్రాపించు. (గ్రహియించు అనియు.)

గ్రహీతుడు, సం. విణ. గ్రహించువాడు: చూ, గ్రహీత.

గ్రహీత, —పై.—: గాయకుడు, గ్రహయాతువు, గ్రహీతుడు, గ్రాహకుడు, గృహయాలువు- రూ - గృహయితువు, గృహీత, గ్రహీత.

గ్రహీకుడు, సం. విణ. గాలిసోకినవాడు.

గా

గ్రాంథికము, సం. విశే. గ్రంథముది.

గ్రాజి, దే. వి. ఒకరకము చెట్టు. పాండు, 4, అ. 21: చూ, వృక్షము.

గ్రాద, దే. వి. కదుము: చూ, బొప్పి.

గ్రామకూటుడు, సం. వి. అ. పుం. పెద్దకాపు: చూ, మహత్తరుడు.

గ్రామచిక, సం. వి. ఆ. స్త్రీ. పల్లె: చూ, దేశము.

గ్రామణి, సం. వి. ఇ. పుం. ఁ: చూ, మంగలి, విణ. 2. = గామి 3. గ్రామాధిపతి: చూ, మునసబు; 3. = గామిడి: చూ, శ్రేష్ఠుడు.

గ్రామత, సం. వి. ఆ. స్త్రీ. 1. గ్రామముల సమూహము: చూ, దేశము; 2. త్రాళ్ళసమూహము: చూ, సూత్రము. 1-ఓ. (అనేకొందఱు).

గ్రామతలుడు, సం. వి. అ పుం. గ్రామమున కధీనుడైన కాణాచి. వడ్లంగి: చూ, స్వర్ణకారుడు.

గ్రామదూరన్యాయము, న్యా. ఈ యూరి కాయూ రెంతదూరమో అయూ కీయూ రంతేదూరమను విధము.

గ్రామధాము, సం. వి. అ. న. పల్లె: చూ, దేశము.

గ్రామపాలన, అం: చూ, తంత్రములు.

గ్రామమగ్గురిక, సం. వి. ఆ. స్త్రీ. 1. బొమ్మడాయి అను చేప: చూ, మత్స్యము. 1; 2. గ్రామయుద్ధము: చూ, యుద్ధము.

గ్రామముఖము, సం. వి. అ. న. అంగళ్ళబజారు (లేక) అంగళ్ల వీధి: చూ, మార్గము. 1.

గ్రామము, సం. వి. అ. పుం. 1. ఊరు: చూ, దేశము; చూ, సీమ. (1)-ఎ; 2. షడ్జాదిస్వరము: చూ, స్వరము. 2-3; 3. (శబ్దాదిపూర్వకమైనపుడు) గుంపు. (ఉదా.—శబ్ద గ్రామము, గుణగ్రామము): చూ, సమూహము.

గ్రామములు, అం. షడ్జగ్రామము, మధ్యమగ్రామము, గాంధార గ్రామము.

గ్రామ్యమృగము, సం. వి. అ. పుం. కుక్క: చూ, శునకము.

గ్రామసింహము, సం. వి. అ. పుం.—పై.—గ్రామసీము. అం: చూ, సీమ. ౧.

గ్రామసూకరము, సం. వి. అ. పుం. ఊరబంది: చూ, సూకరము.

గ్రామస్థులు, అం. 1: చూ, అకృతసాక్షులు; 2: చూ, సాక్షులు; 3. గ్రామమున కాపురమున్నవాడు.

గ్రామాంతము, సం. వి. అ. న. మాలపల్లె: చూ, దేశము.

గ్రామీణ, సం. వి. ఆ. స్త్రీ. 1. నీలి*: చూ, రంజని; 2. బోగముది: చూ, వేశ్య; విణ. 3. ఊరిది.

గ్రాము, వా. వి ఒక ఘనశతాంశమీటరు పరిమాణముగల నీటి తూకము.

గ్రామేయుడు, సం. విణ: చూ, పల్లెటూరివాడు.

గ్రామ్యకుంకుమము, సం. వి. అ. న. కుసుంబాపూవురంగు: చూ, వర్ణము. 6.

గ్రామ్యకోశాతకి, సం. వి. ఈ. స్త్రీ. ఏనుగుబీర*: చూ, బీర. 2.

గ్రామ్యధర్మము, సం. వి. అ. పుం. స్త్రీసంగమము: చూ, సంయోగము.

గ్రామ్యము, సం. వి. అ. న. 1. అశ్లీలము. మాస్టుమాట: చూ, శబ్దము. 2-ళ; 2. శబ్దకోషవిశేషము: చూ, అశ్లీలము. 2; 3. అశ్లీలము, అసభ్యపుమాట: చూ, శబ్దము. 2;

4. పామరజనవాక్యము, అశ్లీలము: చూ, శబ్దము. 2; అం. 5. అశ్లీలము: చూ, అర్థదోషములు; 6. అశ్లీలము. (సిగ్గు గలిగించునది) పదదోషములలో నొకటి: చూ. పదదోషములు: (చూ, కావ్యదోషములు.) (వ్యాకరణ నిషిద్ధమైన పామరభాష అనఁగా సిగ్గు. ఏవగము, అమంగళము కలిగించు పదములు: (చూ. అర్థగ్రామ్యము). ఇత్యాది; న. 7. ఒకానొక రతి బంధము: చూ, రతిబంధములు; 8. ఉమ్మెత్త*: చూ, హలాపుష్పము; 9. కోళ్లు మొదలగువాని జాతి; 10. ఆంధ్ర భాష = తత్సమము, తద్భవము, దేశ్యము, గ్రామ్యము అని చతుర్విధము. ఈ నాలుగురీతులలో గ్రామ్యమొకటి; విణ. 11. గ్రామమునఁ బుట్టినది; అం. 12: చూ, ఉత్తానకరణ బంధములు; 13: చూ, అష్టాదశ పదార్థములు.

గ్రామాశ్వము, సం. వి. అ. పుం. గాడిద: చూ, రాసభము.

గ్రామ్యఁడు, సం. విణ: చూ, గ్రామేయుఁడు.

గ్రావము, సం. వి న్. పుం. 1. = కరువ. కొండ: చూ, పర్వతము; 2. బాయి: చూ, రత్నములు. 1-ం-౨-(౫).

గ్రావస్తుఁడు, అం: చూ, ఋత్విజుఁడు.

గ్రాసము, సం. వి. అ. పుం. = గాసము. కబళము: చూ, (సాపాటు): చూ, సాదము. (1) -౨౩.

గ్రాహకము, సం. వి. అ. పుం. 1. దేగ: చూ, శ్యేనము; విణ. 2. గ్రహించునది; పా. వి. 3. తీఁగెటపాను గ్రహించు యంత్రము.

గ్రాహకుఁడు, సం. విణ. = గాయకుఁడు: చూ, గ్రహీత.

గ్రాహణి, సం. వి. ఆ. స్త్రీ. తీఁటకసింద*: చూ, సముద్రాంత.

గ్రాహము. సం. వి. అ. పుం. 1: చూ, ప్రతిగ్రహము. 1; 2. పంది: చూ, సూకరము; 3. చెఱ: చూ, బంధనాలయము: 4. ఒకానొక నీరుపాము, మొసలి (అని కొందఱు): చూ, మత్స్యము. 1.

గ్రాహి, సం. వి. న్. పుం. 1: చూ, వెఱగ*; 2. ఉమ్మెత్త*: చూ, హలాపుష్పము.

గ్రాహ్యము, సం. విణ. 1. గ్రహింపఁదగినది; 2. సంభోగబంధభేదము: చూ, రతిబంధములు.

గ్రి

గ్రిక్కర, దే. వి. డోఁకు: చూ, వాంతి.

గ్రీ

గ్రీటు, దే. వి; చూ, బలవంతము.

గ్రీవ, సం. వి. ఆ. స్త్రీ. 1. కంఠము: చూ, మెడ; 2. మెడనరము: చూ, మెడ.

గ్రీవము, సం. వి. అ. పుం. కిరణము: చూ, హాయనము.

గ్రీవాఘంట, సం. వి. ఆ స్త్రీ. ఘర్ఘర, గుఱ్ఱపుమెడగంట: చూ, హయము 1-౫౦: (చూ, వీణ).

గ్రీవాభేదము, అం: చూ, నృత్యములు.

గ్రీవాభేదములు, అం. సుందరి, తిరశ్చీనము, పరివర్తితము, ప్రకంపితము. (4).

గ్రీష్మభవ, సం. వి. ఆ. స్త్రీ: చూ, గ్రీష్మ*.

గ్రీష్మము, సం. వి. అ. పుం. 1. వేఁడి: చూ, వేఁడిమి; 2. వేసంగి వెట్టకారు, గ్రీష్మఋతువు (జ్యేష్ఠము, ఆషాఢము): చూ, మాసద్వయము; అం. 3: చూ, త్రయము: (చూ, కాలములు. 2.); 4: చూ, ఋతువులు.

గ్రీష్మసుందరి, సం. వి. ఈ. స్త్రీ: చూ, హంసపాది*.

గ్రీష్మహాసము, సం. వి. అ. న: చూ, దూదిప్రోగు.

గ్రీష్మాతిరీటము, సం. వి. అ. పుం: చూ, లొద్దుగు*.

గ్రీష్మి, సం. వి. ఈ. స్త్రీ: చూ, విరజాజి*.

గ్రీష్మోద్భవ, సం. వి. అ. స్త్రీ.—పై.—

గ్రు

గ్రుక్క, దే. వి. 1. గ్రసనము. రూ - గుక్క. మ్రింగుట: చూ, మ్రింగుడు; 2. ఊపిరి, రూ- గుక్క: చూ, శ్వాసము.

గ్రుక్కకొను, ద్వ. అ. క్రి: చూ, మ్రింగు.

గ్రుక్కలమ్రింగు, దే. అ. క్రి. 1. అపేక్షపడు: చూ, వాంఛించు; 2: చూ, రూ-గుటకలమ్రింగు; 3: చూ, సంకోచించు.

గ్రుక్కి, దే. వి: చూ, గ్రుక్క.

గ్రుక్కిళ్లమ్రింగు, దే. అ. క్రి. 1. అపేక్షపడు. శకాం. 5, అ. 137: చూ, వాంఛించు; 2: చూ, సంకోచించు.

గ్రుక్కిళ్లమ్రింగుట, జా. ఆశపడియుండుట. "నే నిప్పుడు నీదాందునకే గ్రుక్కిళ్ళమ్రింగుచుందును". (నీతిచంద్రిక. విగ్రహము.)

గ్రుక్కుమిక్కును, దే. అ. క్రి: చూ, గ్రుక్కిళ్లమ్రింగు.

గ్రుక్కుమిక్కుమను, —పై.— (సంకోచించు. —ప్రభా. 1, ఆ. 28.)

గ్రుక్కెఱుఁ, వా. వి: చూ, నోఁబెఱుఁడు.

గ్రుచ్చు, దే. స. క్రి. 1. నాటు. ఆం, భా. తృ. 122; భాగ. 4, స్కం. 326: చూ, మొలవేయు (అ. క్రి. అని. శ. ర.); అం. ద్రవే. 2. నాటించు: చూ, నాటు; 3. తూఁజేయు, తూర్పు "సూదిని దారము గ్రువ్వుము": చూ, తూఁచు.

గ్రుడ్డి, దే. వి. 1. అంధకుఁడు: చూ, రేచీఁకు; 2. అంధభావము ఆం. భా. ద్వి. 124: చూ, చీఁకు.

గ్రుడ్డింగిలాయి, దే. వి. (గ్రుడ్డి+ఇంగిలాయి) ఒకరకము ఇంగిలాయి: చూ, మత్స్యము. 1.

గ్రుడ్డికామంచి, దే. వి. గొడుగుగడ్డి*: చూ, తృణము. 1.

గ్రుడ్డికొక్కరాయి, ద్వ వి కోయష్టికము: చూ, బకము.

గ్రుడ్డితనము, దే. వి: చూ, చీఁకు.

గ్రుడ్డివాటు, దే. విణ. (గ్రుడ్డి+పాటు) దైవమువలనఁ గలిగినది. "వాని కీపని గ్రుడ్డివాటుగా కలిగినది": చూ, దైవికము.

గ్రుడ్డు, దే. వి. 1. గ్రుడ్డితనము: చూ, చీఁకు; 2. రూ - గుడ్డు. కనుగ్రుడ్డు: చూ, లోచనము 1; 3. రూ-గుడ్డు. పక్షి

లోనగువాని అండము. అచ్చ. యు, కాం. 302: చూ, పేశీకోశము.

గ్రుడ్డుకానుపు, దే. వి. 1. పాము. అచ్చ. బాల, కాం. 3: చూ, సర్పము; 2. పిట్ట: చూ, పక్షి (దీనికి సరియైన సంస్కృత శబ్దము అండజము.)

గ్రుప్పగూబ, ద్వ. వి. ఘూకము: చూ, సకినంపుఁ బులుగు.

గ్రుద్దు, దే. వి. 1. పిడికిటి పోటు: చూ, యుద్ధము; స. కి్ర. 2. పిడికిటితో పొడుచు: చూ, చదుము.

గ్రుద్దులాట, దే. వి. ముష్టి యుద్ధము. ఆం, భా. ద్వి. 222: చూ, యుద్ధము.

గ్రుద్దులాడు, దే. అ. కి్ర, స. కి్ర. (అనేకందఱు) (గుద్దులు + ఆడు). రూ-గుద్దులాటు: చూ, పోట్లాఁ.

గ్రే

గ్రేటు, దే. వి. గద్గదకంఠసాధుధ్వని: చూ, స్వరము. 2-ళఁ- 3=).

గ్రేణి. దే. వి. పరిహాసము: చూ, విలాసము. 1.

గ్రై

గ్రైవము, సం. వి. అ. న. మెడత్రాడు: చూ, భూషణము. 2-ఁ - (శ). మెడను బెట్టెడు సొమ్ము: చూ, సూత్రము. 1.—3ఎ.

గ్రైవేయకము, — పై.—

గ్రైవేయము, —పై.—

గ్రైష్మి, సం. వి. ఈ. స్త్రీ: చూ, గ్రీష్మ*.

గ్రొ

గ్రొచ్చు, దే. క్రి. గుద్దలికోవగువానితో పల్లముచేయు.

గ్రొయ్యి. దే. అ. క్రి. పల్లమొపడు.

గ్రో

గ్రోవులు, దే. వి. బ. భూషణవిశేషము: చూ, భూషణము. 2.

గ్లౌ

గ్లౌస్తము, సం. విణ. తినఁబడినది: చూ, భక్షితము.

గ్లౌహము, సం. వి. అ. పుం. జూదమునందలి పందెము: చూ, వ్యవహారము. 4.

గ్లా

గ్లాన, అం: చూ, సంచారీభావమునఁ బుట్టిన దృఢులు.

గ్లాని, సం. వి. ఇ. స్త్రీ. 1. శ్రమముచేతఁ గలిగిన దౌర్బల్యము: చూ, నిస్సత్తువ; అం. 2: చూ, సంచారీభావములు. (ఉదా— తొల్లి పూబంతులం జేఁబూనుటకైన నలపొందు నయ్యిందువదన కొండకంచెను బరువగు నవ్వలపు నెట్లు నైరించు చుంతునోగదా.)

గ్లానుఁడు, సం. విణ: చూ, వ్యాధితుఁడు. 2.

గ్లాసు, వా. వి. అద్దపుపాత్ర: చూ, ముకురము.

గ్లాస్నుఁడు, సం. విణ. ఉ: చూ, రూ-గ్లానుఁడు.

గ్లాస్నువు, — పై.—

గ్లౌ

గ్లౌ, సం. వి బొ. పుం. 1. కర్పూరము: చూ, నిరము; 2. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

ఘ

ఘ, ఒకయక్షరము. సం. వి. అ. పుం. 1. మబ్బు: చూ, మేఘము. 1; 2. వేఁడి: చూ, వేఁడిమి; 3. బ. చిఱుగజ్జెలు: చూ, భూషణము. 2; 4. చిఱుగంట: చూ, భూషణము. 2; 5. గట్టించుట: చూ, దట్టింపు; 6. ముక్కంటి: చూ, శివుఁడు; 7. గుప్పగూబ: చూ, సకినంపుఁబులుగు; స. 8 వాద్యము (వీణె లోనగునది): చూ, వీణె; 9. అమృతము: చూ, సుధ. 1; ఆ స్త్రీ. 10. నేల: చూ, భూమి. 1; 11. కబురు: చూ, సమాచారము. 2; 12. గొల్లసెల్లె: చూ, దేశము; 13 అమ్మ. (పుం. అని కొందఱు): చూ, బాణము. 1; అం. 14: చూ, కంఠ్యములు.

ఘంట, సం. వి. ఆ. స్త్రీ. 1.=గంట: చూ, గంట. 1: (చూ, కాలపరిమాణము); 2. ఒకానొక రాగము: చూ, స్వరము. 2-ళఁ-(ఆఆ; 3 = గంట. వీణగంట యను వాద్యము: చూ, వీణ. 1-ఎ3; 4: చూ, మొక్కము*; 5. బదరి*: చూ, రేగు; 6. పూగము*: చూ, పోఁక; అం. 7: చూ, ప్రణవనాదములు.

ఘంటాపథము సం. వి. అ. పు 1. సంసరణము, ఘంటలతోఁ గూడిన యేనుఁగుల దారి: చూ, మార్గము. 1; న. 2. ముక్కుపైపు కొలికి: చూ, ముక్కుకొలికి.

ఘంటాపాటలము, సం. వి. అ. పుం: చూ, మొక్కము*.

ఘంటాపాటలి, సం. వి. ఇ. పు.రూ - —పై.—

ఘంటాభిద, సం. వి. ఆ. స్త్రీ: చూ, నాదాలాబువు*.

ఘంటారవ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, గిలగింత*; 2. బ. చిఱుగజ్జెలు: చూ, భూషణము. 2.

ఘంటారవము, సం. వి. అ. పుం: చూ, రాబందు.

ఘంటావధానము, అం: చూ, కళలు.

ఘంటాశీర్షుఁడు, సం. వి. అ. పుం: చూ, వైతాళికుఁడు.

ఘటిక, సం. వి. ఆ. స్త్రీ. 1. గొంతుముడి: చూ, ముడి. 5; అం. 2: చూ, చక్రములు; 3: చూ, ఘనవాద్యములు.

ఘండము, సం. వి. అ. పుం: చూ, భ్రమరము.

ఘన, సం వి. ఆ. స్త్రీ. 1. గుంపు: చూ, సమూహము; 2. ఏనుఁగుల గుంపు: చూ, హస్తి. 1-(శఅ); 3. ఘటనము,

రెండు మూఁడు మాఱులు ఏనుగును దట్టుట (అని కొందఱు): చూ, సంధానము. 1; 4 గోష్ఠి: చూ, సభ. 2.

ఘటకుఁడు, సం. విణ. ఘటిల్లఁజేయువాఁడు.

ఘటచక్రము, సం. వి. అ. న. రతిబంధవిశేషము: చూ, రతి బంధములు.

ఘటచ్ఛదము, సం. వి. అ. పుం. మువ్వ *: చూ, శిగ్రువు. 1.

ఘటచాసి, సం. వి. ఈ. స్త్రీ. పిటీవిటులను తార్చెడియింతి: చూ, శఁభళి.

ఘటన, సం. వి. అ. స్త్రీ. 1: చూ, ఘట. 3; 2. కూర్పు: చూ, సంధానము. 1.

ఘటము, సం. వి. అ. న. 1. ఎళనీరుకాయ, నారికడపుమొవ్వు (అని కొందఱు): చూ, ముక్కంటిపండు; పుం. 2. = కడవ. రూ-ఘటి: చూ, భాండము. 3; 3. ఏనుఁగు కుంభస్థలము: చూ, హస్తి. 1-(౬౩) 4. శిరము: చూ, సుద. 3; 5. పాడునుయ్యి: చూ, సరస్సు. 1-౧౫-(౧; 6: ఱోపిరి లోనికిఁదీసి నిలుపుట: చూ, శ్వాసము; 7. నీలాటిరేవు: చూ, రేవు; 8. ఎగుమతీదిగుమతుల చోటు: చూ, రేవు; 9. గరగ. "నూకాలమ్మ ఘటము": చూ, పాత్రము. 6.

ఘటయంత్రము, సం. వి. అ. న. 1. నూతిగిలక: చూ, రాట్నము; 2: చూ, ఏతము. (1).

ఘటయోని, సం. వి. ఇ. పుం. అగస్త్యుని: చూ, సన్న్యాసి.1.

ఘటశాసి, సం. వి. న్. పుం: చూ, తార్కికుఁడు.

ఘటానాంనిర్మాతు స్త్రిభువనవిధాతుశ్చ కలహః, న్యా. కుండలను జేయు కుమ్మరికిని ముల్లోకములను సృజించు బ్రహ్మకును గలహము. అనఁగాఁ గుమ్మరి బ్రహ్మదేవుఁయిం స్పర్థించుచున్నాఁడది.

ఘటి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఉల్లిపాషాణము: చూ, సౌవీరము. 2; 2. కుండ: చూ, భాండము. 3-౧౮; 3. పిడత: చూ, భాండము. 3; 4. సీలమండ బుడిపి: చూ, సీలమండ; 5. = గడియ. రూ - ఘటి: చూ, గడియ. 1; 6. ధక్కాయను వాద్యము: చూ, వీణ. 1-౬౦.

ఘటిక, సం. వి. అ. స్త్రీ. 1. = గడియ. రూ - ఘటి. ఇరువది నాలుగు నిమిషములకాలము: చూ, గడియ. 1; 2. = గడియ. గడెమ్రాను: చూ, విష్కంభము. 2; 3: చూ, బలపము; 4. కుహళి: చూ, పోఁకపొత్తి; 5. పాలకాయి: చూ, రత్నములు. 1-౧౨-(౨౩); 6. చీలమండబుడిపి: చూ, సీలమండ; 7. తెప్ప: చూ, హోడము; 8. గోమేధసన్నిభము: చూ, రత్నములు. 1-౧౨-(౨౯.)

ఘటితము, సం. వి. అ. న. 1. ఏనుఁగులగుంపు: చూ, హస్తి; 1-(౫౨); విణ. 2. బ్రద్దలుచేయఁబడినది: చూ, పాటితము; 3. గ్రువ్వఁబడినది: చూ, స్యూతము; అం. 4: చూ, చుంబనములు.

ఘటికారము, సం. వి. అ. పుం. = :చూ, రూ- ఘటీకారము.

ఘటికాసిద్ధి, అం: చూ, కళలు.

ఘటిని, సం. వి. ఈ. స్త్రీ. ఉల్లిపాషాణము: చూ, సౌవీరము. 2.

ఘటిల్ల, సం. అ. క్రి. కలుగు: చూ, పుట్టు. 2.

ఘటీకారము, సం. వి. అ పుం. = గడియారము. కాలసూచక యంత్రము: చూ, గడియారము.

ఘటీకారుఁడు, సం. వి. అ. పుం: చూ, మృత్కారుఁడు.

ఘటీయంత్రన్యాయము, న్యా. ఏతమువలె కార్యమగునంతవఱకు వంగియుండి కార్యము కాఁగానే మీఁదికి నిక్కుఁరీతి.

ఘటీయంత్రము, సం. వి. అ. న: చూ, రూ - ఘటయంత్రము.

ఘటోత్కచాంతకుఁడు, సం. వి. అ. పుం. కర్ణుడు: చూ, రాధేయుఁడు.

ఘటోద్భిక, సం. వి. అ. స్త్రీ: చూ, ఘటదాసి.

ఘటోదకము, సం. వి. అ. పుం. కొబ్బరి*: చూ, స్కంధ ఫలము.

ఘటోదరము, సం. వి. అ. న. దౌర్భాగ్యలక్షణము: చూ, లక్షణము. 1-౨౨.

ఘటోద్భవుఁడు, సం. వి. అ. పుం. అగస్త్యమునిని: చూ, సన్న్యాసి. 1.

ఘట్టకుట్టీప్రభాతన్యాయము, న్యా. ఒకవ్యవహారస్థుఁడొక పట్టణము చేరి తనవ్యవహారము చేసికొని పోవునప్పు డా పట్టణములోని ఘాటీపాకదగ్గఱనుండి వెళ్ళినచో సుంకమీయవలసివచ్చునని యర్ధరాత్రివేళ మాఱుత్రోవను బోవలయునను తలంపుతోఁ బయలుదేరి యా పట్టణము సందులుగొందులు తిరిగి త్రోవ తెలియక తుదకు ఘాటీపాకదగ్గఱకుఁ జేఱినప్పటికిఁ దెల్ల వాఱింది. కనుక ఆయాసపడుటయు, సుంకమీయక తప్పక వచ్చెననుటయు నను విధము. (తప్పించుకొన నుద్దేశించిన కార్యము చేయవలసి వచ్చినయెడల నిది చెప్పఁబడును.)

ఘట్టగ, సం. వి. అ. స్త్రీ 1. మాషపర్ణి *: చూ, మినుము; 2: చూ, రుద్రజిడ*.

ఘట్టన, సం. వి. అ స్త్రీ. = గట్టన. చూ, డిమ్మిస.

ఘట్టము, సం. వి. అ. పుం. 1. = గట్టు. తీరము: చూ, రోధస్సు; 2. సుంకము మొదలైనవి తీయుచోటు: చూ, సదనము, 1; 3. వనగిరిప్రాయదేశము; 4. రామాయణాదులలోని శ్రేష్ఠమగు కథాభాగము: చూ, పట్టు. 14; 5. స్నానముల రేపు: చూ, సరస్సు. 1-౧౧.

ఘట్టితము, సం. విణ. 1. గట్టింపఁబడినది; అం. 2; చూ, స్థిత కరణబంధములు: (చూ, బంధము లు.)

ఘతనుఁడు, సం. విణ: చూ, భక్షకుఁడు.

ఘన, సం. వి. అ. స్త్రీ. 1: చూ, మినుము*; 2: చూ, రుద్రజిడ*; వా. 3. పనసయొక్క ఆవృత్తి: చూ, మరలు బాటు.

ఘనకాలము, సం. వి. అ. పుం. వర్షర్తువు (శ్రావణ భాద్రపద మాసములు): చూ, మాసద్వయము: (చూ, ఋతువులు.)

ఘనకుకము, సం. వి. అ. పుం: చూ, వడగల్లు.

ఘనచ్ఛాయ, సం. వి. ఆ. స్త్రీ. చింత *: చూ, తింత్రిణి.

ఘనజంబాలము, సం. వి. అ. న. గొప్పబురద: చూ, బురద.

ఘనడిండిమము. సం. వి. అ. పుం. కాకిదొండ*: చూ, దొండ.

ఘనతాలము, సం. వి. అ. పుం: చూ, వానకోయిల.

ఘనత్వక్కు, సం. వి. చ్. పుం: చూ, లొద్దుగు*.

ఘననామకము, సం. వి. అ. పుం. చిట్టి*: చూ, భండీరము. 2.

ఘనపల్లవము, సం. వి. అ. పుం: చూ, శిగ్రువు. 1.
ఘనపుష్పము, సం. వి. అ. పుం.—పై.—
ఘనమగు, మి. అ. క్రి. దట్టమగు చూ, వ్యాపించు.
ఘనము, సం. వి. అ. న. 1. నృత్యాది మధ్యమానము (విలంబిత - ద్రుత - మధ్యంబులనెడి లయ విశేషములు వరుసగా తత్వ, ఓఘ, ఘనము లనంబడును): చూ, స్వరము. 2-౩౧; 2-౨౧. (2-౨-(౧).: (చూ, తాళము. 2); 2. కంచు తాళము లోనగు వాద్యము: చూ, వీణ. 1-౪౬; 3. నడిమి పెరుగు: చూ, స్తన్యము. 1-౨౦. పుం. 4. తుంగము స్తై*: చూ, ముస్తకము; 5: చూ, రొద్దుగు*; 6. దిటవు: చూ, శక్తి. 1; 7. రూ - ఘనాఘనము. మబ్బు: చూ, మేఘము. 1. (అగ్నివలన బుట్టిన భయంకరమగు మేఘము): 8. = గనము. విరివి: చూ, విస్తారము. 1; 9: చూ, సమ్మెట; 10. కుఱువయినుపదుడ్డు: చూ, ముద్గరము; 11. వర్గు తిరిగి గుణించుట (ఘనపరిమాణము. = పొడవు × వెడల్పు × ఎత్తు): చూ, హెచ్చవేత; వీణ. 12. దట్టమైనది: చూ, సాంద్రము. 2; 13. దిటవుగలది: చూ, వ్యాయతము. 1; అం. 14: చూ, గానశాస్త్ర పండితుడు; 5: చూ, ఆరోగ్యము.
ఘనమూలము, సం. వి. అ. పుం. చెఱకు*: చూ, సుకుమారము. 1-౬.
ఘనరవము, సం. వి. అ. పుం: చూ, రాజిందు.
ఘనరసము, సం. వి. అ. పుం. 1. నీరు; చూ, సలిలము; 2. కర్పూరము: చూ, సిరము: 3. గుళిక: చూ, బూస; 4. చెట్టుబంక: చూ, బ-దస; 5 చల్ల: చూ, మజ్జిగ; 6. చాగ * : చూ, స్రవ; వీణ. 7. దట్టమైనది: చూ, సాంద్రము. 2.
ఘనవల్లిక, సం. వి. ఆ స్త్రీ. మెఱపు: చూ, విద్యుత్తు. 1.
ఘనవాతము, సం. వి. అ. పుం. నరకభేదము: చూ, నరకములు.
ఘనవాద్యములు, అం. కాంస్యతాళము. తాళిక, ఘంటిక, జయ ఘంట. క్షుద్రఘంట, కర్మ. (6).
ఘనవాసము, సం. వి. అ. పుం. గుమ్మడి*: చూ, మహాఫలము.
ఘనవాహనుడు, సం. వి. అ. పుం. 1: చూ, శివుడు; 2: చూ, వేలుపుజేడు.
ఘనశ్రోణి, సం. వి. ఈ. స్త్రీ. నేల: చూ, భూమి. 1.
ఘనసారతరువు, సం. వి. ఉ. పుం. కర్పూరపు అరటి*: చూ, రంభ. 1.
ఘనసారము, సం. వి. అ. పుం. 1. కర్పూరము: చూ, సిరము; 2. గాడిద: చూ, రాసభము; 3. నీరు: చూ, సలిలము.
ఘనస్వరము. సం. వి. అ. పుం. 1. చిట్టికూర*: చూ, భండీరము; 2. ఉఱుము: చూ, స్తనితము.
ఘనాకరము, సం. వి. అ. పుం: చూ. ఘనకాలము.
ఘనాఘనము, సం. వి. అ. పుం. 1. కురియుట్టి మేఘము, తొలిమొగులు: చూ, మేఘము. 1; 2. హింసించునట్టి మదపుటేనుగు: చూ, హస్తి. 1-(౭౪); 3. కొండ: చూ, పర్వతము; 4. ఐశ్వర్యము: చూ, సంపత్తి; 5. కవాటము: చూ, తలుపు; వీణ. 6. దట్టము: చూ, సాంద్రము. 2.
ఘనాఘనుడు, సం. వి. అ. పుం. 1. ఇంద్రుడు: చూ, వేలుపుజేడు; 2. దానశీలుడు: చూ, వదాన్యుడు; 3. దుర్మార్గుడు: చూ, వ్యాధుడు. 2.
ఘనాక్షయము, సం. వి. అ. పుం. శరత్కాలము (ఆశ్వయుజము - కార్తికము): చూ, మాసద్వయము: (చూ, ఋతువులు)
ఘనాపాఠి, వా. వి. వేదాధ్యయనసంపన్నుడు.
ఘనాశ్రయము, సం. వి. అ. పుం: చూ, విన్ను.
ఘనీభవించు, సం. అ. క్రి: చూ, ముద్దకట్టు.
ఘనుడు, సం. విణ. గొప్పవాడు: చూ, హేమాహేములు.
ఘనోదధి, సం. వి ఇ. పుం. నరకభేదము: చూ, నరకములు.
ఘనోపలము, సం. వి. ఆ. పుం. చూ, వజగల్లు.
ఘరటి, అం: చూ, స్వరము. 2-౪౪.
ఘర్షన్యాయము, న్యా. తిరుగలిదిమ్మలు తిరుగునదియు తిరుగనిదియు రెండు నుండినగాని ఒక్కతిరిగేచాతో నేపని నెఱవేఱదను రీతి.
ఘర్షము, సం: వి. అ. పుం: చూ, తిరుగలి.
ఘర్ఘటము. సం. వి. అ. పుం. ఘర్ఘటమనుజేప: చూ, మత్స్యము. 1.
ఘర్ఘర, సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱపుమెడగంట: చూ, హయము. 1-౫౦: (చూ, గ్రీవాపులట్ట.
ఘర్ఘరకము. సం. వి. అ. పుం. గుఱ్ఱగూబ: చూ, సకినంపుడుగు.
ఘర్ఘరము, సం. వి. అ. పుం. 1. రూ - - పై-; 2. కొండదారి: చూ, మార్గము. 1; 3. గర్భముమోచన: చూ, స్వరము. 2. - ౪౬-(౫౨); 4. వాకిలి, ద్వితలకవాటము (అనికొందఱు): చూ, సదనము. 1; 5. అమృతరసమువలన బుట్టినవవ్వు: చూ, హాస్యము. 1; 6. వానకరియు చప్పుడు: చూ, స్వరము. 2.—౪౬-(౫౧ ; 7. ఉఱుము: చూ, స్తనితము; 8. వాద్యభేదము: చూ, వీణ. 1-౨౪.
ఘర్ఘరి, సం వి. ఈ. స్త్రీ. 1. చిఱుగంట: చూ, భూషణము. 2; 2. ఒకరకము వీణె: చూ, వీణ. 1-౨౪; 3. ఒకానొక స్వరము: చూ, స్వరము. 2.—౪౬-(౧౧౨).
ఘర్ఘరిక, సం. వి. ఆ. స్త్రీ. ఘర్ఘరికానది: చూ, నది.
ఘర్ఘర్ఘ, సం. వి. ఆ. స్త్రీ: చూ, యమకీటకము.
ఘర్ఘరకము. సం. వి. అ. పుం: చూ, ఘర్ఘరకము.
ఘర్ఘరిక, సం. వి. ఆ. స్త్రీ. 1. వాయించెడికట్ట: చూ, కొడుపు. 1; 2. భేరీవాద్యము: చూ, వీణ. 1-౨౪; 3: చూ, ఘర్ఘరిక.
ఘర్మము, సం. వి. అ. పుం. 1. ఎండ: చూ, వెలుగు. 3; 2. చెమట: చూ, స్వేదము. 1; 3. ఏనుగు హృదయమునందలి మదము: చూ, మదము. 1; 4: చూ, వేడిమి; 5. వేసంగి, గ్రీష్మర్తువు (జ్యేష్ఠము, ఆషాఢము): చూ, మాసద్వయము: (చూ, ఋతువులు); అం. 6: చూ, గజమదములు.
ఘర్షణము, సం. వి. అ. న: చూ పీడనము.
ఘర్షణాలము, సం. వి. అ. పుం. నూఱెడుగుండు: చూ, రత్నములు 1-౧౨-(౧౦).

ఘర్షణి, సం. వి. ఈ. స్త్రీ. వసుపు: చూ, వర్ణము. 6.—ఉ.
ఘర్షించు, సం. స. క్రి: చూ, రాయిడిచేయు.
ఘల్లరీముఖము, అం. రతిబంధవిశేషము: చూ, రతిబంధములు.
ఘని, సం. వి. ఇ. పుం. ఆహారము: చూ, సాపాటు.
ఘస్మరుఁడు, సం. విణ: చూ, భక్షకుఁడు.
ఘస్రము, సం. వి. అ. పుం. 1. దినము: చూ, రోజు; న. 2. అహము: చూ, పగలు; 3. కుంకుమము: చూ, వహ్నిశిఖము. 1; విణ. 4. కర్కశము, చంపునది: చూ, హింస్ర.
ఘస్రుఁడు, సం. విణ. హింసించువాఁడు.

ఘా

ఘా. సం. వి. ఆ. స్త్రీ. గంట, లట్వ: చూ, వీణ. 1-ళఒ-(ం).
ఘాంటికము, సం. వి. అ. పుం. ఉమ్మెత్త*: చూ, హాలాపుష్పము.
ఘాంటికుఁడు, సం. వి. అ.పుం. వేకువను రాజుల నిద్రమేల్కొలిపెడువాఁడు: చూ. వైతాళికుఁడు. (రూ-ఘాటికుఁడు).
ఘాట, సం. వి. ఆ. స్త్రీ: అవటువు: చూ, పెడితల.
ఘాటము, సం. వి. అ. పు. —పై.—
ఘాటి, సం. వి. ఈ. స్త్రీ: చూ, ఘాట.
ఘాటిక, సం. వి. ఆ. స్త్రీ. — పై. —
ఘాటికుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ - ఘాంటికుఁడు.
ఘాటియాబ్రాహ్మణులు, అం. వీరు కృష్ణభుల్ల యజుర్వేదులుగనున్నారు. గంగావైతరణీ మొదలగు పుణ్యనదీ స్నానములకు వచ్చెడి వారలకు వైదికకర్మములను చేయించి జీవనము చేయుదురు: చూ, బ్రాహ్మణులు.
ఘాటీపాక, వా. మి. వి. సుంకము వసూలుచేయు యిల్లు (ఘాటీ అనియు): చూ, సదనము. 1.
ఘాతకుఁడు, సం. విణ: చూ, హింసకుఁడు.
ఘాతము, సం. వి. అ. పుం. 1. దెబ్బ: చూ, మొత్తు. 1; 2. అమ్ము: చూ, బాణము. 1; 3. చంపుట: చూ, వధము; 4. కొనేరు: చూ, సరస్సు. 1; వా. 5. శక్తి.
ఘాతి, సం. వి. న్. పుం. డేగ: చూ, శ్యేనము.
ఘాతించు, సం. స. క్రి. చంపు: చూ, సంహరించు.
ఘాతిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, పరిఖ.
ఘాతిని, సం. విణ. (ఈ). చంపునట్టిది: చూ, హింసి.
ఘాతుకుఁడు, సం. విణ. 1: చూ, రూ - ఘాతకుఁడు; 2: చూ, పాపుఁడు.
ఘాసము, సం. వి. అ. పుం. ఆకసము: చూ, విన్న.
ఘాముఁడు, సం. వి. అ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.
ఘారిక, సం. వి. ఆ. స్త్రీ. = గారె. అప్పాలు (అనికొందఱు) (ఘారి అనియు): చూ, భక్ష్యము.
ఘాసము, సం. వి. అ. పుం. = కసపు: చూ, తృణము. 1.
ఘాసి, సం. వి. ఇ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

ఘి

ఘిమిరియాబ్రాహ్మణులు, అం. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొక తెగవారు: చూ, బ్రాహ్మణులు.

ఘీ

ఘీంకారము, సం వి. అ. పుం. = గీఁక. ఏనుఁగు గీఁక: చూ, స్వరము. 2—ళఒ—(ంఒ).
ఘీంకృతము, సం. వి. అ. న. —పై.—
ఘీంకృతి, సం. వి. ఇ. స్త్రీ. —పై.—

ఘు

ఘు, సం. వి. ఉ. పుం. చప్పుడు: చూ, స్వరము. 2.
ఘుంటకము, సం. వి. అ. పుం: చూ, సీలమండ.
ఘుంటము, సం. వి. అ. పుం..రూ.—పై.—
ఘుండము, సం. వి. అ. పుం: చూ, భ్రమరము. 1.
ఘుటము, సం. వి. అ. పుం. రూ-ఘుటిక: చూ, సీలమండ.
ఘుటి, సం. వి. ఇ. స్త్రీ. 1. గుదికాలు: చూ, మడమ; 2: చూ, సీలమండ.
ఘుటిక, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, రూ-ఘుటము; 2. = గుళిక: చూ, పూస; 3. చిన్నమందుంట: చూ, మాత్ర. (1).
ఘుణప్రియ, సం. వి. ఆ. స్త్రీ. అతిపస*: చూ, విష.
ఘుణము, సం. వి. అ. పుం. క్రొనితొలుచు పురుగు: చూ, పురుగు.
ఘుణవల్లభ, సం. వి. ఆ స్త్రీ: చూ, ఘుణప్రియ.
ఘుణాక్షరన్యాయము, న్యా. క్రొనియందు మనిపురుగులు తొలువఁగా నేర్పడిన యక్షరము యొక్క న్యాయము. (ఇది యప్రయత్నముగా నేర్పడినదిగాని పురుగుయొక్క ప్రయత్నము చేతఁగాదు. ఉద్దేశము లేక జరిగినదానియందిది చెప్పఁబడును.)
ఘుర్ఘురము, సం. వి. అ. పుం. 1. = గురగుర. పందికూత: చూ, స్వరము. 2-ళఒ—(ంఒఒ); 2. ఘుర్ఘురమను పురుగు: చూ, యమకీటకము.
ఘుర్ఘురి, సం. వి. ఈ. స్త్రీ. 1. పంది. ఒకానొక జలజంతువు: చూ, మృత్క్ర. సూకరము; 2. మండలియను వాద్యము: చూ, వీణ.
ఘుర్ఘురించు, సం. అ. క్రి. (పంది) కూయు: చూ, శబ్దించు. 1-ంం.
ఘుర్ఘురము, సం. వి. అ. పుం. కుమ్మరపురుగు: చూ, యమకీటకము.
ఘులఘులారవము, సం. వి. అ. పుం. పారావతభేదము: చూ, పావురము.
ఘుష్టము, సం. విణ. చాటింపఁబడినది: చూ, వ్యాప్తము.
ఘుస్మృణము, సం. వి. అ. పుం. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము.

ఘూ

ఘూకమార్జాలలోచనము, అం. ఏనమండ్ర మగండ్రను జంపెడు స్త్రీగుఱుతు. అనఁగా ఎనిమిది మనుషులు పోవు మగున, భర్తృహంత్రీలక్షణము: చూ, లక్షణము. 1-౩౨.

ఘూకము, సం. వి. అ. పుం.=గూబ: చూ, పక్షినంపుఁబులుఁగు.

ఘూకారి, సం. వి ఇ. పుం. కాకి: చూ, వాయసము. 1.

ఘూకావాసము, సం. వి. అ. పుం. పెద్దచేఁకు*: చూ, శాకోటము.

ఘూర్జరబ్రాహ్మణులు, అం. ఉత్తరమున కచ్ఛ సింధుశాఖయు, పశ్చిమమున సముద్రమును, దక్షిణమున కాంబేసింధుశాఖయు, తూర్పున అంబా భవాని మొదలు నర్మదానదీవఱుకుండు కను మలపఱుకును గల దేశము ఘూర్జరదేశము. వింధ్యపర్వతమున కును నర్మదానదమునకును ఉత్తరముననుండు విస్తారప్రదేశము ఘూర్జరములోఁ జేరియుండినను ఇందలి బ్రాహ్మణులు ఘూర్జరులనంబడి పంచద్రావిడులలోఁ జేరినవారైయున్నారు. వీరిలో అగస్త్యులవారు లను బ్రాహ్మణులు, అక్షయ మంగళు లను బ్రాహ్మణులు, అనావలులను బ్రాహ్మణులు, ఔదీచ్యబ్రాహ్మణులు, కపిలబ్రాహ్మణులు, ఖదాయతీ బ్రాహ్మణులు, ఖేడావాలురను బ్రాహ్మణులు, గయాశీబ్రాహ్మణులు, గుగలీబ్రాహ్మణులు, గోమతీవాలురను బ్రాహ్మణులు, చావిసులను బ్రాహ్మణులు, జింబుబ్రాహ్మణులు, ఝూకోరాబ్రాహ్మణులు, తపోధనులను బ్రాహ్మణులు, తలాజీయబ్రాహ్మణులు, దధీచిబ్రాహ్మణులు, నర్సిపదబ్రాహ్మణులు, పారాశర్యబ్రాహ్మణులు, ప్రేతవాలురను బ్రాహ్మణులు, భార్గవబ్రాహ్మణులు, మోఢాల్‌అను బ్రాహ్మణులు, యాజ్ఞికవాలురనుబ్రాహ్మణులు, రజవాలురనుబ్రాహ్మణులు, వటులులనుబ్రాహ్మణులు, వళాంద బ్రాహ్మణులు, వాల్మీకబ్రాహ్మణులు, శ్రీమాళిబ్రాహ్మణులు, సజ్జూద్రాబ్రాహ్మణులు, ఇత్యాది: (చూ, బ్రాహ్మణులు).

ఘూర్జరము, సం. వి. అ. పుం.=గుజరి - గుజరాతి: చూ, దేశములు.

ఘూర్జరస్త్రీ, అం: చూ, దేశస్త్రీలు: చూ, స్త్రీ. 1-3.

ఘూర్జరి, అం. 1: స్త్రీ: చూ, స్త్రీరాగములు; 2: చూ, పంచమిజ భాషలు: (చూ. భాష. 1.)

ఘూర్జర్యపాంగములు, అం: (చూ, అంగము. 9) మహారాష్ట్రి ఘూర్జరి, సౌరాష్ట్రి, దిక్షిణ, ద్రావిడ. (4).

ఘూర్ణనము, సం. వి. అ. న. తిరుగుడు: చూ, మర.

ఘూర్ణి, సం. వి. ఇ. స్త్రీ గిరగిరతిరగడము: చూ, విహారము. 1.

ఘూర్ణితము. సం. విణ. 1. తిరుగుడుపడినది: ఆఘూర్ణితము. ఆవృత్తము. ఉద్భ్రాంతము; 2. కూరుకుపాటుపడినది: చూ, స్వప్నము. 2.

ఘూర్ణిల్లుఁడు, సం. విణ: చూ, ప్రచలాయితుఁడు.

ఘూర్ణిల్లు, సం. అ. క్రి తిరుగుడుపడు: చూ, పరిభ్రమించు.

ఘృ

ఘృణ, సం వి. ఆ. స్త్రీ. 1. కనికరము: చూ, దయ; 2. అసహ్యత: చూ, రోఁత. 2.

ఘృణివాసము. సం. వి. అ. పుం. గుమ్మడి*: చూ, మహాఫలము.

ఘృణి, సం. వి. ఇ. పుం. కిరణము: చూ, హాయనము. 2.

ఘృతకుమారి, సం. వి. ఈ. స్త్రీ. గృహకన్య.

ఘృతకోశాతకి, సం. వి. ఈ. స్త్రీ. నేతిబీఅ*: చూ, బీఅ. 2.

ఘృతకోశాతకీన్యాయము, న్యా. నేతిబీజికాయ యని పేరేగాని అందులో నేయిలేదు సరేగదా చప్పగా నుండునురీతి.

ఘృతదీధీచి, సం. వి. ఇ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

ఘృతదీధితి, —పై.—

ఘృతధూపకము. సం. వి. అ. పుం: చూ, వృకధూమకము*.

ఘృతపత్రకము, సం. వి. అ. పుం: చూ. పూతికరజము*.

ఘృతపూర్ణకము, సం. వి. అ. పుం: చూ, రాజాన్నము. 1-౨౪.

ఘృతమండ, సం. వి. ఆ. స్త్రీ: చూ, వాయసోలి*.

ఘృతమండలిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, హంసపాది*.

ఘృతమంథ, —పై.—

ఘృతము, సం. వి. అ. న. 1. నెయ్యి: చూ, హవిస్సు. 2; 2. నీరు: చూ, సలిలము; 3. క్షీరము. పాలు: చూ, స్తన్యము. 1-౧; విణ. 4. వెలిఁగినది: చూ, దీప్తము. 1; అం 5: చూ, దాసములు.

ఘృతాంకము, సం. వి. అ. న. పాలమడ్డి: చూ, సరఃద్రవము.

ఘృతేళిక, సం. వి. ఆ స్త్రీ. ఎఱ్ఱచీమ: చూ. పిపీలిక.

ఘృలోదము, సం. వి. అ. పుం. నేతిసముద్రము: చూ, సముద్రము.

ఘృష్టికము, సం. వి. అ న. 1. కొఁగిలింత: చూ, సంశ్లేషము; అ.. 2: చూ, అజాతస్మరాలింగనములు: (చూ, ఆలింగనములు.)

ఘృషి, సం. వి. ఇ. స్త్రీ. 1. పాఁచితీఁగ*: చూ, విష్వక్సేనప్రియ; 2. పోటి: చూ, స్పర్ధ; 3. రాయిడి: చూ, పీడనము; 4. తొలియీఁతయావు, రూ - సృష్టి: చూ, ధేనువు. పుం. 5. కిరణము: చూ, హాయనము. 2; 6.=గూటి. పంది. చూ, సూకరము.

ఘో

ఘోంట, సం. వి. ఆ స్త్రీ. 1.=గొంటు*: చూ పోఁక; 2.=గొట్టె. రూ - ఘోట*: చూ, రేఁగు; 3. రేఁగుపండు: చూ, రేఁగు*.

ఘోంటా ఘటి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రేఁగు*.

ఘోంటాఫలము, సం. వి. అ. న: చూ, పోక*.

ఘోఁబ్రహ్మచర్యము, న్యా. గుఱ్ఱము బ్రహ్మచర్యము నేయుట. అనఁగాఁ జేయదనుట. (ఘోటక బ్రహ్మచర్యము-అజగరోపవాసము.పింగళాజపము-పిల్లిశీలము - బకధ్యానము - నక్కఁపినయము. ఇవి యన్నియు నసత్యములనుట. వైజ. 2, ఆ. 19.

ఘోటకము, సం. వి. అ. పుం.=గోడా: చూ, హయము.

ఘోటకముఖము, అం: చూ, సప్తాధికరణములు: (చూ, ఔపనిషదికము - కామశాస్త్రము.)

ఘోటజటి, సం. వి. న్. పుం.=గొట్టె*: చూ, రేఁగు.

ఘోటి, సం. వి. ఈ. స్త్రీ.=గోడిగ: చూ, హయము. 1—౧.

ఘోటిక. సం. వి. ఆ. స్త్రీ. = —పై.—

ఘోట్టాణము, సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము: చూ, హయము; 2. ఘోట్టాణమను దేశము: చూ, దేశములు.

ఘోడావుకుఁడు, సం. వి. అ. పుం. (రూ - ఘోడావుక్కుఁడు, అశ్వవిక్రయికుఁడు: చూ, హేలావుకుఁడు.

ఘోరణ, సం. వి. ఆ. స్త్రీ. 1. నాసిక: చూ, ముక్కు; 2. గుఱ్ఱపుముక్కు, ప్రోథము: చూ, ముక్కు.

ఘోణము, సం. వి. అ పుం. గోపతి: చూ, వృషభము. 1.

ఘోడి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఏనికదోమ: చూ, మశకము. 1; 2. నీరుపట్టుయూఁగ: చూ, మక్షిక. 1—౫; న. పుం. 3. = గూటి. పంది: చూ, సూకరము.

ఘోడికాపుత్రము, ఆం: చూ, ఘోటకముఖము.

ఘోడికాపుత్రుఁడు, సం. వి. అ. పుం. కళాశాస్త్రము చేసిన వాఁడు.

ఘోర, సం. వి. ఆ. స్త్రీ: చూ, రాత్రి.

ఘోరకుఁడు, సం. వి. అ. పుం: చూ, వ్రాతకాఁడు.

ఘోరచర్మనము, సం. వి. అ పుం. 1. పులి: చూ, శార్దూలము; పుం, న. 2. గూబ: చూ, సకినంపుఁబులుఁగు.

ఘోరధ్వని, సం. వి. ఇ. పుం. బడబాగ్ని: చూ, వహ్ని. 1—౨౮.

ఘోరపటము, సం. వి. అ. న. = గోరువడము. కంబడి: చూ, రల్లకము.

ఘోరపుష్పము, సం. వి. అ. న. కంచు: చూ, లోహము. 1.

ఘోరము, సం. వి. అ. పుం. 1. నక్క: చూ, సృగాలము; 2. జింక: చూ, హరిణము. 1; విణ. 3. = గోరము. భయంకరము: చూ, రౌరవము. 2. (భయానకరసము.)

ఘోరరాసనము, సం. వి. అ. పుం. నక్క: చూ, సృగాలము.

ఘోరరాని, సం. వి. న్. పుం—పై.—

ఘోరరూపిణి, సం. వి. ఈ. స్త్రీ. బొమ్మదేవుని విల్లు: చూ, బాణము. 1—౬౦.

ఘోరుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; విణ. 2: చూ, భయంకరుఁడు.

ఘోళము. సం. వి. అ. న. రూ - ఘోళము: చూ, మజ్జిగ.

ఘోళి, సం. వి. ఈ. స్త్రీ. 1. రూ - ఘోళి. = గోళి* చేఁత రాసి: చూ, శకుల; 2. రూ. - ఘోళి. = గోళి. పావలి*: చూ, విచిల్లిక.

ఘోష, సం. వి. అ. స్త్రీ 1: చూ, సదావ*; 2. నల్లజీలకఱ*: చూ, సుషవి. 2.—౧; 3. చిట్టికూర*: చూ, భండీరము; 4. చప్పుడు: చూ, స్వరము. 2.

ఘోషకము, సం. వి. అ. పుం. చేఁతిబీఱ*: చూ, బీఱ. 2.

ఘోషకాకృతి, సం. వి. అ. పుం. —.పై.—

ఘోషణ, సం. వి. ఆ. స్త్రీ. 1. ఉచ్చైర్ఘుష్టము: చూ, బెట్టుసరి; 2. = గోసు: చూ, సాటింపు.

ఘోషము, సం. వి. అ. పుం. 1. గొల్లపల్లె: చూ, దేశము; 2. ఆవులమంద: చూ, ధేనువు; 3. ఉఱుము: చూ, స్తనితము; 4. కంచు: చూ, లోహము. 1; 5: చూ, ఘోషకము*; 6. దోమ: చూ, మశకము. 1.

ఘోషయిక్కువు. సం. వి. ఉ. పుం. 1. బాపఁడు: చూ, బ్రాహ్మణుఁడు; 2. కోయిల: చూ, పికము.

ఘోషవతి, సం. వి. ఈ. స్త్రీ. వల్లకి: చూ, వీణ. 1. (వీణె మీఁద పాడుట అని కాందఱు.)

ఘోషాప్రకాశము, సం. వి. అ. న. కంచు: చూ, లోహము. 1.

ఘోషించు, సం. అ. క్రి. ధ్వనియించు: చూ, శబ్దించు.

ఘోషికము, సం. వి. అ. పుం. నీరుపంది: చూ, సూకరము. 1-౩.

ఘోషుఁడు, సం. వి. అ. పుం. గొల్లవాఁడు: మహాభద్రుఁడు.

ఘోళము, సం. వి. అ. న: చూ, రూ - ఘోషము.

ఘోళి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ - ఘోలి.

ఘ్రా

ఘ్రాణతర్పణము, సం. విణ. ఇష్టగంధము. మంచివాసన అది: చూ, వాసన 1-౧౧. (1-౧౯): చూ, రాజార్హము. 1-౯.

ఘ్రాణము, సం. వి. అ. న. (పుం. అని కొందఱు) 1. నాసిక: చూ, ముక్కు; విణ. 2. రూ-ఘ్రాతము. మూర్కొనఁబడినది: చూ, వాసన. 1-౧౮; 3. నేత్రాది దశేంద్రియములలో నైదవ యింద్రియము: చూ, హృషీకము: (చూ, ఇంద్రియములు.)

ఘ్రాణరంధ్రములు. అం. బ. రంధ్రములు తొమ్మిదింటిలోని యొకతెగలో నొకజత: చూ, రంధ్రములు.

ఘ్రాణించు. సం. స. క్రి: చూ, మూర్కొను.

ఘ్రాతము, సం. విణ: చూ, ఘ్రాణము. 2.

ఘ్రాతి. సం. వి. ఇ. స్త్రీ. నాసిక: చూ, ముక్కు.

జ

జ. ఒక యక్షరము, సం. వి. అ. పుం. 1. భైరవుఁడు: చూ, శివుఁడు; 2. భయము: చూ, వెఱపు; 3: చూ, దేశము; 4. మాట: చూ, శబ్దము. 2; 5. జనము: చూ, ప్రజ. 2; 6. విషయవాంఛ: చూ, వాంఛ.

జఁమ్, సం. వి. అ. న. 1. కాటుక: చూ, చాఁదు; 2. పిల్లన గ్రోవి శబ్దము: చూ, స్వరము. 2-౪౬-(రూ౫); 3. తిరము: చూ, స్థిరము.

చ

చ, ఒక యక్షరము. సం. అవ్య. 1. పాదపూరణమందు వచ్చేది అవ్యయము. ('సచ ప్రాహచ రాజానమ్') (తు-హి-చ-స్మ-హ - పై ఈ ఆఱును పాదపూరణమందు వర్తించును); 2 అయ్యేవే; 3. అదిఉండగా యిదిన్ని; 4. అవయవములకు ప్రాధాన్యము లేక సమూహప్రాధాన్యము; 5. అన్నిటికిన్ని పరస్పరప్రాధాన్యము; 6. అటన్ని యిదిన్ని; 7. చేదర్థకము, అట్టాయెనా; 8 అవధారణార్థకము: చూ, సత్యము. 1; 9. అతిశయము: చూ, హేరాళము. 1; 10. కారణము: చూ, హేతువు; 11. తుల్యయోగము; 12. అజ్ఞ: చూ, నెలవు; 13. పౌనరుక్త్యార్థము; 14. దీప్తి: చూ, వెలుతురు. 1; సం. వి. అ. పుం. 15: చూ, శివుఁడు; 16: చూ, వెన్నెల

పులఁగు; 17: చూ, మ్లేచ్ఛుఁడు; 18: చూ, హిమాంశువు; 19: చూ, సూర్యుఁడు; 20: చూ, ఘ్రుచ్చు. 1; అం. 21: చూ, తాలవ్యములు; 22: చూ, పరుషములు.

చమ్, సం. వి. అ. న. నెత్తురు: చూ, రక్తము. 1.

చంకరము, సం. వి అ. పుం. 1. = కంచరము. చేరు: చూ, శకటము. 1; 2. చెట్టు: చూ, వృక్షము. రూ - చంకురము.

చంకురము, సం. వి. అ. పుం. 1. = : చూ, రూ-చంకరము; 2: చూ, రూ - చంకరము; 3. ధోరణము: చూ, హయము. 1—ళఒ—(౧౫).

చంద్రమణము, సం. వి. అ. న: చూ, లంపు.

చంగము, సం. విణ. = చక్కన, చక్కనిది: చూ, హృద్యము.

చంగలము, సం. వి. అ. పుం. 1. పన్ను లేని అంగడివీధి: చూ, మార్గము. 1; 2. నల్లబట్ట: చూ, 1—౬౭.

చంగుఁడు, సం. విణ: చూ, సమర్థుఁడు.

చంచ, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, చాఁప; 2. కసపురోఁజేసిన బొమ్మ: చూ, హరిణి 3 - ఒ.

చంచత్పుటము, అం: చూ, తాళకళలు: (చూ, తాళము. 2.) (ముఖ్యకళాప్రాణము.)

చంచభృత్తు, సం. వి. ద్. పుం. స్త్రీ: చూ, పక్షి. (చంచుభృత్తు అనియు.)

చంచరీకము, సం. వి. అ. పుం. తుమ్మెద: చూ, భ్రమరము.

చంచరీకావళి, అం. ఒకానొక వృత్తము. ఇది ఒక్కొక్క పాదమునందు మ, మ, ర, ర, గురువులు గలిగి ఏడవ యింట యతిగల త్రయోదశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా. — "కంబుగ్రీవా సత్యా - కామినీప్రాణనాథా": చూ, వృత్తము. 1.

చంచల, సం. వి. ఆ. స్త్రీ. 1. మెఱుపు: చూ, విద్యుత్తు. 1; 2: చూ, లక్ష్మి; 3: చూ, పిప్పలి. 1. *; 4. ముద్దపెంపలి *: చూ, పెంపలి.

చంచలము, సం. వి. అ. పుం. 1. గాలి: చూ, వాయువు; 2. మందపిచ్చుక; చూ, పిచ్చుక; విణ. 3. చలించునది: చూ, చలితము. 3; అం. 4: చూ, విద్యుత్తులు (విద్యుత్తు. 1.)

చంచలించు, సం. అ. క్రి: చూ, చలించు.

చంచలుఁడు, సం. విణ. 1: చూ, చలపుకాఁడు; 2: చూ, విటుఁడు; 3. గాలి: చూ, వాయువు.

చంచూచి, సం. వి. ఈ. స్త్రీ: చూ, మహాపక్షము.

చంచుఁడు, సం. వి. అ. పుం. = చెంచు: చూ, వ్యాధుఁడు. 2.

చంచువు, సం. వి. ఉ. స్త్రీ. 1. పక్షిముక్కు: చూ, ముక్కు; పుం. 2. ఆముదము *: చూ, వ్యాడంబకము; 3. పొలము బిచ్చలి *: చూ, బిచ్చలి; 4. = చెంచు: చూ, వ్యాధుఁడు. 2.

చండ, సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లకచోరము *: చూ, రాజార్హము; 1—౧౦; (1—౧౩); 2: చూ, బలురక్కసి *; 3. లింగిదొండ *: చూ, దొండ; 4. కొండబెండ *: చూ, షడ్గ్రంథ.

చండకము, సం. వి. అ. పుం. 1. పులి: చూ, శార్దూలము; 2. సన్నపాకుల ఎఱ్ఱగన్నేరు *: చూ, హయమారకము.

చండము, సం. వి అ. పుం. చింత *: చూ, తింత్రిణీ.

చండముండ, సం. వి. ఆ. స్త్రీ. రూ-చండముండి. దుర్గ: చూ, పార్వతి. 1.

చండముండి, సం. వి. ఈ. స్త్రీ. — పై.—

చండవాయువు, సం. వి. ఉ. పుం. వడిగాలి: చూ, వాయువు 1—౪—(౫).

చండశూకము, సం. వి అ. పుం. 1. సాలము *: చూ, మద్ది; 2: చూ, నీరుచిట్టి *.

చండసూచికము, అం: చూ, ఏకవింశతి స్థానకములు.

చండాంశువు, సం. వి. ఉ. పుం: చూ, సూర్యుఁడు.

చండాకరి, సం. వి. ఈ. స్త్రీ: చూ, మంజిటి *.

చండాతకము, సం. వి. ఒ. పుం, న. = చెడ్డి. బోగముచానలు సగము తొడవఱుకుఁ దొడిగికొనెడు గుడిగి: చూ, వస్త్రము. 1—౯—(౯).

చండాతము, సం. వి. అ. పుం. గన్నేరు. వాడగన్నేరు (అని కొందఱు) *: చూ, హయమారకము.

చండాల బ్రాహ్మణులు, అం. శస్త్రాస్త్ర ధనుర్ధరులై ధనాపహారులగు విప్రుఁను, పరుఁను హింసింపుచు క్రూరత్వముఁ గలిగి పరదారాగమనపరాయణులై పరద్రవ్యాపహరణాభిలాషులగు వారును చండాలబ్రాహ్మణులు: చూ, బ్రాహ్మణులు. (వీరు దశవిధబ్రాహ్మణులలోనివారు.)

చండాల వల్లకి, సం. వి. ఈ. స్త్రీ. చండాలవీణె: చూ, వీణ. 1—౧౪.

చండాలి, సం. వి. ఈ. స్త్రీ. 1. మాలది: చూ, మాల. (1): 2. నీలి *: చూ, రంజని.

చండాలిక, సం. వి. ఆ. స్త్రీ. 1. వీణ: చూ, వీణ. 1; 2. దుర్గ: చూ, పార్వతి. 1; 3. పిన్ననీలి *: చూ, రంజని.

చండాలుఁడు, సం. వి. అ. పుం. రూ - చాండాలుఁడు. 1. మాల వాఁడు: చూ, మాల. 1; 2: చూ, మంగలి; అం. 3: చూ, జాతులు.

చండి, సం. వి. ఈ. స్త్రీ. 1. = చెండి: చూ, పార్వతి. 1; 2. కోపముగల ఆఁడుది: చూ, స్త్రీ. 1-౩౯; 3. మిక్కిలి ప్రేమగల ఆఁడుది: చూ, స్త్రీ. 1-౫౪; 4. చంపునట్టి ఆఁడుది: చూ, స్త్రీ. 1-౫౫.

చండించు, సం. అ. క్రి: చూ, రోషించు.

చండిక, సం. వి. ఆ. స్త్రీ. = : చూ, చండి.

చండిమ, సం. వి. న్. పుం. వాఁడిమి: చూ, శౌర్యము. 1.

చండిల, సం. వి. ఆ. స్త్రీ. చండిలమను నది: * చూ, నది.

చండిలము, సం వి ఎ. పుం. చక్రవర్తమను కూరాకు.

చండిలుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2. చంద్రుఁడు: చూ, హిమాంశువు; 3: చూ, మంగలి.

చండుఁడు, సం. వి. అ. పుం. 1. చండుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1-౪; 2. యమకింకరుఁడు: చూ, హరి. ౬-(౧); విణ. 3. మిక్కిలి కోపము గలవాఁడు; చూ, రోషణుఁడు; 4. వాఁడిమిగలవాఁడు: చూ, హింసీలుఁడు. 2.

చంచువు, సం. వి. ఉ. పుం. ఎలుక: చూ, మూషికము.

చంచన, సం. వి. ఆ. స్త్రీ: చూ, శారిబ *.

చందనద్రుమము, సం. వి. అ. పుం: చూ, గంధపుమ్రాను *.

చందనపుష్పకము, సం. వి. అ. పుం: చూ, లవంగపుష్పము*.
చందనము. సం. వి. అ. న. 1. కుంకుమపువ్వు: చూ, వహ్ని శిఖము. 1; పుం, న. 2. మంచిగంధము: చూ, వాసన; పుం. 3: చూ, సుగంధము*. 1. (చందనానవమి చేయుసరు.)
చందనాచలము, సం. వి. అ. పుం. మలయపర్వతము: చూ, పర్వతము (ఇట్లు చందనాద్రి-చందనాలయము.)
చందని, సం. వి. ఈ. స్త్రీ. చందవి యను నది; చూ, నది.
చందనుఁడు, సం. వి. అ. పుం. చందనుఁడను కోతి: చూ, వానరము. 1-౧౪.
చందినీ అత్తరు, మి. వి. చందన తైలము, మంచిగంధపు నూనె. (నెగ. తెల్లకుసుమ మాన్పును): చూ, ప్రబోధము: (చూ, స్నేహము. 1-౧౧.)
చందిరుఁడు, సం. వి. అ. పుం. 1.=చందమామ. రూ-చంద్రుఁడు-చంద్రమసుఁడు: చూ, హిమాంశువు; 2. ఏనుఁగు: చూ, హస్తి.
చంద్రకము, సం. వి. అ. పుం. 1. నెమలిపురికన్ను: చూ, పించెము; 2: చూ, వితానము.
చంద్రకళ, అం. 1. ఒకానొక వృత్తము. ఇది ఒక్కొక్క పాదమున ర, స, స, త, జ, జ, గురువులుండి పదునొకండవయింట యతిగల ఏకోనవింశచ్ఛందస్సునందుఁ బుట్టినవృత్తము: చూ, వృత్తము. 1; 2. చంద్రునికళ: చూ, శశికళ.
చంద్రకాంతము. సం. వి. అ. న. 1. కపటము: చూ, వ్యాజము. 1; పుం, న. 2. తెల్లకలువ*: చూ, సహస్ర పత్రము. 1-౧౨-(3); పుం. 3.చలువరాయి: చూ, రత్నములు. 1-౧౨-(౧౮); 4. ఒక రకము పిండివంట: చూ, భక్ష్యము; 5. దుంపజాతి చెట్టు (దీని ఆకులు ఆముదమున వెచ్చచేసి నెత్తురు గడ్డలపైన వేయుదురు. దుంప నెగ రోగములలో వాడెదరు.)
చంద్రకి, సం. వి. న్. పుం. 1. నెమలి: చూ, మయూరము; 2. కవుఁజు: చూ, కౌఁజు; 3. కోడి: చూ, పుంజు.
చంద్రగణములు, అం. బ: చూ, గణము. 4.
చంద్రగోళస్థులు, సం. వి. అ. పుం. (ప్ర-బ). పితృదేవతలు: చూ, హరి. 5-౪.
చంద్రగ్రహణము, వా: చూ, గ్రహణము. 1.
చంద్రచంచల, సం. వి. ఆ. స్త్రీ. చంద్రకమను చేఁప: చూ, మత్స్యము. 1.
చంద్రచంద్రికాన్యాయము, న్యా. చంద్రుని వదలి వెన్నెల యుండదను రీతి.
చంద్రచకోరన్యాయము, న్యా. చకోరములు చంద్రకిరణములను భక్షించును. కావునఁ జంద్రుఁ డెన్నఁడుదయించునా యని చకోరములు వేచియుండును. ఒక గొప్పవాని దర్శనార్థము ప్రతీక్షించుచున్నవానినిగూర్చి దీవిని బ్రశంసింతురు.
చంద్రచ్ఛందము. సం. వి. అ. పుం. వేయిపేటలుగల హారము: చూ, భూషణము. 2-౬(౪౧).
చంద్రజ్ఞానతంత్రము, అం: చూ, తంత్రములు.
చంద్రజ్ఞానము, అం: చూ, ఆగమములు: (చూ, ఉపవిద్యలు. 11-౪.)
చంద్రజ్యోతి, సం. వి. ష్. న.=చందురజ్యోతి: చూ, బాణసంచు (ఇట్లు చంద్రద్యోతి—చంద్రద్యుతి.)
చంద్రబాల. సం. వి. అ. స్త్రీ. పెద్ద యేలకి*: చూ, పత్రల.
చంద్రబీజము. సం. వి. అ. న. వెండి: చూ, లోహము. 1.
చంద్రభస్మము, సం. వి. న్. న. కర్పూరము: చూ, సిరము.
చంద్రభాగ. సం. వి. ఆ. స్త్రీ. చంద్రభాగ అను నది: చూ, నది. (రూ-చంద్రభాగి చాంద్రభాగ-చాంద్రభాగి.)
చంద్రభాగి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—
చంద్రమసుఁడు, సం. వి. స్. పుం: చూ, చందురుఁడు. 1.
చంద్రము. సం. వి. అ. పుం. 1.=సిరము: చూ, చంద్రభస్మము; 2. నీరు: చూ, సలిలము; 3. బంగారు: చూ, లోహము. 1; 4. కంపిల్లము*: చూ, రోచన.
చంద్రమౌళి, సం. వి. ఇ. పుం: చూ, శివుఁడు.
చంద్రరేఖ, సం. వి. ఆ స్త్రీ. 1. ఇందురేఖ: చూ, శశికళ; 2: చూ, సోమరాజి*; అం. 3. ఒకానొక వృత్తము. ఇది యొక్కొక్క పాదమునందు మ, ర, మ, య, యగణములు గలిగి యెనిమిదింట యతిగల పంచదశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా:— "మత్తేభక్రాంతిచే ర - మ్యంబౌ మహిం జంద్రరేఖా, వృత్తం.": చూ, వృత్తము. 1.
చంద్రరేణువు, సం. విణ. కావ్యచౌఁడు: చూ, హారకుఁడు.
చంద్రవదన, అం. ఒకానొక వృత్తము. ఇది యొక్కొక్క పాఁదమునకు ఒక భగణము, ఒక యగణము గలదై యాఱవ ఛందస్సునందు బుట్టినవృత్తము. ఉదా :— "చంద్రవదనన్ దే,వేంద్రవినుతా ని, స్తంద్రతభయంబుల్, సాంద్రముగఁ జెప్పఁ.": చూ, వృత్తము. 1.
చంద్రవర్త్మ, అం. ఒకానొకవృత్తము. ఇది యొక్కొక్క పాదమునందు ర, న, భ, స గణములుగలిగి ఏడింటయతిగల ద్వాదశచ్ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా:— "ఇంద్ర వంద్య జగ-దీశ ఘనయశ, స్సాంద్రకామే ఫలి - సద్మ యదువరా.": చూ, వృత్తము. 1.
చంద్రవల్లి, సం. వి. ఈ. స్త్రీ: చూ, మాతులుంగము*.
చంద్రవాంగమము. సం. వి. అ. పుం. వాలుకొంగ: చూ, బకము.
చంద్రవ్రతము, సం. వి. అ. న: చూ, చాంద్రాయణవ్రతము.
చంద్రవ్యాకరణము, అం: చూ, వ్యాకరణములు.
చంద్రశాల, సం. వి. ఆ. స్త్రీ. 1. పైమేడ: చూ, సదనము. 1; 2: చూ, వెన్నెల.
చంద్రశాలి, సం. వి. ఆ. స్త్రీ. పైమేడ: చూ, సదనము. 1.
చంద్రశేఖరుఁడు, సం. వి అ. పుం: చూ, శివుఁడు.
చంద్రశ్రీ, అం. ఒకానొక వృత్తము. ఇది ఒక్కొక్కపాదమునందు య, మ, న, స, ర, గురువులు గలిగి పండ్రెండవయింట యతిగలిగి పదునాఱవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా:— "క్షేమం జంద్రశ్రీతో యమనసం - గల్పానువిశ్రా, మముఁ సంబంధించున్నరహరి ర - మాచిత్త చోరా.": చూ, వృత్తము. 1.
చంద్రసంజ్ఞము, సం. వి. అ. పుం: చూ, సిరము.
చంద్రసూర్యాగ్నిలోచనుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.
చంద్రహాసకము, సం. వి. అం. పుం. వెండి: చూ, లోహము. 1.

చెంపకొప్పు, దే. వి. ప్రక్కకొఅగించివేసిన కొప్పు: చూ, వేనలి.
చెంపదెబ్బ, దే. వి: చూ, చెంపకాయ.
చెంపసరులు, ద్వ. వి. బ. స్త్రీకర్ణభూషావిశేషము: చూ, భూషణము. 2.-ర-(౧౪).
చెంబట్టిక, వా. వి. ఏరుగడము. "శిశువు ఉయ్యాలలో చెంబట్టిక వెళ్లినాడు.": చూ, మలము. 1. (గోదావరీ, విశాఖమండల ప్రాంతములలో వాడుక.)
చెంబట్టికి, వా. వి. —వై.— "చెంబట్టికి తీయుము."
చెంబడివాడు, వా. వి. నావికుడు: చూ, సరంగు.
చెంబు, వై. వి. = శుల్వ. రాగి మొదలైన వానితో జేసిన చిన్న నోరుగల చిన్న పాత్రము: చూ, పాత్రము. 6.
చెంబుతల, ద్వ. వి. బట్టగట్టినతల: చూ, బట్టతల.
చెకచెకలాడు, దే. స. క్రి. సంతోషముతో చెలరేగు,
చెకటా, వై. వి. = శకట సరకులుతెచ్చెడి రెండెడ్లబండి: చూ, శకటము. 1.
చెకపికలాడు, దే. స. క్రి. తొందరపెట్టు. సా. 1, ఆ. 74: చూ, బాధించు.
చెకము, దే. వి. వస్త్రము మొదటిబద్దె: చూ, వస్తి. 1.
చెకమకి, దే. వి. రూ-చెకుమకి. నిప్పు కలుగుటకై యొక రకము రాతితో దాకించెడి యుక్కుతునుక: చూ, (స్థూలోచ్చయము. 1-2.) (రత్నములు. 1-౧౨-(౧).
చెకుముకి, —వై.—
చెకుముకిరాయి, —వై.—
చెక్క, వై. వి. 1. వ్రానులోనగువాని పలుచని ఖండము: చూ, శకలము. 4; 2. = త్వక్కు: చూ, తోలు. 1; 3. దారుభేదము: చూ, గడు; 4. = శకల. తునుక: చూ, శకలము. 4; 5. పూగభాగము: చూ, పోక; 6: చూ, చెక్కతాపి.
చెక్కకొణుజు, ద్వ. వి. పశువులమేని రక్తముఁ బీల్చెడి యొక రకము పిడుజు: చూ, బుడ్డపిడుదు.
చెక్కకొణుదురు, ద్వ. వి. —వై.—
చెక్కచెట్టు, ద్వ. వి. ఎఱ్ఱచాయవేయుట కువయోగించెడు చెక్క గల యొకానొక చెట్టు: చూ, వృక్షము.
చెక్కడము, దే. వి. (రత్నములను) పొదుగుట. చెక్కు: చూ, చెరువు. 1.

చెక్కతాపి, వై. వి. బేలుదారి గోడ మొదలగు వానిమీద పూసిన గాలను దాచి మట్టపఱచెడి వీపున వేయమర్చిన గుండ్రని పెదుపు జేసెడు చిన్నపలక. చెక్కరూ-చెక్కు, తాపి. రూ-తాపీ.

చెక్కవిడుఁజు, ద్వ. వి: చూ, చెక్కకొణుజు.

చెక్కి, వై. వి. = శంఖ. రూ - చెక్కిలి - చెక్కుకపోలము: చూ, లెంవ. 2.

చెక్కియము. దే. వి. రూ - చెక్కెము. 1. ఎముకలలోని నెయ్యి: చూ, స్నేహము. ఉ—అి; 2. మస్తిష్కము: చూ, మెదడు.

చెక్కిలి, వై. వి. = శంఖ: చూ, రూ - చెక్కి. (దేశ్యమని శబ్దరత్నాకరము) (దీనికి ఉపమానములు.—అద్దము, కర్పూరము, చంద్రశకలము.)

చెక్కు, దే. వి. 1: చూ, చెక్కతాపి; 2: చూ, చెక్కడము. రా. వి. 2, ఆ. 39; 3. గడ్డితోఁగూడిన మట్టిపెల్ల: చూ, భూమి. 1; 4. సొమ్మతెచ్చుటకు ఆజ్ఞాపత్రిక: చూ, హుండీ; వై. వి. 5. = శంఖ: చూ, రూ - చెక్కిలి; దే. స. క్రి. 9. ఖచించు, (రత్నములను) పొదుగు: చూ, వారు. 1; 7. చెక్కలుచేయు (వై. ఆని కొందఱు.)

చెక్క చెమర్చకుండుట, జా. కనుగందకుండుట. "ఎలతొమ్మిదలు చెక్కు చెమరింపకున్నవా చిగురుఁబోఁడి"పిజ. 4, ఆ. 62; "జయాంగనాసంగమంబును బొసంగియుఁ జెక్కు చెమర్వక యక్కురువీరుండు." విజ. 3, ఆ. 160.

చెక్కు చెమర్పు, ద్వ. వి: చూ, శ్రమము. 1.

చెక్కుటద్దము, వై. వి. అద్దమువంటి కపోలము. నై. 8, ఆ, 103: చూ. లెంప. 2.

చెక్కుడుపాఱు, ద్వ. వి: చూ, కోఱుతుపాఱు.

చెక్కులు, ఆం. 1: చూ, చుంబనస్థానములు; 2: చూ, కళాస్థానములు.

చెక్కెము, దే. వి: చూ, రూ - చెక్కియము.

చెచ్చెర, దే. ద్ర. క్రి. విణ. 1. శీఘ్రముగ: చూ, వేగము. 3; 2: చూ, సులభము.

చెట్ట, వై. వి. 1. = చేష్టా. కీడు: చూ, హావి. 2; 2. చేయి: చూ, హస్తము; 3. ఆపద: చూ, వివత్తు; విణ. 4. దుష్టుఁడు: చూ. వ్యాధుఁడు. 2.

చెట్టపుమెకము, ద్వ. వి. ఓ తెడుపిల్లి. పాంబ. తిర్య. 12: చూ, మార్జాలము.

చెట్టవట్టు, దే. వి. (చెట్ట + వట్టు) 1. పెండ్లి: చూ, వివాహము; స. క్రి. 2: చూ, వివాహము; స. క్రి. 2: చూ, పెండ్లియాడు.

చెట్టు, దే. వి. 1: చూ, వృక్షము; 2. గుల్మము: చూ, పొద. 2; 3. ఓషధి: చూ, వృక్షము.

చెట్టుఁగొట్టి పైవేసికొనుట, జా. వ్యర్థముగా బాధ తెచ్చికొనుట.

చెట్టుఁగట్టుట, చెట్టపాలు నేయుట జా. కష్టపెట్టుట. "సీ.అతవినే చెట్టఁగట్టితి వీకఁ దేచోట లంకించుకొనియె నలంఘ్యమయిన" కళా 3, ఆ. 254.

చెట్టుఁద్రిమ్మరి, దే. వి. (చెట్టు + త్రిమ్మరి) వృక్షచరము. అప్ప. యు, కాం. 177: చూ, వావరము.

చెట్టగట్టు, దే. అ. క్రి. (చెట్టు + కట్టు) చెట్టుగానేర్పడు.

చెట్టుచెడుకాలమునకుఁ గుక్కమూతిపిందె, లో. ఉదా.—"చెట్టు చెడుకాలమునఁగ గుక్కమూతిపిందె యన్నట్లు చేటుకాలంబు కడునికటంబైన వీని కీ దుర్బుద్ధి పుటిల్లేఁగాఁబోలును." (నీతి చంద్రిక - విగ్రహము.)

చెట్టునట్టు, దే. వి: చూ, చెడుఁద్రిమ్మరి.

చెట్టుపె, దే. వి. రూ - చట్టుప: చూ, తెక్క. 1.

చెట్టుపడు, ద్వ. ఆ. క్రి: చూ, ప్రతిఫలించు.

చెట్టుమొదలు, ద్వ. వి. అంఘ్రినామము: చూ, వేరు. 1.

చెట్టొక పిట్టయగుట, జా. చెల్లాచెదరగుట. "నీ.తరుణి నీనడలతో సరిరాక యంచలు చెట్టొకపిట్టయై చెదరిపారె." (కవిచకోర చంద్రోదయము); "ఉ. చెట్టొక పిట్టయై చనిరి నేనలవారలు." (శశిరేఖా నాటకము.)

చెట్లకట్టియ, వై. వి. = శఠ. మూర్ఖుఁడు, కోపి: చూ, రూ - చిట్లికట్టియ (దేశ్యమని శ. ర.)

చెట్లకట్టె, వై. వి. = శఠ.—పై.—

చెట్లకిరివి, దే. వి. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

చెట్లపాలై గట్లపాలై, జా. చెల్లాచెదరై. "వారు చెట్లపాలై గట్లపాలై పోవఁజొచ్చిరి." (ధర్మజరాజసూయము.)

చెడగరము, దే. విణ. 1. క్రూరము: చూ, రౌరవము. 2; 2. క్రూరుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

చెడనాడు, దే. స. క్రి. (చెడన్ + ఆడు) ఆడిపోసికొను: చూ, నిందించు.

చెడనివాఁడు, దే. వి. స్థిరుఁడు: చూ, సదాతనుఁడు.

చెడావు, వా. వి. అదనము, హెచ్చు.

చెడిది, దే. వి. 1. అశుభము: చూ, హాని. 2; 2. ఆపద: చూ, వివత్తు.

చెడివ, దే. వి. (చెడిన + అవ) రూ - చెడివె: చూ, అంకులాఁడి.

చెడివె, —పై.—

చెడ్డి, వై. వి. = చండాతక. రూ - చెడ్డీ. చల్లడము: చూ, గుడిగి: (చూ, వస్త్రము. 1—ఈ—(ఈ.).

చెడు, దే. అ. క్రి. 1: చూ, నశించు; 2. కొల్లపోవు: చూ, వఱిపోవు; 3. కనఁబడకపోవు: చూ, వమ్మవోవు.

చెడుకంపు, దే. వి. పూతిగంధము: చూ, వాసన. 1—ళ.

చెడుగఁడు, దే. వి. (చెడుగు + అఁడు) క్రూరుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

చెడుగు, దే. వి. 1. అశుభకార్యము: చూ, హాని. 2; 2. ధూర్తుఁడు, కుజనుఁడు: చూ, వ్యాధుఁడు. 2; విణ. 3. దుష్టురాలు, కుత్సితస్త్రీ (అని కొందఱు): చూ, స్త్రీ. 1—ళఈ; 1—ళఈ—(ఎ); 4. క్రూరము: చూ. రౌరవము. 2.

చెడుగుడు, వా. వి: చూ, రూ - చిడుగుడు.

చెడుజాతి, వా. వి: చూ, అరుజాతి.

చెడుతలఁపు, దే. వి: చూ, దుర్గుణము.

చెడుదుమ్ము, దే. వి: చూ, కరజము. 4.

చెడుప్రవృత్తి, దే. వి: చూ, అదవిప్రవృత్తి.

చెడ్డ. వై. వి. 1. = చేష్టా. రూ - చెట్ట. కీడు : చూ, హాని. 2; 2. ఆపద : చూ, విపత్తు; విణ. 3; చూ, దుష్టము. "చెడ్డపని."

చెడ్డతొయ్యలి, ద్వ. వి. కులట: చూ, అంకులాఁడి.

చెడ్డపని, ద్వ. వి. కానివని: చూ, వ్యళీకము. 2.

చెడ్డమాట, ద్వ. వి. చెడ్డవలుకు : చూ, శబ్దము. 2—౪.

చెడ్డియిల్లు, ద్వ. వి. కాగారము: చూ, సదనము. 1.

చెడ్డి, దే. వి: చూ, రూ - చెడీ;

చెడ్డీ, దే. వి.—వై.—

చెడ్డు, దే. స. క్రి. తొడచఱచు.

చెణగరము, దే. వి: చూ. వ్యాధుఁడు. 2.

చెణుకు, దే. వి. అల్పము: చూ, స్వల్పము.

చెతురు, వై. వి. = చాతుర్యమ్ : చూ. సామర్థ్యము. 1.

చెత్త, దే. వి. 1. తుక్కు: చూ, పెంట. 1; 2. గడ్డి : చూ, తృణము. 1.

చెద, వై. వి. పుట్టపెట్టు చీమ, శిధిరి. తెల్లని చీమలగుంపు (ఆనికొందఱు) : చూ, పిపీలిక. (రూ - చెవలు.)

చెదపురుగు, ద్వ. వి.—వై.—

చెదరఁబడు, ద్వ. అ. క్రి. (చెదరన్ + వడు) నీటిబొట్టు లోసగునవి యెగిరిపడు: చూ, వెల్లివిరియు.

చెదరు, దే. వి. 1. చెదరుట, నీటిబొట్టు లోనగునని యెగిరిపడుట; 2. కలఁత: చూ, సంతాపము; అ. క్రి. 3: చూ, చెదరఁబడు; 4: చూ, ఆకులపడు.

చెదలు, వై. వి. = శిధిలీ : చూ, రూ - చెద.

చెదపట్టు, ద్వ. అ. క్రి. (చెదలు + పట్టు) చెదలుపట్టు.

చెదారము, దే. వి. 1. తృణలేశము : చూ, పెంట. 1; 2. గడ్డి: చూ, తృణము. 1.

చెనఁగి, దే. వి. రూ - చెన్నంగి - చెన్నఁగి. 1. పొట్టిపెంకాయ చెట్టు, అభండుకము*: చూ, స్కంధఫలము. 1—౧; బి. 2. ధాన్యవిశేషము. హంస, 4, ఆ. 128: చూ, ధాన్యము.

చెనఁటి, దే. విణ: రూ - చెన్నఁటి. 1. కుజనుఁడు : చూ, వ్యాధుఁడు. 2; 2. కుత్సితము: చూ, హీనము.1; 3. వమ్ము: చూ, వ్యర్థము; 4: చూ, శూన్యము. 1; 5. అల్పము: చూ, వ్యల్పము.

చెనకు, దే. వి. 1. ఎదిరించుట, తలపాటు : చూ, లూటీ 4; 2. తాఁకుడు. పాండు. 3, ఆ. 27: చూ, స్పర్శము. 1; 3. (గోటి) నొక్కు: చూ, నఖక్షతము; స. క్రి. 4. ఎదిరించు: చూ, ప్రతిఘటించు; 5. తాఁకు : చూ, స్పృశించు.

చెనయు, దే. స. క్రి. 1. ఎదిరించు: చూ, ప్రతిఘటించు; 2. తాఁకు : చూ, స్పృశించు; 3: చూ, సోలు.

చెనుపరి, దే. విణ. గ్రామ్యము (మాట) : చూ, శబ్దము. 2—౪

చెన్నంగి, దే. వి: చూ, రూ - చెనఁగి.

చెన్నఁగి, —వై.—

చెన్నఁటి, దే. విణ: చూ, రూ - చెనఁటి.

చెన్నఁటివోవు, దే. అ. క్రి. (చెన్నఁటి + పోవు): చూ, వ్యర్థమగు.

చెన్నచెర్ల, దే. వి. తరిగొఱ్ఱ*: చూ, హాలిని; 2. వెన్న వెదురుకూర*: చూ, హాలిని.

చెన్నచెఱకు, —వై.—

చెన్ను, దే. వి. 1. కాంతి. ఆం, భా. ప్ర. 80: చూ, వెలుతురు. 1; 2. రీతి: చూ, విధము. 1; 3. అందము. స్వా. 5, ఆ. 70, పంచ. వేం. 4, ఆ. 546 : చూ, సౌందర్యము; 4. మంజులము. ఆంధ్ర, సం. మా. 52: చూ, హృద్యము.

చెన్నుఁడు. దే. విణ. అందగాఁడు : చూ, సౌందర్యవంతుఁడు.

చెప్పకచెప్పెడు, జా. ఒకరు చెప్పక తెలియఁబడుట. "చ. ప్రాయపుం, జిఱుతతనంబు మీ మొగము చెప్పకచెప్పెడు నద్దిరయ్య." స్వా. 1, ఆ. 73.

చెపాయించు, రూ. అ. క్రి. లేచిపోవు, పాటిపోవు: చూ. సహకరించు.

చెప్పు, దే. వి. 1: చూ, పాదుక; స.క్రి. 2. అను: చూ,శబ్దించు. 1—౧ర. (దీనికిఁ ద్రార్థనాద్యర్థమునందు ద్విత్వము వికల్పముగ లోపించును. చెపుము, చెవుడు లోనగునవి.)

చెప్పుట. దే. వి. అనుట: చూ. ప్రస్తావము. 2.

చెప్పుటట్ట, దే. వి. రూ - చెప్పుకట్ట : (సం. ప.)— ఈషితప్రియము, ఉపనక్తము, కాంక్షితప్రియము, కాకాండము, గోదాపది, చర్మారము.* (పిచ్చికుక్క కాటు విషము హరించును.)

చెప్పుచుమాట. దే. వి. నిదేశము, ఒకరు చెప్పునట్టి మాట: చూ, శబ్దము. 2—౫ం.

చెప్పుతట్ట. దే. వి: చూ, రూ - చెప్పుటట్ట*.

చెప్పువాఁడు, దే. వి: చూ, వక్త. 1.

చెమట, వై. వి. = శ్రమ. రూ - చెమర - చెమరు - చెమ్మట : చూ, స్వేదము. 1. (దేశ్యమని శ. ర.)

చెమటకాయ, ద్వ. వి. ఎండవేఁడిమిచేత దేహమునందుగలిగెడు చిన్నగుల్ల : చూ, చెమురకాయ.

చెమటగొట్టు, దే. విణ. చెమట పట్టినవాఁడు: చెమరుఁబోతు.

చెమటవట్టు, దే. అ. క్రి. ఆవిరిల్లు, చెమటపోయు, చెమరించు. రూ - చెమురుచు - చెమర్చు - చెమ్మరించు.

చెమటపోయు, —వై.—

చెమటియావు, దే. వి. చిత్రగవము. రూ - చేమటియావు. ఆం, భా. ద్వి. 283: చూ, దేనువు.

చెమర. వై. వి.=శ్రమ: చూ, రూ - చెమట.

చెమరకాయ, దే. వి: చూ. రూ - చెమటకాయ.

చెమరించు. దే. అ. క్రి: చూ, చెమటపట్టు. పా. 2, ఆ. 9.

చెమురు, వై. వి. 1.=శ్రమ: చూ, రూ - చెమర. పాండు. 5, ఆ. 201 (దేశ్యమని శబ్దరత్నాకరము); 2.=సింహాండ*: చూ, చెముడు. 1; 3: చూ, రూ - చెమరుఁగాకి.

చెమరుఁగాకి, దే. వి. రూ - చెమర్కాకి : చూ, వాయసము. 1.

చెమరుఁబోతు. దే. విణ: చూ, చెమటగొట్టు.

చెమురుచు, దే. అ. క్రి. రూ - చెమర్చు. 1: చూ, చెమటపట్టు; 2. చెమ్మగిల్లు : చూ, వదనుకొను.

చెమర్కాకి, దే. వి: చూ, రూ - చెమరుఁగాకి.

చెమర్చు, దే. అ. క్రి: చూ, రూ - చెమరుచు.

చెమికలు, దే. వి. బ. నేయునపుడు తెగిననూలు. అదికెడు నూలుతునుకలు. (ఇక్కడ వృత్తియం దేకవచనాంతము.)

చెముడు. వై. వి. 1. = సింహాండఃి. రూ - జెముడు*. (వాడుక యందు సరళాదిగానుండినను ఇట్లు పరుషాదిగా కొన్ని ప్రతులయందుఁగలదు): చూ, స్నుహి. (దీని పాలు చర్మము మీఁద పొసుక్కును. కాడల రసము చెవిపోటు మాన్పును.); 2. రూ - చెవుడు - చెవుడుపాటు - చెవుడ్పాటు: చూ, బధిరితము.

చెముడుకాకి, వా. వి: చూ, చెమరుఁగాకి.

చెమురుకాకి, దే. వి.—పై.—

చెమ్మ. వై. వి. 1. = శింబి. తంబి, తమ్మ*: చూ, శింబి (దేశ్యమని శబ్దరత్నాకరము); దే. విణ. 2. తడి: చూ, పదను. 2.

చెమ్మగిల్లు, దే. అ. క్రి. రూ - చెమ్మయఱుకు - చెమరుచు - చెమర్చు, తడిగలదియగు: చూ, చెమరుచు. 2.

చెమ్మచెక్క, దే. వి: చూ, బాలికాక్రీడ.

చెమ్మట, వై. వి. = శ్రమ: చూ, రూ - చెమట. (దేశ్యమని శబ్దరత్నాకరము.)

చెమ్మయుఱుకు, దే. అ. క్రి. (చెమ్మ + టఱుకు) చెమ్మగిల్లు. ప్రా. 3, ఆ. 18: చూ, చెమరుచు. 2.

చెమ్మరించు, దే. అ. క్రి: చూ, రూ - చెమరించు.

చెయి, వై. వి. = కయ. రూ - చెయ్యి - చే - చేయి. 1. కయి; చూ, హస్తము; 2. తొండము: చూ, హస్తి, 1—(ఉ); 3. రెండు మూరలకొలఁది: రూ - చెయ్యి-చే-చేయి.

చెయిదము. వై. వి. = చేష్టా. పని. కృత్యము. రూ - చెయిది - చెద్దము - చెద్ది - చెయువు - చెయ్వు. పా. 1, ఆ. 86: చూ, వ్యాపారము. 1. (బ. చెయువులు చెయ్వులు - చెయువురు = పనులు.)

చెయిది, —పై.—

చెయువు, —పై.—కళా. 3, ఆ. 47.

చెయువులసాకిరి, వై. వి. కర్మసాక్షి, అచ్చ. యు. కాం. 278: చూ, సూర్యుఁడు.

చెద్దము, చూ, రూ - చెయిదము.

చెద్ది, —పై.—

చెయ్యి, వై. వి. = కయ: చూ, రూ - చెయి (తొండము.—అచ్చ. బాల, కాం. 194.)

చెయ్యిగల మెకము, దే. వి. ఏనుఁగు, సాంబ. తిర్య. 2: చూ, హస్తి.

చెయ్వు, వై. వి. = : చూ, రూ - చెయిదము.

చెరఁగు. వై. వి. రూ - చెఱఁగు; అంచు: చూ, మైజాఱు.

చెరఁప, దే. వి: చూ, రూ - చెంప.

చె.చెర, దే. ద్ర. క్రి. విణ. 1. రూ - చెచ్చెర. శీఘ్రముగ: చూ, వేగము. 3; 2. కోపము: చూ, రోషము; 3. కోప వికారము: చూ, అవఱవ: (చూ, రోషము.)

చెరపంజాటు, దే. వి. జాల్మఁడు: చూ, వ్యాధుఁడు. 2. (రూ-చెఱపనచేట.)

చెరము. దే. వి. రూ - చెఱము. నాసాపుటము: చూ, ముంజెఱము.

చెరలాటము, ద్వ. వి. చెరలాడుట. రాఘు. 2, ఆ. 6: చూ, విహారము. 1.

చెరలాడు. ద్వ. అ. క్రి. (చెరలు + ఆడు) 1:చూ, విహరించు; 2: చూ, వ్యాపించు; 3: చూ, సంచరించు.

చెరవ, వై. వి. = చరు. వంటకును, నీళ్లుకాఁచుటకును ఉపయుక్తమైన యిత్తడి పాత్రము. రూ - చెరవము - చెంచె - చెర్వము - చెర్వి: చూ, పాత్రము. 6: (చూ, భాండము. 3—ంగా.)

చెరవము, —పై.—

చెరి, దే. వి. 1. పడుగుసరిచేయుట, లప్పము చేయుట లోనఁగు శిల్పులవని (అనికొందఱు): చూ, లప్పము; అవ్య. 2. పరస్పరము, రూ - చెఱి: చూ, మిథము.

చెరికి, దే. విణ. ధూర్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

చెరివె. వై. వి. = :చూ, రూ - చెరవ.

చెరుగు, దే. స. క్రి. బియ్యము లోనగువానిని జేటతోచెరుగు: చూ, కోడు. 1.

చెరుచు, దే. ద్రవే: చూ, రూ - చెఱచు.

చెరువు, దే. వి. 1. చెక్కుట: చెక్కడము, చెక్కు; 2. తటాకము: చూ, సరస్సు. 1; స. క్రి. 3. చెక్కు, ఖచించు: చూ, వారు. 1; 4. నాటు: చూ, మొలవేయు.

చెర్వము, వై. వి. = : చూ, చెరవ.

చెర్వి, —పై.—

చెఱ, వై. వి. 1. = చార. కారాగృహము: చూ, బంధనాలయము; 2. = చార. నిర్బంధము: చూ, (హఠము).

చెఱఁగు, వై. వి. 1. దిక్కు: చూ, హరిత్తు; 2. కొంగు: చూ, మైజాఱు.

చెఱఁగుమాయు, ద్వ. అ. క్రి. బహిష్కయగు: చూ, సమర్థుడు.

చెఱకడము, దే. వి. గుడము: చూ, బెల్లము. 1.

చెఱకు, దే. వి. ఇక్షువు*: చూ, సుకుమారము. 1—ఉ.

చెఱకుకడలి, దే. వి. ఇక్షూదము: చూ, సముద్రము.

చెఱకుగడ, దే. వి: చూ, అంగారిక. 2.

చెఱకుతోఁట, దే. వి. రూ, ఇక్షువనము.

చెఱకువిలుకాఁడు, దే. వి: చూ, మన్మథుఁడు: (చూ, చెఱకువిల్కాఁడు.)

చెఱకువిల్లు, దే. వి. మన్మథధనుస్సులలో మొదటి విల్లు. వేం. అం. 8: చూ, మన్మథబాణములు.

చెఱగుమానినది, వా. వి. ముట్టుత: చూ, రజస్వల.

చెఱగొను, ద్వ. స. క్రి. చెఱపట్టు: చూ, వారించు.

చెఱచు, దే. ద్రవే. 1. చెడఁజేయు. రూ - చెరుచు, చెఱపు. చెఱచు. చెఱుపు; 2. పోఁగొట్టు: రూ - చెఱపు = చెరుపు (ఇట్లకార మధ్యముగా ప్రయోగము కొందఱిమతము): చూ, తొఱఁగు.)

చెఱచెఱలాడు, దే. అ. క్రి. (చెఱచెఱల + ఆడు) కోపమున మండు.

చెఱపట్టు, దే స. క్రి: చూ, చెఱగొను.

చెఱపనచేటు, దే. విణ. 1: చూ, నాశకుఁడు. భై. 4, అ. 69; 2: చూ, నాశకురాలు: చూ, స్త్రీ. 1—౫౧; భై. 4, అ. 69; 3: చూ, రూ - చెరవంజాట. ఆం, భా. తృ. వి. 6.

చెఱపు, దే. వి. 1. కీడు: చూ, హాని. 2: ద్రోహ. 2: చూ, చెఱచు. 1-2.

చెఱపోవు, దే. అ. క్రి: చూ, వాలాయించు.

చెఱబడ్డవాఁడు, దే. విణ: చూ, బందెకాఁడు.

చెఱమ, దే. వి: చూ, రూ - చెరమ.

చెఱలాట, దే. వి: చూ, విహారము. 1.

చెఱవడు, దే. అ. క్రి: చూ, చెఱపోవు.

చెఱసాల, వై. వి: చూ, బంధనాలయము.

చెఱి, దే. వి. 1: చూ, రూ - చెరి. 1; అవ్య. 2: చూ, రూ - చెరి. 2; 3. ఒక్కొక్కనికి: చెఱిక.

చెఱిసగము, వా. వి. ఎరస్పరము సమభాగము.

చెఱిక, దే. అవ్య: చూ, చెఱి. 3.

చెఱికు, దే. వి: చూ, రూ - చెఱకు.

చెఱికుపందెము, వా. వి. పన్నిదములలోని భేదము: చూ, వ్యవహారము. 4.

చెఱుచువాఁడు, దే. విణ: చూ, నాశకుఁడు.

చెఱుపరి, (చెఱువు + అరి) —వై.—

చెఱుపు, దే. వి. 1. కీడు. భంగము (అని కొందఱు): చూ, హాని. 2; ద్రోహ. 2: చూ, చెఱచు.

చెఱుము, దే వ. క్రి: చూ, ఱాచు.

చెఱువు, దే. వి. 1. తటాకము: చూ, సరస్సు. 1; 2. సత్రము: చూ, సదనము. 1.

చెలఁగు, దే. అ. క్రి. 1. ఒప్పు: చూ, నమ్మతించు ; 2. అలరు: చూ, వికసించు; 3. అంగవించు: చూ, యత్నించు; 4. ఉగ్గడించు: చూ, శబ్దించు. 1—౧౯; 5. బొబ్బరించు. భై. 7, అ. 32: చూ, వచించు: 6. అలరారు: చూ, ప్రకాశించ; 7: చూ, సంతోషించు.

చెలఁది, దే. వి: చూ, చెలగము. కళా. 3, అ. 88.

చెలఁదితెర, ద్వ. వి. సాలెపురుగు నేసినవేత: చూ, సాలెగూఁడు.

చెలఁదిబల్లి, వై. వి: చూ, చెలగము. వేం. ఆం. 95.

చెలక, దే. వి. రూ - చెలిక - చెల్క. 1. క్షేత్రము: చూ, భూమి. 1: 2. పీటినేల: చూ, భూమి.1.—౭౦; 3. పరిమడి: చూ, భూమి. 1—౪౨.

చెలగము, వై. వి. =శలకము: చూ, సాలెపురుగు.

చెలగాటము, దే. వి: చూ, విహారము. 1.

చెలగు, దే. స. క్రి. ఖండించు: చూ, నెలగు.

చెలది, దే. వి. రూ - చెలిది - చెల్ది. 1. త్వగ్గతవ్యాధి: చూ, రోగము. 1; 2. మేహరోగము: చూ, రోగము. 1.

చెలమ, దే. వి. ఎండిపోయిన యేఱు లోనగు వానియందు నీటి కొఱకు త్రవ్వెడు వల్లము: చూ, సరస్సు. 1.—౧౫—(ర).

చెలయు, దే. అ. క్రి. 1: చూ, విజృంభించు; స. క్రి. 2. రూ - చెలవు - నెలయు: చూ, వినడు. 8.

చెలరేఁగు, దే. అ. క్రి. (చెలగు + రేఁగు) —వై.—

చెలవు, దే. స. క్రి: చూ, చెలయు. 2.

చెలామణి, వా. వి. చెల్లుబడి.

చెలి, దే. వి. 1. ఆఁడుది: చూ, స్త్రీ; విణ. 2. రూ - చెలికత్తియ - చెలికత్తె - చెలిమికత్తియ - చెలిమికత్తె. సఖి: చూ, స్త్రీ. 1—౮౮; 3. రూ - చెలికాఁడు - చెలిమరి - చెలువుఁడు, హితుఁడు: చూ, స్నేహితుఁడు. 2; అం. 4. (సుహృదులు): చూ, రాజ్యాంగములు.

చెలిక, దే. వి: చూ, రూ - చెలక.

చెలికత్తియ, ద్వ. వి. రూ - చెలికత్తె. 1: చూ, రూ - చెలి. 2: అం. 2: చూ, దూతీచతుష్టయము. (స్వార్థమున కత్తియ - కత్తె.)

చెలికత్తె, —వై.—

చెలిచెలఁగు, దే. వి: చూ, చెలంగుసరది *.

చెలికాఁడు, దే. విణ: చూ, స్నేహితుఁడు. 2 (స్వార్థమున కాఁడు.)

చెలికారము, దే. వి: చూ, స్నేహము. 1.

చెలికె, దే. వి. పరిగనేరిన పొలము: చూ, భూమి. 1.—౪౪.

చెలిది, దే. వి: చూ, రూ - చెలది.

చెలిపి, దే. వి: చూ, లెంప. 2.

చెలిమరి, దే. విణ. (చెలిమి + అరి): చూ, స్నేహితుఁడు; 2. సఖి: చూ, చెలి 2.

చెలిమి, దే. వి. రూ - చెలికారము - చెల్మి. ప్రేమము, మిత్రభావము (అని కొందఱు) చూ, స్నేహము 1. ౨.

చెలిమికత్తియ, ద్వ. విణ: చూ, రూ - చెలికత్తియ. (ఇట్లు రూ - చెలిమికత్తె).

చెలిమికాఁడు, దే. విణ: చూ, చెలికాఁడు.

చెలిమిచుక్క, ద్వ. వి. అనూరాధానక్షత్రము, దోరణపుసాటి రిక్క: చూ, రిక్క. 1- ౧౭.

చెలిమిడి, దే. వి: చూ, జలతండులీయము *.

చెలిమినిఁ జేదు మేపింపవచ్చునుగాని బలిమిం బాలు ద్రాగింప లేము, లో. ఉదా.—"చెలిమిమేఁ జేదుమేపింపవచ్చుంగాని బలిమిమైఁ బాలు ద్రావింపరాదు అను లోకోక్తి వినలేదా." (నీతిచంద్రిక - విగ్రహము.)

చెలియ, దే. వి. 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. సఖి: చూ, స్త్రీ.

చెలియలికట్ట, దే. వి. సముద్రపుగట్టు, వేల: చూ, రోధస్సు.

చెలియలు, దే. వి. రూ - చెల్లియలు - చెల్లెలు - చెల్లె - చెలెలు. చిన్నసోదరి: చూ, సహోదరి.

చెలువ, దే. వి. (చెలువు + అ) - రూ చెల్వ. 1. అందముగల ఆఁడుది: చూ, స్త్రీ. 1—౨౪౦; 2. ఆఁడుది: చూ, స్త్రీ. 1.

చెలువము, దే. వి. 1. కాంతి: చూ, వెలుతురు. 1; 2. అందము: చూ, సౌందర్యము. (రూ - చెలువు - చెల్వ.)

చెలువు, దే. వి.—1-2.—వై.—; 3. రూ -చెల్వ. మంజులము. ఆంధ్ర, సం. మా. 52: చూ, హృద్యము.

చెలువుఁడు, దే. వి. 1. ధవుఁడు. ఆం, భా. ద్వి. 115: చూ, భర్త. 1; 2: చూ, విటుఁడు; 3. సుందరపురుషుఁడు: చూ, సౌందర్యవంతుఁడు; 4. ప్రియుఁడు. కళా. 1, అ. 174: చూ, స్నేహితుఁడు. 1.

చెలో, వా. వి. బండితోలుట లోవగువానియందగు ననుకరణము: చూ, హూహూ.

చెల్క-, దే. వి: చూ, రూ-చెలక.

చెల్గు, దే. స. క్రి: చూ, రూ-చెలగు.

చెల్ది, దే. వి: చూ, రూ- చెలది.

చెల్మి, దే. వి: చూ, రూ-చెలిమి.

చెల్ల, దే. ద్యో. బతార్థకము. పంతావమును దెలుపునది: చూ, పంతావము.

చెల్లఁబో, దే. అవ్య. (చెల్లన్ + పో)—పై.—

చెల్లచెదరు, దే. విణ. (చెదరు + చెదరు) రూ-చెల్లాచెదరు. మిక్కిలి చెదరినది: చూ, యథాయథా.

చెల్లాచెదరు,—పై.—

చెల్లించు, దే. స. క్రి. ఆం. భా. తృ. 124: చూ, అచ్చు. 23.

చెల్లియ, దే. వి: చూ, రూ-చెలియలి. చెల్లె.

చెల్లియలి, —పై.—

చెల్లు, దే. వి. 1. బాకీదారు యిచ్చిన సొమ్మును తనబాకీపత్రము వెనుక తట్టున వ్రాయు జమ: చూ, వసూలు; విణ. 2.చేరినది. "చెల్లురూపాయిలు మువ్వది": అ. క్రి. 3. చచ్చు: చూ, సమయు; 4. వెచ్చమై తీఱు: అయిపోవు- రూ-ఐపోవు; 5. కడచు: చూ, నను. 3; 6. కొనసాగు. జై. 8, ఆ. 46: చూ, నిద్దించు; 7. తగు, యుక్తమగు; చూ, సరివడు. 2; 8. శక్యమగు: చూ, వనపోవు: 9. దీర్ఘమగు: చూ, సాగు. 2; 10. చేరు. "నాకు రూకలు చెల్లెను.": చూ, బేరము.

చెల్లుబడి, దే. వి. 1. అధికారము, ప్రాజాపత్యము: చూ, రవము. 1; విణ. 2. సిద్ధించినది: చూ, రవము.

చెల్లె, దే. వి: చూ, రూ-చెల్లియ.

చెల్లెలికట్ట, దే. వి: చూ, రూ- చెలియలికట్ట.

చెల్లెలు, దే. వి: చూ, రూ- చెల్లియలు.

చెల్వ, దే. వి: చూ, రూ- చెలువ.

చెల్వు, దే. వి: చూ, రూ-చెలువు (కాంతి.- అం. భా. పర్వ. 80: మంజులము.- వేం. ఆం. 66.)

చెవల, వా. విణ చూ, చవట.

చెవాకు, ద్వ వి: చూ, రూ- చెవియాకు.

చెవి, వై. వి.= శ్రవః. 1. శ్రవణము: చూ, శ్రోత్రము: 2. రాట్నము లోనగుయంత్రముల యందుఁ గల తదవయవ విశేషము; 3. తాళపుచెవి: చూ, బీగము.

చెవిచేఁదు, జా. వినుట కసహ్యమైనది. "చెవికిఁ జేఁదుగా నున్నను దనకుఁ దోఁచిన హితము నిశ్శంకముగ వాక్రువ్వ వలయును." (నీతిచంద్రిక-విగ్రహము.)

చెవికెలు, దే. వి. గట్టినూలుపోచలు: చూ, సూత్రము. 1-గళ.

చెవికొణక, ద్వ. వి: చూ, కొనచెవి.

చెవిగఱచుట, జా రహస్యము చెప్పుట. "చేరువంజేరి యెవ్వరో చెవిగఱచెదరు." (నీతిచంద్రిక.)

చెవిగూబ, ద్వ. వి: చెవిబొక్క, గూబ; (సం. ప)— ఋషభము, కర్ణజాహము, కర్ణమూలము, కర్ణరంధ్రము (చెవి మొదలు అని కొందఱు.)

చెవిచొరుపాము, ద్వ. వి. కర్ణజలూక:చూ, నర్పము.1-ళ-(ళం).

చెవిటి, ద్వ. విణ. (చెవి + అవిటి) చెవిటివాఁడు: చూ, బధిరుఁడు.

చెవిటిమూగ, ద్వ. విణ. చెవుడును మూఁగతనమును గలవాఁడు: (సం. ప.) ఆనేడమూకుఁడు, ఏడమూకుఁడు: (చూ, బధిరుఁడు.)

చెవితమ్మె, ద్వ. వి. పోఁగులాంచుకొను తావు.

చెవిదోరవఁబెట్టు, ద్వ. స. క్రి. ఆలకించు: చూ, వినుఁ. 2.

చెవిబొక్క-, ద్వ. వి: చూ, చెవిగూబ.

చెవియొగ్గు, ద్వ. స. క్రి: చూ, చెవిదోరఁబెట్టు.

చెవినిల్లుగట్టుకొనుట, జా. తఱుచుగాఁజెప్పుట. "మేమెల్లఁ బలు దెఱంగులఁ జెవినిల్లుకట్టుకొని పోరిన మా మాటలు పాటిగాఁ గొనక." (నీతిచంద్రిక-విగ్రహము.)

చెవి మొదలు, ద్వ. వి: చూ, చెవిగూబ.

చెవియాకు, ద్వ. వి. (చెవి + ఆకు) 1. లక్కాకు: చూ, భూషణము. 2; 2. తాటంకము: (చూ, కమ్మ. 2.): చూ, భూషణము. 2.

చెవిలో సొంటికొమ్మూఁదుట, జా. "ఉ. మీ దొర మేదురాగ్రహ సమేతుఁడు సూర్యసుతుండు దేవతా, సూదన బాణవేగమున సొమ్మసిలెం జెవిలోన సొంటికొ, మ్మూదినవాఁడ వైతివె యమో యిటువంటివె భృత్యకృత్యముల్." (రామాభ్యుదయము.)

చెవివాలఁబెట్టు, ద్వ. స. క్రి: చూ, చెవి దోరఁబెట్టు.

చెవివేయుట, జా. చెప్పుట. "ఎప్పటికప్పుడు మన చెవులవేసి చనుచుండవలయును." (నీతిచంద్రిక- విగ్రహము.)

చెవుడు, వై. వి. = శ్వేడః. చెవులు వినని రోగము, బాధిర్యము: చూ, బధిరితము.

చెవుడుపడు, వై. అ. క్రి. చెవుడుగలదియగు: రూ-చెవుడ్పడు (పో-చెవుడువఱచు.)

చెవుడుపాటు, వై. వి. చెవుడుపడుట, చెవిటితనము: రూ-చెవుడ్పాటు.

చెవుడ్పడు, వై. అ. క్రి: చూ, రూ చెవుడుపడు.

చెవుడ్పాటు, వై. వి: చూ; రూ- చెవుడుపాటు.

చెవులవిల్లి, వై. వి: చూ, చెవులపోతు

చెవులపూవులు, వై. వి. బ. కర్ణభూష. కళా. 7, ఆ. 66: చూ, భూషణము. 2.

చెవులపోతు, ద్వ. వి. కుండలు: చూ, కళము.

చెవులుబట్టియాడించుట. జా. లోఁకువచేయుట. "భూవిభుండారంభ రహితుండైనచోఁ బగవారి తలమీఁది వానినయి నం జెవులు బట్టి యాడింతురు." (ధర్మజ రాజసూయము); "నిను గీతి సాహిత్యమో, హరివాణులు చెవులుబట్టి యాడింపంగా." విజ. 1, ఆ. 156; "నీ. చిన్నప్రాయపు లేఁజెవులు పట్టాడించు గతినున్న దీ రామ కన్నుదోయి." విట. 2, ఆ. 101.

చెవ్వ, దే. వి శిశువులకు పుట్టినతోడనే లలాగు తెవులు, చెవ్వ కాయలు: చూ, రోగము. 1.

చెవ్వకాయలు, —పై.—

చెవ్వాకు, ద్వ. వి: చూ, రూ- చెవియాకు 1-2; బ. శా. వ్యర్థోక్తులు. "అవ్వాకులు చెవ్వాకులు ప్రేలుమన్నఁడు": చూ, శబ్దము. 2-ఱ.

చెఱు. వా. వి. చెంపదెబ్బార్థవి: చూ, హూహూ.

చే

చే, వై. అప. 1. తృతీయావిభక్తియందు వచ్చు ప్రత్యయము: చే, చేత. తో, తోడ; వి. 2. = కయ. రూ- చెయ్యి-చేయి: చూ, హస్తము; 3: చూ. రూ-చెయి.

చేఁజాచియడుగుట, అం: చూ, అష్టకష్టములు.

చేత, వై. వి. = చేష్ట. 1. చేయుట; 2. పని, కృత్యము. స్వా. 3, ఆ. 33: చూ, వ్యాపారము. 1; విణ. 3. కృత్రిమము. "చేతగట్టు."

చేతకాఁడు, ద్వ. విణ. క్రియావంతుఁడు. అచ్చ. ఆ, కాం. 93: చూ. పమర్థుఁడు.

చేతకానితనము, వా. వి. అశక్తి: చూ, శక్తి. 1-౫.

చేతగట్టు, వై. వి. కృతకాద్రి: చూ, పర్వతము.

చేతఁపెయ్య, ద్వ. వి. చనిపోయిన పెయ్యయొక్కతోలును గడ్డిపైకప్పి దూడయాకారముగ చేయఁబడిన కృత్రితరూపము: చూ, ధేనువు.

చేతరాని, వై. వి. = దురని. రూ - చేతలాని: చూ, శకుల.

చేతరికము, దే. వి. రూ- చేతటికము. 1. వైరము: చూ, విరోధము. 1; 2. కీడు: చూ, హాని. 2.

చేతటికము. —వై.—

చేతలాని, వై. వి. = : చూ, చేతరాని.

చేతిదొండ, ద్వ. వి. చేదుగలదొండ*: చూ, దొండ.

చేతిదోస, దే. వి. చేదుగలదోస*: చూ, హరివాలుకము 1— ౫.

చేతినీరు, ద్వ. వి. తిక్తోదకము: చూ, సలిలము.

చేతిపాదువ, అం: చూ, మల్లశాస్త్రము.

చేతిపుచ్చ, దే. వి. తిక్తకాళింగి*. (గాఢవిరేచనకారి, గర్భిణీ స్త్రీల కియ్యరాదు.): చూ, పుచ్చ.

చేతిపొట్ల. ద్వ. వి. వటోలిక*: చూ, పొట్ల.

చేతిబీఱ, దే. వి. చేదుగలబీఱ*: చూ, బీఱ.

చేతియానుగు, దే. వి. చేతిపొఱ*: చూ, పొఱ.

చేతిపొఱ, —వై.—

చేత్రాడు, దే. వి. (చేదు + త్రాడు) నీరు చేదునట్టి త్రాడు: చూ, పూత్రము. 1.

చేద. దే. వి. (చేదు + అ) నీరుతోడుపాత్రము. బొక్కెన: చూ, పాత్రము. 6. బొక్కెన. 4—౧.

చేదబావి, ద్వ. వి. నుయ్యి: చూ, సరస్సు. 1—౧౫. (రూ - చేదుడుబావి.)

చేదు, దే. వి. 1: చూ, తిక్తము; 2. వికటగంధము. అం. భా. వ్ర. 107: చూ. వాసన. 1—౧౫; అ. క్రి. 3. ఆకర్షించు: చూ, రెమ్ము; అం. 4: చూ, రసములు.

చేదుమేపుట. జా. ఇష్టములేని పనిచేయించుట.

చేప, దే. వి. 1. ఋషము: చూ, మత్స్యము. 1; 2. ఋష్యమత్స్యము: చూ, మత్స్యము. 1.

చేపనూనె, ద్వ. వి: చూ, స్నేహము. 2—౭.

చేపరాసి. ద్వ. వి. మీనరాశి: చూ. రాశి.

చేపలబుట్ట. ద్వ. వి. కువేణి: చూ, వల. 1.

చేపు, దే. వి. 1. పాలద్రవము; అ. క్రి. 2. పాలుద్రవించు, "ఎగచేపు": చూ, స్రవించు.

చేపుడు, దే. వి. చేపుట.

చేకట్లు. ద్వ. వి. ఐ. హస్తభూషావిశేషము. (ఇక్కడ మటియొక యర్థము చేతికట్లు) వసు. 2. ఆ. 44: చూ, భూషణము. 2.

చేకత్తి, ద్వ. వి. కరవాలము, చేతికత్తి: చూ. రిష్టి. 2.—౧౭.

చేకము. దే. వి. వస్త్రముయొక్కదశ, బద్దె: చూ, వస్త్రము.

చేకానుక, ద్వ. వి. రాజులలోనగువారినిఁ జూడఁబోవునపుడు కొనిపోయెడి యుపహారము: చూ, సిస్తు. 1—౪.

చేకుఱు, దే. అ. క్రి. రూ - చేకూఱు. లభించు: చూ, సిద్ధించు.

చేకూడు, ద్వ. అ. క్రి. 1.—వై.—; ప్రే. 2. చేకూరుచు.

చేకూరు, దే. అ. క్రి: చూ, రూ - చేకుఱు.

చేకూఱు, దే. అ. క్రి.—వై.—అం, భా. తృ. 89.

చేకొఁడ, దే. వి. రూ - చేకొఁడిది. ఖీరమోరట*: చూ, మోరట.

చేకొఁడిది. —వై.—

చేకొఁదుఱు, దే. వి. శిథిల, పచ్చరంగుగల చెదపురుగు: చూ, విపీలిక.

చేకొఁదును, —వై.—

చేకొను, ద్వ. స. క్రి. 1. గ్రహించు: చూ, పుచ్చుకొను; 2. ఆదరించు: చూ, సంభాళించు; 3. గెలుచు: చూ, జయించు; ప్రే. 4. చేకొలుపు.

చేకోక్తి, అం. అర్థాలంకారములలో నొకటి: లోకోక్తియన్యార్థ గర్భితమగుట. ఉదా.—"పాముకాళ్లు పామె యెఱుంగును.": చూ, అలంకారములు. 3. (చేకోక్తి అని కొందఱు.)

చేగ. దే. వి. 1. రూ - చేవ: చూ, సారము. 5; 2. దృఢము: చూ, స్థిరము; 3. చాఁగ*: చూ, స్రవ.

చేగలమెకము, ద్వ. వి. (చె + కలమెకము) ఏనుఁగు: చూ, హస్తి.

చేగలవాఁడు, ద్వ. వి. (చే + కలవాఁడు) ఈవికలవాఁడు: చూ, వదాన్యుఁడు.

చేగోడి, దే. వి. (చే + కోడి) కోడివడ: చూ, భక్ష్యము.

చేఁదుముర, ద్వ. వి. వెయ్యి. సాంబ. మాన. 47: చూ, హవిస్సు. 2.

చేట, దే. వి. 1. చెరిగెడు సాధనము: చూ, కూర్పము; 2. కీడు: చూ, హాని. 2; అం. 3: చూ, మల్లశాస్త్రము.

చేటకుఁడు, సం. వి. ఆ. వుం. 1. దాసుఁడు: చూ, సేవకుఁడు; 2: చూ, నాయకనర్మసచివులు (నాయకసఖులు) (రూ - చేటుఁడు.)

చేటకొల్లారు, దే. వి. మూఁడు ప్రక్కలను చేరిక కట్టడముగల యిల్లు: చూ, సదనము. 1.

చేటగాలి, వా. వి. నిష్పావము: చూ, వాయువు. 1—౩౧.

చేటగోళ్లబోటి, ద్వ. వి. (చేటగోరు + బోటి) చుప్పనాక. అచ్చ. ఆర, కాం. 11: (చూ, కూర్పణఖ): చూ, రాక్షసి. 1.

చేటచెవులమెకము, ద్వ. వి. ఏనుఁగు: చూ, హస్తి.

చేటచెవులవేలుపు. ద్వ. వి: చూ, వినాయకుఁడు. 1.

చేటచేఱు, దే. వి. ఱేడువారియొక్క యొకవిధమైన కోకకట్టు.

చేటపెయ్య. వా. వి: చూ, చేతపెయ్య.
చేటరిక్క, ద్వ. వి. కుమ్మరసారెచుక్క, విశాఖానక్షత్రము: చూ, రిక్క. 1.
చేటరిక్కనెల, ద్వ. వి. వైశాఖమాసము: చూ, మాసము. 1.
చేటవీనుఁబడి, ద్వ. వి: చూ, వినాయకుఁడు. 1.
చేటసవతురిక్క, ద్వ. వి: చూ, చేటరిక్క.
చేటి, నం. వి. ఈ. స్త్రీ. = చేడె. 1. ఆఁడుది: చూ, స్త్రీ. 1; 2. పనికత్తె, తొత్తు: చూ, స్త్రీ. 1—౫౩.
చేటిక, సం. వి. ఆ. స్త్రీ. = చేడె—పై.—; అం. 3: చూ, అభిసారిక.
చేటు, వై. వి. 1 = చేష్టా. రూ - చేట్వాటు - చేడి - చేడిది, కీడు: చూ, హాని. 2; దే. వి. 2. ఆపద: చూ, విపత్తు; 3 నాశము: చూ, రుత్త.
చేటుఁడు, సం. వి. అ. పుం. 1. పనివాఁడు: చూ, సమర్థుఁడు; విణ. 2. వికృష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2: అం. 3: చూ, చేటకుఁడు (చూ, నాయకనర్మసచివులు - నాయకసఖులు.)
చేటుపాటు, దే. వి. 1. అశుభము: చూ, హాని. 2; 2. ఆపద: చూ, విపత్తు. (రూ - చేట్వాటు.)
చేట్వాటు, — పై.—
చేట్లకొఱివి, దే. విణ: చూ, వ్యాధుఁడు. 2.
చేడకుఁడు, సం. వి. అ. పుం. దానుఁడు: చూ, సేవకుఁడు.
చేడి, సం. వి. ఈ. స్త్రీ. 1. దాసి. తొత్తు: చూ, స్త్రీ. 1—౫౩; దే. వి. (1) అశుభము. కీడు: చూ, హాని. 2.
చేడిక, సం. వి. ఆ. స్త్రీ. బానిస. తొత్తు: చూ, స్త్రీ. 1—౫౩.
చేడిది, దే. వి. 1. అశుభము: చూ, హాని. 2; 2. ఆపద: చూ, విపత్తు.
చేడియ, వై. వి. = చేటికా. రూ - చేడె. ఆఁడుది: చూ, స్త్రీ. 1—౫౩.
చేడుఁడు, సం. వి. అ. పుం. దాసుఁడు: చూ, సేవకుఁడు.
చేడె. వై. వి. = : చూ, రూ - చేడియ.
చేడ్పడు, ద్వ. అ. క్రి. 1. గానిల్లు: చూ, బాధపడు; 2. చలించు: చూ, సలించు.
చేడ్వాటు, ద్వ. వి. చేడ్పడుట. బాధ, వ్యధ: చూ, శోకము. 2.
చేత్, సం. అవ్య. పఱంతరము, అయితే. అట్టాయెనా, ఇటువలెనైన.
చేత, వై. అప: చూ, రూ-చే. 1.
చేతకి, సం. వి. ఈ. స్త్రీ. కరక*: చూ, హరీతకి.
చేతన, సం. వి. ఆ. స్త్రీ. తెలివి: చూ, బుద్ధి.
చేతనకి, సం. వి. ఈ. స్త్రీ: చూ, చేతకి*.
చేతనము, సం. విణ. ప్రాణముకలది. జంతువు: చూ, ప్రాణి.
చేతనరత్నములు, అం. బ్రహ్మ- క్షత్రియ-వైశ్య- శూద్ర-స్త్రీ-గృహ-వన-అశ్వ- గోరత్నములు. (9).
చేతముకు, ద్వ. వి. చిన్నతముకు, (చేతితుడుము అనియు): చూ, పీణ. 1-౨౦.
చేతవులు, ద్వ. అ. క్రి. 1. లభించు: చూ, సిద్ధించు; 2. నష్టి వచ్చు: చూ, వమ్ముపోవు.
చేతస్సు, సం. వి. స్. న. మానసము, మది, మనసు: చూ, హృదయము.
చేతాఁకు, ద్వ. వి: చూ, సాహసము.
చేతికట్ట, వై. వి: చూ, వేత్రము. 1.
చేతిబిడ్డ, ద్వ. వి. (చేయి + బిడ్డ) పనిబిడ్డ: చూ, శిశువు.
చేతివట్టము. దే. వి. చేతిసొమ్ము దండుగ.
చేతివ్రాలు, ద్వ. వి. బ. (చేయి + వ్రాలు) రూ-చేవ్రాలు: చూ, సంతకము.
చేతుకి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-చేతకి.
చేతులవ్వళించు, ద్వ. అ. క్రి. లోపఱచు. ఆం, భా. తృ. 160: చూ, మస్తరించు.
చేతులు, అం. (హస్తములు) 1. శరీరాంగముల లోనివి. (రెండు చేతులు): చూ, అంగము. 9; 2: చూ, నఖక్షితస్థానములు; 3: చూ, కళలాండుస్థలములు.
చేతులుచేయవు, నోరుతినదు, లో. ఉ. — "క. అడుగకయుం, డినఁదగువర, మిడు, నేనిష్కారణంబ యీశ్వరుఁడెనం బుడమిం జేయవు చేతులు, కుడువదు నోరనెడు మాటకును దప్పగునే." (కుచేలోపాఖ్యానము.)
చేతెఱు, ద్వ. వి. హస్తప్రమాణము.
చేతోభవుఁడు, సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు.
చేత్రాఁపు, దే. వి. 1 నీళ్లలోఁతునట్టి త్రాడు: చూ, సూత్రము. 1-౨౪; 2. మల్లయుద్ధాయుధము. ఆం, భా. ద్వి. 207: చూ, బాణము. 1: (చూ-మల్లశాస్త్రము.)
చేదండ, ద్వ. వి. కయిదండ: చూ, భూషణము. 2.
చేదర్వెనము, వై. వి: చూ. చేకానుక. జై. 3, ఆ. 76.
చేదస్తము, వై. వి. = ఛాందసము. (చాదస్తమనియు వాడుక.)
చేదాటము, అం. 1: చూ, హిందోళజిభాషలు: (చూ, భాష. 1.): 2: చూ, టక్కుజిభాషలు: (చూ, భాష. 1.)
చేది, సం. వి. ఇ. పుం: చూ, దేశములు. (చేదిదేశము. — వైద్యము, డాహాలము.)
చేదిరాజు, సం. వి. అ. పుం. శిశుపాలకుఁడు - శిశుపాలుఁడు, చేదిరాట్టు, చైద్యుఁడు, దమఘోషసుతుఁడు: చూ, రాజు. 1.—౫౨.
చేదిరాట్టు, సం. వి. జ్. పుం: చూ, చేదిరాజు.
చేదివియ, వై. వి. = శయదీప, దివ్వటి: చూ, స్నేహాశము. 1—౩.
చేదోడు. ద్వ. విణ. (చే + తోడు) రూ - చేయిదోడు. 1. కార్యసహాయుఁడు; 2. కార్యసహాయురాలు.
చేదోడు వాదోడు, జా. పనికి సహాయము, మాటకుసహాయము. "చేదోడు వాదోడుగన్."
చేను, దే. వి. 1. బ చేలు. పంటనేల. కళా. 8, ఆ. 12: చూ, భూమి. 1.—౪౯: (1—౪౨); 2. అడవి: చూ, విపినము. (వైకృతమని కొందఱు.)
చేపట్టు, దే. వి. 1. అనుగ్రహము: చూ, సాకతము. 2; 2. చోటు. పాండు. 4, ఆ. 168: చూ, స్థానము. 1; 3. ఆశ్రయము: చూ, ప్రాపు. 2; 4. పెండ్లి: చూ, వివాహము: 5: చూ, హస్తగ్రహణము; ద్వ. స. క్రి. 6. అవలంబించు: చూ, ప్రాపుగొను. 7. గ్రహించు: చూ, పుచ్చుకొను; 8; చూ, పెండ్లియాడు. హరిశ్చ. 2, ఆ. 175.

చేపట్టుకుంచేము, ద్వ. విణ. ఎవ్వరేదికోరినను దానినే నెఱ వేర్చువాఁడు.

చేపడవ, ద్వ. వి. చిన్నపడవ: చూ, హోడము.

చేపడు, వై. అ. క్రి. 1. చిక్కు- పంచ. వేం. 4, ఆ. 517: చూ, లోఁబడు; 2. లభించు: చూ, సిద్ధించు.

చేపల్లటి, ద్వ. వి. ఒకానొకపావురాయి, వేం. ఆం. 98: చూ, సురటి.

చేపాటికఱ్ఱ, వా. వి. నడుము బోలులేనిది. చేతికి యూఁతగా మండెడి చేతికఱ్ఱ.

చేపెట్టియ, వై. వి. = శయపేటి. రూ - చేపెట్టె: చూ, మంద సము.

చేబ, దే. వి: చూ. విన్నాణములు.

చేబదులు, దే. వి. చేతిఅప్పు, అల్పకాలమునకుఁ దీసినఅప్పు: చూ, బాకి. 2.

చేబాడిస, ద్వ. వి. చిన్నబాడిస.

చేబియ్యము, వా. వి: చూ, చేరుకుబియ్యము.

చేబోడి, ద్వ. విణ: చూ, నిర్ధనుఁడు.

చేమ, దే. వి. దుంపజాతికూర, ఆలుకము, అలువు — రూ — అలూవు*: చూ, శకుటము (చేమకూర పాకమువఁబడెను.)

చేమకూర, వా. వి. 1. ఒకానొకశాకము; 2. ఈ శాకనామము ఒకానొక యింటిపేరు; "చేమకూర" వారు; "విజయ విలాస కర్త" "చేమకూర వేంకటకవి" "తోఁటకూరవారు" "పొన్న గంటివారు" "చింతకూరవారు" ఇత్యాది.

చేమంతి, వై. వి. = సేవంత: చూ, రూ - సేమంతి* (ఒకానొక పూఁజెట్టు.)

చేమంతిపువ్వు, వై. వి. 1. జడయందును, కొప్పునను ధరించు ఆఁడుదానినగ: చూ, భూషణము. 2. — రా — (౧౬); 2. చేమంతి చెట్టున పూచిన పువు.

చేమటియావు, దే. వి. రూ - చెమటియావు. చిత్రవర్ణముగల గోవు: చూ, ధేనువు.

చేమపూరాజనములు, ద్వ. వి. బ. ఒకరకమువడ్లు: చూ, ధాన్యము.

చేమరి, దే. వి. ఆతంచనము. తోడంటు: చూ, తోడు. 4.

చేమిరి, — పై — (పేరుటకైపాలలో మజ్జిగమిడుచుట.)

చేమోడుచు, ద్వ. అ. క్రి: రూ-చేమోడ్చు: చూ, మ్రొక్కు-. 2.

చేమోడ్చు, — పై. —

చేమోడుపు, ద్వ. వి. రూ - చేమోడ్చు: చూ, మ్రొక్కు-. 1.

చేమోడ్పు, — పై. —

చేయము, సం. వి. అ. న. 1. పరువడము: చూ, చయనము; 2. చయనాగ్ని: చూ. వహ్ని. 1—ళ; వా. దే. క్రి. (1) కావింపము.

చేయమ్మ, వై. వి. = శయాంబక. (చేయి + అమ్మ) చేతితో ప్రయోగించెడు బాణము, జోడము: చూ, బాణము. 1.

చేయలఁతి, ద్వ. వి. విణ. (చే + అలఁతి) దగ్గఱ: చూ, సమీపము. 1.

చేయి, వై. వి. 1. = శయ. రూ - చే - చెయి: చూ, హస్తము; 2 = శయ. తొండము: చూ, శుండము; 3. కిరణము. అచ్చ. అ, కాం. 43: చూ, మయూఖము. 1; 4. పక్షము, పైపు "ఈవ్యవహారమునందు వాఁడు నాకు ఎదుటిచేయిగానున్నాడు.": చూ, పార్శ్వము. 2; 5. పట్టు. హరిశ్చ. 2, ఆ. 48: చూ, ప్రతిగ్రహము. 1; 6. రెండుమూరల కొలఁది: చూ, చెయి. 3.

చేయిక్రిందగుట, జా. పుచ్చుకొనుట. "ఆచిఱ శ్రీపతి కొప్పుపైఁ దనువుపై వంపో త్తరీయంబుపై, పాదాబ్జంబులపైఁ గపోల తటిపైఁ బాలిండ్లపై నూత్నమర్యాదంజెందు కరంబు క్రిందగుట నా హస్తంబు మీఁదౌట మే, ల్గాదే రాజ్యము గీజ్యము వ్రతతమే కాయం బనాపాయమే." (భాగవతము.)

చేయిదోడు, ద్వ. విణ. (చేయి + తోడు): చూ, రూ-చేదోడు.

చేయిమీఁదగుట, జా. దాతలక్షణము, ఇచ్చువానిచేయి మీఁదుగానుండుట, ఇచ్చుట.

చేయు, వై. ప. క్రి. 1. = శి. కావించు, ఒనర్చు. పన్ను: చూ, పమకట్టు; 2. నిర్వహించు: చూ, సలుపు; 3. కలిగించు: చూ, సృజించు.

చేర, దే. వి. రూ-చెఱ-చారె. ఇంచుక వంచఁబడిన చేయి. విజ. 1, ఆ. 132: చూ, హస్తము. 1-ఁ౩.

చేరి, అం: చూ, ముప్పదిరెండాయుధములు: (చూ, బాణము. 1.)

చేరిక, దే. వి. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; 2. కూడిక: చూ, సంయోగము; 3. రతి: చూ, సంయోగము.

చేరు, వై. వి. 1. = పరము. కళా. 7, ఆ. 121: చూ, భూషణము. 2.-ఁ(౩౭); 2. రూ-చేఱు. త్రాడు, దారము, వర్గము - రూ - ప్రగ్గము, బొందు. పా. 2, ఆ. 39: చూ, సూత్రము. 1—౪: 3. గొలుసు. "ఉయ్యాలచేరులు": చూ, శృంఖలము. 8; వై. వి. 4. = సార. రూ-చేఱు-చారు. మిరియము లోనగు సంబారము చేర్చి కాఁచిన చింతపండురసము: చూ, యూషము (దేశ్యమని శబ్దరత్నాకరము); దే. వి. 5. దగ్గఱ: చూ, సమీపము. 1; ఆ. క్రి. 6. ఓఱగు: చూ, వ్రాలు. 8; 7. అంటనిట్లు. జై. 7, ఆ. 43: చూ, సమీపించు; 8. లభించు: చూ, సిద్ధించు; స. క్రి. 9. పొందు: చూ, ప్రాపించు.

చేరుకోల, వై. వి. కళ, రూ-చేర్కోల - చేఱుకోల: చూ, మునికోల. (బండిగుఱ్ఱములు, దుక్కిఁబెట్లు లోనగువానిఁ గొట్టెడికొరడా) (ద్వయమని కొందఱు.)

చేరుగడ, దే. వి. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; 2. రక్షణము, దిక్కు: చూ, శరణము 2; విణ. 3. సమీపమైనది: చూ, సమీపము. 1.

చేరుగొండి, దే. వి. 1. చేరివచ్చిన పెండ్లాము: చూ, భార్య. 1; విణ. 2. చేరివచ్చినది: చూ, సహితము; 3. చెడ్డది: "ఇది చేరుగొండి ఆవు.": చూ, దుష్టము.

చేరుచు, దే. ద్రే. 1. చేరఁజేయు అందించు. 3; 2. కూడఁబెట్టు: చూ, బంధించు. (రూ-చేర్చు.)

చేరుచుక్క-, వై. వి. 1. పాపటబొట్టు: చూ, లలాటిక; 2. జడబిళ్ళ: చూ, భూషణము, 2. (రూ-చేఱుచుక్క-.)

చేరుడుబియ్యము, దే. వి. మెఱుఁగుపోటులేని బియ్యము, చేరుడులు - రూ - చేరుళ్లు, దంగుడులు - రూ-దంగుళ్లు: చూ, బియ్యము.
చేరుగలు, —పై.—
చేరువు, దే. వి. రూ చేర్పు. దగ్గఱ: చూ, సమీపము 1.
చేగఁబడి, —పై.—
చేరుఱ్ఱు, దే. వి. ఐ: చూ, చేరుడుబియ్యము.
చేరువ, దే. వి. 1. రూ-చేర్వ. గుంపు: చూ, సమూహము; 2. దండు. చూ, సేన. 1; 3. రూ-చేపువు - చేరుబడు - చేరుగడ: చూ, సమీపము. 1; విణ. 4. సమీపమైనది: చూ, సమీపము. 1.
చేరువకాఁడు, దే. వి. 1. ఒక సమూహమున కధిపతి; 2. సేనాధిపతి: చూ, సైనికుఁడు: 3. కావలివాఁడు: చూ, తలారి.
చేరువరాజు, (సన్నిహితపురాజు). అం: చూ. ఈతిబాధలు.
చేరెడు, వా. విఁ చూ, రూ-చేర.
చేరోఁకల, వై. వి: చూ, రూ-చేరుకోల.
చేర్పు, దే. క్రి: చూ, రూ-చేరుచు.
చేర్చుకొ, వై. వి: చూ, రూ-చేరుచుకొ. స్వా. 1, ఆ. 5.
చేర్పు, దే. వి: చూ, రూ-చేరుపు.
చేర్లకోల, ద్వ. వి: చూ, రూ-చేరుకోల.
చేవ్వ, దే. వి: చూ, రూ-చేరువ. 1.
చేఱ, వై. వి: చూ, రూ-చేర.
చేఱు: చూ, రూ-చేరు. 1-2-3-4-5.
చేఱుకోల, వై. వి: చూ, రూ-చేరుకోల.
చేఱుచుక్క, వై. వి: చూ, రూ-చేరుచుక్క. (జడబిళ్ళపు అం. భా. ద్వి. 147.)
చేఱుబొందు, ద్వ. వి. కొట్టెడు తోలుపట్టెడ.
చేఱులకోల, వై. వి: చూ, రూ-చేరుకోల.
చేల, సం. ఏణ. 1. తక్కువైనది: చూ, హీనము. 1; వై. వి. (1 .= చేలమ్. బట్ట: చూ. వస్త్రము. 1-ఁ.
చేలని, వం. వి. ఈ. స్త్రీ. జూదమువందలి సారె : చూ, వ్యవహారము. 4.
చేలము, సం. వి. అ. న. 1. = చీర - చేల - నెల్లా - నేఁ. రూ-చేలి: చూ, వస్త్రము. 1-ఁ; 2. తోఁకలోనుండు నెమలి కన్ను: విణ. 3. అధమము: చూ, హీనము. 1.
చేలి, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రూ-చేలము. 1; 2: చూ, సర్పాషి*.
చేలిక, సం. వి. అ. స్త్రీ: చూ, చేలి. 1.
చేలుఁడు, వం. విణ. అధముఁడు : చూ, హీనుఁడు.
చేలుకుఁడు, సం. విణ. 1. భృత్యుఁడు: చూ, సేవకుఁడు : 2. బుద్ధభిక్షుకశిష్యుఁడు: చూ, బుద్ధుఁడు. 1.
చేల్లి, అం: చూ. భిన్నషడ్జకభాషలు: (చూ, భాష. 1.)
చేవ, దే. వి. 1. రూ - చేగ: చూ, సారము. 5; 2. బలిమి. పంచ. వేం. 4, ఆ. 469: చూ, శక్తి; 3. ధైర్యము: చూ, ప్రౌఢత్వము. 1; విణ 4. దృఢము. అం, పం. మా. 55: చూ, స్థిరము; అం. 5: చూ, విన్నాణములు.
చేవట్టికాలుద్రొక్కు, దే. వి. పెండ్లి: చూ, వివాహము.
చేవలఁతి, ద్వ. విణ. అధీనము: చూ, వశము. 1.
చేవాఁడి, ద్వ. వి. చౌర్యము: చూ, ప్రుచ్చిలి.
చేవాఁడికాఁడు, ద్వ. వి. దొంగ: చూ, ప్రుచ్చు. 1.
చేవాటు, వై. వి. విణ. దగ్గఱ: చూ, సమీపము. 1.
చేవిచ్చు, ద్వ. అ. క్రి: చూ, ప్రొక్కు. 2.
చేవిప్పు, ద్వ. వి. 1. నతి: చూ, ప్రొక్కు. 1; 2. నతివిశేషము: చూ, ప్రొక్కు. 1.
చేవెలఁగు, ద్వ. వి: చూ, చేదివియ.
చేవ్రాలు, ద్వ. వి. బ: చూ, రూ-చేతివ్రాలు.
చేష్ట, సం. వి. ఆ. స్త్రీ. 1.= చేత, వ్యాపారము: చూ, పని. 2; 2. స్త్రీపురుషుల వేఁడకపనులు; 3. అవయవములఁ గదలించుట, భావమును దెలిపెడి ముఖవిలాసాది: చూ, వ్యంజకము. 1.
చేష్టకము, సం. వి. అ. పుం. ఒక రతిబంధము: చూ, రతిబంధములు.
చేష్టలాడుగు, మి. అ. క్రి. చేష్టలాడిగి యేమియుతోఁచక అచ్చెనిలుచు : చూ, వెఱఁగుపడు.
చేష్టించు, సం. అ. క్రి చేష్టలుచేయు.
చేష్టితము, సం. వి. అ. న. 1. గతి: అమల్: చూ, వర్తనము. 1: 2. చేష్ట: చూ, వ్యంజకము. 1.
చేసన్న, వై. వి. చేతితోఁజేయుసంజ్ఞ : చూ, సన్న; 2. అభినయము : చూ, వ్యంజకము. 1.
చేఁన్నాయి, ద్వ. వి: ఱోఁదువాద్యము : చూ, పిఱె.
చేసికొను, కా. అ. క్రి. అవధరించు.
చేసేతన్, వై. అవ్య. 1. (చేతన్ + చేతన్) ఒక రొకరి చేతి మీఁదఁగా; 2. అప్పుడే.

చై

చైతన్యము, సం. వి. అ. న. 1. తెలివి : చూ, బుద్ధి; 2. ఉసుఱు : చూ. ప్రాణము. 6; పుం. 3. భగవదవతార విశేషము: తద్వి - ఁ విణ. అంతస్సంజ్ఞము.
చైత్యద్రువు, సం. వి. ఉ. పుం: చూ, రావి*.
చైత్యము, సం. వి. అ. న. 1. కట్టడము ; 2. యజ్ఞశాల : చూ, సదనము. 1; 3. ముని యిల్లు : చూ, సదనము. 1; 4. గుడి: చూ, సదనము 1: 5. బౌద్ధాలయము, వినాముఖము, ఆయతనము : చూ, సదనము. 1; 6. మనస్సు : చూ, హృదయము. 2; 7. ఓలగము : చూ, సభ. 2; 8. సౌధ : చూ, శ్మశానము; పుం. 9. ఉద్యానవనమందలి ప్రాసాదము, రచ్చప్రాసాదము* : చూ, రచ్చ; 10: చూ, చైత్యద్రువు*.
చైత్యముఖము, సం. వి. అ. పుం. కమండలువు : చూ, పాత్రము. 6.
చైత్యవందనము, అం: చూ, బౌద్ధధర్మములు.
చైత్యవృక్షము, సం. వి. ఆ. పుం: చూ. చైత్యద్రువు*.
చైత్యాలయము, సం. వి. అ. పుం. పాతాళలోకము : చూ, లోకము. 1.

చైత్యుఁడు, సం. వి. అ. పుం. బుద్ధుఁడు: చూ, బుద్ధుఁడు. 1; 2. బౌద్ధబ్రాహ్మణుఁడు: చూ, బుద్ధుఁడు. 1.

చైత్రకము, సం. వి. అ. పుం. చైత్రమాసము: చూ, మాసము. 1.

చైత్రగంధ, సం. వి. అ. స్త్రీ. 1. చింకిగుడ్డ: చూ, వస్త్రము; 1.—౬౨; 2. చైత్రకుచియొక్క బొంత: చూ, వస్త్రము. 1.—౭౯.

చైత్రపాదము, సం. వి. అ. పుం: చూ, చైత్యద్రుపు*.

చైత్రము, సం. వి.అ. న.1. గుడి: చూ, సదనము. 1; 2. చావు, మృత్యువు: చూ, మరణము; 3. గోరీ: చూ, సమాధి. 1; పుం. 4. చైత్రకము, మేషమాసము, మధువు. (చిత్తానక్షత్రముతో గూడియున్న పున్నమ దీనియందుఁగలదు కనుక చైత్రము.దీనియందు మన్మథుఁడుండును. మకరందము కూడ నుండును.): చూ, మాసము. 1; అం. 5: చూ, మాసములు; 6. చైత్రపర్వతము: చూ, పర్వతము:(చూ, వర్షపర్వతములు.)

చైత్రరథము, సం. వి. అ. న. కుబేరునితోఁట. (చిత్రరథుఁడను గంధర్వునిచే నిర్మింపఁబడినది): చూ, వనము. 2.

చైత్రరథుఁడు, సం. వి. అ. పుం. శశిబిందుఁడనురాజు: చూ, రాజు. 1—౫౩.

చైత్రసఖుఁడు, సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు.

చైత్రసారథి, సం. వి. ఇ. పుం.—పై.—

చైత్రావళి, సం. వి. ఈ. స్త్రీ. చైత్రబద్ధపూర్ణిమ: చూ, పున్నమ.

చైత్రి, సం. వి. ఈ. స్త్రీ. 1. పూర్ణచంద్రుఁడుగల రాత్రి; 2. చైత్ర శుద్ధపూర్ణిమ: చూ, చైత్రావళి; న్. పుం. 3: చూ, చైత్రకము.

చైత్రికము, సం. వి. ఇ. పుం: చూ, చైత్రకము.

చైత్రుఁడు, సం. వి. అ. పుం, బుద్ధిశుక్లుఁడు: చూ, బుద్ధుడు. 1.

చైదము, వై. వి. = చేష్టా. రూ - చైది. వ్యాపారము: చూ, పని. 2.

చైది, —పై.—

చైద్య, సం. వి. అ. స్త్రీ. జ్యోతిష్కాన*: చూ, వెక్కుడు.

చైద్యము, సం. వి. అ. పుం: చూ, చేది.

చైద్యుఁడు, సం. వి. అ. పుం: చూ, చేదిరాజు.

చైను, వా. వి: చూ, గొలుసు. 7. (100 లింకులు) (22 గజములు.)

చో

చోక్షతరము, సం. విణ. = చొక్కతరము. మిగుల వ్యచ్ఛమైనది: చూ, హృద్యము -

చోక్షము, సం. విణ. 1. తీక్ష్ణము: చూ, తీవ్రము; 2. = చొక్కము, పరిశుద్ధము, నిర్మలమైనది: చూ, హృద్యము; 4: చూ, సమర్థము; 5. = సొచ్చెము. మిగిలినది: చూ, శేషము. 1.

చోచ, సం. వి. ఆ. స్త్రీ. వరకోణి, నారికెలపుబొండము: చూ, ముక్కంటిపండు.

చోచకము, సం. వి. అ. న. నార, పట్ట: చూ, బెరడు.

చోచము, సం. వి. అ. న. 1. బెంకాయ: చూ, ముక్కంటిపండు; 2. తాటిపండు: చూ, శ్రీతాళము; 3. అరటిపండు: చూ, రంభ. 2; 4. పట్ట: చూ, బెరడు; 5. లవంగపుపట్ట: చూ, వరాంగకము; విణ. 6. = సొచ్చెము. మిగిలినది) (భుజించి విడిచిన యన్నము లోనగునది): చూ, చోక్షము. 5.

చోటి, సం. వి. ఈ. స్త్రీ. కాటి, దుప్పటి: చూ, వస్త్రము.

చోడము, సం. వి. అ. పుం. 1. చొక్కా: చూ, వస్త్రము; 2. ఉత్తరీయము: చూ, వస్త్రము. 1—౧౧; 3. చోడదేశము: చూ, దేశములు.

చోడకుఁడు, సం. విణ. 1. తోలువాఁడు: చూ, ప్రేరేపకుఁడు.

చోడనము, సం. వి. అ. న. 1: చూ, త్రోలుట; 2. నావ: చూ, ఎగ్గు; 3. ఉసికొలుపుట. ప్రేరేపించుట.

చోడవహారి, సం. వి. ఈ. స్త్రీ: చూ, బలురక్కెస*.

చోడవాగుడము, సం. వి. అ. పుం. కందుకము: చూ, బంతి 3.

చోడవి, సం. వి. ఈ. స్త్రీ. విన్నరేగటి దూంగొంటి*: చూ, ప్వల్పదురాలభ.

చోదము, సం. వి. అ. న. లవంగపుపట్ట*: చూ, వరాంగకము.

చోదసంజ్ఞికము, సం. వి. అ. పుం. మునగ: చూ, శిగ్రువు.

చోద్యము, సం. వి. అ. న. 1. = సొజ్జము. ఆశ్చర్యము: చూ, వింత. 1; 2. అడుగుట: చూ, ప్రశ్నము; 3. తిట్టు: చూ, శాపము. 1; 4. అద్భుతరసము కలది: చూ, రసములు; విణ. 5. త్రోలఁదగినది; 6 = పోదె ముందు శుభము తెలుపునది; పోద్దెము ఆశ్చర్యకరము: చూ, పోద్దెము.

చోర, సం. వి. అ. స్త్రీ. కట్ల*: చూ. శంకిని (వర్యంకపాళిక): (చూ, పద్మపు తీఁగ*) (చూడయను గంధద్రవ్యమువి కొందఱు)

చోరకము, సం. వి. అ. పుం. కచోరము* : చూ. షడ్గ్రంథ.

చోరతుండువు, సం. వి. ఉ. పుం. అగవి*: చూ, శుకనాసము. 1.

చోరపుష్పి, సం. వి. ఈ. స్త్రీ : చూ, చోర*.

చోరపుష్పిక, సం. వి. అ. స్త్రీ.—పై.—

చోరము, సం. వి. అ. పుం. 1. చూడయను గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1—౧౩; 2. = చూఅ.దోఁపుడు, కొల్ల: చూ, లూటీ. 4.

చోరపంజ్ఞికము, సం. వి. అ. పుం. మునగ* చూ, శిగ్రువు. 1.

చోరి, సం. వి. ఈ. స్త్రీ. కట్ల* : చూ, చోర.

చోరితము, సం. విణ. దొంగిలింపఁబడినది : చూ, క్రముచ్చిలి.

చోరీ, వా. వి. దొంగతనము : చూ, క్రముచ్చిలి.

చోరుఁడు, సం. వి. అ. పుం. 1. దొంగ, పగటిదొంగ (అనికొందఱు) : చూ, హారకుఁడు. 1. 2. మరుఁడు : చూ, మన్మథుఁడు.

చోరౌషధము, సం. వి. అ. న : చూ, లొద్దుగు*.

చోలంతుకము, సం. వి. అ. పుం. తలపాగ : చూ. సీసకము. (1)-౧౧; (1)-౩.

చోలకము, సం. వి. అ. పుం. 1. చెట్టు వట్ట : చూ, బెరడు; 2. దూదిబొంతచొక్కా (కవచము అనియు) : చూ, వార వారణము: (చూ, వస్త్రము, 1—౯—(౨).

చోలము, నం. వి. అ. పుం. రూ-చోళము. 1. కుప్పసము. చొక్కా, నిడు చట్ట : చూ, వస్త్రము; 2. అవికః చూ,వస్త్రము; 3. చోళదేశముః చూ, దేశములుః (చూ, చోడము. 3.)

చోలోండుకము, నం. వి. అ. పుంః చూ,రూ-చోలండుకము.

చోషము, నం. వి. అ. పుం. పిల్చాట. ఊపిరి లోనికిఁదీయుట: చూ, వాయువు.

చోష్యము, నం. విణ. 1. పీల్చఁదగినది; అం. 2 : చూ, భక్ష్యములు.

చోస్కా-ము, నం. వి. అ. పుం. సింధుదేశపు గుఱ్ఱము : చూ, హయము. 1—౨౧.

చోళకి, నం. వి. అ. పుం. 1. వెదురుమొలక : చూ, మొక్క-, 1; 2. నారింజ* : చూ, కర్క-రాంకము.1 —౧౧; 3. మోఁచేతికఱుపు.

చోళము, నం. వి. అ. పుం : చూ, రూ-చోలము.

చోళివాండ్లు, తన్నాయిరము తిల్లమువ్వాయిరము అను బ్రాహ్మణులు అం వీరిలో ఋక్ప్రయజుర్వేదులు కృష్ణయజుర్వేదులు కలరుఃచూ,బ్రాహ్మణులు. (వీరు ద్రావిడులలో నొకతెగవారు.)

చౌ

చౌండాదికము, నం. వి. అ. పుం. పర్వతశిలల మధ్యభాగము : చూ, లోయ.

చౌక్షము, నం. విణ. మనోజ్ఞము : చూ, హృద్యము.

చౌరము, నం. వి. అ. పుం. 1 : చూ, చోర*; 2 : చూ, చోరము. 1 *.

చౌరి, నం. వి. ఈ. స్త్రీ. దొంగతనము : చూ, హరణము. 1.

చౌరిక, నం. వి. ఆ. స్త్రీ.—పై.—

చౌరుఁడు, నం. వి. అ. పుం. దొంగ: చూ, హారకుఁడు.

చౌర్యము, నం. వి. అ. న.= చూర: చూ, చౌరి.

చౌలము, అం. వడుగునకు ముందుఁ జేయుక్షౌరము. జుట్టుపెట్టి తలవెండ్రుకలు తీయుట యను షోడశకర్మములలోని యొకానొక యాయుష్కర్మము : చూ, కర్మములు.

చ్య

చ్యవనుఁడు, నం. వి. అ. పుం. 1. రసాతలమువకు క్రిందిలోకమునసుండు మునిఃచూ,మునిలు 1; 2: చూ, శాస్త్రప్రవర్తకుఁడు.

చ్యు

చ్యుతమగు, నం. అ. క్రి. పీడు. పదలు : చూ, పీడుకొను.

చ్యుతము, నం. విణ. 1. జాఱినది : చూ, ప్రస్తము; అం. 2 : చూ, అర్థదోషములు.

చ్యుతసంస్కా-రదోషము, అం. గ్రామ్యపదదోషములం దొకటి ఇది పెక్కు-రీతులనగు. అందు సంధిదోషములు పదునాల్గు : చూ, సంధిదోషములుఃచూ, గ్రామ్యము. 8.)

చ్యుతసంస్కా-రము, అం. (వ్యాకరణదూష్యము) (వ్యాకరణదుష్టమైనపదము. ఉదా--శ్రీ కమలకాంత పదపేవావర్మదుఁడు. ఇచటఁ గమలాశబ్దము స్త్రీలింగము గావునఁ గమలాకాంత యవి యుండవలెను.) : చూ, పదదోషములు.

చ్యుతి, నం. వి. ఇ. స్త్రీ. 1. గళనము : చూ, జాఱుడు; 2.విడుపుఃచూ, వితరణము.

చ్యుపము, నం. వి. అ. పుం. ముఖము : చూ, వదనము. 2.

ఛ

ఛ, ఒక యక్షరము. నం. వి. అ. పుం. 1. ఆచ్ఛాదనము : చూ, వ్యవధానము. 3; 2. వత్సరము : చూ, సంవత్సరము; 3. (ఊరు మొదలగువాని చుట్టునుండు) కంచె : చూ, వివీతము; 4. తెక్క-లచప్పుడు : చూ, స్వరము. 2.—ళఁ-(ఱ); 5. బరిణె : చూ, పాత్రము. 6; విణ. 6. నిర్మలము: చూ, పవీచీనము. 2; 7. నాళములేనిది: చూ, శుచి. 10; అం. 8 : చూ, తాలవ్యములు; 9. చవర్గములో నొక యక్ష-రము : చూ, కవర్గము.

ఛందము, నం. వి. అ. పుం. 1. అభిప్రాయము : చూ, స్మృతి. 1; 2. లోఁకువ : చూ, వళము. 1; 3 : చూ,ఛందస్సు. 1: (చూ, వృత్తము. 1.)

ఛందశ్చిత్తు, నం. వి. త్. పుం. ఛందశ్ఛయనమునుచేయువాఁడు.

ఛందస్సు, నం. వి. న్. న. 1. పద్యలక్షణము చెప్పెడు శాస్త్రము. ఛందము : చూ, ఛందస్సులుఃచూ, వృత్తము. 1);

శ్లో. "ఆదిమధ్యావసానేతి యరతా యాంతి లాఘవం
భజసా గౌరవం యాంతి మనౌతు గురులాఘవౌ."

శ్లో. "సానుస్వారో విసర్గాంతో దీర్ఘో యుక్తఃరశ్చ యఃగురుమేతం విజానీయా దన్యో లఘు హ్రస్వాదిఃఁ."

2. తొలిచదువు, నిగమము : చూ, వేదము; 3. యథేచ్ఛమైన నడవడిక: చూ, వర్తనము.1;4. కోరిక : చూ, వాఁఛ; అం. 5 : చూ, శాస్త్రములు; 6 : చూ, విద్యలు; 7 : చూ, వేదాంగములు.

ఛందస్సులు, అం. ఛందస్సు-- అన్నివేదములయం దుండెడు నన్ని మంత్రములకు పాఏవిభజనమును ఆపాదములకు గురు లఘ్వక్షరసంఖ్యలను బోధించెడి శాస్త్రము. ఇది సర్వవిద్యేశ్వరుఁడైన శివునివలన నందీశ్వరుఁడు ఆయనవలన పనక్కు-మార అగస్త్య, బృహస్పతి, ఇంద్ర, వాసుకి, పింగళ లవెడివారును సంప్రదాయక్రమమున వేర్చుకొనిరి. ఇందుపుట్టిన గ్రంథములు.—ఛందోవిచితి (వాసుకి, పింగళుఁడు). మృతసంజీవనీవృత్తి (భట్టి, హలాయుధుఁడు), వృత్తరత్నాకరము (కేదారకవి), లలితము, సేతువు (కనకసభాపతి మొదలగువారు), ధీబోధిని (శ్రీనాథుఁడు), మఱియు ఛందశ్శేఖరము, ఛందోకౌస్తుభము, పాణీభూషణము మొదలగు విశేషగ్రంథములు పుట్టియున్నవి. పిదప కవిజనాశ్రయమను నాంధ్ర ఛందోలక్షణశాస్త్రము (వేములవాడ భీమకవి). మలక్షణసారము, కావ్యాలంకార చూడామణి, కవిలోకసంజీవని, కవిగజాంకుశము మొదలగు ననేకగ్రంథములు పుట్టియున్నవి. ఈ లక్షణగ్రంథములసారాంశమని యెన్నఁదగిన అప్పకవీయమందును పూర్వగ్రంథములందును సమవృత్త సంఖ్యాదులను దెలియఁజేయు ప్రస్తారప్రత్యయము మొదలగు

షట్ప్రత్యయముల వలన నిరువదాఱు ఛందము లయ్యెను. అందుల వివరణము. — 1. ఉక్త. 2, 2. అత్యుక్త. 4, 3. మధ్య. 8, 4. ప్రతిష్ఠ. 16, 5. సుప్రతిష్ఠ. 32, 6. గాయత్రి. 64, 7. ఉష్ణిక్కు. 128, 8. అనుష్టుప్పు. 256, 9. బృహతి. 512, 10. పఙ్క్తి. 1024, 11. త్రిష్టుప్పు. 2048, 12. జగతి. 4096, 13. అతిజగతి. 8192, 14. శక్వరి. 16384, 15. అతిశక్వరి. 32768, 16. అష్టి. 65536. 17. అత్యష్టి. 131072, 18. ధృతి. 262144, 19. అతిధృతి. 524288, 20. కృతి. 1048576, 21. ప్రకృతి. 2097152, 22. ఆకృతి. 4194304, 23. వికృతి. 8388608, 24. సంకృతి. 16777216, 25. అభికృతి. 33554432, 26. ఉత్కృతి. 67108864. (కేదారకవి చెప్పిన షట్ప్రత్యయాధ్యాయములో నున్నప్రస్తారములవల్లపుట్టిన నీఇరువదియాఱుఛందస్సులకును సర్వసమావృత్త సంఖ్యలమొత్తము (13,42,17726) పుట్టెను. ఇందుక్త మొదలు బృహతిదనుక తొమ్మిది ఛందంబులకు యతిలేదు. ప్రాసమాత్రమే కలదు. (ఇందు త్రిభంగి, ఆర్యా, లయవిభాతి, ఉత్సాహ, వైతాళి మొదలగు వృత్తములుఁ జేరి యుండలేదు.) [పద్యలక్ష్యోపయోగసంజ్ఞలు.— ఇందుగల ఛందస్సంఖ్యలు వృత్తసంఖ్యలు మున్నగు వివరములు వృత్తము అను శబ్దముకడఁ జూచుకొనవలెను.) : చూ, వృత్తము. 1: (చూ, జాతులు 5): (చూ, పద్యములు.)

ఛందోభేదవివేకము, అం : చూ, సుగుణములు.

ఛందోవతి, అం: చూ, శ్రుతులు.

ఛందోవత్కవయఃకుర్వంతి, కవులు ఛందస్సు ననుసరించి కవిత్వము చెప్పెదరు. అట్లే ఏ మార్గము ననుసరించి వర్తింతుమో దాని కనుగుణముగానే మనము మన పనులను చేయుదుము.

ఛగణము, సం. వి. అ. న. కరీషము : చూ, పిడక.

ఛగఱ, సం. వి. ఆ. స్త్రీ. బొద్ది*: చూ, వృద్ధదారకము.

ఛగలము, సం. వి. అ. న. 1. పీలికోక: చూ, వస్త్రము; పుం.2. మేఁకపోతు: చూ, మేషము. 1; 3. పిడకనిప్ప : చూ, వహ్ని. 1—౨౫; 4. బొగ్గు: చూ, వహ్ని. 1—30; అం. 5: చూ, అగ్నులు: (చూ, వహ్ని. 1.)

ఛగలాండి, సం. వి. ఈ. స్త్రీ. 1. బొద్దికూర* (గొఱ్ఱెవృషణములవంటి అవయవములు కలది): చూ, ఛగల: 2. గాడిద గడపర*: చూ, శ్వసనము. 2.

ఛట, సం. వి. ఆ. స్త్రీ. 1. గుంపు: చూ, సమూహము; 2. వరుస : చూ, పంక్తి. 1.

ఛటాంబ, సం. వి. ఆ. స్త్రీ. మెఱుపు: చూ, విద్యుత్తు.

ఛటాఫలము, సం. వి. అ. వుం: చూ, పోఁక*.

ఛటాభ, సం. వి. ఆ. స్త్రీ: చూ, ఛటాంబ.

ఛడావు, వా. వి. హెచ్చు. చడావు, చెడావు.

ఛడి, వా. వి. బెత్తము : చూ, వేత్రము. 1.

ఛత్ర, సం. వి. ఆ. స్త్రీ. 1. గుడ్డికామంచి*: చూ, తృణము. 1; 2. పాలఘ్నము, అడవిసదాప (భూమినిఁ గప్పి యుండునది)*: చూ, సదాప; 3. కొత్తిమిరి*: చూ, వితున్నకము. 1; 4: చూ, పుట్టగొడుగు*: 5. నల్లజీలకఱ్ఱ*: చూ, సుషవి. 2.—ఁ; 6. శలీంధ్రము*: చూ, నేలతాడు.

ఛత్రవర్ణము, సం. వి. అ. పుం. ఏడాకులరఁటి*: చూ, రంభ. 2.

ఛత్రబంధము, అం: చూ, హేతువు. 2.

ఛత్రభంగము, సం. వి. అ. పుం. 1. రాజ్యనాశము; 2. స్వాతంత్ర్యము : చూ, స్వామ్యము ; 3. ముండమోపితనము : చూ, వైధవ్యము.

ఛత్రము, సం. వి. అ. న. 1. గొడుగు : చూ; వారిత్ర ; అం. 2. పురుషలక్షణాంగములలో నొకటగు పాదతలరేఖలలో నీ ఛత్రమొకటి : (చూ, లక్షణాంగములు) : చూ, పాదతలరేఖలు.

ఛత్రాకము, సం. వి. అ. న: చూ, వుట్టగొడుగు *.

ఛత్రాకి, సం. వి. ఈ. స్త్రీ : చూ, సర్పాక్షి* (గొడుగువంటి ఆకులను బొందియుండునది.)

ఛత్రాతిఛత్రము, సం. వి. అ. పుం. గడ్డిదుబ్బు: చూ, తృణము. 1.

ఛత్రారుణి, సం. వి. ఈ. స్త్రీ: చూ, పుచ్ఛ*.

ఛత్రి, సం. వి. ఈ. స్త్రీ. చిన్నగొడుగు : చూ, వారిత్ర.

ఛత్రన్యాయము, న్యా. ఎక్కువమంది గొడుగులు వట్టుకొని పోవుచుండ నందొకఁడూరకపోయినను గొడుగులు వట్టుకొని పోవువారనియే నిరూపింపఁబడుదురను రీతి. (సమష్టిమీఁదఁ జెప్పిన విషయ మేకదేశమున నన్వయింపక పోవచ్చును.)

ఛదనము, సం. వి. అ. న. 1. ఆకు : చూ, వర్ణము. 1; 2. ఈఁక : చూ, తెక్క. 1; 3. స్థాణేయమను గంధద్రవ్యము, గండివనము*: చూ, రాజార్హము; 4. చీఁకటి మ్రానుఁ*: చూ, తమాలము. 3; 5. కప్పు: చూ. వ్యవధానము. 3.

ఛదము, సం. వి. అ. పుం: చూ, ఛదనము.

ఛదస్సు, సం. వి. స్. న. ఇంటికప్పు, వటలము: చూ, సదనము. 1.

ఛది, సం. వి. ఇ. పుం. —పై.—

ఛదిని, సం. వి. ఈ. స్త్రీ. చేఁతిదోస*: చూ, హరిచాలకము. 1—౫.

ఛర్దువు, సం. వి. ఉ. వుం. 1. ఛర్దురోగము : చూ, రోగము. 1; 2. పిల్లిమొగము : చూ, మార్జాలము.

ఛద్మతాపసుఁడు, సం. వి. అ. పుం. కపటతవస్వి: చూ, ముని. 1.

ఛద్మము, సం. వి. న్. న. 1. నెపము: చూ, వ్యాజము. 1; 2. మోసము: చూ, వంచన ; 3. ఇల్లు: చూ, సదనము; 1; 4. వడ్లు: చూ, ధాన్యము.

ఛన్నము, సం. విఱ. 1. ఏకాంతము: చూ, రహస్యము : 2. రూ - ఛాదితము. కప్పఁబడినది: చూ, స్థగితము.

ఛన్నవీరుఁడు, సం. వి. అ. వుం: చూ, శివుఁడు. 1.

ఛర్దనము, సం. వి. అ. న. 1. రూ - ఛర్ది. వమనము : చూ, వాంతి; వుం. 2: చూ, వేము*: చూ. శ్వసనము. 2.

ఛర్దము, సం. వి. అ. న: చూ, వాంతి.

ఛర్ది. సం. వి. ఇ. స్త్రీ. 1. = చలది: చూ, వాంతి; 2. వీర్యము, శుక్లము: చూ, రేతస్సు. 1.

ఛలము, సం. వి. అ. న. 1. నెపము: చూ, వ్యాజము. 1; 2. వెనుదీయుట, యుద్ధమందు మర్యాద తప్పుట, స్థలితము: చూ, స్థలనము.2; 3. ఒక యభిప్రాయముతోఁ జెప్పినపదము నకు మఱియొక యభిప్రాయము చేసుకొని యుత్తరము చెప్పుట (ఇది యొక వాదదోషము.), 4. చిల్లమద్దికఁ: చూ, సల్లకి.

ఛలి, సం. వి. ఇ. స్త్రీ. 1. కాంతి: చూ, వెలుతురు. 1; 2. కిరణము: చూ, హాయనము. 2.

ఛా

ఛాందసుఁడు, సం. వి. అ. పుం. వేదముచదివినవాడు: చూ, శ్రోత్రియుఁడు.

ఛాందోగ్యము, అం: చూ, ఉపనిషత్తులు.

ఛాఁడము, సం. వి. అ. పుం. పిడకనిప్పు: చూ, వహ్ని. 1.—౨౫.

ఛాగతుండము, సం. వి. అ. న. విషవిద్యా తంత్రభేదము, పాములవాండ్ర తంత్రము, ఉపాయము: చూ, మాయము. 1.

ఛాగదానము, అం: చూ, మహాదానములు.

ఛాగపశున్యాయము, న్యా. సామాన్యముగా పశుశబ్దము వృషభాదులకర్థముకలదియైనను వేదమందొకానొకచోట మేకను చెప్పుటచేత యజ్ఞములందు సామాన్యముగా పశువనఁగా మేకయే యగుచున్నదనురీతి.

ఛాగము, సం. వి. అ. పుం. మేకపోతు: చూ, మేషము 1.

ఛాగరథము, సం. ని. అ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

ఛాగలకము, సం. వి. అ. పుం. 1. ఛాగలకమనుచేప: చూ, మత్స్యము. 1; 2. మేకపోతు: చూ, మేషము. 1.

ఛాగలాత్రిక, సం. వి. అ. స్త్రీ. బొద్దికూర*: చూ, వృద్ధదారకము.

ఛాగవాహనుఁడు, సం. వి. అ. పుం: చూ, ఛాగరథము.

ఛాగి, సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుమేక: చూ, మేషము. 1.

ఛాగిక, సం. వి. ఆ. స్త్రీ.—పై.—

ఛాతము, సం. విణ. సఱుకఁబడినది, చిన్నము: చూ, వృక్ణము:

ఛాతుఁడు, సం. విణ. రూ - ఛ్వాతుఁడు: చూ, బక్కవాఁడు.

ఛాత్రగండఁడు, సం. వి. అ. పుం. విభక్త్యంతములగు శ్లోకముల ఆది యెటింగినవాఁడు: చూ, పదాద్యవిత్తు.

ఛాత్రదర్శనము, సం. వి. అ. న. అప్పుడు తఱచి తీసిన వెన్న: చూ, వెన్న.

ఛాత్రము, సం. వి. అ. న. పెద్ద తేనెతెట్టె, సారఘము: చూ, మధువు. 5.

ఛాత్రికము, సం. వి. అ. న. వచ్చని తేనెటీఁగఁబెట్టిన గొడుగువంటి తెట్టులోఁబుట్టిన పచ్చని తేనె, సారఘమధువు: చూ, మధువు. 5.

ఛాత్రుఁడు, సం. వి. అ. పుం.=చట్టు: చూ, శిష్యుఁడు.

ఛాదము, సం. వి. అ. న. కప్పుట: చూ, వ్యవధానము. 3.

ఛాదితము, సం. విణ. కప్పఁబడినది: చూ, స్థగితము.

ఛాయ, సం. వి. ఆ. స్త్రీ.=చాయ. 1: చూ, నీడ; 2. కాంతి: చూ, వెలుతురు. 1; 3. శోభ, వస్త్రభూషణాది ప్రయుక్తమైన కాంతి: చూ, వెలుతురు. 1; 4. రంగు: చూ, వర్ణము. 6; 5. అభివ్యక్తి: చూ, ప్రతిబింబము. 1; 6. సూర్యుని భార్య: చూ, భార్య; 7. శనితల్లి: చూ. వరి; 8. జాడ: చూ, సూచన. 1; (1 మొదలు 8 వఱకుగల అర్థములకు చాయ తద్భవము); 9. కావలి: చూ, రక్షణము; 10. సూదెదె: చూ, లంచము; 11. వరుస: చూ, పంక్తి. 1; 12. ఇంచుక: చూ, స్వల్పము; అం. 13: చూ, ఛాషాంగములు: (చూ, భాష. 1.)

ఛాయాకరుఁడు, సం. వి. అ పుం. 1. గొడుగు పట్టువాఁడు: చూ, క్రాపటికుఁడు; విణ. 2. నీడను గలుగఁ జేయువాఁడు.

ఛాయాగ్రహము, సం. వి. అ. పుం. కేతుగ్రహము: చూ, సుకేతనము.

ఛాయాతరువు, సం. వి. ఉ. పుం. నీడచేతనే మిక్కిలి ఉపయోగకరముగా నుండెడు పెద్దచెట్టు, స్థిరచ్ఛాయము*: చూ, పొన్న.

ఛాయాతుండి, అం:చూ, తుండ్యుపాంగములు:(చూ,అంగము.9.)

ఛాయాత్మజుఁడు, సం. వి. అ. పుం. శనిగ్రహము: చూ, శని.

ఛాయాపథము, సం. వి. అ. పుం. దేవమార్గము: చూ,మార్గము.1.

ఛాయాపుత్రుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, ఛాయాత్మజుఁడు; 2. అశ్వినీనక్షత్రము: చూ. రిక్క. 1-ం. (ఛాయాపుత్రిక అనియు.)

ఛాయాప్రియము, సం. వి. అ. పుం. కానుగు*:చూ. శాదఘ్నము.

ఛాయాప్రియుఁడు, సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

ఛాయాభృత్తు, సం. వి. త్. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

ఛాయామిత్రము, సం. వి. అ. న. గొడుగు: చూ, వారిత్ర.

ఛాయామృగధరుఁడు, సం. వి. అ. పుం: చూ, ఛాయాభృత్తు.

ఛాయావతి, సం. వి. ఈ. స్త్రీ. సూర్యలోకము: చూ, లోకము.1.

ఛార్జామా, వా. వి. ఏనుఁగుపైనగల అంబారీముందుంచు అలంకారవిశేషము.

ఛి

ఛిక్కని, సం. వి. ఈ. స్త్రీ. కొయ్యతోఁటకూర*: చూ, మారిషము.

ఛిక్కిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

ఛిక్లిక, —పై.—

ఛితము, సం. విణ. కోయఁబడిన తృణాదులు: చూ, వృక్ణము.

ఛిత్తి, సం. వి. ఇ. పుం. కరజము*: చూ, శాదఘ్నము.

ఛిత్రకము, సం. వి. అ. పుం. బిచ్చు*: చూ, సోద్రకము.

ఛిత్వరము, సం. వి. అ. న. కత్తి: చూ, రిష్టి. 2.

ఛిత్వరుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, విటుఁడు; 2: చూ, శత్రువు. 1.

ఛిద, సం. వి. ఆ. స్త్రీ. నఱుకుడు: చూ, వర్దనము.

ఛిదకము, సం. వి. అ. న. వజ్రము: చూ, రత్నములు. 1-౩.

ఛిది, సం. వి. ఈ. స్త్రీ. కుఠారము: చూ, ముద్గరము.

ఛిదిరము, సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2. త్రాడు: చూ, సూత్రము. 1-౨౪; 3. కత్తి: చూ. రిష్టి. 2; 4. గండ్రగొడ్డలి: చూ, ముద్గరము.

ఛిదురము, సం. విణ. 1. ఛేదించునది; 2. భాగించునది.

ఛిదురుఁడు, సం. వి. అ. పుం: చూ, విటుఁడు.

ఛిద్రపాదము, అం. బిడ్డలాగనని వడఁతుల గుఱుతు: చూ, లక్షణము. 1.

ఛిద్రము, సం. వి. అ. న. 1. = చిందఱ. బెజ్జము: చూ, రంధ్రము. 1; 2. తప్పు: చూ, నేరము.

ఛిద్రవైదేహి, సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలి*: చూ, పిప్పలి.

ఛిద్రితము, సం. విణ. బెజ్జము వేయఁబడినది: చూ, విద్ధము. 1.

ఛిద్రేష్వనర్థా బహుళీ భవంతి, న్యా. (రూ-విపద్విపద మనుధావతి) ఆపదలపై నాపదలు వచ్చును. దీనికి విరుద్ధమైనది వండు గులపై పండుగలు వచ్చును.

ఛిన్న, సం. వి. అ. స్త్రీ. 1. తివ్వతీఁగ*: చూ, సోమవల్లి; 2: చూ, అంకులాఁడి; విణ. 3. ఛేదింపఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3.

ఛిన్నగ్రంథినిక, సం. వి. అ. స్త్రీ. పెద్దబోడతరము*: చూ, ముండిని.

ఛిన్నపుష్పకము, సం. వి. అ. పుం. తిల్వకమను గ్రంథ్యము*: చూ, రాజార్హము.

ఛిన్నము, సం. విణ. కోయఁబడిన తృణాదులు: చూ, వృక్ణము; 2. భాగహారము చేయునది, హారసంబంధమయినది: చూ, హారము. 3; అం. 3: చూ, కరణములు; 4: చూ, కటిక్రియలు.

ఛిన్నరుహ, సం. వి. అ. స్త్రీ. 1. తివ్వతీఁగె*: చూ, సోమవల్లి; 2. అందుగు*: చూ, సల్లకి.

ఛిన్నరుహము, సం. వి. అ. పుం. తిలకము*: చూ, నువ్వులు.

ఛిల్లి, సం. వి. ఈ. స్త్రీ. 1. చిట్టికూర*: చూ, భండీరము; 2. చెట్లు మొదలగువాని పట్ట: చూ, బెరడు.

ఛిల్లిక, సం. వి. ఆ. స్త్రీ. కొయ్యఁగూర*: చూ, మారిషము.

ఛు

ఛుచుందరి. సం. వి. ఈ. స్త్రీ. చుంచు: చూ, మూషికము.

ఛుపము, సం. వి. అ. పుం. 1. తాఁకుట: చూ, స్పర్శము. 1; 2. గాలి: చూ, వాయువు: 1. 3. పోరు: చూ, యుద్ధము. 1.

ఛుర, సం. వి. అ. స్త్రీ. 1: చూ, సున్నము; 2. పొడి: చూ, నురుము.

ఛురి. సం. వి. ఈ. స్త్రీ. = చురియ - చూరి-నురె - సూరె, శస్త్రి, మొలమంచుకొను సూరకత్తి: చూ, రిష్టి. 2. (రూ-ఛూరి)

ఛురిక, సం. వి. ఆ. స్త్రీ. = —పై —

ఛురికాకూష్మాండన్యాయము, న్యా. ఎంత గుమ్మడికాయనైనను చిన్న కత్తి కోసివైచునను రీతి.

ఛురితము, సం. వి. అ. న. శృంగారరసప్రధానక్రియలందు గిల్లుట: చూ, నఖక్షతము.

ఛుల్లి, సం. వి. ఈ. స్త్రీ. ప్రొయ్యి: చూ, హసంతి. 1-ం.

ఛూ

ఛూరి, సం. వి. ఈ. స్త్రీ. = : చూ, రూ-ఛురి.

ఛూలము, సం. వి. అ. పుం: చూ, సురటి.

ఛే

ఛేకము, సం. వి. అ. పుం రూ - స్థేకము - క్రీడార్థమై పెంచఁబడి యిల్లుమఱఁగిన చిలుక మొదలైన పక్షులకును ఇట్టి మొదలైన మృగములకును పేరు: చూ, దీపము.

ఛేకానుప్రాసము, అం. 1. రెండేవి యక్షరము లెడతెగక మరల మరల వచ్చుట. ఉదా.-"శ్రీకర కరడీయదక్షిణీ నైపుణ్యా పుణ్యాములు ప్రాకటకటకాధీశ్వరులెవ్వ విపుల పులకాంకుర ములు మేన నుల్లసిల్లు."; "ధరధర దోషవ్రజ సంహరహర": చూ, హేతువు. 2: (చూ, అలంకారము. 3.); 2. అనుప్రాసములు మూఁడింటిలో నొకటి (అనుప్రాసములు.— ఛేకానుప్రాసము, వృత్త్యనుప్రాసము, లాటానుప్రాసము) : చూ, అలంకారము. 3.

ఛేకాపహ్నుతి, అం. ఛేకావహ్నుత్యలంకారము: చూ, అలంకారము. 3.

ఛేకుఁడు, నం. విణ. 1. ఉచ్ఛేత్త: చూ, నాశకుఁడు; 2. నేర్పరి: చూ, సమర్థుఁడు.

ఛేకోక్తి. అం: చూ, రూ - చేకోక్తి.

ఛేత్త, సం. విణ: చూ, నఱుకువాఁడు.

ఛేత్తవ్యము, సం. విణ. ఛేదింపఁదగినది: ఛేదితవ్యము, ఛేద్యము.

ఛేదనము, సం. వి. అ. న. 1. నఱుకుట: చూ, వర్ధనము. 2; అం. 2: చూ, హస్తక్రియలు.

ఛేదనీయము, సం. వి. అ. పుం. ఇందుగు*: చూ, సల్లకి.

ఛేదము. సం. వి. అ. పుం. 1. నఱుకుడు: చూ, వర్ధనము. 2; 2. తునుక: చూ, శకలము. 4; 3. భిన్నాంకమునందు క్రింది సంఖ్య: చూ, హారము. 3.

ఛేదించు. సం. స. క్రి. 1. నఱుకు: చూ, నెలగు; 2. త్రుంచు: చూ, విదారించు.

ఛేదితము, సం. విణ. ఛేదింపఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3.

ఛేదితవ్యము, సం. విణ.: చూ, ఛేత్తవ్యము.

ఛేద్యము, —పై.—

ఛేలువు, సం. వి. ఉ. పుం. కారుగచ్చ*: చూ, సోమరాజి.

ఛో

ఛోటి, సం. వి. న్. పుం. కైవర్తుఁడు: చూ, వలతేఁడు.

ఛోటిక, సం. వి. ఆ. స్త్రీ. చిటిక: చూ, వ్రేల్మిడి.

ఛోరణము, సం. వి. అ. న. విడిచిపెట్టుట: చూ, పరిత్యాగము.

ఛోలంగము, సం. వి. అ. పుం: చూ, మాతులుంగము*.

ఛ్వా

ఛ్వాతుఁడు, నం. వి. అ. పుం. రూ - శాతుఁడు - ఛాతుఁడు - చిక్కినవాఁడు: చూ, బక్కవాఁడు.

చ

చ, అచ్చ తెలుఁగు బాసలోని యొకానొక యక్కరము. ఎ ఒ చ జ ఱ అను నాఁటింటిలోను చ ఒక యక్కరము. ఇవి పంక్తుతమున లేవు. "ఇ ఈ ఎ ఏ" లం గూడిన చ జ లు తాలవ్యంబులు. అందు చ ఒకటి. "అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ" లం గూడిన చ జ లు దంత్యములు. అందు చ ఒకటి. దంత్యతాలవ్యంబులైన చ జ లు మిత్రములు. ఉ. చవి, జత మొదలగునవి: (చూ, జ.)

చంక, వై. వి = కక్ష. 1. రూ-చంకిలి-చక్కిలి : చూ, హస్తము. 1—ం; 2. చంక : పార్శ్వము. 2.

చంకతాళి, ద్వ. వి. చంకను తగిలించుకొను మూట: చూ, మూట.

చంకలు, అం : చూ. కళాస్థానములు; 2 : చూ, నఖక్షతస్థానములు; 3 : చూ, చుంబనస్థానములు.

చంకిలి, వై. వి: = చూ, రూ-చంక.

చంగలించు, దే. అ. క్రి. చలించు : చూ, సలించు.

చంగు, దే. వి. దాటుటయందగు ననుకరణము. విజ. 1, ఆ. 188 : చూ, హూహూ. [99: చూ, శ్యేవము.

చంచడము. వై. వి. రూ - చెంచడము - చెంచెడము. వేం, అం.

చంటిపాప, ద్వ. వి. (చన్నుపావ) అడ్డపట్టుపాప : చూ. శిశువు.

చంటిపావఁడు, ద్వ. వి. —పై.—అం, భా. ద్వి. 118.

చంటిపిల్ల, ద్వ. వి —పై.—

చంటివాఁడు, ద్వ. వి. —పై.—అం, భా. ద్వి. 118.

చండి, వై. వి. 1. = చండి, దుర్గ: చూ, పార్వతి. 1; విణ. 2: చూ, సోమరి ; 3. క్రూరుఁడు : చూ, వ్యాధుఁడు. 2; 4. తీరవికోవముగల ఆఁడుది : చూ, స్త్రీ.

చండిపోతు, ద్వ. విణ : చూ, చండి. 2.

చండితనము, వై. వి. అలసత్వము: చూ, విలంబము. 1.

చంద్ర, దే. వి. ఖదిరము * (దీనిభేదము — వెలిచంద్ర. దానినే ఉంద్ర యందురు): చూ, విట్టదిరము (దీనితో ఖదిరారిష్టము చేయుదురు. ఖదిరారిష్టము కుష్ఠురోగములను కుదుర్చును.)

చందమామ, వై. వి. = చంద్రమస్. రూ - చందురమామ - చందురుఁడు - చందు: చూ, హిమాంశువు.

చందమామగ్రుక్కిళ్లు,ద్వ.వి.బ.అధరామృతము. కళాం.5,ఆ.137. (ఇట్లు చందమామగుటకలు. ఈ యర్థ మింకనుపిచార్యము.)

చందమామవక్కె, ద్వ. వి. ఒకరకము చేఁప: చూ, మత్స్యము.1.

చందమామపులుఁగు. ద్వ. వి. చకోరము: చూ, వెన్నెలపులుఁగు.

చందము, వై. వి. 1. = ఛంద. రీతి. కళా. 1, ఆ. 8: చూ, విధము. 1; 2. = ఛంద: చూ, ఛందస్సులు.

చందా, దే. వి. 1. ఉపహారము: చూ, లంచము: వా. 2. వత్తిక్రికలులోనగు వాని కిచ్చెడు ప్రతిఫలము.

చందిరిక, వై. వి. = చంద్రిక : చూ, వెన్నెల.

చందు, వై. వి. 1. = చంద్రః: చూ, చందమామ. 1; 2. నెల: చూ, మాసము. 1. 3. అందము: చూ, సౌందర్యము; విణ: 4. అందమైనది: చూ, యోగ్యము. 2.

చందుకాపెట్టె. ద్వ. వి. రూ - చందుగుపెట్టె: చూ, మందసము. (రూ - చందువాపెట్టె.)

చందుగు, దే. వి. 1.—పై. —; 2. ఒకానొకచెట్టు : చూ, వృక్షము.

చందుగుపెట్టె, ద్వ. వి: చూ, రూ - చందుకాపెట్టె.

చందునయ, వై. వి. సంద్రము. సాంబ. దే. 17: చూ, సముద్రము.

చందురకావి, ద్వ. వి. (చందురము + కావి) సింధూరవర్ణము. రూ - చందురుకావి - చంద్రకావి : చూ, వర్ణము. 6.—ళ—(౧౪.)

చందురజోతి, వై. వి. = చంద్రద్యుతి : చూ, బాణసంచు (రూ - చందురుజోతి.)

చందురపూవు, వై. వి. = చంద్రపుష్ప (చందురము + పూవు): చూ, కుసుంబపువ్వు.

చందురమామ. వై. వి. = : చూ, రూ - చందమామ. 1.

చందురము, వై. వి. = సింధూరమ్. రూ - చంద్రము - చెందిరము - చెంద్రము - చెంద్రిమము: చూ, సింధూరము. 1. (వృత్తియందు హల్లుపరమగుచో అంత్యవర్ణము వికల్పముగా లోపించును. "చందురకావి.")

చందురా, ద్వ. వి. చంద్రకాంతము. రూ - బ. చందురాలు : చూ, రత్నములు. 1—౧౨—(౧౮).

చందురాలు. ద్వ. వి బ. —పై.—

చందురుకావి, ద్వ. వి: చూ. రూ - చందురకావి.

చందురుకావివుట్టము, ద్వ. వి. అరుణవస్త్రము: చూ, వస్త్రము. 1—౭౨.

చందురుకూనలు, వై. వి. బ. 1. = చంద్రవక్ర : చూ, గోటినాటుఁ; 2. = చంద్రవక్ర. రాగిడి క్రింది నగ : చూ, భూషణము. 2.

చందురుఁడు, వై. వి. 1. = చంద్రః : చూ, హిమాంశువు ; 2. = సౌందర్య. చక్కనివాఁడు : చూ, సౌందర్యవంతుఁడు.

చందురుజోతి. వై. వి. = : చూ, రూ - చందురజోతి.

చందురువంకలు, వై. వి. బ. 1. = చంద్రవక్ర : చూ, గోటినాటులు; 2. = చంద్రవక్ర. రాగిడి క్రింది నగ: చూ, భూషణము. 2; 3. ఒకరకమువడ్లు: చూ, ధాన్యము ; అం. 4: చూ, బాణాగ్రములు, (ఇదె అర్ధచంద్రము.)

చందువ, వై. వి. = చంద్రోదయః - రూ - చందువా: చూ, వితానము.

చందువా. —వై—

చందువాచేవ. ద్వ. వి. ఒకానొకచేవ: చూ, మత్స్యము. 1.

చంద్రకాషి, ద్వ. వి: చూ, రూ - చందురకావి. (మిశ్రమమని కొందఱు.)

చంద్రమ్ము, వై. వి.=: చూ, రూ - చందురము.

చంద్రవంకలు, వై. వి. బ. =: చూ, రూ - చందురువంకలు.

చంద్రికవన్నె, వై. వి. = పిందూరవర్ణమ్. 6: చూ, వర్ణము. (కౌసుంభవస్త్రమని కొందఱు).

చంపు, దే. వ. క్రి. 1. వధించుఁ చూ, సంహరించు; ప్రే. 2. చావఁజేయుఁ చూ, మరణించు.

చంపుడు, దే. వి. హింసఁ చూ, వధము.

చంపుడుగట్టు, ద్వ. వి. వధస్థానము: చూ, స్థానము. 1.

చంపువాఁడు, దే. వి: చూ, హింసకుఁడు.

చకచక, దే. వి. వర్ష్వట పాదుట లోనగు వానియందగు వనుకరణము. వను. 6, ఆ. 74: చూ, హూహూ.

చకాపికీ, వా. అవ్య. చుఱుకు. (చెకాపికీ.)

చక్క, వై. వి. = చంగ, రూ-చక్కఁ: చూ, సౌందర్యము; 2. చక్కఁవిది: చూ, హృద్యము.

చక్కఁగ, వై. వి: చూ, పరిగ.

చక్కఁగజూచు, వై. వి: చూ, పారువచూచు.

చక్కఁజేయు, వై. స. క్రి. (చక్క + చేయు) 1. దిద్దు: చూ, పవరించు; 2. పాడుచేయుఁ చూ, సరిపెట్టు; 3: చూ, ముగించు.

చక్కఁజేయుట, వై. వి. అధివాపము: చూ, సంస్కారము.

చక్కఁడగుట, ద్వ. వి. చచ్చుట. ఆం, భా. ద్వి. 225: చూ, సావు.

చక్కఁదనము, వై. వి. (చక్క + తనము) 1. అందము: చూ, సౌందర్యము; 2. తిన్నన, ఋజుభావము: చూ, హృద్యము.

చక్కఁపఱచు, వై. అ. క్రి. (చక్క + పఱచు) యుక్తమగు: చూ, సరివడు. 2.

చక్కఁబఱచు, ద్వ. వ. క్రి. దిద్దుఁ చూ, సవరించు.

చక్కఁబెట్టు, (చక్క + పెట్టు) 1.—వై.—; 2. నాశనము చేయుఁ చూ, వరిపెట్టు.

చక్కటి, దే. వి. 1. దిక్కు: చూ, హరిత్తు; 2. ఇక్క: చూ, స్థానము. 1; 3. కార్యము: చూ, పని. 2: వై. వి. 4: చూ, చక్కఁదనము. 2; 5. వ్యాయము: చూ, సత్యము. 1; విణ. 6. చక్కవ: చూ, పరి. 11: (చూ, హృద్యము).

చక్కట్టు, దే. వి: చూ, చక్కటి. 4.

చక్కట్టుదిద్దుట, జా. తగవుఁదీర్చుట. "జిక్కువకవం జిక్కట్టు దిద్దుం గుచా, హంకారంబు." విజ. 2, ఆ. 15.

చక్కడుచు, ద్వ. న. క్రి. (చక్కు + అడుచు) 1. ఖండించు: చూ, వెలగు; 2. చంపు: చూ, సంహరించు.

చక్కన, వై. వి.=చంగ. 1. అందము: చూ, సౌందర్యము; విణ. 2. దీటు: చూ, చక్కటి. 6.

చక్కనయ్య, వై. వి. (చక్కని + అయ్య): చూ, మన్మథుఁడు. వను. 3, ఆ. 177.

చక్కవిది, వై. విణ: చూ, చక్క. 2. (ఆం, భా. తృ. 19.)

చక్కవియెదురు, ద్వ. వి: చూ, ఎట్టయెదురు.

చక్కరవర్తి, వై. వి. చక్రవర్తి: చూ, రాజు. 1—ఒ.

చక్కాట, ద్వ. వి: చూ, వధము.

చక్కాడు, ద్వ. స. క్రి. (చక్కు + అడు) 1; చంపు: చూ, సంహరించు; 2. ఖండించు: చూ, వెలగు.

చక్కి, దే. వి. 1. ఇక్క: చూ, స్థానము. 1; 2. ఒకానొక వాద్యము: చూ, వీణ. 1—ళ—(ం); 3. దగ్గఱి: చూ, సమీపము; వై. వి. 4. = కచ్ఛ. రూ-చక్కియ-చాయ, వైపు: చూ, పార్శ్వము. 2.

చక్కియ, వై. వి=: చూ, రూ-చక్కి. 4.

చక్కిలము, వై. వి. = శష్కులీ: చూ, భక్ష్యము.

చక్కిలి. వై. వి. = కక్ష: చూ, రూ-చంకిలి.

చక్కిలిగింత, ద్వ. వి. (చక్కిలి + గిలిగింత) అన్యకరస్పర్శనము చేతఁ గలిగెడు చంక మొదలైన యంగముల సంకోచము: కిత కిత, గిలిగిలింత-రూ- గిలిగిలింత-చక్కిలిగిలి; 2. సంతోషకరము: చూ, సంతోషము.

చక్కిలిగింతలుపోవు, ద్వ. అ. క్రి. (చక్కిలిగింతలు + పోవు) అన్యకరస్పర్శనముచేత చంక మొదలగు యంగములు సంకోచపడు. కళా. 1, ఆ. 131: చూ, సంకోచించు.

చక్కిలిగిలి, ద్వ. వి: చూ, రూ- చక్కిలిగింత.

చక్కీ, దే. వి. పల్లకిలోని యడుగుచట్టము: చూ, చట్టము. 2.

చక్కీవంచదార, వా. వి. గడ్డకట్టిన తెల్లపంచదార: చూ, శర్కర. 1.

చక్కు, వై. వి. 1. = శుల్కమ్. ఖండము: చూ, శకలము. 4; 2. = షట్కమ్. ఆఱు: చూ, షట్కము.

చక్కుచేయు, వై. స. క్రి. ఖండించు: చూ, నెలగు.

చక్కుపగడ, వై. వి. సప్తసంఖ్య: చూ, సప్తకము.

చక్కెర, వై. వి. = శర్కరా: చూ, శర్కర.

చక్కెరతింది, ద్వ. వి. చిలుక: చూ, శుకము.

చక్కెరతిండిపులుగు, —పై.— వేం. ఆం. 99.

చక్కెరబుడగ, ద్వ. వి : చూ, భక్ష్యము.

చక్కెరవిలుకాఁడు, ద్వ వి : చూ, మన్మథుఁడు.

చక్రాలత్రివ్వుడు, వా. వి : చూ, బాలక్రీడ.

చగ, దే. వి రూ- చగడు-చగుకు-చవడు-చవుడు- చవటినేల-చవుటినేల-చౌట-చౌడు : చూ, భూమి. 1—8.

చగడు, —పై.—

చగుకు, —పై.—

చచ్చవుకము, వై. విణ. = సమచతుష్క. (చవుకము + చవుకము) సరియైన చౌకము : రూ-చచ్చౌకము.

చచ్చినవానికన్నులు చేరెఁడు, జా. అయినదానింగూర్చి ఆలోచింపఁదగదు.

చచ్చినవాని పెండ్లికి వచ్చినంతయే కట్నము చాలును. లో. ఉదా.-"తనగుట్టు బయలఁబెట్టి చచ్చినవాని పెండ్లికి వచ్చినంతయే కట్నము చాలునన్నటుల వచ్చినంత రాఁబట్టుకొనుచు. (ధర్మజరాజసూయము.)

చచ్చు, చే. అ. క్రి : చూ, మరణించు.

చచ్చుట, అం. (మరణించుట) : చూ, అవస్థలు-దశావస్థలు.

చచ్చుడి, దే. వి. చండాలజాతి భేదము : చూ, మాదిగ.

చచ్చుతు, దే. విణ. చచ్చినది. చచ్చుడుబాకి.

చచ్చౌకము. వై. విణ. = : చూ, రూ-చచ్చవుకము.

చటాలు, దే. వి. వ్రేయుటయందగు ధ్వన్యనుకరణము : చూ, హూహూ.

చటిల్లు, —పై.—

చటుకున, దే. ద్ర. క్రి. విణ : చూ, రూ-చట్టున.

చటుక్కున, దే. ద్ర. క్రి. విణ. రూ—పై.—

చటులవడు, ద్వ. అ. క్రి. (చటులు + పడు) : చూ, భంగపడు.

చట్ట, దే. వి. 1. కొంచెము వడ్లుపోసిన చిన్నగోనె: చూ, వంచి: 2. తొడకు వెలుపలిభాగము : చప్ప: వై. వి. 3. = కాటుక. చొక్కాయ : చూ, వస్త్రము. 1—ఓ; 4. కవచము : చూ, వస్త్రము: (చూ, వారవారణము): 5. గచ్చు. పా. 2, అ. 38 : చూ, పూత. 8; దే. వి. 6. త్వక్కు : చూ, బెరడు; 7. పొగాకుచట్ట : తద్వి.—పొగాకుచట్టలో వగము-(తె. వ.) అరచట్ట.

చట్టన, దే. ద్ర. క్రి. విణ. శీఘ్రముగ : చూ, వేగము. 3.

చట్టపు మెకము, ద్వ. వి. పునుఁగుపిల్లి : చూ, మార్జాలము.

చట్టము, వై. వి. = స్పష్టమ్. శాస్త్రము. న్యాయశాస్త్రము : చూ, ఆక్టు. 1; 2. మంచములోనగువాని పట్టెల చేరిక : చక్కి-రూ-చక్కిఁ: 3. పిండివంటలు మొత్తితీసెడి చిల్లులుగల యినుపగరిఁ బెఁ, బిత్తెడ : చూ, దర్వి. 1: (చూ, పాత్రము): 4 : చూ, చక్రము; దే. వి. పిల్లిగద్ద : చూ, పునుఁగు చట్టము.

చట్టలుచీరు, ద్వ. వ. క్రి. చంపు : చూ, సంహరించు.

చట్టలువోవు, ద్వ. వ. క్రి. నాశనముచేయు : చూ, పరిపెట్టు.

చట్టి, దే. వి: చూ, అటిక.

చట్టిపిరంగిగుండు, ద్వ. వి. పొటుగుండు : చూ, పిరంగిగుండు.

చట్టు, దే. వి. 1. కొండ : చూ, పర్వతము; 2. శిల : చూ, రత్నములు. 1—ఁ౨—(౫): 3. విశాలమయినతాయి. రూ-చట్రాయి : చూ, రత్నములు. 1—ఁ౨—(౩ఁ); 4. క్ష్మీమగ్నశిల : చూ, రత్నములు. 1—ఁ౨—౩౨): వై. వి. 5.=ఛాత్ర: : చూ, శిష్యుఁడు. పాండు. 5, ఆ. 187;

చట్టున, దే. ద్ర. క్రి. విణ. రూ- చటుకున : చూ, దబ్బాటు.

చట్టువ, దే. వి. పక్షము. పాండు. 5, ఆ. 246 : చూ. తెక్క-1.

చట్టుపురుఁగు. ద్వ. వి. పాము. సాంబ. తిర్య. 10: చూ, సర్పము.

చట్టువ, దే. వి. కఱ్ఱతెడ్డు, లోహాదులతోఁ జేసిన గరిఁ పె. (అని కొండఱు) రూ-చట్టువము: (చూ, దర్వి.1) చూ,పాత్రము. 6.

చట్టువము, దే. వి: చూ, రూ చట్టువ.

చట్రము, వా. వి. 1. : చూ. చట్టము: (చూ, చౌకట్టులు. 3.): 2. బిత్తెడ: చూ, హరివాణము. 1-ఁ౬.

చట్రాయి, దే. వి. (చట్టు + రాయి): చూ, చట్టు. 3.

చడావు, వా. వి. అదవము: (చెడావు అనియు.)

చడి, వా. వి. చప్పుడు: చూ, శ్యదము. 2.

చడికి, దే. వి. మల్లబంధవిశేషము: చూ, మల్లశాస్త్రము. (రూ - చలికి).

చతికిలపడు. దే. అ. క్రి. పిఱ్ఱలు నేలనాము. రూ-చతికిలు-చదికిల పడు - చతుకుపడు - చదికిలు. (ఆం, భా. తృ. 88.)

చతికిలు, —పై.—

చతుకువడు, —పై.—

చత్త. దే. వి. రూ - చత్తరి, బెత్త (తర్జని మొదలైన నాలుగు వ్రేళ్ళ అడ్డుకొలత): చూ, బెత్తెలి.

చత్తరి, —పై.— ఆం, పదా. నర. 86.

చదమ, దే. వి. రూ-చదును. 1. సమప్రదేశము: చూ. భూమి. 1-1-ఁ౪; విణ. 2. మట్టము: చూ, సపాటము.

చదర, వై. వి. 1. చిన్నచౌకవుజాఁప, రూ-చదిరిక: చూ. చాఁప; 2. చిన్న విస్తరాకు: చూ, విస్తరి.

చదరంగపు వలక, ద్వ. వి. అష్టాపదము: చూ, శారిఫలము.

చదరంగము, వై. వి.= చతురంగమ్. చదరంగమాడు ఆట.

చదరము, వై. వి. 1. = చతురస్రమ్. సమమైన వాలుగు మూలలు గలది. చవుకము - రూ - చౌకము: చూ, వైశాల్యము. 1-2; విణ. 2. సమానమైనది: చూ, సుషమ. 2; 3. కొఱఁతలేనిది.

చదరములు, వై. వి. బ. ఇంటి కురుజుఁమీఁది బిగువువట్టెలు.

చదరు, దే. వి. 1. కొలువుకూటము: చూ, సభ. 2; 2. అర్ధోక్తి: చూ, మండెమేళము.

చదలతేజి, దే. వి. ఇంద్రువి గుఱ్ఱము: చూ, హయము. 1-గం.

చదలము, దే. వి. 1. దండువిడిసిన చోటు: చూ, స్కంధావారము. 1; 2. వైన్యము. జై. 3, అ. 81: చూ. సేన. 1.

చదలయేనుఁగు, ద్వ. వి. ఇంద్రువి యేనుఁగు: చూ, హస్తి. 1-(ఉఉ).

చదలు, దే. వి: చూ. వ్యోమము. 1.

చదలుకాఁవు, దే. వి. దివౌకమఁడు: చూ, వేలుపు.

చదలుకెంపుఱాయి, దే. వి. సూర్యకాంతశిల: చూ, రత్నములు. 1-గఒ-(ఇఇ).

చదలుఁదొడుకు, దే. వి. కామధేనువు: చూ, ధేనువు.

చదలుమానిఁము. ద్వ. వి. ద్యుమణి: చూ, సూర్యుఁడు.

చదలేఱు, దే. వి. (చదలు + ఏఱు) గంగ: చూ, నది.

చదికిలపడు, దే. అ. క్రి: చూ, రూ-చతికిలపడు.

చదికిలు, —వై.—

చదియ, దే. వి. నలఁగుడు: చూ, పీడనము.

చదియు, దే. అ. క్రి. నలఁగు: చూ, సదమదమగు.

చదిరిక, వై. వి: చూ, చదర. 1.

చదివించు, దే. ప్రే. 1. చదువఁజేయు: చూ, పల్లించు. 2; 2. వివాహాదులయందు కట్నమును చదివించు.

చదుకము. వై. వి. = చతుష్కమ్. నాలుగుమార్గములు కలియుదారి: చూ, మార్గము. 1.

చదుకు, దే. వి. అడుము: చూ, బురద.

చదును: చూ, రూ-చదమ. 1-2.

చదుపు, దే. ప. క్రి. 1. అడుచు: చూ, మొత్తు. 2; ప్రే. 2. చదియఁజేయు: 3. చంపు: చూ, సంహరించు; 4. చావఁజేయు: చూ, సమయు.

చదుము, దే. స. క్రి. 1. చంపు: చూ, సంహరించు; 2. పిడికిటితో పొడుచు: చూ, గ్రుద్దు. 2.

చదుర, వై. విణ. = చతుర. రూ - చదురాయి, సమర్థురాలు. కళా. 1, అ. 81: చూ, స్త్రీ. 1-ఐఒ.

చదురడుచు, ద్వ. అ. క్రి. (చదురు + అడుచు) పరిహాసమాడు: చూ, విసాళించు.

చదురవడుచు. —వై.—

చదురాలు, ద్వ. విణ. (చదురు + ఆలు): చూ, చదుర.

చదురు, వై. వి. 1. = చతురమ్, చతురోక్తి: చూ, శబ్దము. 2-ఒ; 2. = సదన్. కొలువుకూటము: చూ, సభ. 2; 3. వివాహాదులలో జరిగించు ఆటకచ్చేరి: చూ, సభ. 2; 4. నేర్పు: చూ, సామర్థ్యము. 1.

చదురుఁడు, వై. విణ. = చతురుఁ: చూ, సమర్థుఁడు.

చదువరి, దే. విణ. (చదువు + ఆరి) చదువుఁయ్యఁ: చూ, విద్యావంతుఁడు; 2: చూ, పాఠకుఁడు.

చదువరులు, దే. విణ. బ. క్రిక్కలు. 2. —వై.—

చదువు, దే. వి. 1. ఓద్దియ: చూ, విద్య: 2. బ్రహ్మయజ్ఞము: చూ, యజ్ఞము; 3. చదువుట: చూ, వఠనము; బ. 4: చూ, వేదము; స. క్రి. 5. అధికరించు: చూ, పఠించు.

చదువుట. అం: చూ, అవధానములు.

చదువుటకువేసిన నున్నమతియుఁబోయె, లో. ఉదా:— ఇన్నాళ్ళు సేవచేయుచు, మన్నదియుం బోయె నేఁడయో కౌఁగిలియిమ్మన్నంతఁ బదువఁబెట్టగ, మన్న మతియుఁ బోయెనను టహో నిజమయ్యెఁ." (విజయవిలాసము).

చదువులపడఁతి, దే. వి. వాణి: చూ, సరస్వతి.

చదువులపులుఁగు, దే. వి. చిలుక: చూ, శుకము.

చదువులబడి, దే వి. చూ, పాఠశాల.

చదువులముదుకఁడు, దే. వి. నెలవ: చూ, బ్రహ్మ. 1.

చదువులయ్య. ద్వ. వి. (చదువులు + అయ్య) 1. ఉపాధ్యాయుఁడు: చూ. పంతులు. 1; 2. పండితుఁడు: చూ, విద్వాంసుఁడు.

చదువులవెలఁది, దే. వి: చూ, చదువుల పడఁతి.

చదువులవేలుపు, దే. వి: చూ. చదువుల ముదుకఁడు.

చద్ది, దే. వి. రూ-చలిది-చల్ది. పర్యుషితాన్నము: చూ, సాధము. 1-గఅ-(ఁ): (చూ, ప్రాతర్భోజనము).

చనవరి, దే. విణ. (చనవు + అరి): చూ, స్నేహితుఁడు.

చనవు. దే. వి. రూ-చనువు. 1. ప్రేమ. పా. 1, ఆ. 9: చూ, స్నేహము. 1; 2. కోరిక. జై. 4, అ. 117: చూ, వాంఛ; 3. చెల్లుబడి. జై. 1, అ. 72: చూ, రపము.

చనవుఱాలు. దే. విణ. (చనవు + అలు) చనవుగలది.

చనిపోయినవాఁడు, దే. వి. పీనుఁగు: చూ, శవము. 2.

చను, వై. వి. 1. = స్తన. (స్త్రీపురుషుల) స్తనము: రూ-చన్ను: చూ, స్తనము. 1-ఎ; 2. = స్తన. మొగలియూక, రూ - చన్ను: చూ, స్తనము. 1-ఉ; 3. = స్తన. తాటియూడ, రూ-చన్ను: చూ. స్తనము. 1-ఠ; అ. క్రి. 4. ఒప్పు:

చూ, పమ్మతించు; 6. పోవు: చూ, వెళ్లు. 3; 6. చావు: చూ, పమయు; 7. చెల్లు: చూ, సమ. 6; 8. తగు: చూ, సరిపడు. 2; 9. కడచు: చూ, పమ. 8; ప. క్రి. 10. పొందు: చూ, ప్రాపించు.

చనుఁగప్పు. ద్వ. వి. రూ-చన్నుగప్పు, ఆవిక. హరిశ్చ 6, అ. 71: చూ, వస్త్రము.

చనుఁగుదురు, వా. వి. రూ- చన్నుఁగుదురు.చన్నువఁపురోగము.

చనుఁగొవలు, ద్వ. వి. బ. చూచుకములు: చూ, స్తనము.

చనుఁబాలి, వై. వి. (చను+పాలు) ఒక ఓషధి: చూ, వృక్షము.

చనుఁబాలు, వా. వి: చూ, స్తన్యము.

చనుకట్టు. ద్వ. వి. రూ-చన్నుకట్టు: చూ, చనుగప్పు.

చనుట, ద్వ. వి. యాత్ర: చూ, ప్రయాణము.

చనుదెంచు, దే. ఆ. క్రి. (చను+తెంచు) 1. పోవు: చూ, వెళ్ళు. 3; 2. ఆగతమగు: చూ, వచ్చు. 2.

చనుదేరుట, ద్వ. వి: చూ, చనుట.

చనుదోయి, ద్వ. వి. కుచయుగళము: చూ, స్తనము. 1-ం. (రూ-చన్నుఁదోయి-చన్దోయి.)

చనునె, దే. వి. తగువా: రూ-చనునే-చన్నె-చన్నే.

చనునే, —వై.—

చనుప, దే. వి. 1. దారి: చూ, మార్గము. 1; 2. బిడారు: చూ, లంబాడితండ. (బాటసారులగుంపు అందురు.)

చనువకము, వై. వి.=చంపకము: చూ, సంపెఁగ.

చనుమఱి. ద్వ. వి. (చను+మఱుక) 1. తొమ్మ: చూ,వక్షము; 2. చనుమొనచుట్టు గల వల్లని చోటు (ఇది ఆవల లోనగు శబ్దమువంటిది:) చూ, స్తనము.

చనుమఱువు, ద్వ. వి: చూ, చనుఁగప్పు.

చనుముకుక్క, ద్వ. వి. చూచుకము: రూ-చనుమొన-చనుమోము. కళా. 7, ఆ. 165: చూ, స్తనము. (బ. చనుముక్కలు.)

చనుమొన, ద్వ. వి. —వై.— (బ. చనుమొనలు.)

చనుమోము, వై. వి.= స్తనముఖ. —వై.—

చనులు, అం: చూ, నఖక్షితస్థానములు.

చనువాఁడు, దే. విణ. చెల్లుబడికలవాఁడు: చూ, సమర్థుఁడు.

చనువు. దే. వి: చూ, చనవు. 1.

చన్నుకట్టు. ద్వ. వి: చూ, రూ-చనుకట్టు.

చన్నీళ్ళు, దే. వి. బ. (చల్ల+నీళ్లు) శీతోదకము: చూ, సలిలము. 1-ఈ. (చలినీళ్లు అనియు.)

చన్ను, వై. వి: చూ, రూ-చను. 1-2-3; అం. 4: చూ, కళాస్థానములు.

చన్నుఁగప్పు, ద్వ. వి: చూ, రూ-చనుఁగప్పు.

చన్నుఁగుదురు, వా. వి: చూ, రూ - చనుఁగుదురు.

చన్నుఁగుడుచు. వా. అ. క్రి. పాలుఁద్రావు.

చన్నుఁదోయి, ద్వ. వి: చూ, రూ-చనుదోయి. పంచ. వేం. 248.

చన్నె. దే. వి. (చనును+ఎ): చూ, రూ. చనునె.

చన్నే, —వై.—

చన్దోయి, ద్వ. వి: చూ. రూ-చనుదోయి.

చపారము, దే. వి: చూ, కుశలము. 2.

చపుడు
చప్పు, } దే. వి: చూ, రూ-చప్పుడు.

చప్పు. దే. వి. 1. భుజము: చూ, స్కంధము. 1; 2. ముద్దర. అచ్చు: చూ, ముద్ర; 3: చూ, చట్ట. 2; విణ. 4. రసహీనము. "నీమాట చప్పగానున్నది." చప్పన, చప్పిడి, చవ్వ.

చప్పఁదనము. దే. వి. విణ: చూ, చప్పిడి. 2.

చప్పఱ, వై. వి.= చర్పటి. 1. చపేటము: చూ, చఱపు. 1; 2. చక్కఁగా చాచిన వ్రేళ్ళలోఁ గూడిన యఱచేయి: చూ, హస్తము. 1—ఈ. (1-ఆ).

చప్పటముక్కు, ద్వ. వి: చూ, నతనాసిక.

చప్పటముక్కువాఁడు. ద్వ. విణ: చూ, వడ్డిముక్కువాఁడు.

చప్పటించు, వై. స. క్రి: చూ, పటితళించు.

చప్పట్లు, దే. వి. బ. పంతోషాదులయం దఱచేతులను తట్టుట. కేకిసలు: చూ, (వా) తప్పట్లు.

చప్పన, దే. వి. 1: చూ, చప్పఁదనము; విణ. 2: చూ, చప్ప. 4,

చప్పరమంచము, ద్వ. వి. (చప్పరము+మంచము) చప్పరకోళ్ళ మంచము: చూ, మంచము.

చప్పరము. దే. వి. రూ-చత్రము. 1: చూ, రూ-చపారము; 2. గుడారము: చూ, నదనము. 1; 3. మీఁద పందిరివలె నేర్పఱచిన నలుచదరపు త్రాను; 4. చొకముఁదీర్చి వేసిన పందిరి, (వృత్తియందు హల్లు పరమగుచో అంత్యవర్ణము వికల్పముగా లోపించును.చప్పరమంచము మొ.): చూ,నదనము. 1.

చప్పరించు. దే. స. క్రి. నాలికపై నిడుకొని చవిచూచు: చూ, రుచిఁగొను.

చప్పరించుమేకము. ద్వ. పంది: చూ, సూకరము.

చప్పరింత, దే. వి. 1. —వై.—; 2. దవుడల తాటింపు.

చప్పరించు, దే. స. క్రి: చూ, రూ-చప్పరించు.

చప్పి. దే. వి. 1. దురదతోఁగూడిన పిక్కులరోగము: చూ, సప్పి: విణ. 2. లోపలికి అణఁగినది. "చప్పిదవడలు": చూ, రూ-చప్పిడి. 2.

చప్పిడి, దే. విణ. 1: చూ, చప్ప. 4; 2: చూ, చప్పి. 2; 3. చప్పనిది: (తె.ప.)ఉప్పిఁడి, చప్పఁదనము. చప్పన; (సం. ఏ.) అలవణము.

చప్పుడించు, దే. అ. క్రి. చప్పుడుచేయు: చూ, శబ్దించు.

చప్పుడు, దే. వి. రూ-చప్పు. 1. అచేతనవస్తువులు ఒకటితో నొకటి తాఁకుటచే కలుగు ధ్వని: చూ, స్వరము. 2; 2. శబ్దము: చూ, స్వరము. 2-ళఒ-(౫౦).

చప్పున, వా. అవ్య. చటుక్కున. (గోదావరీమండలమున వాడుక.)

చప్రము, దే. వి: చూ. రూ-చప్పరము.

చబుకు, దే. వి. కొరడా: చూ, మునికోల.

చబుకుచేయు, దే. స. క్రి. (చబుకు + చేయు), చబుకుతోకొట్టు. జై. 6, ఆ. 53.

చమక్కు, వా. అవ్య. తమాషా.

చమరు, దే. స. క్రి. 1. అఱచేతకొట్టు: చూ, పటితళించు; 2. చంపు: చూ, సంహరించు.

చమురు, దే. వి. 1. స్నేహము, నూనె నెయ్యి లోనగునది, మెఱుఁగు. జై. 4, ఆ. 110: చూ. స్నేహము. ౨-౧: స. క్రి. 2. రాచు: చూ, రుద్దు. 1; 3. లేపనముచేయు చూ, పూయు.

చమురువత్తి, ద్వ. వి. అన్వానమము: చూ, వత్తి.

చయ్యన, దే. ద్ర. క్రి. విణ: చూ, వేగము. 3.

చరచర, దే. వి. ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

చరలాట, దే. వి. రూ.చరలాటము. క్రీడ: చూ, విలాసము. 1.

చరలాటము, —పై.—

చరలాటమాడు, దే. అ. క్రి. (చెరలాటము + ఆడు): చూ, రూ-చరలాడు.

చరలాడు, దే. అ. క్రి : రూ-చరలాటమాడు - చర్లాటమాడు - చర్లాడు, చిట్టాడు, ఆట్లాడు, ఆడు. (సం. ప.)—క్రీడించు.

చరికుండ, ద్వ.వి. సాలెవాని గంజికుండ: చూ,భాండము. శి.-౨౦.

చరుక, దే. వి: చూ, వఱురోగము.

చరుగుడు, దే. వి. ఈడిక : చూ, రూ-సరవడి.

చరుము, దే. వ. క్రి. 1. రాచు : చూ, రుద్దు. 1; 2. వాద్యమును చఱచు.

చర్లాట. దే. వి : చూ, రూ-చరలాట.

చర్లాటమాడు, దే. అ. క్రి : చూ, రూ-చరలాడు. పాండు. 3, ఆ. 69.

చర్లాటము, దే. వి : చూ, రూ-చరలాట.

చర్లాడు. దే. అ. క్రి : చూ. రూ-చరలాడు.

చళుచు, దే. స. క్రి. 1. అఱచేతకొట్టు : చూ, పటితళించు; 2. అఱచేతతట్టు : చూ, జోకొట్టు; 3. కొట్టు, అడుచు: చూ. మొత్తు. 2; 4. ఆక్రమించు : చూ, మొగరించు; 5. తుడుచు, తడిపోవనొత్తు: చూ, ప్రాము. 4.

చళువు, దే. వి. 1. అప్పళము, రూ-అప్పళింత, చవ్వట. (సం. ప.)—ఆస్ఫాలనము-రూ-ఆస్ఫాలము, ఆస్ఫోటనము-రూ-ఆస్ఫోటము; 2. అడ్డపాటు. కళా. 7, ఆ. 59 : చూ, వ్యవధానము. 3.

చళువుఁబిడక. దే. వి. (చళువు + పిడక) గోడనుతట్టు పిడక : చూ, పిడక.

చఱి, దే. వి. రూ-చఱియ. సంచరించుటకు అశక్యమైన పర్వత శిఖరము క్రిందిచోటు : చూ, పర్వతము.

చఱియ. దే. వి : చూ, చఱి.

చలచలన, దే. వి. ద్రవరూపము : చూ, సలిలము.— 1-౨౦.

చలది. దే. వి. = ఛర్ది. ఓకర : చూ, వాంతి.

చలపకారము, దే. వి. చలము : చూ, మాత్సర్యము.

చలపకారి, దే. విణ. (చలపకారము + ఇ) : చూ, మాత్సర్య శీలుఁడు.

చలపట్టు, దే. అ. క్రి. (చలము + పట్టు) మాత్సర్యముగొను. రూ-చలపొడుచు-చలముకొను-చలబోరు : చూ, మచ్చరించు. కళా 3, ఆ. 244. (కోపమర్థమని కొందఱు.)

చలపాది, దే. విణ : చూ, చలపకారి.

చలపొడుచు. దే. అ. క్రి: చూ, రూ- చలపట్టు.

చలపోరు, దే. అ. క్రి. (చలము + పోరు).—పై.—

చలమరి, దే. విణ. (చలము + అరి) : చూ, చలపకారి. వసు. 3, ఆ. 112.

చలము, దే. వి : చూ, చలపకారము. (వృత్తియందు హల్లుపర మగుచో అంత్యవర్ణము లోపించును. చలపట్టు. మొ.

చలముకొను, దే. అ. క్రి : చూ, చలపట్టు.

చలవ, దే. వి : చూ. శైత్యము.

చలవాది, దే. వి. చావుపహచారము చెప్పువాఁడు.

చలాదము. పై. వి. = చలనమ్. రూ-చల్లడిము - చల్లాడము. లాఁగు : చూ, వస్త్రము. 1—ఱ—(ఱ.)

చలి, దే. వి. రూ-చలిమిరి - చల్మిరి. 1. శీతము : చూ, శైత్యము; 2. శీతబాధ.

చలికాఁపు, దే. వి. కప్ప : చూ, మండూకము. 1.

చలికారు. ద్వ. వి. శిశిరఋతువు, (మాఘ,ఫాల్గున మాసములు): చూ, మాసద్వయము.

చలికి, దే. వి : చూ, రూ-చడికి.

చలిగరువు, ద్వ. వి. మీఁద యిసుకగల జాతిపాఱు నేల : చూ, భూమి. 1—౫౭.

చలిగాలి, ద్వ. వి. శీతవాయువు : చూ, వాయువు. 1—౧౪.

చలిగొండ. ద్వ. వి. (చలి + కొండ) హిమవత్పర్వతము (ఇట్లు చలిగట్టు-చలిమల) : చూ, పర్వతము.

చలిచీమ, దే. వి. ఒకరకము నల్లచీమ : చూ, పిపీలిక.

చలితఱి, దే. వి : చూ, చలికారు.

చలిదాయ, ద్వ. వి : చూ, సూర్యుఁడు.

చలిది, దే. వి. (చలి + అది) : చూ, రూ- చద్ది.

చలిదిమూట, ద్వ. వి. చిట్టాముదాలనూనె. చిట్టాముదము : చూ, స్నేహము. 2—౪.

చలినట్టు, దే. వి. గాలి : చూ, వాయువు.

చలినెల, దే. వి. 1. మాఘమాసము, జన్నంపురిక్క-నెల : చూ, మాసము. 1; 2. ఫాల్గున మాసము. ప్రొద్దురిక్క-నెల: కళా. 7. ఆ. 181 : చూ, మాసము. 1.

చలిపందిరి, దే. వి. రూ-చలిపందిలి-చలిమిపందిలి_చలివిందల-చల్లవిందల. దాహమునకు వీళ్లపోనెపు పందిలి : చూ, సదనము. 1.

చలిపందిలి, దే. వి. —పై.—

చలిపని. దే. వి. శైత్యోపచారము. చలువలు-రూ-చల్వలు.

చలిపిడుగు, ద్వ. వి. కొన్ని దేశములందు కాలవిశేషమున ఆకాశము నందుండి పడెడు చెడగాపు మంచుగడ్డ ; చూ, హిమము: (చూ, పిడుగు.)

చలిమిడి, దే. వి. 1. ఒకరకముకూర; బెల్లము కలిపిన పిండి. రూ- చలివిడి : చూ, సాదము (1).—౪౪.

చలిమిపందిలి. దే. వి : చూ, రూ-చలిపందిరి.

చలిమిరి, దే. వి: చూ, చలి. 1.

చలియిక్క-, దే. వి : చూ, చలినట్టు.

చలియిసుక, దే. వి. (చలి + ఇసుక) కర్పూరము, వసు. 2, ఆ, 20 : చూ, నిరము.

చలివాపు. దే. స. క్రి. (చలి + పాపు) : చూ, బుజ్జగించు.

చలివాలు, ద్వ. వి. (చలి + పాలు) చిహ్నము : చూ, లక్షణము. 1.

చలివిందల, దే. వి : చూ, రూ-చలిపందిరి.

చలివిడి, దే. వి : చూ, రూ-చలిమిడి. 2.

చలివెలఁగు, దే. వి. శీతకరుఁడు, చంద్రుఁడు : చూ, హిమాంశువు.

చలివెల్లు, —పై.—

చలువ, దే. వి. 1, చాపడాయి. కళా. 1, ఆ. 109: చూ, చట్టు. 3; 2. శిల : చూ, రత్నములు. 1—౧౨—(౫).

చలువు, దే. ద్రవ్. 1. చేయు : చూ, రూ-సలువు; 2. కడపు : చూ, సలువు.

చలువ, దే. వి. రూ-చల్వ. 1. జలుబు, రూ- చలువడి-చలవ-చల్వ-చలి-చలిమిరి-చల్మిరి-చల్ల-చల్లన-చల్లదనము. స్వా. 1, ఆ. 72 : చూ, శైత్యము; 2. జాడ్యమువలని శైత్యము. రూ-చలువడి; 3. ధౌతవస్త్రము. పా. 2, ఆ. 192 : చూ, వస్త్రము. 1—౧౭; 4. ఐ. శైత్యోపచారము : చూ, చలిపని.

చలువగట్టు, ద్వ. వి : చూ, చలిగొండ.

చలువగుఱ్ఱము, ద్వ. వి. గాడిద : చూ, రాసభము.

చలువచేయు, దే. ప. క్రి. చవుటినీళ్లలో ముడికించి యుదుకు : చూ, పులుము. 4.

చలువజోతి, ద్వ. వి : చూ, చలివెలఁగు.

చలువపడి, దే. వి. (చలువ + వడి) : చూ, చలువ. 1-2. (స్వార్థమున వది.)

చలువబట్ట, దే. వి : చూ, చలువ. 3.

చలువమిరియము, ద్వ. వి. తోఁకమిరియము: చూ, మిరియము.

చలువడాయి, దే. వి: చూ, చందురా.

చలువతేఁడు, దే. వి: చూ, చలివెలఁగు.

చలువలమల, ద్వ. వి: చూ, చలిగొండ.

చలువలతేఁడు, దే. వి: చూ, రూ-చలువతేఁడు.

చలో చలో, వా. వి. బండియెడ్లను తోలుటయందగు ధ్వన్యను కరణము: చూ, హూహూ. (చెలోచెలో అనియు.)

చల్ది, దే. వి: చూ, రూ-చద్ది-చలిది.

చల్మిరి, దే. వి: చూ, రూ-చలిమిరి. లక్ష్మీ. 3, ఆ. 68.

చల్ల, దే. వి. 1: చూ, మజ్జిగ: విణ. 2. జిలుబు: చూ, రూ-చలువ. 1.

చల్లకడి. దే. వి. మెంతిమజ్జిగ: చూ, మజ్జిగ.

చల్లకము, దే. వి. చల్లుట: చూ, ప్రోక్షణము. 1.

చల్లకుండ, ద్వ. వి. 1. మజ్జిగకుండ: చూ, భాండము. 3.—౨౨: వా. 2. అమ్మవారి చల్లమటము: చూ, భాండము. 3.

చల్లగడ్డ, ద్వ. వి: చూ, శతమూలి*.

చల్లగాలి, దే. వి. చల్లనిగాలి: చూ. వాయువు. 1-౧౪.

చల్లగుత్తులు, ద్వ. వి. ఒకరకము భక్ష్యము: చూ, భక్ష్యము.

చల్లగుపులు, దే. వి. బ. చల్లత్రిప్పుత్రాళ్లు: (ఆఁకత్రాళ్లు): చూ, సూత్రము. 1.—౪౧.

చల్లచప్పుడు, దే. విణ. జిడుఁడు: చూ, స్తబ్ధుఁడు.

చల్లజింపు, దే. విణ: చూ, వెఱపరి.

చల్లదము, వై. వి. = చలనమ్: చూ, రూ-చలాదము.

చల్లత్రాళ్ళు, దే. వి. బ: చూ, చల్లగుపులు.

చల్లన, దే. వి. 1. క్షేమము: చూ, శుభము. 1; విణ. 2. శీతము. "చల్లనిగాలి": చూ, శైత్యము.

చల్లనగు, దే. అ. క్రి. ఇపతళించు: చూ, శైత్యించు.

చల్లని తెలిదిబ్బ, ద్వ. వి: చూ, చలిగొండ.

చల్లపందిలి, దే. వి: చూ, రూ-చలిపందిరి.

చల్లపడు, ద్వ. అ. క్రి: చూ, చల్లనగు.

చల్లపిట్ట, ద్వ. వి. ఒకరకముపిట్ట: చూ, పక్షి.

చల్లపులుసు, వా. వి. పొగచిన మెంతి మజ్జిగ, తిమ్మనము: చూ, మజ్జిగ.

చల్లరాడు, దే. వి. తరిగంబము: చూ, దండ విష్కంభము. (స్తంభము. 1-౧౮.)

చల్లవడియము, ద్వ. వి. మజ్జిగ వడియము: చూ, వడియము.

చల్లసేయు, ద్వ. స. క్రి. (చల్ల + చేయు) చల్లఁజుచు; వా. 2. త్రచ్చు: చూ, మథించు.

చల్లాకము, వై. వి. = : చూ, రూ - చల్లడము.

చల్లాణము, దే. వి: చూ, రూ - చిల్లాడము.

చల్లారు, దే. అ. క్రి. (చల్ల + ఆరు) ఉపళమిల్లు : చూ, స్రుక్కు. 4.

చల్లు, దే. వి. 1. చల్లుట: చూ, చల్లకము; స. క్రి. 2. (నీళ్లు) చల్లు. (విత్తనములు) చల్లు : చూ, ప్రోషించు.

చల్లుట, దే. వి: చూ, చల్లకము.

చల్లుపోరాట, దే. వి. జలక్రీడ : చూ, విలాసము. 1.

చల్లుపోరు, దే. వి. కొలఁకులయందు దిగి యొకరిమీఁదనొకరు నీళ్లుచల్లుకొనెడి యాట: చూ, విలాసము. 1. (చల్లుపోరాట.)

చల్లులాడు, దే. అ. క్రి.(చల్లులు + ఆడు) కొలఁకులయందు దిగి యొకరిమీఁద నొకరు నీళ్లుచల్లుకొనియాడు.

చల్వ, దే. వి: చూ, రూ - చలువ.

చవకము, వై. వి. = చతుష్కము: చూ, రూ - చవిక.

చవట, వా. వి. వాణిమ్మ : చూ, వ్యాధుఁడు.

చవటినేల, దే. వి. రూ - చవుటినేల : చూ, భూమి. 1—౬.

చవసు, దే. వి. రూ - చౌడు. —పై.—

చవఁము, దే. వి. 1. వరహాలో నెనిమిదవభాగము.

చవి, దే. వి. అమృతము, వేలుపుబోనము : చూ, సాదము (1): 2. రసము : చూ, రూ - చవురు ; 3. ఆస్వాదనము : చూ, రుచి. 1; 4. ఘోటీగర్భము: చూ, హయము. 1—౪౯; 5. మౌక్తికాదిభారము. ఆం, భా. ద్వి. 278: చూ, రత్నములు. 1—౧—(౧౭).

చవిక, వై. వి. = చతుష్కము. రూ - చవకము - చవికము - చవికె - చవిరె, మెల్లా: చూ, సదనము. 1.(మండపమునీయము.)

చవికము, —పై.—

చవికె, —పై.—

చవిఁగొను, దే. స. క్రి. (చవి + కొను): చూ, రుచిఁగొను.

చవితి, వై. వి. = చతుర్థి. షష్ఠమందు నాల్గవతిథి, రూ - చవుతి : చూ, తిథి. 1.

చవిరె, వై. వి. = : చూ, రూ - చవిక.

చవిలివాఁడు, దే. వి. గర్భిణీహస్తగతశిశువు. రూ- చవిలెవాఁడు: చూ. శిశువు. 1—౧.

చవిలె, దే. వి. నాలుగుదబ్బులు : చూ, అణా.

చవిలెవాఁడు, దే. వి: చూ. రూ - చవిలివాఁడు.

చవు, వై. స. = చతుఃరూ - చౌ: చూ, నాలుగు.

చవుక, దే. విణ. రూ - చౌక. 1. అగ్గువ: చూ, వెల. 1; 2: తక్కువ: చూ, వెలిది. 2.

చవుకటులు, ద్వ. వి. బ. రూ - చవుకట్టులు - చవుకట్లు - చౌకటులు - చౌకట్లు. నాలుగు ముత్యములుచేర్చి కట్టినపోఁగులు : చూ, భూషణము. 2.—౮—(౧౭).

చవుకట్టులు, —పై.—

చవుకట్లు, —పై.—

చవుకము, వై. వి. రూ - చౌకము. 1. సమమైన నాలుగు మూలలుగలది: చూ, రూ - చదరము. 1; 2. నిడుపు వెడల్పులు సరిగాగలతుండుగుద్ద: చూ, వప్రము. 1—౫౪: 3. వల్గితము. ఆశ్వ,గతిభేదము: చూ,హయము.1—౬౪—(౪); స. 4 = చతుష్కము: చూ, చవు.

చవుకసేయు, దే. స. క్రి. (చవుక + చేయు) రూ - చౌకసేయు. 1. తక్కువపఱచు: చూ, వచించు; 2. ధరతగ్గించు. రూ - చౌకసేయు.

చవుకళి, ద్వ. వి. (చవు + కాళ్లు) ఆఁడువారికోకలనేతయందు నూలిపోఁగులచేత నేర్పడిన చచ్చౌకపుటిల్లు. రూ - చౌకళి: చూ, పదనము. 1.

చవుకళించు, ద్వ. అ. క్రి. (చవుకళి + ఇంచు) నాలుగు కాళ్లపైకెత్తి దాఁటు రూ - చౌకళించు. స్వా. 1, ఆ. 59: భో. 6, ఆ. 25: చూ, లంఘించు.

చవుకళింత, ద్వ. వి. 1. చౌకళించుట. రూ - చౌకళింత - చౌకళింపు: చూ, లంఘు; 2: చూ, చవుకము. 3.

చవుకళింపు, ద్వ. వి. —పై.—

చవుకాఁడిగుడియ, ద్వ. వి. నాలుగుప్రక్కలు తీరిన యినుపదండము. రూ - చౌకాఁడిగుడియ: చూ, బాణము.1 —౩౯.

చవుకారము, వై. వి. రూ - చౌకారము: చూ. సబ్బు.

చవుకాలిపీఁట, ద్వ. వి. నాలుగుకాళ్ళుగల యెత్తుపీఁట. రూ - చౌకాలిపీఁట: చూ, పీఁట.

చవుకి, వై. వి. కంచము. రూ - చౌకి: చూ, పాత్రము. 6.

చవుకీ. వై. వి. = చతుష్కము. కూడలిలో పన్నుతీయుతావు. రూ- చౌకీ. మంకరిమెట్టు : చూ, సదనము. 1.

చవుకు, దే. వి. రూ - చౌకు. 1. చేఱుకోల; 2. అడుసు ఆం, భా. ప్ర. 155: చూ, సుబ్బలి; వా. వి. 3. అంగడివీధి: చూ, వీధి.

చవుగంటి, ద్వ. వి. (చవు + కంటి) రూ - చౌగంటి. 1. అగ్ని దేవుఁడు: చూ, వహ్ని. 1; 2. అడిదపుమెకము: చూ, శరభము. 1.

చవుటినేల, దే. వి: చూ, రూ - చవటినేల.

చవుటుప్పు, దే. వి. (చవుటి + ఉప్పు) రౌమకము. రూ - చౌటుప్పు: చూ, లవణము. 1.

చవుడు, దే. వి. రూ - చౌడు. 1: చూ. చగ; 2. కారపుమన్ను: చూ, భూమి. 1—ఙ.

చవుఁదోలు, వై. వి. = చతురంతడోలా. అంబారి, రూ - చౌడోలు, హౌదా: చూ, హస్తి. 1—(౬౧) (దేశ్యమని శబ్దరత్నాకరము.)

చవుతా, వై. వి. రూ - చౌతా. డోలి: చూ, పాలకి.

చవుతి, వై. వి. = : చూ, రూ - చవితి.

చవుతు, దే. వి. రూ - చౌతు: (చూ, సీనకము (1): చూ, సీనకము: (1)—ఙ.): చూ, వస్త్రము. 1.

చవుదంతి, వై. వి. = చతుర్దంతః. ఇంద్రుని యేనుఁగు. రూ - చౌదంతి: చూ, హస్తి. 1—(౩౬).

చవుదంతియెకిమీఁడు, ద్వ. వి. ఇంద్రుఁడు: చూ, వేలుపుజేఁడు.

చవుదరి, వై. వి. = చతుర్థః. రూ - చౌదరి: చూ, శూద్రుఁడు.

చవుపదము, వై. వి. = చతుష్పథ. నాలుగుమూలలు. జై. 5, ఆ. 196: చూ, విదిక్కు.

చవుపుటము, వై. వి. = చతుష్పుట (చవు + పుటము) రూ - చౌపుటము. నాలుగుకాళ్లు పైకెత్తిదాఁటెడిదాఁటు: చూ, లంఘ.

చవురు, దే. వి. రూ - చౌరు. 1. తీపుతోకలసిన యించుక ఉప్పు: చూ, లవణము. 1; 2. చవి. ఆం, భా. ప్ర. 105: చూ, రసము.

చవులా, వై. వి. బ. రూ - చౌలా. ముత్తెపుకాంతి: చూ, రత్నము లు. 1—ం—(౧౬).

చవువంచ, వై. స. అయిదు. రూ - చౌవంచ: చూ, రూ - చవ్వంచ.

చవుసట్టి, వా. వై. చతుష్షష్టి. అఱువదినాలుగు: చూ, రూ - చౌసట్టి (చవుషట్టి అని పురుషోత్తమకవీయము.)

చవుసాల, వై. వి. = చతుశ్శాల. రూ - చౌసాల. చుట్టుకొల్లారు: చూ, సదనము. 1.

చవుసీతి, వై. స. = చతురశీతిః. ఎనుబదినాలుగు. "చవుసీతి బంధములు": చూ, రూ - చౌసీతి.

చవ్వ, దే. విణ: చూ, రూ - చప్ప. 4.

చవ్వంచ, ద్వ. స. (చవు + వంచ) అయిదు. రూ - చౌవంచ - చౌవంచి: చూ, పంచకము.

చా

చాంగణ, దే. వి. (రూ - చాంగిణ - చాంగిణము - చాంగిణి - చాంగణ - చాంగణము - చాంగిణి): చూ, విన్నాణములు.

చాంగుబళి, దే. అవ్య. ప్రశంసనార్థకము: చూ, సేబాసు.

చాంత్రాడు, వా. వి: చూ, రూ - చేత్రాడు. 1.

చాందిని, వా. వి. మేలుకట్టు, వితానము.

చాఁగ, వై. వి. = స్రవా. మోరట*: చూ, స్రవ (జీడిమామిడి చెట్టు.)

చాఁగఱి, దే. వి. నాళము: చూ, రుత్త.

చాఁగఱిగొట్టు, దే. స. క్రి. (చాఁగఱి + కొట్టు) చంపు: చూ, సంహరించు.

చాఁగఱిగొను, దే. స. క్రి. (చాగఱి + కొను) 1. కొట్టు: చూ, మొత్తు. 2; 2. ఖండించు: చూ, నెఱగు.

చాఁగఱిలాట, దే. వి. హింస. ఆం, పదా. నర. 115: చూ, వధ.

చాఁగఱిలాడు, దే. స. క్రి. (చాఁగఱిలు + ఆడు) నాశము చేయు: చూ, సమకట్టు.

చాగిరింత, దే. వి. నమస్కారము: చూ, హణిగలు.

చాఁగిలు, దే. అ. క్రి. రూ - చాఁగిల్లు - నేలకువ్రాలు: చూ, వ్రాలు. 3.

చాఁగిల్లు, దే. అ. క్రి. —పై.—

చాఁగు, దే. అవ్య. 1. ప్రశంసనార్థకము. విజ. 2, ఆ. 72: చూ, నేబాసు; అ. క్రి. 2. దీర్ఘమగు, చెల్లు: చూ, రూ - సాఁగు; 3. రూ - చాఁగిలు - సాఁగు, నేలకువ్రాలు. నిర్వ. 3, ఆ. 69: చూ, వ్రాలు. 3; 4. దండాకారముగ నేలకు వ్రాలు. రూ - చాఁగిలు - సాఁగు. నిర్వ. 3, ఆ. 69: చూ, వ్రాలు. 3.

చాఁగుచె, దే. అవ్య: చూ, చాఁగు. 1. (రూ - చాఁగురే.)

చాఁగురే, —పై.—

చాఁచు, దే. ప్రే. చాఁగఁజేయు: చూ, చాఁపు. 3.

చాఁదు, దే. వి. 1. బొట్టుపెట్టుకొనుటకు పూయుటకు నగు నల్లని ద్రవద్రవ్యవిశేషము, జాషము: చూ, బొట్టు. 1; 2. కాలినపుడు కాష్ఠమునందు ద్రవించెడుద్రవము; 3. కంటి కాటుక, కాటుక. (సం. ప.):- అంజనము - రూ - అంజనము, కజ్జలము, జమ్: (చూ, రసాంజిము - అంజనము); తద్వి. ం. కాటుక సంబంధమైనది; స. 1. క్రి. 4. (గట్టి వస్తువును నీళ్ళుపోసి) తీచు: చూ. రుద్దు. 1.

చాఁప, దే. వి. 1. క్రిందఁ బఱచుకొనెడు (కొబ్బరి, తాటి, తుంగ లోనగువాని) చాఁప: (సం. ప.):— కటము.

కచేరకము, కలింజకము - రూ - కలింజకము - కిలింబము, చంచ; తద్వి.— కొబ్బరిఆకుచాఁప. - (తె. ప). — కీతు; చిన్న చౌకపుచాఁప.— (తె. ప.) :— చదర-రూ-చదరిక; (సం. ప.):— చర్మకము; 2. ఓడకుఁగట్టెడు చాఁప: చూ, వస్త్రము. 1—౩౧; 3. గడ్డిచాఁప: తడక - తడిక - తడికె. అంతికె. (సం) అంతిక; 4. ఒకరకమువల. జై. 2, ఆ. 97: చూ, వల. 1.

చాఁపకట్టు, దే. వి. చాఁప పఱుపువంటిపఱుపు.

చాఁపకట్టువడు, ద్వ. అ. క్రి. (చాఁపకట్టు + పడు) చాఁపపఱిచినట్లగు (నేలతో నేలగానగు.)

చాఁపగద్ద, ద్వ. వి. కుందేళ్లనుబట్టెడి యొకరకము డేగ: చూ, శ్యేనము.

చాఁపచుట్టువడు, వా. అ. క్రి: చూ. గుదిగొను. 2.

చాఁపట్టు, దే. వి. (చాఁప + అట్టు) అప్పడమువంటి యొకానొక పిండివంట: చూ, భక్ష్యము.

చాఁపఱాయి, దే. వి. విశాలమైనఱాయి: చూ, రత్నములు. 1.—౧౨—(౩౧).

చాఁపల్లువాఁడు, దే. వి. కటకారుఁడు: చూ, మేదరి.

చాఁపలు, దే. వి. బ. 1. చిక్కుడా (అప్ర.); 2. కటములు.

చాఁపు, దే. వి. 1. పడుగుకొలఁదిబట్ట: చూ, వస్త్రము. 1—౫; 2. చాఁచుట: క్రియా. 3. చాఁగఁజేయు ఒగ్గు, ఒడ్డు,చాఁచు.

చాకట్టు, ద్వ. వి. ధనము: చూ, విత్తము. 1.

చాకల, దే. వి. వస్త్రములు ఉడికి జీవించునట్టి యొకజాతి. "చాకలవాఁడు - చాకలది."

చాకలత, దే. వి. 1: చూ. రజకి; అం. 2. దూతికలలోనొకతె: చూ, దూతీచతుష్టయము.

చాకలది, —పై —

చాకలపిట్ట, ద్వ. వి: చూ, భరద్వాజము.

చాకలవాఁడు, దే. వి: చూ, రజకుఁడు.

చాకలి, దే. వి. 1. —పై.—; 2: చూ, రజకి; అం. 3. శిల్పులు అయిదుగురిలో నొకఁడు: చూ, శిల్పులు.

చాకి, —పై.—

చాకిత, దే. వి: చూ, చాకలత.

చాకిబాన, దే. వి. 1: చూ, బాలక్రీడ; 2. ఒకానొకపిట్ట: చూ, పక్షి; వా. వి. 3. చాకలివాండ్రు బట్టలుడికించు గూన: చూ, భాండము 3. —౨౩.

చాకిమూఁత, దే. వి: చూ, బాలక్రీడ.

చాకిరి, దే. వి. పరిచర్య: చూ, శుశ్రూష. 2.

చాకీ, దే. వి. కంచము: చూ, పాత్రము. 6.

చాకు, వా. వి. కత్తి: చూ, రిష్టి. 2—౧౦.

చాకె, దే వి: చూ, చాకలత.

చాకెత, —పై.—

చాగకాఁడు, ద్వ. వి. (చాగము + కాఁడు) 1. కుబేరుఁడు: చూ, శ్రీనుఁడు; విణ. 2. త్యాగశీలుఁడు: చూ, వదాన్యుఁడు.

చాగము, వై. వి. = త్యాగః: చూ, త్యాగము.

చాగరతనము, వై. వి. = త్యాగరత్న (చాగము + రతనము) చింతామణి: చూ, రత్నములు. 1—౧౧.

చాగరాది, దే. వి. గంధపిండీతకము *: చూ, శ్వసనము.

చాగరాదివెలికి, —పై.—(ఆం, భా. ద్వి. 65.)

చాగి, వై. విణ. = త్యాగి (చాగము + ఇ): చూ, వదాన్యుఁడు.

చాగు, దే. అ. క్రి. 1. పోవు: చూ, వెళ్లు. 3; 2. ప్రవర్తిల్లు. జై. 1, ఆ. 105: చూ. వర్తించు; 3: చూ, యత్నించు.

చాగుబడిక, దే. వి. పూజ: చూ, సపర్య.

చాచి, దే. వి. చన్ను: చూ, స్తనము.

చాటుమొగు మొన. అం: చూ, మొనలు: (చూ, మల్లశాస్త్రము.)

చాటించు, దే. స. క్రి. తుడుము లోనగువవి వాయించి ఊరివారికందఱికి విషయమును తెలుపు: చాటు.

చాటింపు, దే. వి. చాటించుట-చాటువ, టంటం-టముకు-టమ్ము-: చూ, హూహూ.

చాటు. దే. వి. 1. మఱుఁగు: చూ, వ్యవధానము. 3; స క్రి. 2: చూ, చాటించు; 3. విశదపఱచు: చూ, సూచించు. 2.

చాటుపడు, ద్వ. అ. క్రి: చూ, మఱుఁగుపడు.

చాటుబోటులిభావ, ద్వ. వి. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

చాటుమాట, వా. వి: చూ, జనాంతికము.

చాటువ, దే. వి. 1: చూ, చాటింపు; వై. వి. 2. = చాటు. ఉదాహరణము: చూ, నిదర్శనము. 1.

చాటువెట్టు, ద్వ. స. క్రి: చూ, మఱుఁగువెట్టు.

చాడి, దే. వి. రూ-చాడీ, కొండియము: చూ, తంటా.

చాడీ, —పై.—

చాడీకోరు, దే. విణ. రూ-చాడీగొట్టు. పిశునుఁడు: చూ, సూచకుఁడు. 1.

చాడీగొట్టు, —పై.—

చాడుపు, దే. వి. రూ-చాడ్పు: చూ, విధము. 1.

చాడ్పు, —పై.—

చాతనివాఁడు, దే. వి. శిఖయజ్ఞోపవీతములు ధరింపని వైష్ణవుఁడు: చూ, సాతాని.

చాతాని. —పై.— (రూ.సాతాని.)

చాతు, దే. స. క్రి. ధరించు : చూ, వహించు.

చాదివెండి, వా. వి. ఱుదువెండి : చూ, లోహము. 1.

చాన, వై. వి = శ్యామా. ఇంతి : చూ, స్త్రీ. (దేశ్యమని శబ్ద రత్నాకరము.)

చాపి, దే. వి. పేన్నీళ్లు : చూ, నలిఁము. 1—౩౩.

చానరి, దే. వి. నాట్యవిశేషము: చూ, నృత్యము: (చూ, వ్యంజకము. 1.)

చాపరువు, దే. వి. (చావు + పరువు) చచ్చునంతటి పరుగు. స్వా. 4, ఆ. 45 : చూ, పఱుగు. 2.

చామ, వై. వి. 1. = శ్యామల. నలుపు : చూ, వర్ణము. 6-౬; 2. = శ్యామా. ఆఁడుది: చూ, స్త్రీ; 3. = శ్యామా. యువతి: చూ, స్త్రీ. 1—౨౬; 4. = శ్యామాకః. సస్య విశేషము: చూ, సస్యము. 1; దే. వి. 5. ఒకరకముపడవ: చూ, హోడము.

చామనచాయ, వై. వి. = శ్యామలవర్ణమ్. నల్లఁదనము : చూ, వర్ణము. 6-౬.

చామనము, వై. వి. 1. శ్యామలః. నలుపు: చూ, వర్ణము. 6-౬; విణ. 2. నల్లనిది : చూ, వర్ణము. 6.

చామలు, వై. వి. బ. = : చూ, చామ. 4.

చాయ, వై. వి. = ఛాయా: చూ, ఛాయ. 1-2; 3-4-5-6-7-8; 9. వైపు: చూ, పార్శ్వము. 2; 10. పోలిక, ఉపమ. వసు 1, ఆ. 101: చూ, సమానము. 2; 11. జాడ: చూ, సూచన. 1. 12. దగ్గఱ: చూ, సమీపము. 1; 13. తిన్నన, ఋజుభావము: చూ, హృద్యము; బ. 14. కత్తియొక్క కాంతులు.

చాయకొడుకు, ద్వ. వి. శవిగ్రహము: చూ, శని. ఇట్లు చాయపట్టి.

చాయచెక్క చెట్టు, ద్వ. వి: చాయవేయుటకు ఉపయుక్తమైన చెక్కగల ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

చాయపెనిమిటి, ద్వ. వి: చూ, సూర్యుఁడు.

చాయమేకు, వా. వి : చూ, బండికన్ను.

చాయలాపాయలా, వా. వి : చూ, టాలాటోలి. 2.

చాయవాఱు, ద్వ. అ. క్రి. (చాయ + పాఱు) పోలు : చూ సరిపోవు. 1.

చార, వై. వి: చూ, రూ-చేర.

చారిక, దే. వి. ఒకరకము బొట్టు. రూ-చాఱిక. పత్తిరి బొట్టు: చూ, బొట్టు. 1.

చారు, వై. వి. 1. = సార. స్థిరరసము, కట్టుచారు. రూ-చేరు - చేఱు: చూ, యూషము; 2. సున్నముకలిసిన కల్లు: చూ, సుర. 2-౧౫; దే. స. క్రి. 3. పొరకట్టయఱుగుతో నుఱిచిన కళ్ళమునూఱ్చు: చూ, సమ్మార్జించు.

చారె, వై. వి. రూ-చేర-చేఱు: చూ, హస్తము. 1-౧౩.

చాఱు, వై. వి. 1. = చారః జీడిమామిడి. స్వా. 4, ఆ. 14: చూ, చాఁగ. 4; దే. వి. 2. గీఁత: చూ, రేఖ. 3; 3. ఒక రకము చేఁప: చూ, మత్స్యము. 1; 4. పులిరంగు: చూ, వర్ణము. 6-౭-(౧౧).

చాఱికంద, ద్వ. వి. పిండాలువు*: చూ, సూరణము.

చాఱిగలాడు, ద్వ. స. క్రి. చంపు: చూ, సంహరించు.

చాఱుపప్పు, ద్వ. వి. జీడిమామిడిగింజలోని పప్పు: చాఱు బియ్యము.

చాఱుబియ్యము, —వై.—

చాఱుమీను, ద్వ. వి: చూ, చాఱు. 3.

చాఱులమెకము, ద్వ. వి. పులి: చూ, శార్దూలము. 1.

చాటిక, దే. వి. 1: చూ, రూ-చాఱు. 1; 2: చూ, రూ చారిక; 3: చూ, చాఱు. 2; 4: చూ, చాఱు. 4.

చాటికె, దే. వి: చూ, చాఱు. 2. 4.

చాల, వా. వి. రూ-చాలా. బహుళము: చూ, విస్తారము. 1.

చాలఁడు. వా. వి. అనర్హుఁడు, అపాత్రుఁడు, తగనివాఁడు.

చాలమి. వా. వి. అశక్తి.

చాలా, వా. వి: చూ, రూ-చాల.

చాలించు, దే. ద్రే. 1. నిలుపుదలచేయు; 2. శక్తముగఁజేయు.

చాలిక. దే. వి. నేరుపు: చూ. సామర్థ్యము. 1.

చాలియుండు, ద్వ. అ. క్రి: చూ, సమర్థమగు.

చాలు, దే. వి. 1. వరుస: చూ, పంక్తి. 1; 2. దున్ననపుడు కఱ్ఱుచే నేర్పడిన రేఖ. వరజు: చూ, సీత. 2; 3. పైనుండి పడు నీరు లోనగువాని చాలు శకాం. 2, ఆ. 17: చూ, ధార. 1; 4. చాలుననెడి బుద్ధి. పర్యాప్తి. పంచ, వేం. 4, ఆ. 507: చూ, హృల్లేఖము. 2; అ. క్రి. 5. కావలసినంత యగు: చూ, పర్యాప్తమగు; 6. నేఱ్పు: చూ, నేరుచు.

చాలుపు, దే. వి. రూ-చాల్పు: చూ, శ్రేణి. 1.

చాలుపేరింటి పూఁబోడి, ద్వ. వి. సీతాదేవి: చూ, సీత.

చాలుబడి, దే. వి. చాలిక: చూ, సామర్థ్యము. 1.

చాలుమాఱి, ద్వ. విణ. 1. శూరుఁడు: చూ, హంవీరుఁడు. 2; 2. అనువరి: చూ, సమర్థుఁడు.

చాలుమాసి, ద్వ. విణ. పనుపరి-రూ-పన్పరి. ఒకరికి లోఁబడిన వాఁడు: చూ, పరాధీనుఁడు.

చాలుమూల-పీలు చాలు, జా. సంగతి సందర్భము "చాలుమూల లేని జాలున నాచే నాలాగున వాగించితివి." (ధర్మజరాజ సూయము.)

చాలువాఁడు, దే. విణ శక్తుఁడు: చూ, సమర్థుఁడు.

చాలువాఱు, దే. అ. క్రి. (చాలు + వాఱు) ఏరుసతీరు.

చాల్పు, దే. వి: చూ, రూ-చాఁపు.

చాల్పుకుత్తుకలవాఁడు, దే. వి. రావణుఁడు: చూ, రాక్షసుఁడు.1-3.

చావఁజూచు, దే. స. క్రి. (చావన్ + చూచు) చంపు: చూ, సంహరించు.

చావడి, దే. వి. 1. కొలువుకూటము: చూ, సభ. 2; 2. చవికె, మండపము: చూ, సదనము. 1; 3. సత్రము: చూ, సదనము. 1.

చావవారు, దే. వి. బ. దేవతలు: చూ, వేలుపు.

చావు, దే. వి. మృతి: చూ, సావు.

చావుగుఱుతు, దే. వి. అశుభము: చూ, లక్షణము. 1-౧౩.

చావుమునుక, దే. వి. అపస్నానము: చూ, స్నానము. 1.

చావుమయిల, దే. వి. అస్పృష్టి: చూ, మృతాశౌచము.

చావుమైల, రూ-పై.—

చాళియ, దే.వి.రూ-చాళే. మల్లబంధవిశేషము చూ, మల్లశాస్త్రము.

చాళె, —పై.—

చు

చుఁగు, వై. వి. రూ-చెంగు. 1. అంచు: చూ, మైజాఱు; 2. వెనుకకుఁ జెక్కుకొనెడి దోవతికొంగు. చూ, ఎళ 2.

చుంగుడు, దే. వి. నిలువయగు చిల్లరద్రవ్యము.

చుంచు, వై. వి. 1. = చుచుందరీ. రూ-చుంఁడు: చూ, మూషికము; దే. వి. 2. నెమలినిగ: చూ, నిక. 1; 3. పిల్లజుట్టు: చూ, నిక. 1-౧.

చుంచెలుక, ద్వ. వి. (చుంచు + ఎలుక) కంపెలుక: చూ, మూషికము.

చుంచుమిద్దె, ద్వ. వి. గోపురమువలె పొడవుగాకట్టిన కట్టడము: చూ, సదనము. 1.

చుంచుఱాయి, దే. వి. మేడలమీఁద కప్పెకు ఱాతిపలకవంటి యొకరకము ఱాయి: చూ, రత్నములు. 1-౧౨-౩౪).

చుంచి, దే. అవ్య. బ. నిశ్చయార్థక బహువచనము: చూ, సత్యము.

చుండీ, —పై.—

చుండు, దే. వి. 1. కంపెలుక: చూ, మూషికము; 2. తలమీఁద ఉప్పు పూచినట్టు పూచెడువ్యాధి: చూ, రోగము. 1; అ. క్రి. 3. అతు లోనగునది నెగచే ఋష్కించు: చూ, శోషించు.

చుండెలుక, దే. వి. (చుండు + ఎలుక): చూ, చుంచెలుక.

చుండ్రాళ్లు, దే. వి: చూ, బాలక్రీడ.

చుంయి, దే. వి. నిప్పు నీళ్లు చేరునపుడు కలుగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

చుఁడి, వై. వి. (రూ-చుఁడు- చుఁడీ- నుఁడి- నుండీ.) 1: చూ, రూ-చుండి; 2: చూ, చుమి. 1.

చుఁడీ, —పై.—

చుఁడు. —పై.—

చుక్క, వై. వి. 1.= ఋక్ర. (అశ్విన్యాది) రిక్క, గగనే చరము: చూ, రిక్క. 1; 2.=ఋక్రగ్రహము: చూ, ఋక్రుఁడు; 3. చుక్క కాఁడ, పుల్లప్రబ్బలి*: చూ, ప్రబ్బలి; 4. మండలాకారమైన తిలకము: చూ, బొట్టు: 1; 5. నీటిబొట్టు: చూ, బొట్టు. 1.

చుక్కకాఁడ, వై. వి: చూ, చుక్క. 8*.

చుక్కకార, ద్వ. వి. ఒకానొకచేఁప: చూ, మత్స్యము. 1.

చుక్కకూర, వై. వి. ఒకరకము కూరాకు. చుక్కకాఁడ (అని కొందఱు): చూ, వృషీము: (చూ, పర్పిబ్బలి.)

చుక్కచేఱు, వై. వి. 1. చేరుచుక్క: చూ, లలాటిక; 2. చుక్కల చాలు, వసు. 5, ఆ. 116:చూ, శ్రేణి. 1.

చుక్కనుదుటివిట్ట, ద్వ. వి. గరుత్మంతుఁడు. వేం, ఆం. 18:చూ, హరివాహనుఁడు.

చుక్కపిల్ల, వై. వి. ఒకరకము చేఁప: చూ, మత్స్యము. 1.

చుక్కపిల్లి, వై. వి. ఒకరకముపిల్లి (అప్ర.): చూ, మార్జాలము.

చుక్కబొట్టు, ద్వ. వి: చూ, చుక్క. 4.

చుక్కయెదురు, ద్వ. విణ. (చుక్క + ఎదురు) చుక్కవాలు. హరిశ్చ. 4, ఆ. 179: చూ, ఎదురుచుక్క.

చుక్కలగమికాఁడు, ద్వ. విణ. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

చుక్కలతెరువు, ద్వ. వి. ఆకాశము: చూ, సురవర్త్మము.

చుక్కలదొర, ద్వ. వి: చూ, చుక్కలగమికాఁడు.

చుక్కలతేరు, —పై.—

చుక్కలి, దే. వి. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

చుక్కవాలు, ద్వ. వి: చూ, చుక్కయెదురు. వా. 2, ఆ 40.

చుక్కాని, దే. వి. అరిత్రము. రూ-చుక్కాను. చూ, పీలి. 2.

చుక్కాను, —పై.—

చుచ్చు, దే. వి. 1. మేఁక: చూ, మేషము 1; 2. సంతాపము నందు కలిగెడు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

చుచ్చుకొట్టు, దే. అ. క్రి. సంతాపము లేక చుచ్చు అను.

చుచ్చుఱుకు, దే. విణ. (చుఱుకు + చుఱుకు) ఱుక్కిలి తీక్ష్ణము: చూ, వేఁడిమి.

చుట్ట, దే.వి. 1.మిత్రుఁడు: చూ, స్నేహితుఁడు; 2. గుండ్రముగా చుట్టినచుట్ట: చూ, మట్టు. 2; 3. మోపుక్రింద తలమీఁద నుంచుకొనెడు చుట్ట: చూ, మట్టు. 3; 4. పొగాకు చుట్ట: చూ, పొగచుట్ట.

చుట్టకుదురు, దే. వి. కండలు కుదిరికగా నిలుచుటకై వానిక్రింద నుంచెడు వెంటలోనగువాని చుట్ట: చూ, మట్టు. 3.

చుట్టచుట్టుకొనెముడిట్ట, దే. వి. పాము: చూ, సర్పము.

చుట్టపీకె, వా. వి. కాల్చినచుట్ట, మొదటిముక్క: చూ, పొగచుట్ట.

చుట్టము, దే. వి. 1: చూ, బంధువు; 2. సంబంధము చేసిన వాడు: చూ, సంబంధి. 1; 3: చూ, స్నేహితుడు; 4. బంధుత్వము: చూ, వావి. (వృత్తియందు హల్లుపరమగుచో అంత్య వర్ణము వికల్పముగా లోపించును. చుట్టతనము, చుట్టపెక్కములు.)

చుట్టములు లేని యూరు, అం: చూ, అప్రకాశములు.

చుట్టరికము, దే. వి. (చుట్టము + రికము) రూ- చుట్టఱికము. 1. చుట్టము: చూ, వావి; 2. చెలిమి: చూ, స్నేహము 1; 3. కూడిక, సంబంధము: చూ, సంయోగము.

చుట్టఱికము. —పై.— పంచ. 4, ఆ. 465.

చుట్టఱికమునుదెల్పుట, అం: చూ, సామములు.

చుట్టలు, దే. వి. బ. రూ - చుట్టములు - చుట్టాలు : చూ, బంధువు.

చుట్టాలుఱగు, దే. వి. (చుట్టు + అలుఱగు) రూ - చుట్టల్గు. చక్రాయుధము : చూ, బాణము. 1. —భా.

చుట్టల్గు, —పై.—

చుట్టాలసురభి, జా. బంధువులనాదరించునది." సీ. చుట్టాలసురభియై సొబగునొందెనెగాని నెనవైన చుట్టంబు దనుఱగీర్తి" (పాండురంగ.)

చుట్టాలు, దే. వి. బ: చూ, బంధువు.

చుట్టిలు, దే. వి. రూ - చుట్టిల్లు, చుట్టును గుండ్రముగా గోడ వెట్టినయిల్లు నిట్రాటనాటి దూలములులేక కట్టినయిల్లు: చూ, సదనము. 1.

చుట్టిల్లు, —పై.— (చుట్టు + ఇల్లు.)

చుట్టివచ్చు, దే. స. క్రి. 1. పరివేష్టించు: చూ, వేష్టించు; 2. ప్రదక్షిణించు: చూ, వలగొను.

చుట్టు, దే. వి. 1. చుట్టిరాజేయుట: చూ, సంవృతము; 2. ఆడుదానికాలి జుట్టునవ్రేలియుంగరము: చూ, భూషణము. 2; విణ. 3. చక్కగాగాక తిరిగి తిరిగి పోవగిన మార్గము: చూ, మార్గము. 1; స. క్రి. 4: చూ, వేష్టించు; 5. చుట్టగాజుట్టు; 6. తిరిగిరాజేయు; దే. ద్ర. 7. నాలుగు ప్రక్కలను.

చుట్టుగైదువజోదు, ద్వ. వి. వెన్నుడు: చూ, విష్ణువు 1.

చుట్టుగైదువు, దే. వి. (చుట్టు + కైదువు): చూ, చుట్టలుగు.

చుట్టుగొండ, ద్వ. వి. (చుట్టు + కొండ) చక్రవాళపర్వతము: చూ, పర్వతము (ఇట్లు చుట్టుగట్టు).

చుట్టుబట్టు, దే. వి. (చుట్టు + పట్టు) నలుప్రక్క. (శ.ర.) కళా. 3, ఆ. 82.

చుట్టుబులుగు, దే. వి. (చుట్టు + పులుగు) చక్రవాక పక్షి. రూ - చుట్టుబుల్గు : చూ, బటువు గువ్వ.

చుట్టుకుదురు, ద్వ. వి. గడ్డిబొద్దు : చూ, బొద్దు. 2.

చుట్టుకొను, దే. స. క్రి: చూ, వేష్టించు.

చుట్టుకొల్లారము, దే. వి. రూ - చుట్టుకొల్లారు. కొలారము: చూ, సదనము. 1.

చుట్టుకొల్లారు, రూ—పై —

చుట్టుగుల్ల, ద్వ. వి. వలయాకారపుశంఖము: చూ, సంకు. 1.

చుట్టుట, దే. వి. చుట్టుదల: చూ, వ్యాపకము.

చుట్టుడుగుల్ల, ద్వ. వి. క్షుద్రజలచరము : చూ, మత్స్యము. 1.

చుట్టుదల, దే. వి: చూ, చుట్టుట.

చుట్టుదారి, ద్వ. వి: చూ, చుట్టు. 3.

చుట్టుమాలియ, ద్వ. వి: చూ, చుట్టుకొల్లారము.

చుట్టుమాలె, —రూ—పై.—(వాడుక.)

చుట్టువాఱు, దే. స. క్రి. (చుట్ట + పాఱు): చూ, వేష్టించు స్వా. 3, ఆ. 62.

చుట్టువాఱుకొను, —పై.—

చుట్టువాలు, ద్వ. వి: చూ, చుట్టలుగు.

చుట్టువాల్‌జోదు, ద్వ. వి. 1. వెన్నుడు. చూ, విష్ణువు. 1: 2. శంఖము: చూ, సంకు. 1.

చుట్టువాలుదారి, ద్వ. వి: చూ, విష్ణువు. 1.

చుట్టువు, దే. వి. గొడుగు: చూ, వారిత్ర.

చుట్టువేడెము, ద్వ. వి. గుఱ్ఱముయొక్క మండలగతి: చూ, హయము.

చునాయించు, దే. స. క్రి. బట్టలుమడతపెట్టు.

చుప్పనక, వై. వి. = శూర్పణఖా: చూ, రాక్షసి. (అసహనము గల ఆడుదానియం దీ శబ్దము వాడెదరు.)

చుప్పనాక, —పై.—

చుప్పనాలి, ద్వ. వి. —పై.—. (శ. ర.) (శూర్పణఖాశబ్ద తద్భవమని కొందఱు.)

చుబ్బనచూఱు, వై. వి. (చూఱు + చూఱు) మిక్కిలిచూఱు, పెద్ద కొల్ల యనుట.

చుమి, వై. వి. 1. = స్మ. చూడుమి రూ - చుమా - చుమ్మ - చుము - చుమ్మ - చుమ్మా - చుమే - చుమ్మి - చుమ్మి -

చుమ్మ - చువ్వె - చువ్వే-చూవె-చూవే-చూ- చూరె-చూరే; పై. అవ్య. 2. రూ - చుమీ - చుమ్మ - చుమ్మీ. నిశ్చయార్థకము: చూ, సత్యము. (బ. చుండి - చుండీ.)

చుమీ, —పై.—

చుము, —పై.—

చుమ్ము, 1. —పై.—; దే. వి. 2. దుఃఖము: చూ, శోకము: 3. నొప్పి: చూ, వేదన. 1.

చుమ్మచుట్లు, దే. వి. బ. కడుపులోఁ గలుగు వేదన: చూ, వేదన. 1.

చుమ్మలుచుట్టు, దే. అ. క్రి. వేదనపడు, కలఁగు విజ. 3, ఆ. 136: చూ, సంక్షోభించు.

చుమ్మలువాటు, —పై.—

చుమ్మా, వై. వి. = స్మ: చూ, చుమి. 1.

చుమ్మి. చూ, రూ - చుమి.

చుమీమ్మ, —పై.—

చుమ్ము, వై. వి. = స్మ: చూ, చుమి. 1.

చుయ్యంకి, దే. వి. వాద్యవిశేషము. తాళము: చూ, పీజె.

చుర, వై. వి. = క్షుర. కత్తారము: చూ, రిష్టి. 2.

చురకత్తి, వై. వి. = చురిక. —పై.—

చురచురమోవు, దే. అ. క్రి. (చురచుర + పోవు) జ్వలించు: చూ, మండు.

చురి, వై. వి. = చురిక: చూ, రూ - చుర.

చురియ, —పై.—

చుఱచుఱ, దే. వి. కాలుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

చుఱుకగు, దే. అ. క్రి. 1. ధ్వనించు: చూ, శబ్దించు: వా. 2. ధాన్యముధర పెఱుగు.

చుఱుకటీఁడు, దే. విణ. ఊరుఁడు. అం, పదా. న. 89: చూ, హుంవీరుఁడు. 2.

చుఱుకరి, వై. వి. = శూర (చుఱుకు + అరి) 1. — పై. —; 2. ధైరవగలవాఁడు: చూ, సాహసికుఁడు.

చుఱుకు, దే. వి. 1. శీఘ్రము: చూ, స్యదము; 2. రూ - చుఱుక్కు, తీక్షణము: చూ, మిడి. 4; 3. ఉష్ణము: చూ, వేఁడిమి; 4. వాఁడిమి: చూ, వాలు. 6; 5. బీరము: చూ, శౌర్యము. 1; 6. రూ - చుఱుక్కు. నాటుట నిప్పుసోఁకుట లొనగువానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; విణ. 7. వేఁడిమిగలది: చూ, వేఁడిమి; 8. వాఁడిగలది: చూ, శితము. 1.

చుఱుక్కు, దే. వి: చూ, రూ - చుఱుకు. 2. 6.

చుఱుచుఱుచ్చు, దే. స. క్రి. (చుఱుకు + పుచ్చు) కాల్చు: చూ, వెలుఁగు. 5.

చుట్టు, దే. వి: చూ, చుఱుచుఱు.

చుట్టుకొను, దే. స. క్రి: చూ, చుఱుచుచ్చు.

చులకన, పై. విణ: చూ, రూ-చులకన.

చులుక, దే. ద్ర. క్రి. విణ. రూ-చుల్క-. 1. లాఘవముగా: చూ, లాఘవము. 1; 2. సులభముగా: చూ, సులభము.

చులుకఁజేయు, ద్వ. స. క్రి (చులుక + చేయు) లాఘవపఱచు.

చులుకన, వై. వి. = సుఁ. రూ-చుల్కన. 1. తేలిక: చూ, లాఘవము. 1; 2. సౌలభ్యము: చూ, సులభము. విణ. రూ-చుల్కన; 3. లఘువు: చూ, లాఘవము. 1; 4. సులువు: చూ, సులభము.

చులుకపాటు, ద్వ. వి: చూ, చులుకన. 1.

చుల్క, దే. ద్ర. క్రి. విణ: చూ, రూ-చులుక.

చుల్కన: చూ, రూ-చులుకన.

చుల్కపాటు, ద్వ. వి: చూ, రూ-చులుకపాటు.

చుల్లజుంటు, దే. వి. మొటిమవంటి చిన్న నెత్తురుగడ్డ: చూ, వ్రణము. 1-ఒ.

చుల్లరము, దే. వి. కోడె వయసుగల పంది: చూ. సూకరము. ఎ-ర.

చుల్లి, దే. వి. మగగుఱి: చూ, శిశ్నము. (రూ-చుల్ల.)

చువక, దే. వి. రూ-చువ్వ-చివర-చివ్వ. 1. ఉపశాఖ: చూ, శాఖ. 1-ఎ; 2. బెత్తము: చూ, వేత్రము. 1.

చువ్వ, —పై.—

చువ్వె. వై. వి. రూ-చువ్వే (చూడవు + ఎ): చూ, రూ - చుమి. 1.

చువ్వే, —పై.—

చూ

చూ, వై. చూడుము, చూడుఁడు, ప్రభా. 3, ఆ. 64: చూ, చుమి. 1; అవ్య. 2. సత్యము: చూ, చుమి. 2.

చూఁడి, దే. వి. చూలు, గర్భము; వఱుగర్భము. "చూఁడియావు, చూడిపంది" మొ: చూ, భ్రూణము. 1. (చివుడు అనియు వాడుక.)

చూఁడు, దే. స. క్రి కాల్చు. పై. 5, ఆ. 138: చూ, దహించు.

చూడుగొడుపు, దే. వి. (చూడు + కొడుపు) పసరములకు వాఁత వేసెడి యినుపకోల: చూ, కఱుగోల. 1.

చూకుఱు, వై. వి. = శోక: చూ, శోకము.

చూకురుపడు, వై. అ. క్రి: చూ, శోకించు.

చూచాయ, వై. వి. (చూపు + చాయ) 1. జాడ: చూ, సూచన. 1; 2. తేలిక: చూ, లాఘవము. 1; చూచిరమ్మన్నచో కాల్చివచ్చువాఁడు. లో. చెప్పిన పనికంటెను అధికముగను చేయుటకు సమర్థుఁడు అనుటయందు వాడుదురు.

చూచు, వై. అ. క్రి. 1: చూ, యత్నించు. నిర్వ. 3, ఆ. 67; వై. స. క్రి. 2. = సూచ్. కనుగొను: చూ, వీక్షించు.

చూచుట, వై. వి. 1: చూ, వీక్షణము; అం. 2: చూ, దళావస్థలు.

చూటిక, వై. వి. దృష్టి: చూ, వీక్షణము. (వా).

చూడగలవాఁడు, ద్వ. వి: చూ, సౌందర్యవంతుఁడు.

చూడికి, వై. వి: చూ, రూ-చూటిక.

చూడిక, —వై.—

చూపట్టు, ద్వ. అ. క్రి. (చూపు + పట్టు): చూ, ప్రత్యక్షమగు.

